శ్రీః

శ్రీ

ఆంధ్ర విజ్ఞానము

(Telugu Encyclopaedia)

మూఁడవ సంపుటము.

ప్రసాదభూపాలుఁడు

(జమీందార్ ఆఫ్ దేవిడి.)



జ్ఞానోదయము.

మొదటికూర్పు 2000 ప్రతులు.

1939

TED AT THE RAZAN ELECTRIC PRESS,
BY C. NAGARAJU, B. A.
RAJAHMUNDRY.



శ్రీ [illegible]

([illegible])

విషయసూచిక

౫ యుగావతారములు నాల్గు-

౧ సత్య (లేక-కృత) యుగమున శుక్లవర్ణ హంసఅవతారము. ౨ త్రేతాయుగమున రక్తవర్ణ హయగ్రీవావతారము. ౩ ద్వాపరయుగమునఁ కృష్ణవర్ణ శ్యామావతారము. ౪ కలియుగమునఁ పీతవర్ణ కృష్ణావతారము.

౬ అర్చావతార (విగ్రహ)ములు ఎనిమిది.

ఇవి అర్చింపఁబడు విగ్రహములు.

౧. శైలీ (శిలావిగ్రహము) ౨ దారుమయీ (కొయ్య-విగ్రహము) ౩ లౌహి (లోహముతోఁ జేయఁబడిన విగ్రహము) ౪ లేప్య (లేపనము రంగులతోఁ జేయఁబడిన విగ్రహము) ౫ లేఖ్య లిఖింపఁ (లేక చిత్రింప)బడిన (వ్రాయఁబడిన) విగ్రహము. ౬ సైకతి (ఇసుకతోఁ జేయఁబడిన) విగ్రహము. ౭ మనోమయి (మృణ్మయి, మట్టితోఁ జేయఁబడిన) విగ్రహము. ౮ మణిమయి (మణులతోఁ జేయఁబడిన) విగ్రహము.

౩. ఆవేశరూప మహావిష్ణువు-ఇది శక్త్యావేశమనియు, భావావేశమనియు ద్వివిధము. ౧ శక్త్యావేశము- ఇది ముఖ్యావేశమనియు, పరాశక్తి ఆవేశమనియు, స్వరూపశక్తి ఆవేశమనియు నందురు. భగవంతుఁడగు విష్ణుదేవుఁడొక పనికి నొక ముక్తపురుషుని నియమించుట-ఇట్టుల సనక-సనందన- సనత్కుమార- సనాతన- నారద- పృథుచక్రవర్తి-పరశురామ- శేషావతార- అనన్తాదులు శక్త్యావేశమందిన ముక్తపురుషులని చెప్పఁబడిరి.

ఈశక్త్యావేశము ౧ తటస్థశక్తి లేక జీవశక్తి ఆవేశమనియు, ౨ బహిరంగశక్తి లేక మాయాశక్తి ఆవేశమనియు, ౩ అన్తరంగశక్తి లేక చిచ్ఛక్తి ఆవేశమనియు త్రివిధముగఁ జెప్పఁబడినది. అందొక్కొకటి సంధినీశక్తియనియు, సంవిచ్ఛక్తియనియు, హ్లాదినీశక్తియనియు, మూఁడుగనై, తిరుగ నొక్కొకటి ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి క్రియాశక్తిగ మూఁడేసి యగుట శక్త్యావేశమిరువదియేడు విభాగములుగఁ జెప్పఁబడినది.

౨. భావావేశము- దీనిని గౌణావేశమనియు విభూతియనియు నందురు. పరమేశ్వరుండగు విష్ణుదేవుఁడు తన తేజము నొక ముక్తపురుషుని మనస్సునఁ బనిచేయించుట గౌణావేశమనంబడును. ఇట్టి ముక్తపురుషులు చైతన్యమహాప్రభువుశిష్యులు షడ్గోస్వాములు చెప్పఁబడిరి. వారు ౧ శ్రీరూపగోస్వామి- ౨ సనాతనగోస్వామి- ౩ భట్టరఘునాథగోస్వామి- ౪ గోపాలభట్టగోస్వామి- ౫ జీవగోస్వామి- ౬ రఘునాథదాసగోస్వామి యను వార్గురు.

ఈ చైతన్యమతస్థులు ముఖ్యముగ వంగ-ఉత్కలదేశములలోఁ గానఁబడుచున్నారు. వీరి ప్రధానస్థానము నవద్వీపము (ఇప్పటి నద్దియా) ప్రధానస్మరణము హరి- ప్రధానదేవతానామము శ్రీకృష్ణ-ప్రధానశక్తినామము రాధ.

చైతన్యమతమునకు ఉత్కలదేశమందలి జగన్నాథక్షేత్రముతోఁ గాఢతరసంబంధము గలదు. (జగన్నాథము దేవస్థానము) చూడుఁడు.

చైతన్య సప్తకము (సప్తవిధచైతన్యములు)— ౧ శుద్ధచైతన్యము- (పరబ్రహ్మము గూర్చి నిర్గుణ పరబ్రహ్మము) ౨ ఈశ్వర చైతన్యము- (జగత్తున కధినాథునిగ సగుణ బ్రహ్మము) ౩ జీవచైతన్యము (ప్రత్యగాత్మని లేక ప్రాణిని గూర్చి) ౪ ప్రమాతృచైతన్యము- (అన్తఃకరణవృత్తితోఁ గూడిన ప్రాణిని గూర్చి) ౫ ప్రమాణచైతన్యము (లోకవ్యవహారజ్ఞానయుతమగు ప్రాణిని గూర్చిన చైతన్యము లేక జ్ఞానము) ౬ ప్రమేయ చైతన్యము- (నామరూపవివరణలతోఁ గూడిన చైతన్యము) ౭ ఫల చైతన్యము- (తనకోర్కె సిద్ధించినకతనఁ గల్గెడి సంతోషముతోఁ గూడిన చైతన్యము)

చైతన్యాచార్యుఁడు గౌరాంగుఁడు చూడుఁడు.

చైత్యగిరి — చేతియగిరి చూడుఁడు.

చైత్రరథము — చైత్రవనము చూడుఁడు.

చైత్రరథోద్యానము — కుబేరుని ఉద్యానవనమునకు చైత్రరథ మను పేరు.

చైత్రవనము (చైత్రరథము) — ఇది కుబేరుని వనము. అచ్ఛోదసరస్తీరమున నుండెను. అచ్ఛోద చూడుఁడు.

చైతాయన గోత్రము — ఆత్రేయగణము చూడుఁడు.

చైత్రేయ గోత్రము [illegible] గణము చూడుఁడు.

చైత్రేయగోత్రము — ధనంజయగణము చూడుఁడు.

చైనా క్లే — బంకమట్టి చూడుఁడు.

చైనాసామాను దీనినిగూర్చి చాల మంది పొరపడుచున్నారు. ఒకవిధమగు తెల్ల బంకమట్టితోఁ జేసికాల్చఁబడి మెఱుఁగుపెట్టఁబడు కప్పులు, సాసర్లు, పళ్లెములు మొదలగు కుండసామాను ననేకులు చైనాసామా ననెదరు. ఇంకను గొందఱు పింగాణీ (ఇనుపరేకుపై గాజుపూత) సామానును చీనాసామానందురు. ఇట్టి కుండపని యాదినుండియు నెల్లదేశములం దుండినది.

సీడకిప్పించఁదగినట్లున్నదోయని తోఁచుచు, నాంగ్లమున పోర్సిలెయిన (Porcelain) నంబడు నట్టివి. తొలుదొల్త చీనాదేశమునందుఁగల ఒక విధమగు మట్టితో నచటనే చేయఁబడి విదేశములకు విక్రయింపఁబడుట చీనాసామానని పేరొందెను. తక్కినసామానులకన్న నది చాల రమ్యముగ నుంట దాని నెన్నికగాఁ గొనుచుఁ బెక్కు దేశములవారు దానిం జేయఁ బ్రయత్నించిరి.

ఇప్పు డింగ్లండు మొదలగు పెక్కుదేశముల నా మట్టి దొరకుట నెఱింగినపిదప ననేకదేశములవారు పోర్సిలైను మొదలగు వేఱువేఱు పేళ్లతో ఆ సామానులను జేసికొనుచున్నను, దొల్లిటిపేరగు చైనాసామాను (China ware) అను నామము పోలేదు.

చైనాసామానుచేయు మట్టి — చీనాదేశమునుండి యీ సామాను మొదట నితరదేశములకు వచ్చుటచే చైనాసామానను పేరొందెను. ఇది ఇక్కాలమున చీనా, జపాను దేశములందునను, ఇంగ్లండు మొదలగు యూరోపు దేశములందునను విస్తారముగఁ జేయఁబడి ఇతరదేశములకును బంపఁబడుచున్నది. ఇది కుండసామానమట్టితోఁ జేసి కాల్చినను [illegible] జేయుమట్టి (మన్ను) విశేషమునందుఁగల గుణ, వన్నె, నాణ్యములు గల్గియున్నవి. కాన నామట్టినిగూర్చి యోచింతముగాక.

చీనా, జపాను మొదలగు దేశపరిస్థితులు మనకుఁ దెలియవుగాన వాట్లను వదలి, ఆంగ్లదేశమునందలి పరిస్థితులను యోచింతముగాక. ఎట్లన మహాకాలముక్రిందటనే గ్రనైటురాయి (శాణపురాళ్లు) పర్వతములందు అట నేర్పడినవి వదలుటలకు తెక్కువకాని కాలమున నవి శీతోష్ణ పరిస్థితులవలన చూర్ణము (powder) చేయఁబడినవఁట. అవి వర్షములకుదిగజారి పర్వతపాదములందు నిల్వయైనవఁట. అరాళగుంట-యట భూపుటమై ఒక విధమగు మట్టిగ నేర్పడియెనఁట. అమట్టికే చైనామట్టి (China Clay) యని పేరయ్యెనఁట. ఈ నిలయము లిప్పటి కార్న్‌వాల్ (Cornwall) సీమంగలవు. డెవన్ (Devon) సీమయందునను విస్తారముగ నిటీవల బయల్పడి త్రవ్వి యెత్తఁబడుచున్నది. ఈ మట్టికి దీనింగాల్చు విస్తారపు వేడి కాఁగుటయు, కాల్చినపిదపఁ దెల్లగనుండుటయు లక్షణములు.

ఈమట్టిని శుభ్రపఱచుటకు సూదంటురాతికాల్వలగుండా నీటఁగల్పి ప్రవహింపఁ జేయుదురు. సూదంటురాయి (magnet) మట్టియందుండిన యినుపరేణువులనాకర్షించుకొని పరిశుభ్రపఱచెడిని. ఆ బురదనీటి నొక పాత్రయందుఁ జేర్చి నిల్వయుంచి తేర్చి యడుగుభాగమున మట్టియుఁ బైన తేటనీరును నిలచును. ఆ నీటిని బారఁబోసి శుభ్రమగు మట్టిని దీసికొందురు.

ఈమట్టికి సమానమగు రీతిని చకుముకిరాతి (Flint) చూర్ణమును, కార్నిషు (Cornish stone) రాతిచూర్ణమును భాగములు కల్పి సిద్ధపఱ్చెదరు. దానికి నీలిరంగు గొందఱు (blue clay or Bal clay) యనంబడు మట్టిఁగూడ నించుక కల్పి, ఎక్కువ జిగినను గల్గించి, వలయురీతిని పాత్రలం జేసి కాల్చుచుందురు. అది బిస్కెట్ చైనా (Buisket China) యనంబడును.

దానిని తళతళలాడు మెఱుఁగునిచ్చు పదార్థముల కరిగించిన ద్రవములందు ముంచి (Liquid glaze) తిరుగ Saggers అనంబడు పెట్టెలయందుంచి కాల్చుదురు. ఇట్టితఱి నుప్పును సన్నగనుండునట్లు జల్లుచు, ఆ ఉప్పుఆవిరి యీపాత్రలను పూసినట్లు మెఱుఁగు గలుగునట్లు కాల్చుచుందురు.

ఇట్టిగుణమున మనకుఁ దెలియని ఇతరదేశములనుండి వచ్చు పాత్రలను ఇట్టివియే యనుకొనుచుఁ ద్రవ్యమును ఇప్పటికి మన మనుకొనుచుఁ దృష్టిం జెందవలసియున్నది.

చెలగోత్రము-నిర్ధృనగణముచూడుఁడు.

చోడగంగపురము ఏకశిలానగరము లేక ఓరుగల్లు. త్రిలింగదేశము చూడుఁడు.

చోడదేశము చోళదేశముచూడుఁడు.

చోడి (చోళ్లు) లేక తవిదలు లేక రాగులు— చెట్టు. ఇది గడ్డిపంటలలోని దైనను ఆంధ్రదేశమున మెట్టభూములందు ముఖ్యములగు పంటలలో నొకటిగ నున్నది. దీని గింజలను వేర్వేఱు తావులందు తవిదలని యు, రాగులనియుఁ జోళ్ళనియుఁగూడ నాయుట కలదు. దీని నంబలిగను, రొట్టెగను, పిట్టు లేక తోపెగను జేసికొని భోజనపదార్థముగ నాడుదురు. చోళ్ళయందు గరువుచోడి యని యు, పునాసచోడి యనియు, బురదచోడి యని యు మూఁడు ముఖ్యభేదములు కలవు. అందు బురదచోడి అధమపుజాతిగను, గరువుచోడి శ్రేష్ఠమగు జాతిగను ఎంచబడుచున్నది. పునాస చోడి మధ్యమము. చోడియందు ధాన్యము నకు నలెనె పోషకమగుట శ్రేష్ఠ మని చెప్పఁ బడుచున్నది.

లా- eleusine-coracana— ఇంగ్ల Ragi సం. బహుపత్రః - రాగీ లావ్యఫలః - లావ్యఫలీ గుచ్ఛఫలః- రాగులందు వాతమును కలిగించు బలము గల్గించు శక్తి గలదనియు, నించుక శైత్యము గల్గించు గుణము, తృష్ణను నిర్మూలించి, ... మేహనైత్యమును శమింపఁ జేయు, ... గలిగించు నని చెప్పఁబడినది.

చోడులు (చోడనరపతులు)— ఏరు ... నోడించి ... దేశ మేలిరి. పదప ఫణికోటపట్టిభువులచే నోడింపఁ బడి పదభ్రష్టులైరి.

చోరాపహార్యన్యాయము- చూడుఁడు. ... న్యాయము, భిన్నపదార్థములు కాని ఏకము కావు. శకునిసూత్రన్యాయము, నదీసముద్ర న్యాయము, ముద్గోదలవణన్యాయము, పుంపఫయన్యాయము, నానావృక్షరస న్యాయము, భేదాభేద న్యాయములు. వీటి సద్వైత సద్బోధగ్రంథములందు వేదాంతశాస్త్రమున నాడుట

చోరాయనిగోత్రము— కథ లేక శాఖ్య గణము చూ.

చోష్య త్రము— గార్షిగణము చూడుఁడు.

చోళదేశము, చోడదేశము, ద్రవిడదేశము— చోళుం డను భూపతినుండి చోళదేశ మనియు, చోడుం డను భూపతినుండి చోడదేశమనియుఁ బేరందిన దేశమని ప్రతీతి కలదు. హేళనగా నీదేశమున దొంగతనము సర్వసామాన్యమై వ్యాపించియుంట చోరదేశ మని పేరు గల్గెననియు, నది మాఱి చోలమై చోళదేశ మైనదనియు విదేశస్థులు నుడివినటుల తోఁచెడిని. ద్రవిడభాష ఈ దేశమునం దుండి వాడఁబడుచుంట ద్రవిడదేశ మనియు పేరు గల్గెనని పద్మపురాణపు టాదియందుఁ జెప్పఁబడినది. నేఁటికిని రామానుజీయ శ్రీవైష్ణవమత గ్రంథములలోఁ గొన్ని ద్రావిడభాషయందుఁ గలవని చెప్పఁబడినది.

ఉత్తరమున నుత్తరపినాకినీ (ఇప్పటి పెన్న) నది- పశ్చిమమున కొడ్ర (కొడగు) దేశము- తూర్పున కోరమండలసముద్రతీరము (Coramandal coast)- దక్షిణమున పాండ్యదేశము ఎలలుగాఁ గలియుండిన దేశము. ఒకానొక చోళరాజ్యము కడు విస్తీర్ణమై అరవదేశ మంతయు నయ్యెను. పాండ్యదేశమును ఇం దొకప్పుడు చేరియుండెను. అప్పటి ఉరగపురము రాజధానిగ నుండె ననియు, ఇది క్రీ. వె. రెండవ శతాబ్ది కాలమున ననియుం జెప్పఁబడినది. ఉరగపుర మిప్పుడు ఉరయూరనంబరఁగుచుఁ దిరుచినాపల్లికడఁ గావేరీనదీశాఖ యగు కొల్లడముదర నున్నది. మల్లినాథుఁ డను ప్రసిద్ధవ్యాఖ్యాత "నాగపురము" రాజధాని యనియు, కన్యాకుబ్జనదీతీర మనియు వివరించెను. ఇట నాగపుర మన ఉరగపురముగను, కన్యాకుబ్జనది కొల్లడముగను ఎఱుఁగఁ దగియున్నది. ఉరగపురమునకు నాగపుర మనియె గాక భుజంగపుర మని కూడ వాడుక యుండెనఁట.

వేర్వేఱుకాలములందు కాంచీపురము, కుంభకోణము, తంజావూరు కూడ రాజధానులై యుండెనఁట. అందు కాంచీపురము సప్తమోక్షదాయకపురములలో నొకటిగను ౧౦౮ దివ్యతిరుపతులలోను జెప్పఁబడినది. ఇచటి ఏకామ్రేశ్వర శివలింగమును పృథ్వీలింగమం దురు. ఇచటి శక్తిపీఠము కామాక్షీదేవి కడు ప్రసిద్ధము. మఱియు నీమండలమునందలి వేదగిరిపర్వతముపైనున్న పక్షితీర్థమును క్షేత్రమే.

చోళమహారాజు— అత్రిసంతతి చంద్రవంశ క్షత్రియుఁడు. చోళదేశ మేలిన భూపతులలో మొదటివాఁడు. చోళదేశ మీతని పే బరగుచున్నది. చోళవంశమునకు మూలపురుషుఁడు- చోళదేశము చూడుఁడు. తండ్రి ఆత్రేయుఁడు.

చోళులు (నృపతులు)—హాయిసల బల్లాలవంశనృపతులే ఒకప్పుడు చోళుల నాబరఁగుచుండిరి. వీరు క్రీ. వె. ౧౦ యవ శతాబ్దకాలమున చోళదేశ మేలిరి. వీరు రాజధానిని తలక్కాడు (ఇప్పటి కడూర్) నుండి ద్వారావతికి మార్చిరని చెప్పఁబడినది. ద్వారావతి ద్వారసముద్రముగ మాఱి, రాను రాను దొరసముద్రమై, ఇక్కాలమున హాలెబీడనం బరఁగు గ్రామమై మైసూరురాజ్యమున నున్నది.

చోళ్లను విసరే తిరగలి జొన్నలం గూడ విసరును.—

చోళ్లు జల్లితే జొన్నలు మొలచును

చౌండాక్షత్రియులు — ప్రమారశాఖ క్షత్రియులు చూడుఁడు.

చౌక్రాయణ గోత్రము— జమదగ్ని వత్సోపగణము చూడుఁడు.

చౌచౌ కుక్క — ఇది తొల్లింట చీనా దేశమునుండి రప్పింపఁబడిన జాతికుక్క. దట్టపు బొచ్చు, ఒకే రంగు గలది. మెడచుట్టు ఎక్కువ బొచ్చుండెడిని. తోఁకతిరుగుడు గట్టిగ నుండును. నోటియందు నలుపురంగు.

చౌడునేలలు — చౌటినేలలను బరీక్షించిన నందుఁ గొన్ని ఉప్పులు (salts) చేరి, భూమిని బాడుచేసి యుండుట గాననగును. ఇందు గరిక యైన సరిగా మొలవదు. ఈ యుప్పులు ముఖ్యముగ మూఁడు తెగలవై యున్నవి. అవి ౧ మన ముపయోగించుకొను సామాన్యలవణము—అనఁగా సముద్రలవణము, ౨ గంధకభాగము తమయందుఁ గల లవణసముదాయము, ౩ గంధకభాగము తమయందు లేని (సోడా యనంబడు) లవణసముదాయము.

ఈ మూఁడు సముదాయముల యుప్పులును నీటం గరఁగునవియె గాన నేఁటేఁట వర్షములకు నీటం గరఁగి, నీరు వ్యాపించు ప్రదేశమంతటను వ్యాపించుచుండును. మఱియు భూమిలోనుండి నీయుప్పులు కరఁగుచుఁ బైకిఁ దేలి, పైనుండు వర్షజలముతోఁ గలసి వ్యాపించెడిని. ఇట్లు యేఁటేఁట చౌటిభూములయందుఁ బైపొరపు వివిధ లవణ సముదాయములు, భూగర్భమునుండి [illegible] దనుకఁ జేరుచునే యుండును.

ఇందు గంధకభాగములేని (సోడా) ఉప్పులు మిగుల హానికరములు. దీనిని గూడ సర్వసాధారణముగ చౌడనియెదరు. దీనిపై జోడులేని కాళ్ళతోఁ జాలదూరము నడచిన వారి పాదముల చర్మ మించుక గొఱికింబడి మండనారంభించును. ఇందింక నొక విశేషము కలదు. చౌడునకు నీటిం బీల్చుగుణము సహజ మగుటచే నీచౌటి లోని చెమ్మను జెట్లు పీల్చుటకు మాఱుగాఁ జెట్ల లోని రసమునే చౌడు పీల్చివేయుచుండుటచే సాధారణముగాఁ జౌటినేలలందుఁ జెట్లు బ్రతుకవు. ఎండి చచ్చును. ఇంతేను భూమియందలి జంతుశాఖపదార్థములను గల్గించి, నల్లగ మార్చి, భూమిపై జలములను భూమిలోనికిం దిగనీయక అరికట్టంజేయును. ఈ పదార్థమె చౌడనంబడుచున్నది.

అన్ని విధములైన యుప్పులు నగటున వేయింట నైదుపాళ్ళకన్న నధికముండెనేని ఇట్టిచౌ డేర్పడును. ఇది గంధకభాగములేని లవణసముదాయము. సోడా యనంబరఁగునది. ఇందే మొక్కలును బ్రతుకఁ జాలవు.

మూఁడవదియగు గంధకము తనయందుఁ గల లవణసముదాయము. దీని గూడ సోడా యనెదరుగాని ఇది యంత యపాయకరమైనది కాదు. రెట్టింపు గంధకభాగము గల లవణ సముదాయ ముండినను మొక్కల కంత హాని జేయవు.

రెండవ లవణసముదాయభాగ మధికముగను ౩వ లవణసముదాయభాగము తక్కువగనుగల చవిటిభూములు తెల్లగనుండి పాలచవిటిభూము లనంబరఁగుచున్నవి. ఇందు వ్యవసాయము గిడస బాఱి ఫలప్రదము కాకుండును గాని, వర్షాధిక్యము గల సంవత్సరములఁ గొంతవఱకు ఫలప్రదమై యుండెడిని. అనఁగా చౌడును గొంతవఱకు సహించు గోనసి రాగులు మొదలగు కొన్ని సస్యములు కొంతవఱకు ఫలింపనోపును. రేగడిభూములం దిట్టి పరిస్థితులు గల్గియుండినచో వాటిని చవిటి రేగడిభూముల నెదరు. ఇట్టి చవిటి రేగడిభూములు గట్టిబాఱి యెండినప్పుడు బాలుచుండుంగాని కృష్ణ రేగడిభూములవలెఁ బడీసినచో మెత్తనై దిగఁబడఁ జేయవు. కృష్ణరేగడులందు వర్షాధిక్యము గల్గుచో వత్తి, సిలి, జొన్న మొదలగునవి చక్కఁగఁ బండుట యందఱెఱిఁగినదే.

ఎఱ్ఱ రంగుగల చౌడుభూములును గూడ కలవు. ఇందు ఇనుపత్రుప్పుభాగము చేరియుంట నీయెఱ్ఱరంగు గల్గినదని పరీక్షలవలననుండి తేలి

పది. ఈ యినుపసంబంధము భూమియందలి యణువులం గట్టిగఁ జేర్చిపట్టి గట్టిపడునట్లు జేయు ననియు నట్టిభూములం బాగుచేయుట దుస్సాధ్యమనియు శాస్త్రజ్ఞులనెదరు.

సిమ్లా–నీలగిరి– డార్జిలింగు మొదలగు సమశీతోష్ణ ప్రదేశములు చల్లనివయ్యు మిగుల నెత్తుగనుండు తావులగా నుండును. ఇందు దుష్ణము తక్కువ గాన భూమినుండి నెమ్మ నావిరియుఁ దగ్గియే యుండును. ఇట్టితావులందు సోడాగల మూఁడవతెగ చవిటిభూములు గానరావు. ఎక్కువ సముద్ర తీరమునఁ గల భూములందు వర్షాధిక్యము కల్గునట్టి భూములందలి యుప్పును కొట్టుకొనిపోవుట వలన చవిటిభూములు కానరావు.

[illegible] ము గాఁ గల మూఁడవతెగ భూమికి, నీటిని గ్రహించి భూమిలోనికిం దిగనీయక నిలుపు లక్షణమునకే, నలుపుభాగమును దన యందుఁ గల తెగల చవిటిభూముల కొక లక్షణము కలదు. వానాకాలపు నీటికిఁ (సోడా [illegible]) గరగు యుప్పులు నేలనుండి కొంతవఱకుఁ గొట్టుకొనిపోవుచుండినను జలకాలమున భూమి [illegible] భూమియందలి యుప్పులు కొన్ని పైకి దేలుచుండును. ఇట్టిదియె ఉ [illegible] యని చెప్పఁబడు (సోడికము) యుప్పని చెప్పఁబడినది. దీనినే యాంగ్లేయమున [illegible] నందురు.

ఇంక సాధారణ నేలలను పలుగుసారవంతములగునట్టుల మార్పు గల్గింపఁ గని పెట్టఁబడిన సాధనములను వివరించుట సమంజసము.

౧. చవిటిభూముల కాపరణ సేద్యపు పశువుల నందు మేయకుండఁ జేయుట. అట్లగా అట్లచ్చటచ్చట నేమాత్రముగనైనను మొలచి యుండు గరిక మొదలగుగడ్డిని బెరుగఁ జేయుట యని భావము. ఇందువలన నందలి వేళ్లు భూమిం గుల్లబాఱఁ జేయుటయుఁ బైభాగమందలి నీటి నావిరియైపోకుండ నాఁపి లోనియుప్పులను బైభాగమునకుఁ దేలిరాకుండఁ గొంతవఱకు కాఁపఁగల్గి గడ్డియు వృద్ధియగును.

౨. చెత్తలను విస్తారము వేయుచు మళ్లుగఁ జేసి నీరందు నిలువఁ జేయుట. ఇందువలన వర్షములనీటియందుఁ జెత్తలు కుళ్లి పులుపుగనై యుప్పులను విఱుచును. మఱియు నివి పైపొరగ నేర్పడి (గొప్ప గోనెసంచులనే, భూమిలోని నావిరిని బైకిఁ బోనీయక అంపి కొంత్త లవణములను బైకి రాకుండ నరికట్టెడిని. పిలగు నాచనేనాశ నారికగడ్డి (పశువుల మేఁతకుఁ బనికి రానిది గాన) దానిని భూమిపైఁ బఱచుచు వర్షములకుఁ గుళ్ళఁ జేయుట. అధికముగానున్న నారిగడ్డి గూడ నిల్లు పఱచుచుండుట– నొపలి చెల్లు, వేఁపాకు, గానగేసుచక్క, బాదాము, నువ్వులకింప, తాటిమాకులు, నేలతాగనుగడ్డి గూడ నిల్లు పఱచి కుళ్ళనిచ్చి దుక్కి చేసి భూమిం గలుపుచుండుటవలన నిట్టిఫలితమె గల్గుచుండును.

ఈ నద్యముపు సేగునల్వేలి జిల్లాయందుఁ దాఁటితాటి మాకులును, మధుర జిల్లాయందు నేలతాగను (పత్తిగెడ)ను, తిరుచనాపల్లి, కోయం బత్తూరు జిల్లాలయందుఁ గలబంద యుని ట్లుప యోగించుట గానంగుచుండును. ఇంక వేఱ్వేఱు తావులందు నల్లేరు, చెముడుకాడలు, చింత మొక్కలు, వేఁపపిండి, సజ్జలు మొదలగు ధాన్యములబొత్తు లుపయోగింపఁ బడుచున్నవి. ఇవి యన్నియుఁ గుళ్లినతఱిఁ బులుపుఁబదార్థముం గల్గించి చౌడునందలి యుప్పును విఱిచి భూమిం బాగుచేయఁగలిగెడిని. భూమియందుఁ జింతగింజల నొత్తుగాఁ జల్లి మొలచినపిదప దున్ని వేయుటయు నుప్పులను విఱుచుట కుపయోగించు నందురు.

౩. ఉప్పులఁ గరుగుట–తియ్యనినీటిని మళ్ళ

గట్టి నింపుచుండుటవలనఁ జౌటభూములు బాగుపడుట, శెల్లాప్రదేశములందుఁ [illegible] యాచరింపఁబడుచున్న సంగతిఁ జూచినవారికి దెలిసియే యుందురు. తిరుచనాపల్లిజిల్లాయందు జిప్సమును చెప్పఁబడు నేదో పదార్థము, చౌడు విఱచునదిగఁ జెప్పఁబడి యిటుల [illegible] యున్నది.

౮. ఇతరములగు [illegible] నేలలకుం జెప్పి [illegible] బాగుచేయుదురు. అనఁగా చెఱువుల యడుగున నుండుమన్ను, [illegible] వారి [illegible] మట్టి మొదలగునవి [illegible] చౌడు నేలలు బాగుపడుచున్నవి.

చౌభ్యగోత్రము— [illegible] చూడుఁడు.

చౌరా లేక చావూరా-క్షత్రియులు— వీరు పురిహారశాఖ క్షత్రియులలోని శాఖవారు. వీరు సూర్యవంశమునకుఁ గాని, చంద్రవంశమునకుం గాని చెందినవారు కారని చెప్పుచున్నారు. పాటలందుఁ దప్ప వీరింగూర్చి యేమియు సరిగఁ దెలియరాకున్నది. వీరి రాజధాని దేవబందీద్వీపమనియు, నిది సౌరాష్ట్రదేశమునకుఁ బశ్చిమసముద్రమునం దుండెననియుఁ బ్రతీతి కలదు. వీరికిఁ బరిహారశాఖల క్షత్రియులతో సంబంధబాంధవ్యములు కలవు. బాణరాజు వీరిలోనివాఁడే. చాళుక్యరాజులమూలపురుషుఁ డగు జయసింహ మహారాజుమామగారగు భోజరాజరాజు జీసంతతికిం జెందినవాఁడే. వీరివారేయగు జట్ శాఖ క్షత్రియులు యాదవుల మనుచున్నారు. (పురిహారక్షత్రియులు చూడుఁడు.)

చౌరాపరాధాన్మాండవ్య నిగ్రహన్యాయము — తొల్లి మాండవ్యుఁడను ఋషిసత్తముఁడుమౌనవ్రతముంబూని యోగసమాధిని దపంబొనర్చుచుండ, దొంగలు రాజభటులచేఁ దఱుమఁబడి [illegible] మాండవ్యాశ్రమమున దాఁగుకొనిరఁట. రాజభటులు వారిం బట్టుకొనుచో ఋషినిగూడ శిక్షించిరఁట.

[illegible]— ఉద్యోగి [illegible] చెల్లునని [illegible] న్యాయము [illegible].

చౌలపిల్లి తీగె— లా ipomava biloba. దీనింగూర్చి యపతిగాఁ [illegible]. దీనివేరు, ఆకులు, కాడలు [illegible] యు [illegible]నియు, దీని [illegible] మూత్రసంబంధము [illegible] ఉబ్బులకు [illegible]ములు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] మోహనాశ్వనో [illegible] [illegible] [illegible].

చౌలిగోత్రము - [illegible] చూడుఁడు.

చౌషష్టికలలు— [illegible] చూడుఁడు.

చౌషష్టివిద్యలు - [illegible] చూడుఁడు.

చౌహానులు— వీరు [illegible], ఢిల్లీ (తొల్లి [illegible]) [illegible]ధానులుగ రాజ్యమేలినవారు. పృథ్వీరాజు ఈ వంశస్థుఁడు. ఈతనిం [illegible] జయించి [illegible] [illegible] [illegible] [illegible]. ఈయనను మహమ్మదు ఘోరీ చంపి రాజ్యమాక్రమించెను.

చౌహాను (శాఖ) క్షత్రియులు. వీరు అర్బుద పర్వతమునఁ ఋషులచేతఁ జేయఁబడిన తపోహోమముల కాలమున విష్ణుదేవుని యంశమున జనించిరని చెప్పఁబడినవారు. చౌ అనిన నాలు గనియు, హా నిన హస్తము లనియు హిందీభాషయం దర్థము. దానినుండియె చౌహాన్పద మేర్పడినది. చతుర్హస్తక్షత్రియశాఖ యని భావము. ఇంకను వీరిని బాహుమాన క్షత్రియు లనియు వాడుట గలదు. బహుపరాక్రమశాలురని పేరందినవారు.

వీరికిం గడమండలరాజ్య మీయఁబడినటుల చెప్పఁబడినది. గడమండలమునకు గిన్నామండల మనియుం బేరు కలదు. దీని నిప్పుడు బుందేలు ఖండ మనుచున్నారు. వీరికి మహోబాత్సవనగరము (మహోబా) రాజధానిగ నుండెను. శోహాన (లేక శోభానగరము) కొంతకాలము రాజధానియై యుండెను. వీరు గొప్ప వైభవోపేతులని పేరందియుండినవారు.

చౌహాను క్షత్రియులం దిరువదినాలు గంత శాఖలు కలవందురు. ౧ హారిశాఖ, ౨ కీచీ శాఖ, ౩ ధియోరా శాఖ, ౪ హోనిగరీశాఖ, ౫ పాబియా శాఖ, ౬ సంకోరా శాఖ, ౭ గోయల్వాల్ శాఖ, ౮ భదోరియా శాఖ, ౯ నూర్బాన్ శాఖ, ౧౦ మలాని శాఖ, ౧౧ పూర్బియాశాఖ, ౧౨ శూరశాఖ, ౧౩ మద్రేచ శాఖ, ౧౪ సన్కాతశాఖ, ౧౫ భూరాచ శాఖ, ౧౬ బలాచ, ౧౭ తుసైరా, ౧౮ చాసైరా, ౧౯ రోసియా, ౨౦ చందూశాఖ, ౨౧ నికింపాశాఖ, ౨౨ పావర్ శాఖ, ౨౩ బంకత్ శాఖ, ౨౪ చౌహాన్ శాఖ. వీరందరు చౌహాను క్షత్రియ శాఖ వారు. క్షత్రియ కులము చూడుఁడు.

ఘటలపురము — ఇప్పటి చిట్టగాంగ్ (అసాము) పురమున కిది తొల్లింటిపేరు. ఇచట చంద్రశేఖరపర్వతముపైనున్న శివలింగముతోఁ గూడిన భవానీదేవి ౩౨ పీఠములలోని దని తంత్రచూడామణి ౫౧ యందుఁ జెప్పఁబడినది. వారాహీతంత్రము ౩౧ యందుఁ గూడ దీని ప్రశంస కలదు.

ఛండ్ (శాఖ) క్షత్రియులు — ప్రమారశాఖ క్షత్రియులు చూడుఁడు.

ఛండకౌశికుఁడు - ఒక ఋషి-గౌతముని వంశస్థుఁడు. మగధదేశాధీశుఁడగు బృహద్రథునకు సంతానార్థమై యీయన కుశపుష్పలు సహిత నొక మామిడిపం డాశీర్వదించి యిచ్చెనట. దాని నారాజు భార్యకొసంగ జరాసంధుఁడు గర్భమునం బడియెనట.

ఛండపురము — బీహారములోని షహాబాద్ మండలమునకుం జెందిన భాబువాయనుండు తాపునకు పశ్చిమముగా నైనుమైళ్ల దూరమునం గల చాయన్పూర్ అనుపేరఁ బరఁగుచున్నది. ఇట శుంభ నిశుంభులతో ఛండీదేవి సంగర మొనర్చి వధించినతావని మార్కండేయపురాణమున ౮౫వ అధ్యాయమునఁ గలదు.

వామనపురాణము ౫౫ న ఈ ఛస్తపురము ఛండ ముండాసురులతో యుద్ధ మొనర్చి వధించినతావనియు ఛస్తసిపేరం బరఁగిన యీ పురమున ముండపర్వతస్థిత మగు చౌముఖీమహాదేవుఁడు (శివలింగము)ను ముండేశ్వరీ దేవస్థానము కలదనియు, వారిద్దఱును మహిషాసురుని సైన్యాధిపతులనియుం దెలియుచున్నది.

ఛండముండాసురులను వధించిన తావు — నాలుకాదేవి చూడుఁడు. మోష్టు మానపర్వతమున్నట్టు నీతావుం జూపుచున్నారు.

ఛండమోదనగోత్రము — వీతహవ్య లేక యాస్క గణము చూడుఁడు.

ఛండామార్కుఁడు — శుక్రాచార్య పుత్రుఁడు-తల్లి పేరు. ఈతఁడొక్కఁడు కాడనియు ఛండుఁడు- మార్కుఁడు నని యిర్వురనియు నొకచోఁ గానవచ్చుంగాని అంతకన్న నేమియుం దెలియరాదు.

దండ్రి - త్వష్ట - ఛద్మగర్భుఁడు ననువారు సోదరులు. అజ, దేవయాని యనువారు

తోఁబుట్టువులు. కుమాళ్ళందఱు దైత్యకుల గురుత్వము నిర్వహించినవారే. అరజ యోగిని యైనది. (దండుఁడు- దండకారణ్యము చూ.) దేవయాని యయాతిమహారాజు భార్య.

ఛండాలధృతైకహస్తన్యాయము — నీటమునింగి చావనున్న వానిని ఛండాలుఁ డొక చేతితోఁ దీసి రక్షించినను మైలసోఁకు మని భావము.

ఛండాలిగోత్రము— వసిష్ఠగణము చూ.

ఛండికా క్షేత్రము దేవీపురాణప్రసిద్ధమగు నీ మహాదేవీక్షేత్ర మయోధ్యా రాష్ట్రములోని ఉనావో జిల్లాలోని బాక్సారు అనంబడు గ్రామమునందుఁ గలదు. గంగాతీరము. కార్తికమాసమున నిట గొప్పయాత్ర జరుగును. లక్షలజను లేతెంచి దేవిం దర్శింతురు.

ఛండీ[శక్తు]లు ౮- అష్టచండీశక్తులు. ౧ ఉగ్రచండీ, ౨ ప్రచండీ, ౩ చండోగ్రి, ౪ చండనాయికి, ౫ అతిచండా, ౬ చాముండీ, ౭ చండీ (లేక చండా) ౮ చండవతీ.

ఛండబాలేశ్వరము (చాంద్బాలి)— మహానదీముఖద్వారమునకడ నున్న రేవుపట్టణము. (ఒరిస్సాదేశము చూడుఁడు.)

ఛండీశ్వరుఁడు లేక ఛండికేశ్వరుఁడు గొప్పశివభక్తుఁడు; ప్రమథముఖ్యులలోనివాఁడు.

ఛండేరీ— చంద్రావతీపురము చూ.

ఛండేలులు — ఇప్పటి బుందేల్ ఖండము (తొల్లింటియయాభుక్తిదేశము) నేలిన నృపులు. (దాహలమండలము చూడుఁడు) వీరి రాజధాని మహోబా. (తొల్లింటి మహోత్సవనగరము.)

వీరు మహాదాతలని పేరందిరి. దేవాలయములం గట్టించినవారు. కిరాత్ సిం గీన్నపాలురలోఁ బండ్రెండవవాఁడని చెప్పఁబడినది.

ఛత్రము— గొడుగు చూడుఁడు.

ఛత్రరేఖ-పురుషసాముద్రికము చూడుఁడు. స్త్రీసాముద్రికము చూడుఁడు.

ఛత్రవతి— దీని నహిచ్ఛత్రపురమందురు. ఉత్తరపాంచాలము చూడుఁడు.

ఛత్రపతీపురము—అహిచ్ఛత్రపురమున కీపేరు గలదు.

ఛత్రహయగోత్రము-ముద్గలఉపగణము చూడుఁడు.

ఛత్రిణగోత్రము—విష్ణువృద్ధఉపగణము చూడుఁడు.

ఛత్రిన్యాయము- ఒక గుంపుగ నేగు జనసమూహమున నొకఁ డిద్దఱు ముగ్గురు తప్పఁ దక్క నందఱు గొడుగులఁ బట్టుకొనియుండిన గొడుగులుగలవా రందఱని కాని గొడుగులు లేనివారిని జెప్పుదురు.

ఛత్తీసఘ్దేశము అనూపదేశము చూడుఁడు.

ఛందము- లేక ఛందస్సు-లేక ఛందశ్శాస్త్రము- వేదములయందలి మంత్రములకు పాదవిభజనమును చెప్పి, అందుండు గురులఘువులను లెక్కించెడి శాస్త్రమునకు ఛందశ్శాస్త్రమని పేరు. దీనిని సకలవిద్యాధిపతి యగు సర్వేశ్వరుండు నందికేశ్వరునకుఁ జెప్పెననియు, ఆతఁ డింద్రునకు, నింద్రు వాసుకి పింగళులకు, బృహస్పతికి, సనత్కుమారునకు నుపదేశించె ననియుఁ (వాసుకిపింగళులు నన్న నేరలు) జెప్పఁబడినది.

పింగళుఁడు లేక పింగళాచార్యకృతమగు ఛందశ్శాస్త్రమను గ్రంథమాదినిరచింపఁబడినటులఁ దెలియుచున్నది. దీనియందు వైదికాధికారము లౌకికాధికారము నని రెండుభాగములు గలవు. అందు మొదటిది వేదమంత్రముల ఛందస్సును, రెండవభాగ మితరములంగూర్చిన ఛందస్సును

నైయున్నది. ఈ ఛందశ్శాస్త్రమునకు వేదవ్యాసశిష్యుఁడును, ఋగ్వేదప్రవర్తియు నగు పైలర్షి భాష్యము రచించెను. మఱియు మృతసంజీవని యను వ్యాఖ్యను భట్ట హలాయుధుఁడు నను వారలు రచించిరి. [illegible] పింగళాచార్యుఁడు కావ్యఛందమును గ్రంథము [illegible] రచించెనని తెలియుచున్నది.

[illegible] కేదారభట్టు యను [illegible] కారికాభాగమును [illegible], [illegible] భాగమును వృత్తరత్నాకరమను పేరిట గ్రంథముగ రచించెను. ఇది (సంస్కృతమున) [illegible] ఛందస్సుగ నున్నది. [illegible] వ్యాఖ్యయు, శ్రీనాథకృత [illegible] వ్యాఖ్యయుఁ [illegible] యున్నవి. [illegible] వ్యాఖ్యానము [illegible] వృత్త [illegible] వ్యాఖ్యానము, [illegible] వ్యాఖ్యానము, [illegible] వృత్త [illegible] వ్యాఖ్యానములు [illegible] గలవు. మఱియు [illegible] వ్యాఖ్యానము [illegible] వృత్త [illegible], [illegible] వ్యాఖ్యానములు [illegible] వృత్త [illegible] బడెను. [illegible] వృత్త [illegible] కావ్యము [illegible] చెప్పఁబడెను. ఇవిగాక ఛందస్సంగ్రహము, ఛందః కౌస్తుభము, [illegible] మున్నగు [illegible] ఛందో గ్రంథములు గలవని తెలియుచున్నది. ఇవి సంస్కృతభాషయందున్న గ్రంథములు.

[illegible] ఛన్దస్సు [illegible] ములు కొన్ని [illegible] బడెను. [illegible] ఛందము, [illegible] చూడామణి, [illegible] [illegible] మును, అప్పకవీయము, [illegible] లక్షణసారము మున్నగునవి కొన్ని గలవు. [illegible] అప్పకవీయము నెక్కువ గాన

వించుచున్నారు. ఇందు వృత్తలక్షణములు గలవు.

ఛందము లిర్వదియారుగఁ జెప్పఁబడినవి. ఒక్కొక్క ఛందమున పాదమున కెన్ని వర్ణము లనియు లెక్క గలదు. మఱియు నా ఛందమును బ్రస్తరించిన నెన్ని వృత్తములు గలుగునో నా సంఖ్యయు, నందెన్ని వృత్తములు పేర్కొనఁబడి నాయకుని యందున్నవో వాట్ల పేర్లును క్రింద వివరింపఁబడెను. ఇవిగాక యిరువదియారుకన్న నెక్కువ యక్షరములు పాదమునందుఁగల వృత్తములు కొన్ని గలవు. దండకములు మున్నగునవి లెక్క కతీతములగునవి కొన్ని గలవు. ఆర్యాప్రస్తార లక్షణము మొదలగు, నష్టోద్దిష్టప్రత్యయము మేర వనంగొన్ని చమత్కారవృత్తములు (బంధకవిత్వములు) గలవు. వాట్లను వివరింతుము.

ఛన్దములు (ఛన్దస్సులు) వృత్తములు-పద్యములు—

ఛన్దము లిరువది యారు. వీట్లనుండియే వృత్తములు జనించినవి. వృత్తములనఁ బద్యములనియు నందురు. ఈ పద్యములు సమవృత్తము లనియు, జాతులనియు, ఉపజాతులనియు, ఉద్దామమాలావృత్తము లనియు నాల్గు తెఱఁగులు. ఇందును వచనసాహిత్యమగు గద్యములందు [illegible] భేదములును గలవు.

సమవృత్తములు.

ఇరువదియారు ఛన్దములనుండి జనించిన వృత్తములు సమవృత్తము లనంబడును. ఇవి ౧౩౪౨౧౭౭౨౬ కలవు గాని ఇన్ని పద్యములు జనింపఁగల్గుట లెక్కించుకొనుటయు నేగాని, వాడుకయందు ౨౪౬ పద్యములు మాత్రమే గానవచ్చును. లెక్కన వాట్లకుఁ బేరు లిడఁబడినట్లే గానరాదు. వాట్లనిట్లు వివరింతుము.

౧వ ఛన్దము ఉక్త— ఇందుఁబుట్టిన వృత్తము లిరువది కకారాది ఏకాక్షరమునందును. ఈ ఛందమునుండి పుట్టఁగల వృత్తములు రెండు. వాడుకయందున్నది శ్రీవృత్తమను పద్య మొక్కటియే.

౨ వ ఛన్దము- అత్యుక్త- ఇందుఁ బుట్టిన వృత్తములకుఁ బంక్తికి రెండక్షరములు. ఈఛందమునుండి పుట్టఁగలవృత్తములు నాలుగు. వాడుకయందున్నది స్త్రీ (పెంపు) వృత్త మొకటియె.

౩ వ ఛన్దము- మధ్య- పంక్తికి మూడక్షరములు. పుట్టిన వృత్తము లెనిమిది.
యందున్నవి ౧ నారీవృత్తము, ౨ మృగీవృత్తము, ౩ వినయవృత్తము.

౪ వ ఛన్దము- ప్రతిష్ఠ- పంక్తికి ౪ అక్షరములు- పుట్టఁగలవృత్తసంఖ్య ౧౬. వాడుకయందున్నవి ౪. ౧ కన్యా, ౨ వ్రీడా, ౩ సుకాంతి, ౪ బింబవృత్తము.

౫ వ ఛన్దము- సుప్రతిష్ఠ- పంక్తికి ౫ అక్షరములు పుట్టఁగలవృత్తసంఖ్య ౩౨. వాడుకయందున్నవి ౮. ౧ ప్రీతి వృత్తము, ౨ ప్రగుణ వృత్తము, ౩ సతీవృత్తము, ౪ పంక్తివృత్తము, ౫ సంమోహావృత్తము, ౬ అంబుజము, ౭ వలమురీ వృత్తము, ౮ సుందరీవృత్తము.

౬ వ ఛన్దము- గాయత్రీ- (చరణమునకు ౬ అక్ష) వృత్తసంఖ్య ౬౪. వాడుకలోనున్నవి ౧౦. అవి ౧ సావిత్రీవృత్తము, ౨ విచిత్రము, ౩ తనుమధ్య, ౪ చంద్రవదనము, ౫ శశివదనము, ౬ సుమలతా, ౭ వసుధ, ౮ వసుమతీ, ౯ విజయశుభవృత్తము, ౧౦ కిసలయవృత్తము.

౭ వ ఛన్దము- ఉష్ణిక్కు- (చరణమునకు ౭ అక్ష) వృత్తసంఖ్య ౧౨౮. వాడుకయందున్న వృత్తములు పది.

౧ లోలావృత్తము, ౨ హంసమాల, ౩ మదరేఖ, ౪ కుమారలలిత, ౫ సరసిజవృత్తము, ౬ విభూతి, ౭ మధుమతి, ౮ మదనవిలసితము, ౯ ప్రసవపరము, ౧౦ సురుచిరావృత్తము.

౮ వ ఛన్దము- అనుష్టుప్- (చరణమునకు ౮ అక్ష) వృత్తసంఖ్య ౨౫౬. వాడుకలోనున్న వృత్తములు పదునొకండు.

౧ విద్యున్మాలా, ౨ చిత్రాసవృత్తము, ౩ విమానవృత్తము, ౪ సింహరేఖావృత్తము, ౫ చిత్రపదవృత్తము, ౬ హంసరుతము, ౭ నారాచము, ౮ ప్రమాణికము, ౯ నాగరవృత్తము, ౧౦ మాణవకము, ౧౧ సమానవృత్తము.

౯ వ ఛన్దము బృహతి- (చరణమునకు ౯ అక్ష) వృత్తసంఖ్య ౫౧౨. ఇందు వాడుకయందున్న వృత్తము లైదు.

౧ భుజగశిశుసృతము, ౨ ఉత్పన్నకావృత్తము, ౩ భద్రకము, ౪ హలముఖి, ౫ కనోరవృత్తము.

౧౦ వ ఛన్దము- పఙ్క్తి (చరణమునకు ౧౦ అక్ష) వృత్తసంఖ్య ౧౦౨౪. ఇందు వాడుకయందున్న వృత్తములు పదునేను.

౧ ప్రణవవృత్తము, ౨ మయూరసారి, ౩ రసాలివృత్తము, ౪ మనస్వినీవృత్తము, ౫ చంపకమాల, ౬ మణిరంగము, ౭ మత్తహంసశ్రేణి, ౮ కౌముది, ౯ భోగివిలసితము, ౧౦ మనోరమ, ౧౧ శుద్ధవిరాటి, ౧౨ సంవిశీవృత్తము, ౧౩ పఙ్క్తివృత్తము, ౧౪ కోమల, ౧౫ వాగ్మివృత్తము, ౧౬ మోదకము, ౧౭ ప్రశ్లిష్టమను వృత్తము- పంచశిఖలాంవృత్తము.

౧౧ వ ఛన్దము- త్రిష్టుప్ (చరణమునకు ౧౧ అక్ష) వృత్తసంఖ్య ౨౦౪౮. ఇందువాడుకలోనున్నవృత్తము లిరువదియేను.

౧ ఇంద్రవజ్రము, ౨ ఉపేంద్రవజ్రము, ౩ ఉపస్థితము, ౪ దోధకము లేక పాదపము, ౫ రథోద్ధతము, [స్వస్తికావృత్తము] ౬ భద్రికము, ౭ స్వాగతము, ౮ కాంతా లేక కాంతివృత్తము, ౯ శ్యేనివృత్తము, ౧౦ వాతోర్మివృత్తము, ౧౧ కలితాంగి లేక గీతాలంబనము, ౧౨ శాలిని, ౧౩ సుముఖి, ౧౪ భ్రమరవిలసితము, ౧౫ వృత్తావృత్తము, ౧౬ పృథ్వీవృత్తము, ౧౭ వృంతవృత్తము, ౧౮ మౌక్తికమాల, ౧౯ ఉపస్థిత (శిఖండితము), ౨౦ శ్రీవృత్తము,

౨౧ ఏకరూపావృత్తము, ౨౨ చంద్రికావృత్తము, ౨౩ ఉపజాతి, ౨౪ మందారదామము (ఇది ప్రక్షిప్తము)

౧౨ వ ఛన్దము- జగతి. చరణమునకు ౧౨ అక్షరములు. వృత్తసంఖ్య ౪౦౯౬. ఇందులో వాడుకలో నున్న వృత్తములు ౨౨.

౧ స్రగ్విణీ వృత్తము, ౨ భుజంగప్రయాతము, ౩ తోటకము, ౪ జలధరమాల, ౫ వంశస్థము, ౬ ఇంద్రవంశము, ౭ ద్రుతవిలంబితము, ౮ మోదకము, ౯ తామరసము, ౧౦ ప్రియంవద, ౧౧ ప్రమితాక్షరము, ౧౨ జలోద్ధతగతి, ౧౩ విశ్వదేవి, ౧౪ చంద్రవర్త్మ, ౧౫ ప్రహేయము, ౧౬ ప్రముదితవదన, ౧౭ కుసుమవిచిత్ర, ౧౮ మణిమాల, ౧౯ మేఘవిలసితము, ౨౦ కలరవము, ౨౧ (ప్రక్షిప్త) పుటవృత్తము, ౨౨ (ప్రక్షిప్తము) ఉజ్జ్వలవృత్తము.

౧౩ వ ఛన్దము అతిజగతి- (చరణమునకు ౧౩ అక్ష) వృత్తసంఖ్య ౮౧౯౨. ఇందు వాడుకలో నున్నవి పదునాలుగు వృత్తములు.

౧ మత్తమయూరవృత్తము, ౨ ప్రహర్షిణీ వృత్తము, ౩ ప్రభాతవృత్తము, ౪ జలదావృత్తము, ౫ మంజుభాషిణీవృత్తము, ౬ రుచిరావృత్తము, ౭ క్షమావృత్తము, ౮ క్షపావృత్తము, ౯ చంచరీకావళి, ౧౦ మత్తహంసిని, ౧౧ సుమంగలీ, ౧౨ ఖాభరగానము, ౧౩ లతావృత్తము, ౧౪ (ప్రక్షిప్తము) ప్రీతివృత్తము.

౧౪ వ ఛన్దము-శక్వరి. (చరణమునకు ౧౪ అక్ష) వృత్తసంఖ్య ౧౬౩౮౪. ఇందు ౧౩ వాడుకయందున్నవి.

౧ వనమయూరము, ౨ భూనుతము, ౩ సుందర, ౪ ప్రహరణకలితము, ౫ వసంతతిలకము లేక సింహోద్ధతము లేక ఉద్ధర్షిణీ లేక శోభావతి లేక మధుమాధవి, ౬ నవనందిని, ౭ అపరాజితము, ౮ అసంబాధ, ౯ కమలవిలసితము, ౧౦ సురుచిరము, ౧౧ మదనవృత్తము, ౧౨ జలధరము, ౧౩ లోల.

౧౫ వ ఛన్దము- అతిశక్వరి. (చరణమునకు ౧౫ అక్ష) వృత్తసంఖ్య ౩౨౭౬౮. వాడుకయందున్న వృత్తములు ౧౭.

౧ మాలిని, ౨ సుకేసరము, ౩ భద్రకము, ౪ మనోజ్ఞము, ౫ మణిభూషణము, ౬ ఇలావృత్తము, ౭ చంద్రరేఖ, ౮ నళినీవృత్తము, ౯ సుగంధి లేక శాలినీవృత్తము, ౧౦ చామర లేక ప్రశాంతివృత్తము, ౧౧ అలసగతి, ౧౨ మణిగణనికరము, ౧౩ గజరాజము, ౧౪ లలితగతి, ౧౫ సరసాంకము, ౧౬ మాలతి, (ప్రక్షి) ౧౭ హంసయానము. (ప్రక్షిప్తము)

౧౬ వ ఛన్దము- అష్టి. (చరణమునకు ౧౬ అక్ష) వృత్తసంఖ్య ౬౫౫౩౬. ఇందు వాడుకయందున్నవి పదునొకండు వృత్తములు.

౧ పంచశ్రీ, ౨ గజవిలసితము, ౩ మదనదర్పణము, ౪ అశ్వగతి, ౫ ఫలసదనము, ౬ వాణీవృత్తము, ౭ మేదినీవృత్తము, ౮ చంద్రభాను, ౯ పద్మకము, ౧౦ పంచచామరము, ౧౧ ప్రియకాంతివృత్తము.

౧౭ వ ఛన్దము- అత్యష్టి. (చరణమునకు ౧౭ అక్ష) వృత్తసంఖ్య ౧౩౧౦౭౨. ఇందు వాడుకయందున్న వృత్తములు పదునొకండు.

౧ సుగంధి, ౨ చంపకకేసరి, ౩ వంశపత్రపతితము, ౪ త్వరితగతి, ౫ పాలాశదళము, ౬ మందాక్రాంతము, ౭ కోకిలాకాకము, ౮ నర్కుటము, ౯ హరిణీవృత్తము, ౧౦ పృథ్వీవృత్తము, ౧౧ శిఖరిణీవృత్తము.

౧౮ వ ఛన్దము- ధృతి. (చరణమునకు ౧౮ అక్ష) వృత్తసంఖ్య ౨౬౨౧౪౪. ఇందు వాడుకయందున్న వృత్తములు తొమ్మిది.

౧ తరళివృత్తము, ౨ త్వరితపథగతి, ౩ అతివినయము, ౪ దేవరాజవృత్తము, ౫ క్షా

హారము, ౬ హరనర్తనము, ౭ శనివృత్తము, ౮ కుసుమితలతావేల్లితము, ౯ మత్తకోకిల.

౧౯ వ ఛన్దము- అతిధృతి (చరణమునకు ౧౯ అక్ష.) వృత్తసంఖ్య ౫౨౪౨౮౮. ఇందు వాడుకయందున్న వృత్తము లెనిమిది.

౧ సుభికము, ౨ కవికంఠభూషణము, ౩ భూతిలకము, ౪ చంద్రికళావృత్తము, ౫ మేఘవిస్ఫూర్జితము, ౬ ధృవకోకిల, ౭ తరళి, ౮ శార్దూలవిక్రీడితము.

౨౦ వ ఛన్దము-కృతి (చరణమునకు ౨౦ అక్ష) వృత్తసంఖ్య ౧౦౪౮౫౭౬. ఇందు వాడుకయందున్న వృత్తము లేడు.

౧ భుజంగవృత్తము, ౨ కలితము, ౩ ప్రభాకలితము, ౪ ఖచరప్లుతము, ౫ అంబురుహము, ౬ ఉత్పలమాల, ౭ మత్తేభవిక్రీడితము.

౨౧ వ ఛన్దము-ప్రకృతి (చరణమునకు ౨౧ అక్ష) వృత్తసంఖ్య ౨౦౯౭౧౫౨. ఇందు వాడుకయందున్న వృత్తము లెనిమిది.

౧ స్రగ్ధర, ౨ సురభూజరాజము, ౩ కనకలత, ౪ కరిబృంహితము, ౫ మణిమాల, ౬ లాటీవిటవృత్తము, ౭ వనమంజరి, ౮ చంపకమాల.

౨౨ వ ఛన్దము- ఆకృతి (చరణమున ౨౨ అక్ష) వృత్తసంఖ్య ౪౧౯౪౩౦౪. ఇందు వాడుకయందున్న వృత్తములు తొమ్మిది.

౧ కనకలతిక, ౨ మద్రికవృత్తము, ౩ తురగవృత్తము, ౪ తరళ, ౫ విచికిలితము, ౬ మానినీవృత్తము, ౭ భద్రకవృత్తము, ౮ సుభద్రకము, ౯ మహాస్రగ్ధర.

౨౩ వ ఛన్దము- వికృతి (చరణమున ౨౩ అక్ష) వృత్తసంఖ్య ౮౩౮౮౬౦౮. ఇందు వాడుకయందున్న వృత్తము లైదు.

౧ కుసుమవృత్తము, ౨ మత్తాక్రీడావృత్తము, ౩ పద్మనాభము, ౪ అశ్వలలితము, ౫ కవిరాజవిరాజితవృత్తము.

౨౪ వ ఛన్దము- సుకృతి (చరణమున ౨౪ అక్ష) వృత్తసంఖ్య ౧౬౭౭౭౨౧౬. ఇందువాడుకయందున్న వృత్తము లారు.

౧ శృంగారము, ౨ పంచశరము, ౩ అష్టమూర్తి, ౪ తన్వీవృత్తము, ౫ క్రౌంచపదము, ౬ సరసిజవృత్తము.

౨౫-వ ఛన్దము-అతికృతి(చరణ. ౨౫ అక్ష) వృత్తసంఖ్య ౩౩౫౫౪౪౩౨. ఇందు వాడుకయందున్న వృత్తములు తొమ్మిది.

౧ సాధ్వీవృత్తము, ౨ జలధరము, ౩ చారుసుతి, ౪ విజయము, ౫ సురుచీవృత్తము, ౬ వనరుహము, ౭ [illegible], ౮ భాస్కరవిలసితము, ౯ [illegible] లేక బంధురవృత్తము.

౨౬ వ ఛన్దము-ఉత్కృతి (చరణ ౨౬ అక్ష) వృత్తసంఖ్య ౬౭౧౦౮౮౬౪. ఇందు వాడుకయందున్న వృత్తము లైదు.

౧ భుజంగవిజృంభితము, ౨ వరాహవృత్తము, ౩ మనుజము, ౪ పరిభువృత్తము, ౫ మంగళమహాశ్రీ.

ఇట్టుల నిరువదియారు ఛందంబులనుండి జనించువృత్తములసంఖ్య పదమూడుకోట్ల నలువది రెండులక్షల పదునేడువేల ఏడువందల ఇరువదియారు. ఇందు వాడుకయందున్న వృత్తములు రెండువందల నలుబదియారు. ఇవన్నియు సమవృత్తములని యెఱుగునది.

జాతులు (ద్వివిధము) — జాతులు లేక జాతిపద్యములు- శుద్ధజాతు లనియు, ఉపజాతు లనియు ద్వివిధము.

శుద్ధజాతులు ౬ విధములు, ౩౮ భేదములు.

౧ పద్యములు- ౧ కలిక, ౨ ఉత్కలిక, ౩ ఉత్సాహ, ౪ తరువోజ. (అని ౪ విధములు)

౨ ఆర్యలు (౫) — ౧ పథ్యార్య లేక అనంతపథ్యార్య, ౨ విపులార్య, ౩ చపలార్య, ౪ ముఖచపలార్య, ౫ జఘనచపలార్య (అని

ఐదు విధములు)

3 అక్కరలు (౫)— ౧ మహాక్కర, ౨ మధ్యాక్కర, 3 మధురాక్కర, ౪ అంతరాక్కర, ౫ అల్పాక్కర (అని ఐదు విధములు.)

౪ కన్దపద్యములు (౯)— ౧ సమకన్దము, ౨ విషమకన్దము, 3 ఆర్యాకన్దము, ౪ హ్రస్వ (కుఱుచ) కన్దము, ౫ దీర్ఘ(నిడుద) కన్దము, ౬ ద్వివిధకన్దము, ౭ చతుర్విధకన్దము, ౮ వృత్తగర్భితకన్దము, ౯ ప్రమితాక్షరకన్దము (అని తొమ్మిది విధములు)

౫ పాదపద్యములు (౬)—౧ షట్పదము, ౨ త్రిపదము, 3 ద్విపద, ౪ మంజరి (ఇందు ప్రాసరహితమంజరియుం గలదు) ౫ చౌపదము, ౬ వితాళము లేక వితాళచౌపదము (అని షడ్విధములు)

౬ రగడలు (నవవిధములు)— ౧ వృషభగతిరగడ (త్రిపుటతాళము), ౨ హరిణగతిరగడ (త్రిపుటతాళము), 3 విజయభద్రము (జంపెతాళము), ౪ ద్విరదగతిరగడ (జంపెతాళము), ౫ మధురగతిరగడ (ఏకతాళము), ౬ విజయమంగళము(రూపకతాళము),౭ హయగతిరగడ (రూపకతాళము), ౮ హయప్రచారము(రూపకతాళము), ౯ హరిగతిరగడ (అటతాళము) (రగడలు నవవిధములు)

ఉపజాతులు (ద్వివిధము)- ౨౨ భేదములు.

౧. సీసపద్యములు (౧౨)- ౧ వృత్తప్రాససీసము, ౨ సర్వతఃప్రాససీసము, 3 అర్ధసమసీసము, ౪ అవకలిసమసీసము, ౫ అవకలివడిసీసము, ౬ అవకలిప్రాససీసము, ౭ సర్వలఘుసీసము, ౮ సర్వనామప్రాససీసము, ౯ గీతరహితచతుష్ప్రాససీసము, ౧౦ సర్వవడి సీసము (ఇది సమసీసపద్యము), ౧౧ విషమసీసము(ఇది విషమసీసపద్యము) ౧౨ ఉత్సాహవేదండసీసము (ఇది విషమసీసపద్యము.)

౨ గీతపద్యములు(౧౦ విధములు):- ౧ ఆటవెలది, ౨ తేటగీతి, 3 ఎత్తుగీతము, ౪ కమలినీగీతము, ౫ పవడగీతము, ౬ ఆర్యాగీతము, ౭ ఉపగీతము, ౮ ఉద్గీతము, ౯ శుద్ధగీతము, ౧౦ మలయగీతము.

సమధనమాలావృత్తములు.

సమధనమాలావృత్తములు—ఛందోబద్ధములనియు, నిబంధనరహితములు ఛందములకు లోఁగలవనియు నందురు. విట్లుగూర్చి సంశయము కలదు. ఏదియెట్లు లున్నను నివి ముఖ్యవృత్తములనియు,గౌణవృత్తములనియు,శుద్ధ లేక ఉభయవృత్తములనియుఁ ద్వివిధము.

ముఖ్యవృత్తములు (ద్వివిధము) తొమ్మిది భేదములు:-ఇవి సమమనియు, విషమమనియు ద్వివిధము. సమవృత్తములు- సమధనవృత్తములలోనివేయనియుఁ గొందరనెదరు. ఇందలి స్వస్థానసమ, స్వస్థానవిషమ భేదములచేఁ దనరు (ముఖ్యవృత్తములను) నవవిధభేదవృత్తములను స్వస్థానవృత్తము లనియు, గౌణవృత్తములను పరస్థానవృత్తములనియుఁ గూడ నందురు.

ముఖ్యవృత్తములు(స్వస్థానవృత్తములు)— ఇవి ద్వివిధము.

౧. స్వస్థాన లేక స్వస్థానార్ధసమవృత్తములు:—౧ ఉపజాతివృత్తములు- ఇవి తిరుగఁ ద్వివిధము. ౧ సమోపజాతి; ౨ వ్యత్యస్తసమోపజాతి; 3 వైపరీత్యోపజాతి; ౨ ఉపచిత్రి- స్వస్థానార్ధసమవృత్తము; 3 నారీనుతి- స్వస్థానార్ధసమవృత్తము; ౪ అజితప్రతాప- స్వస్థానార్ధసమవృత్తము; ౫ రతిప్రియ- స్వస్థానార్ధసమవృత్తము.

౨. స్వస్థాన లేక స్వస్థానార్ధవిషమవృత్తములు నాలుగు:- ౧ ధరణి- స్వస్థానార్ధవిషమవృత్తము, ౨ వారాంగీ- స్వస్థానార్ధవిషమవృత్తము, 3 అంగజాస్త్ర- స్వస్థానార్ధవిషమవృత్త

ము, ౪ నదీఘోష- స్వస్థానార్థవిషమవృత్తము.

గౌణవృత్తములు ౩ విధములు, ౧-౨ భేదములు. వీనిని బహిస్థానవృత్తములనియు నందురు.

౧. పరిస్థానవిషమవృత్తములు మూడు:— ౧ ఉభగనుసమనోహారిము, ౨ శ్రీరమణము, ౩ శరభక్రీడ.

౨. పరస్థానార్ధసమవృత్తము లారు:- ౧ ధృతిమధ్య, ౨ పరావతి, ౩ సయోగిని, ౪ వేగవతి, ౫ కేతుమతి, ౬ మనోహారివృత్తము.

౩. పరస్థాన సర్వవిషమ (సర్వస్థాన విషమ) వృత్తములు మూడు:- ౧ [illegible] వృత్తము, ౨ ఉద్గతవృత్తము, ౩ [illegible] వృత్తము.

వైతాళీయమాత్రావృత్తములు (మాత్రా వృత్తములలోనివి)- ఇవి [illegible].

౧ ఔపచ్ఛందసికవృత్తము, ౨ [illegible] వృత్తము, ౩ చారుహాసినీవృత్తము, ౪ వైతాళీయవృత్తము, ౫ [illegible] వృత్తము, ౬ [illegible] వృత్తము, ౭ [illegible] వృత్తము, ౮ [illegible] వృత్తము, ౯ [illegible] వృత్తము.

ఉద్ధురమాలావృత్తములు:—

ఉద్ధురమాలలు ౧౦౫. [illegible] దండకములే ౯౯౯ విధములు. కాని ఇందు ౧౦ విధములగు దండకములు మాత్రము [illegible] యున్నవి. అవి ౧ యగణదండకము, ౨ తగణదండకము, ౩ [illegible], ౪ [illegible] దండకము, ౫ లీలాకరదండకము, ౬ [illegible] దండకము, ౭ వ్యాళదండకము, ౮ [illegible] దండకము (దీనిని అర్ణవ మనియు, [illegible] యనియుఁ గూడ నందురు), ౯ [illegible] దండకము, ౧౦ ఛందవృష్టిదండకము అనునవి. [illegible] వానికి యందు లేవు.

తక్కిన ఉద్ధురమాలావృత్తము లారు:— ౧ లాతుణీవృత్తము, ౨ [illegible] వృత్తము, ౩ [illegible] వృత్తము, ౪ లయహారివృత్తము, ౫ లయవిభాతీవృత్తము, ౬ లయగ్రాహివృత్తము.

ఈ ఉద్ధురమాలావృత్తములకు ఛందోబద్ధ నియమము లేదు. దండకముల గమనిక వేఱు. వృత్తము లారు నక్షత్రచరణమునకు ౨౬ కన్న నెక్కువ యక్షరసంఖ్య గలిగియుండెడిని.

గద్య లేక వచనకావ్యములఁ గూర్చి వేఱు తావునఁ గానవచ్చును.

ఛందోగిగోత్రము- ఆత్రేయగణముచూ.

ఛన్నకులగోత్రము— ఆర్య వైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములుచూ. (సం.) ఛన్నకుల (చిన్నకుల- చిన్నకులు) గోత్రము, ఛాన్ద్రేయ (౧౫) గోత్రము, [illegible] గోత్రము, ఋష్యాశ్రమ, [illegible] గణము, బాహ్వాక్ష, ఆపస్తంబయజుశ్శాఖ, [illegible] సమానగోత్రము- [illegible] దేవత. [illegible] భార్య. [illegible] సముద్రనామము [illegible] స్నానము. [illegible] కోటి. దీపములు ౧౩. [illegible] సంఖ్య ౧౨. [illegible] దానము. [illegible] ము, [illegible] యములు.

ఛాగలగోత్రము—ఆత్రేయగణముచూ.

ఛాగవ్యగోత్రము- నిధృవగణము చూ.

ఛాటిల్సు (CHATTELS) చరాస్తులు

(వాణిజ్యసంబంధ పదభాషాపదము). Chattels చరాస్తి యని యర్థము. (భూములు, ఇండ్లు మొదలగు స్థిరాస్తులు కావు).

ఛాందిగోత్రము ఆత్రేయగణము చూ.


ఛానెల్ (జలప్రవాహము) Channel—

నదియొక్క నీటిప్రవాహము. నీరు ప్రవహించుటకుఁ ద్రవ్వఁబడిన కాలువయందలి ప్రవాహము. రెండు గొప్పజలభాగములఁ (సముద్రముల) గల్పు సన్నని జలభాగము. Sea portion చూడుఁడు.

ఛాయ లేక నీడ (SHADOW)—

ఛాయ లేక నీడ యనంగనే సర్వసాధారణముగ నెల్లరకు వెలుతురునిచ్చు నొకవస్తువునుండి వాని కివ్వలం గన్పట్టు తెరయాకారపుం బ్రదేశమని యర్థమగును. దీని నింకను గీడనీడ యనుటయుం గలదు. చెట్టునీడ యనిన, నెండవేడిమి నుండి తప్పించుకొని చల్లనిప్రదేశమునకుం జేరుటకు నేగుతావు, గాని సరిగా నిప్పుడే చెప్పబడిన ఛాయ లేక నీడకన్న నధిక మెందేదేని కల దేమో యనిపించుంగాని చెట్టునీడయు నెప్పు టయందు వెలుతురునుండి యడ్డముగనున్న యొకదాని యాకారపుం బ్రదేశము కన్పట్టు చుటయే యగును. ఇంక దీనికి సంబంధకారణము లను నిజముగ జరుగుచుండు కార్యములను, అవి మనదృష్టికి కనబడుటయందు గల్గు భేదప్రకార ములను, వాట్లి నిజకారణములను తెలుపు శాస్త్రమును ఇంగ్లీషుభాషయందు Optics అనె దరు. అనంగా optical science అని భావ ము. ఇది దృశ్యముం (vision) గూర్చినదై యగును. (ఆప్టిక్సు లేక ఆప్టికల్ సైన్సు చూ.)


నీడలగూర్చి వివరించుటయందు కొన్ని చిత్ర పటములు గొంతవఱకు సహాయములై యగును.



ఇం దెన్మిదవసంఖ్య గలవృత్తము వెలుతురు నిచ్చు పదార్థమనియు, ఆఱు, నేడు సంఖ్యల గీత వెలుతురునుండి యడ్డముగ నున్న పదార్థ మనియు నెఱుంగునది. ఇంక ౧, ౬, ౫ నొక తిన్నని గీతయు, ౩, ౭, ౫ ఒక తిన్నని గీతయు (strait lines) నైయున్నవి. ౫ కడ నీ రెండు గీతలు కలియును. ఇత్తఱి ౮ నుండి వెలువడుచున్న వెలుతురునకు నడ్డముగనున్న ౬, ౭ గీత యొక్క నీడ ౬, ౭, ౫ త్రికోణస్థానమునందు వ్యాపించియుండెడిని.

ఈ సందర్భమున ౪, ౫, ౯ తిన్నని గీత యుండుతావున నొక తెల్లనిగుడ్డ వైచిన ౫ ప్రదేశమున నానీడ ఒక చుక్కవలెం దాంకి కన్పట్టును.

ఈ సిద్ధాంతమును వెలుతురునిచ్చు పదార్థ ము సూర్యునింబోలి పెద్దదిగ నుండుటయు, దాని నుండి దాని వెలుతురున కడ్డముగనున్న పదార్థ ము చిన్నదిగనుండుటయు గమనింపవలసిన సంగ తులై యున్నవి. ఇట్టి వెలుతురునిచ్చు పదా ర్థము దీపమువంటి చిన్నదిగ నుండుటయు, దాని నుండి దాని వెలుతురున కడ్డముగనున్న పదార్థ ము పెద్దదిగనుండుటయు సంభవించినయెడల నిందుకు వ్యతిరేకముగ దృశ్యమగు నీడ యేర్పడును. అనంగా నీడ అవ్వలకుం బోనుపోను తగ్గిపోవు టకు మాఱుగం బోనుపోను పెద్దదియగు చుం పెద్దదిగం బడుచుం గానంబడును. దాని నీక్రింది పటమునం జూడంగలరు.



ఇందు ౧ సంఖ్యయగు దీపమునుండి వ్యాపించు వెలుతురునకు ౬, ౭ గీత అడ్డముగనున్న దిగాన ౪, ౯ గీతకడ నున్న తెరపై ౬, ౭, ౯, ౪

చతుష్కోణప్రదేశ మంతయు నీడ గల్గును. అనఁగా ౬, ౭ లకడనుండి యవ్వల కడుగు క్రొలఁది నీడ పెద్దదియగుచుఁ బోపై ౮, ౯ వఱకును నీడయే కన్పించెడిని.

మనుష్యులు మొదలగువాటి నీడయుఁ జెట్ల నీడయు నీవిధానముననే గల్గుచుఁ గన్పట్టుచుండును. నీడయొక్క ప్రధానమధ్యభాగము కడు నల్లగా నుండును. దానిని అంబ్రా యనియు, దానిచుట్టును partially illuminated portion of the shadow అనఁగాఁ గొంచెము వెల్తురు నుండి క్రమక్రమముగ తగ్గుచు, నల్లనిభాగముగా గోల్పోవుచుఁ బాటుచుండి కడకు వెలుతురుతోఁ గలసిపోవు నీడభాగమునకు పెనంబ్రా యనియుఁ బరభాషానామము లిడి, శాస్త్రజ్ఞులు ద్వివిధముగ విభజించియున్నారు.

ఛాయాగడియారము- ఇది రాతితోఁ జేయఁబడి ఎండలో నమర్పఁబడినది. సూర్యుని కాంతివలనఁ గల్గెడినీడనుబట్టి సమయమును ఆతావులందు గంటలు గాని ఘడియలు గాని గుర్తించి చిన్నగీతలు గీచి అగపడుచే కాలము వివరించుచు స్థాపించియుంచుదానికి ఛాయాగడియారమని పేరు.

ఇట్టివి చాలతావులందుఁ గలవు. భువనేశ్వరమున రెండుమూఁడు స్థాపింపఁబడినవియున్నవి.

ఛాయాగణితము— ఛాయాగణితము కాలమును నిర్ణయించుట కుపయోగించెడిని. దీనిని పంచాంగములం గుణించువారుపయోగించుచుందురు. ఈగణితముంగూర్చి లీలావతీగణితమునందుఁ గొంత వివరింపఁబడినది. ఛాయ యనిన నీడ యర్థము. దీని ననేకవిధముల లెక్కించునాచారము వేర్వేఱు దేశములయందుఁ గలదని తెలియుచున్నది. ఇందు ముఖ్యముగ వాడుకయందున్నవి శంకుచ్ఛాయ యనియు, నరచ్ఛాయయనియు నిరుతెఱంగులై ఎక్కువ

వాడుకయందున్నవి. ఇంకను దీపచ్ఛాయయను వేఱొకవిధానముకూడ వాడుకయందున్నదని తెలియుటయెగాని ఆంధ్రదేశమునందు వ్యాపించినటులఁ గానరాదు. వాటింగూర్చి ఇటులఁ జెప్పఁబడినది.

శ్లో॥ నంద-చంద్రప్రమితం ఛాయయోరంతరం
కర్ణయోరంతరం విశ్వతుల్యం యయోః
తే ప్రభే వక్తి యో యుక్తిమాన్వేత్త్య
సవ్యక్తమవ్యక్తయుక్తిం స మన్యేఽఖిలమ్॥

శ్లో॥ శంకుప్రదీపాంతరభూస్త్రిహస్తా
దీపోచ్ఛ్రితిస్సార్ధకరత్రయాచేత్।
శంకోస్తదర్కాంగులసమ్మితస్య
తస్య ప్రభా స్యాత్కియతీ వదాశు

శ్లో॥ ప్రదీపశంక్వంతరభూస్త్రిహస్తా
ఛాయాంగులైః షోడశభిస్సమాచేత్।
దీపోచ్ఛ్రితిస్స్యాత్కియతీ వదాశు
ప్రదీపశంక్వంతరముచ్యతాం మే॥

శ్లో॥ ఛాయాగ్రయోరంతరసంగుణాభా
ఛాయాప్రమాణాంతరహృద్భవేద్భూః।
భూశంకుఘాతః ప్రభయా విభక్తః
ప్రజాయతే దీపశిఖౌచ్చ్యమేవమ్॥

శ్లో॥ త్రైరాశికేనైవ యదేతదుక్తమ్
వ్యాప్తం స్వభేదైర్హరిణేవ విశ్వమ్।

శ్లో॥ శంకోర్భార్క-మితాంగుళస్య సుమతే
దృష్టా కిలాష్టాంగుళా।
ఛాయాగ్రాభిముఖే కరద్వయమితే
న్యస్తస్య దేశే పునః।
తస్యైవార్క-మితాంగుళా యది తదా
ఛాయాప్రదీపాంతరమ్।
దీపౌచ్చ్యంచ కియద్వద వ్యవహృతిం
ఛాయాభిధాం వేత్తిచేత్॥

ఇందు నరగణితము- మనుష్యుఁడు చెవుల యందు వ్రేలునుంచుకొని పాదములతోఁ జెవులవఱకుఁ దనసీడను గొలిచి లెక్కించుటయు, శంకు (కొయ్య) నాటించి దానినీడను గొలుచుచు లెక్కించుటయు నని తెలియుచున్నది. శంకు సర్వసాధారణముగ ౧౨ అంగుళముల ప్రమాణముగఁగాని, అపరిమితప్రమాణముగఁ గాని యుండెడిని. సూర్యోదయ (అర్ధోదయ) కాలమున నడుగులలెక్క తొంబదిగనుండును. అపరాహ్ణకాలమున నొకటి లేక సున్న యగును.

ఇంక దీపచ్ఛాయాంగుళ్చ దైవజ్ఞసామ్మతమునం దిటుల వివరింపఁబడినది.

శ్లో॥ అంగుళీమేవ మాదాయ
సప్తాంగుళిధరాయ చ।
అంగుళీఘటికా ద్వే ద్వే
కాలమానం వినిర్దిశేత్

అనఁగా నండలో సూర్యోదయాది అపరాహ్ణమువనుక నుత్తరదిఙ్ముఖుఁడై నిలుచుండియు, అపరాహ్ణము మొదలు సాయంకాలమువనుక దక్షిణదిఙ్ముఖుఁడై నిలుచుండియు బొటనవ్రేలిని చాచిన చేతిని సరిగాఁ జూచుచు పెట్టియుంచి చాఁచి రెండు చిటికెనవ్రేళ్ళను (బొటనవ్రేళ్లను) ముడిచి తక్కినయున్నది వ్రేళ్లలో నడిమిదాని నాఁచియుంచి కుడిచేతి జ్యేష్ఠాంగుళీమధ్యపర్వమును మధ్యమాంగుళీమధ్యపర్వమును ఒకటికొకటి తగులునట్లు చాఁచియుంచియుఁ, దక్కినపైభాగము అనఁగా కుడిచేతి జ్యేష్ఠమధ్యల పర్వములపై నగభాగములను నానికి లేకుండునటుల చిలవలై పైకెత్తియుంచి చూడవలయును.

అట్లుంచియుంచిన జ్యేష్ఠాంగుళముయొక్క నీడ (ఛాయ) కుడిచేతి మధ్యమాంగుళి మొదలు (దానిందాఁటి) ఎన్నివ్రేళ్ళమీఁదఁ బ్రసరించి యుండునో అన్ని రెండుచొప్పున ఘటికలకాలము (అనఁగా వ్రేలుఒక్కొంటికి రెండుఘటికల చొప్పున ఘటికలు (లేక ఏఁబదియొక్క నిమిషములు) చొప్పున నైనఘటికలను పదునేను ఘటికలలోఁ దీసివేయఁగా (సూర్యోదయాది అపరాహ్ణపర్యంతము పదునేనుఘటికలని యెఱుంగునది) ఎన్ని మిగులునో అన్ని ఘటికలప్రొద్దెక్కినదని తెలియనగును. పూర్వాహ్ణమున (ఉత్తరాభిముఖుఁడై) యిటుల లెక్కించి యిన్ని ఘటికల ప్రొద్దెక్కినదని తెలిసికొనినట్లే, అపరాహ్ణమున (దక్షిణాభిముఖుఁడై) ఇటుల లెక్కించి ఇన్ని ఘటికలప్రొద్దింక నున్నదని తెలిసికొనఁదగియుండెడిని.

ఇంక రాత్రులందు వెన్నెలలో నిట్టిలెక్కచేఁ జంద్రోదయాదిగ ఘటికలను నిర్ణయింపఁదగియుండెడిని.

ఛాయాపటచిత్రకల (Photography)- ఈ చిత్రాంగ్లికలకు సర్వసాధారణముగ ఫోటోగ్రాఫ్ యని వాడుచున్నారు. వెలుతురు, ఎండ వీటి సహాయమునఁ గొన్ని రసాయనద్రవ్యములచే పోలికలను పడునట్లు చేయుటతో వాటి నట స్థిరపఱచి రూపప్రదర్శనమున కాయత్తపఱచుట ఫోటోగ్రాఫ్ యనంబడును.

తొలుత dagucrreotype నుండి ఇది బయలుదేరిన దనిచెప్పవచ్చును. క్రీ॥ శ॥ ౧౮౩౦ లో Louis Maude Daguerro కంపెనీలో భాగస్థుఁడుగానుండిన Joseph Nicephore Niepoe అనునాతఁడు బిటుమెన్ అనంబడిన పదార్థము నిందు నుపయోగించునని గ్రహించి, పరీక్షలనకుఁ బ్రారంభించి Silver Iodide పై వెలుతురు ప్రసరింపఁ జేసినరూపము నిల్పనగునని కనిపెట్టెను.

Fox Talbot అనురసాయనపండితుఁడు పరిశీలించి ఉప్పుతో Nagative prints తీసి positive prints తీయుటయందుఁ గృతార్థుఁడై 1837 లోఁ దనపేరట నీకలావిధాన

మును patent చేయించుకొనెను. దానికి Calotype అనిపేరిడెనట. పిదప Sir John Herschel అనుపండితుఁడు hyposulphite of soda ను fixing agent గానుపయోగించి కృతార్థుఁడాయెను. మఱియు నాతఁడే దానికి photograph-positive, Negative అను పేర్లు పెట్టినవాఁడు.

ఈ తరువాతికాలములందు ఛాయాచిత్ర పరిశీలనల ననేకులు చేయఁదొడంగి వేర్వేఱు ప్రయత్నము లొనర్చి దీని నభివృద్ధిపఱచు చుండిరి. paper negative లకు బదులు లద్దములు నెగటివ్లు శ్రేష్ఠములని గ్రహింప నాయెను. క్రీ.శ. ౧౮౫౧ లో wet plates విధానమును Scot Archer అను నాతఁడు బయలుదేరఁదీసెను. ఇతఁడు Silver Iodide ను light sensitive reagent గా నుపయోగించెనట.

క్రీ.శ. ౧౮౭౭ లో [illegible] గా ప్రసిద్ధ [illegible] మాయెను. కాని తొలుత Blue and Violet రంగుల వెలుతురునకుమాత్రమే sensitive గా నుండెనట. [illegible] ౧౮౭౩ లో Dr. H. W. Vogal పరిశీలకుఁడు ఆకుపచ్చ పసుపుపచ్చరంగుల వెలుతురులనుగూడ నుపయోగించుకొనుటలుఁ గనిపెట్టెనట. రానురాను సర్వరంగుల వెలుతురును నుపయోగించుట ఇక్కాలమున సర్వసాధారణమైనది. ఇల్లొద్దఁగంగనీటిని Printing Out Paper ఇక్కాలపువిధానమున నిలిచియున్నది. దీనిని P. O. P. అనుచున్నారు. Intaglio విధానమున photo machanical process of printing plates నకు photo - gravure అనెదరు. టెలిగ్రాఫుతంతుద్వారా ఛాయాచిత్రములం దీయుపద్ధతికి photo-teligraphy అనిపేరు.

ఛాయాపిశాచిన్యాయము

నీడ చూచి పిశాచమని బెదరినట్లని యర్థము. తననీడఁజూచి తాఁబెదరినట్లని తెలుఁగునా మెతకలదు. అనవసరముగ భయపడినసంగతిం దెలుపు నీన్యాయము వాడంబడెను.

ఛాయాపురుష(దర్శన)యోగము

ఆకాశమునందు స్వకీయచ్ఛాయను జూచుట యనియర్థము. దీని [illegible] యోగప్రదీపిక యను గ్రంథమునం [illegible] దెలుప వివరింపఁబడియున్నది.

[illegible]:-

శ్లో॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]॥

శ్లో॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]॥

శ్లో॥
[illegible]
[illegible]
[illegible]

శ్లో॥ బహుధ [illegible]
[illegible]
[illegible]
[illegible]॥

శ్లో॥ భవత్యేవ [illegible]
[illegible]
[illegible]
[illegible] సమాహితః।

శ్లో॥ తదా షణ్మాసపర్యంతం
మృత్యు స్తస్య నవిద్యతే।

శిరోహీనం యదా పశ్యేత్
షణ్మాసాభ్యంతరే మృతిః॥

శ్లో॥ యదా పాదౌ నదృశ్యేతే
భార్యాహాని స్నసంశయః
ఏతజ్ఞాత్వా సుధీ సమ్యక్
గంగాతీరం సమాశ్రయేత్॥

శ్లో॥ యోగాభ్యాసేన సతతం
ప్రాణాయామేన సంస్కృతిః
యథావాస త్స్వమీప్సో
లక్షం మృత్యుంజయం జపేత్।

శ్లో॥ యదితం సురేశం న పశ్యేత్
జ్వరపీడా భవేత్తథా
తస్య శాంతిం ప్రకుర్వీత
శివసేవాసమాహితః।

శ్లో॥ శిరశ్ఛాయా యదా దృశ్య
చైకస్మిన్ భవనే స్వపన్
మధ్యచ్ఛిద్రం యదా పశ్యేత్
సహసా ఘోరరోగో భవేత్తదా॥

ఛార్టర్— (Charter అధికారపత్రము) ఒకకార్యము నెఱపుట కధికార మొసంగంబడి యీయంబడిన పత్రమును శాస్త్రమున Charter అనియెదరు.

ఇంగ్లాండు దేశమున King John భూపతి వలనం బడసిన స్వాతంత్ర్యమున Magna Carta ఛార్టరే Hon. John Company యనంబడిన East India Company వారి కీయంబడిన యధికారపత్రము ఛార్టరే.

ఇది లాటిన్భాషాపదజన్యము; కాగితమని యర్థము. తొల్లింట నైరోపా దేశములం దిట్టివి శిలాఫలకములపైం జెక్కంబడుచుండినవి. పిదప Papyrus లపైనను, పిదప Parchment పైనను వ్రాయంబడుచుం బ్రారంభమున దైవముం దలంచుమాటలం గల్గియుండునవిగ ఇక్కాలమున శాసనరూపములం దుండునవిగ నున్నవి. భరత దేశపుశాసనములతో వీటికిం గొంతపోలిక కలదందురు.

ఛార్టర్ — (వాణిజ్యసంబంధపరిభాషా పదము) Charter కొన్నివసతులు, అధికారములు, లేక స్వతంత్రము లొసంగుచు నొకసంఘమునకుగాని లేక ఒక సంస్థకు గాని ప్రభుత్వ మొసంగు సనదుపత్రము. దీనింగలిగిన సంఘసంస్థలు Companies Act క్రిందికిరావు. ఒక యోడను పూర్తిగంగాని భాగముగంగాని కొందఱకు లేక ఒకనికి నొకసంబుధిన యాత్రయొనర్చుటకు నిచ్చు ననుమతిపత్రమునకును Charter అనియెదరు. అట్లు ప్రయాణమొనర్చువారికి Charterer party అనిపేరు. అంగీకరించి పత్రమిచ్చిన ఓడ యధికారికి Charterer అనిపేరు.

ఛార్టిజమ్ (Chartism) — ఇదిఇంగ్లాండులోని లేబర్ మువ్మెంటు క్రీ. శె. ౧౮౩౮ లో లండను వర్కింగుమెన్సు ఎసోసియేషన్ ఆఱు కోరికలం గోరెను.

1. Abolition of property qualification for M. Ps.
2. Payment of M. Ps.
3. Vote by Ballot.
4. Manhood suffrage.
5. Equal electoral districts.
6. Annual parliaments.

వీటన్నిటిని పీపుల్సుఛార్టరని (peoples charter) అనియు, వారికి ఛార్టిస్టులనియుం బేరిడంబడెను. క్రీ. శె. ౧౮౩౯లో ఛార్టిస్టుకన్వెన్షన్ సభ గొప్పది జరిగి ఒక పిటీషను ౧౦౦౦౦౦౦ సంతకములతో పార్లమెంటున కొసంగంబడి నిరాకరింపంబడెను. పిదప న్యూపోర్టునందు మన్మోతుషైరునందు గొప్ప తిరుగుబాటు జరిగి కొంత ప్రాణనష్టము సంభవించి యాంగెను. తరువాత ౧౮౪౮ లో

కెన్నింగ్‌టనునందొక గొప్ప ఛార్టిస్టు సభ కూర్చుటకును ఒకగొప్ప సంతకములవడిసంతో నొకపిటీషను వ్రాసి హౌసాఫ్‌కామన్సు క్రిందకు నడచుచు వెళ్లియిచ్చుటకు సిద్ధపడిరి. అట్టిది జరగకుండ డ్యూకాఫ్ వెల్లింగ్‌టన్ సేనానిక్రింద పటాలములు వారి నడ్డగించి యాపివైచెను.

ఛార్లేమేన్‌చక్రవర్తి రాజధాని- ఈమహారాజు ఒకప్పుడు కారోలింజియను సామ్రాజ్యమేలిన చక్రవర్తి. సుప్రసిద్ధుండు. అప్పటి రాజధాని దానివైభవమే గాక అధికారముంగూడం గోల్పోయి ఇప్పుడు **Aachen** అనుపేరం బరంగుచు **Healing Spa** యై యున్నది. ఇచ్చోటు బెల్జియన్ సరిహద్దు కతిసమీపదూరమున నే కలదు. క్రీ.ము. అఱువది సంవత్సరముల పూర్వముల నాంటికే ఇచట గంధకపువేడినీటియూటలు ఎక్కేయి అనుపేరట సుప్రసిద్ధములై రోమనుల కెఱుకయై యుండెననియు క్రీ. శ. ౭౮౦ ప్రాంతమున రాజధానివైభవముల నోలలాడుచుండెననియుం జెప్పుచున్నారు. నేటికిని ఆచక్రవర్తి కట్టించినట్లు చెప్పంబడు మినిస్టరు కట్టడ మట్లే నిలచియున్నది. ఇట ముప్పదియెనిమిది వేడినీళ్ల యూటలు సుప్రసిద్ధములు. (ఛార్లిమాగ్నసు చక్రవర్తి చూడుడు.)

ఛాల్డియనుల ఉర్ పట్టణస్థలము- దీని నాంగ్లమున "Ur of the Chaldies" అనెదరు. దీని నింకను బురాతనపు సుమేరియనుల నగరముగం బోల్చియున్నారు. బైబిలునందు ఉర్ పట్టణము ఛాల్డియనులదిగా వివరింపంబడినది. బేబిలన్ పట్టణపు తావునకు నాగ్నేయదిశగా ౧౫౩ మైళ్ళ దూరమున యూఫ్రటిస్ నదీతీరమందుండిన పురము క్రీ. శ. ౧౯౨౨ మొదలు త్రవ్వుట ప్రారంభమై ౧౯౨౯-30 లలోం బట్టణముం జుట్టియుండిన కోటగోడలయానవాళ్ళు రెండున్నర మైళ్ళ చుట్టుకొలతగా బయల్పడినది.

ఛాల్డియనులు— బైబిలునందు సుప్రసిద్ధులగు నొకజాతివారు టైగ్రిసు, యూఫ్రటీసు నదుల పరిసరదేశమునకు ఛాల్డియా యని యొకప్పుడు పేరుండెను. వీరిరాజ్యము సమతల ప్రదేశ మని చెప్పంబడినది. **Cuneiform** అను మాటకు స్థానముగు **Kaldu** అనుగ్రీకుభాషా పదమునుండి ఛాల్డియాపద మేర్పడిన దందురు. వీరు క్రీ॥ పూ॥ ౧౦౦౦ లకుం బిదప ననేకశతాబ్దములవరకు బేబిలోనియా కాగ్నేయదిశగా పారశీకసముద్రముకాగ్రిగుడ సాగరపర్యంతమహీమండల మేలిరని తెలియుచున్నది. వీరిరాజధాని **Bityakin** పురము. దీని నేలినప్రభువులలో రెండవ **Merodachbaladan** భూపతి బేబిలోనియారాజ్యముంగూడ జయించి గెల్చుకొనెనని ౭౨౧ ప్రాంతములం బన్నెండుసంవత్సరము లేలె ననియుం బిదప రెండవ **Sargon** వలనం బరాజితుండాయె ననియుం జెప్పంబడినది. ఇప్పుడు **Ur** అనంబడుచున్నతావున నింకను పూర్వకాలపువిగాం దలంపంబడు **Kaldu settlement** తావుం జూపుచున్నారు.

క్రీ॥ పూ॥ ౬౨౫ ప్రాంతమున నెబూఛాడ్నెజా రనుచక్రవర్తిచే స్థాపింపంబడిన బేబిలోనియారాజ్యముక్రింద నుండినదని తెలియుచున్నది. బేబిలోనియా చూడుడు. ఛాల్డియనులు గొప్ప జ్యోతిష (astronomical) పరిశీలన లొనర్చినారు. వీరిరాజ్యమున గొప్ప **astronomers** ఉండిరని చెప్పంబడినది. వీరు కనుగొన్న గ్రహణపద్ధతులకు **Chaldian Saros** అనియెదరు. ఇరాకు అరాబీదేశము చూడుడు. బేబిలనుపుర నిమ్రుదులోనిది చూడుడు.

ఛాల్డియారాజ్యము — ఇది టైగ్రిస్, యూఫ్రటీస్ నదులప్రాంతపు మైదానపు సీమ. క్రీ. ము. ౧౦౦౦ సంవత్సరములకుం బిదప

నీరాజ్యముండెనందురు. ప్రజలకు కాల్డు అని పేరుండెను. ఇప్పుడు గ్రీకుభాషాసంబంధపు క్యాల్డియాని అతురవితతికి పేరు వాడుచున్నారు.

బేబిలన్ నగరమున కాగ్నేయదిశ నీరాజ్యముండెడిదంట. ఒకప్పుడు పారశీకసముద్రము దనుక నుండెనంట. బిట్‌యాకిన్ రాజధానిగ కొంతకాల ముండెనంట. అ తర్వాత నట రాజ్య మేలుచుండిన రెండవ మెరోడాక్ బాలదన్ అను పేరుగల భూపతి బేబిలన్‌పు మాశ్రమిం చెననియు, నిది క్రీ. ము. ౭౨౧ సంవత్సరమయ్యెను, బందెత్రింశసంవత్సరము లేలునాటికి రెండవ సార్గాన్ మహీపతిచే దరిమివేయబడెననియు జెప్పంబడియున్నది. అంతకుబూర్వము ఉర్ అనుపట్టణము రాజధానిగ నుండెనంట

క్రీ. ము. ౬౨౫ సంవత్సరమున ఛాల్డియా బాబిలోనియా రాజ్యములం గల్పి నెబుపొలా సార్ అనునృపతి క్రొత్తరాజ్యస్థాపన మొనర్చి ఏలెనంట. బాబిలోనియా చూడుము.

ఛాల్డియను లనిన నం దరిబ్బి దేశనులగు సెమిటిక్కులుకాడ గలిసియుండి రనియు, గ్రహములు గ్రహణములు పరిశీలన లొనర్చిన మొట్టమొదటిజాతులవా రనియు జెప్పబడినది. వీరురచించిన ఛాల్డియన్ సారోస్ పంక్తి ములు సుప్రసిద్ధములు; గ్రహణములవరుస నెత్తిం గించును.

ఛాష్టాపాహి ఉద్యానవనము- కాశ్మీర దేశపు సుప్రసిద్ధోద్యానవనములు చూడుము.

చిద్రపురోజులలో చీడపేలే గాని సిరి సంపదలు కలుగునా?

ఛిలీగోత్రము- పాణిక ఉపగణము చూ.

ఛిలీ దేశము-(Chile Republic) ఇది దక్షిణ అమెరికాలోని దేశము. ఆండీస్ పర్వత పంక్తికిని పసిఫిక్కు మహాసముద్రమునకును నడుమను విస్తారము పొడవును, కొంత వెడలుపును గల్గి పీలికవలెనున్న సముద్రప్రాంత దేశము. పెరూ దేశముమొదలు Cape-Horn అగ్రమువఱకును వ్యాపించి యున్న దేశము. ౨౯౮౦౦౦ చతురపుమైళ్ళ వైశాల్యముగల దేశము. ఈదేశము నంటియున్న ఆండీస్ పర్వత పంక్తిభాగమున అకోన్కాగువా యనుపేరుగల అగ్నిపర్వతశిఖరము కలదు. ఇందు వర్షములు చాల అరుదుగా గురియును. ఉత్తరభాగమున బంగారమును, వెండియు, రాగియు విస్తారముగ గనులందు దొరకుచున్నవి. మొక్కజొన్నలు జొన్నలు, ధాన్యములు, గోధుమలు, మిరప కాయలు విస్తారము పైరుచేయంబడుచున్నవి. ద్రాక్షతోటలును, ఆలివ్ చెట్లతోటలును విస్తారముగా గలవు. దక్షిణమున పైన్ వృక్షముల యడవు లధికముగా గలవు.

ఇంగ్లీషువారు నీదేశమునుండి వచ్చినవారు మిరప కాయలు తెచ్చిరంట. వాటిని భరతదేశమునకు ఛిలీదేశమునుండి వచ్చినవిగాన చిలి లనివాడు చుండిరంట. అది ఆంగ్లమునసే చిల్లి వాడంబడి Chillies అనంబడసాగెనంట. భరతదేశమునం దనుపదిరు కారమునకై యుపయోగింపంబడు చున్న మిరియములు సుప్రసిద్ధములు గాన వీనిని మిరియపుం గాయ లని ఆంధ్రులు వాడం దొడంగిరి. క్రానుక్రాను అవి మిరపకాయలుగ మార్చి నేటికి నాపేరున వాడంబడుచున్నవి.

ఛిలీదేశమును స్పానియార్డులు క్రీ. వె. ౧౫౪౧లో కొంతవఱకాక్రమించిరిగాని ప్రజలు (ఇండియనుజాతులవారు) సరిగా నంగీకరించి లోంబడరైరి. వీరు అరేకానియనుజాతిఇండియనుల తెగవారు. క్రీ. వె. ౧౮౧౮ లో స్వతంత్రులై ప్రజాప్రభుత్వము నేర్పఱచుకొనిరి. ఎక్కువ జనసంఖ్య గల దేశము; ధనవంతమై యున్నది. అన్నివిధములనభివృద్ధి నందిన దేశము.

శాంటియాగో నగరము (౨౯౧౦౦౦) ప్రభు

త్వకార్యస్థాన మున్నతావు. ఫలవంతిమగు సీమయందున్నది. దీనికి వేల్పరైసో నగరము (౧౩౫౦౦౦) రేవుస్థానము, గొప్పవర్తకస్థలము నైయున్నది. కోక్వింబోపురము మత్రియొక రేవు పట్టణము. ఇందు రాగి విస్తారముగ నెగుమతి చేయంబడుచున్నది.

ఈ దేశసంబంధము లగు Fierra Dei Fuego ద్వీపసమూహములును హెర్మిట్ ద్వీపమును (లేక Cape Horn Island) Falkland ద్వీపములును జెప్పందగినవి కలవు. అందు Falkland ద్వీపములు బ్రిటిషు వారివి. అందుం గొన్ని settlements ఏర్పడియున్నవి.

హెర్మిట్ ద్వీపమును కేపు హారన్ ద్వీపమనియు నందురు. ఇది ఎక్కుడుకు వీలులేనివిట వాలుగల శిలాతలముగ నున్నది. సల్లగాలు ౬౦౦ అడుగుల ఎత్తుండును. సర్వకాలములందు దీనిపై తుపానులు మోదుచుండుట విచిత్రము.

టెర్రా డెల్ ఫ్యూగో ద్వీపములందు ఇండియనులు నివసించుచున్నారు. ఇందుం దూర్పున నున్న సగము దీవులు అర్జంటైన రిపబ్లికునకును, బశ్చిమమువైపున్న సగము దీవులు చిలీరిపబ్లికు వారికినిం జెందియున్నవి.

ఛీస్ పరిశ్రమ (Cheese making)— ఇది పాడికిం జెందిన పరిశ్రమలలో నొకటి. ఛీ జనిన ఆంధ్రదేశస్థు లెతెంగిన రీతిని ఈనిన పశువుల ముఱ్ఱుంబాలతోం జేయంబడు జున్ను గాదనియుం, బాశ్చాత్య దేశములందు అవుల పాడిని జిరకాలము నిల్వయుంచుటకైన పన్నాటనియు నెఱుంగ వలయును. ఐరోప్యాలోని హాలండు దేశము, స్విజర్లాండు దేశము, నార్వే స్వీడను దేశములం దీపరిశ్రమ బాగుగనే నడుచుచున్నది.

వేర్వేఱు ఐరోపా దేశములందు నానా దేశ పరిస్థితులకనుకూలించునటుల ఈపరిశ్రమ నెఱవు మార్గములు వేఱుగనున్నను అన్నిటికి వస్తుతత్త్వమును, ముఖ్యపద్ధతులును ఒకటిగనేయున్నవి. ఛీజు ఐరోపా దేశస్థుల భోజనపదార్థముగ వాడంబడుచున్నది. కడుదూర దేశములకుంగూడ నెగుమతిచేయంబడుచుండుట గాననగును.

ఆవుపాలం బితికనతోడనే వాటి నొకపాత్రనుండి వేఱొకపాత్రలోనికి నెత్తిపోయుచుందురు. ఇందువలన పసుచుండుతటి బాలకుం గాలి పట్టును. ఇట్లొనర్చుతావు ఎక్కువపరిశుభ్రముగునాయువును, వాతావరణమును గల్గి పరిశుభ్రమై యుండవలెను. పిదప నాటి నొక తొట్టియందుం బోసి పదునాలుగేలనుల పాల కొక తేయాకుచంచాతో నొకచంచాడు పచ్చి రంగుం గలుపుటయుంగలదు. ఇత్తటి నాపాలను ౮౬ మొదలు ౯౯ డిగ్రీల వేడియుండునటులం గాచుదురు.

అట్టిపాలయందు నూరు పౌనుల (లేక పన్నెండుగాలనుల) కొక ఔన్సు పులుపుపదార్థమును పదియారున్నుల చల్లనీటియందుంగలిపి చేర్చి కలుపుచుందురు. తోడనే పదిపంద్రెండు నిముసములలో పాలు తోడ్కొనుచు విఱుగ నారంభించెడిని. ఇత్తటి నాగదియందు వాతావరణమున నాపాలు ౮౬ డిగ్రీల వేడికిందక్కువగను ౯౭ డిగ్రీలవేడికి నెక్కువగను నుండరాదని చెప్పంబడినది.

తోడ్కొనినతోడనే Cheese knives అనబడు కత్తులతోం జక్కంగ వాటిని గోయుచు నత్తిక ౯౦ లేక ౧౦౦ డిగ్రీల వేడగల్గునటుల వెచ్చంజేతురు. ఇటుల నలువదినిముసముల కాలముంచి దానినీటిని (Whey) ఓడ్చివేసి గుజ్జుని ముద్దలుగం జేతులతోం జేతురు. పిదప గుజ్జంజుట్టి అచ్చులందుంచి నీరోడజేయుచుం బన్నెండుగంటలకాల ముంచెదరు. పిదపదానికి లవణముం జేర్చుదురు. ఇది చెడిపోనీయక

నిలుపును. దాని నొకతావున మూఁడు [illegible]
లుంచిన పక్వస్థితిగల్గును; తడి యారిపోవును.

పిదప Linseed oil తో [illegible]
మొదలు [illegible] వఱకు వేఁడిగల వాతావరణమున
రెండు మొదలు నాల్గు నెలలవఱకు నిల్వయుంచె
దరు. పిదప నది [illegible] యగును.

వాటయు, [illegible], పక్వస్థితిగల్గుటయు,
నెంతతావీగా నడచిన [illegible]
బంతి [illegible] గల్గియు [illegible]
తముగ నొసర్చునది [illegible]
వనియు చెప్పంబడినది.

ఘుతాద్రి నది— [illegible]
యనుచున్నారు. విపాశ (బీయాస్) నదియందు
జేరు చిన్న నది.

దీనిని [illegible] అని [illegible]
కాని సరికాదు. ఇది [illegible] చిన్న నది.
పంజాబులోనిది.

ఛెమేటిక్కు డైగ్రమ్ సింబల్సు
(Schematic Diagram Symbols.)

ఇవి రేడియో వైరెస్ [illegible]
గురుతులుగ నున్నవి. వీనిని రేడియో [illegible]
యోమన్న Radio abbreviations [illegible]
ననుచుండుట కలదు. వీటియందుండు [illegible]
కానివారు ఛమేటిక్కు డైగ్రమున గాని, రేడియో
వైరెస్ Radio wireless [illegible]
వ్యాసములందుగాని చదివి గ్రహించుట దుర్లభము
గనుండును. ఈగురుతులు [illegible]
ప్రపంచమందంతటను [illegible]
దుదాహరించుట సమంజసము. వీటియందు [illegible]
వదినాలు గురుతులు [illegible]ములుగ నున్నవి.
(వైరెస్ సప్లూయ్ర్)


A. **Aerial**



E. **Earth**



C. **Condensor**



Variable Condensor




Coil or High Frequency Choke



Low Frequency Choke



Wires crossing not joined




Wires crossing but joined




H. F.
High Frequency Transformer

L. F.
Low Frequency Transformer



A. C. Mains
Alternating Current mains Transformer



S. G = (Screen) Screened Grid




Valve Holder



Metal Detector



Loud Speaker



Telephone

Switch





Battery



Battery Tridge



Battery S. G






Battery Pentode



Mains



Variable Resistance

Resistance



ఈగుర్తులతో గాక ఇంకను కొన్ని వాడుక యందున్నవి.

L. T.	Low Tension
S. G.	Screened Grid
M.E.T.	Metallised
R.	Resistance
DET.	Detector
A. C.	Alternating Current
C.	Condensor
A	Aerial
G. B.	Grid Bias
O.S.C.	Oscillator
D. C.	Direct Current
E.	Earth
H. T.	High Tension
H. F.	High Frequency
L. F.	Low Frequency

[illegible] సంపూర్ణములు కావు.

చెషైర్ కేట్ గ్రిన్నింగ్— Grinning like a Cheshire Cat [illegible]

[illegible] (Rampant Lion). [illegible] sign board [illegible]

ఛేంబరు ఆఫ్ కామెర్సు— (వాణిజ్య [illegible]) Chamber of Commerce వర్తకుల సంఘము. Merchants, Traders, Manufacturers కూడి ఏర్పడిన సభ. ఇట్టివి చాల పలుకుబడి కలవిగనుండెడివి.

ఛోజ్ ఇన్ ఏక్షన్ Chose in action–

(వాణిజ్యసంబంధపరిభాషాపదము) Chose in action స్వాధీనములో నుండని హక్కులైనను సెక్యూరిటీలు, [illegible], భీమాపోలసీలు మొదలగువాట్లను [illegible]. ఆంగ్లేయహక్కు శాస్త్రములో Chose in action అని పేరు. ఇంక స్వాధీనములో నుండెడి వస్తువులు మొదలగువాట్లకు Chose in possession అనుపేరు.

ఛోటాగండకీనది— [illegible] చూడుము.

ఛోటానాగపూర్ (చూటియా నాగపూర్) ప్రోవిన్సు— [illegible] చూటియానాగపూర్ [illegible] [illegible] [illegible]. [illegible]. ఇది [illegible]. [illegible] [illegible] [illegible] [illegible].

వారు దానిని శిఖరిజీ యని భక్తితో ననెదరు. (చూ. [illegible]) దేశమందు గొప్ప అరణ్యములు కలవు. దేశమున స్వదేశసంస్థానరాజ్యములు చిన్న చిన్నవి పెక్కుగలవు. తక్కినవి బ్రిటీషు పరిపాలనయందున్నవి. అవి ౧ హజారీబాదు జిల్లా, ౨ రాంచీజిల్లా, ౩ సింగభూమిజిల్లా, ౪ మానభూమిజిల్లా, ౫ పాలామేజిల్లా, యను నైదు జిల్లాలుగ విభజింపబడియున్నవి. ప్రజలు కోల్జాతి వారును, ఓరాఓన్ జాతివారును నై యున్నారు. వీరు కొండజాతులు. తక్కినకొంచెపుమంది ఇతర దేశములనుండి వచ్చినవారు. రాంచీపురము ప్రధానపురము. ఇది సమశీతోష్ణస్థలమై వేసవి విడిదిస్థానముగ నున్నదాపు. చెట్లుచేమ లధికముగా గలవు. లోహర్దాగా వేరొకపురము.

హజారీబాగు జిల్లాయందు హజారీబాగు పట్టణము ముఖ్యస్థానము. ఇదియు సమశీతోష్ణ స్థానము. హజారీబాగనగ వేయివనము లని యర్థము. చూటియానాగపురదేశ [illegible] అధికముగా గలది. హజారీబాగు ప్రాంతము లన్నియు టీ (తేయాకు) తోటలనుయమై యున్నది. [illegible] దేశము చూడుడు.

జంగమువిషములు— పాముపిసము తేలువిషము, జెర్రివిషము, పిచ్చికుక్కకాటుల విషములు మొదలగునవి జంగమవిషము లనబడును.

జంగాలిపచ్చ— ఇది రాగి లేక ఇత్తడిపై నేర్పడు చిలుము acetic acid అనంబడు ద్రావకము మీఁదపోసి, అందునుండి యిది యుత్పన్నమగునని కనిపెట్టంబడినది. దీని నాంగ్లమున Verdigris అని పేరు. ఆకుపచ్చ లేక ఊదారంగు గల్గియుండును.

లోనికిచ్చిన వెంటనే వమనము జేయుఁగాన వమనము చేయించవలసినతఱిని దీనిని(గోధుమ గంజిగాని పన్నీరులో నసిము) కొంచెముగ లోని కిచ్చెదరు. ఇది పైన వేసిన, కుళ్ళు వ్రణములు నిష్ట్రవణములు మాన్పుశక్తి గలది. మఱియు వాట్లను శుభ్రపఱచ్చెడిని. జంగాలిపచ్చ మూర్ఛం గుదుర్చుననియు, జ్వరమును హరించు ననియుఁ జెప్పఁబడినది. ఇది irritant విషము. దీనికి విఱుగుడు గ్రుడ్డులోని తెల్లటిపదార్థ మని చెప్పఁబడినది. మఱియు దీనిని రంగులు వేయుటయందుపయోగించుటకూడఁ గలదు. దీనికి Vert de Grece అనఁగా 'Green of the Greece' అనియుం బేరు కలదు.

జంగేరియా టెరిటరీ— ఆసియాఖండ

మునఁ జీనారాజ్యమున మంగోలియా దేశము నకుఁ బశ్చిమదిశగా నున్న ఉటంట్ స్వాంత్రి మైనది. ఇది నదీతీరమున నున్న కుల్జాపురము రాజధాని. ప్రభునివాసము. కాన్సల్ ప్రభుత్వ స్థానము లున్న తావు.

జంఘుగోత్రము— ముద్గల ఉపగణము చూడుడు.

జంధ్యాలపౌర్ణమి— [illegible]

జంటిల్మెన్ (Gentleman)— [illegible] జేసి [illegible] నెంచుచుండిరి.

[illegible] Gente [illegible] అనిపిలుచుచుండిరి. [illegible] "జెంటు" [illegible] టిల్ మన్ (Gentleman) [illegible] జీవనమునకు భూస్వాముల [illegible].

రానురాను విశ్వవిద్యాలయ పండితులు, విద్యార్థులు, న్యాయవాదులు, వైద్యులు, నుద్యోగస్థులు మొదలగువారిని జంటిల్మెను లని పిలువఁబడిరి.

ఇంకను సర్వసౌభ్రాతృత్వ మింగ్లాండును వ్యాపించుకలిగిన (Democracy) కాయక్లేశ కష్టజీవనము గలవారిం దప్పఁ దక్కినయెల్లరును జంటిల్ మెన్ పదవి కర్హు లైరి.

ఈమధ్య కాలమునుండి మర్యాదజీవనము గలవారిందఱు జంటిల్ మెనులుగ భావింపఁబడ నారంభించిరి. ఇప్పుడు భారతదేశమునందునను ఆ పదమునకు మర్యాదజీవనము గలవారిందఱు నర్హులైనారు.

జంఢవేస్తా— అవెస్తా చూడుడు.

జంతుండు— [illegible]

జంతురాట్టిసీమ— [illegible]

[illegible] గ్రామములను, [illegible] సీమలోని [illegible] మును కట్టించిన వెంకటపతిరాజపురమును పేరిట బడినది తెలియుచున్నది. ఈకొత్తాం గ్రామము శాలివాహన శకము ౧౬౮౭ సంవత్సరమున పూసపాటి వేంకటపతిరాజు మహారాజుగారు మొఖాసాగా నిచ్చిరి. వారి దానశాసనమునం దిది పోట్నూరుసీమలోని కొత్తాం అని వ్రాసి

యుంట ఉత్తరపు సరిహద్దు పోట్నూరుసీమ అని చెప్పలేము. తూర్పున బంగాళాఖాతమే ఎల్ల యగును. పశ్చిమోత్తరమున వడ్డాది దేశమును, దక్షిణపు టెల్ల కణతి అని పరిశీలకులనుచున్నారు. ప్రాచీనమునం గొంతెనలకు వడ్డాది దేశముండెనని యనెదరు.

వడ్డాది దేశము తొల్లింటి నందాపురి సంస్థానము (ఇప్పటి జయపురము)లో నుండి ఏర్పడినది. (పోట్నూరుసీమ చూడుడు) ఇంకను జంతర్నాటి సీమను క్రీ. శ. ౧౪౨౦ సంవత్సరప్రాంతమున ... ముకుందరాజు ప్రతాపసింగరాజు పాలించెనని సింహాచలమునందలి శాసనమునం గలదు. ఈతనిని ౧౪౫౦ లో వడ్డాది ప్రభువగు నర్జున దేవరాయలు యుద్ధమున నోడించి యాసీమను తనరాజ్యమునకుం గల్పుకొనెనని చెప్పంబడినది.

జంపింగు బీన్ (Jumping bean)— ఈచెట్లు మెక్సికో దేశమున Alamos పట్టణప్రాంతముల నన్న తిన్నెలలోను మొలచి పెరుగును. దీనికాయలు మూండుమూలలు గల్గి పెట్టెను బోలియుండును. దీని ప్రతిఫలము మూండుముఖము లుగల్గియుండును. ఆ ప్రతిముఖమునం గలవల్లమునం దొక పురుగు నొకటి గుడ్డు పెట్టిపోవుచుండును. ఆ చివరికాలమునను అది ముకుళించుకొనక అందు విస్తారము తొల్చుచుండును. గుడ్డుపుట్టినతావున నది పగిలి పిల్లయై బాల్యమున నాలేతవిత్తనముం దినుచుం బెరిగి యగునట్టి కాయయు, ముదిరి పగిలి గింజలు నేలం బడును. పురుగు గలగింజ లెగిరిపడుచుండును. దీనిని జంపింగుబీను అనియెదరు.

అక్తోబరునే యటుగల్గు శీతకాలమున నావురుగు నిదురించెడు విధముగా యుండి తెరగి వేసవియందు మేల్కొని గింజను చీల్చుకొని బయటపడును.

జంపెతాళము— ఝంపె తాళము చూడుడు. తాళములు చూడుడు.

జంబుక (నక్క) శాస్త్రము— ఈశాస్త్రము నక్కలు కూసెడికూంతలవిధముల నుండి గల్గు ఫలముల నెఱింగించునదియు, నక్కలగపడుట మొదలగు నితరఫలములం దెలుపునదియు నని యెఱుగవలయును.

మాఘ ఫాల్గుణ మాసములందు హూహూహూ హాహా టాటా యని దూరమునకు వినిపించునటుల నక్కలఱచిన, కాలము సుభిక్షముగనుండుననియు, ఓహో ఈహీ యని వినిపించునటుల అఱచిన దుర్భిక్షమనియుం జెప్పంబడినది.

కీళో కూళో కోళో నాళో లోళో యని దూరమునకు వినిపించునటుల నక్కలఱచిన గ్రామములు దగ్ని భయమును కల్గియుండునని చెప్పంబడినది.

గ్రామములందు మార్గమునం జనుచుండుతఱి టట్టా యని వినిపించునటుల నక్కలఱచినం దప్పక యాచివరికాలమున నడవిమృగముల బాధను మార్గస్థు లనుభవింపవలసివచ్చునని జంబుకశాస్త్రవిజ్ఞానులు వచించి యున్నారు. మఱియు గుఱ్ఱములు, పశువులు మొదలగునవి నక్కకూంతల కదరపడి భయమున గంతులు వైచుచు మలమూత్రముల విడచునేని నాజంతువులకుం గీడని చెప్పంబడినది.

నక్కను కుక్కలు కఱచుట జూచినవారికి శుభ మనియు, నక్కలు తెఱచు కూయుచుండుట వినంబడుచుండిన ధనలాభ, క్షేమము లనియుం, కాళ్ళలోని కొఱవిచెంచును నోటం గఱచుకొని నక్క తన కెదుటంగనంబడిన దుఃఖప్రద మగు నాపద గల్గుననియు నీశాస్త్రవిశారదులు తెలిపిరి. ఇది సమగ్రముగం జెప్పంబడిన శాస్త్రముకాదు.

జంబూకేశ్వరదేవస్థానము— దక్షిణదేశమునందు శ్రీరంగద్వీపమున వేఱొకకడంగల

శివదేవస్థానము. (శ్రీరంగము చూడుడు.) శ్రీరంగ మంతధనవంతము కాకున్నను, దేవాలయము శ్రీరంగనాథుని దేవాలయమంత పెద్దది కాకున్నను జంబుకేశ్వర దేవస్థానము పవిత్రతను యందు దీసిపోవునది కాదని పెక్కురు పరిశీలకులు నుడివియున్నారు.

జంబుకేశ్వరము దక్షిణదేశమునందుగల పంచలింగములలో అపోలింగముగా చెప్పబడిన శివలింగము. ఇది యొక నీటియూటపై ప్రతిష్ఠింపబడిన లింగముగాన సదా జలములచే దడిసియుండెడిని. అటనే గల యొక నేరేడు చెట్టుచే జంబుకేశ్వరనామ మీలింగమునకు గల్గెనట. ఇచటి దేవిక అఖిలాండనాయక యని పేరు. శ్రీరంగము రామానుజుని మతస్థుల కెట్టి విష్ణుస్థలమో, జంబూకేశ్వరము స్మార్తుల కట్టి శివస్థల మని అచటి స్మార్తులందురు. కాని వైష్ణవమతగ్రంథములు మేము శ్రీరంగము వారి కధిక మని తలంచెదరు. జంబూకేశ్వరము శ్రీరంగమునుండి ఒక మైలు దూరమునందున్నది.

జంబూద్వీపము— ఇది భారతీయుల యొక్క భూగోళశాస్త్రప సంకేతము (Geographical conception. ఇది భారతవర్ష మనుపదము ఒక క్షేత్రభూస్వామునకు పాలితమగు రాజకీయసంబంధపదము Political conception. దీనికి సుదర్శనద్వీప మనిపేరుండెనని రామాయణము చతుర్థకాండమునందున్నది.

జంబూమార్గము — అబూశిఖరము (అర్బుదపర్వతశిఖరము) సందర్శన మాహాత్మ్యము. స్కాందపురాణ అర్బుదఖండ ౬౦ అధ్యాయమున ప్రశంసింపబడినది.

మహాభారతము, వనపర్వము ౮౨-౮౯ సంధ్యలను దీని ప్రశంస కలదు. అగ్నిపురాణము ౧౦౯ నం దిది అబూశిఖరము పుష్కరసన్నిధుల నడుమ నున్నట్లు చెప్పబడినది.

జంబూమార్గారణ్యము— నవారణ్యములు చూడుడు.

జంభారి (లేక జంభాసురారి) — దేవేంద్రుడు జంభుడను రాక్షసుని దునుమాడుట జంభారి యనియు, జంభాసురారి యనియుం బేర్వ్యానని చెప్పబడినది.

జంషీదుస్నృపతి— పారసీకదేశ మేలిన నృపతి. గొప్పప్రసిద్ధివంతుడు. క్రీ॥పూ॥ ౧౦౦౦ నాటివాడు. ఈయనకిది సంజీవి యుండెడి వస్త్రప్రసిద్ధికలదు. ఈసంగతి ఒమార్ఖయ్యాముచేను, లాలారూఖ్ అనుగ్రంథమునను చెప్పబడినది.

జంషీదుమహారాజుడు మతబోధ లోకసత్సవ నుతోడ చాటించెనని చెప్పబడినవాడు. మరియు నితడు జమ్షీదు పుత్రుడు. బూరుగ్వాడు.

జక్కయ్యకవి— ఆంధ్రకవులందు నాదికవులలో నొక్కడుగా చెప్పబడినవాడు. ఈతని జక్కనకవి యనియు సర్వాధారిణముగా ననియెదరు. నియోగిబ్రాహ్మణుడు. తాత పేరు పెద్దన్న. తండ్రిపేరు అన్నయ్య.

జక్కన భారతకవి యగు నెఱ్ఱాప్రెగ్గడకుం గొంచెము తర్వాతివాడని గురుజాడ శ్రీరామమూర్తి ప్రభృతులుగారు అభిప్రాయపడియున్నారు. ఈకవి విక్రమార్కచరిత్రంబను మహాకావ్యము రచించియున్నవాడు. ఇది యెనిమిదాశ్వాసముల గ్రంథము.

జక్కాఖేల్తెగ మహమ్మదీయులు— ఖ్ఫథే తెగ మహమ్మదీయులు చూడుడు.

జగద్గురు రామానుజాచార్యస్వామి— మతావేశపురుషులైన చరిత్రకారులు, మతాచార్యుల చరిత్రలు వ్రాసినేని వారి జీవచరిత్రలందే మతమును సొంపుగాచ వ్రాయుచుండుట కారణమయ్యెడిని. ఇటులనే మహమ్మదు జగద్గురుని జీవచరిత్రయు, రామానుజాచార్యస్వామి జీవచరి

త్రియు వ్రాయఁబడిన సాదృశ్యములు. ఇచటఁ గేవలజీవచరిత్రలోని ముఖ్యాంశములను లోకమునకుఁ దెల్పుటయే యీపుస్తకమునకు నుద్దేశములుగ నెంచి మతవిశేషములను బోధించిన అన్ని మతముల నొకేరీతిని వివరించుచున్న మనసునం దుంచుకొని చదువ గోరెద.

రామానుజ జగద్దేశికులు కలియుగము (నాల్గువేల నూటవదునెనిమిది సంవత్సరముల తరియగు) పింగళసంవత్సర చైత్ర శుద్ధపంచమి గురువారమున జన్మించిరని చెప్పఁబడియున్నది. నాఁడు ఆర్ద్రానక్షత్రమనియుఁ, దత్కాలము నకుఁ గర్కటకలగ్నమనియుఁ జెప్పఁబడినది. ఇది క్రీ. శ. ౧౦౧౭ అగుననియు, దక్షిణదేశమున వ్యాపించియున్న సౌరమాన కుంభమాసమునఁ బంచదశదిన మనియు ననుచున్నారు. వీరిని ఆదిశేషునియవతార మనియు జన్మలనియు నందురు.

జన్మస్థానముభూతపురి. దీని నిపుడు శ్రీపెరుంబూదూరనుచున్నారు. చెన్నపట్టణమునకుఁ బదునేనుమైళ్ళదూరము. ఇది యిక్కాలమున వైష్ణవులయాత్రాస్థలమై యున్నది. రామానుజుల తండ్రిగారిపేరు కేశవాచార్యులు. వీరు యజుర్వేదశాఖాశ్రౌత మన్నగ్రంథము రచించినవారట. వీరికి సర్వక్రతునామయాజి యను బిరుద నామము నుండెనట. తల్లిగారిపేరు కాంతిమతీదేవి. తల్లిదండ్రులు తిరువళిక్కేణియందు వెలసిన వినీసరస్సుతీరమునఁ బుత్త్రకామేష్టి యొనర్చి పార్థసారథిపెరుమాళ్ళ యనుగ్రహమున బడసిన వీరిం గనిరని చెప్పఁబడినది. రామానుజులవారి మేనమామగారగు శ్రీశైలపూర్ణులు (తిరుమల నంబి) వీరికి రామానుజనామ మిడిరనియు, వీరు ద్వాత్రింశల్లక్షణయుతులై జన్మించిరనియు నందురు.

రామానుజులకుఁ బదునాఱవయేటఁ దలిదండ్రులు వివాహ మొనర్చిరి. అప్పటికి విద్యాభ్యాసము చేయుచుండిరట. వీరికి విద్యాగురువు యాదవసమాఖ్యాత యగు యాదవప్రకాశులను వారు; పెదతల్లిగారి కుమారుఁ డగు గోవిందభట్టు సహాధ్యాయి. ఈయన అద్వైతి యని యనెదరు. పిదప వైష్ణవుం డాయెనందురు.

రామానుజులువిద్యాభ్యాసమొనర్చుచుండు నపుడు శ్రీరంగనివాసియగు యామునాచార్యు లను పెద్దలు గొప్ప వైష్ణవులై యుండిరి. వీరిం గాంచ దర్శనార్థమై … యగుదునని మంగళశాసనము … (కేడుచె) నట. వారికొరకు తెలిసి యామునాచార్యులు రామానుజులవిద్యావిశేషములం గూర్చి విని తామురచించిన స్తోత్ర రత్నమును మహాపూర్ణు లనుశిష్యుని చేతికిచ్చి, నీవు దీనిం గైకొని కంచి కేగి రామానుజులకుఁ జూపి వారి నటుకుఁ దోడితెమ్మనెనట. మహాపూర్ణులును అట్లేయేగి వారికింజూపి, దాని వివరించి … ఇది ఎవ్వారికృతి యనె- యామునాచార్యులు రచించినని తెల్పి మిమ్ముఁ జూడఁ గోరుచున్నారనఁ, రామానుజులు వారితోడను శ్రీరంగమున కరిగిరట. కావేరీతీరముననే యామునాచార్యు లప్పుడే పరమపదించి రనఁ విని నాఁడు వారి చరమవిగ్రహమున్నైన దర్శింతుంగాకయని వారింటి కరిగి దర్శించు నెడల, వారిచేతివ్రేళ్ళుమూఁడుముడుచుకొని యుక్కి నవి యుండుటఁగాంచి, రామానుజులు వారి కేమైనఁగోర్కె లుండెనా యని యచటివారి నడుగ వా రియ్యాసపరాశరుల ప్రభావమును బ్రకటించుటయు, బ్రహ్మసూత్రములకు వైష్ణవ మతానుకూలముగ భాష్యము రచించుటయుఁ, దిరువాయ్మొళి యను ద్రావిడ గ్రంథమునకు వ్యాఖ్యానముచేయుటయు, వారికిం గోర్కెలుం డెననియు నవి జరుగలేదనియుం దెల్పిరట. రామానుజు లామూఁడింటి నాచార్యకటాక్ష

ముండిననే నెఱవేర్చెద నన-నామూఁడు వేర్లు ముడుచుకొనియుంట వీడి తక్కిన వేర్లన్నియు నెండి సాగిపోయెనఁట. అప్పుడచటనున్న వైష్ణవులందఱు రామానుజులను దర్శనోద్ధారకులగుదురు గాక యని మంగళాశాసనముఁ జేసిరఁట. అప్పుడు రామానుజులవారేలనో శ్రీరంగనాథుని సేవింపకయే కాంచిపురికి మరలిరని చెప్పఁబడినది.

కాంచీపూర్ణులు (కంచినివాసులు) యామునాచార్యుల శిష్యులని తెలియుచున్నది. వీరు గొప్ప భక్తులు. కంచి వరదరాజస్వామియే రామానుజులవారికి మేను పరతత్త్వముగను, భేదము దర్శనముగను, ప్రపత్తి ఉపాసనావిధముగను, బ్రహ్మసూత్రభాష్యము వ్రాయవలెనని యానతిచ్చినట్లును, దేహావసానమున నిన్ను ధ్యానించు పద్ధతి అనవసరమనియు, మహాపూర్ణుల నాశ్రయించి ప్రపత్తి చేయుమని సెలవిచ్చెననియు వైష్ణవులం[illegible] బలముగనున్నది కలదు. రామానుజులును, మధురాంతకమున మహాపూర్ణులచే సమాశ్రయణ (వైష్ణవ) దీక్ష నందిరని తెలిసెడిని. దర్శనగ్రంథములను వారచటనే చదివిరఁట.

పిదప మహాపూర్ణులు కంచినుండి యేగి శ్రీరంగమున నివాస మేర్పరచుకొనిరఁట. రామానుజులును భార్యను బుట్టినింటికి పంపివైచి కంచివరదరాజస్వామినే యాచార్యునిగ బడసి, త్రిదండిసన్న్యాసస్వీకరణమొనర్చి, యతిరాజుగఁ బరిగణింపఁబడిరఁట. తోడనె రామానుజస్వామికి కూరేశులు, దాశరథులు ననువారు శిష్యులై వారికడనే పంచసంస్కారముల నంది, వారి కుపచారము లొనర్చువారని చెప్పఁబడినది.

పిదప రామానుజయతీంద్రులు, మధురకుండగు మహాపూర్ణులకడఁ గొన్ని రహస్యార్థముల నెఱింగిరఁట. గోష్ఠీపూర్ణులింకఁ గొన్ని రహస్యార్థములు గలవనియు, వాటిని తిరుక్కోట్టియూరు గోష్ఠీపూర్ణులకడఁ దెలియనగుననియు రామానుజులకుఁ జెప్ప, వల్లెయని వారి నాశ్రయించి వారివలన నెఱింగిరని అష్టాదశరహస్యములందుఁ జెప్పఁబడినది. గోష్ఠీపూర్ణులు చరమార్థరహస్య ముపదేశించి, దీని నితరుల కెఱుకచేసినచో దుర్గతి కలుగునని నెఱిపింప, రామానుజస్వామి "పోనిండు, నేనొక్కఁడను దుర్గతిపాలైనను లోకము లెల్లర నుజ్జీవింపఁజేసిన నేనెంతయు ధన్యుండఁగుదు" నన్యోదననన కూరేశులు మెచ్చి మన్నారా! యని పిలచిరఁట. పిదప స[illegible]ముగ రహస్యార్థములను దెల్పి లోకోద్ధరణ మొనర్చిరఁట.

తోడనె రామానుజయతీంద్రులు కాశ్మీరమునకేఁగి బోధాయనసూత్రవృత్తిం జూచి, మరలి వచ్చి శ్రీభాష్యమనబడు బ్రహ్మసూత్రభాష్యము రచించిరని చెప్పఁబడినది. ఈగ్రంథరచన శ్రీరంగమునందే జరిగెనని యందురు. వీరు సరస్వతీదేవివలన శ్రీభాష్యకారులనియు, శ్రీగోదాదేవివలన గోదాగ్రజుఁడను బిరుదముల సందిరని చెప్పఁబడినది.

యతీంద్రులు కొంతకాల మిప్పటిమైసూరు రాజ్యములోని ఫ్రెంచిరాక్సు అను రైల్వేస్టేషనునకు బదిమైళ్ళ దూరమునున్న మేలుకోట యను తావున వసించి, యచట తిరునారాయణపురమని పేరిడిరనియు, అచట తిరునారాయణస్వామిని చెల్వపిళ్ళరాయఁడని చెప్పుచుండువారనియు, అచటనొక సాగరమును బవిత్రపరచిరనియు, ఉత్సవవిగ్రహమును (రామప్రియుల నెడియుత్సవవిగ్రహమును) ఢిల్లీనుండి రప్పించి సమర్పించిరనియు నందురు. వీరి దిగ్విజయయాత్రయం దనేకక్షేత్రములను విష్ణుక్షేత్రములుగా మార్చిరనుట సుప్రసిద్ధము. వీరు తమనూటయిరువదవయేట దుర్మతి, మాఘశుద్ధ దశమిదినమునఁ

బరమపదించిరని చెప్పఁబడినది.

వీరు రచించిన వైష్ణవమత గ్రంథములు— శ్రీభాష్యము, బ్రహ్మసూత్రములకు విశిష్టాద్వైత పరముగు నర్థమిచ్చు భాష్యము; వేదాంత దీపము, వేదాంతసారము, గీతాభాష్యము, వేదార్థసంగ్రహము, గద్యత్రయము, భగవదారాధనక్రమము ననునవి. వీరిచే స్థాపింపఁబడిన మఠాధిపతులు డెబ్బదినల్వురు సింహాసనాధిపతులు. అందులోనివారినె నల్వురి భాష్యసింహాసనాధిపతులుగ జేసిరి. వీరిశిష్యులందే నూర్గురు జియ్యరులు, పన్నిద్దఱువేల పరమైకాంతులు, వేనవేలు చాత్తిన చాత్తని శ్రీవైష్ణవులు; కొందఱు అమ్మంగారులు, కొందఱు భగవత్కైంకర్యపరులు మొదలగువారు మొనర్చుచు యతిరాజనియామిత కైంకర్యకార్యముల నెఱపువా రుండిరఁట.

రామానుజ సంప్రదాయమువారిని తెంగల వైష్ణవులని యందురు. వడగలసాంప్రదాయము వారు వేదాంతదేశికులవారి సంప్రదాయమువారు.

విశిష్టాద్వైతమతము (రామానుజీయ వైష్ణవ మతము చూడుఁడు.) (వడగల తెంగల సాంప్రదాయ భేదములు చూడుఁడు). (తిరుమణి శ్రీచూర్ణములను జూడుఁడు).

జగన్నాథమిశ్రుఁడు— ఈతని కభినవ కాళిదాసను బిరుద ముండెను. (కాళిదాసు సంస్కృతకవి చూడుఁడు).

జగన్నాథము దేవస్థానము— ఉత్కల దేశమునందలి పూరీజిల్లా జగన్నాథమును కొల్లమున పూరీ యనెదరు. తొల్లి దీనిని పురుషోత్తమక్షేత్రమని వాడుచుండిరఁట. దానినుండియే పూరీ యను శబ్ద మేర్పడెను. సముద్రతీరమందున్న పట్టణము. సుప్రసిద్ధవిష్ణుక్షేత్రము. నిత్యమును వందలకొలఁదిగను, రథోత్సవ సమయములందు లక్షలకొలఁదిగను యాత్రికుల నాకర్షించుచున్న యాత్రాస్థలము.

ఈక్షేత్రము శ్రీకృష్ణునితో సంబంధముగలది. ప్రధాన దేవాలయపురత్నవేది అనంబడుతిన్నెపై శ్రీజగన్నాథు (శ్రీకృష్ణు)ని నల్లరంగువిగ్రహమును, బలరాముని తెల్లరంగు విగ్రహమును, వీరితోఁబుట్టువును నర్జునునిభార్యయు నగు సుభద్రాదేవివిగ్రహమును కఱ్ఱతోఁ జెక్కఁబడినవి ఉంచఁబడియున్నవి. ఇందు జగన్నాథుని విగ్రహమునం దెక్కడనో శ్రీకృష్ణునిశరీరము నందలి ఏదోయొకభాగపుఁదునుక రహస్యముగ భద్రపఱచఁబడినదని కింవదంతి కలదు.

పూరీపట్టణమున జలాంకి లెక్కిస్, జట్టీ మొదలగు మఠము లెన్నోగలు లున్నను, ఘనముగ బ్రఖ్యాతి వహించినది దేవస్థానమే. క్షేత్రపురాణమున దేవస్థానకాలము సరిగా వివరింపఁబడలేదు. ఇది పూర్వ బౌద్ధమతవ్యాప్తి కొంతకాలము బాగుయుండినచో బౌద్ధక్షేత్రమై యుండిన యారవాళ్ళు కొన్ని గానిపించెడిని. ఇప్పటికిని కొందఱు జగన్నాథస్వామిని బౌద్ధావతారమని కూడ బ్రశంసించిరి.

జగన్నాథమున దేవప్రసాదము వర్ణాశ్రమ ధర్మములను పాటింప నక్కఱలేక అందఱును సహపంక్తిని భుజింతురు. దీని నాధారముగఁ జేసికొని వర్ణవిచక్షణ అక్కఱలేని బౌద్ధస్థలమని వాదించియుందురు. జగన్నాథుఁ డగు శ్రీకృష్ణుండు శ్రీరంగక్షేత్రమున సుఖనిద్రఁ జెందుననియుఁ, బ్రయాగ త్రివేణియందు జలకము లాడుననియు, బదరీనారాయణమున జప మొనర్చుననియు, జగన్నాథమున భుజించుననియు, నయోధ్యయందుఁ బచారు సేయుననియు, ద్వారకయందు విహరించుననియు లీలలుగాఁ జెప్పఁబడియుంట, నిట భోజనక్షేత్రమగుట, కులమును పాటింపనక్కఱలేక జగన్నాథప్రసాదస్వీకరణ మొనర్పనగు నని చెప్పంబడినది.

ఇచటి దేవాలయము అనంగభీముఁడను నృపతిచే కట్టింపఁబడి గంగవంశజుఁడైన చోడగంగ డను నృపతిచేఁ బ్రస్తుత వైభవస్థితికిం దేఁబడినది. పరి శీలకులు క్రీ॥ శె॥ పండ్రెండవశతాబ్దకాలమున నిర్మాణములు విరివిగ జరిగియుండునని పోల్చు చున్నారు. దేవాలయావరణమునలోని స్థలపరి మాణము ౬౩౦ అడుగుల పొడవును, ౬౫౦ అడు గుల వెడల్పు గల్గి సుమారు నిరువదిఅడుగుల ఎత్తు గల శిలాతలమున దేవాలయము నిర్మితమై యున్నది.

ఈశిలాతలమునకు నీలపర్వత మని పేరు కలదు. దీనిం జుట్టి వేఱొకచిన్న ప్రాకారము లోపఁగలదు. ఈచిన్న ప్రాకారమునజగన్నాథుని ప్రధాన దేవాలయము ననుసరించిన చిన్న చిన్న దేవాలయములు ౧౨౦ కలవు. నడుమనున్న జగన్నాథుని దేవాలయము చాల పెద్దకట్టడము. ౧౯౨ అడుగులఎత్తు కలది.

ఈ దేవాలయము చక్కని నిర్మాణము కలది. దీని నంటి ముక్తిమంటపము, భోగమంటపము, జగన్మోహనము మొదలగు గొప్ప సావిడులు కలవు. గర్భాలయము నంటియే నాల్గుకూటము లనంబడు కట్టడములు కలవు. ఇం దుత్సవములు సల్పుదురు. ఈ దేవాలయావరణముననే ఇచటి కిరువదిమైళ్ల దూరమున సముద్రతీరముననేగల కొనార్కమునందలి సూర్యదేవాలయములోని సూర్యవిగ్రహ మొకచిన్న దేవాలయమునకుం జేర్పఁబడి యట ప్రతిష్ఠితమైయున్నది. మఱియుఁ గొనార్కములోని ఏకశిలాధ్వజస్తంభము నిట కెటులనో జాగ్రతగ దీసికొనివచ్చి జగన్నాథ దేవాలయప్రధానద్వారమగు సింహద్వారమున కెదుట నిలువంబెట్టియున్నారు. దేవాలయావర ణముననే వటవృక్షము, విష్ణుపాదము మొద లగునవి కలవు. ఇట పితృర్చనలు జరుపుదురు.

జగన్నాథమున జరుగు నుత్సవములలోఁ బ్రధానమైనది రథోత్సవము. ఇది ఆషాఢశుద్ధ మున జరగెడిని. ఇట్టి రథముపైనున్న దేవుని దర్శింప లక్షలకొలఁది యాత్రికులేతెంచుదురు. ఇందెక్కువభాగము జగన్నాథమునుండి బంగాళ దేశముకడవఱకుం గల సీమలనుండి వచ్చెదరు. ఈయుత్సవసందర్భమున జగన్నాథ బలరామ సుభద్ర విగ్రహములకై నిర్మింపఁబడిన మూఁడు ప్రత్యేకరథములు బయలుదేఱును. అందు జగన్నాథునిరథము పెద్దది. ౪౫ అడుగుల యెత్తును, ౩౫ అడుగులచతురస్రమునుగల్గి, ఏడేసి అడుగుల ఎత్తుగల పదునాఱు చక్రములతో మహావైభవోపేతమై [illegible].

ఈక్షేత్రమును [illegible] భక్తిసారస్యము [illegible] కలవు. [illegible] ఇంద్రద్యుమ్నుడను రాజు జగన్నాథస్వామికి సమర్పించిన [illegible] భవనమున కలదు. అచటికి క్షేత్రములనిచ్చకొని [illegible] దర్శనము లుంచి యుత్సవము జరిపించుచుందురు. పిదపఁ దిరుగి రథములపై నెక్కించి దేవాలయమునకుం జేర్చుదురు. ఇదియె రథయాత్ర. ఈదేవస్థానము నకుఁ గొన్ని గ్రామములు గలవు. [illegible] రాబడి యుండును. అమూల్య రత్నాభరణములు దేవునకుం గలవఁట. శ్రీజగ న్నాథుని దేవిపేరు విజయలక్ష్మి. వేఱు దేవా లయమున నాయావరణముననే కలదు. శ్రీజగ న్నాథమున నేఁబదివేల జనసంఖ్య కలదందురు. దేవస్థానపుటర్చకులు పండా లనంబడుదురు. వారే యాత్రికుల నాదరించువారు. వారికి యాత్రికులనుండి రాబడి మెండు.

జగన్నాథమునఁగల విమలాశక్తి ౫౧ పీఠ ములలోనిది. ఇటము క్షేమండపమునకు గుండివ

నుండప మనియు, గుండికామండప మనియుం జెప్పుదురు. గుండిచికా దేవి ఇంద్రద్యుమ్న మహారాజు భార్య యని యందురు. ఇచ్చటను నిటం జూడందగి నవి [illegible] లేని [illegible] మండపము. ఇటం [illegible] నెన్మిది [illegible] కలదు. ఇది క్రీ. వె. ౧౩[illegible] సామ్రాజ్యము [illegible] దేశాధిపతియగు [illegible] దేవుం డను నృపతి కట్టించెనంట.

ఉత్కల దేశమందలి జగన్నాథము [illegible] [illegible] మనియుం [illegible] [illegible] [illegible] బడినది. ఇచ్చటను [illegible] దేశము [illegible] పురము [illegible] [illegible] వేఱొక జగన్నాథుని [illegible] [illegible] కలదు. [illegible] జగన్నాథ [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] జగన్నాథుని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చూడుండు.

[illegible] [illegible] [illegible] [illegible] ([illegible] చూ.)

జగన్నాథమున [illegible] కలవు. అప్పయు [illegible] [illegible]. [illegible] [illegible] జగన్నాథునికి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చైతన్య [illegible]. [illegible] చైతన్యదేవుండు [illegible] [illegible] [illegible] చూపుదురు. [illegible] [illegible], [illegible] [illegible] చూపుదురు. [illegible] [illegible] [illegible] చైతన్య దేవశిష్యుని గృహ [illegible]. ఇటుకు సమీపముననే సార్వభౌముం డను వేఱొకశిష్యుని గృహము గలదు. అట చైతన్యదేవుండు భాగవతపురాణశ్రవణ మొనర్చుచుండువాండంట. అత్తావునం జైతన్య దేవునియొక్కయు, సార్వభౌమునియొక్కయు, రాజా ప్రతాపరుద్రదేవనృపతి (చోడగంగ దేవునితండ్రి) యొక్కయు విగ్రహములు కలవు. ఈప్రతాపరుద్రదేవుండు క్రీ. వె. ౧౫౩౨ వఱకు [illegible] చోడగంగదేవుండు [illegible] పాలుండు. చైతన్య దేవుని వేఱొకశిష్యుం డగుహరిదానుయొక్క గృహమును నిటనే గలదు. అట నొకవకుళ ([illegible]) వృక్షము మొకలావు వలెం బెరిగి యున్నది. అందు హరిదాసుకూర్చుండువాండని చూపుదురు.

జగ మెఱింగిన బ్రాహ్మణునకు జందె మేల?— ఆంధ్రలోకోక్తి.

జగలద గోత్రము— ఆత్రేయగణము చూడుండు.

జగ్లరీ (JUGGLERY) — Tricks చేయువిద్య. నమ్మించి మోసగించి తా నేదో [illegible] మొనరించినట్లు జూపిం [illegible]. ఇది [illegible] చేయంబడుచున్నది. గారడి యనిపించుకొనునది అట్టికల.

జజాభుక్తిదేశము— యజాభుక్తి దేశము చూడుండు.

జజామాలిదేశము— యజామాలి దేశము చూడుండు.

జజీరాఅలరబా— అరేబియా దేశము చూ.

జటాపర్వతము— గోదావరీనది జన్మించిన (త్ర్యంబకక్షేత్రమున్న) పర్వతమునకుం బేరని దేవీపురాణ ౮౩ యందుగలదు.

జటామాంసి (చెట్టు)—లా. **Valerianeae** లేక **Nardostachy.** ఆంగ్ల. **Indian Spikenard.** సం. జటా, జటారుద్రా, జటాలా, జటావతీ, జటిలా, భూతకేశీ, భూత

జటా- ఇంకను గొందఱు సళోదాయని కూడ వాడియున్నారు. దీనిని భూతజట యనియు, దయ్యపుచెట్టనియుం గూడ వాడుట కలదు.

లాటిన్భాషాపదమగు సరి Valerianus అను మహానీయునిపేర బరగుటగా నొక వాదుకగలదు గాని [illegible] జెప్పం బడినె ములు చాలవు. మఱియు జటామాంసి చెట్టు వేళును జటామాంసి యని వాడుచున్నారు. ఇందు రెండు [illegible] తెలుపనియు, [illegible] యాంగ్లసీమలందు [illegible], [illegible], [illegible] నడపవలెనన్నదు [illegible] యాంగ్లవైద్య[illegible] జెప్పబడినది. మఱియు [illegible] Valaric acid [illegible] తీయుదురు.

జటామాంసి [illegible] పిఱిచి [illegible] స్త్రీలకు [illegible] [illegible] గల్గించి [illegible] గుండెదడ (ఋదయులు) [illegible] [illegible], [illegible] (ఫ్లెను), [illegible], తాపము, మూర్ఛ, మహారోగము, [illegible] ము, [illegible] దోషములు, శ్లేష్మదోషముల నివారించున వనియుం జెప్పంబడినది.

జటాయువు(పక్షి)—[illegible] అనూరుడు (రెండవ సుతుండు). తల్లిపేరు శ్యేని. దశరథ మహారాజు కిష్ట్యుడు— పితామహు వినత— సోదరులు. సంపాతి గిరుడుడు అనూరుడు— ఈ తడు పంచవటియందుండుతఱి సీతను రావణుం డెత్తుకొనిపోవుతఱి వానినడ్డగించి పోరి యాతనిచే నిహతుం డాయెను.

జటోద్భవా నది—ఇది [illegible] యను బ[illegible] ఆనాము దేశపు [illegible] రాజ్యమునం గలదు. బ్రహ్మపుత్రానదియందుం జేరుకొనును. దీని [illegible] [illegible] పొడవు [illegible]. [illegible] కలదని యందురు.

జట్కాబండి- [illegible] ఒంటిగుఱ్ఱపు గూడుబండి. [illegible] [illegible] [illegible].

జడమిడత-లోకస్టు Locust- [illegible] [illegible] [illegible]

జఠరదీప [illegible] చూడుడు.

జఠరాగ్ని-జఠరదీప్తి—భుజించినది దాని మును [illegible] అనతలిని నెల్లు [illegible] (అగ్ని) [illegible] సంబంధ నుగునదే. ఇది తగ్గినయెడల, అగ్నిమాంద్య రోగము కల్గును. ఇది పిత్తకోశ సంబంధ మందురు.

జడప్రత్తివ్యవసాయము— ఈ జాతి ప్రత్తి [illegible] మును [illegible] జేసి అనాదిగ నాంధ్రదేశమున [illegible] యజ్ఞోపవీతముల (జందెములను) జేయుచుండు నాచారము కలదు. కాన దీనికి జంధ్యాలప్రత్తి యనిపేరు కలిగెను. దీనిగుఱించి [illegible] వింటేయాకా

నము గల్గియుండుఁ గొన్ని సమయములందు దీనిని మునిపత్త్రియని వాడుచుందురు.

ఇవి అగ్నిగహ్వరములందు పుట్టిల్లో నే పెంచుచుందురు. వెలను అను నొకజాతి కాపులు దీనిపత్త్రిలో నూలువడకుచుండుట అగిట్టినూలును వెలమునూలనియు నాడుదురు కలదు. దానిలో నేసిన వస్త్రములు చాలకాలము మన్నును. ఇక్కాలమున దీనినూలు పట్టినసూత్రము చెక్కలు మొదలగు బట్టలను నేయుచున్నారు. వీటి నూలు పత్త్రివ్యవసాయము చూడుఁడు. దీని గింజలు బలమైనవి. అందు నూనె యధికము. పండి పక్వానములకు శ్రేష్ఠమైనది. ముక్కలకు మంచి యెరువునై యున్నది.

జడభరతుఁడు-- శ్రీమద్భాగవతమున వివరింపఁబడినవాఁడు. జడ యనిన మూఢ (మూఁగ) యనియర్థము. పూర్వము భరతుఁడను భూపతి రాజ్యమును విడిచి తపస్సునకై కాన కేగి మునివేషము ధరించి మనస్సు లగ్నముగఁ బరమాత్మయందు నిలిపి యుండఁగా ఒక లేడిపిల్లయందు మనస్సు లగ్నమయ్యెను. దానివలననే మరుజన్మమున జింకగా పుట్టెను. (నాల్గవ పుస్తకము చూడుఁడు. జింకకథ చూడుఁడు.) అతని మూఢత్వము నాల్గవ పుస్తకమునందు నున్నది. అటువంటి గాధలను పుస్తకమున నున్నవి.

జడభరతునియాశ్రమము— జడభరతుఁడు చూడుఁడు. సాలగ్రామక్షేత్రము చూ. గండకీనది చూడుఁడు.

జడలబఱ్ఱె (యాక్)— మధ్య ఆసియా యందునను, హిమాలయముచే కప్పఁబడిన హిమాలయ భాగములందునను, టిబెట్టు దేశము, ఆఫ్ఘనిస్థానములందునను జడలబఱ్ఱెలు కలవు. శరీరమంతయు పొడుగుగల రోమములు, వేలాడుచుండుటయుఁ, దఱచుగ నివి జడలుగట్టియుండుటయు, వీటి కీపేరు వచ్చెను. ఇది వసించు శీతల ప్రదేశములందు వెచ్చగ నుండుట కీరోమ ములు దానికిఁ గల్గింపఁబడియుండనోపు. స్వదేశస్థులు వీటిని యాకు లనియెదరు. టిబెట్టుదేశస్థులు గ్యా కనుచున్నారు.

ఇవి అడవియందు మనుష్యులకు లొంగని స్థితియందునను, గ్రామములందు మనుష్యులకు స్వాధీనమై బరువులను మోయుస్థితియందు నను రెండు తెగలుగఁ గన్పించుచున్నవి. వీటిని రెండు జాతులుగ నెంచుకొని జంతుశాస్త్రజ్ఞులు రెండు భేదజాతి యనియందురు. కాని విదేశస్థుల కీభేదములు సరిగా సుబోధకములు గావు. మంచుప్పైని సైతి మివి బరువులను మోయుచు నడచిపోఁగలవు.

వీనియందు మిశ్రి (సంకర) జాతిజంతువులకు జొబూలనిపేరు. అవి మన దేశపుగుఱ్ఱములకును గాడిదలకును మధ్యజాతి యగు వేసడపుజాతిం బోలినవి. ఇవి చక్కఁగ బరువులను మోయఁగల్గు నుటయేగాక బాగుగఁ జెప్పినట్లు నడచెడివి. కలా పర్వతముల నిను సిస్థానమునఁ గలవు. కొందఱు పండితులు వీటిని ఎద్దుజాతి వనిరి. కాని బఱ్ఱెలగుణము లధికముగ వీటియందుఁ గానవచ్చెడిని.

జడ్జిమెంటు— వాణిజ్యసంబంధపరభాషా పదము. Judgement న్యాయస్థానమువారిచ్చుతీర్పు. ఇది బాకీదావాలయం దగునేని నానా తెచ్చి తీర్పు సందినవారికి Judgement Creditors అనియు, ఎవరిపైకి తీర్మానముచేయఁబడెనో ఆఅప్పు తీర్చుకొనవలసిన వారికి Judgement debtors అనియుం బేరులు.

జడ్ (Z) అక్షరమునకుం జెందిన క్రైస్తవపురుషనామములు— Zaldiel హీబ్రూపదము. God endoweth అనియర్థము.

Zaccheus హీబ్రూపదము Pure Just అనియర్థము.

Zachariah, Zacharia, Zacharias, Zachary, Zaccheus, Zechariah హీబ్రూ పదము- దేవునిజ్ఞాపకమని యర్థము.

Zedekiah హీబ్రూపదము దేవునిన్యాయము మనియర్థము. యూదులరాజు పేరు.

Zephaniah హీబ్రూపదము Defended of God అనియర్థము.

జడ్ (Z) అక్షరమునకుం జెందిన క్రైస్తవస్త్రీల నామములు— Z iidee ఫ్రెంచిపదము. అర్థము తెలియదు. ... దేశమునందుమాత్ర ప్రచారమునందున్నది.

Zalmonah— హీబ్రూ పదము. ... (నీడ ...) యనియు, ... పోలిక ... ... (image) అర్థము.

Zaneta— హీబ్రూ పదము. ... (ఏసుక్రీస్తు) ... ... యర్థము.

Zedena— లాటిన్ పదము. (... దేశపు) ... యర్థము. Sidonia ... యర్థమునకు పదము.

Zelie Zelinde- ... పద ... జయమునకు ... యర్థము.

Zenobia Zenobie Zenolivia— గ్రీకు పదము. Jupiter యొక్క ప్రాణము ... అర్థము.

Zoe Zoia— గ్రీకుపదనామములు. ప్రాణ మని యర్థము. దీని ఉచ్చారణ Zo... ఈ పేరుగలవనిత చాలబలశాలినియంట. ... బైజంటైను చక్రవర్తులకు ... భార్య యయ్యెనంట. ఈమె మృతి ... సంవత్సరమున.

Zulu— నవీనకల్పిత పదము.

జతుకాష్ఠ న్యాయము— లక్క-రింగు కట్టె యనియర్థము. లక్క-రింగు కట్టుకుపెట్టి తె ... ప్రయత్నించుట యని యర్థము.

జతృణగోత్రము— విష్ణువృద్ధ ఉపగణము చూడుము.

జనమేజయుఁడు అతిరిసహజవి. ... తండ్రి పురంజయుఁడు. ... కాలుఁడు.

... కుమారునకు జనమే ... భార్య ... ... జనమేజయమహారాజని ... ఈతని సుతుఁడు ప్రచండ ... మొనర్చినాఁడు.

జనకతాళము— తాళములుచూడుము.

జనక పురము— విదేహ లేక మిథిలదేశ ... జనక మహారాజునకు రాజధానిగ ... (విదేహ దేశముచూడుము).

నకచక్రవర్తి (సీరధ్వజుఁడు)— ... ఇక్ష్వాకు, ... సూర్యవంశ ... యుఁడు. ... లేక విదేహు ... ఉదావసువు

... దే హ్రస్వరోముని ... జనకమహారాజు ... ఈతండు ... రోమునిపొందుఁడు; ... దత్త ... మహాజ్ఞానియనియుఁ ... ఈతండు ... జనకమహారా జనునది ... ... కుమారులు ... కుమార్తెలు ... దేవియు, (... కనసుత) సీతయు, ... కీర్తియు.

జనకమహారాజువంశావళి, ఇక్ష్వాకుసంతతి, సూర్యవంశము, (మరీచిసంతతి), క్షత్రియులు.

౧ ఇక్ష్వాకుమహారాజు

౨ నిమి — విశాలుడు — దండకుడు

౩ మిథిలుడు — హేమచంద్రుడు

౪ సీరధ్వజుడు (జనకుడు)

౫ ఉదావసువు

౬ నందివర్ధనుడు

౭ సుకేతువు

౮ దేవరాతుడు

౯ బృహద్రథుడు

౧౦ మహావీరుడు

౧౧ ధృతిమంతుడు

౧౨ సత్యధృతి (సుధృతి)

౧౩ ధృష్టకేతుడు

౧౪ హర్యశ్వుడు

౧౫ మరుత్తు లేక మరుడు

౧౬ ప్రతీంధకుడు (ప్రతిబంధకుడు)

౧౭ కీర్తిరథుడు

౧౮ దేవమీఢుడు

౧౯ విబుధుడు

౨౦ మహీధ్రకుడు (సువర్ణభద్రకుడు)

౨౧ కీర్తిరాతుడు

౨౨ మహారోముడు

౨౩

౨౪ స్వర్ణరోముడు

౨౫ హ్రస్వరోముడు

౨౬ జనకమహారాజు (సీరధ్వజుడు) — (కుశధ్వజుడు)

౨౭ అమితధ్వజుడు — కృతధ్వజుడు — కుమార్తె సీతాదేవి — కుమార్తె ఊర్మిళాదేవి

౨౮ ఖాండిక్యుడు — కేశిధ్వజుడు

౨౯ భానుమంతుడు

జనకరాగములు (మేళకర్తలు)—

సంగీతశాస్త్రమున వివరింపఁబడినటుల స్వరములకు దశవిధగమకములం జేర్చి ప్రస్తరించిన రాగము లేర్పడును. (రాగములు చూడుఁడు— సంగీతముచూడుఁడు). అట్టి సంపూర్ణసంపూర్ణ రాగములకు జనకరాగము లనిపేరు. మఱియు నీజనకరాగములకు కర్తారాగములనియు, మేళకర్తలనియు, సంపూర్ణరాగములనియు, ప్రధాన రాగములనియు, ఆదిరాగము లనియు, మూల రాగములనియు, రాగాంగరాగము లనియు, మూర్ఛ్యరాగములనియు వేర్వేఱు కాలములందు వేర్వేఱు సంగీతవిద్యావిశారదులు పిలిచిరి యున్నారు. ఈ పేరులన్నియు కొద్దిగనో గొప్పగనో వాసనయం నుండకపోలేదు.

ఈజనకరాగములు డెబ్బదిరెండుగలవు. ఇవి సంపూర్ణసంపూర్ణరాగములని యెఱుంగునది. ఈ డెబ్బదిరెండును చక్రమున రాశీభూతరాగముల జొప్పునఁ బన్నెండుచక్రములందు నమర్పఁబడినవి. ఈ పన్నెండుచక్రములు రాగములను జనకరాగముల క్రమముగా దలంతుము గాక. అట్లైన మొదటి యాఱుచక్రములసముదాయమును పూర్వాంగమనియు, తర్వాతి యాఱు చక్రములసముదాయమును ఉత్తరాంగమనియుఁ దలంతుము గాక. ఇంక నీ డెబ్బదిరెండుగల రాగములందలిస్వరములంగూర్చి యోచింతము.

షడ్జము స్వరమున అంతర్భేదములు లేమి డెబ్బదిరెండు రాగములందు నొక్కరీతి నుండుటదియె యగును. అటులనే పంచమస్వరమును అంతర్భేదములు లేనిదగుట వలననే ఒకరీతి నుండెడిని. ఇంక మధ్యమస్వరము శుద్ధమధ్యమమనియు, ప్రతిమధ్యమమనియు (౨) అంతర్భేదములు కలదిగాన మొదటి యాఱుచక్రములం దుండెడి ముప్పదియాఱురాగములందు శుద్ధ మధ్యమమును, తర్వాతియాఱు చక్రములందుండెడి ముప్పదియాఱురాగములందు ప్రతిమధ్యమమునుండెడిని. కాననీకర్తారాగములలో మొదటి ముప్పది యాఱును శుద్ధమధ్యమ రాగములనియు, తర్వాతి ముప్పదియాఱును ప్రతిమధ్యమరాగములనియు వాడఁబడుచున్నవి.

ఇంకఁ దక్కిన స్వరములంగూర్చి యోచింతుముగాక. తక్కిన రిషభ, గాంధార, ధైవత, నిషాదస్వరములు నాల్గును మొదటియాఱుచక్రములందు మాఱుచుండును. అట్లు మాఱుచుండుటవలననే ముప్పదియాఱురాగము లేర్పడునని యెఱుంగునది. ఈసందర్భమున మఱియొక సంగతి మనసునందుంచుకొన వలయును. మొదటి యాఱుచక్రములకు పూర్వాంగమున నొక్క మధ్యమస్వరము తప్ప, తక్కిన స్వరము లెట్లుండునో తర్వాతి యాఱుచక్రములందునను (ఉత్తరాంగమున) నదేరీతి నదేవిధమున నుండెడిని. పూర్వాంగమున శుద్ధమధ్యమస్వరము, ఉత్తరాంగమున ప్రతిమధ్యమస్వరము నుండుటయె భేదము గాని, తక్కినస్వరవిన్యాసమున నెట్టిభేదమును నుండదు. కాన నీక్రింద నొకయాఱుచక్రముల (అంగము)ను మాత్రము వివరించి తక్కిన యాఱింటిని మధ్యమస్వరభేదముతో నటులనే యెఱుంగఁదగునని హెచ్చరించుచున్నాము.

ఇక నాఱుచక్రములందుండు రాగములను నాటి స్వరములనువివరింతుము. స్వరము లేడింటి యందు పైనవ్రాసినటుల షడ్జము, పంచమము, మధ్యమస్వరములను వివరించుట మాని తక్కిన రిషభ, గాంధార, ధైవత నిషాదములనుమాత్రము వివరింతుము. ఇవియే భేదములు గలవి. షడ్జము పంచమము లున్నట్లే భావించుకొందురు గాక. ఇక మొదటి యాఱు చక్రములందు శుద్ధ మధ్యమము, తర్వాతి యాఱు చక్రములందు ప్రతిమధ్యమము నున్నటులవాడుకొందురుగాక.

౧ వ చక్రము:— దీని కిందుచక్ర మనియు

కనకాంగిచక్రి మనియుం గూడ వాడుకనామ
ములు కలవు. ఇం దాఱు రాగములు.

౧ కనకాంగి— శు.రి-శు.గా-శు.ధై-శు.ని
ఇటులనే ముప్పదిఏడవరాగమగు సాలగమును
దనరెడిని. (ఒక్క- మధ్యమమే భేదము.)

౨ రత్నాంగి—శు.రి-శు.గా-శు.ధై-కై.ని
ఇట్లే ౩౮వరాగమగు జలార్ణవము నెఱుంగునది.

౩ గానమూర్తి— శు.రి-శు.గా-శు.ధై-
కా.ని-ఇట్లే ౩౯ వ రాగమగు ఝాలవరాళియు
నెఱుంగునది.

౪ వనస్పతి— శు.రి-శు.గా-చ.ధై-కై.ని-
ఇట్లే౪౦వ రాగమగు నవనీతమును నెఱుంగునది.

౫ మానవతి— శు.రి-శు.గా-చ.ధై-కా.ని
ఇట్లే ౪౧ వ రాగమగు పావని రాగమును
నెఱుంగునది.

౬ తానరూపి— శు.రి-శు.గా-షు.ధై-కా.ని
ఇట్లే ౪౨ వ రాగమగు రఘుప్రియరాగమును
నెఱుంగునది.

మఱియు ౧ వ చక్రమందలి ఈరాగము
లందు శుద్ధమధ్యమస్వరమును, ౭ వ చక్రమం
దలి ౩౭, ౩౮, ౩౯, ౪౦, ౪౧, ౪౨ వ రాగ
ములందు ప్రతిమధ్యమ స్వరమును నుండెడిని.
ఏడవచక్రమునకు ఋషిచక్రమనియు, సాలగ
చక్రమనియు వాడుకనామములు.

౨ వ చక్రము:- దీనికి నేత్రచక్ర మనియు,
హనుమతోడిచక్రమనియు వాడుకనామములు
చెప్పఁబడినవి. ఇందు శుద్ధమధ్యమముండును.

౭ సేనాపతి- శు.రి-సా.గా-శు.ధై-శు.ని-
ఇట్లే ౪౩ వ రాగ మగు గవాంభోధియు
నుండెడిని.

౮ హనుమతోడి- శు.రి-సా.గా-శు.ధై-
కై.ని- ఇటులనే ౪౪ వ రాగమగు భవ
ప్రియయు నుండెడిని.

౯ ధేనుక రాగము- శు.రి-సా.గా-శు.ధై-
కా.ని- ఇటులనే ౪౫ వ రాగమగు శుభపంతు
వరాళియు నుండెడిని.

౧౦ నాటకప్రియ- శు.రి-సా.గా-చ.ధై-
కై.ని- ఇటులనే ౪౬ వ రాగమగు షడ్విధ
మార్గిణియు నుండెడిని.

౧౧ కోకిలప్రియ- శు.రి- సా.గా-చ.ధై-
కా.ని-ఇటులనే ౪౭వ రాగమగు సువర్ణాంగి
యు నుండెడిని.

౧౨ రూపవతి-శు.రి-సా.గా-షు.ధై-కా.ని-
ఇటులనే ౪౮ వ రాగమగు దివ్యమణియు
నుండెడిని.

ఎనిమిదవచక్రమందుండు రాగములు౪౩-౪౪
౪౫-౪౬-౪౭-౪౮ అనియు దానికివసుచక్రము,
భవప్రియచక్రము ననియు వాడుకనామములు.

౩ వ చక్రము:- దీనికి అగ్నిచక్రమనియు,
మాయామాళవగౌళచక్ర మనియు వాడుక
నామములు కలవు. (శుద్ధమధ్యమము)

౧౩ గాయకప్రియ— శు.రి-అ.గా-శు.ధై-
శు.ని-ఇట్లే ౪౯వ రాగమగు ధవళాంబరియు
నుండును.

౧౪ వకుళాభరణము—శు.రి-అ.గా-శు.ధై
కై.ని-ఇట్లే ౫౦వ రాగమగు నామనారాయణి
యు నుండును.

౧౫ మాయామాళవగౌళ- శు.రి- అ.గా-
శు.ధై-కా.ని-ఇట్లే ౫౧వ రాగమగు కామ
వర్ధనియు నుండును.

౧౬ చక్రవాకము— శు.రి-అ.గా-చ.ధై-
కై.ని-ఇట్లే ౫౨వ రాగమగు రామప్రియయు
నుండును.

౧౭ సూర్యకాంతము— శు.రి-అ.గా-చ.ధై
కా.ని-ఇట్లే ౫౩ వ రాగమగు గమనాశ్రమయు
నుండును.

౧౮ హాటకాంబరి— షు.రి-అ.గా-మ.ధ-కా.ని-ఇట్లే ౫౪వ రాగమునకు విశ్వంభరియు నుండును.

ఇట్లే తొమ్మిదవచక్రమునందుగల ౪౯, ౫౦, ౫౧, ౫౨, ౫౩, ౫౪ రాగములును, [illegible] ప్రతిమధ్యమములనియు నెఱుంగునది. [illegible] దానికి బ్రహ్మచక్రమనియు, కామవర్ధనిచక్రమనియు [illegible] నామములు కలవు.

౪ వ చక్రము— [illegible] వేదచక్రమనియు [illegible] ఖరహరప్రియచక్రమనియు [illegible] నామములు కలవు. ఇది శుద్ధమధ్యమము.

౧౯ ఝంకారధ్వని— [illegible]-సా.గా-శు.మ.ధ. శు.ని— ఇట్లే [illegible] ౫౫వ రాగమునకు శ్యామలాంగి [illegible].

౨౦ నటభైరవి— [illegible]-సా.గా-శు.మ.ధ-[illegible] ని— ఇట్లే [illegible] ౫౬వ రాగమునకు షణ్ముఖప్రియయు [illegible].

౨౧ కీరవాణి—చ.రి-సా.గా-శు.మ.ధ-కా.ని ఇట్లే పదియవచక్రమందలి ౫౭ వ రాగమునకు సింహేంద్రమధ్యమము నుండును.

౨౨ ఖరహరప్రియ— చ.రి-సా.గా-శు.మ.ధ-కై.ని-ఇట్లే పదియవచక్రమందలి ౫౮ వ రాగమునకు హేమవతియు నుండును.

౨౩ గౌరీమనోహరి—చ.రి-సా.గా-శు.మ.ధ-కా.ని- ఇట్లే పదియవచక్రమందలి ౫౯ వ రాగమునకు ధర్మవతియు ను[illegible]

౨౪ వరుణప్రియ—చ.రి-సా.గా-శు.మ.ధ-కా.ని ఇట్లే పదియవచక్రమందలి ౬౦ వ రాగమునకు నీతిమతియు నుండును. పదియవ చక్రమునకు దిశిచక్రమనియు, హేమవతీచక్రమనియు వాడుకనామములు. ప్రతిమధ్యమము.

౫వ చక్రము:— [illegible] బాణచక్రమనియు, ధీరశంకరాభరణచక్రమనియు, వాడుకనామములు గలవు. శుద్ధమధ్యమము.

౨౫ మారరంజని—చ.రి-అ.గా-శు.మ.ధ-శు.ని. ఇట్లే పదునొకండవచక్రమందలి ౬౧ వ రాగమునకు కాంతామణియు నుండును.

౨౬ చారుకేశి— [illegible] అ.గా-శు.మ.ధ-కై.ని ఇట్లే ౧౧ వ చక్రమందలి ౬౨ వ రాగమునకు ఋషభప్రియయు నుండును.

౨౭ సరసాంగి— చ.రి-అ.గా-శు.మ.ధ-కా. [illegible] ౧౧వ [illegible] ౬౩ వ రాగమునకు [illegible]

[illegible] —అ.గా-శు.మ.ధ- [illegible] ౬౪ వ రాగ [illegible] నుండును.

[illegible] — చ.రి-అ.గా- [illegible] ౬౫ వ [illegible] రాగమునకు [illegible] నుండును.

[illegible] చ.రి-అ.గా-శు.మ.ధ- కా.ని- [illegible] ౧౧ వ [illegible] ౬౬ వ రాగమునకు [illegible] నుండును. [illegible] చక్రమునకు [illegible] నామములు. [illegible] మధ్యమము.

[illegible]

౩౧ యాగప్రియ— శు.రి-అ.గా-[illegible].ధ- [illegible] ౬౭ వ రాగమునకు [illegible] నుండును

౩౨ రాగవర్ధని — శు.రి-అ.గా-[illegible].ధ-కై.ని- ఇట్లే ౧౨ వ చక్రమందలి ౬౮ వ రాగమునకు జ్యోతిస్స్వరూపిణియు నుండును.

33 గాంగేయభూషణి- శు.రి-అ.గా-శు.మ.ధ- కా.ని- ఇట్లే ౧౨ వ చక్రమందలి ౬౯ వ రాగమునకు ధాతువర్ధనియు నుండును.

౩౪ వాగధీశ్వరి—స.రి–౩.గా–౨.ధై–కై.ని–ఇట్లే ౧౨ వ చక్రమునందలి ౭౦ వ రాగమగు నాసికాభూషణమునకు సమానము.

౩౫ శూలిని— స.రి–౩.గా–చ.ధై–కా.ని–ఇట్లే ౧౨ వ చక్రమునందలి ౭౧ వ రాగమగు కోసలరాగమునకు సమానము.

౩౬ చలనాట— స.రి–౩.గా–మ.ధై–కా.ని ఇట్లే ౧౨ వ చక్రమునందలి [illegible] రాగమగు రసికప్రియము సమానము. [illegible] ౧౨ [illegible] ముల [illegible] [illegible] ము [illegible]. ఇవి [illegible] [illegible].

జననమరణములు— [illegible] [illegible], అనఁగా [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] కొన్ని [illegible] దేవుని సెలవు మేరకు [illegible] జెప్పఁబడినది. ఎట్లైనను [illegible] రోగములు [illegible] [illegible] [illegible]. కొన్ని మరణములు రోగమును పైకిగానం బడక గుండెలుకొట్టుకొనుచుండుట యాఁగిపోవుట తోడను, మఱికొన్ని మరణములు కేవలవృద్ధాప్యస్థితితోడను, కొన్ని మరణము లత్యాత్తుగాఁ దగిలిన గాయములతోడను, కొన్ని మరణములు పీల్చుటకు మంచిగాలి లేకుండుటచేతను, కొన్ని మరణములు సహజధర్మవిరుద్ధపరిస్థితు లనఁగా మనుష్యులు నీటంబడుటయుఁ జేపలు మొదలగుజలచరములు భూమిపైఁ జేర్పఁబడుట మొదలగు నాపదల మూలమునను సంభవించుటయుం గలదు. నిరాహారయుఁ, గఠినములగు నాపదలును మరణమునకుం గొన్ని తావులందు హేతువులగు.

మరణకాలమునఁ జైతన్య మవస్థితియుం దూట యడుగుడుగఁగల్గుచుండును. కొన్ని రోగములందు మైతెము చైతన్యము మరణమువనుక గల్గియుండుటగలదు. జననకాలమునఁ జైతన్యము చాల బలహీనమగుస్థితియందుండి పదపడి బలపడుచుండెడిని. చైతన్యోదయమే జన్మహేతువని తోఁచెడిని.

జననము సంతోషదాయకముగను, మరణము దుఃఖకరముగను లోకమున ప్రాంపంచి కమునున్నది. వైరాగ్యముగల్గినమహాత్ములకు స్వల్పము, జననమును నెక్కువభేదము గల్గినవి గనుపడు. [illegible] వేత్తలు మరణమును సద్గతిదేయనియు, సది శాశ్వతముగఁ గల్గు మూల్యయనియు నందురు. హిందూమతధర్మమున మరణమునకుఁ బ్రద్ధవిద్యునియనిపేరుకలదు. జననమునకుఁ బుట్టుకయనియు, మరణమునకుఁ జనిపోవుటయనియు నాటుకనామములు కలవు.

జనపకులగోత్రము— ఇక్షుపకులచూ.

జనప చెట్టు (జనపనార చెట్టు)— లా. Crotolaria sericea. ఆంగ్లి. Hemp tree. సం. పీతపుష్పా, పీతపుష్పికా, శణః, శణఘంటా (జనపపువ్వు), శణపుష్పీ, శణఘంటికా, శణపర్ణీ, స్థూలఫలా, పీతపుష్పీ, లోమశా, మాల్యపుష్పికా, శణికా.

జనపచెట్టు గోంగూరజాతిలోనిది. ఇది భోజనపదార్థముగాఁ గాక నారకై పైరుచేయఁ బడుచుండును. ఇందు పెద్దజనుము, చిన్నజనుము నని ద్వివిధజాతులు కలవు. శణపుష్పి యను పెద్దజనుమునకే యన్వయించెదిని.

జనపఆకులరసము లేక కషాయము పైత్యము నడంచి వమనమునాపుగుణము కలదనియు, నించుక వీర్యవృద్ధిం గల్గించు ననియు, ఉబ్బు, కఫదోషము, పాండువు, రక్తపైత్యము, రక్త స్రావము, రాజయక్ష్మ(క్షయ)లకైఁ జనపాకును బనిచేసి యడంచుననియుఁ జెప్పఁబడినది. జనప పూవులరసము లేక కషాయము లేక చూర్ణము వైద్యముఁ జేసి, వాతాతిసారాగ్నిమాంద్యములు నడంచుననియు, స్త్రీలగర్భము పోగొట్టుననియుఁ జెప్పఁబడినది. విత్తులు చలవ. మలబద్ధముం జేయును.

జనపనార వ్యవసాయము — ఇది మూఁడు [illegible] చున్నది. భూమి బలహీనమైన యెడల, [illegible] నే భూమియందుఁ గలియదున్ని సత్తువకల్గించుటకు దీనిని వ్యవసాయముచేయుదురు. ఇది [illegible]. దీని బైరుచేసి పూతకాలమున మొదలంటఁ గోసి యెండఁబెట్టి నిలువచేసికొనుట రెండవది. ఇట్టి యాహారము పశువులకుఁ [illegible] బలకరమనియు, రుచికరమనియుఁ జెప్పఁబడినది. [illegible] కాచినపిదప నిది చెడిపోవుననియుఁ, బశువులు తినక నిరాకరించు ననియు నందురు. ఇంక మూఁడవది, నారకై వీట్లను పైరుచేయుట. ఈనారకు ఆంగ్లమున 'సన్‌హెంప్' అనిపేరు. జనుము పెద్దవిత్తనముగలది, చిన్నవిత్తనము గలది యని రెండు భేదజాతులుగ నున్నది. పెద్దగింజలజాతి నారకై చల్లుదురు. చిన్నగింజల జాతి తక్కినరెంటికి నుపయోగింతురు. వరిపంట గాని, గోధుమపంటగాని కోసినపిదపఁ బల్లపు భూములలో చిన్నవిత్తనములజాతిని జల్లి, కాయలుకాచినపిదపఁ గాయలను విత్తనములకై తీసికొని, తక్కిన చెట్లను గలియదున్ని నాచాలు ముగలదు. 'అకె [illegible] చెప్పినట్లే పెద్దజాతిగింజలను ఎకరమునకుఁ జల్లుదురు. ఇది రెండున్నర, లేక మూఁడునెలలలోఁ గాపునకుఁ బక్వమగును. ఆయదను నే [illegible] పెఱికివేయ వలయును. లేకున్నఁ గాచినపిదప నార పటుత్వము చెడిపోవును. లేతభాగములు [illegible] [illegible] నూరు [illegible] [illegible] [illegible] లాభము [illegible] [illegible] ఈజనపమొక్క [illegible] యొక్క [illegible] ఇది [illegible] నైయున్నది.

జనస్థానము — [illegible] (ఇప్పటి నాసిక [illegible]) [illegible] ప్రాంతము. ఇది తొల్లి [illegible] దండకారణ్యములో [illegible]. శ్రీరాముఁడు [illegible] [illegible] [illegible] మూల [illegible] సైన్యము [illegible]. [illegible] సైన్యాధిపతి. (దండకా రణ్యము చూడుఁడు. నాసికాక్షేత్రము చూ.

జనస్థానము — ఇది దండకారణ్యము లోనిభాగము [illegible] గంగా బాదు ప్రాంతము. గోదావరీకృష్ణానదులమధ్యభూములు, పంచవటి లేక నాసికాప్రాంతములు, తొల్లింటి జనస్థానముగఁ జెప్పఁబడు చున్నవి. ప్రాణహిత లేక వెయిన్ గంగతో సంగమము. గోదావరీనదీ

ప్రాంతము గూడ జనస్థానములోనిదే యని కొందఱు తలంతురు.

ఇది రామాయణమున అరణ్యకాండ ౪౯ అధ్యాయమునఁ బ్రశంసింపఁబడినది.

జనానా—అంతఃపుర(రాణీవాసపు) స్త్రీల స్థలము. ఇది పారశీకభాషాపదము.

జనాభాలెక్క (Census)- ప్రపంచమున నాగరికతగల దేశము లన్నిటియందు నాయా దేశములందు వసించుజనులను పురుషులు, స్త్రీలు, పిల్లలు, మతములు, కులములు వివరణములతో పది సంవత్సరముల కొకసారి లెక్క-చేయు నేర్పాటులు కలవు. దానికి జనాభా యనిపేరు.

ఇట్టివి ౧౮౭౦, ౧౮౮౧, ౧౮౯౧, ౧౯౦౧, ౧౯౧౧ మొదలగు సంవత్సరములందు చేయం బడుచుండును.

జనార్దనధూపము— సుప్రసిద్ధజనార్దన క్షేత్రము మఱియా దేశమునం దిప్పటి తిరువా న్కూరురాజ్యమున వరకలై యను పేరుగల గ్రామపరిసరముల సముద్రతీరమం దొకసాటి కొండపై నున్నది. ఇది జనార్దనదేవుని విష్ణు క్షేత్రము. ఇటుంగలనుట్ట ఎఱ్ఱనిరంగు గలది. శ్రీచూర్ణముంబోలినరంగుకాకున్నను దీనిని దాని తోఁ బోల్చుచుందురు. కుంకుమముం బోలిన ఛాయకుం దీసిపోవునది యైనను, భర్తృరాండ్రగు స్త్రీలు దీనిని మోములందు ధరించుచుందురు.

జనార్దనప్రాంత భూములం దొకవిధమగు మెత్తనిరాతింబోలుపదార్థముం ద్రవ్వితీయుదురు. అది సాంబ్రాణి, గుగ్గిలము, మహిసాక్షులం బోలినది. వేట్లకిలయుకె ఇక్కైనదియో లేక ఆది నొకకాలమున నిది ఏవృక్షములశరీరములుగ నుండెనో పరిశీలన జరుగఁదగును. ఇది యరణ్య ప్రాంతమగుట, నిట పేపబెత్తములు మెండు. మిగుల వలమై వెదురు (బొంగు) కఱ్ఱలం బోలిన విట లభించెడిని. ఇతరజాతివృక్షములును గలవు. భూమినుండి త్రవ్వి తియఁబడిన జనార్దన ధూప మగ్నిపై వైచినఁ బొగవెడలి సాంబ్రాణి మొదలగువాటియంత గాకున్నను నించుక హిత వగు సువాసనం గల్గియుండును. ఈధూపము జనార్దనస్వామికిఁ బ్రీతి యనెదరు. ఈప్రాంత సీమలం దిది వాడంబడుచు, రామేశ్వరమునందుఁ గూడ విక్రయింపఁబడుచుండును.

జనార్దనవ్యూహము— రామానుజీయ వైష్ణవ, చైతన్య వైష్ణవ మత ధర్మము లందుఁ ద దేకాత్మరూపమహా విష్ణువు. అందు ద్వితీయచతుర్వ్యూహము లలో నొకటియనియు, ప్రద్యుమ్న వ్యూహ ములె దింటిలో నొక ఉపవ్యూహమనియు, విలాసమూర్తి యని యు వరుసగ పద్మచక్ర శంఖగద లాయుధము లనియుఁ జెప్పబడినది.



(విష్ణుదేవాలయవిగ్రహము చూడుఁడు.)

జన్య రాగములు— షాడవ ఔడవ సంబంధముకల్గినసప్తస్వరరాగములు జన్యరాగము లనంబడును. జనకరాగములనుండి జన్యములని భావము. జన్యరాగములందు షాడవ మగునేని ఒక స్వరము గాని, ఔడవ మగునేని రెండు స్వర ములు గాని, ఆరోహణావరోహణములందు వర్జ్యములై (వదలివేయఁబడినవి) యుండుంగాన, జన్యరాగములను వర్జ్యరాగములనియు నందురు. జన్యరాగములస్వరసంఖ్యనారోహణావరోహణ ములలెక్కించుతఱి తార (హెచ్చుగఁ బలుకు) స్థాయిషడ్జమమును లెక్కింపరు. తొల్లింటికాలపు సంగీతశాస్త్రగ్రంథములందు (ఇప్పటికాలమున పంచస్వరములుండిన ఔడవమనియు, షట్స్వరము

లుండిన షాడవమనియు, సప్తస్వరము లుండిన సంపూర్ణమనియుఁ బేరులున్న రీతిని) ఒకేస్వర ముండుతతి ఆర్చికమనియు, రెండుస్వరములుండు తతి గాథిక మనియు, మూఁడుస్వరము లుండు తతి స్వరికమనియు, నాల్గుస్వరము లుండుతతి స్వరాంతర మనియుఁ బేర్లుండినటులఁ జూడ వచ్చెడిని. దేశీయపామరసామాన్యములగు ఏల పాటలు, తందనపదములు, తంగమ్మ పాటలు, జంగముకథలు,పంబలపాటలు మొదలగువినోద కథాకాలక్షేప గానము లందుఁ గానవచ్చునవి ఆర్చిక, గాథిక, స్వరిక, స్వరాంతరధర్మములే.

రాగసముదాయసంఖ్యనుండిజనకరాగముల సంఖ్యఁ దీసివైచిన మిగిలినవన్నియు జన్యరాగ ములే కావలయును. కాన నవి ౩౪౭౭౬ రాగ ములు జన్యరాగములుగ, డెబ్బదిరెండు జనక రాగములుగ నుండును. జనకరాగములనుండి జన్యరాగములు జనించినవిగాన నొక్కొక్క జనక రాగమునుండి ౪౮౩ జన్యరాగములు కలిగి యుండవలెను.

ఈసందర్భమున వేఱొకసంగతి గమనింప వలయును. చతుశ్శ్రుతిరిషభమునకును శుద్ధ గాంధారమునకును ధ్వని ఒక్కటే యనియు, షట్శ్రుతిరిషభమునకును సాధారణగాంధారము నకును ధ్వని ఒక్కటేయనియు, చతుశ్శ్రుతి ధైవతమునకును శుద్ధనిషాదమునకును ధ్వని ఒక్కటే యనియు, షట్శ్రుతి ధైవతమునకును కైశికీనిషాదమునకును ధ్వని ఒక్కటేయనియు మన మెఱుంగుదుము. ఇవి షాడవషాడవము, షాడవ ఔడవము, ఔడవ షాడవము, ఔడవ ఔడవములలోఁ దటస్థమగుతతి భేదములులేని రాగములు కొన్ని ఏర్పడకమానవు. వాట్లను లెక్కింపఁగా ౬౧౪౪ సంఖ్యయగును. వీట్లను జన్యరాగసంఖ్యయగు ౩౪౭౭౬ నుండి తీసి వేయఁగా, ౨౮౬౩౨ రాగములే ఒకటితో నొకటి భేదములుగ నుండినరాగములు మిగు లును. కాన నిదియె నిజమగుజన్యరాగసంఖ్యగ నెఱుఁగ వలయును. జన్యరాగములందున, ఆరోహణావరోహణములందున ఏడుఏడు స్వర ములుగ రాగములు కలవు. ఇది చిత్రముగఁ దోఁచినను లెక్కలో బాటింపఁదగినది కాదు. వీటికి సంపూర్ణ జన్యరాగము లనిపేరు. అవి హుసేని, మంజరి మొదలగురాగములు.

౧ సంపూర్ణసంపూర్ణము తప్పఁ దక్కిన ఎనిమిదివిధములుగ నేర్పడిన జన్యరాగములు తిరిగి ఉపాంగరాగము లనియు, భాషాంగ రాగములనియు నిరుతెఱంగులైయున్నవి. (ధీర శంకరాభరణజన్యమగు నాభి, హనుమతోడి జన్యమగు ధన్యాసి మొదలగు) తా మేజనక రాగములనుండిజనించినవో అందలి స్వరములను మాత్రమే గల్గియుండినజన్యరాగముల నుపాంగ రాగములనియు, (ధీరశంకరాభరణజన్యమగు బిలహరి మొదలగు) తాము జనించిన కర్తారాగ స్వరములనే గాక (ఎక్కువసుఖమునకై) అన్య మేళకర్తారాగములనుండి కూడఁ గొన్ని స్వర ములను గలుపుకొని నడచు జన్యరాగములకు భాషాంగరాగము లనియుఁ బేరు.

సంగీతశాస్త్రజ్ఞులు కొందఱు జన్యరాగము లను మూఁడుతెఱంగులుగ విభజింతురు. కొన్ని జన్యరాగములు తారస్థాయి మధ్యమస్వరముం జేరక యుండక, మధ్యమస్థాయిలలోఁగొంతవఱకు జేరియుండిపోయెడిని. వాట్లను పంచమాంత్యము లనియు, ధైవతాంత్యములనియు, నిషాదాంత్య ములనియు మూఁడుతెఱంగులుగ విభజించు దురు.

మధ్యమస్థాయియందుఁ బంచమస్వరమున కన్న హెచ్చుస్వరములేని(ధీరశంకరాభరణజన్య మగు నవరోజు మొదలగు) రాగములను పంచ మాంత్యములనియు,మధ్యమస్థాయిలోని ధైవత

స్వరమునకన్న హెచ్చుస్వరములేని (ధీరశంకరాభరణజన్యమగు కురంజి మొదలగు) రాగములకు ధైవతాంత్యము లనియు, మధ్యమస్థాయియందు నిషాదమునకన్న హెచ్చుస్వరములేని (మాయామాళవగౌళ జన్యమగు నాదనామక్రియ మొదలగు) రాగములకు నిషాదాంత్యము లనియుం బేరిడియున్నారు.

వక్రరాగములు.

ఇట్లని జన్యరాగము లన్నియు నొకరీతిగం జెప్ప వీలు లేదు. ఇవి అవక్రము లనియు, వక్రము లనియు ద్వివిధములై యున్నవని. సంగీతశాస్త్రరహస్యము మేమనగ జన్యరాగము లవక్రరాగములై యుండవలసినదే గాని, శ్రవణసుఖము కొఱకు వక్రగతులను జన్యరాగస్వరములకుం గలిగించి వక్రరాగములుగ నొనర్చుట తొల్లిటి కాలమునుండియుం బరిపాటియై యున్నది.

అవక్రరాగములు జన్యరాగస్వరములు ఆరోహణమునం గాని, యవరోహణమునం గాని, స్వరములు వక్రగతిలేక వరుసగ నడచురాగము లవక్రరాగము లనంబడును. ఇవి సర్వసాధారణములు. ఇక నారోహణమునందుం గాని, యవరోహణమునందుం గాని, రెంటియందుం గాని (నటభైరవిజన్యమగు నానందభైరవి, హనుమతోడిజన్యమగు నసావేరి, హరికాంభోజిజన్యమగు శాహానా మొదలగు రాగములందు వలె) స్వరములు ముందునకు నడచియు, వెనుకకు మరలి తిరుగ ముందునకేగునట్టియు వక్రగతులం గల్గియుండి నడచు జన్యరాగములకు వక్రరాగము లనియుం బేరు.

వక్రరాగములను ప్రాచీనవిద్వాంసులు లిరువదియేడు తెఱంగులుగ విభజించి యున్నారు. సంపూర్ణసంపూర్ణ-సంపూర్ణషాడవ-సం. ఔడవ షాడవ.సం-షాడ.షాడ-షాడ.ఔడవ- ఔడవ-సంపూర్ణ-ఔడ.షాడ-ఔడ.ఔడ-ములగు నవవిధరాగములకు వక్రత్వం గల్గించిన వక్రరాగములు అయ్యెడిని. ఈవక్రత ౧ ఆరోహణమందుగల వక్రరాగభేదములు తొమ్మిదియును, ౨ అవరోహణవక్రరాగ భేదములు తొమ్మిదియును, ౩ (ఆరోహణావరోహణముల రెంటియందుం గూడి) ఉభయవక్రరాగభేదములు తొమ్మిదియును వెరసి ౨౭ వక్రరాగభేదములుగ నేర్పడినవి యని యెఱుంగవలయు.

సక్రమముగ జేసినంత మాత్రమున వక్రరాగమేర్పడునని లెక్కలేని వక్రరాగములుగలుగ వచ్చునని తలంపరాదు. వక్రరాగములు, రాగములసంఖ్యయగు ౧౮౬౩౨ రాగము లిమిడియున్నవనియు, మొత్తమున వక్రరాగములు, రాగసముదాయమున మిక్కిలి స్వల్పములనియు మనసునందుంచుకొన వలయును.

ఇక్కాలమునకు వాడుకయందు సర్వసాధారణముగ నున్నించు జన్యరాగములసంఖ్య ౭౯౨ లేక ఎనిమిది నూరుల కెక్కువయుండదు. లెక్కకుమించి సాధారణముగ వాడుకయందు లేవు. త్యాగరాజస్వామి నాల్గువేల రాగములకుం జెల్లిన కృతులం గొన్నిరచించెనంట గాని యవి వినంబడుట యరుదు.

సంగీతమందలి లయనుగూర్చి వేఱుతావున జూడవలయును. సంగీతము చూడుడు.

జపాన్ దేశము (నిహోన్)— ఇది ఆసియాఖండమునం దూర్పున పసిఫిక్కుమహాసముద్రమున నున్న ద్వీపములచేం గల్పితమగు సామ్రాజ్య రాజ్యము. స్వదేశస్థులు దీనిని దైనిప్పన అనియెదరు.(మహానిప్పనురాజ్యము.) జపానను చీనాశబ్దమునకు సూర్యోదయ మని యర్థము. ఈచీనావారిడిన పేరే లోకమంతటను వాడుకనందియున్నది.

ఇందు:నిప్పన్ ద్వీపము లేక హాన్షియుద్వీపము

యెజో ద్వీపము, హొక్కైడో ద్వీపము, కియూషియూ ద్వీపము, షికోకూ ద్వీపము, తైవాన్ లేక ఫార్మోజాద్వీపము, ఆపాంతములు మఱికొన్ని చిన్న ద్వీపములును జేరియున్నవి. ఇవియన్నియు పసిఫిక్కు మహాసముద్రమునందే యున్నవి. నిప్పన్ ద్వీపము గ్రేటుబ్రిటనుద్వీపమంత యున్నదందురు. హోన్షియుద్వీప మనిన ప్రధాన దేశభూమి యని యర్థము. కియుషియూ యనిన తొమ్మిదిపరగణాలని యర్థము. షికోకో యనిన నాలుగు పరగణాలని యర్థము. తైవాన్ లేక ఫార్మోజాద్వీపము చీనావారినుండి క్రీ. శ. ౧౮౯౫ సంవత్సరపు సంధిమేరకు లభించినది. (చీనాదేశము చూడుడు.)

ఈ భాషయందు నిప్పాన్ అనిన సూర్యోదయరాజ్యమనియో స్వభావము అర్థమఁట. దీనికిఁ దూర్పున నేద్వీపములును పసిఫిక్కు మహాసముద్రమును లేకుంట, నేయుద్దము లేక వీరికే సూర్యోదయము తొలుత కనిపడుచుండుగాన ఈపేరును వహించియుండురని తలంపఁబడుచున్నది. ఈశాన్యదిశగానున్న అగ్ని పర్వతసంబంధములగు కూరైల్ ద్వీపములును, నైఋతిదిశగానున్న లూచూ ద్వీపములును, పెసిడోర్స్ (పేసిలుదీవులు) ద్వీపములును జపానునకుఁ జెందినవియే. ఇవి యన్నియుం గలసియే జపానుసామ్రాజ్య మనం బరగుచున్నది.

జపానులోని పెద్దద్వీపములందు బహుపర్వతములును, అగ్నిశిఖరములును గలవు. నిప్పను ద్వీపమున ఫుజీయామా లేక ఫుజీసాన్ శిఖరమును నట్టిదియే. ఇది వీరి దేవతానివాసశిఖర మని గౌరవించుచున్నారు. బీవా సరస్సు చాల సౌందర్యవంతమని పేరందినది. జపాను సమశీతోష్ణ దేశమని చెప్పఁబడినది. ఎట్లైన నుత్తరమువైపు శీతమును, దక్షిణమువైపు వేఁడియు నధికములు. కురోసివో (Black Current) యనంబడు సముద్రప్రవాహము ద్వీపములయొక్క తూర్పుతీరములనుండి పరుగిడుచుంట నాగ్నేయపుఁ గాలి వెచ్చఁదనము నిచ్చును. పశ్చిమతీరము లట్లుగాక శీతలమై యుండునవి. నదులందు బాగ విస్తారముగా దొరకుటచే నది కెలంగి పంపఁబడి సీమలుగ, పొలాలవలెను జేసి విస్తారమగునటుల చేయఁబడుచున్నది. గనులందు బొగ్గు సమృద్ధిగ దొరకుచున్నది. దేశము కొండలమయమైనను, నాగరికమైన భూములు. ఉపరి స్వాస్థ్యము గల్గు తావులందు ధాన్యపుపంట విస్తారముగ పైరుచేయఁబడుచున్నది. బార్లీలు, గోధుమలు, బార్లీధాన్యమును భోజనపదార్థములుగ విస్తారము పండించు, దేశమునందే ఉపయోగింపఁబడుచున్నవి. పొగాకు, పత్తి, తేయాకు ప్రదేశములందు విస్తారముగ పైరు చేయఁబడుటఁ గానవచ్చుచుండును. తేయాకు తోటలందు విస్తారము పైరగుచుండుటయేగాక, పట్టుదోటలకంచెలుగ మల్బెరీ వేయుచున్నందున పట్టుపరిశ్రమకు ప్రసిద్ధమైయున్నది. జపాను దేశమునకు దీని నానుకొనియు సగము. ఫార్మోజా ద్వీపమునఁ గర్పూరపు చెట్లు విస్తారము కర్పూరము లభించుచు నెగుమతిచేయఁబడుచున్నది. (ఫార్మోజా ద్వీపము చూడుడు.) వార్నిషు చెట్లనుండి వార్నిషు చేయఁబడి చెక్కసామానులు గలుగఁబడుచు అనేకులకు బని యిచ్చుచున్నది. జపానుపేరుబోయిన్న సుప్రసిద్ధములు.

జపానువారిని గూర్చి తెలిసినవారు చెప్పెదరు. చాల వినయమర్యాదలతోఁ బ్రవర్తించు నేర్పు గలవారు. దూరాలోచనయు, జాగ్రత్తయుం గల్గి కుటిలులగువారిని మోసపుచ్చి కొల్లగొట్టు ముల గలవారు; రసజ్ఞులు. దుర్గ్రాహ్యము, నుగ్రహాభావము వీరియందుఁ గానరాదు. కాని ఆత్మగౌరవము స్వాభిమానము మెండు. వీరియందు అయినే తెలివారు కొందఱు గలరు.

వారు చూచుట నాగరికతయందుఁ దక్కువవారిని ఐరోపియను లనెదరుగాని భేదము కానరాదు. పురాతనాచార సాంప్రదాయములందు గౌరవము లేని పాశ్చాత్యులు, గౌరవముకలవారి నవనాగరికు లనుటయు, క్రైస్తవు లన్యమతస్థులను Heathens అనుటయు, మహమ్మదీయు లన్యమతస్థులను కాఫిరు లనుటవంటిదే యగును. జపానీయులు వెనుకఁబడినవారని తక్కువను జూచుట న్యాయము కాదు. వీరు యూరోపీయులతో [illegible] గారవింపఁదగినవారు.

జపాను ద్వీపములు పర్వతములతోఁ జేరియున్నవి. ఐరోపా దేశములోని, [illegible] యందు [illegible] యున్నవి. ఆ [illegible] పట్టు నేతపనులు, నూలునేత పనులు, [illegible] పనులు, [illegible] పనులు, కాగితపుపనులు, [illegible] మొదలగునవి ముఖ్యములు.

[illegible] మికాడో యను నామము. దీనికి Venerable అని జపాన్ భాషయం దర్థము. [illegible] House of Peers అనియు, House of Representatives అనియు రెండు సభలు. [illegible] Imperial Diet అగును. ప్రాథమిక విద్య ప్రజలకు [illegible] ఉచితముగ విద్యనేర్పుచున్నది. దేశమున [illegible] విశ్వవిద్యాలయములు కలవు. వార్తాపత్రికలు [illegible] నున్నవి. ఇవి నిమ్నస్థానమునుండి [illegible] వ్యాపించినవి. [illegible] నావలు చాలబలమును, [illegible] భయంకరమ్మునై యున్నవి. పోలీసు [illegible] పాన్నని తెగవారిచే నిర్మింపఁబడినది. వారు రాజు కాలమున సామంతభూపతుల క్రిందివారై, వారి సైనికులుగనుండినవారు. భరతదేశపు క్షత్రియుల వంటివారు. ద్రోహము, లంచము, మోసము ననునవి వీరియందు లేవు. శాంతిని గాపాడుట యందును, నేరములనాపుటయందును, కి[illegible] ఆరితేఱినవారు. వీరిని ప్రజలు చాల గౌరవించుచున్నారు. దేశమున నినుపబాటలు, శకటముల బాటలు విరివిగఁ గలవు. పోస్టు, టెలిగ్రాఫు, టెలిఫోను, వాయువిమానములు సౌకర్యములు సమృద్ధిగా గలవు. నౌకాసౌకర్యములు, వర్తక [illegible] మించియున్నవి. [illegible] ప్రత్యేకవిద్యాసంస్థలు [illegible] కలవు. జపానీయు లందఱు బౌద్ధ మతము, షింటో మతము, కొన్ఫ్యూష్య మతములు కలవారు. కాని, [illegible] ప్రజలు [illegible] రాజభక్తి, దేశాభిమానము [illegible]

[illegible] ద్వీపమున నున్న [illegible] ము రాజధాని. దీని నిప్పుడు టోకియో యను [illegible] ప్రజలు నివసించు [illegible] లేవు [illegible] ము.

[illegible] లక్షలజనులున్నారు. [illegible] పురము [illegible] రాజధానిగ నుండెను. [illegible] రేవుపట్టణము. కామకూరా పురమున [illegible] బౌద్ధ విగ్రహము కలదు. ఇంకను కోబెపురము, నాగసాకిపురము, హాకోడాటె పురము రేవులు. ఇంక ననేకపట్టణములు కలవు. అవి యన్నియు గొప్పవర్తకస్థలములు. విద్య సర్వత్ర వ్యాపించియున్నది. విద్యాధికులు మిక్కిలి [illegible] యున్నారు. టామూర్నాల్పురము, తైవానూపురమును, ఫార్మోజాద్వీపమునఁ గర్పూర మెగుమతిచేయు రేవులు.

జపాన్‌దేశపు సామెతలు—

అఱుగనిది ముత్యాలకు మెఱుఁగు గూడదు.
ఆఁడుకోడి అరిస్తే ఇల్లు అడుగంటుడమే.
ఆరోగ్యమిచ్చే మందు రుచిగా ఉంటుందా?
ఎండిపోయిన చెట్టున కెఱ్ఱనిపూలం దగిల్చినట్లు.
ఏడుసార్లు పడ్డయైన నెనిమిదవసారి నిలవడం నేర్చుకోవాలె.
ఐదంగుళాల పొడవైన [illegible] నాల్గు ఐదంగుళాల పొడవున్నంత శరీరాన్ని [illegible].
గాలిలో [illegible] భయ [illegible]?
[illegible] పాముచున్నట్లు.
[illegible] ఘముగా [illegible] నట్లు.
దంతములు [illegible] ముధ్యమున్న నాల్గు [illegible].
పెద్దపులి [illegible] చినట్లు.
భూమి [illegible]!
మనుష్య [illegible].
రాలిపోయిన [illegible].
సంసారపు [illegible]?

జపాన్‌సామ్రాజ్య(దేశ)ప్రభుత్వము-

జపాన్ సామ్రాజ్య [illegible] ద్వీపములే. ఇది [illegible] చీనాదేశమున కెదురుగ [illegible] మహాసముద్రమున నున్న ద్వీపము. చాల బలముగల [illegible] భూభాగము. విజ్ఞానముగల ప్రజలకుఁ జెందినది. వీరి [illegible] వము స్వాభిమానము నధికము. ఇది [illegible] లక్షల యిరువదివేలమైళ్ళ వైశాల్యము గల రాజ్యమనియు, నెనిమిదికోట్లనలువదియైదులక్షల డెబ్బదివేల యైదువందలజను లిందుఁగలరనియుఁ దెలియుచున్నది. ఉదయించుచున్న సూర్యుని భూమిగ దీని నెన్నుదురు.

జపేశ్వరము-

నైమిశారణ్యములోని యొకపుణ్యక్షేత్రము. ఇట నందికేశ్వరుఁడును, అయనతో [illegible] దేవతలు [illegible] బడినని చెప్పఁబడినది. నైమిశారణ్యము చూడుఁడు.

జపు

[illegible] చూడుఁడు.

జపేశ్వరపంచనదములు--

[illegible] ములు చూడుఁడు.

జబ్బల్పూరు-

[illegible] దాన [illegible]. ఇప్పుడు [illegible] రాష్ట్రములలో [illegible]. [illegible]. ఇప్పుడు [illegible] సంఘములకు [illegible] సుట్టము.

జమదగ్ని—

[illegible] మునిగల [illegible]. ([illegible]; [illegible]) [illegible]. [illegible]. [illegible] ([illegible]) [illegible] ముని [illegible].

[illegible], [illegible], [illegible]. ([illegible]).

[illegible] ([illegible]) [illegible] తెచ్చి [illegible] భార్యయగు సత్యవతికి, వేఱొకటి తన అత్తగారిక (గాధిరాజుభార్యకు) నిచ్చెనఁట. [illegible] మార్చి, అత్తగారిది తనభార్యయు, తనభార్యది అత్తగారును [illegible]. అదికారణముగఁ దాను గోరిన బ్రహ్మజ్ఞానసంపన్నుఁడగు విశ్వామిత్రుఁడు అత్తగారికి [illegible] జన్మించుటయు, [illegible] డగు పరశురాముఁడు తనభార్యకు జన్మించుటయు సంభవించెనఁట.

మఱియు జమదగ్ని హోమధేనువును కార్తవీర్యార్జునుఁడు హరించెనఁట. దానఁ బరశురాముఁడు కార్తవీర్యుని వధించి దానిం దెచ్చి తండ్రి కిచ్చెనఁట. దానం జేసి విరోధము బలమై కార్తవీర్యార్జునుని సుతులు జమదగ్నిం జంపిరఁట. పరశురాముఁడు క్షత్రియకులము నంతమొందింతు నని శపథముపూని, క్షత్రియులం గనఁబడినవారి నెల్లఁ బరిమార్చి నాశనము చేసెనఁట.

జమదగ్ని (ఋషి) ఆశ్రమములు- వీనియు నాశ్రమములందు ఘాజిపూర్ జిల్లాలో జమానియా యనఁబడు తావుననున్న ఆశ్రమము జమదగ్న్యాశ్రమము, వికారమై జమానియా నామమాయెనఁట. మఱియు నాజిల్లాయందే భాగల్పూరునకు కెదురుగ వైరాధియా యనఁబడు తావున నేండ్కి యాశ్రమము ముండిన తావుఁ జూపుదురు.

బంగాళములోని నోఖాలిపురమున కుత్తరముగా నైఋత్యదిశమున నున్న మహాస్థాన ఘట్టమును నొకయాశ్రమము ముండిన తావుగలదు. దీనిం గూర్చిన ప్రశంస స్కాందపురాణము బ్రహ్మఖండము ౫-౧౪౭, ౧౫౦ యందుఁ గలదు. ఇంకను కథాసరిత్సాగరము ౨-౧ యందుఁ గూడఁ గలదు. దీనినే పరశురామాశ్రమ మనికూడ ననుచుందురు.

జమదగ్ని గణము— ఇది భృగుసంతతి యందలి యొక గణము. ఇందు జమదగ్నివత్స ఉపగణమనియు, జమదగ్నిబిధా ఉపగణ మనియు రెండు ఉపగణములు గలవు.

జమదగ్ని గోత్రము— జమదగ్ని బిధా ఉపగణము చూడుఁడు.

జమదగ్ని తీర్థము— నర్మదానది సముద్రసంగమ మగుతావుననున్న తీర్థము. దీని ప్రశంస మత్స్యపురాణము, ౧౯౩ అధ్యాయమునఁ గలదు.

జమదగ్ని బిధా ఉపగణము— ఇది భృగుసంతతిలోని జమదగ్ని గణమునందలి యొక ఉపగణము. ఇం దిరువదియేడుగోత్రములు కలవు.

బోధాయనసూత్రోక్త గోత్రములు (౧౩)

౧ అభయదాతా, ౨ అర్కాయణ, ౩ ఆవట, ౪ కాంచీపిథి, ౫ కామల, ౬ క్రౌయన, ౭ త్రాష్ఠాయన, ౮ ప్రాచీనయోగ్య, ౯ పులస్తి, ౧౦ బౌధ్ధాయన, ౧౧ విధ, ౧౨ వైనభృత్, ౧౩ శెల.

కాత్యాయనసూత్రోక్తగోత్రములు (౮)

౧ అభయజాత, ౨ క్రౌన్కాయన, ౩ పౌలస్త్య, ౪ భాజాయన, ౫ భ్రిదత్య, ౬ భ్రాజ, ౭ వేదభృత్, ౮ షైకాయన.

సూత్రస్వసూత్రోక్త గోత్రములు (౪)

౧ అగ్నేయ, ౨ కటాయని, ౩ జమదగ్ని, ౪ మరుత.

ఇతర గ్రంథోక్తగోత్రములు (౨)

౧ బిధా, ౨ బైధా.

ఈగోత్రములకుఁ బ్రవరరూపములు—

౧ భార్గవ-చ్యావన-అప్నువన-ఔరవ-బైధా (పంచార్షేయప్రవర), ౨ భార్గవ-ఔరవ-జమదగ్న్య-(త్రియార్షేయప్రవర), ౩ భార్గవ-చ్యావన-అప్నువన, ౪ భార్గవ-చ్యావన-అప్నువన-ఔరవ-జమదగ్న్య, ౫ భార్గవ-చ్యావన-స్థూలాశిర, ౬ భార్గవ-చ్యావన-ఆవట, ౭ భార్గవ-చ్యావన-ఆర్ష్టిషేణ-అనుప- (చతురార్షేయగోత్రము) ౮ భృగు-లేక-భార్గవ, ౯ భార్గవ-చ్యానన-ఆవట.

జమదగ్ని మహర్షి— జమదగ్ని మహర్షి తండ్రి ఋచికుఁడు. తల్లి గాధిరాజుకుమార్తె యగు సత్యవతి. పితామహుఁడు ఔర్వుఁడు; ప్రపితామహుఁడు చ్యవనుఁడు- ప్రప్రపితామహుఁడు భృగువు. (ఈతఁడు బ్రహ్మమానవ

పుత్రుఁడగుభృగువుకాఁడు) కుమారులు ౧ ఉరుమతి, ౨ ఉత్సాహుఁడు, ౩ విశ్వావసువు, ౪ పరశురాముఁడు. మాతామహుఁడు గాధిరాజు. మేనమామ విశ్వామిత్రుఁడు. ఈయనకు రేణుక భార్యయనియు, ఆమెయందు ౧ రుమణ్వంతుఁడు, ౨ సుషేణుఁడు, ౩ వసువు, ౪ విశ్వావసువు, ౫ పరశురాముఁడు (ఐదుగురని) వేఱొక్కచోఁ జెప్పఁబడినది.

మున్నొకప్పుడు హైహయుఁడను రాజు జమదగ్న్యాశ్రమమునకు మృగయార్థమై యేగెనఁట. జమదగ్ని యారాజునిని యతిథిగఁ గైకొని సకల మర్యాదలతో నాదరించి, తనయాశ్రమమునందే ఆయనకు వేలుగను పరివారమునకు వేలుగను సౌఖ్యకరమగు వసతులు సిద్ధముఁజేసి విశేషించి యాతిథ్యమిచ్చి మరచెనఁట. ఆభూపతియు గ్రాందరింపఁబడుచు నతిథిగ నెయ్యుండుటలో, నాఋషికడనున్న యొక ధేనువు (గోవు) గాంచి, దానిని దన కిమ్మనియడిగెనఁట. ఆఋషి నిరాకరింప భూపాలుఁడు దానినెట్లైన హరింపనెంచి బలాత్కరించియు నాఋషిఁ జంపినయెడ దానిఁగొనిపోవఁ బ్రయత్నించెనఁట. ఎట్టకేలకు ఋషిఁ జంపించి కొని ధేనువును దిద్దుంచుకొంగగలెనఁట. ఆభూపతియు వెడలిపోయెనఁట. ఆ ప్రాతి నింట లేకుండిన పరశురాముఁడు దివిని భూనాథుని యవిశ్వాసమునకుఁ బగబూని యుండెనఁట. పిదప మఱియొకప్పుడు పరశురాముఁడు దూరదేశమేగియుండుతటి,వీరివైరియగు కార్తవీర్యుని పుత్రుఁ డొకఁడ దేయదనుగ జమదగ్నిం జంపి వైచెనఁట. బలాఢ్యుఁడగు పరశురాముఁడు తానింట లేకుండుసదనుసఁ దన తండ్రిని జంపుటయుఁ, దనతల్లి రేణుకాదేవి సహగమన మొనర్చుటయు విని మండిపడుచు క్షత్రియ కులాంత మొనర్తుఁగాక యని క్షత్రియవీరుల ననేకపర్యాయములుగ వధించుచుండెనఁట.

జమదగ్నివత్స ఉపగణము— ఇది భృగుసంతతియందలి జమదగ్ని గణములోని యొక ఉపగణము. ఇందు ౨౦౧ గోత్రములు కలవు.

బోధాయనసూత్రోక్త గోత్రములు ౭౮.

౧ ఆపిశాలి, ౨ అలేఖన, ౩ ఆర్ష్టాయణ, ౪ ఆ[illegible]యణ, ౫ ఉ[illegible], ౬ ఉ[illegible], ౭ ఐ[illegible]యన, ౮ ఔ[illegible], ౯ కౌశికృత్, ౧౦ [illegible], ౧౧ కాంకాయన, ౧౨ కాత్యాయన, ౧౩ కాంబలోదర, ౧౪ కాంతేయ, ౧౫ కృ[illegible]భాగి, ౧౬ గాంగేయ, ౧౭ [illegible]యన, ౧౮ జమదగ్నివత్స, ౧౯ జాబాలి, ౨౦ [illegible]యన, ౨౧ [illegible]హారి, ౨౨ [illegible], [illegible], ౨౩ ద్రాధేయక, ౨౪ [illegible]యన, ౨౫ దేవ[illegible], ౨౬ ద్వైమాత్య, ౨౭ [illegible]వమాత్య, ౨౮ [illegible]హ్వ, ౨౯ [illegible]యణ (?), ౩౦ పిథాయన, ౩౧ పౌ[illegible], ౩౨ [illegible], ౩౩ పౌ[illegible], ౩౪ పైల, ౩౫ పైలన్వాయన ౩౬ [illegible]మిత్రాయణ, ౩౭ [illegible], ౩౮ [illegible], ౩౯ మాండవ్య, ౪౦ మా[illegible]కేయ, ౪౧ మార్ఘాకేయ, ౪౨ మా[illegible]దేయ, ౪౩ మా[illegible]యణ, ౪౪ మాలాయన, ౪౫ యాజ్ఞకి, ౪౬ [illegible]వాహ, ౪౭ లోహితాయన, ౪౮ వలాయన, ౪౯ వాకాయన, ౫౦ వాహ్యాయ, ౫౧ వాత్స్యాయన, ౫౨ వాద్యుతక, ౫౩ వాయువ, ౫౪ వాయని, ౫౫ వాల్మీక, ౫౬ వాస, ౫౭ విరూపాక్ష, ౫౮ విలోహిత, ౫౯ విష్టపుర, ౬౦ వృవాశ్వ, ౬౧ వైశ్వ, ౬౨ వైశ్వానరి, ౬౩ వైహాలి, ౬౪ వైహీనరి, ౬౫ శారద్వతాయన, ౬౬ శార్కరాక్ష, ౬౭ శంశకృత్స్న, ౬౮ శౌద్ధకి, ౬౯ శౌనకాయన, ౭౦ సార్క, ౭౧ సావర్ణి, ౭౨ సుకృతి, ౭౩ సువిష్టి, ౭౪ సేషి, ౭౫ సా

ద్వాకి, ౭౬ సౌపాతిప, ౭౭ స్థాలపిండి, ౭౮ హాస్తాగ్ని.

మాత్స్యసూత్రోక్త గోత్రములు ౫౦.

౧ అజపాలిథ, ౨ ఆజ్యైకజిహ్వా, ౩ అనులోమి, ౪ అనుపాతక, ౫ అవి, ౬ అగ్ర్యాయన, ౭ ఆర్ష్టి భాగ, ౮ ఐతికాయన, ౯ కింశేణ, ౧౦ కోచిహాస్తి, ౧౧ కౌ[illegible], ౧౨ కౌ[illegible]వాకి, ౧౩ గవేణి, ౧౪ గార్గ్యాయన, ౧౫ గాలి ౧౬ జైహ్వాజనంతి, ౧౭ జైహ్వాయని, ౧౮ తౌలకేశి ౧౯ దార్భి, ౨౦ [illegible], ౨౧ [illegible]ణి, ౨౨ పాకానమతి, ౨౩ [illegible], ౨౪ [illegible], ౨౫ శాలాకి, ౨౬ భాస్త్రేయ, ౨౭ భా[illegible]యయ, ౨౮ మార్కోండ, ౨౯ [illegible]మాన, ౩౦ [illegible]ఖాయన, ౩౧ [illegible]యన, ౩౨ [illegible], ౩౩ లాక్షేయ, ౩౪ [illegible], ౩౫ వాలాకేయ, ౩౬ వాఘులేశి, ౩౭ [illegible], ౩౮ [illegible], ౩౯ [illegible], ౪౦ [illegible], ౪౧ [illegible], ౪౨ [illegible], ౪౩ [illegible], ౪౪ [illegible], ౪౫ [illegible], ౪౬ సౌఖోదాపా, ౪౭ [illegible], ౪౮ [illegible]మా[illegible], ౪౯ స్థాల, ౫౦ సాస్తిక.

ఇతరగ్రంథోక్తగోత్రములు ౮౩.

౧ అమిలాయన, ౨ [illegible]సాకి, ౩ ఆవట, ౪ ఉపాను, ౫ [illegible], ౬ ఔజతిశయన, ౭ ఔపశ, ౮ కపాలి, ౯ కాంశకృత్, ౧౦ కా[illegible]వ, ౧౧ కి[illegible]స, ౧౨ [illegible], ౧౩ కృతవైహా, ౧౪ కేరుఘలేశి, ౧౫ కైలవాధని, ౧౬ [illegible]యజ్ఞ, ౧౭ కోడన, ౧౮ కౌచహాండి, ౧౯ కౌటలి, ౨౦ గాలవ, ౨౧ గేహ్ల, ౨౨ చౌకాయన, ౨౩ జలధి, ౨౪ జామాల్య, ౨౫ జిహ్వాపాన్య, ౨౬ జిహిమోహీనస, ౨౭ త్వాష్ట్రేయ, ౨౮ త్రామతి, తుషస్తాన్వా, ౩౦ తౌలికేశి ౩౧ దివపీతి, ౩౨ దేవరాత, ౩౩ నాడాయన, ౩౪ నాలాయన, ౩౫ నైకజిహ్వా, ౩౬ నైమిష్య, ౩౭ ప్లవ, ౩౮ పురోధస, ౩౯ పేనపాస్తలిస, ౪౦ పైంగలాయని, ౪౧ పౌర్ణసౌగంధి, ౪౨ భాల్లకాయని, ౪౩ బిలభృత్, ౪౪ భేల్లక, ౪౫ మండచిత్రి, ౪౬ మలపతి, ౪౭ మాండూకి, ౪౮ మిత్రయజ్ఞ, ౪౯ మౌద్గల్య, ౫౦ రాణి, ౫౧ రోహిత్యాయన, ౫౨ లలాము, ౫౩ లోలాక్షి, ౫౪ వత్స, ౫౫ వాగిగ్న, ౫౬ వికస్వర, ౫౭ విష్ణు, ౫౮ విసానష్ఠ, ౫౯ నైతిహాయ, ౬౦ నైగాయన, ౬౧ వైరోహిత, ౬౨ వైశంపాయన, ౬౩ వైహీనరి, ౬౪ శేనఫాగతి, ౬౫ శాకపూర్ణ, ౬౬ శాంతిపాయన, ౬౭ శాల్యాయన, ౬౮ శిఖాపతి, ౬౯ శ్రీవత్స, ౭౦ శైశి, ౭౧ శౌక్తకోటి, ౭౨ శౌద్ధకి, ౭౩ శౌనాయన, ౭౪ సాధ్యవమణి, ౭౫ సాక్షి, ౭౬ సాన్వమతి, ౭౭ సుతా, ౭౮ స్థూలాశిర, ౭౯ స్వైజిహ్వ, ౮౦ సామనాయన, ౮౧ సౌద్వతి, ౮౨ హాయని, ౮౩ హేకస్మరి.

ఈ గోత్రములకు ప్రవరరూపములు (౧౩)

౧ భృగు (ఏకార్షేయము), ౨ జమదగ్న్య (ఏకార్షేయప్రవర), ౩ వాత్స్య, ౪ భార్గవ-చ్యావన-అప్నువాన, ౫ భార్గవ-ఔర్వ-జమదగ్న్య, ౬ భార్గవ-వాత్స్య-పౌరోధస, ౭ భార్గవ-చ్యావన-అప్నువాన-ఔర్వ-జమదగ్న్య, ౮ భార్గవ-చ్యావన-అప్నువాన-వాత్స్య-పౌరోధస, ౯ భార్గవ-చ్యావన-అప్నువాన-ఆర్ష్టిషేణ-అనుప, ౧౦ భార్గవ-చ్యావన-అప్నువాన-ఔర్వ-బైదా, ౧౧ భార్గవ-ఆర్ష్టిషేణ-అనుప, ౧౨ భార్గవ-చ్యావన-స్థూలాశిర, ౧౩ భార్గవ-చ్యావన-ఆవట.

జమదగ్నివత్స గోత్రము— జమదగ్నివత్స ఉపగణము చూడుడు.

జమురూదు దుర్గము — ఖైబరు మార్గము చూడుడు.

జమైకాద్వీపము (Jamaica Island)- ఇది పశ్చిమగోళార్ధమున పసిఫిక్కుమహాసముద్రమునందు వెస్టిండీసను పేరుగల దీవులందు పెద్దఆంటిలీసను ద్వీపములని చెప్పఁబడు ద్వీపములలో నొక ద్వీపము బ్రిటిషువారిది. జమైక యనగ నీటియూటల దేశమని యర్థము. ఇది బ్రిటిషువారి వెస్టిండీసుద్వీపములలో పెద్దది. ౪-౨౦౦ చతురపుమైళ్ల వైశాల్యము గలది. కింగ్స్టన్‌పురము (౫౦౦౦౦) ప్రధానకార్యస్థానము. రేవుపట్టణము.

టర్క్సుద్వీపము, కెయికోస్ ద్వీపము దీని యధికారపరిపాలనమునఁ జేర్పఁబడినవి. (వెస్టిండీసు ద్వీపములు చూడుఁడు.)

జమ్మి చెట్టు— లా. Memosa suma- ఆంగ్ల. Memosa tree సం. పాపనాశినీ, శమీ, సక్తుఫలా, శక్తుఫలీ, శాంకరీ, కేశమథనీ, శివఫలా, మాంగల్యా, సుభద్రా, లక్ష్మీ, పవిత్రా, [illegible], [illegible], [illegible], ఈశానీ, [illegible], [illegible], హవిర్గంధా, [illegible], భద్రా.

దీని విషయమై బెంగాల్ నాగపూర్ రైల్వే కొత్తవలసపూర్ లైనునందలి సహదోల్ స్టేషనునకుఁ గొంచెముదూరమునందుగల తొల్లింటి కాలపు మత్స్యదేశపు రాజధాని విరాటనగరము శిథిలమై యున్నది. దానియందలి బాణగంగయు, నట నేగల శమీ (జమ్మి) వృక్షసముదాయమును గలవు. తొల్లింట పాండవు లైదుగురు అజ్ఞాతవాసము గడప, విరటరాజుకొల్వునఁ జేరుటకై, తమ యస్త్రశస్త్రము లీజమ్మిచెట్టుపై దాఁచిరఁట. దానిజ్ఞాపకార్థము దసరాపండుగ (దేవీ నవరాత్రములు) లోని కడదినమగు విజయ దశమిరోజున నట కేగి, శమీ (జమ్మి) వృక్షమును పూజించి, దానియాకుఁ గోని ధరింతురు. దేశమంతట నాదినమున ఏజమ్మిచెట్టుకడ కైన నేగి, శ్లో॥ శమీ శమయతే పాపం శమీ శత్రు వినాశనీ। అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శినీ॥ అను శ్లోకము బఠించుచు, జమ్మియాకులఁ దునిమి తెచ్చి ధరించుటనాచారము కలదు.

జమ్మికాయ లగ్నిమాంద్యమును నివారించుచు నాళమును బిగ్గించి, విరేచనము జేయుననియు, నరుచి రోగము నడంచి గుల్మరోగము గల్గించుననియు, జమ్మిపువ్వుతో దంతధావనము మొనర్చిన మంచిన దంతములు పడుననియు, మొత్తమున జమ్మిచెక్క యందు వెండ్రుక లూడఁజేయుగుణము గలదని యుఁ జెప్పఁబడినది.

జమ్మి [illegible]నము, చెక్క[illegible]నము, [illegible] యును, వేడిమి శ్వాస, మూలవ్యాధి, [illegible]ములు నడంచి, దంతములను [illegible]గి, [illegible]గములు నివారించి [illegible] [illegible] యునని చెప్పఁబడినది.

జయచంద్రపురము— కనోజ్ దేశమునందున్నది. ఇప్పుడు ఫిరోజాబాదనుచున్నారు. [illegible] చంపినవాడని నారు. [illegible] చూడుఁడు.

జయంతపము (భాగ ప్రస్తుతము)— నామాంతపంచకము చూడుఁడు.

జయతాళము— తాళములు చూ.

జయంతి రామభట్టుకవి— [illegible] వేంగనాటిశాఖా బ్రాహ్మణుఁడు [illegible] గోత్రుఁడు. తండ్రిపేరు కృష్ణభట్టు. తల్లిపేరు సుభద్రమ్మ. భద్రాద్రిరామ ప్రసాదలబ్ధకవి. ఆంధ్రమున శ్రీసుదర్శనమాహాత్మ్యమును [illegible] [illegible]మున [illegible] రచించెను.

జయ తిథులు— శుక్లపక్షమునందు [illegible] దేకాదశి, ద్వాదశి, త్రయోదశి, [illegible], పూర్ణమితిథులు.

జయంతుడు- ఇంద్రుని జ్యేష్ఠపుత్రుడు జయంతుడు. తల్లి శచీదేవి. ఈతడు మన్మథ నలకూబరుల వలె గుణసౌందర్యవంతుడని చెప్పబడినది.

ధర్మునకు మరుద్వతి యను భార్యవలన గల్గిన సుతులలో రెండవవాని పేరు జయంతుడు. మఱియు విశ్వామిత్రునిసుతులలో నొకజయం తుడు కలడు. విష్ణుపరిచరులలో జయంతు డనువా డొకడు కలడంట. అజ్ఞాతవాసకాల మున, పాండవద్వితీయుడగు భీముడు వహిం చినపేరు జయంతుడు.

జయంతులు (జయంతి యన జన్మ దినము)—

౧ మత్స్యజయంతి- చైత్రబహుళపంచమి.
౨ కూర్మజయంతి- జ్యేష్ఠబహుళద్వాదశి.
౩ వరాహజయంతి-చైత్రబహుళత్రయోదశి.
౪ నృసింహజయంతి- వైశాఖశుద్ధచతుర్దశి.
౫ వామనజయంతి-భాద్రపదశుద్ధద్వాదశి.
౬ పరశురామజయంతి- మార్గశిరబహుళ ద్వితీయా.
౭ శ్రీరామజయంతి- చైత్రశుద్ధనవమి.
౮ బలరామజయంతి- వైశాఖశుద్ధతృతీయ.
౯ బౌద్ధజయంతి- భాద్రపదశుద్ధషష్టి.
౧౦ కల్కి-జయంతి- భాద్రపదశుద్ధద్వితీయ.

జయత్సేనుడు— కురుసంతతి (చంద్ర వంశక్షత్రియుడు)లోని సార్వభౌముడను పేరు గలవాని సుతునిపేరు జయత్సేనుడు. మఱియు నజ్ఞాతవాసకాలమున నకులుని సంకేత నామము జయత్సేనుడు.

జయనిజమ్‌సంఘము—జరూసలెమ్ నగరమున జయన్ శిఖర మున్నది. ఇది యూదుల దైవమగు జహ్వే దేవునితో సంబంధము గలది. ఇటుల నీసంఘము యూదులజాతీయ సంఘముగా నేర్పడినది. క్రీ॥వె॥ ౧౮౯౭ లో స్థాపింపబడినది. ప్రతియూదునకును పాలస్తినా దేశము నివాసదేశముగా నొనర్చుట పబ్లికుగా శాసనములను గల్గునట్లు చేయుట వీరిముఖ్యో ద్దేశము. ఇది ౧౯౨౧ వఱ కేస్పష్టమగు ప్రయత్నముం జేయలేదు. దీనిభవిష్య త్తింకను జూడవలసియే యుండును.

జయదేవ మహాకవి— సుప్రసిద్ధ గీత గోవిందము రచించినవిష్ణుభక్తుడు. బంగాళ దేశ మున వీరభూమి (ఇప్పటి బీర్భూమ్) పరిగణాలో అజయనదీతీరమున కెందూలీ గ్రామమున జన్మించినవాడు- చైతన్యమతస్థుడు.

జయద్బలుడు—అజ్ఞాతవాసకాలమున సహదేవునిసంకేతనామము జయద్బలుడు.

జయద్రథుడు అంగదేశాధీశు డగు చంద్రవంశ క్షత్రియుడు. తండ్రి బృహ ద్రథుడు. ఈతనిభార్య సూతవంశస్థురాలు గాన నీతని సంతతివారు సూతజాతివా రైరి. కుమారుడు విజయుడు.

మఱియు ధృతరాష్ట్రుని యల్లుడగు సైంధ వునకు జయద్రథుడని పేరు. ఈతడు సింధు దేశాధీశుడు గాన సైంధవుడని వాడుకయయ్యె ను. భార్యపేరు దుస్సల.ధృతరాష్ట్రుని కుమార్తె. దుర్యోధనుని చెల్లెలు. ఈమెసోదరులు నూర్గురు కౌరవులు. తండ్రిపేరు వృద్ధక్షత్రుడు. పాండ వుల వనవాసకాలమున నాశ్రమమున నేకాకిని యైయున్న ద్రౌపది నీతడు బలాత్కారముగ నెత్తుకొని పోవుచో పాండవులచేత జిక్కి దెబ్బలుతిని పరాభవమునొందినవాడు. ఇంకను అణుసంతతిలోని తితీక్షువుని కుమారు డొకడు బృహదిషుని సంతతిలోని బృహత్కాయుని కుమారు డొకడు, నీతనిసుతుడు (విశ్వజిత్తు) ను జయద్రథుడని పేరుగలవారలే.

జయధ్వజుఁడు— యదుసంతతి. చంద్రవంశక్షత్రియుఁడు. తండ్రి కార్తవీర్యార్జునచక్రవర్తి. సోదరులు శూరసేనుఁడు, వృషణుఁడు, మధుఁడు, శూరుఁడు. (వీరు పరశురామునిచేఁ జావుతప్పించుకొన్నవారు). తక్కిన వారు ౯౯౫ అతనిచే నిహతులైనవారు. కుమారుఁడు తాళజంఘుఁడు.

జయపూర్ (రాజపుటానా)- తొల్లింటి అంబరీషపురి రాజ్యములోనిది. (అంబరీషపురి రాజ్యము చూడుఁడు.) రెండవ సవైజయసింగు మహారాజుచే నిర్మింపఁ బడినది. ఆయన పేర జయపుర మనంబరఁగుచున్నది. ఆయన యీ కాలమున గొప్ప జ్యోతిషశాస్త్రవేత్త యగుటచే, దీని నాంగ్లులు **Astronomer's City** అనియు నందురు. ఇంతకుఁ బూర్వ మీసంస్థాన రాజ్యమునకు అంబర్ రాజధానిగ నుండెను. అదియే తొల్లింటి అంబరీషపురము. క్రీ. వె. ౧౭౨౮ లోఁ గట్టఁబడినది. జయపురము ప్రభుపాలకులు కుశ్వాహా రాజపుత్రులు. వీరు గా శ్రీరాముని సుతుండగు కుశునిసంతతివారు. నగరముంజుట్టి కోటయు, దాని కేడుమహాద్వారములును గలవు. మఱియు నీగోడ ఇరువది యడుగుల యెత్తును, నేడడుగుల మందమును గలిగియున్నవి. చుట్టు దగ్గఱదగ్గఱగా బురుజులం గల్గియున్నవి. సప్తద్వారములలోఁ దూర్పున సురాజ (సూర్య) పోల్, ఆగ్నేయమున ఘాటప్పోల్, దక్షిణమున అజ్మీరుపోల్, సంగనీరు పోల్, పశ్చిమమున ఛంద్ పోల్ అనంబడునవి ముఖ్యములు. ఇంకను అంబరున కేఁగు రస్తానంటి యున్న జరోవర్ పోలును నొకమోస్తరు నాడుక యందే యున్నది. ఇంక నొకద్వారము శ్మశానములవైపు కలదు.

ఈకోటగోడలలోపల జయపూరునగరము కలదు. ఇందుఁ జతురంగపుటాటయందు వలె చౌకములుగ పొడవునను వెడలువునను తిన్నని బాట లీనగరము నాలుఖండములుగఁ (చౌక్రీ) జేయును. ఒక్కొక్క చౌక్రీ, సమానముగ నాలుగేసి మొహల్లా (భాగము) లుగ విభజింపఁబడినవి. ప్రధానవీథులు రెండును రెండున్నరమైళ్ల పొడవును, నూటపదునొకం డడుగుల వెడల్పుం గలిగి యుండును. మొహల్లాలందలి చిన్నవీథు లిరువదియేడున్నర అడుగుల వెడల్పుండును. ముఖ్యవీథులు, కాని మొహల్లాలలోని నుండి రస్తాలన్నియు నేఁబదియారు అడుగుల వెడల్పు సర్వసాధారణము. ఇవి మొహల్లాలందలి సాధారణవీథులు. ఒకకడనుండి రెండవకడకు బాటలు తిన్నగ నుండుటయు, సిమ్లపోలెక లేకగీతం గుమ్మంబడుటయుఁ జూడఁగనే పొంకగ నుండెడిని.

ఇట్టి నగరమున పెద్దవీథులనడుమ పట్టణమున నేడవవంతు నాక్రమించి రాజప్రాసాదము కలదు. ఇది విన్నాణముల రాశి యనందగును. జయపురము చేతిపనులకుఁ బ్రసిద్ధి నందినది. అందు నగలలో ఎనేమిల్ చేయుట ఘనవిద్య. బొమ్మలుచేయుట, పటములు వ్రాసి రంగులు వేయుచిత్రకళ, ఇత్తడిపనులు, వెండిపనులు, కఱ్ఱపనులు, చిత్రవిచిత్రములుగ నుండును. నేతపనులు, ద్వారపు తెరలు, పఱచుబట్టలు, దుప్పట్లు మొదలగునవి కడు విన్నాణములుగ నుండెడివి. రాజపుత్రులు గుఱ్ఱపుస్వారియం దారిందా రౌతులు. జయపురమున నూటికి డెబ్బదిమంది హిందువులు, ఇరువదియైదుగురు మహమ్మదీయులు, ఐదుగురు జైనులు జనసంఖ్య యని చెప్పఁబడినది. ఇందుఁ జూడఁదగినవి యనేకము లున్నవి. చేతిపనుల పాఠశాల, సంగనీరుబట్టల కలంకారీ పని, జయసింగు నక్షత్రశాల, హవా(గాలి) మహల్, ఆల్బర్టుమ్యూజియమ్, సూర్జ్ (సూర్య) దేవస్థానము, గల్టా, అంబరు మొదలగునవి

జయంతుఁడు- ఇంద్రుని జ్యేష్ఠపుత్రుఁడు జయంతుఁడు. తల్లి శచీదేవి. ఈతఁడు మన్మథ నలకూబరుల వలెఁ గడుసౌందర్యవంతుఁ డని చెప్పఁబడినది.

ధర్మునకు మరుద్వతి యను భార్యవలనఁగల్గిన సుతులలో రెండవవాని పేరు జయంతుఁడు. మఱియు విశ్వామిత్రునిసుతులలో నొకజయంతుఁడు కలఁడు. విష్ణుపరిచరులలో జయంతుఁడను వాఁ డొకఁడు కలఁడఁట. అజ్ఞాతవాసకాలమున, పాండవద్వితీయుఁడగు భీముఁడు వహించిన పేరు జయంతుఁడు.

జయంతులు (జయంతి యన జన్మ దినము)—

౧ మత్స్యజయంతి- చైత్రబహుళపంచమి.
౨ కూర్మజయంతి- జ్యేష్ఠబహుళద్వాదశి.
౩ వరాహజయంతి-చైత్రబహుళత్రయోదశి.
౪ నృసింహజయంతి- వైశాఖశుద్ధచతుర్దశి.
౫ వామనజయంతి-భాద్రపదశుద్ధద్వాదశి.
౬ పరశురామజయంతి- మార్గశిరబహుళద్వితీయా.
౭ శ్రీరామజయంతి- చైత్రశుద్ధనవమి.
౮ బలరామజయంతి- వైశాఖశుద్ధతృతీయ.
౯ బౌద్ధజయంతి- భాద్రపదశుద్ధషష్ఠి.
౧౦ కల్కిజయంతి- భాద్రపదశుద్ధద్వితీయ.

జయత్సేనుఁడు— కురుసంతతి (చంద్రవంశక్షత్రియుఁడు)లోని సార్వభౌముఁ డను పేరు గలవాని సుతుని పేరు జయత్సేనుఁడు. మఱియు నజ్ఞాతవాసకాలమున నకులుని సంకేత నామము జయత్సేనుఁడు.

జయనిజమ్‌సంఘము—జరూసలెమ్ నగరమున జయన్ శిఖర మున్నది. ఇది యూదులదైవమగు జహ్వాదేవునితో సంబంధము గలది. ఇటుల నీసంఘము యూదులజాతీయ సంఘముగా నేర్పడినది. క్రీ॥వె॥ ౧౮౯౭ లో స్థాపింపఁబడినది. ప్రతియూదునకును పాలస్తినా దేశము నివాసదేశముగా నొనర్చుట పబ్లీకుగా శాసనములను గల్గునట్లు చేయుట వీరిముఖ్యోద్దేశము. ఇది ౧౯౨౧ వఱ కేస్పష్టమగు ప్రయత్నముం జేయలేదు. దీనిభవిష్యత్తింకను జూడవలసియే యుండును.

జయదేవ మహాకవి— సుప్రసిద్ధ గీతగోవిందము రచించినవిష్ణుభక్తుఁడు. బంగాళదేశమున వీరభూమి (ఇప్పటి బీర్భూమ్) పరగణాలో అజయనదీతీరమున కెందులీ గ్రామమున జన్మించినవాఁడు- చైతన్యమతస్థుఁడు.

జయద్బలుఁడు—అజ్ఞాతవాసకాలమున సహదేవునిసంకేతనామము జయద్బలుఁడు.

జయద్రథుఁడు — అంగదేశాధీశుఁడగు చంద్రవంశక్షత్రియుఁడు. తండ్రి బృహద్రథుఁడు. ఈతనిభార్య సూతవంశస్థురాలు గాన నీతఁడు సంతతివారు సూతజాతివారైరి. కుమారుఁడు విజయుఁడు.

మఱియు ధృతరాష్ట్రుని యల్లుఁడగు సైంధవుఁడు జయద్రథుఁడని పేరు. ఈతఁడు సింధుదేశాధీశుఁడు గాన సైంధవుఁడని వాడుకయయ్యెను. భార్యపేరు దుస్సల.ధృతరాష్ట్రుని కుమార్తె. దుర్యోధనుని చెల్లెలు. ఈమెసోదరులు నూరురు కౌరవులు. తండ్రిపేరు వృద్ధక్షత్రుఁడు. పాండవుల వనవాసకాలమున నాశ్రమమున నేకాకిని యైయున్న ద్రౌపది నీతఁడు బలాత్కారముగ నెత్తుకొని పోవుచోఁ బాండవులచేతఁ జిక్కి దెబ్బలుతిని పరాభవమునొందినవాఁడు. ఇంకను అణుసంతతిలోని తితిక్షువుని కుమారుఁ డొకఁడు బృహదిషుని సంతతిలోని బృహత్కాయుని కుమారుఁ డొకఁడు, నీతనిసుతుఁడు (విశ్వజిత్తు) ను జయద్రథుఁడని పేరుగలవారలే.

జయధ్వజుఁడు— యదుసంతతి. చంద్రవంశక్షత్రియుఁడు. తండ్రి కార్తవీర్యార్జునచక్రవర్తి. సోదరులు శూరసేనుఁడు, వృషణుఁడు, మధుఁడు, శూరుఁడు. (వీరు పరశురామునిచేఁ జావుతప్పించుకొన్నవారు). తక్కిన వారు ౯౯౫ అతనిచే నిహతులైనవారు. కుమారుఁడు తాళజంఘుఁడు.

జయపూర్ (రాజపుటానా)— తొల్లింటి అంబరీషపుర రాజ్యములోనిది. (అంబరీషపుర రాజ్యము చూడుఁడు.) రెండవ సవాయిజయసింగు మహారాజుచే నిర్మింపఁబడినది. ఆయన పేర జయపురమనం బరఁగుచున్నది. ఆయన యా కాలమున గొప్ప జ్యోతిషశాస్త్రవేత్త యగుట, దీని నాంగ్లులు Astronomer's City అనియు నందురు. ఇంతకుఁ బూర్వ మీసంస్థాన రాజ్యమునకు అంబర్ రాజధానియై యుండెను. అదియే తొల్లింటి అంబరీషపురము. క్రీ. వె. ౧౭౨౮ లోఁ గట్టఁబడినది. జయపురము పరిపాలకులు కుశ్వాహారాజపుత్రులు. అనఁగా శ్రీరాముని సుతుండగు కుశునిసంతతివారు. నగరముంజుట్టి కోటయు, దాని కేడుమహాద్వారములును గలవు. మఱియు నీగోడ లిరువది యడుగుల యెత్తును, నేడడుగుల మందమును గలిగియున్నవి. చుట్టు దగ్గఱదగ్గఱగా బురుజులం గల్గియున్నవి. సప్తద్వారములలోఁ దూర్పున సురాజ (సూర్య) పోల్, ఆగ్నేయమున ఘాట్పోల్, దక్షిణమున అజ్మీరుపోల్, సంగనీరు పోల్, పశ్చిమమున ఛంద్‌పోల్ అనంబడునవి ముఖ్యములు. ఇంకను అంబరున కేఁగు రస్తానంటి యున్న జరోవర్‌పోలును నొకమోస్తరు నాజుకుయందే యున్నది. ఇంక నొకద్వారము శ్మశానములవైపు కలదు.

ఈకోటగోడలలోపల జయపూరునగరము కలదు. ఇందుఁ జతురంగపుటాటయందు వలె చౌకములుగ పొడవునను వెడలుపునను తిన్నని బాట లీనగరము నాలుఖండములుగఁ (చౌక్రీ) జేయును. ఒకొక్కక చౌకీ, సమానముగ నాలుగేసి మొహల్లా (భాగము) లుగ విభజింపఁబడినవి. ప్రధానవీథులు రెండును రెండుమైళ్ల పొడవును, నూటపదునొకండడుగుల వెడల్పుం గలిగి యుండును. మొహల్లాలందలి చిన్నవీథు లిరువదియేడున్నర అడుగుల వెడల్పుండునవి. అతిముఖ్యవీథులు, కాని మొహల్లాలలోని నుండి రస్తాలన్నియు నేఁబదియూ అడుగుల వెడల్పు సర్వసాధారణము. ఇవి మొహల్లాలందలి సాధారణవీథులు. ఒకకొననుండి రెండవకొనకు బాటలు తిన్నగ నానుటయు, నిల్లిండ్లు పొల్లె లేక రీతిం గుదుర్పఁబడుటయుఁ జూడఁగనే విచిత్రముగ నుండెడిని.

ఇట్టి నగరమున పెద్దవీథులనడుమ పట్టణమున నేడవవంతు న్యాక్రమించి రాజప్రాసాదము కలదు. ఇది విన్నాణములరాశి యనందగును. జయపురము చేతిపనులకుఁ బ్రసిద్ధి నందినది. అందు నగలలో ఎనేమిల్ చేయుట ప్రధాన విద్య. బొమ్మలుచేయుట, పటములు వ్రాసి రంగులు వేయుచిత్రకళ, ఇత్తడిపనులు, వెండిపనులు, కఱ్ఱపనులు, చిత్రవిచిత్రములుగ నుండును. నేఁత పనులు, ద్వారపు తెరలు, పఱచుబట్టలు, మస్లిన్లు మొదలగునవి కడు విన్నాణములుగ నుండెడిని. రాజపుత్రులు గుఱ్ఱపుస్వారియం దారిందా రౌతులు. జయపురమున నూటికి డెబ్బదిమంది హిందువులు, ఇరువదియైదుగురు మహమ్మదీయులు, ఐదుగురు జైనులు జనసంఖ్య యని చెప్పఁబడినది. ఇందుఁ జూడఁదగినవి యనేకము లున్నవి. చేతిపనులపాఠశాల, సంగనీరుబట్టల కలంకారీ పని, జయసింగు నక్షత్రశాల, హవా(గాలి) మహల్, ఆల్బర్టుమ్యూజియమ్, సూర్జ్ (సూర్య) దేవస్థానము, గల్టా, అంబరు మొదలగునవి

ముఖ్యములు. రాజప్రాసాదమందలి వింతలు తప్పక చూడఁ దగినవి.

జయపూర్ రాజకుటుంబమునకు ఢిల్లీ పృథ్వీరాజన్యునితో సంబంధ మొనర్చియుండెను.

జయమంగళతాళము— తాళములు చూడుఁడు.

జయములు ౮. (జయాష్టకము)— ఇది రాజనీతియందు యుద్ధమున శత్రురాజులం గూర్చి యని యెఱుంగునది.

౧ పగతుర అశ్వముల దోలుకొని పోవుట. (ఉదా. గోగ్రహణము మొ.) ౨ పగతుర నగరముల వినిగిఁగొని పోవుట. ౩ యుద్ధయాత్ర నడపుట. ౪ శత్రువుల రాజ్యముల దాఁడి చొరఁబెట్టుట. ౫ తనదుర్గములను రక్షించుట. ౬ కలహించుట, (యుద్ధమునకు శత్రువులను రాజయించుట.) ౭ ముట్టడి. (శత్రువుల దుర్గములను, బలమును జుట్టుకొని యడ్డగిట్టుట.) ౮ తఱుముట. (శత్రువుల సైన్యమును దఱుముచు వెంటనంటుట.)

జయశ్రీ తాళము— తాళములు చూ.

జయసింహ మహారాజు— చాళుక్య (శాఖ) క్షత్రియులు చూడుఁడు.

జయాపార్వతీవ్రతయోదశి— ఆషాఢ శుద్ధ త్రయోదశి వ్రతదినము. (పండుగలు చూ.)

జయుఁడు (జయ విజయులు)— వైకుంఠమునందలి ద్వారపాలకులనియు, ఒకే రూప బల గుణాదులు గలవారనియు, చెప్పఁబడి, ఒకే పోలికగల ఇద్దరిని జయవిజయులవలెఁ బోల్చుట లోకమున బరిపాటియైనది. వీరిం గూర్చి సనకసనందనుల శాపవశమున హిరణ్యాక్షహిరణ్యకశిపులుగను, రావణకుంభకర్ణులుగను, శిశుపాలదంతవక్త్రులుగను జన్మించినవారని చెప్పఁబడినది.

మఱియు యదుసంతతియందు సాత్యకిపుత్రుఁ డొకఁడును, వసుదేవునితమ్ముఁడగు అనకుని సుతుఁ డొకఁడును, జయుఁడను పేరు గలవారలే. మిథిలదేశాధీశుఁడగు సుశ్రుతుని కుమారుఁడు జయుఁడను పేరుగలవాఁడే. అజ్ఞాతవాసకాలమున యుధిష్ఠిరుఁడు జయుఁ డను నామముఁ గొంత కాలము వహించినవాఁడు. ఇంకను కల్పాదియందు సృష్టింపఁబడిన ద్వాదశ దేవతలు జయులను పేరుగలవారు. వీరు ప్రతిమన్వంతరమున దేవతలై జన్మించుచుందురు. (ఇక్కాలమున వీరు ద్వాదశాదిత్యులై యున్నారని చెప్పఁబడినది.)

జియోమిట్రీ (Geometry)— శాస్త్రము. క్రీ. పూ. వేయిసంవత్సరముల కివ్వలి యాదికాలమునాఁడు, ఇప్పటి ఈజిప్టు దేశమునందలి అలెగ్జాండ్రియాపురము, దేశమునకుఁ బ్రభుత్వస్థానముగ నుండిననాఁటిదినములందు, ఆ పాలనమునందలి భూములను ప్రభుత్వమువారు ప్రజలకొలఁదిచుచుండినప్పటి నెల్ల దృష్టియు భూమికొలతల (సర్వే) పరిమాణములు, వాట్లసంబంధములుగాఁ బరిశీలించుచుండినఁట. ఆ కాలమునఁ బ్రసిద్ధుఁడగు యూక్లిడ్ అను (Euclid) గణితశాస్త్రవిదుఁ డొక్కఁడు తన వాదమున బుజువుపఱచి, నిర్ధారణ మొనర్చె నేర్పరియై అలెగ్జాండ్రియా దేశమునఁ గాఁపురము కుదిరి, అధికారబలమునందున్న గ్రీకులలో నొకఁడుగఁ బరిగణింపఁ బడుచుండు వాఁడనుట. ఆపండితుని దృష్టి ఆ దేశపరిస్థితిపై మరలి, భూమియొక్క కొలతలం గూర్చిన శాస్త్ర మొకటి యుండవలెనని తలంచి, జియోమిట్రీ రచింప మొదలిడి, ఆఱు ప్రత్యేక భాగములు సమతలపుఁగొలతలసంబంధములుగను, నాల్గు ప్రత్యేకభాగము లంకగణిత సంబంధములుగను, మూఁడు ప్రత్యేకభాగములు మూఁడు ఫలకములంగల్గిన యాకారములు, స్థూలాకారములం (Solids) గూర్చిన గణితసంబంధములుగను

రచించెనఁట. వీటిని తర్వాత గ్రీకు గణితశాస్త్ర వేత్తలు పూర్వపక్షసిద్ధాంతవాదయుతధర్మ్మముల (Logic)ఋజువులం గూర్చి ఈశాస్త్రము నుద్ధరించి యభివృద్ధికిం దెచ్చిరఁట. గ్రీసు దేశపు భాషయందు Geo యనిన భూమి యనియు, metre యనినఁ గొలత యనియు నర్థములు గాన నీశాస్త్రము భూమికొలతసంబంధమున నే యేర్పడినదని తేలుచున్నది.

గ్రీకుపండితులు దీని నిట్లుద్ధరించుటకుఁగల కారణ మలెగ్జాండ్రియా విశ్వవిద్యాలయము క్రింద గణితశాస్త్రముం జదువుకొనువిద్యార్థులకు బోధించుటకే యని పెక్కండ్రు పరిశీలకు లనెదరు. భరతదేశమునం దిట్టి శాస్త్రము వేలుగ నుండినట్లుఁ దెలియుటయెగాని,దీనివలె నభివృద్ధికిం దేఁబడినట్లుఁ గానరాదు. (క్షేత్రగణితముచూ.) నేఁటికిని భరతదేశపు పాఠశాలలం దీయూక్లిడ్ పండితకృత మగు జియోమిట్రీయే పఠనీయగ్రంథముగ నున్నది. ఇందు మొదటి యారు పుస్తకములు Plane Geometry యనంబడుచు, సమతల ప్రదేశాకారములం గూర్చియు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది, పుస్తకములు Arithmetical Geometry యనం బరఁగుచు, అంకగణిత సంబంధములం గూర్చియు, పదునొకండు, పండ్రెండు, పదమూఁడు పుస్తకములు Solid Geometry యనంబరఁగుచు, Three Diamensional space and of solid bodies సంబంధములంగూర్చియు వివరించుచు Logic విధానమున నాంగ్లభాషానువాదమున నున్నవి. ఇంకను కొన్ని భాగము లేవేవో జర్మను దేశమునందుఁ గలవందురు గాని బయల్పడకున్నవి

యూక్లిడ్పండితుఁడు తన జియోమిటీ్రి శాస్త్రమును కొన్ని Definitions, Axioms, Postulates నిర్ణయించుకొని,వాటినాధారము గను, చేయూఁతగను గైకొనుచు రచించియుండెను. ఈశాస్త్రమున ధృవపఱచుటకు మనోంగీకారముగాని, నేత్రాంగీకారముగాని, కొలతల సమన్వయము గాని, గైకొనంబడక, కేవలసిద్ధాంతపూర్వపక్షపూర్వక మగు ఋజువే గైకొనంబడినది. ఈరీతిని రచించిన ఈశాస్త్రమునందుఁ గైకొనంబడిన వక్రరేఖ లొకవృత్తమని యందురు. (Circle) నైసర్గికముగ నీవృత్త (Circle) రేఖ త్రివిధములుగ ౧. Parabola, ౨. Ellipse, ౩. Hyperbola జెప్పఁబడినది.

ఇక్కాలపు జియోమిట్రీశాస్త్రజ్ఞు లీశాస్త్రమును ౧ Plane Geometry యనియు, ౨ Arithmetical Geometry యనియు, ౩ Solid Geometry యనియు, ౪ Conic Sectional Geometry యనియు, ౫ Applied Geometry యనియు, ౬ Analytical Geometry యనియు, ౭ Dimensional Geometryయనియు, ౮ Line Geometry యనియు, ౯ Projective Geometry యనియు, ౧౦ Parabola Geometry యనియు, ౧౧ Elleptic Geometry యనియు, ౧౨ Hyperbolic Geometry యనియు మొదలగు వేర్వేఱుపేళ్లతో విభజింపఁబడినట్లు వాడుచుందురు గాని నిజమున కట్లు విభజింపఁబడిన గ్రంథములు వేర్వేఱుగఁ గానరావు.

ఇప్పుడు Right angle అనంబడుచున్న కోణమును విభజించి తొంబదిభాగములుగఁ జేసిన, అందొక్కొకభాగమునందింకను సఱువది భాగము (minutes) లుండవలయునను లెక్క ఆదికాలపుగ్రీకులకుఁ దెలిసియేయుండెనని చెప్పఁబడినది. ఈలెక్కను వారు బాబిలోని యనులనుండి యెఱింగిరనికూడఁ దేలుచున్నది. ఇంకను నిట్టిమూలాలందలి కొన్ని కొలతలనుండి

యేర్పడిన త్రికోణములెక్కయే త్రికోణామెట్రి ఇప్పటి Trigonometry శాస్త్రోత్పత్తికిం దారి తీసెను. (ట్రిగ్నోమెట్రీ చూడుఁడు.) Sphirical Trignometry ఇక్కాలమున ఎస్ట్రోనామీ శాస్త్రమున సముద్రమున నోడలనునడపువిధానమునందున నుపయోగించుచున్నది. Conic sections యొక్క గతులనే క్రీ. వె. ౧౬౦౯ సంవత్సరము క్లెప్లరుపండితుఁడు సూర్యునింజుట్టి ఉపగ్రహాములు అండాకృతిమార్గమున నని గ్రహించఁగల్గెను. (క్లెప్లరుసిద్ధాంతము చూ.)

దీనింబట్టియే న్యూటను పండితుఁడు తన Law of gravitation సిద్ధాంతమును స్థిరపఱచెను. (Law of gravitation చూడుఁడు) ౧౬౩౭ లో Rene Descartes పండితుఁడు తన Method of Co-ordinates కనిర్చెను. ఇదియే Analytical Geometry కిమూలమై, జియోమిట్రీశాస్త్రమునందుఁ జేయంబడిన అభివృద్ధిగఁ జెప్పంబడుచున్నది.

ఈ జియోమిట్రీ శాస్త్రమునందు యూక్లిడు పండితుఁడు తాను సిద్ధాంతీకరించిన శాస్త్రవిషయములను Propositions గా నేర్పఱచెను. అవి Problems అనియు, Theorems అనియు, ద్వివిధములుగనుండును. రెండును ఆయన సిద్ధాంతములుకుఁ జేరినవియే.

ఇంగ్లాండు దేశమునందలి కేంబ్రిడ్జిపురవిశ్వవిద్యాలయ King's College యందు పండితుఁడుగనున్న W. D. Evans గారు యూక్లిడ్పండితుని జియోమిట్రీలోని ప్రోబ్లెమ్సు థీరము లను గూర్చి ఇట్లుల నిర్వచించెను—

"A Theorem establishes a Geometrical property by deduction from previous results. A Problem is a method of making a Geometrical construction followed by a theoretical proof that the method leads to the result desired."

ఇంక నీయూక్లిడ్ గారి విధానముగాక, తరువాతిపండితులు Elliptic geometry, Hyperbolic geometry లను సాగింప మొదలిడిరి. వీటిని యూక్లిడ్పండితుఁడు వదలివేసి ఒక్క వృత్తము (Circle) ను గూర్చియే వివరించి యుండెను. కాన వీటికి Non Euclideon Geometry యని పేరయ్యెను. ఇవి యింకను అసంపూర్తియే యనుచున్నారు.

ఇటీవల Theory of Vectors ఈశాస్త్రాభివృద్ధిగ బయలుదేరినది. దాని కింకను Physical theory of Relativity అనియు, దీని నుద్ధరించిన Sir. W. R. Hamilton పండితుఁడు దీనికి Quarternious అని పేరిడియున్నాఁడు. ఇగియు నాయూక్లిడియన్ జియోమిట్రీయే కాఁగలదు. (ఎన్స్టిన సిద్ధాంతముఁ జూడుఁడు. యూక్లిడ్గణితశాస్త్రము చూడుఁడు.)

జయోలోక గోతము— ఉపమన్యుగణము చూడుఁడు.

జరత్కారుఁడు— యాయావర వంశ తుఁడగు బ్రహ్మర్షి. ఈతఁడు చిరకాలము బ్రహ్మచర్యమందే కాలముఁ గడపి, ఒకప్పుడు సంతానవాంఛ కలుగఁ, దనపేరుగల కన్యకై వెతకి వెతకి, వాసుకిచెల్లెలగు జరత్కారువను నాగకన్యకను పరిణయమై యామెయందు ఆస్తీకుఁడను సుతునిఁ బడసెనని చెప్పఁబడినది.

జరధుస్త్రదేశికుఁడు- ఈమహాత్ముఁడు పారసీకుఁడు. మాజ్డయాస్నా మతము నుద్ధరించినవాఁడు. ఈమతమును పారశీకమత మనియు, జరధుస్త్రమత మనియుఁ గూడ నందురు. పారశీకులు భరతదేశమందలి యార్యులవంటి యార్యులే. వీరిపూర్వులు దేవాసురయుద్ధముల కాలమున నసురపక్షావలంబులుగ నుండిరి.

మతోద్ధారకుఁడగు జరధుస్త్రగురునితండ్రి పేరు పౌరుషస్పార్యుఁడు. తల్లిపేరు దుగ్ధోవా

(దేవి). లోకమున అహుర (అసుర) భక్తి నశించి, గురువులు పోయి, మతము దుస్థితియం దున్నకతన నార్మైతీ (భూదేవి), అహురుం (వరుణుం) గూర్చి మొఱలిడ నాపరమేశుం డీ జరథుస్త్రమహాత్ముని మాజ్దాయాస్నామతో ద్ధరణ మొనర్ప జన్మింపఁ జేసె నని చెప్పం బడినది. తలిదండ్రులు వీరికిడిన పేరు స్పితముండు. జరథుస్త్రయన ఋషియని వీరి జెందుభాషయం దర్థమంట. ఇతండు తేజోమయుండని చెప్పం బడినది.

ఈమహాత్ముండు, తన పదునేనవ వత్సరము దనుక సకలవిద్య లభ్యసించి, మఱి పదునైదు వత్సరములవఱకు దప మాచరించి, జ్ఞానియై, జరథుస్త్ర యనుపేరంగి మాజ్దాయాస్నా మత జగద్దేశికుండై, మతమును బోధించి మతము నుద్ధరించి, తన డెబ్బదియేడవయేట తనయగ్ని దేవాలయమున (అతాష్బెహరామ్) పైఁ జేకొనిన విమతస్థుల నెదుర్చుచు, నాకాశాగ్నిలోఁ జేరుకొని మృతుండాయెనని చెప్పం బడినది. వీరి మతగ్రంథ మగు అవెస్తాలో కొన్ని భాగము లీయన పరిపూర్తి జేసెనంట. (పారశీక జరథుస్త్ర మతము చూడుండు).

జరమ్ము Germs-అంటువ్యాధులుచూ.

జరాసంధుండు— అత్రి, చంద్ర, పూరువు,కురు, బార్హద్రథసంతతి క్షత్రియుండు. తండ్రి బృహద్రథుండు, సోదరుండు కుశాగ్రుడు, కుమారుండు సహదేవుండు. కుమార్తె కంసుని భార్య. కంసుని శ్రీకృష్ణుండు చంపిన, పగ బట్టి జరాసంధుండు పదునెన్మిదిసార్లు మధురాపురము (వ్రజమండలములోనిది) పై దండెత్తి, శ్రీకృష్ణుండు దానిని విడచి ద్వారకకేంగవలసివచ్చునట్లొనర్చెను. పిదప పాండవులు రాజసూయయాగ మొనర్చుతఱి, శ్రీకృష్ణుండు భీమసేనునిచే నీతనిం జంపించెనని చెప్పఁబడినది. జరాసంధుండు విప్రచిత్తియంశమువాం డంట. ఈయన వంగదేశాధీశుండు.

జరిత— శార్ఙ్గజాతివనిత; భర్త మందపాలుండు.

జర్నల్ Journal— దీని నప్పటప్పటం బ్రకటింపం బడుటకు నిల్వం జేయు సంగతులుగ నర్థమాయం దగును ట్టిగ వాడుచున్నారు. ఇది రోజురోజుగంగాని, వారమునకొకసారిగంగాని, నెలకొకసారిగంగాని,మూండునెలల కొకసారిగం గాని (Quarterly) ప్రకటింపంబడు **Register** న కర్థమగుచున్న యుక్తపదమై వాడుక యందున్నది. **Journal** అనిన నొకచోం గూర్పం (ఒకచోం జేర్చ) బడుచున్న సంగతుల ప్రకటనపత్రమని భావము.

జర్నీ—వాణిజ్యసంబంధపరభాషాపదము. **Journey**— పదిపోను పౌనుల బరువు (లేక 2ంం సవనులబరువు) గల బంగారు నాణెములకు, అఱువది పౌనులబరువుగల వెండినాణెములకు నీపేరు వాడుచున్నారు.

జర్మనిజమ్—(Germanism) జర్మనులకు "తమ స్వంతమే సర్వమునకు" నని యొక వాడుక కలదు. అట్లే తనవిధానమే,తనభావమే, తనయోచనయే, సర్వమును లోంబడం జేయవలె ననునహంభావము, లేక పంతము.

జర్మను టోగోలాండు — ఆఫ్రికా పశ్చిమభాగమున అప్పర్గినియాయం దున్నది. ఇది జర్మను సెటల్మెంట్సులోనిది. ఈసెటల్మెంట్సునందు జర్మను కేమరూన్సు, కేమరూన్ పర్వతములు, టోగోలాండుజిల్లాయును జేరియున్నవి. (అప్పర్గినియా దేశము చూడుండు.)

జర్మను తూర్పుఆఫ్రికా — తూర్పు ఆఫ్రికాయం దున్నది. (చూడుండు) డెల్గాడో అగ్రముకడనున్న రోవూమానదివద్దనుండి పెంచా

ద్వీపమువఱకు సముద్రతీరమును, అటనుండి పశ్చిమమునకు టంగనాయికా సరస్సువఱకును, విక్టోరియాన్యాసరస్సునఱకు వాయవ్యముగను వ్యాపించియున్న దేశము. ఇందు కిలిమన్జారో పర్వతములు కలవు. దారెస్సలామ్ పురమును టాంగమోయో పురమును రేవుపట్టణములు. టంగనాయికి సరస్సుపై నున్న ఉజిజీపురము ప్రధానస్థానము.

జర్మను ప్రజాప్రభుత్వదేశము—యిరోపాఖండమున మధ్య నున్న మహాదేశము. దానిని జర్మనీదేశ మనుచున్నారు. తొల్లింట చిన్నవో పెద్దవో ఇఱువదియాఱుగ నుండిన స్టేట్సు కలసి యీమహాదేశమైనది. చిన్న చిన్న స్టేట్సు గాక ప్రష్యాదేశము, బవేరియాస్టేటు, వుర్టెంబర్గుస్టేటు, బాడెన్ స్టేటు, సాక్సనీస్టేటు అనునవి పెద్ద స్టేట్సు ఐయున్నవి. పీటినిగాక వానిని ననుసరించి దగినవి మెక్లెన్బర్గ్, షేవెరిన, హెస్సీ దర్మ్స్టాటు, ఓల్డెన్బర్గ్, సాక్సవెయిమారు, గ్రాండుడచ్చిసీమలు, బ్రన్సువిక్కుడచ్చిరాజ్యము నైయున్న తక్కినపదునాలుగును చాల చిన్న చిన్న రాజ్యములు. ఇవి యన్నియు గలసి ... చతురపు మైళ్ళ వైశాల్యముగల రాజ్య మేర్పడినది.

జర్మనీయొక్క పూర్వోత్తరభాగములు సమతలప్రదేశముగను, దక్షిణభాగము మధ్యప్రదేశముగను, పీఠభూములుగను నుండును. పీఠభూములం దచ్చటచ్చట బర్వతములు కలవు. హానోవరునకు దక్షిణముగా హార్జుపర్వతమును, దక్షిణపుహద్దున ఆల్ప్సుపర్వతశాఖ లగు రైసెన్గిబిర్గిపర్వతపంక్తియును, ఎర్జుగిబిర్జి పర్వతపంక్తియు బేర్కొనదగిన పర్వతములు. రైనునది, వేసర్నది, ఎల్బినదియు నుత్తరవాహినులై జర్మన్ ఓషనునందు సంగమించును. ఓడర్నది, బాల్టిక్కు సముద్రమునం గలియును. డాన్యూబ్ నది పూర్వవాహిని యై నడచును. రైనునది కిరుప్రక్కలను జాల సౌందర్యవంతమగు దృశ్యము గల్గియుంట దానిని Romantic Rhine అనెదరు. దానిని జర్మనీయొక్క జాతీయనద మని గర్వముగ బల్కుచుందురు. దేశ మారోగ్యవంతము. శీతకాలమున మంచు, చలి, అధికముగ నుండును.

జర్మను దేశమున గనులందు వెండి, రాగి, తుత్తినాగము (జింకు), ఇనుము, సీసము, రాతిసబొగ్గు, సైంధవ లవణము దొరకుచున్నవి. అడవులయందు బ్రశస్తమైన కలపవృక్షములు దట్టముగ గలవు. బాల్టిక్కుసముద్రతీరములందు అంబరు (Amber) అనబడు విలువగలపదార్థము దొరకును. ఇది కడునపురూప మైనది. ఇట సమృద్ధిగా గలదు. ఎర్జుకొండ లన Ore-mountains అనియర్థము. ఇందు వెండిగనులు విస్తారముగ వెండి నిచ్చుచున్నవి. హార్జుపర్వతములును నట్టివియె యని చెప్పబడినది. జర్మనీదేశమునగల Mineral Springs చాల విలువగలవి. అనేకదేశములనుండి యారోగ్యమునకై యిట కేతెంచుచుందురు.

ఉత్తరభాగమున కొరుకునేలలు, నిసుకపట్లును గొన్ని కలవు. జర్మనుభూమి యంతయు జాల సారవంతమైనదిగా జెప్పంబడినది. గోధుమలు, రైధాన్యము, బార్లీధాన్యము, ఓటుధాన్యము చక్కగా పైరగుచున్నవి. పంచదార బీటు దుంపలనుండి విస్తారము చేయంబడు చున్నది. రైనునదీతీరములందు దక్షిణభాగములను ద్రాక్షలపరిమితముగ పైరు చేయబడు చున్నవి. పర్వతము లడవులమయమై యున్నవి. జర్మనులు ట్యూటోనిక్కుతెగవారును, స్లావూనిక్కు తెగవారును నైయున్నారు. తూర్పు భాగమున యూదులు కలరు. కొంతమంది తురుష్కులీదేశమున వసించువారు కలరు. పట్టుపురుగుల

 జర్మను ప్రజాప్రభుత్వదేశము

పెంచి, పట్టునేయువృత్తి ప్రజలందుఁ గొంత భాగుగనే వ్యాపించియున్నది. జర్మనులు వర్తక వ్యాపారములందు నిజాయితీ, మర్యాద కలవారు. ఓర్పు, పనిపాటలందు శ్రద్ధ, బాధ్యత, పట్టుదల కలవారు. విద్య సర్వత్ర వ్యాపించి యున్నది. విద్యార్థులు సర్వసాధారణముగఁ గనపడుచుందురు. విద్య నేర్పువిధానము చాల శ్రేష్ఠమైనదని పలు దేశములవా రనుచుందురు.

అచ్చు (ముద్రణ) యంత్రమును, జేబుగడియారమును (Watch) దొలుతఁ గనిపెట్టినది జర్మను దేశముననే యని చెప్పఁబడినది. జర్మను దేశమున మొత్త మిరువదియొక్క విశ్వవిద్యాలయపీఠములు గలవు. గాన (సంగీత) విద్య జర్మను దేశమునఁ, బాశ్చాత్య విధానమునఁ జాల నభివృద్ధి నందుటయె గాక చక్కఁగా వ్యాపించియున్నది. పాశ్చాత్య గానకళలయందు గులకులు జర్మను లెక్కువగా నెఱుంగుదురని యందఱంగీకరించుచున్నారు. ఆఁడుపిల్లలకుఁ బాఠశాలలందు వంటచేయుట, బట్టల నిస్త్రీ చలవ, కుంబీచేయుట మొదలగు కలలు నేర్పఁబడుచున్నవి. బాలు రాటలాడుకొనునటు లుపయోగకార్యము లొనర్చు విధానము దేశమున కలవారైయున్నది. నూరెంబర్గుపురమునఁ బసిపిల్లలుచేయు బొమ్మ లాశ్చర్యముం గొలుపుచుండెడిని. ఎక్కువమంది ప్రోటస్టాంటుక్రైస్తవులు, గొందఱు రోమనాకతలిక్కు క్రైస్తవులును గల దేశము.

భరతదేశ పరిశీలకులు జర్మన్‌శబ్ద మాది కాలపు శర్మశబ్దసంబంధ మనియు, వీ రార్యుల తెగ యనియుఁ దలంచుచున్నారు. క్రీ. వె. ౮౦౦ వఱకును దేశము పెక్కు స్వతంత్రసంస్థానములుగనుండి, వేర్వేఱుభూపతులచేఁ బాలింపఁబడుచుండెడిది. ౮౦౦ సంవత్సరమున నీదేశపు బలహీనతనెఱింగి భూపాలురందఱునొకచక్రవర్తి నెన్నుకొని యొకవిధమగు. కేంద్రప్రభుత్వమును ౧౮౦౬ వఱకు నడపుచుండి, అప్పుడు నెపోలియను దానిని భంగ మొనర్పఁ, దిరుగ ౧౮౧౫ లో జర్మనిక్ కాన్ఫెడరేషన నను పేరున స్టేటు లన్నియుం గలసి యొకవిధమగు కేంద్రప్రభుత్వనిర్మాణ మొనర్చుకొనియెను. ఇందు ఆస్ట్రియా దేశము గూడఁ జేరియుండె నఁట. క్రీ. వె. ౧౮౬౬ లో ఆస్ట్రియా దేశస్థులకు ప్రష్యా దేశస్థులతోఁ గల్గిన యభిప్రాయభేదములచే ఆస్ట్రియా వైరి యై, స్వతంత్రముగఁ బ్రత్యేకరాజ్యస్థాపన మొనర్చుకొనెను. హంగేరి ఆస్ట్రియాయందుఁ జేరెను. దీనికి భూపతి యొక్క సోదరుఁ డగు మ్యాకు విరహాపాల్డు సేనాని కారణుఁడని ప్రబలమైన వాదము కలదు. కాని చిత్రమందు ప్రష్యా దేశము ఆస్ట్రియాను నేలుపఱచెనని చెప్పఁబడినది.

౧౮౭౧ క్రీ. వె. ౧౮౭౧ ప్రష్యాభూపతిని జర్మను చక్రవర్తిగాఁ జేసిరి. ఈప్రభుత్వము మిగుల బలవత్తరముగను, సర్వవిధముల సర్వస్వీకరముగను నుండెను. విద్యలు, సైనికబలమును, సంపద యిచ్చెను. దీని ప్రజాప్రతినిధిసభకు రీచ్‌స్టాగ్ అని పేరు. ఐరోపా మహాసంగ్రామానంతరము, చక్రవర్తికి జీవనోపాధికిఁ గొన్ని యాస్తులనొసఁగి తొలఁగించి ప్రజాప్రభుత్వమును స్థాపించుకొనిరి.

జర్మను దేశమున హాంబర్గు (ఎల్బినదీతీరము) నగరము, బ్రీమెను నగరము (వేసర్ నదీతీరము), లూబెకుపురము (బాల్టిక్కు సముద్ర తీరము) ను ఫ్రీసిటీ లనంబడుచున్న పురములు.

జర్మనీప్రభుత్వమునకు విదేశములందుఁ గల భూస్థితులు:—

ఆఫ్రికా ఖండమున టోగోలాండు, కేమరూన్సు, డమరాలాండు, నమక్వాలాండు, జర్మనుతూర్పుఆఫ్రికా.

అమెరికాయందున్యూగినియాలోనిభాగము,

బిస్మార్కు-ఆర్కి-ఫిలెగో, కరోలైన్, లాడ్రోన్ ద్వీపములు, క్రీ. వె. ౧౮౯౯లో స్పానియావారి నుండి కొనిన పెలీవ్ ద్వీపములు, మార్షల్ ద్వీపము, సామోవా సొలోమాన్ ద్వీపములు, కియోచావ్ ఫా ద్వీపము (చీనా సంబంధము) మొత్తము ౧౦౪౪౦౦౦ చతురపు మైళ్ళు.

జర్మన్ మైనర్ స్టేట్సు—

ఐరోపాఖండమున జర్మను దేశమున నున్నవి. ఇవి ఐదు డచ్చీ లనంబడుచున్నవి. ఇందు నాల్గు గ్రాండు డచ్చీలును, ఒక డచ్చీయును గలవు.

౧ గ్రాండు డచ్చీ- Mecklenburge-Sehwerin ఇది బాల్టిక్కు-సముద్రతీరమునందున్నది. ౨ గ్రాండు డచ్చీ— Hesse-Darmstadt ఇది బాడెనున కుత్తరముగా నున్నది. 3 గ్రాండు డచ్చీ—Oldenburg— వేసర్ నదికిం బశ్చిమముగా నున్నది. ౪ గ్రాండు డచ్చీ—Saxe-weimar. ౫ డచ్చీ- Brunswick— ఇది హనోవరునకు దక్షిణముగా నున్నది. మేయన్సుపురము హెస్సీలోనిది. రైనునదిలో మెయినునది సంగమించుచోటను నున్న పురము. రేవుస్థలము. ఇట బలమైన గొప్పకోట కలదు. వర్తక స్థలము. వెయిమారు పురము ఇచటి విద్యాసంస్థ సుప్రసిద్ధము. మెట్జుపురము, మోసెల్ నదీతీరము. ఇట గొప్ప దుర్గము కలదు. స్ట్రాస్బర్గుపురము రైనునదీతీరము. గొప్ప వర్తక స్థలము. (ఐరోపాఖండము—జర్మనీ దేశము చూ.

జర్మన్‌దేశపు సామెతలు—

అప్పుచేయడం అప్పటి విశాంతి కే.

అసలే లేకపోవుటకన్న అందులో కొంతైనా ఉండుట మంచిది.

గుడ్డుపెట్టి కోడి అఱచినట్లు.

కాకి మఱియొకకాకిని పొడవదు.

గుడ్డిగుఱ్ఱమున కొరకలే దారి.

చూచేవారి కేమిశ్రమ? చేసేవారికే గాని.

త్వరితముగా పండడం త్వరితముగా చెడ డానికే.

దున్నుతూంటే నాగళ్ళు, పాఱుతూంటే నీళ్ళు బాగుంటవి.

నేర్పడంకన్న నిందించుట సుకరము.

ప్రపంచములో సగముమంది తక్కిన సగము మందిని హేళన చేయువారే.

ద్దవాళ్లేమి చేస్తుంటారో పిల్లవాళ్లది చెపుతుంటారు.

బుద్ధికుశలతగలవానికి నాల్కపొట్టి, చెవులు పొడవు. (అనగాచాలా విననవియు, కొంచెము మాట్లాడు ననియు భావము.)

బుద్ధిహీనుఁడు, బుద్ధిశాలి ప్రత్యుత్తరమీయఁ గల ప్రశ్నలకన్న నెక్కువగనే అడుగఁగలఁడు.

బుద్ధిహీనులు లేనిచోట, బుద్ధిశాలురకు పేరుండదు.

బుద్ధిహీనుఁడు విద్యగలవాఁడగుట, బుద్ధిహీనులలో పెద్దబుద్ధిహీనుఁడగుటకే యని ఎఱుంగవలెను.

ముసలికాకులను పట్టుకొనుట కష్టము.

సరు కెక్కువైతే సంచి పగిలిపోతుంది.

సోమరిపోతునకు రోజంతా తీరుబడి లేని కాలమే.

జర్మన్ సిల్వరు- (German Silver)

నిజమున కిది జర్మనీ దేశపువెండి కానేరదు. జర్మనులచేఁ గనిపెట్టఁబడిన కలుపుడులోహము గానోపు. చీనాదేశమునం దిది చిరకాలము నుండియు వాడుకయం దున్నది. ఈ లోహము రాగి 51-6 భాగమును, నిక్కెల్ 25-8 భాగమును, జింకు 22-6భాగమును గల్పి చేసిన లోహము. ఉదారంగు ధాతువు గల్గి తెల్లగ వెండివలెనే యుండును. చెంబులు, గళాసులు, చంచాలుమొదలగునవిదీనితోఁ జేయుచుందురు.

జర్మన్ సౌత్‌వెస్టాఫ్రికా— ఇది దక్షిణాఫ్రికాయందు అంగోలా కేపుకాలనీల మధ్యనున్న జర్మనీదేశముక్రింది టెరిటరీ. ఇందు డమరాలాం డను ప్రదేశమును, గ్రేటనమక్వాలాం డనుప్రదేశమును జేరి యున్నవి. ఇంచుమించుగ నంతయు నెడారిగనే యుండును.

ఇందు వేల్ఫిష్బే పురము బ్రిటిషువారికిం జెందిన రేవుస్థానము.

జర్మన్ కామరూన్ దేశము—జర్మన్ టోగోలాండు చూడుము.

జర్మేనియమ్ (GERMANIUM)— అపురూపమైన లోహము. క్రీ. శ. ౧౮౮౬ లో విన్క్లర్ అను జర్మనుదేశస్థుండు కనిపట్టెను. ౧౮౭౧లోనే Mendeleef అను మహాశయుండు లోహముంగూర్చియు, దానిలక్షణ ప్రయోగములంగూర్చియు భవిష్యత్తు ప్రవచించియుండెనట. Argyrodite అను ఖనిజపదార్థమునుండునట. జర్మను దేశమున ఫ్రైబెర్గనుచోట నిది దొరకుచున్నది. దీని Chemical Symbol Ge అనియు, atomic weight 72.5 అనియు, atomic number 32 అనియు, melting point సెంటిగ్రేడు థర్మామీటరు 900 డిగ్రీల వేడి యుండుననియు, వెండివలె తెల్లగ నుండి, యించుక పెళుసై వాతావరణపు శక్తిని సరకుంగొనదనియు, హైడ్రోక్లోరిక్ ఆసిడ్ నందుం గరంగక నిలుచు ననియుం జెప్పంబడినది.

జల కతకరేణు న్యాయము—ఇండుపకాయ రేణువులు జలమును పరిశుభ్రపఱచుట యనియర్థము.

తొల్లి పరిశుద్ధపదార్థమే యై యుండియుం గొన్ని సంపర్కములవలన నపరిశుద్ధమైనదానిని పరిశుద్ధపఱచుటం దెల్పుటయందీ న్యాయము ప్రవర్తించును.

జలగలు— జలగలు నీటియందుండునవి. మనుష్యులకాళ్ళు పట్టుకొని రక్తము పీల్చుకొనును. జంతువులం గూడ జలగలు పట్టుకొని రక్తముం బీల్చునందురు. జలగలకు ఉప్పుగాని, పొగాకుగాని విరోధపదార్థములు. కఱచి రక్తముంబీల్చుజలగ వదలుట దుస్తరము. జలగ వలె పట్టుకొన్నది అని సామెత కలదు. ఉప్పు గల్పిన నీరుగాని, పొగాకుకలసిననీరు గాని పోసిన కఱచినజలగ వదలి పడిపోవును. జలగను సాగం దీసిన సాగును.

ఆంగ్లపరిశీలకులు జలగలు పదునొకండు విధములని లెక్కించియున్నారు. కొందఱు పన్నెండుజాతులుగ విభజించుచున్నారు.

౧ Medicinal Leech—ఇది చాల పెద్ద జాతిజలగ. ఏడంగుళములవఱకు పొడవుండును.

౨ Horse Leech—ఇది నలుపుగం గాననగుచుండు జాతి. మెత్తని పైతోలుగల శరీరములంగలిగి రక్తపానమొనర్చునది. ఐదంగుళములపొడవుండును. తక్కిన జలగలం గూర్చి సరిగాం దెలియదు.

జలతరంగ న్యాయము- నీటికెరటములవలె నొక్కటి యొకటిగ నుండే కలసిపోవును. ఒకవస్తువనియు, వేఱువేఱుగం గన్పట్టినను అది తీరగ ఒకటియే యగుననియు భావము.

జలతారు— ఇది యనేకదేశములలోనుం జేయంబడుచుండును. బట్టల నలంకరించుటకు వాడంబడుచున్నది. భరతదేశమున అహమ్మదాబాదు మొదలగు కొన్నితావులందుం జేయంబడుచున్నది.

జలతారు, నూలుదారములచేతను, పట్టుదారములచేతను, లినెన్ దారములచేతను, వెండిదారములు (తీగెలు) బంగారు దారములచేతం గూడం జేయంబడును. జలతారు చేతితోం జేయంబడునవి, యంత్రములతోం జేయంబడునవి యని

ద్వివిధము. ఆంగ్లమున జలతారునకు Lace అనెదరు. కాని భరతదేశస్థులయభిప్రాయమున జలతారనిన వెండిబంగారుజలతారు లనియు, పాశ్చాత్యుల యభిప్రాయమున నివియె గాక తక్కిన వన్నియు నైయున్నవి. నూలుతోనైనను అలంకారిచిత్రముగాఁ జేయఁబడిన దారియు లేస్ అనియె యందురు.

జలతుంబికా న్యాయము అంతటను మన్ను దట్టముగ పట్టి బరువెక్కి నీటియందు మునిఁగిన ఆనపకాయతుంబ వలె నని యర్థము. ఆ మన్నంతయుఁ గరఁగి వీడిపోయి పరిశుభ్రత నందిన, నది పూర్వస్థితిం గల్గి నీటం దేలును. ఇట ఆనపకాయతుంబ ప్రాణివంటి దనియు, అది నీటం దేలఁగల్గుట దాని పరిశుద్ధావస్థ యనియు, దానింబట్టి బరువెక్కింపఁజేసి నీట మునుఁగఁ జేసినపంకము కర్మ యనియు, మున్గి యుండుస్థితి సంసారావస్థ యనియు, పంకము కరఁగిపోవుట విముక్తి యనియుఁ, దరఁగి తేలఁగల్గిన పరిశుభ్రత తిరుగాఁగల్గిన పరిశుద్ధావస్థ యనియు భావము. ఇట్టి స్థితులం దెల్పనీన్యాయమువర్తించును.

జలతైల న్యాయము— నీటియందుఁ దైలము పోసిన పైకిఁ దేలి నీటియుద్ధృతమును శాంతింపఁజేయును. సముద్రమల్లకల్లోలమగు తఱి నోడలు నూనెను సముద్రమునం బోసి నీటని శాంతింపఁజేయుట లోకప్రసిద్ధమే.

జలందు గోత్రము— కపి ఉపగణము చూడుఁడు.

జలంధరు జిల్లా — జలంధరునగరము ప్రధానస్థానము. (పంజాబు దేశముచూడుఁడు.)

జలంధరుఁడు—ఈపేరుగలవారిద్దరు సుప్రసిద్ధులు కలరు. ఒకఁడు జయాదేవి (శక్తి పీఠము) కడఁ దపం బొనర్చి దేవిని మెప్పించిన ఋషిసత్తముఁడు. వేఱొకఁడు దైత్యుఁడు; బలశాలి. పంజాబు దేశమునందలి జలంధర్ పురముతో సంబంధ ముండినవాఁడు. ఆపుర మేలిన ప్రభుఁడని ఆప్రాంతముల నొక వాడుక కలదు. బహుశః అక్కాలమున నది త్రిగర్తదేశ మని దంబడు చుండనోపు

జలధి గోత్రము— జమదగ్ని వత్స ఉపగణము చూడుఁడు.

జలపాతము— నదులు చూడుఁడు.

జలప్రవాహము— ఛానెల్ చూడుఁడు.

జలబిందు నిపాత న్యాయము — ఒక్కొక్కబొట్టు తప్పక పడుచునే యుండిన కుండ నిండును. అట్లే కూడఁబెట్టుటకీన్యాయము వర్తించును.

జలమౌక్తికన్యాయము— నీటిబిందువే ముత్యపుచిప్పయందుఁబడిన ముత్యమేయగును. దేశ కాల పాత్ర ప్రయత్న విశేషములచే సిద్ధించుఫలితములం దెల్ప నీన్యాయము వాడు చుందురు.

జలసింధకిగోత్రము-కపిఉపగణముచూ.

జలాగత గోత్రము—ఉపమన్యుగణము చూడుఁడు.

జలార్గళ శాస్త్రము—ఒకఆకునందుండు జలనాడులవలెనే భూమియందునను జలనాడులు, జలప్రవాహములు కలవు. ఎత్తగు పీఠభూములు మెరకభూములుగుండా అచ్చటచ్చట జలప్రవాహములునుగలవు. వాట్లందెలిసి యట బావులం ద్రవ్విన నీరు గల్గెడిని. ఆ జలనాడులం దెల్పు శాస్త్రమునకు జలార్గళశాస్త్ర మనిపేరు.

తొలుదొల్త నీగ్రంథమును విరివిగ మనువు రచించెననియు, దానినుండి ప్రధానాంశములను గ్రహించి తాను గొన్నిటిని గ్రొత్తగఁ జేర్చి, సారస్వతముని వేఱొక జలార్గళశాస్త్రమును రచించె ననియుఁ గానం బడుచున్నది. అదియే

విస్తారముగ నొకప్పుడు వాడుకలోనికి వచ్చినది. పిదప వరాహమిహిరాచార్యుఁడు కొన్ని జ్యోతిషశాస్త్రసంబంధాంశములంగూడ నుండునటుల, మను సారస్వతకృత గ్రంథములనుండి కొన్ని సంగతుల నేరి తానొక గ్రంథమును జలార్గళశాస్త్ర మను పేరనే రచించియున్నాఁడు. వరాహమిహిరుని గ్రంథ మేయిప్పుడు సర్వత్ర గనంబడుచున్నది.

జలార్గళ శాస్త్రమున జలనిలయములు—(౧) కూపం బనియు, (౨) వాపి యనియు, (౩) పుష్కరిణి యనియు, ౪ దీర్ఘిక యనియు, (౫) తటాకం బనియు నైదు విధంబులు.

౧. కూపము:- ఇది నూయి లేక బావియనఁ బడునది. దీనియందు జలములకడకుం బోవుటకు మార్గము గాని, సోపానములు గాని యుండవు. మఱియు దీనియందలి యుదకములను పైకి చేఁదతోఁ జేఁదుకొన వలయును. జలములు దీనిలోనికిం బ్రవహించుజలనాళముల నెఱిఁగి, ఒక జలనాళముకడ నీకూపముం ద్రవ్వవలయు నని శాస్త్రమునం జెప్పఁబడినది. జలనాళములు, భూమియందుండు జలప్రవాహములుఅనువాట్లం గూర్చి ముందు గాన నగును. జలమార్గములకడ నర్హమగునటుల, తూములు లేక రం... ...ను వదలుచు దీని కన్ని దెసలను ఱాళ్ళతోఁ గాని, ఇటుకలతోఁగాని గోడం గట్టుదురు. తఱచుగఁ గూపములు గుండ్రనివృత్తాకారమున నుండెడిని. కొన్ని నూతులు నలుపలకలు గలవి (చతుష్కోణములుగ) కూడఁ గలవు.

౨. వాపి:- దీనిం దిగుడుబావి, బొడ్డనబావి యనియుంగూడ నందురు. దీనిని, చతుష్కోణములు (నాల్గు పలకలు) గల్గి, చౌకముగనో లేక పొడవు హెచ్చుగనో వెడలుపు తక్కువగనో కట్టుదురు. కొన్నిటి నెనిమిది లేక ఆఱు పలకలతో నిర్మించుటయుంగూడఁగలదు. ఎటుల నిర్మించినను దీని లోని నీటికడకుం దిగుటకు సోపానములు నిర్మింపంబడి ఒకేమార్గము, ఒకేద్వారము గల్గియుండును. దీనిలోనిజలము జలనాడుల (భూమియందలి జల ప్రవాహముల) పై నాధారపడునదియే. దీనిపక్కలను ఱాళ్ళతోఁ గాని ఇటుకలతోఁగాని గట్టుదురు.

౩. పుష్కరిణి:- ఇది రమారమి పాటి చిన్న చెఱువని చెప్పఁ దగినది. దీనికి జలములు భూమిలోని నీటియూటలమూలమునను, జలగతుల మూలమునను, కొన్నింటికిజలప్రవాహములనుండి కాల్వలమూలమునను గల్గింపఁ బడుచున్నది. ఈ జలనిలయమునకు నన్ని దెసలం గాని, కొన్ని దెసలం గాని, నీళ్లలోనికి సోపానములు నిర్మింపఁ బడియుండెడిని.

౪. దీర్ఘిక:- ఇది పొడు వెక్కువగను, వెడలుపు కొంత తక్కువగను నుండి చిన్నఁగనో లేక అర్ధచంద్రాకారముగనో త్రవ్వంబడు చెఱువు.

౫. తటాకము:- ఇది పెద్దదగు చెఱువు. దీనికి నాలుగుగట్టులు నలుదెసలం గల్గి జలములను నిర్బంధించి నిలిపియుండును. ఇందులోనికి జలములం జేర్చుకాల్వయు, దీనినుండి జలములను పంటపైరులకుఁ గాని, వేఱుకార్యములకుఁ గాని, గొందిపోవు కాల్వ, లేక తూము గాని కల్గియుండెడిని. ఇందలి జలములు దాహపానాదికముగ మాత్రమె గాక పంట పైరులకుఁ గూడ నుపయోగింప నగును.

ఇంక నీయైదింటియందు కూపము, వాపి, యనునవి భూమియందలి జలనాడులపై నాధారపడి యుండవలసినవి కాన వాట్లంగూర్చియే యీశాస్త్రము ముఖ్యముగ వివరించెడిని. జలనాడులు తొమ్మిది విధములు.

౧ తూర్పునుండి యేతెంచెడు జలనాడి కిందర్రి యనియు,

౨ ఆగ్నేయమునుండి యేతెంచెడుజలనాడి కగ్ని యనియు,

౩ దక్షిణమునుండి యేతెంచు జలనాడికి యమ యనియు,

౪ నైఋతిదిశనుండి యేతెంచు జలనాడికి నిరృతి యనియు,

౫ పశ్చిమమునుండి యేతెంచు జలనాడికి వారుణి యనియు,

వాయవ్యమునుండి యేతెంచుజలనాడికి వాయుజలనాడి యనియు,

౭ ఉత్తరమునుండి యేతెంచు జలనాడికి సోము యనియు,

౮ ఈశాన్యమునుండి యేతెంచు జలనాడికి ఐంశాని యనియు,

౯ పాతాళదిశ (క్రింద) నుండి యేతెంచు జలనాడికి మహాశిర యనియుఁ బేరులు చెప్పఁబడినవి.

ఇంక నీజలగతులను భూమియందుఁ బోల్చు విధానము వివరింపఁ బడును. ఈ శాస్త్రవ్యవహారముకొఱకు భూములు సజలప్రదేశము లనియు, నిర్జలప్రదేశము లనియు, మరుభూము లనియుఁ ద్రివిధముగ విభజింపఁబడినవి. పల్లపు భూములుగఁ దనరి, చెట్టుచేమల కాస్పదమై, మనోజ్ఞముగ పైకిఁ గనిపించుచుండు నీటివసతికి దూరముగాని ప్రదేశములు సజలప్రదేశములు. ఇందుచేతఁ దర్విననుకూపము, వాపి, వీట్లం గూర్చి ఎక్కువ యోచనతోఁ బనిలేకయే జలములు లభించెడిని. ఇవి భూమిలోపలనుండి ప్రవహించు జలమార్గము లైనను గావచ్చును; లేకున్న ఊటనీరైనను కొదువయుండదు. కొబ్బరి చెట్లునకు దానివేళ్లునకు నీటియూట భూమియందుఁ దగులుతావున విస్తారముగ నభివృద్ధిం జెంది,చక్కఁగాఁ గాచునుగాన,గొబ్బరితోటలు బాగుగ నక్కప్రదేశముల నొకప్రమాణము లోపుననే చక్కఁగ జలము లభించునని యెఱుంగఁదగును. ప్రమాణ మన నీశాస్త్రమున పదియఙుగులుగ (౧౨౦ అంగుళములు) నిర్వచింపఁ బడినది.

మనువు, తన జలార్గళశాస్త్రమున వెన్నెలం బోలినరాళ్లు స్ఫటికములు, ముత్యములు, బంగారు, వెండి, నీలములు, అరిదళపురాళ్లు, ఉదయించుసూర్యునివంటి యెఱ్ఱనిరాళ్లు, పావురపు సిట్టంబోలినరాళ్లు, తేనెరంగు రాళ్లు, నేతిరంగురాళ్లు, తెల్లనిరాళ్లు, తిప్పతీఁగెరంగురాళ్లు, వైడూర్యములు, మేఘపురంగురాళ్లు,నల్లరాళ్లు, కపిలవర్ణపురాళ్లు, భూమియం దుండె నేనియు, అత్తావున వాపీకూపములం ద్రవ్విన సమృద్ధిగ జలములు లభించు ననియుఁ జెప్పెను.

సున్నపుఱాళ్లుగల ఎఱ్ఱభూమియందలి జలము వగరుగను, కపిలవర్ణపు భూమియందలి యుదకము, కారముగ లేక ఉప్పుగను, తెల్లభూమియందు చౌడుగలభూమియందు జలము క్షారముగను, నల్లభూములందు మధురముగను, జలము లుండుననియు, ఎఱ్ఱనిభూమియం దెఱ్ఱని చిగుళ్లు, పాలుగల్గిన వెణుతురుచెట్లుండినతావున, క్రింద ఱాళ్లు తగిలినను, జలంబులు గల్గుననియు, ముంజగడ్డి, రెల్లుగడ్డి, దర్భగడ్డి, సున్నపుఱాళ్ళతోఁ గూడిన నల్లమన్ను, దట్టముగ మనోజ్ఞముగ చెట్లుపెరుఁగుట, తీఁగెలుదట్టముగ పెరుగుచుంట, క్రింది భూమియందు జలనాడి యుండుటకుఁ జిహ్నంబు లనియు, నేలతామర, నీరుగొలిమిడి, వట్టివేళ్లు, పేరింకణము, తుంగగడ్డి,ఒంటెగడ్డి యివి స్వతంత్రముగ పెరుఁగుట, క్రిందభూమియందు జలముండుట కానవాలనియు మనువుయొక్క మతము.

మఱియు ఖర్జూరపుచెట్లు, నేరేడుచెట్లు, మద్దిచెట్లు, పాలచెట్లు, నాగదంతిచెట్లు, కడపచెట్లు, కానుగచెట్లు, వావిలిచెట్లు, తాండ్రచెట్లు, మంగచెట్లు స్వేచ్ఛగ బెరుఁగు స్థలంబులు నూతులం ద్రవ్వుటకుఁ దగినస్థలంబు లనియు,

కొండ యేటవాలుగనుండు స్థలంబులు,జలంబులు గల్గునూతులం ద్రవ్వ నర్హ స్థలంబు లనియు మనువు తన జలార్గళ శాస్త్రమున వచించి యున్నాడు.

బూడిదప్రదేశములు; ఒంటె, గాడిద రంగులుగల భూప్రదేశములు, ఈ రంగుల చుక్కలుగలరాళ్లు దొరకెడితావులు, మారేడు, నెల్లి, గుమ్మడిచెట్లు, వేపచెట్లు, ఇరుగుడుచెట్లు, స్వేచ్ఛగ పెరిగి వృద్ధిపొందుతావులును, పొన్న గంటికొరా, తిప్పతీగెలు బాగుగ పెరిగి వృద్ధిం గను తావులును నిర్జలప్రదేశంబులని మనువు చెప్పెను.

ఇంక సారస్వతముని ఎచ్చట శీతకాలమున వెచ్చగను, ఉష్ణకాలమున శీతలముగను, విచిత్రముగ నుండెడినో అచ్చట జలప్రవాహములు భూమియం దుండుననియు, పుట్టలు విశేషముగ నుండినప్రదేశము చుట్టును దట్టముగ వృక్షములు పెరుగుచు మధ్య చెట్టుచేమలు పెరుగకయు, పైరుపంటలు బాగుగ గాకయు, గడ్డి మొలవకయు నుండిన నట్టి ప్రదేశములును, గొప్పజలలు భూమియందుండుటను సూచించు నని చెప్పెను.

మఱ్ఱి, మోదుగు, అత్తి, రావి- ఈచెట్లలో నేవియేని రెండుగాని, మూడుగాని, కలసి పుట్టి బాగుగ పెరిగియుండినతావున, ఉత్తరమునుండి ప్రవహించు గొప్పజలనాడి యుండునని సారస్వతముని మతము. భూమియందు పురుగులు లేకుండినతావున భూమి గుల్లగనుండినటుల అడుగులక్రింద పల్లమై దిగబడుచుండినతావున నలుబదియడుగులలోతున గొప్పజల లుండుననియుఁ జెప్పియున్నాడు. మఱియుభూమియందు గంభీర ధ్వనులు వినబడుచోట్ల పెద్ద జలప్రవాహము లుండు ననియు, చుట్టుపట్ల చేలు బాగుగ నగుచు,నడుమ పెరుగనిప్రదేశమును,ఎల్లప్పుడు ఉష్ణముగాని, ఆవిరిగాని భూమినుండి వెడలుప్రదేశమును, గొప్పజల భూమియందుండుప్రదేశమని చెప్పఁబడినది.

ఏవృక్షము నాశ్రయించి యైనను కప్పలుండుట భూమిక్రింద జలనాడు లుండుటకు సూచకమనియు, కోమలములగు గిరిక, తుంగ, విడవలి, బలముగఁ బెరుఁగు గడ్డిచెట్లు ఉండినజాగా నీరుగల ప్రదేశమనియు, చుట్టును ముండ్లపొదలుండి, నడుమ ముండ్లులేని పొద లుండుటయు, నడచునపుడు భూమి దాఁకిన గంభీరశబ్దము గలుగుటయు, గొప్పగొప్ప చెట్ల కొమ్మలు భూమిపై నాని, క్రిందికి వంగి యుండుటయు, గొప్పవృక్షములు తమ నైజస్వభావలక్షణముల నతిక్రమించి వేఱు లక్షణములు గలియుండుటయు, క్రింద భూమియందు జలనాడు లుండు లక్షణములుగ గ్రహింప వలయునని సారస్వతముని తన జలార్గళశాస్త్రమున వివరించెను.

మఱియు నీక్రింద వివరింపఁబడిన కొన్ని చెట్లు తమంతట తాము పుట్టి పెరిగి స్వేచ్ఛగ పెద్దవగు నేని (అనఁగా ఒకరు నాటి నీరుపోసి ఎరువు వేసి పెంచినవి గాక, నైసర్గికముగఁ బెరుఁగుట యని భావము) వాట్లకడ భూమిక్రింద నీరుండు ననియు, నటఁ గూపములఁ ద్రవ్వనగు ననియు, సారస్వతముని తన జలార్గళశాస్త్రమునఁ దెలిపి యున్నాఁడు.

చెట్టుపేరు.	త్రవ్వవలసినలోతు.
౧ అడవిమొల్ల	అడుగులు 30
౨ అత్తి, మారేడుచెట్లు కలసి	30
3 అంబాళపుచెట్టు	౪౫
౪ ఇప్పచెట్టు	౪౦
౫ ఉబ్బచెట్టు	౪౫
౬ ఉలిమిచెట్టు	౪౫
౭ ఊడుగచెట్టు	౪౫
౮ ఏడాకులయరటిచెట్టు	౫౦

౯	ఏనుఁగచెట్టు	౪౫
౧౦	కడిమిచెట్టు	౬౦
౧౧	కానుగ (గానుగ) చెట్టు	౪౫
౧౨	కల్మాషచెట్టు	౩౦
౧౩	కుక్క-మేడిచెట్టు	౪౦
౧౪	కొండగోఁగు (తెల్లపువ్వులు)	౩౦
౧౫	కొబ్బరిచెట్టు	౨౦
౧౬	ఖర్జూరపుచెట్టు	౩౦
౧౭	గంటుభారంగి	౩౦
౧౮	చిల్లగానుగపుచెట్టు	౪౫
౧౯	జీడిచెట్టు	౪౫
౨౦	జువ్వి-రేఁగుచెట్టుకలసి	౩౫
౨౧	తిందుకిచెట్టు	౪౫
౨౨	తుమ్మికిచెట్టు	౪౫
౨౩	తెల్లతెగడచెట్టు	౩౦
౨౪	దంతీచెట్టు	౩౦
౨౫	దిరిసెనపుచెట్టు	౪౫
౨౬	దేవకాంచనము	౫౦
౨౭	నల్లవావిలిచెట్టు	౨౫
౨౮	నీటిప్రబ్బలి	౨౦
౨౯	నేరెడుచెట్టు	౨౦
౩౦	నేలతాడిచెట్టు	౩౦
౩౧	ప్రబ్బలిచెట్టు	౪౫
౩౨	బొట్టుగచెట్టు	౩౫
౩౩	మంగచెట్టు	౪౫
౩౪	మద్దిచెట్టు	౪౫
౩౫	మ్రానిపసపుచెట్టు	౬౦
౩౬	మారేడుచెట్టు	౫౦
౩౭	ములకచెట్టు	౩౫
౩౮	మోదుగుచెట్టు (తెల్లపువ్వులు)	౩౦
౩౯	మోదుగు-రేఁగు కలసి	౪౦
౪౦	రేఁగుచెట్టు	౩౦
౪౧	వరాహక్రాంతచెట్టు	౩౦
౪౨	విరజాజి (జాతి) చెట్టు	౩౦
౪౩	వెలుఁగుచెట్టు	౩౦
౪౪	సింకారవుచెట్టు	౪౫

ఇంకను తాండ్రిచెట్టు, జువ్విచెట్టు లున్న ప్రదేశములందుఁ గూపములం ద్రవ్విన లభించు నీరు సమృద్ధిగ నుండునది కాదనియు, ఎఱ్ఱ జిల్లేడుచెట్లు, బ్రహ్మమేడిచెట్లు నుండుతావునం ద్రవ్వినఁ గల్గుజలములు సమృద్ధిగ నుండునవి కావనియు, అప్పటి కొకవేళ నుండునట్లు గాన్పించినను తాత్కాలికములే యనియు సారస్వతముని వచించెను.

ఇంకను మెరకప్రదేశములగు పీఠభూలం దాయా స్థలసౌకర్యవిశేషములంబట్టి లోఁతులం దెలియనగుననియు, నైనను సర్వసాధారణముగ నైపరిమాణములకు రెండురెట్లు గాని, మూఁడు రెట్లు గాని, నాల్గురెట్లు గాని, లోఁతున జలనాళములు లభించుచుండు ననియు, నిట్టి మెత్తగు మరుప్రదేశములం దొక్కొకచోట రెండువందలు లేక మూఁడువందల యడుగులకుంగూడ లోఁతు త్రవ్వవలసియుండుననియు, కొండలప్రక్క నేటవాలుప్రదేశములం దెక్కువ లోఁతు అక్కఱ లేకయే జలము లభింప నగుననియు, సారస్వతముని తన జలార్గళశాస్త్రమున వచించెను.

పిదప వాపీకూపములం ద్రవ్వుతఱి భూమియందు దారి కడ్డమైన గొప్పగొప్ప ఱాళ్లను భేదించుటకు వరాహమిహిరాచార్యకృత జలార్గళశాస్త్రమునం దీక్రిందిసాధనములు వివరింపఁబడినవి. ఇది బృహత్సంహితయం దేఁబది నాల్గవయధ్యాయమున జలార్గళశాస్త్రకథనమని చెప్పఁబడినది.

పాషాణంబులపై మోదుగుకట్టెలు, తుమ్మికకట్టెలు, చక్కఁగఁ బేర్చి, యగ్నిం దగిల్చి ప్రజ్వలింపఁజేసి సున్నపునీటిం బోసిన ఱాళ్ళుపగులు ననియు, మొక్కపుచెట్టుకట్టెల భస్మము గాని, దర్భలం గాల్చిన భస్మము గాని గల్పిననీటిని

ఆకాలిన ఱాళ్ళపై నేఁపసార్లుగఁ బోసిన ఱాళ్ళు పగులు ననియుఁ జెప్పఁబడినది.

మజ్జిగ, తరవాణి, (లేక కలి) కల్లు, ఉలవ రుబ్బు, రేఁగుకాయలను చితుకఁగొట్టి రుబ్బిన రుబ్బు, వీట్ల నీటంగల్పి చిక్కఁగ నుండునటులఁ గాఁచి ఱాళ్ళపైఁబోసి ఏడుదినంబులునిల్వఁ జేసిన నాఱాళ్ళు పగులు ననియు, వేఁపాకు, వేఁపపట్ట, నువ్వులకాడలు, ఉత్తరేణి, (సమూలము) తుమికిపట్ట, తిప్పతీఁగె, ఈయాఱువస్తువులు సమ భాగములుగ భస్మముచేసి, ఆవుపంచితముతోఁ గల్పి, పల్చగఁజేసి యుడకఁబెట్టి పాషాణముల పైఁబోసి, ఆఱుదినము లూరఁబెట్టిన నాఱాళ్లు పగులుననియుఁ జెప్పఁబడినది.

ఇట్టిగట్టి ఱాళ్ళం బెకలించు గునపములు మొదలగు నాయుధములు పదును చెడకుండుట కీక్రిందిసాధనము వరాహమిహిరాచార్యుఁడు జలార్గళశాస్త్రమున సూచించెను.

జిల్లేడుపాలు, శృంగిభస్మము, పావురపు రెట్టలు, ఎలుకపెంటికలు ఈనాల్గింటిని సమ భాగములుగ నువ్వులనూనెతో నూఱి పని ముట్లకు లేపనము చేయుచు నూనెయందు నానఁ బెట్టిన నయ్యవి పదునుచెడకుండనిలుచుననియుఁ జెప్పఁబడినది.

గునపములు మొదలగుపనిముట్లకొనల నెఱ్ఱ గఁగాల్చి అరఁటిపట్టం గాల్చి బూడిద చేసి మజ్జిగ (పుల్లనిది)లోఁ గల్పి దానియందు ముంచి పదును గల్గించిన నాపనిముట్లు మొరవవోవక వంగిపోక గట్టిగ నిలుచునని చెప్పఁబడినది.

నీరు వాపీకూపములందు ఉప్పగ నుండుటకుఁ గాని తీయఁగ నుండుటకుఁ గాని కారణము చుట్టుపట్ల భూప్రదేశమందున్న క్షారము మొద లగుపదార్థములగుండా వచ్చుట, లేక వాట్ల సంపర్కములవలన ననియు, అట్టి సంపర్కము లేదుస్వల్పమగు తావులందు నీరు చౌకలుగా నుండునట్టి- అందు ౧ వంకమద్దిచెట్టుపట్ట, ౨ తుంగముస్తలు, (దుంపలు) ౩ వట్టివేళ్ళు, ౪ శుంఠి, ౫ బీంవిత్తులు, ౬ ఉసిరికపొట్టు, ౭ చిల్లగింజలు నీయేడింటిని సమభాగములుగఁ జూర్ణము (గుండ) చేసి ఆనీళ్ళయందుఁ బోసి నానించి (ఏడుదినము లుంచి) శుభ్రపఱచిన నాయుదకములు మధురములగుననియుం జెప్పఁ బడినది.

వాపీకూప తటాకాదుల నిర్మాణమునకు ౧ రోహిణి, ౨ పుష్యమి, ౩ ఉత్తర, ౪ అనూరాధ, ౫ ఉత్తరాషాఢ, ౬ శ్రవణము, ౭ ధనిష్ఠ, ౮ శతభిషము, ౯ ఉత్తరాభాద్రానక్షత్రములు యోగ్యనక్షత్రము లనియు, ఆగ్నేయదిశ, నైఋతిదిశ, వాయవ్యదిశ తప్ప, తక్కినదిక్కు లందు యోగ్యమనియు, జలార్గళశాస్త్రమునందు వివరింపఁ బడినది.

జలోదరము — ఇదియు నుదరరోగ సంబంధినే. దీనికిని దానికిని గూడ నాంగ్లమున Abdominal dropsy అనియెద రు. ఇంకనుఁ గొందఱు Ascitis అనియు నందురు.



గర్భమునందు దుష్టజలము పెరిఁగి కల్గినజబ్బు.

జలౌష్ణ్యన్యాయము-నీటికిశీతలతలక్షణ మైనను అగ్నిసాంగత్యాదులచే వేఁడియెక్కును. సాంగత్యలక్షణము వ్యాపించుటంగూర్చి యీ న్యాయము వాడుచుందురు. వాయు శైత్యౌష్ణ్య న్యాయము,భూశైత్యౌష్ణ్యన్యాయము మొదలగు న్యాయములు నిట్టివియే.

జల్పము— కథాత్రయము చూడుఁడు.

జల్పాయిగురీ జిల్లా — (బంగాళా దేశము చూడుఁడు).

జల్పిసా (తొల్లింటి జప్యేశ్వరము)- బంగాళమున త్రిస్తానది పశ్చిమతీరమునందున్న

దీనిని జప్యేశ్వరమని కాళికాపురాణము 22 నందు గలదు. దీనినుండియే జల్పాయిగురి యను పేరుకలిగెను. ఇది నైమిశారణ్యమున శిలాదుఁడు, నంది కేశ్వరుఁడు, తపం బొనర్చిన జప్యేశ్వర క్షేత్రము కా దనియు, వేఱే క్షేత్ర మనియు నెఱుఁగుదుము.

జల్లిసీమ—ఇది పశ్చిమగోదావరీమండల ప్రదేశమందలి గణపవరము, అత్తిలి, కేశవరము, శేనమిల్లి, అడవికొలను, పెదనిండ్రకొలను ప్రాంతములప్రదేశము. పల్లపుప్రదేశమనియు, గోదావరికాల్వల నీటియాధారమున రెండుపంటలు పండుచుండు ఫలవంతమైనసీమ యనియు, M. S. M. రెయిల్వే తాడేపల్లిగూడెము, బాదంపూడి, చేబ్రోలు స్టేషనులకు దక్షిణ దిశగా భీమవరము (సంధి) వఱకు వ్యాపించి యుండునదియు, ఇందు క్షత్రియులు ధనవంతులు కలరనియు, ఉండిసంత ఈజల్లిసీమ లోనిదే యనియు వాడుక గలదు. తొల్లింట నక్కాలమున ప్రాముఖ్యము నొందియుండిన జల్లి యనుగ్రామమునుండి యీ పేరీసీమకుంగలిగెనని వాడుక కలదు. మూర్ఖులను బహిర్జల్లీమనుష్యులని యిరుగుపొరుగుసీమలందు వాడుదురట.

జవాది లేక జవ్వాది— లా. Zebethum. జర్మను. Zapetion. అరబ్బీ. జబ్బాద్, పారసీక. జుబాద్. ఇటలీదేశపుపదము జిబెట్టో.

జవాది సువాసనద్రవ్యము. ఇది జవాది పిల్లికి తోఁకవద్దనుండు రెండు మాంసగ్రంథుల (glands) యందు దుత్పన్నమగు చమురుపదార్థము. ఫ్రెంచిభాషయందీజంతువునకు Civette అని పేరు. జవాది, లేఁత పసుపుపచ్చ రంగుగ నుండునది. కస్తూరికి దరియగు పరిమళము గలది. జవాదిపిల్లులయందు రెండు భేదములు కలవు. ఆసియాదేశపుపిల్లియు, ఆఫ్రికాదేశపుపిల్లియు నని. ఈ రెండుభేదముల జంతువులకు ప్రాక్సీమల రసాయనశాస్త్రసంబంధ నామము Viverra civetta. అబీసీనియా దేశమున జవాది విస్తారము తయారగుచున్నది. అచట నిందుకై యీపిల్లులం బెంచుదురు.

ఆయుర్వేద యునానీ వైద్యులు జవాది త్రిదోషహరమనియు, వీర్యమునకు వేఁడిం గల్గించి, బుద్ధికి బలమొసంగి, మదము గల్గించు ననియు, కఫము, కుష్ఠరోగము, దుర్గంధదోషము, చెమట, మూర్ఛలు, నేత్రరోగములు, పుంస్త్వ, హైత్యదోషము, భ్రమ, మతిబలహీనత, రోగములు నడఁచు ననియుఁ జెప్పుదురు. సుగంధద్రవ్యముగఁ దఱచు వాడుచుందురు.

జవున్పూరుజిల్లా—జవున్పూరునగరము ప్రధానస్థానము. (అగ్రాపోవిన్సు చూడుఁడు.)

జహత్స్వార్థావృత్తి న్యాయము— శబ్దము తనయర్థమునకన్న నన్యమగు నర్థము నిచ్చుటం దెల్పున్యాయము.

గ్రామము క్షోభించుచున్నది యన, గ్రామములోని ప్రజలు క్షోభించు చున్నారని గాని, గ్రామమే క్షోభించుట గానేరదు.

జహదజహ త్స్వార్థావృత్తి న్యాయము—వెనుకటిదియు, నిప్పటిదియు నొక్కటే యనిచెప్పుట. "ఆ రామరా జితఁడే" యనుటతో వెనుకఁ జెప్పిన రామరా జనునతఁడును, నిప్పుడు చెప్పిన రామరాజును నొక్కఁడే యనియర్థము.

జహ దజహల్లక్షణ— కావ్య మందలి త్రివిధ లక్షణలలో నొకటి. అంటియు నంటక యర్థ మిచ్చుటయని భావము. లక్షణ త్రివిధము చూడుఁడు.

జహిహి గోత్రము— లౌగాక్షి గణము చూడుఁడు.

జహుగోత్రము—శాలంకాయనగణము చూడుఁడు.

జహెూవా— యూదుల దేవునిపేరు. క్రైస్తవులకును నిది సమ్మతమే. మోషే ప్రవక్తకు, హెూరేబ్ పర్వతముపై నీపేరునసే దర్శన మిచ్చెనఁట.

తొల్లింట ఝ్యూహ్ అని యీపేరుండెనఁట. (Jhvh) అది రానురాను య్యూహ్ అనిమారె నఁట. (Yhwh) ఇంకను అదోనై (నాప్రభువు) అనియు నాపుకనాము మొకటి యుండెనఁట. మఱియు యాబి అనియు వేఱొకపదము దేవునిది గనుండెనఁట. ఆంగ్లభాషార్థితమై జహెూవా యయ్యె నఁట. క్రైస్తవులైన స్వదేశస్థులు యెహెూవా యనసాగిరి.

జహ్నుమహర్షిఆశ్రమము— ఇది అంగ దేశమున నిప్పటిసుల్తాన్ గంజ్ పురమునకు సమీపమున గంగాతీరమునసో లేక గంగానదినడుమ నుండు నొకకొండపైననో యుండెడిది. నదీ మధ్యమునం దొకకొండపైనుండి ఇప్పటి గైబీనాథమహాదేవుండని పిలువఁబడుచున్న శివలింగము జహ్నుమహర్షినాఁటిదే యనుచున్నారు. అటనే జహంగిరా యనుగ్రామమున, అచటి దేవస్థానపు పండాలు నివసించు చున్నారు. ఇది జాహ్నుగిరియొక్క సంబంధపదమే.

గంగోత్రికిం దిగువగ భైరవఘాట్ కడ నొక జహ్నుమహర్షి ఆశ్రమముకలదు. అటనుండియే గంగానదికి జాహ్నవి యనిపేరు కల్గెనని యొక వాడుకగలదు. ఇంకను రుద్రహిమాలయముల కడనె జహ్నుమహర్షి ఆశ్రమ మొకటి కల దనియు, నట జనించునదికి జాహ్నవి యనిపే రనియు, నది భాగీరథియందు సంగమించు ననియుం దెలియుచున్నది. అంగదేశము చూ.

జహ్నువు— అత్రిసంతతిలోని చంద్రవంశ క్షత్రియుఁడు. సుహోత్రుని కుమారుఁడు. కొడుకు సుమంతుఁడు.

మఱియు కురువుయొక్క మూఁడవ కుమారుడును నీపేరు కలదు. జహ్నుమహర్షి పేరు ప్రసిద్ధమే.

జహ్నుసప్తమి— వైశాఖశుద్ధసప్తమి కీపేరు కలదు. జహ్నుమహర్షిచే క్రోధావేశవశమున హరింపఁబడిన గంగాజలము లాదినమున లోకమున కొసంగఁ బడినకతన నాదినమున గంగానదీస్నానము, పితృతర్పణములు, సల్పవలయునని ఎం హాపురాణమునఁ జెప్పఁబడినది.

జ్వరహర తక్షకచూడాలంకారోపదేశవదితి న్యాయము— "జ్వరముసచ్చినది. పరిహారముం దెల్పు" మని వైద్యు ననఁగ, తక్షక నాగముయొక్క శిరస్సునందలి మణిని దెచ్చి తెగిచ్చినఁ గుదురు నని యెనఁట. అసాధ్యమగు వస్తువని భావము.

జ్వరాతిసారము— జ్వరముతోఁ గూడిన విరేచనములు (Diarrhoea) కూడఁ గల్గియుండిన నది జ్వరాతిసార మనంబడును.

జ్వరిగోత్రము— వీతహవ్య లేక సారస్క రణము చూడుఁడు.

జ్వాలాముఖి (లతన్వాలీ దేవి)— పంజాబులోని కాంగ్రాజిల్లాకుం జేరి యొల్లింటి కోటస్థానమున, కాంగ్రానుండి దక్షిణమున ౨౨ మైళ్లదూరమునను, నందౌనుండి ౧౧ మైళ్ల దూరమునందునను గల దేవీక్షేత్రము. ఇది ౫౨ పీఠములలోనిది. సతినాల్క పడినతావుగ తంత్రచూడామణియందు వివరింపఁబడినతావు. దీని పవిత్రంపు దేవీభాగవతమున ౭-౩౮ అధ్యాయమునఁ గలదు. భారతము వనపర్వము ౮౨ నందు బాదవాక్షేత్రమని పేర్కొనఁబడినతావు. దేవాలయ మొకేరాతినుండి తొలువఁబడినది. దేవిని అంబిక, మాతేశ్వరి, జ్వాలాముఖి యనియు నందురు. ఐదు దేవాలయములలోనను పన్నపై గోడలయందునను ఇటుల పదిజ్వాల లెల్లప్పుడు

మండుచుండును. జ్వాలాముఖపర్వతము ౩౨౮ అడుగుల ఎత్తు. అందు దేవాలయము ౧౮౬౨ అడుగుల యెతున నున్నది.

జ్వాలాతోరణపౌర్ణమి— త్రిపురదహన పౌర్ణమి, దీపాలపౌర్ణమి చూడుఁడు.

జాంగల దేశము—

శ్లో॥ అల్పోదతృణో యస్తు ప్రవాతః ప్రచురాతపః। సంజ్ఞేయో జాంగలో దేశో బహుధాన్యాదిసంయుతః॥

౧ అకాశః శుభ్ర ఉచ్ఛశ్చ స్వల్పపానీయపాదపః। శమీ కరీరబిల్వార్క పీలు కర్కంధుసంకులః॥

శ్లో॥ హరిణైణవరాహర్ష్యపృషత గోకర్ణఖరసంకులః। సుస్వాదుఫలవాన్దేశో వాతలో జాంగల స్మృతః॥

అని భారతము- భీష్మ. ౯ యందుఁ జెప్పఁబడినది. ఇంతకన్న నధికము తెలియరాకున్నది. (కురుజాంగలదేశము చూడుఁడు.)

జాంజిబారు ద్వీపము— ఇది ఆఫ్రికా సంబంధమైనది. (తూర్పు ఆఫ్రికా చూడుఁడు.) జాంజిబార్ ద్వీపమును, పెంబా ద్వీపమును విశాలమైనవి. ఆంగ్లప్రభుత్వ రక్షితములై ఒక సుల్తానుపరిపాలనయం దున్నవి. జాంజిబారు పురము రాజధాని; చాల పెద్దపట్టణము.

జాంజిరా స్టేటు— బొంబై రాజధానీ ప్రభుత్వాధికారమునకు లోఁబడిన చిన్న స్వదేశ సంస్థానము. ప్రభువు సిద్దీమహమ్మదీయుఁడు. అబ్సీనియాజాతివాఁ డని యందురు. బొంబైకి దక్షిణమున నున్నది. జంజీరాపురము రాజధాని.

జాంబవంతుఁడు— బ్రహ్మమానసపుత్రుఁడు. భల్లూకప్రభుఁడు. ఈతనికుమార్తె జాంబవతి. (ఈమె శ్రీకృష్ణునిభార్య) ఈతఁడు కిష్కింధాపురాధినాథుఁ డగు సుగ్రీవునికడ మంత్రి నుండినవాఁడు.

జాంబీసీనది— ఆఫ్రికాఖండపునదులలోని కెల్ల గొప్పనది. విక్టోరియాన్యాసాసరస్సునందుఁ బుట్టి హిందూమహాసముద్రమునం గలియును. దీనిపొడ వించుమించుగా రెండువేలమైళ్ళుండు నని అంచనా వేయంబడినది.

నది మూఁడుభాగములుగనుండి ఏభాగమున కాభాగమునందే పడవలునడువ వీలగుచున్నది. అవి ౧ నదీముఖద్వారమునుండి నదియందు ఎగువకు నాల్గువందలమైళ్ళ దూరమున నున్న కబ్రాబాస్సా Rapids వఱకును నొక భాగముగను, ౨ ఆ రేపిడ్సు ఎగువనుండి ౬౫౦ మైళ్ళదూరమందున్న విక్టోరియా జలపాతము దఱిదనుక నొకభాగముగను, ౩ జలపాతముస కెగువనుండి ౬౫౦ మైళ్ళ దూరమునందున్న నదీజన్మస్థానముకడ కొకభాగముగను నున్నవి. నగటున ఉపనదులం గల్పుకొనినచో పడవల ప్రయాణమునకుఁ జక్కనివీలు కలదు. సముద్రమునకును గొంతదూరం ముండఁగనే నదీజలము లింకిపో నారంభించి సముద్ర సంగమముకడ విక్టోరియాజలపాతస్థలనదీజలములం దొకస్వల్ప భాగముమాత్రమే యనునట్లు సన్నగిలి పోవుచు సంగమించును.

జాంబూనది— నైమిశమున జప్యేశ్వరముకడ సంగమించు నైదునదులలో నొకటి. పంచనదములు చూడుఁడు.

జాంబూరీ — అమెరికా దేశపు ఇండియనులు వేర్వేఱు తెగలు కలిసినకూటముల కీపేరువాడుచుందురు. దీనికి Merry meeting of tribes అని యర్థమఁట.

ఇక్కాలమున Scouts యొక్క Boy Scouts యొక్క International Rallies న కీపేరు వాడుచున్నారు.

జాకాస్ రోప్ — జమైకా ద్వీపమున పొగాకు జటవలె నల్లి పొడుగుపాటి త్రాళ్ళ

చుట్టలవలె చుట్టి యమ్మెదరు. వాటిని జాకాస్ రోప్ అనెదరు.

జాక్సౌరిట్ సునది-స్పెస్టారియా నదిచూ.

జాగరము— నిద్రలేకుండుటచూడుడు.

ఈ జాగర మనునది శివరాత్రి మున్నగుపవిత్ర దినములందు సత్కాలక్షేపము లొనర్చుచు, మేల్కొంచి యుండుట జాగర మనఁబడు చున్నదికాని మెళకువగా నుండఁదగిన పగటి యందు మేల్కొంచియుండుట జాగరము కానేరదు. సంస్కృతశబ్దమగు జాగ్రత్ శబ్దమునుండి మార్పొందినపదము.

జాగ్రదవస్థ— అవస్థాత్రయము చూ.

జాజి (కాయ) చెట్టు— లా. Myristica Fragrans. Myristica Officinalis. ఆంగ్ల. Nutmeg Tree. సం. జాతీవృక్షః, జాతీఫలవృక్షః. జాత్యాహ్వాయవృక్షః, జాతికోశమ్ (జాజికాయ).

ఇది తొల్లింట మలయా ద్వీపమునుండి రప్పింపఁబడినచెట్టనివాడుకగలదు. మనదేశమున మళయాళదేశపు టరణ్యములఁ జల్లని ప్రాంతములను, తిరునెల్వేలిమండలమునందలి కూర్తాలముకడ ధన్వంతిర్యాశ్రమారణ్యములందునను విస్తారము పెరగుచున్నది. కాయలోపలి విత్తనపుగింజను జాజికాయ, యనియు, దానిం జుట్టియుండుతీఁగకాడలరక్షకపుపొరకు (covering) జాపత్రి యనియు నందురు. వీటిరెంటికిం బైని గల కండభాగము పులుపురుచిం గల్గియుండును గాన దానినిఁ దఱిగి పచ్చడిబద్దలుగ నవయం దూరవైచి యాహారపదార్థముగ వాడుదురు. పూవులు పచ్చఁగఁ జిన్నవిగ నుండును.

జాజికాయ వేఁడి, పైత్యము, వీర్యవృద్ధి గల్గించి నపుంసకత్వముం బాపును. శరీరము లోపల శుద్ధిగల్గించి, రక్తపుష్టి గల్గించి, శరీరమున నైసర్గికమగు వేఁడిని చక్కఁగ నిల్పి, బుద్ధికి బలమిచ్చుచు నించుకమత్తుఁగల్గించును. పైత్యతత్త్వముగలవారికి పైత్యప్రకోపము, మలబద్ధము, గల్గించి ఒక్కొక్కసందర్భమునఁ దలనొప్పిగూడఁ గల్గించును. కాన అననుకూలమని చెప్పవలసియుండును. వాతతత్త్వము గలవారికి లోనికిచ్చినను అనుకూలమై యుండును. జాజికాయ నీటితో గంధముదీసి క్షీణించి కృశించిన శరీరావయవములకు పైన మర్దన చేయుచుండిన నవి బలపడి దృఢపడుననియు, కంటిచుట్టు పట్టు వేయుచుండిన దృష్టికి బలముగల్గుననియు, కషాయము చెవిలో పోసిన చెవిపోటు నివారణమగుననియు, నగటున కసికి కాయయందు నపుంసకత్వము నివారించి నరములకు సత్తువ గల్గించు శక్తి గలదనియుఁ జెప్పఁబడినది.

మఱియు జాజికాయయందు ఉబ్బుజాడ్యము, కఫదోషము, గ్రహణి, జ్వరాతిసారము, ప్రమేహము, పార్శ్వవాతము మొదలగు వాతదోషముల నివారించుగుణము గల్గియున్నను, రుధిరవాతము, (Apoplexy) (అనఁగా అకాత్తుగా వాతదోషము ప్రకోపించి స్మారకము తప్పి పడిపోవుట, నోట చొంగిలుకారుట, అంగవైకల్యముకల్గుట మొదలగులక్షణములుగల దారుణవాతము) కలుగఁగల తత్త్వముగలవారు జాజికాయ వాడరాదని చెప్పఁబడినది. జాజికాయకు విఱుగుడు ధనియాలు, కొత్తిమిరి, తేనె, గులాబీపూవులచూర్ణము నని చెప్పఁబడినది.

జాజికాయం జుట్టి జాపత్రి యుండునని పైన వివరింపబడినది. జాపత్రికి సంస్కృతపుపేరు జాతికోశమ్. జాపత్రియందునను జాజికాయగుణములే యుండుంగాని కొంతబలహీనముగ నుండెడిని. జాజికాయ జాపత్రులు రెండు తాంబూలమున రుచికై తఱచు వాడుచుందురు. ఇవి పదార్థమును కుళ్ళిచెడిపోనీయకుండ నిలిపియుంచుశక్తి గలవి. (Preservatives)

జాజి (పూల) చెట్టు— లా. Jasminum grandiflorum ఆంగ్ల. Spanish Jasmine సం. జాతీ. (జాతి యనుపేరే జాజిగా మాఱియుండనోపు.) ఈచెట్టు పూవులకై పూఁదోఁటలందుఁ బెంపఁబడుచున్నది. జాజిపూవులంద తెలిఁగిసవే. వర్షకాలములం దీచెట్లు పుష్పించును.

జాజిపూవులు త్రిదోషములను శమింపఁజేసి, తాపము నడంచి, నేత్రరోగములపైఁ జక్కఁగఁ బనిచేయుననియు, వేఱురసము, లేక కషాయము, లేక చూర్ణము, వాతపైత్యము, రక్తకఫము, దంతరోగములు, గాయములు, వ్రణములు నివారించు ననియు, ఆకునందు శిరోవాతము నివారించుశక్తి గలదనియుఁ జెప్పఁబడినది.

జాజిలి— ఒక తపస్వి. ఈతఁడు తపం బొనర్చుతఱి నిశ్చలుఁడై యుండఁ, బిచుక లీతని తలయందు గూఁడు కట్టుకొనె నఁట. మఱియు నీజాజలిముని వారణాసినివాసియగుతులాధారుఁ డను వర్తకునివలన నుత్తమాచార విధానాదు లెఱింగెనని చెప్పఁబడినది. అదే బ్రహ్మగీత.

జాతకర్ణర్షి— గురువుపేరు శాకల్యుఁడు. (అగ్నివేశుఁడు చూడుఁడు.) తపం బొనర్చి బ్రాహ్మణుండైనక్షత్రియుఁడు. అగ్నివేశ్యాయన బ్రాహ్మణశాఖకు మూలపురుషుఁడు.

జాతకర్ణ్యగోత్రము—జాతుకర్ణ్యగణము చూడుఁడు.

జాతఘ్ని రోగము— ఆయుర్వేదవైద్య శాస్త్రమున స్త్రీలలో మృతవంధ్యలకు మర్మావయవమునందుఁగల రోగమునకుఁ బేరు.

జాతలి గోత్రము- సాహులగణముచూ.

జాతవేదుఁడు—ఆహవనీయాదిరూపుఁడగు అగ్ని. (పురూరవుఁడు చూడుఁడు.)

జాతికొలఁది బుద్ధి, కులముకొలఁది నాచారము—

జాతి (లయ) ప్రాణము — సంగీత శాస్త్రమున లయయందు తాళములకు జాతులు చెప్పఁబడినవి. తాళములు:- ౧ ధ్రువ, ౨ మఠ్య, ౩ రూపకము, ౪ ఝంపె, ౫ త్రిపుట, ౬ అట, ౭ ఏకతాళము అని తాళము లేడు. (దశప్రాణములు చూడుఁడు.)

జాతులు (ఐదు విధములు):— చతురశ్ర, త్రిశ్ర, మిశ్ర, ఖండ, సంకీర్ణములని పంచవిధములు. ఈపంచవిధజాతులను సప్తతాళములం గదింపఁ జేసినతఱి (౭ × ౫=౩౫) ముప్పదియైదుజాతుల తాళము లగును.

౧ ధ్రువతాళము- (|o||), చతురశ్ర జాతి ౧౪ అక్షరముల కాలము, త్రిశ్ర ౧౧ అక్ష కాలము, మిశ్ర ౨౩ అక్ష. కాలము, ఖండ ౧౭ అక్షరముల కాలము, సంకీర్ణ ౨౯ అక్షరముల కాలము.

౨ మఠ్యతాళము-(|o|) చతు. ౧౦ అక్ష. కాలము, త్రిశ్ర ౮ అక్ష. కాలము, మిశ్ర ౧౬ అక్ష. కాలము, ఖండ౧౨ అక్ష. కాలము, సంకీర్ణ ౨౦ అక్ష. కాలము.

౩ రూపకతాళము-(o|)చతు ౬ అక్షరముల కాలము, త్రిశ్ర ౫ అక్ష. కాలము, మిశ్రజాతి ౯ అక్ష. కాలము, ఖండ ౭ అక్ష. కాలము, సంకీర్ణజాతి ౧౧ అక్షరములకాలము.

౪ ఝంపెతాళము- (|oo) చతు. ౭ అక్ష. కాలము, త్రిశ్ర ౬ అక్ష. కాలము, మిశ్రజాతి ౧౦ అక్షరకాలము, ఖండ ౮ అక్ష. కాలము, సంకీర్ణజాతి ౧౨ అక్షరముల కాలము.

౫ త్రిపుటతాళము- (|oo) చతు ౮ అక్ష. కాలము, త్రిశ్ర ౭ అక్ష. కాలము, మిశ్ర ౧౧ అక్ష. కాలము, ఖండ ౯ అక్షరముల కాలము, సంకీర ౧౩ అక్షరముల కాలము.

౬ అటతాళము. (||oo) చతురశ్రజాతి ౧౨ అక్షరములకాలము, త్రిశ్రజాతి ౧౦ అక్ష.

కాలము, మిశ్ర ౧౮ అక్ష. కాలము, ఖండజాతి ౧౪ అక్ష. కాలము, సంకీర్ణజాతి ౨౨ అక్షరములకాలము.

౭ ఏకతాళము. (౧) చతురశ్రజాతి ౪ అక్ష. కాలము, త్రిశ్రజాతి ౩ అక్ష. కాలము, మిశ్రజాతి ౭ అక్ష. కాలము, ఖండజాతి ౫ అక్షరముల కాలము, సంకీర్ణజాతి ౯ అక్షరములకాలము.

ధ్రువతాళమునకు భరతాచార్యులు, దత్తిళాచార్యులు, ఆంజనేయులును కర్తలు.

మఠ్యతాళమునకు మతంగ మహాముని, అర్జునుఁడు, కోహళాచార్యులు కర్తలు.

రూపకతాళమునకు ఆంజనేయుఁడు, అగస్త్య యాజ్ఞ్యవల్క్యులు కర్తలు.

ఝంపెతాళమునకు నందికేశ్వర, భరతాచార్య, శౌనకులు కర్తలు.

త్రిపుటతాళమునకు రావణ, విధాతృ, శంఖపాలకులు కర్తలు.

అటతాళమునకు బలిచక్రవర్తి, ఇంద్రుఁడు, కుమారస్వామి కర్తలు.

ఏకతాళమునకు సమస్తమైనవారలు కర్తలు.

మఱియు, జాతి (ప్రాణమునకు) ౧౦ లఘువులు కలవు. (౧) మనుష్యలఘువు, ౪ అక్షరములకాలము, (౨) స్వర్గలఘువు, ౩ అక్షరములకాలము, (౩) హంసలఘువు ౭ అక్షరములకాలము, (౪) దేశ్యలఘువు, ౫ అక్షరములకాలము, (౫) చిత్రలఘువు ౯ అక్షరములకాలము, (౬) దివ్యలఘువు ౬ అక్షరములకాలము, (౭) సింహలఘువు ౮ అక్షరములకాలము, (౮) వర్ణలఘువు, ౧౦ అక్షరములకాలము, (౯) వాద్యలఘువు, ౧౨ అక్షరములకాలము, (౧౦) కర్ణాటకలఘువు, ౧౬ అక్షరములకాలము.

జాతుకర్ణ్య గణము— ఇది వసిష్ఠగణమునందలి యొక గణము. ఇందు పదునారు గోత్రములు కలవు. ఇది అత్రిసంతతితోఁ సంబంధము లేనిది.

కాశీయసూత్రోక్తములు, మాత్స్యసూత్రోక్తములు:—

౧ అత్య, ౨ ఉపమన్య, ౩ జాతుకర్ణ్య, ౪ తండి, ౫ దయాలు, ౬ పాటలి, ౭ పూతిమాష, ౮ బాధి, ౯ భ్రిగ, ౧౦ వజ్రపాద, ౧౧ వసిష్ఠ, ౧౨ శంభు, ౧౩ శైవగవ, ౧౪ సంకృతి, ౧౫ సాంఖ్యాయన, ౧౬ సౌమిక.

ఈ జాతుకర్ణ్యగణమునందలి ౧౬ గోత్రములకు ఒకటే ప్రవరరూపము.

వాసిష్ఠ, ఆత్రి, జాతుకర్ణ్య. వసిష్ఠమహర్షి సంతతి సంపూర్ణము.

జాతుకర్ణ్య గోత్రము— వసిష్ఠగణముచూ.

జాతుల వెక్కిరింత— పిట్టపు పేర్లు. రాజ్ఞి యగు క్వీను ఏను (Queen Anne) ఆంగ్లేయులను బరిపాలించుకాలమున నొకప్పుడు రాజకీయచింతాపరులసూయలు, కుట్రలు, కుటిలతలు కొంతవఱకు గల్గియుండెనుసట. వాల్లచే వేసరియసూయలం జెంది స్కాట్లాండు దేశస్థుండగు వైద్యుండొకండు "జాన్ బుల్ చరిత్ర" మను పేరుగ (History of John Bull) నొక పొత్తము రచించెనట. అందు హాస్యరసమున నాఁటి రాజకీయపరిస్థితులు వివరింపఁబడెనట. మఱియు నా గ్రంథకర్తపేరు జాను అర్బత్నాట్ (John Arbuthnot.)

అందు వేర్వేఱు జాతుల కొక్కొక్కపేరిడం బడెను. ఇంగ్లాండునకు జాన్ బుల్ (John Bull) అనిపేరిడి, ఒకరిని నమ్మఁగోరని దూరాలోచన గలదానిగను, విన్నాణములవాఁడియు, దురాధికారమూర్తియు నగు ఫ్రాన్సును లూయిస్ బాబూన్ (Leuis Baboon)గను, స్పానియా (Spain) దేశమును గర్విష్ఠియగు లార్డు స్ట్రట్ (Lord Strutt) గను, నెదర్లాండు దేశమును

ఊపిరి బిగఁబట్టి తానొకయెద్దువలె పెద్దది కాఁగోరిన కప్పవంటి నికొలాస్ ఫ్రాగ్ (Nicholas Frog) గను ఇట్లే మఱికొందఱిని వర్ణించెను.

ఆగ్రంథము రసవంతముగను, వినోదకరముగను నుంట నెక్కుడవ్యాపకమందెను. ఆపేర్లను ఆదేశస్థులకు రాజకీయసందర్భమున వాడుకగా నారంభించెను. పిదప తురుష్క (Turkey) దేశమునకు (Porte) పోర్టియనియు, స్కాట్లాండు దేశమునకు (Mac) అనియు, ఐర్లాండు దేశమునకు Vat అనియు, పారసీక (Persia) దేశమునకు Peacock అనియు, ఆఫ్ఘనిస్థానమునకు ఖాన్ (Khan) అనియు, జపాన్ దేశమునకు జాప్ Jap అనియు, చీనా దేశమునకు Dragon అనియు పేర్లు చేర్పఁబడెను.

జాతులు— కొక్కొశాస్త్రము లేక రతిశాస్త్రమునందుఁ బురుషులు:- ౧ భద్రుఁడు, ౨ దత్తుఁడు, ౩ కూచిమారుఁడు, ౪ పాంచాలుఁడు సను నాల్గు జాతులుగను, స్త్రీలు:- ౧ పద్మిని, ౨ హస్తిని, ౩ శంఖిని, ౪ చిత్రిణి లేక చిత్తిని యను నాలుగుజాతులుగను జెప్పయున్నారు.

జాతేష్టిన్యాయము— జాతేష్టి యన జాతకర్మ లేక బారసాల యని యర్థము. దీనిం జేయునది పిల్లవానితండ్రి యైనను నీకర్మ చేసిన వారిది కాదు, బాలునిది.

ఇం కొకరినిమిత్తం మొకరు చేసినపని కీన్యాయము వర్తించును.

జాతోదకా నది— జప్యేశ్వరమున సంగమించు నైదునదులలో నొకటి. (నైమిశారణ్యము, జప్యేశ్వరము, పంచనదములు చూడుఁడు.)

జాతోదానది— జాతోద్భవానదిచూ.

జాతోద్భవానది— దీనినిప్పుడు జాతోదా యనుచున్నారు. ఇది ఆసాములోని జల్పాయిగురీమండలము, కుచిబీహారు రాజ్యములలోఁ బ్రవహించి బ్రహ్మపుత్రానదిలో సంగమించును. కల్కిపురాణము ౨౨ నందు దీనిప్రశంస కలదు.

జాధిగోత్రము—[illegible]

జానకిగోత్రము- సంకృతిఉపగణముచూ.

జానందరి (జాలంధరి) గోత్రము- శాండిలగణము చూడుఁడు.

జానాయన గోత్రము—జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

జానుకి గోత్రము— ఆత్రేయ గణము చూడుఁడు.

జాన్వాసనము— యోగ శాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలో నొకటి. ఇది ద్వివిధము.

౧. వామజాన్వాసనము - గుదస్థానమునకుఁ గుడిప్రక్క నెడమకాలిమడమ నానించి, కుడిమోఁకాలి నెడమమోఁకాలిపై రానిచ్చి, కుడిమడమను గుదస్థానమున కెడమప్రక్క నానించి, రెండు చేతులు హృదయస్థానమునఁ జేర్చి కూర్చుండుట వామజాన్వాసనము.

౨. దక్షిణజాన్వా :-గుదస్థానమునకు నెడమ ప్రక్కను కుడికాలిమడమ నానించి, యెడమమోఁకాలిని కుడిమోఁకాలిపై రానిచ్చి, యెడమమడమను గుదస్థానమునకుం గుడితట్టు నానించి, రెండుచేతులు హృదయమునఁ జేర్చి కూర్చుండుట దక్షిణజాన్వాసనము. దీనియభ్యాసమున నపానవాయు వూర్ధ్వగతిం జెందునని చెప్పఁబడినది.

జాన్ డో- రిచర్డు రో— **John Doe and Richard Roe.** సంబంధము లేనివారి నిర్వ్యారందెలుపుతటి వాడెడియుక్తి. ఇంగ్లాండులోని Middlese నందు వీరు క్రీ॥ వె॥ ౧౨౨౪ సంవత్సర ప్రాంతమున జీవించియుండినవారు. **Doe** యుద్ధవీరుఁడు. **Roe** నేతకాఁడు. ఇం

ద్రోహకుడు తెగవేసి భేదించుయుద్ధభటుడు రెండవ వాడు కలిపి కూర్చు నేతకాడు.

జాన్ బుల్--**John Bull** సర్వసాధారణముగ యైరోపా దేశమువా రాంగ్లేయుల నీపేరుతో వ్యవహారసంబంధములందు నాడు చున్నారు. ఆంగ్ల దేశమున నాదేశపు సేద్యగాండ్ర (వ్యవసాయము వృత్తిగఁగల జనుల) నాదేశస్థులు జాన్ బుల్ అనివాడుటయుంగలదు. క్రీ. శ. ౧౭౧౨ నుండి వాడుకయం దున్నది.

జాబాలి-- ఈ పేరుగల ఋష్యులు గలరు. ఒకఋషి జాబాలియనంబడినవాఁడు శ్రీరాముని కాలమున నుండినవాఁడు. ఈతఁడు నైయాయికుడును, నాస్తికుఁడు (దేవుఁడు లేఁడని తలంచువాఁడు) నైయుండినట్లు గన్పించెడిని. మఱియొక జాబాలి జాతకర్ణి శిష్యుఁడు. ఈతని యాశ్రమము నర్మదానదీతీరమున (ఇప్పటి జాబాలిపురము జబ్బల్పూరున) నుండెను.

జాబాలిగోత్రము-- జమదగ్ని వత్స ఉపగణము చూడుఁడు.

జాబాలి గోత్రము-- వీతిహవ్య లేక యాస్కగణము చూడుఁడు.

జాబాలిగోత్రము--కుశికగణము చూ.

జాబాలిపురము -- ఇప్పుడు జబ్బల్పూర్ అనుచున్నారు. నర్మదానదీతీరము. తొల్లి యిటనుండిజాబాలిమహర్షి యొక్క ఆశ్రమప్రాంతమగుట నామహర్షి పేరం దనరుచున్నతావు.

జాబూలు-- జడలబట్టలు చూడుఁడు.

జామదగ్న్యుఁడు-- జమదగ్ని కుమారుఁడు. పరశురాముని జామదగ్న్యుఁ డనెదరు.

జామాల్య గోత్రము-- జమదగ్ని ఉపగణము చూడుఁడు.

జామికాయలపత్తి-- కాంబోడియాపత్తి వ్యవసాయము చూడుఁడు.

జామిట్రికల్ ఆప్టిక్సు-- ఆప్టిక్సు చూ.

జామిచెట్టు-- జామిచెట్టాంధ్రదేశమున సుప్రసిద్ధమగువృక్షము. పలుతావులందుఁ బైరు చేయఁబడుచుండునది. నీటిపాఱుదలసౌకర్యము గలచోట జామితోటలు వృద్ధినొందును. లా. **Gsidum Puryava.** ఆంగ్ల. **Guava tree.** సం. అమృతఫలవృక్షః. జామిచెట్టు ముఖ్యముగ పండ్లకై పెంపఁబడుచుండును. ఇందు పెద్దపండ్లు, పరిమళముగల పండ్లు, రుచిగల పండ్లు గలది ఉత్తమజాతిగను, చిన్నపండ్లుగలది అధమపు జాతిగను నెంచఁబడుచున్నది. మఱియు పండు నందు గింజలు తక్కువగా నుండునది శ్రేష్ఠముగ నెంచఁబడెడిని. మొత్తమున జామిపండు లోనిరంగు ననుసరించి యెఱ్ఱజామి యనియు, తెల్లజామియనియు ద్వివిధముఖ్య భేదజాతులం గల్గియున్నది. ఎఱ్ఱజామియందు పండు సగాపండినతోడి వగరుఁదన మధికముగ నుండును.

జామిపండు చలవచేసి, గురుత్వముగ నుండి, ఎక్కిళ్ళు నివారించును. మూత్రము వెడలఁజేయును. వాతము నుద్రేకింపఁజేయును. అధికముగఁ బుచ్చుకొనిన జ్వరము గల్గించి అజీర్తిని రేఁపును. దీనికి సోపు, అనుములు విఱుగుడు.

జామిపువ్వునందు త్రిదోషములను శమింపఁజేసి నేత్రరోగముల నడంచుగుణము కలదనియు, జామిఆకులుగాని, వేళ్లుగాని, రసము లేక కషాయము గాని, అగ్నిమాంద్యమునడంచి శీఘ్రవిరేచనములంగట్టి కలరాలోని వాంతి, విరేచనముల నాఁపి పండ్లనొప్పు, చిగుళ్ళవాఁపుల నడంచి వ్రణములను, గాయములను మాన్పి గంజాయి మత్తునుండి తెల్విగల్గించు ననియు, పచ్చిజామికాయలరసము లేక కషాయము శీఘ్రవిరేచనములను కట్టుననియు, నధికముగఁ బుచ్చుకొనిన మలబద్ధము గల్గించు ననియుం జెప్పఁబడినది.

జామిచెట్టుపేరున గులాబీ జామి యను

వేఱొకజాతి కలదుగాని అది దీనితో సంబంధము కలది కానేరదు. (గులాబీజామిచెట్టుచూడుఁడు)

జాయంటు టెనెన్సీ— వాణిజ్యసంబంధపరిభాషాపదము Joint Tenancy. ఒక భూమిని సేద్య మొనర్చుటకుఁగాని, ఒకగృహమును నివసించుటకు వ్యాపారాదికార్యములం జరుపుకొనుట గాని కొందఱు సాముదాయికముగ (Joint) తీసికొని, అందఱు సమానముగను సాముదాయికముగను అనుభవించుచుంటె దాని కీపేరు వరించును.

జాయంట్ స్టాక్ కంపెనీ షేర్ డిబెంచర్ (Joint Stock Company Share Debenture)— కొంతమంది కొంతధనముం బ్రోగు చేసి దాని నుమ్మడిగా నుంచి, దానిమూలమున నేది యైన నొకపనిం జేయ నేర్పఱచుకొని, దాని వలన వచ్చినలాభముగాని, నష్టముగాని, పంచుకొనుట కేర్పాటులం జేసికొనినచో దానికి Joint Stock Company అని పేరు.

దానియందు వారందఱును Share holders అనంబడుదురు. అం దొక్కొక్క రిడిన ధనము, వంతులమేరకు Share అనంబడును. దానియొక్క ఆదాయమునుండి వ్యయముం దీసి వైచినపిదప మిగిలిన ద్రవ్యమును (లాభము) Profit వాటాదార్లు పంచుకొందురు.

ఇట్టి సంస్థను గొంతమొత్తమునకు లిమిటెడ్ Limited Stock గా రిజిస్టరు చేయించుకొన వచ్చును. అట్లైతే ఆకంపెనీకి నష్టము వచ్చె నేని ఆసంఘమందు వాటాలుగా నుంచఁబడిన మొత్తమునకే తప్ప వాటాదార్ల ఇతరాస్తుల కానష్టము బాధింపకుండును. దీనికి Joint Stock Company Limited అనియుందురు. ఇందలివాటా లందఱునువాటాలవెంబడిన్యాయముగా పంచుకొనువాటాలుగ నుండినముండును.

ఈ వాటాలయం దింకను భేదములు కలవు. తొలుదొలుత నీసంస్థనుగూర్చి శ్రమపడినవారికిఁ గొన్ని కంపెనీలయందుఁ గొన్ని వాటాలనుచితముగనో తక్కువప్రతిఫలమునకో ఏర్పాటు చేసి యుంచఁబడును. వాట్లకు Founders' Shares అని పేరు. మఱికొన్ని సంస్థలందు Preference Shares అని యమ్మఁబడును. ఈ వాటాలం గల్గియున్న వారలకుఁ దక్కిన యితర వాటాదారు లందఱికన్నను ముందుగ నియమిత మైనసంఖ్యచొప్పున వాటా రాఁబడిమొత్తముం బంచియిచ్చి, శేషించిన ఆదాయమును తక్కిన సాధారణపు వాటాదారులకుం బంచి యిత్తురు. వీరి కీయఁబడునది నూటి కింత యని నియమితమై యుండును. ఇంకను డిఫర్డు Deferred Shares అని కొన్ని యుంచఁబడును. ఆ షేరుహోల్డరునకు పైవా రందఱకుం జెల్లిన పైని మిగిలిన లాభశేషమునే పంచి పెట్టుదురు. ఇది యొకసంస్థయందు వాటాల (Shares) విధానము.

మఱియు డిబెంచరనిన Debenture అప్పు అని యర్థము. ఇంకను కంపెనీ మొదట నిర్ణయించుకొనినదానికన్న నెక్కువవ్యాపారముగాని ఎక్కువ పనులం గాని, చేయ నిర్ణయించుకొని కొంతమొత్తమునుఋణముగా తీసికొనవచ్చును. ఆ ఋణము వాటాలమూలముగాఁ దీసికొన వచ్చును. ఆవాటాలకు Debenture Shares అనియు, ఆవాటాదార్లకు Debenture Share holders అనియును పేర్లు. వారు నిర్ణీతమగు వడ్డీని నియమితకాలమున వారు బదులిచ్చిన సొమ్ము తీరుమానమునకును నర్హులు.

ఈడిబెంచరులలోఁ గొన్నిటికిఁ గొంతతనఖా ఆస్తిపై పూచీ, హామీ యుండును. కొన్ని వాటాలు తనఖా లేక కంపెనీవారివాగ్దానము పైననే ఆధారపడియుండును.

జారమాత్స్యగోత్రము—నిధృవగణము చూడుఁడు.

జారు (Czar)—జ్సార్ చూడుఁడు.

జార్డన్ నది(యోర్డానునది)—పాలస్తీనా దేశపు నది. క్రైస్తవులకుఁ జాల పవిత్రమగు నది. హెర్మన్ పర్వతమున జనించి, గలిలీ సముద్రము(సరస్సు)నం జేరుకొని తిరుగ నవ్వలికొననుండి వెలువడి నడచి డెడ్సీయందుఁ జేరుకొనును. రెండువందలమైళ్ళ పొడవు గలది. ఇందనేకోపనదులు చిన్న చిన్నవిచేరుకొనును.అందు యార్మక్, జబ్బోక్ అనంబడునవి ముఖ్యములు.

జార్డ బాదము—బాదము చూ.

జార్దా పరిశ్రమ— (Zarda making) ఈ పరిశ్రమ పంజాబు దేశమునం దధికముగఁ గలదు. ఉత్తర హిందూస్థానపు దేశములం దించుకగానన్యోడిని. పంజాబునందు బొంబై రాజ్యమునను దీనివాడుక యధికముగఁ గలదు. దీనిం జేయుటకు హింగ్లీతమాక్ అనంబడు పొగాకు వాడఁబడుచున్నది. ఇందుఘాటు చాల తక్కువగా నుండును. దీనిని రెండు విధములుగ జేయుచున్నారు.

పొగాకునుండి కాడలం బూర్తిగఁ దీసివైచి కుండయందు పన్నీరునం దుడికించుదురు. మంట చాలసన్నముగ, నగ్గివేడితక్కువగ నుంచుదురు. ఆనీటిని పరిశుభ్రవస్త్రమునందు వడియఁగిట్టి (అనఁగా చిక్కనికషాయము) యెండింతురు. గట్టిపడునదనున దానియందు బంగారువనికు రేకులుగాని,వెండివరకు రేకులంగానిచేర్చికల్పుటయో పైనఁజుట్టుటయో యొనర్తురు. కొందఱుసుగంధ ద్రవ్యములంగూడచేర్తురు.ఇదిఉత్తమజాతిజార్దా.

ఆపొగాకు నుడికించి దానినినూరి కల్కి ముద్దవలె నొనర్చి దానియందు వెండి, లేక బంగారువరకులం జేర్చికలిపి యెండించి వాడుదురు. ఇది రెండవ రకపు జార్దాయని చెప్పఁబడుచున్నది.

జాలకి—ఈతఁడు త్రిగర్తులలో నొకఁడు. భారతసుశర్మచేతిక్రింద నున్నవారిలో నీజాలకి ముఖ్యుఁడు. ఈత్రిగర్తుని యాయుధజీవిక సంఘముతో కొండోపరథుఁడు, దాండకి, క్రోష్టుకి, జాలమాణి, బ్రహ్మగుప్తుఁడు నను నీయార్వురయాయుధజీవికసంఘము కలసియేయున్నది.

వీ రందఱును కురుక్షేత్ర సంగ్రామమునఁ బాండవులతోఁ బోరిరి.

జాలంగినది— తొల్లింటిపేరు జాహ్నవి. ఇదియు, భాగీరథి యనంబడు గంగానది శాఖయుఁ గలిసి హుగ్లీనది గ్గునది.

జాలంధరపురము— ఇప్పుడు జలందరనంబడుచు పాంచాల దేశమునందున్న పురము. (సైన్యస్థానము)త్రిగర్త దేశముచూ. దీనిప్రశంస పద్మపురాణమున ఉత్తర. ౫౧ యందుఁ గలదు.

జాలంధరబంధ ముద్ర-యోగాభ్యాస విధానమునఁ జెప్పఁబడిన వింశతి ముద్రలలో నొకటి.

మెడను కుదియించి గడ్డమును కంఠమునకు నాలు గంగుళముల దిగువగా వక్షస్థలమున కానించుట జాలంధరముద్ర యనంబడును.

ఈయభ్యాసమువలనషోడశాధారములందలి చక్రములు మూయఁబడి కుండలినీప్రబోధమగునని చెప్పఁ బడినది. ఈ సందర్భమున షోడశాధారములన- ౧ అంగుష్ఠము, ౨ ఊరువు, ౩ కంఠము, ౪ గ్రీవ, ౫ గుల్ఫ, ౬ జాను, ౭ నాభి, ౮ నాసిక, ౯ బ్రహ్మరంధ్రము, ౧౦ భ్రూమధ్యము, ౧౧ మూర్ధ్న, ౧౨ లంబికా, ౧౩ లలాటము, ౧౪ లింగము, ౧౫ సీవని, ౧౬ హ్నది యని యెఱుంగునది.

జాలాశాఖ క్షత్రియులు— క్షత్రియకులము చూడుఁడు.

జాలి— ఆంధ్రభాషా సాంప్రదాయార్థ పదము. చిన్నజాలుచిక్కుసంచి. దీనియందు ద్రవ్యముంచుకొని మొలత్రాటికి వ్రేలాడఁదీయుదురు. ఇది చిన్నసంచియైయుండుం గాన విస్తారము ద్రవ్యము పట్టదు. దీనికి కనికరమని యర్థము కాదు.

జావంశ గోత్రము—శండిల గణముచూ

జావాద్వీపము (యవద్వీపము)—ఇది ఓసీనియాయందలి ద్వీపములలో మలేశియాద్వీప సమూహామునకుం జెంది యందలి సుండాద్వీపములలోనిదైయున్నది. దీనితొల్లింటి పేరు యవనద్వీపమై యుండెనని కొందఱు పోల్చుచున్నారు. కాని, నిదర్శనము లింకను బూర్తిగ దొరకుటలేదు. ఈజావాద్వీప మేఁబది వేల మైళ్ళకన్న నధిక మగు వైశాల్యము కలదని చెప్పఁబడినది. దీనికిని, సుమత్రాద్వీపమునకును నడుమగల జలసంధికి సుండాజలసంధి యనిపేరు. ఈ ద్వీపము లన్నియు నిండియనోషనునకుఁ జెందినవిగ నుండును.

ఈద్వీపమునఁ బర్వతములు విస్తారముగఁ గలవు. అందు నలువది యగ్నిపర్వతములుగ నున్నవి. భూమి మిగుల సారవంత మైనది. ధాన్యము, చెఱకు, మిరియములు, కాఫీగింజలు, చింకోనా తోఁటలు, కొంతవఱకుఁ గొబ్బరి తోఁటలు చక్కఁగాఁ బెరుగు చున్నవి.

ఈ ద్వీపసముదాయమునందు జావాద్వీపమున జనసంఖ్య అధికముగాఁ గన్పించును. క్రీ. శ. ౧౮౮౩వ సంవత్సరమునఁ గల్గిన గొప్ప భూకంపము,సుండాజలసంధియందుఁగల్గి మిగుల భయంకరముగానయ్యెనని ప్రతీతి. ౧౮౮౩ లోఁ గల్గిన గొప్పఅగ్నిపర్వతోద్రేకము,చాల భయంకరమై గొప్పనష్టముం గల్గించెనని నేఁటికిని జెప్పుకొనుచుందురు. ఆధ్వని సుమత్రాద్వీపములోనివారికిఁగూడ వినంబడెనఁట. క్రాకటోవా యనుద్వీపము భూకంపమునకుం జెదరి భిన్నమైనదని చెప్పుదురు.

జావాద్వీపమున డచ్చిప్రభుత్వమునకు బటేవియారాజధాని. మనదేశమున బటేవియాపుర ప్రాంతములనుప్రసిద్ధమైన జాతినారింజవిత్తనముం దెంచి యభివృద్ధిపఱచి యున్నారు. వాటికిం దొలుదొలుత బటేవియానారింజ యని పేరుండి, రానురాను బత్తాయినారింజ యనం బరఁగుచున్నది. బటేవియాపట్టణము గొప్ప వర్తకస్థలము. ఇచటికిం గతిపయదూరమునం గల బోగోర్ (డచ్చిభాషలో Buitenzorg)పురము. డచ్చి గవర్నరుజనరలుగారి నివాసము. కాని, ప్రభుత్వ కార్యాలయములు బటేవియాయందే యున్నవి. జయిటన్‌జోర్గిన బహిరంగ కార్యాచరణమని యర్థము.

జావాద్వీపమున సురకర్తయనియు, యోగ్యకర్త యనియు రెండు స్వదేశస్వతంత్ర సంస్థానములు కలవు. ఇవి మహమ్మదీయాక్రాంతములై సుల్తానులచేఁ బాలింపంబడుచున్నవి. వీ రిర్వురు డచ్చిప్రభుత్వమువారి రక్షణయం దున్నవారు. ఇంకను సుఖభూమి యనియు, బందూంగ్ అనియు,గారూట్ అనియు,సురాభయ యనియు కొన్ని పురములు సుప్రసిద్ధములు కలవు. ద్వీపము పొడవునను నినుపదారి కలదు. సమరంగ్ అను నది వర్తకస్థలమై యున్నది. సురాభయపురమున కెదురుగ దీనికిం జెందిన మధుర ద్వీపము చాల పెద్దది కలదు.

హిందూమతము, మహమ్మదీయమతముఁ గూడ నిందు వ్యాపించి యున్నవి.

జావా (యవ) ద్వీపమున నర్జునునింగూర్చిన దురభిప్రాయము—

అర్జునుఁడు భరతదేశస్థుఁడు, క్షత్రియుఁడు. ఇంద్రాంశమునఁ గుంతీదేవియందుఁ బాండు మహారాజునకుం బుత్రుఁడుగ జన్మించినవాఁడు.

పాండవమధ్యముఁడు. గొప్పవిలుకాఁడు. శ్రీకృష్ణునకు మేనత్తకొడుకు. ద్రౌపదీదేవియే కాక ఉలూపి, చిత్రాంగద, సుభద్ర మొదలగుభార్యలింకను నీతనికిం గలరు. భారత మంతయు నీతనింగూర్చి చక్కఁగ వివరించెడిని.

ఈతఁడు జావా (యవ) ద్వీపమున కేల యేఁగవలసివచ్చెనో తెలియదు. వెళ్లెనని చెప్పిన గ్రంథమును లేదు. ఐనను జావాద్వీపమున నీ మహాశయుని కనర్హమగు నొక దురభిప్రాయము వ్యాపించియున్నది. దాని కేయాధారముఁ గానరాకున్నను, జావాద్వీపమున నాదుశ్చరిత్రి నాటకము లాడుచున్నారు.

ఒకకాలమున జావాద్వీపమునందు 'పనాంగి యం' గనుపేరుగల పురాతనరాజ్య ముండెడి దఁట. దానిని భూరిశ్రవుండను భూపతి పాలించుచుండెనఁట. ఆయన గొప్ప బలవంతుఁడును, గొప్పసైన్యములం గల్గినవాఁడును, అర్జునునకు వెరియునె యుండెనఁట. ఆయన కనురాగవతి యగు అంగ్రహిణి (దేవి) రాణియఁట. ఆమె మహాపతివ్రతయఁట. చాలసుందరగాత్రియఁట. ఒకతఱి నాభూపతి కోటయందు లేనితఱి,నర్జునుఁ డామెయందు బద్ధానురాగుఁడై యంతఃపురము ప్రవేశించె నఁట. ఆమె యాతని గద్దింప, నాతఁ డామెను బ్రతిమాల మొదలిడె నఁట. వారించి లాభము లేక యాసాధ్వి యవ్వలం బడి కోటబురుజు నెక్కి యవ్వలి కందకమునఁ బ్రాణత్యాగ మొనర్చుకొనెనఁట. కాని, దైవవశమున నామె పాతివ్రత్యమహిమవలన నెత్తురున్నగల నేలపయిం బడి భూమియందుఁ గ్రుంగి యొకచక్కని పూలచెట్టుగ జన్మించి మిక్కిలి సొగసైన పూలం బూచునదిగా వెలసెనఁట. ఆచెట్టు నిక్కాలమున సైతమామె పేరుననే "అంగ్రిహిణి" యని వాడుచున్నారు. ఆ నాటకమును మహాప్రీతితోఁ జూచుచుందురు.

జాస్పర్ (Jasper)- ఇది Selicaయొక్క Impure form అని చెప్పంబడిన రత్నము. దీనిని రసాయనశాస్త్రజ్ఞులు "It consists of an intimate mixture of quartz and red and yellow iron oxides or clay" అని వివరించి యున్నారు. కాని Opaque గా నుండిన Mineral అనంజెల్లును. అలంకారరూపము గలది. దీనిని గ్రీకు లెఱింగి యుండిరిఁట.

జింకురేకులు — కట్టుగోలుడ్డు ఐరన్ రేకులు చూడుఁడు.

జింగోయిజమ్ (Jingoism) — తమ స్వదేశముంగూర్చి పొగడుకొనుటయందుఁ దమ యుద్ధసామర్థ్యము నెప్పటికప్పుడు సిద్ధమై యుండుటయందు పరదేశస్థులను వంచనయొనర్చుశక్తి మొదలగు లక్షణయుక్తమగు తలంపు.

జిగటవిరేచనములు- ఆమాతిసారము చూడుఁడు. అమీబా చూడుఁడు.

జిగెన్నొచిస్ (Gegenochein)— జోడియాకల్లైట్ చూడుఁడు.

జిగాత్ దేవాలయము— ఉర్ పట్టణమునందలి చంద్రుని దేవస్థానము చూడుఁడు.

జితాష్టమి --అశ్వయుజమాసమున బహుళాష్టమి కీపేరు కలదు. జీమూతవాహనపూజ లొనర్తురు. ఇది స్త్రీలకుఁ బుత్త్రప్రదము, సౌభాగ్యప్రదము నని చెప్పంబడినది. సాయంకాల ప్రదోషసమయమునఁ బూజింతురు. ఇది ఉత్తర దేశములం దాచరింపంబడుచున్నది.

జినబోధిసత్త్వుఁడు — దిఙ్నాగాచార్యుఁడు చూడుఁడు.

జినికోక్రసీ (Gynaecocracy)— గ్రీకుభాషాపదజన్యము. స్త్రీలే పాలించుచు నధికారిణులై యుండువిధానము, లేక తత్కాల.

జిబిలిక చెట్టు— లా. Sida Spinosa లేక Sida Alba. సం. గాంగేరు, గాంగేరుకీ, నాగబలా, గవేధుకా, గవేశకా, హ్రస్వగవేధుకః, భల్లపుచ్ఛీ, ఖరవల్లవికా.

దీనిఆకులరసము, అంతకన్న బలముగ సమూలరసము, లేక కషాయ మగ్నిమాంద్యము నడంచి జఠరదీప్తిం గలిగించి బలము, వీర్యపుష్టి గలిగించునని చెప్పఁబడినది.

జిబ్రాల్టరు— స్పానియాదేశపు దక్షిణ భాగమున నొకతాతికొండపై సముద్రములోనికిఁ జొచ్చుకొని వచ్చినటు లుండు దుర్గమును, దానికింజెందిన చిన్న గ్రామమును. ఇది బ్రిటీషు వారి సైన్యస్థానమై యున్నది. దీనికిని స్పానియా దేశపు భూమికిని నడుమ ఒకటిన్నరమైళ్లి పొడవును, అరమైలు వెడలుపుంగల భూసంధి భాగము కలదు. ఈసైన్యదుర్గమున బ్రిటిషు వారి శతఘ్నిదళము మధ్యధరాసముద్రమునందలి యోడలం గాచుచుండును. ఇట గొప్ప యోడలు దరిఁజేర వసతులుకలవు. ఇందు మిడిటరేనియన్ ఫ్లీటు అనంబడు నావికానముదాయ మున్నది. జిబ్రాల్టరునకును ఆఫ్రికా ఉత్తర భాగమునకును నడుమనుండు జిబ్రాల్టరుజలసంధి మధ్యధరాసముద్రమును పశ్చిమమునఁ గల అట్లాంటిక్కు-మహాసముద్రముతోఁ గలుపును.

జిమ్నాసాఫీ (Gymnosophy) — స్వార్థత్యాగ హఠయోగ కష్టజీవులను Gymnosophists అనెదరు. ఆ కల.

జి (G) అక్షరమునకుం జెందిన క్రైస్తవపురుషనామములు—

Gabriel హీబ్రూనామము. Hero of God అనియర్థమిచ్చు దేవదూతపేరు.

Galahad ఇంగ్లీషుపేరు. ఒకగొప్ప ఆంగ Knight పేరు.

Galloway నవీనకల్పితము. ఇందు Gallo అనిన Cock అని (లాటిన్) అర్థము. ఈ నామము స్కాట్లాండు దేశమున నెక్కువ ప్రచారమునం దున్నది.

Gamaliel హీబ్రూనామము. God is Recompencer అనియర్థము.

Garden నవీనకల్పితనామము.

Garnet నవీనము. Health & Happiness అనియర్థము.

Garrard నవీనకల్పితనామము.

Garratt ట్యూటానిక్కు-నామము. Firm Spear అనియర్థము.

Gascoigne, Gasgoigne నవీనకల్పిత నామము.

Gaspar, Gaspard ఫ్రెంచినామము. Treasure master అనియర్థము.

Gathorne (ఉచ్చారణ Gaythorne అని) నవీనకల్పితనామము.

Gavin, Gawain సెల్టిక్కు-నామము. Hawk of battle అనియర్థము. స్కాట్లాండు దేశమున నెక్కువప్రచారమునం దున్నది.

Gay నవీన కల్పితనామము.

Gellibrand ట్యూటానిక్కు- నామము. Warring sword అని యర్థము.

Geoffrey, Godfrey ట్యూటానిక్కు-నామము. God's peace అని యర్థము.

George ఇంగ్లీషుపేరు. ఒకఋషిపేరు. చక్రవర్తుల కనేకుల కీపేరుకలదు. దీనిజర్మనురూపము Georg, ఫ్రెంచిరూపము Georges. ఇది గ్రీ భాషయం దాది నుత్పత్తి యయ్యెనందురు. దీనినుండి కల్గినముద్దుపేరులు Georgie, Geordie అనునవి.

Gerald ట్యూటానిక్కు-నామము. Spear power అనియర్థము.

Gerard ట్యూటానిక్కు నామము Spear firm అనియర్థము.

German, Germaine లాటినునామము.

Gervais, Gervase ట్యూటానిక్కు నామము. Eager for war అనియర్థము.

Gilbon ట్యూటానిక్కునామము. Bright Pledge అనియర్థము.

Gibson నవీనము.

Gideon హీబ్రూనామము. A Braker అని యర్థము.

Gilbert, Guilbert ట్యూటానిక్కుపదము. Bright Pledge అనియర్థము, Gill అని ముద్దుపేరు.

Gilchrist సెల్టిక్కు నామము. Servant of Christ అని యర్థము.

Giles గ్రీకుపదము. ఇది St. Giles ఋషి యొక్క పేరు. ఈతఁడు అంగవికలులను, యాచకులను రక్షించుమహాత్ముఁడు. Little Goat అని యర్థము.

Gledhill, Glencairn, Glyn నవీననామములు. (Glencairn స్కాచిదేశపుపేరు.)

Goddard ట్యూటానిక్కు నామము. Divine firmness అని యర్థము.

Godfrey (see Geoffrey)

Godolphin (ఉచ్చారణ God-Olphin) నవీనము.

Godric ట్యూటానిక్కు నామము Divine King అని యర్థము.

Godwin ట్యూటానిక్కునామము Divine friend అని యర్థము.

Gordon నవీనము. ఇంగ్లాండు, స్కాట్లాండు లందు ప్రచారము కలదు.

Gowran స్కాట్లాండు దేశపుపేరు.

Graham, Grahame, Graeme (ఉచ్చారణ Grame అని) నవీనము.

Grant, Granville నవీనములు.

Gregorey గ్రీకుమాట. ఇటలీలో ప్రచారము కలదు. పెక్కండ్రు Pope దేశికు లీపేరు గలవారు.

Grenfell నవీనము.

Greville (ఉచ్చారణ Grev-vl అని) నవీనము.

Greffitte లాటినునామము. Ruddy అని యర్థము.

Grosvenor (ఉచ్చారణ Grovener అని) నవీనము.

Gunther ట్యూటానిక్కు నామము. warrior అని యర్థము.

Gussie (see Augustus)

Gustav, Gustave, Gustavus ట్యూటానిక్కు పేరు. Goth's staff అని యర్థము. స్వీడను దేశపు రాజులలో నల్వురకీపేరు కల్గియుండెను. తొలుత Gastavus Vasu అను దేశభక్తునిపేరు.

Guthlac ట్యూటానిక్కు నామము. క్రీ. శ. 699సం॥ చనిపోయినబికఋషి. St. Guthalac పేరు. ఈతఁ డాంగ్లేయుఁడు.

Guy, Guido సెల్టిక్కు నామము. One with sense అని యర్థము. ఇదియే ఫ్రెంచి నామము. Leader అని యర్థము.

Gwilym వెల్షునామము.

Gwydyr వెల్షు నామము. Watchful అని యర్థము.

Gwyn వెల్షు నామము. Blessed అని యర్థము.

జి (G) అక్షరమునకుం జెందిన క్రైస్తవస్త్రీల నామములు—

Gabrielle హిబ్రూపదము. దేవునిశూరురాలనియర్థము. Gabriel యొక్క స్త్రీవాచక పదము.

Genevieve, Guinevere లాటిన పదము. తెల్లకెరటమని యర్థము. ఫ్రెంచివారు పారిస్ పట్టణరక్షకురాలగు నొకయువతి.

Georgiana, Georgina, Georgine, Georgette గ్రీకుపదము. సేద్యకురాలని యర్థము. George యొక్క స్త్రీవాచకపదము. దీనినుండి కలిగిన ముద్దుపేరు Georgie.

Geraldine, Giralda, Geraline ట్యూటోనిక్కు పదము. బల్లెపుబలమని యర్థము.

Germaine, Germana లాటిన్ పదము German యొక్క స్త్రీవాచకపదము.

Gertrude, Gertuda ట్యూటోనిక్కు పదము. నిజమగు బల్లెపుయువతి యని యర్థము.

Ghetal ట్యూటోనిక్కు పదము. Goath జాతివనిత యనియర్థము.

Ghita, Greta ట్యూటోనిక్కు పదములు. ముత్యమని యర్థము.

Geft ట్యూటోనిక్కు పదము. బహుమాన మని యర్థము.

Gillespie స్కాచిపదము. మతగురువునకు (Bishop) దాసురాలని యర్థము.

Gladys, Gwladys, Gladwys లాటిన్ పదము. ఆశ యని యర్థము.

Glorianna ఉత్పత్తి తెలియదు. గౌరవము, చూడ నింపుకూడ నని యర్థము.

Glycere, Glycerine గ్రీకు పదము. మాధుర్యమని యర్థము.

Godiva ట్యూటోనిక్కు పదము. దేవుం డొసంగిన బహుమానమని యర్థము.

Grace, Gratiana లాటిన్పదము. కటాక్షమని యర్థము. దీనినుండి కలిన ముద్దుపేరు Gracie.

Griselda, Grizel ట్యూటోనిక్ పదములు. జాతివంటి శూరత యని యర్థము. దీనినుండి కల్గినముద్దుపేరులు Grissel, Grisell స్కాట్లండు దేశమున గొప్పధైర్యసాహసకార్యములొనర్చిన వీరవనిత యగు Lady Grizel Cochrane పేరు.

Gundreda ట్యూటోనిక్కు పదము. యుద్ధపుసలహా యని యర్థము.

Gwendoline, Gwendolen, Guendolen, Gwendeline, Gwendolina సెల్టిక్ పదము. తెల్లని నుదురని యర్థము. దీనినుండి కల్గిన ముద్దుపేరులు Gwen, Gwennie.

Gwenllian సెల్టిక్కు పదము. తెల్లని ఫాలముగల పువ్వని యర్థము.

Gwynedd వెల్షుపదము. స్వర్గమనియర్థము.

జియాలోజీ (Geology)—భూమిని దాని యొక్క పైపొరలం బరిశీలించి దానియందు వేర్వేఱుతావులంగల వేర్వేఱుపదార్థములం బరిశీలించియెఱింగి దానిచరిత్రములంగ్రహించు కల.

Mineralogy, petrology ల జ్ఞానము వలన భూమియందున్న మినరల్సు ఱాళ్లను బోల్చగలుగుచున్నారు.

Structural Geology లేక Tectonic Geology వలన పొరలసంబంధములం దెల్పుచున్నారు.

Physical Geology లేక Dynamic Geology వలన అగ్నిపర్వతముల చర్యలు, భూకంపములు మొదలగు విడ్డూరముల చర్యల నెఱుంగనగును.

Historical Geology లేక Strate Graphical Geology వలన సృష్టి (భూమి

యొక్క- ప్రారంభదశ) మొదలు మనుష్యుల చరిత్రవఱకుంగల సంగతులు తెలియుచున్నవి. జంతువులు, వృక్షములు మొదలగువాట్లవలన నీజ్ఞానము చక్కఁగాఁ బరీక్షకు లోనై తెల్పుచుండును.

ఇంతవఱకు పాశ్చాత్యపరిశీలనవలన భూమి ప్రారంభమునుండి ఇంతదనుక (ఇరువదియవ శతాబ్ద మధ్యభాగము) ౧000000000 మొదలు ౨000000000 సంవత్సరములవఱకును కాలము గతించినట్లు తలంపఁబడుచున్నది.

జియుజిట్సువిధానము--ఇది జపాన్ దేశమునందలి యభ్యాసవిధానము. తాను నిరాయుధుఁడై యున్నను శత్రువుపై నెదుర్కొని కలహింపఁగల పద్ధతి. దీనిని Offencive, Defencive విధానములుగఁ గూడ నేర్పిరి. ఆదిని గొందఱు దీని నెఱింగి రహస్యముగ నుంచుచుండిరఁట. రానురాను, జాతీయ శారీర వ్యాయామస్థితినందిన ఆర్మీ, నావీ, పోలీసు ఉద్యోగులకు మార్గదర్శకమైయున్నది.

ఇందు స్త్రీలకు పురుషులకుంగూడ భేదవిధానములు కలవు. దీనిని Japanees method of offence and defence without weapons in personal encounter అనెదరు.

జియోగ్రాఫీ (Geography)-(భూగోళ శాస్త్రము). భూమియందలి ప్రజలు,పురములు, నదులు, పంటలు, మార్గములు, పర్వతములు, అడవులు, సరస్సులు మొదలగు మనుష్యోపయోగవిధానముకలది. భూగోళశాస్త్రముచూ.

జియోగొనీ (Geogony)— గ్రీకుచిపద జన్యము. భూమియొక్క-పౌర లెట్లేర్పాటైనవో తెలుపు కల.

జియోగ్నోసీ (Geognosy)- ఫ్రెంచి భాషాపదజన్యము. భూమియందు శిలలుండు, తావులు, వాట్ల పరిమాణవిధానములం దెల్పుకల. ఇది యొక భూభాగముయొక్క- Geology యనందగును.

జియోజెనీ (Geogeny)- ఫ్రెంచిపద జన్యము. భూమియొక్క- పొరలు, వాట్లవిధానము, అందుండు పదార్థముల విధానముం గూర్చిన కల.

జియోట్రోపిజమ్ (Geotropism)— వృక్షములయొక్క- వేళ్లు (మూలములు) నీటివైపు లేక చెమ్మవైపు జను లేక ప్రాఁకుచుండు నను నమ్మకము.

జియోడేసీ సర్వే (Geodesy Survey) ఇది రైల్వేలైనులు మొదలగువాటినిం గొలుచుట కుపయోగించెడిని. పొలములం గొలుచు సర్వే వంటిది గాక పొడవునను త్రికోణాకారముగఁ గొలుచుచుంబోయి లెక్కించుదురు. మూలల లెక్క- యిందు ప్రధానము. ఇది సర్వేలోని ఒక భాగమే.

జియో థెర్మోమీటరు (Geothermometer)-భూమియందలివేఁడిని వేర్వేఱులోఁతులయం దెట్లుండునో ఎఱుంగుటకు సాధనము లేక పరికరము.

జియోనొమీ (Geonomy)—భూనిర్మాణ ధర్మములు, విధానములుఁ దెల్పుకల.

జియోమేటర్ (Geometer)- Moths, cater pillars మొ॥ నడకలుగల జీవరాసులనుగూర్చిన కల.

జియోమెన్సీ (Geomancy)— ఫ్రెంచి భాషాజన్యపదము. భూమిపైఁగానిపలకపైఁగాని కాగితముపైఁగాని, గీతలు, నంకెలు, చుక్కలు మొదలగువానిమూలమున భవిష్యత్ఫలములం దెలుపు కల.

జియోలోజీ (Geology)— శాస్త్రములు చూడుఁడు.

జియోసెంట్రిక్ సిస్టమ్ (Geocentric system)— గ్రహణములు చూడుము. భూమధ్య సిద్ధాంతము చూడుము. కోపర్నికస్ పండిత సిద్ధాంతము చూడుము.

జిర్కోనియమ్ (Zirconium)— ఇది Mettallic element అని చెప్పఁబడినది. దీని Chemical symbol Zr. అనియు, Atomic weight G1 అనియు, Atomic number 40 అనియుఁ జెప్పఁబడినవి.

జిల్లేడు చెట్టు—లా. Asclepias-Gigantea లేక Calatropis Gigantea ఇం. Gigantic swallow wort tree సం. అర్కః. క్షీరదలః. క్షీరపర్ణః. క్షీరః.

జిల్లేడునందు తెల్లపూవులం బూచునది తెల్ల జిల్లే డనియు, ఎఱ్ఱపూవులంబూచునది ఎఱ్ఱ జిల్లే డనియు రెండు భేదజాతులు కలవు. అందు తెల్ల జిల్లేడు శ్రేష్ఠము. జిల్లేడుకఱ్ఱకాల్చి చేసినబొగ్గు నందు అగ్ని అతిత్వరితముగ వ్యాపించుం గాన బొగ్గు పొడుముచేసి బాణాసంచాయం దెక్కువ భాగముగ వాడుచుందురు.

జిల్లేడుపూవులు లోనికిచ్చిన పుంస్త్వముఁ బోఁగొట్టుగుణము కలదు. పూవులరసము పైని రాచి మర్దనచేయుటవలన మడమనొప్పి, చెవి నొప్పి నివారణమగుననియు, లోనికిచ్చుటవలన అపస్మారము, ఉబ్బస, కఫదోషములు, కలరా లోని విరేచన వమనములు, గుండెదడ, గుల్మ రోగము, మూర్ఛ, మూలవ్యాధి, రక్తక్షయ, శూలలు నివారణ మగుననియుఁ జెప్పఁబడినది. జిల్లేడుపాలు పైని రాయుటవలన గాయములు మానుపట్టు ననియు, నిలుకునొప్పులు, వాత నొప్పులు, గడ్డలు, పండ్లనొప్పులు నివారణమగు ననియు, పాల నెండించి చేసినచూర్ణము ఉబ్బు, చర్మరోగములు, జ్వరములు, జలోదరము, పల్లి కలు, మలబద్ధము, వాతనొప్పులు, సవాయి పొక్కులు నివారించుటయేగాక, పాముకాటువిష మును హరించు ననియు, జిల్లేడువేలుచెక్క చూర్ణము, లేక రసము, లేక కషాయము సూక్ష్మము చేసి విరేచనముగావించి, త్రిదోషములను శమింపఁజేసి, నరములకుబలమొసంగి, ఋతురక్తమును వెడలించి, బోదకాలిరోగమును చక్కఁగ నివారించియోఁపుననియు, మఱియు వేలునందు గుల్మ రోగము, జంతువిషము, జ్వరములు, జలోదరము, దగ్గు, వగర్పు, పక్షవాతము, పొక్కులు, దురదలు, మేహవాతపునొప్పులు, మూర్ఛ, వాత దోషము, వ్రణములు, సన్నిపాతరోగము, సవాయికురుపులు నివారించు శక్తి గలదనియుఁ జెప్పఁబడినది.

జిల్లేడు ఆకులు లేక ఆకులరసమునందు ఆమ వాతపునొప్పులు, కీళ్ళనొప్పులు, చెవిలోపోటు, పక్షవాతపునొప్పులు, మూలశంకబాధ, మేహ వాతపు నొప్పులు, వాతగ్రంథులు, (పైన రాయుటవలన) నివారణ మగునని చెప్పఁబడి నది. ఆకులపైనుండు తెల్లనిపిండి తీసి, జిల్లేడు పాలతో నూరి, మాత్రలు చేసి లోని కిచ్చిన, పాముకాటువిషము చక్కఁగ నివారణమైజీవింపఁ జేయునని చెప్పఁబడినది.

జిల్లేడువల్ల గల్గుదోషమునకు కలకండపాన కము, నీలియాకురసము, చింతాకురసము పరి హారములనియు, జిల్లేడు కల్గించు వికారగుణము లకు లోని కాముద మిచ్చి విరేచనసాధనము చేయవలె ననియుఁ జెప్పఁబడినది

జిహితి గోత్రము— జమదగ్ని వత్స ఉప గణము చూడుము.

జిహ్వాక సన్నిపాతము సన్నిపాత దోషము చూడుము.

జిహ్వాదోషము—ఇం. Tongue desease నాలుక ద్రవహీనముగఁ గఠినమై పదార్థముల రుచి గ్రహించు శక్తితగ్గి లేక చెడియుండుజబ్బు.

జిహ్వామోపీతిన గోత్రము— జమదగ్ని వత్సఉపగణము చూడుఁడు.

జిహ్వాశహన్య గోత్రము- జమదగ్ని వత్స ఉపగణము చూడుఁడు.

జీడిచెట్టు— జీడిచెట్టు ఇతరోపయోగములు లేని ఇసుకనేలలందుఁ గొండ నేలలందు గొడ్డుభూములందు సైతముఁ జక్కఁగ వృద్ధినంది విస్తారముగఁ గాచెడిచెట్టు. దీనిపండ్లకడ నుండు పిక్కలలోని పప్పు (జీడిపప్పు)నకు మంచి ధర కలదు. మిగుల రుచ్యము.

జీడిచెట్లయందు జీడి (సాదా)యనియు, నల్ల జీడి యనియు, రెండు ముఖ్యభేదజాతులుకలవు. అందు సాదాజీడియే ఉత్తమజాతిగను, నల్లజీడి అధమవుజాతిగను నెంచఁబడెడిని. సాదాజీడిని జీడిమామిడిచెట్టనియు, మొక్కజీడిచెట్టనియు, ముంతమామిడిచెట్టనియు వాడుక నామములు కలవు. మఱియు నిం దెఱ్ఱనిరంగుగలపండ్లం గాచుజాతియు, పసుపుపచ్చరంగుపండ్లం గాచు జాతియు నించుక తెలుపురంగుగలపండ్లం గాచు జాతియు, నని మూఁడు స్వల్పభేదములు గాన నయ్యెడిం గాని, అన్నియు నించుమించుగ నొకటే యనియు, గుణగణములందు భేదము లేదనియుఁ దెలియనగును.

సాదాజీడి లేక జీడిమామిడి లేక ముంత మామిడిచెట్టు ఎక్కువ ఉపయోగము. లా. Anacardium, Occidentale ఆంగ్ల. Cachewnut tree సం. భల్లాతకీ.

జీడిగింజలలోని పలుకులు (జీడిపప్పు) విలువకు నమ్ముడుపోవును. మిగుల రుచ్యము. అతి పైత్యముజేసి బలము గల్గించును. ఇంచుక మల బద్ధము గల్గించును. వీర్యవృద్ధిగల్గించునని కొందఱనెదరు. దీనికి విఱుగుడు వేడినీళ్ళు, బెల్లము, నేయియు నని చెప్పఁబడినది. జీలకఱ్ఱ పంచదార కల్పి తినుటయు, నిమ్మపండ్లరసము త్రాగుటయు విఱుగుడులని కొందఱనెదరు.

జీడిమామిడిపండులోని రసమునందు జిడ్డు పదార్థ ముండును. అది గొంతునందు నుసగల్గించి దగ్గుతెచ్చును. దానిని జక్కఁగానడకట్టి తీసివేసిన, తక్కినశుభ్రమైనరసము దాహశాంతి గల్గించి చలవజేసి ఇంచుక కఫము నుద్రేకింపఁ జేయును. మేహవాతపు నొప్పుల శాంతింపఁ జేయునని కొందఱనెదరు. అండవాతమును శాంతింపఁజేసి, అండశూల నడంచి, అగ్నిదీప్తినిచ్చి, ఓడవాండ్రకు వచ్చు స్కర్వీరోగము రాకుండ నాఁపును. దీనికి బాదంపప్పు, వేడినీళ్ళు, వేఁపగింజలు నని చెప్పఁబడినది. జీడిపప్పు గింజలలోని(జీడిపిక్కలలోని)చమురు శరీరమునఁ దగిలినచోట పొరగట్టును. ముఖ్యనిశరీరభాగము లందుదగిలిన నెఱ్ఱవాఁతేపుండుగూడనగుటకలదు. ఈచమురునందు స్పర్శజ్ఞానము లేని కుష్ఠరోగమును మాన్పి, మచ్చలు, పొడలు, బొటిసులు, శరీర మందలి కాయలు, వ్రణములు హరించు గుణము కల దనియు, కంతులపై పూసిన హరించుననియు, దద్దురులు నివారణమగుననియు చెప్పఁబడినది.

నల్లజీడిచెట్టును లాటిన భాషయందు Semecarpus anacardum అనియు, ఆంగ్లమున Marking-nut tree అనియు, సం. అగ్నిముఖ, అరోష్కహిత, అరోష్కఘ్న, భల్లాతః, భల్లాతకః, భల్లాతకీ, భల్లిః, భల్లికా, భల్లీ, భల్లుః అని పేళ్లు కలవు

నల్లజీడి పండునందు వేఁడిచేసి తెలివి, నభివృద్ధిపఱచి వీర్యమునకు, దేహమునకు బలముఁగల్గించి, కఫవాతములను, దగ్గులను నివారించుగుణము గలదనియు, నల్లజీడిగింజలలోని జీడిచమురు తలవెండ్రుకలకు నలుపుదనముఁ గల్గించి బలపఱచుగుణము కలదనియుఁ జెప్పఁ

బడినది. ఈజీడితో బట్టలపై పేర్లగుర్తులు వ్రాసిన, నవి ఉతికినను చెడక నిలిచియుండును.

నల్లజీడిగింజలలో వేడిచేసి పైత్యము నుద్రేకింపఁజేసి ఒడలి నొప్పులు నివారించుగుణము కలదని చెప్పఁబడినది. నల్లజీడిచమురు, లేక రసము, శరీరమున కంటించిన పుండుచేయు గుణము కలదు గాన వాతనొప్పులుగల తావునను, తీరని గ్రహణి జబ్బునకును జీడితో పుండు చేసిన నవి నివారణ మగునందురు. మఱియు నిట్లే మడమశూల(పుండు), గోరుచుట్టు, పగిలి, జెట్ట మొదలగు బాధకరములగు పుండ్లకు జీడి పెట్టి మాన్పుదురు. ఇట్లే వాతరోగములు, అరిపాదములందు పోట్లు, తిమ్మెరలు, నొప్పులు మొదలగు బాధలకును నల్లజీడి యంటించి మాన్పుదురు. ముల్లు గ్రుచ్చుకొనుటవలనఁగల్గిన స్వల్పగాయములకు జీడి పట్టించి కాచిన, బాధ చీము నివారణ మగును.

స్త్రీలకు జీడి లోనికిచ్చిన వంధ్యత్వము కల్గుననియు, జీడిగింజల నగ్నియందు వైచిన గల్గు పొగ తగిలిన శరీరము వాచుననియుం జెప్పఁబడినది. మఱియు జీడిపొగవలన పెక్కు వికారగుణములుకల్గుననియు, నందుకు కలకండఁగల్పిన ఆవుపాలు, కలకండఁ గల్పిన చిఱ్ఱిగూరరసము, చింతాకురసము, చింతపండు, కొబ్బరిపింజెల గంధము, దూలగొండివేళ్ళరసము, మోదుగు చెక్కరసము, తాడికాయకషాయము పరిహారములని చెప్పఁబడినది.

నల్లజీడియు, చింతపండురసము కల్పి లోనికిచ్చిన నెమిడికపాములు చచ్చి మలముతో పడిపోవునని చెప్పఁబడినది.

జీత మక్కఱలేకుండఁగనేతోఁడేలు గొఱ్ఱెలం గాచెద నన్నట్లు—

జీతము లేని కొలువు కోపము లేని మనుష్యుఁడు నుందురా?—

జీనియోలోజీ —(Genealogy) వంశవృక్షము-వంశచరిత్ర వ్రాయుకళ-జీనియాలోజికల్ ట్రీ (Genealogical tree)అనిన వంశవృక్ష మనియర్థము.

జీప్రాశాఖ క్షత్రియులు— ప్రమారశాఖక్షత్రియులు చూడుఁడు.

జీమూతుఁడు — అత్రి-చంద్ర-యాదవక్షత్రియుఁడు. తండ్రి దాశార్హుఁడు. కుమారుఁడు వికృతి. మఱియు యదువంశస్థుఁడగు వ్యోముని కుమారుఁడగు జీమూతుఁ డొకఁడు కలఁడు.

జీయోలొజీ (Geology)—భూమి ఏపదార్థములతోఁ జేయఁబడెనో ఆపదార్థములవివరణము. వాట్ల తొల్లింటి రూపముం జెందిన మార్పులు, ప్రస్తుతరూపములు, మాఱినవిధానము, నీట్లం దెల్పుకల.

జీర్ణనగరము (ఇప్పటి జూనేర్)— మహారాష్ట్రదేశము చూడుఁడు.

జీలకఱ్ఱ వ్యవసాయము—ఇదిభోజన పదార్థము. ఓషధిగఁ గూడ నైయున్నది. దీనిని వైద్యులు మందులలో వాడుచుందురు. జీలకఱ్ఱ నల్లనిదియు, తెల్లనిదియుంగలదు. పాంచాలదేశములోను, ఆఫ్ఘనిస్థాన బెలూచిస్థానములలోను విస్తారముగఁబైరగుచున్నది. హిందూదేశములో నవీనముగఁ బైరుచేయుట ప్రారంభమైనది. బంకరేగడిభూములు దీనికిం బనికిరావు. ఇసుకమట్టియు, మిశ్రమపు రేగడిభూములు దీనికిఁ జక్కఁగ నుండి పైరు ఫలించును. వేళ్ళు మిక్కిలి సున్నితములై పైపైననే యుండును. రేగడిబంకము నణఁచుటకు దానితో నిసుక చేరియుండవలయును. ఇసుకపా లెచ్చుగాను, రేగడిపాలు చాల తక్కువగాను నుండుభూమి లీపైరునకు లాభకరముగ నుండును. బలముగా వర్షములు కురియు వర్షకాలము గాని, బొత్తిగా వర్షములులేని యెండకాలము గాని యీవ్యవసా

యమునకుఁ బనికిరావు. ఇఁక రెండుమాసము లకు విత్తులకాలముండఁగనే భూమినిఁజక్కఁగ దున్ని పొడిపొడిగాఁ జేసి చక్కఁగా మగ్గి నట్టి దైన పశువుల పెంట మొదలగు యెరువులు చేర్చ వలయును. దీని విత్తనము లత్యల్ప మగుటచేత భూమిపై పొరలలోఁ జాలినంత బలము తప్పక యుండవలయును. భూమి యందు [illegible] వయుఁ ముక్కయుఁ గలిగి పరిశుభ్రముగా నుండునో, జీలకఱ్ఱపంట అంత చక్కఁగా నుండును. జీలకఱ్ఱకు నీరుకట్టుట ముఖ్యము కావున, జలాధారము లేనితావుల కిది పనికిరాదు. [illegible] నూతులలో, చెఱువులలో, కాలువలలో, జలా ధారము చూచుకొని పాదేసినదియును కొంతవరకు తడిబెట్టుట మంచిది. దీనికి రెండుసార్లు కలుపు (గాబ) తీయవలయును. మొలకయు మొక్క లిటుకు గాకుండఁ గొన్నటిని పెఱికివైచి పలుచన చేయవలయును. ఇది మూఁడు మాసములకు పంట సిద్ధమగును.

జీలకఱ్ఱ చెట్టు — జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ యనియు తెల్లజీలకఱ్ఱ యనియు అడవిజీలకఱ్ఱ యనియు త్రివిధము. అడవిజీలకఱ్ఱను విషకంటకా లనియు నందురు. తెల్లజీలకఱ్ఱను సాదాజీలకఱ్ఱ యనియు నందురు.

సాదాజీలకఱ్ఱ—లా. Cuminum. ఆంగ్ల. Cummin seeds. సం. జీరక, జీర, దీప్యక అని పేర్లు కలవు. ఇది యెక్కువవైద్యోపయోగ కరమగు వస్తువు. జీలకఱ్ఱ చెట్టుయొక్క పంట.

ఇది వేయించి గాని, పచ్చిదిగఁ గాని, చూర్ణముచేసి గాని, రసముతీసి గాని వైద్యులు వాడెదరు. జిహ్వకు రుచిఁ బుట్టించును. జఠర దీప్తి, బలము, ధాతువృద్ధి గల్గించును. శరీరోష్ణ మును బలపఱచును.

సమస్త పైత్యములు, వాతములు, కఫము, ఉన్మాదము, జ్వరతీవ్రత, శూలలు, తలత్రిప్పు, రక్తాతిసారము, అష్ట గుల్మములు, అగ్నిమాం ద్యము, గ్రహణి, విరేచనములు, అజీర్ణ, కడుపు లోని దుర్గంధములు, ఎక్కిళ్లు వీట్ల నడంచును.

స్త్రీలకు పాలువృద్ధిఁ జేయును. రక్తమందలి తీవ్ర మగు వేఁడి నడంచును. కొంచెము విరేచన బద్ధము గల్గించి కడుపు బిగఁబట్టును. మూత్రము గాఱంచును.

జీలకఱ్ఱ, నెయ్యి, తేనె, ఉప్పు కలిపి నూరి తేలుకుట్టినచోట పెట్టిన విషము హరించుటయుఁ [illegible] గల్గును. [illegible] [illegible] తగ్గును. దీనికి [illegible] [illegible] (కతీరా). జీలకఱ్ఱను వేయించిన [illegible] దీనికి [illegible] [illegible].

జీలకఱ్ఱ [illegible] కారము [illegible] వైద్యము [illegible] [illegible] నడఁచును.

అడవి జీలకఱ్ఱ— దీనిని విషకంటకము లం దురు. లా. Cuminum, Cyminum లేక Vernonia, Anthelmintica సం. వనజీరా లేక అరణ్యజీరా, చేఁదుగనుండి వైద్యము, కాఁక, [illegible], జఠరాగ్ని వీటికి బలము గల్గించును. జలుబు, శ్వాసకాసలు, శ్లేష్మ వాతములు, సర్ప విషము, క్రిములు, విషదోషములు, అభిఘాత జ్వరములు, వ్రణములు, కడుపుబ్బరము నివారించును.

నల్లజీలకఱ్ఱ—లా. Nigella, Sativa ఆం. Black Cumicy. సం- కృష్ణజీరక, కారవి, ఉపకుంచికా అని పేర్లు. సువాసన గల్గి నల్లని రంగుతో జీలకఱ్ఱ వలెనే యుండునది. జీలకఱ్ఱ వలెనే ఉపయోగింతురు. దీనిని పుస్తకములు, కాగితములు, బట్టలు వీట్లలోనుంచిన పురుగులు చేర పాడుచేయవు.

చూర్ణము:- సర్పి మొదలగు చర్మవ్యాధుల మాన్పును. లోనికిచ్చిన అజీర్ణవిరేచనములు, కడుపుబ్బరము నివారించును.

జీవంతగోత్రము—నిధ్రువగణము చూ.

జీవంత్యాయనసగోత్రము—వీతహవ్య లేక యాస్క—గణము చూడుడు.

జీవనపంచమూలములు— ౧ పిల్లి పీచు, ౨ పెద్దగుమ్ముడి వేళ్ళు, 3 పాలకూర వేళ్ళు, ౪ జీవకము, ౫ వృషభకము. ఈ ఐదింటి వేళ్లు పంచమూలము అనఁబడును. వీటిచూర్ణము గాని, రసము గాని, కషాయము గాని పైత్యవాతముల నివారించి శుక్లవృద్ధిం గల్గించి నేత్రములకుఁ జలవ, మేలు చేయునని చెప్పఁబడినది.

జీవనీయగణము (ఓషధీసమూహ విశేషము— ఆయుర్వేదశాస్త్రము: జీవకము, ఋషభకము, మేదా, మహామేదా, కాకోళి, క్షీరకాకోళి, మాషపర్ణి, ముద్గపర్ణి, జీవంతి, యష్టిమధుకము అను పదింటికిని జీవనీయగణమని పేరు. మఱియు పెద్ద మాటలను ఔషధసమూహవిశేషమని కొందఱు అనిరి.

జీవన్మృతులు— మృతజీవులు కూడ నుందురు—జీవన్మృతులు— బ్రతికియుండియుఁ జచ్చినవారివంటివారు. మృతజీవులు— చచ్చియు బ్రతికియున్న వారివంటివారు.

జీవలుఁడు— ఋతుపర్ణమహారాజునొద్ద నుండిన గుఱ్ఱపువాఁడు.

జీవితకాలము— జీవించుటయన జన్మించు టాదిగ మృతివఱకుం గల మధ్య కాలమున ప్రాణము శరీరమునందుండి ఐహికసంబంధముం గల్గియుండుట. ఇట్టిజీవితమును కాలముయొక్క ప్రమాణములతోఁ గొలిచి, ఇంతకాల మని లెక్కించు చున్నాము. జీవించుకాలముయొక్క పరిమితి ఆప్రాణి వహించియుండు శరీరపరిస్థితు లంబట్టి యుండును. ఒక్కొకతఱి ఆశరీరమందలి రోగము లతిశయస్థితి నంది, యకాలమృతిం గల్గించి, జీవితకాలము నంతము నొందించును. దీనింబట్టి చూడ శరీరారోగ్యస్థితి ననుసరించి జీవితకాలముండునని చెప్పవలసియున్నను, శరీర ధారియగు ప్రాణి కాయాశరీరముల ననుసరించి జీవితకాలమునకుఁ బరిమితులు కలవనియెుఁ చెప్పెదని. కొన్ని తిమింగిలములు రెండువందల సంవత్సరముల వఱకుం జీవించును. ఏనుఁగు, రామబంధు పక్షియు నూఱేసిసంవత్సరములదనుక జీవించును. తాఁబేలు నాల్గువందల సంవత్సరములదనుకను, మొసలి మూఁడువందల సంవత్సరములదనుకను, కాకి నూఱు సంవత్సరములదనుకను జీవింపఁ గలవు. ఇంతింతకాలములదనుక జీవించుట యన సంబంధములేని స్వేచ్ఛయు, భోజనమున కబ్బంది లేని పరిస్థితులును, వాటివాటి కనుకూలములగు నివాసస్థల ప్రదేశపరిస్థితులును, నిర్బాధకముగఁ గాలముంగడపు పరిస్థితులును కల్గినచే యీ జీవితకాలపరిమితి దనుక జీవించుట సంభవించు నదియు, ఈ ననుపాయము లన్నియు శరీరా రోగ్యముతోఁగూడ నుండినచే దీర్ఘజీవితము గల్గునదియు మనసునం దుంచుకొనవలయును.

కొన్ని యల్పశరీరముగల జంతువులు కొన్ని గంటలు జీవితపరిమితిగఁ గలవియుంగలవు. ఏది యెట్లున్నను ఈ పరిమితికాలము, ప్రాణులు ధరించియుండు శరీరముల జాతినుండి యుండు ననుట నిర్బాధకము. ఇది యిటుండ నపాయ కరములగు గాయములు, ప్రమాదములు, విష ప్రయోగములు, మొదలగు నాపదలును, గొప్ప గొప్ప దుఃఖములును,అకాలమృతికిం గారణము లయ్యెడిని. పరిస్థితుల యనుకూలత పరిమితి వఱకును జీవించుట కనుకూలించును.

జీవనకాలము— మనుష్యుల ఆయుః ప్రమాణము నూటయిరువది వత్సరములుగ మన జ్యోతిశ్శాస్త్రము నిర్ణయించు చున్నది. ఇది నవగ్రహముల మహాదశలకాలమని చెప్పఁ బడినది. ఈ మానవజీవితకాలమును పై నన్ని పరిస్థితులకుఁ గూడ లోఁబడవలసినదియే.

హంస	జీవితకాలపరిమితి. సం.	౧౦౦
చిలుక	,,	౬౦
నారాయణపక్షి	,,	౬౦
గూడకొంగ	,,	౫౦
పెద్దబాతు	,,	౫౦
ఊరపిచ్చుక	,,	౪౦
లొట్టిపిట్ట	,,	౪౦
సింహము	,,	౪౦
భరద్వాజపక్షి	,,	౩౦
గుఱ్ఱము	,,	౨౭
ఆవు	,,	౨౫
పంది	,,	౨౫
నెమలి	,,	౨౪
కొంగ	,,	౨౪
కెనరీపక్షి	,,	౨౪
జీబువాయిపిట్ట	,,	౨౩
పావురము	,,	౨౦
నైటింగేలుపక్షి	,,	౧౮
భరతపక్షి	,,	౧౮
మేక	,,	౧౫
శునకము	,,	౧౫
పెడికంటె	,,	౧౫
కొంజుపిట్ట	,,	౧౫
టర్కీకోడి (గిన్నికోడి)		౧౫
కోడి	,,	౧౪
పిల్లి	,,	౧౩
గొఱ్ఱె	,,	౧౨
తత్తెరపిట్ట	,,	౧౦
కుందేలు	,,	౫
రెన్‌పక్షి	,,	

జీవోత్పత్తివాద (మత)ము — ఇది వైష్ణవమతములలో నొకటియగు పాంచరాత్రాగమములోనివాదము. ఒకమతమువలె నేయున్నది. దీనిని "జీవస్య సంఘర్ష ణాభిధస్య ఉత్పత్తివాద" మ్మని నిర్వచించుచు యున్నారు. ఇది వేద విరుద్ధమైన సిద్ధాంతము. ఈమతమును శాండిల్య ప్రోక్తమని చెప్పుదురు.

ఈ ధర్మమున జాతులు, జాతిధర్మములు భ్రాంతియనియు, జననమరణములు ప్రారబ్ధ యము ననియు జెప్పబడినది. భూతాదులు జననమరణములు ధర్మములుగ గల్గిన స్థావ జంగమాదులనియు, జీవుడే ఆత్మయనియు, నాతడు ఉత్పత్తిస్థానములుగల శరీరసంబంధమున దర్శనీయుడనియు, సమస్త కర్మలసంబంధ యనియు, ప్రాణి తెలిసిన ఈ జననమరణములగు సుఖదుఃఖములు గాక, ప్రాణికి బద్ధమగు లేదనియు జెప్పబడినది.

పాంచరాత్రాగమము లలో వాసుదేవవ్యూహము సంకర్షణవ్యూహమనియు, దీనిని సంకర్షణ వ్యూహ మాత్మయగు జీవుడనియు, దానియందు గల్గిన ప్రద్యుమ్న వ్యూహము మనస్సనియు, దానియందుద్భవమైన అనిరుద్ధవ్యూహము అహంకార (అహంభావ) మనియు, వీటికి వాసుదేవుడే పరాప్రకృతి యనియు నిర్వచింపబడినది. ఈమతమున బ్రహ్మాదిస్తంభపర్యంత మగు జగత్తంతయు వాసుదేవవ్యూహమే యనియు, సత్యసిద్ధాంతమే లేదనియు సిద్ధాంతము చేయబడినది.

వాసుదేవుడొక్కడే యీశ్వరుడనియు, నిరంజన జ్ఞానస్వరూపుండనియు, పరమాత్మ తత్త్వమనియు, నిమిత్తకారణుడనియు, ప్రకృతి సిద్ధ స్థాత యనియు, నుభయాత్మకారణుం డనియు, వివరింపబడి, వీటికి శ్రుతులును తర్కానుసార స్మృతులును బ్రమాణములుగ జూపంబడి యున్నవి.

పరమాత్మ ఉపాధినిమిత్తము ఘటపటాదులం దంతర్వర్తిగా గనంబడుచుండు ననియు, జనన మరణములందు దర్శితమగుజవమునకు సత్పదా-

ర్థమగు వాసుదేవ వ్యూహమే యీ శాస్త్రీయ మనియు సిద్ధాంతీకరింపబడినది. వాసుదేవునకు సంకర్షణుండను పేరును మతగ్రంథములందు వాడంబడియుండుట గానసగును.

కర్మానుబంధమునుండి కల్గినబంధమే బంధమనియు, దానినుండి విముక్తిం గాంచుటయే ముక్తి యనియుం జెప్పంబడినది. ఇట్టి సిద్ధాంతమును నిర్వహించుటకు గాను ముఖ్యసూత్రములు గలవు. వాటికి భాష్యముం గూడ రచింపంబడినది. వాటిని వివరించి ముగింతుము గాక.

౧ ఉత్పత్త్యసంభవాత్

౨ న చ కర్తుః కరణమ్

౩ విజ్ఞానాదిభావే వా తదప్రతిషేధః

౪ విప్రతిషేధాచ్చ

౫ చరాచరవ్యపాశ్రయస్తు స్యాత్ తద్వ్యపదేశోభాక్తస్తద్భావభావిత్వాత్

౬ నాత్మాశ్రుతే ర్నిత్యత్వాచ్చ తాభ్యః

జుగుప్స— బీభత్సరసమునకు స్థాయీభావము. నిరాశ జెందిన దుఃఖముచేఁ గల్గిన భంగపాటున కీపేరు వర్తించెడిని.

జున్ను— మొసలిచేదుకట్టును జున్నని వాడుదురు. ఆంగ్లమున Gall of Crocodile అనంబడును. మొసలిగర్భమునందుండి తీయఁబడునది. లోనికిచ్చిన తీవ్రమగు వేడిచేయుంగాన ఆయుర్వేదవైద్యులు వాడుదురు. జ్వరముల, సర్వవాతముల నడంచును. మఱియు గర్భిణీస్త్రీలాకస్మికముగఁ బడినప్పుడు కల్గిననొప్పి, గర్భిణులకుంగల్గు కడుపునొప్పి,జ్వరము, నడుమునొప్పి, ఒడలినొప్పులు, స్త్రీలవాతముల నడంచునని చెప్పఁబడినది.

ఇంకను ఈనినతోడనే పితికిన ముఱ్ఱుఁబాలను వండి శర్కర, మిరియములు, ఏలకులం గల్పి, జున్ను చేయుదురు. ఉష్ణమునడంచి,నిద్రంగల్గించి శరీరబలమొసంగును. ఇంచుక మలబద్ధము,అగ్నిమాంద్యము, కఫము నుద్రేకింపఁ జేయునని కొందఱందురు. అపథ్యమైనది. దీనికి తేనెయు, పుదీనాయును, బాదంపప్పు, మిరియముల చూర్ణము పరిహారములని చెప్పఁజడినది.

జువ్విచెట్టు— లా. Ficus, Infectoria సం. ప్లక్షః. కొందఱు ప్లక్షా యనిరి కాని యిది రావిచెట్టుయొక్క పదము. ఇంకను గొందఱు గర్దభాండ యనివాడిరి కాని యది గంగరావిచెట్టు పేరు. ప్లక్షద్వీపమునకు జువ్విచెట్టులవలననే యాపేరు కల్గెనట. జువ్విచెట్టు పుల్లలు (ప్లక్షసమిధలు) హోమమునకుఁ బనికివచ్చును.

జువ్విపాలయందు కుళ్ళిపోవు రాచపుండ్లు, కొఱుకుతినివేయు దుష్టవ్రణములు, పుండ్లు మాన్పు గుణము గలదనియు, పచ్చిఆకు లేక పుడకల రసమునందు పలుకులుపులు మొదలగు దంతదోషములు నివారింపఁ జేయుచు, పండ్లంగట్టిపఱచు గుణము కలదనియుం జెప్పఁబడినది. మఱియుం జిగుళ్లు కఫమేహము, తాపము, వాతదోషముల నడంచునని చెప్పఁబడినది.

జూఆలోజీ (ZOOLOGY) జంతుశాస్త్ర కల — సృష్టిపదార్థములు సహితములుగను, ప్రాణరహితములుగను ద్వివిధములు. ప్రాణసహితములను Animate అనియు, ప్రాణరహితములను Inanimate అనియు పాశ్చాత్యులు పేరిడియున్నారు. అందు ప్రాణసహితములం గూర్చిన శాస్త్రమునకు బయాలోజీ అని పేరిడిరి. అందుఁ జలించుటకు శక్తిగల ప్రాణులంగూర్చి వివరించు కళకు జూఆలోజీ అనియు, చలించుటకు శక్తిచాలని వృక్షములు మొదలగువాటింగూర్చి వివరించు కళకు బోటనీ (Botany) అనియుం బేరులిడియున్నారు.

జూ అను గ్రీకుపదము (Animal అని

యర్థము) నుండియు, లోగస్ (Discourse అని యర్థము) అను గ్రీకుపదమునుండియు నేర్పడిన జూఆలోజీయనంబడుచున్న పదమేర్పడినది. జూఆలోజీ కలను Natural Science అనియు ననుచున్నారు. ఏలయన జంతుజాలములు నైసర్గికావస్థయం దగపడుచుండుం గాన వాటింగూర్చిన కలకు Natural Science అనుపేరు వాడుక.

జంతువులకు స్వాభావికముగ చలనము, చైతన్యముం గల్గియుంట, బహుస్థలముల గ్రహించుశక్తి, భుజించుచు నున్నట్టు నాహారము లను, స్వేదమును విడచుట మొదలగు పనులొనర్చుచుంట, ఊపిరితీయుచుండుట, సంతానముం గనుట మొదలగునవి లక్షణములుగాఁ జెప్పంబడినవి.

వీటిని సర్వసామాన్యములుగ వెన్నెముకగల జాతియు (Vertebrates), లేనిజాతియు (invertebrates) అని పాశ్చాత్యపండితులు విభజించిరి. మఱియు కొందఱు వెన్నెముకగలవాటిని Higher Order జాతి యనియు, లేనివాటిని Lower Order జాతియనియు నుడివిరి. ఇంక నీశాస్త్రమునందే కేవల శాఖాహార జంతువులను Herbi borousఅనియు, మాంసాహారజంతువులకు Carnivorousఅనియు, సర్వభక్షకజంతువులకు Omnivorous అనియు, లేక Cosmopolitan అనియు పేర్లు కానంబడుచున్నవి. ఇంకను నీటియందుండు జలచరజంతువులకు Aquatic animals అనియు,భూమిపై చరించుజంతువులకు Land animals, లేక Terestrial animals అనియు, ఆకసమున గాలియందు ఎగురఁగల జంతువులకు Aerial animals అనియు, జలచరములు భూచరములు గూడ నైయుండువాటికి Amphibian animals అనియుంగూడ నాల్గుతెగలుగ విభజించియుండుట గానసగును. ఇవి గాక పాలిచ్చు జంతువులును (Mammals), పక్షులును (Birds), వెచ్చనిరక్తముం గల్గినవనియు (Warm blooded), తక్కిన వన్నియు (Cold blooded) చల్లనిరక్తముం గల్గినవనియుఁ జెప్పఁబడినది. మఱియు పిల్లలంగను జంతువులను (Viviparous)అనియు, గ్రుడ్లులంబెట్టు జంతువులను (Oviparous) అనియు వేఱొకవిభజనమును జెప్పఁబడినది.

మఱికొందఱు జంతుశాస్త్రజ్ఞులు దివాసంచారముం గల్గినవాటికి Diurnal animals అనియు, నిశాచరజంతువులకు Nocturnal animals అనియుం బేర్కొనిరి.

ఈ జంతువిభాగములు గాక పాశ్చాత్యశాస్త్రవేత్తలు Scientific classification అని వారిశాస్త్రదృష్టిని వేఱు విభాగములం గల్పించిరి. అవి Classes or orders, Families, Genera, Species అనునాల్గింటింబట్టి యున్నది. ఈపద్ధతివారే యగు మఱికొందఱు జంతుగణములందు వెన్నెముకలుగలవాటిని (Vertebrates) ఇంకను Mammals అనియు, Birds అనియు, Reptiles అనియు, Amphibians అనియు, Fishes అనియు, విభజనము గావించిరి.

వెన్నెముక లేని జంతువులను (Segmented animals) అనియు, Long worms అనియు, Soft worms అనియు, పలువిధముల నామములిడి విభజించిరి. వీటియం దింకను లెక్కకు మీరిన అంతశ్శాఖలుగ విభజించి వేర్వేఱు నామములను శాస్త్రగ్రంథములపుటలను నింపియున్నారు. ఈశాస్త్రము నెఱుంగుటకు శరీరావయవకార్యములును(Physiological aspect) Histological aspect. Morphological aspect. Embryological aspect, (గర్భస్థ

పిండాభివృద్ధి స్థితులును), Anatomic aspect (or structural aspect) శరీరనిర్మాణ విధానమును, Ostelogy- (ఎముకల లక్షణములును) గూడ తెలియంగవలసియుండును.

జంతుప్రపంచమును ఆంగ్లమున Animal kingdom అనెదరు. దానినే లాటిను భాషయందు Animalia అని జంతుశాస్త్రగ్రంథములందు వ్రాసియున్నారు. ఈ జంతుప్రపంచము ద్వివిధముగం జెప్పంబడినది. ౧ Invertebrata వెన్నెముక లేనివి, ౨ Vertebrata వెన్నెముకలు గలవి. పిటియందుంగల అంతశ్శాఖలు అధమపుజాతులాదిగ ఉత్తమజాతులదనుక వివరింపంబడినవి Invertebrata లోని అంతశ్శాఖలకు Phyla యని పేరు. అవి పదునొకండుగ విభజించి యున్నారు.

౧ Phylum Protozoa—ఇది ౫ అంతశ్శాఖలు గలది—

1 Rhizopoda, 2 Mycetozoa, 3 Mastigophora, 4 Sporozoa, 5 Infusoria.

౨ Phylumporifera—ఇందు Porifera అనంబడి ఒకశాఖ (class) ఐ యున్నది. అందు ౩ ఉపశాఖలు చెప్పంబడినవి. వాటిని Sub classes అందురు.

1 Calcaria, 2 Hexactinellida, 3 Demospongia.

౩ Phylum Coelenterata. ఇది నాల్గు క్లాసులు.

1 Hydrozoa, 2 Scyphozoa, 3 Actinozoa, 4 Etenophora.

౪ Phylum Platyhelminthes—ఇది మూండుభాగములుగం (క్లాసులు) జెప్పంబడినది.

1 Turbellaria, 2 Trematoda, 3 Lestoda.

౫ Phylum nemt helminthes:—ఇది మూండుభాగములుగ (క్లాసులు) జెప్పంబడినది.

1 Nematcda, 2 Acanthocephala 3 Chactognatha.

౬ Phylum trochelminthes:—ఇందు రెండుభాగములు (క్లాసులు) గలవు.

1 Rotifera 2 Gistrotricha.

౭ Phylum molluscoida:— ఇందు మూండు భాగములు కలవు.

1 Polyzoa, 2 Phoronida, 3 Brachiopoda.

౮ Phylum, Echinodermata—ఇది రెండు Sub Phylums నుగల్గియున్నది.

౧ Eleutherozoa—ఇది నాల్గు classes గలది.

1 Asteroidea, 2. Ophiuroidea, 3 Echinoidea, 4. Holothuroidea.

౨ Sub Phylum Pelmatozoa—ఇది యైదు క్లాసులం గల్గియున్నది.

1. Crinoidea, 2. Cystoidea, 3. Blastoidea 4. Edriateroidea 5. Carpoidea.

౯ Phylum Annulata—ఇది నాల్గు క్లాసులు.

1. Chactopoda, 2. Sipunculoidea, 3. Archiannelida, 4. Hirudinea.

౧౦ Phylum Arthropoda—ఇది యైదుక్లాసులు గలది.

1. Crustacea, 2. Onychophora, 3. Myriapoda. 4.Insecta. 5. Archnida.

౧౧ Phylum Molluscea - ఇది యైదుక్లాసులం గల్గియున్నది.

1. Pelecypoda, 2. Amphineura. 3. Gastropoda, 4. Scaphopoda, 5. Cephalopoda.

ఇంక రెండవదియగు వెన్నెముకలంగల్గిన ప్రాణిసముదాయమగు Vertebrata యందు

ఒక Phylum కలదు. దానికి Chordata అని పేరు పెట్టియున్నారు. ఇందు అయిదు Sub-Phylum లు చెప్పఁబడినవి.

౧ (Sub Phylum)— Hemichorda ఇందు అంతశ్శాఖగా ఒక Class చెప్పఁబడినది. అది కూడ Hemichorda అనుపేరం బరఁగు చున్నది.

౨ (Sub Phylum) Urochorda ఇందు అంతశ్శాఖగా ఒక Class చెప్పఁబడినది. అది కూడ Urochorda అనుపేర బరఁగుచున్నది.

౩ (Sub phylum) Acrania— ఇందు అంతశ్శాఖగా ఒకక్లాసు చెప్పఁబడినది. అది కూడ అదేపేరును అనఁగా Acrania అను పేరంబరఁగుచున్నది.

౪ (Sub phylum) Agnatha— ఇందు అంతశ్శాఖగా ఒకక్లాసు చెప్పఁబడినది. దానికి Cyclostomata అని పేరిడియున్నారు.

౫ (Sub phylum) Gnathostomata- ఇందు ఐదుక్లాసులు చెప్పఁబడినవి.

౧ Pisces (Fish) చేఁపలు.

౨ Amphibia (Frogs) కప్పలు మొ॥

౩ Reptila పాములు, ఉడుములు, బల్లులు, తొండలు, మొసళ్ళు మొ॥

౪ Aves (Birds) పక్షులజాతులు.

౫ Mammalia (Milking animals) పిల్లలకు పాలిచ్చుచు పిల్లలను కనుజంతువులు. చతుష్పాత్తులు మొదలగునవి.

జూజాల పౌర్ణమి—దీనికి సరియగు పేరు ద్యూతముల పౌర్ణమి. ఆశ్వయుజ శుద్ధపౌర్ణమి నాఁటికి వరిపంటలు ముదురుచుంట రైతులకు హెచ్చరిక గల్గియుండును. శరత్కాల మగుట చంద్రిక(వెన్నెల)యుఁ గడుంగడు మనోహరమై యుండును. కాలమును ఉష్ణాధిక్యమును శీతల మును గాక సౌఖ్యప్రదమై యుండును. ఆ దినాంటి రాత్రియందు బయటి వెన్నెలలో [illegible] [illegible] జరుగుచుండు [illegible] కమును [illegible] తెలంపం [illegible]మున్నది. ([illegible], [illegible], ప్రతిదినములు చూ[illegible]). [illegible]యునీపౌర్ణమి, [illegible]పౌర్ణమి చూ[illegible].

ఇ[illegible] నీపౌర్ణమినాంటి హిందుస్థాన[illegible] [illegible] గాంతము గాక. ఆశ్వయుజ [illegible] పౌర్ణమిని ఉత్తర హిందుస్థాన దేశములందు [illegible] (పౌర్ణమాసి) యందురు. ఈదినమున దేవాసురులు పాలసముద్రమును మథించ, లక్ష్మీదేవి యందుండి [illegible] విష్ణుదేవుని దేవేరిగనుండ కంగీకరించెనఁట. కాన నాఁడు నాయనరాత్రి [illegible] గృహములు తిరుగుచుఁ జూచి, [illegible]కాయములోని [illegible] [illegible] [illegible] చేయఁబడిన భక్ష్యములను [illegible] [illegible] మొసఁగ్చుచుండును. [illegible] విష్ణుదేవునికి నన్నుఁ బూజించు [illegible] గృహముల కింతింటికి కనిగి కోజాగర్—(కోజాగరితి)అని వచించునఁట. ఎవ్వరు మేల్కొని యున్నారు? అనిన [illegible] నేవ్వరు మేల్కొని యున్నను వారలకు సంపదిచ్చి గొప్పవారిగ నొనర్చునఁట. కాన నీయాశ్వయుజశుద్ధపౌర్ణమి నుత్తర దేశములందు కోజాగర్ అనియెదరఁట.

సర్వసాధారణముగాఁ [illegible] గురు వారమును ఆదేశస్థులు లక్ష్మీవార మని పిలుతురు. [illegible] ద్రవ్యము నితరుల కీయ నిచ్చగింపరు. [illegible] రాత్రి లక్ష్మీదేవిం బూజింతురు. ఇంతియే గాక అనుదినము ప్రదోషవేళ సంధ్యాదీపము వెలిఁగించి ముమ్మారు శంఖముం బూరించుట లక్ష్మీప్రీతి కరమని యందురు.

జూనఘుడ్సేటి—బొంబై రాజధానీ ప్రభుత్వపు టధికారమునకు లోఁబడిన చిన్నస్వదేశ సంస్థానము. సుప్రసిద్ధ జైనయాత్రాస్థలమగు

గిరినార్ పర్వతము. హిందువుల యాత్రాస్థలములగు ద్వారక, సోమనాథక్షేత్రములును ఈరాజ్యములోనివి. కచ్చి ద్వీపకల్పమునం దున్నవి. రాజధాని జూనగడు పురము.

జూనియర్ సర్వీసు — ఆంగ్లదేశము లందు నావికా చూడుడు.

జూపిటరుగోళము (Jupiter)— ఇది సోలారు Systemనకుం జెందిన యొకగోళము. సూర్యగోళమునుండి 494,000,000 మైళ్ళదూరమున నాగోళముంజుట్టి 4332 దినముల 14 గంటలలో తిరిగి వచ్చుచుండునని యనియు, భూమితోం బోల్చిచూచిన 1300 రెట్లు ఘనము కలది యనియుం జెప్పంబడినది. ఇది Primary Planet (ప్రధానగోళము) లలో నొకటి. ఐరోపాదేశముల ఎస్ట్రానమీశాస్త్రవేత్తల కాదినుండియు దీనింగూర్చి తెలిసియుండెను. ఇది Superior Planetగా వివరింపం బడినది.

జూపిటరుగోళము నాశ్రయించి నాల్గుచంద్రగోళములు దానిం జుట్టి తిరుగుచుండును. అవి బలమగు దుర్భిణిగుండా చూచిననే గానవచ్చెడిని. దీనిం గనిపెట్టినవాండు Galileo పండితుండని చెప్పంబడినది. ఆయన క్రీ. వె. 1681 జనవరి 7 తేదీని కనిపెట్టెనంట. తఱచుగ వాటి గ్రహణములుకల్గుచుండునని ఆయనవివరించెను.

ఈజూపిటరు తనకుందానె గిరగిర తిరుగుట వలనం గల్గుదినము తొమ్మిదిగంటలఏంబదిరెండు మినిట్లపరిమాణముకలది. ఇంక సూర్యునిం జుట్టి వచ్చుటకు మన పండ్రెండు సంవత్సరములకాల మించుమించుగ నయ్యెడిని.

సోలారుసిస్టమునందలిగోళములలో జూపిటరు చాల పెద్దగోళము. దీని డయామీటరు 87000 మైళ్లుండును. అనంగా భూమియొక్క డయామీటరునకు పదునొకండురెట్లధికము. ఇది వెనస్ (శుక్రునకు) గోళమునకుం బిదప నధిక ప్రకాశమానమైనది.

ఈగోళముంజుట్టి చారలవలె మేఘము లగపడుచుండును. అవి చలనముం గల్గియున్నవి. ఈ గోళముంజుట్టి వాతావరణము కలదని కన్గొనంబడినది. దీనిని భరతదేశపు జ్యోతిషశాస్త్రమున బృహస్పతి లేక గురుండని వాడియున్నారు. ఎస్ట్రానమీ చూడుడు. సోలారు సిస్టమ్ చూ.

జూబిలీ— ఇది యొక యూదాదేశపు ఉత్సవముగ నుండెడిది. ఏంబదియేండ్ల కొకసారి చేయుచుండిరంట. ఈజిప్టు దేశాధీశులుగ నుండిన ఫరోల నిర్బంధమునుండి యూదులకు విముక్తి గల్గుటకు సంతోషచిహ్నముగ నీజూబిలీ ఉత్సవము ప్రారంభించిరని కొందర అనుచున్నారు. మోషేప్రవక్త దీనిని శాసించెనంట.

ఇక్కాలమునం బరపాలన, వివాహము మొదలగు సంతోషకార్యములు జరిగిననాంట నుండియు నిరువదియైదు సంవత్సరములకు సిల్వరు జూబిలీ యనియు, ఏంబది సంవత్సరములకు గోల్డెను జూబిలీ యనియు, నఱువది సంవత్సరములకు డైమండు జూబిలీ యనియు నుత్సవము లొనర్చుచున్నారు.

జూలియన్ కేలండరు (Julian Calander)— కాలవిభజనము చూడుడు.

జూలూలాండు — దక్షిణాఫ్రికాలోని నేటాల్ దేశమునకు క్రీ॥ వె॥ ౧౮౯౭ లోం జేర్పంబడిన ప్రదేశము. ప్రజలు జూలూ తెగవారగుట దేశమున కాపేరు గల్గెను. (నేటాల్ దేశము దక్షిణాఫ్రికా చూడుడు).

జెంజెమా ఫిరంగి (శతఘ్ని)—భరతదేశపు పురాతనపు శతఘ్ని చూడుడు.

జెండవెస్తా— జెండనంబడిన భాషయందున్న అవెస్తా యనుపేరుగల గ్రంథము. అవెస్తా పదము హిందువుల వేదశబ్దసంబంధ మని

తలంపఁబడుచున్నది. అవెస్తా జరథుస్త్రమత (మాజ్దాయాస్నామతము) స్థులగు పారశీకుల ముఖ్యమతగ్రంథము. ఈతొలుత పాహ్లవీభాష లోనికిని పిదప పార్శీభాషలోనికిని అనువదింపఁ బడినదఁట. జరథుస్త్రఋషి కూర్చెనని చెప్పఁ బడినది.

జెకోస్లావకాదేశ ప్రభుత్వము Czechoslavakia — ఐరోపా ఖండమునందలి మధ్యభాగమందున్న ప్రజాప్రభుత్వదేశము.

ఏఁబదినాల్గువేల రెండువందల చతురపుమైళ్ళ వైశాల్యమనియు, ఒకకోటి నలుబదియూఱు లక్షల జనసంఖ్య యనియుం జెప్పఁబడినది.

జెజూరీ ఖండోబాక్షేత్రము — జెజూరీ పురము మహారాష్ట్రభూమియందు పూనా నగరమునుండి వాదయన కేఁగునినుపబాట (M.S.M. మీటరుగేజి లైను) పైనున్న పుణ్యక్షేత్రము. పురముమధ్య నొకకొండపై ఖండోబాదేవుని సుందరమగు దేవళము మహారాష్ట్రదేశమంతటికి భక్తి కాస్పదమై పేరొందినది. (ఖండోబా క్షేత్రము చూడుఁడు.) ఇచట నేఁటేఁట ననేకోత్సవములు జరుగుచుండెడిని. వేనవేలు జనులు దర్శించుటయే గాక యనుదినముఁ బెక్కుండ్రు జనులేతెంచి భక్తిసల్పుచుందురు. అందు సోమావతి, మాఘీ, భద్రపాద, చంపాషష్ఠి, చిత్రిపౌర్ణమి ఉత్సవములు కడుఁబ్రసిద్ధములు. ఇచటి పవిత్రస్నానతీర్థము, సోపానము, విశాలమగు ధర్మశాలలయు, సుప్రసిద్ధ మహారాజ్ఞి యగు నహల్యాబాయిగారిచే నిర్మింపఁబడినవి.

జెట్సామ్— వాణిజ్యసంబంధ పరిభాషా పదము. Jetsam- సముద్రమం దపాయస్థితి యందున్న యోడ తనయందలి సరకులం గొన్నిటిని సముద్రమునం బడఁద్రోసి వేయవలసి వచ్చుతఱి నట్లుచేయును. ఆసరకు లెవ్వరివో వారికి నష్టమిత్తురు. ఎవ్వరును గోరనిచో నవిప్రభుత్వపు టాస్తిగఁ బరిగణింపఁబడును. (Flotsam) చూ.

జెనిత్ (Zenith)—నాదీర్ జెనిత్తులుచూ.

జెనిస్సరీస్ పటాలము— టర్కీ-దేశమున క్రీ॥ శ॥ ౧౩౨౬-౧౩౫౯ సం. పాలించిన ఓర్ఖాన్ సుల్తాను బరిపాలనమున నేర్పఱుపఁ బడినపటాలము. క్రీ॥ శ॥ ౧౩౫౯, ౧౩౮౯ పాలించిన ఒకటవమురాదు సుల్తాను పాలనమున నభివృద్ధినొంది బలపడి తిరుగుఁబాటునకును ప్రజలను బాధించుటకును పేరొందినదయ్యెను. పదునేడవ శతాబ్దమున దీనిభయము మెండయ్యె నఁట. ముగ్గురు సుల్తానులు దీనికై నగచుచు నేమియుం జేయనేరక మిన్నకుండిరఁట. ౧౮౨౫ లోఁ దిరుగుఁబా టధికమై ౧౮౨౬ లో దీని నడంచి పటాలముం దీసివేచిరఁట.

ఇక్కాలమునఁ దిరుగుఁబా టొనర్చు సైనికులను జెనిసరీస్ అని సామెతగా ననుచుందురు.

జెయూస్ (పరమేశ్వరుఁడు) — గ్రీసుదేశపు నాదికాలపు దేవతలలో గొప్ప దేవుఁడు. ఒలింపస్ శిఖరము దేవతా నివాసమని చెప్పఁబడినది. ఒలింపస్ శిఖరము థెస్సలే యం దున్నది.

జెరూసలెమ్ పట్టణము దీనిని క్రైస్తవులు, మహమ్మదీయులు, హోలీసిటీ యనియు, ఈపాలస్తినా దేశమును హోలీ లాండ్ అనియు భక్తిపారవశ్యమునఁ బల్కెదరు. దీనింగూర్చి బైబిలునందుఁ గానఁగును.

క్రీ. శ. ౧౫౧౭ నుండి మహమ్మదీయా క్రాంతమై యున్నది. జెరూసలెమ్ నాల్గుభాగములుగ నున్నది. తొల్లింట జోహోవా దేవాలయ ముండినతావున నిప్పుడు ఉమార్ మశీదు కట్టంబడి చూడ వింతగనుండును. ఈప్రదేశమునకు హరామ్ అనిపేరు. ఇది మహమ్మదీయ భాగము.

క్రిస్టియనుభాగమున చర్చాఫ్ హోలీ సెపుల్చర్ కలదు. ఇది క్రీస్తుప్రభువు శిలువవేయఁబడిన తావనియందురు. కాని పెక్కండ్రికిది ఆతావుకానేరదని యభిప్రాయ భేదములు కలవు.

ఆర్మీనియనులు, యూదులు, వేర్వేఱుభాగములందు వసించుచున్నారు. యూదులు మార్ మశీదులోనికిఁ బోరాదఁట. వారు పురాతనపు టావరిణపు గోడకడ కేఁగి విలపించుచుందురు.

జెరూసలెమునందు హీబ్రూ విశ్వవిద్యాపీఠము (యూనివర్సిటీ) కలదు. క్రైస్తవులకు, మహమ్మదీయులకు యాత్రాస్థలమె యున్నది. క్రీ. శ. ౧౯౧౭ మొదలుకొని క్రొన్నినూతనకట్టడములు కట్టంబడి పట్టణము పెరిఁగినది. ౧౯30 జనాభామేరకు జనసంఖ్య ౯౦౪౦౭

జెరూక్వ— రాజ్యసంబంధ పరిభాషా పదము. Jerqu— కస్టమ్సు ఉద్యోగులందు గొప్పయుద్యోగియొక్క పని. ఈతని కచేరీయందు దిగుమతియోడల సరకులలెక్కలు తనిఖీచేయఁబడి సరిచూడఁబడును.

జెసూయిట్ క్రైస్తవ మతశాఖ— క్రీ. శ. ౧౫౪౩ లో స్థాపింపఁ బడినది. దీని పూర్వనామము Society of Jesus ప్రపంచ మందంతట నీమతస్థులు కలరఁట. ఆదిని నమ్మని వారియందు క్రీస్తుభక్తి వ్యాపింపఁ జేయుటయే వీరికోర్కెగా నుండెనఁట. కాని పిదప రాజకీయములందుఁ బాల్గొనుచు ననుమానమునకుం గురి యగుచుండిరఁట. వీ రింగ్లాండు మొదలగు నాంగ్లసీమలందుఁ బెక్కుపాఠశాలల నడపుచున్నారఁట.

జేడ్ రత్నము (JADE)— ఇది mineral Tremolite జాతిరాయిగఁజెప్పంబడిన రత్నము. చాల గొప్పరాయి. దీనియందు ముఖ్యముగా Silicate of magnisia and lime కలదని చెప్పంబడినది.

జే 'J' అక్షరమునకుంజెందిన క్రైస్తవ పురుష నామములు— Jabez హీబ్రూ, Sorrow అని యర్థము.

Jack (See John)

Jacob హీబ్రూపదము. Supplanter అని యర్థము. ఇందుకు Jacques అనునది French రూపాంతరము. దీనిముద్దుపేరు Jake అనునది.

James హీబ్రూపదము. (Same as Jacob) పెక్కండ్రు రాజుల కీపేరుండెను.

Japhet, -Japhette హీబ్రూ పదము. నో యొక్క ఒక కుమారుని పేరు. Extender అని యర్థము.

Jared హీబ్రూ పదము. Descender అని యర్థము.

Jarratt ట్యూటానిక్కు పదము. Firm Spear అని యర్థము.

Jason గ్రీకుపదము. Healer అనియర్థము.

Jasper, Jaspar పర్షియన్ పదము. Great treasure అని యర్థము.

Javan హీబ్రూపదము. జోసెపు యొక్క నాల్గవ సుతునిపేరు. ఈతఁడు Grecian తెగ వారికి మూలపురుషుఁడు.

Jedediah హీబ్రూ నామము. Lord's beloved అని యర్థము.

Jeffrey ట్యూటానిక్కునామము. Good peace అని యర్థము.

Jeremiah హీబ్రూ పదము. Exalted of God అని యర్థము. St. Jerimiah ఋషి పేరు. (హీబ్రూ) దీనినుండి కల్గిన ముద్దుపేర్లు Jeremie-Jeremy-Jerry అనునవి.

Jermyn లాటిను నామము. German అని యర్థము.

Jerome గ్రీకు పదము. Holy name అని యర్థము.

Jervis, Jervoise ట్యూటానిక్కునామము Spear warrior అని యర్థము.

Jesse హీబ్రూ నామము. Lord is అని యర్థము.

Jethro హీబ్రూ పదము. His excellence అని యర్థము.

Jex నవీన కల్పితపదము.

Joab హీబ్రూపదము. Lord is father అని యర్థము.

Joachim, Joaquim, Joaquin హీబ్రూ పదము. The Lord will Judge అని యర్థము.

Job హీబ్రూపదము. Persequted one అని యర్థము. Job విశేషభక్తుఁడు.

Jocelin, Jocelyn, Joscelin, Josselin, Joycelin లాటిన్పదములు. Just sportim అనియర్థము. ముద్దుపేరు Josslin.

Joel హీబ్రూ పదము. Whose God is Lord అని యర్థము. ఒక భక్తుఁడు.

John, Johan హీబ్రూ పదము. Gods gracious gift అని యర్థము. ఇదియొక మహాభక్తుఁడగు జ్ఞానిపేరు. దీనినుండి కల్గిన ముద్దుపేరులు.

Johnny, Johnnie, Jack, Jock స్కాట్లండులో Jockey అని కలదు.

Jonas, Jonah హీబ్రూ పదములు. St. Jona ఋషిపేరు. Dove అనియర్థము. ఈతఁడు హీబ్రూఋషి; జ్ఞాని; భక్తుఁడు.

Jonathan హీబ్రూపదము. Lord's gift అని యర్థము. యూదుల రాజకుమారుఁడు. అంతఃకరణశుద్ధికిఁ బేర్వడసినవాఁడు. అతనిపేరు "Bro Jonathan" అనునది. అమెరికా V. S. కు ఒక nic-name గా నెన్నుదురు.

Jordan హీబ్రూపదము Fast flowing అనియర్థము. ఒక యూదాదేశపు నదిపేరు.

Joscelin (see Jocelin.)

Joseph హీబ్రూపదము addition అని యర్థము. స్వప్నఫలము లెఱింగినజ్ఞానియు, మంత్రిత్వ మొసగ్చినవాఁడునగు నొకమహామహుఁడు

Joshua హీబ్రూపదము. Lord saves అని యర్థము. దీసంగలిన ముద్దుపేరు Josh అనునది. స్వార్థత్యాగియగు Joshua పేరు.

Josiah, Josias హీబ్రూపదము. ఒకమహాత్ముని పేరు. Lord's fire అనునర్థము.

Joyce లాటిన్పదము. Sportive అని యర్థము.

Juan హీబ్రూపదము.(same as John) lord's gracious gift అని యర్థము.

Judas, Jude హీబ్రూపదము. god's prise అని యర్థము.

Julian, Julien, Julius, Jules, లాటిన పదము. పెద్దగడ్డము పెరిఁగినవాఁడని యర్థము. దీనియందలి ముద్దుపేరు. Jule, Julius అనునది రోమనుచక్రవర్తుల కుంచిన పేరు.

Junius లాటినుపదము. రోమను దేవత Juno సంబంధనామము. Justin, Just, Juste, Justinian, Justinien, Justinus, Justyn, Justus లాటిన్ నామములు. న్యాయమని యర్థము.

జే (J) అక్షరమునకుం జెందిన క్రైస్తవస్త్రీలనామములు- Jacintha,

Jacinthe, Jacinta గ్రీకుపదములు. ఒకరంగునకర్థము. Hyacinthe యొక్క రూపాంతరమనితలంపఁబడుచున్నది.

Jacobina, Jacobine, Jacqueline, Jacquetta, Jacquette Jacquenetta—హీబ్రూపదములు. తిరుగ నాటునది యనియర్థము. Jacob పదము కొంత మారినకతన నది స్త్రీవాచకపదమని యెన్నఁబడు చున్నది.

Jamesina హీబ్రూ పదము. తిరుగ నాటునది యనియర్థము. ఇది Jocob యొక్క పర్యాయపదమగు James యొక్క స్త్రీవాచకపదము.

Jane, Janet— హీబ్రూ పదములు. దేవుని కటాక్షపూర్వకబహుమానమనియర్థము. దీనినుండి గల్గిన ముద్దుపేరులు Jenie, Jean, Jeanie, Jeanne, Jen, Jennie, Jenny, Jeane.

Jean, Jeanne, Jeane, Jeannette, Jeanette, Jennette, Jeanetta—స్కాచిపదములు. దేవుని కటాక్షపూర్వకబహుమానమని యర్థము. ఇవి యన్నియు Jane యొక్క స్కాటిషుభాషారూపములని తలంపఁబడుచున్నవి.

Jemima—హీబ్రూపదము. గువ్వ(పక్షి) యనియర్థము.

Jennifer, Jennefer, Jenifer—సెల్టిక్కుపదములు. తెల్లని కెరట మనియర్థము. ఐర్లండు దేశమున వ్యాపకము గాంచినపదములు.

Jeromette— గ్రీకుపదము. పవిత్రనామము. Jerome యొక్క స్త్రీవాచకపదము.

Jessica, Jessie, Jessy, Jess—హీబ్రూపదములు. ఇవియును Jane యొక్క స్త్రీవాచకపద రూపాంతరములని తలంపఁబడు చున్నవి. స్కాట్లాండునందు వాడఁబడుచున్నవి.

Jessidora— కలుపఁబడినపదము. దేవుని కటాక్షపూర్వకబహుమానార్థము.

Jewele— హీబ్రూపదము. ప్రాణ మని యర్థము.

Jezebel— హీబ్రూపదము. పాతివ్రత్య నియతి యనియర్థము.

Joan, Joanna, Joannes, Johanna, Johanne, Johannes—హీబ్రూపదములు. దేవునికటాక్ష మనియర్థము. క్రైస్తవమతప్రచారిణి (క్రీస్తుశిష్యురాలు) యగు నొకభక్తురాలి పేరు. ఈమె పేరు Jonna. తక్కినవి దాని ప్రతిరూపపదములు.

Joletta— లాటిన్ పదము. ఉదారంగని యర్థము. ఒకపువ్వు పేరు.

Joscelind—లాటిన్ పదము. న్యాయమని యర్థము. Joscelin పదముయొక్క స్త్రీవాచకపదము.

Josephine, Josefina, Josephina, Josefa, Josephe, Josepha, Josefine—హీబ్రూపదములు. అధిక మని యర్థము. దీనినుండి కల్గిన ముద్దుపేరులు, Jo, Jozy, Pheenie. ఇవి Joseph యొక్క స్త్రీవాచకపద రూపాంతరపదములు. ఇంకను నెపోలియను బోనోపార్టియొక్క మొదటిభార్య యగు జోసెఫైన్ చక్రవర్తినిపేరుగఁ గొంత ప్రచారమందిన పదము.

Joy, Joyce—లాటిన్ పదములు. ఉల్లాస మనియర్థము.

Juana, Juanita—హీబ్రూపదములు. దేవునికటాక్ష మని యర్థము. ఇవి Joanna యొక్క సమానపదములనియు, Juan యొక్క స్త్రీవాచకపదము లనియుం గూడ తలఁపఁబడు చున్నవి.

Judith, Juditha, Judithe—హీబ్రూ పదములు. పొగడ్త యనియర్థము. దీనినుండి కలిగిన ముద్దుపేరు Judy.

Julia, Julie, Juliana, Juliane, Julienne, Juliet, Julietta, Juliette, Joliette, July —లాటిన్ పదములు. మెత్తని కురులుగల యనియర్థము.

Juno—లాటిన్ పదము. రోమక దేవత పేరు.

ఈ దేవత జూపిటరుభార్యగను, యువతీజన రక్షకురాలుగను బూజింపఁబడెడిది.

Justina, Justine—లాటిన్ పదములు. న్యాయ మని యర్థము. Justine, Justus అను పదములకు స్త్రీవాచకపదము.

జేగురు—సుద్దమట్టి చూడుఁడు.

జేతవనవిహారము—శ్రావస్తిపురమునకు దక్షిణముగా నొకమైలుదూరమున నీమిత ముండిన పాడుదిబ్బ కలదు. ఇట బుద్ధభగ వానుఁడు వసించి బోధించుచుండెననియు, దీనిని శ్రవస్తిపురవాసియగు సుదత్తుండను వణిక్పుంగ వుఁడు నిర్మించెననియు, దీనితోఁట ఆదిని ప్రసేన జిత్తుసుతుండగుజేతునిదై యుండెననియు, నతఁడు దానిని అనాథపిండిక యనునామెకు విక్రయింప, నామె వారికిచ్చె ననియు, ఇం చానందుఁడు నాటినమామిడిచెట్లుండెననియుఁ జెప్పఁబడినది.

జేబు రుమాళ్ళు— జేబురుమాళ్ళు తొలుత నొయ్యారముల కునికిపట్టగు నిటలీదేశ మున వాడుక ప్రారంభమయ్యెను. అటనుండి పెక్కు-దేశములవారు నేర్చుకొనిరి. అటులనే ఇంగ్లాండును, ఇంగ్లాండునుండి భరతదేశమును గూడ జేబురుమాళ్ళను వాడఁ బ్రారంభించెను. దేశభాషయందు కర్చీఫ్ అన చిన్నపరిమాణము గలశాలువ యనియర్థము. ఇంక ఆంగ్లభాషలో Hand-kerchief అన చేతిచిన్నశాలువయని తెలుచున్నది.

ఇవి తొలుత పొడ వెక్కు-వగను, వెడల్పు తక్కు-వగను నుండిచుట్టును వివిధములగు సంచులు జిలుఁగులు, పనితనమును గల్గి యుండునవి. శృంగారముల కున్కి-పట్టగు పరాసుదేశమునం దివి అనేకపరిమాణములుగ వివిధశృంగారము లతోఁ జేయఁ బడుచు మనోహరములుగ నుండినవి.

పదునెన్మిదవ శతాబ్దమున . ఫ్రెంచిరాజ్య మేలు చక్రవర్తులు బహువైభవోపేతులును విన్నాణములకు విశేషసాభిలాష కలవారునుగ నుండిరి. ఆమహావైభవకాలమున మేరీ ఎంటో యినెట్టి యనంబడునొకమహారాజ్ఞి యొకనాఁటి ప్రసంగవశమున నీ జేబుశాలువలం గూర్చి ముచ్చటించుచు ,,ఇవి ఇన్నిపరిమాణములలో చేయఁబడక చౌకముగ మాత్రమే చేయం బడుచో నెంతయో బాగుండెడిని" అని వాక్రుచ్చెనట. దానిని వినిన భూపాలుండును క్రీ.వె. 1785 సం॥ జనవరి 2వ తేదిగల రాజాజ్ఞ నొసంగి నంతటినుండి జేబురుమా ళ్ళన్నియు పొడవువెడల్పులు సమముగ నుండి తీరవలయు నని విధించెనఁట. అంతటినుండి అట్లే మాటియు నేఁటికిని ఆచారముగ నడచు చున్నదఁట.

జేమ్సుకుక్కు (James Cook)-ఆంగ్లే యుఁడు నావికుఁడై యనేకసముద్రముల సంచ రించి చాలతావులం గనిపెట్టినవాఁడు. క్రీ. వె. ౧౭౨౮ అక్టోబరు ౨౭ జననము.

న్యూజిలాండు, ఆస్ట్రేలియాతీరముఁ గనిపెట్టి New Hebridies నుండూచిలోనికేగి న్యూక్రి డోనియా, హావాయిన్ ద్వీపములంగనిపెట్టి అటఁ జంపఁబడెను. ౧౭౭౯ ఫిబ్రవరి ౧౪ తేది.

జెగాంటోలోజీ (Gigantology)—రాక్ష సత్వము రాక్షసులంగూర్చిన కళ.

...త్వాలాయనగోత్రము- భరద్వాజ ఉపగణము చూడుఁడు.

జైత్రిగోత్రము-భరద్వాజఉపగణముచూ

జైన (అర్హత) మతనిషేధములు— జగ మంతయు క్షణికమై నశించుచుండు నను (బౌద్ధ) సిద్ధాంతమునందు నమ్మకము గల్గియుం డుటయు, దిగంబరజైనులందు శ్వేతాంబరధర్మ మున నమ్మకము, శ్వే బరజైనులందు దిగం

బరధర్మమున నమ్మకము, తీర్థకరులయొక్కయు, జైనమునులయొక్కయు, స్వాములయొక్కయు మహిమలందు నమ్మకము తగ్గుటయు, జినదేవుని యందు, తీర్థకరులందు, మునులందు, భక్తిలేకుండుటయు, శరీరమే నేనను నహంభావము గల్గియుండుటయు, జంతుహింసయు నకాలభోజనాద్యనాచారము లొనర్చుటయు నప్తనిషేధ కార్యములుగఁ జెప్పఁబడినవి.

జైనమతపంచజ్ఞానములు— పంచజ్ఞానములు చూడుఁడు.

జైనమతభేదమునిగ్రంథసిద్ధాంతము— తొలింట జైనమత మంతయు నొకటిగనే యుండెను. బుద్ధభగవానుఁడు జైనధర్మమునుండి కొన్నిపద్ధతులను మార్చి తన బౌద్ధమతమును గుదిర్చెను. కడపటి ౨౪వ తీర్థకరుఁడగు మహావీరస్వామి (బంగాళములోని) రాఢాదేశమున, లాడవజ్రభూమి, శుభ భూమి, యనుబహు తావుల పండ్రెండు సంవత్సరములకు పైఁగా సంచారము సల్పి, పదమూఁడవసంవత్సరమున జైనజ్ఞానియై నిగ్రంథసిద్ధాంతములను బోధింప నారంభించెను. నిగ్రంథసిద్ధాంతము పార్శ్వనాథసిద్ధాంతమునుండి వేఱగు సిద్ధాంతము.

అశోకునిపాలన మాదిగ ౨౯వ సంవత్సరమున అతఁడు వేసిన స్తంభముల శాసనములందొక స్తంభశాసనమునఁ బ్రశంసింపఁబడినది.

జైనమతము— అర్హతమతముచూ.

జైనమత షట్పవిత్రక్షేత్రములు—

౧- శత్రుంజి లేక శత్రుంజయ పర్వతము- ఇది ప్రధాన పవిత్రక్షేత్రము. దీనిని సమ్మేట్ శిఖరమని జైనమత గ్రంథముల వాడియున్నారు. కథియవాడములోని తూర్పుభాగమున పాలిటానా సంస్థానములోనిది. ఆదినాథతీర్థకర క్షేత్రము. ఇటఁగల జైనదేవాలయము చాల గొప్పకట్టడము. దీని జీర్ణోద్ధారము కుమారపాలమహారాజుపాలనమున (పట్టణమురాజధాని) వాగ్భటదేవుఁడను ధనికునిచే నొకకోటి రూపాయల వ్యయమున నొనర్పఁబడినదని అట నొకశాసనము కలదు.

౨ గిరినార్ (గిరినగరము)— జూనగడ్ సంస్థానములోని జూనగడ్ (తొల్లింటిపేరు గిరినగరమే) పురమునఁ గతిపయదూరమునఁగల కొండపైనున్న జైనక్షేత్రము. ఇట పరశునాథ, నేమినాథ దేవాలయములు కలవు. పర్వతము ప్రక్కఁబడియె ఫలాశినీనది ప్రవహించుచుండును. ఫలాశినీనదికి స్వర్ణరేఖానది యనియుం బేరుకలదు. ఇది దిగంబరజైనుల దివ్యక్షేత్రము. నేమినాథుఁడు శ్రీకృష్ణుని సమకాలికుఁడు. ఇట నిర్వాణపథ మందెను. ఆయన ప్రథమశిష్యుఁడు దత్తాత్రేయుఁడను నృః

గిరినగరము బృహత్సంహిత ౧౪-౧౧యందుఁ బ్రశంసింపఁబడినది. గిరినారునందుఁగల రుద్రదమనశాసనము ప్రసిద్ధము. తొల్లింట నిది దత్తాత్రేయ మహర్షియొక్క ఆశ్రమము. స్కాందపురాణ ప్రభాసఖండము ౧-౧౧ వస్త్రపాతమాహాత్మ్యమున నిది వస్త్రపాతక్షేత్రమని చెప్పఁబడినది.

మఱియు శిశుపాలవధ యను నాటకమునఁ జతుర్థాంకమున దీనిప్రశంస కలదు.

౩ ఆబు (అర్బుదపర్వత) శిఖరము-రాజపుత్రస్థానములోని శిరోహి సంస్థానమున ఆరావళి (ఆదర్యావళి) పర్వతముపై నున్నది. ఇట బుషభతీర్థకరులయొక్కయు, నేమినాథతీర్థకరులయొక్కయు దేవస్థానములు కలవు. ఆబుశిఖరమున భరతదేశమునఁ గురియువర్షములలో మొదటివాన కురిసి పిదపఁ దక్కినతావులం బడునని ప్ర కలదు.

ఇట వశిష్ఠాశ్రమ ౦ దానింగూర్చిన

ప్రశంస మహాభారతము వనపర్వము ౮౨ అధ్యాయముననను, పద్మపురాణము స్వర్గఖండము ౧౧ అధ్యాయముననను గలదు. ఇటనే తన హెూమ ధేనువగు కామ ధేనువును(నందినీ ధేనువును) విశ్వామిత్రుండు గైకొని యేగు తఱి నాతని నెదిరింపఁ దనతెపోమహిమచే హెూమగుండమునుండి పరమారుం డను క్షత్రియవీరు నుద్భవింపఁ జేసెననియు,అతఁడు పరిమార క్షత్రియసంతతికి మూలపురుషుఁ డాయెనని యుఁ జెప్పఁబడినది. ఆబూశిఖరిమునసనే ప్రసిద్ధికెక్కిన అంబాభవాని దేవస్థానము కలదు.

౪ అష్టాపద క్షేత్రము.

౫ సమ్మెత్ శిఖరము — బీహారములోని హజారీబాగుజిల్లా, పరశునాథ పర్వతముపై నున్నది. E. I. R. ఇశ్రీ(ఈశ్వరి)స్టేషనునుండి సమీపము.జైనతీర్థకరులలో ౨౩వ తీర్థకరుండగు పరశునాథుఁ డిట నిర్వాణపథ మందెను. పరిశునాథస్వామి శ్వేతాంబరజైనుఁడు గాన నీదేవాలయము శ్వేతాంబర జైనులవశమున నున్నది. (మహావీరస్వామిశిష్యులు దిగంబరజైనులు.)

జైనతీర్థకరు లిఱువదినల్గురిలో పందొమ్మిండ్రు తీర్థకరు లిట నిర్వాణపథ మందుటం జేసి జైనులకిది యెక్కువపవిత్రయాత్రాస్థలమును, దిగంబర శ్వేతాంబర జైనులను నిరుతెగలవారికిని గూడ యాత్రాస్థలము గూడ నై యున్నది. ఈపర్వతమునకు సమ్మెదగిరి యనియు, మల్లపర్వతమనియుం గూడ పేర్లు కలవు.

౬ చంద్రగిరి, లేక చంద్రనాథము—హిమవత్పర్వతములపైనున్న జైనక్షేత్రము. మానస సరోవరమునకును, కైలాసశిఖరమునకును సమీపము. అటనుండియే మార్గములు కలవు. పెక్కుతావుల జైనగ్రంథముల జైనపవిత్ర క్షేత్రము లైదే యనియు, అష్టాపదక్షేత్రమునకు చంద్రనాథమే జైనపవిత్రక్షేత్రముగఁ జెప్పఁబడినది.

ఇంకను, మైసూరురాజ్యమున శ్రీరంగపట్టణమునకుఁ గొంతదూరమున, శ్రావణ బెలగోలమున నొక చంద్రగిరి గలదు. ఇదియు (శ్రావణ బెలగోళము) జైనపవిత్రతీర్థమే. దీనికి తొల్లింటి పేరు దేయదుర్గ మని యుండెనఁట. ఒకప్పుడీపర్వతమునకు పద్మగిరి యనియుం గూడఁ బేరుండెనఁట. దీనితొల్లింటిపేరు చంద్రగిరి యఁట.

మగధరాజ్యమున మౌర్యచంద్రగుప్తుని పరిపాలనకాలమున నొకతఱి ద్వాదశవర్ష క్షామము గలుగ నక్కాలపు జైనమతాధిపతియగు భద్రబాహుస్వామి అట వసింపఁజాలని జైనసంఘముతో బయలువెడలి కర్నాటదేశమందలి ఈ శ్రావణబెలగోలమున కేతెంచి రఁట. భద్రబాహుస్వామి క్రీ. పూ. ౩౫౭ సంవత్సరమున ఇటనే నిర్వాణపద మందుటంజేసి యిదియు దిగంబరజైనుల స్వాధీనమున నున్న జైనపవిత్ర క్షేత్ర మయ్యెను. ఇట భద్రబాహుస్వామివిగ్రహము గొప్పది. ఒకటేశిలనుండి చెక్కఁబడినది. నిలుచున్నటులఁ జెక్కఁబడినది. చూచువారిలకు వింత గొలుపుచుండును.

భద్రబాహుస్వామి యటుల బయలుదేరి వెడలినతోడనె మిగిలిన మగధదేశమందలి జైనులకు స్థూలభద్రస్వామి యధిపతియయ్యెను. వారు శ్వేతాంబరజైను లైరి. భద్రబాహుస్వామియనుచరు లగుజైనులు దిగంబరజైనులనంబడుదురు. జైనసిద్ధాంతము. దిగంబర శ్వేతాంబరభేదములు చూడుఁడు.

శ్రావణబెలగోమున చెంద్రచెట్ట (చంద్రగిరి) పై క్రీ. పూ. ౪, ౫ శతాబ్దములనాఁటి శాసనములు కలవు. ఇటఁ గల శిలావిగ్రహమునకు గోమటేశ్వరుఁ డని పేరు. మౌర్య చంద్రగుప్తుండును, కొంతకాలమునకు జైనమతము స్వీకరించి జైనస్వామియై యిట కేతెంచి యిటనె నిర్వాణపద మందినవాఁడు.

జైనమత శక్తులు — షోడశశక్తులు: ౧ రోహిణీశక్తి, ౨ ప్రజ్ఞాప్తిశక్తి, ౩ వజ్రశృంఖలాశ , ౪ కులిశాంకుశశక్తి, ౫ చక్రేశ్వరీశ ౬ వరదత్తాశక్తి, ౭ కాళికాశక్తి, ౮ మహాకాళీశక్తి, ౯ గౌరీశక్తి, ౧౦ గాంధారీశక్తి, ౧౧ సర్వాస్త్రమహాజ్వాలాశక్తి, ౧౨ మానవీశక్తి, ౧౩ వైరోహిత్యశక్తి, ౧౪ అచ్ఛుప్తాశక్తి, ౧౫ మానసా లేక మానసీశక్తి, ౧౬ మహామానసికాశకి అని హేమచంద్రుఁడు వివరించుచు వీటిని విద్యాదేవులని వచించియున్నాఁడు. నేమితీర్థకరునికడ కూష్మాండినీశక్తియు (అనఁగా కాకతీశక్తి) సుపార్శ్వనాథునికడ పద్మావతీశక్తియుఁ బరిచారికలుగ నున్నట్లు విగ్రహములందుఁ జిత్రించుచుందురు. వీరు యక్షిణులని యందురు.

ఇరువదినాల్గవ తీర్థకరుఁడు మహావీరస్వామి (అనఁగా వర్ధమానస్వామి)కి పరిచారికలుగ ధరణేంద్రయక్షుఁడును పద్మావతీశక్తియు నున్నటులఁ జిత్రింపఁ బడుచున్నది. వీరు నాగములనియు, పైవారుగ జన్మించి వారి కుపచారము లొనర్చుచున్నారఁట. అకలంకుఁడను జైనయతికి నీబౌద్ధులతో మతకలహము సంభవింప, కూష్మాండినీ (కాకతీ) శక్తి అకలంకునకుఁ దోడై జయము గల్గింప, బౌద్ధులకు తారాదేవి తోడై నిలిచెనఁట. ఓటమికి లజ్జించి తారాదేవి నొకకుండయందు దూఱ కూష్మాండిని దానిం దన్ని ముక్కలుగఁ జేసె నని రాజావళికథ యనుగ్రంథమునందుఁ గలదు. ఇది జైనమతగ్రంథము. ఇంక నీకాకతీశక్తింగూర్చి వేఱుకథనము గాన్పించెడిని. దీనినుండి కాకతీశక్తి జైనులదేవత యనుటకన్న హిందువులదేవత యనిన సమంజసముగ నుండెడిని. కాకతీశక్తి నాంధ్రులు కాకతమ్మ యని వాడుట సమంజసమే. వల్లభామాత్యకవి తన క్రీడాభిరామమున కాకతమ్మ నిట్లు వర్ణించి యున్నాఁడు.

సీ. పద్మలోచన భృగు బ్రహ్మసంయమివంశ
పరిపాటి కభినవాభరణ మయ్యె,
రమణి త్రేతాద్వాపరముల సంధ్యావేళ
మగనితోఁ బెక్కండ్లు మనువు మనియె,
నెలఁత కానకకన్న నెయ్యపుసుతునిచేఁ
జంపించె ముయ్యేడుసారు లరుల,
తరుణి హైహయరాజదంతాసిపటలంబు
గవడపేరుగఁ జేసి కట్టె నఱుత
గీ. మండపాకను పెనుపాక మాహురమున
గవరమున పోలాస ననిచె నిండి
యోరుగంట వసించె నీలోత్పలాక్షి
కాకతమ్మకు సైదోడు నేకవీర.

ఈపద్యమునుండి పెక్కుయోచనలు తోఁపక పోవు. ఈమెకు సాటిగఁ జెప్పంబడినది కాశ్మీరదేశపు ఏకవీరికాశక్తి. కాకతి యన కూష్మాండమునకర్థ మనుచుందురు. (త్రిలింగ సామ్రాజ్యము చూడుఁడు. ఈమె పరశురామునితల్లి రేణుక (శక్తి) వలెఁ దోచుచుండును.) అర్హాతమతము చూడుఁడు.

జైనసిద్ధాంతము—దిగంబర శ్వేతాంబర భేదములు- మగధరాజగు చంద్రగుప్తుని కాలమున నొకతటి ద్వాదశవర్షక్షామము గల్గెనఁట. అక్కాలమున జైనమతాధిపతియగు భద్రబాహుఁడట వసింపఁజాలని కొంతజైనసంఘముతో బయలువెడలి కర్నాటకదేశముం జేరెనఁట. మార్గమున మతబోధ సల్పుచు మతగ్రంథములు సంపాదించుచుండువాఁడఁట.

భద్రబాహుం డేఁగినపిదప మిగిలిన జైనులకు స్థూలభద్రుండనువాఁ డధిపతి (నాయకుఁడు) ఆయెనఁట. కరవుకడ నొకజైనమహాసభ పాటలీపుత్రమున జరిగెనఁట. అందేకాదశాంగముల (పదునొకండు పుస్తకముల) కుందోడు పండ్రెండవపుస్తకమున (ద్వాదశాంగమున) పదునాల్గు పూర్వములు (భాగము) (ఇది ౧౨వ పుస్తకము).

చేకూరెనంట. జైనులదివఱకు దిగంబరులు. కాని క్షామకాలమున పాటలీపుత్రమందలి జైనులు తెల్లబట్టలంగట్ట నారంభించిరంట.

భద్రబాహుని యనుచరి జైనసంఘము క్షామానంతరము తిరిగివచ్చినపైని తెల్లబట్టలం గట్టు పాటలీపుత్ర జైనులఁ గాంచుచు, వారు సంపాదించిన ద్వాదశాంగ గ్రంథములం జదివి పూర్వములు నంగీకరింపక నిరసించుచు, వారితోం గలియనొల్లరైరంట. అప్పటినుండి దిగంబరజైను లని భద్రబాహుస్వామియొక్క యనుచరులకును, శ్వేతాంబరజైను లని స్థూలభద్రస్వామియొక్క పాటలీపుత్రజైనులగు ననుచరులకును పేర్లుగలిగి విభేదము లేర్పడియెనంట.

క్రీ. వె. ౮౦ మొదలు ౮౩ సంవత్సరములను నిరుతెగలవారును గలహించుచుఁ గడపు చేసిరి. పిదప క్రీ. వె. ౧౩౪ సంవత్సరమున గుజరాతులోని వైశాలీపురమున నొక మహాసభ జరిగి యందు నిరుతెగల మతగ్రంథములు వేఱుగ నిర్ణయము లేర్పడియెను. ఆసభకు దేవర్ధి యధిపతిగ నుండెను.

జైపూరుసంస్థానము— ఇండియాదేశమందలి రాజపుటానా ఏజన్సీలోని బ్రిటీషు రక్షితసంస్థానములలో నొకటి. (అంబేరు పురరాజ్యము చూడుఁడు.) ఇది ధనవంతము, ప్రజావంతము నైనది. జైపురము యొక్క రాజధాని చాల చక్కనిపట్టణము.

జైమి గోత్రము—పరాశరగణము చూ.

జైమిని గోత్రము—పీఠహవ్యలేక మూస్యగణము చూడుఁడు.

జైమిని ఋషి— ఈమహానీయుఁడు వేదవ్యాసునిశిష్యుఁడు. ఈతనికి గురుం డొసంగిన వేదములలో ఋగ్వేదమున కర్తసంపుటి యొనర్చినవాఁడు. ఈతఁడు పూర్వమీమాంసను (సూత్రములు) రచించిన మహావిద్వాంసుఁడు. ఈతఁడు స్థాపించిన మతమునకుఁ బూర్వమీమాంసామత మనియుఁ గర్మవాదిమత మనియుం బేర్లు కలవు. వేదమే స్వతఃప్రమాణ మనియు, సత్కర్మము సత్ఫలమును, దుష్కర్మము, దుష్ఫలానుభవమును, కామ్యనిషిద్ధకర్మములు బంధమును నొసంగు ననియు, దైవారాధనము నిరర్థకదోషకార్య మనియు, సత్కర్మదుష్కర్మలను ధర్మమువలననే తెలియనగుం గాన ధర్మజిజ్ఞాస కర్తవ్య మనియు నితని సిద్ధాంతము. ఈయన సామవేదాధ్యాపకుఁ డనియు, జైమినిభారతము రచించినవాఁ డనియుఁ, గొన్ని సందేహములకు సమాధానము చేయు నాశ్రయించెననియుఁ, ఆయన ధర్మసందేహములంగూర్చి యడిగిన కొన్ని ప్రశ్నలవలన నాయనకు సమాధానవృత్తి యాయె ననియు దానికే మార్కండేయపురాణ మని పేరు వచ్చె ననియుఁ జెప్పఁబడెను.

జైవతాయన గోత్రము— పీఠహవ్య లేక మూస్యగణము చూడుఁడు.

జైవత్యాయనగోత్రము— పీఠహవ్యలేక మూస్యగణము చూడుఁడు.

జైసల్మేరు సంస్థానము— ఇండియాదేశము నందలి రాజపుటానా ఏజన్సీలోని బ్రిటీషురక్షిత సంస్థానము లగువానిలో నొక రాజపుత్రసంస్థానము. (రాజపుటానా ఏజన్సీ చూడుఁడు.) జైసల్మేరుపురము రాజధాని. ఇది చాల పెద్దరాజ్యమే గాని చాల మోటకప్రదేశము. బికనీరురాజ్యము ప్రక్కది. (బికనీరు సంస్థానము చూడుఁడు.)

జైహ్వాజిజీపంతి గోత్రము— జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

జైహ్వాయని గోత్రము— జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

జైహ్వాయన (జైహ్వాలాయన) గోత్రము— భరద్వాజ ఉపగణము చూడుఁడు.

జొన్న (చేసు) చెట్టు—లా. Holchus Sorghum ఇం. Cholum. జొన్నలకు మొక్కజొన్న (మక్కా-జొన్న) లనుం గూడ Maize అనుపేరు ముం గలదు. సం. యావనాలనిభః అని దీనిని వ్రాసిరి. కాని యిది మొక్కజొన్న లకు వర్తించునామము. వృత్తిః తెల్లజొన్నలు, వర్ణించునవి అని యుండగూడదని కొందరనిరి. కాని యిది మొక్కజొన్న పొత్తిలోనిగింజలకువర్తించును.

జొన్నలు:- ఎఱ్ఱజొన్న, తెల్లజొన్న, పచ్చ జొన్న యను మూఁడు భేదములుగల ముఖ్య జాతులు కలవు. ఇవి చెట్టున కంకియందు గింజలు గలజాతి. ఇంకను మొక్కజొన్నయందు ఎఱుపు, తెలుపు, పచ్చ రంగుల భేదములే కలవుగాని ఇవి కంకికి బదులు పొత్తియందుఁ జేరి గట్టిగ నంటి యుండుగింజలు. ఇవి లేఁతగనున్నప్పుడు కాల్చి కొనియు, వేయించుకొనియు, ఫలాహారపదార్థ ముగ వాడుచున్నారు. మొక్కజొన్నయందు పెద్దపొత్తులు గలజాతి శ్రేష్ఠ మందురు. సాదా జొన్నలందు ఎఱ్ఱజొన్నలు శ్రేష్ఠ మందురు.

జొన్నలన్నమువండియు, జొన్నపిండి రొట్టెలు చేసియు, పిట్టు చేసియు, నాహారముగ నుపయోగింతురు. గురుత్వముగల్గి బలకరమై శరీరమును బలపఱచుటతో గట్టిపఱచును. కఫ పైత్యము లను హరించి, మలమూత్రముల నధికపఱచి వెడలించి వీర్యవృద్ధిం గల్గించు ననియు, నించుక గుల్మము, మూలవ్యాధి, వాతపైత్యముల నుద్రేకింపఁజేయు ననియుఁ జెప్పఁబడినవి. పాలు, నెయ్యి, వాము జొన్నల దోషములకుఁ బరిహారములని చెప్పఁబడినవి.

తెల్లజొన్నలు వాతమనియు, జఠరాగ్ని మందగించుననియు, పచ్చజొన్నలు పైత్యాధిక్య మనియు నందురు.

జొన్న వ్యవసాయము— ఇది భరత దేశము జన్మభూమిగాఁగల పంట కాదనియు, ఆదికాలమందే భరత దేశమునకుఁ దేఁబడి యిచ్చట స్థిరపడిపోయిన దనియుఁ బెక్కండ్రు తలంచుచున్నారు. ఈజిప్టు దేశమందున్న ధుర్రా గింజలును, దక్షిణాఫ్రికాయందున్న కఫీర గింజ లును, ఆస్ట్రేలియాయందలి బ్రూమ్మ్కారమ్‌గింజ లును, ఇటలీదేశమందలి కారస్ గింజలును, భరతదేశమందలి జొన్నలతో పోలికలం గలిగి యున్నవి. భరతదేశమం దిప్పుడు చిన్న గింజలు గల తెల్లజొన్నయును, పెద్దగింజలుగలపచ్చజొన్న యును, రెండు ముఖ్యజాతుల జొన్నలు కానం బడుచున్నవి. ముప్పది లేక నలుబది దుక్కు లకు మించనివాన జొన్నచేనుజీవితమున కలుగ వలయును. అధికవర్షములు గురిసిన జొన్నపంట నష్టమగును. భూములు పదునునిలుపుకోఁగలవిగ నుండవలెను. బంకభూములు, రేగటిభూములు, జొన్న పంటకుఁ బ్రశస్తములు. ఇసుక భూములు పనికిరావు. బంకమన్ను, ఇసుకకలసిన గరపభూములందు జొన్న చక్కఁగానే పైరగు చున్నది. వేర్వేఱుదేశములందు వాన మంచుల ననుసరించి యిది పునాసపంటగను పైరుపంట గనుగూడ పైరుచేయఁ బడుచున్నది. అధికము గాని వర్షము లప్పుడప్పుడు పడుచుండిన నీపంట కుంజాల యనుకాలము. కర్నూలు మండల ప్రాంతములందు ఆగ్నేయమూలనుండి వీచుగాలి (పైరుగాలి) యీజొన్నపంటకుఁ జాల యను కాలమని యారోగ్యమని చెప్పఁ బడినది. ఈ గాలి వీవక యుక్కగా నుండినపక్షమునఁ గంకికి పురుగు పట్టి పంట చెడిపోవును. నెల్లూరు జిల్లా, దత్తమండలములు, దక్కన్లోని జిల్లాలు మొదలగుచోట్ల జొన్నలు విస్తారముగ పండు ప్రదేశములందు, కంకులు పెరిఁగి పాలుబోసి కొన్నుకాలమున, ఈ గాలి తప్పక యుండనిచోఁ బంట నష్టమగునని రైతులు చెప్పుదురు. పెద్ద పునాస, ముదురు కారు యనుపేర్లతో పునాస

పంటను, జ్యానీ జ్యూలై నెలలలోను, లేక రెండవ పైరను పేరుతో పైరుజొన్నను సెప్టెంబరు, అక్టో బరు మాసములలోను, జల్లునాచారముగ లను. కొన్ని తావులందుఁ గాలువనీటిని బెట్టుచు జొన్నలు పైరు చేయుచున్నారు. కాని, వర్షపుజొన్నలు నివి కలియవాదురు. జొన్న వేళ్ళతో గోగులు, నక్కదోస, చాల శ్లేష్మము యిజాతులు కల్గునని జొన్న చేలతోఁ గలిపి పండింతురు. కొంద రిటీ వల నల్లపెసలు, కుసుములు, అలచందలు, జనుము కూడ కలిపివేసినఁ జక్కఁగ నొప్ప పంట పండునని కనిపెట్టియున్నారు. పశువుల పేడ, ఇల్లు వీథులు ఊడ్చినచెత్త, గొఱ్ఱె మేఁకలను మందలాఁపుట, చెఱువులయందున్ను, ఊరినమన్ను, జొన్నచేలకు మంచి యెరువు లని చెప్పఁబడినది. అనుము, జనుము, ఉలవ మొదలగువానిని పైరుచేసి భూమిలోనికి గలియ దున్నిన పొలములందు పంట లధికముగ పండును. జొన్నలను రెండు మూఁడు నెలలు పాతర వేసిన నాహారమునకు శ్లేష్మముగ నుండు నందురు. జొన్న చొప్ప పశువుల కాహారమునకుఁ బనికివచ్చును. కాని, కడు లేతచొప్ప రోగ కరము. జొన్న లాభకరమయిన పంట.

జొరేస్టరు— పారశీకజగద్గురుఁడు. తెల్లిడీ రాజవంశమునకుఁ జెందిన పౌరుషస్పాస్ప్యుఁడు. తల్లి దుగ్ధోవాదేవి. ఇరాన్ దేశపు పార్శిపోలిస (పరశుపురము) జన్మస్థానము. మేసడోనియా దేశపు అలగ్జాండరు దండయాత్రయందు జండ వెస్తా (పారశీ వేదము) తగులంబడి పోవ పరమే శ్వర (అహురు) వరప్రసాదిగ జన్మించి, ఆ వేద ములను బూర్తిగ రచించినవాఁడు. జరథుస్త్ర జొరేస్టరుగా మారెను నఁట. తండ్రి యిడినపేరు స్పితముఁడు. జరథుస్త్ర యనిన ఋషి యని యర్థము. ముదిమిం జయించినవాఁడని భావము. మహమ్మదీయులు అగ్ని దేవళ మగు ఆతాష్ బెహరామ్‌పై డీకొనునాటి వాని నెమ్మనముచు నగ్నియందు వేసి మన్నించి మంజిరించెను. సాప శ్వాలిగ ... మన్మాయులు, ... కాలము బోధ ... కాలము ... గిపిచెను. ... .

జోడాల నక్షత్రములు— ... చూడుఁడు.

జోడియాకల్ లైట్ (Zodiacal light)- ఇది వెలుతురు. ... (ఫిబ్రవరి, మార్చి నెలలందు) ... (... సెప్టెంబరు అక్టోబరు మాసములందు) ఉదయ ... ... ఆకాశము భూమిలో ... ... మండలము ... ఉష్ణప్రదేశము (tropics) లందుఁ జక్కఁగ గానవచ్చును. జోడియాకు నుండి ... వ్యాపించుచుండు గాన దీనికి జోడియాకల్ లైటని పేరుంచఁబడినదందురు.

ఇది చీఁకటి యుండునాటి నాకాశము నిర్మల మైనరాత్రిఁ జక్కఁగఁ గానఁబడును. ఇది పలు వురాభిప్రాయలకు లోనైయున్నది. సమ్మతికొ ణపు ... సూర్యుని ... సంబంధ ... యెఱుఁగఁబడినది. మెర్క్యూరీ గోళములను ... ... తునుకలును ఇందు చేరియుండునని యుఁ దలఁపఁబడుచున్నది. ఇందు కొన్ని ... దీనినుండి వెడలిపోవు చుండుటయు ... ... పరిశీలనలనుండి తేలుచున్నది.

దీని కడనున్న ... యగ్రమునకు (Gegenschein) అనుజర్మనునామముగలదు. ఇది ప్రపంచ ము ... యొక్క వృత్తాకారముయొక్క అగ్రమని యు ఇది ... భూమిపై నగపడు ననియు కొందఱు పరిశీలకులును, సూర్యుని కోరానా

యొక్క భాగమని కొందరు పరిశీలకులును, అనుమానించు చున్నారు. మఱికొంద ఱిది ప్రత్యేకమైనదియేనాపెట యనెదరు. చతుర్థనాఁటివెన్నెల సైతము జోడియాకల్ లైటును మఱుగుపఱుపఁ గల్గియుండును. ఫిక్సెడ్ స్టార్సు చూడుఁడు.

జోడియాక్ (Zodiak)—భూమియందలి భూమధ్యరేఖ (Equator) కు సరిగా తలపై నుండునట్టుల పైని అనఁగా నాకసమునఁ గొంత దూరమున నిట్టిదే వేఱొక రేఖ కలదనుకొందము. దానికి 'జోడియా' కని ఫ్రాన్సుదేశ భాషయందు (Zodiaque) పేరు.

దీనిపైనను ఉత్తరాయణమున దీనికుత్తరమునను, దక్షిణాయనమున దీనికి దక్షిణమునను, సూర్యుఁ డుండునట్లు భూమి సూర్యునిం జుట్టి తిరుగుచుండునని పాశ్చాత్యఖగోళశాస్త్రమునఁ జెప్పఁబడినది. మఱియును జోడియాక్కువృత్తము పండ్రెండు భాగములుగ నొనర్పఁబడినది. అనఁగా ఆకాశమున కడుదూరమున భావింపఁబడిన ఈ రేఖ పండ్రెండు విభాగములుగఁగూడ శాస్త్రము వలన భావింపఁ బడినదని యెఱుంగునది. ఆకాశమున వీటిగుండా కన్పించు, లేక వీటికి తిన్నగాఁ గలనక్షత్ర సముదాయములనుండి వీటికిపూర్వపు జ్యోతిష పాశ్చాత్యవేత్తలు పేర్లిడియున్నారట. అవి 1 Arier, 2 Taurus. 3 Gemini, 4 Cancer, 5 Lio, 6 Virgo, 7 Libra, 8 Scorpio, 9 Sagittarius, 10 Capricornus, 11 Aquarius, 12 Pisces అని లాటిన్భాషాపదములుగ నున్నవి. వీటిని ఆంగ్ల జ్యోతిషవేత్తలు ఆంగ్లానువాద మొనర్చుకొని వాడుచున్నారు.

The Ram, the Bull, the heavenly Twins,
And next the Crab, the Lion, Shines,
The Virgin, and the Scales;
The Scorpion, Archer, and the Goat,
The man who holds the watering pot
And Fish with glittering scales.

వీట్లకు భరతదేశపు జ్యోతిషశాస్త్రమున మేషము, వృషభము, మిథునము, కర్కాటకము, సింహము, కన్య, తుల, వృశ్చికము, ధనుస్సు, మకరము, కుంభము, మీనము అని కుదురుచున్నవి.

ఇందు మొదటి యాఱును భూమధ్యరేఖకుత్తరమునను, (ఇది ఉత్తరాయణము), తరువాతి యాఱును భూమధ్యరేఖకు దక్షిణమునను (ఇది దక్షిణాయనము)నుండునని చెప్పఁబడినది.

జోన్ (Zone)— Zone అనిన ప్రదేశము ఒకభాగము. ఇందు భూమిగాని, సముద్రము గాని, రెండును గాని కూడ నుండవచ్చును.

ప్రపంచమున (World) — North Frigid Zone — North Temperate Zone — Torrid Zone — South Temperate Zone — South Frigid Zone అని. Zone నామములచేఁ బరఁగు భాగములు ప్రసిద్ధములు. Temperate Zones చూ.

జోయింటు స్టాకు కంపెనీ- -వాణిజ్య సంబంధ పరిభాషాపదము.

Joint Stock Company ఇది Limited liability గఁగాని unlimited గఁగాని ఉండనగును. అం దిరువదియొకటికిఁ దక్కువ కాని సంఖ్యగల భాగస్థు లుండి తీరవలయును. తక్కువభాగస్థు లుండుటకు Partnership అనియెదరు.

జోరీఁగలు — ఈఁగలు చూడుఁడు.

జోసెఫస్ ప్లేవియస్ చరిత్రకారుఁడు (Josephus Flavius Historian)— ఈ మహానీయుఁడు రోమన్ యూధుఁడు. (Jew)

ఆదిని జెరూసలెం నివాసి. టిటస్ గారు యూదు లను బందీలుగాఁ గొంపోయిననాఁడు బందీగాఁ గొంపోఁబడి పిదప రోమకపురియందు వసించు చుండువాఁ డఁట. కాన క్రీ. వె. ౩౭-౧౦౦ నాఁటివాఁడుగఁ జెప్పంబడుచున్నాఁడు. ఈయన చరిత్రకారుఁడగుట మువ్వురు రోమకచక్రవర్తు లీయనను మిత్రునిగా నాదరించిరఁట. ఈయన గ్రంథములు రెండు గానవచ్చెడిని. వీని G. W. Wiston పండితుఁ డనువదించి యాంగ్లగ్రంథములుగ నొనర్చ The Jewish War అనియు, Antiquities of Jews అను గ్రంథములుగ నున్నవి. ఈ యూదుచరిత్ర కారునివ్రాతలు నమ్మకములని ప్రతీతి వ్యాపించి యున్నది.

జౌగడాశాసనము గంజాంపురము నకు వాయవ్యదిశగా ౧౮ మైళ్ళదూరమున దుత్కల దేశమున నీదుర్గము కలదు. ఇట నొక రాతిపై సుప్రసిద్ధాశోకశాసన మున్న దని ఆర్కియాలోజికల్ సర్వే రిపోర్టు ౧౩-వ సంపు టమునలనఁ దెలియుచున్నది.

జ్ఞాతికి కళ్లను పామునకు పళ్లను విష ముండును—

జ్ఞాతిగుట్టునుఅనఁటికట్టుసుపదలు నని కావు—

జ్ఞాతిశ్చే దనలేన కిమ్—ఇదిసంస్కృత భాషయందలి లోకోక్తి. జ్ఞాతి యుండిన వేఱే యగ్ని యుండనక్కఱ లేదని యర్థము. అసూ యానలమని భావము.

జ్ఞానచిహ్నములు (౧౦) దశజ్ఞాన చిహ్నములు— ౧ అక్రోధము, ౨ వైరా గ్యము. ౩ జితేంద్రియత్వము, ౪ క్షమ, ౫ దయ, ౬ జనప్రియత్వము, ౭ నిర్లోభము, ౮ దాతృత్వము, ౯ శోకవిహీనత, ౧౦ భయ విహీనత. ఈపదియు జ్ఞానులకుండులక్షణములు.

జ్ఞానపంచకము— పంచజ్ఞానములు చూ.

జ్ఞానప్రసూనాంబ—అంబాక్షేత్రము చూ.

జ్ఞానఫలములు— వీట్లకే వైరాగ్యచతు ష్టయ మనియు, చతుర్విధపర్యాయము లనియు, ప్రాప్తులనియు నందురు. ౧ దుఃఖాభావము(దుఃఖ ములేకుండుట; తనకు లేదనువేదన లేకుండుట) ౨ సర్వకామావాప్తి -(తనకుఁ గల్గిన కోర్కెలు తీరి ఏ లేదనువేదన లేకుండుట) ౩ కృతకృత్యతా- (తానొనర్పవలసిన వన్నియు సిద్ధించినంతతృప్తి గల్గియుండుట) ౪ ప్రాప్తప్రాప్యత్వము—(తనకు లభింపవలసిన వన్నియు లభించినంతతృప్తిఁ గల్గి యుండుట.)

జ్ఞానభూమికలు— బ్రహ్మవేత్తలు చూ.

జ్ఞానము—జ్ఞానమన సర్వసాధారణముగ తెలివి యనుము. కాని వాఙ్మయమునఁ బరమేశ్వరునిగూర్చిన యెఱుకకే జ్ఞాన మని నామమందురు. ఇంకను నిది ద్వివిధముగ నుండెడిని. అప్రత్యక్షము లగు (తనయెదుట స్పష్టముగఁ గనుపట్టని) పరమాత్మ మొదలగువానింగూర్చిన జ్ఞానము అపరోక్షజ్ఞాన మనియుఁ, బ్రత్యక్షము లగుచుఁ దనకు స్పష్టముగ నింద్రియములచే గోచరించు వగినవానింగూర్చిన జ్ఞానమును బరోక్షజ్ఞాన మనియు వాడియున్నారు.

మఱియు జీవేశ్వరభేదభక్తియందుఁ బరోక్ష జ్ఞానమనియు, జీవేశ్వరులొకటేపదార్థ మనియు, నైక్యానుభవమున నపరోక్షజ్ఞానమనియుఁ గొన్ని గ్రంథములందు వాడియున్నారు.

ఇంకను బరమేశ్వరునియం దైక్యభావము స్థిరమై వీడనిజ్ఞానమును స్వరూపజ్ఞాన మనియు, నిద్రావస్థయందునను, జాగ్రదవస్థయం దొకా నొకప్పు డెప్పుడైనను వీడుచుఁ దిరుగ జ్ఞాప కముగల్గినతోడనే పరమేశ్వరునియందుఁ జేరు చుండు నైక్యభావము (పూర్తిగ స్థిరపడని) జ్ఞాన

మును వృత్తి (వ్యాపించు) జ్ఞానమనియు, వాడి యున్నారు.

ద్వైత స్థులు పరమేశ్వరునియందు లగ్న మగుటకై పెయర్థముల నుపయోగించు చుందురు.

జ్ఞానేంద్రియములు—ఇంద్రియములు చూడుడు.

జ్ఞానేశ్వరయోగి— తుకారామ్ మహా భక్తునకు బూర్వుండని చెప్పంబడిన మహారాష్ట్ర దేశస్థుడగు భక్తుడు, యోగాభ్యాసి, సేశ్వర సాంఖ్యధర్మపరుడు, పాటలతివిత్త్వముచెప్పఁగల్గి నవాడు. జన్మకాలము క్రీ॥ వె॥ ౧౨౭౫ అనియు, మృతి ౧౩౫౩ అనియుఁ జెప్పంబడినది. పీరు మహారాష్ట్రులు జ్ఞానేశ్వరమహారాజని వాడు చున్నారు. వీరికి నివృత్తినాథులు, సోపాన దేవులను నిర్వురు సోదరులును, ముక్తాబాయి యను సోదరియుఁ గలరఁట. వీరందఱును యోగాభ్యాస మొనర్చినభక్తులే యందురు.

ఈ మహాత్ముఁడు రచించినవి మూఁడుగ్రంథ ములు గాననగుచున్నవి. ౧ జ్ఞానేశ్వరి- ఇది భగద్గీతయు, దానిపై వీరివ్యాఖ్యయుం గలిసి యున్న మహాగ్రంథము. దీనింగూర్చి మేడం బ్లే వట్స్కీ అమ్మగారు తమ The Voice of the ilence అనుగ్రంథముయొక్క పీఠికయందుఁ బొగడియున్నారు. ఇంకను దాదా మహారాజను మహారాష్ట్రభక్తుఁడు జ్ఞానేశ్వరీమహాగ్రంథవిశేష ములం జక్కఁగ వివరించి నుతించుట ఆదేశస్థు లెల్ల రెఱింగినదే. ఇది మహారాష్ట్రభాషయం దున్న బహ్మవిద్యామహాగ్రంథమని వాడంబడు చున్న యుద్గ్రంథము, దీని నిటీవల మనూసుబే దారనువా రాంగ్లములోని కనువదించి రని విందుము. ౨ అమృతానుభవము—ఇది మొదటి గ్రంథముయొక్క సారమే యని కొందరనుకొందురు. ౩ కీర్తనలు (అభంగముల) గ్రంథము-

దీని నాదేశమునం దెల్లరును పాడుచుండుటఁ గాన నగును.

ఈ మహాభక్తుఁడు పరమేశ్వరుని రామ కృష్ణ హరి యను నామములచే పాడుచుండువాఁడు. దేవుఁడు పేరునస్వరూపుఁడనిబోధించుచుండెను.

జ్ఞానారాధగోత్రము- నిధృవగణము చూ.

జ్ఞానహస్తిగోత్రము- నిధృవగణముచూ.

జ్యామఘుఁడు- అత్రి, చంద్ర, యదు వంశస్థుఁ యుఁడు. తండ్రి రుక్మకవచుఁడు, లేక రుచికుఁడు. పుత్రుఁడు విదర్భుఁడు. జ్యామ ఘుఁడు భార్యకు వెఱచువాఁడని చెప్పఁబడినది.

జ్యూపిటర్విగ్రహము-దీనిని Phidias చిత్రకారుఁడు రచించెనఁట. ఓలింఫియాయం దుండినది. ఆకాలమునఁ బ్రపంచమందలి (ఏడు) గొప్పవింతలలో నొకటిగ నెన్నంబడియుండెను. గ్రీకుదేశమునందలి ఓలింఫియా పర్వతమున నుండినది.

ఈ దేవతావిగ్రహము Ells అనుతావున దేవస్థానమున స్థాపింపఁ బడినతోడనే ఆవిగ్రహ లక్షణము నిరుపమమై యుండిన నేదేని యొక నిదర్శనము దయచేసి యనుగ్రహింపు మని దేవుని నాతఁడు ప్రార్థించుచుండె ననియు, నొకపిడుగు గచటి చపటాపైబడి ఎవరికి కేహాని యుం గలుగకుండ నుండ, నందఱు విభ్రాంతులై యిది నిజమగు నిదర్శనమేయని వచించిరనియు Pausanias (Vil 2) అనువారు వ్రాసి యున్నారు.

ఈ విగ్రహము దంతముతోఁ జేయఁబడి బంగారముతో బిగింపఁబడినది, సింహాసనమున ౬౦ అంగుల యెత్తువఁ గూర్చున్న ట్టున్నది. కనకాంబరము ధరింపఁజేయఁబడినది. రత్నాలం కారము లుండెనఁట. క్రీ॥ ము॥ ౪౩౩లోఁ బ్రతి ష్ఠింపఁ బడెనఁట. పిదప కాన్స్టాంటునోపిల్

(స్తాంబూల్) నగరమునకు మార్పింపబడి పునః ప్రతిష్ఠ నందినదఁట. క్రీ॥ శ॥ ౧౭౭౫ లో నిన్ని ప్రమాదమున భంగమొందె నఁట.

దీనిని రచించినపనివాఁడు తనబొమ్మను క్షేత్ర యందలి డాలుపైఁ జిత్రించుకొనినందున వాని కంటిఁ దీయంబడె నని యొకవాఁడుక కలదు.

జ్యేష్ఠ రుద్రేశ్వర శివలింగము — [illegible] క్షేత్రము చూడుఁడు.

జ్యేష్ఠానక్షత్రము — ఇది [illegible] నగపడు మూఁడు నక్షత్రముల సముదాయము. దీని కింకను ఇంద్రః, జ్యేష్ఠేంద్రః, [illegible]ముఖః, పురుహూతః అను పర్యాయపదములు కలవు. ఈనక్షత్రమున కింద్రుఁడు అధిదేవత. రాక్షస గణనక్షత్రము. తిర్యఙ్ముఖము. స్త్రీస్వభావము. చాతకపక్షి, జింక, పోఁకచెట్టు ఈనక్షత్రపు సంబంధములనియు, నిది ప్రవేశించిన సమయమున బుట్టినవారలపై త్యాజ్యము (అనఁగా నిషిద్ధఘటికలు) అనియు, ముప్పదియెన్మిది ఘటికలపై నయిదు ఘటిక లనియు, నిది దారుణస్వభావ నక్షత్ర మనియుం జెప్పఁబడినది.

జ్యేష్ఠాష్టమి— భాద్రపద శుద్ధాష్టమిని (దూర్వాష్టమి చూడుఁడు.) జ్యేష్ఠా నక్షత్రము సంభవించినచో మృతవంధ్యలును, (పిల్లలు పుట్టి చనిపోవుచుంటవలన వంధ్య లగువారు) కాకవంధ్యలును (ఒక సంతానమునకుం బిదప గొడ్డువాఁటివంధ్యలగువారు)(స్త్రీలు)దోషపరిహారార్థ మలక్ష్మీపరిహార జ్యేష్ఠావ్రత మొనర్చి, జ్యేష్ఠా దేవిం బూజింతురు. అత్తటి ననూరాధానక్షత్రమున వ్రతారంభావాహనములును, జ్యేష్ఠా నక్షత్రమునఁ బూజయు, వ్రతాచరణమును, మూలానక్షత్రమున వ్రతోద్యాపనమును నడపెదరు. (పండుగులు చూడుఁడు.)

జ్యేష్ఠికాసనము— యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలో నొకటి. రెండుకాళ్లను నిలువునను తిన్నగాఁ జాచి వెల్లికిలఁ బరుండి రెండు చేతులను తల కిరుదెసల నంటునటులఁ నిమ్మళముగ పైకిఁ జాఁచి భూమిపైఁ బండుకొనుట జ్యేష్ఠికాసన మనియు, విశ్రాంతికర మనియుఁ జెప్పఁబడినది.

జ్యోతిపురము సంస్థానము— ఘూరోద్ పురాణ సంస్థానము చూడుఁడు.

జ్యోతిబా పర్వత క్షేత్రము - బొంబాయి రాజధానియందు M. S. M. మీటరుగేజి లైనుపై మీరాజాసంధినుండి పోవునైన, కోలాపూర్ సంస్థానపు రాజధాని. కోలాపూరునుండి ఒక కొండపైబాటను పది మైళ్ళదూరమున నీ క్షేత్ర మున్నది. దీనిపైఁ బెక్కుదేవస్థానములు కలవు. అందు జ్యోతిబా దేవళము, ఆయన [illegible] హేమాబాయి దేవళము, విశ్వేశ్వర దేవస్థానము, మురళీధర విష్ణుదేవళము, హనుమాన్ దేవస్థానము ముఖ్యములు. జ్యోతిబా దేవస్థానము గ్వాలియర్ సింధియా నృపతుల కులదేవ్యని చెప్పఁబడుచున్నది.

జ్యోతిరథానది— ఇది శోణభద్రానదిం జేరు నుపనది. లేక శోణభద్రయొక్క దక్షిణ జన్మస్థానమునుండి యుత్పన్నమై శోణభద్ర యందు సంగమించెడి యొకపాయ. దీని నిప్పుడు జోహిలా యనివాడుచున్నారు. మహాభారతము వనపర్వము ౮౫ నందుఁ బ్రశంసింపఁబడినది. దీనికి జ్యోతిష్మానది యనియుం బేరు కలదని విష్ణుసంహిత ౮౫ నందుఁ జెప్పఁబడినది.

జ్యోతిర్మఠము— శుద్ధాద్వైతమతములు చూడుఁడు.

జ్యోతిషశాస్త్రము (Astrology)— ఇది (జ్యోతి = నక్షత్రము) నక్షత్రశాస్త్రమే. పంచాంగము (Calenders) లీశాస్త్రానుబం

ధమే. ఖాల్డియనులు తొలుదొలుతఁ బరిశీలన సల్పి గనుపెట్టిరందురు గాని భారతదేశమునఁ దొల్లింటనుండియే యున్నది. అరబ్బులు దీని నెఱింగినవారే.

Universe ను ద్వాదశ భాగములుగ విభజించి (రాసులు) వాట్లయందుండు గ్రహములవలన ఫలముల నెఱుంగుట యాకల. జన్మ కాలమునుండియు, తలంచిన కాలమునుండియు నీలెక్క చేయఁబడును.

జ్యోతిష్మంతుఁడు— స్వాయంభువ మనువుపుత్త్రులలో నొకఁడు. కుశద్వీపమేలినప్రభువు. నకుఁ గుమారులు ఏడుగురు.

ఝంకారధనుస్సు— ధను ర్వ్యాణములు చూడుఁడు.

ఝుంపెతాళము— ఇం దైదు జాతులు కలవు. జాతి (లయ), ప్రాణము చూడుఁడు.

ఝూంగ్జిల్లా — ఝూంగిపురము ప్రధానస్థానము. (పంజాబు దేశము, చూడుఁడు.)

ఝాన్సీ జిల్లా — ఝాన్సీ నగరము ప్రధానస్థానము. (ఆగ్రాప్రోవిన్సు చూడుఁడు.)

ఝూలమ్ జిల్లా — ఝూలముపురము ప్రధానస్థానము (పంజాబుదేశము చూడుఁడు.)

ఝారఖండ (దేశ) ము—ఇప్పటి ఛోటానాగపూరు ప్రాంతదేశమని పోల్చుచున్నారు. వీరదేశము లేక వీరభూమి యనంబడిన ఇప్పటి బీర్భూమ్ (బంగాళములోనిది) మొదలు బనారసువఱకు ఝారఖండ మని బుచానన్ పండితుఁ డభిప్రాయపడి యున్నాఁడు. మహాలింగేశ్వర తంత్రమున సంతాల్ పరగణాలు కూడ నీదేశములోనివే యని చెప్పఁబడినది.

ఇప్పుడు రాంచీపురముకడనున్న చూటియా గ్రామము తొల్లింటి నాగవంశపు రాజుల రాజధానియై చూటియా నాగ(రాజు)పురి మని వాడంబడెడి దఁట. పిదప మధ్యరాష్ట్రముల నాగపూర్ ప్రాబల్య మధికమగుట చూటియా శబ్ద మంతరించి, ఛోటా (చిన్న) నాగపూరను పేరు కలిగెనఁట.

మధుసింగనుభూపతి మొగలులతో సంగరమున నోడి క్రీ. వె. ౧౫౮౫ సంవత్సరమున నిహతుఁడాయెను. పిదప మొగలై రాజ్యమునకు జేరిపోయెను.

ఝాల్వారా సంస్థానము-- ఇండియా దేశమునందలి రాజపుటానా ఏజన్సీలోని బ్రిటిషురక్షితసంస్థానము లిరువదింటిలో నొక రాజపుత్రి సంస్థానము. ఝాలావాడపురము రాజధాని.

ఝిండు స్టేటు— పంజాబు దేశములోని బ్రిటిషురక్షితసంస్థానములు ౩౪ లో నొకటి. ఇది సిక్కుస్టేటు. రాజధాని ఝిండుపురము.

ఝోడ్వారు సంస్థానము— దీనిని జోన్ సంస్థానమనియు నందురు. తొల్లింటి పేరు జ్యోతిపురము. ఇండియా దేశమునందలి రాజపుటానాఏజన్సీలోని బ్రిటిషు రక్షితసంస్థానము లిరువదింటిలో నొక రాజపుత్రి సంస్థానము. (రాజపుటానా ఏజన్సీ చూడుఁడు.) ఝోడ్వారు రాజధాని. ఇది పెద్ద సంస్థానము. ఇటనుండి బికనీరున కినుపబాట కలదు.

టంకము—టంకమనిన వెండినాణెము. టంకశాలయందు ముద్రింపఁబడి పేరందినది. ఆయుర్వేదవైద్యశాస్త్రమున దీనికి ధరణ మని పేరనియు, ర మాషములయెత్తనియు, అరతుల ముండుననియుఁ జెప్పఁబడినది.

ఆయుర్వేదమానము చూడుఁడు. ఇటీవలి పరిశీలకులు కొందఱు టంక మనిన నిప్పటి రు. 0-5-4 లు విలువగ నిర్వచించు చున్నారు.

టంకములు తొల్లింటికాలమున వేర్వేఱు దేశములందు వేర్వేఱుధరలం గల్గియుండెడివి. కాశ్మీరదేశమున అవంతివర్మ మహారాజుపాలనమున దీనార మను టంకము వాడుకయందుండెను. (కాశ్మీరదేశము చూడుఁడు.) శ్రీనాథ మహాకవి ,, దీనారటంకాల తీర్థ మాడించితి దక్షిణాధీశుముత్యాలశాల '' యని చెప్పియుంటయు ,, ఎటుల జెల్లింతు టంకంబు లేడునూట్లు '' అని చెప్పియుంటయుఁ జూడ దక్షిణదేశము నందలి కొన్ని రాజ్యములందుఁగూడ నివి వాడుకయందున్నట్లు తెలియుచున్నది.

టంకశాల (Mint)—టంకములను ముద్రించుతావు. టంక మనిన రూప్యమున కర్థము. ప్రభుత్వమువారిచే దేశమున : చలామణి యగుటకు ముద్రింపఁబడెడి లోహపునాణెము లని భావము. రూప్యమునుండియె రూపాయ యను పద మేర్పడినది.

టంకారధనుస్సు—ధనుర్బాణములుచూ

టంగీలు—గండ్రగొడ్డళ్లు చూడుఁడు.

టంగ్స్టెన్ (Tungsten)—ఇది metallic element అని చెప్పఁబడినది. దీని Chemical symbol W. అనియు, atomic weight 184 అనియు, atomic number 74 అనియు, melting point సెంటిగ్రేడు థెర్మామీటరు 3302 అనియుం జెప్పఁబడినది. గట్టిలోహము పగిలి రేకులు లేచునది. మైలరంగు గలది.

టంటుఖామన్ లేక టుటంఖామెస్—ఈయన ఈజిప్టుదేశ మేలిన ఫరో నృపతి. ఈయనచరిత్ర సరిగాఁ దెలియదు. ఈయన సమాధి ఇటీవల బయలుదేఱఁ దీయఁబడినది. పదునెనిమిదవరాజవంశమని చెప్పఁబడినది. పరిశీలకు లీయనపాలనము క్రీ.ము. ౧౩౫౮-౧౩౫౩ అనుచున్నారు. ఈయనకు తీబీస్ రాజధానియట.

టన్ను (Ton)— పాశ్చాత్య విధానపు తూనిక. ఇది ౨౨౪౦ పౌనులు లేక ౨౦ హం . అమెరికాసంయుక్తరాష్ట్రముల టన్ను ౨౦౦౦ పౌనులబరువు. మెట్రిక్కు టన్ను ౨౨౦౪.౬ పౌను లుండును.

ఆంగ్ల టన్నునకు Long Ton అనియు, అమెరికా టన్నునకు Short Ton అనియు వాడుట కలదు.

టన్నెల్సు (TUNNELS)— Engineering నకుం జెందిన యొక నిర్మాణము. సుప్రసిద్ధబహిరంగమార్గమున కడ్డముగా నిలిచియుండు కొండలందుఁ గాని, గొప్పగొప్పమట్టిదిబ్బలందుఁగాని, రంధ్ర మొనర్చి దానిగుండా బాట నవ్వలికి నడుపుదురు. ఆరంధ్రమార్గమున కాంగ్లమున టన్నె లనిపేరు. (ఎంజనీరింగుచూ.).

ఇట్టి టన్నెల్సుగుండా బండ్లగుబాటలు, ఇనుపదారి బాటలుగూడ వేచుటయెగాక జలప్రవాహములు గల కాల్వలంగూడ నడపుట కలదు. గొప్పగొప్ప గనులయందు బాట లిట్లు చేయంబడుచున్నవి. సరిగా నాలోచించిన గనులలోని నివాసస్థానము లన్నియు నీపద్ధతినే చేయఁబడినవిగఁ దెలియఁగలదు.

టన్నెల్సు రచించుతటి తొలియందు తొలువంబడిన గట్టిప్రదేశములందుఁ గాక, తక్కిన ప్రదేశముల masonry తోఁ గాని, దూలము

లతోఁ గాని, రెయిన్ఫోర్సుడు కాంక్రిటుతోఁ గాని పైభాగములందు, ప్రక్కలందు, కూలి అపాయములు గలుగకుండునటుల రక్షణనిర్మాణములను (protective works), వంతెనలు, బాదులు, మొ॥నవి నిర్మించి భద్రము గల్గించుచుందురు. ఇనుపరేకులం బిగించుటయు గలదు. ఒక్కొక్కతఱి అచటి పరిస్థితులమేరకు గొప్ప గొప్ప జలప్రదేశములం దాఁటుటకు, వంతెనలను నిర్మించుటకు మాఱుగ నర్హపరిమాణము గల లోహపుగొట్టములను ఆ జలప్రదేశపు టడుగుభాగముపై నానుకొనునటుల నివ్వలవ్వలకు నిర్మింతురు. లండను మొదలగు జనబాహుళ్యముగల మహానగరములందు, భూమిపై మార్గముల నిర్మింపఁ దావు చాలనియదనుస భూముట్టముకిందఁ గొంత లోఁతునకు సొరంగము త్రవ్వి, దానిగుండా Tube రైల్వే బాటలను నిర్మించి యున్నారు. జలముగుండా నడవు టన్నెలుమార్గమును Water tight గా నొనర్చెదరు. వీనియందు బండ్లు నడచు ప్రస్తాల నిర్మించినను నిర్మింప నగును. కొన్ని తావుల సముద్రపునీటిగుండా మంచినీటి నివ్వలినుండి యవ్వలికిం గొంపోవుట కీ టన్నెలుమార్గము నుపయోగించుటయుం గలదు.

టన్నెల్సు టన్నెల్సులోని యొకభాగమైనను బ్రత్యేకనామముసం బరఁగు చున్నది.

టన్నేజి — వాణిజ్యసంబంధపరిభాషా పదము. Tonnage ఒకయోడ ఎన్నిటన్నుల బరువు మోయఁ గలదో ఆ సామర్థ్యమునకు Tonnage అనెదరు. ఇది తొలుత నోడ తయారైరిజిస్టరుచేయఁబడినతఱి నిర్ణయింపఁ బడెడిని. ఒకపడవయొక్క Tonnage నిబట్టి నిర్ణయమగు Port dues (రేవులోనాఁగుటకుఁ జెల్లింపఁ బడవలసినపన్ను నకు Tonnage dues అనియెదరు.

టమాటో (తమాటే) చెట్టు— టమాటో మొక్కకు వృక్షశాస్త్ర పరిభాషలో లికోపర్సికం లెంటమ్ (Lycopersicum lentum) అనిపేరు. ఇది దక్షిణఅమెరికాదేశపు మొక్క. దీనికాయలును, పండ్లు, కూర వండుకొనుటకును, పులుసులో వేసికొనుటకును పనికివచ్చును. పండ్ల రసము కొంచెము జలముతోడను, నిమ్మపండ్ల రసముతోడను జేర్చి త్రాగిన ఆరోగ్యాభివృద్ధి యగును. యూరోపియను వృక్షశాస్త్రజ్ఞు లిది వంగజాతిలోఁ జేరినదని చెప్పుదురు. అందుచేతనే హిందూదేశమునందు టమాటోకాయలను సీమవంకాయ లని వాడుచుందురు. ఇది యొకవిధమగు వన్యజాతిఫలము. వాసన వెగటుగానుండును. నవీనపద్ధతుల నుపయోగించి కాయలనుండి వెగటువాసన మూఁడువంతులు పోవునట్లు చేసిరి గాని ఆకులవాసన మాత్ర మింకను నట్లే యున్నది.

ఇది హిందూదేశపు మొక్క కాకపోవుటచే దీనియుపయోగము, ఓషధీధర్మములు, ఆయుర్వేదమునందువివరింపఁబడియుండలేదు. యూరోపు, అమెరికాఖండములం దనేకులగు వైద్యశాస్త్రవేత్తలు టమాటోలో నత్యధికసంఖ్యాకములగు "విటమిను"లున్నవని యభిప్రాయపడుచున్నారు. ఈకారణమువలననే యిది యాయాప్రదేశముల యందు విశేషముగ సేవ్యముచేయఁబడుచున్నది. జన్మస్థానమునుబట్టి యత్యుష్ణమగు శీతోష్ణస్థితి దీని కుపకరింపదని యూహింప నగును.

అయిన నత్యుష్ణము లైనట్టియు, నతిశీతలములైనట్టియు ఖండాంతరములందుఁ బండింపఁ బడుకూరగాయ లన్నియు నన్యదేశములయందు పండింపఁ బడుట యనుభవమునుబట్టి మనము చూచుచున్నాము.

వ్యవసాయము:— మంచిజాతి టమాటో గింజలు చల్లుటకై యాకుమళ్ళను ముందుగా

మందముసాకత్తులుచేసి జూలైమాసమునకు సిద్ధ పఱచుకొని యుంచుకొనవలెను. బాగుగా తొలకరించినవెనుక జూలై, అక్టోబరు నెలల మధ్య కాలములో సదను చూచుకొని యెప్పుడైనను విత్తనములు చల్లవచ్చును.

ఒక బీగా నేలకు 2½ లేక 3 తులముల విత్తనములు కావలసియుండును. అకుమళ్ళలో విత్తనములు చల్లినతరువాత విశేషపు ఎండయొక్కగాని వానయొక్కగాని రాటు లేకుండ, బలుసుగాఁ బచ్చనియాకులతోఁగాని, రెమ్మలతోఁగాని కప్పియుంచవలెను. ఈ కప్పను సాయంకాలములను వర్షమువచ్చుజాడ లేనియెడల ప్రతిసాయంకాలము తీసివేయుచుండ వలయును. మరల మఱునాటి యుదయమున నెనిమిది తొమ్మిది గంటలకుఁ గప్పివేయుచుండవలెను. లేనియెడల మొలకలెత్తుచున్న నారు, ఎండ తగిలి మాడిపోవును. నారు నాటినవెనుకఁ దగుమాత్రము గా నెండయుఁ దగులుచుండవలయును. లేనియెడల నారు పాలిపోయి పాడగును. అకుమళ్ళలో చెమ్మ చాలకపోయినయెడల మూఁడునాలుగు కొకపర్యాయము నారుపై నీరు జాగ్రతగాఁ జిలుకరించుచుండ వలయును. నారు మూఁడు నాలు గంగుళములపొడ వెదిగినతరువాతఁ దగుమాత్రము ననాకత్తుచేయఁబడి చెమ్మ బాగుగా నున్న పాయమళ్ళలో నుంచవలయును. తేనె మంచుగాని, పొగమంచుగాని విశేషముగాపడని ప్రదేశములలో మూఁడడుగులకుఁగాని 1½ అడుగులకుఁగాని యొక్కొక్కమొక్క చొప్పున బంతులు దీర్చి విశాలము లయినమళ్ళలో నూడ్పింప వచ్చును. పొగమంచు విశేషముగాఁబడు నుత్తర హిందూదేశమునందు మొక్క లంతకన్న దగ్గఱ గాను, నీడగల మడులయందును ఊడుపఁ బడ వలయును. అట్టిప్రదేశములయందుఁ బదిహేను అంగుళముల కొక్కొక్క మొక్క చొప్పున నడుమ బదునెనిమిది యంగుళముల వెడల్పుగో మూఁడువరుసలుగా నాటుచు పంట [illegible] ము. ఆ మూఁడువరుసల కును నడుమ దాదాపు మూఁడునాలుగడుగుల జాగా నిలుపుగ విడిచి మరల మూఁడువరుసల చొప్పునను నాటుచుండవలయును. పొగమంచు విశేషముగ పడుచుండు ప్రాంతములయందు రెమ్మలతోఁగాని, [illegible]లతోఁగాని, గడ్డిపరకలతోఁగాని కప్పు వేయుచుండ వలయును. ఆకుల యొక్కగాని, గుబ్బముల యొక్కగాని, కొమ్మల యొక్కగాని గెత్తము దీనికి మిగుల సహాయకారము. పొటాషు సంబంధమగు ఎరువు, టమాటోకు మంచిదని అమెరికాశాస్త్రవేత్తలు చెప్పెదరు. మొక్కలు నాటుటకు మున్నొక్కొక్క బీగాజాగలో నాలుగు మణుగుల Super Phosphate of Lime ను, 25–30 సేర్లు సురేకారమును (Potasium Nitrate) వేయుటవలన మంచి సత్తువ కలుగును. అవిలేనిచో పెంటబుగ్గి, బూడిద మొదలగు సామాన్యపుగెత్తములనుగూడ నుపయోగింప వచ్చును.

టమాటోమొక్క నిలువుగా నిలఁబడఁజాలకుండుటచే నగము [illegible]తోఁ జేరిన దనిచె ప్పవచ్చును. అందుచే నడుమనడుమ వెదురు కొయ్యలు నాటి, దానిని నిటారుగా నిలుచునట్లు చూడవలయును. మొక్క సాపుగా పెరుఁగక పోయినయెడల కాయలు చిన్న వయిపోవును. మొక్క విస్తరింపఁ జేయుటకు కొనచిగుళ్ళు తుంపివేయుచుండవలయును. ఇది జాగ్రత్తగాఁ జేయఁబడకపోయిన మొక్క తుప్ప బలిసి పెరకువ చెడిపోవును. వానలు లేనికాలములో పది దినముల కొకమారు నీరు కట్టినను చాలును. మొక్కలు అడవిబలుపు బలిసి గొడ్డుపోయిన యెడల నధికముగా సన్నకొమ్మలు కొట్టి వేయవలెను.

ఫలితము:— మంచి భూములలో బీగా జాగాకు సామాన్యముగా నలువది యేఁబది మణుగులఫలితము లభించును. దీనికి చెప్పినట్లు ఎరువుమసాకత్తులు చేయఁబడినయెడల 60, 70 మణుగులఫలితము కలుగును. టమాటో పండ్లు ఖరీదు శేరు1కి 4 అణాలు మొదలుకొని 6 అణాల వఱకు నుండును. అధమము శేరు 1కి 2 అణాల చొప్పునఁ జూచుకొన్నను 40 మణుగులకు 200 రూ॥లు వచ్చుచున్నవి. అందులో రు. 50 లు ఖర్చులకుఁదీసివేసినను,బీగాజాగాకు రు. 150 లు నికరము లాభము తేలుచున్నది. బీగా అనఁగా సుమారు ⅗ ఎకర ముండును.

టర్కీ (తురుష్క) దేశము

— ఈ దేశ మొక టేపరిపాలనక్రింద నైరోపా దేశమున కొంతభాగమును, ఆసియాఖండమునఁ గొంత భాగమును గలదు. ఐరోపాభాగమునకు టర్కీ-ఇన్ యూరప్ అనియు, ఆసియాఖండభాగము నకు టర్కీ ఇన్ ఏషియా యనియు ననుచు న్నారు. ఆఫ్రికాఖండమున ట్రిపోలీ మొదలగు సవియు,ఈజిప్టు దేశమునుగలిపిటర్కీ ఇన్ఆఫ్రికా యనుచుండిరి. అవియన్నియు భిన్నము లైపో యినవి. ఈజిప్టు స్వతంత్ర దేశ మైనది. ట్రిపోలీ ఇటలీవారిపాలైనది. టర్కీ దేశమును Sick-man of Europe అని హేళనగా నైరోపా దేశస్థు లనుచుందురు. ఇప్పటి టర్కీ ఇన్ యూరపు వైశాల్యము ౧౦౦౦౦౦ చతురపు మైళ్ళుకలదు. దేశముకొండలమయము. బాల్క నుపర్వతములు తూర్పు పడమరలకు వ్యాపించి యున్నవి. ర్హొడోపి (లేక డెస్పోటోఢాగు) కొండలు బాల్కనుపర్వత శాఖలుగ నున్నవి. పిండూస్ పర్వతములు గ్రీసు దేశమువైపు దక్షిణ దిశగా వ్యాపించియున్నవి. ఆలింపసు పర్వతము లు సెలోనికా సంయుక్తాగ్రగుడమునకుఁ బశ్చి మమునఁ గలవు. ఇవి గ్రీకుల పూర్వులదేవ నివాసస్థానములుగ నెంచఁబడుచుండినవి. (గ్రీసు దేశము చూడుఁడు) (ఆలింపసు పర్వతము చూడుఁడు.) దినారిక్కాల్ప్సు కొండలు వాయు వ్యదిశను హద్దుననున్న కొండలు. దేశమునఁ జిన్నచిన్నకొండ సెలయేళ్ళనేకము ఆర్కిపిలెగో సముద్రమునకుఁ బ్రవహించుచున్నవి. ఒక్క డాన్యూబునదియు, దానియుపనదులును దేశము నందు పెద్దనదిగాఁ జెప్పఁదగినది. సమశీతోష్ణ ములంగల్గి ఆరోగ్యవంతమైన దేశము. ఐనను వేసవియందు వేఁడియు, శీతకాలమునఁ జలియు నధికముగనే యుండును. ఇనుపగను లచ్చ టచ్చటఁ గలవు. భూమి నిస్సారము. వ్యవసా యము మంచిస్థితియందు లేదు. గోధుమలు, మొక్కజొన్నలు, పొగాకు, ప్రత్తి, నార కొంత వఱకు పైరుచేయం బడుచున్నవి. తేనె,మైనము, కొండలయందు లభించు చున్నది. గొఱ్ఱెలు, మేఁకలు,కోళ్ళుదిగాపశువులు పెంచఁబడుచున్నవి పట్టుపురుగులనుండి పట్టు తీయంబడు పరిశ్రమ కలదు. తివాచీలనేతపరిశ్రమ విస్తారము దేశ మునగలదు. అత్తరువులు స్తంబూల్ నగరమునఁ జేయంబడు చున్నవి.

టర్కీ దేశపు ప్రజలలోఁ బరిపాలకు లగు వారు తురుష్కులు (టర్కున్స్). వీరు గర్వము, పట్టుదల, సోమరితనము కలవారని చెప్పఁబడిన వారు. ఐనను, ధైర్యసాహసములు, సత్యసం ధత గలవారుగ నున్నారు. ఇంకను, ఆల్బేని యనులు, పోమాకులు, తార్తారులు, బల్గేరియ నులు, సర్కాసియనులు, కురుదులు, లాజీతెగ వారు. ఆర్మీనియనులు, గ్రీకులు, వాల్చితెగ వారు. యూదులు, గిప్సీలు, సిరియనులు, డ్రూ సీలు, మారోనిటీతెగవారు. ఆరబ్బు బెదోయిను తెగలు, దేశవాసులుగాఁ గలరు. ఆసియాటర్కీ యందింకను వేఱుజాతులవారు వసించుచున్నారు.

టర్కీ-ఇన్-యూరప్‌నకు నాదికాలమున

మేసిడోనియా యనియు, థ్రేస్ అనియు, మోయిసియా యనియు, డాసియా యనియు, తెస్సలే యనియు వేర్వేఱుకాలములందుఁ బేరు లుండె నఁట. ఇవియు నించుమించు బాల్కను రాష్ట్రములసంబంధమేమైయుండును. బాల్కను పర్వతప్రాంత దేశముల బాల్కను దేశముగను, అందలి రాష్ట్రములు బాల్కనురాష్ట్రములు గను బేరందినవి. వీట్లను క్రీ. ము. రెండవ శతాబ్దమున రోమను లాక్రమించుకొనిరి. క్రీ. వె. 3౨౮ నాఁడు రోమకరాజ్యము విభాగమై తూర్పురాజ్యమునకు బైజంటియమ్ రాజధానిగఁ జేయంబడియెను. దానికిఁ జక్రవర్తి యగు కాన్‌స్టాంటైను భూనాథునిపేరున కాన్‌స్టాంటినోపిల్ అని పేరిడంబడెను. అప్పుఁ డట నున్న ఉత్మాన్ తురుష్కులు ఆసియామైనరునకు వెడలిపోయిరని చెప్పఁబడినది. అదివఱకే వారు దాని నేలుచుండిరో లేక ఊరక నివసించు చుండిరో సరిగాఁ దెలియరాకున్నది. ఛెంఘిస్ ఖానునాఁడు వారు బలాఢ్యులై యుండుట నిజమే. కాని, క్రీ. వె. ౧300 నాఁడు ఉత్మానుగారు సుల్తానుబిరుదము వహించినట్లు చెప్పఁబడుటచేతను, టర్కీసుల్తానులు ఉత్మానసంతతివా రగుట చేతను, పైసంగతి సంశయాస్పదమగుచున్నది. క్రీ. వె. ౧౪౫3 లో తురుష్కులు కాన్‌స్టాంటినోపిలునగరము నాక్రమించి రాజ్యమును వశపఱచుకొనిరనియు, కాన్‌స్టాంటినోపి లనుపేరు మార్చి స్తంబూలను నామ మిడి దానిని రాజధానిగఁ జేసికొనిరని చెప్పఁబడియుంట, ఆకాలమున తూర్పురోమను సామ్రాజ్య మస్తమించినదని స్పష్ట మగుచున్నది. తక్కిన యూరోపా ప్రభుత్వములవారు తురుష్కసామ్రాజ్యమును ఉత్మాన్ ఖలీపా సంతతిప్రభువులరాజ్య మగుట Ottoman Empire అని వాడసాగిరి. ఈ ఉత్మాన్ పేరును ఉస్మానుపేరును నొకటియే యని కొంద ఱనెదరు.

పిదప రెండువందల సంవత్సరములు టర్కీసామ్రాజ్యము మిగుల బలవంతమై యూరోపాయందలి యితర ప్రభుత్వములకు భయంకరమై యుండెను. ఆకాలమున రెండుసారులు వియన్నానగరమును ముట్టడించియుండిరి. క్రీ. వె. ౧౫౭౧ లో ఆస్ట్రియావారు(Don John) టర్కీ నావికాదళమును నాశన మొనర్చిరి. క్రీ. వె. ౧౮3౬ నుండి సామ్రాజ్యము క్షీణించుచున్న దనియే చెప్పవలయును. ౧౮౭౫వఱకును టర్కీసామ్రాజ్యము ౧౨౫000 చతురపు మైళ్ళవైశాల్యముండెనని యొక సుప్రసిద్ధ చరిత్రకారుఁడు వ్రాసియున్నాఁడు.

పిదప రష్యా దేశముతో టర్కీకిసంభవించిన మహాయుద్ధముఘోరముగ నడచిక్రీ. వె.౧౮౭౮ లో బెర్లిను నగరమునసంధిపత్ర మొకటివ్రాస్టెను. అందువలన రుమేనియా, సర్వియా, మాంటినిగ్రో స్టేటులు స్వతంత్రరాష్ట్రము లాయెను. బోస్నియా, హెర్జిగోవినా స్టేటులు ఆస్ట్రియావారికిం గలుపఁబడెను. బల్గేరియా, తూర్పురుమేనియాస్టేటులు స్వతంత్రపరిపాలన గలవిగఁ జేయం బడియెను. టర్కీ యిట్లు తగ్గిపోయి, బలహీన మాయెను. ట్రిపోలీని ఇటలీవా రాక్రమించిరి. ఇంక నొక్కసంగతి యీసందర్భమున వివరింపందగినది కలదు. టర్కీసామ్రాజ్యమేలిన రెండవ అబ్దుల్ హమీద్ సుల్తానుగారికిఁ గొన్ని కారణములచే నార్మీనియనులపై నసూయత కలిగి, వారిదేశమగు నార్మీనియా యను పేరు లేకుండ రాజ్యాంగపు కాగితములనుండి తీసివేయఁ బనుప నాజ్ఞాపించిరి. వారిదేశభాగములగు విలాయతులు కుర్దుస్థానము మొదలగు దేశభాగములలోఁ జేర్పఁబడియెను. ఇట్లు దేశమునం దార్మీనియను ప్రజలు వసించు నార్మీనియా యనుభాగము లేకుండఁ జేయం

బడియెను. (ఆర్మీనియా చూడుము.)

ఇప్పుడు కాలీఫా యనియు, కమేండ రాఫ్ ది ఫెయిత్ఫుల్ అనియు, సుల్తాను ఆఫ్ టర్కీ యనియు బిరుదములు గల్గిన టర్కీ భూపతిని పదభ్రష్టుం జేసి, కాలిఫాత్తును రద్దుపఱచి, టర్కీ దేశము ప్రజాప్రభుత్వ దేశముగా జేసికొనిరి. ప్రభుత్వ కార్యస్థానములు సంబూల్ నగరము నుండి అంగోరాకుమార్చియున్నారు. అంగోరా ఆసియా మైనరునందున్న పురము. నేటికిని సుల్తానుగారిప్పుడు స్వీజర్లాండు దేశమునఁ గాపురము కుదిరియున్నారు. ప్రజలు తురుష్కులు, మహమ్మదీయులు. తక్కినవారు క్రైస్తవులు.

టర్కీ ఇసి యూరోపునందు రూమేనియా, ఆల్బేనియా యను భాగములు చేరియున్నవి. బల్గేరియా, తూర్పురూమేనియాలు రెండును గలిపి యొక క్రైస్తవమతస్థుఁడైనభూపతిచేఁ బాలింపఁబడుచు స్వపరిపాలన నొంది టర్కీకి లోఁబడిన యొక రాష్ట్రముగ నున్నది. ఇందు రూమేనియా, ఆల్బేనియాలయందు విలాయతులనంబడు 1 విభాగములు కలవు. పట్టణములం గూర్చి వేర్వేఱు స్టేట్సు చూడుఁడు.

టర్న్ ఆఫ్ మార్కెట్టు — వాణిజ్య సంబంధపరిభాషాపదము. Turn of the mar-ket ధరలు క్రమక్రమముగ పెరుగుచుండుటయో లేక తగ్గిపోవుచుండుటయో జరుగు తరుణమునఁగల స్థితి కీపేరు వర్తించెడిని.

టర్న్ కోటు (Turn coat)- ఈ పక్షము (కక్షి)నుండిఆపక్షమునకు,ఆకక్షినుండి(party) ఈకక్షకు మాఱుచుండువాని కీయుక్తి వాడుచున్నారు. లేక అన్నికక్షులవారిని తానాకక్షకుం జేరియుండువాఁడని భ్రమపెట్టుచు నెవ్వరివద్ద వారిమాట లాడుచుండువానికి నీయుక్తి వాడుదురు. తొల్లి Duke of Savoy అను మహనీయుఁడు తెలుపోక వైపునను, ఎఱుపోక వైపునను గన్పించు Coat తొడుగువాఁడఁట. ఫ్రెంచివారుండుచో తెల్లరంగు పైకితిప్పియు, స్పానియనులుండుచో నెఱ్ఱరంగు పైకి త్రిప్పియు తొడుగుచుండువాఁడు. దానినుండిపర్పడిన ఉక్తి.

టర్పెంటైను చెట్టు— టర్పెంటైను లేక Oil of Turpentine మధ్యధరాసముద్రము జుట్టియుండు సీమలందుఁ గానఁగును. Pine, Fir జాతులచెట్లకుం జెందిన చెట్లనుండి బంక ద్రవించి కాఱు పాలనుండి సిద్ధపఱుపఁబడు తైలము. ఇది Spirit నూనెయను నామమునను గూడ నుండెడిని. టర్పెంటైనురకములకు వర్తకసంబంధమున సామదాయికముగ Turps అనివాడుదురు. టర్పెంటైను రంగు లందు వార్నీషులందుఁ గల్పినఁ గలియునదిగాన వాట్లు బల్చనగఁజేయ నిద్దానిం గల్పి యుపయోగింతురు.

మిక్కిలి పరిశుభ్రమైన టర్పెంటైను ఔషధముగను, పైకి మర్దన జేయునదిగను గూడ వైద్యు లుపయోగించుచుందురు. టర్పెంటైను వృక్షములకుఁ గొందఱు Pistaca, Terebinthus అనునది లాటిను భాషాపదముగఁ జెప్పిరి.

టర్పెంటైను దీపనకారియగుట విరేచనము జేయు ననియు, మూత్రమును జక్కఁగ వెడలఁ జేయు ననియు, వాతనొప్పులు, మూర్ఛరోగములు, నరములసంబంధములుగఁగల్గిననొప్పులు, ఇఱుకునొప్పులు, మాంసపుకండనొప్పులు, మోఁకాళ్లవాఁపునొప్పులు నివారించుననియు, ప్రసవస్త్రీలకుఁ గల్గు జ్వరములు, ప్రసవాంతరమున గల్గెడు నధిక రక్తస్రావము నివారించుననియుఁ, గాలినచోటఁ బూసిన మంట అడఁగి పుండుగాకుండఁ జేయుననియు, వగర్పుగల దగ్గు, ఉబ్బసపుదగ్గు, వీట్ల ఉద్ధృతము లడంచు ననియు, అరిపాదములకు పిక్కలకు రాచి కాపడముపెట్టిన మూర్ఛనుండి తెలివి గల్గించు ననియు, నన్ని

పాతవాతదోష మాఁగుననియుఁ జెప్పఁబడినది.

టర్రెట్ (TURRET) — చిన్నచిన్న నిలువుగోపురములు. ఇవి యందముకొఱకై యనేక పాశ్చాత్యభవనములందు నిర్మింపఁబడును.

టవర్‌బ్రిడ్జి-లండన్ (Tower Bridge London)- లండనునగరమున కెగువను తేమ్సు నదిపై కట్టబడిన వంతెన. ఈవంతెనకు రెండు చివరల వేసిన యంగడు టవరులు కట్టబడి, వానికి నెక్కుటకు సోపానములును, పై నొకటినుండి మఱియొక దానికి నడచుటకు వంతెనలును నిర్మింపఁబడినవి. దిగువను నదియొక్క high water level నందు బండ్లు నడచు బాటకు ఒక (క్రింది) వంతెన కలదు. ఇది పొగయోడల రాకపోకల కెత్తివేయఁబడుచు తిరుగ దింపఁబడుచు నుండును. అట్టిచో సోపానములపై టవరుల నెక్కి యొక టవరునుండి వేఱొక టవరునకు నడచిన మెట్లపై నఱిగి పిదప సోపానములగుండా దిగి యవ్వలకుఁ బోవుచుందురు. ఈవంతెనను గేట్వే ఆఫ్ లండన్ అనుటయుం గలదు. హైవాటరు లెవెల్ వంతెననుండి పై నడచెడు వంతెన ౧౩౫ అడుగులయెత్తుండును. టవర్ బ్రిడ్జి క్రీ. శ. ౧౮౯౪ సంవత్సరమునఁ దెఱవఁబడిన గొప్పకట్టడము.

టాంగినాయికా దేశము — ఆఫ్రికా ఖండమున ఆపేరే గల సరస్సునకు తూర్పున నున్న దేశము. ౩౬౩౫౦౦ చతురపుమైళ్ళ వైశాల్యము కలది. ఆదిని జర్మనీదిగ నుండి మేండేటునలన బ్రిటిషువారి వశమందున్నది. కిలిమనజారో పర్వతశిఖరము ఆరిపోయిన అగ్ని పర్వతశిఖర మీదేశములో నున్నది. ౧౯౭౨౦ అడుగులయెత్తు గలది. గొప్పఅడవులు, ఫలవంతమైన భూములు, బంగారము, నాపసిబొగ్గుగను లున్నవందును. జాదెస్సలాంపుము ప్రధాన స్థానము.

టాంటలైజ్ (Tantalise)— నీరు కనం బడుచున్నను త్రాగవీలులేనటులను, ఆహారముదా ముందు లగుపడుచుండియు తిన వీలు లేనటులను మనలను సన్నిబంధమూలకము లగు చికాకు, వేదనలం గల్గించుటకు వాడునుక్తి.

తొల్లింట Tantalus అనునాతఁడు నూరన ఫ్రుల... సంబంధించిన దేవరహస్యములం గనుఁ గొనినందుకై శిక్షింపఁబడినవాఁడఁట. ఆతని నుండి యీమాటకు పేరు సామెత యయ్యెను.

టాక్సికోలొజీ (Toxicology)- విషముల స్వభావములు, అవి చేయుపనులు మొదలగు విషయములకు సంబంధించిన శాస్త్రము.

టాక్సిడెర్మి (Taxidermy)—జంతువుల పైచర్మమును వెండ్రుకలుసహా బాగుచేసి లోన గడ్డి కట్టె మొదలగునవి ఇడి తిరిగి జంతువుల యొక్క రూపము యథాస్థితిగా నుండునటుల కట్టి జంతుగూహనముల నాయత్తపఱచుకల. గాజు కండ్లను గ్చ్చెదరు.

టాక్సిమీటరు — మోటారుకారులం దమర్పఁబడిన యంత్రోపకరణము. దూరమును లెక్కించి యీయఁదగిన సొమ్మును దెల్పు పరికరము.

టాటొలజి (Tautology) గ్రీకుభాషాజన్యము. ఉపన్యసించునపుడు ఉనవసరపదజాలము నుపన్యసించుటయు, వెల్లడించినభావాలను వెల్లడించుటయును రాకుండఁజేయు పద్ధతులకల.

టాల్మడ్ పుస్తకములు- ఇవి యూధుల మతగ్రంథములు. క్రిస్తవుల బైబిలువంటివి. ఇందు బోధనలవలె నుండుసంగతులు కలవు. దీని నొకయాంగ్లవిద్వాంసుఁడు "Book of Heterogeneous Rabbinical writings అని వ్రాసియున్నాఁడు. ఇది జరూసలెమ్‌టాల్మడ్

అనియు బేబిలోనియన్ తాల్మడ్ అనియు రెండు భేదగ్రంథములుగ నున్నది. అందు రెండవదాని నెక్కుడుగా యూధులు గారవింతు రఁట.

టాలోన్ (Talon)— ... సంబంధ పరిభాషా పదము. Talon ఒక బేరుబాండు యొక్క కడభాగమునకు పేరు, లేక Bearer Bond Coupon Sheet యొక్క కడభాగము. ఇందు "క్రొత్త కూపనుషీటుల నిచ్చినతటి నివి మార్పు చేయఁబడును" అని యుండెడిని.

టావోటుజమ్ (Taoism)— చీనాదేశ మునం దిది యొకతత్త్వశాస్త్రవిధానము. కార్ణముల వివరించు వాదవిధానము, సుగుణముల విధివిధానము లిందు వివరింపఁబడినవి. తావోతే అనుభూపాలుఁడు దీనికర్తయొఉద్ధరించినవాఁడు. కొందఱీ మతకర్త లావోట్సే యనుపేరుగల ఋషి యనియందురు. ఇందలి ప్రబోధములు గంభీరములుగను మర్మములుగను నుండును. బౌద్ధమతసన్నిపాతము లందురు. ఇవి క్రీస్తుశకము ఆఱవ శతాబ్దకాలమునాఁటి వఁట. Lastrze అను తత్త్వశాస్త్రవేత్తయొక్కయుక్తు లనికొంద అందురు.

టాస్మేనియా ద్వీపము—దీనిని Van Diemen's land అనియు నందురు. ఇది ఓసీనియాయందలి ఆస్ట్రలేసియాద్వీపసమూహమున కుం జెంది, పసిఫిక్కుమహాసముద్రమున ఆస్ట్రేలియాకు దక్షిణముగా కతిపయదూరముననున్న ద్వీపము. దీనికివి ఆస్ట్రేలియాకును నడుమ బస్ జలసంధి కలదు. టాస్మన్ అనుపేరుగల డచ్చి నావికుఁడు క్రీ. శ. ౧౬౪౨లో దీనిని మొదట గనుఁగొనినవాఁడు గాన దాని కాపేరయ్యెను. కాని ఇటీవల బటేవియా డచ్చిగవర్నరుగా నుండిన Van Dieman గారిపే రిడిరి, గాని యెవ్వరును వాడుట లేదు. పర్వతమయ మగు ద్వీపము. సమశీతోష్ణము గలది. కొంతకాల మాదిని ఇది శిక్షానుభవస్థానమై యుండెను గాని యాంగ్లదేశస్థులు తర్వాత విస్తార మిటఁ జేరు టంజేసి యిప్పుడు స్వేచ్ఛాస్థానమై యున్నది. Hobart Town (25000) ప్రధానస్థానము రేవుస్థలము. Launces Town అనునది వేఱొకపురము.

టి అక్షరమునకు జెందిన క్రైస్తవ పురుష నామములు—Taffy వెల్షుపదము Beloved అని యర్థము.

Talbot- నవీన కల్పితపదము.

Tancred, Tankred- ట్యూటానిక్కు పదము. Thankful speech అని యర్థము.

Tate- ఆంగ్లో శాక్సనుపదము. Cheerful అని యర్థము.

Tatton- నవీనకల్పిత పదము.

Teague—ఐరిషుపదము.ఒకకవీంద్రునిపేరు.

Ted— ఎడ్వర్డు చూడుఁడు.

Terence— ఐరిషు పదము. Tender అని యర్థము. Emerald Ile లో ఎక్కువ ప్రచారమునందున్న పేరు.

Terry, Terrick, Terrington-ఆంగ్లో శాక్సను పదము. ప్రజాపాలకుఁ డనియర్థము.

Tertius, Tertia— లాటిన్ పదము. మూఁడవవాఁ డని యర్థము.

Thaddus, Thaddaeus—సిరియాపదము. That praises strong అని యర్థము. దీని ముద్దుపేరు Thady.

Theobald, Tybal, Tyball— ట్యూటానిక్కు పదములు. Peoples prince అని యర్థము.

Theodore Theodor— గ్రీకు పదము. Divine gift అని యర్థము.

Theodoric— ట్యూటానిక్కు పదము.

Peoples wealth అని యర్థము.

Theodosius— గ్రీకు పదము. Devinely given అని యర్థము.

Theophilos— గ్రీకు పదము. Friend of God అని యర్థము.

Thomas— హీబ్రూ పదము. Twin అని యర్థము. దీని ముద్దుపేరు. Tom, Tommy, Tam, Tammie. ఇందు కడపటి రెండును స్కాట్లండులోనివి. St. Thomas బోధకునిపేరు.

Thorald, Thorold— ట్యూటానిక్కుపదము. బలమని యర్థము.

Thornton— నవీనపదము. యూర్కుషైరు నందు వ్యాపకము గలదు.

Timon— హీబ్రూపదము. Honourable అని యర్థ మిచ్చెడిని.

Timothy, Timotheus— లాటిన్పదము Honoured of God అని యర్థము.

Titus, Tita, Titianus—లాటిన్పదము: Honourable అని యర్థము. ఒక రోమను చక్రవర్తిపేరు. ఈతండు జరూసలెమ్ పట్టణమును ముట్టడించి పట్టుకొనినవాండని ప్రసిద్ధి.

Tobias — హీబ్రూపదము The Lord is God అని యర్థము. దీనిముద్దు పేరులు Tobia, Tobies, Toby, Tobias.

Toole— ఐరిషుపదము Lordly అని యర్థము.

Travis, Trelawny (కార్నిషుపదము), Trevor — నవీనకల్పితపదములు.

Tristram, Trystam, Tristam సెల్టికు పదము లైనచో Herald అనియు లాటిన్ పదము లైనచో sorrowful అనియు నర్థములు.

Tryphon, Tryphosa— గ్రీకు పదము Dainty అనియర్థము.

Tudor— వెల్షుపదము Divine. Gift అనియర్థము.

Tybalt- ట్యూటానిక్కుపదము same as Theobald).

Tyke— ట్యూటానిక్కుపదము యూర్కుషైరుమనుష్యుల కిది Nic name.

Tyrannus — గ్రీకుపదము. ఏలునట్టి భూపాలుండని యర్థము.

Tyrus, Tyre—ట్యూటానిక్కుపదము. బలమని యర్థము.

Tyson— నవీనకల్పితపదము.

టి అక్షరమునకుం జెందిన క్రైస్తవ స్త్రీల నామములు—

Tabitha— హీబ్రూపదము. స్పష్టముగా (నగిపడునట్లు) చూడంగల యనియర్థము. ఇది సిరియాపద మగునేని వేఱర్థ మిచ్చునంట. (చూచునది యని యర్థమునట.) ముద్దు పేరు Tabby.

Tamar, Tamora— హీబ్రూపదము. తాటిచెట్టని యర్థము.

Tatiana— రష్యనుపదము.(రష్యా దేశపు చక్రవర్తియగు) ట్సారుపుత్రిక యనియర్థము.

Temperance— నవీన కల్పితపదము. మితిపాన మనియర్థము.

Terentia, Terentilla-లాటిన్పదము. కోమలమైన యనియర్థము.

Teresa, Terese, Therese, Theresa- గ్రీకుపదములు. కసుచున్న పోట్లాలు గల (నరి మొదలగు) చే ననియర్థము. ఒక ఆస్ట్రియా చక్రవర్తినిపేరుగ వ్యాప్త మందినపేరు. దీని యందుం గల్గిన ముద్దుపేరు Tracy.

Tertulla— లాటిన్ పదము. మూండవ సంతాన మనియర్థము. మూండవ సంతానపు సుతుండని యర్థమిచ్చు Tertius యొక్క స్త్రీ వాచకపదము.

Thaisa-దీనింగూర్చి యేమియుం దెలియదు.

Thalia— గ్రీకు పదము. పుష్పించుట యనియర్థము. కళాశాస్త్రత్రయములలో నొకటిగఁ జెప్పఁబడిన మాట.

Thecla, Thekla, Tecla గ్రీకుపద రూపములు. దైవసంబంధమగు ప్రసిద్ధి యని యర్థము.

Theobalda,Tyballa—ట్యూటానిక్కు పదరూపములు. ప్రజాపాలకురాలని యర్థము, Theobald యొక్క స్త్రీవాచకపదము.

Theodora, Theodorada, Theodosia- గ్రీకుపదరూపములు. దేవుఁడొసంగిన యీవి యనియర్థము. రోమకచక్రవర్తినియగు ఒకటవ Gustinian యొక్క చక్రవర్తినియగు Theodora పేరు. మఱియు Theodore యొక్క స్త్రీవాచక పదరూపము.

Theophania, Theophanie — గ్రీకు పదరూపములు. దైవసంబంధమగు నిర్ణయమని యర్థము.

Theophila, Theophile — గ్రీకుపదములు. దేవునిమైత్రి కలదని యర్థము. Theophilus యొక్క స్త్రీవాచక పదరూపములు.

Theresa, Therese, Teresa,Therese- గ్రీకు పదరూపములు. (వరి మొదలగువాట్ల) కోయుచున్న పొట్టలుగలదని యర్థము. ఆస్ట్రియా చక్రవర్తిని యగు Maria Theresa యొక్క పేరుగ నివి ప్రచార మొందెను. ముద్దుపేరు Tracy.

Theresia, Theresie— గ్రీకుపదరూపములు. కోఁత కోయునది (చేలలో) యని యర్థము.

Thirza — హీబ్రూపదము. వినోదమని యర్థము.

Thomasia, Thomasin, Thomasine, Tomasa, Tamasine—హీబ్రూపదములు. కవలపిల్లలలో నొకతెయనియర్థము. Thomas యొక్క స్త్రీవాచకపదములు. దీనినుండి కల్గిన ముద్దుపేరు Tomina.

Thora— ట్యూటానిక్కు పదము. ఉఱుమని యర్థము. నార్వేదేశస్థులకు ఉఱుమున కధిదేవతయగు Thor పేరు.

Thorothea —గ్రీకుపదము. దేవునియీవి యని యర్థము.

Thorunna – ట్యూటానిక్కుపదము. స్వాతంత్ర్యురాలగు తోరుసంబంధురాలని యర్థము. (Thor. నార్వే ఉఱుమున కధిదేవత)

Thyra, Tyra—ట్యూటానిక్కుపదము. టైరు (పాలస్తినా దేశము) సంబంధి యని యర్థము. Thyra అనుమాట. King Grom యొక్క రాణి Thyra పేరు.

Thyrza, Tirzah-హీబ్రూపదము. వినోదమని యర్థము.

Timandra —దీనింగూర్చి యేమియుం దెలియదు. Timothy యొక్క స్త్రీవాచకపద రూపమని తలంపఁబడుచున్న పదము.

Timothea, Timothee —లాటిన్ పదములు. దేవుని గౌరవమని యర్థము. Timothy యొక్క స్త్రీవాచకరూపపదము.

Tita, Titania—లాటిన్ పదరూపములు. కుశల మనియర్థము.

Tryphena —గ్రీకుపదము. సూడిదయని యర్థము. Tryphon యొక్క స్త్రీవాచకపదము.

Tryphosa—గ్రీకుపదము. త్రి (మూఁడు రెట్లు) ప్రకాశమానమని యర్థము.

Tyra, Thyra— ట్యూటానిక్కు పదరూపములు. పాలస్తినా దేశములోని టైరుపురముపేరు. ఒకగొప్పరాణిపేరుగఁ బ్రచారమందిన పేరు.

టింక్చరు అయోడియన్ (Tincture Iodine) పరిశ్రమ— ఇది గూడుకట్టిన రక్తముం గరంగం జేసి పుండ్లు కాకుండ నాంపి అపరిశుభ్రితం దొలంగించును. ఎక్కువగా రాచిన పొక్కుటయుం గలదు.

Iodine	25 గ్రైనులు
Potassium iodide	,,
Distilled water	25 మిల్లిలిటర్సు

Alcohol(90 per cent) చాలినంతఅనగా 1000 మిల్లిలిటర్సు అగునంతవనుకం జేర్చవలసి యుండును. తొలుత అయోడియన్ పొటాషియమ్ అయోడైడులు రెండును నీటియందుం గరంగించి పదప ఆల్కోహోలు జేర్చుదురు.

గోత్రము—జౌతథ్యఉపగణము చూ.

టికెట్టు (టిక్కట్టు)— వాణిజ్యసంబంధపరిభాషాపదము. Ticket ఒక బోర్డుపు అమ్మి, కొనినవానికి స్వాధీనపఱచిన వాటాకుగాను ఇచ్చెడి పత్రమునకును, ఒకరైలుబేబండిలో ప్రయాణము చేయుటకగు మూల్యము చెల్లింపంబడిన ట్లిచ్చిన చిన్నకార్డునకును ఈ పేరు వ రించెడిని.

టిట్టిభన్యాయము— ఇది కల్పనాకథ. ఒకతీతువుపిట్ట సముద్రతీరమున గ్రుడ్లుపెట్టుకొనెనంట. సముద్రము వాటిం దనలోనికింబీల్చెనంట. నారదమహర్షి దానిం గాంచి, కనికరించి, గరుత్మంతునితోం జెప్పి పంపెనంట. గరుత్మంతుండు వాట్లం దెచ్చి తీతువుపక్షి కిప్పించెనంట. పట్టుదలంగూర్చి జయసాధనమని తెల్పుట కీన్యాయము వాడుదురు.

తీతువుపిట్ట— హేళనాస్పదమై నవ్వందగిన మాయచేసిన తీతువుపిట్ట.

తనకాళ్ళ నాకాశమువైపు నిలువం బెట్టి తీతువుపిట్ట నిద్రించు ననియు, నిది తననిద్రయందాకస్మా నాకాశము విఱిగి తన పైంబడినం దన శరీరమునకు దెబ్బ తగులకుండ కాళ్ళు దానిం నాంపునని తలంచెననియుం జెప్పంబడినది.

హేళనగా నవ్వందగిన తెలివితక్కువ కార్యమునుగూర్చి తెలుపుట కీన్యాయము వాడుదురు.

టిట్సీఈంగలు— ఈంగలుచూడుండు.

టిటేనియమ్ (Titanium) — ఇది Metalic element అని చెప్పం బడినది. Chemical symbol Ti అనియు, atomic weight 48°/అనియు, atomic number 22అనియు, melting point సెంటిగ్రేడుథర్మామీటరు 182 డిగ్రీల వేడిమి యనియుం జెప్పం బడినది. ఇది oxide Ti. Og గా దొరకునది.

టిన్ హౌసు (Tin House)— తంబి రేలుపరిశ్రమ చూడుండు.

టిప్పెరా దేశము—కనాత దేశముచూ.

టిబెట్టు దేశము — ఆసియాఖండమున చీనారాజ్యములోని యొక దేశము. హిమాలయ పర్వతముల కవ్వల నున్నది. దేశము కొండలమయమై, యెత్తగు పీఠభూమి 13000 అడుగుల యెత్తుగ నుంట దీనిని Highest Country in the world అని యందురు. పాశ్చాత్యులు దీనిని స్విజర్లాండు దేశమువంటి దనియందురు. దానివలెనె టిబెట్టు దేశమునను సరస్సులధికముగం గలవు. దేశముచుట్టును ఎత్తగుపర్వతములు కలవు. సింధునది (Indus) శతద్రునది (Sutlej) బ్రహ్మపుత్రానదుల జన్మస్థానము లీదేశమునం దున్నవి. ఉత్తరభాగమునం గల పర్వతపంక్తికి కుయెన్లు న్పర్వతపంక్తి యనిపేరు. దేశమధ్యమున తేంగ్రినారి మనుసరస్సు కలదు పాలిటిసర స్సొకగుండ్రని ద్వీపముం జుట్టుకొని యున్న గుండ్రని వృత్తాకారమున నున్న సరస్సు. హిమాలయపర్వతపక్తులకుం గొంతదూరమున నే

గల మానసరోవరము సుప్రసిద్ధము. ఇట గర్భ శపర్వతకందరమున దీనిం బూతముగ నొనర్చి దేవతల కుపయోగింపఁజేయ కలియుగాలంకార భూతుండగు మాంధాతమహారాజు గొప్పతపం బొనర్చి కృతార్థుండై యోగనిష్ఠయందు భౌతిక శరీరవిముక్తి నందుట నాపర్వతమును గరిళ మాంధాతిపర్వత మనియు, నాసరస్సును మాన సరోవర మనియుం బిలుచు చున్నారు. ఆమహా త్ముని యస్థులు నేఁటికిని నాయన పేరం బరఁగు గుహాయందే పూజింపఁ బడుచు సత్కోర్చనలు సల్పుతావుగ నున్నది. దీనిం జూచి (సింహల) లంకారాజ్య మేలుచుండిన రావణభూపతి మాన సరోవరముప్రక్క నే యున్న రకస్తల్ (రాక్షస తలము) సరస్సునందలి ద్వీపమున నాశ్రమము నిర్మించుకొని ఘోరతపమాచరించి కైలాసాచల నాసుండగు పరమేశ్వరుని మెప్పించి సామగాన ముచే ప్రసన్నుం జేసికొనియుంట నాసరస్సు నకు రావణహ్రద మనియుం బేరయ్యెను. ఇట కుఁ బదిమైళ్ళదూరమున నే కైలాసాచలశిఖరము కలదు. ఇది గొప్పపుణ్యస్థలమై యున్నది. ఇవి యన్నియు యాత్రాస్థలములే. బ్రహ్మపుత్రా నదియొక్క పూర్వభాగమునకు శాంపూనది యని టిబెట్టుదేశమున పేరు కలదు. అదియే దేశమున ప్రధానసదిగఁ జెప్పఁబడుచున్నది.

దేశమున చలి మిక్కుటము కాన, పంటలు గలదేశము కాదు. గనులందు బంగారము, వెండి, పాదరసము, వెలిగారము, శిలాజిత్తును దొరకుచున్నవి. లోవలయం దనుకూలపరిస్థి తులు గల్గినతావులందుఁ గొన్ని ధాన్యములు పైరుచేయుచున్నారు. మేఁకలు, గొఱ్ఱెలు, యాకు (జడలబఱ్ఱెలు), జాబూలును (సంకరజాతి) దేశ మున బరువులుమోయు జంతువులుగ నున్నవి. ఈదేశపు గొఱ్ఱెలు వెడలుపైన పెద్దతోఁకలు గల పెద్దజాతివి. మేఁకబొచ్చు పట్టువంటి వన్నె గల్గి పొడవు గల్గి చాలమూల్యమున కమ్ముడు వోవుచుండును. ప్రజలు మంగోలుజాతి. తార్తా రులు. పొట్టివారైనను గట్టిశరీరములు గల్గిన బలాఢ్యులు. బౌద్ధమతస్థులు. మతాధ్యక్షుం డగు దళైలామా దేశాధిపతి యైయున్నాఁడు. ఈబౌద్ధజగద్దేశికుఁడు, ప్రధానపురమగు లహ సాయం దొకగొప్పమఠమున లామాజనసహి తుఁడై వసించుచుండును. (దళైలామా చూ.) ఈయనక్రింద తహాసీలామాయను చిన్న అధిపతి వేఱొక బౌద్ధభిక్షువు కలఁడు. లహాసాపురము శాంపూనదీతీరమున నొకయెత్తయిన లోవయం దున్నది. దేశ మంతటను బౌద్ధమతమఠములు, నందు భిక్షువులు కలరు. (చీనారాజ్యముచూ.) (దళైలామా చూడుఁడు

లహాసాపురము దళైలామా వసించుమఠ మునకు పోతలా యనిపేరు. ఈయనక్రిందివాఁ డగు తహాసీలామా వసించుమఠమునకు తహాసీ లంపు అనిపేరు.

టీకా—టీకా యనఁగా అంటువ్యాధులు రాకుండఁ గాపాడుకొను విధానము (Vaccination)నకును, టీక యనఁగా సంక్షిప్తమగు వ్యాఖ్యానమునకును (టిప్పణము), రాజపుత్ర కుటుంబములలోనుండు నొకవిధమగు వీరా చారమునకును బేరు.

రాజపుత్రశూరులు రణరంగమునకుఁ బోవ నున్నపుడు వీరకంకణములు కట్టుకొని తమస్త్రీల వద్దకు వచ్చి యనుమతిం గోరుదురు. వీరమాత లును, వీరపత్నులును నగు రాజపుత్ర నారీశిరో రత్నములు తమరక్తముతోఁ దమపుత్రులకును, పురుషులకును బొట్టుపెట్టి రణభూమి కంపుదురు. ఈ యాచారమునకు టీకా యందురు.

టీకాలు—వేక్సినేషన్ చూడుఁడు.

టీటీకాకాసరస్సు-ప్రపంచమునం దెక్కువ యెత్తుననున్న సరస్సని పేరందినది. ద.అమెరికా

పశ్చిమముగా ఆండీసు పర్వతోపరిభాగములందు గొప్పపీఠభూములు చరియలు కలవు. అందొక పెద్దపీఠభూమిపై టీటీ కాకా యనిపేరుగల గుండని గొప్పసరస్సున్నది. ఇది వృత్తాకారమున నున్నది. సముద్రపునీటిమట్టముపై ఈ లోవ ౧౨౫౪౫ అడుగులయెత్తుగ నీపీఠభూమి చెప్పఁబడుట నీసరస్సు ఎక్కువ యెత్తుననుంటు తేలుచున్నది. (ఆండీసు (మహా) పర్వతాపశ్రేణము చూడుఁడు).

ఈ సరస్సు బొలివియా దేశపు హద్దులలోని దనియు, (ఆదేశపు ప్రధాననగరమగు) లాపాజ్ (పుర) సీమలోని దనియు, భూగోళశాస్త్రవేత్త లందురు. ఈ సరస్సునం దొకపాటి ద్వీపములుగూడ కలవు. సరస్సుయొక్క దక్షిణ తీరమున 'టియహువానాకో' యనుంబడు పాడుపడిన పట్టణమున్న ప్రదేశము కలదు. అందు తూర్పుపడమరలకు ద్వారరంధ్రముగల (ఒకే రాతినుండి తొలువంబడిన) సూర్యద్వారమున్నది. అది విషువత్తు (సమకాలము) లందు సూర్యోదయ సూర్యాస్తమయకాలములందు సూర్యరశ్మి కడుదూరముగ పశ్చిమదిశకు తూర్పునకు వ్యాపించి ద్వారముగుండ పోవునగును. దాని యితరసంగతులు తెలియవు గాని దీనిని ఇంకాస్ వారికన్న పూర్వపుదే యనిమెదరు.

టీటోటలర్ (Teetotaler) — తొల్లి మద్యపాననిషేధ మమెరికాదేశపు సంయుక్తరాష్ట్రములం జనించి, (United States of America) వ్యాపించి, యటనుండి ఐర్లాండు (Ireland) దేశమున వ్యాపకము గాంచె నఁట. పిదప నింగ్లాండునకుం గొనిరాఁబడిన దఁట.

అక్కాలమున నింగ్లాండు దేశమందలి లాంకాషైరునందలి ప్రెస్టన్‌పురమున రిచర్డు టర్నర్ (Mr. Richard Turner) అనుపేరుగల యొక గృహస్థు అపరిమితమగు త్రాగుడు కలవాటుపడిన (drunkard) వాఁడయ్యుఁ దనంతట తానే బుద్ధితెచ్చుకొని, త్రాగుట మాని, పరిశుద్ధుఁడై, యితరులకు త్రాగవల దని బోధ యొనర్చుచుండువాఁ డఁట. అతఁడు నత్తివాఁ డఁట. (A victim of stuttering.)

క్రీ. శ. 1833 సంవత్సరమున ప్రెస్టన్‌పురమున మద్యపాననిషేధమున కొక పెద్దసభ జరిగెనఁట. అం దీతఁడు సభాసదు లను సహజమగు నత్తిగొన్నతో నెలుఁగెత్తి "Nothing but T. T. total abstinence would do" (పూర్తిగా మానివేయుటయె) గాని (తగ్గించుకొనుట మొదలగునవి) ఏమియు పనికిరాదు అని యుపన్యసించెనఁట. అది యాదిగ పూర్తిగా త్రాగుట మానుకొనినవారికి "Teetotaelrs" అని వాడుక ప్రారంభమయ్యెనఁట. ఆవాడుక నేఁటికని అట్లే యున్నది.

ప్రెస్టన్ (Preston-in-Lancashire) పురమునఁగల ఆయనసమాధిశాసనపై నేఁటికిని "This man was the author of the word Teetotal" (ఈతఁడు టీటోటల్ అను మాటకు కర్త.) అని చెక్కఁబడి యున్నది.

టీ టో ట ల్ (TEETOTAL)—మద్యపానము చేయరాదనువారింగూర్చినఉక్తి. అమెరికా దేశమున మద్యపానము నివారించునుద్యమమున తేయాకుకషాయము మద్యమునకు బదులుగ త్రాగ వలయునని ప్రచారము సల్పుచుండిరఁట. ఒకబోధకునకుం గొంచెము నత్తి సంభవింప నాతఁ డొక గొప్పసభయందీవిషయమై మహోపన్యాస మిచ్చుచు, నత్తి వచ్చి టీ-టీ-టీ-టోట లనియెనఁట. నాఁటాదిగ నదియే మద్యపాననిషేధమున కుక్తియైయున్నది.

టెతీ (Tethe)—పాశ్చాత్య దేశములందు నమెరికాయందు క్రైస్తవగురుఁడగు Parish Priest పోషణకై రాబడినుండి పదియవ

వంతు నిచ్చుచుండెడివా రఁట. దాని కీపేరు వర్తించె నఁట.

టుటన్‌ఖామెన్— టంటుఖామన్ చూ.

టుస్కానీప్రోవెన్సు — ఇటలీదేశము చూడుఁడు.

టూలిప్ పూలచెట్లు- టూలిపుపువ్వులు గ్లోబులవలె నుండును. అన్ని రంగులు గలిసినవన్నెలు, ధాతువులు వీనియందు మెండు. వెయ్యి రకములైనను గలవు. హాలండు దేశమున విస్తారము పైరు చేయఁబడు చున్నవి. ఉల్లిపాయం బోలినదుంపనుండి మొక్కబయలు దేరును. అపరిమితముగ పుష్పించును. ఈదుంపలందుఁ జాల విలువగల్గినవికూడఁ గలవు.

హాలండు, డచ్చి దేశమున నీపూలచెట్లువిస్తారముగాఁ గలవు. వీట్ల దుంపలందు అపురూప జాతులకు గొప్పవిలువ గలదు. ఏప్రెల్ నెలలో పూచును. పదునేడవశతాబ్దమునడచ్చిసీమలందు వీటమూలములవ రకమపరిమితముగ నడచును. వైస్రా యనంబడినదుంప అల్కమారుపురిమున ౧౬౩౭ లో ౪౨౦౦ ఫ్లారినుల కమ్మఁబడెనఁట.

ఈజిప్టు పరిపాలకుండగు సయ్యాద్ పాషా గారు అన్నిరకములటూలిపుదుంపలను ౨౦౦౦౦ ఫ్రాంకులకుం గొనెనఁట. అవి చీరి వంటనే శిక్కు ఉల్లిపాయ లనుకొని తఱిగి గొప్ప విందున నుపయోగించిరఁట. అటియవిచక్షణ కార్యమునకై పాషాకుఁ గల్గిన కోపమునకు జ్ఞాపకార్థముగ నొక టూలిపు పువ్వునకు Storm Tulip అని పేరిడంబడె నఁట.

టొంకణ దేశము ఈపేరుగల రాజ్య మొకప్పు డుండెనని తెలియుటకన్న దీనింగూర్చి యేమియుం దెలియరాకున్నది.

టెండరు — వాణిజ్యసంబంధ పరిభాషా పదము. Tender— ఒక ధరకు తా నింతసరకిత్తును, లేక కొనెదనని offer యిచ్చుట. ఇది రెండవపార్టీవా రంగీకరించువఱకు ఆఫరు ఇచ్చినవారికి బాధ్యత యుండదు.

టెంపరేట్ జోన్సు (Temperate zones) భూమధ్యరేఖ (Equator) నకు ఉత్తరమున ౨౩ డిగ్రీలపావు మొదలుకొని అఱువదియాఱున్నరడిగ్రీల ప్రదేశమువఱకు అనఁగా Tropic of Cancer హద్దుమొదలు Arctic circle దనుక నుండుప్రదేశమునకు North Temparate Zone అనియును, అట్లే భూమధ్యరేఖ (Equator) నకుదక్షిణమున నిఱువదిమూఁడుంబాతిక డిగ్రీల కడనున్న Tropic of Capricorn హద్దుమొదలుకొని దక్షిణముగ నఱువదియాఱు డిగ్రీలన్నర ప్రదేశమునంగల Antarcitic circle వఱకుం గల ప్రదేశమునకు South Temparate Zone అనియును పేరులు కలవు.

Temparate Zones అన సమశీతోష్ణ ప్రదేశము లని యర్థము. ఈ Temparate Zones కు నడుమనుండు Torrid Zone వలె నుష్ణాధిక్యము గలిగియుండవు.మఱియు North Frigid Zone, South Frigid Zone లవలె నతిశీతలములై యుండవు. కాన సమశీతోష్ణములు గల్గియుండునని భావము.

టెక్నాలజీ (Technology)- Tekhne (గ్రీకు) నిర్మాణప్రదములగు కళలనుగురించిన విజ్ఞానము. వీనియందు ప్రవీణుఁ డగువాఁడు "Technologist" అనఁబడును.

౨ Teknon (గ్రీకు)Tecnology అనఁగా పిల్లలనుపెంచెడువిధానమునకుఁగూడవర్తించును.

టెట్రామీటర్ (Tetrameter) —నాల్గు పాదములతో నుండు సమవృత్తము. గ్రీకు, లాటిన్ భాషలలో నిది నాల్గులేక ఎనిమిది పాదములతో నుండుటయుఁ గలదు.

టెట్రేలొజీ (Tetralogy) — కిరుణాంస ప్రధానములగు గ్రీకు దేశీయుల నాటకచతుష్టయమునకు సంబంధించిన కల.

టెనాసిరిం ప్రోవిన్సు- లోవరు బర్మా దేశము చూడుడు.

టెన్కమేండుమెంట్సు (Ten Commandments)— పది ఆజ్ఞలని యర్థము. ఇది క్రైస్తవమతస్థులకును, యూదులకును దశవిధులుగ ఇస్రాయెలీయుల దశవిధులుగ వారి పరమేశ్వరుండగు యెహోవాచేత సీనాయి పర్వతముపై మోషేప్రవక్తద్వారా ఇస్రాయెలీయుల కాజ్ఞాపింపఁబడినవిగ బైబిలునందుఁ జెప్పఁబడినవి.

ఈదశవిధులందు దైవసంబంధ విధులు నాల్గును, మనుష్యసంబంధవిధు లారును జెప్పఁబడినవి. వీని నాంగ్లమున టెన్కమేండుమెంట్సు అని యనుచున్నారు.

దైవసంబంధవిధులు:-(4)

౧ నిజమగు దేవునికన్న అన్యుల నారాధింపరాదు.

౨ విగ్రహముల నారాధింపరాదు.

౩ దేవునినామమును వ్యర్థముగా నుచ్చరింపరాదు

౪ సబ్బాతు (ఆదివారదినము)ను పవిత్రదినముగ నెంచవలయును.

మనుష్యసంబంధవిధులు. (6):—

౫ నీతలిదండ్రులను గౌరవింపవలయును

౬ నీవు మృతిం గల్గింప (చంప) రాదు

౭ నీవు వ్యభిచార మొనర్పరాదు

౮ నీవు దొంగిలింపరాదు

౯ నీవు సాక్ష్యమిచ్చుతఱినసత్యమాడరాదు

౧౦ నీవు దురాశకుఁ బాల్పడరాదు

ఈపదియాజ్ఞలు నొక్క మూసా ప్రవక్తకే గాక, ఇశ్రాయేలీయు లందఱకు నొసంగఁబడినవిగఁ జెప్పఁబడినవి.

టెన్మెంటు— వాణిజ్య సంబంధ పరిభాషాపదము. Tenementనివసించుచుండు,నివసించు లేక నివాసార్హమైనది యనియర్థము. ఉపయోగార్హత—అద్దెకు తీసికొని ఉపయోగించుకొనదగ్గ త గల్గియుండుట కర్థము.

టెరిఫ్ — వాణిజ్యసంబంధ పరిభాషాపదము Tariff-custom కార్యస్థానమున నేయేవస్తువుల యెగుమతిదిగుమతులపై నెంతెంత డ్యూటీ చెల్లింపఁ బడవలయునో ఆ వివరముల జాబితా.

టెరెస్ట్రియల్ ఈక్వేటరు (Terrestreal equator) దీనింగూర్చి ఇట్లు చెప్పంబడినది. Terrestreal equator is the great circle on the earth whose plane is perpendicular to the earth's axis ఎస్ట్రానోమీ చూడుడు.

టెరెస్ట్రియల్ పోల్సు (Terrestrial Poles) దీనింగూర్చి ఇట్లు జెప్పంబడినది. Terrestrial poles are the two points in which the earth's axis of rotation meets its surface ఎస్ట్రానామీ చూడుడు.

టెరెస్ట్రియల్ మెరీడియన్ (Terrestrial Meridian దీనింగూర్చి ఎస్ట్రానామీ శాస్త్రమునందిట్లు చెప్పఁబడినది.Terrestrial meridian is the Section of Earth's surface by a plane passing through its axis.

టెర్టియరీకాలము—పాశ్చాత్య దేశములందు చరిత్రయేగాక కథలు, పాటలుమూలమున సంగతులు లేశముం దెలియని కాలము నటుఁ జేరు.

టెర్మినల్ ఛార్జెస్—వాణిజ్యసంబంధ పరిభాషాపదము. Terminal Charges- ఒక రెయిల్వేయొక్క కడను తగులునట్టి ఎక్కువ

ఛార్జి లేక పన్ను. ఇది వేఱు రెయిల్వేసంధించు కడ నిందులోనుండి అందులోనికి సరకులం జేర్చుటకగు కర్చులకుగాను సరకులపైన విధిం పబడు నదనపుసొమ్మునకు పేరు.

టెర్మినిజమ్ (Terminism)— లాటిన్. ప్రతి వ్యక్తియందు నీశ్వరాంశ కలదనియు, నామరూపములు మాత్రమే మిథ్య యనియు, నుడువు సిద్ధాంతము. దీనినే (Nominalism) నామినాలిజమ్అనియు, (Occamism)అనియు ఒకేమిజమ్ అనియు నందురు.

టెర్మినోలజీ (Terminology)— లాటి నునుండి. ఏశాస్త్రమునకైనను సక్రమమగు పరి భాష నేర్పఱచువిధానము.

టెర్రాకోటాపని— ఇది కుండపై చిత్ర ములంజేసి కాల్చినట్లుండుపని. ఎఱ్ఱనిరంగునం దుండును. గృహనిర్మాణములం దంతియునకే టెర్రాకోటాపనులు గోడలందు బిగింపఁబడుచుం డును. టెర్రాకోటా కుండవిగ్రహములుగాూడ జేసి యందమునకై యలంకరింతురు. మధ్యకా లములం దీకల గ్రీసు, ఇటలీ దేశములందు వ్యాపించియుండెను. ఇపుడు లోకమంతటను వ్యాపించినది. ఇంగ్లాండునందు పందొమ్మిదవ శతాబ్దమునవృద్ధినొందినది. భరత దేశ మిఙ్గ్లాండు వెనుకనుండునది గాన నిటీవల భరత దేశ మీభోగముల నందుచున్నది.

టెలిగ్రాఫ్ రెస్టెంటు— వాణిజ్యసంబంధ పరిభాషాపదము. Telegraph Restante. ఏకచ్చేరీ కవి చేర్పఁబడినవో అచ్చటనే సూచి ఉత్తరు వగువఱకు నిల్వ యుంచబడఁవలయునని తంతిద్వారా తెలిపిన ఆఁపుదల యుత్తరువు.

టెలిపతీ (Telepathy)— తన మనస్సు లోనితలంపు నన్యులమనస్సునకు స్ఫురింపునటుల (పైకి చెప్పకుండా) మానసికశక్తిని విజృంభింపఁ జేసి నడపుటయు, ఒరుల మనస్సునందున్న తలంపును తాను గ్రహించుటయు నగు పాశ్చాత్యకల. హిప్నాటిజమ్ దీనికి మూల మం దురు. టెలివిషన్ కన్పెట్టినవారు Mr. John D. Bairdఅని చెప్పుచున్నారు. క్రీ. శ.౧౯౨౧ లో దీనిని సిడ్జివిక్కుగారు ప్రయత్నించి రఁట. ఇది ప్రకాశతరంగ పరంపరగాఁ జెప్పఁబడినది.

టెలిఫోటోగ్రాఫీకల(Telephotography)- దీనిని Long distance photography) అని యనుటయుం గలదు. ఇటీవల బయ లుదేఱిన కల. దూరమందున్న మనుష్యులను వస్తువులను (సమీపమునందున్నట్టి) టెలిస్కోపుసా హాయ్యమున ఛాయాపటములందీయుట దీనిపని. ఇటీవల టెలిస్కోపిక్కు లెన్సుఅద్దముఉండిగాని లేకగాని Infra red ray ఉపయోగించుచు దూరపువస్తువులను ఛాయాపటములఁ దీయఁగని రి. ఇందువలన నేత్రములకు దూరమునం దాని కన్పింపని తప్పిసిళ్ళు ఫోటోయందు తెలియ నయ్యెడిని.

టెలిఫోన్(Telephone)--ఇది పాశ్చాత్య కల్పితావిధాన యంత్రపరికరము. జర్మనుభాష యందు teleయన దూర మనియు, phone యన ధ్వనియనియు నర్థము. దూరస్థులు సంభా షించుకొనుట కీయన్త్రవిధాన ముపయోగించు చున్నది. దీనికి Electricityమూలముగా నున్నది.

క్రీ. శ. ౧౮౭౬లో గ్రహంబెల్ అనుపరిశో లకుఁడీయంత్రమును రచించెనఁట. దాని నాయన ౧౮౬౧లోJ. P. Reis చేసినయంత్రవిధానము నభివృద్ధిపఱచి రచించెనఁట. ఇప్పుడు పట్టణము లందు సర్వసాధారణమై యున్నది. తంత్రీవార్తా యంత్రము చూడుఁడు.

టెలిస్కోపు (Telescope)— ఫ్రెంచి భాషాజన్యము. చిన్నవస్తువును పెద్దదిగా దృష్టి

గోచరము చేయునట్టి శక్తిగల అద్దములచే నమర్పఁబడిన పరికరము.

టెల్లూరియమ్ (Tellurium)— ఇది non metallic element అని చెప్పఁబడినది. దీని Chemical symbol Te. అనియు, atomic weight 127.5 అనియు, atomic number 52 అనియు చెప్పఁబడినది. ఇతర లోహములతో కలసి గనులందు దొరకును. ఉదారంగు కలసిన తెల్లనిలోహము వలె నుండును. ఇది Sulphur (గంధకపు) గ్రూపునకు జెందినదని తెలుచున్నది.

టెల్విషన్ (Television)- ఎలక్ట్రిసిటీ సహాయమున ఒకతావునుండి దృశ్యకసూహమును వేఱొకతావునకుం జూపుకల. ౧౮౭౮లో అమెరికాదేశస్థుఁడగు Carey అనుపేరుగల పరిశీలకుఁడు టెల్విషన్ యంత్రముంగూర్చ ముచ్చటించియుండె నఁట. ౧౮౮౦ లో ఆపద్ధతుల మేరకు Regnoux అనువారును Fournier అనుపేరుగల ఫ్రాన్సుదేశస్థులును, ఈపద్ధతుల పైని చాలపరిశీలనలను సల్పిరఁట. జర్మనీ బెర్లిను నగరమున Ruhmer అనునాయన రెండొక యంత్రమును జేసెనఁట. ఇట్లే యనేకులు వేర్వేఱు కాలముల గొప్ప పరిశీలనలను సల్పిరని చెప్పఁబడినది. క్రీ. శ. ౧౯౨౦ నుండి పని నడచుచున్నది. ఇంకను నిది పరిపూర్తియై వాడుకలోనికి పూర్తిగా రాలేదు.

టేకింగ్- వాణిజ్యసంబంధ పరిభాషాపదము. Taking in వెనుకకు మరలుట. Bakwardation అని యర్థము. ఒక Stock exchange వర్తకుఁడు తనకు కావలసినకన్న నెక్కువవాటాలం గొననేని Settling day రోజు లోపున వేఱొకనికి అందు కొన్ని అమ్మివేయగల్గుతటి దానికి Taking in Share అనియెదరు. ఒకచెక్కును, లేక హుండీని, లేక బిల్లును చెల్లింపవలసినవారు వేఱొకనికి endorse చేసియిచ్చి, లేని అతఁడు (చెల్లించినసరే) చెల్లించిపలేకపోయిన, ఇంటు ప్రస్తచేసినవారు చెల్లింపవలసియుండును. ఈబాధ్యతకు Taking up అనిపేరు.

టేకిగ్రాఫీ(Tachygraphy)--గ్రీకుభాషా జన్యము. సంక్షిప్తలిపిక (Short-hand)సంబంధించిన శాస్త్రము. అందులో ముఖ్యముగ ప్రాచీన గ్రీసు, రోమును దేశీయు లవలంబించిన విధానములు.

టేకిమీటర్ (Takimeter, Tachymeter)గ్రీకుభాషాజన్యము. క్షేత్రగణితము(సర్వే) నందు రేఖలను గుర్తులను కనిపెట్టుట కుపయోగపడు సాధనము.

టేకుచెట్టు—లా. Tectona grandis. ఆంగ్ల. Teak tree సం. అగ్నిజోపమః,అనిలః, అర్జునః, ఖరపత్రః, కకచపత్రః, గ్రహద్రుమః, మహాపత్రః, ఇసపత్రః, శాకాఖ్యః, శాకవృక్షః, ... ద్వః,మహీసహః, శ్రేష్ఠకాష్ఠః,స్థిరసారః.

టేకుచెట్లు కలప్రకై యడవులుగ పెంచఁబడును. టేకుఅడవులు భరతదేశమునను, బర్మా, సయాం దేశములందునను, ఈస్టు ఇండీస్ దీవులందును విస్తారము పెంపఁబడుచున్నవి. టేకుచెట్లయందు దట్టరంగు, నల్లరంగు, తెల్లరంగు, పసుపుపచ్చతో నెఱుపుతెలుపు గలసిన (Brown colour) ఇంచుక బంగారుపువన్నె రంగుగల కఱ్ఱలు గలభేదజాతులు కలవు. ఇందు బ్రౌనురంగు కఱ్ఱను శ్రేష్ఠజాతిగను, తెల్లరంగుది అధమపు జాతిగను ఎంచుచున్నారు. టేకుకఱ్ఱ చక్కగా నారినది యగునేని అది పగులదు. బీటలియ్యదు. ముక్కలూడదు. బహుకాలముండుటయె గాక, ఇనుపతుప్పున్నవలన చెడక నిలచును. అందు పచ్చరంగుకఱ్ఱ ఎక్కువ నునుపును, మెరుఁగగువన్నెను చూపుంగాన నెక్కువధరం గల్గియుండును.

టేకుకలప ఇంటి తలుపులు, ద్వారబంధములు, ఇంటి దూలములు, వాసములు, బండ్లు, కుర్చీలు, మేజాబల్లలు, బీరువాలు మొదలగుసర్వవస్తువులకు నుపయోగించుటయె గాక, సముద్రపుటోడల నిర్మించుట కెక్కువ యుపయోగింపఁబడుచున్నది. తొల్లింటికాలమున మొదట నిది యెగుమతి చేయఁబడినరేవుపట్టణమగు టెక్క పుఁపేటున నీకలపకు (శాకవృక్షమనుపేరు) టేకువృక్ష మాయెననియు, ఇది ఫ్రెంచిదేశీయులు మొదలిడిరనియుం దెలియుచున్నది.

టేకుఆకురసము, చెక్కరసము, లేక కసాయమందు స్త్రీలగర్భమును నిలుపు గుణము కలదనియు, చలువ జేసి రక్తవాతమును శ్లేష్మమును హరించుగుణము కలదనియుఁ జెప్పఁబడినది. టేకుఆకులు, పూవులు అక్కజముగ పెద్దవిగనుండును. టేకిఆకుసందు భుజించుచుండిన ఆమము, పైత్యము, వాతము, శమించుచుండు ననియుం జెప్పఁబడినది.

టేప్ ప్రైసెస్— వాణిజ్యసంబంధ పరిభాషాపదము. (Tape Prices) Stock-exchange అధికారులవల్ల వేర్వేఱుజాగాల ధరలను టెలిగ్రాఫులద్వారా తెప్పించి తెలుపుధరల కీపేరు వర్తించెడిని.

టేబిల్క్లాత్ ఆఫ్ కేప్ టౌన్ (Table Cloth of Cape Town—ఆఫ్రికాఖండము నందు కేప్కాలనీలోని కేప్ టౌనుపరిసరముల నున్న కొండకు టేబిల్మౌంటెన్ అనిపేరు. దీని పైభాగము చదునై శిఖరములు పరిమితి గల్గి ౩౬౦౦అడుగుల యెత్తునఁ గలదు. దీనిక్రిందిభాగమందంగల సముద్రమునకు ,, టేబిల్ బే,, (Table Bay)అనియెదరు.

వేసవియం దీపర్వతముపై తెల్లని మేఘములు వ్రాలుతరి వాటిని టేబిల్క్లాత్ (Table cloth) అనుచుందురు.

టేబిల్మౌంటెన్ (Table mountain) పర్వతముపైఁ జదునగు పీఠభూమియుండి శిఖరము లట లేకుండినదానిని ఆపర్వతభాగమును Table mountain అనెదరు. mountains చూడుఁడు.

టేబిల్మౌంటెన్ (Table mountain) ఇది యొకకొండను జదునుగఁజేసి బల్లపరుపుగ రచించినట్లు పైకి దూరమున కగపడుచుండుటచే నీపేరిడియున్నను, కేపాఫ్ గుడుహోప్ (అగ్రము)యొక్క భూమియందున్న మొదలు అని చెప్పవలయును. కేప్టౌన్నుండి ఈదృశ్యము చక్కఁగఁ గాననయ్యెడిని. దీనిపైనుండి చూచిన, దానినంటి టేబిల్ బే చక్కఁగ నగపడును. దీనియెత్తు ౩౬౦౦ లనుచున్నారు. ఆఫ్రికాఖండము చూడుఁడు.

టేబిల్ లాండు (Table land)— ఎత్తు Altitude ఎక్కువగల పీఠభూమి. భూమట్టమున కెక్కిన నటఁ జదునుగనే యుండునది. Land Portions చూడుఁడు.

టేర్ — వాణిజ్యసంబంధపరిభాషాపదము. Tare-Pakage పెట్టెలయందు Packచేయఁబడిన సరకుల తూనికెలనుండి ఆపెట్టెల బరువుం దీసివేసి నికరపు సరకు తూనికెకు ఈ పేరు వర్తించెడిని.

టేల్ క్వేల్—వాణిజ్యసంబంధపరిభాషాపదము. Tale quale- కాయధాన్యముల వ్యాపారమున ఇచ్చినమచ్చునకు పంపినసరకు సరియైనజాతి, యోగ్యతలం గల్గియుండి రవానా చేయఁబడినతఱి, ప్రయాణమార్గమున చెడిపోయినచో ఆనష్టకష్టములు కొనువారే భరింపవలెననెడి యేర్పాటున కీపేరు వర్తించును.

టైకోబ్రాహి పరిశీలకుఁడు— ఈయన క్రీస్తువెనుక ౧౫౪౬-౧౬౦౧ కాలమునాఁటివాఁడు. డెన్మార్కుదేశస్థుఁడు. పినతండ్రిచే

పంపఁబడినవాఁ డనియు, బాల్యమున విద్యల నభ్యసించి కోపన్‌హేగను నగరవు సర్వకళా పరిషత్పాఠశాలయందు న్యాయ శాస్త్రము చదువుచుండ ౧౫౬౦ ఆగస్టు ౨౧ తేదీని సంభవించిన గొప్ప సూర్యగ్రహణముంగూర్చి ముందే జదివియుండుటయు, తాత్కాలముగ నది యట్లే సంభవించుట కచ్చెరువంది, జ్యోతిష ఖగోళశాస్త్రమును జదువనెంచి న్యాయశాస్త్ర విద్యయందు విముఖుఁడై వదలి, జ్యోతిషశాస్త్రము జదువుచు, ఖగోళపరిశీలన మొనర్చుచు వాటిని జాగ్రతగ పుస్తకములందు వ్రాసి పుటలు నింప మొదలిడెను. ఈయనపరిశీలనలకు ౧౯ అడుగుల వ్యాసార్థము(Radius)గల ఉపకరణములు (Quadrant) తురీయాంశము (Sextant) షడంశమును ఉండినవని చెప్పంబడినది. (తురీయాంశము చూడుఁడు.)

ఈతఁడు కడు ముక్కోపి యందురు. ఆకాశగోళగమనములం బరిశీలించి, ఈయన వ్రాయుచుండుటయు, కొన్ని పరిశీలనా పరికరములం జేయించుటయు, ఈ పరిశీలకుఁ డొనర్చినఘన కార్యములు. మఱియు నగపడి కొంతకాల ముండి క్రమముగ నంతరించి పోయెడి నక్షత్ర గోళములంగూర్చి Nova Stars of 1572 A. D. యొకగ్రంథము నీయన రచించెనందురు.

ఈతఁడు కొంతకాలము జర్మను దేశసంచార మొనర్చె నని చెప్పం బడినది. అక్కాలపు డెన్మార్కు భూనాథుఁడు, జ్యోతిశ్శాస్త్రాభిమాని యగుట, టైకో బ్రాహిగారికి వేతన మేర్పఱచి ధనమిచ్చి యొక ఖగోళగమనపరిశీల నాలయమును నిర్మింపు మన, నీతం డాధనమునకు తన స్వంతధనముంగూడ కల్పి యాడెన్మార్కు దేశమున గొప్ప పరిశీలనాలయముం గట్టి యందు తనపరిశీలనలు సలుపఁ దొడంగెను. ప్రతిష్ఠవృద్ధియై పలుదేశములనుండి దీనిం జూడ ననేకు లేగుచుండి రఁట. ఇంగ్లండుదేశ మేలుచుండిన యొకటవ జేమ్సునరపాలుఁడు (James V1 of Scotland) కూడ దీనిం దర్శించి యీతని బుద్ధికౌశలమునకు మెచ్చి కొన్ని బహుమానముల నొసంగెనని చెప్పఁబడినది. కాని యీ ముక్కోపి డెన్మార్కు మంత్రులతో గలహించుచు వైరియైయుండ భూపాలుని మరణానంతరము క్రొత్తభూపతితో విరోధముం గల్పించి మంత్రు లీతనిని దేశమునుండి వెడలఁగొట్టించె నఁట.

ఇట్లు సర్వముం గోల్పోయి దుఃఖితుఁడై విదేశసంచార మొనర్చుచు రెండుసంవత్సరములు కష్టపడిననిదప, బోహిమియాభూపతి యాదరించి తనరాజధానియం దొక ఖగోళపరిశీలనార్థమై యొకజ్యోతిశ్శాలయముం గట్టించి, యీతనికి వేతన మేర్పఱచి నిలిపెను. అటనే యీతని ముఖ్యశిష్యుండగు జాన్ కెప్లరు పరిశీలకుఁ డీతనికి జేరి శిష్యుఁ డాయెను.

ఆ కెప్లరుగారే, ఈయనపరిశీలన (వ్రాత)లను సిద్ధాంతములుగ విభజించి, ప్రకటించి లోకమున వ్యాపింపఁ జేసెను. అవియు ఎస్ట్రానామికాల్ సకలేషనులందు కెప్లరుసిద్ధాంతము లని పేరంది వాడంబడు చున్నవి.

టైకోబ్రాహిపండితనిర్మాణము లగు కొన్ని యుపకరణము లీనాఁటికిని నక్షత్రశాలలందు పరిశీలనల కించుక యభివృద్ధిం జేసి వాడుచుంటఁ గానవగును. ఈయనపరిశీలనలు ఆకాశగోళములలో వేయింటికి ఏవి యెచ్చట నుండునో పోల్చుట కుపయుక్తగ నేర్పడియె నందురు. తోఁక చుక్కలు (Comets) ఆకాశమున కోట్లకొలఁది మైళ్ల దూరమునుండి సంచరించుచు, అందు కొన్ని యొక్కొక్కప్పుడు భూమికి సమీపముగఁ గూడ వచ్చుచుండు ననియు, వాటిగమనములకు విధానము గలదనియు, టైకోబ్రాహి మార్గము చూపెను. ఇంకను కొందఱు న్యూటను

పండితుని పరిశీలనలకు, విధానములకు, ఆయనకుం గల్గినయుపపత్తి టైకోబ్రాహి గారిదె యనియు నందురు. చనిపోవునప్పుడు తనకాగితముల నెల్ల శిష్యుండగు కెప్లరుపండితునకొసంగి సద్వినియోగ మొనర్చుమని చెప్పెనని వదంతి కలదు. (కెప్లరుపండితుని సిద్ధాంతములు చూడుడు. ఎస్ట్రానొమీ చూడుడు. కాన్స్టలేషను చూడుడు. తురీయ సదింశపరిశోధక సాధనములు చూడుడు.)

టైడల్బోర్ (Tidalbore)— నదీసాగర సంగము ముఖద్వారములకడను నదీజలములు మొదటనుండి బలమునకుం గొరలునట్టివడి అధికముగనుండుటయు, అచటి సముద్రమున పోటు ప్రత్యేకకారణములవలన బలముగ నుంటయు సంభవించునపుడు పోటువేళల సముద్రజలము అధికమై నదీజలములను బలముగ నెదుర్కొని రానీయక అరికట్టుటంతో సముద్రపునీ రధికమగుట నదీప్రవాహమున కెదురుగం గొంత దూర మగుగుటయుం గూడ సంభవించును. దానిని టైడల్బో రనియెదరు. ఇట్టివి ఏమజాను నదికిని, చీనాలోని ట్సెన్టాంగు నదికిని సుప్రసిద్ధములు.

ట్సెన్టాంగునదియందు బోరుఎత్తు ౧౨ అడుగులు. ఎదురుగుచను వేగము గంటకు పండ్రెండు మైళ్లు. (ఏమజాని టైడల్బోరు చూడుండు).

టైపురైటరు యంత్రము (Typewriter)— ఆంగ్లమున అచ్చుఅక్షరములం బోలిన పెద్ద చిన్న యక్షరములతో ముద్రించు యంత్రము. కొలందిప్రతులు మాత్రమే వలయులేఖలు దరఖాస్తులు మొదలగునవి ఇట్లు టైపు చేయంబడుచుండుట సర్వసాధారణమై యున్నది.

క్రీ. వె. ౧౮౪౩ సంవత్సరమున 'Charles Thurber' అను బుద్ధిశాలి యొక్కటి రచించుట నిది వాడుకలోనికి ప్రారంభ మాయెను. ౧౮౫౬ లో A. E. Beach అనుబుద్ధిశాలి ఉబ్బెత్తుఅక్షరములతో ముద్రించుయంత్రము నొకదానిని రచించి, గ్రుడ్డివారి యుపయోగమునకై ప్రయత్నించెం గాని, యది యంతప్రచారము నందినట్లు గానరాదు. అదే కాలమున Sir. Charles Wheatstone అను మహనీయుండు గొప్పప్రయత్నము లొనర్చుచుండెనంట. Charles Lathom Sholes అనునాయన యొక్క టైపుయంత్రముం జేసి ప్రదర్శించెను. పిదప నదియు నమెరికాసంయుక్తరాష్ట్రములందుం జేయంబడిన Remington యంత్రముతో సంయుక్తపఱచి, దానిని ఆపేరుననే ౧౮౭౪ లో అమ్మసాగి రంట. పిదప ననేకులు చేసిన యంత్రములు బయలుదేఱి వ్యాపించుట ననేకోపయోగకరములగు నభివృద్ధి కల్గెను. కార్బన్ కాగితముల నుపయోగించి, నకళ్ళంగూడం దీయుచున్నారు. అక్షరముండు స్థానమున నొక్కిన, రబ్బరుపై నమర్పంబడిన కాగితముపై అక్షరము వ్రాలి, ముద్రించుచుండును. అక్షరములనుంచు విధానము స్థానమునకు Key board అనుచున్నారు. అది యెవ్వరు చేసిన యంత్రములం దైనను ఒకటేవిధమున నుండునట్టి ఏర్పాట్లు కలవు అన్ని టైపుయంత్రములందు కీబోర్డు ఒకటియే.

నొక్కినతటి పెద్దయక్షరమును (Capital), లేనితటి చిన్నయక్షరమును (Small letter) ముద్రణ మగునని యెఱుంగునది.

టైపోగ్రాఫీ (Typography)—ముద్రణాగ్రమై అచ్చులనుతయారుచేసి కూర్చువిధానము. రేకులం దక్షరములంబోలు రంధ్రములుచేసి, పైన సిరారంగురాసి, అక్షరములను నాటించు విధానకలకు ఈపేరు వర్తించెడిని. వీటి కింకను కలరు టైపోగ్రాఫీ యనుటయుం గలదు.

టైపోలజీ (Typology) అచ్చులను గురించియు, గ్రంథములను ముద్రించుటను గురించియుఁ దెలిపెడు కళ.

టైఫూన్ (Typhoon) — సుడిగాలితోఁ గూడిన తుపాను ఫిలిప్పైన్ దీవులందు అగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలందుఁ గల్గుచుండునది. చాలఅపాయకరమై నష్టముం గల్గించు నఁట. చీనా దేశపు సముద్రతీరములఁగూడ గిస్పడు చుండునఁట.

టైఫోయిడ్ రోగము — విషజ్వరము చూడుఁడు.

— అండ్ ఇట్సు డివిషన్సు — (Time and its divisions) కాలవిభజన ముచూడుఁడు.

బార్గెన్- వాణిజ్యసంబంధపరిభాషా పదము. Time Bargain కొంతకాలమునకు పిదప నిర్ణీతమగు కాలమునకు జరుగవలసిన వ్యాపారకార్యమును కీపేగు సుచున్నారు. ఇట్టిపద్ధతి పోలసీలకు Time Policy అని యెదరు.

— ల్ దేశము—ఆస్ట్రియా దేశముచూ.

టోంక్విన్ స్టేటు —ఆసియా ఖండమున ఇండూచైనీసు ప్రెనెన్సులాయందు తూర్పుతీరమున నున్నది. దీనిని టోంగ్కింగనియు సందురు. ఇటీవల నిది ఫ్రెంచిప్రభుత్వమువారి యధికారమునకుం జేరిపోయినది. ఇది సాంగ్కోయి నది (మహానది) లోవం గల్గియున్నది. ఈనది టోంగ్కిన్సుయుక్కా గ్రగుడమున సంగమించును. హానోయి (సాంగ్కోయినదీతీరము) పురము ముఖ్యస్థానము. హైఫోంగు పురము రేవు పట్టణము.

టొంగాబండి — ఉత్తర హిందూస్థానమున వాడుకయందున్న గూడుబండి. ఇది ఒక గుఱ్ఱముచేఁ గాని, రెండు గుఱ్ఱములుచేఁ గాని లాగఁబడుచుండును.

టోంకు సంస్థానము— ఇండియాదేశములోని రాజపుటానా ఏజన్సీయందలి బ్రిటీషు రక్షితసంస్థానము లిరువదింటిలో నొకమహమ్మదీయ సంస్థానము. ప్రభువు నవాబుగారు. టోంకుపురము రాజధాని.

టోగా (రోమ టోగా)- రోమనులు ధరించిన పైపుటాట కోటు. దీనిని రోమన్టోగా యనుచుండిరి. శిలావిగ్రహములం జేయువారీటోగా ధరించినట్లు విగ్రహములం జేయుట యాచారమై యున్నది. ఏల యన నిందువలన చేయవలసినపని చాల తగ్గిపోవును.

టోపోగ్రాఫీ (Topography)— గ్రీకు భాషాజన్యము. ఏదేని యొకప్రాంతము, పరిగణస్థలము అనఁబడుప్రదేశమును గురించి ప్లాను తయారుచేయుటయు, ఆ ప్రదేశమునుగురించిన చరిత్రమును వివరించుటయు, దానిసహజస్వరూపమును చిత్రించుటయు (దీనిని గురించిన చదువునకు Topology టోపోలజీ) యందురు.

టోరిడ్ జోన్ (Torrid Zone)—భూమధ్యరేఖ కిరుదెసలను వ్యాపించి ఉత్తరమున ఇరువదిమూఁడుం బాతిక డిగ్రీల దూరమునఁ గల Tropic of Cancer వఱకును, దక్షిణమున నిరువదిమూఁడుం బాతిక డిగ్రీల దూరమునగల Tropic of Capricorn వఱకును నడుమఁ గల ప్రదేశమునకు Torrid Zone అని పేరు. దీనిని Tropics అనియు వాడుదురు. ఇం దుష్ణ మధికమై యుండును. భూమధ్యరేఖయా Torrid Zone నడుమ నుండును.

టోరీ కక్ష— ఇది ఇంగ్లాండునందలి రాజకీయకక్షులలో నొకటి. (అనిని టోరీశబ్ద మైర్లాండు దేశమునందు దోపిడిగాండ్రకు వాడఁబడిన

పదము.) ఒకటవ ఛార్లెసు భూపతి, రెండవ ఛార్లెసు భూపతుల పాలనమున ప్రభుసన్మాన వర్తులకీ టోరీపదము నసూయతగా వాడుచుండి రట. తరువాత Whigs పార్టీ నెమర్కొను వారికి వాడి రట. ఇక్కాలమున యూనియ నిస్టు పార్టీవారికి బహిరంగముగనే వాడు చున్నారు. ఇం దసూయ యిక్కాలమునం గానరాదు. యూనియనిస్టుపార్టీ చూడుడు.

టోరీపార్టీ—ఇది రాజకీయకక్షి. క్రీ. వె. ౧౬౭౮ నుండియుఁ గలదు. ఐర్లాండు అరాజ కులు క్రీ. వె. ౧౬-౧౭ శతాబ్దములం దీపేరు గైకొనియుండి రట. బ్రిటీషుపార్లిమెంటునందు Exclusion Bill చర్చయం దైరిషుపక్షపా తులగు సభ్యుల కీపే రసూయతతో నిడఁబడిన దట. పిదప రెండవఛార్లెసు ప్రభునిపాలన మున నెదిరించినసభ్యుల కీపే రసూయతతో వాడఁబడుచుండిన దట. ఒకప్పుడు Conservative Party కీపేరిడంబడిన దట. రాను రాను ఈకక్షి స్థిరపడి unionist కక్షివారి కీపేరు వాడఁబడుచున్న ది.

టోర్ఘాటెన్పర్వతబిలము (Torghat-)—నార్వే, స్వీడను దేశములందుFjords అనంబడు జలమార్గము లుండుట,భూగోళశాస్త్ర మెఱింగినవా రెల్ల రెఱింగినదే. ఇవి వెనుకటి యాదికాలమున ఉత్తరధ్రువప్రదేశములనుండి యు, రష్యాదేశపు హిమప్రాంతములనుండియు, గొప్పగొప్ప మంచుకొండలు వెలువడునటుల హిమోద్రేక మొకతటి యటం గల్గి, రెండు హిమములును స్కాండినేవియా యనంబడు తావున నొకటి నొకటి యెదుర్కొని, దేశభూము లను, పర్వతములను అల్లకల్లోల మొనర్చి యుండవలయు ననియు, కఠినములగు నామం చులనలికిడివలన భూములందు పల్లము లేర్పడి ఫిజోర్డులుగ నేర్పడియె ననియు, ఆ పనులలో పనిగనే నీపర్వతమున బిల మేర్పడి యుండ వలయు ననియు, Geologists తలంతురు. మఱియు వారిమతమున నావిజృంభణకాల మునకు Glacial period అనిపేరిడంబడినది.

ఈటోర్ఘాటెన్ పర్వతబిలము నార్వేదేశము ఉత్తరతీరమునంటి ఆర్కిటిక్కుసర్కిల్ Arctic circle అనంబడుప్రదేశము (అనఁగా ఉత్తర ధ్రువసీమ) లో, నార్వేదేశపు Nord land అనంబడు సీమయందు Bindals fjord నకు ఐదుమైళ్ళదూరమునందున్న ది. ఈపేరుNorvegian market-hat అను పేరుతో వాడం బడుచున్న టోపీ యాకారమున నుంట గల్గినదిగఁ జెప్పుదురు. ఈరంధ్రము సముద్రపు నీటిమట్టము నించుమించు నెన్మిదివందల యడు గులయెత్తున నున్న యచటి శిలామయపర్వత మున కటనుండి యటకు సముద్రపు నీటిమట్టము నుండి నాల్గువందలయడుగుల యెత్తున నేర్పడి యున్న ది. దానిగుండా నేగిచూచిన కుడియెడమ వైపులనున్న ప్రక్కగోడలవంటి శిలాతలములు నున్నగనుండి చెక్కఁబడిన ట్లుండును. తూర్పు వైపున రంధ్రము యెత్తు ౬౪ అడుగులుండి క్రమక్రమముగ నధికమగుచు పశ్చిమపుకడను ౨౫౦ అడుగులు ఎత్తుగనై ఇవ్వలవ్వలకు సూర్యకిరణములను పోనిచ్చునటుల తిన్నగనుం డును. నార్వేదేశపు బెర్గెన్పురమునుండి నార్తు కేపు(North cape)నకరుగు నావికాయాత్రా మార్గమునం దుండుట ఉత్తరసముద్రములో నేగు పొగయోడల నుండియు, ఇవ్వలి ఫిజోర్డు లలో నరుగు చిన్నపొగయోడల నుండియుఁ గూడ చూడ వీలగుచుండును. ఈప్రాంత ముననే Namsos అనంబడు పట్టణ మున్నది టోర్ఘాటెన్బిలము ఒకకొననుండి రెండవకొనకు రెండువందల గజము లుండును.

దీనింగూర్చి యీ ప్రాంతమున నొక కథను

బలమగు ప్రతీతిగ వాడుచున్నారు. తొల్లి యొక ప్పుడీప్రాంత దేశమంతయు రాక్షసనివాసభూమి యైయుండె నఁట. అం దనేకద్వీపము లుండి 'లెకో' యనంబడు నొకద్వీపమున నొక సౌంద ర్యవతి యగురాక్షసాంగనయు, నామె సోదరుఁ డును వసించుచుండువారఁట. ఆప్రాంతమున నే 'హెస్టమాం' డను నొక రాక్షసుఁడు వసించు చుండువాఁ డీమెసౌందర్యముపై మక్కువఁజెంది యామెంగామించుచు, నావనిత యియ్యకొనమి నోర్చి యోర్చి, ఫలముం గానక, కోపోద్దీపిత మానసుండై, యామెం దనుమాడఁ దలంచి, తన ప్రియాశ్వము నెక్కి యామెం దరుముకొని పోవ, నామెయు శఱచుచు పర్విడుచుండెను.

తనసోదరియఱపులను విని యామెసోదరుం డామె పక్షమునకుఁ బర్విడుచు నేతెంచి యాతనిపై బాణ్లు విసరుచుండ, హెస్టమాండు విల్లంబులం గైకొని యామెపై నొక శరముం బ్రయోగింప, నాయమ్మున కెదురుగ నామె సోదరుఁడు తనటోపీని గురిగ నెగురవైచి శర వేగము నాఁపెనుగాని, యుద్దాని నడుమ నొక రంధ్రమేర్పడియెనఁట.అదిసూర్యునిపాలితదేశమై యుండి యంతటనే సూర్యోదయమగుట నీయిరు కక్షులవారును అమ్మును శిలలునుగ మార్పం బడిరట. నేటికిని ఆగుట్టపు రొంతుం బోలిన శిలయు, అమ్మును బోలిన శిలాస్తంభము మొదలగున వన్నియుం జూపుచుందురు. అందు టోర్ఘాటెన్‌టోపీ యని చెప్పఁబడినది.

టోర్నొడో (Tornado)— చిన్నదియు మిక్కిలి యపాయకర మగునదియు నగు Cyclone (తుపాను) నకుం బేరు.

టోల్సు(అశ్లీలత్వ)— వాణిజ్యసంబంధ పరిభాషాపదము. ఆశ్లీలత్వ లేక హాసీళ్ళనియు నను చుందురు.

టొలెమి(Ptolemy)—పండితుఁడు. ఈ యన పూర్తియగు పేరు Claudius Plolemaeus అని యైయున్నది. ఈజిప్టు దేశపు అలెగ్జాం డ్రియా పురవాసి. భూగోళశాస్త్రవేత్త. ఖగోళ శాస్త్రజ్ఞాని. క్రీ. వె. ౧౨౭-౧౫౧ కాలమునాటి డు. ఈయన విజ్ఞానము ౧౩ సంపుటములు గల Almogest అను గ్రంథమున వివరించెను. ఇది యరబ్బీపేరుగ నున్నది. ఈయనది భూమి ధ్యసిద్ధాంతము. సూర్యుఁడు గూడ చంద్రుని వలెనె భూమిం జుట్టి తిరుగుచుండునని యీయన తలంచెను.

టౌనుహాలు క్లబ్బు- టౌనుహా లన పురమందిరమని యర్థము. పురి నుంతటికిని సామ దాయక మందిరమని యర్థము, ఇం దుపన్యాస ములు, నాటకములు, ప్రదర్శనములు మొదలగు నవి జరుగుచుండెడిని. క్లబ్బు అటులకాదు. క్లబ్బు అటులఁ గాక ఒక ప్రత్యేకకార్యార్థమై కొంద అకు మాత్రము చెందియుండెడిని. అది "సోషల్ క్లబ్బు"గ నుండిన అట్టి కార్యములకే ఉపయో గింపఁబడుచు, నందు సభ్యులై యుండువారి యాస్తిగనే యుండుంగాని, పురజనులకు సాము దాయికము కానేరదు. లేక క్లబ్బు లొక్కొక కక్షివారిచేనైన నేర్పఱచుకొనం బడవచ్చును. అట్టి వారికై చెందినయాస్తిగ నుండెడిని.

ట్యూనిస్ దేశము (Tunis)— ఇది ఆఫ్రికా ఖండమునందు బార్బరీ స్టేట్సు దేశమున మిగుల నుత్తరముగా నున్న చిన్న దేశము. ౫౧౦౦౦ చతురపుమైళ్ళ వైశాల్యము కలది. ఎక్కువ ఫలవంతమై ఎక్కువ వర్తకముగల దేశము. తొల్లింట టర్కీ దేశమునకు లోఁబడిన దై యుండి ఒక బే అధికారివలన పాలింపఁబడు చుండినది. క్రీ. వె. ౧౮౮౧ లో ఫ్రెంచివారు దీనిని యుద్ధమున జయించిరి. పిదప ఫ్రెంచివారి రక్షణక్రిందనున్న స్టేటుగా స్వపరిపాలన నెఱపు

కొనుచున్నది. ప్రజాప్రభుత్వము. ప్రధానరాజ్య కార్యనిర్వాహణస్థాన మగు ట్యూనిస్ పట్టణ మొక సరస్సుతీరముననున్న గొప్పవర్తకస్థలము. ఆసరస్సునుండి మధ్యధరాసముద్రమున, పెద్ద పొగయోడలు పోవుటకు జలమార్గము కలదు. తొల్లింటి కార్తేజి పట్టణపు పాడుప్రాంతములనే యున్నది. (ఆఫ్రికాఖండము బెర్బరీస్టేట్సుచూ.)

ట్యూబరుక్లోమెసిస్వ్యాధి— యక్ష్మ రోగము చూడుడు.

ట్యూబు (బాట) లు (Tubes)—టన్నెల్సు చూడుడు.

ట్రస్టు— వాణిజ్యసంబంధపరిభాషాపదము. Trust— సమ్మకస్థుడు లేక సమ్మకస్థుల సమితి యనియర్థము. అమెరికా దేశమునందు Production వృద్ధిపఱచి, ధరపోటీ Competition తో నెదుర్కొనుటకు గొన్ని కంపెనీ లేకముగ నేర్పాటైన కూడికకార్యమున కీపేరు కలదు.

Trust deed-ఒక కార్యమునకై తనఆస్తుల నిచ్చి; ఆపనిని నిర్వహించుటకుం గొందఱు నమ్మకస్థులనేర్పఱచి వారికివ్రాసి యిచ్చుస్వత్వం త్రపత్రమున కీపేరు వర్తించెడిని.

ఒకరియందుం గలనమ్మక మని యర్థము. ఏవ్యవహారసందర్భమం దైనను తనది కాని యాస్తిని తనవశ మొనర్చి కార్యనిర్వాహణ మొనర్పం జేయుటకు Trust అనియు, అట్టి వానిని ట్రస్టీ యనియు నందురు. నమ్మకస్థుడని భావము. ఒక కార్యనిర్వాహణమొనర్చుటకుంగాని ఒకఆస్తిని భద్రపఱచియు, సత్పరిపాలన మొనర్చి యు బాగుచేయుటకు నమ్మకస్థుడని భావము.

ట్రస్టు ఇన్ గాడ్ పౌడర్ డ్రై- Put your Trust in God and keep your powder dry— త్రికరణశుద్ధిగా నమ్మియుండక తన స్వంతజాగరూకతకూడ గల్గి వర్తించు వారలంగూర్చి యీ ఉక్తి చెప్పంబడుచుండును. ఒకసైన్యాధిపతి తనసైన్యమును యుద్ధరంగము నకు నడుపుకొని పోవుచు నొక ఏటిం దాటి యవ్వల యుద్ధరంగముం బ్రవేశింప నుండెను. ఏట దిగునప్పుడు దైవభక్తి జ్ఞాపకము చేయుచు "Put your trust in God—my boys, but keep your powder dry" అని హెచ్చరించు చుండె నట. ఇందు మొదటిభాగము దైవభక్తి, రెండవభాగము దైవముపై నాధారపడిమె యుండుటయందు విశ్వాసము (నమ్మిక) చాలమి, తనుస్వంతజాగ్రత యనియెఱుంగునది.

ట్రస్టీ—అఫిషియల్ చూడుడు.

ట్రాంవే(Tram way)— గొప్పపట్టణము లం దొకతావునుండి వేఱొకతావునకుం గాని, పట్టణపరిసరముల దూర మధికముగా లేని వేర్వే ఱుతావులకుం గాని వేయంబడిన యినుపబాటపై నడచుచు, ప్రజలరాకపోకలకై యేర్పఱుపంబడిన బండ్ల యేర్పాటున కీపేరిడంబడినది. ఇది తొల్లి గుఱ్ఱములచేత లాగంబడు చుండినది. ఇప్పుడు Electricity నుపయోగించి లాగించు చున్నారు. దీనిం గనిపెట్టిన ఉటార్రిం అనువారి నుండి పేరందినది.

ట్రాగాకాంత్ (Tragacanth)— అద్దకమునం దుపయోగించు నొకవిధమగు జిగురు. కలంకారిపరిశ్రమ చూడుడు.

ట్రాట్పరుగు— ఇది పందెపుగుఱ్ఱముల పరుగు. ఒక్కొకతఱి స్వారిగుఱ్ఱములును బండిని లాగుగుఱ్ఱములును గూడ నీపరుగునం బోవుట కలదు.

ట్రాన్సిట్స్ దృశ్యము (Transits)— ఇంటీరియర్ ప్లానెట్సు లేక ఇన్ఫీరియర్ ప్లానెట్సు అనంబడిన మెర్క్యురీగోళము వేనస్గోళము సూర్యబింబమున కడ్డము వచ్చి, అనఁగా

సూర్యునకును భూమికిని నడుమ పైరెండుగోళములలో నొకటి ఒకేవరుసయందుండి సూర్యబింబమున కడ్డముగా దానిం దాటిపోవుటకు ఎస్ట్రానొమీ శాస్త్రమున ట్రాన్సిటను పరిభాషాపదమును వాడియున్నారు. అట్టి సూర్యబింబమునందొక నల్లని మచ్చ గాన్పించి దానిం దాటిపోవుట తెలియును.

మెర్క్యూరీట్రాన్సిట్లు తఱచుగ గల్గుచునే యుండును. ఇంక వెనస్ట్రాన్సిట్లు జోడాలుగ సంభవించుచుండెడిని. ఒకట్రాన్సిటునకును దాని జోడాట్రాన్సిటునకును మధ్యకాల మెనిమిది సంవత్సరములును, ఒక జోడా ట్రాన్సిటునకును దాని తర్వాతి జోడాట్రాన్సిటునకును మధ్యకాల మొకసారి 105 సంవత్సరములు, రెండవసారి 121 సంవత్సరములు, తిరిగ 105 సంవత్సరము లుండునని లెక్కింపంబడినది.

క్రీ॥శ॥ 1631-1639; 1761-1769; 1874-1882 ట్రాన్సిట్లు సంభవించినవి. రాఁగల ట్రాన్సిట్లు 2004-2012 సంవత్సరములని పోల్పంబడినది.

Exterior లేక Superior planets అనంబడిన Mars, Jupitar, Saturn, Venus, Neptune గోళము లెప్పుడును సూర్యున కడ్డముగా నడచి ఇట్టి ట్రాన్సిట్లు గలిగించునవి కావని చెప్పంబడినది. (గ్రహణములు చూ.)

ట్రాన్సుకౌకాసియన్ప్రోవిన్సు—ఆసియాఖండమున కాకసను పర్వతములకు దక్షిణమున కాస్పియన్సీ, బ్లాక్సీల నడుమనున్న దేశము. ఇది ఏషియాటిక్కు-రష్యాలోని యొక దేశము. రష్యాప్రభుత్వమువారిది. ఇందు ప్రధానభాగమునకు జార్జియా యనిపేరు.

పర్వతమయమైన దేశము. కొండలోయలు చాల సారవంతమై సస్యానుకూల మగు జలసమృద్ధి కొండజక్కెలనుండి గల్గియున్నది. వేసవియందు దుష్ణమును, శీతకాలమున శీతలత్వమును అధికముగా నుండును. కొండజాతులందు మహమ్మదీయమతమును, జార్జియనులందు క్రైస్తవమతమును (గ్రీకుచర్చి) వ్యాపించియున్నవి. జార్జియనుస్త్రీలు మిగుల సుందరులని పేరొందినవారు. టిఫ్లిసుపురము ముఖ్యపట్టణము. ఇది కుర్నదీతీరము. ఇటనుండి ఇనుపబాటసంబంధము గలదు. రష్యావారు కలుపుకొనిన ఆర్మీనియాయందు ఎరివాన్పురమును క్రీ.శ. ౧౮౭౮ లో టర్కీవారినుండి గైకొనిన కార్సుపురమును ఇతరపట్టణములు.

బాకుపట్టణముకడ పెట్రోలియముబావులు కలవు. ఇది కాస్పియన్ సముద్రతీరము. ఇది గొప్ప కిరోసైనువర్తకము జరుగుతావు. తొల్లింట జొరాస్త్రు పారసీకుల యగ్నిస్థలమై యుండినది. బ్లాక్సీపైనున్న బటోంపురము రేవుపట్టణము. ఇటనుండి బాకుపురమునకు ఇనుపబాట కలదు.

ట్రాన్సుఫర్—వాణిజ్యసంబంధ పరిభాషాపదము. Transfer మార్పు. సర్వసాధారణముగ నుద్యోగుల నొకతావునుండి వేఱొకతావునకు మార్చుట (లేక బదలాయించుట) కీపేరు వర్తించెడిని. ఒకవస్తువేజుయొక్క ఫలితమనుభవించువారు వేఱొకరికి దానినొసంగు హక్కు గల్గించెడి మార్పునకును Transfer అనెదరు.

ట్రాన్సుఫర్మిజమ్ (Transformism)- ఫ్రెంచిభాషాజన్యము. జంతువులయొక్కయు, వృక్షములయొక్కయు, అసలుజాతులను, రూపములను, మార్చి అన్యజాతిగుణరూపములను గలుగఁజేయుటనుగురించిన శాస్త్రము. ఈపని జేయువానిని Transformist అందురు.

ట్రాన్సుమైగ్రేషనిజమ్ (Transmigrationism)—(రెండు అర్థములు) 1. మరణాం

చినవాసియాత్మ మఱియొక క్రొత్తశరీరమున ప్రవేశించునని యెడి సిద్ధాంతము. ఈసిద్ధాంతము ప్రాచ్యదేశీయులును, అందు ముఖ్యముగ భారతీయులును నమ్ముదురు. 2. ఒకదేశమునుండి మఱియొక దేశమునకు వలసపోవుటను దెలుపు సిద్ధాంతము.

ట్రాన్సువాలు దేశము (Transwal)- దక్షిణాఫ్రికా చూ. ఆరంజ రివర్ కోలనీ చూ.

ట్రాన్సువాలు కోలనీ— దక్షిణాఫ్రికా యందున్న బ్రిటీషుకోలనీ. ఆరంజి రివర్ కోలనీ చూడుము. దక్షిణ ఆఫ్రికా చూడుము.

ట్రాన్సెల్వేనియా—హంగేరీదేశముచూ.

ట్రాన్సైర్—వాణిజ్యసంబంధ పరిభాషా పదము. Transire-out ward clearance నం ఓడ యోడ వెళ్లిపోవచ్చునని Customs ఉద్యోగి యొసంగెడి యనుమతి పత్రమును కొత్వాలకత్తి నీపేరు వాడెదరు.

ట్రింబక్టూ స్టేటు— ఇదియాఫ్రికాఖండము లోని సూడాన్ లేక నిగ్రీటియా దేశమునందలి స్టేటులలో నొకటి. ట్రింబక్టూపురము రాజధాని. ప్రజలు నీగ్రోజాతివారు. (ఆఫ్రికా ఖండము సూడాన్ లేక నిగ్రీటియా చూడుము.

ట్రిగ్నోమిట్రి (Trigonometry)-ఇది యొక ఐరోపా దేశశాస్త్రము. త్రికోణాకారములుగ భూభాగములను విభజించుకొని కొలిచి లెక్కించుట (Survey) యందు ప్రభుత్వోద్యోగు లుపయోగించుచున్నారు.


[ఈవ్యాసమును ఆంధ్రవిజ్ఞానమున కొసంగినవారు శ్రీ వేపా పూర్ణయ్య పండితులవారు. వీరు న్యాయాధిపతులుగ ప్రభుత్వోద్యోగులై యుండిరి. వీ రీవ్యాసము నాంగ్లముననే రచించిరి. ఈశాస్త్రగ్రంథములు గాని, అంకెలసాంప్రదాయసందర్భములు గాని, ఆంగ్లభాషనే అనుసరించుచుంట నీవ్యాసము నాంధ్రములోనికిం దెచ్చుట చాలక్లిష్టసితిం గూర్చుట యగునని దీని నిట్లే యుంచవలసినపరిస్థితులకు పాల్పడవలసివచ్చినదని మాచదువరులకు విశదపఱుచుచు వగచుచున్నారము. [ఆ. ప. సం.]

Trigonometry is divided into 2 portions: plane and spherical.

Plane Trigonometry was originally the Science which investigated the relation subsisting between the sides and angles of a plane triangle. But it has now a wider scope and deals with and comprises all algebraical investigations with respect to plane angles. Spherical trigonometry deals with spherical angles and triangles.

The word "Trigonometry" is derived from two Greek words 'Trigonon and Metron' meaning a 'Triangle and a Mesure'.


It is necessary first to explain how angles are measured. Each of the angles AOD, AOC, COB, BOD is called a right angle.



A degree is the 90th portion of a right angle; that is to say a right angle is divided into 90 equal portions, each of which is called a


degree. Thus half a right angle POD is 45°. A ⅓rd right angle is 30°, and a 1/5th right angle 18° and so on. A degree again consists of 60 minutes, expressed as 60' and each minute sub divided into 60 seconds, expressed as 60". The above are the units of measurement almost universally adopted in practical calculations. The method of units known as Sexagesimal or English method as opposed to the French or Centesimal method where a right angle is divided into 100 grades and every grade is divided into 100 minutes or 100' and every minute into 100" (100 seconds).

The angles used in Geometry are in general less than two right angles. In Trigonometry however



there is no restriction to the magnitude of an angle. An angle is regarded as being formed by the revolution of a line around another line. When AP coincides with AB, it is Zero in magnitude. When it is at AP, the angle would be less than a right angle. At AC, AD, and AE, it would be a right angle, 2 right angles and 3 right angles respectively in value. The angle at intermediate positions of AP would be of intermediate values.

There is an important unit of angles to be mentioned in connection with the measurement of angles in Trigonometry and higher mathematics. This is the unit of circular measure. The unit here is the radian and is equal to the angle subtended at the centre by an arc of a circle equal to its radius.




If PB = AB the radius, the angle PAB is a radian, and is equivalent to 57° and odd degrees. The angle of the magnitute of two right angles described by AP passing from AB to AD in the course of its revolution from the right to the left is nearly 3.14159 times or approximately $3\,{}^{1}/_{7}$th times the radius. This number 3 & 1/7th radians is represented in the entire field of mathematics by the Greek letter π.

Circular measure is also called the theoretical measure, as it is very much used in Theorematical investigations in mathematics.

Now we come to the most important ideas utilised throughout

Trigonometry. These are certain ratios and are explained below



with reference to the figure annexed. If M A P is an angle and if P is the perpendicular drawn from P one of the arms of the angle to A M, the other arm then sine M A P or shortly sine or sin A $= \frac{PM}{AP}$

Cosine A or Cos A $= \frac{AM}{AP}$; tangent A tan A $= \frac{PM}{AM}$;

Cotangent A or Cotan A $= \frac{AM}{PM}$.

Secant A or Sec A $= \frac{PM}{AM}$,


or Cosecant A$= \frac{AP}{PM}$

versed sine or vers A=1-Cos. A covered sine or covers A=1-Sin A.


The above ratios are called Trigonometrical ratios or Trigonometrical functions.

A large part of Trigonometry consists in the investigation of the properties and relations of these functions of an angle. These functions are not lengths, but only ratios of one length to another.

Trigonometrical ratios remain unchanged so long as the angle remains unchanged. This can be easily proved by geometry. It is found convenient to adopt the following convention; distance measured in one direction from O along a fixed straight line will be denoted by positive+and the distances measured on the opposite direction by negative distances measured from O towards the left hand are denoted by negative - num-



ber, and let M be the point the distance of which from O is denoted by 2 units or plus 2, then if M be as far from O as M is and on the other side of O the distance of M from O will be denoted by -2. So also OC may be regarded as positive and OD is negative. A similar convention may conveniently be adopted with respect to an angular magnitude.



Angles formed by the revolution OP about OA in the left hand

direction (anti-clockwise) is regarded as a positive angle and the angle formed by the revolution of OP on the opposite direction is regarded as a negative angle.

There are methods given in text books for calculations of sums of the Trigonometrical functions of different angles in terms of the component angles.

For instance

$$\tan(A+B) = \frac{\text{Tan } A \text{ Tan } B}{1 - \text{Tan } A \text{ Tan } B.}$$

$$\text{Sin}(A+B) = \sin A \cos. B + \text{Cos. } A \sin B.$$

$$\text{Sin } 2A = 2 \sin A \text{ Cos } A.$$

Similarly formulae are calculated for submultiple

Angles ie., $\sin \frac{A}{2}$, $\text{Cos } \frac{A}{2}$ in terms of sin A.

For example $\sin \frac{1}{2}A = \sqrt{\frac{1-\cos A}{2}}$

$$\text{Cos } \frac{1}{2}A = \sqrt{\frac{1-\text{Sin } A}{2}}$$

The Trigonometrical functions of 45°, 60°, 30° and 18° may be easily found out from Geometrical considerations.

$$\text{Sin } 18^\circ = \sqrt{5}-1$$

$$\text{Cos } 18^\circ = \frac{\sqrt{10+2\sqrt{5}}}{4}$$

$\text{Cos } 60^\circ = \frac{1}{2}$ $\quad$ $\text{Sin } 30^\circ = \frac{1}{2}$

$\text{Cos } 30^\circ = \frac{\sqrt{3}}{2}$ $\quad$ $\text{Sin } 60^\circ = \frac{\sqrt{3}}{2}$

One of the most important uses of trigonometrical functions is to establish the relations between the lengths of the sides of a triangle and the magnitude of its angles.

Every triangle consists of 3 angles and 3 sides called the 6 elements of a triangle. In general if the lengths of a side and two angles are given, or if the lengths of one side and the angle contained are given, the other three elements may be found out.

In the case where one of the sides is given and only two angles one of which is not contained by the sides given, there would in general be two solutions. The portion of trigonometry which deals with the finding out of the elements of a triangle is called solution of triangles. This portion of trigonometry is of much use to surveyors, engineers and astronomers. By the application of this portion of trigonometry heights of inaccessible places, towers, mountain peaks and distances of two points separated by impassable grounds or spaces as distance between one peak or another or the distances between the heavenly bodies and the earth may be found out.

I append below important formulae used for such purposes:

(1) $\frac{\textit{Sin } A}{a} = \frac{\textit{Sin } B}{b} = \frac{\textit{Sin } C}{c}$

(2) $c^2 = a^2 + b^2 - 2ab \cos c$; So also for a^2, b^2

(3) $\text{Cos } A = \frac{b^2 + c^2 - a^2}{2bc}$ So also for cos B, & cos C

(4) $a = c \cos B + b \cos c$; So also for b & c

(3) Machins series

$$\frac{\pi}{4} = 4\left\{\frac{1}{5} - \frac{1}{3.5^3} + \frac{1}{5.5^5} - \frac{1}{7.5^7}\right\} - \left\{\frac{1}{239} - \frac{1}{3(239)^3} + \frac{1}{5(239)^5} - \frac{1}{7(239)^7} + \dots\right\}$$

Our ancestors also were using a value of π that was not however so near the correct value as that arrived at by the application of the above formulae.

(Note: I have given above all the important points and applications of Trigonometry, which a lay man is interested in knowing and going into further detailis is quite unnecessary as even mathematicians use the other portions of Trigonometry only in connection with investigations in higher pure mathematics)

ట్రిటన్ ఎమాంగ్ మిన్నోస్ (Triton among the Minnows)— కేవలం సామాన్యులమధ్య నుండవలసి వచ్చిన యొక గొప్పవానిగూర్చి ఉపయోగించు ఉక్తి. Trinton గొప్పశరీరముగల రాక్షసుడు. Minumows పొట్టివారగు వామనులు. మఱియు Trinton సముద్రదేవత. సగము మనుష్యరూపము, సగము మత్స్యరూపము కలవాడు వేఱొకడు కూడెంగలడు.

ట్రిధియిజమ్ (Tritheism)—త్రయము (Trinity)లం దెల్పుచు, వాటియందభేదతను వివరించుచుండు సిద్ధాంతము. ఉదాహరణము:- శైవమున: బిందువు, శివుడు, శక్తి, (అభేదత)- సేశ్వరసాంఖ్యమున: ఈశ్వర, ఆత్మ, ప్రకృతుల (అభేదత)- క్రైస్తవమున: జహోవ (తండ్రి), క్రీస్తు ప్రభువు (కుమారుడు), పరిశుద్ధాత్మ (Holy ghost) (అభేదత యొ॥)

ట్రినిటీ (Trinity)— మూర్తిత్రయతత్త్వ సిద్ధాంతము చూడుడు.

ట్రినిటీ సన్డే (Trinity Sunday)— ఈ యాదివారముంగూర్చి మూర్తి త్రయతత్త్వ సిద్ధాంతము చూడుడు.

ట్రినిటేరియన్సు (Trinitarians)- క్రైస్తవులలో నొకశాఖ. వీరు క్రీ. శ. ౧౧౯౮ లో నేర్పడినవారు. వీరిముఖ్యోద్దేశము మూర్లు మహమ్మదీయులవలన బానిసలుగం గొంపోవంబడి నిర్బంధింపం బడిన యూరోపియనుల విముక్తికై కృషిసల్పుట. ఈసంస్థ పారిస్ నగరమున నేర్పడియెనంట.

ట్రినిడాడ్ ద్వీపము (Trinidad)— వెస్టిండీసుద్వీపములలో నొక ద్వీపము. పెద్ద ఆంటిలీస్ద్వీపములకుం జెందినది. బ్రిటీషువారిది. స్పానిష్పోర్టు ప్రభుత్వ కార్యస్థానము. రేవుపట్టణము. (వెస్టిండీసు చూడుడు.)

ట్రిపిల్ ఎంటెంటి— మువ్వురి కలయిక యని యర్థము. ఐరోపా మహాసంగ్రామకాలమున గ్రేట్‌బ్రిటన్ దేశము, ఫ్రెంచి (ఫ్రాన్సు) దేశము, రష్యా దేశము లేకమై యుద్ధమునం బ్రారంభసందర్భమున కీపేరు నాడంబడినది.

ట్రిపిలుఎలయెన్సు (Triple alliance) మువ్వురికూటమియని యర్థము. ఐరోపామహాసంగ్రామకాలమున జర్మనీ, ఆస్ట్రియా, ఇటలీ దేశములకూటమి కీపేరు వాడిరి.

ట్రిపోలీ దేశము (Tripoli) — ఇది ఆఫ్రికాఖండములోని బెర్బర స్టేట్సులోని ఒక దేశము. (ఆఫ్రికా ఖండము బెర్బరీ స్టేట్సు చూడుడు).

త్రిపోలీ యనిన త్రిపురదేశ మని యర్థము. ఈదేశమున నిర్మింపంబడిన మూడుపురముల

నుండి ఈపే రయ్యెను. ట్రిపోలీయందు బర్కా-లేక బ్రూఘూజీయుంగూడ జేరియుండినది. ఫెజ్జాన్ గూడ నిందు బిదపం జేర్పంబడెను. బెర్బరీ స్టేటులం దిది పెద్దస్టేటు. కాని జన సంఖ్య చాల తక్కువ. ౪00000 చదరపు మైళ్ళ వైశాల్య ముండునని యంచనా వేయం బడినది. పెక్కుమార్పుల నంది తురుష్క సామ్రాజ్యమునకు లోనై ఒకపాషావలనం బరిపాలింపంబడుచుండెంగాని ఇటీవల ఇటలీస్వాధీనమై యున్నది. ట్రిపోలీ ప్రధానపురము. ప్రభుత్వ కార్యాలయము లున్నపురము. సముద్రతీరపు రేవు. ఆఫ్రికా దేశపు వర్తకపు కార్వానా కిస్తా నంటియున్న పురము. సముద్రపు రేవుసంగల బెన్గాజీపురము బార్కాయందు ప్రధానమైన పురము. ట్రిపోలిపురమునకు దక్షిణముగానున్న ఫెజ్జాన్ సీమయం దిసుకయు, సనేక నుగు ఓయాసిసులును గలవు. (ఒయాసిస్ చూడుండు) ఇది చాల పెద్దసీమ. ఇందు ముర్జువా ప్రధాన పట్టణము. (ఆఫ్రికాఖండము బెర్బరీస్టేట్సు చూ.)

ట్రిబోమీటరు (Tribometer)— గ్రీకు భాషాజన్యము. నునుపైనట్టియు, జారుదలకలిగినట్టియు, రెండు వస్తువుల కలయికనుగురించిన పరికరము.

ట్రిబ్యూటరీ ఆఫ్ ఎ రివర్ (Tributary of a river) ఉపనది చూడుండు.

ట్రిలియను- న్యూమరికల్సు చూడుండు.

ట్రివియాలిజమ్ (Trivialism)— లాటిను భాషాజన్యము. అల్పవస్తువుల సమ్మేళనము. అల్పత్వమును సూచించు ఆశ.

ట్రూయిజమ్ [Truism]— ఆత్మ (స్వీయ) సాక్షిగ నమ్మిన సిద్ధాంతము. ప్రత్యక్ష ప్రమాణముపై నిరూపింపంజేయు సత్యమును గురించిన సిద్ధాంతము.

ట్రెకోమీటర్ (Trechometer) — ఒకయంత్రి సాహాయ్యముచే జేయు ప్రయాణముయొక్క దూరమును తెలిసికొనందగిన పరికరము.

ట్రెషరీ బిల్సు (Treasury Bills) వాణిజ్యసంబంధ పరిభాషాపదము. Treasury Bills— మూడు లేక ఆరు లేక పండ్రెండు మాసముల వాయిదా Nagotiable Government paper of loans.

ట్రెడ్ (Trade)— వాణిజ్యసంబంధపరిభాషాపదము. Trade సర్వసామాన్యముగ వర్తకమునకు శబ్దమయ్యెడిని. అమ్మినహుండీసొమ్ము విలువకుగాను పంపంబడిన సరకుయొక్క విలువ తెల్పగలపత్రమునకు Trade Bill అనియు, వర్తకులు తమకుగాను ప్రత్యేకముగ నిర్ణయించి వాడుకొనుగుర్తునకు Trade Mark అనియు, సంఘములు. మరియు పనివాండ్ర సంఘమునకు Trade Union అని పేరు.

ట్రేడ్ మార్కు (Trade mark) వర్తక చిహ్నము లేక వర్తకపుగుర్తు. ఇది ఆయా విషయములం గనిపెట్టినవాండే ఆవస్తువును రచించెనని అనుటకు అట్లు చేయంబడిన వస్తువుపై వేయంబడిన గుర్తు లేక చిహ్నము.

ట్రేడ్ యూనియన్ (Trade Union) అనేకవస్తువులం జేయుట లేక రచింపం జేయునట్టివారలు తమ ఉపాధులను రక్షించుకొనుటకు నేకస్తులై కూడినసంఘము.

ట్రేడ్ యూనియనిజమ్ (Trade Unionism)—ఒక్కమోస్తరు వర్తకముగాని, చేతిపనులుగాని, చేయుజనులు సంఘముగం జేరి యొక కార్యవర్గము నేర్పాటుచేసుకొని పరిపాలించుకొను విధానము.

ట్రేడ్విండ్సు(గాలులు)—ఏంటిట్రేడ్విండ్సు చూడుండు.

ట్రేడ్‌విండ్సు(Trade winds) Primary air currents (or great primary winds) భూచలనమువలనఁ గొంత వంగి నడచుచు భూమిపై జనుతటి పర్వతములు మొదలగు నడ్డముల వలనఁ గొంతవఱకు బలము తగ్గియు, దిశలు మాఱియుఁ, గొంతమార్పుజెందెనుగాని సముద్రముపై నిశ్చలముగ వీచుచు నేయడ్డును లేక దిశ మాఱక బలముంగోల్పోవక నిదానముగను బలముగను వీచును. వీట్లకు Trade winds అనిపేరు. అనఁగా Primary air currents సముద్రము జనునవి. ఏమార్పుంజెందక Trade winds అనిపించుకొనునవియు, భూమిపై నడచు చో మార్పులం జెంది వేర్వేఱు పేళ్లం బొందునవియు భావము.

ట్రిగ్రామ్ (Trigram)— మూఁడు సంఖ్యలచేతను, మూఁడుకోణముల రేఖల చేతను యేర్పడిన గణితశాస్త్రవిషయము. దీనిని చేయుటను Trigraph అందురు.

ప్లేనులు— ఏరోప్లేనులు చూడుఁడు.

ట్రైబల్కౌంట్రీ — ఖైబరుమార్గము చూడుఁడు.

ట్రోమోమీటర్ (Tromometer)— గ్రీకుభాషాభవము. అతిసూక్ష్మములగు భూకంపములను దెలిసికొనుటకు వీలగు పరికరము.

ట్రోట్‌స్కీ (Trotsky)-మహాశయుఁడు రష్యాదేశపు బోల్షివిక్ నాయకుఁడు. ఈయన పేరు. Lev. Davidovitch Trotsky అని Elizavetgrad కడ యూధకులము (Jew) క్రీ. వె. ౧౮౭౭ జన్మించినవాఁడు. తండ్రి Chemist గానుండెను. అనేక పర్యాయములు revolutionary గాసైబీరియాకు నిర్బంధప్రవాసమునుపఁబడినవాఁడు. ఉద్యమమును స్థాపించి ప్రభుత్వమును వశపఱచుకొని అగ్రాసనాధిపతియైనవాఁడు. ఇప్పుడు తిరిగి ప్రవాసమున కనుపఁబ

ట్రోపికలు సంవత్సరము (Tropical year)— రెండుఈక్వినోక్సుల మధ్యకాలము. ఎస్ట్రానమీ శా[illegible] నీ సంవత్సరమున సూర్యుఁడు 360°-50.22" తిరుగునని చెప్పఁబడినది.

ట్రోపిక్సు సబుట్రోపిక్సు ప్రదేశములు ట్రోపి కాఫ్ కేన్సరు గీతనుండి ట్రోపి కాఫ్ కేప్రికోర్న వఱకుంగల మధ్యప్రదేశమును ట్రోపిక్సు అనియెదరు. ఇది వేఁడిప్రదేశముగాఁ జెప్పంబడినది.

ఇంక నుత్తరమున ముప్పది డిగ్రీలుమొదలు నలువదిట్లయిదు డిగ్రీలదనుకను, దక్షిణమున నిరువదియైదు డిగ్రీలుమొదలు నలువది డిగ్రీల దనుకను నడుమనుండు ప్రదేశములను సబుట్రోపిక్సు (Sub tropics) అనియెదరు. ఇవి కొంతవఱకు వేఁడి తగ్గియుండు ప్రదేశములని జెప్పంబడినవి.

మధ్యధరా ముద్రసాగ్రాంతము సబుట్రోపిక్సులోని దఁట.

ట్రోపిక్సు (Tropics)— 1. Tropic of Cancer ను 2 .Tropic of Capricorn ను ఈరెండు హద్దులను Tropics అనెదరు. ఇంకను ఈరెంటి నడుమంగల వేఁడిప్రదేశ మగు Torrid Zone ను కూడ Tropics అని వాడుటయుం గలదు. ఇది భూమధ్యరేఖ కిరుదెసలంగల ప్రదేశము. (దీనింగూర్చి Torrid Zone చూడుఁడు.)

ట్రోల్లైటు స్లీప్—మమతనిద్ర చూడుఁడు.

ట్వెల్తు డే(Twelfth day) —ఎపిఫెనీ పండుగలందలి దినము. దీనిని Old Christmas అనియు నందురు. తొల్లింట జనవరి 6–వ

తేదీ సంతసములదివసమై యుండెను. రాత్రి యందీ పండుగ నాచరింతురు.

ట్సార్ (Tsar)— స్లావుభాషాబిరుదము. ప్రభువుల కీబిరుద ముండునది. బాల్కనురాష్ట్రములు, బల్గేరియా ప్రభువు లీబిరుదము నహించియుండిరి. రష్యాచక్రవర్తి కొంతకాలమువరకు Czar (జార్) అనిబిరుదము వహించియుండెను.

ఠంకారకులగోత్రము— ఆర్య వైశ్యుల ౧౦౭ గోత్రములలోనొకటి. (వైశ్య గోత్రములు చూడుఁడు.) ఠంకారికుల (ఘంటాకారికుల లేక ముద్దుకుల) గోత్రము. ఏకార్షేయ (౬౫) గోత్రము. సనత్కుమార గణము. సనత్కుమార గోత్రము. సనత్కుమారస, మహాసేనస్య, ఆపస్తంబయజుశ్శాఖ, ప్రమాణగిండి మాడ్య్యప్రవర ఖండి, సమానగోత్రములు. మాండవ్యస, మహాసేనస. శ్రీరేణుక దేవత, సూర్య శ్రీరాంబ. మేరువు, తపస్థానము, శ్రీ స్నానము, తోరణము, జపము, అగ్నిదము, దీపములు ౧౬, ద్వారసంఖ్య ౧౩. ఏనుఁగుదానము, అచ్యుతము న్యాసియము.

ఠాకూర్ హరనాథబాబా— పేరినింకను కుసుమహరినాథు లనియెదరు. ఈపేరు వారి సహధర్మచారిణియగుకుసుమకుమారీదేవి సంబంధమున గల్గినది. ఠాకూర యనిన భగవంతుఁడనియు, బాబా యనిన పూజ్యుఁడగు పూజ్యుఁడనియు నర్థములు. శేషించిన హరినాథయనునది వారిపేరు. వీరు వంగదేశస్థులు. వంగదేశపు సుప్రసిద్ధబ్రాహ్మణుల కుటుంబము. బంకూరా జిల్లాలోని సోనాముఖి యనంబడు గ్రామవాస్తవ్యులు. వారిజన్మస్థాన మదియే. తండ్రిగారిపేరు జయరాంబందోపాధ్యాయులు. తల్లిగారిపేరు భగవతి సుందరీదేవి. జయరాంబందోపాధ్యాయులు గారు శివలింగప్రతిష్ఠచేసిన శివభక్తులు. హరనాథుని జన్మకాలము క్రీ. శ. ౧౮౬౫ జూలై నెల మూఁడవ తేదీ యనియు, స్మృతి ౧౯౨౭ మే నెల ౨౪వ తేదీ యనియు, చెప్పఁబడియుంట ౬౧ సం॥ ౧౦ మా॥ ౨౧ దినములు జీవించియుండినవారనియుఁ దేలుచున్నది. పట్టపరీక్షయం దుత్తీర్ణులు కాకున్నను, బి. ఏ. వరకుం జదివినవారఁట.

బాల్యమునసే కుసుమకుమారి యను నామెం బరిణయమొనర్చియుండిరి. ఆమెయందు వీరి కిద్దరు కుమార్తెలును, ఇద్దరుసుతులుం గల్గిరి. పెద్దకుమార్తె యిందుమతీదేవి. (1885-1902). ఈమె భర్త పేరు అష్టుతోష్ ముఖోపాధ్యాయు లాట. ఈమె 11వ యేట పరిణయమై 17వ యేట మరణించెను. రెండవకుమార్తె సుభాషిణీదేవి. (1888-1896) ఎనిమిదేండ్లప్రాయమునను నొకచెఱువులోఁబడి మరణించెను. బాల్యమునుండియు శ్రీకృష్ణభక్తి గల్గి, భక్తియుప్రాణులకు ప్రధానధర్మమని నుపదేశించెడివారఁట. కాన కొందఱు వీరిని శ్రీగౌరాంగుండుగఁ దలఁచుచుండెడివారఁట. హరనాథులు కాశ్మీరప్రభుత్వమున నొకపాఠశాలయందుద్యోగిగ శ్రీనగరమునం దుండి, ఉపకారవేతనమంది, తిరుగ సోనాముఖికిఁ జేరి మతప్రచారమున కాలము గడపినవారు. వీరు కాశ్మీరదేశమునందుద్యోగిగ నున్న పెక్కుసంవత్సరముల కాలమున నప్పుడప్పుడు స్వగ్రామమునకరుదెంచుచుఁ దిరుగఁ బోవుచుండెడివారఁట. ఇనుపదారిస్థానమున టిక్కట్టుల సమ్మర్దనుద్యోగిగ నుండిన అతులబిహారీనంది యను పేరుగల భక్తుం డీయనకుఁ బరిచితుండై శిష్యుఁ డాయెనఁట. పిదప భక్తియోగముంగూర్చి యుభ

యులకు నుత్తరప్రత్యుత్తరములు జరుగుచుండె నంట. వీరిలేఖ లొకపుస్తకముగ గూర్పఁబడి, వారియనుచరులచేఁ బవిత్రగ్రంథముగఁ దలంప బడుచు, పాగల్ హరనాథ యనుపేరం బరఁగుచున్నది. అందు వారి యనుచరశిష్యులకును వారియర్ధాంగికిని వ్రాసిన లేఖలుం గలవు. అందలి యుపదేశవాక్యములు,సాధకధర్మములు, హరినాథుల మతాధ్యాత్మికాభిప్రాయముల నెఱుంగఁదెల్పుచుఁ దనరారుచున్నది. వారు ౧౯౨౭ మే ౨౫ వ తేదీని భౌతికదేహము నువీడ, సోనాముఖియందలి వారితోటలోనున్న "అనంతకుండ" మను సరస్సుతీరముననే యీ మహాత్ముని పవిత్రశరీరముం దహనపఱిచి,యటనే వారి కొక దేవస్థానమును నిర్మించిరి. ఇంక హరనాథులచరిత్రకు సంబంధించిన యితరసంగతులును కొన్ని గలవు. వాట్లు నన్యమతస్థులగు పెక్కండ్రు నమ్మి గౌరవించినను, నమ్మక నిరసించినను నిష్ఫలములగు జరితాత్మకములు కావగిన సంగతుల నెఱింగించుదీక్షగల యాంధ్రవిజ్ఞానమున, వాట్లకుం జోటిచ్చుట సమంజసమే గాన, వివరింపంబడును. హరినాథమహాపురుషుఁడు కాశ్మీరప్రభుతోద్యోగిగనున్న కాలమున బంగాళశకము౧౩౦౩ వైశాఖ-౨౧ దినమున కాశ్మీరప్రభుత్వకార్యస్థానములు జమ్మునుండి శ్రీనగరమునకు మార్చుచుం గొంపోవు ప్రయాణమున రోగియై, పగలు మూఁడుగంటలవేళ భౌతికశరీరమును వీడి రనియు, గౌరాంగప్రభువు (మహాపురుషుఁడు) వారి కగుపడి పిలిచి, నీవు మరణించితివి గాన నీశరీరమును వీడుమనిరనియు, అందు కామహాత్ముఁ డది నాకుఁ దెలియును. ఈశరీరము నాతల్లిగారిది గాన వారికడనే వీడి వారికి సమర్పించిన నా కింతకన్న మోదకరమై యుండెడిదనియు పల్కి, వీడిరా దివ్యదృష్టి, కల్గి సర్వదర్శన సర్వజ్ఞానశక్తులం బడసి రనియు తోడనే గౌరాంగదేవుం డాశరీరమునం బ్రవేశింప, నాశరీరము స్వర్ణచ్ఛాయాయుత మగు శ్వేతవర్ణముగ మాఱెననియు, నంత నాహరనాథశరీరధారియగు చైతన్యమహాపురుషుఁడు శ్రీకృష్ణుం డేలొకో తన్ను తిరుగ శరీరధారిగ నొనర్చె నని తలంచి, అచ్చెరువంది సర్వము పరమేశ్వరాధీనమే కాని తాను స్వతంత్రుఁడను కానని తలంచెనననియుఁ జెప్పఁబడినది. పిదప హరనాథశరీరమునంగల గౌరాంగమహాపురుషుని హరనాథులుగ నెల్లరు తలంచుచుండ, నొకతతి కాశ్మీరప్రభువు రాపించి బహూకరించి "మహాత్మా! మి మ్మెఱింగితి. ఇంక సేవ్యసేవకభావము వలదు. మా కిఁక దేశికులై యుండుఁ" డని వినయముగఁ బ్రార్థించె ననియు, గాన హరనాథు లంగీకరింపక ఉపకార వేతనము మాత్ర మంగీకరించి, స్వగ్రామమగు సోనాముఖకను దెంచిరనియు చెప్పంబడినది. హరనాథమహాత్ముని మేను తెల్లనిరంగున తేజోవంతముగ నుంట అతులబిహారీనందిగారు గాంచి, విస్మయులై వీరియందు గౌరాంగమహాపురుషుఁడు కలఁడని యఱచెనఁట.వారిజీవితకాలముతరువాతికాలము నదేదీక్షగ భక్తియోగముంగూర్చియు,నామస్మరణముంగూర్చియు, భక్తులతోముచ్చటించుచుఁ గాలముంగడపె నందురు. ఈమహాత్ముని జన్మము భగవంతుని లీలావతార మనియు, శ్రీకృష్ణగౌరాంగాద్యవతారములం బోలినదనియు, వీరు ప్రేమతత్త్వముంగూర్చి నుడువుచు ప్రేమయందే సర్వము నిమిడి యున్నదనియు ప్రేమరహితమగు అన్యస్థితి యెంత గొప్ప దైనను నిరర్థకమే యనియు బోధించుచుండువారు గాన, హరనాథులు ప్రేమావతారులని కొందఱుభక్తలును, గౌరాంగప్రభుని (చైతన్యదేవుని) యవతారమని కొందఱుభక్తులును తలఁచుచుండిరని చెప్పంబడినది.


హరనాథమహాత్మ్యలు శ్రీకృష్ణభక్తికి జాతి భేదములను పాటింపనివా రనియు, భక్తుల కనేక వైవలీలలను మాహాత్మ్యములను జూపుచుండువా రనియునందురు. ఏకకాలముననే వీ రొకచోఁ గొందఱతోముచ్చటించుచుంటయు, వేఱొకచో మఱి కొందఱతో విందారగించుటయు మొదలగుమాహాత్మ్యములెన్నియో చూపుచుండిరఁట. ఈజగద్దేశికుం డెవ్వరికిని నుపదేశరూపమున బోధింపలే దనియు, నామస్మరణ మొనర్పుఁడనియు ఆనామము నాలుకపై నాటుకొనునటుల జూడుఁడనియు, నదియె మోక్షప్రద మనియు, తాను వేయిసారులుఁగ దీనినే వచింతు ననియు, మనోభీష్టసిద్ధికిని, మోక్షసిద్ధికిని వేఱుమార్గ మింక లేదనియు, శ్రీకృష్ణుండు దయజూపు ననియు వీ రొకతఱి ముచ్చటించి, మనస్సునం దొనర్చిన స్మరణము,బిగ్గఱగఁ జేసిన స్తోత్రమును ప్రేమసోపానము లనియు, నట్లొనర్చినవారు దయ కర్హులనియు, నిది వారిస్వానుభవపూర్వక మని యనిరనియుఁ జెప్పంబడినది. హరినాథుని భక్తియోగవిధాన ధర్మరహస్యములు-భక్తియోగము, ముక్తిసాధనము, భక్తి నల్పుట అన్వావిధ నెఱపుటయే. అన్ని యోగము లిందిమిడియున్నవి. భక్తి లేనిజ్ఞానము నిరర్థకము. భక్తి పానీయమగు నమృతమునంటిది. జ్ఞానము దాని కాధారమగు పాత్రవంటిది. ఇందలి రహస్యము గురుముఖమున నెఱుంగఁ దగినది. గృహస్థాశ్రమము సర్వోత్తమ మయినది; ఇత రాశ్రమములకు మూలము. ప్రాణి కనేక జన్మములుకలవు. విష్ణుమాయయగు సంసారబంధమే పాశము. దానినుండి విముక్తి గాంచుటయే ముక్తి. భక్తియోగమే సాధనము. నామస్మరణము, నామసంకీర్తనము, చింతనము, భక్తియోగమునందలి ప్రేమసోపానములు. భక్తి సహాయముచే ప్రేమంబడయవచ్చును. మాయామోహితమైన ప్రాణియందు ప్రేమ నిప్పురుగప్పిన నిప్పు వలె పటిను తగ్గి వస్తుతః మాత్ర ముండెడిని. నామజపమువలన నా ప్రేమ తేజోవంత మగును. శ్రీశుకుం డిటులనే తరించెనని చెప్పంబడినది. సత్యము, నిత్యము నగుచిద్ధామముఁ జేరుటయె ప్రాణికి స్వర్గానుభవమగు ముక్తిగ వీరిసేవకులు కొందఱనిరి, గాని హరనాథు లేమియుం జెప్పినటుల తెలియరాకున్నది. పరమేశ్వరుంగూర్చి యుపాస్త్రికృతశబ్దములు వాడుట సమంజసముగ హరినాథానుచరులు కొందఱందురు, గాని హరనాథులు తనఉక్తులందు శ్రీకృష్ణుఁ డని వచించుచు వచ్చిరి. ఉపనిషత్తులు వేర్వేఱుమతముల కనుకూలించునవి వేర్వేఱుగ నుంట వాటిని రచించినఋషుల యభిప్రాయభేదములే కారణము గాన వేదములుగూడ నిట్టివియె యని హరినాథానుచరులలోఁ గొందఱనిరి. కాని హరినాథమహాత్మ్యం డీవిషయమున నేమియు వచించినటులఁ గానరాకున్నది. ప్రేమానందము బ్రహ్మానందముకన్న నధికమైన దనియు, సర్వోత్తమ మైనదనియు హరనాథానుచరులలోఁ బెక్కండ్రు తలంచుచున్నారు. నామస్మరణము పతితులను పావనులుగ నొనర్చెననియు, కుష్ఠరోగములం గుదిర్చె ననియు, బ్రహ్మరాక్షసులం బాఱఁద్రోలెననియు,పలువుర బ్రతికించె ననియు నివి ప్రత్యక్షప్రమాణము లనియు ననుచుందురు.

డంపింగు (Dumping)—తమ దేశపు సరకులను తమ దేశమునందు వ్యాపించియున్న ధరకన్నఁ దక్కువగ నితర దేశములకంపి యమ్ముంచుట కీపే రాంగ్లమున వాడుచున్నారు.

ఇది అట్లుచేసిన వస్య దేశములందు వాటి

నుత్పత్తిం జేయువారికి నిరుత్సాహముం గల్గించి ధరవరలం బడిపోవున ట్లొనర్చి మార్కెట్టును పరదేశీయులగు (పంపి చౌకగనమ్మిన) వారికి వశమగున ట్లొనర్చెడిని.

డంబ్ బెల్సు (Dumb Bells)- శరీర వ్యాయామము. ఇవి రెండుకొనలను బరువగు నుండ లుండునటుల రెండుచేతులకు రెండుగ నుండును. వీటితోఁ జేయంబడు (కసరత్తు) శరీర వ్యాయామ మవయవములను బలపఱచి శరీరమును జక్కఁగ విడఁబాఱం జేయును. ఇనుప డంబెల్సు నాల్గుమొదలు ఆఱుపౌనులు బరువుండును. ఇది పాశ్చాత్యదేశములనుండి భరతదేశమునకుఁ దేఁబడిన విధానము. ఇవి యిప్పుడెనిమిదివిధముల సాధకము చేయుచున్నారు. ఆంగ్లసీమలం దెలిజబెత్తు మహారాజ్ఞినాఁటి నుండియు వాడఁబడు చున్నటులఁ దెలియుచున్నది.



డచ్చి అక్షన్ (డచ్చి వేలము)— వాణిజ్యసంబంధపరిభాషాపదము Dutch auction డచ్చిఏలము. Cheap jack పద్ధతిని ఏలము ప్రారంభించి క్రమముగ తగ్గించుకొని వచ్చి పాడిన (కొనిన) వారికి పాట ఖాయము చేయు పద్ధతి.

డచ్చిగడియారములు (Dutch clocks)—ఇవి ఇట్లు పేరందుట సరికాదు. ఇవి జర్మనుగడియారములు. Deutsch అనువానిచే రచింపఁబడినవి. పేరు తప్పుగా వాడుకనంది Dutch clocks అనంబడుచున్నవి.

డచ్చి మెటల్ (Dutch Metal)— లోహము రాగి 77.75 పాళ్ళు మొదలు 84.3 పాళ్ళు Percent గను, తక్కినవి జంకుగను కలిపిచేసిన ఇత్తడి లోహముపాళ్ళంబట్టి రంగును మాఱియుండును. దీనితో Dutch Gold leaf చేయుచుందురు.

డచ్చి రిఫారము చర్చి— నెదర్లాండ్సు, అమెరికా, దక్షిణ ఆఫ్రికాలయందు దీపేరు ప్రొటస్టాంటు క్రైస్తవులకు వాడుచున్నారు. ఇతర క్రైస్తవులు, దీనిని, వీరి సిద్ధాంతమును Calvinistic విధాన మనియు, మతాచరణ విధానము Presbyterian అనియు నందురు.

డన్ టు ఏ టీ- (Done to a Tee) కడవఱకు లెస్సగా నిర్వహింపఁబడినదని చెప్పుట కీడక్రీని వాడుచున్నారు. ఆంగ్లేయుల ఆటలలో బెక్కింటియందు Tee అనునది కడనుండు గుఱుతు. దానిం దాటిపోకుండ దానివఱకు నేగునటుల బంతిని తోలుటయను ఆటయందు లెస్సయగు జయమేగాన ఏకార్యమైనను కడవఱకు లెస్సగ నిర్వహించుట కర్థముగునని ఆంగ్లవాడుచున్నారు.

డబుల్యూ అక్షరమునకుం జెందిన క్రైస్తవ పురుషనామములు

Wager —(ఉచ్చారణ Wajer) నవీన కల్పితపదము.

Waldemar, Valdemar ట్యూటోనిక్కు-పదము. Fame అని యర్థము. రష్యాదేశమున నెక్కువవ్యాపకమున నున్నది

Waldo ట్యూటోనిక్కు-పదము. Power అనియర్థము.

Wallace, Wallis, Wallscourt, Walpole, Walsham నవీనకల్పితపదములు.

Walter ట్యూటోనిక్కు-పదము. Warrior అనియర్థము. దీని ముద్దుపేరులు Wat, Watty, Walt.

Walwyn సెల్టిక్కు-పదము. Hawk of Battle అనియర్థము.

Wardlaw, Wargrane నవీన కల్పిత పదములు.

Warner, Warren ట్యూటోనిక్కు-పదము, Protector అని యర్థము.

Wellesley నవీనకల్పితపదము.

Wendel, Wendell ట్యూటోనిక్కు-పదము Wandering అనియర్థము.

Wentworth నవీనకల్పిత పదము.

Werner, Wernher ట్యూటోనిక్కు-పదము. Protecting army అనియర్థము.

Weston, Wharton, Wheater, Whitelaw, Whitworth నవీన కల్పిత పదములు.

Wigram ట్యూటోనిక్కు-పదము. War raven అనియర్థము.

Wilbrand, Wilbraham ట్యూటోనిక్కు-పదము, sword అని యర్థము.

Wildey నవీనకల్పితపదము.

Wilfred, Wilfrid, Wilfrith ట్యూటోనిక్కు-పదము, resolute peace అనియర్థము.

William, Willam ట్యూటోనిక్కు-పదము. helmet of resolution అనియర్థము. దీని ముద్దుపేరులు Will, Willie, Willy, Bill, Billie, Billy, Willis, Wyllys.

Wilmot ట్యూటోనిక్కు-పదము, resolute mood అని యర్థము.

Willis, Wyllys See William Willoughby (ఉచ్చా. Wil-loby, Wilson, Wingfield, Windham, Wyndham— నవీకల్పితపదములు.

Wolfgang జర్మనుపదము wolf's progress అని యర్థము.

Wollaston (ఉచ్చా wool-a-ston) Wolseley (ఉచ్చా. Woolsly అని) Wordsworth (ఒక కవి పేరు.), Wreford (ఉచ్చా Reeford అని) Wycliffe, Wynn— నవీన కల్పితపదములు.

డబుల్యూ అక్షరమునకుం జెందిన క్రైస్తవ స్త్రీల నామములు—

Wanda పోలిషుపదము. అర్థము తెలియదు.

Wendeline ట్యూటోనిక్కు-పదము. దేశద్రిమ్మరి యని యర్థము.

Wilfred ట్యూటానిక్కుపదము నిశ్చిత శాంతి యనియర్థము. ఇది స్త్రీలకు,పురుషులకుం గూడ నిటులనే వాడఁబడుచుగాన నుభయలింగ పదము.

Wilhelmina, Wilhelmine, Williamina ట్యూటానిక్కు పదరూపములు. నిశ్చితముయొక్క శిరోవేష్టయని యర్థము. William యొక్క స్త్రీవాచకపదరూపములు. దీనంగల్గిన ముద్దుపేలులు Wilmett, Wilmot, Mina, Minnie, Billie ఈపేర్లు పెక్కుండుగు రాజులకు,రాణీలకునుండుట మిగులబ్రచారమందినవి.

Wilma ఇది Wilhelmina యొక్క రూపాంతరపదము. అదేయర్థము.

Winifred, Winifrede, Winifride, Winfred, Wenefrede ట్యూటానిక్కు పదరూపములు. శాంతికి స్నేహితురాలని యర్థము. దీనియందలి ముద్దుపేరులు Winnie,Winny, ఇది St. Winifred భక్తురాలిపేరుగా బ్రచారమందెను. ఆమె నొకకొండపెకిం గొంపోయియుట శిరచ్ఛేద మొనరింప, నాశిరం బాకొండ క్రిందికి దొరలుచు నొకచో నేదోయడ్డుపడనిల్చెనట. అచట నొకనీటియూట బయలువెడలెనట. దాని నిప్పుడు Holy well అనియెదరు. ఇది ఇంగ్లాండునందలి Flint shire లోనున్న గ్రామము. అది తీర్థయాత్రాస్థలము.

Wisdom నవీనకల్పితపదము. బుద్ధిమంతురాలని యర్థము.

డబుల్ స్టార్సు (Double stars)—కండ్లకేకనక్షత్రమువలెనే గానంబడుచు టెలెస్కోపుయంత్రముగుండా పరీక్షించిన రెండు నక్షత్రములుగఁ గన్పట్టుజోడాలనక్షత్రములకు ఎస్ట్రానొమీ శాస్త్రమున డబుల్ స్టార్సు అని పేరిడి యున్నారు. ఇట్టిగోళము లాకసమునందు పెక్కులు కలవు. ఇవి భూమికిం గడుంగడు దూరమునం దుంట నగపడుచుండునని తలంపంబడుచున్నది. ఇది వింతగఁ దోచినను గడుదూరమునం దుండి యున్న వస్తువుల కిది సర్వసాధారణధర్మమే.

ఇంతదనుకఁ బరిశీలనలనుండి తేలిన Hercules కాన్‌స్టలేషనులోని Alpha నక్షత్రము, Twins లోని Castor నక్షత్రము,Lion కాన్‌స్టలేషనులోని Gamma నక్షత్రము, Virgin లోని Gamma నక్షత్రము, Southern-hemisphere నందున్న Centaur లోని Alpha నక్షత్రమును డబుల్‌స్టార్సని కన్గొనంబడిఉన్నవి.

Sir. William Herschel పరిశీలకుఁడు, డబుల్ స్టార్సు వేర్వేఱు సూర్యమండలములలోని ప్రధాన నక్షత్రములై స్వప్రకాశము గలవి యనియు, అవియన్యోన్యమొకటింజుట్టి యొకటి తిరుగుచుండుగోళములని, వీటిగమనమార్గము Oval నుండుననియు, నేత్రముల కేకనక్షత్రము వలెనేతోచుచుండుననియుసమీపముగనుండు తతి స్పెక్ట్రొస్కోపుగుండా తీయఁబడిన ఛాయాపటమునఁ బ్రత్యేకప్రత్యేకరేఖలు పడకపోవుట యుఁగూడ కలదు. పడినయదనున మామూలు లక్షణములతో నుండెడివి. (స్పెక్ట్రమ్‌ఎనలైసిస్ చూడుఁడు.

ఈ జోడాలయం దొకటి ప్రకాశవంతమై గన్పట్టుటయు, రెండవది ప్రకాశము తగ్గి గాని, గోల్పోయిగాని గన్పట్టుటయుంగూడ గలదు. ఇవి ఒకటే Solar system నందు రెండు సూర్యమండలము లుండుటయా లేక రెండును రెండు Systems ను గల్గియుండుటయా యను సంశయమున భేదాభిప్రాయములు కొందఱకుం గలవు. Virgin లోని Spica నక్షత్రము నిటీవల డబుల్ స్టారని కనిపెట్టియున్నారు. వాట్ల నడుమ 12000000 మైళ్ళదూర ముండుననియు, నాల్గురోజులలో నన్యోన్యము జుట్టివచ్చుననియు

ననుచున్నారు. ఈ గమనవేగము రెండును నొకటికొకటి యెదురుగ నేగుటవలనఁ గల్గినదని తలంపంబడుచున్నది.

పోల్ స్టార్ (ధ్రువనక్షత్రము) ను రెండు నక్షత్రములు చుట్టివచ్చుచుండునవి కలవనియు, నందొకటి నాల్గు రోజులలోఁ జుట్టివచ్చుచుండు ననియు, రెండవది పద్రెండుసంవత్సరములలోఁ జుట్టివచ్చుచుండు ననియుఁ జెప్పంబడిసది. కాని నిది Triple star ఐ యుండవలసి యుండును.

Bear కాన్ స్టలేషనులోని తోఁకయందలి మధ్యనక్షత్రమును Plow యందలి Handle నందలి మధ్యనక్షత్రమనియు ననుట కలదు. ఇది డబుల్ స్టారని కన్గొనం బడినది. దీనికిఁ దొలుత Mizar అని పేరుండెను. దానుదాను Zeta urse major అని యనుచున్నారు. అవి యొకటినుండి యొక్కటి అర్ధ 14 సెకెండ్లదూరమునం దున్నవని హార్స్చెల్ పండితుఁడు లెక్కించెను. ఇం దారెు నక్షత్రములు ఉండియు నేకనక్షత్రమువలె నగపడుచున్నట్లు తేలుచున్నది. వీట్ల తిరుగుడుకాల మిగువది దిన ముల పన్రెండుగంటలని తెలంపంబడుచున్నది.

Twins లోని Castor నక్షత్రములు రెండును జుట్టివచ్చుటకు 350 సంవత్సరములు పట్టు ననియు, నిం దెక్కువ ప్రకాశమానమైనది తొమ్మిదిదినములలోను, ప్రకాశము తగ్గియుండు నది మూఁడుదినములలోను, రెండవదానిం జుట్టి వచ్చుచుండునని చెప్పంబడినది.

క్రీ. వె. 1862లో నమెరికాసంయుక్తరాష్ట్రములం దొక కర్మాగారమున దుర్భిణులుచేయు నుద్యోగిగానున్న Alvan G. Clark అను నాయన Sirius, Procyon అను రెండునక్షత్రములంగూర్చి కన్గొనినట్లు తెలియుచున్నది. ఇంక నిట్టి డబుల్ స్టార్సు ఎన్ని యోకలవని తోఁచెడిని. (ఎస్ట్రానొమీ చూడుఁడు. కాన్ స్టలేషనులు చూడుఁడు. సూర్యులు చూడుఁడు.)

డబ్బాపాలు— వ్రజన్లాండుదేశము చూ.

డబ్బియనిమహాత్ముఁడు ముందు గనే యెక్కి కూర్చున్నాడఁట.—

డబ్బుకు వచ్చినచెయ్యి వరహాకును వస్తుంది.—

డబ్బునకును ప్రాణమునకును లంకె—(ఘనాఘనసముఁ డని భావము)

డమరుకమణిన్యాయము—డమరుకము బుడబుడుక్కలవానిచేతనుండు వాద్యోపకరణము. దానికి గలి తాళ్లకొననుండు మణికి (చిన్నగుండును) మణి యని పేరు. వాఁడు దానిని విదలించుచువాయించుచుండెడి నామణి యిరుదెసల మూయబడిన తోలుభాగమునకుఁ దాఁకుచు, నిరువైపులను ధ్వనిఁ గల్గించు (వాయించు)చుండును. ఇట్లు నటుఁగూడ నుపయోగించుట కీన్యాయ ముపయోగింతురు.

డయాగ్రమ్—(Diagram) దీని యొక్క రూపను ఆకారము పోలిక దూరము సంబంధము వి శేషములం జెప్పుటకు గీచిన పోలికగీతల పటమునకు Diagram అనిపేరు.

డయాలిసిస్విధానపరిశ్రమ (Dialysis Process) ఇదియొకవిధానము. Crystallize అను పదార్థమునుండి కానిపదార్థమును వేఱుచేయుట కీవిధానము నుపయోగింతురు.

డయామిటర్(Diameter)— వృత్తము నం దడ్డుగాలం రేఖ. (Circle చూడుఁడు.)

డయ్యూద్వీపము— పోర్చుగీ సిండియా చూడుఁడు.

డర్టీబర్డ్సు-డిఫైల్ నెస్టు(Dirty Birds defile their own nests)—ఒకని దుర్మార్గ చేష్టలవలన నాతనికే నష్టము గల్గుట కీఉక్తిని వాడుదురు.

Dirty Birds defile the nests—దుర్మార్గులు చేరరేని పాడుచేయుదు రనుట కీడ_క్తిని వాడుదురు.

డల్మేటియా—ఆస్ట్రియా దేశము చూ.

డాకెట్టు—డ్రాకెట్టు చూడుడు.

డాక్కులు (Docks)— రేవు లందు హార్బరు లేక నదీతీరప్రదేశముల నాక్రమించి, గోడలంగట్టి, అందు ఓడలు నిలిచి మరమ్మతు నందుటకైన కట్టడములను డాక్కు లందురు.

డాక్కులు Wet docks అనియు, Dry docks అనియు ద్వివిధము. అందు Wet docks నందు మరమ్మతేగాక ఓడనుండిసరకుల దింపుట, ఓడలో సరకులు వేయుటకుగూడ నగు ప్రదేశములంగూడ డాక్కులనుచున్నారు. ఇంక డ్రైడాక్కునుండి సరుతీసివేయంబడు నీలుండి పదప నోడలు మరమ్మతు చేయంబడును. ఇవి మఱియు Graving docks, Slip docks, Floating docks అని త్రివిధము. స్లిపుమార్గముప్రత్యేకముగ గలవి స్లిప్ డాక్కు అనంబడును. ఫ్లోటింగు డాకునందుఁ దేలుచు నోడ మరమ్మతు నందడిని. ఎగుమతిదిగుమతులడాక్కులందు ఎత్తి దించు క్రేనుయంత్రములు మొదలగునవియు, సరకుల నిల్వయుంచు Warehouse గోడౌనులు నుండవలయును.

ప్రభుత్వమువారి యుద్ధనావల నుంచుతావులకు డాక్కుయార్డు అనిపేరు.

డాక్టరు ఒట్టో లెచ్టర్ (Dr. Otto Lechter)— ఈ మహనీయుఁడు గొప్ప దీర్ఘోపన్యాస మిచ్చి పేరందినవాఁడు. ఆస్ట్రియా దేశస్థుఁడు. ఆస్ట్రియా పార్లమెంటునందు ౧.వె. ౧౮౯౭ సంవత్సరమున విరామము లేక ఒకటిబిగిని పండ్రెండుగంటలకాల ముపన్యాస మొసంగినవాఁడు.

డాక్టిలియోమాన్సీ (Dactyliomancy వేలియుంగరమువలన ఫలముల నెఱుంగు కల. ఇప్పు డిది వాడుకయందు లేదు.

డాక్యుమెంటుబిల్సు—(Document Bills) (వాణిజ్యసంబంధ పరిభాషాపదము) Bill of Landing, Policies, Invoices మొదలగు దస్తావేజులు. Document తో సంబంధముగ నీయఁబడినహుండీ. ఇట్టిహుండీలు చెల్లింపఁబడక పోయినతఱి ఆ దస్తావేజులపై బాధ్యత గల్గియుండు నఁట.

డాక్వారంటు (Dock warrant)—(వాణిజ్య సంబంధపరిభాషాపదము). Dock-warrant ఒకడాకుకంపెనీవారి Godown నం దుంచఁబడిన సరకుల నొకరిని తీసికొనిపొమ్మని గొడౌను అధికారు లిచ్చిన పత్రమునకు Dock warrant అనిపేరు.

డాజి గోత్రము -శండిలగణముచూడుఁడు

డాన్‌జిగ్గు (స్వతంత్ర) నగరప్రభుత్వము (Danzig Free City)— ఏడువందల యేఁబదినాల్గు చదరపుమైళ్ళ వైశాల్యమనియు, నాల్గులక్షల ఏడువేల అయిదువందలు జనసంఖ్య యనియుం జెప్పఁబడినది.

డామ్ (Dam)—Irrigation (పంటకాల్వల) Engineering నందుఁ జెప్పఁబడిన మొకనిర్మాణము. (ఇరిగేషన్ చూడుఁడు.)

ఇది జలములను కావలసినమట్టమునకు నిలుపుటకుంగాని, తగ్గిపోకుండఁ జేయుటకుంగాని, జలమార్గమున కడ్డముగ నిర్మింపఁబడు కట్టడము. దీనిని దఱచుగ నీరు నిలుచుతావులందుఁగాని, చిన్న చిన్న పంటకాల్వలందుఁగాని నీటికట్టడముగనిర్మించుచుందురు. తాయిసున్నముల తోఁగాని,ఇటుక సున్నములతోఁగాని,మట్టితోఁగాని కొయ్యలం దిగఁగొట్టి, గడ్డినున్ను మొ॥నవి

యడ్డముగ వైచి బిగించి నీటి నాఁపి మళ్లించి యుపయోగించు చుందురు. కడపటి రెండును దార్త్రాలికోపయోగమున కుపయోగించుటకై చేయుచుందురు. చిన్న చిన్న నదులందుఁగూడ నొకొక్కతఱి నిట్టి dam masonry work గాననగుచుండును. ఇక్కాలమున రెయిన్‌ఫోర్సుడు కాంక్రీటు వీనికై యుపయోగించు చున్నారు.

మఱియు డాములుబరిజర్వాయరులందే ముఖ్యముగఁ గానంబడుచుండుట నవి వాటి సంబంధములే యని చెప్పఁబడినవి. ఆనకట్టుకూడ నొకవిధమగు డామై యున్నది. ఇది నీటి నెత్తుగ నిలుపుటకు మాత్రమే యుపయోగించుచున్నది.

డామాను— పోర్చుగీ సిండియా చూడుఁడు.

డార్కు కాంటినెంటు — ఆఫ్రికా ఖండము చూడుఁడు.

డార్కునెస్ బిహైండ్ ది స్టార్సు (Darkness behind the stars)— దీనిని Great Gap అనియు నందురు. ఇందు వెలుఁగు లేని ప్రదేశముగానుండు నల్లనితావును కెస్ట్రొనొమీశాస్త్రమున నీపేరు వాడియున్నారు.

డార్కుహార్సు (Dark Horse)— ఎవ్వరెఱుఁగని సంగతి గుఱ్ఱపు పందెములకు సిద్ధపఱుపఁబడు పందెపుగుఱ్ఱములకు పసిగు నేర్పి సిద్ధపఱచుతఱి సర్వసాధారణముగ నందఱు గాకున్నఁగొందఱైనను జూచుటవలన నాగుఱ్ఱములంగూర్చిన కొంతసంగతి కొందఱికైనఁ దెలిసి యుండును. కేవలము దానింగూర్చి యెవ్వరికిని యేమియుం దెలియనిగుఱ్ఱ మకస్మాత్తుగ పందెములందుఁ గన్పించెనేని, దాని నెవ్వరెఱుంగరనుమాటగ దానిని డార్కుహార్సు (Dark Horse) అనియెదరు. పిదప నీపదమే తాను ప్రజాసేవ యొనర్తునని యభ్యర్థిగ నిలచి ప్రజల సమ్మతుల (Oates)కై నిలుచు Candidateను అతని దేశభక్తింగూర్చియు, సమ్మకముంగూర్చియు నదివఱకే లోకుల కేమియుం దెలియకుండినచో నతనింగూర్చియు "Dark horse" అని వాడఁ బోడంగిరి. తానుతాను ప్రజలను బాధించువాఁడుగనో, లేక తనపనిని తాను జేసుకొనుచు న్యాయముగఁ గార్యములు నడపువాఁడుగనో యెఱుఁ దెలియఁబడని ప్రభుత్వోద్యోగులంగూర్చి భరతదేశమునఁగూడ నీడార్కుహార్సుపదము వాడఁబడుచున్నది.

డార్జిలింగుపురము (ఇనుపబాటు)— కలకత్తా నగరమునుండి సిలిగురి యనంబడు గ్రామముదనుక E.B.S.R లో నేగి అటనుండి డార్జిలింగువఱకుఁ గొండలపై చిన్న ఇనుపదారి బండిలో నేగవలయును. దీనికి డార్జిలింగుహిమాలయన రైల్వే యనిపేరు.

ఆనికాలమునఁ గలకత్తానుండి కొంతవఱకు రైలు ప్రయాణము, నదులందాఁటు ఓడలు ఎడ్లబండిగాని పాలకీగాని యెక్కి ప్రయాణమునఁజేయుచు సిలిగురి చేరి, అటకొండయెక్కుచు నాలుగురోజులపై కర్సియాంగు పట్టణముగుండా డార్జిలింగు ఐదు లేక ఆఱు దినములకుఁ జేరుకొనగల్గ ననుభవించుచుఁ జేరుచుండిరఁట. ఇప్పుడీ ఇనుపబాట ప్రయాణము కలకత్తానుండి యిరువదిగంటల కాలము పట్టుచున్నది.

సిలిగురినుండి డార్జిలింగుచేరు నినుపబాట పొడవు ఏఁబదియొక్క మైళ్లు. ఇది సముద్రపుమట్టముపై ౩౯౦ అడుగులనుండి ౭౪౦౭ అడుగులయెత్తునకెక్కెడిని. అందు మొదటి యేడు మైళ్లు సమతలగమనమే. ఇందు రివర్సింగు తావులు (Reversing Stations), జిగ్జాగులు (Zigzags) చూడఁదగిన ముఖ్యములగువింతలు, ఒక్కొకతావున కొండలపైనుండి రైలుబండికిటికీలగుండా కన్పించుక్రిందిసమతలప్రదేశములదృశ్య

మద్భుతము. జలపాతములసౌందర్యముముక్కు-వం గొల్పెడిని. తైరైనుస్స్పపు హద్దునకు పైగానున్న తింథేరియాయం దినుపబాట కర్మాగారములు కలవు. అటనుండి యారోగ్యవంతమగుప్రదేశము ప్రారంభమై సమశీతోష్ణసౌఖ్యము స్ఫురించు చుండును. ఈమార్గమున కుర్సంగుపట్టణమున కచేరీలు, నుద్యోగులు నుందురు. కొంత వర్తక ముంగూడ నడుచుతావుగ నుండి నాటుబాటల కూడలియై యున్నది. కుర్సంగునుండియు క్రింది దేశము కాననగుచుండెడిని. ఇది సముద్రపు నీటిమట్టముపై ౪౮౬౦ అంగుళములయెత్తున నున్న తావు. తొల్లింట సిక్కింసంస్థానరాజ్యముగనుండి క్రీ. వె. ౧౮౪౧ నుండి ప్రయత్నముల నెఱపి నిర్మింపఁబడినతావు. డార్జిలింగు బంగాళాగవర్నరుగారి వేసవినివాసస్థానముగ నున్నది.

డార్జిలింగు పురమున నేపాళ దేశస్థులు, టిబెట్టుదేశస్థులు, లెప్చా జాతివారు, భూటియా జాతివారు, లెప్చాసంకరులు ప్రబలులుగను, మార్వాడీవర్తకులు, పంజాబీవర్తకులు, వంగదేశస్థులు, నుద్యోగులు, హిందూస్థానీదేశపు పనివాండ్రు, రాజపుత్రస్థానపునొకర్లును గానవగుచుందురు.

డార్జిలింగునుండి చూడఁదగిన పర్వతశిఖరములు కొన్ని గలవు. అందు సెంక్చాలుగ్రామమునకు దరినున్న టైగరుహిల్లు అనుతావునుండి గౌరీశంకర శిఖరము (Mount Everest) ౨౯౦౦౨ అడుగులుఎత్తుగలది. అద్భుతముగఁ గన్పించెడిని. మఱియు నిటను సూర్యోదయ సూర్యాస్తమయముల వింతదృశ్యముతప్పకచూడందగినది. కాంచనగంగ శిఖరము ౨౮౧౫౬ అడుగులు చూచిన మఱపురాని సౌందర్యము గలది. అబ్జర్వేటరీహిల్లు అనుతావున బౌద్ధ దేవాలయ ముండెనఁట. నేఁటికిని భూటియాలట వినోదములం బ్రదర్శించు చుందురు.

డార్విన్సిద్ధాంతము (Darwinism)- తెలుఁగున డార్విన్సిద్ధాంత మనిన evolution సిద్ధాంతమేయని పెక్కండ్రు పొరపడుచుందురు. కాని జాగ్రత్తతోఁ బరిశీలించినవారికి ఎవల్యూషనునందలిదగు నొక theory గా డార్విన్సిద్ధాంతము స్ఫురించెడిని. పరిశీలకులు దీనిని "Darwin's theory of the factors in evolution" అనియెదరు.

Charles Darwin మహాశయుఁడును, Alfred Russel Wallace పండితుఁడును, ఈ నిజస్థితిం దెలియఁ బరిశీలించినవారు. దీనిం గూర్చి వివరించుటకు ముందు, దేనిలో నిది యంతర్భాగమో ఆ ఎవల్యూషను సిద్ధాంతము "Present is the Child of the Past, and the Parent of the future" అని వివరించుట సమంజసము. అనఁగా భూతకాలపు స్థితినుండియే వర్తమానకాలపుస్థితి కల్గినదనియు వర్తమానస్థితినుండి భవిష్యత్స్థితి గల్గుననియు నైయున్నది.

ఇంక డార్విన్సిద్ధాంతము Variation and selection ఐయున్నది. అన్యోన్యభేదములకు వేరియేష ననియు, ఎన్నుకొనుటకు Selection అనియు నాంగ్లభాషాపదములై యున్నవి. ఈ సందర్భమున కనవసరమైనను డార్విన్ గారివచన మొకటి ఇట వివరింపఁ దగినది కలదు. "As many more individuals of each species are born than can possibly survive, and consequently there is a frequently recurring struggle for existence" అని డార్విన్ మహాశయుఁడే నుడివియున్నాఁడు. మఱియు నాయనయే వీటికి Natural selection అని పేరిడెను.

ఈయన సిద్ధాంతమునుండి మూఁడు ముఖ్యాంశములు తేలినవి. వాటిని వివరించుట సమంజసము.

౧. మార్పు చెందుచుండుట జీవనమునకు విధి. (అనఁగా మార్పుజెందుచుండుటయే జీవన ధర్మము). తల్లిదండ్రులనుండి హెచ్చిగనో కొంచెముగనో భేదములతో సంతానము గల్గుచుండుట దీని కుదాహరణము.

౨. స్త్రీపురుషులం దిట్లు గల్గుచుండు మార్పులు. అనఁగా నన్యోన్య భేదము లన్నియువృద్ధినందుటయే. అనఁగా వృద్ధియొక్క పరిణామమే గాని వేఱు కాదు. అట్టిమార్పులు కలుగకుండుట యను క్షీణతయే యగునని యెఱుంగునది.

ఈసందర్భమున సిద్ధార్విన్సిద్ధాంతిమార్గావలంబియేయగు R. C. Punnett పరిశీలకుండు గొప్పపరిశీలనల నొనర్చి ఒకలెక్కంగట్టి తెల్పియున్నాఁడు. ".001 Percentమాత్రమే భేదముగల నొకేజాతి స్త్రీపురుషు లుండి రేని (నూటికొకడుగురు మాత్రమే స్పష్టముగు భేద ముండుకతన) వారిసంతతి నూఱుతరములలోనే పూర్తిగ నశించి మిగులకుందురు" అని వివరించి యున్నాఁడు.

3. సజాతీయత అన్యోన్యము పోటిపడుచుండుటను విజాతీయత (భేదములం గల్గియుండుట) విక్యానురాగాస్పదము నైయుండుస్వభావములం గలిగి యుండెడిని.

ఈసందర్భమున హిందువులందు గోత్ర ప్రవరఋషుల సంబంధముకూడ లేకుండఁజూచి వివాహములొనర్చు సనాతనధర్మము భరతదేశమునం దనాదిగఁ గలదని తెల్పక తెల్పుచునే యున్నది.

డార్విన్గారి సిద్ధాంతమునే వారికిం బిదప వారిబంధువులగు Sir Francis Galton గారెక్కువగా శోధించి వ్యాపింపఁ జేసిరి. కాని వీరికిం బూర్వమే ౧౮౬౫ లోనే Mr. Abbe Mendel అను విద్వాంసుఁ డీసంగతులను గని పెట్టి ప్రకటించియుంచె నట. అది క్రీ.శ. ౧౯౦౦ లో బయల్పడినది.

డావర్గంగి—దేవతాళవృక్షముచూడుఁడు.

డాహెూమీ రాష్ట్రము—ఆఫ్రికాఖండమున ఆఫ్రికా పశ్చిమభాగమున అప్పర్గినియా దేశములోనిది. డాహెూమీ రాష్ట్రమిటీవలనే ఫ్రెంచివారాక్రమించియున్నారు. అబోమేపుర మిందు ప్రధానస్థానము. (తొల్లింటి రాజధాని). తొల్లింట డాహెూమీ రాజ్యముగా నుండినపుడు ౫౦౦౦ ఆడుసిపాయి లుండిరి. వారు గొప్ప యుద్ధశూరురాండ్రు.

యొరుబా దేశమును (రాజధాని అబ్బియోకుపురము), బెనిసీము, కలబార్ సీము దీనికిం జేరినవియే. ఇప్పుడు ఫ్రెంచివారికిం జెందియున్నవి. (అప్పర్గినియా దేశము చూడుఁడు.)

డి అక్షరమునకుం జెందిన క్రైస్తవ పురుషనామములు—

Dacre, Dacres—నవీనకల్పితనామము. దీనినుండికల్గినముద్దుపేరులు Dayker, Daykers అనునవి.

Dag, ట్యూటోనిక్కు నామము. Day అని యర్థము.

Dallas, Dalrymple(ముద్దుపేరు Dalrimple,) Dalton. నవీన కల్పితనామములు.

Damian, Damien గ్రీకు నామము. Taming అని యర్థము.

Dampier నవీన కల్పిత నామము.

Daniel హీబ్రూ నామము. ఇందునుండి కల్గిన ముద్దుపేర్లు Dan, Danny. దేవునివలన నియమింపఁబడిన న్యాయపాలకుఁ డనియర్థము.

Dante లాటినునామము. ఇందునుండికల్గిన ముద్దుపేరు Danteh అని. ఇది ఇటలీ దేశపు మహాకవిపేరు. ఇచ్చువాఁడని యర్థము.

Danvers నవీనకల్పితనామము.

Darby సెల్టిక్కు-నామము (స్కాచిదేశమున ప్రచారమునందున్నది.) స్వతంత్రుండను నర్థము

Darcy, D'Arcy ఐరిషునామము. Dark అనియర్థము

Darius పెరిషియా దేశపునామము. పారశీక సామ్రాట్టులలో పెక్కండ్రకీపే రుండెను. Preserver లేక Compeller అనియర్థము.

Dashwood నవీనకల్పితనామము.

David, Davan హీబ్రూనామము. ఈ పేరు పెక్కండ్రు రాజులకుండెను. దీనినుండి కల్గిన ముద్దుపేరు. Dave, Davy అనునవి. Beloved అని యర్థము.

Decimus లాటిను పేరు. పదియవ యని యర్థము. Decima అని స్త్రీవాచకరూపము.

Deiniol వెల్షునామము. న్యాయపాలకుండగుపరమేశ్వరుఁ డని యర్థము.

Denis, Dennis, Demys ఇది గ్రీకుమాటయగు Dionysius యొక్క విభాషారూపాంతరము. St. Denis ఫ్రాన్సుదేశము యొక్క Patron saint.

Denton, Denzie నవీనకల్పితనామములు.

Dermot ఐరిషు పేరు. Freeman అని యర్థము.

Derrick, Derek ట్యూటానిక్కునామము Peoples wealth; అనియర్థము.

Derward నవీనకల్పిత నామము.

Desmond ఐరిషునామము.

Devereaux నవీనకల్పితనామము (ముద్దుపేరు Dev veroo.)

Diarmaid స్కాచినామము. Freeman అని యర్థము.

Dick (See Richard)

Dickson నవీనకల్పితనామము.

Dietman ట్యూటానిక్కునామము (ప్రజలమనుష్యుఁ డనియర్థము.

Digby నవీనకల్పితనామము.

Deonysius గ్రీకునామము. (గ్రీసుదేశపు సారాయమున కధిదేవత పేరు.) ఇందునుండి కల్గిన ముద్దుపేరు Dion.

Dominic లాటిన్‌నామము. Sunday child అనియర్థము.

Don, Donnan ఐరిషునామము. Brown అనియర్థము.

Donald స్కాచినామము Proud chief అనియర్థము. ఈమాటను స్కాట్లాండు దేశస్థులకన్యులుగా National-nic-name నెన్నుదురు.

Dorward నవీనకల్పితనామము.

Dougal స్కాచినామము. Black stranger అనియర్థము.

Douglas స్కాచినామము. Dark grey అనియర్థము.

Drummond నవీనకల్పితనామము. స్కాచినామము.

Dudley నవీనకల్పితనామము.

Duffield నవీనకల్పితనామము. Duff దీనికి స్కాచిరూపనామము Black అనియర్థము.

Dunbar నవీనకల్పితనామము.

Duncan స్కాచినామము. దీనికి ఐరిషురూపము Donoghue అనునది. స్కాట్లాండు నేలిన యొకభూపాలుని పేరు. Brown chief అనియర్థము.

Dundas, Dunham నవీనకల్పితనామములు. ఐరిషునామములు.

Dunstan ట్యూటానిక్కునామము. Hill stone అనియర్థము.

Durand లాటినునామము. Lasting అని యర్థము.

Dwight నవీనకల్పితనామము.

డి అక్షరమునకుం జెందిన క్రైస్తవ స్త్రీలనామములు—

Dagmar ట్యూటోనిక్కు పదము. డెన్మార్కు దేశవాసుని సంతసమని యర్థము.

Dahlia ఒకజాతి పుష్పముపేరు.

Daisy ఒకజాతి పుష్పముపేరు.

Damia స్లావోనిక్కు పదము. వేగుచుక్క యని యర్థము.

Daphne గ్రీకు పదము.

Darea దీనింగూర్చి ఏమియుం దెలియదు.

Davida ప్రేమింపంబడిన అని యర్థము. David యొక్క స్త్రీవాచక పదము. దీనినుండి కలిగిన ముద్దుపేరు Vida.

Deborah, Debora హీబ్రూ పదములు. తేనెటీగ యని యర్థము.

Decima లాటిన్ పదము. పదియవ యని అర్థము.

Delicia, Delia లాటిన్పదములు. సంతోషకరమని యర్థము.

Delphine, Delphinia గ్రీకు పదము. తొల్లింట అపోలోయను దేవతయొక్క ఆలయముండిన (గ్రీసుదేశములోని) డెల్ఫి పట్టణవాసి యని యర్థము.

Denis, Denise, Dionetta గ్రీకు పదములు. సారాయ (నిషా) దేవత యని అర్థము.

Derinda దీనింగూర్చి ఏమియుం దెలియదు.

Desdemona దీనిం గూర్చి ఏమియుం దెలియదు.

Desiree, Desirata లాటిన్పదము. ప్రేమాస్పదురాలని యర్థము.

Diamond, Diamonde, Diamondes గ్రీకు పదము. వజ్రమని యర్థము.

Diana, Diane, లాటిన్పదము. ఒక దేవత పేరు దీనినుండి కల్గిన ముద్దుపేరు Di.

Dido లాటిన్పదము. క్రీ. పూ. ౮౫౦ సంవత్సరమున కార్తేజి నిర్మించిన రాజుయొక్క కుమార్తెయొక్క పేరు. వారుకలో జేరియున్నది. అర్థము తెలియదు.

Dinah హీబ్రూపదము. తీర్మానమనియర్థము. యాకోబు లేయాలకుమార్తెయొక్క పేరు.

Diomeza దీనింగూర్చిఏమియుం దెలియదు.

Dolores లాటిన్పదము. విచారము లనియర్థము. దీనినుండి గల్గిన ముద్దుపేరు Dolly. కొందఱు బొమ్మయని యర్థము చెప్పెదరు. స్పానియాదేశమున ప్రచారము కలదు.

Dominica లాటిన్పదము. ఆదివారపుపిల్లయని యర్థము.

Dorcas గ్రీకుపదము.

Dorenn సెల్టిక్కుపదము.

Doris గ్రీకుపదము, సముద్రపురాక్షసముద్రాధిదేవతయగు Nereus యొక్క భార్యపేరు.

Dorothy, Dorothea, Dorothee, Dorothya, Dorotea. Dorsia, Doralice, Dora, Dore గ్రీకుపదములు. దేవునిప్రసాదమని యర్థము దీనినుండి కల్గిన ముద్దుపేర్లు Dol, Dollie, Dolly.

Draga, Dragana స్లావోనిక్కుపదములు ప్రియమని యర్థము.

Drusilla లాటిన్పదము. బలముగు నని యర్థము.

Dulcie, Dulcia, Dulce, Dulcinea, Ducia లాటిన్పదములు. మాధుర్యమనియర్థము. దీనినుండి కల్గినముద్దుపేరు Dowsie.

Dulcibella లాటిన్పదము. మాధుర్యము కలదియు, మంచిదియునని యర్థము.

డిక్లరేషన్ ఆఫ్ ఇండిపెండెన్సు— (Declaration of Independence) ఈ సుప్రసిద్ధపత్రి మమెరికా సంయుక్తరాష్ట్రమున పదమూఁడు వేర్వేఱు రాష్ట్రముల ప్రతినిధులు సంతకములుచేసి, తాము స్వతంత్రులమని ప్రకటించిరి. అవి మెస్సచుసెట్సు రాష్ట్రము, జార్జియారాష్ట్రము, ఉత్తరకారోలినా, దక్షిణ కారోలినా, మేరీలాండు, వర్జీనియా, పెన్సల్వేనియా, దిలావారి, న్యూయార్కు, న్యూజర్సి, న్యూహేంప్షైరు రాష్ట్రము, రోడ్‌ద్వీప రాష్ట్రము, కనెక్టికట్ రాష్ట్రము ననంబడు ఇవి స్వతంత్ర రాష్ట్రములని ప్రకటించుకొనిన వనిభావము. అది క్రీ. శె. ౧౭౭౬ సంవత్సరము జూలై ౪ తేది నాఁడు కాదిగ నేఁటికి నాతిథిని (ఇండిపెండెన్సు డే) యని పండుగగ నాదేశమునఁ బాటించుచున్నారు.

క్రీ. శె. ౧౭౭౬ లో ఫిలడెల్ఫియా నగరమునఁ గూడిన కాంగ్రెస్ మహాజనసభ దేశము యొక్క రాజకీయ స్వాతంత్ర్యమును ప్రకటించెను. ఆతీర్మానము మేరకు Thomas Jefferson మహోదయుఁడు దీనిని వ్రాసెననియు, John Adams అనుమహనీయుఁడును Benjamin Franklin అను రాజకీయవేత్తయు గలిసి దానినించుక సవరించిరనియు బిదపనేఁబది యారుగురు దేశప్రతినిధు లందు సంతకములుచేసిరనియు వారు చాల పలుకుబడిగల్గిన ప్రజానాయకు లనియుఁ జెప్పఁబడినది. ఈమహాసభ ఇండిపెండెన్సుహాలనంబడిన కట్టడమున జరిగెనఁట. అందు దానసంతకములు చేసిన మేజాబల్ల, కుర్చీలు,నల్లె నిల్వయుంచియున్నారు.

బెంజామిన్ ఫ్రాంక్లిన్ గారు ఫిలడల్ఫియా నగరనివాసులు. ఆయూర నీయిండిపెండెన్సుహాలు క్రీ. శె. ౧౭౨౯-౧౭౩౫ కట్టఁబడిన మహాభవన మఁట.

డిక్లినేషన్ (Declination)- ఒకనక్షత్రి గోళముయొక్క రెండు ధ్రువము (Poles) ల గుండా నడచినట్లు భావింపంబడిన వృత్తము (Circle) వెంబడినే దాని Celestial equator నుండి ఉన్నదూరముయొక్క కొలత కీపేరు. ఎస్ట్రోనామీ శాస్త్రమునను, భూగోళ శాస్త్రమునను వాడియున్నారు. (సెలస్టియల్ ఈక్వేటరు చూ. ఎస్ట్రోనామీ చూ. భూగోళ శాస్త్రము చూ. ఫిక్సెడ్ స్టార్సు చూ.)

డిక్సన్— క్రైస్తవనామములు చూడుఁడు. దీనికి Dickson అనియు, Dixon అనియు రెండురూపములు కలవు. నవీన కల్పిత నామములు.

డిగ్రి గీతలు-పటములందుండు డిగ్రీగీతలు చూడుఁడు.

డిగ్రీపరీక్షలు(Degree examinations) డిగ్రీపరీక్షలం దు తీర్ణులైనవారిని ఆ క్లుప్తాక్షరము లచేఁ దెలియఁజేయుట వాడుకయం దున్నది. తెలుచుగ నాయు తీర్ణతనందినడిగ్రీపరీక్ష వాడుట లేదు గాన వాటిం దెలియుట సమంజసము.

B.A.—Bachelor of Arts దీనినిపరీక్ష యనుచున్నారు.

B. C. L.—Bachelor of Civil Law.
B. D.—Bachelor of Divinity.
B. L.—Bachelor of Law.
B. Lit—Bachelor of Literature.
B. Litt—Bachelor of Letters.
B. A. Hon.—Bachelor of Arts with Honours.
B. M.—Bachelor of Medicine.
B. S.—Bachelor of Surgery.
B. Sc.—Bachelor of Science.
B. Th.—Bachelor of Theology.
C. A.— Chartered Accountant. శాసననియుక్తుఁడైన లెక్కగాఁడని భావము.

అంకశాస్త్ర గణితశాస్త్రపండితుఁడని భావము.

Cantab-Cantabrigiensis of Cambridge University.

Cantuar—of Canterbury.

C. E.—Civil Engineer.

I. C. S.—Indian Civil Service పరీక్ష.

I. M. S.—Indian Medical Service పరీక్ష.

I. P. S.—Indian Police Service పరీక్ష.

L. L. B.—Bachelor of Laws.

L. T. విద్యలను బోధించు నేర్పు, లేక పరీక్ష.

M. A.—Master of Arts.

M. B. Bachelor of Medicine.

M. E. Mining Engineering Examination.

M. L.—Master of Laws.

డిగ్రీస్ ఆఫ్ మేప్సు— భూపటములు వ్రాయుటయందు డిగ్రీలదూరము చూడుఁడు.

డిచికుఁడు— ఈతఁడు జరాసంధుని (మగధభూపతి) చెలికాఁడు. హంసుని సోదరుఁడు. ఈతనికి డిభకుఁ డనియుఁ జిత్రసేనుఁ డనియు నామాంతరములు కలవు. తపంబొనర్చి యాయుధములచే మృతి నందకుండునట్లు వరము లందినవారు. (ఇరువురు సోదరులుకూడ).

శ్రీకృష్ణుఁడు జరాసంధునితో యుద్ధము నడపించుతఱి, జరాసంధునిపక్షమున యాదవసేనతోఁ బోరాడుచు సోదరులు వేర్వేఱు తావుల నుండుతఱి, నొకరితో వేఱొకరు మరణించిరని అనృతప్రవాదముఁ బ్రకటింప సోదరులిరువురు నన్యోన్యము దుఃఖితులై మరణించిరని చెప్పఁబడినది.

డిటెర్మినిజమ్ (Determinism)— మనుష్యులకు మనస్స్వేచ్ఛ (Free will) లేదను సిద్ధాంతము. అనఁగా పూర్వసంబంధము ననుసరించియో లేక ఇతర బహిఃకారణములవలననో మనుష్యులకు గల్గుచుండు బుద్ధులు, తోఁపులు, యోచనలు, ఆలోచనలు నడచుం గాని పిట్లు Bondage లేని Free will లేదనునమ్మకము.

డిట్టోగ్రాఫీ (Dittography)— ఉత్తరము లంగాని, ఇంక నేదేని యుత్తరమగు వ్రాతలందుం గాని వ్రాయుతఱి అనాస్థగాఁ దాను బుద్ధిపూర్వకముగాఁ దలఁపనిదియు కొంత ఇతర సంగతులను వ్రాయుటంగూర్చిన కల.

డిట్టోలోజీ (Dittology)—ద్వ్యర్థి. (అనఁగా రెండు దర్థము నిచ్చు) నట్లుగూర్చిన కల.

డిడక్టివ్ మెథడ్ (Deductive method) — సూత్రోపదేశము చూడుఁడు.

డిథెయిజమ్ (Ditheism) — జగత్తు మంచిచెడ్డ లనంబడిన రెండు వేర్వేఱుశక్తులచే (Forces) నడుపఁబడుచున్నది, లేక నడచుచున్నది యనియు, నేదొయొకదానియందుండు నేగాని మనుష్యునకు రెంటికిఁగూడఁ గాకుండ నుండలేఁ డనియు నమ్మునిద్ధాంతము.

డినామోమెటర్ (Dynamometer)— విద్యుచ్ఛక్తి దనగారుచేయు యంత్రమగు Dynamo లేక Dynamo Electric Machine యందు Power or Force ను కొలుచుటకైన పరికరము.

డిపోజిటు — (వాణిజ్య సంబంధపరిభాషాపదము) Deposits ధరావతు లనియు నగము. ఏర్పఱచుకొనినరీతిని గొంతకాలమునకు ముందుగా నోటీసు నిచ్చి పిదప గడువుదినమున సొమ్ము తీసికొను నేర్పాటుతోఁ గట్టిన ధరావత్తు లెక్కకు Deposit account అనిపేరు.

డిప్రెస్సు సీ—డెడ్సీ చూడుఁడు.

డిప్నొసోఫీ కల— భోజనము చేయుచుండుతఱి జక్కని ప్రసంగములను జేయు నేర్పుం గూర్చిన కల. (Table Talk Art.)

తొల్లింట గ్రీసు దేశస్థులు Table talk నందు పేరుగాంచినవా రఁట. రాజకీయవేత్తలు భోజనకాలప్రసంగమునఁ జాల సంగతులం దెల్పి రంజింపఁజేయువారఁట. ఇప్పుడీవిద్య పాశ్చాత్య నవీననాగరికతం జెందినతావులందు (Dinners లో Art of Table Talk కాననగుచుండును. జర్మను భాషయందు Deipuon=Dinner-Sophos=Wise ఆంగ్లేయ లిక్కాలమున నీవిద్యం జేపట్టియున్నారు.

డిప్లొమెసీ (Diplomacy)— రెండు రాజ్యములమధ్య నన్యోన్యకార్యములకు రాయబారములు, కార్యములు నడపువిద్య. దీనిని దన పైయుద్యోగు లప్పటప్పటికి నొసంగుచున్న సలహాలమేరకు స్థానికుండగు పరిపాలకుఁడు లేక రాయబారి నడపుచుండుఁటగా నాంగ్లేయులు వ్యాఖ్యానములు చేయుచున్నారు.

వ్రాతలందుఁ బ్రసంగములందు నతిజాగ్రతం గొని యుంటయు, దన స్వపక్షలాభము ముఖ్యముగ మవసునందుంచుకొని దానికై తంత్రము నడపుచుంటయు నిందు ముఖ్యములు. వీల గునంత తక్కువగ మాటలాడి యనుమానము గలుగకుండ నడపు గడుసుదనము, విశారదత్వము దీనికి లక్షణములు.

డిఫరెన్సు లేక డిఫరెన్సెస్—(వాణిజ్య సంబంధ పరిభాషాపదము) Differences ఒకకంట్రాక్టు (ఏర్పాటు) ధరకును, బజారుధరలకును తేడాలుండెనేని అట్టి తేడాలు. ఇవి Speculation వ్యాపారమునం దొక వాయిదారోజునాఁటికి నొకరి కొకరు (కొన నక్కఱలేకుండ, డెలివరీ చేయ నక్కఱలేకుండ) ఒకఏర్పాటు ధరమేరకు నిర్ణీతమైన సరకు డెలివరీ చేయుటకని ఏర్పాటు చేసికొని, ఆరోజు నాఁటికి బజారునందున్న ధరమేరకు నొకరికొకరు లాభనష్టములను మాత్రమిచ్చుకొనుట స్పెక్యులేషన్ వ్యాపార మనఁబడును. ఇందలి ధర తేడాల కీపేరు వర్తించెడిని. స్పెక్యులేషన్ వ్యాపారమున సరకు డెలివరీపై నాధారపడినను నిజమునకు సరకుతో నవసరమే లేదు. ఆరోజు నాఁటి బజారుధరలమేరకు నొకరి కొక రీయవలసిన ధరతేడాలే Differences అనంబరఁగును.

డిఫర్డు-ఏన్యూఇటీస్- (వాణిజ్యపరిభాషాపదము) Deferred Annuities- ఈపత్రములు పోస్టాఫీసుద్వారా అమ్మఁబడు ప్రభుత్వమువారు issue చేయించుపత్రములు. ఇవి కొని నతోడనే అమలులోనికి రాక, కొంతకాలము గడచినపైని లెక్క ప్రారంభమై నియమితకాలమునకుం బనికివచ్చునవి యగును. లెక్క ప్రారంభమగులోపున కొనినవారుమరణించిన, సొమ్ము నష్టమే యగునఁట. ఇట్టి పత్రములను కొన్ని కార్పొరేషనులును కొన్ని కంపెనీలును గూడ issue చేయుచున్నట్లు వినుదుము. ఇంకను నిట్టి పత్రములు కొన్నిటియందు డివిడెండు, తొలుదొలుత కొంచెముగనుండియు, క్రమముగ నభివృద్ధియై ఏదోయొకహెచ్చు అంకెకుం జేరువఱకు పత్రముసొమ్మిచ్చివేయుకాల మగు నందురు. వాట్లకు Deferred Bonds అనియందురు. ఇట్టివియేయగుచు Deferred Stock (Shares) కల వఁట

డిఫర్డుపేమెంట్సు పద్ధతి (Deferred payments.)— వినువారలకు సర్వసాధారణముగ డిఫర్డు పేమెంటు హైరుపర్చేసు ఒకటిగానే తోఁచును. కాని చాలభేదము కలదు. (హైరుపర్చేసు చూడుఁడు).

డిఫర్డు పేమెంట్లు— ఒకవస్తువు నొకరివద్దం గొని దానివిలువ మూల్యము నొక్కసారిగ నిచ్చుటకు బదులు కొన్నివాయిదాలుగ నీయ నేర్పఱచుకొనుట. ఇందున కమ్మువారును కొను వారును అంగీకరించుటంజేసి కొనంబడినవస్తువు కొనినవారి కిచ్చివేయం బడినదిగా నుండును. అమ్మినవారికి చెల్లనిమొత్తము బాకీయై వాయి దాలవెంబడి తీర్పంబడవలసినది. లేకున్న అస్లి బాకీలవలెనే న్యాయస్థానపు తీర్పులమూలమున రాంబట్టుకొనవలసినదే కాని వసువుం దీసికొన వీలుండదు.

డిఫెండర్ ఆఫ్ ఫెయిత్ బిరుదము— ఇది ఆంగ్లభూపతిగనుండిన ఎన్మిదవ హెన్రీనృపు నకు పదియవపోపు లియోగా రొసంగి రంట. అది క్రి. శ. ౧౫౨౧.

౧౫౪౪ లో బ్రిటిషుపార్లమెంటు బిరుదమునే బ్రిటీషు రాజ్యమేలు నృపతి కొసంగిరంట. నాండా దిగ నాభూపాలునకది బిరుదముగను హోదా గనుగూడ నమరియున్న దంట.

డిఫైల్ (Defile)— పర్వతములం దివ్వలి కవ్వలికి దాంటుట కనుకూలించు పల్లపు Gap లకు Passes అనిపేరు. అందు నెడలుపుతక్కు వగను పొడ వెక్కువగను నుండు కొండమా ర్గము (pass) నకు defile అనిపేరు.(mountains చూడుడు.)

డిబెన్చర్ (డిబెంచరు) Debenture— (వాణిజ్యసంబంధ పరిభాషాపదము)

ఒక ప్రభుత్వోద్యోగాధికారి కార్యస్థానము వారుగాని, ఒకకార్పొరేషను కార్యస్థానమువారు గాని, ఒక వర్తక సంఘమువారు గాని, ఒక ఋణమును పుచ్చుకొనినటుల ఒప్పుకొనుచు, దాని అసలువృద్ధులను గాని, అసలువృద్ధులం గల్పినసొమ్ముం దెల్పెడి మొత్తపుసొమ్మునుగాని ఇంతకాలమున కిచ్చెదమని issue చేసిన పత్రి ముకొక్క ఋణమునకు పేరు. ఆపత్రమునకు Debenture లేక Debenture Bond అనియు నందురు. దీనినుండి చెల్లించుటయందు భేదము తో వేఱు ఏర్పాట్లు గలదానికి Debenture Stock అనియెదరు. (జాయింటుస్టాకు కంపెనీ చూడుడు.)

డిమరేజి— (వాణిజ్య సంబంధ పరిభాషా పదము) Demurrage సకాలమున సరకులం దీసికొనుటకై ఆలస్యముగా నిల్వయుంచినందుకు తగులు దండుగఛార్జి. దీనికి వ్యతిరేకముగ ఆసా మీకే Carrying Co. వా రిచ్చుకొనునది Despatch Money అని పేరు.

డిమెండు డ్రాఫ్టు (Demand Draft)— (వాణిజ్యసంబంధపరిభాషాపదము) దర్శనహుండీ చూడగానే సొమ్ము చెల్లింపవలసిన హుండీ.

డిమోర్ఫిజమ్ (Demorphism)— కొన్నికాలము (season) లందు సీతాకోక చిలుకలు వేఱుజాతి వలె రూపము గల్గియుండి యుండి దిగుగ(మామూలు)రూపమునందును ఇట్లే వేర్వేరు జంతువులకు రూపములుమాఱి వేఱుగం దోంచును. వీటింగూర్చి వివరించుశాస్త్రమున కీపేరు వర్తించును.

డియాగోమీటర్ (Diagometer)— అనేకవస్తువులు Bodies నుండి వేర్వేఱుగా నగుచుండు Conducting power ను కొలు చుపరికరము. ఇందొక Magnetised Needle ఉండి చూపుచుండును. ఇదియు నొకవిధ మగు Electroscope గ నెంచంబడుచున్నది. దీనిని Roussean పండితుండు కనిపెట్టి కూర్చి రచించెను.

డియు ఎట్ మోన్ డ్రొయిట్ (Dieu et-mon Droit —ఇది ఫ్రెంచిభాషాపదము. ఆంగ్లమున God and my right అనియర్థము.

Gisors అనంబడు ప్రదేశమున యుద్ధభూమియందు దనసైనికులకు యోధులకు (అప్పటిభూపతియగు) నొకటవ రిఛర్డు భూనాథుఁ డొసంగిన Parol లేక Watch word.

యుద్ధానంతరవుటాట లాభూపతి motto యయ్యెనఁట. పిదప నాలవహెన్రీయును దన motto గా నుంచుకొనియెను. ఇప్పటికిని నాంగ్లప్రభుత్వపు Royal standard నందుంచుకొని యున్నారు.

డియూ—దేవభాండారపురముచూడుఁడు.

డియూటరోనొమీ (Deuteronomy)—దీనిని Hexateuch (అనఁగా రెండవధర్మగ్రంథము) అనియు నందురు. ఇది అనువాదకుల పొరపాటనియు, సరియైన హీబ్రూభాషార్థము. ,,ధర్మగ్రంథమునకు నకలు'' అని తెల్పువారును కొందఱుకలరు.

ఇది హీబ్రూభాషయందలి ముఖ్యమతగ్రంథములు మూఁటిలో నొకటిగఁ జెప్పఁబడినది. "Fifth book of Pentateuch" గా వాడుచున్నారు. (పెంటాటూచ్ చూడుఁడు.)

డియోనిసియస్ (Deonysius)-క్రైస్తవనామములు చూడుఁడు. గ్రీ.

గ్రీసుదేశమున సారాయముల కధిదేవతపేరు. దీనినుండి కలిన మఱుపేరు Dion.

డిల్లిజామామసీదు — ఇది భరతదేశమున మసీదులలోనెల్ల పెద్దదనియు, ప్రపంచములోని పెద్దమసీదులలో లెక్కింపం దగినదనియుం జెప్పంబడినవి. భరతదేశమున దీనితో లెక్కింపందగిన వేఱొకపెద్దది ఆగ్రాకడ నున్న ఫతేపూర్ శిక్రీలో నగ్బరుచే నిర్మింపఁబడినదని యందురు.

డిల్లీజామామసీదు జహాంగీరుకుమారుఁడైన షాజహాన్ చక్రవర్తి (తొల్లింటిపేరు ఖురుంరాకొమరుఁడు) చే క్రీ. శె. ౧౬౪౪లో ప్రారంభింపఁబడి ౧౬౫౮లో పూర్తి చేయంబడినది. పాప మాతం డాసంవత్సరమే కుమారుండగు నౌరంగజేబుచక్రవర్తిచే పదభ్రష్టుండు గావింపంబడె నఁట. ఇది డిల్లీయందు జుజలాపహాడనుపేరుగల ఱాతిగుట్టపైఁ గట్టంబడినది. మసీదుఆవరణము గొప్పది కలదు. దానికి మూఁడు గొప్పద్వారములుకలవు. లోనున్న మసీదు రెండువందల యడుగుల పొడవును నూటయిరువది యడుగుల వెడలుపును గల్గి మూఁడు డోములం గల్గియున్నది. ఇవి మార్బెలుఱాళ్లతోఁ జేయంబడినవి. మధ్య నున్నడోమ్ ౨౦౧ అడుగుల యెత్తు. మసీదు స్తంభములు రెండును కట్టడముపై నుండి ౧౩౦ అడుగులయెత్తు. ఇవి లోన గుల్లగనుండి, కడకెక్క మెట్లం గల్గియుంట, దానినెక్కిచూచిన, పూర్వపుడిల్లీ పట్టణము, క్రొత్త ల్ల పట్టణము, చుట్టుపట్ల ప్రదేశములు. గొప్పగొప్పవృక్షములు, పూఁదోఁటలు వింతగ కాననగును. దీని నించుమించు ౫౦౦౦ పనివాండ్రు ౖంచిరనియు, పదికోట్ల రూప్యము లక్కాలమున వ్యయమయ్యె ననియు నందురు.

నిర్మాణపరిశీలకులలో సుప్రసిద్ధుఁ డనంబడిన ఫెరుగ్సన్ పండితుఁడు One of the few mosques either in India or elsewhere that is designed to produce a pleasing effect externallyఅని వ్రాసియున్నాఁడు. మొగలు చక్రవర్తులు శుక్రవారములయుదయముల దీనియందుఁ బ్రార్థించుచుండి రఁట. ఇం దక్కాలమున ఇడ్ పండుగయం దబ్రహాము వధచిహ్నముగ నొంటెనుం బరిమార్చుచుండి రఁట. ఇప్పటికిని రమదానుమాసమున శుక్రవారములం దిచటఁగూడు జనములు మిక్కుటముగ నుందురు. ఆవరణము నందుమసీదునకెదుటనున్న వాకిలినాలుగువందల యడుగులు చౌకముగఁ గలదు. దాని నడుమ

నొక మార్బెలుతాళ్ళ జలనిలయము కలదు.

డిలోసుద్వీపము— గ్రీసు దేశములోని ద్వీపములు. (గ్రీసు దేశము వలంతు గ్రీసు భాగము చూడుడు).

డివిడెండ్ (లేక డివిడెండు)- (వాణిజ్య సంబంధపరిభాషాపదము) Dividend ఒక ప్రతముపై (Investment) వాయిదాలమీదను రానగు వడ్డీ. ఒకదివాలాతీసామియీ ఆస్తుల పంప కమునుండి వాయిదాలవరుసగ వచ్చుసొమ్ము. ఇట్టిసొమ్ములను తనకుగాను వసూలుచేయుచుమని ఒక Bank వారికి వ్రాసినఅధికారపత్రమునకు Dividend warrant అనిపేరు.

డివైడింగుడామ్సు(Dividing Dams) Irrigation (పంటకాల్వల) ఎంజినీరింగునందు చెప్పబడిన నిర్మాణము. (ఇరిగేషన్ చూ).

ఒక్కొకతటి తల్లికాలువ రెండుగాని, మూడుగాగాని ప్రత్యేక కాల్వలుగ చీలిపోవు తటి, ఆవిభాగస్థలమున నొక డివైడింగుడాము రాయిసున్నములతోగాని,ఇటికసున్నములతో గాని నిర్మింపబడును. అవి Weir లవలె నుండి తమంతటతామే నీటిప్రవాహమును విభజించు టకు దగినట్లు నిర్మింపంబడినవిగ నుండును.

డిసమల్ (Decimal)— ఇది ఇంగ్లీ కల. Mathematics నందలి యొకవిధానము. లాటినుభాషయందు decimus అను (tenth) పద మునుండి జనించినది. ఒక సుప్రసిద్ధాంగ్ల గణిత శాస్త్రవిదుడు Fractions with a denominator in some power of ten that is 10. 100. 1000. etc" అని డిసములును నిర్వచించియున్నాడు.ఇది అంబ్బులవిధానముగ తెలుచున్నది. ఈ విధానమున ఒక చుక్క లేక full stop నకు డిసమల్ అనియందురు. దీనికిం బిదప వ్రాయంబడిన అంకెల సముదాయ మునకు వరుసగ $\frac{1}{10};\frac{1}{100};\frac{1}{1000}$ విలువయుండునని చెప్పంబడినది. అనగా one tenth plus one hundreth plus one thousandeth విలువ యగును.

అట్లే 0.123 యనుతతి One tenth plus two hundredths plus three thousandths or 123 thousandths అని యర్థ మగును.దీనిని vulgar fraction నందు $\frac{123}{1000}$ అనందగును.

గణితశాస్త్రవిశారదు లీడిసమల్ ధర్మమును 'If the denominator of a vulgar fraction, when in its lowest terms contains other prime factors than 2 and five, it cannot be expressed exactly, as a dicimal but after a certain point, a definite series of figures recurs and gives rise to a recurring decimal అని వచించియున్నారు. అనగా $0\dot{3}\dot{6}$ అనునప్పుడు $\frac{4}{11}$ 0.36, 36, 36, 36 అని యర్థమగును.

ఆదిని క్రీ. శ. ౧౫౮౫ సంవత్సరమున బ్రూజెస్ పట్టణవాస్తవ్యుడగు Simon stevin అనుపేరుగల గణితవిద్యా విశారదుడు ఒక డిసమల్ నోటేషనును లెయిడెన్ పురమున ప్రకటించియుండె నందురు. కాని ప్రస్తుతవిధానము ౧౬౧౭ నుండియే గానవచ్చెడిని.

డిస్ ఆనర్ (లేక డిజానరు)- వాణిజ్య సంబంధపరిభాషాపదము). Dishonour ఒక హుండీని చూచి నిరాకరించి సొమ్మియక త్రిప్పి వేయుట. నిరాకరించుట యని యర్థము.

డిస్ ఇంటిగ్రేటరు(Disintegrator) నానాజాతివారిలను వేఱుగ జేయుయంత్రము. (అస్పిస్టాసు సిమెంటుపరిశ్రమ చూడుడు.)

డిస్కౌంటు- (వాణిజ్యసంబంధపరిభాషా పదము).Discountతగ్గించుట. మొత్తమునుండి తగ్గించినసొమ్మునకు discount అనిపేరు. ఒక

హుండీ మొత్తమును హుండీలవర్తకుఁడు హుండీ అమ్మినవారికి నిచ్చుటలో నూటికి నింత యని తగ్గించుకొని (అనఁగా discount తాను దీసికొని తక్కినదే ఇచ్చును. దానికి Discounting a bill అనియెదరు.

డిస్క్రిప్షనరీ ఆర్డరు — (వాణిజ్య సంబంధ పరిభాషా పదము) Discretionary order ఒకవర్తకుఁడు వేఱొకవర్తకునిపేర తనకుగాను ఇంతసరకు ఇంతధరలోపున (అనఁగా నంతధరవఱకును వీలగునంత తక్కువ ధరలో నని యర్థము) కొనవలయునని వ్రాసినదాని కీపేరు వర్తించును.

డిస్పాచి — (వాణిజ్యసంబంధ పరిభాషా పదము) Despatch రవానాచేయఁబడినదానికి despatch అనియందురు. ఒకకచేరీనుండి వేఱొక కచేరీ కంపఁబడిన టపాలకును, సరకులతో పంపఁబడు సరకులజాబితాలు మొదలగువాట్లకును despatch అనెదరు. మొత్తమున పంపఁబడుట యర్థము.

డిస్ప్రొసియమ్ (Dysprosium) లోహము. లోహములలో నొకటి. Symbol Sy. Atomic weight 162.5 ఆటామిక్కుంబరు ౬౬. ఆంగ్లరసాయనశాస్త్రజ్ఞులు "It was isolated from Oxide of holmium by Lecoq de boisbandran in 1886 A. D. and occurs chiefly in gadolinite and samarakite" అని దీనింగూర్చి వ్రాసియున్నారు.

డీడ్ (పత్రము సంది లేక ఏర్పాటు పత్రము) — (వాణిజ్యసంబంధపరిభాషా పదము). Deed - పత్రమని యర్థము. వ్రాఁతగఁగాని, అచ్చుగఁగాని, టైపుగఁగాని ఉండవచ్చును. దస్కతు లేక ముద్రగుఱుతులం గల్గియుండును. దీనియందు సాక్షులు సంతకములు చేయుదురు. ఇట్టివి పద్ధతులమేరకు వ్రాసినవా రిచ్చుటయు, రెండవవారు పుచ్చుకొనుటయు ముఖ్యము. నష్టములు వచ్చిన వర్తకులు ఒక (ట్రస్టీ) ని పేర తనకున్నయాస్తులను వశపఱచుచు Deed వ్రాసి వాట్లను ద్రవ్యముగ మార్చి అప్పులవాండ్ర ఋణములం దీర్పవలయునని దానికి 'Deed of arrangement' అనియెదరు.

డీ నది(దేవానది) — ఇంగ్లాండు, వేల్సులయందున్న నది. దీని పూర్వనామము దేవానది యని చెప్పఁబడినది. దీని పేరెట్లు గల్గెనో పరిశీలింప వలసియున్నది.

ఈనదీతీరమున తొల్లి డ్రూయిడు లనువారును, వారిమతగురువులును వసించుచుండువారఁట. వారియందే కోట నరబలు లర్పింపఁబడుచుండె నఁట. వారణఁచివేయఁబడిరఁట.

డీసెంట్రీ వ్యాధి (అమీబా) - ఆమాతిసారము చూడుఁడు.

డురాండు లైను — భరతదేశమునకు బశ్చిమోత్తరపు సరిహద్దుగుండా నడచెడిమార్గము. ఆఫ్ఘనుస్థానమున కేగునది. ఇది కొండమార్గము. తొల్లింటి సిధియనులు, గ్రీకులు, ఆఫ్ఘనులు మొదలగువారీభరతదేశమునకు దండయాత్రలు సల్పిన దీమార్గముగుండానే. అలగ్జాండరు ది గ్రేట్ ఆఫ్ మెసిడోనియా గ్రీకుదేశస్థుఁడే. సిధియనులనాయకులీదేశపు కుషాన్ భూపతులైరి. మహమ్మద్ ఆఫ్ గజినీ ఈమార్గమున దండెత్తి వచ్చినవాఁడే.

ఆదిశగా [illegible] ప్రజలభాషావిషయమునను, జాతివిషయమునను సరిహద్దుగ నున్నది. నది కుత్తరమున వసించుప్రజలు ఆఫ్రిడిజాతివారు. వారిలో పెక్కుతెగ లున్నను అందఱు నొకేజాతిపోల్కెలం గల్గి మహమ్మదీయులై పుష్టుభాషనే మాటలాడుచుందురు. లేక

పుష్తునుండి జనించిన వేర్వేఱుభాషలు మాట్లాడువారైన నైయుండిరి. అన్నియు పుష్తుభాషా సంబంధములుగనే యున్నవి. దీనిని సర్వసాధారణముగ నార్తువెస్టు ఫ్రాంటియర్ ప్రోవిన్సు అని వాడుచున్నారు. కాని, నిజముగ నందలి తూర్పుభాగమే నార్తువెస్టు ఫ్రాంటియర్ ప్రోవిన్సుగను, పశ్చిమభాగము బెలూచిస్థానముగను నున్నది.

క్రీ. వె. ౧౯౦౦ సంవత్సర ప్రాంతమున నిండియా దేశమునకును,అఫ్ఘనుస్థానమునకును సరిహద్దులు సర్వేచేయబడినవి. ఆ సర్వేడిమార్కేషనులు బ్రిటిషిండియాప్రభుత్వము, అఫ్ఘనుస్థాను దేశప్రభుత్వమును గలిసి ఏర్పఱచిన కమీషన్ (కమిటీ) వారివలన Sir. Mortimer Durand అనునుద్యోగిక్రింద జరిగెను గాన వా రేర్పఱచుకొన్న సరిహద్దుపంక్తికి డురాండులైను అని వాడుక యేర్పడినది. దాని కవ్వలి ప్రదేశము ఆఫ్ఘనుప్రభుత్వమువారి దనియు, నివ్వలిప్రదేశ మిండియా దనియు నెఱుంగునది.

ఈసరిహద్దుపంక్తి యెనిమిదివందలమైళ్లుండు నని తేలినది. ఈపంక్తి ఉత్తరపుకడను ఇండియా ప్రభుత్వమునకు సామంతరాజ్యములగుచిత్రాల్, స్వాత్, బున్నిర్ సీమలకడ ప్రారంభమై, మాలఖండు నంటి నడచి ఖైబరుకనుమమార్గమున కవ్వలగాఁ జనుచు, నటనుండి పశ్చిమముగా కుర్రమ్, టోచి, వజీరస్థానము, గుమాల్, ఝోబ్ సీమలప్రదేశముల కవ్వలగా నేగుచు, బెలూచిస్థానపు హద్దులం జేరెడిని. అటనుండి నైరుతిదిశగా సాఁగించిన నది సముద్రము కడకుం జేరును. ఆ నైరృతిదిశగాఁ గల భాగమునకు మాక్రాన్ అనియెదరు. దానిగుండానే అలగ్జాండరు ది గ్రేట్ యొక్క సైన్యము లిండియానుండి మరలుటకై జనె నఁట. దానికి వారు గడ్రోసియా యని పేరిడియుండిరి. అది చాల కష్టతరమగు దారి యఁట. పెక్కండ్రు సైనికు లందే నడచుచు మడసి రఁట.

ఈపర్వతసీమయం దచ్చటచ్చట లోవల గుండా ప్రవహించు నదులలోనుండి మార్గము లుండినవఁట. నేటికినివర్తకపుకారవానులాదారు లంబట్టియె నడచుచుందురు. కానిరోడ్లు, బాటలు, మంచి వేర్పడుచున్నందునఁ గొంచె మచ్చటచ్చట మార్పులు బాటలందుఁ గల్గుచున్నవి. ఆఫ్ఘనుస్థానమున కేగుబాట ఖైబరుపాస్ గుండా వేయఁబడిన యినుపదారిగుండా నడచుచున్నది. బెలూచిస్థానమున కినుపదారి కలదు. కాని, ఆప్రదేశముల కేగుబాటలు మాఱిపోయి ఈ మాక్రాన్ గుండా నడచుట లేదు.

డూఆరులు· భూటాన్ దేశము చూ.

డూకాట్ (లేక డ్యూకాట్) (Ducat) సామంతుఁడగు నొక Duke తనపేర ముద్రించిననాణెము. అనధికారముగ నిట్టికార్యము లెవ్వరేని జరుప నక్కార్యమున కీపేరున నొక ఉక్తి ఏర్పడినది.

డూను—ఉత్తరహిందూస్థానమున 'డూను' అనిన లోయ యనియర్థము. డెహరాడూన్ అనిన డెహరాపట్టణమున్న కొండలోయ యనిభావము. హిమవన్నగప్రాంతముల నీపేరు వాడుకయం దున్నది.

డూమా లేకడ్యూమామహాసభ(Duma) ఇప్పటిప్రభుత్వమునకుఁ బూర్వము రష్యా దేశ ప్రభుత్వమున నుండిన ప్రజాప్రతినిధి మహాసభ. ఈసభం గూర్చుటకుగాని, రద్దుచేయుటకుగాని స్వాతంత్రము జారుచక్రవర్తి కుండెను. క్రీ. వె. ౧౯౧౭ నవంబరు ౭ సైన్యాపు తిరుగుబాటుతో నీసభ యంతరించెను.

డెంగ్యూజ్వరము— కీళ్ళజ్వరము చూ.

డెంటిస్ట్రీ (Dentistry)— నోటియందలి

పండ్ల (దంతముల) వివరణశాస్త్రము. (దంతములు లేకనోటిపండ్లు చూడుడు.)

డెండ్రో మెటర్ (Dendrometer)—ఒకవృక్షమునం దెంతకలప లభించునో యెఱుంగఁజేయుట కైనకొలతపరికరము.

డెండ్రోలోజీ (Dendrology)— వృక్షములంగూర్చిన కల.అనఁగా వృక్షమునందులభింపఁగల కలప (Timber)ను గూర్చిన శాస్త్రము.

డెక్ కార్గో— (వాణిజ్యసంబంధపరిభాషా పదము.)

Deck Cargo—ఓడలందు deck అనఁబడుతావుననుండి కొంపోవుసరకులు. సాధారణముగ వీట్లకు నష్టమువాటిల్లిన ఓడ అధికారులు బాధ్యులుగారని యేర్పాటు.

డెక్స్ట్రిన్ (సీపుబంక) (Dextrin)—అద్దకపుపనియం దుపయోగించుబంక. (కలంకారిపరిశ్రమ చూడుఁడు.)

డెకోయిటోలోజీ (Dacoitology)—బందిపోట్లు, దొంగతనములు, కొల్లగొట్టుటలు వీట్లంగూర్చిన కల నేర్పుశాస్త్రము. (ఇది నిషిద్ధకల).

డెడ్ (Dead)-(వాణిజ్యసంబంధ పరిభాషా పదము.) గతించిన లేక ఆచిసరాయందు లేని యని యర్థము. అమలుజరుగనిపనులు. ఉపయోగించుకొనుటకు వీలులేనిలెక్కలకు Dead Accounts అనిపేరు. ఒకతావును గుత్తకుఁదీసికొని, దాని నుపయోగించుకొనక దానిమూల్యమును దండుగగాఁ జెల్లించినచో నా సొమ్మును Dead freightఅనియందురు. నిర్ణీతమగు దినమున నీయవలసిన అప్పులకు వ్రాయించుకొనిన పత్రములను తీర్పవలసినదినము వివరింపఁబడక వ్రాసిన అప్పు పత్రములను Dead Bonds అనియు, ఆ అప్పులకు Dead loans అనియు పేరులు. ఒక సముద్రమున తానెచ్చట నున్నదో తెలియనిదుస్థితియం దుండి నిశ్చయ మెఱుంగని తావులం దున్నట్లు తలంచుచుండుటకు Dead Reckoning అనియందురు. ఒక గనిం(ద్రవ్వుట కై ఇచ్చినకాలునందు, అచట త్రవ్వినను,త్రవ్వ కుండినను గూడ ఆభూమి కద్దె నిచ్చుతటి దానికి Dead Rent అని పేరు. ఒక Industrial Concernనం దీయఁబడిన హామీ. ఆ Industry నడుపఁబడినగాని వసూలు కాఁబడకుండ నుండునట్టుల ఈయఁబడిన హామీలకు Dead Securities అనిపేరు. కొలతలతో వీలు గాక ఒక్క తూనికలపైననే మోతభార్జి నిర్ణయింపఁబడునట్టి ఇనుము, రాక్షసబొగ్గు మొదలగు సరకుల కిచ్చు మోతభార్జి తూనికకు Dead weight అని పేరు.

డెడ్ ఏరియాస్ (Dead Areas)—ఇది రేడియో వైర్లెస్ (Radio wireless) సందు కొన్నికారణములచేత రిసీవింగు స్టేషనులందు సరిగా పలుకని ప్రదేశమున కిడినపేరు. పర్వతసీమలు మొదలగు కొన్నితావులందు wave lengths హరించిపోవునని (Blot out) తలంపంబడుచుండెను. కాని ఇటీవల నిది సరియగు కారణము కాదని సంశయింపఁబడుచున్న స్థితియం దున్నది. ఒకప్పుడు బంగాళములోని జాంపెడుప్రా రుండినప్రదేశ మీ (Dead area) అని తలంపంబడియుండెను. కాని ఇటీవల పరిశీలనలవలన అటసరిగా పలుకుచున్నటుల కన్గొనంబడి నిమ్నోన్నత పర్వత ప్రదేశములు Blot out areas కావనియు, ఇవి dead areas అనుటకన్న నిజమగు కారణములం గన్గొనఁ బరిశీలనలు జరుగవలసి యుండు ననియుఁ దలంపంబడనారంభమైనది.

కలకత్తాయందలి Indian State Broad Casting Service Station Director

పదవియందున్న Mr. J. P. Stapleton గారు తాము dead areas ఉన్నవని యంగీకరించుటకు సంశయించుచున్నామని తమయభిప్రాయమునొకతతి వివరించిరట.

డెడ్సీ (Dead Sea)-పాలస్తినా దేశసరస్సు. ఇది శాస్త్రవేత్తలచేఁ గొంతకాలమునకుఁ గేవల మెండిపోవనున్న Depressed Sea అనంబడు చున్నది. దీనిని Inland Sea అనియెదరు. ఏటేట నదులనుండియు, వానలనుండియు నిందు జేరు నీటికన్న నిందునుండి యేటేట నావిరియై ఆకసమున కెగయునీ రధికముగానఁ గొంతికాలమున కిది యంతయెండునని శాస్త్రజ్ఞు లనెదరు. నీ రధికముగ నుప్పు గల్గియుంట నిందు మున్గుట యసాధ్యము. దీనిపొడవు ముప్పదిమైళ్లు. వెడలు పైదుమొదలు తొమ్మిదిమైళ్లవఱకుండును. సముద్రపు నీటిమట్టమునకన్న దీని నీటిమట్టము ౧౩౦౦ అడుగుల లోఁతుండును. తీయనినీటికన్న నిందలినీ రొకటింబావు రెట్లు బరువధికము. దీని నైరృతిదిశను ఉప్పుకొండలు Rock Salt Hills కలవు. అవి యేడుమైళ్ల పొడవును మూఁడువందలయడుగుల యెత్తునుగలవి.

డెన్మార్కు దేశపు ప్రభుత్వము— ఐరోపాఖండమందలి దేశము Limited monarchy పదునాలుగువేల ఐదువందల డెబ్బది చతురపుమైళ్ల వైశాల్యమనియు, ముప్పదిమైదు లక్షల జనసంఖ్య యనియు జెప్పఁబడినది. రాజధాని కోపన్హేగన్ నగరము.

డెన్మార్కు దేశము — ఐరోపాయందున్న దేశము. డెన్మార్కనిన డేనులమార్కు-(దేశము) అని యర్థము. ఇందు జట్లండుద్వీపకల్పము, జీలాండు, ఫూనెన్, లాలాండు, బోరన్హోమ్ మొదలగు కొన్నిద్వీపములును జేరియున్నవి. ద్వీపములు బాల్టిక్కు సముద్రమున నున్నవి. జట్లండు అనిన గోత్సుజాతివారగు జూటీసులు వసించుభూమి యనియర్థము. జీలాండనిన సముద్రపుభూమియని యర్థము. ఫ్యూనెన్ లేక ఫూనెన్ అనిన సుందరమైనది అని యర్థము. లాలాండు అనిన (Low land) పల్లపుభూమి యని యర్థము. డెన్మార్కు దేశము ౧౬౫౦౦ చతురపుమైళ్ళ వైశాల్యము గలది. సమతల భూమి. పశ్చిమతీరము లిసుకమయములు. జట్లండునందు భూమిలోనికి జొచ్చుకొని వచ్చిన సముద్రపు కాల్వలు కలవు. వీటికి ఫియోర్డ్సు (Fiords) అని పేరు. జట్లండు ద్వీపకల్పము యొక్క ఉత్తరపుకొనకు స్కా (Skaw) యనెదరు. దీనికి అగ్రమని (Cape) యర్థము. లిమ్ ఫియోర్డు, జట్లండు ఉత్తరభాగముగుండా జొచ్చుకొనియుండును. దేశమున సరస్సులు, ఇసుకనేలలు కలవు. కొన్నితావులందు హాలండు దేశముంబోలి కట్టు (Embankment) నిర్మించి సముద్రమును జొచ్చుకొని రాకుండ నిలిపియున్నారు.

దేశము చెమ్మగను, ఆకాశము మేఘావృతముగను ఉండు దేశము. కాని సమశీతలమని చెప్పఁబడినది. బార్లీ ధాన్యము, రై ధాన్యము, ఓటుధాన్యము పైరగుచున్నవి. పశువులు విస్తారముగ పెంచఁబడుచున్నవి. వెన్నయు, ఛీజు (Cheese) విస్తారము చేయంబడుచున్నవి. చేపలుపట్టుట ఒకవ్యాపారముగ నున్నది. జట్లండునందు జెర్మనుభాష వాడఁబడుచున్నది. డేనిషుభాష సర్వత్ర వ్యాపించియున్నది. మనుష్యులు నెమ్మది, శాంతము, సహనము, పనిపాటలందు శ్రద్ధకలవారు, స్నేహాభిలాషులు. తొల్లింట రణశూరులు, క్రూరులు నైయుండి రఁట. విద్య చక్కఁగా వ్యాపించియున్నది. ప్రొటస్టాంటు క్రైస్తవమతస్థులు లూతరన్ విధానము నవలంబించినవారుగ నున్నారు.

కోపన్హేగెన్ నగరము రాజధాని. పరిపాలన లిమిటెడ్ మోనార్కీ. దీనిని Merry Copenhagen అనియందురు. ఇందు సుప్రసిద్ధమగు టివోలీ ఉద్యానవనము కలదు. ఈపురము జీలాండునందు తూర్పుభాగమున నున్నది. ఇట నొకసుప్రసిద్ధమగు విశ్వవిద్యాలయము కలదు. పాశ్చాత్యసంగీతకల, డెన్మార్కు దేశమున నభివృద్ధినంది మంచిస్థితియందుఁ జక్కఁగ వ్యాపించియున్నది. కోపన్హేగెన్ అన వర్తకపురే వని యర్థము. నీకుల కడ్డముగ నిట చాల ఓడల కాల్వలు కలవు. వాణిజ్యాభిలాషయు, వాణిజ్య విద్యయు ప్రజలందు వ్యాపించి యున్నది. ఎల్సినోర్పురము వేఱొకపట్టణము.

డెన్మార్కు దేశమునకు ఐస్లాండు ద్వీపమును అటనే యున్న ఫారోయీయా ద్వీపములును జెందియున్నవి. ప్రభుత్వము సంయుక్తదేశమువంటిది గనే యున్నది. ఫారోయీయాద్వీపములన గొఱ్ఱెల దీవులని యర్థము. (ఐస్లాండు, ఫారోయీయా దీవులు చూడుఁడు.) డెన్మార్కు దేశమునందలి ప్రజలను సాముదాయికముగ డేనులని వాడుచున్నారు. జట్లాండు దేశవాసులగు జైడులు ఆత్మగౌరవము, స్వాభిమానము గలవారు. వారి జైడుభాష సంకరము లేనిదని గర్వముగ నుడువుచుందురు. (ఐరోపాఖండము చూడుఁడు.)

డెనియస్— క్రైస్తవనామములుచూడుడు దీనికి Denis అనియు, Dennis అనియు, Denys అనియు రూపాంతరములు కలవు. గ్రీకు భాషాపదమగు Dionysises యొక్కవిభాషా రూపాంతరములు. ఫ్రాన్సు దేశమున సెంటు డేనిసు Patron Saint గ గౌరవింపఁ బడుచున్నాఁడు.

డెన్యూబియన్ప్రావిన్సు— ఐరోపాఖండములోని బాల్కనుస్టేటు. దీనిని రూమేనియా యనుచున్నారు. (రూమేనియాస్టేటు, బాల్కను స్టేట్సు చూడుఁడు.)

డెన్యూబునది— ఐరోపాఖండపు గొప్ప నదులలో నొకటి. రెండువేలమైళ్ళ పొడవు 300000 చతురపు మైళ్ళ వైశాల్యముయొక్క నీటిని ప్రవహించునది. రైనునదికి సమీపముననే జర్మనీ బ్లాకుఫారెస్టునందు జన్మించి, వూర్టెంబూర్గు, బవేరియాల గుండా నడచి, వియన్నా నగరము గడచి, హంగేరీదేశము ప్రవేశించుచో వఱదల కాస్పద మనిపించుకొని బూడాపెస్టు నగరమునుండి యరిగెడిని. ఇచటి యీనది వఱదలనుండి ఒకమండలము నివాసమున కనర్హమై యున్నదఁట. విల్లో వృక్షములు దక్క నేవియు నుండవఁట.

బూడాపెస్టుండాఁటినపిదప యుగోస్లావియా గుండా ప్రవహించుచు బెల్గ్రేడుపురము గడచి బాల్కనుపర్వతములు, కార్పేతియనుపర్వతముల నడుమ నిఱుకునందున్న సుప్రసిద్ధమగు ఐరన్గేటుమార్గముగుండా (ఐరన్ గేటుచూడుడు) అవ్వలి కరిగి రూమేనియా, బల్గేరియాల సరిహద్దున నడచుచు, కడకొక గొప్పడెల్టా పెంచి, దానిగుండా బ్లాక్సీలో సంగమించును.

డాన్యూబునం దనేకోపనదులు సంగమించును. మఱియు లోఁతైన నది. కాన పెద్దయోడలు పోవ నగును. ఇది అన్ని దేశములవారికిని సాముదాయికముగ ఇంటర్నేషనల్ కమిషనువారి యధికారమునందుంచఁబడిన నది. వారే దీనిగట్లను కాపాడుట, ఐరన్ గేట్సు లోతుగ మంచిస్థితియందుంచుట, మొదలగు కార్యములను నిర్వహించుచున్నారు. వీరే ఐస్ బ్రేకింగు స్టీమర్సుచే నదిని మంచిస్థితియం దుంచుట, వఱదలనుండి ప్రక్క దేశములం గాపాడుట మొదలగు కార్యముల నిర్వహింతురు.

ఇది పాఱు దేశములవారి కీనది గొప్పప్రయో

ణములమార్గమై యున్నది. వర్తకముల కాధార మార్గము. దీనిని కాలువలగుండా మెయిన్‌నది, రైను నదులతోఁ గలిపియున్నారు.

డెఫిషియన్సీ- (వాణిజ్యసంబంధపరిభాషా పదము) దీనిని డెఫీషన్సీ యనియు వాడుచుందురు. Deficiency- తఱుఁగుదల యని యర్థము. ఎండవేఁడిమికి తఱుఁగుదల. ఆవిరియై యెగిరిపోవుటవలన తఱుఁగుదల. కర్పూరము మొదలగునవి, గాలికి తఱుఁగునట్టి తఱుఁగు మొదలగునవి. బాంకికి ప్రభుత్వ తాదాతుగ నడచు చేబదుళ్ళకు Deficiency Bills అనెదరు.

డెబిట్— (వాణిజ్య సంబంధ పరిభాషా పదము) Debit- కర్చు వ్రాసినపద్దులకు Debit అనియెదరు. ఆసొమ్ము ఎవరిపేరున కర్చు వ్రాయఁబడినదో వారివలన తిరిగి ధనము, లేక సరకులు, లేక వేఱువిధమగు ప్రతిఫలము రావలసి యుండునని భావము. ఒకరు తనకు పంపిన సరకులందుండిన లోపములు, నష్ట కారణమైన అపాయ ప్రమాదాది భంగములను వివరించుచు, అందునకుఁగాను ఇంత సొమ్మును మినహాయించు నటుల వ్రాసిన పత్రమునకు Debit Note అనియెదరు.

డెమనాలోజీ (Demonology)—పిశాచములు కలవని కొందఱు విశ్వసింపరు; కొందఱు విశ్వసింతురు. విశ్వసింపనివారు తాము విద్యాధికులమని యనుకొందురు. విశ్వసించినవారు తాము పరిశీలకుల మనియు నన్యులు మతమే అక్కఱలేనివా రనియు నందురు. ఎవ రెట్లనుకొనినను వేర్వేఱు పాశ్చాత్య దేశములందు వేర్వేఱు గ్రంథములు పిశాచములంగూర్చినవి కానఁగనగుచునే యున్నవి. ఆంగ్లదేశమున డెమనాలోజీ గ్రంథములు కలవు.

డెమొక్రేట్ (Democrate Party)—అమెరికాసంయుక్తరాష్ట్రపు ముఖ్యపార్టీలలో నొకటి. ప్రసిద్ధులగు వుడ్రో విల్సన్ మహాశయుఁడును, రూజువెల్టు మహాశయుఁడును ఈ పార్టీనాయకులు.

డెమోగ్రఫీ (Demography) — ముఖ్యములు సాంఘికములు Vital & Social నగు సంఖ్యములంగూర్చిన కల.

ఆరోగ్యము (Health or Sanitation) రోగములు, జననమరణములు మొదలగు ముఖ్యాంశముల Statistics స్థితిగల అంకెలు తెలుపుట, పరిశీలించుటంగూర్చిన శాస్త్రము.

డెమోటిక్కులిపి— హియిరోగ్లిఫిక్ లిపి చూడుఁడు.

డెరిలిక్టు— (వాణిజ్యసంబంధ పరిభాషా పదము) Derelict-:మొనకబట్టుట మొదలగు ఆపదలవలన నౌకగ్లిచేవదలివేయఁబడినయోడ.

డెరిక్కు (లేక) డెరిక్కు— క్రైస్తవ నామములు చూడుఁడు. Derrick అనియు, Derek అనియు రెండు రూపములు గల పదము. ట్యూటానిక్పదము Peoples wealth అనియర్థము.

డెర్బీ గుఱ్ఱపుపందెములు— డెర్బీ ఇంగ్లాండునందు ఎప్సమ్ అనుతావునఁగల గుఱ్ఱపుపందెముల ప్రదేశమునకుం బేరు. ఇట ప్రపంచమునందు పేర్వడిన గొప్ప గుఱ్ఱపుపందెములపోటీ జరుగుచుండును. పండ్రెండవ ఎరల్ ఆఫ్ డెర్బీ గారివలన క్రీ. శ. ౧౭౮౦ సంవత్సరమున నేర్పఱుపంబడిన పందెము. ఏటేట మే, జూన్ మాసములందు బుధవారముల జరుగుచుండును. ప్రదేశము ఒకటిన్నర మైళ్ళుండును. మూఁడువత్సరముల వయస్సుగల గుఱ్ఱములకు పరుగుపోటీ జరిగెడిని.

డెలివరీ ఆర్డర్ (డెలివరి ఆర్డరు)—(వాణిజ్యసంబంధపరిభాషాపదము) Delivery Order- తనసరకు నింకొకరికి వశపఱచుమని ఎవ్వరిస్వాధీనమున తనసరకు గలదో వారికి వ్రాసినపత్రము.

డెల్టా(Delta)—నదీముఖద్వారముననుండు సారవంతమగు లంకభూమి. ఇది, నది వేర్వేఱు పాయ లగుకొలఁది పాయలనడుమ నుండును. (Rivers చూడుడు.)

డెల్టాభూములు—ఏటిఒండుమట్టి చూ.

డెల్టామెటల్ (లోహము) (Delta metal)-రాగి, జింకు (Zinc) ముఖ్యముగను, ఇనుము మొదలగు కొన్ని ఇతరలోహములు స్వల్పముగను కలిపి చేయఁబడిన లోహము. చాల బలముగ నుండును. అలుపు పట్టదు. తుప్పు పట్టదు. రంగు చెడదు.

డెల్ఫి (సోది) దేవస్థానము(Delphi temple of Cibyle) — గ్రీసుదేశమున ఇటియాకేవుపట్టణమునుండి పదిమైళ్ళదూరమున నొక కొండపై అప్పోలోదేవుని దేవాలయ ముండెను. అం దొకరాతిలో లోఁతైన పగులు కలదు. అద్దానిపై ముక్కాలిపీటపై యోగి నులు కూర్చుండి సోదె చెప్పుచు ప్రవచించు చుండువారు. వారు దెల్పు భవిష్యత్ జ్ఞానము ఆ రాతిరంధ్రముగుండా క్రిందనుండి వెడలుచు ఆయోగినులముఖముగ వెలువడుచుండుననితలం చుచుండువారు. ఇది వెనుకకాలమున గొప్ప ప్రచార మందియుండె నఁట. ఇక్కాలమున పాడుదిబ్బయై తిరుగ త్రవ్వంబడి బయలుదేఱ దీయంబడి పెక్కండ్రచే వింతగఁ జూడంబడు చున్నది.

డెవియోస్కోపు(Devioscope)—The angular Velocity of the Earth నకును, The angular Velosity of the Horizon around the Vertical of any place నకును గల సంబంధమును, మధ్యగలదానిని తెలుపుపరికరము.

డెవిల్సు డజన్ (Devil's Dozen)—పదమూఁడు. జీసస్ క్రీస్తుయొక్క కడపటి భోజనపంక్తియందు పదముగ్గు రుండిరి. అందు జూడాస్ అనువాఁ డుండెను. ఆదురాత్ముఁ డాయ నకు ద్రోహ మొనర్చుటంజేసి క్రైస్తవ సీమ లందు 13-వ సంఖ్య అనర్హమగుట ప్రారంభమ య్యెను. రానురాను ఒకకార్యమునకై ఏర్పడు సంఘమునందు పదముగ్గురుసభ్యు లుంట అశుభ కరమని తలంపఁబడుచుండెను. అదియే బలపడి పన్నెండింటికి డజననియు, తర్వాతిదోషకరమగు సంఖ్య పదమూఁడింటికి Devil's Dozenఅనియు వాడుక కల్గి బలమయ్యెను.

డెసిమస్— క్రైస్తవ నామములు చూ. లాటిన్భాషాపదము. పదియవ యని యర్థము. Decima అని దీని స్త్రీవాచకపదము.

డెసిలియన్ -నామరికల్సు చూడుఁడు.

డెస్మోలోజీ (Desmology) — Desmography చూడుఁడు. Desmotology డెస్మోగ్రాఫీ చూడుఁడు.

డేండీ (డాండీ) నోటు—(వాణిజ్య సంబంధపరిభాషా పదము.) Dandy Note కస్టమ్సు godown నుండి సరకులంగొంపోవుట కీయఁబడు ననుమతిపత్రమునకు తొల్లింటిపేరు.

డే టు డే లోన్సు— (వాణిజ్యసంబంధ పరిభాషా పదము.) Day to day loans రోజువారీ వడ్డీ అప్పులు.

డేటు లైన్ (Date Line)—ఇది 'ఇంటర్ నేషనల్ డేటు లైన్' అనుపదముయొక్క క్లుప్త పఱుపంబడిన రూపము. ఐరోపాదేశముల

అంగీకారముపై నేర్పఱుపంబడినమేరకు 180 డిగ్రీల మెరీడియనుగ కీపే రిడంబడినది. ఇది భావింపఁబడినరేఖ యని వేఱుగ వ్రాయ నక్కఱలేదు.

ఈ డేటులైనుపై అర్ధరాత్రికాలమునం దొకే వారము గానోవు. (ఈలెక్క ఉత్తరధ్రువము నుండి దక్షిణధ్రువమువరకు ననియెఱుంగునది.) ఒకవేళ నది పదునేనవ తేది (Date) అను కొనినచో 0° డిగ్రీపై నున్న గ్రీనిచ్చి (ఇంగ్లాండుదేశపు లండనునగరు పరిసరస్థలము) నక్షత్రశాలకడ అపరాహ్ణముగ నుండెడిని. కాన డేటులైనునుండి గ్రీనిచ్చివఱకుంగల ౧౮౦ డిగ్రీలప్రదేశమునకుంగల దూరపువిలువ పన్నెండు డింగ్లీషు గంటలకాలముగ తేలుచున్నది. ఇట్లనుతటి డిగ్రీప్రదేశమునకు (12X60=720 ÷180=4) నాలుగు మినిట్ల కాల మనియు తేలుచున్నది.

ఈ సందర్భమున డేటులైనుపై ఉత్తరదక్షిణ ధ్రువములనడుమగ ఉత్తరాభిముఖుఁడై నిలిచి యున్న ఒకనికి ఒకవైపు పదునేనవ తేది (Date) యనియు, వేఱొకవైపు పదునాఱవ తేదియనియు తేలుచున్నది. కాన నీసరిహద్దురేఖయగు 180 డిగ్రీలరేఖకు డేటులైను (Date line) అని పేరయ్యెను.

ఇందు ౧౮౦ డిగ్రీరేఖయనిన ఆ మెరిడియన అని భావము.

డేనియల్ (Daniel)- హీబ్రూనామము. ఇందునుండి కలిగిన ముద్దుపేళ్లు Dan, Danny. దేవునివలన నియమింపఁబడిన న్యాయపాలకుఁడని యర్థము. క్రైస్తవ నామములు చూడుఁడు. Daniel for Judgment అని ఆంగ్లలోకోక్తిగ న్యాయమును నిష్పక్షపాతముగఁ దెల్పు వారింగూర్చి వాడుచున్నారు.

డేబా (శాఖ) క్షత్రియులు-పరిమార క్షత్రియులు చూడుఁడు.

డేమ్డుపా ట్రూల్ (Damdupat Rule)- బాకీ అసలున్నమలను వసూలుపఱచుటయందు అసలుకన్న వడ్డీ ఎక్కువ కాఁగూడ దనుపద్ధతి. ఇది ఆంగ్లభాషయందలి ఉక్తి.

డేయిజమ్ (Deism)-"దేవుఁడు కలఁడు గాని ఆయన ఔన్నత్యమహిమ లెవ్వరికిని ఆయన తెలుపలేదు కాన దేవుని మహిమలం గూర్చియు ఆయన జ్ఞానముం గూర్చియు ఎవ్వ రేమి చెప్పినను నమ్మఁదగినది కాదు" అనుమతసిద్ధాంతము.

వీరు తమబుద్ధికిఁ దోఁచినంత సకారణము నేని నమ్మెదరు. కాని కార్యకారణవిహీన మగు మనోగోచరమగు దైవజ్ఞానమును నమ్మరు.

ఈమతస్థు లింగ్లాండునందు క్రైస్తవులలో నున్నారని వినుచున్నారము.

డేవిడ్— క్రైస్తవనామములుచూడుఁడు David, Devan పదసంబంధము. హీబ్రూ పదము. పెక్కుమందిరాజుల కీపే రుండెనట. Beloved అనియర్థము. దీనినుండి కలిగిన ముద్దు పేరులు Deva, Devy.

డేవిడ్సు సో(David's Sow లేక Drunk as David's Sow)— త్రాగుబోతులంగూర్చిన ఉక్తి. ఎక్కువ త్రాగినవారని భావము. తొల్లి ఇంగ్లాండునందు Hereford అనుచోట David Loyd అనుపేరుగల ఒక Inn Keeper ఉండువాఁడఁట. అతనికడ ఆఱుకాళ్లుగల ఒకపంది యుండెడి దఁట. పెక్కండ్రు దానిని వింతగఁ జూడవచ్చుచుండు రఁట. ఇట్లుండ నాతని భార్య కడుత్రాగుబోతఁట. ఎల్లప్పుడు నొడలెఱుంగక త్రాగియుండెడిదఁట. అతం డామెను వారించి, విసిగియు ఆమె వినవందువఁ గినిసి,

పందింజూడవచ్చినవారిలోనొకనితో తనభార్యం జూచువు నదియే పంది (Sow) అనెనఁట. నాఁ డాదిగ నామెకు 'David's Sow' అని వాడుక గల్గె నఁట. రానురాను త్రాగి యొడలెఱుంగక యుండెడిహీనులను David's Sow అని కాలానుగతముగఁ బ్రసంగింప నారంభించి రఁట. ఇప్పుడు సామెతగ వాడఁబడుచున్న ఉక్తి.

డై ఇన్ ది లాస్టు డిచ్ (Die in the last ditch)— కడవఱకును నిలిచి సాగించుటయేగాని కార్యమును తనక్షేమముకొఱకై నను వదలనను నిశ్చయమునకీ ఉక్తిని వచింతురు. William of Orange నృపతిని బక్కింగ్హామ్ సేనాని వారించి, దేశమునకు రాకున్న ఆపదం దెలుప, నరపాలుఁ డీఉక్తింబల్కి తననిశ్చయ ముం దెల్పెనఁట. అప్రసిద్ధోక్తి సామెతగ పరిణమించెను.

డైనాగ్రాఫీ (Dynagrophy)—ఒక ఇనుప బాటస్థితిని గాని (Condition of a Railway line), ఒకరైలుబండి పరుగు వేగమును గాని (Speed of a running Railway train), లేక ఒకతటి ప్రయాణమున కాలిన రాక్షసిబొగ్గు, నీరును గాని, లెక్కించి తెల్పుట కైన పరికరమునకు డైనాగ్రాఫ్ అనియు, ఈవిధానవిద్యకు డైనాగ్రాఫీ అనియుం బేరులు.

డైనామిజమ్ (Dynamism)— ప్రపంచమందలి ప్రతివస్తువునఁగూడ నేదోయొకగుణము, నేదోయొకశక్తియుఁ గలదనునమ్మకము.

డైనామీటరు (Dynameter)—ఒక Telescope నందలి Magnifying Power కకిని కొలుచు పరికరము.


డైనామైట్— క్రీ. వె. ౧౮౬౭ సంll లో నోబెల్ అనుమహాశయుఁడు దీనింగనిపెట్టె నఁట. గండశిలలందు రంధ్రములు వేచి డైనమైటు కుక్కి, కాల్చి, ఱాళ్ళను బేల్చు చున్నారు. నోబెల్ పరిశీలకుఁడు రసాయనశాస్త్రవేత్త.

డైనామైటిజమ్ (Dynamitism)—ఆయుధములంజూపి వెఱపించి బలాత్కారముగ తనపని నెఱవుకొొన వలయునను నమ్మకము. తనభుజబలముననే ఎల్లకార్యములు నెఱవేర్ప నగు నను నమ్మకము. జర్మను భాషయందు Dynamis=Power (బలము) ite అనునది Chemical suffix.

డైనామో (Dynamo) బలమైన Magnetic Poles మధ్యగా నొక Conductor ను జరవుచుండుటవలన Mechanical Energy ని ఎలక్ట్రికల్ ఎనర్జీగా మార్చు యంత్రమునకు డైనామో యనియెదరు. ఇది Dynamo Electric Machine అనుపదములయొక్క కుప్తపఱుపఁబడినరూపమే. దీనిని Michael Faraday అను మహాశయుఁడు కనిపెట్టెను. ఆయన బ్రిటిషుదేశమున క్రీ. వె. ౧౭౯౧-౧౮౬౭ కాలమున జీవించి యుండిన వాఁడు.

ఈతఁడు ఒక Coil of wire గుండా బలమగుమెగ్నెటును రాపాడించుతఱిఆతీఁగయందు Electric current induce అగుచుండుటం గనిపెట్టెను. ఇంకను ఆయన పరిశీలించి తీఁగ కదలకుండ మెగ్నెటు కదలుచుండినను, లేక మెగ్నెటు కదలకుండ తీఁగ కదలుచుండినను ఒకటే అనికూడఁ గన్గొనెను. ఇదియే డైనామో తంత్రమునకు ప్రధాన మూలసూత్రముగ నెన్నఁబడు చున్నది.

మెగ్నెటుశరీరముగుండా తీఁగనురాపాడించు తఱి గల్గు Current నం దొకచిత్రము కలదు. Current induce అగుచో కొంతసేపు ఒక దెస కేగుచు Current క్షీణించి తగ్గుచుండును. మఱికొంత సేపు వేఱొకదెస కేగుచు Current



డైనామోయందు ఒక **armature revolving in a magnetic field** ఎలక్ట్రిక్ కరెంటును **induce** చేయును. అది **commutator** లో ప్రవహించెడిని. డైరక్టు కరెంటు బ్రష్షులందు గైకొనఁబడి కేబిల్గుండా **distributed through cable.**

బలపడుచు వృద్ధియగుచుండును. ఈ వృద్ధిక్షీణతల కరెంట్లు రెండును ఒకటికొకటి **Contrary Directions** లో నుండెడిని. ఈసందర్భమునకు **Commutator** అనబడు యన్త్ర పరికరమును డైనామోయందమర్చి (q. v) **Alternating Current** లను తీఁగయందు (అనగా **Conductor** తీఁగెయందు) **direct** లేక **Continuous Current** గా మార్పఁ గలుగుచున్నారు.

ఈకండక్టరుతీఁగెను మద్దెలవంటి యాకారముగల **Armature** అను యంత్రభాగమునకుం జుట్టియుంచుదురు. ఇది తిరుగుచుండుటవలన తీఁగ జరుగుచుండును. మఱియుఁ దయారైన**Electric Current** మేగ్నటిక్పోల్సును మఱింత బలపడునట్లు **Magnetized** గా నొనర్చుచుండును. ఈ సందర్భమున నింకొక్క సంగతి వివరింపవలసియున్నది. **Flat coil of many turns** ను వాడినచో **Intensity of the current** అధికమగును. ఇట్లగుటవలన ఒక్కొక్క **Revolution** న కొక్కొక్క **Cycle** మాత్రమే కల్గుచుండుటను మఱవక మనసునం దుంచుకొనవలసి యుండును. **Electric Magnets** ను వాడుటవలన **Intense Magnetic field** ఏర్పడుననియు, **Current** ను వహించు **Coils** ను దానిం జుట్టియుంచుట మిగుల బలకరమనియుం గన్గొనఁబడినది. నిజముగ డైనామోయందు ప్రధానభాగములు **Magnetic field** ను, **armature** ను ఐయున్నవి. ఇందువలన **Pressure and Volume of Current** ముఖ్యముగా తీఁగయొక్క పొడవునైనను అది

తిరుగు రివల్యూషనుల వేగముపైనను Magnet winding పైనను ఆధారపడియుండెడిని. దీనిని Field Magnet System అనెదరు.

డైరక్టుకరెంటుడైనామో లనియు, ఆల్టర్నేటింగు కరెంటుడైనామో లనియు నిక్కాలమున డైనామోలు ద్వివిధముగ నున్నవి. Production of high voltage currents నకు Direct Current Dynamo లను వాడరు. అంతకంటె Alternating Current Dynamo నే వాడుచున్నారు. ఏలయన మిక్కిలి సులువుగ వీటిని Commutator సహాయమున మార్గమునకుందెచ్చి ఉపయోగించుకొన వీలగుచున్నది. ఇట్టితటి Field Magnets నే కదలుచు రాపాడునట్లు డైనామోయొక్క కదలిక భాగములయందమర్చి తీగలనే స్థిరముగ నుండునట్లు ఏర్పఱచుచున్నారు. ఇందువల్ల తీగలు Cramp (Tamper) కావు. Mechanical stree నకు పాల్పడక నిలుచును.

డనామోగ్రాఫ్ అమర్చుటవలన కాగితముపై quantity of force ను రికార్డుచేయుచుండును. రెయిల్వేలయందుEngineనకు ట్రయినునకును నడుమను దీని నమర్చిన Speed pull on the locomotive draw bar, pressure of steam in cylinders స్పష్టపడును. కాన దానింబట్టి యమర్చుకొనుచుండుటకు వీ లగుచుండును.

డైనింగ్ విత్ డ్యూక్ హంఫ్రే (Dining with Duke Humphrey)— భోజనము లేకుండుట కష్టము. తొల్లింటి St. Pauls దేవాలయమున లండను నగరమున ఒకకడనొక Gallery యుండెడిది. దానిపేరు Duke Humphrey's walk. భోజనమువేళ దేవాలయమున ద్రవ్యహీను లట నిరీక్షించుచుండురంట. తక్కినవారు వేఱుతావున భుజించువారంట. దానింబట్టి యీాడు వాడుకలోనికి వచ్చి భోజనము లేకుండుటకు Dining with Duke Humphrey అని వాడుచున్నారు.

డైమండ్ కట్ డైమండ్ (Diamond cut Diamond)— వజ్రము వజ్రముచేతనే తెగును. Like opposing like దీనికి పెక్కువాడుకలు కలవు. దొంగనుబట్ట దొంగయే కావలయు ననియు, కత్తికి కత్తియు, కట్టుకు కట్టియు ననియు అన్యభాషోక్తులు కలవు. సంస్కృతమున "వజ్రం వజ్రేణ భిద్యతే" యని లోకోక్తి గలదు.

డైరెక్టు కలర్సు (Direct colours)— రంగులు చూడుడు.

డైరెక్టు కో రిలేషన్ (Direct Co-relation) — స్టాటిస్టిక్సు చూడుడు.

డైవర్షన్ ఇరిగేషన్— ఇరిగేషన్ చూ.

డొంబిలి తాళము— తాళములు చూ.

డొక్కా సీతమ్మగారు—ఈమె తూర్పుగోదావరీ మండలములోని రామచంద్రపురము తాలూకా మండపేట కాపురస్థురాలు. ఆరామద్రావిడ బ్రాహ్మణులు, వేదాధ్యయన పరులు నగు అనప్పిండి భవానీశంకరుండుగారి జ్యేష్ఠపుత్రిక. రాజోలుతాలూకా అక్విడక్టు గన్నవరం కాపురస్థులు, డొక్కా జోగయ్యగారి ధర్మపత్ని. ఆంధ్రదేశమున పేరెన్నికగన్న అన్నప్రదాత్రి. కీర్తిశేషులగు ఎడ్వర్డు చక్రవర్తిగారి ప్రభుత్వముచే నిరతాన్నప్రదాత్రిగ మెప్పు (సర్టిఫికేటు) నందిన సాధ్వి. శ్రీవారిపట్టాభిషేకమున కాహ్వానింపంబడిన దనుచున్నారు. జీవించియుండినతటి పిఠాపుర సంస్థానమువారు మెచ్చుకొని ఇరువదినాల్గుయకరముల మాగాణి భూమిని ఈమెకు బహుమాన మొసంగి బహూకరించిరి. ఈమె యన్నప్రదానముంగూర్చిన

కథలు వందలకొలందిగఁ గలవందురు. నేఁటికిని అక్కడక్కడగన్నవరమునకు డొక్కా-వారిగన్నవర మని పేరు వాడుకయైయున్నది.

డొనేటిజమ్ (Donatism)—అనర్హులగు మతనాయకులు (బోధకులు) జరపిన మతకార్యములు, సేవలు, (ప్రార్థనలు) నిరర్థకము లనియు, పాపులు మతసంఘసభ్యులుగా నుండరాదనియు నమ్మకసిద్ధాంతము. క్రీ. వె. 311 సంవత్సరమున ఆఫ్రికాఖండమున Donatus అను క్రైస్తవ మత బోధకుఁడు (Numidia కాపురస్థుఁడు) ఈసిద్ధాంతమును ప్రతిపాదించి బోధించినవాఁడు.

డొమినికన్ ప్రజా ప్రభుత్వము— సాన్ డొమింగో చూడుఁడు.

డొమినియన్(రాష్ట్రము) Dominion-రాజ్యము. ఒకరాజకీయమునకు లోఁబడిన ఒక భూభాగము. ఒకేపాలన కలది. (Country Land portions) చూడుఁడు.

డొమినోస్ఆట(Dominoes)**పాచికలు**-ఈయాట 28 కోలటిపలకలు తీర్చిన ముక్కలతో నాడుదురు. ఈముక్కలను మనవారు పాచికలందురు. పాచికలం బొర్లించి పందెమువైచుచు నాడెదరు.

నలచక్రవర్తి పండ్రెండ్లు శనిదోష దినములు రాఁగా పుష్కరునితో పాచికలాడి, తనవిభవమంతయునోడి, ఆపదలపాలాయెననియు, ఆదినములు గడచినకతన ఋతుపర్ణ భూపతి (రాజర్షి) కడ అక్షహృదయ మనువిద్య నభ్యసించి తిరుగఁ దనరాజ్యము నాక్రమించెననియుఁ జెప్పఁబడినది. ఇదిగవ్వలాటం బోలినయాట. రెండుపాచికలతో నాడుదురు. నలుపలకలుగఁ జెక్కఁబడిన పాచికకు నొకవైపు ఆఱు గుఱుతులును, ఒకవైపు నాల్గు గుర్తులును, ఒకవైపు మూఁడు గుర్తులును ఒకవైపు ఒకగుర్తును గల్గియుండెడిని.

డొమిసైల్డు బిల్ ఆఫ్ ఎక్సుచేంజి-(వాణిజ్య సంబంధ పరిభాషాపదము) Domiciled Bill of Exchange ఫలానితావున చెల్లింపఁబడవలెనను నేర్పాటుతో నిచ్చినహుండీ.

డొలోమైట్ (డోలోమైట్-- లోహము. దీనిని ఆంగ్లరసాయనవేత్తలు Double corbonate of magnesium and calcium అనియెదరు. (కార్బొనేట్సు చూడుఁడు.)

డోకెట్ (లేక డాకెట్టు)—(వాణిజ్య సంబంధపరిభాషాపదము) Docket Dock అని క్లుప్తపఱుపఁబడిన అని యర్థము. ఒకచీటి లేక ముఖ్యమగు దస్తావేజును క్లుప్తపఱచి ముఖ్యాంశములు వ్రాయఁబడుట కీపదమును వాడెదరు.

డోల్డ్రమ్సు- ఈక్వేటోరియల్ఖామ్సు చూ.

డోలాపూర్ణమి—(కాముని పౌర్ణమి) ఫాల్గుణశుద్ధ పౌర్ణమి. డోలాపౌర్ణమి యనిన ఉయ్యేల పౌర్ణమియనిభావము. విష్ణుదేవుని ఉయ్యేలయందుంచి ఊపుదురు.

ఈదినము ఉత్తరదేశస్థులకు హోళీ పండుగలోనిది. కాన ఆంధ్రులు కాముని (మన్మథుని) పౌర్ణమి యనియు నందురు. మన్మథదహనచిహ్నముగఁ జేయఁబడునది హోళీ పండుగ (పండుగలు చూడుఁడు).

డోలాహస్తము— హస్తాభినయముచూ. భరతశాస్త్రము చూడుఁడు.

డ్యూకు (Duke) బిరుదము—సంపన్నతగల యైశ్వర్యవంతున కొసంగఁదగిన బిరుదము. ఆంగ్లసీమయం దిది రాజకుటుంబమువారికమరియుండును. రోమనులకాలమున మహాసైన్యాధిపతులగు అజ్ఞాపకులకుండు బిరుదములంట. తరువాతఁ గొంతకాలము Civil and Military ఉద్యోగులకు వాడిరట. ఆంగ్ల సామ్రాజ్యమున నిది బిరుదములలో గొప్పది

డ్యూటీ ఆఫ్ వాటర్ (Duty of water)— ఇరిగేషన్ ఎంజనీరింగునందు వివరింపఁ బడిన యొకగణితపు లెక్క. ఇరిగేషన్ చూడుఁడు.

తడుపంబడు పంటపొలములపరిమితి, వైశాల్యములు, దానిం దడుపుటకగు నీటియొక్క కొలతయును గల సంబంధపు లెక్కకు 'డ్యూటీ ఆఫ్ వాటర్' అనిపేరు.

ఈలెక్క వేర్వేఱు విధములగు భూములం బట్టియు, వానియందు వేయంబడు పంటలం బట్టియు నిర్ణయింపం బడినవలసి యుండును. ఒక క్యూసెక్కు (cusec) నకు ఎంత ప్రదేశము? అని లెక్కింతురు. క్యూసెక్కు అనఁగా ఒక సెకెండుకాలమున ఒక ఘనపుటడుగు (Cubic foot) జలము ప్రవహింప వలసిన పరిమితికి క్యూసెక్కనియెదరు. ఇది ఈలెక్కను గుణించు విధానము.

ఇట్టిగణితవిధానములు మూఁడుకలవు. ఇన్ని మిలియనుల ఘనపుటడుగుల (Cubic feet of water) నీరు ఇంతిపరిమితిగల ప్రదేశపు పొలమును తడుపుటకుం గావలసియుండు నని లెక్కించుట వేఱొకవిధానము.

ఇంకను తడుపఁబడిన నేలయందు ఆ నీరెంతలోఁతునకుఁ దడిపినదో దాని నరసి లెక్కించుట మఱియొక విధానముగఁ జెప్పఁబడినది. హిందూదేశపు ప్రభుత్వవిధానమున సర్వసాధారణముగ క్యూసెక్కువిధాన మాచరణమునం దున్నది. అనఁగా క్యూసెక్కునకింత విస్తీర్ణమని లెక్కింపఁబడుచున్నది.

ఒకయూనిట్ (Unit flow) ప్రవాహమునకు క్యూసెక్కను పరిమితిని పరిభాషాపదముగ వాడుచున్నారు. దీనిం గొలిచి పొలములం దడుపుటకు నీరు పాటింప నమర్చినతూములను తూరలని వాడుచున్నారు.

డ్యూటీస్ (ఎగుమతి దిగుమతి సుంకములు)—వాణిజ్యసంబంధపరిభాషా పదము.

Duties సరకులపై విధింపఁబడు ఎగుమతి దిగుమతి పన్నులు. వీట్లకు custom duties అనియు నందురు. Home productsపై పన్నులకు Excise పన్ను లందురు.

డ్రగిస్ట్రి (Druggistry)— వనౌషధులు, వనమూలికలు, వాట్లగుణములు, వాట్లప్రయోగములం గూర్చిన జ్ఞానము లేక కల.

డ్రగ్సు—ఓషధులు చూడుఁడు.

డ్రాచ్మా (Drachma)— వెండినాణెము. గ్రీకుదేశమున వాడుకయం దుండినది. కేలిఫ్ హారూను అల్ రషీదు ప్రభుత్వకాలమున, ఆయన రాజ్యమునవాడుకయందుండినట్లు అరేబియన్ నైట్సు కథలందు చెప్పఁబడినది. బంగారు డ్రాచ్మా నాణెములుకూడ నుండినట్లు తెలియుచున్నది.

డ్రాట్సు ఆట (Draughts)—ఇది యిద్దరాడు నాట. చతురంగమువంటిది. అఱువదినాల్గుగడుల పలకపై నలుపు తెలుపు రంగుల ఆటకాయలు పండ్రెండుపండ్రెండుగ ఇరుబలము లేర్పడి యాడుదురు. ఎదుటి బలపుటాట కాయకు నవ్వల నొకకాళీగది యుండినచో తన కాయ నెదుటికాయకడ నెదుట నుండెనేని, దానిందాఁటి యవ్వలికాళీగదికి లంఘించినంత, నది ముందునకును వెనుకకును ప్రక్కలకుం గూడ నడువఁదగినకాయ యగును. ఎదుటి కకుకుం జెంది దాఁటఁబడిన కాయ చచ్చును. తప్పుగ నాట యాడిన ఓడిన లెంచఁబడుదురు.

డ్రాన్ బాండ్సు (Drawn Bonds)— (వాణిజ్యసంబంధపరిభాషా పదము) ఒక విధమగు అప్పుపత్రములు. వీట్ల సందర్భమున

కొన్నాళ్ల కొకతడి లాటరీవేయుచు తేలినవారి సొమ్మిచ్చివేయుచుందురు. ఇచ్చివేసిన పిదః వడ్డి నీయరు.

డ్రాప్సు (Drops)— **Irrigation** పంట కాల్వల **Engineering** నందు చెప్పఁబడిన యొకనిర్మాణమునకు పేరు. (ఇరిగేషన్ చూ.)

పంటకాల్వలను నిర్మించుటయందు కాల్వ ప్రారంభస్థలమునుండియు కాల్వకడదనుక పొడవునను భూమియొక్క నిమ్నోన్నతపరిస్థితుల నుండియు పొలములకు నీరిడునట్టి వీలుచాళ్ల నుండియు, కాలువయందలి జలప్రవాహము చక్కఁగ నడచునటుల కొద్దిగనో గొప్పగనో రానురాను మిక్కిలి పల్లముగ (ఏటవాలు) కాల్వను త్రవ్వి నడుపుచుందురు.

అట్టి నియమితమగు పల్లమునకన్న సహజముగ భూమి పల్లముగనైన తావులందు, కాలువయం దెక్కువపల్లమొనర్పవలసివచ్చెడిని. అట్టితావులందు పంటకాలువయగునేని Drops నిర్మింపఁబడును. పడవలు నడుచుకాల్వయగునేని లాకు (Lock) లను నిర్మించెదరు.

ఈ డ్రాప్సు, ఱాయి సున్నములతోఁగాని, ఇటుకసున్నములతోఁగాని నిర్మించుదురు. పంటకాలువ పొడవునను నిట్టి వెన్నియైన నుండవచ్చును.

నిజముగ నీడ్రాప్సు జలప్రవాహమున కడ్డముగ నిర్మింపఁబడు నడ్డుగోడయైయుండును. దాని కొకప్రక్క (Upstream side) ప్రవాహపు ఎత్తుమట్టమును, రెండవప్రక్క దిగువమట్టమును స్పృశించుచుండెడిని.

ఈ యడ్డుగోడకు రెండుకొనలందు రక్షణకుఁగాను **Wings** నిర్మింపఁబడి, దిగువప్రక్కను అవసరమగుతడి **Apron** నిర్మింపఁబడును. (ఏప్రిన్ చూడుఁడు.)

డ్రాఫ్టు (Draft)—(వాణిజ్యసంబంధపరిభాషాపదము) **Draft**— హుండీ. ఇంతసొమ్ము ఇమ్మని వ్రాయబడినపత్రము. అప్పుగా ఎక్కువసొమ్ము నాహుకొనుటకు **Over Draft** అనియు నందురు.

డ్రాబేక్ మనీ (Drawback money)—(వాణిజ్యసంబంధపరిభాషాపదము) **Customs** కిచెరియం దెగుమతిసరకులపై చెల్లింపఁబడిన సుంకమునం దేకారణముననో హెచ్చుసొమ్ము చెల్లింపఁబడనేని ఆహెచ్చుసొమ్ము సరకులయజమానికి (ఎగుమతిచేసినవారు) తిరిగి యిచ్చివేయఁబడుసొమ్ము.

డ్రాయీ (Drawee)— వాణిజ్యసంబంధపరిభాషాపదము. ఎవ్వరిపైన హుండీనిచ్చునో అతనిపేరు. దానిపై నాతఁడంగీకారపు సంతకము చేసినపదప దానిసొమ్మిచ్చుటకు బాధ్యుడగును. దస్కతు చేసినతోడనే ఆతనిని **Acceptor** అనియెదరు. హుండీ యిచ్చి (అమ్మిన) వర్తకునకు **Drawer** అనిపేరు. హుండీ చెల్లింపబడక యినచో (Dishonoured) నా **Drawer** వర్తకుఁడే హుండీకొనినవారికి పూర్తిసొమ్ము (తిరుగ) ఇచ్చుకొనవలసియుండెడిని.

డ్రిఫ్టు (Drift)— సముద్రమునందలి నీటి ప్రవాహము. సముద్రప్రవాహములు **Ocean Currents** చూడుఁడు.

డ్రీయామిస్ట్రీ (Dreamistry)—స్వప్నములఫలముల నెఱుంగుకల.

డ్రూయిడులు (Druids)— వీరు గాలునందు సెల్టుజాతివారికి గురువులుగ నుండిరి. బ్రిటన్, ఐర్లాండులందుఁగూడ నుండినట్లు గానరగును. శిష్యుల నీతిప్రవర్తనములు, మతభక్తిం బరిశీలించువారుగ నుండిరఁట. దేవానది(ఇప్పటి డీ) వీరి పవిత్రనది. ఓకువృక్షము వీరికి పవిత్రము.

ఆతోఁటలందు వీరి ప్రార్థనస్థానము లుండునవి. వీరిప్పుడు గానరారు.

డ్రూయిడుస్సు—వీరు ఇంగ్లాండు, వేల్సు దేశములందు మధ్యకాలములం దుండిరఁట. డ్రూయిడ్పదము సంస్కృతభాషయందలి దేవపదజన్యమో లేక దానివికారపదమో యనియు, వీరికి వేల్సుదేశమునందలి డ్వే(తొల్లింటిదేవ) నదీజలములు పవిత్రవంతము లనియు, నిప్పుడు స్టోన్హేంజి అనంబడుచున్న తావు వారి దేవస్థానమై యుండెననియుం జెప్పఁబడినది. వీరిని క్రైస్తవు లుండనీయ లేదఁట. ఇక్కాలమున నామతస్థు లెచ్చటం గానరారు.

డ్రెయినేజి ప్రవాహములు—నదులు, కొండకాల్వలు, వాఁగులు మొదలగు నైసర్గికప్రవాహములు. అక్వెడక్టుచూడుఁడు.

డ్రెస్డెన్ చైనాసామాను—ఇది చాల సొగసుగా నుండు చైనా మట్టి సామాను. క్రీ. వె. ౧౭౦౦ సంవత్సరమున J. F. Bottger అనునాయన దీని రహస్యములం గనిపెట్టి డ్రెస్డెన్ పురమున రాయల్ ఫేక్టోరీలోఁ జేయఁబడనేర్పాటునంది, పిదప ౧౭౧౦లో Meissen పురమునకు మార్పఁబడెను. ఈచైనాసామానులు చక్కని నునుపుగ నాజూకుగ నుండు రంగులు. విన్నాణములొల్కు నమరికకుఁ బేరందినవి.

డెస్మోగ్రాఫీ (Desmography)—శరీరమందలి "Ligaments and sinews" గూర్చిన కళకు Desmography అని పేరు.

అందుTough ligaments and sinews (అనఁగా ఎముకలం గూర్చిపట్టి యుంచునవి) గూర్చిన కళకు Desmology అని పేరు.

ఇట్లను dissecting చేయుట పరీక్షకొఱకు కోయుటం గూర్చిన విద్యకు desmotomy అనిపేరు.

ఢంకారకుల గోత్రము—ఠంకారకులముచూడుఁడు.

ఢంకితాళము—తాళములు చూడుఁడు.

ఢక్కా జిల్లా—ఢక్కాపట్టణము ప్రధానస్థానము. (బంగాళాదేశము చూడుఁడు.)

ఢాకినీ క్షేత్రము—పూనాపట్టణమునకు వాయవ్యదిశగా సహ్యాద్రిపర్వతములందు భీమానదీజన్మస్థానముకడ భీమశంకరదేవస్థానము. ఇట భీమశంకర శివలింగము, ద్వాదశమహాలింగములలో నొకటి యని శివపురాణము ౧-౩౮, ౪౦ యందుఁ బ్రశంసింపఁ బడినది. మఱియు నందే ఢాకినీక్షేత్రము సహ్యాద్రియందుఁ గలదని చెప్పఁబడినది.


ఢాకోర్జీ (రంచోద్రాయి) శ్రీ దేవుఁడు

దేశమునను్న ఢాకోరు గ్రామము సుప్రసిద్ధదేవస్థానము గలది. వైభవోపేతమగు యాత్రాస్థలము. మహారాష్ట్రులకు ఖండోబా, పండరీపుండ్రక్షేత్రము లెట్టివో గుజరాతీలకు డాకోర్జీ అట్టి భక్తిగలతావు. ఘూర్జరులకు మతముఖ్యస్థానము. ఆదిని బోధనుఁడను నొకభక్తుఁడు క్రీ. వె. ౧౧౮౦ ఆప్రాంతముల జీవించియుండెను. శ్రీకృష్ణునిభక్తుఁడుగాన ప్రతిపౌర్ణమికిని ద్వారక కరిగి దేవుని దర్శించుచుండువాఁడఁట. వార్ధక్యము రా నేగుట కష్టమై ద్వారకలోని దేవళమునుండి యొక కృష్ణ విగ్రహమును గొంపోయి తాను వసించు డాకోరు గ్రామమున


దేవళమునఁ బ్రతిష్ఠించెను. ఒకభక్తురాలు తన కర్ణాభరణములను ద్వారకదేవస్థానాధికారుల కావిగ్రహమూల్యముగ దానిం ద్రాసునఁదూఁచి యిచ్చెనని, యాత్రాసు నటం జూపుచుందురు. భక్తు లీదేవుని రంచోడ్రాయి యనిభక్తితో మైమఱచి పిలుచుచుందురు. గొప్పయాత్రాస్థలమై యున్నది.


డాకోర్జీ—బొంబై రాజధానియందు సుప్రసిద్ధమగు శ్రీకృష్ణక్షేత్రము. ద్వారకనుండి, ఇచటి శ్రీకృష్ణవిగ్రహము తేఁబడిన దందురు. గొప్ప దేవస్థానము. దేవాలయములు మొదలగునవి చాల వైభవోపేతములు. అసంఖ్యాకు లగు యాత్రికులు వచ్చుతారు.

ఢాలు— యుద్ధము లందుఁ గత్తులతోఁ బోరవలసినయెడల ఢాలు రక్షణమునకై యెడమచేతను, ఖడ్గము కుడిచేతను నుపయోగింతురు. తొల్లింటికాలము అందు ఢాలు పెక్కుదేశము లందిట్టే రక్షణాయుధముగ వీరులచే వాడఁబడినది.



౧



౨



౩



౪

ఢాలును ఖడ్గమ్ముగ చిన్నముతో భరతదేశమునఁ జేయుచుండిరి. ఇతరదేశములందు వేర్వేఱువిధములుగఁ జేయునాచారము కలదు. లోహములతోను కఱ్ఱతోను, పేప బెత్తములతోను అల్లి పైనితోలు గప్పియుఁ జేయుచుండెడివారఁట.



౫


౬


౭


౮

భరతదేశపుయుద్ధవీరులే గాక రోమనులు, కెల్టికు జాతులవారు, స్విజర్లాండు దేశసులు, ఆస్ట్రియా దేశస్థులు, స్కాట్లాండు దేశస్థులు, ఆస్ట్రేలియా దేశస్థులు మఱియు ననేకదేశస్థులు తురుష్కులు, ఫిరంగులు వ్యాపకముగా పూర్వము వీటిని దఱచుగ వాడుచుండిరి.


౯

వేర్వేఱు దేశములందు వాడఁబడిన ఢాలుగూపములు (ఆకారములు) కొన్ని యిచటఁ జూపఁబడినవి.

ఢోల్పూరుసంస్థానము— ఇండియా దేశములోని రాజపుటానా ఏజన్సీయందలి బ్రిటీషుసంరక్షిత సంస్థానము లిరువదింటిలోనొకటి. (రాజపుటానా ఏజన్సీ చూడుఁడు) ఢోల్పూరు రాజధాని.

తంగన దేశము, (హాటకదేశము, లడకు దేశము)-కాశ్మీరరాజ్యమునకుం జెంది యిప్పుడు లడక్కని పిలువం బడుచున్న సీమ. లే పుర మిప్పటిరాజధాని లేక ప్రధాన పురము.

తంగేటిచెట్టు— తంగేటిచెట్టును తంగెడిచెట్టనుటయుం గలదు. కొండలు తంగేడుచెట్టందురు. ఇది చిన్నతంగేడనియు, పెద్దతంగేడనియు, కొండతంగేడనియు, నేలతంగేడనియు నాల్గు భేదములు గలజాతి. తంగేటికి వైద్యగుణాతిశయము మెండు. లా. **Cassia auriculata.** ఆంగ్ల. **Janner's cassia.**

తంగేడు, అడవిచెట్టు. పచ్చనిపూవులం బూచునది. దీని చిగురాకులు, పూవులు, కాయలు, మాని చెక్క, విత్తులు చూర్ణము గను, రసముగను, కషాయముగను వాడుదురు. చలవ, మేహశాంతి జేసి అతిమూత్రమునాపు ననియు, కఫము, గ్రహణి, ప్రమేహము, మధుమేహము, రక్తగ్రహణి, రక్తాతిసారము, తలనొప్పి, నేత్రరోగములు నివారించు ననియు, వింశతి (ఇరువది) మేహముల శమింపజేసి ధాతువృద్ధి, వీర్యవృద్ధి గల్గించు ననియు చెప్పఁబడినది. సప్తేంద్రియమును కుదుర్చు నందురు.

తంగేటి పూవుల రేకులను నీడ నెండించి చూర్ణించి కషాయమున దీనిని పాలు శర్కరలం జేర్చి త్రావిన పై గుణములను జక్కఁ జేయు నందురు. దేహపుష్టింగల్గించుననియు,వాతదోషమును, శోషను, పైత్యోద్రేకమును నడంచు ననియు, నించుక గురుత్వముగ నుండి అగ్ని మాంద్యముఁ జేయు ననియుం జెప్పఁబడినది. తంగేటికాయలను లేఁతపరువున కూరగఁ జేతు రనియు, అది పైఅన్నిగుణములకుందోడు క్రిమి రోగమును, మూలవ్యాధినిగూడ శమింపఁజేయు ననియు,తంగేటిబంక రక్తగ్రహణిని, మధుమేహ బహుమూత్రములపైఁ జక్కఁగ బనిచేయు ననియు నందురు.

నేలతంగేటిని లాటిన్ భాషయందు Cassia lanceolata అనియు, Cassia obovata అనియు, ఆం. Country senna అనియు పేళ్లు. సంస్కృతమున హేమపుష్పమందురు. కొందఱు స్వర్ణపత్రి యనిరి కాని యది సునాముఖియాకు పేరు. ఇంక గొందఱు కళ్యాణియనిరి గాని యది నైఘంటికము కానేరదు. దీని వేళ్లు, ఆకు మిక్కలి వేడిచేసి విరేచనముం గల్గించును. త్రిదోషములను హరించు నని చెప్పఁబడినది. కొందఱు ఋషులనుపానభేదముచే సమస్తరోగ నివారణ కల్గింపనగు ననిచెప్పిరి.

సుప్రసిద్ధాంధ్ర వైద్యవిద్యా విశారదుండగు యర్రా వెంకటస్వామినాయుఁడుగా రీనేలతంగేటింగూర్చి తనపరిశీలనలకుం బిదప నీక్రింద వివరించిన సంగతులు వెల్లడించెను. దీని సమూలము నీడ నెండించిన చూర్ణ మఱువది దినము లుదయమునసనే పుచ్చుకొను చుండవలసినది. (పదిచిన్నముల మోతాదు)

౧ తేనెతోఁ బుచ్చుకొనుచుండిన శరీర బలము గల్గును.

౨ పంచదారతోఁబుచ్చుకొనుచుండిన జ్వరములు మాని నీరసము నివారణమగును.

౩ పటికపంచదారతోఁ బుచ్చుకొనుచుండిన కీళ్ళనొప్పులు మాని బలము గల్గును.

౪ ప్రాంతబెల్లముతోఁ బుచ్చుకొనుచుండిన కడుపులోనిమలదోషము నివర్తియై శుభ్రపడును.

౫ ఆవునేతితోఁబుచ్చుకొనుచుండినను, ఆవునెయ్యి,పంచదారలతోఁ బుచ్చుకొనుచుండినను ఆరోగ్యము స్థిరపడఁజేయును.

౬ ఆవువెన్నతో పుచ్చుకొనుచుండిన స్త్రీల కెండిపోయినగుండెలు తిరిగి పుష్టిజెందును.

౭ పెరుగుతో బుచ్చుకొనుచుండిన విషదోషము లంటక మచ్చలు, తామర మొదలగు చర్మరోగములు నిర్మూల మగును.

౮ పాలమీఁగడతోఁ బుచ్చుకొనుచుండిన గర్భస్థ మలదోష మడంగి విషదోషబాధ లేకుండఁజేయును.

౯ ఆవుపాలతోఁ బుచ్చుకొనుచుండిన దేహకాంతి గల్గి యెక్కు వగును.

౧౦ గొఱ్ఱెపాలతోఁ బుచ్చుకొను చుండిన రతియందు బలశాలి,బహువీర్యవంతుఁడునగును.

౧౧ లేడిపాలతోఁ బుచ్చుకొనుచుండిన బలశాలియగును. అలసట గలుగకుండును.

౧౨ ఒంటెపాలతోఁ బుచ్చుకొనుచుండిన సంతోషచిత్తము గల్గియుండును.

౧౩ ఖర్జూరపుకాయతోఁ బుచ్చుకొనుచుండిన నోటికి సహితవు, దుర్గంధము కలుగదు.

౧౪ ఖర్జూరపుపండుతోఁ బుచ్చుకొనుచుండిన క్షుత్పిపాసలు బాధింపవంతేగా బలశాలి యగును.

౧౫ దానిమ్మపండ్లరసముతోఁ బుచ్చుకొనుచుండిన రొమ్మునొప్పిమాని సుఖసంతోషముల నుండును.

౧౬ నారదబ్బపండ్లరసముతోఁ బుచ్చుకొనుచుండిన కఫము హరించి, జీర్ణశక్తి యధికమై, ఆఁకలి గలిగి రొమ్ము చులకన యగును.

౧౭ గుంటకలగరాకురసముతోఁ బుచ్చుకొనుచుండినఁ దలవెండ్రుకలు నెఱియక బలశాలిగ నుండును.

౧౮ పాలు, అరఁటిపండ్లతోఁ బుచ్చుకొనుచుండిన దృష్టి బలపడి నేత్రములు శుభ్రపడును.

౧౯ అల్లపురసముతోఁ బుచ్చుకొనుచుండిన సెగజాడ్యము, తల మాఁడుపట్టిన మంట, అతిమూత్రము, మూత్రద్వారము పెద్ద దగుట, మూత్రకృచ్ఛ్రము మొదలగు రోగము లడంగి నేత్రదృష్టి బలపడి ఆరోగ్యవంతుఁ డగును.

తంజావూరి రఘునాథరాజకవి— ఈ రాజకవిని అచ్యుతేంద్ర రఘునాథ రాజని యనెదరు. తంజావూరు రాజధానిగ దక్షిణదేశమున రాజ్యమేలిన ప్రభువగుట తంజావూరు రఘునాథరా జని వాడుచున్నారు కాని అది వారి యింటిపేరు కానేరదు.

ఈయన అచ్యు పసార్వభౌముని తోడి యల్లుఁడు. ఆయనకు సమకాలికుఁడగుట క్రీ. వె. ౧౫౩౦ తరువాతి కాలపువాఁ డని తోఁచెడిని. గొప్పఅన్నదాన మొనర్చినవాఁడఁట. శ్రీరామభక్తుఁడు. ఈ మహారాజు చేమకూర వేంకటకవిప్రణీతమగు విజయవిలాసమును, సారంగధరచరిత్రమును, కృష్ణాధ్వరివిరచిత నైషధపారిజాతీయమును, సుధీరవాణీ (వారకాంత) సంచిత రామాయణమును గృతి నొందినవాఁడు.

రఘునాథస్వామియుఁ శ్లోకరామాయణమును రచియించెనఁట. సుధీరవాణి యీతనికి ప్రియభోగినియఁట. మక్కువపడి దానినే తాను సామ్రాజ్యమునఁ దనిగ రచించెనఁట. రఘునాథరాజు భావనాశక్తి, కల్పనాశక్తి, చమత్కారయుక్తములు. హాస్యరసోక్తులం దీతఁడు జాణ. స్త్రీలోలుఁ డనియు, భోగాసక్తచిత్తుఁ డనియు నీతనిఁ గొంద ఱనెదరు.

ఈ మహారాజు కుంభకోణమునఁ బ్రసిద్ధిచెందియున్నట్టి రామస్వామి దేవస్థానముం గట్టించి, ప్రతిష్ఠచేసినవాఁడు. ఇంకను మన్నారుగుడి, విజయరాఘవపురము, శ్రీముష్ణము, శ్రీరంగము, శ్రీరామసేతువులందు శ్రీరామాలయము లంగట్టించి ప్రతిష్ఠించిన శ్రీరామభక్తుఁడు. గొప్ప పరాక్రమశాలి. విద్వాంసుఁడు.

తంజావూరు— దక్షిణదేశమున తంజావూరు సుప్రసిద్ధనగరము. ఇది యాంధ్రులచేఁ గొంతకాలము పాలింపఁబడుట నీపురమున నాంధ్రభాష వ్యాపించియుంట గాన నగును. ఇది తొల్లింట తంజాసురుఁ డనువాని నివాసమై యుంట తంజావూ రనఁబరఁగినది. కావేరీనదీతీరము. ఈ ప్రాంతమును "దక్షిణదేశపు కోనసీను"యని వాడుదురు. కావేరీనది డెల్టాభూమి. పంటకాలువ లన్నిదిశలందు విరివిగా గలవు.

ఈ ప్రాంతదేశ మేలిన చోళరాజుల కడపటి రాజధాని. పిదప విజయనగర సామ్రాజ్యపు నాయకుల పరిపాలనక్రిందికిం జేరెను. క్రీ॥ వె॥ ౧౬౫౬-౧౬౭౫ ల నడుమ మహారాష్ట్రులపాలనకు లోనయ్యెను. ౧౭౭౯ సం॥లో బ్రిటీషురక్షకసంస్థానమై ౧౮౫౫ లో కడపటి

శివాజీ యనంబడినభూపతి మరణించినకతన బ్రిటీషురాజ్యమునకుం జేరిపోయెను.

అన్ని కాలములందు తంజావూరు విద్యలకు, చేతిపనులకు, గానమునకు, కలలకు విశారదత్వము వహించినదని ప్రతీతి కలదు. తొల్లింటి యాంధ్ర పరిపాలకులనాటి 'సరస్వతీ మహల్' పుస్తకభాండాగారము సుప్రసిద్ధము.

ఇచటఁ గనఁదగినది రాజనగరు మాత్రమే గాక, దేవాలయములును సుప్రసిద్ధములు. అందు బృహదీశ్వరుని శివాలయము మిగులఁ బేరందినది. దీనికి రెం డావరణలు కలవు. బహిః ప్రాకారము ౨౫౦ అడుగుల చతురము కలది. లోనిప్రాకారము ౫౦౦అడుగులుపొడవు,౨౫౦ అడుగులు వెడలుపు గలది. ఇందు బృహదీశ్వరాలయ మున్నది.

బృహదీశ్వరాలయము సుందరమైన దని లోకప్రసిద్ధి నందినది. దేవాలయపుభూమిట్టము ౯౬ చతురపుటడుగుల ప్రదేశము. ౨౦౮ అడుగులయెత్తు కలది. దీనిపైనఁగల శిలామయమైన గోళము (డోమ్) చాల పెద్దది. ఏక శిలారచితము. దీని నటకుం జేర్ప నైదు మైళ్ళ పొడవుమార్గము గట్టుపోసి దానిపై నీడ్చుచుఁ గొంపోయి యటకుం జేర్చిరని ప్రతీతి కలదు. గుడిమీఁద శివలీలలవిగ్రహములును, గోపురము మీఁద విష్ణులీలలవిగ్రహములును జతింపం బడినవి. క్రీ. వె. ౧౩౩౦ సంవత్సరప్రాంతమున కాంచీపుర మేలుచుండిన చోళభూపతి ముఖ ద్వారమును నిర్మింపఁ జేసెనఁట.

ఇచటినంది ఱాతితోఁ జెక్కఁబడినది. ౧౬ అడుగుల యెత్తు కలది. ఇది వేఱుమండపమున నుంచఁబడినది. దీనిని నాల్గువందలమైళ్ళ దూరమునుండి యిటకుం దెచ్చిరని యచటివా రనెదరు. ఈ దేవాలయమున కుత్తరముగా సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానము కలదు. దీనిపని కడు సుందరతరమై పనివాండ్రవిశారదత్వముం దెల్పుచుండును. ఈపనితనమును బెక్కండ్రు ఎంజనీర్లు మెచ్చుకొనియున్నారు.

తంజావూరునందు పట్టుతివాచీలు, నగలు, వెండిసామానులు,రాగిపనులు, కొంతవఱకి త్తడి పనులు గానఁగను చుండును. చిత్రకల యిట బాగుగ నున్నదని యందురు. ఇట తొమ్మిది గ్రామములు కలవు. తంజావూరు సోమరిపోతుల సత్రమనునది యేదియో తెలియరాదు.

తంజావూరుఅచ్యుతేంద్రరఘునాథ రాజు వంశావళి—

చెవ్వరాజు—ఈతఁ డాంధ్ర కర్ణాటకరాజ్య ప్రభువుగ రాజ్యముచేసినఅచ్యుత దేవరాయల తోడియల్లుఁ డని విజయవిలాసమునఁజెప్పబడినది.

అచ్యుతరాజు

రఘునాథరాజు — ఈతఁడు విజయ విలాస సారంగధర చరిత్రములను చేమకూర వేంకటరాజకవివలనఁ గృతులందినవాఁడు.

తంజావూరు జిల్లా— అఱవదేశములోనిది. చెన్నపురి రాజధానిం జేరి యున్నది. తొల్లింటి తంజావూరు రాజ్యమునకు రాజధాని. చిత్రకళలు, గానము విశేషముగఁ గలది. వరిపంటకు పేరందినజిల్లా. తంజావూరు ముఖ్య పట్టణము. కుంభకోణము పెద్దపట్టణము. మాయవరము వేఱొకపట్టణము. మన్నారుగుడి, వేదారణ్యము, శ్రీయాలి ఇతరపట్టణములు. నాగపట్టణము రేవు. ట్రాంక్విబాద్ వేఱొక పట్టణము. అరంతాంగి(అర్ధాంగి)క్షేత్రము. మధ్యార్జునము, పాపనాశము ఇతరక్షేత్రములు. జిల్లాయంతటను కావేరిశాఖలు గలవు. తెలుఁగువారు, మహారాష్ట్రులు నిట నధికముగ నున్నారు.

తంజీర్-ఆలీబాబా— తంజీరు పురము మొరాకో (తొల్లింటిమొరాకష్) దేశపు ప్రధాన స్థలము. ఇది సముద్రతీరపు రేవు. ఆఫ్రికాఖండ ములోనిది. ఇంక ఆలీబాబా యనునది ఇట చూడదగినతావులం జూపించు మార్గదర్శికి (Guide) ప్రసిద్ధనామము. ఇదిపరిభాషాపదము వలె వాడంబడుచున్న పదము. ఇది మూర్ జాతి మహమ్మదీయుల దేశము. ఒకప్పు డీదేశపు సుల్తాను పరిపాలన క్రిందనుండి దుష్పరిపాల నము, దుర్దశల ననుభవించి యుండిన దేశము. ఆనాటి రాజభవనము 'కస్బా' యనంబడుచు తంజీరుపురమున నొకకొండపై నున్నది. దానిని ఆ పురవీధులం జూపు గైడ్లునకు ఆలీబాబా యనెదరు.

ఇట్టి తావులంజూచు ప్రయాణికులం ద్రిప్పు కొనివచ్చుపొగయోడలకు Cruise అని ఐరోపా దేశములందు వాడెదరు. క్రూయిజుఓడ తంజీరు రేవునకుం జేరంగనే ఆలీబాబాలు సిద్ధముగ నుందురు. ఓడయందే రేట్లు కుదుర్చుకొని చూచువారిని వెంటనిడుకొని ఆలీబాబా వీథుల వెంట బజారుగుండా సుల్తాను భవనమునకుం గొంపోయి చూపి తిరుగ నోడకుం జేర్చి తన పైకముం గైకొని పోవును. కస్బాకొండపైనుండి చూచిన, తంజీరురేవు ఓడయే గాక మధ్యధరా సముద్రపు టవ్వలితీరపు ఐరోపా భూములు, స్పానియా దేశపు కొండలు, జిబ్రాల్టరు సైనిక స్థానము మొదలగునవి కన్పించెడిని.

తంటాలమారి గుఱ్ఱమునకు తాటి పట్టె గొరపము— ఉదయమున గుఱ్ఱమునకు మాలీసు చేయుటకని భావము. గొరప మన కుంచె(Brush). ఆంధ్రలోకోక్తి.

తంటెపుచెట్టు (తగిరిసకూరచెట్టు) లా. Cassia-tora. సం. తరటః, తర్వటః. దీనిని తగిరిసకూరచెట్టు లేక తగిరిస చెట్టనియు నందురు. దీనియాకు లేతపరువున కూరచేయుదు రంట. కొందఱు ఋషులు దీనిని చక్రపద్మాటః, చక్రమర్దః, చక్రాహ్వాః, దద్రుఘ్నః, దద్రుఘ్నం, ప్రపున్నాడః, ప్రపున్నాలః, ప్రపున్నాటః అను సంస్కృతనామములంగూడ వాడియున్నారు.

తంటెపు ఆకులందు ఒగట, వెగటు, చేదు, కారపురుచులం గల్గియుండును. పైత్యము న్నద్దే కింపఁజేసి, అగ్నిమాంద్యమును బలపఱచి, శూలలను రేపు దుర్గుణము కలదు. ఉబ్బు, క్షయము, దురదలు, పొక్కులు, మూలవ్యాధి, రక్తపైత్యము, వాతము, విసర్పి దోషముల నడంచు ననియు, తంటెపువిత్తుల చూర్ణము, లేక కషాయమునందు క్షయము, క్రిమిరోగము, కుష్ఠము, దురదలు, వాతదోషము హరించు గుణము కలదనియు, వేఱునందు నిమ్మకాయ రసముతో నూరి పైని రాచుచుండిన తామరను మాన్పుశక్తి గలదనియుం జెప్పంబడినది.

తంటెపుచెట్టు సమూలకషాయము విరేచ నము గల్గించి కఫరోగము, శిల్పకుష్ఠము, శీత పైత్యము, శ్లేష్మవాతముల హరించు ననియు, పిల్లలకు దంతములు వచ్చునపుడు గల్గెడి జ్వర మును నివారించు ననియు, ఆకుపసరు తేనెటీఁగ, కందిరీఁగ, తుమ్మెద మొదలగునవి కుట్టినతావున రాచి రుద్దిన, బాధ మాను ననియు, ఆకులు ఆముదమున వెచ్చజేసి కాచిన ఆమవాతపు నొప్పులు, మేహవాతపునొప్పులు, కీళ్ళనొప్పులు నివారణమగు ననియు, ఆముదమున వెచ్చజేసి నూరి కట్టిన వ్రణములు, ములికిపుండ్లు, మానని మొండిజాతి కురుపులు, మాన్పట్టు ననియు, గడ్డలు అడఁగిపోవుటయో, చీముపట్టి చితుకు టయో జరుగుననియుఁ జెప్పంబడినది.

తండి గోత్రము— జాతుకర్ణ్యగణముచూ.

తండులభక్షణన్యాయము— వండు కొన బద్ధకించి బియ్యమే తినుట కర్థము. సోమరి

పోలుతినముం దెల్పు న్యాయము.

తంతివార్తా యంత్రము (Telegraph)

విద్యుచ్ఛక్తిసాహాయ్యమున తంత్రుల (తీఁగెల) పైనుండి మాటలం దెలుపు యంత్రవిధానమున కాంగ్లమున Electric Telegraph అనియెదరు. ఇందు చుక్కలు, గీతలు (Dots and Dashes) వీటి సమ్మేళనము గుఱుతులై ఆంగ్లాక్షరవితతియు, అంకెలును, కొన్ని గుఱుతులును సంజ్ఞలై వనరెడిని.

వీట్లను చూచి చదువుటవలన నుపయోగించుకొనుట లేదు. విద్యుచ్ఛక్తిమూలమునఁ గలుగు జేయు వీట్లధ్వనులను విని, అక్షరములుగ వ్రాయుచో, వారిని దూరదేశముల నుండి సైతము గ్రహింపఁ గలుగుచున్నారు. దీని నమెరికా సంయుక్తరాష్ట్రముల లోని Massachusetts అనంబడు తావునం బుట్టి మోర్సుపండితుండు (Professor Morse) కనిపెట్టి రచించుటం జేసి యాతని పేరం బరఁగుచు Morse Alphabet అనియును, Morse Telegraph Code అనియును జెప్పఁబడుచున్నది.

అక్షరములు—గుర్తు

A	. —	N
B	— . . .	O
C	— . — .	P
D	— . .	Q
E	.	R
F	. . — .	S
G	— — .	T
H	. . . .	U
I	. .	V
J	. — — —	W
K	— . —	X
L	. — . .	Y
M	— —	Z
		Ch

అంకెలు—గురులు.

1	. — — — —	6	— . . . .
2	. . — — —	7	— — . . .
3	. . . — —	8	— — — . .
4	. . . . —	9	— — — — .
5	. . . . .	0	— — — — —

ఈ యక్షరపుగుర్తులం బలుకు యంత్రములు రెండు సారులుగ రచింపఁబడిన వఁట. క్రీ. వె. ౧౮౩౩ సంవత్సరమున Gauss and Weber అనువారలును, పిదప ౧౮౩౬ సంవత్సరమున Sir Charles Wheatstone అను పండితుఁడును రచించినట్లు చెప్పుదురు. కాని పదునెనిమిదవ శకాబ్దాంత సంవత్సరము లరుదెంచువఱకెవ్వరును విద్యుచ్ఛక్తి నుపయోగించుచు నీసంజ్ఞలమూలమున నీయంత్రములగుండా వార్తలను నడుప నగునని తలంచినట్లే కానరాదు. కాని క్రీ. వె. ౧౮౦౩ సంవత్సరమున బ్రిటీషు పార్లమెంటునందు ఆఱుపెన్నీల తంతివార్తా సిద్ధాంత మామోదింపఁ బడియె నని తెలియుచున్నది. కాని, పిదప రెండు సంవత్సరములవఱ కాచరణమందు లేదఁట.

ఇప్పు డెక్కువగ వాడఁబడుచుఁ బ్రచారము నందియున్న Morse Digney Recording Instrument అనంబడు యంత్రముగుండా మినిటుకాలమున నారిందాలగు నేర్పరు లేఁబది మొదలు నూఱు ఆంగ్లమాటలను పంపను,వినను, గ్రహింపను సమర్థతం గల్గియుండు రఁట. ఇది గడియారమువంటి ఒకే యంత్ర సముదాయము లోనం గల్గియుండెడిని. కొంచెముపాటి సునాయాసధ్వని యైనను దూరమున కంపఁబడుచున్నది.

మధ్యకాలమున విజ్ఞానులు Multiplex Telegraphy అను విధానముం గనిపెట్టిరి. ఈమూలమున నొకే తంతిపై నేకకాలమునం

యెక్కు వార్తాసముదాయము లొకటితో నొకటి కలిసిపోకుండ నొకేసారిగ నిరుదెసలనుండి వాయింపఁగల్గుదురు. ఇందువలన నెక్కువపని జరుగఁ గలుగుచున్నది.

కేబిల్సు—ఈవిధానముననే వార్తలనంపు తీగెలను (తంతులను) సముద్రపునీటిగుండా (సముద్రములోనుండి) నడప యవ్వలిదరినున్న తావునకుంజేర్చి వార్తలను నడుపుదురు. ఇది విదేశములతోసని వేఱుగ వ్రాయనక్కఱలేదు. వీటికు కేబిల్సు (Cables) అనియందురు. తొలుదొలుత Atlantic Cable Telegraph Line వేయ బ్రయత్నింపఁబడినది. అమెరికాదేశస్థు లీప్రయత్నము నొనర్చిరి. క్రీ. శ. ౧౮౫౮ సంవత్సరమున మోర్సుపండితుండే సూచించెనట ఆని పనిజరుగుటకు నగుబల మంతటి జేరదయ్యెను.

పిదప ౧౮౫౮ వ సంవత్సరమున సందఱ యామోదమును బడసి, ధన బలముల నంది Sir Charles Bright అనునాతఁడు నియోగింపఁబడిపని ప్రారంభించి అమెరికాన్యూఫౌండ్లాండు (Newfoundland) నుండి బ్రిటీషుదీవుల లోని ఐర్లాండు(Ireland) నందలి Valentia అనుతావునకు మార్గమి ౨౫౦౦ మైళ్లదూరము తీఁగలు అట్లాంటిక్కు మహాసముద్రముగుండా వైచిరఁట. కాని యేవో (తెలియని)కొన్నిలోపములు కారణముగ నది పలుకదయ్యెను. ఈని ష్ఫలితప్రయత్నమున కాతండు బిక్కమొగము వైచినను, దేశమున నిరాశ జనింపక మఱియేడు సం॥లకు ౧౮౬౫ సంవత్సరమున దిరుగఁ బ్రయత్నింపఁబడి, రెండవసారి తీగ వేయఁబడెనఁట అప్పు డమెరికాయందు పేరందిన Great Eastern Steam Ship యీపని కుపయోగింపఁబడెనఁట. ఇత్తఱి తీఁగె నడిసముద్రమున తెగిపోవుటవలన ఏఫలితము చేకూరక నందఱును తిరుగ బిక్కమొగములు వైచునట్లు జేసెనఁట. కాని పట్టుదల యెక్కువయగుచో నామఱుచటి వత్సరమున తిరుగ నారంభించి జయముఁగాంచిరఁట. ఇత్తఱి నింతటితో నాఁగక తొల్లింటి తీఁగయుం బోరిక గల్పి రెండుతీఁగెల మార్గములచేఁ బనికింప నయ్యెనఁట. పిదప నమెరికా యైరోపాలమధ్య నట్లాంటిక్కు మహాసముద్రముగుండా పదునాఱు తీఁగలను వేర్వేఱు దేశములవారు నిర్మించిరి.

ఇందు రెండు ఫ్రెంచివారివి. రెండు జర్మనువారివి. ఇంకను వేర్వేఱు దేశములవియు, చాల భాగము Anglo American Co., and Western Union Co., వారివియు నై వార్తలను పనిచేయుచున్నవి. ఇంకన ౧౮౬౬ అక్టోబరున ... తీఁగ పని పూర్తిచేయఁబడి న్యూజీలాండు, ఆస్ట్రేలియా ఖండములమధ్య పని నడుపుచున్నది. ఇది ... బహుముకాదు. ఇందు మినిటునకు ౧౭౦౦ అక్షరములు నడుపఁబడు నఁట.

తంతిలేని టెలిగ్రాపు (Wireless Telegraphy)— ఈ టెలిగ్రాపువిధాన మభివృద్ధినందుట కనేక సంవత్సరములు నాశ్చర్యమును గొలుపకపోదు. Signore Marconi అను పేరుగల (విద్యుచ్ఛాస్త్రవేత్త) పండితుండు తీఁగెలసంబంధ మెక్కడను లేకనే విద్యుచ్ఛక్తి బలమున నొక యంత్రముల నడుమ వార్తల నందీయవచ్చునని కనిపెట్టి ఋజువుపఱుపఁగలిగెను. ఈవిధానమున భూమిపైనుండు వేర్వేఱు తావులమధ్యనే గాక, సముద్రమునఁ బ్రయాణము చుండునోడలలోనికి సైతము వార్తలనంపఁ వీలు కలిగెను. ఈ పంపుట Wireless Stations నుండియే యని మనసునం దుంచుకొనవలయును. దీనికై బ్రిటీషు ప్రభుత్వమునకును, (ఇటలీ) మార్కోనీకంపెనీవారికిని ఒకవొప్పంటు

ఒడంబడిక జరిగి 1905సం॥ ప్రారంభమునుండియు లండనునగరమునందునను, ఈజిప్టుదేశమునందు నను, ఏడెన్, బెంగుళూరు, ప్రిటోరియా, సింగపూర్ నగరముల Wireless Stations ఏర్పాటై, వీట్ల నడుమనే గాక నడుచుచుండు పొగయోడలకుంగూడ వార్తలు నడుచుచున్న వనియుఁ దెలియఁగలదు. ౧౯౧౭వ సంవత్సరము నుండియు అమెరికాతోఁగూడ Wireless Telegraph వార్తలు నడుపఁబడుచు, నిప్పుడు భరతదేశమునఁ బెక్కుతావుల Stations నిర్మింపఁ బడుచున్నవి. (వైర్లెస్ చూడుఁడు).

టెలిఫోన్ (Telephone)—ఈదేశమున బాలు రాఁడుకొనునాటలలో ఒకవైపు మూయఁబడిన రెండుగొట్టముల నడుమ నొక ముడిలేనిదారము నమర్చి ఒకఁడు మాటలాడుటయు, వేఱొకఁడు వినుటయుఁ దఱచు గాననయ్యెడిని. ఇది తొల్లింటికాలమునుండియుఁ గలదని ప్రతీతి కలదు. ఆంగ్లదేశమున గ్రహాం బెల్ (Graham Bell) అనఁబడినపండితుఁడు టెలిఫోన్ యంత్రమును గనిపెట్టె నని చెప్పఁబడినది. ఆతఁడు కని పెట్టుట క్రీ. వె. ౧౮౭౬ సంవత్సరమునందెనను కొంతికాల మట్లే యడఁగియుండి తర్వాత ప్రచారమందెననియుఁ జెపఁబడినది. ఈ యంత్రముగుండా మాటలాడినమాటలే విని పించెడిని. ఇదియు విద్యుచ్ఛక్తి సాహాయ్యమున తంత్రులపైనుండియే యని యెఱుంగునది. ఇక్కాలమున పెద్దపెద్ద నగరములందు మాత్రమే గాక బొంబై,పూనా మొదలగుకొన్ని నగరముల నడుమను, ఇంగ్లాండు,బెల్జియమ్; ఇంగ్లాండు, ఫ్రాన్సు లంబోలిన దేశములనడుమ సహా టెలిఫోను తీఁగెలపై వార్తలు నడుచుచున్నవి. ధూమశకట మార్గస్థానముల నడుమ నేర్పడినవి. ఇటీవల విద్యుచ్ఛక్తిబలము కూర్చుకొని తీఁగె లేకయే టెలిఫోనువార్తలు నడుప వీలు కలదని కనిపెట్టిరి.

బడినది.

తంతుగోత్రము— కుశికగణముచూ.

తంతున్యాయము — నూలుపోఁగు లన్నియు బట్టయగుటం దెల్పు న్యాయము. కలయిక బలపడి ఉపయోగకారి యనిభావము.

తంత్రములు— చతుష్షష్టితంత్రగ్రంథములు చూడుఁడు.

తంత్రీపాలుఁడు—అజ్ఞాతపాంవులుచూ.

తందనాపదములు— ఆంధ్రభాషా సాంప్రదాయార్థ పదము. తందనా పదముల కాంగ్లమున Ballads అని యనుచున్నారు. కాని యది సరియగుస్థితిం దెలుపుట లేదు. చరిత్రాత్మకమై లయయుక్తమై గానశాస్త్ర్యమై నను, కాకున్నను ఒకకథం దెల్పుపాటకుBallad అననగును. తందనాపదమ ట్లుండకపోవచ్చును. గేయమై రసవంతమైన పదములం గల్గి, లయ యుక్తమై, గానకలాసంచారసంయుత మైనను తందనాపదము హేయమై సభార్హము కానేరదు. తందనాపదములు పాడువారన హేళన గాని, గానవిద్యావిశారదు లని భావముకాదు.

తంపర (ఆవ) (Swamp) —తంపర లోఁతులేని జలప్రదేశము. దీనిని సరి స్సనియు ననుటగలదు. తంపర లుప్పునీటివిగను, మంచి నీటివిగను గూడ నుండెడిని.

తంబిరేలు (తగరపుపూఁతరేకుల) పరిశ్రమ — తంబిరేలు పరిశ్రమ యనఁగా తగరపుపూఁతరేకులు చేయు పరిశ్రమ యని యర్థము. ఈరేకులు హిందూదేశమునం దేమి, ఇతరదేశములయం దేమి డబ్బాలు, డబ్బీలు చేయుట కుపకరింపఁ బడుచున్నవి. ఇప్పు డిప్పుడు ల్యాంపులు, పెట్టెలు మొదలగునవి చేయుటకు సైతము దీనిని వాడుచున్నారు. పలుచని యినుపరేకులపై సున్నితముగా పరిశుభ్రముగు

తగరపుపూతపూయుటచే తంబిరేలు రేకు తయారగుచున్నది. దీనికి ఇనుమువలన బలముకలుగును. తగరపుపూంతవలన త్రుప్పు పట్టకుండ నుండును.

ఇది పెట్రోలియం, కిరసనాయిలు, పెట్రోలు ల్యూబ్రికేటింగ్ ఆయిల్సు మొదలగునవి పోయుటకై డబ్బాలు చేయుటకు నత్యధికముగా నుపయోగింపం బడుచున్నది. ప్రపంచకముననందు తయారగుచున్న తంబిరేలు రేకులలో మూండవవంతు ఈపనికై వినియోగింపం బడుచున్నదని అంచనా వేయంబడినది. హిందూదేశమునందు 4/5 కేవలము నాలుగుగాలనుల కిరసనాయిలు డబ్బాలు చేయుటకే వాడంబడుచున్నది. ఏటేట నాలుగుకోట్ల కిరసనాయిలుటిన్నులకు సుమారుగా తయారుచేయంబడుచున్నట్లు లెక్కలవలనం దేలుచున్నది.

ప్రతితంబిరేలు ఫ్యాక్టరీయందును రెండుశాఖలుండును. ఒకటి యంత్రములు, రెండవది టిన హవుసు (Tin House). మొదటిదానిలో ఉక్కుగాని, తంబిరేలు రేకుబారుగాని, చుట్టలుగా చుట్టియు మడతలుగా వేసియు పరిశుభ్రముచేసి తగరపుపూతకు సిద్ధపఱుపం బడును. తగరపుపూతకు సిద్ధముగా తయారుచేయంబడిన వానికి Finished Black Plates అని పేరు. రెండవభాగమగు Tin Houseలో ఆనల్ల రేకుపై తగరపుపూత పూసి పరిశోధించి విక్రయమునకు సిద్ధముచేయుదురు.

Tin House అనంగా తగరపుపూత పూయు చోటు. తగరపువాని పెనమెప్పుడును కరంగించిన క్రొవ్వుతో తేలియాడుచుండును. రేకుల నంటిపెట్టుకొనియున్న చమ్మ, పూర్తిగా నిగిరిపోవువఱకును రేకులీ పెనమునందు కరంగుచున్న క్రొవ్వులో ముంచంబడి యుండును. ఇక్కడనుండి యా రేకులు తగరపుబాణలియొద్దకుం గొంపోంబడును. అచ్చట నవి మఱుగుచున్న తగరపునీటిలో ముంచంబడును. ఆతగరము నిలువునను క్రొవ్వుం చేనిండి యుండును. తొలిపర్యాయము ముంచినపుడు తగరము పూర్తిగా నంటక యక్కడక్కడ లోపెలుతు లగపడుచుండును. అక్కడనుండి యవి Washpots లో ముంచుటకుం దీసికొనిపోంబడును. అక్కడ సైతము క్రొవ్వుతో మఱుగుచున్న తగరపు స్నానమే వానికీయంబడును. ఈWashpots కొన్నియఱలుగా విభజింపంబడియుండును. అందులోని పెద్దయఱలో రేకులు ముంపంబడును. పూరతి పూర్తిగాపాఱు వఱకు నందే ముంపంబడియుండును. దేనికైన నధికముగా పూత పాఱినయెడల దానిని సడలించుటకు పనివాండ్రు రేకును పట్టుకొని యల్లప్పట్టి జనపనారకుంచెలతో రెండువైపులను సరచేయుచుందురు. తరువాత కుంచెగుర్తులు తీసివేసి, మెఱుంగుపెట్టుటకై దీనిని Washpot రెండవయఱలో ముంచుదురు.

మూండవదానిలో శ్రేష్ఠతమ మగు తగరముండును. అక్కడనే ఇనుప రేకు ప్రశస్తమైన ఎలోయి (Alloy) కావలసి యున్నది. అది యైనతోడనే తిరుగ మొదటియఱకు రేకు గొంపోంబడును. తరువాత టినపాట్ దగకిం గొంపోంబడును. ఇక్కడనుండి క్రొవ్వుబాణలి యొద్దకు తీసుకొనిపోంబడును. దీనినిండ కరంగిన క్రొవ్వుండును. దాని నుచితమగు టెంపరేచరులో నుంచుటకు జాగ్రత్తయైన పరిశీలన కావలయును. దీని యుద్దేశ మేమనంగా అవసరమునకన్న నధికముగానున్న తగరము తొలగించుటయు, ఇనుపరేకుపై నంటుకొన్న అల్లోయి యినుమున కన్న ముందుగాం జలంబడకుండునటు చూచుటయు నైయున్నది. ఇందులో నజాగ్రత్తగా నున్నయెడల రేకు బీటలుపడిపోవును. అక్కడనుండి చలువబాణలియొద్దకు రేకుగొంపోంబడును.

ఇందులో సామాన్యమగు కూపికేచుటకు మురగింపఁబడిన కొన్ని వృంతాను.

ఈపని యొనవెనుక నాకేముతో కొల్లాయి గుడ్డతోఁ గాని, గొత్తితోలుతోఁ గాని చేతులకు మెఱుఁగుపెట్టి పని పూర్తిచేయుదురు.

తక్షకుఁడు (నాగము)— తండ్రి కశ్యపుఁడు. తల్లి కద్రువ. సోదరులు వాసుకిమున్నగు వారు. పరీక్షిన్మహారాజుం గఱచి చంపినవాఁడు.

మఱియు శ్రీరామునిసోదరుఁడగు భరతుని జ్యేష్ఠపుత్త్రుఁడు తక్షుఁడను పేరు గలవాఁడు. ఈతని పేరంటి రాజధానియే తక్షశిల లేక తక్షకశిలానగరము (Taxila Punjab). ఈతఁడు శ్రీరాముఁడొసంగిన పాంచాలరాజ్యభాగమునందు తక్షశిల రాజధానిగ నేలినవాఁడు.

తక్షశిలా లేక తక్షకశిలా సగరము (టాక్సిలా) — పంజాబు దేశములోని రావల్పిండిజిల్లా షాఢేరినుండి ౧ మైళ్లదూరమున పాడుపడియుండినదిబ్బలం ద్రవ్యములు బయలు దేఱఁదీయుచున్నారు.

శ్రీరాముని సోదరుండగు భరతుని పుత్త్రుండగు తక్షునకొసంగిన రాజ్యమగు తక్షశిల, పాంచాలమున భరతునిచే నిర్మింపఁబడినపుమని రామాయణము, ఉత్తర ౧౧౪–౧౧ యందు కలదు.

తక్షశిలానగర ముండినతావున సమీపమున షాఢేరీ, సిర్కాప్, శిర్సుక్, కచ్ కోట అను గ్రామములు కలవు. కాలకాసరై రెయిల్వే స్టేషనునుండి రెండుమైళ్ళదూరమునను, రావల్పిండి పురమునకు వాయవ్యదిశగా ౨౦ మైళ్ళదూరమునను తక్షశిల పాడుదిబ్బలతావు గానఁగుచున్నది.

తక్షశిలానగరమునకు పదవ లెక్కింపఁదగిన ప్రసిద్ధి అటనుండిన విశ్వవిద్యాలయమునకే. ఆ విశ్వవిద్యాలయ ముండినతావు సిర్సుక్ గ్రామమునుండి నాల్గుమైళ్ల దూరమున తొల్లింటి తక్షశిలానగరపు బహిఃప్రదేశమునఁ గానఁ నయ్యెడిని. చుట్టును చిన్నగదు లుండినయానవాళ్ళు గలవు.

తక్షశిలావిశ్వవిద్యాలయము తొల్లింటికాలమున (పశ్చిమపు) బలాభివిశ్వవిద్యాలయము, (తూర్పు) నాలన్దవిశ్వవిద్యాలయము,(దక్షిణ) కాంచీపురవిశ్వవిద్యాలయము, మధ్య దేశమందుండిన ధాన్యకటకవిశ్వవిద్యాలయములవలెనే గొప్పప్రఖ్యాతి వహించియుండెను. తక్షశిలా, బనారసు, విశ్వవిద్యాలయములందు వేదశాస్త్రములు, నితరకలలు, ధనుర్విద్యయుగూడ నేర్పఁబడుచుండినవి. దేనియందైనను పూర్ణవిద్యాభ్యాసమున కుపాధ్యాయులకు వేయిటంకము (నాణ్యము) లీయవలసినమూల్య మేర్పాటుండినదని తెలియుచున్నది.

తక్షశిలా విశ్వవిద్యాలయము ఉత్తరమున నుండినది. క్రీ. వె. ఒకటవ శతాబ్దమునకు పనిచేయుచుండిన విద్యాస్థానము. ఇందే పాణిన్యాచార్యుఁడు వ్యాకరణవిద్య నభ్యసించె ననియు, జీవకుఁడు వైద్యవిద్యాభ్యాస మొనర్చె ననియుఁ జెప్పఁబడినది. పాణిని అష్టాధ్యాయి వ్యాకరణసూత్రముల రచించినవాఁడు. అది సంస్కృతవ్యాకరణశాస్త్రమునకు మూలగ్రంథము. ఈసూత్రములకే వరరుచి వాక్యకారుఁడు. పతంజలి యీసూత్రములకే భాష్య మొనర్చెను. అది వ్యాకరణమహాభాష్య మని పేరంది యున్నది. ఇంక జీవకుఁడు అభయున కొక యుంపుడుకత్తెయందు జన్మించినవాఁడని ప్రతీతి. ఆమె పేరు శాలావతి యఁట. తండ్రి యగు అభయుండు మగధభూపాలుండగు బింబసారుని సుతుండు. బాల్యముననే జీవకుఁడు రాజగృహము విడిచి తక్షశిల కేగి విశ్వవిద్యాలయమున నాత్రేయుండను గురునియొద్ద వైద్యవిద్య

నభ్యసించెను. పెక్కండ్రు చాణక్యమంత్రియు నిటనె విద్యాభ్యాస మొనర్చినవాఁడని తలంచుచున్నారు.

తొల్లింటికాలమున తక్షశిలానగరి పరిసరముల నిర్మింపఁబడిన మాణిక్యస్తూప మిప్పటి రావల్ పిండిపురమునకు దక్షిణముగ ౧౪ మైళ్ళ దూరమున గానవచ్చుచున్నది.

క్రీ.ము ౧ వ శతాబ్దమున కుశాన్ నృపతులు బాక్ట్రియానుండి వెడలఁగొట్టఁబడినపిదప నిట స్థిరపడి రాజ్యాధిపతులైరి. తక్షశిలయందు బయల్పడిన యొక్క తెల్లచలువరాతి స్తంభమున నీశాసనము గలదు.

క్రీ. వె. ౩౨౬ సంవత్సరమున మహాలెగ్జాండరు తక్షశిలపై దండెత్తె, అంభి యనునామాంతరముగల ఓంఫి యనంబడు తక్షశిలానృపతి లొంగిపోయి స్వాధీనపఱచెనఁట. పిదప నాల్గుసంవత్సరములలో తక్షశిల మగధభూపాలుఁడగు చంద్రగుప్తునకు స్వాధీనమాయెనట. అశోకవర్ధనునికాలమున కుమారుండగు అశోకుండు, పాంచాలరాజ ప్రతినిధిగ తక్షశిలయందే వసించె నఁట. అశోకుని జ్యేష్ఠసోదరుండు లుసుమనుఁ డిట బిందుసారునికాలమున రాజప్రతినిధిగ నుండి యిటనె వసించుచుండె నఁట. బిందుసారుని యనంతర మతఁ డశోకునితోఁ గలహమున మడియ, నశోకుఁడు చక్రవర్తి యయ్యెను.

తక్షశిల యొకప్పుడు గాంధారమునకు రాజధానిగ నుండెనని తెలియుచున్నది. అప్పుడు బౌద్ధయాత్రాస్థలముగఁ గూడ నుండె నఁట. అశోకునియనంతర మిది బాక్ట్రియాప్రభువుల వశమై గ్రీకునరపాలురవశ మయ్యెను. పిదప శక నృపతులు, పహ్లవులు, మేయులు, అజెలు మొదలగువారు నిమితము లేక క్రీ. వె. ౬౦ సంవత్సరముదనుక పాలించిరి. పిదప కుశానులాక్రమించిరి.

బౌద్ధగ్రంథములందు బుద్ధుని తొల్లింటిజన్మమున భద్రశైలన్పాలుఁ డనియు, అప్పు డతని పేరు చంద్రప్రభుఁ డనియు, నొకబ్రాహ్మణునకు లొంగిపోయి సర్వము వదలివేయ నాతని పేర నాఁటినుండి భద్రశైలము తక్షశిలగ మాఱెననియుఁ జెప్పఁబడినది. కథాసరిత్సాగరమున తక్షశిలానగరము వితస్తానదీతీర మని ౬-౧౨ నందు కలదు. నిజమున నది సింధునదికి [illegible]నము దూరమునఁ గలదు. వితస్తకుదూరము.

తక్షుఁడు— రామదేవునిసోదరుఁ డగు భరతుని జ్యేష్ఠపుత్రుఁడు.

తక్క దేశము— మద్రదేశము చూ.

తక్కెళ్లపాటి లింగన్నకవి— [illegible] నియోగిబ్రాహ్మణుఁడు. హరితసగోత్రము. ఆపస్తంబసూత్రము. తండ్రిపేరు వెంకటపతి. తాతపేరు చిన్నయ్య. తల్లిపేరు సూరమ్మ.

రచించినవి— ౧ మదనమోహినీవిలాసము, ౨ సూర్యతనూజా పరిణయము, ౩ ఉత్తర హరిశ్చంద్రచరిత్ర. ఇవి పద్యకావ్యములు. [illegible] యనుగానము.

తక్రకౌండిన్య న్యాయము— మజ్జిగ అందఱకు సామాన్యమె యైనను కౌండిన్యుఁ డనంబడువాని కేలనో తక్రకౌండిన్యుఁ డని (మజ్జిగకౌండిన్యుఁడని) పేరు వాడుక యగుట నాతని కిది ప్రసిద్ధ నామమని వ్యాకరణశాస్త్రమున వాడఁబడిన న్యాయము. అనఁగా కౌండిన్యసంబంధము ముఖ్యము ప్రధానము కాని, మజ్జిగ ప్రధానము కాదని భావము.

తఖ్తీ సులేమాన్ పర్వతము-తొల్లింటి సంధిమానపర్వతము. కాశ్మీర దేశముచూడుఁడు.

తగరము-గ్రంథితగరము —ఇంగ్లీషున Tin అని పేరు. సంస్కృతమున తగరం, లేక తగరః-అని పేర్లు కలవు.

తగరము, సీసము తుత్తినాగములం బోలిన మెత్తనిలోహము. ఇది యెఱ్ఱగ కాంగకమునుపే కొంచెము వేడితాకిననే కరఁగి నీరు వలె నగు మెతనిలోహము. దీనితో చారు మొదలగు భోజనపదార్థములను కాచుకొను పాత్రలుగఁ జేతురు. పులుపు వస్తువులు తగరమున కిలము పట్టవు గాన దీనిపాత్రలందు మజ్జిగపులుసు మొదలగునవి చెడక యుండును. గుల్లగ వెండి యాభరణములు చేసి దానిని తగరముతో నింపి లొత్తలు పడకుండ భద్రపఱచుదురు. తగర మితరలోహములను సీసమువలె కొఱికి తినివేయు నది కాదు గాన నిటుల చేయుట కలవడు చున్నది. తగరము గనులనుండి త్రవ్వి యెత్తఁ బడు స్వలెస్సిద్ధలోహము. రాగితో తగరముం గల్పి కంచును గన్మెటల్ (Gun metal) అనం బడు ఉపలోహమును జేయుదురు. తగరమును సీసమును కల్పిన 'సత్తు' అనంబడు ఉపలోహ మగును. అది తగరమునకన్న గట్టిగ నిలిచి వాడుకల నాఁగియుండును. గనులనుండి త్రవ్వఁ బడినలొఱి, దానిని (Tin stone) తగరపుఱా యియుందురు. అది Dioxide of Tin అని తెలియఁబడుచున్నది. ఇనుపరేకులపై తగరపు పూఁత బూసిన తంబిలేరు రేకులం జేసి, వాటతో కిరసనైలు అనంబడుదానిని నింపి, దేశదేశముల కెగుమతి చేయుచున్నారు. ఈ తగరపుపూత ఇనుపరేకును త్రుప్పుపట్టకుండ నుంచుంగాన నిది చాల యుపయోగకర మగుచున్నది. తగరమునకు చక్కనివిలువ కలదు. తెల్లగనుండు లోహము.

తగరమునందు "గ్రంథితగర" మనుపేరున వేఱొక స్వచ్ఛమైన తగరము కలదందురు. మఱియు గ్రంథితగరమనుపేరున నొకచెట్టును గలదు.

తగరము-వంగము—లా. Stannum Tin. ఆంగ్ల. Tin. ఫ్రెంచి Etain. సం. త్రపుః (వంగము), త్రపులం, త్రిపుషం, త్రపుసం, వంగం. దీని Chemical symbol Sn-Specific weight 703 times that of water atomic weight 11807 atomic number 50 సెంటిగ్రేడు 232° డిగ్రీల వేడికిం గరఁగి నీరువలె నగును. తగరము సాఁగఁ గొట్టిన చక్కఁగ సాగుగుణమును, సాగదీసిన మెత్తగ సాగులక్షణమును గల్గి తెల్లనివర్ణముతో చక్కని మెఱుగునిచ్చు లోహము గాని దీని మెఱుగులోని తళతళ త్వరితముగనె గాలి తగిలిన మాసిపోవును గాని లోహము గాలికిచెడక నిలుచును.

గనినుండి త్రవ్వితీయబడిన Ore నకు Tin-stoneఅనియు, Cassiterite అనియు పేరులు. దీనికి రసాయనవేత్తలు Tin oxide Sn. O. అనియెదరు. మఱియు Tin Pyrites or Stannite ను Sulphide తగరము ఫెడరేటెడ్ మలె స్టేట్సు, బొలివియా, డచ్చి ఈస్టు ఇండీసు, నైగేరియా, కార్న్ వాల్, ఉత్తరఅమెరికా, పశ్చిమ ఆఫ్రికాలో ముఖ్యముగను, ఇతర దేశములందు కొంతకొంతగను దొరకెడిని. దీనిని శుభ్రపఱచు విధానమునకు Concentration Process అనియుంపేరు. కాల్చి గంధకము ఆర్సెనిక్కును దీనినుండి తీసివైచెదరు. కరఁగిపోసినతగరపుదిమ్మలకు Ingots అనిపేరు.

తగరముయొక్క యుపయోగ మధికము. పలుచని యినుపరేకులపై నిది కళాయి చేసిన త్రుప్పుపట్టక నిలుచును. దీనినితంబిలేరు అనెదరు. గాలి చొరకుండఁ జేయు డబ్బాలు, పెట్టెలు మొదలగునవి దీనితో జేసెదరు. గంటలుచేయు కంచు, చెంబులు, విగ్రహములు చేయుకంచు, బ్రోంజి, బ్రిటానియా మెటల్, గన్ మెటల్,.

పీటర్ లోహము మొదలగునవి చేయుటకు తగరము నితరలోహములతోఁ గల్పుదురు. టంకములకు తగర మెక్కువ యుపయోగించును. తగరమును రాగి, యిత్తడి పాత్రలకు చిలుము పట్టకుండ కలాయిచేయ వాడుదురు. తగరముతో పాత్రలుచేసి వంటయందుపయోగింతురు. వీట్లకు తగరపుగిన్నె లనిపేరు.

క్రమముగ శుద్ధిచేయఁబడిన తగరము పైత్యజ్వరములు, శ్లేష్మరోగములు, మేహపైత్యము, పైత్యదోషముల నడంచి చలువజేయు ననియు, సరిగా శుద్ధిగాకున్న నారోగములనే యుద్రేకింపఁజేయుననియుఁ జెప్పఁబడినది. తగరము కడియముగఁ జేసిచెట్టువేరుకుం దగుల్చుటవలనకాపు రాలిపోకుండ నిలుచుట గల్గునందురు. తగర భస్మమునకు వంగభస్మమని వాడుదురు.

తగిలినకాలే తగులును నొగిలిన కొంపే నొగులును—(దెబ్బతగిలినకా లని భావము. నొగులుట యన వికలమగుట యని యర్థము. అనఁగా నాపదలవెన్క నాపదలే వచ్చునని భావము.) ఆంధ్రలోకోక్తి.

తటాకముద్ర – యోగాభ్యాసవిధానమునఁ జెప్పఁబడిన వింశతిముద్రలలో నొకటి.

పశ్చిమతానాసనాసీనుఁడై కుర్చుండి, తటాకమువలె కడుపు నుబ్బించుట తటాకముద్ర యనియు, జరామరణములు దీనియభ్యాసమున దూర మగుననియుఁ జెప్పఁబడినది.

తట్లమ్మవారు— వేఁపపువ్వువ్యాధి చూ

తడ (కట్ల) చెట్టు— తడకట్ల కలపకే పేరందినది. తడకట్లవాసములు మొదలగునవి బలకరములు. లా. Grewia Elastica. సం. పిచ్ఛిలకః, రూక్షః.

తడచెట్టుఆకు లేక చెక్కరసము గాని, కషాయముగాని పైత్యశాంతి యొనర్చి కఫము, రక్తకాసలపై చక్కఁగ పనిచేసి నివారించు నందురు.

తడిగుడ్డతో గొంతుక కోసేవాఁడు—(అనఁగా తీయనిమాటలతో ద్రోహమొనర్చు వాఁ డని భావము.) ఆంధ్రలోకోక్తి.

తడిసి కాని గుడిసె నేయఁడు తాగి కాని అల్లరిచేయఁడు—(తడిసి యనఁగా వానకాలమున తడిసి యనిభావము.) ఆంధ్రలోకోక్తి.

తత్త్వశాస్త్రమున అంగ్లవిధానము

(Philosophy)—అంగ్లదేశమునందు తత్త్వశాస్త్రము ననుసరించినవారు Spencer Herbert గారు. ఈ పండితుఁడు క్రీ. వె. ౧౮౨౦-౧౯౦౩ నాఁటివాఁడు. తొలుత ఇకోనామిస్టు పత్రిక కుపసంపాదకుఁడుగ పనిచేసి, తత్త్వపరిశీలనలయందు తక్కినకాలమును వినియోగించెను. అభివృద్ధి యనునది మొదటి స్థితిపై మార్పు అని యీయన వివరించి యున్నాఁడు. అభివృద్ధి పరిణామమునకే చేర్చునెను. (Development is a change from Homogeneity to Heterogeneity.) ఈయన రచించిన ౧ First principles- ౨ Principles of Biology- ౩ Principles of Psychology- ౪ Principles of Sociology ౫ Principles of Ethics అను ఐదు ముఖ్యగ్రంథములందు వివరించి యున్నాఁడు. ఈయనతత్త్వధర్మములు కొన్ని గ్రంథములందుఁ గూడ కలవు.

హాలండు దేశమునందు డచ్చితత్త్వశాస్త్రజ్ఞుండగు Spinoza Benedict గారు ౧౬౩౨-౧౬౭౭ కాలమునాఁటివాఁడు. ఈయన ధర్మము లీయనరచించిన Ethica యనుగ్రంథమునఁ గలవు. ఇది యాయనమరణం బిదప ముద్రి

తము లైనవందురు. ఈయన Descartes పండితునిమార్గానువర్తనుడు. స్పినోజా-బెనిడిక్టు తత్త్వవేత్తగారు రచించిన "Tractatus Theologico. Politicus" అను పేరుగల వేదాంత గ్రంథమందలి భావములు. డిస్కార్టీసుపండితుని తత్త్వభావమును విజృంభింపఁజేసి వ్రాసిన వ్రాతలుగ తలంపం బడుచున్నవి.

ఇంక గ్రీకుతత్త్వవిధానము Zeno యను పేరుగల తత్త్వవిదుఁడు బోధించుచుండువాఁడట. ఆయన అథెన్సునగరమునందుండిన స్టోవా (Stoa) (అనఁగా గ్రీకుభాషయందు "Porch" యని యర్థము గాన) Stoicism అని యాంగ్లమున పేరందెనట. దీనిం గొంద రిటీవలితత్త్వశాస్త్రవిదులు Ancient School of Philosophy యని వాడియున్నారు. Zeno తత్త్వవిదుఁడు. క్రీ. పూ. ౩౪౦-౨౬౦కాలమునాఁడని చెప్పం బడినది. తత్త్వ మన జగద్వస్తుతత్త్వ మని భావము. మనస్సు, బుద్ధి, పరమేశ్వరుఁడు సహా ఇందులోనివే యని యీశాస్త్రాభిప్రాయము.

తత్త్వములు (జైన లేక అర్హతమత తత్త్వములు ౭)—౧ జీవము, ౨ అజీవము, ౩ ఆస్రవము, ౪ బంధము, ౫ సంవరము, ౬ నిర్జరము, ౭ మోక్షమునని యేడు. మఱి కొందఱు దీనికి ౮ పుణ్యము, ౯ పాపము ను జేర్చి నవతత్త్వము లనిరి.

ద్వైత (మధ్వసిద్ధాంత) మున పరమేశ్వరుని స్వతంత్రతత్త్వ మనియు, ప్రాణుల నస్వతంత్రతత్త్వమనియు రెండు తత్త్వములుగ ఆనందతీర్థస్వామి వివరించెను.

శైవసిద్ధాంతమున తత్త్వములు ౩౬. ఇవియన్నియుం గలసి "తత్త్వాధ్వ" యనంబడును. వీట్ల యుత్పత్తివిధానము వివరింతుము. తొలుదొలుత ఇది పరమేశ్వరునియందు లయపరికరముగ చెప్పఁ బడినది. పరమేశ్వరారాధనయందు మానవుల శరీరస్థమగు శివతత్త్వకార్యసమర్పణము నైవేద్యముతో క్రియాజ్ఞానైక్యసరణిగఁ జెప్పఁ బడినది. ఈ తత్త్వము ౩౫ శక్తితత్త్వముతోఁగూడి యుండెడిని.

౩౫ శక్తితత్త్వము- ఇది పరమేశ్వరుని భోగపరికరము. బలావస్థ. మహిమాస్థానము. ఇది పరమేశ్వరునిసామర్థ్యము కాని వేఱు కాదు. శివతత్త్వ శక్తితత్త్వములు కలసి యుండును గాని వేఱుగ నుండునవి కావు. మానవులశరీరస్థమగు శక్తితత్త్వకార్యసమర్పణము పరమేశ్వరారాధనయందు శ్వేతచ్ఛత్రసమర్పణముతో క్రియాజ్ఞానైక్యసరణిగఁ జెప్పఁబడినది. దీనినుండి ౩౧ మా తత్త్వము శక్తియొక్క-కార్యముగఁ గల్గినట్లు చెప్పఁబడినది.

శివతత్త్వమునుండిసదాశివతత్త్వము, ఈశ్వరతత్త్వము, శుద్ధవిద్యాతత్త్వమును గల్గినవి.

౩౪ సదాశివతత్త్వము-ఇదిపరమేశ్వరునియధికారపరికరము. స్థితిహేతుకము. శరీరస్థసదాశివతత్త్వార్పణ కార్యసమర్పణమును పరమేశ్వరారాధనయందు పుష్పపూజగాఁ జెప్పఁబడినది.

౩౩ ఈశ్వరతత్త్వము- ఇది పరమేశ్వరుని యైశ్వర్యావస్థ. సృష్టిహేతుకము. శరీరస్థమగు ఈశ్వరతత్త్వకార్యసమర్పణము పరమేశ్వరారాధనయందలి నృత్యోపచారముతో క్రియాజ్ఞానైక్యసరణిగఁ జెప్పఁబడినది.

౩౨ శుద్ధవిద్యాతత్త్వము-ఇది పరమేశ్వరుని సర్వజ్ఞతావస్థ. శరీరస్థమగు శుద్ధవిద్యాతత్త్వకార్యసమర్పణమును పరమేశ్వరారాధనయందు వస్త్రప్రావరణముతో క్రియాజ్ఞానైక్య సరణిగఁ జెప్పఁబడినది. ఈ ౩౬ శివ, ౩౫ శక్తి, ౩౪ సదాశివ, ౩౩ ఈశ్వర, ౩౨ శుద్ధవిద్యాతత్త్వము

...త్త్వము లనియు ననిరి.

౩౧ మాయాతత్త్వము- ఇది శక్తిజన్యము. ...క్తికార్యము. కొందఱు దీనిని శుద్ధాధ్వయందలి ...త్త్వ మనిరి. శరీరస్థ మాయాతత్త్వకార్యసమ...ణము పరమేశ్వరారాధనయందలి సంగీత...వణోపచారముతో నైక్యము చెప్పఁబడినది. ...తత్త్వము నుండి ౩౦ కలాతత్త్వము, ౨౮ ...లతత్త్వము, ౨౭ నియతితత్త్వమును గల్గినవి.

౩౦ కలాతత్త్వము-పంచకంచుకతత్త్వములలో ...కటి. శరీరస్థకలాతత్త్వ కార్యసమర్పణమును ...మేశ్వరారాధనమునందు మకుటాద్యాభరణ ...మర్పణముతో క్రియాజ్ఞానైక్యసరణిగ వివరింపఁ...బడినది. ఈతత్త్వమునుండి ౨౯ విద్యాతత్త్వము ౨౬ రాగతత్త్వము, ౨౫ ప్రకృతితత్త్వము ...ంచినవి.

౨౯ విద్యాతత్త్వము- పంచ కంచుకతత్త్వ...ములలో నొకటి. శరీరస్థవిద్యాతత్త్వకార్యసమర్ప...ముకు యజ్ఞోపవీత సమర్పణోపచారము ...ప్పఁబడినది.

౨౮ కాలతత్త్వము- పంచకంచుకతత్త్వము...లో నొకటి. శరీరస్థకాలతత్త్వకార్యసమర్పణము...కు అక్షతలు సమర్పించుట యైక్యసరణిగఁ ...ప్పఁబడినది.

౨౭ నియతితత్త్వము-పంచకంచుకతత్త్వము...లో నొకటి. శరీరస్థనియతితత్త్వకార్యసమర్పణ...మునకు తాళవృంతవీజనము (విసరుట) చెప్పఁ...బడినది.

౨౬ రాగతత్త్వము- పంచకంచుక తత్త్వము...లో నొకటి. శరీరస్థ రాగతత్త్వకార్యసమర్పణ...మునకు మాల్యోపచారము (పూలదండ) ...చెప్పఁబడినది.

మఱియును ౩౦ కలా,౨౯ విద్యా,౨౮ కాల, ౨౭నియతి, ౨౬రాగ తత్త్వము లైదింటికిని ...పంచకంచుకతత్త్వములని పేరు. వీట్లనే మిశ్రాధ్వ తత్త్వము లనియు నందురు. ఇంకను ౩౦ కలాతత్త్వమునుండి ౨౫ ప్రకృతితత్త్వము కల్గెనని పైన చెప్పియుంటిమి.

౨౫ ప్రకృతి తత్త్వము- శరీరస్థ ప్రకృతి తత్త్వ సమర్పణమునకు పరమేశ్వరారాధనయందు తాంబూలసమర్పణము. క్రియాజ్ఞానైక్యసరణిగఁ జెప్పఁబడినది. దీనినుండి గుణ లేక పురుషతత్త్వము కల్గెను.

౨౪ పురుషతత్త్వము-దీనినె గుణమని యందురు. ప్రకృతితత్త్వజన్యము. శరీరస్థ పురుషతత్త్వకార్యముల సమర్పణ పుష్పవిసర్జనయందు చెప్పఁబడియె. దీనినుండి బుద్ధితత్త్వము కలిగెను.

౨౩. బుద్ధితత్త్వము-శరీరస్థ బుద్ధితత్త్వకార్య సమర్పణమునకు పరమేశ్వరారాధనయందావాహనము. క్రియాజ్ఞానైక్యసరణిగఁ జెప్పఁబడినది. దీనినుండి అహంకారతత్త్వము కల్గెను. ఇది సాత్వికము, లేక తైజస మనియు, రాజసము లేక వైకారిక మనియు, తామసము లేక భూతాదిక మనియుఁ ద్రివిధము.

౨౨. అహంకారతత్త్వము-ఇది త్రివిధముగ పైని చెప్పియుంటిమి. దీని కార్యసమర్పణకు పరమేశ్వరారాధనయందలి పాద్యసమర్పణము క్రియాజ్ఞానైక్యసరణిగఁ జెప్పఁబడినది. దీనియొక్క సాత్వికత్వమువలన మనస్తత్త్వమున శ్రోత్ర తత్త్వము మొదలు పంచజ్ఞానేంద్రియ తత్త్వములును కల్గెను. రాజసమువలన పంచకర్మేంద్రియ తత్త్వములు కల్గెను. తామసమువలన పంచతన్మాత్రతత్త్వములు కలిగెను. ఆతన్మాత్రతత్త్వముల నుండి పంచభూతతత్త్వములు కలిగెను.

౨౧ మనస్తత్త్వము- ఇది యహంకారతత్త్వమునందలి సాత్వికతనుండికల్గిన యాఱుతత్త్వములలో నొకటి. దీని కార్యసమర్పణము పరమేశ్వరార్చనయందలి హస్తనివేశనము (హస్తము నం దుంచుకొనుట) తో క్రియాజ్ఞానైక్యస...

౨౧మనస్సు,౨౨అహంకారము,౨౩బుద్ధితత్త్వముల నంతఃకరణ(త్రయ) తత్త్వము లందురు.

అహంకారతత్త్వ........ సాత్త్వికమువలన నింకను ౨౦ శ్రోత్రతత్త్వము, ౧౯ త్వక్ తత్త్వము, ౧౮ చక్షుస్తత్త్వము, ౧౭జిహ్వాతత్త్వము, ౧౬ ఘ్రాణతత్త్వము నని యైదు జ్ఞానేంద్రియ తత్త్వములు కలిగెను. వీట్ల కార్యములను పరమేశ్వరున కర్పితమొనర్చుటకు (వరుసగా) ఘంటానాదశ్రవణము, వస్త్రోత్తరీయ సమర్పణము, దర్పణ (అద్దము) సేవ, స్తుతి, చందనానులేపనము, పరమేశ్వరార్చనయం దగ్నాక్రియలుగఁ జెప్పఁబడినది.

అహంకార తత్త్వమందలి రాజసమువలన ౧౫వాక్తత్త్వము, ౧౪పాణితత్త్వము, ౧౩పాద తత్త్వము, ౧౨ఉపస్థతత్త్వము, ౧౧పాయుతత్త్వము ననునైదు కర్మేంద్రియతత్త్వములు కల్గెను. వీట్ల కార్యములను పరమేశ్వరున కర్పితమొనర్పఁ బరమేశ్వరారాధనయందు(వరుసగ)స్తుతి, నమస్కరించుట, ప్రదక్షిణ మొనర్చుట, యాచ్న (అర్థించుట లేక ప్రార్థనము), విజ్ఞప్తియొనర్చుట యగ్నాక్రియలుగఁ జెప్పబడినవి. జ్ఞానేంద్రియ కర్మేంద్రియ తత్త్వములు పదియును కరణ మనఁబడును.

అహంకార తత్త్వమందలి తామసమువలన ౧౦ శబ్దతత్త్వము, ౯ స్పర్శ, ౮ రూప, ౭ రస, ౬గన్ధ తత్త్వములనంబడు నైదుతన్మాత్రతత్త్వములు కల్గెను. వీట్లకార్యములను పరమేశ్వరున కర్పిత మొనర్ప పరమేశ్వరారాధనయందు(వరుసగ) శంఖము పూరించుట, చామరోపచారము (చామరముతో వీచుట),మహానీరాజన మర్పించుట,ఆచమనీయ మర్పించుట(హస్తముల)కర్ఘ్య మిచ్చుట యగ్నాకార్యములని చెప్పఁబడినవి.

ఇంక౧౦శబ్దతత్త్వమునుండి౫ఆకాశతత్త్వమును ౯ స్పర్శతత్త్వమునుండి ౪వాయుతత్త్వమును, ౮ రూపతత్త్వమునుండి ౩ యగ్నితత్త్వమును, ౭ రసతత్త్వమునుండి ౨ జలతత్త్వమును, ౬గంధ తత్త్వమునుండి ౧పృథ్వీతత్త్వమును గల్గెను. ౫ ఆకాశ,౪వాయు,౩అగ్ని,౨జల,౧పృథ్వీతత్త్వములకు పంచభూతతత్త్వము లనిపేరు. వీట్లకార్యములను పరమేశ్వరునకు సమర్పించుటకు పరమేశ్వరారాధనయందలిధూపప్రసారణము,ధూపసంవీజనము, అంగారతాపనము, అభిషేక మొనర్చుట, విభూత్యభ్యంజనము నగ్నాక్రియలుగ క్రియాజ్ఞానైక్యసరణి వివరింపఁ బడినది.

ఇటుల శైవధర్మమున తత్త్వములు తత్త్వము మొదలు శివతత్త్వాంతము ముప్పది యాఱుగఁ దేలుచున్నవి.

మఱియు నీముప్పదియాఱు తత్త్వములకార్యములను పరమేశ్వరునకు సమర్పించుట నిర్గుణ బ్రహ్మమగు భావలింగార్చన యనియు, లింగార్చన యనఁబడు ఇష్టలింగార్చన మొనర్చుచో గంధపుష్పాక్షతాదుల నర్పించుచుఁ జేయుపూజ సగుణారాధన యనియుం గలదు.

ఈ ముప్పదియాఱు తత్త్వములలోని శివ తత్త్వము (౩౬వది)ను, తచ్ఛబ్దసంబంధముగను, అశుద్ధాధ్వతత్త్వములగు ౨౫ ప్రకృతిమొదలు ౧ పృథ్వీతత్త్వముకడకుంగల యిరువదియైదుతత్త్వములును త్వమ్‌శబ్దసంబంధములుగను, మిగిలిన పంచకఁచుకతత్త్వములునుమాయా–శుద్ధవిద్యా–ఈశ్వర– సదాశివ– శక్తితత్త్వములును (ఈ పది తత్త్వములును) అసిపద సంబంధములుగను "తత్త్వమసి" మహావాక్యమునకు సంబంధము చెప్పఁబడినది.

కాపిలమతమున పంచవింశతి (౨౫) తత్త్వములు:—

జ్ఞానేంద్రియతత్త్వములు	౫
కర్మేంద్రియతత్త్వములు	౫
పంచభూతతత్త్వములు	౫

పంచతన్మాత్రిత ములు ౫
మనస్సు-బుద్ధి-చిత్తము-అహంకార ఆత్మలు ౫
౨౫

తత్సమము- ఆంధ్రభాష నాల్గువిధ ములు చూడుఁడు.

తత్ప్రాప్తేనాపన్నే తద్ధర్మలాభః ఇతి న్యాయము—ఇతరులస్థానము నాక్రమించి యధిష్ఠించువారు, అట్టివారొనర్పవలసినకార్యములంగూడ నిర్వహింప వలసియుండును.

పదవితో బాధ్యతయుంగూడ సంక్రమించు ననిభావము.

తథాస్తు—అటులనే యగుఁగాక యని యర్థము. మహమ్మదీయులందు క్రైస్తవులందు దీనికి సరియైనపదము "ఆమెన్" యనుపదము.

తదపాంస గోత్రము ఇంచీలగణము చూడుఁడు.

తదభిన్నాభిన్నస్య తదభిన్న మితి న్యాయము— రెండువస్తువులు వేఱొకవస్తువుతో సమానధర్మము (లక్షణములు సమముగానున్న)లు గలవి యైనచో నారెండువస్తువులు సమానలక్షణములు గలవి యనియె భావము.

తదాగమే హి తద్దృశ్యత ఇతి న్యాయము—ఒకసందర్భమున నొకసంగతి కన్పట్టుతఱి వేఱొకసంగతియుంగూడఁ గన్పట్టినచో నారెంటికి సంబంధముండుటనే యనిభావము.

తదేకదేశభూతం తద్గ్రహణేన గృహ్యతే-ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి.

ఒకదానియందు చేరిపోయిన మఱియొకటి దేనితో కలిసిపోవునో దానిపేరనె బరఁగెడిని.

సముద్రజలములతోఁ జేరిపోయిన నదీజలములు సముద్రజలములే యైపోవును.

తద్భవము—ఆంధ్రభాష నాల్గువిధములు చూడుఁడు.

తనయింటితలుపుతీసి పొరుగువారి కెరువిచ్చి తాను తెల్లవార్లు మేల్కొని కావలిగాచినట్లు—ఆంధ్రలోకోక్తి.

తనకాళ్ళకు బందాలు తానే తెచ్చుకొనినట్లు—ఆంధ్రలోకోక్తి.

తనచేతనున్నరూకయు, తన కడుపున పుట్టిన సంతానమును, తనకు అక్కఱకు వత్తురు గాని అన్యులౌదురా?— ఆంధ్రలోకోక్తి.

తననీడ తనతోనే ఉంటుంది — ఆంధ్రలోకోక్తి.

తనబలిమికన్న స్థానబలిమి యధికమందురు—ఆంధ్రలోకోక్తి.

తనోనుః (షష్టిక శాలిధాన్యము)— ఇది ధాన్యజాతులలో నొకటి. దీనికి షష్టికశాలిధాన్యమనియునందురు. అఱువదిదినములపంట.

తన్నర గోత్రము—అగస్త్య ఉపగణము చూడుఁడు.

తన్నితే దూదిపఱుపుపైఁ బడినట్లు- ఆంధ్రలోకోక్తి.

తపగోత్రము— పరాశరగణము చూ.

తపతి-సూర్యునికుమార్తె.(వివస్వంతుఁడు) తల్లి సంజ్ఞాదేవి. భర్త సంవరణుడు, కుమారుడు కురుమహారాజు. తపతీనదిని ఈమెయంశముగా నెన్నుదురు. (తపతీనది చూ.) మూలతాపీనదిఁ జూడుఁడు.

తపసిచెట్టు- ఇది వైద్యోపయోగకరమగు చిన్న మొక్క. దీనింగూర్చి యంతగా తెలియదు. దీనిచెక్కరసము, ఆకురసము, లేక రెండింటి కషాయము గాని అతిసారము, కఫవాతము, రక్తదోషము, వాతరక్తదోషములు నివారించు నని తెలియుచున్నది.

తపోవనము— హిమవన్నగముపైగంగా తీరప్రాంతమున నాదికాలమున నప్పటి ఋషులనేకులు విజ్ఞానార్థులై ఘోరతప మాచరించుచుండు నాచారమునుండి దీనికీపేరు గలె నంట. ఇది యొకపాటియరణ్యాము. ఇందు దేవదారు, సైప్రసు వృక్షములు కలవు. సైప్రసు వృక్షము నీప్రాంతవాసులు సురియసీ అనెదరు.

పైఘండపరగణాలోనిదై తపోవనము (హరిద్వారమునుండి బదరీనాథమున కేగుమార్గమున) జోసీమఠమునుండి యేాఱు మైళ్ళదూరమునందున్నది. మంచిబాట కలదు. తపోవన పవిత్ర ప్రదేశమునం దిప్పుడు తపోవనమునం బను గ్రామమునుకలదు.ఇట భవిష్యద్బదరీనాథ దేవస్థాన మున్నది.వనమునవాల్గుదెనలను నాల్గువేడినీటియూటలుకలవు. అందు రెండు గ్రామమునకు రెండేసి ఫర్లాంగుల దూరముననను, రెండు ఒక్కొక్క మైలుదూరముననను నుండెడిని. వేఱొక గొప్ప వేడినీళ్ళయూట మార్గముప్రక్కనే జోషిమఠముకు, తపోవనమునకు నడుమ నున్నది. అది మిగుల భయంకరమైన వేడికలదిగను, అపాయకరముగను నుంట మార్గస్థు లాబాటను విడి కొంత ప్రక్కగ మరలి పోవుచుందురు. జోషిమఠము సముద్రపుమట్టముపై ౬౧౦౭ అడుగుల యెత్తున నుండ శీతలమై యుండును. ఇది బదరీనారాయణపురావల్ గారి శీతకాల నివాసస్థానము. తపోవనప్రాంతమున నేగల నదికి ధవళిగంగ యని పేరు.

తప్తంతప్తేనసంబధ్యతేతిన్యాయము వేడిసితి వేడితోనే నడచెడిని.

ఎట్టికార్యి మట్టిసితియందే సడుచు నని భావము. అన్యస్థితియందు నడువదనిభావము.

తప్తాయఃపితాంబువదితిన్యాయము తప్తమైన యినుముపై బడిననీటిబిందువు వలెననియర్థము. నామరూపములు లేక నశించుననిభావము.

తప్పులేనివారు ధరణిలో లేరు — (ప్రతివానికి నేదో యొకదోష ముండుననిభావము.) ఆంధ్రలోకో

తప్పుఒప్పు దైవ మెఱుగును ఆంధ్రలోకోక్తి.

తప్పొకచోట దండన వేఱొకచోట— ఆంధ్రలోకోక్తి.

తపందము— ఆంధ్రభాషాసాంప్రదాయికపదము. మందబుద్ధి కలవా రేపనియందైనను తెగింపులేనిస్థితికి తమంద మనిపేరు.

తమఃప్రకాశనిదర్శనన్యాయము— చీకటి వెలుతురు నిదర్శనమని యర్థము. అనగా చీకటి యుండిన వెలుతు రుండదు. వెలుతు రుండిన చీకటి యుండదు. ఏదో ఒకటియే గాని రెండింటికి నన్యోన్యమైత్రి కలసియుండుట లేదనిభావము.

తమలపాకు (తమ్మలపుఆకు) తీవ— లా. Piper Betel. ఆంగ్ల. Betel leaves. సం. తాంబూలవల్లికా, నాగలతా, నాగవల్లరీ, నాగివల్లీ, భక్షపత్రా.

తాంబూలము, తమ్మలపాకు లంద తెలిఁగినవే గాన ఎక్కువ యు నక్కఱ లేను. తాంబూలమునం దిది ప్రధానాంగము. ఇందు లెక్కలేని భేదములు కలవు. సరస ఆకు లనియు, కర్పూరపుఆకులనియు, తెల్లాకులనియు, నల్లాకులనియు, నింక నేమేమో జాతులపేర్లు వచింతురు గాని, తమలపాకులం దన్నియుం గలసియె యుండుంగాన పోల్చుట దుస్సాధ్యము. కాని తమలపాకులందు రెండు ముఖ్యజాతు లెఱుంగఁ దగినవి గలవు. కార మెక్కువగాగల్గియుండునవి బంగాళీతమలపాకు లనియు

తక్కువగాఁ గలవి దేశవాళీ లేక సాదాతమల పాకు లనియు వాడుదురు. బంగాళీఆకులు వంగ ఉత్కలాది కొన్ని ఉత్తర దేశములందునను, దక్షిణదేశమున తంజావూరు, తిరుచునాపల్లిమండల ప్రాంతములను, మైసూరురాజ్యమునను పైరుచేయఁబడుచున్నవి. ఇవి నల్లనిరం గెక్కువగల ఆకుపచ్చరంగుగ నుండి, మిగుల కారము గల్గి యుండెడివి. దేశవాళీఆకు లేఁతపరువున కవటా కను పేరున నుపయోగింపఁ బడుచుండును. మఱియు బాగుగ ముదిరిన కోయఁబడి పసుపు పచ్చ తెలుపురంగులం గల్పినరంగు వచ్చునట్లు పండింపఁబడి, పండుతమలపా కను పేరున నుపయోగింపఁబడును. దీనిని పెక్కండ్రు శ్రేష్ఠ మందురు.

తమలపాకులు పురుగుపట్టినవి, శిథిలమైనవి, వడలిపోయినవి, ఎండినవి, ఛిద్రమైనవి, సున్న ముంచినఆకు, కుళ్లుజూపినవి, తాంబూలమున కనర్హము లని నిషేధింపఁ బడినవి. ఇంకను కేవలము పసరుఆకులు రుచికరములు గావు. (తాంబూలము చూడుఁడు.)

తమలపాకులరసమునందు వేఁడిచేసి జీర్ణము గల్గించుశక్తి గలదు. తమలపాకుతీఁగవేళ్ళ యందు దగు నివారించుగుణము కలదు. వేళ్ళ రసము గాయకులకు గాత్రమును(కంఠమును) శుభ్రపఱచును.

తమలపాకుల(తీగ)వ్యవసాయము

తమలపాకులతీఁగలతోఁటను అగుసుతోఁటలని యునందురు. తెలుచుగా అగుసు లను నొక జాతివా రీతమలపాకుల వ్యవసాయమును జేయుచుండుట నిట్టిపే రయ్యెను. వేళ్ళయందు నీరు నిలువనియేర్పాటు లీతోఁటలకుఁ జక్కఁగా యుండవలయును. నల్ల రేగడిభూములు, చెఱువులమధ్యనున్న లంకభూములు, ఒండుమట్టి గలిసిన గరపభూములు, ఈ వ్యవసాయమునకు నర్హములైనవి. నీటిచెమ్మను తనయందు నిలుపుకొనఁ జగినభూమి యీపంటకు ప్రశస్తమైనది. తోఁటచుట్టును కంచెలువేసి దడిగట్టి లోనిప్రదేశమును మెత్తగ దున్ని చిన్నచిన్నగట్లు చేసి నసును నీటిబోదెల నేర్పఱచి యీవ్యవసాయమున కాయత్తపడుదురు.

భూమి 18 అంగుళముల లోఁతునకు మెత్తఁబడునట్లు నుక్కి జరుగవలయును. చుట్టుకంచె బల్లనునదిగ నుండి లోనికి గాలిని స్వేచ్ఛగాఁ బోనీయకుండ నాఁపఁ గల్గి యుండవలెను. ఓడిన పోసినగట్లపై అవిసిగింజలు చల్లి చెట్లుగాఁ జేయవలయును. అవిసచెట్లు పూర్తిగఁ బెరుఁగు నాటు గాన మూఁడుమాసములచెట్లు పెరిఁగిన తోడనె నాట్లునసును తమలపాకులతీఁగల విత్తనములను నాటవచ్చును.

అవిసచెట్లవలన నొకతోఁటలోని చెట్లక్రింద నొక మోస్తరునీడ యేర్పడును. ప్రతి తమలపాకుచెట్టుపాదునకు నొక్కొక్క వెదురు గడ గుచ్చి, దానిం జుట్టుకొనుచుఁ బైకెక్కునట్లు చేయుదు.

తమలపాకులం దాయాదేశసంబంధములుగ ననేకజాతులు గలవు. బంగాళాదేశవిత్తనములం దాకు దళసరియు, ఆకుపచ్చరం గధికమును, కార మెక్కువగను నుండును. దీనిని బంగాళీ యాకనెదరు. విజయనగరము దగ్గఱ నున్న నెల్లిమర్లవిత్తనము కారము కొంత తక్కువగ నుండి ఆకు చక్కఁగ పండబాఱుటయు, మంచి రుచి గల్గి యుండుటయు, బొంబయిప్రాంతములకు కంపఁబడి విస్తారము మూల్యమున కమ్ముడుపోవుచున్నది. బరంపురమువద్ద నున్న ఇచ్ఛాపురపుతోఁటలందునను, చెన్నపురిపశ్చిమమునగానున్న తిరువళ్ళూర్ తోఁటలయందునను, గోదావరీ మండములోని తునిపట్నపు ప్రాంతములనున్న సత్యవరపుతోఁటలయందునను లేఁతతమలపాకులవిత్తనము గలదు. వీట్ల

యాకులను కవటాకులని వాడుచున్నారు. ఇంకను గొందఱు చిగురాకులనియు, మైసూరురాజ్యమందలి బెంగుళూరుసీమయందు వీట్లను కల్లారు ఆకులనియు వాడుచున్నారు. ఇట్లే ఉత్తర హిందూస్థానమందలి వేర్వేఱు సీమలందునను, ఇంక నితరదేశమందలి వేర్వేఱు తావులను ఇంచుక భేదములుగల లెక్కలేనితమలపాకుల జాతులు గలవు. వాట్లకు వేర్వేఱుపేరులు లేని కారణమున వివరించుటయు దుస్తరమే.

తమలపాకులతీఁగ విత్తనమును రెండుసంవత్సరములకు పైఁబడి ముదిరిన తీఁగలనుండియే యేరుకొనవలెను. లేఁతతీఁగలమొక్కలు బ్రతుకనేరవు. ఐదు లేక ఆఱు కణుపులుగల, ఇంచుమించు అడుగుపొడుగుగా తీఁగమొక్కలంగోసి మూఁడుకణుపులు భూమిలోను, ఒకటి రెండు కణుపులు పైకిని, ఉండునట్లు గట్లపై అవిసిచెట్లనీడను పాతి, వేళ్ళకు చెమ్మమాత్రము తగులుచుండునట్లు బోదెలలో నీరు బెట్టుచుందురు. మే నెలమొదలు నవంబరు నెలకు నీయగరు తోటలను నాటుచుండుట యాచారమైయున్నది. వీటికి చెలువులలో అడుగున ఊరినమన్నే గాక బాగుగ ముక్కిన పశువులపెంటయు, పొడుము చేసిన ఆముదపుపుచ్చును, ఎరువులుగ వేయుచుండుట మంచిది.

నాలుగునెలలకు ఆకులు కోయ వీలగును. పండాకునకు ముదురాకును, కవటాకునకు లేఁతాకును కోయుచుండ వలయును. ఒక్కయెకరము తోఁటయందు సంవత్సరమున 8000000 ఆకు కోయవచ్చునని అంచనావేయఁబడినది. సంవత్సరమునకు పదిహేనువందలు మొదలు మూఁడు వేలవఱకు రాఁబడి వచ్చునని తలంపఁబడుచున్నది.

తమసవనము—తొల్లింటి కులుదేశపు రాజధానికడ నిర్మింపఁబడిన సుల్తానూపురుకడ పంజాబులోనున్నట్లు పోల్చఁబడినది. జనరల్ సర్ కన్నింగ్హామ్ పండితుఁడు జాలంధరపీఠమునకు పశ్చిమముననున్న డోఆబ్ నంతయు తమసవనముగ పోల్చియున్నాఁడు. ఇందు తమసవనవిహార ముండెనని తలంచుచున్నారు.

తమసానది— అయోధ్యారాష్ట్రమున సరయూనదినుండి వేరైన యొకశాఖ. అజంఘడ్ పురముగుండా ప్రవహించి, భూలియావద్ద గంగానదిలో సంగమించుచున్నది. ఈనదీతీరముననే వాల్మీకిమహర్షి యుండినవాఁడని రామాయణము బాలకాండ ౨ అధ్యాయమువలనఁ దెలియుచున్నది.

మధువిశ్వానదులు ధోతియనుగ్రామముకడఁ గలిసిన సంయుక్తప్రవాహమునకు 'తమస' యని పేరయ్యెను. అంతదనుక సరయూశాఖ యనియే వాడుచున్నారు.

మఱియు మధ్యరాష్ట్రముల బండేల్ఖండు నందలి రీవాసంస్థానమున నొకతమసనది కలదు. అద్దాని ప్రశంస రామాయణము అయోధ్యాకాండ ౪౬, మత్స్యపురాణము ౧౧౪ నందునను గలదు. ఇంకను గరవాలుసంస్థానమునను డెహరాడూన్కడను ఒక తమసానది కలదు. ఆనది యమునానదిలో సంగమించు సంగమము పవిత్రతీర్థము. అట బర్మ్మారుపురము కలదు. అటనే ఏకవీరుఁడు జన్మించెనఁట. ఏకవీరుఁడు హైహయ లేక హేహయుఁ డనంబడువాఁడును, కార్తవీర్యార్జునుని పితామహుఁడు కృతవీర్యుని తండ్రియునై హైహయవంశ క్షత్రియులకు మూలపురుషుఁడు. దీనిం గూర్చిన ప్రశంస దేవీభాగవతము ౬ అధ్యాయము, ౧౮—౨౩ లందుఁ గలదు.

తమాటీకాయ (సీమవంకాయ)— ఆంగ్ల. Tomato, Love apple. దీనికి వేర్వేఱుచోట్ల వేర్వేఱుపేరులు కలవు. సీమవంకాయ,

కర్పూరపు వంకాయ, ఎఱ్ఱవంకాయ, టమాటి కాయ, ఇంక నెన్నియో పేర్లు. కొందఱివి ఆంగ్లులచే మనదేశమునకు రప్పింపఁబడిన వందురు. భోజ్యశాకపదార్థము.

కాయలు కూరజేయుదురు. పండ్లు చలువ, మేహశాంతి, పైత్యశాంతి గల్గించు ననియు, సెగరోగముగలవారికి చాల యనుకూలముగ నుండు ననియుం జెప్పుదురు.

తమాలవృక్షము (చీఁకటి ప్రాను)-

లా. Xanthochymus Pictorius లేక Gwcinia Xanthochymus. సం. తాపిఞ్చ, తమా, తమాలక, తమాలపత్త్రవృక్ష.

ఇది దట్టమై వెన్నెలరాత్రులందు ప్రాము వెలుతురుం జొరనీయనియాకులు గల్గి క్రిందఁ గానరానిచీఁకటిగ నుండుచెట్టు గాన చీఁకటి మ్రానని పేరిందినది. నదీతీరములందుఁ జక్కఁగ పెరిఁగెడిది. కొన్ని గ్రంథములందు తమాలము నకు నీలతాల యనుపేరు వాడిరి. కాని యది హింతాలవృక్షమున కిన్వయించుపేరు.

దీనియాకులరసము, చెక్కరసము, లేక కషాయమునందు వాఁపులు, తాపము, వేఁడి నివారించుగుణము కలదనియు, వేపచెట్టు గుణము లన్నియు దీనియందుఁ గలవనియు నందురు.

తమిళభాష (వ్యాకరణములు)—

(అఱవభాష) తమ్మిళభాషకు ఆదిని ప్రథమ సంగమునాఁడు 'అగత్తియ' మనువ్యాకరణము చెప్పంబడినది. ఇది అగస్త్యమహర్షికృత మని తోఁచెడిని. రెండవసంగమునాఁటికి ౧ అగత్తియమ్, ౨ తొల్కాప్పియమ్, ౩ మాపురానమ్, ౪ ఇసైనునుక్కమ్, ౫ బూదపురానమ్ అను నైదువ్యాకరణము లుండినట్లు తెలియుచున్నది. మూఁడవసంగమునాఁటికి అగత్తియమ్, తొల్కాప్పియము లనురెండే చెప్పంబడినవి. వీటియందు తొల్కాప్పియము వ్యాఖ్యానించిన సుప్రసిద్ధవ్యాఖ్యాతలెనుంట.

దీనిని రచించిన తొల్కాప్పియునాఁడు పాండ్యతెంబడు, అప్పటిపాండ్యభూపాలుండగు నిలందరు తిరువిల్ పాండ్య ప్రభువు సభాస్థానమునం దాంగిరాశిన ప్రశంసయందు చదివి వినుపింపఁజేసె ననియు, అదంగోట్టాశాన్ మహాశాస్త్రవ్యాపకుడు చతుర్వేదపారంగతుండను నాతు నోకవిప్రుండు ప్రశ్నలడిగి మొదటివ్వ విద్య నుపాసించి, ... సమర్థుం డనెను సహా ... బోధించినాఁడు సిద్ధాంతనాథగను నియమిత ... ఉపాధ్యాయుడగు పాండ్యునిమనుచు చెప్పఁబడినది. (తమిళసంగములు చూడుఁడు.)

తమిళసంగములు (మూఁడు)-

ఆఱవ దేశమున మదురాపట్టణమున తమిళసంఘము లుండె టయు, దానిని క్రమముగా పాండ్యరాజులు పోషించిరనియు, క్రీ. పూ. వేయిసంవత్సరములనాఁటికే యుండెడి దనియు పరిశోధకులు అనుచున్నారు. పిదప పాండ్య, చేర, చోళ ప్రభువులచే నాదరింపఁబడి వృద్ధినొంది వ్యాపించిన దందురు.

క్రీ. వె. ఐదవ శతాబ్దాంతమునను, ఆఱవ శతాబ్దప్రారంభమునను, దక్షిణసీమల కుత్తరసీమలనుండి జైనస్వాములు, బౌద్ధభిక్షువులు, శైవభిక్షులు, సిద్ధభిక్షులు, తమతమమతములను బోధించువారుగ నేతెంచి, ముక్తిమార్గములను బోధింప మొదలిడిరి. మొదట రెండును ప్రజల కంతగ రుచించినట్లు గానరాదు. కడపటిరెండు మతములును ప్రజలహృదయముల నాకర్షించి, దేశమునందు నాటుకొని, ఊరూర దేవస్థానముల కేర్పాట్లు గల్గించె ననియు, ఇప్పటి దక్షిణదేశ దేవస్థానముల కిదియే మూలమనియు సుప్రసిద్ధ విద్యాధికులగు పి. టి. శ్రీనివాసయ్యంగారు తమ History of the Tamils from the

earliest times to 600 A. D. అను గ్రంథమున వివరించియున్నారు.

అప్పటి శివభక్తులకు 'శివనాడియారు' లనియు, నాయన్మారు (ఇప్పటి నయనమారు్) లనియు పేరులు కలుగ యయ్యెను. విష్ణుభక్తులకు ఆళ్వారు లనుచుండిరి. ఈభక్తులు స్థిరపడి, దేశమంతటను వ్యాపించి, దేవస్థానములు తెలుచ్చె, విద్యాధికులగు భక్తులచే స్థలపురాణములు వ్రాయంబడుటతో నాగరిక, ప్రభువుల యాదరణాభిమానములంగూడఁగల్గి దేశభాష యభివృద్ధినందసాగె ననియందురు.

పాండ్యదేశపు రాజధానిగ నక్కాలమందుండిన యిప్పటి మధురజిల్లా, మధురయందు ప్రధాన దేవస్థానమగు సుందరేశ్వరుని మాహాత్మ్యములకు 'తిరువిళైయాడల్' అనిపేరు. ఇవి రెండు సంస్కృతగ్రంథములుగను, రెండవ గ్రంథములుగను రచింపంబడినవి. ఇవిగాక అఱువదిముగ్గురు భక్తులకథలును, అఱువదినాల్గురవ్వాముల మాహాత్మ్యములును సుప్రసిద్ధములుగ నీభాషయందుఁ గలవు. వీటికాలము సరిగా తెలకున్నను క్రీ. వె. ౪౨౦సం॥ ప్రాంతమేమోయని కొందఱు పరిశీలకు లనుచుందురు. శివభక్తుండును విద్యావిశారదుండు నగుకవియు, విప్రుండును నగు తిరుంగానసంబందార్ పదేసి పద్యముల చరణముగ నోకగానము రచించియం దీసంగతి చెల్పియున్నాడు.

క్రి. వె. ఆఱవశతాబ్దపు తమిళసంగస్థాపనముంగూర్చి కొందఱు పరిశీలకు లీసంగములు మతసంబంధములనియెదరు. కాని ఇరైయానార్ అగప్పొరుల్ గా రిది విద్యాసంగ మనివివరించిరి.

పాండ్యరాజ్యము స్వతంత్రరాజ్యమై యుండినయాదికాలమున,తొలుత నొక మధుర యను పేరుగల రేవుపట్టణ మప్పటి ప్రభువులకు రాజధానిగ నుండిన దఁట. అది దక్షిణపుకడ నెక్కడనో పశ్చిమసముద్రతీరమందుండెనఁట. దానిని దక్షిణమధుర యని పరిశీలకులు పేరిడియున్నారు. అందు మొదటి తమ్మిళవిద్యాసంగముండినదఁట. ఆపురము కొంతకాలమునకు సముద్రాక్రాంతమై, దేశమున నల్లకల్లోలము గల్గినటఁటే నాసంగ మంతరించి యుండనోపు.

పిదప రాజధాని 'కోర్కాయ్' అను వేఱొక రేవుపట్టణమునకు మార్చంబడిన దఁట. అది యిప్పటి తూత్తుకుడిప్రాంతమునం గలదు. దాని కక్కాలమునాఁడుకవాడపుర మనియు, పాండ్యకవాడపుర మనియు వాడుకలు గల్గెనఁట. అందు రాజధానికాలమున రెండవ(లేక మధ్య) తమిళసంగము స్థాపింపంబడి వర్ధిల్లెనఁట. కొంతకాలమున కదియు సముద్రాక్రాంతమగుట కారంభమైనకతన, నాసంగ మంతరించియుండునని తలంపం బడుచున్నది.

పిదపఁ బాండ్యరాజధాని నిప్పటి (దక్షిణ) మధురాపురమున స్థాపించి రఁట. దీనిని పరిశీలకు లుత్తరమధురయని పేరిడి వాడుచుందురు. ఉత్తరమధుర యనినంతనే యిది ఉత్తరదేశమున వ్రజమండలము (తొల్లింటి శూరసేనదేశాంతర్గత మధుర) కాదని చదువరులు మనసునందుంచుకొనవలసియుండును. ఇది పాండ్యదేశములోని మధుర.

ఇందునుండి మూఁడు భేదకాలములందు పాండ్యదేశమునకు రాజధానులుగ నుండిన మూఁడుపురములం దేర్పడిన మూఁడుసంగములని తేలుచున్నది. ఈసంగములు పాటలరూపముగ నుండిన యానాఁటికవిత్వములను రచింపం జేయుటకు పరిశీలించి శుద్ధత నంగీకరించుటకు విలువ తక్కువయగునేని నిరాకరించుటకుఁ గూడ రాజావలంబనము గల్గినవిగఁ జెప్పంబడినవి.

జయమందినపాటలు సానోర్ర్నెయ్యూ లనియు, (పురాతనమహనీయులకవిత), పైరా

సానోర్త్రెస్యయ్యాలనియు (తరువాతిమహానీయుల కవిత) ద్వివిధముగ నున్నవి. కాని యిట్టి కవితా సముదాయమునకు శిలాప్పడిగారమ్, మసిమేగలై యనంబడు రెండుగానములం జేర్చిన కతన సంశయగ్రస్త మాయెనంట. పరిశీలనల నుండి యీ రెండును కేవలాధునికములై సంగము లంతరించియుండనికాలమున రచింపంబడినవిగా తేలుచున్నదంట. ఇంక సంగములను వివరింతుము గాక. ఇఱైయానార్ అగప్పొరుల్ వ్యాఖ్యాత వివరణము.

౧ వ సంగము—మొదటిసంగ మనియెదరు. ఇందు వేత్రాసురుడలం గల్గి త్రిపురములం దహించినశివుండు మురుగన్ అనుపేరునను, పర్వతమును వంగంజేసిన అగత్తియానార్ (అగస్త్యమహర్షి) యును, ముదినాగారాయర్ (సర్పశిరస్కుండు), ధనాధినాథుండగు కుబేరుండును మొదలగువారు సభ్యులుగను, వీరిక్రింద ౪౪౪౯ పండితకవులు రచించువారుగను, అగత్తియము వ్యాకరణముగను ఉండినకాలము ౪౪౦౦ సంవత్సరములుగను చెప్పంబడినది. ఇందు ౮౯ ప్రభువులు స్థిరపఱచుపండితులం దుండిరంట. అందేడ్గురు భూపతులు కవిత్వపీఠ మెక్కినవారంట.

౨ వ సంగము—దీనిని మధ్యసంగ మనియెదరు. ఇందు అగత్తియానార్, తొల్కాప్పియనార్ (తమిళభాషా వ్యాకరణములు చూడుండు), ఇరుందైయూర్, కరుంగోలి, మోశి, వెళ్లూర్ కాప్పియనార్, శిరుపాండురంగన్, తువరై యనంబడు ద్వారసముద్రము నేలు భూపాలుండగు తిరైయాన్మారన్ (మహీపతి), కీరందై మొదలగువా రేబదితొమ్మండుగురు సభ్యులనియు, వారిక్రింద మూండువేల యేడువందల మంది పండితులు కవులై రచించువారలుగను అగత్తియమ్, తొల్కాప్పియమ్, మాపురానమ్, ఇసైనునుక్కమ్, బూదపురానమ్ అను నైదు గ్రంథములు వ్యాకరణములుగను నుండిన కాలము ౩౭౦౦ సంవత్సరములుగను చెప్పంబడినది. ఇందు ౫౯ పాండ్యభూపతులు స్థిరపఱచు పండితులుగ నుండిరంట. వారియం దైదుగురు కవిత్వవేదిక నధిష్ఠించినవారంట. సంగరంగము కవాటపుర మంట.

౩వ సంగము—దీనిని కడపటిసంగమనియెదరు. ఇందు శిరుమేదావియార్, సేందంబూదనార్, అఱివుడైయరానార్, పెరుంగున్రూర్, కైజార్, ల్లావ (చిన్న) తిరుమారన్, నల్లందువనార్ (మధురవిద్వాంసుడనంబడినవాండు), మరుదన్, ల్లనాగనార్, నక్కీరార్ (ఈయన పాఠశాలాధ్యాపకుని పుత్త్రుండంట) మొదలగు ౪౯ గురు సభ్యులనియు, వారిక్రింద ౪౪౯ పండితులు కవులుగ రచించువా రుండిరనియు, అగత్తియమ్, తొల్కాప్పియమ్ వ్యాకరణములనియు, ఉండిన కాలము పదునెనిమిదివందల యేబదివత్సరములనియుం జెప్పంబడినది. ఇందు ౪౯ ప్రభువులు స్థిరపఱచు పండితులుగ నుండిరంట. అందు మొదటిభూపతి ముదత్తిరుమ్ మారన్ అనుపేరు గలవాండు. కవాటపురమునుండి రాజధానిని త్తరమధురకు మార్చి, ఈకడపటిభూపాలు నట స్థాపనం జేసి, యందు తాను సభ్యుండైనవాండంట. కడపటిభూపాలుండుగ్రపాండ్య యనంబడిన ఉక్కిరప్పెరువాలుడి యనియు, సంగరంగ మిప్పటి మధురాపురి మనియుం జెప్పంబడినది.

తమోదీపన్యాయము— చీంకటి-దీపము అనియర్థము. చీంకటియందు దీపముం బట్టుకొని వెళ్లిన చీంకటిబాధ యుండదని భావము. పరిహారోక్తియం దీన్యాయము వర్తించును.

తమోర్ధ్వజపురము—ఇప్పటి తామ్లూకు పురము. రూపనారాయణీనదీతీరము. తొల్లింటి

తామ్రలిప్తదేశ మేలిన తిమోర్ధ్వజమహారాజు కు రాజధానిగ నుండినపురము. (తామ్రలిప్త దేశము, బంగాళా దేశము చూడుడు.)

తమోర్ధ్వజ మహారాజు—తామ్రలిప్త దేశము చూడుడు.

తరంగసంచలనము- మాక్సువెల్ సిద్ధాంతము చూడు.

తరక్షుఢాకినీన్యాయము—పులివాహనము నెక్కి బయలువెడలిన ఢాకినీశక్తి యనుశక్తి కింకనుభయ మింకను లేయని భావము.

తరచగాదరచగా తథ్యం బయలుపడుతుంది— ఆంధ్రలోకోక్తి.

తరణి గోత్రము- పరాశరగణముచూ.

తరస్వాస్ గోతము— [illegible] ఉపగణము చూడుడు.

తరిగిసకూరచెట్టు—తంగేడుచెట్టుచూ.

తరిగొండ వేంకమ్మ— ఆంధ్రకవులలో నాఘనురాలిగఁ బరిగణింపఁ బడినది. ఈమె బాల్యమునందే వైధవ్యముకల్గి విష్ణుభక్తురాలైన గోల్కొండ వ్యాపారిస్త్రీయో, లేక నందవరీక నియోగినియో యైయున్నది. మంచి సాహిత్యముగల విద్వాంసురాలు. కడప మండలములోని తరిగొండ కాపురము. వశిష్ఠసగోత్రము. ఈమెతండ్రిపేరు కృష్ణయామాత్యుఁడు.

ఈమె రాజయోగసార మను ద్విపదకావ్యము, భాగవతద్వాదశస్కంధము, వీటిని తరిగొండ నృసింహస్వామికిం గృతి సమర్పించి, శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తితో పెద్దతిరుపతి కేతెంచి, యట శేషకాలము గడపుచు నట వేంకటాచలమాహాత్మ్య మను పద్యకావ్యము రచించెను. తాను సందర్భానుకూలముగ జేసిన శృంగారవర్ణనలు శ్రీకృష్ణుఁడే తనకు వివరించుచుండెనని చెప్పుకొనినది. తిరుపతికొండపై నేటికిని తరిగొండ వేంకమ్మగారియిల్లనియు, నూయి (బావి) యనియుం జూపుచున్నారు.

తరిగొప్పుల మల్లనకవి- ఆంధ్రకవులలో మధ్యకవులందు పరిగణింపఁ బడినవాఁడు. నియోగి యని తెలంపఁ బడుచున్నాఁడు గాని బహుశః తెలగాణ్యపు నియోగి (గోల్కొండ వ్యాపారి శాఖ) గానోపు.

దత్తనామాత్యుఁ డితని కన్నతండ్రి యనియు, దత్తాత్రేయయోగి తనకు గురుఁడనియు, అర్వీటి తిరుమలరాజు కొమరుఁడగు వేంకటరాయల యాస్థానకవి ననియుఁ జెప్పుకొని యున్నాఁడు ఈ వేంకటరాయలు చంద్రగిరి రాజధానిగ క్రీ. వె. ౧౫౮౫ మొదలు ౧౬౧౪ వఱకును రాజ్యమేలినవాఁడు. రచించినది చంద్రభాను చరిత్ర మనుప్రబంధము.

తరీపశాలిధాన్యము—మూఁడు నెలలలో పండు శాలిధాన్యమునకు పేరు

తరుణజ్వరము ఆయుర్వేద వైద్య శాస్త్రమున నైదు లేక యేడు రోజులు పీడించు జ్వరమునకు తరుణజ్వర మందురు. కొన్ని కారణాంతరములచే నిది తొమ్మిది లేక పదునొకండు దినములవఱకుంగూడ పీడించు నందురు.

తరుణదధి—ఐదురోజులు నిల్వయుంచిన పెరుఁగునకు పేరు.

తరుబూజా (కరిబూజా) పాదు — తరుబూజాపండు వేసవియందు చల్లఁగ మనోహర మైయుండుం గాన పైరుచేయఁ బడుచుండును. ఇది పుచ్చజాతిలోనిది. కోలగనో, గుండ్రము గనో యుండుపండు. లోన కండ తెల్లగను, ఎఱ్ఱగను, గులాబీపువ్వువంటి యెఱ్ఱరంగుగను నుండు మూఁడు భేదములు కలది. గింజలు నల్లగను, తెల్లగను బూడిదగుమ్మడి పండులోని గింజలం బోలియుండును. ఈపండునం దధికముగ చల్లని నీరుండి తీయనిసమరుచిం గలియుండును.

తరుబూజా పండులోనినీరు దప్పిని, మార్గాయాసమును, బడలికవలనఁ గల్గినవేఁడిని శమింపఁజేసి, పైత్యతీవ్రతను,రక్తములోని వేఁడిని తగ్గించి, మూత్రమును చక్కఁగ వెడలించి పైత్యజ్వరము నడంచును. దోషజ్వరమునందు గర్భములో పుండు కానీయక ఆఁపును. శ్లేష్మమును పలుచనజేసి వెడలించును. ఉష్ణతత్త్వము గలవారి కనుకూలము. వాతతత్త్వము గలవారికి అపథ్యమై యుండును. దీనికి పరిహారము తేనె, పంచదార, గుల్కందు. విత్తులయందును నీగుణములే కలవందురు.

తరైజిల్లా నేపాలూ నగరము ప్రధాన స్థానము. (అగ్రా ప్రోవిన్సు చూడుఁడు.)

తరోగణగోతము— ఉపమన్యుగణము చూడుఁడు.

తర్కవాదములు— వాదములుచూ.

తర్కశాస్త్రప్రమాణము లెనిమిది— ప్రమాణము లెనిమిది చూడుఁడు.

తర్కాసనము యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలో నొకటి. ఇది పూర్వతర్కమనియు, వామతర్కమనియు, దక్షిణతర్కమనియుఁ ద్రివిధః

౧ పూర్వతర్కాసనము- స్వస్తికాసనము వైచి రెండు మోచేతులను రెండుతొడలమధ్యగా నానించి, రెండుఅరచేతుల దరిఁజేర్చి నేల మోపి ఆ అరచేతులందు తలను మోపి యోచనసేయు రీతి నుండుట పూర్వతర్కాసనము.

౨ వామతర్కాసనము - స్వస్తికాసనము వైచి కూర్చుండి,ఎడమతొడపై ఎడమ మోచేయి మోపి, దాని అరచేతియందు తలనానించి కుడి చేతిని కుడితొడపై మోపియుండుట వామతర్కాసన మనంబడును.

3 దక్షిణతర్కాసనము - స్వస్తికాసనము వైచి కూర్చుండి కుడితొడపై కుడి మోచేయి మోపి దాని అరచేతియందు తలనానించి ఎడమ చేతిని ఎడమతొడపై మోపియుండుట దక్షిణతర్కాసన మనంబడును.

దీనియభ్యాసము విశ్రాంతి నిచ్చి చిత్తైకాగ్రతం గల్గించునని చెప్పఁబడినది.

తర్డుక్లాసుపేపరు (థర్డుక్లాసుపేపరు (Third Class Paper—వాణిజ్య సంబంధ పరిభాషాపదము. తక్కువ స్థితిగతులవారికి పూచీ గలహుండీలు,బిల్లులు, చెక్కులు మొదలగువాట్లకీ పేరు వాడుచున్నారు.

తర్పణము లిచ్చుటకు క్రమము— ఈక్రమము స్మృతిశాస్త్రములం దిట్లు చెప్పఁబడినది.

శ్లో॥ ఆదౌ పితా తథా మాతా సాపత్నీ మాతరి స్తథా। మాతామహస్సపత్నీకా హ్యాత్మపత్న్యస్త్వనంతరమ్॥ సుత భ్రాతృ పితృవ్యాశ్చ మాతులస్సహభార్యకా। దుహితా భగినీ చైవ దౌహిత్రో భాగినేయకః॥ పితృష్వసా మాతృష్వసా జామాతా భావుకస్నుషా। శ్వశురస్స్యాలకశ్చైవ స్వామినో గురు రిక్థినః॥

అనఁగా తొలుతను పితృ, పితామహ, ప్రపితామహులును, తరువాత తల్లి, తండ్రితల్లి (పితామహి), తాతతల్లి, (మాతృపితామహి), సవతితల్లులు, మాతామహులు, (అనఁగా తల్లి తండ్రి, తల్లితల్లి యని భావము). తన (స్వ) భార్యలు, పిదప సుతులు, సోదరులు, పినతండ్రి పెదతండ్రులు, (తండ్రి సోదరు లని భావము), మేనమామలు (వారిభార్యలు సహా), దుహిత— (కుమార్తెలు), పిదప తన యక్కసెల్లెండ్రు, దౌహిత్రులు, మేనల్లుళ్లు, తరువాత తండ్రితోఁ బుట్టువులు, పిదప తల్లితోఁబుట్టువులు, తరువాత అల్లుళ్లు, భావమరదులు (తోఁబుట్టువు పెని

మిటి), మేనత్త లేక మేనమామల సంతానము, తరువాత అత్తగారు, (భార్యతల్లి) పిదప భార్యతోఁబుట్టువులు, ప్రభువు, గురుఁడు నని యెఱుఁగునది. ఇది శ్రాద్ధాంగము. పితరుల దాహ శాంతికై చేయునది.

తలకాౘడు—ఒకప్పుడు చేర దేశపు రాజధానిగ నుండెను. ఇప్పుడు పాడై, కావేరీనది యొక్క ఇసుకదిబ్బలక్రింద నున్నది. మైసూరు రాజ్యమున శ్రీరంగపట్టణమునకు ౩౦ మైళ్ళు. తొల్లింటిపేరు శిరోవన మనియుండె నఁట.

తలగడకిందతాఁచు—ఆంధ్రలోకోక్తి.

తలలు బోడులైతే! తలఁపులు బోడులా?— ఆంధ్రలోకోక్తి.

తలవెండ్రుకలు— బలమగు భూతి యద్దముగుండా తలవెండ్రుకలను జాగ్రతగా పరిశీలించునెడ అవి కొన్ని పలుచని రేకులవలెను, కొన్ని గుండ్రనితీఁగలవలెను స్పష్టముగఁ గానవగును. ఇట్లనుటవలన రెండేవిధములని తలంపరాదు. పలుచని రేకు మొదలు గుండ్రనితీఁగవఱకు మధ్యంగల అన్ని రకముల దళసరులతో తలవెండ్రుక లుండును. కొన్ని వెండ్రుకలు దంటగా (Double hair) నుండుటయుం గలదు. ఇందు పలుచని రేకులంబోలిన వెండ్రుకలు నొక్కులతో ఉంగరముజుత్తుగ (Curly hair) నుండును. వీటిని కుటిలాలకము లందురు. ఇంక గుండ్రని తీఁగెలంబోలు వెండ్రుకలు సాపుగ నుండును. (Straight).

ఈవెండ్రుకలు శిరస్సు మొదలగు వెండ్రుకలుండుతావులంగల చిన్నచిన్న గూఁటులనబడు నుండు రంధ్రములందు నాటుకొని లోఁతునకు లేఁతయనఁటిదవ్వవలె నగుచునెదుగుచుండును. ఈగూటిని Follicle అనెదరు.

అకస్మాత్తుగా మనస్సునకుంగల్గిన దుఃఖము (Sudden shock) గాని, చిరకాలము బాధించిన యధైర్యముగాని, తలవెండ్రుకల కుదుళ్ళలోనికిం జేరుకొనుచుండు నల్లని రంగుపదార్థపు పరమాణుబిందువులను (Small particles of black colouring matter of energey) అనఁగా శరీరసామర్థ్యమువలనఁ గల్గెడిదానిం జెఱిపి పాడుచేసి వర్ణవిహీనమగు తెల్లవెండ్రుకలం గల్గించును. ఇది వార్థక్యమున రక్తహీనమై బలక్షీణ మగుటం గల్గించుటయుం గలదు.

నల్లగ పెరుఁగుచుండు వెండ్రుక లకస్మాత్తుగఁ గల్గిన దుఃఖభరమున నంతటితో నెఱసిన సాదృశ్యము లరుదుగ సంభవించును. కాని తఱచుగ నుండనేరవు.

శరీరమునందలి రక్తబలమును, రక్తమునందలి స్వచ్ఛతయుంగూడ వెండ్రుకలకు ముఖ్యము. వెండ్రుకలగూళ్లు చాల లోఁతుగనుండు రంధ్రములు. వీట్లలోనికి రక్తమే బలమును పంపుచుండును. ఈబలమే వెండ్రుకలకు నిగనిగలాడు నల్లనిరంగు గల్గించును. శరీరమందు రక్తసమృద్ధి లేకుండినను, ఉండినరక్తము నిస్సారమై పటిమలేనిదైనను, అది యందఁజేసెడి బలమును నిస్సారమే గాన, వెండ్రుకలు నల్లరంగుం గోల్పోయి నెఱియ నారంభించును. సరిగా పెరుఁగఁజాలవు.

వెండ్రుకలు తమ కుదుళ్ళలో మొక్కలం బోలియే యుండునవి గాన అతిశీతలమును అత్యుష్ణమును వెండ్రుకలను బాధించునవిగనే యెఱుంగవలయును. అవి కుదుళ్ళలోని చెమ్మ నార్చివేయుటయు, అత్యుష్ణమొకప్పుడు కుదుళ్ళలోని లేఁతరోమమూలముల నుడుకునట్లు చేయుటయు జరుగుం గాన వెండ్రుకల కీరెండును పడవు. భద్రముగఁ గాపాడఁబడిన వెండ్రుకలు త్వరితముగను, బలముగను పెరుఁగును.

మఱియుం దలవెండ్రుకలమొదట చుండు, చెమట మొదలగు నపరిశుద్ధతల నుండనీయక పరిశుభ్రముగ నుంచుట యత్యవసరము.

కుదుళ్ళలోనికి నల్లనిరంగుగ నగు బలమును శరీరమందలి రక్తము పంపుచుండును. గాన వెండ్రుకలకడ కీబలము సరిగాచాలక పొడవుగ పెంచబడిన వెండ్రుకల మొదళ్లు బలవంతములుగను, కొనలు బలహీనములుగను తఱచు గాననగు చుండును. ఇట్టితరుణమున పొడవువెండ్రుకల కొనలు కొంచెము కత్తిరించితిమేని తక్కిన వెండ్రుకలు చక్కగా బలపడు ననియుఁ గని పెట్టఁబడినది. చెట్లయందుఁ గొన్నికొమ్మలం గోసివైచిన తక్కినవి బలపడినట్లే వెండ్రుక లును బలపడెడిని.

తలవెండ్రుకలు తమబరువుచే తాము క్రిందికి కొంచెముగ లాగఁబడుచుండునట్లు స్వల్పముగు శ్రమకు లోఁబడెనేని అది యొక్క వ్యాయామమువలె పెరుగుటకు బలపడుటకు మంచి అను కూలపరిస్థితిని సమకూర్చు నని పరిశీలకులు కనిపెట్టిరి.

వెండ్రుకలకును తల్లి, తండ్రి, తాత మొదలగు పూర్వుల వెండ్రుకలతో పోలికగలదు. మఱియు శ్రావ్యమగు సంగీతము తలవెండ్రుకలయం దున్న బలహీనతను బాపు ననియు, ఆగానము నెమ్మదిగను మెల్లగను పాడవలయు ననియు, ఈగానౌషధ మనుదినమును మితముగ నుండు నట్లు సంభవించిన పరిశుభ్రత (శరీరమునందలి రక్తపుష్టి)యుంగూడ, నెఱసినవెండ్రుకలుగూడ బలపడి నల్లవాఱు ననియు, పరిశీలనలవలనఁ గని పెట్టఁబడినది. రిండోళ్ళు, పెద్ద బాకాలు, కర్ణ కఠోరధ్వనులు గల ఎలుఁగెత్తి యఱచిపాడు గానము తలవెండ్రుకల కపాయకర మనియుఁ గనిపెట్టఁబడినది.

తలుఁడు— పూరువుసంతతి చంద్రవంశ క్షత్రియుఁడు. తండ్రి పరిక్షిత్తు. పితామహుఁ డభిమన్యుఁడు. సోదరుఁడు శలుఁడు, జనమే జయుఁడు; తల్లి సుశోభ.

ఇందు తలుఁడు, శలుఁడు అనువారలు వామ దేవర్షి యొక్క గుఱ్ఱముల నపహరించి యాతని కోపానలమున హతులైరనియు, జనమేజయుఁ డను నరపతియాయె ననియుం జెప్పఁబడినది.

తలుపులు తెరచిన ఇంట్లో కుక్క దూరినట్లు—ఆంధ్రలోకోక్తి.

తల్లి కడుపు చూచును, భార్య తల వెండ్రుకలం జూచును—(కడుపుచూచుట భోజనముంగూర్చి కనుఁగొనుట. తలవెండ్రుక లం జూచుట, తలదువ్వుకొనుట మొదలగు శృంగారము లనిభావము.) ఆంధ్రలోకోక్తి.

తల్లిగండము పిల్లగండము కాని మంత్రసానిగండ ముండునా?— ఆంధ్ర లోకోక్తి.

తల్లిగేదెం జూచియు పిల్లదూడం జూచియు పాడింజూచియు మరీబత్తె ను బేరమాడవలెను— ఆంధ్రలోకో.

తల్లి చనిపోతే తండ్రి పినతండ్రివంటి ప్రేమగలవాఁడే యగు నన్నట్లు ఆంధ్రలోక

తల్లిచెవులు త్రెంపినయోగ్యునకు పినతల్లిచెవులు పిండివొుక్కలవం టివే—(పిండిమొక్క కొండపిండిచెట్టుయొక్క మొక్క.) ఆంధ్ర లోకోక్తి.

తల్లిదే వలపక్షము ధరణిదే వల పక్షము—ఆంధ్రలోకోక్తి.

తల్లి దైవము, తండ్రి ధనము — ఆంధ్ర లోకోక్తి.

తల్లిరోసినపిల్లను దాది రోయదా? (రోయుట అసహ్యించుకొనుట)ఆంధ్రలోకోక్తి.

తల్లిసైతము పిల్ల ఏడ్వనిదే పాలి య్యదు—(కావలసిన దడుగుచుండ వలెనని భావము) ఆంధ్రలోకోక్తి.

తవాక్షీరి— లా. Bambussa Arundinacea. ఆంగ్లము. Bamboo Manna సం. తవాక్షీరం, తుగా, తుగాక్షీరీ, వైణవీ. కొందఱు వంశరోచన యనిరి కాని యది నైఘంటికము కానేరదు.

ఇది గట్టిపడిన వెదురుపాలు. ముదిరిన పాడు వెదురుబొంగులందు లభించును. తవాక్షీరి చలువచేసి, మేహశాంతిం గల్గించి, బలము, వీర్యపుష్టి చేయుననియు, హృద్రోగములు, వేడి దగ్గులు, తాపములు, నివారించు ననియు, లోపలి గాయములను మాన్పుననియు, మనస్సునకుల్లాసము గల్గించు ననియు, ఇంచుక మలబద్ధము ధాతునష్టము గల్గించు ననియుఁ జెప్పఁబడెను. తవాక్షీరికి తేనెయు, కుంకుమపువ్వును విఱుగుడు లందురు.

తవిదలు (రాగులు)— చోళ్లు చూ.

తస్కరకందు న్యాయము— కందు అన పెనమున కర్థము. ఒక దొంగ తాను తస్కరించియుండిన పెనముపైనట్లు పోయుచు అమ్ముచు దుకాణము పెట్టెను. అవి చేతిగాక లాభములేక పోవుటయే గాక, పెన మెవ్వరిదో వారు దానిం జొచ్చి యా దొంగుని ప్రభుత్వ భటుల కప్పగించిరంట.

దోపిడియొక్క బుద్ధిహీనతం గూర్చి యీ న్యాయము వర్తించును.

తస్కరస్య పురస్తాత్కక్షే సువర్ణముపేత్య సర్వాం గోష్ఠాటన మితి న్యాయము—


ఒకదొంగను సోదాచేయుచుండగా దొంగిలించినబంగారము వాని చంకయం దిఱికించి దాఁచుట దొరకెనఁట. వాఁ డింకను తక్కిన తనశరీరావయవములను సోదా యిచ్చుటంబోలి నిరుపయోగకృత్యమును (తానుదొరకియు) తన నిర్దోషముం దెల్పుటకుఁ జేసినపనిం దెల్పుట న్యాయము వర్తించును.

తాండి గోత్రము—అయాస్యఉపగణము చూడుఁడు.

తాండిగోత్రము- ఔతథ్యఉపగణముచూ

తాండినగోత్రము- కపిఉపగణముచూ.

తాంత్రికలిపి—ఇదిభారత దేశపులిపులలో నొకటి. దేవనాగరి (బ్రాహ్మి) లిపినుండి కల్గిన మార్పు. అశోకుని కాలము (క్రీ. పూ. ౨౭౨-౨౩౨) కన్న రెండు లేక మూఁడు వేల సంవత్సరములకుఁ బూర్వము ప్రచారము నంది యుండెనని పండితులు ననుచున్నారు.

తాంత్రిక చిత్రాక్షరము.	చిత్రాక్షరపు పేళ్ళు.
	కాముఁడు, శివుఁడు.
	ఏకపాదము, ఏకాదశాధార ఆదిశక్తి
	ఇంద్రాణి.
	అమృతకలశము, అమృతేశ్వరి.
	ఉమ, కర్ణ.
	తార, ధ్రువము.
	బిందు.

తాంత్రిక చిత్రాంకనము.	చిత్రాంకనపు పేర్లు
	విసర్గ.
	క్షితిలిపి.
	కరుణ, మణిపూరము, పద్మము.
	రక్తము, భుజము.
	యువు, నాసికము.
	శరము.
	శూలము.
	పాశము, ప్రసక్త.
	కపాలము, దేహము, శిరస్సు.
	ధనువు.
	ధనువు.
	దక్షిణపార్శ్వము, పార్శ్వము,
	విషము, మహాకాయము, మేరువు.
	ఖాతీత, ఉన్మనీ.
	ఘంటాధారిణి.
	చర్మముండాధారిణి.
	టంకము, అర్ధచంద్రుడు.
	నాదాంతము.

తాంత్రిక సన్నిపాతము— సన్నిపాత దోషము చూడుము.

తాంబూల మిచ్చుట—ఇంటికి చూడవచ్చిన మర్యాదస్థుడగు గృహస్థునకు వెడలికి తాంబూల మిచ్చి సత్కరించుట హిందువుల యాచారము. కాన తాంబూల మిచ్చుట యన మర్యాదగా వెడలిపొమ్మని చెప్పుట కన్వయింపఁ జేయుచున్నారు.

తాంబూలము—తములపాకులు (నాగవల్లీదళములు), పోకచెక్కలు (పూగీఫలములు), సున్నము గలిపిన తాంబూల మనఁబడును. తములపాకులకు సున్నము రాచి ఈనెలఁదీసి వైచి నమలుట తాంబూలము వేయుట యందురు.

ఒకరికి మర్యాదజేయ తాంబూల మిచ్చుతఱి నాకులు చెక్కలు మాత్ర ముంచి యందు సున్న మిడకుందురు. ఒకరికి గౌరవార్థ మిచ్చుతఱినే గాక, తాను భుజించునదనుసహా తాంబూలమున లవంగములు, ఏలకులు, జాజికాయ, జాపత్రి, తక్కోలములునే గాక ధనవంతులు పచ్చకర్పూరము, కుంకుమపువ్వులను గూడ పరిమళము, రుచి గల్గునట్లు తాంబూలనకుం జేర్చుదురు. ఇంకనుగొందఱు కస్తూరికూడ తాంబూలమునఁ జేర్చుట కలదు.

తాంబూలమనిన ఆకు, చెక్క, సున్నములకే యర్థము గాన తక్కిన చేర్చుఁడు ద్రవ్యములు రుచికై పరిమళమునకై చేర్ప బడునవి గాన నివి వేర్వేఱు దేశముల వేర్వేఱుసంఘముల మనుష్యులకు వేర్వేఱు రకముల వస్తువులు చేర్చ నేర్పాటీనడుమ నారంభ మయ్యెను. ఉత్కళులసహవాసమునఁ గొందఱు "పొగాకుమసాలా" యనుదానిని తాంబూలమునకుం జేర్చుట యు, పొగాకుఘాటు భరింపలేని మఱికొందఱు అట్టిదియేమై యించుక ఘాటులేని వస్తువులు మాత్రము చేర్పఁబడి చేయఁబడిన "మిఠామసాలా" యనుదానిం దాంబూలమునకుం జేర్చుటయు ప్రారంభమయ్యెను. బంగాళాతమల పాకులు లభించుతావున గొంటుపోకయు పొగాకు మసాలాయు నిశ్చితము లనియే చెప్పనగును.


సుకుమారులు తము లపాకులకు ముత్తెపుసున్నముఁ గూడ రాయుదురు. తాంబూలమునందు కాచును చేర్చుట ఉత్తర దేశమునుండి నేర్చిన యాచారము. మఱియు బీడాలంగట్టుట ఉత్తరదేశపుపద్ధతియు, కిల్లిలంగట్టుట ఉత్కలులనుండి నేర్చినపదమును, తమలపాకుల చిల్కలం జుట్టుట ఆంధ్రదేశపు పూర్వపద్ధతియు నైయున్నవి. స్వర్గమున తాంబూలములభించునది కాదని చెప్పఁబడినది.

తాగ దప్పిక లేదు మీసాలకు సంపెంగనూనె—ఆంధ్ర లోకోక్తి.

తాగనేరనిపిల్లి బోర్లతోసుకొన్నట్లు—ఆంధ్ర లోకోక్తి.

తాగినవానికి తగ వేమిటి — ఆంధ్ర లోకోక్తి.

తాజమహల్ (ఆగ్రా)—ఇది మార్బిల్ కట్టడము. షాజహానుచక్రవర్తిప్రియ భార్యయగు నూర్ మహల్ బేగం గోరీప నిర్మింపఁ బడిన భవనము. గొప్ప పనితనము గలది. పగటి సూర్యకాంతి గాని,



రాత్రి పౌర్ణమినాఁటి పండువెన్నెలగాని నిర్దుష్టమైన యీమార్బులుతాఁకిగుండా ప్రతిఫలించు కాంతి చెప్పటకుఁగాని వ్రాయుటకుఁగాని వీలులేనిసౌందర్యమును, వింతను గొల్పెడిని. ఈమెకు మంతాజ్ మహల్ అనిగూడ పేరుండె నఁట. ఆచక్రవర్తియు నీమెగోరీప్రక్కనె తరువాత గోరీచేయఁబడెను. ఈతాజ్ మహల్ యమునా నదీతీరముననుండి శాంతోదకములందు ప్రతిఫలించుట వింత గొల్పెడిని. మంతాజ్ మహల్ అనిన ప్రాసాదమం దెన్నుకొనఁబడిన యని యర్థము. ఈమెకు తొల్లింటిపేరు 'అర్జుమాండ్ బాను' అనియుండెను. ఈమె 1629 వ సంవత్సరములో మృతినొందె నని తెలియుచున్నది. దీనిని గట్టినమేస్త్రిపేరు "ఉస్తాద్ ఈసా". ఇది పదునెదువత్సరములు గట్టఁబడెను.

తాటక క్రియ— యోగాభ్యాసమున వాత, పైత్య, శ్లేష్మ, దోష సంజనిత రోగముల వలన నిరోధము కలుగకుండ, నిరోధపరిహారముగ షట్క్రియలు చెప్పఁబడినవి. (యోగాభ్యాసక్రియాషట్కము చూడుఁడు).

అందు తాటకక్రియ యొకటి. ఇది ఒకే విధము. కనుఱెప్పలు మూతపడకుండ కండ్ల నుండి నీరు కాఱువఱకు ఏవస్తువునందైనను లక్ష్య ముంచి చూచు చుండుటయు, అందు ముఖ్యముగ క్రమమున తనముక్కుకొనయందు లక్ష్యముంచి చూచుట యభ్యాసమొనర్చుటయు తాటకక్రియ యనంబడును.

ఇది నేత్రరోగముల నివారించును. శాంభవీ ముద్ర సిద్ధించుట మూలమున దివ్యదృష్టి కల్గుటకు సాధనమగునని చెప్పఁబడినది. కొందఱు యోగసాధకు లీక్రియాభ్యాసమున చత్వారము గలుగకుండునని యనుచున్నారు.

తాటాకుల చప్పుళ్ళకు కుందేళ్ళు బెదరునా?—ఆంధ్రలోకోక్తి.

తాటిచెట్టు—ఆంధ్రదేశమున తాటిచెట్టు గృహస్థున కెక్కువ యుపయోగకర మైనది. తాళ్ళయందు లెక్కలేనిజాతులు కలవు. అందు తఱచుగ నుండు జాతి తప్ప తక్కిన వన్నియు నలంకారార్థము పూఁదోఁటలందు పెంచఁదగిన వియే. తఱచుగ గాననగుచుండు దేశవాళి తాటి యందే శ్రీతాళ మనుజాతికి కమ్మలు పెద్దవి. అం దాకులు మిగుల వెడలుపు పొడవులం గలిగి యుండును. తొల్లింట నీ శ్రీతాళపత్రములను గీచి,పుస్తకములుగఁగుట్టి, గ్రంథములను వ్రాయు చుండిరి. అవి నేటికిని తాటియాకుసంచికలు (పుస్తకములు) లేక గ్రంథము లనియు, అందలి పుటలకు పత్రము లనియు పేరులు గాననగు చున్నవి. దేశవాళీతాటిచెట్టును లాటిన్ భాష యందు Borassus flabelliformis అనియు, ఆంగ్లమున Palmyra Palm అనియు, సంస్కృతమున తాలః, దీర్ఘతనుః, దీర్ఘదండః, దీర్ఘద్రుః, కొందఱు దీర్ఘపాదపః అని కూడ ననిరి కాని యది పోకచెట్టున కన్వయించు పదము. తాటిచెట్టు మిక్కిలి పొడవుగ నెదుగు వృక్షము. ఇది చిరకాలము జీవించి చేవదేఱునది. అతఱి దీని యుపయోగము మెండు. కాన విలువగూడ నధిక మగును.

తాటిచెట్టు పల్లపుప్రదేశముల విస్తారము వృద్ధి నందునది. సముద్రపు ఇసుకలు మొదలగు నిష్ప్రయోజకమగు భూములందు సైత మడవి వలె నయ్యెడిని. కాని సముద్రపు నీటిమట్టముపై వెయ్యి లేక పంద్రెండువందల ఎత్తుగలతావు లందు గానరాకున్నది. కాన ఎత్తుప్రదేశములు దీనికిం బనికిరావని చెప్పవలసి యున్నది. దీని యుపయోగములు మెండు. ఆకులు ఇండ్లపై గప్పుదురు. విసనకఱ్ఱలు, చాపలు మొదలగు వేయిపనుల కుపయోగించెడిని. తాటిపండ్లు, ముంజలు తిందురు. తాటికల్లు గీచిన సొమ్ము లభించును. తాటిబెల్లము వండెదరు. తాటివేళ్లు వైద్యోపయోగమై ఔషధములకుఁ బనికివచ్చెడిని. తాటికఱ్ఱ గృహనిర్మాణమం దెక్కుడుగ నుపయోగించును. చేతికఱ్ఱలు, గొడుగులపిడులు చేవతాటికఱ్ఱతోఁ జేయుదురు. ఇంక నెన్నియో వివరింపశక్యముగాని ఉపయోగములుకలవు. దీని ఉపయోగాతిశయమువలన తాటిచెట్టును కల్పవృక్షమని (ఉపనామముగ) వాడఁజేసినది.

తాటిచెట్టునకు కొమ్మ లుండవు. నాల్గువైపులకు విస్తరించి నీడం గల్గించువృక్షము గాదు. కాన 'తాటిచెటునీడ తనకునులే దితరులకునులే' దనుసామెత యేర్పడినది.

తాటి పండులోని గుంజు అగ్నిమాంద్యము, అతిమూత్రము, తంద్ర (గుబులు) రోగము, నేత్రరోగములం బ్రకోపింపఁ జేయు ననియు, గురుత్వముగ నుండి త్రిదోషములను ప్రకోపింపఁజేయుగుణము గల్గి, క్రిమి, రక్తపైత్యముల నివారించి, రక్తమును శుక్లమును వృద్ధి పొందించు శక్తిగల దనియుం జెప్పఁబడినది. తాటిపేశము నెండించి తాటితాండ్రచేయుదురు.

దీనియందుననుఁ గమూరమీ ఇవేగుణములు.

తాటికాయలలోని ముంజలం దిందురు. ఇవి గురుత్వముగనుండి వేసవియందు ఎండవేళల సౌఖ్యము గల్గించి చలవజేయును. మేహశాంతి గల్గించి వాతమును ప్రకోపింపజేసి నీరసము గల్గించును. వేడిశత్త్వము గలవారి కనుకూలము. అలసినవారికి, వడదాకినవారికి బడలికం దీర్చును. దీనికి మామిడికాయ విఱుగుడు. తాటిపండునకు బియ్యము, పొగడపండు, మిరియములు విఱుగుడని చెప్పఁబడినది.

తాటితేగలు (లేతమొలకలు), గురుత్వముగనుండి త్రిదోషములు, శీతపైత్యము, చర్ది, మలమూత్రబద్ధము చేయును. అపథ్యమైనది. బలకరము. తేగలు కాల్చుకొని తిందురు. దీనికి విఱుగుడు బియ్యము, బెల్లము, నెయ్యి యని చెప్పఁబడినది.

తాటిపువ్వు-తాటి (లేతచెట్టు) మొవ్వల లోనినీళ్ళు చలవజేసి అతిసారము, ప్రమేహము, పైత్యము, వాతముల నడంచు ననియు, తాటిబెల్లము వాతము హరించి బలమొసంగు ననియు, మఱియు క్రిములను నెమిడికపాములం బుట్టించు దుర్గుణము గల్గియుండు ననియు నందురు. తాటిబెల్లము పోతుతాటిచెట్లది శ్రేష్ఠమందురు. తాటిబెల్ల మౌషధములందు వాడుదురు. ముఖ్యముగ పశువులమందులలో వాడఁబడుచుండును. దీనినుండి తాటికలకండ చేయుదురని యందురు. తాటి బెల్లము తాటికల్లును గాచి తీయుదురు.

తాటిచెట్టెక్కువాని నెంత ఎక్కించదము—ఆంధ్రలోకోక్తి.

తాడిచెట్టు—లా. **Terminalia Bellerica.** ఆంగ్ల. **Belleric Myrobalan tree.**

సం. కలిః, కలిద్రుమః, కలియుగావాసః, కలియుగాలయః, కలివృక్షః, కల్కివృక్షః, కల్పపాదపః, కల్పవృక్షః, విభీతకః. కొందఱు సంవర్తకః అనిరి.

తాడికాయకు కలిఫలం, కల్కః, కషాయి అనిపేర్లు. దీనిని తానిచెట్టనియు, తాణిచెట్టనియు కొన్నితావులందు వాడుదురని తెలిసెడిని. తాడికాయ (తాడి, ఉసిరిక, కరక) త్రిఫలములలో నొకటిగఁ జెప్పఁబడినది. వైద్యోపయోగకరమైనది.

తాడికాయయందుత్రిదోషములను,ద్వంద్వరోగములను హరించి, ఆకలిం బుట్టించి, నీరసమును వెడలించుగుణములు గలవని చెప్పఁబడినది. లోని దుష్టపదార్థకూటమును విడఁజేసి పైకి వెడలించు ననియు, నీళ్ళవిరేచనములే గాక పురాణవిరేచన (గ్రహణి)ముల సైతము నాఁపుననియు, ఉబ్బు,కాసరోగము, జలుబులు, తలనొప్పి, నేత్రరోగములు, మూలవ్యాధి, వాతదోషముల నివారించు ననియు, తాడికాయల నూనె మెదడునకు చలవజేసి తీవ్రమైన పైత్యమును వాతమును హరించి, తలవెంట్రుకలను పడకుండ నిల్పి, కుదుళ్ళ బలపఱచు ననియు, దగ్గు, వగరువు, కర్ణరోగములు, నేత్రరోగములు, గళరోగముల నివారించుననియు, ఇంచుక విరేచనబద్ధము కొన్ని తత్త్వములవారికి గల్గించుననియుం జెప్పఁబడినది.

దీనిచెక్క, ఆకురసము, లేక కషాయము నందునను ఈగుణములు కలవందురు.

దీనికిం జెందినజాతియే నేలతాడియని వేఱొక మొక్క గలదు. దీనివల్ల వైద్యోపయోగము కలదు. దీనికి లాటిన్భాషయందు **Hypoxis Orchioides** యనియు,**CurculigoOrchioiges** అనియుం బేరులు. సం. తాలమూలికా, తాలమూలీ, ముసలీ అనుపేర్లు కలవు.

నేలతాడిదుంపలు వేఁడిచేయును. మేహము, క్షయ, జ్వరముల హరించును. అమితరక్తము

వలన గల్లురోగమును నివారించి వీర్యవృద్ధి గల్గించునని చెప్పఁబడినది.

తాడి (నేలతాడి) చెట్టు— నేలతాడి గుణాతిశయ మీక్రిందివిధముగఁ జెప్పఁబడినది. అనుదినము నేలతాడిచూర్ణ మస్వామిగురీతిని థ్యము చేయుటతో నీక్రిందియనుపానములతో బుచ్చుకొనిన సమస్తరోగనివారణమై ఆరోగ్య మందనగును.

౧ పటికపంచదారగుండతో ౪౦ దినములు పుచ్చుకొనిన ఉబ్బసపుదగ్గు, మూలవ్యాధి నివారణమై ధాతుపుష్టి గల్గును.

౨ కిమానీజీలకఱ్ఱతోఁ బుచ్చుకొనిన కామిల రోగము నివృత్తి యగును.

౩ శొంఠిగుండతోఁ దినిన శ్లేష్మవాంతులు, విరేచనములు, నివృత్తియై ధారాళముగ విరేచన మగుచు నారోగ్యము గల్గును.

౪ వామముతోఁ బుచ్చుకొనిన సమస్తమైన దగ్గులు నివారణమగును.

౫ పప్పళ్ల చూర్ణముతోఁ బుచ్చుకొనిన వెఱ్ఱికుక్క కఱచినవిషము విఱిగిపోవును.

౬ నువ్వులపొడితోఁ బుచ్చుకొనిన సన్నిపాత జ్వరము, స్ఫోటకజ్వరము నివారణమగును.

౭ వేఁడినీళ్ళతోఁ బుచ్చుకొనిన కీళ్ళనొప్పులు నిమ్మళించి సౌఖ్య మిచ్చును.

౮ ఆవుపాలతోఁ బుచ్చుకొనిన ధాతుపుష్టి, దేహపుష్టి, వీర్యపుష్టి గల్గును.

౯ నువ్వులనూనెతోఁ బుచ్చుకొనిన దగ్గులు, కఫదోషము హరించును.

౧౦ నీరుల్లిపాయరసముతోఁ బుచ్చుకొనుచుండిన శరీరకాంతి, తేజము, సౌందర్యము హెచ్చును.

౧౧ తులసియాకురసముతోఁ బుచ్చుకొనుచుండిన బిడ్డలరోగములన్నియు నివృత్తియగును.

౧౨ త్రిఫల (తాడి, ఉసిరిక, కరక) కషాయముతోఁ బుచ్చుకొనిన సెగరోగము కుదురును. మఱియు నీనేలతాడి అనుపానభేదములచే నెల్లరోగముల గుదుర్చునని చెప్పఁబడినది.

తాడాసనము— యోగ శాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలో నొకటి. తిన్నగా నిలువఁబడి రెండుచేతులం బైకెత్తి యుండుట తాడాసన మనంబడును. ఈ యభ్యాసమువలన శ్వాసగతి మందగించునని చెప్పఁబడినది.

తాడు చాలదని నుయ్యి పూడ్చుకుంటారా?—ఆంధ్రలోకోక్తి.

తాతకు దగ్గులు నేర్పవలెనా?—ఆంధ్రలోకోక్తి.

తాతాచార్యులుగారి సమాశ్రయణం ముద్ర భుజముతప్పినా వీఁపు తప్పదన్నట్లు— బలాత్కరించి మతదీక్ష లిచ్చుటను తెలుపుసామెత. ఆంధ్రలోకోక్తి.

తాతే ధర్మరాజు — ఒక కుమారునికిం బిదప ఇంకొక కుమారుఁడు పదవికి సంభవించుచో మొదటికుమారుఁడే రెండవకుమారునికన్న నొకింత నయమని తోఁచినతఱి అట్టిభావముం దెల్పుచో తాతే (తాతయే) ధర్మరాజని యనుచుందురు. ఇది పిదపవచ్చిన కుమారునియందలి నిరసనముం దెల్పుఉక్తియే గాని మొదటికుమారుని యందలి గౌరవము కానేరదు.

తా దిన తౌడులేదు కాని పంది ఒకటి పెంపకము —ఆంధ్రలోకోక్తి.

తాదేవ గోత్రము— ఔతథ్యఉపగణము చూడుఁడు.

తాని గోత్రము—లౌగాక్షిగణముచూ.

తానీషా (నవాబు)— ఈయన క్రీ. వె. ౧౬౭౨—౧౬౮౮ గోల్కొండ నవాబుగా నుండినవాఁడు. ఈయనపేరు అబూహాసేన్ కుతుబ్షహా. హిందువులను, ముసల్మానులను సమ

ముగ నాదరించిన మంచినరపతి గాన నెల్లరుచే తానాషా (మంచి నృపతి) యనంబడు చుండెను. ఆపేరే నానాఁటికి తానీషాయయ్యెను. ఈయన కాలముననే సుప్రసిద్ధ శ్రీరామభక్తుం డగు కంచర్ల గోపన్నగారు, భద్రాచలమున గుళ్ళు గోపురములం గట్టించి, రామదాసను పేరం బరఁగిన చరిత్ర నడచెను. తానీషాకడనే అక్కన్నగారు సైన్యాధిపతిగను మాదన్నగారు మంత్రిగను నుండిరి.

ఈయనను మహమ్మదీయులు ద్వేషించుచు కుట్రనడపినయదనునఔరంగజేబు గోలకొండను ముట్టడించి అక్కన్నమాదన్నగార్లం జంపించి తానీషాను చెఱనుంచి గోల్కొండరాజ్యమాక్ర మించెను. ఇది క్రీ.శ. ౧౬౭౨-౧౬౭౭ మధ్య కాలము.

తాను ఒక్కఁడై యుండియు "మేము" అను బహువచన వాక్యమును వాడుట.

ప్రజాపాలకులు ప్రజలవలన సమస్తగౌరవములకు, ఆధిపత్యములకు, ప్రధానస్థానము గాన తొల్లింటికాలమునుండియు నృపాలురు తన్నుం గూర్చి వచించుచో "మేము" అని వాడుకొను చుండెడివారు. ఇది కేవలగౌరవసూచక మని స్ఫురించెడిని. దీనిని "Royal We" అనియు, Personal Plural అనియు నందురు.

పిదప ప్రజాస్వాతంత్ర్య ముదయించి, ప్రజాభిప్రాయముమేరకే పరిపాలించుపద్ధతి యేర్పడుక తన, సచివుల వచించు "మేము" శబ్దము తానును తనకు ప్రజాభిప్రాయముం దెల్పు మంత్రులును కలిసి యని స్ఫురించెడిని. కానున్న రాజ్యమందలి సర్వకార్యములు ప్రజలకొఱకేగాన (అనఁగా ప్రభువునకు స్వంతకార్యము లుండవనియే భావము) తానును తనయాజ్ఞంగొని కార్యము నిర్వహించువారో, లేక తనకు సలహాల నిచ్చువారో యని తేలుచున్నది.

తొల్లి రిచర్డు కోయూర్ ది లయన్ అను భూపాలుండు ఐరోపా దేశములలో నెఱుక యున్నంతలో తొలుదొల్త "మేము" అనివాడిన వాఁడఁట. ఇది తాను రాజుగావచించినదిగాని, స్వంత మానవత్వ సంబంధమున అనినట్లు కన్పించుచున్నది.

ఇంక. గ్రంథకర్తలు, పత్రికాధిపతులు, సంపాదకులు వ్రాసెడివ్రాతలయందు 'మేము' అని వాడుచుంట ఆంగ్లపత్రికావ్యాససాంప్రదాయమై యున్నది

తాను తప్పులు వెదకేవాఁడు, తన తండ్రి నొప్పులు వెదకేవాఁడు— ఆంధ్రలోకోక్తి.

తా నున్నదిబురదగుంటతానుతలంచునవి మేడలు మిద్దెలు-ఆంధ్రలోకోక్తి

తాను మ్రింగేదీ తనను మ్రింగేదీ ఎఱుఁగనిచర్య—ఆంధ్రలోకోక్తి.

తా నేగ దారిలేదు మెడను రండో లొకటి—ఆంధ్రలోకోక్తి.

తానేతుమ్మి తానే శతాయుష్యమనుకొన్నట్లు—ఆంధ్రలోకోక్తి.

తా నొకటి తలఁచితే దైవ మొకటి తలంచినట్లు—ఆంధ్రలోకోక్తి.

తాపత్యులు— కౌరవులకు, పాండవులకు తాపత్యులని వాడుకనామ ముండెను. విచిత్ర వీర్యునిభార్యయగు అంబకు తపతీదేవి యని పేరు. కాన ధృతరాష్ట్ర పాండురాజు లనువారి సంతతివారగు కౌరవపాండవులకును తాపత్యులని వాడుకయుండెను.

తాపత్రయము—తాప మన వేఁడి యని యర్థము. తనకుఁగల్గిన వేదనవలన గల్గిన(వేఁడి) తాపమని భావము. తాపము మూఁడువిధములు.

౧ ఆధ్యాత్మికతాపము:- తనకుఁగల్గిన అధి వ్యాధులవలనఁ గల్గినవేదన.

౨ ఆధిభౌతికతాపము:- దుర్మార్గులవలనను, క్రూరమృగవిషసర్పాదిబాధకములగు జంతుజాలములవలనను తనకుఁ గల్గినవేదన.

3 ఆధిదైవికతాపము:- దైవకృతము లనం దగిన లోకవిధ్వంసములు, క్షామములు, భూకంపములు, అతివృష్టి, అనావృష్టి మొదలగు నాపదలవలనఁగల్గిన వేదనలవలనఁ గల్గిన తాపము. ఈమూఁడు తాపములను తాపత్రయ మని వాడుదురు.

తా బట్టినకుందేటికి మూఁడే కాళ్లు ఆంధ్రలోకోక్తి.

తా బెంచిన కోడికి మూఁడే కాళ్లు అన్నట్లు— ఆంధ్రలోకోక్తి.

తామరపల్లి తిమ్మయ్యకవి — ఆంధ్రకవులలోనాధునికులందుఁ బరిగణింపఁబడినవాఁడు నియోగి బ్రాహ్మణుఁడు. తండ్రిపేరు భద్రయ్య. రచించినది 'శేషధర్మ' మనెడి పద్యకావ్యము.

తామరాకులో నీరు తల్లడిల్లినట్లు— ఆంధ్రలోకోక్తి.

తామర్లేను సుల్తాను (తైమూరు)— సమర్కండ్ రాజధానిగ రాజ్యమేలినవాఁడు. క్రీ. వె. ౧౩౩౬—౧౪౦౫ కాలమువాఁడు. కాస్పియన్ సముద్రమునుండి ఊరల్పర్వతముల ప్రదేశము, వోల్గాప్రదేశములు, పారశీక దేశభాగము, ఈజిప్టు దేశభాగము నీతని రాజ్యమఁట. భరతదేశమునకరిగి ఢిల్లీనగరవధ గావించినవాఁడు సమర్కండు పురమున నీయనగోరీ చూపుచున్నారు.

తామసమనువు— తండ్రి సురాష్ట్రుఁడనియు, తల్లి ఉత్పలవతి (మృగి) యనియు, తొల్లింటిజన్మంబున తామసుండు లోలుం డనం బడుమునిసత్తముండనియు,కుమారులు జాను,జంఘు, శాంతి, నర, ప్రస్థల, దృఢ, కృతబంధు లనియు, ఈతనిమన్వంతరకాలమున శిబిచక్రవర్తి ఇంద్రత్వమునకు వచ్చెననియు, జ్యోతిర్ధామ, పృథు, గాన్య, చైత్ర, అగ్ని, బలక, పీవరులు మహర్షు లనియు మార్కండేయ పురాణమునం గలదు.

భాగవతమున తామసుం డుత్తమునిసోదరుం డనియు ప్రియవ్రతునిపుత్రుఁ డనియు, విష్ణు భక్తుం డనియు, పుత్రులు అకల్మష, తపోధ్వని, తపోమూల, తపోధన, తపోగతి, తపోద్యుతి, తపోభాగి, పరంతప, తపోయోగి, తపు లనువారు పదిమంది యనియుఁ జెప్పఁ బడినది. భాద్రపద శుద్ధ తృతీయ తామసమన్వాది.

తామ్రచూడ హస్తము— హస్తాభినయము చూడుఁడు. భరతశాస్త్రము చూ.

తామ్రపర్ణీ నది— దక్షిణ దేశమున తొల్లింటి పాండ్య రాజ్యముననున్న యొకనది. అగస్త్యకూట మనుకొండలలో పాపనాశన తీర్థముకడ నొక జలపాతమువలన నుత్పన్నమై, పాపనాశనతీర్థ మనునొకసాటి చిన్న మత్స్య కుండముగుండా ప్రవహించుచు, కొంత దవ్వేగి కూర్తాలమ్ కొండలపై ధన్వంతర్యాశ్రమవన మున నొక గుహయందు (తేనె అరివి) యనం బడుగుహలో జన్మించి, కూర్తాలముజలపాతమై కొండపైనుండి నేలకు జారి, చిత్రానది యని పేరంది తెంకాశిపురము ప్రక్కంబడి ప్రవహించుచు వచ్చిన చిత్రానదిం గల్పుకొని, పెద్ద ప్రవాహమై తిరునల్వేలి పురముగుండా ప్రవహించి తొల్లింటి రాజధాని కొర్కైపురముకడ సముద్రమునం జేరు నది. దీనిప్రశంసలు భాగవతము ౧౦-౭౯ యందునను గలదు. మఱియు కాళిదాసు, రఘువంశము, చతుర్థాశ్వాసము ౫౦-వ శ్లోకమున ప్రశంసించి యున్నాఁడు.

తామ్రము (రాగి)— లా. Cuprum. ఆంగ్ల. Copper సం. తామ్రం, మ్లేచ్ఛం, మ్లేచ్ఛముఖం, మ్లేచ్ఛాస్యం. ఇదిగనులనుండి త్రవ్వఁబడు స్వతస్సిద్ధ లోహము. పంచ లోహములలో నొకటి. ఎఱ్ఱని రంగుగల లోహము. దీనితో ననేకోపయోగములు కలవు. పాత్రలు, యంత్రములందలి గొట్టములు, రాగి నాణెములు, తీఁగలు, మొదలగునవి చేయఁబడును. రాగి చెంబులుఁ రాగి పళ్లెములు, ఉద్ధరిణులు, బిందెలు హిందూ శ్రోత్రియ గృహములందు పవిత్రవంతములు. నీళ్ళు కాచుకొను అండాలు, డేగిసాలు, రాగితో జేసిన చాలకాలము నిలచి యుండును. ఓడల కడుగున రాగిరేకులు తాపుటయు, రాగిమేకులతో బిగించుటయు, అచ్చుపనులందు రాగిరేకులపై చిత్రింపఁబడి చెక్కఁబడినచిత్రములతో ముద్రించుటయుసర్వసామాన్యముగఁ గాన నగుచుండునవియే. రాగి తొలుత గనులనుండి త్రవ్వి యెత్తఁబడినప్పుడు Copper Pyrites అనంబడును. అందు రాగియు గంధకమును కొంచెము రాయి మొదలగు అ్యపదార్థకూటమి గల్గియుండి, రసాయన శాస్త్రవేత్తలచే Cus అనగా Cupric Sulphide అనంబడుచున్నది. దీనికి Cu అనిగుర్తు.

రాగికి Atomic weight 63.1 అనియుఁ జెప్పఁబడినది. ఆటమిక్కు సం. 2G అనియు, Specific Gravity 8.8 మొదలు 8.95 వరకుం గలదు. కరఁగుటకు 105 డిగ్రీల వేఁడి కావలయును. (Centigrade) Specific heat .095. గట్టియందిది Manganese, Cobalt, Nickel, Iron లకు తర్వాతఁ జెప్పఁబడినది. Tensitle బలమునం దిది యినుమునకుఁ బిదప జెప్పఁబడినది.

రాగితోతుత్తినాగముంగల్పిఇత్తడిఁ జేతురు. తగరముం గల్పి కంచుజేయుదురు. ఇంక ననేకవిధములగు ఉపలోహములం గల్పింప నగునది.

రాగిని ఆయుర్వేదవైద్యులు శాస్త్రోక్తముగ శుద్ధిజేసి భస్మముఁ జేతురు. అది మిక్కిలి వేఁడి చేసి అనేకరోగములం గుదుర్చునని చెప్పఁబడినది. సరిగా శుద్ధిగాకున్న పెక్కుబాధలంగల్గించి ధాతునష్ట మొనర్చును. కలకండ పానకము రాగియొక్క (పులుసు) చిలుము వమనము గల్గించును. మైలతుత్తె మీసంబంధమె. రాగికి పరసువేది తాకిన బంగార మగుననియు, రసవాదవేత్తలు రాగిని బంగారము చేయఁగలరనియు, రసవాదశాస్త్రగ్రంథములందుకానవగుచున్నది. అది పరిశీలకులు పరిశీలింపవలసియున్నది.

బంగారమునకుం బిదప పవిత్రవంతమగు లోహముగాన బంగారపు వ్యయము భరించలేనివారు దేవతావిగ్రహములనుయంత్రములను రాగిరేకులపై వేయ నుపయోగించుట కలదు.

బంగారము, వెండి, మలామాలు రాగిపై చక్కఁగబట్టుంగాన, ఇనుము మొదలగువాట్లకుం దొలుత రాగి నెక్కించియు, లేక రాగిరేకుల నమర్చియు పైన మలామా చేతురు.

తామ్రలిప్తిదేశము-సుమహాదేశముచూ.

తామ్రలిప్తిపురము (తామ్లూక్)— సుమహాదేశము చూడుఁడు.

తామ్రుఁడు — అత్రి, చంద్ర, యాదవ క్షత్రియుఁడు. తండ్రి శ్రీకృష్ణుఁడు, తల్లి సత్యభామ. సోదరులు ప్రద్యుమ్నాదులు. (శ్రీకృష్ణుఁడు చూడుఁడు.)

మఱియు మురాసురుని కుమారుదకును తామ్రుఁడని పేరు కలదు. ఈతఁడు శ్రీకృష్ణునిచే నిహతుఁ డాయెను.

తారకము — ఓంకారము చూడుఁడు.

తారకాద్య గోత్రము — సంకృతిఉపగణము చూడుఁడు.

తారకాయని గోత్రము — కుశిక గణము చూడుడు.

తారకేశ్వరము— బంగాళా దేశమున హుగ్లీ జిల్లాలోని సుప్రసిద్ధ శివక్షేత్రము. తారకేశ్వరశివలింగమును యాత్రికు లనుదినము తండోపతండములుగ దర్శించి యభిషేకించి పూజించు చుందురు. కలకత్తానుండి తారకేశ్వరమున కినుపబాట కలదు. శివరాత్రికి యాత్రికు లధికముగ వచ్చుచుందురు.

తారకేశ్వరమున రామకృష్ణ పరమహంస స్వామిసమాధి కలదు. ఇదియు పవిత్రముగ నెంచబడుచున్న తావే

తారక్య గోత్రము— ధనంజయ గణము చూడుడు.

తారణ గోత్రము — ముద్గల ఉపగణము చూడుడు.

తారంబూరి (కూర) చెట్టు— దీనిం గూర్చి యేమియుం దెలియకున్నది. రక్తపైత్యమును దేకింపించుననియు, కఫవాతములను హరించి మూలవ్యాధినిశమింపఁజేయుగుణముకలదనియు వ్రాయఁబడినది.

తారమాక్షికము (హేమాక్షికము)— ఆంగ్ల. Iron Pyrites సం. స్వర్ణమాక్షికం, స్వర్ణజం, హేమాక్షికం. కొందఱు తారమాక్షికం, లజతోపమ అని కూడ వాడి యున్నారు. కాని నైఘంటికము కానేరదు. తారమాక్షికమని వాడుట కలదు.

దీనిని శాస్త్రోక్తముగ శుద్ధిజేసి, భస్మ మొనర్చిన నది త్రిదోషహర మనియు, మూలవ్యాధి, వ్రణములు, రాజయక్ష్మ, శ్వాసకాసలు, పాండురోగముల జయించి వీర్యవృద్ధి నొసంగునని చెప్పఁబడినది. చక్కఁగ శుద్ధి గాకుండిన గల్గు వికారములకు దాడిమగింజలరసము, ఉలవకట్టుళ్ళు పరిహారములందురు. హేమాక్షికముతో రౌప్యము శుద్ధియగునని చెప్పఁబడినది.

తారలు (తారాబలము)— జ్యోతిష శాస్త్రమునముహూర్తములు నిర్ణయించుటయందు ఒకని జన్మ నక్షత్రము ఆదిగా ముహూర్త నక్షత్రముదనుక లెక్కించి, వచ్చిన లబ్ధమును నవతారలసంఖ్య (తొమ్మిది)చే భాగింప, మిగిలిన శేషము ఒకటి యైన జన్మతార, తెగదు. రెండైన సంపత్తార, శ్రేయము. మూడైన విపత్తార అశుభము. నాలుగైన క్షేమతార శ్రేయము. ఐదైన ప్రత్యక్తార దోషము. (ఇందు ముఖ్యముగ మొదటి యైదుఘటికలు దోషము) ఆరైనసాధన తార, కార్యసాధనము). ఏడైన నిధనతార అశ్రేయము. ఎనిమిదైన మిత్రతార కార్యజయము. తొమ్మిది (లేక సున్న) యైన పరమమైత్రతార లాభము. అని చెప్పంబడినది. ఇది యనుకూలించిన తారాబలము కలదందురు.

తారాతరన్-సిక్కు దేవస్థానము — ఇది సిక్కులస్నానతీర్థమును, యాత్రాస్థానము నైయున్నది. రామదాసుగురునకు పుత్త్రుండును, తరువాతిగురుండును నగు నర్జునగురుం డీతారాతరన్-సిక్కు దేవస్థానమును, పవిత్రసాగరమును నిర్మింపఁజేసె పవిత్రపఱచె నఁట. అమృతసరు దేవాలయము సరస్సులం బోలి యున్న లక్షణములం గల్గి చిన్నదిగ నుండును. ఇచటి సరస్సునందలి స్నానము కుష్ఠరోగముల నివారించు నందురు.

పంజాబుదేశమున అమృతసర్ జిల్లా, తారాతరన్ తహసీలు గ్రామము, అమృతసరునుండి౧౫ మైళ్ళదూరము. మహారాజ రంజీతసింగునృపతి ఈ క్షేత్రమును బాగుచేసె నఁట. యాత్రలకాలమున లక్ష జనులు దర్శింతు రఁట.

తారాబలము— తారలు చూడుడు.

తారు—ఇది నల్లనిజిడ్డుపదార్థము. వేడికిం గరంగి పల్చగ నీరువలె నగును. శీతలమునకు గట్టిపడును. చెదలను తల యెత్తనియ్యదు. పూసినకఱ్ఱను చెడిపోనీయక నిలుపును.

కఱ్ఱనుగాని రాతిసభాగ్గునుగాని మాడ్చుట వలన చేయుచున్నారు. ఇక్కాలమున బాటలపై తారుపూసి చదునుగఁ జేయుచున్నారు.

తారుజిల్లా— బొంబై రాజధాని, సింధు డివిషనులో నున్నది. అమర్కోటలేక ఉమర్కోట ప్రధానస్థానము. బొంబై రాజధాని చూడుఁడు.

తారుఁడు—ఒకవానరుఁడు. తండ్రి బృహస్పతి. కుమార్తె తార. (ఈమె తొలుత వాలికిని, అతని యనంతరము సుగ్రీవునకును భార్య) తారుఁడు సుగ్రీవానుచరులలో మిగుల బుద్ధిశాలి యని చెప్పఁబడినవాఁడు.

తార్క్ష్యగోత్రము—వీతిహవ్య లేక యాస్క గణము చూడుఁడు.

తార్తార్ ఎమిటిక్కు (Tartar Emitic)-Polasium, Antimoney, Tartrate లకు సామాన్యనామము. ఇవి చిన్న మోతాదు లైనను వమనములంగల్గించుట కేర్పరిడఁబడెనఁట.

తార్తారము లేక తార్తార దేశము— తార్తారులు వసించు దేశము తార్తారమో, లేక తార్తారమున వసించుప్రజలు తార్తారు లనం బడుచున్నారో సరిగా తెలియకున్నది. ఈ దేశము ఐరోపా ఆసియా ఖండములందు వ్యాపించి యున్నది. హద్దులు తెలియవు. రష్యాయం దధిక భాగము కలదు. ఆసియాతురుష్కస్థానమందు కొంత కలదు. చీనాయందు కలదు. తార్తారులు బలసాహసములం గలిగినవారు. గుఱ్ఱపుస్వారియం దారితేరినవారు. మహమ్మదీయులు క్రైస్తవులు కలరు గాని మతపట్టుదల కలవారు కారు. ఒకరికి లోఁబడనిలక్షణము వారికి ప్రధానము.

తార్క్ష్యాయణి గోత్రము—కథ లేక కథ్య గణము చూడుఁడు.

తార్క్షాయణిగోత్రము—కథ లేకకథ్య గణము చూడుఁడు.

తార్క్షాయన గోత్రము—వాధ్ర్యస్వ లేక మిత్రఉపగణము చూడుఁడు.

తార్క్షి పక్షి (స్త్రీ)—తండ్రి కందరుఁడు, తల్లి దమనిక, కుమాళ్లు ధర్మపతులు.

తొల్లింట 'వపుస్సు' అనునప్సర దూర్వాస మహర్షి తపోనిష్ఠకు భంగమొనర్పఁ బ్రయత్నించి ఆయనవలన శపింపంబడితార్క్షియై జన్మించెనఁట.

తార్క్ష్యుఁడు—ఈపేరుగలవారు పెక్కండ్రు కలరు. తార్క్ష్య ఋష్యాశ్రమ ప్రాంతమున (హైహయవంశోద్భవుఁడగు)దుందుమారమహీపతి వేఁటాడుచు ఈఋషిపుత్రుఁడు కృష్ణాజినము(లేడిచర్మము) గప్పుకొని తపం బొనర్చుచుండ, మృగ మనుకొని బాణహతిం బరిమార్చి తార్క్ష్యుని యొుగని తన తపఃప్రభావమునఁ బున ర్జీవితునిగ నొనర్చి బ్రతికించుకొనె నని చెప్పఁ బడినది.

మఱియు కశ్యపునకును, గరుడునకును తార్క్ష్యుం డనునామాంతరములు కలవు. ఇంకను విష్ణుపరిచరులలో నొకఁ డిదేపేరు కలవాఁడు కలఁడని తెలియుచున్నది.

తాలగోత్రము—సంకృతి ఉపగణము చూడుఁడు.

తాలనవమి—భాద్రపద శుక్లనవమిదిన మున దుర్గాపూజ చేయుదురు. గరుడపురాణ మందు చెప్పఁబడినది.

తాలవతగోత్రము-కుశికగణముచూ.

తాలసర్పన్యాయము— తాటిచెట్టుపైకి పాము ఎగబాకితే గరుడుతాటిచెట్టు దాని చర్మ

మును చీరుకపోయి పుండగునట్లు చేయును గాని పా మెక్కదని భావము.

తాలిసవ్యగోత్రము—వశిష్ఠగణముచూ.

తాల్మడ్ గ్రంథము— ఇది యూదుల (యహూదీమతము) మత ధర్మములను, న్యాయ ధర్మములను వివరించు మహాగ్రంథము. ఇది "జరూసలెమ్ తాల్మడ్" అనియు, "బాబిలోనియాతాల్మడ్" అనియు నిరువిధ భేదములతో రెండుగ నున్నది. ఇందలి మూలగ్రంథము నకు మిష్నా యనియు, వ్యాఖ్యానమునకు 'గెమారా' యనియు పేరులు కలవు. జరూసలెముగ్రంథము క్రీ. వె. ౪౦౦ ప్రాంతముల తిరిగి సవరింపఁబడిన దనియు, బాబిలోనుమహాగ్రంథము క్రీ. వె. ౫౦౦ ప్రాంతముల వ్రాయఁ జేయఁబడినదనియు బలమగు ఆధారములు కలవు. ఇది యూదమతస్థుల పవిత్రగ్రంథము. దీనిని క్రైస్తవులు, మహమ్మదీయులు నిరసించుచున్నారు.

తాల్మి తన్నుం గాచి ఎదుటివారిం గూడ రక్షించును —(తాల్మి=ఓర్పు, లేక ఓపిక) ఆంధ్రలోకోక్తి.

తా వలచినది రంభ, తామునిగినది గంగ —ఆంధ్రలోకోక్తి.

తావార్ష్య గోత్రము- ముద్గలఉపగణము చూడుఁడు.

తాళకము—దీని కాంగ్లమున Yellow Orpiment అనియెదరు.

దీనికి ఆంగ్లరసాయనశాస్త్రజ్ఞులు "A natural Lemon yellow tri-sulphide of Arsenic" అని వచించిరి. దీని పసుపుపచ్చరంగున కాంగ్లదేశమున King's Yellow అని పేరు. ఇది యల్లైహాంగేరీదేశమున గనులందు లభించును. ఇది ఓషధులందు తొల్లింటి పాశ్చాత్యులు వాడుచుండిరఁటగాని యిప్పుడు తూర్పు దేశములందు వాడఁబడుచున్నది. ఇది చర్మమునుండి వెండ్రుకలూడఁదీయ నుపయోగించుననియు, కేలికోగుడ్డలను ముద్రింప నుపయోగించుననియు సందేహము. ఇది నిమ్మపండువంటి పసుపుపచ్చరంగుగల ముక్కలుగ దొరకును. రంగులం దుపయోగించుచున్నారు.

ఆయుర్వేద వైద్యులు దీనిని శుద్ధిచేసి వాడుదురు. అది వైశ్వాము జేసి కఫవాత, మేహశాంతులను గల్గించుననియు, సరిగ శుద్ధి కాకున్న శరీరమును నాశనము జేసి తాపవేతులు పుట్టఁ జేయుననియు, సిరసన్ని (గొంతుకను చెట్లు) అకులనను, మిరియములు సహాయమును పరిగణించుననియుఁ జెప్పఁబడినది.

తాళపము (కల)-ఎడమచేతియందు కుడిచే తిప్పుటకై వేసెను. ఇది సంగీతశాస్త్రమున ప్రకీర్ణ పాత్రకములోని మార్కండేయుయందలి సప్త క్రియలలో నొకటి. (ప్రకీర్ణ ప్రాణముచూడుఁడు) కల యనఁబడుచున్నది.

తాళములు నూటయొకటి—సంగీతశాస్త్రమున దశప్రాణములలో ప్రస్తరింపఁబడిన తాళములు ౧౦౧. (దశ ప్రాణములు చూ.

౧	చచ్చత్పుట (విషమయతి)	88|8'
౨	చాచపుట (పిపీలికాయతి)	8||8
౩	షట్పితాపుత్రిక (విషమయతి)	8'|88|8'
౪	సంపద్వేష్టాక	8'8888'
౫	ఉద్ఘట్ట (సమయతి)	888
౬	ఆదితాళము	
౭	దర్పణము (స్రోతోవహాయతి)	008
౮	చర్చరి	08|08|08|08|08|08|08|08|
౯	సింహలీల (పిపీలికయతి)	|000|
౧౦	కందర్ప (స్రోతోవహాయతి)	00|88
౧౧	సింహవిక్రమతాళము (విషమయతి)	888|8'|888
౧౨	శ్రీరంగ	||8|8'

౧౩	రతిలల	IISS
౧౪	రంగతాళము	OOOOS
౧౫	పరిక్రమతాళము	IIISS
౧౬	ప్రత్యగ్రతాళము	SSSII
౧౭	గజలీలతాళము.	IIIIU
౧౮	త్రిభిన్నతాళము	ISS'
౧౯	వీరవిక్రమతాళము	IOOS
౨౦	హంసలీలతాళము	UII
౨౧	వర్ణభిన్నతాళము	OOIS
౨౨	రాజచూడామణి	OOIIIOOISS
౨౩	రంగజ్యోత్స్న	SSSIS'
౨౪	రాజతాళము	SS'S'OOSIIS'
౨౫	సింహవిక్రీడితము	IIS'SIS'IS'S'
౨౬	నవమాలితాళము	OOOOIIOOS
౨౭	చతుర్శ్రవర్ణ	SIIOOS
౨౮	త్రిశ్రవర్ణ	IOOIS
౨౯	మిశ్ర	OOOSOOOSOOOS
౩౦	రంగప్రదీపము	SSIIS'
౩౧	హంసనాదము	IS'OOS'
౩౨	సింహనాదము	ISIIS
౩౩	మల్లికామోదము	IIOOOO
౩౪	శరభలీల	IOOOOII
౩౫	రంగాభరణము	SSIIS'
౩౬	తురంగలీల	UOI
౩౭	సింహనన్దన	SSIS'ISOOSSIS'IS'SIII
౩౮	జయశ్రీ	SISIS
౩౯	విజయనన్దనము	IISSS
౪౦	ప్రీతితాళము	IOO
౪౧	మకరన్దము	OOIIIS
౪౨	కీర్తితాళము	IOOSIIS'
౪౩	విజయతాళము	S'SS'S
౪౪	జయమంగళ	IISIIS
౪౫	రాజవిద్యాధర	ISOO
౪౬	మత్యతాళము	IISIIII
౪౭	నిశ్శబ్దము	ISIIOOS'
౪౮	జయ	ISIIOOS'
౪౯	కుడుక్కతాళము	OOII
౫౦	నిస్సారుక	IIU
౫౧	క్రీడ	OOU
౫౨	త్రిభంగి	ISIS
౫౩	కోకిలప్రియ	SIS'
౫౪	శ్రీకీర్తి	SSII
౫౫	ముద్రిక	SII
౫౬	బిన్దుమాలిని	SOOOOS
౫౭	సమతాళము	IIOOU
౫౮	నన్దనతాళము	IIOOS'
౫౯	మధికాతాళము	SOS'
౬౦	అభగ్నలీల	IS'IIS
౬౧	దురీక్షణ	IIS
౬౨	విషమ	OOOSOOOS
౬౩	ఘంకి	SIS
౬౪	నన్ది	IOIS
౬౫	ఏక	O
౬౬	కన్దుక	IISS
౬౭	విషమకంకాళ	ISS
౬౮	అభినన్దన	IIOOS
౬౯	మల్ల	IIIIOOU
౭౦	చతుస్తాళము	SOOO
౭౧	అభగ్న	IS'
౭౨	డొంబిలి	IIU
౭౩	రాజచెంకోళ	SISOO
౭౪	దీపకము	OOIISS
౭౫	లఘుశేఖర	UI
౭౬	ప్రతాపశేఖర	OOOU
౭౭	గజజంపె	SOOU
౭౮	చతుర్ముఖ	ISIS'
౭౯	జంపె	OOIU
౮౦	ప్రతిమధ్య (మృదఙ్గయతి)	IISSI

౮౧	తృతీయ	000U
౮౨	వసన్త	IIISSS
౮౩	లలిత	OOSI
౮౪	రతితాళము (స్రోతోవహాయతి)	IS
౮౫	కరుణ (సమయతి)	OOOO
౮౬	షట్తాళము	⊂⊂OOOO
౮౭	వర్ణన (స్రోతోవహాయతి)	OOIS
౮౮	వర్ణయతితాళము	IIS'S'
౮౯	రాజనారాయణితాళము	OOISIS
౯౦	మదనతాళము	OOS'
౯౧	ముకున్ద	IOOIS
౯౨	గరుడ	OOOS
౯౩	నన్దన	SIIS'
౯౪	లీల (స్రోతోవహాయతి)	OIS'
౯౫	విలోకి	IOOOS'
౯౬	లలితప్రియతాళము	IISI
౯౭	జనకతాళము	IIIISSSSIS
౯౮	లక్ష్మీతాళము	OOIS'
౯౯	రాగవర్ధనము	IIS'IU
౧౦౦	పార్వతీలోచనతాళము	IIOOSSIIIISII
౧౦౧	వినాయకతాళము	SSSIIS'SIIS'

తాళవ అనంతనార్య కవి— రేవూరి అనంతనార్యకవి చూడుఁడు.

తాళవృక్షచ్ఛాయాన్యాయము — తాటిచెట్టునీడ తనకూ లేదు. ఇతరులకూ లేదను లోకోక్తికలదు. తాటిచెట్టునీడ ఉండియు ఉపయోగహీనమని భావము.

తాళాంగములు— అంగములు చూ.

తాళిసపత్రి— లా. Pinus webbiana అనియు Abies webbiana. ఆంగ్ల Himalayan silver. సం. తాలిపత్రం, తాలీశం, తాలీశ పత్రం, పత్రాఖ్యం, పత్రాఢ్యం, పత్రికాపత్రం, శుకోదరమ్.

దీని రస చూర్ణములు వేసి చేయు ననియు, దేహోష్ణమును బలపఱచి అగ్ని దీప్తిని రేపి, వీర్యపుష్టిం గల్గించు ననియు, శ్వాసకాసలు, వాతరోగములు నివారించు ననియు, ఇంచుక విరేచనబద్ధము గల్గించి నీళ్ళవిరేచనముల నాఁపుననియు, తాళిసపత్రికి దనియాలు, కొత్తిమిర పరిహారము లనియుం జెప్పఁబడినది.

తాళ్ళం దన్నేవాఁడియొక్క తలను దన్నేవాఁడు— ఆంధ్రలోకోక్తి.

తాళ్ళపాక చిన్నన్న (చిన్నంరాజు) కవి ఆంధ్రకవులలో మధ్యకవులందు పరిగణింపఁబడిన వాఁడు. ఈతనింగూర్చి సరిగాఁ దెలియదు.

రచించినది అష్టమహిషీకల్యాణమను ద్విపద కావ్యము. చాల రసవంతమై పదలాలిత్యము, యమకము, మాధుర్యము గల కవిత్వము.

తాళ్లపాక తిరువేంగళనాథకవి-ఆంధ్ర కవులలో మధ్యకవులందుపరిగణింపబడినవాఁడు. నందవరీక నియోగి. రామానుజీయ వైష్ణవదీక్ష నందినవాఁడని తోఁచెడిని. ఆశ్వలాయన సూత్రుఁడు. భరద్వాజసగోత్రుఁడు.

తండ్రిపేరు తిరుమలరాజు. తాతపేరు అన్నయార్యుఁడు. తండ్రికి తిరుమలాచార్యుఁ డని వాడుకనామ ముండె నఁట.

కవి తనకు వేంకటాద్రిప్రభుఁడు మకరకుండలములు బహుమాన మొసంగె నని చెప్పుకొని యున్నాఁడు. బహుశః ఇతఁడు ఇప్పటి కర్నూలు మండలమునందలి ఆకువీడుసంస్థానమును ఆంధ్ర కర్ణాటక సామ్రాజ్యముక్రింద సామంతులుగ నేలినప్రభువులలో ఇమ్మరాజుపౌత్రుండగు వేంకటాద్రిప్రభుం డిచ్చియుండనోపు. ఈతఁడు పింగళి సూరనార్యునిచే రాఘవపాండవీయ (ద్వ్యర్థి కావ్య)మును కృతినందినవాఁడు. కాకున్న ఆర్వీటి బుక్కరాజుసంతతియందు వెంకటపతి యనియు

వేంకటరాయ లనియు కలసి గాసి వేంకటాద్రి నామములు లేరు.

ఈకవి రచించినది (పరమయోగివిలాసమును ద్విపదకావ్యము. ఇది పన్నిద్దరాళ్వారులచరిత్ర. వీరు విష్ణుభక్తాగ్రేసరులు.

తాళ్లపాకవారికవిత్వము కొంత వీరావేశపైత్యము కొంత—ఆంధ్రలోకోక్తి.

తింటే కదలలేదు తినకపోతే మెదల లేదు — ఆంధ్రలోకోక్తి.

తింటే గాని రుచి తెలియదు దిగితే గాని లోతు తెలియదు — (తినక రుచి, దిగక లోతు తెలియదు.) ఆంధ్రలోకోక్తి.

తిండికి మెండు పనికి బండ—ఆంధ్రలోకోక్తి.

తిండు గోతము- తుండినగణము చూ.

తిక్కన సోమయాజి- మనుమసిద్ధియనుభూపతికడ ప్రధానమంత్రిగనుండినవాడు.

ఆ॥వె॥ అందలంబు గొడుగు లడపంబు మేల్కట్లు
చామరములు జమిలిశంఖములును
గంటకట్లభూమి కాళికాగల్గ [illegible]
పెనగుచాచపదవు [illegible]

అని కేతనకవి యూతని గూర్చి చెప్పెను.

తిక్కనయాజ్వ భారతకవులలో నొకడు. నిర్వచనోత్తర రామాయణము, ఉత్తరహరివంశము [illegible] రచించినది. ఈతని [illegible] కవిత్వశైలియు లోకము [illegible] కాదు. చక్కని [illegible] గల కవిత్వము. [illegible] మహాకవులం దగ్రస్థాన మలంకరించిన వాడు. కేతన తిక్కనంగూర్చి,

క॥ అభినవదండి యనుము మనుమభూవిభు [illegible]
సభ నెనుంగున సంస్కృతమున జతురుడై
యుభయకవిమిత్రనామము [దాల్చెను.
త్రిభువనములు నెగడ మంత్రితిక్కనుడు

అని చెప్పియు [illegible] యుభయకవిమిత్రబిరుదాంచితుండని తోచెను.

నిర్వచనోత్తర రామాయణమునం గవిత్వము ండదగినరీతి [illegible] చెప్పనుకొనెను—

క॥ లలితపదప్రౌఢ [illegible]
ములం బద్యా [illegible] సులలితపురాణ్యాసరమై
యలంకృతియు [illegible]
హాలసంధులు [illegible] యలయున్॥
(తిక్కన)

ఈమహామహుడు [illegible] కాలమున సకలసంపన్నుండనియు, [illegible] భోగియనియు, [illegible] వైభవశాలి [illegible] సాంగవేదాధ్యయనవేత్తయనియు, [illegible] వినయత్యాగాదిగుణ [illegible] గలవాండనియు [illegible] నె సదాచారసంపన్నుండై మెలంగెను.

మహాకవి [illegible] డనియు, [illegible] లోకమున [illegible] మనుమసిద్ధిరాజ [illegible] బలములు [illegible] ఆ తర్వాత తిక్కన [illegible] యథాస్థానమున నుంచెను.

తిక్కనతాతతండ్రి [illegible] సైన్యాధికారపదవి [illegible] నిర్వహించుటకుండగు [illegible] గూడ నెఱపినవాండు. ఇట్లయ్యు సోమయాగము నొనర్చిన పవిత్రమూర్తి. ఈతండు భారతభాగమును, నిర్వచనోత్తర రామాయణమును గాక కృష్ణశతకముం గూడ రచించెనని వాడుక గలదు. కాని యాగ్రంథ మెచ్చటను గానరాలేదు. ఇది ప్రవాదమేమో? "మహేశ్వరాంఘ్రికమలధ్యానైకశీలుండ" నని తానే చెప్పుకొనిన శివభక్తుండు;

అద్వైతి. ఈతండు కేతనను దశకుమార చరిత్రమును కృతి గొనెను. అందుఁ గేతన ఆ. వె. "కవిత సెప్ప యుభయ కావ్యప్రౌఢిమ మెప్పింప

నరుదు బ్రహ్మకైన నట్టి నన్ను మెచ్చఁ

బలికె దశకుమార చరిత్రంబుఁ జెప్పిన

ప్రోడ సన్నుతింప నేర్చె నేని"

అని తిక్కనగూర్చి సగర్వముగ వ్రాసికొని యున్నాఁడు. ఇచ్చట నుభయకవిమిత్రుఁ డనిన తిక్కనయని యర్థముగా నెఱుఁగునది. ఈతిక్కన సోమయాజి నాఁగవేదాభ్యాయనపర్తి యుని చెప్పఁబడినవాఁడు.

నెల్లూరు మండలమునకు నాయకులైన మూఁడు కోశుల దూరమునందు పాటూరు అను గ్రామము వీరి పూర్వుల నాఁటిది యనియు, వీరి నివాసస్థలము అచట నేఁటికిని వీరి జ్ఞాతులమే యని చెప్పుకొను నట్టి పాటూరివారను వైదిక బ్రాహ్మణ కుటుంబము నొకటి యుండుట చూచిన వసించుచునే యున్నారు. ఆ యూరియందుఁ దిక్కన సోమయాజిగారి యిల్లు కట్టఁబడిన స్థలమని యొక చోటను జూపుచున్నారు. ఆ సమీపమునను నీ మూనాఁటి నారికేళ్లబావి యని గొప్ప ప్రసిద్ధముగఁ జెప్పఁబడుచుండు నొక ప్రాంతనూయి కలదు. అందలి యుదకములు చాల పథ్యము లనియు, నారోగ్యకరము లనియుఁ బ్రతీతి కలదు. ఇందు వలన వీరు నిరుపేదలు లనియు, నింటిపేరు పాటూరివా రనియుఁ దేలుచున్నది.

కవిబ్రహ్మ యనఁబడిన తిక్కనసోమయాజి వ్రాయుచుండిన గంటము నుంచుచుండిన యొక కఱ్ఱతోఁ జేయఁబడిన యొఱ, నాయూరి నొక పాటూరి వారి యింటఁ గలదు. దానిఁబట్టి గంటము పండ్రెండంగుళము లుండునని పించెడిని. ఒఱతలకట్టొకయంగుళము వ్యాసముఁగల్గియున్నది. అది యేకఱ్ఱతోఁ జేయఁబడినదో తెల్పం జాలము. కాని యెఱుపు, నలుపు వర్ణములు కలిసినదిగా నుండుటఁ జందనపుఁగఱ్ఱ యేమో యని యెంచెను. చెక్కిన పనితనముగల పని, చేవ కఱ్ఱతోఁ జేయఁబడిన ట్లుండును. తల మొద్దు పోకుండ చెండుగాఁగేలిగట్లు తేర్కొని బిగింపఁబడినవి కలవు.

ఒఱ చెక్కు శిరోభాగమున నొకవైపున సరస్వతీవిగ్రహమును, వేఱొకవైపున గణపతి విగ్రహమును మంచి పనితనము గలవి చెక్కఁబడినవి. ఇక్కాలమునకు ఛిద్రములై యున్నవి. ఎట్లు యున్నను బహుపాతము ప్రశంసార్హము.

దీనిని క్రీ. శ. ౧౯౧౭ సంవత్సరమున నెల్లూరు నగరమున జరిగిన యైదవ యాంధ్రమహాసభా సమావేశమున నుంగోలవాద్యములతో మహోత్సవముగా నూరేగించి సభామందిరమునఁ బ్రదర్శించియున్నారు.

తిజ్యాన్ లేక బర్మాదేశపు బౌద్ధుల సంవత్సరాది పండుగ

— భూలోకదేశసులు దేవతల కధిపతిగ నిందునని నెత్తిగొనిరి. బర్మాదేశపు బౌద్ధులు తిజ్యామీన్ను దేవతాధిపతిగ భావించి సన్మానింతురు. అతఁడు జలకుంభము, సింహము, బల్లెము నాయుధములు. వానిలో నొకదానిని సదా ధరించియుండు నట. వానికి వానింబట్టి భావిఫలము లేర్పడెడిని. సింహము తీక్షణసూచకమై యుద్ధాధిక్యమును సూచించెడిని. బల్లెము కలహప్రదమై యురాతి బాధలం దెల్పెడిని. జలకుంభము సుభిక్షప్రదమై యభివృద్ధిని సూచించుసుశకునము.

ప్రతియేట ఏప్రిల్ నెల ప్రాంతముల వారి సంవత్సరాది సంభవించుచుండును. ఆనాఁడు మఱునాఁడు, మూఁడవనాఁడు వారు దానిని తిజ్యాన్ పండుగయని పేరు. ఆమూఁడుదినములందు తిజ్యామీన్ దేవలోకమునుండి భూమికి (అనఁగా బర్మాదేశమునకు భావము) నరుదెంచి, యెల్ల తావులందు దానె నేసి వసించుచుండు నందురు.

దీనింగూర్చిన కథన మాచరణయం దుంటయే గాక వారిపురాణములందుఁ గూడఁ గలదు. దానిని వివరింతుము.

ఒకతటి దేవాధిపతికిని భౌతికసృష్టి కధినాథుం డగు బ్రిహ్మాకును నొకలెక్కంగూర్చి వివాదము కల్గి, రానురానుముదిరి, శిరములపందెముదాఁక వచ్చెనఁట. ఇర్వురును కావామెన్ అనుపేరు గల ధీమంతునిం దగవరిగ నెన్నుకొనిరఁట. అతఁడు విచారించి తిజ్యామీన్‌పక్షము తీర్పుం జెప్ప బ్రిహ్మా శిరములలో నొకదానిని నఱకి, భూమిపైఁబడవేసిన నపాయ మని ఎఱింగి, నాత్ (అప్సర) పుత్రిక లేడ్వురు సోదరులను రావించి వారి కీకథనమును నెఱింగించి ఒక్కొకరిత యొకసంవత్సరకాలము నేలం బడనీక వహించు చుండునట్లుతిజ్యామీన్ ఆజ్ఞ ఒసంగివిశపఱచెనఁట.

నాఁడాదిగ వారట్లుభరించుచుసంవత్సరాం ముగ నింకొకరికి వశపఱచు కాలమే బర్మా దేశపు బుద్ధమార్గానుచరులకు సంవత్సరాదిగ (తిజ్యాన్) పాటింతు రఁట. అక్కాలమునకు తిజ్యామీన్ భూమి కరుదెంచి వారికి మంగళము లనుగ్రహించు నఁట. ఆ బుజ్జమార్పుకాలమును బర్మాబౌద్ధజ్యోతిష వేత్తలు విఘటికలతోగుణించి తెల్పుదురు. ఇంతియే గాక బర్మాదేశమున నీ పండుగ కొక ప్రాముఖ్యము గలదు. బర్మాకాది పేరు బ్రిహ్మాదేశము. కోల్పోయినది బ్రహ్మా శిరస్సు. ఆరక్తము భూమిపై నుండరాదని వారి తలంపు. జలములం బైనిఁ బోసికొనుట దీని దోషవిముక్తికే నఁట. ఆ మూఁడుదినములలో నించుమించు తప్పక వర్షించెడిని. అది జలకుంభ ధారణసూచన. సుభిక్షప్రదము. లేకున్న తక్కిన రెండాయుధములే యని తలంతురు. బర్మాదేశ మంతటను వీధులసంధులందు ప్రతిప్రాముఖ్యమై విశాలతంగల్గిన తావునందు ఉదకపూరితము లగు కలశములు, పాత్రలు, పీపాలు, తొట్టెలు, చేర్చి జలముల నింపుచు పిచికారులు,చెంబులు, బొక్కెనలు మొదలగువాటితో మార్గస్థులపై బోయుచుందురు. రంగూన్, మాండలే మొదలగు నగరములందు నిది చాల యధికమై యుండును. ఆదినములందు నడకరహదారీలు మోటారు (బస్సు) ప్రయాణములుగూడ నాగిపోయెడిని. కొన్ని మోటారుబస్సులు జలకుంభములతో వీధివీధుల సంచార మొనర్చుచు, పేరు నారనక స్త్రీ లనక పాంథులపై నీటిం బోయు చుండును. కొంతకాలము ముందుగ సాయంకాలములం దాడుచు పాడుచు వాద్యయుతముగ ధన మార్జించి దీనికై వెచ్చింతు రఁట ఇదిజాతీయగౌరవముతో నాచరించుపండువుగాఁ దనరెడిని. (బర్మాదేశము చూడుఁడు.)

తిట్లు వెలుపలకు తిండి లోపలకు పోయేవి — ఆంధ్రలోకోక్తి.

తితీక్షువు—అత్రిసంతతి. చంద్రవంశము. తండ్రి మహామనుఁడు. సోదరుఁ డుశీనరుఁడు. కుమారుఁడు బలి.

తిత్తిరిగెనాత్రము-గర్గఉపగణముచూ.

తినమరిగినపాత్రఐ మాఁకలి గొన్నట్లు— ఆంధ్రలోకోక్తి.

తిని పాఱిపోయినదొంగకుక్క తిని పాఱిపోతే తోఁకాడించిన పొరుగువారి పెంపుడుకుక్కం బాదినట్లు— ఆంధ్రలోకోక్తి.

తిన్నయింటివాసాలు లెక్కపెట్టువాఁడు (ద్రోహి)— ఆంధ్రలోకోక్తి.

తిప్పతీఁగ— లా. Tinospora. Cordifolia లేక Coculus Cordifolius. ఆంగ్ల Heart-leaned moon seed Creeper. సం. అమృతవల్లీ, అమృతసంభవా, అమృతా, గుడూచీ, చేదురుచి. వైద్యోపయోగ మైనది.

గాన హేళన. మంచి రుచింపక ఏదో మిషమీద నొక సామాన్యపదార్థముం బట్టుకొనినవారిని "తిప్పతీవ త్రిదోషహర" మ్మని సామెత యేర్పడినది.

తిప్పతీవ సమూలకషాయము త్రిదోషహరము. వేడిచేసి జఠరాగ్నిని బలపఱచి ఆహాకాది సమస్తజ్వరముల నడంచి మేహప్రమేహముల శాన్తింపఁజేసి రక్తవాత మేహవాతముల నడంచి దాహతాపముల నివారించి కామిలా పాండువుల నడంచు ననియు మూత్రమును జక్కగ వెడలించుననియుఁ జెప్పఁబడినది.

లేతఆకులచూర్ణము శరీరతత్వమును మంచిక మార్చును. ఆకు లాముదమున వెచ్చఁజేసి పనవెచికట్టిన దుష్టవ్రణముల మాంసమున్నరభాగములను కొఱికి తినివేయును. దోషయుక్తమగు విషపుపుండ్లను కురుపులను మాన్పుననియు, ఆమవాతము నడంచుననియు, వేరుచూర్ణము సర్వవిషమును హరించి ప్రాణమునిల్పుననియు, తిప్పసత్తు (తీఁగనుండి తీసినది) అతిమూత్రము, మధుమేహము, శుక్లనష్టము, స్త్రీల కుసుమజాడ్యముల నివారించి కాయసిద్ధిం గల్గించుననియుఁ జెప్పబడినది.

తిమింగిలము (Whale)—ఇది యుత్తరధ్రువసముద్రజలచరము. తిమి వంటిది. (తిమి చూడుఁడు.) దీనియందు క్రొవ్వు విస్తారము దొరకును. దానిని Blubber అనెదరు. ముక్కుకడ గొప్పరంధ్రముండును. దానిగుండా నీటిని పైకెగురఁ గొట్టుచుండును. తిమింగిలము లూపిరి తీయును గాన నందుకై బయటికి వచ్చుచుండెడిని. దీనిని క్రొవ్వునకై వేఁటాడుదురు.

ఇం దనేక భేదజాతు లున్నను, రెండు తెగలుగ విభజింపఁ బడియున్నవి. Thoothed Whales అనియు, Whale bone Whales అనియుఁ జెప్పఁబడినవి. మొదటిజాతియందు ముఖ్యములగు నంతర్భేదజాతులు—1 Sperm whale, 2 Dolphine whale, 3 Porpoise whale, 4 Narwhal whale అనంబడు జాతులు.

రెండవజాతియగు Whale bone whales నందు ముఖ్యమగుజాతులు—1 Right whale, 2 Rorqual whale అనంబడు జాతులు.

ఇందు Sprerm whale జాతిని Cachalot whale అనియు నందురు. ఇది చాలపెద్దజాతి. చాల విలువగలనూనె దీనినుండి దొరకు నఁట. ఇంతే కాక Ambergriss అను పదార్థమును Sprermacete అనుపదార్థమునుగూడ నీజాతి చేపనుండి లభించునఁట.

తిమి (Narwhal)— సముద్రజలచరము. తిమింగిలము (Whale) జాతి. తిమింగిలములు ఉత్తర ధ్రువ సముద్రములందే వసించును. ఆకారమును నల్లగనె యుండుఁగాని ముఖమున బలమైన తిన్ననికొమ్ముక్కటి యుండును. ఇది మగిజంతువులకే యుండు నందురు. జంతువు పదునేనడుగులపొడవును, కొమ్ము, ఇది గాక ఏడడుగుల పొడవును నుండును. (తిమింగిలము చూడుఁడు.)

తిమి మహారాజు— పాండవసంతతిజుఁడు క్షత్రియుఁడు. తండ్రి ధుర్యుఁడు. పితామహుఁడు నృపంజయుఁడు. కుమారుఁడు బృహద్రథుఁడు. (రెండవబృహద్రథుఁడు.)

తిమ్మరాజ కవి— ఆంధ్రకవులలో మధ్యకవులందు పరిగణింపఁబడినవాఁడు. క్షత్రియుఁడు. తండ్రిపేరు ఓబలరాజు. తాతపే రనంతరాజు. తిమ్మరాజకవి యొకప్పుడు కొండవీటిపరిపాలకుఁడుగా నుండినవాఁడు. మాతామహునిపేరు రంగరాజు. (ఆయన అర్వీటి బుక్కరాజు పౌత్రుఁడు). శ్రీకృష్ణరాయ సార్వభౌముని యల్లుండగు అళియరామరాజునకు మేనల్లుఁడు.

గాన క్రీ. వె. ౧౫౭౦-౧౬౦౦ ప్రాంతము వాఁడని తేలుచున్నది.

రచించినది పరమయోగివిలాస మనుపద్య కావ్యము. ఇది విష్ణుభక్తాగ్రేసరులగు పన్నిద్ద రాళ్వారులచరిత్రమై యున్నది. కవిత్వము చాల ప్రౌఢతర మైనది.

తిమ్మని బ్రహ్మనీ బ్రహ్మని తిమ్మనీ చేసేవాఁడు— ఆంధ్రలోకోక్తి.

తిమ్మెర— మొద్దుబారుట చూడుఁడు.

తియాసఫీ—(దివ్య లేక బ్రహ్మజ్ఞాన సమాజము),'తియాసఫీ' యనునది ఆఙ్గ్లభాషా పదము. ఈ సమాజ ము మెరికా ఖండమున మొదట క్రీ. వె. ౧౮౭౫ నవంబరు నెల ౧౭ తేదిని ఆఙ్గ్లభాష మాటాడు వారిం జేర్చి, 'మేడమ్ బ్లావిట్స్కి' యను మహాత్మురాలును, ఆల్కాట నంబడిన మహాత్ముఁడును గలిసి స్థాపించిరఁట. తర్వాత నీసిద్ధాంతమును సుప్రసిద్ధురాలగు ఆనీబిసెంటమ్మగారు భరతదేశమున వ్యాపింపఁజేసిరి. కాన దీని మొదటి నామమె భరతదేశమున వాడఁబడియెను.

కొంతకాలమునకు భరతదేశపుసభ్యులు దీనికి "దివ్యజ్ఞానసమాజ" మనియుం బేరిడిరి. ఇందు దివ్య శబ్దము దేవశబ్దసంబంధి యగుట దేవునిం గూర్చి జ్ఞానసంబంధమగు సమాజమని యర్థమన్వయింప నయ్యెను. ఇంకను పిదప నిది యద్వైతులమహ సగతమె నద్వైతసిద్ధాన్తగ్రంథములందు దేవుం డగు పరమేశ్వరునకుసాంకేతిక పదముగ వాడఁబడుచుండు బ్రహ్మశబ్దము నుపయోగించుచు బ్రహ్మజ్ఞానసమాజ మని పిలువఁ దొడఁగిరి.

తియాసఫీ యనంబడునది కొందఱు భ్రమింపచున్నటుల నొక ప్రత్యేకమతము కానేరదు. "అన్ని మతములు పరమేశ్వరుని జేరుమార్గములే" యనునది దీనిసిద్ధాంతము. సర్వమతములవారు దీనియందు చేరవచ్చును. దీని యందు చేరినవారు వారి స్వమతములను వీడ నక్కఱలేదు.

ఈసమాజముంగూర్చి "తొల్లింటి మహర్షులగు మహాత్ములు, వేర్వేఱుమతములవారీర్ష్యాగ్రసచిత్తులై యసూయచే నంతఃకలహముల నుంటఁ గాంచి కనికరించి, యీ 'తియాసఫీ' మూలమున నంద ఱైకమత్యమున మెలఁగుదురు 'క' యని తలంచిరి" అని చెప్పఁ బడినది. ఇందువలన మతము లన్నియు నొక్కసనాతన ధర్మమునకు శాఖలే యని వీరియభిమతము.

ఈసిద్ధాంతమున పరావిద్య యనియు, నపరావిద్యయనియు (జ్ఞాన మనంబడు) విద్య ద్వివిధము. అందు అపరావిద్య గురువులకడ నుండి నేర్వఁదగిన దనియు, పరావిద్య స్వప్రయత్నముచే ననుభవవేద్యముగ నెఱింగిన దివ్యజ్ఞానము. మానవుఁడు ముం దపరావిద్య నంది, పిదపఁ దన స్వప్రయత్నములచే పరావిద్య నలవడ జేసికొని పూర్ణుఁ డగునని వీరిసిద్ధాంతము. "మతము లన్నిటియొక్క జన్మభూమియే మనుజుని యజ్ఞాన"మనువాదము వీ రంగీకరించునదికాదు.

పరమేశ్వరుఁ డొకఁడు కలఁ డని యెఱింగి నంతమాత్రమున లాభము లేదనియు, వానిం బ్రత్యక్షముగ నెఱుంగ వలయు ననియు, తియాసఫీధర్మము. అనుభవముచే ప్రత్యక్షముగ నెఱింగినంతనే జగ మంతయు పరమేశ్వరమయమై గన్పట్టెడిని. అదియె తియాసఫీవలన గల్గు ఫలితము. స్వమతములవారికి మిత్రభావ మును సంధించి శాంతిం గల్గించునది యీమతవిధానము.

మానవజన్మల కంటె ముందు కాలముల నెప్పుడో జాగ్రదవస్థయందే మూఁడు లోకము లందునను సంచరింపగల శక్తి కల్గు నని తా

మెఱుఁగుట యను దివ్యజ్ఞానసమాజమం దొక నమ్మకము కలదు. అతీంద్రియశక్తి మనుష్యుల సద్వర్తనముచేఁ గలుగవచ్చునని వీ రనెదరు.

దివ్యజ్ఞానము పరమరహస్యముల నెల్ల తేటతెల్లముగఁ జూపుననియు, సర్వమతసిద్ధాంతముల సమ్మతి బోధించు ననియు, మృత్యుభయంబు మాన్పుననియు, సచ్చిదానందముల ననుభవింపఁ జేయు ననియు వీరితలంపు. తియాసఫీధర్మము మేరకు జీవన్ముక్తి కావలయునేని దయ, సత్యము మొదలగు సుగుణముల నలవడఁ జేసికొనవలయును. దయ యన భూతదయ యని భావము. జీవన్ముక్తునకు జననమరణబాధ లుండవు. జీవన్ముక్తుఁడు లోకము నుద్ధరింప జనించినవాఁడు గాని కర్మబద్ధుఁడై జనించినవాఁడు కాఁడు. సర్వజ్ఞానియై యజ్ఞార్థమగుపను లొనర్చుచుండువాఁడు. ఇట యజ్ఞ మన లోకహితమని యర్థము. యజ్ఞార్థమగు కర్మయె మోక్షమార్గము. మోక్షము తన కొఱకే కాదు. ఐన నది స్వార్థపరత్వ మగును. మఱియు స్వార్థపరత్వము బంధకారణమే గాని ముక్తి నొసంగదు. లోకహితార్థియై స్వార్థపరత్వము వీడి కర్మలాచరించిన నవి మోక్షార్థములై లోకము నుద్ధరించెడిని.

తియాసఫీ యొకప్రత్యేకమతము కాకున్నను దీన నొకవిధమగు మతధర్మములు కొన్ని లేకపోలేదు. అట్లని అవి యీ మతగ్రంథములందు విధిగాఁ జెప్పఁబడినట్లు కానరాదు. ఇట్లయ్యు వీరీక్రింద వివరింపఁబడినరీతిని నమ్మెదరని తెలియ నగుచున్నది.

ఈశ్వరుఁ డొకఁడు కలఁడు. సర్వవ్యాపి. జగమంతయు నీశ్వరపదార్థము. ఈశ్వరున కన్య పదార్థము జగమున లేదు. జీవు లన్నియు నీశ్వరాంశమే. శాశ్వతుఁడు. జగత్కర్త. సచ్చిదానందస్వరూపుఁడు. అతని సంకల్పమే సృష్టిం గల్గించును. సత్వరజస్తమోగుణము లను త్రిగుణాత్మక మగు ప్రకృతియందుఁ బ్రవేశించి యున్నాఁడు.

జీవుఁడు నిత్యుఁడు, పురాణపురుషుఁడు. జీవునకు జననమరణములు లేవు. నశించునది కాదు. ఈశ్వరాంశసంభూతుఁడు గాన సచ్చిదానందమయుఁ డని చెప్పఁబడఁ దగినవాఁడు. సచ్చిదానందములు మూఁడును జీవునియందు బీజములవలె నుండును. త్రిలోకానుభవములం గోరి లోకయాత్ర సల్పెడిని. అనఁగా ప్రాకృత దేహములం ధరించి తన నిజస్థితిని మఱచి సంసారవ్యామోహితుఁడై యుండును.

జీవునకు భూలోకయాత్ర కుపచరించు (1) పార్థివశరీరము, (2) భువర్లోకయాత్ర కుపచరించు నాపశ్శరీరము, (3) సువర్లోకయాత్ర కుపచరించు తేజశ్శరీరము నని మూఁడు దేహములు కలవు. అందు పార్థివశరీరమే బాహ్యమున కగపడు స్థూలదేహము.

మేల్కొని యుండునపుడు, నిద్రించుతఱి, మరణానంతరము జీవుఁడు సంకల్పమునందే వర్తించుంగాన నెప్పుడును చరించుచునే యుండును. దీని నెఱుంగుటకు యోగాభ్యాస మొనర్పవలయును. వైరాగ్యము తోడ్పడవలెను.

జగము- లోకములు. ఇవి పరమేశ్వర పదార్థములే యగుట జగద్వస్తువులందలి నామరూపములు మోహభ్రాంతియే కాని వస్తుతః ఏభేదమును లేదు. లోకము లేడు కలవు. అవి వేర్వేఱుగ నుండక అన్నియుం గలిసి (ఒకదానియం దింకొకటిగ) యే యుండును. ఇట్లుండుట ఓతప్రోతన్యాయ మని యందురు. అనఁగా బట్టయందలి పడుగుదారమును పేకదారమును కలసియే బట్ట యగు నని భావము. దేవలోక, పితృలోక, మనుష్యలోకములు మూఁడును జీవనివాసమున కగు లోకములు.

తక్కిననాల్గును కేవలదేవగణ నివాసములు.

కర్మ- జీవునకుఁ గర్మ నొనర్చుటకు స్వతంత్రత కలదు. కర్మయే జీవునకు బంధముగ పరిణమించుట కిదియే కారణము. ఇట్టి కర్మకు కామము (కోర్కె లేక వాంఛ) మూలబీజము. స్థూల (పార్థివ) దేహముతోఁ జేయుకర్మలకన్న సూక్ష్మ శరీరముతోఁ (మనస్సుతో) జేయు కర్మలు బలవత్తరములు. ఫలితమును నధిక బలముతో సంభవించెడిని.

శరీరములు-జీవుని మూఁడు శరీరములు ఓతప్రోతన్యాయముగా ఒకటియందొకటిగ నన్నియుఁ గలసియే యున్నవి. పార్థివశరీరము స్థూలముగ కగపడునది. ఆపశ్శరీరమున జీవుఁడు సుఖదుఃఖములఁ జెందుచున్నాఁడు. ఇంద్రియములీశరీరసంబంధములు. నిద్రించుతఱి జీవుఁడు పార్థివశరీరమును వీడి, భువర్లోకసంచారియగుతఱి ఆలోకమున బహిర్విషయికజ్ఞానముం గల్గియుండఁడు. ఉండవలె ననిన యోగాభ్యాస మొనర్పవలెను. జాగ్రదవస్థయందలి ప్రజ్ఞ దీనియందు వ్యాపించియుండును.

తేజశ్శరీర మతిసూక్ష్మాణువులచే నిర్మింపఁబడినది. సంకల్పమువలన స్పన్దనమంది, అది ఆపశ్శరీరమునకు వ్యాపించి మేధస్సువఱకును ప్రబలును. ఇదియే సంకల్పరహస్యము. మన సంకల్పములు సూక్ష్మదేహమున రూపములం ధరించి భావబింబము లనఁ బరఁగును. అవి దుష్టము లయ్యోనేని లోకాపకారము సంభవించుచుండును. ప్రాకృతశరీరమునకు న్యాయమును, ఆపశ్శరీరమునకు సర్వభూతదయయు, తేజశ్శరీరమునకు జ్ఞానమును ముఖ్యములు. అవి లేకున్న నాయాశరీరములు వికసించి వృద్ధి నందఁజాలవు.

మృతి- పార్థివశరీరపతనమే మృతి యనంబడును. ఇంతకన్న జీవునకు వేఱే నాశనమే లేదు. జీర్ణవస్త్రమును పరిత్యజించి నూతన వస్త్రముం గైకొనినరీతిని జీవుఁ డొకశరీరమును వీడి, వేఱొకజన్మ మెత్తి క్రొత్తశరీరముం గైకొనును. అదియే మరణము, పునర్జన్మము ననంబడుచుండును. మృత్యు వొకటి గల దనుట మిథ్యావాదము.

మృతికిం బిదప జీవము (పార్థివశరీరమును వీడి) ఆపశ్శరీరముతో భువర్లోకముం జొచ్చి, యటఁ దన దుష్టకర్మలఫల మనుభవించి, యాశరీరమును వీడి, తేజశ్శరీరముతో స్వర్లోకమునఁ దనభూలోకానుభవము లెల్ల నాత్మశక్తులుగ మాఱ విశ్రాంతింగొని, తనకర్మానుసారము తిరుగ జన్మమందును. పూర్వజన్మకర్మము లన్నియు నత్తఱి వాసనారూపమున వాని నంటివచ్చును. ఇట్లు ముల్లోకములఁ బరిభ్రమించుచుండుట జన్మపరంపర యనంబడును.

సర్వమానవభ్రాతృత్వము- జగమంతయుఁ బరమేశ్వరపదార్థకల్పితమే గాన నన్నిటికి సోదరభావము కర్తవ్యమగువిధి. పరమేశ్వరుఁ డన్నిప్రాణులయందు పూర్ణుఁడై యుండువాఁడు, గాన నన్యోన్యప్రేమాయుత సోదరభావము దైవవిధి. దీనిం దాఁటినఁ బరమేశ్వరున కపరాధ మొనర్చుటయే యగును.

అన్యుల కొనర్చినకీడు విషప్రయోగ మొకచోట జరిగినను శరీరమంతటను వ్యాపించినట్లు జగమునకంతకు నొనర్చినదే యగును. దుష్టసంకల్పములు శరీరమునకు శత్రువులు. సోదరత్వమునకు శత్రువులు. చేయుటకన్న మనస్సునందుఁ జేయనెంచుట మఱియు బలవత్తరము.

పరమేశ్వరుఁడు సర్వాంతర్యామి యనియే యెఱింగినవాఁ డన్యుల నొప్పింపకుండును గాక. అన్నిమతములు పరమేశ్వరునికడకుఁ జేర్చు మార్గములే యని యెఱింగినవాఁ డన్యమత

దూషణ మసర్వమని తలంచి అన్యమతస్థులతో సహనముగల్గి మైత్రితో మెలంగుచుఁగాక.

జీవుఁడు జన్మమున సమస్తాశలం బరిహరించి వైరాగ్యమునంది బ్రహ్మవిచారణచే వికాసతి నందుట విముక్తి యనంబడును. విముక్తి యన సంసారచక్రమున భ్రమించుచుండు స్థితినుండి విముక్తి నందుట (విడుదలఁబడుట) యని భావము.

తియ్యనిమందులు రుచిగలపథ్యము సౌఖ్యమగురోగము ఒకేరాశివె— ఆంధ్రలోకోక్తి.

తిరభుకిదేశము— మిథిల దేశముచూ.

తిరుగ మరగినకాలు తిట్ట మరగిన నోరు — (ఊరుకొనదని భావము) ఆంధ్రలోకోక్తి.

తిరుచినాపల్లి— దక్షిణదేశమందలి పట్టణము. తొల్లింట త్రిశిర అసురుని నివాసము త్రిశిరఅసురపల్లి యనియో త్రిశిరుపల్లి యనియో పేరొందియుండి, కాలక్రమమున తిరుచినాపల్లి యనం బడుచున్నది. కావేరీనదీతీరము. దీని కెదుటనే కావేరీనదియందలి ద్వీపమున శ్రీరంగము కలదు. తిరుచనాపల్లి చెన్నరాజధానియందు మూఁడవనగరము. చెన్నపురినుండి ౨౧౨ మైళ్ళదూరము. పట్టణపుకడను గోల్డెన్ రాకు అనంబడుతావున దక్షిణ ఇండియా ఇనుపదారి బండ్ల కర్మాగారము (Work shop) నిర్మింపఁ బడియున్నది. ఇందు కొన్నికోట్లరూపాయల విలువగల యంత్రసామగ్రి కలదఁట. మూఁడు వేలమంది పనిచేయుచుందురు.

తిరుచినాపల్లికడనున్న వురయ్యూ రనునది తొల్లింట నొకప్పుడుపల్లవులకు చోళరాజధానిగ నుండెనఁట. అట దొరికిన శిలాశాసనములమేర కిది క్రీ. శ. ౧౧వ శతాబ్దమునాఁటిదై యుండె నని తెలంపఁబడుచున్నది. పదునేనిమిదవ శతాబ్దమునకు నది ప్రధానస్థానమై యుండె నందురు. టాలమీ దర్శించినతత్రి నదియే రాజధాని. ఇందు పెక్కుకాలేజీలును చూడఁదగిన తావులును గలవు. అందుఁ గొండపై నున్న గణపతిదేవాలయము ప్రధానమైనది.

తిరుత్తణి (సుబ్రహ్మణ్యక్షేత్రము)— ఆంధ్రదేశమునందలి యీసుప్రసిద్ధసుబ్రహ్మణ్య (కుమారస్వామి) క్షేత్రము చిత్తూరుమండలమున ఆగ్నేయమునందికిం గతిపయదూరమున మద రాసు, బొంబై లైను (M. S. M) పైనున్న పట్టణము. పవిత్రమైనదిగఁ దలంపంబడుచున్న యీపట్టణపు దక్షిణపుటెల్లగఁ దలంపంబడు చున్న యొకపాటికొండపై సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ మున్నది. అందాయన దేవు లగు వల్లీదేవితోను, దేవసేనతోను బూజల నందు చున్నాఁడు. కొండ నెక్కుటకు తూర్పుపక్కము గలనుండి రెండుసోపానమార్గములున్నవి. చుట్టు పట్లదేశమును, తిరుత్తణి పట్టణమును కొండపై నుండి చక్కఁగాఁ గాన్పించెడిని. దిగువను పట్టణ మునఁ గొన్ని స్నానతీర్థములు కలవు. వాటిం జుట్టి సప్తమాతృకల (శక్తుల యొక్కయు, వీరభద్రస్వామియొక్కయు విగ్రహములు ప్రతి ష్ఠింపంబడిన చిన్న దేవళములు కలవు. ఇది యనుదినము తండోపతండములుగ యాత్రికు లరుదెంచుతావు. దీనిం బెక్కండ్రు భక్తు లగు యతివరేణ్యులు చక్కని పాటలందు నుతించి యున్నారు. అందు ముఖ్యమైనది అరుణగిరియతి విరచితమగు తిరుప్పుగుఝ యనంబడు గ్రంథ ముగఁ దలంపఁ బడుచున్నది. గొప్ప యుత్సవ ములు జరుగుచుండు తావు.

తిరునక్షత్రములు—రామానుజీయ శ్రీవైష్ణవధర్మమున తిరునక్షత్ర మన మృతనక్షత్రము

రామానుజీయ శ్రీవైష్ణవ తిరునక్షత్రములు.

చిత్రి	అశ్విని	మేషమాసము	వడుగనంబి	తిరునక్షత్రము
	కృత్తిక	,,	ఉయ్యక్కొండార్	,,
	ఆర్ద్ర	,,	యెంబెరుమానార్	,,
	పునర్వసు	,,	మొదలియాండా	,,
	,,	,,	చక్రవర్తితిరుమగనార్	,,
	చిత్త	,,	మధురకవుల	,,
	హస్త	,,	తేవప్పెరుమాళ్	,,
వైయాశి	స్వాతి	వృషభమాసము	అళగసింగర్	,,
	,,	,,	పెరియతిరుమలనంబి	,,
	విశాఖ	,,	నమ్మాళ్వార్	,,
	అనూరాధ	,,	పెరియభట్టర్	,,
ఆని	స్వాతి	మిథునమాసము	పెరియాళ్వార్	,,
	అనూరాధ	,,	నాథమునుల	,,
ఆడి	పూర్వఫల్గుని	కటకమాసము	శ్రీ ఆండాళ్	,,
	,,	,,	యదుగిరినాచ్చియార్	,,
	ఉత్తరాషాఢ	,,	ఆళవందారు	,,
	,,	,,	పుండరీకాక్ష	,,
ఆవణి	రోహిణి	సింహమాసము	శ్రీకణ్ణన్	,,
పెరటాశి	విశాఖ	కన్యామాసము	తిరుమలనంబి	,,
	శ్రవణము	,,	వేదాంతదేశికుల	,,
	,,	,,	తిరువేంగడముడయాన్	,,
అల్పిశి	కృత్తిక	తులామాసము	కూరకులోత్తమదాసన్	,,
	మూల	,,	మనవాళమహామునుల	,,
	పూర్వాషాఢ	,,	సేనముదలియాళ్వార్	,,
	శ్రవణం	,,	పొయిఘయాళ్వార్	,,
	,,	,,	పిళ్ళైలోకాచార్యర్	,,
	ధనిష్ఠ	,,	పూదత్తాళ్వార్	,,
	శతభిషము	,,	పేయాళ్వార్	,,
కార్తి	కృత్తిక	వృశ్చికమాసము	తిరుమంగైయాళ్వార్	,,
	,,		నంబిళ్ళగారి	,,
	రోహిణి	,,	తిరుప్పాణియాళ్వార్	,,

మార్గళి	జ్యేష్ఠ	ధనుర్మాసము	తొండరడిప్పొడియాళ్వార్	
	,,	,,	పెరియనంబి	,,
తై	పునర్వసు	మకరమాసము	యంబార్	,,
	మఘ	,,	తిరుముడిశయాళ్వార్	,,
	హస్త	,,	కూరత్తాళ్వార్	,,
మాశి	మృగశిర	కుంభమాసము	తిరుకచ్చినంబి	,,
	పునర్వసు	,,	కులశేఖరాళ్వార్	,,
	రోహిణి	,,	సంపెరుమాళ్	,,
పంగుని	పుష్యమి	మీనమాసము	యతిరాజసంపత్కుమారన్	
	ఉత్తర	,,	శ్రీరంగనాచ్చియార్	,,
	రేవతి	మేషమాసము	పెరియ పెరుమాళ్	,,

వైశాఖ శు ౫ వైఖానససానాం శ్రీనివాసముఖివేదాంత తిరునక్షత్రం, మాఘ శు ౧౭ వైఖానససానాం శ్రీరామజన్మోత్సవం, శ్రావణ శు ౧౫ మంగళవారం వైఖానససానాం విఖనసాచార్య తిరునక్షత్రం, ఆషాఢ శు ౧౪ శనివారం వైఖానససానాం చూట్టకుమతినాచ్యారు తిరునక్షత్రం.

తిరునెల్వేలిజిల్లా—అఱవ దేశములోనిది. చెన్నపురిరాజధానిం జేరినది. తామ్రపర్ణీనదీతీర మందున్న తిరునల్వేలి ముఖ్యపట్టణము. దీనికడ నేయున్న పాలంకోట కలెక్టరుండు తావు. తూతు కుడి రేవుపట్టణము. పాపనాశనము స్నానతీర్థము. శింగంపట్టి గొప్పజమీందారీస్థానము. కల్లడ కురిచి, అంబాసముద్రము, శ్రీవల్లిపుత్తూరు, మణి యాచి, తెన్కాసి, శివగిరి దేవ ఇతరపట్టణములు. కుర్తాలము సమశీతోష్ణప్రదేశము. దీనికడ నే ధన్వంతరివన మున్నది. ఇట వనౌషధు లధిక ముగఁ గలవు. చిత్రానదిశాఖ లిచ్చట బ్రవ హించుచుండును.

తిరుపతిక్షేత్రము— ఇప్పటి చిత్తూరు మండలములోని సుప్రసిద్ధ క్షేత్రము. కొండ క్రిందఁగలపట్టణమును తిరుపతి యనియు, కొండ పైనుండు దేవాలయమునునచటఁగల్గ్రామమును తిరుమల యనియు వాడుచున్నారు. రేణిగుంట జంక్షను నుండి పోయెడు S. M. R. చిన్న లైనుపైనున్న తిరుపతి-ఈస్టు అనంబడు స్టేషను నంటి తిరుపతి పట్టణము కలదు. ఇది సుప్రసిద్ధ విష్ణుక్షేత్రము. హిందూస్థాన్ దేశస్థు లీక్షేత్రమున ప్రధాన దైవ మగు శ్రీ వెంకటేశ్వర స్వామిని బాలాజీ యనియెదరు.

కొండదిగువనున్న తిరుపతి పట్టణము తొల్లి యట కీశాన్యదిశగఁ గొంతదూరమున నుండె నఁట. అట మన్యపుజ్వరములు మెండగుటచే జనమేజయుండను నృపాలుం డాయూరి నిట నిర్మింపఁ జేసెనఁట. మఱియు నాతఁడే యిప్పుడు కొండ నెక్కుచున్న మార్గము నేర్పఱచెనఁట. ఇట ప్రధాన దేవాలయముగోవిందరాజస్వామివారిది కాన దీనిని గోవిందరాజపట్టణమని తిరుపతి కొకప్పుడు పేరుండె నఁట. తిరుపతిపట్టణము నుండి కొండనెక్కు మెట్లకడకు రెండుమైళ్ళ దూర ముండెడిని.

తిరుమల అష్టస్వయంవ్యక్త క్షేత్రములలో నొకటి యందురు. అవి శ్రీరంగము, శ్రీముష్ణము, తోతాద్రి, సాలగ్రామము, నైమిశము, బదరి కాశ్రమము, కాంచీపురము, తిరుమల యనెదరు.

వేంకట యన పాపములను నశింపఁ జేయుశక్తి అని అర్థము. ఇంకను "కలౌ వేంకట నాయకః" అని చెప్పంబడియుంట, యాత్రికులు తండోపతండములుగ నీక్షేత్రమును దర్శించుచుందురు.

కొండపైని తిరుమలయందు శ్రీవేంకటేశుని దేవస్థానము ప్రధానమైనది. దీనిని చోళభూపతి కట్టించినట్లు బ్రహ్మాండ పురాణమునఁ గలదు. విక్రమార్కమహారాజు పెక్కుమార్పులు చేయించినట్లు చెప్పుదురు. తొండమాన్ భూపాలుఁడు పెక్కు కట్టడములను నిర్మించినట్లు వాడుక గలదు. దేవాలయములోని కేఁగఁగనే యిరుప్రక్కలను శ్రీకృష్ణరాయ సార్వభౌముని విగ్రహమును, ఆయన రాణుల విగ్రహములును, వేంకటపతిరాయల విగ్రహమును, శ్రీవేంకటరాయల విగ్రహమును, ఆయన రాణి విగ్రహమును గలవు. వీరు చంద్రగిరిలో రాజ్యమేలినవారఁట. ఇంకను గొన్ని విగ్రహము లీచుట్టుపట్లనే కలవు.

తిరుమల దేవస్థాన మాదికాలమున సుబ్రహ్మణ్యక్షేత్రమై యుండెననియు, వైష్ణవమత స్థాపకులగు రామానుజాచార్యులవారీదేవస్థానమును విష్ణుక్షేత్రముగ మార్చిరనియు బలమగు ప్రతీతి కలదు. ఐనను విష్ణుమతస్థు లాదినుండియు నిది విష్ణుక్షేత్రమే యనియు, నొకప్పుడొక భక్తునకు శంఖ చక్రముల నొసంగి, శ్రీవేంకటేశుఁడిప్పుడు శంఖ చక్రములు లేకుండ నగపడుచుండినను ఎప్పుడు నిది సుబ్రహ్మణ్యక్షేత్రమై యుండలేదనియు ననెదరు. ఏది యెట్లైనను రామానుజుల వారి కాలమునుండి విష్ణుక్షేత్రమై యుండుట నిస్సంశయము. దేవస్థానములోఁ జూడఁదగినవి-కులశేఖరపడి యనంబడు బంగారపు రేకుతాపిన ద్వారము, రామానుజ సన్నిధి, తొట్టితీర్థము, పూలబావి, బంగారుబావి, వైకుంఠద్వారము మున్నగునవి. ఇచట ననేక మండపములును, జలపాతములును గలవు. గొప్ప ధనవంతమగు క్షేత్రము. ఇది యాంధ్రదేశమున చిత్తూరు మండలమునకుఁ జెంది యున్నది. కట్టడములు ద్రావిడ పనితనముఁ జూపెడిని. పరిసరముల కొండలందుఁగల జలపాతములు పవిత్రస్నాన తీర్థములుగ నున్నవి. తిరుపతిపట్టణమునకు రెండుమైళ్ళ దూరమునందున్న తిరుచానూరను లేక అలమేల్మంగాపురమున శ్రీ వేంకటేశ్వరుని దేవియగు పద్మావతీ దేవియాలయ మున్నది.

తిరుమణి శ్రీ చూర్ణములు, ధారణము —రామానుజీయశ్రీవైష్ణవమతస్థులును ఉత్తరహిందూస్థానపు పూర్వవైష్ణవమతస్థులును మతచిహ్నములుగ ముఖమున తిరుమణిశ్రీచూర్ణములను నామములుగ ధరించుట యెల్లరెఱింగినదే. ఈధారణ మొక్క ముఖముననే గాక ద్వాదశ స్థానములందు ధరించుటంజేసి ద్వాదశోర్ధ్వపుండ్రధారణమని చెప్పంబడినది.

తిరుమణి యనిన పవిత్రమృత్తిక. ఇది శ్రియఃపతిపదార్థము. ఇది తెల్లనిమన్ను. సుద్ద యనియు నందురు. ఇంక శ్రీచూర్ణము పసుపు గుండతోఁ జేసినదియుఁ గలదు. ఇది మహాలక్ష్మీపదార్థము. ఈ ధారణములను మతపరిభాషయందు స్వరూప, స్వతంత్రము లనియు, సర్వసాధారణముగ ద్రవిడభాషా సాంప్రదాయపదముగ "తిరుమణ్ కాప్పు" ధరించుట (పవిత్రమృత్తికాధారణము)యనియు వాడుచుందురు. దీనినుండి తెలియఁగల ముఖ్యభేదములు:- ౧. వడగలై యనంబడు నుత్తర సాంప్రదాయమును, ౨. తెంగలై యనంబడు దక్షిణ సాంప్రదాయమును నై యున్నవి.

తేంగల సాంప్రదాయస్థులు నామముక్రిందుగ ముక్కుపై పాదాకారచిహ్నముం గూడ తిరుమణితో ధరించుచుందురు. వీరియం దంతర్భేదములు లేవు.

వడగలసాంప్రదాయస్థులందు ౧ మఠసాంప్రదాయ మనియు, ౨ మునిత్రయసాంప్రదాయ మనియు ద్వివిధభేదములు కలవు. కర్నూలుమండలములోని అహోబలమఠము నకుం జెందినవారు మఠసాంప్రదాయస్థులు. వీరు పాదములేని నామమును ముఖమున తిరుమణిశ్రీచూర్ణములతో ధరించువారు. తక్కిన మునిత్రయ సాంప్రదాయములవారు చిన్న పాద లాంఛనమును ముక్కుపై తిరుమణితో నుంచి నామముం ధరించెదరు. ఈరెండుపసాంప్రదాయములవారికి నన్యోన్యసంబంధబాంధవ్యములు లేకున్నను, భోజనప్రతిభోజనసంబంధములు కలవని తెలియుచున్నది. మునిత్రయ మనిన నాథమునులు, విష్వక్సేనులు, శఠకోపులని (నమ్మాళ్వారు) యెఱుంగునది.

అందఱును తిరుమణి నిటునటు విష్ణుపాదచిహ్నములుగ రచించి, నడుమను శ్రీమహాలక్ష్మి చిహ్నముగ శ్రీచూర్ణముతో నామము రచింపవలయునని చెప్పంబడినది. వరుసగ ౧ కేశవ, ౨ నారాయణ, ౩ మాధవ, ౪ గోవింద, ౫ విష్ణు, ౬ మధుసూదన, ౭ త్రివిక్రమ, ౮ వామన, ౯ శ్రీధర, ౧౦ హృషీకేశ, ౧౧ పద్మనాభ, ౧౨ దామోదర యను శ్రియఃపతిగుణక పవిత్రనామోచ్చారణములతోను, ౧ శ్రియై నమః, ౨ అమృతోద్భవాయై నమః, ౩ కమలాయై నమః, ౪ చంద్రశోభిన్యై నమః, ౫ విష్ణుపత్న్యై నమః, ౬ వైష్ణవ్యై నమః, ౭ వరారోహాయై నమః, ౮ హరిప్రియాయై నమః, ౯ శార్ఙ్గిణ్యై నమః ౧౦ దేవదేవ్యై నమః, ౧౧ శ్రీమహాలక్ష్మ్యై నమః, ౧౨ లోకసుందర్యై నమః అనుమహాలక్ష్మీపవిత్రనామోచ్చారణములతోను వరుసగ ౧ ముఖము, ౨ కడుపు ముందుభాగము, ౩ ఱొమ్ము, ౪ కంఠము, ౫ కడుపుకుడి భాగము, ౬ కుడిభుజము, ౭ కంఠముకుడివైపు, ౮ కడుపుఎడమవైపు, ౯ ఎడమభుజము, ౧౦ కంఠము ఎడమవైపు, ౧౧ వీపు, ౧౨ మెడ (కంఠము వెనుకప్రక్క)లందు తిరుమణిశ్రీచూర్ణములతో ద్వాదశోర్ధ్వపుండ్రములు ధరింపవలయు నని చెప్పంబడినది.

ఇంకను చేతియందు మిగిలిన (నీటితోం గలుపంబడిన) తిరుచూర్ణముం గడిగివేయరా దనియు "వాసుదేవాయ నమః" యనియు, "సర్వాభీష్టఫలప్రదాయినమః" యనియు స్మరణతోఁ శిరస్సునందు ధరింపవలయు ననియుం జెప్పంబడినది.

తిరుమల తాతాచార్యవంశము — వీరు రామానుజీయ శ్రీవైష్ణవులు. ఆంధ్రకర్ణాటక సామ్రాజ్యాధిపతు లగు విజయనగర ప్రభువులకు రామానుజీయ వైష్ణవదీక్ష నిచ్చిన దేశికులు. గురుకుటుంబ మని చెప్పఁకొనువారు. వీరి మూలపురుషుఁడు నృసింహాచార్యుఁడు. ఏటూరుపురవాసి. విజయనగరప్రభు వగు విరూపాక్షరాయల గురువు. నృసింహాచార్యునకు తాతాచార్యులును, ఆయనకు శ్రీశైలపూర్ణులును, ఆయనకు శ్రీనివాసాచార్యులును, ఆయనకు తాతాచార్యులును, ఆయనకు వేంకటాచార్యులును, ఆయనకు సుదర్శనాచార్యులు (సుందరాచార్యులు)ను, ఆయనకు శ్రీనివాసాచార్యులును (ఈయన నంద్యాల కృష్ణరాజుగారి గురువు) ఆయనకు శ్రీకృష్ణరాయసార్వభౌముని గురువగు తాతాచార్యులును, ఆయనకు లక్ష్మీకుమారతాతాచార్యులును, (ఈయన చిదంబరం అప్పయ్యదీక్షితు సమకాలికుఁడు.) ఆయనకు వేంకటాచార్యులును సంతతిగాం జెప్పంబడినవారు.

తిరుమల బుక్కపట్నం చినతాతాచారి కవి — ఆంధ్రకవులలో నాధునికులందుం బరిగణింపఁబడినవాఁడు; శ్రీవైష్ణవబ్రాహ్మణుఁడు.

తండ్రిపేరు వేంకటాచార్యుఁడు. తాతపేరు శ్రీనివాసాచార్యుఁడు. కృష్ణా,గుంటూరుమండల ప్రాంతనివాసి యని తెలంపఁ బడుచున్నది.

ఈకవి సుప్రసిద్ధుండగు నల్లమన్నాటి వేంకప్ప సోమయాజులుగారి ప్రేరణమున విశ్వగుణాదర్శమును పద్యరూపకముగా నాంధ్రమున రచించెను. ఈ వెంకప్ప సోమయాజులుగారు కృష్ణా, గుంటూరు మండల ప్రాంతసీమలందు నియోగి వైదికశాఖలకు కారకుఁ డైనవాఁడని ప్రతీతి సుప్రసిద్ధమే.

తిరుమల బుక్కపట్నం వేంకటాచార్యులు కవి— ఆంధ్రకవులలో నాధునికు లందు పరిగణింపఁ బడినవాఁడు. శ్రీవైష్ణవ బ్రాహ్మణుఁడు. ఈతఁడు విశ్వకవి.

రచించినది- అచలాత్మజాపరిణయ మను ప్రౌఢప్రబంధము. ఇందలి కథ ధరాత్మజా పరిణయ మందలి కథయే.

తిరువణ్ణామల— ఇది తొల్లిటి అరుణాచల క్షేత్రము. అఱవభాషయందు అరుణ శబ్దము "అణ్ణ" యాయెను. అచల మన (పర్వతము) మలై యగును. అరుణాచలేశుని అగ్నిలింగముగ జెప్పుదురు. (కంచి పృథ్వీ లింగము; జంబూకేశ్వరము జలలింగము. తిరువణ్ణామల అగ్నిలింగము; శ్రీకాళహస్తి వాయులింగము; చిదంబర మాకాశలింగము.) కొండపైని యొక పెద్ద శివలింగముం బోలిన శివలింగము కలదు. అచటి కెక్కుట కొంత కష్టముగనే యుండును. కొండక్రింద నూరి మధ్య నొక పెద్ద దేవాలయము కలదు. అందు అరుణాచలశివలింగము ప్రతిష్ఠింపఁబడినది. దేవి పేరు అపీతకుచాంబ. ఇచటిపర్వతమగు అరుణగిరి చుట్టు ప్రదక్షిణ మొనర్ప బాట కలదు. అం దచ్చటచ్చట చిన్న దేవాలయములు, మండపములు కలవు. అన్నిటను అరుణాచలేశుఁ డని పేరే వినఁబడెడిని. ఒకపాటి గ్రామము.

తిరువాన్కూరు రాజ్యము— ఇది తొల్లింటి మళయాళ దేశభాగము. (మళయాళదేశము చూడుఁడు). ప్రజలు మళయాళీలు. ఇది భరతదేశపు దక్షిణపుకడనున్న రాజ్యము. అఱవదేశమునకును మళయాళమునకును నడుమ పడమటికనుమలపంక్తి వ్యాపించియుంట నీరెండు దేశములు భేదలక్షణముఁగల్గియున్నటుల దోపకపోదు. తిరువాన్కూరు రాజ్యమున వరి, మిరియములు, ఏలకుల పంట సుప్రసిద్ధము. జలసమృద్ధి గల దేశము. ఎటగన్న నట కొబ్బరితోటలు మెండై కన్పట్టుచుండుటచే, ప్రజలు భోజనమునందు నేతికి మాఱుగ ఏదినమున కాదినమే అయత్తపఱచుకొన్న కొబ్బరినూనెను వాడుచుండుటయే గాక పిండివంటలు సైతము దానితోనే చేయుచుందు రెల్లరెఱింగినదే.

దేశమున కొబ్బరికాయలు, కొబ్బరినారత్రాళ్లు, జీడిపిక్కలు, మిరియములు, ఏలకులు, మొదలగు దినుసుల వర్తకము మెండుగ నడుచుచుండును. సముద్రపుచెలకలు పొడవునను కలవు. నీటికాల్వలు తఱచుగ నుంట ఓడలపై వర్తక మధికముగ నడుచుచుండును. దీనికిం గారణము ప్రజలందుగల తెలివితేటలును,పౌరుషమగు వృత్తివిద్యయు తోడ్పడుచున్నది. స్త్రీలయందు సాంఘికస్వాతంత్ర్యమును,వినయమును, గూడ నచ్చెరువు గొల్పుచుండును. దేశమునం దన్నితావులందు సత్రములు, వసతిగృహములు కలవు. రాజధానియగు తిరువేండ్రమునకు ఇనుపదారియు, బాటలును గలవు. చెన్నపురి నుండి మూఁడున్నర గంటలలోను, బొంబైనుండి ఎన్మిది గంటలలోను ఆకాశవిమానములపై జేరనగుచున్నది. రాజ్యముపొడవునం గల సముద్రపుచెలకలగుండా తీరము నంటియె

రేవుపట్టణములగు కొల్లం, అలెప్పి, తిరువేంద్రములయెదుటనే మోటారుస్టీమరునందుపయనము సల్పుచు నేగనగును. ఈ మూఁడు రేవుపట్టణములును రాజ్యములోనివై సంస్థానమువారివే యై యున్నవి. అందు అలెప్పిరాజ్యమునందలి వర్తకమునకు ప్రధానస్థానమై పరఁగెడిని.

రాజధానియగు తిరువేండ్రం నగరము రేవు కూడనై యున్నది. ఇందు ప్రధాన దేవస్థానమనంత పద్మనాభస్వామి విష్ణుదేవస్థానము. గర్భాలయముచాల పెద్దది. విగ్రహము పరుండి యున్నట్లున్నది. చాలదీర్ఘమైనది. అందు రెండు ముఖద్వారములు కలవు. ఒకదానిగుండా నేగి ముఖమువైపును, రెండవదానిగుండా నేగి పాదములవైపును దర్శింప నగుచున్నది.

పూర్వపుమహారాజులలో నొకఁడీరాజ్యమును పద్మనాభస్వామికి సమర్పించి, తాను దేవునిసేవకుండుగ రాజ్యమేలమొదలిడెనఁట. నాఁటాదిగ తరువాతి ప్రతి మహారాజును తన పట్టాభిషేక సమయమున అనంత పద్మనాభ దాసుఁడను బిరుదనామము ధరించుచు రాజ్యమేలుచుండె నఁట. నేఁటికానామము రాజకుటుంబపుబిరుదమై సింహాసన మధిష్ఠించుతఱి వహింపఁబడుచుంట యాచారమై జరుగుచున్నది.

ఇంక నీతిరువాన్కూరు మహారాజులు వైవస్వతమనువుసంతతివారనియు, రాజవంశమునం దేమార్పును ఇంతవరకు జరుగక, యట్లెవచ్చుచున్న దనియుం జెప్పంబడినది. రాజకుటుంబము నివసించు భవనమునకు కవాడియార్ భవనమని పేరు. ఇందు భరతదేశ ఐరోపాదేశముల పెక్కుచిత్రవిచిత్రములలలంకరింపఁబడియున్నవి.

ఇప్పటి మహారాజుగారి జన్మదినోత్సవము కడుంగడు వైభవోపేతముగ నడుపంబడుచుండును. అత్తఱి గొప్ప ప్రదర్శనములు చూడం దగినవి.

అనంత పద్మనాభస్వామి దేవస్థానమున (అరాటు)మహోత్సవ మొకటి కడు వైభవోపేతము. అది స్నానయాత్ర. అందు మహారాజు గారుసహా గొప్పవారితో కాలినడకను దేవునితో సముద్రముకడ కరుగుచుండు స్నానయాత్ర నడుచును.

రాజధానియందు సర్వకళాశాలలు, పుస్తకభాండాగారములు ప్రజల విద్యను సూచించుచుండును. రంగవిలాసభవనమున గల Art gallery నందును పోయి చూడనగును. ఇందు ప్రదర్శింపఁబడిన పనితనము లచ్చెరువు గొల్పకపోవు. ఇందు పూర్వపుప్రభువులు వాడిన నానాయుధములు, వస్తువులు, నాభరణములు ప్రదర్శింపఁబడియున్నవి.

మ్యూజియమును, చిత్రాలయమును చూడం దగినవి. చిత్రాలయమున గొప్ప చిత్రలేఖన విద్య గానవచ్చెడిని. లోకవిఖ్యాతినందిన రాజా రవివర్మ చిత్రలేఖకుఁ డిచటివాఁడని జ్ఞాపక మొనర్చిన, నీ చిత్రాలయపు చిత్రలేఖనములవిలువ స్ఫురింపకపోదు. ఇచటికి పదిమైళ్ళ దూరమునం గల కోవలం అను ప్రదేశమున సముద్రస్నానపు టేర్పాటులు కడు సౌఖ్యకరములు. నగటున రాజ్యమంతటను, అందు ముఖ్యముగ రాజధాని నగరమునను, అన్నిసత్రములం దన్నివర్ణముల వారికిని నిరతాన్నదానము జరుగుచుండుట దేశప్రసిద్ధమే.

ఐరోపాదేశస్థులు కొందఱు తిరువేండ్రమ్పురమును వెనిస్ నగరమందురు. ఏలయన నిటనే యున్న వెంబనాడను పేరుగల సరస్సు, నగరముగుండా ప్రవహించుచు, పడవలరాకపోకలకు మార్గములై యుండు నీటికాల్వలుంట నగరమనేక దివ్యభవనములం గల్గియుంట నట్లున్న దందురు. కొచ్చిననుండి తిరువాన్కూరునకు పొడవునను చక్కని మోటారుబాటయుం గలదు.

ఆమార్గమున వైకమ్ అను సుప్రసిద్ధ స్థలము తగిలెడిని. క్విలన్ (కొల్లం)దరినుండి సన్నిస్సునకు అష్టముండి (ఎన్మిది పాయలు) యనిపేరు. ఇట కొబ్బరితోటలకు మితి గానరాదు.మఱియు నిట చైనాసామాను చేయఁదగిన మట్టి విస్తారముగ నున్నది. ఈచెలకతీరమున తెవల్లీ రాజభవనమును, ప్రభుత్వభవనములును గలవు. కొచ్చిను నుండి తిరువాన్కూరునకు నూటయేఁబది మైళ్లుండును. మార్గము అలెప్పె రేవుపట్టణముగుండా నడచును. ఈమార్గముందే వరికలె జనార్దన క్షేత్రమును తగిలెడిని. ఇచట మినరల్ వాటర్సు కలవఁట. ఈరాజ్యముననే దక్షిణపు కడను కన్యాకుమారిఅగ్రము కలదు. ఇది భరతదేశపు దక్షిణపుకడ యని యందరెరిఁగినదే. అగ్రము శిలామయము. సముద్రములోనికిం జొచ్చుకొని యుండును. ఇటనే బంగాళాఖాతపు జలములు, అరేబియా సముద్రజలములు, హిందూ మహా సముద్ర జలములు కలసి సంగమించుటస్నాన తీర్థమై యున్నది. ఇటను సూర్యోదయము, సూర్యాస్తమయముం గూడ సముద్రమునందే కానవచ్చెడిని. ఇటఁగల దేవస్థానమునందలి కన్యాకుమారీదేవి గొప్పప్రతిభావంతు రాలందురు. ఇటం గల ఓడలరేవునకు కోలాచల మని పేరు.

తిరువేండ్రమునుండి కన్యాకుమారి కరుగు బాటపైననే సూచీంద్రమను పుణ్యక్షేత్రము కలదఁట. ఇంద్రుఁడహల్యాసంగమ దోషమును తపంబొనర్చి, శుచి యగుట శుచీంద్ర క్షేత్ర మనంబరఁగెనట. నేటికి సూచీంద్రముగ మారెనట. యాత్రాస్థలముగ నున్నది. (జనార్దనము చూడుఁడు.)

ఈ మార్గముననే నెయ్యాత్తింకర యను తావునఅమ్మచిప్లవ మను పనసచెట్టుకలదు. ఒక తఱి సంగరమున తరుమఁబడిన మార్తాండవర్మ యను పేరుగల యొక వెనుకటి మహారాజు ఆ చెట్టుచాటున దాఁగియుండెనఁట. మరికొంచెము దూరముననే ఆయనచే నోడింపంబడి ఆయన యొనర్చిన యాదరణ కచ్చెరువంది మెచ్చుకొని యాయనకొలువునందే చేరి నమ్మిన యుద్యోగిగ నుండిన డిలానోయి యను పేరుగల డచ్చి సేనానిచే ఆమార్తాండవర్మ మహారాజునకై నిర్మింపంబడిన దుర్గము చూడఁ దగినదే. అందే యాయుద్యోగిగోరీయును కలదు. దీనిని ఉదయగిరి దుర్గ మందురు.

ఇటనుండి రెండుమైళ్ళదూరమున పద్మనాభపురము కలదు. అదితొల్లింటిమళయాళ దేశమునకు రాజధానీనగరమై యుండెను. ఆట పురాతన కాలమునాఁటి రాజనివాసభవనము చూడఁదగినది. అందుగల చిత్రలేఖనములు, ఆదికాలపు మళయాళ చిత్రలేఖనమును, అప్పటికలావిధానములును నెరింగించెడిని.

నాగరుకోయిల గొప్ప వర్తకస్థలము. కొల్లం మహారాజుగారి సైన్యస్థానమును నైయున్నది. కొల్లంకడనున్న తంగంచేరిబ్రిటీషువారిగ్రామము. ఇం దందరును క్రైస్తవులే. ఇట గల క్రైస్తవ దేవాలయము అపోస్టల్ తోమసుగారి నిర్మిత మందురు.

తిరువారూరునందలి త్యాగరాజు దేవళచిత్రము—తిరువారూరు దక్షిణదేశమున తంజావూరుమండలములోనిది. ఇటంగల త్యాగరాజస్వామి దేవళము విష్ణుదేవాలయ లక్షణములతో విరాజిల్లుచున్నది కాని లోనున్న త్యాగరాజస్వామి నటరాజు (శివుని)దిగా నున్నది. ఇది యిత్తావున గమనింపందగిన విచిత్రము.

పరిశీలకులు పెక్కండ్రు ఇది యాదిని విష్ణు దేవస్థానమై యుండనోపు ననియు, శైవమత ప్రాబల్యకాలమున శివదేవస్థానముగ మార్పు నందియుండు ననియు ననుచున్నారు. ఇట్టి

మార్పులు తిరుపతి, సింహాచలము, శ్రీకూర్మము లందు జరిగియుండె నందురు. అచటివారు అట్టి మార్పు జరుగలేదనియు, అది విష్ణుదేవస్థాన మగుటయందు సందేహము లేదనియు, విష్ణుదేవుండు శివతాండవముం గూర్చిన నటరాజ స్వామిని ధ్యానించుతటి, విష్ణుదేవుని హృత్పద్మమున తాండవమాడిన నటరాజస్వామి దేవస్థాన మనియు ననెదరు. కామకోటి పీఠాధిపతు లగు జగద్గురు శంకరాచార్యయతిపుంగవు లీసంగతిని ధ్రువపరుచుచు నారాయణోపనిషత్తునందు శ్రీమన్నారాయణునిహృత్పద్మమున శివతాండవముం గూర్చి వివరించుట ౧౦ జూలై ౧౯౩౮ ధర్మరాజ్యపత్రికయం దభిప్రాయ మిచ్చిరి.

తిరువెలంగాడు రత్నసభ— ఆర్కోణముసంధినుండి యేడుమైళ్ళ దూరమందున్న నటరాజశివక్షేత్రము. దీనిని "రత్నసభ" యనెదరు. కోయంబత్తూరుమండలములోని పేరూరు కనకసభ యని యందురు. (పేరూరు చూడుండు. చిదంబరము చూడుండు.)

తిర్యఙ్ముఖనక్షత్రములు— జ్యోతిష శాస్త్రమున ౧అశ్వని, ౨మృగశిర, ౩పునర్వసు, ౪ హస్త, ౫ చిత్త, ౬ స్వాతి, ౭ అనూరాధ, ౮ జ్యేష్ఠ, ౯ రేవతి నక్షత్రములు తిర్యఙ్ముఖ నక్షత్రము లనియు, ఇందు ఏనుంగు, గుఱ్ఱము మొదలు చతుష్పాదజంతువులను క్రయమునకుం గొనుట, దున్నుట, ఏతముతోడుట, కాల్వం ద్రవ్వుట, స్తంభనిర్మాణము ప్రారంభముల కర్హములని చెప్పంబడినవి. (ఊర్ధ్వముఖనక్షత్రములు, అధోముఖనక్షత్రములు చూడుండు.)

తిల గోత్రము— కపి ఉపగణము చూ.

తిలకపుచెట్టు— ఆంగ్ల. Tila tree, సం. తిలకవృక్షః, ముఖమండలకః, శ్రీమాన్. దీనిని ఋషభకమనియు, పసుపురావి యనియు గూడ నందురు. దీనిచెక్క ఆకుల రసములుగాని కషాయము గాని అత్యుష్ణముజేసి కఫదోషము, కుష్ఠురోగముల నడంచు నని చెప్పంబడినది.

తిలకఫల విజ్ఞానశాస్త్రము (పుట్టుమచ్చల ఫలము)— ఈశాస్త్రముశ్రీరామ యోగివిరచిత మనియు, దృష్టఫలపరిజ్ఞానాంతర్గతమనియుం జెప్పంబడినది. ఇది యిరువది యారు సూత్రములుగ నున్నగ్రంథము. తిలక మన్న నిట పుట్టుమచ్చ యర్థము. స్త్రీపురుషులశరీరమందున్న పుట్టుమచ్చలఫలముల నెఱింగించున దీశాస్త్రము.

౧. కుడికణతయందున్న ధనప్రదము, కీర్తిప్రదము.

౨. ఎడమకణతయందున్న కార్యభంగములు కల్గుచుండును. దురదృష్టప్రదము.

౩. కుడికనుబొమయందున్న త్వరితముగ వివాహసిద్ధియు, ధనవంతమగు సంబంధమును ఫలములు.

౪. ఎడమకనుబొమయందున్న కార్యభంగములు కల్గుచుండును. దురదృష్టప్రదము.

౫. కంటికొనయందున్న మనశ్శాంతి గల్గియుంటయు, బలాత్కారమరణమును ఫలములుగం జెప్పంబడినవి.

చెక్కిళ్ళయందున్న నసాధారణైశ్వర్యము గల్గియుండును.

౭. ముక్కునందున్న తలంచినకార్యములు సిద్ధించుచుండునని చెప్పంబడినది.

౮. పెదవులందు పుట్టుమచ్చయున్న నాగరికత (చాతుర్యము), కామభోగాభిలాషయుం గల్గియుండుట ఫలములుగం జెప్పంబడినవి.

గడ్డమునందు పుట్టుమచ్చ ధనప్రదము, రతిప్రదము నని చెప్పంబడినది.

౧౦. కంఠపార్శ్వములందు పుట్టుమచ్చలున్న జ్ఞాతులనుండి ధనలాభమును, కీర్తియుఁ గల్గుట ఫలములుగఁ జెప్పఁబడినవి. మఱియు నూపిరి సంబంధవ్యాధికల్గిన కల్గుటయుం గలదు.

౧౧. గళమునందున్న వివాహమువలన ధనప్రాప్తి ఫలముగఁ జెప్పఁబడినది.

౧౨. దక్షిణకుచమునందున్న పురుషులకు సుఖవిహీనత, స్త్రీసంతానాధిక్యమును; స్త్రీలకు ముక్కోపము, చపలచిత్తము, అసన్మార్గాభిలాషయు ఫలములుగఁ జెప్పఁబడినవి.

౧౩. ఎడమకుచమునందున్న పురుషులకు కార్యజయము గల్గుచుండు లాభమును, స్త్రీచాపల్యమును గల్గియుండు ననియు, స్త్రీలకు శీఘ్రముగ సంతానము గల్గుటయు, సుఖప్రసవమగుచుండుటయు, స్నేహభావము హృదయమునం గల్గియుండుటయు ఫలములుగఁ జెప్పఁబడినది. రొమ్మునందు పుట్టుమచ్చ యుండిన స్త్రీపురుషులకు ధనసౌఖ్యములు మధ్యస్థితిగ నుండు నని చెప్పఁబడినది.

౧౪. పార్శ్వమున (ప్రక్కలందు) పుట్టుమచ్చలున్న అల్పమతి (కష్టించి తెలిసికొనఁదగినవాట్లం దెలిసికొన సమర్థుఁడు కాకుండుట) ఫలముగఁ జెప్పఁబడినది.

౧౫. ఉదరమున పుట్టుమచ్చ యుండినచో మాంద్యము, తిండిపోతుతనము, దురాశయు, మలినవస్త్రములం ధరింప నగుచుండుటయు ఫలితములుగఁ జెప్పఁబడినది.

౧౬. కుడితొడయందు పుట్టుమచ్చ యుండుట సంపత్కర మనియు, అదృష్టప్రద మనియుం జెప్పఁబడినది.

౧౭. ఎడమతొడయందున్న — దారిద్ర్యము, అన్యులచే నన్యాయముగ పీడింపఁబడుటయు ఫలములుగఁ జెప్పఁబడినది.

౧౮. కుడిమోఁకాలియందున్న పురుషులకు భార్యవలన గృహసౌఖ్యములు, ఇష్టార్థసిద్ధియును, స్త్రీలకు యోగ్యతయును ఫలితములుగఁ జెప్పఁబడినది.

౧౯. ఎడమమోఁకాలియందున్న పురుషుల కల్పబుద్ధియును, స్త్రీల కధికసంతానమును ఫలములుగఁ జెప్పఁబడినది.

౨౦. పిక్కలందు పుట్టుమచ్చ లున్న అలసత్వము, అజ్ఞానము ఫలములు.

౨౧. చీలమండలందు పుట్టుమచ్చ లున్న పురుషులకు స్త్రీస్వభావలక్షణములును, స్త్రీల కుండిన ధైర్యము, చురుకుతనము ఫలితములుగఁ జెప్పఁబడినవి.

౨౨. పాదములందు పుట్టుమచ్చ లున్న నాకస్మికముగ వ్యాధియో, దుర్గతియో కల్గుచుంటయు, ఆకస్మికమరణము గల్గుటయు ఫలములుగఁ జెప్పబడినది.

౨౩. పొత్తికడుపునందు పుట్టుమచ్చలున్న బలహీనత ఫలముగఁ జెప్పఁబడినది.

౨౪. కుడిభుజమునందున్న వినయము, వివేకము, శాంతి, సుగుణములుగల్గియుండుట ఫలితములుగఁ జెప్పఁబడినది.

౨౫. ఎడమభుజమునందున్న మూర్ఖత గల్గియుంట ఫలితము.

౨౬. కుడిబాహువునందున్న బలధైర్యములం గల్గియుంటయు ఫలితము.

౨౭. ఎడమబాహువునందున్న మనోనిశ్చయము గల్గియుండుటయు, కార్యసిద్ధి గల్గుచుంటయు ఫలితములు.

౨౮. మోఁచేతికి సమీపమున పుట్టుమచ్చ యుండుట చలనము, చపలచిత్తము, మిత్రులందసంతుష్టి గల్గుచుండుట ఫలితములు.

౨౯. ప్రకోష్టము (అనఁగా మోఁచేతికి క్రిందనుమణికట్టునకు పైగానుగలహస్తభాగము) నందుగలపుట్టుమచ్చకు మనుజునియంత్యకాలము

నకు ధనలాభప్రాప్తి, సుఖజీవనము గల్గుటయు, ఆదియందు కష్టము లనుభవించుటయు ఫలితములుగ జెప్పఁబడినది.

30. కరభము (అనఁగా మణికట్టునకును, వ్రేళ్లకును నడుమ నుండు హస్తభాగము) దీనికి మీఁజేయియనియు నందురు. ఇటఁ గలపుట్టుమచ్చకు ఫలము కృషి, వాణిజ్యము మొదలగుధనార్జనోపాయములం దాసక్తియును, విశ్వాసాది సుగుణ సంపదం గల్గియుంటయు ననిచెప్పఁబడినది.

31. పార్శ్వములందు (చంకలు మొదలు కటిప్రదేశమువఱకుగల కుడి యెడమ ప్రక్కలు) పుట్టుమచ్చయున్న ఆరోగ్యభంగము, ధనహాని ఫలములుగఁ జెప్పఁబడినది.

32. నాసికాపార్శ్వము (ముక్కున కిరుదెస) లందు పుట్టుమచ్చయున్న దేశసంచారము ఫలమని చెప్పఁబడినది.

33. దవడలందు (హనువులు) స్త్రీలకు పుట్టుమచ్చ యుండినచో సదా దుఃఖముం గల్గియుండుట ఫలముగఁ జెప్పఁబడినది.

34. లలాటమునందు పుట్టుమచ్చ యున్న స్త్రీపురుషులకుం గఠినహృదయము గల్గియుండు నని సర్వసాధారణ ఫలముగఁ జెప్పఁబడినది. పురుషుల కాపుట్టుమచ్చ తేనెవర్ణముగ నున్న సర్వజనాదరణీయ జీవనమును, ఎఱ్ఱని రంగుగ నున్న ముక్కోపము గల్గియుండుటయు, నల్లని రంగు గల్గియున్న చంచలచిత్తుఁ డగుటయు ఫలితముగఁ జెప్పఁబడినది.

ఈపుట్టుమచ్చయే లలాటమున స్త్రీలకుండిన దుర్మతి యగుట ఫలితముగఁ జెప్పఁబడినది.

లలాటమున కెడమప్రక్కనుగల పుట్టుమచ్చ దుష్ప్రవర్తనమును, దారిద్ర్యమును, ఆమచ్చ తేనెరంగుగ గాని, ఎఱ్ఱరంగుగ గాని యుండిన అల్పసుఖమును, నీలవర్ణమగునేని చేయు ప్రయత్నములన్నియుభగ్నములగునంతటిమరవస్థయు, పురుషులకు స్త్రీలకుం గల్గించునని చెప్పఁబడినది.

నొసటికి మధ్యభాగమున నుండిన మహా దారిద్ర్యము గల్గి, అందువలన ధనవంతుఁ డగుటయు, ఆమచ్చ రక్తవర్ణము గలదయినచో గురుకటాక్షపాత్రుఁ డగుటయు, నీలవర్ణము గలదయినచో పెద్దల యాగ్రహమునకు గుఱియగుచుండుననియు, క్లేశభరమును పురుషులకు ఫలితములుగఁ జెప్పఁబడినవి.

స్త్రీలకు ఆ లలాటమధ్యభాగమునందున్న పుట్టుమచ్చ ఎఱ్ఱనిరంగు గలదగునేని భాగ్యవంతురాలుగను, నీలవర్ణము గల దగునేని నిర్భాగ్యురాలిగను నుండుట ఫలితములు.

ఇంకను మతాంతరమునందు లలాటము కుడిప్రక్క ఎడమప్రక్కను గాని నట్టనడుమను గాని యుండిన పుట్టుమచ్చకు ఫలము రాజమానునివలన భయ మనియు, ఆమచ్చ తేనె రంగుగ నుండిన తుర్వ్యయమూలక మగు ధన నష్టమును, రక్తవర్ణముగ నుండిన దరిద్రజీవనమును, నీలవర్ణమయినచో పెద్దలకోపమునకుఁ గురియగుటయు పురుషులకు ఫలములుగను, స్త్రీల కగునేని దుష్టులవలన బాధయు, దుఃఖమును ఫలితములుగను చెప్పఁబడినది.

మఱియు లలాటమున కెడమవైపున కణతకుం గొంచెము మీఁదుగా ఎఱ్ఱని రంగు గల పుట్టుమచ్చ యుండిన, బుద్ధిచాతుర్యము గల్గియుంటయు, నీలవర్ణపు పుట్టుమచ్చ యుండిన నిందింపఁబడుచుండిన జీవనమును ఫలితములుగఁ గొందఱు శాస్త్రవేత్తలు నుడివియున్నారు.

35. నేత్రోపరిభాగము (కుడి కణతిపైన) పుట్టుమచ్చయుండినచో అదృష్టము, దీర్ఘాయువు ఫలములుగఁ జెప్పఁబడినవి.

మఱియు నాప్రదేశమునందు ఎఱ్ఱఁగాని ఎరుపు తెలుపు కలసినరంగుగ గాని పుట్టుమచ్చ యుండినచో పురుషుఁ డగునేని వ్య. సా___

నమును, స్త్రీయగునేని అదృష్టవంతురాలును, సచ్చరిత్రయునగుట ఫలములుగఁ జెప్పఁబడినది.

౩౬. నేత్రోపరిభాగము (ఎడమకణతిపైని) పుట్టుమచ్చ గలదేని ఫలితముగ రోగము చెప్పఁబడినది. నీలవర్ణముగ మచ్చగలదేని అల్పాయుర్దాయము పురుషులకు ఫలితము స్త్రీల కట్టి మచ్చ లున్న అల్పసౌఖ్యమును, బిడ్డ లెదిరించుచుండుటవలన గల్గు క్లేశమును ఫలితములు.

౩౭. కర్ణమునందు పుట్టుమచ్చ లున్న యెడల ఘనగౌరవములం గల్గియుండుట ఫలములుగ స్త్రీపురుషులకుఁ జెప్పఁబడినది.

౩౮. కర్ణోపాంతము(చెవికి సమీపమున కుడివైపు)న పుట్టుమచ్చ రక్తవర్ణముగను, ఎరుపు తెలుపు కలిసిన వర్ణముగను, పురుషుల కున్న యెడల వ్యవసాయజీవనమును, స్త్రీల కున్న యెడల అదృష్టము, సచ్చరిత్రయు ఫలములుగఁ జెప్పఁబడినది.

౩౯. అరచేతియందు పుట్టుమచ్చ కలదేని స్త్రీపురుషుల కైశ్వర్యము, సంతాన వృద్ధియు ఫలితములుగఁ జెప్పఁబడినది.

౪౦. ఎడమభుజమున పుట్టుమచ్చ యుండెనేని కలహము చెప్పఁబడినది.

౪౧. కుడిచెవి కొనయందు పుట్టుమచ్చ ఉండుట జలగండము ఫలముగఁ జెప్పఁబడినది.

౪౨. కడుపునకు ఎడమవైపున పుట్టుమచ్చ యున్న దుఃఖము ఫలితముగఁ జెప్పఁబడినది.

౪౩. దక్షిణపాదము (కుడికాలు)న పుట్టుమచ్చయుండినచో బుద్ధిశాలురగుదురని స్త్రీపురుషులంగూర్చి చెప్పఁబడినది.

౪౪. వామపాదము (ఎడమకాలు)న పుట్టుమచ్చగలదేని ఇతరులకు చెలుపు జేయుజీవనము ఫలితముగ జెప్పఁబడినది.

౪౫. వామకక్షము (ఎడమచంక) లో పుట్టుమచ్చ ఉండినచో అకాలమరణముపాలగుట ఫలితముగ జెప్పఁబడినది.

౪౬. కంఠపార్శ్వములందు ఒకవైపున గాని రెండువైపుల గాని పుట్టుమచ్చ ఉన్నయెడల ప్రాణకష్టము ఫలితముగఁ జెప్పఁబడినది.

౪౭. వక్షము(రొమ్ము)నందు పుట్టుమచ్చ ఉన్నయెడల కవిత్వమురచింపఁ గలవారగుట ఫలితముగఁ జెప్పఁబడినది.

౪౮. కుడికంటికి క్రిందిభాగమున పుట్టుమచ్చ ఉన్న ముక్కోపియగుటఫలమని చెప్పఁబడినది.

౪౯. గడ్డమునకుఁ బ్రక్కగా పుట్టుమచ్చ ఉండినచో శాన్తి, వినయము, వివేకము, ఔదార్యము మున్నగుసద్గుణములు ఫలితములుగఁ జెప్పఁబడినది

౫౦. భ్రూమధ్యమున పుట్టుమచ్చ గలదేని శుభప్రదమని చెప్పఁబడినది.

ఇటుల పుట్టుమచ్చలఫలితము తెలుఁగఁ దగునని చెప్పఁబడినది.

తిలకము—రాజపుత్రస్థానమందలి క్షత్రియ ప్రభు కుటుంబములలోని యొక సనాతనాచారమునకుఁ బేరు. ప్రభు కుటుంబములలోని యొక వరునకుఁ దమయాఁడుపిల్ల నిచ్చుటకు నిశ్చయించినపుడు వధూపక్షమువారు పంపు పసుపుకుంకుమకు 'తిలక' మనిపేరు. ఒక నారికేళ ఫలమును రత్నములు తాపి నింపుగా రత్నములు పోసి పసుపు కుంకుమలతో నొక బ్రాహ్మణునిద్వారాపంపి నిశ్చయతాంబూలము పుచ్చుకొని ముహూర్తనిర్ణయముచేసికొను నాచారము నేఁటికిని ఉత్తరదేశమునందుఁ గలదు.

ఇంక ముఖమునం దలంకారార్థ మిడుకొను బొట్టునకుఁ దిలక మనియు వాడుక గలదు.

తిలచతుర్థి—కుందచతుర్థి చూడుఁడు.

తిలతండుల న్యాయము- నువ్వులు, బియ్యము కల్పిన కలియవు. ఇది కల్పినను

వేర్వేఱుగనె యుండుస్థితిం దెల్పు న్యాయము. (కల్పిన కలిసిపోవునవిష్టిగనిరిన్యాయము చూ.)

తిలద్వాదశి—వరాహద్వాదశి చూడుడు.

తిలప్రస్థము—దీనికి వారణావతి మనియు, అభిస్థలి యనియు నామాంతరములు.

సామంత పంచకము చూడుడు. ఢిల్లీకడనున్న కుతుబ్మీనారున కాగ్నేయముగ పది మైళ్ళలోనున్న తిల్పాట ప్రాంతసీమ.

తిలోదకపురము— ఫల్గుణీనదీతీరము. గయ సంబంధపు స్థలము. పాటలీపుత్రము. (పాట్నా)నుండి దక్షిణముగా 33 మైళ్లు. ఇట నొక ప్రసిద్ధబౌద్ధవిహారముండెను. దానిని హ్యూయన్‌త్సాంగుదర్శించినటుల వ్రాసికొనియున్నాడు.

తిలోదకములు విడిచిపెట్ట వలసినదే (ఆశ వదలవలసినదే) — ఆంధ్ర లోకోక్తి.

తివాచీలుచేయు పరిశ్రమ—తివాచీలు చేయు పరిశ్రమ ప్రాచీనకాలమునుండియుఁ గలదని రాబర్ట్సన్ బెయిలీస్ గారు నుడువుచున్నారు. అన్యదేశములందు నయినను 5000 బి. సి. లో నైలునదీలోయయందును, టైగ్రిస్, యూఫ్రటీసు నదీతీరములయందును గలదు. అట్లని యీవిద్య పురాతనకాలపు గ్రీకులకును, రోమీయులకును తెలియదనుకొనరాదు.

హిందూమహాసముద్రమునకును, మధ్యధరా సముద్రమునకును నడిమిప్రదేశములయందీ విద్య అనుశ్రుతముగా నభ్యసింపఁ బడుచున్నట్లు మనకు బలమైన నిదర్శనములు గలవు. మధ్య ఆసియాలోపలిభాగములయందు గూడ నీవిద్య ప్రబలముగానే యుండెను. చేతినేతతివాచీల పరిశ్రమ మొట్టమొదట నైగుప్తదేశమునుండి మెసొపొటోమియాకు వచ్చినది. అక్కడనుండి చిన్నఆసియాకును, పారసీకమునకును, మధ్య ఆసియాకును, ఆమీఁద హిందూదేశమునకును, చీనాదేశమునకును గూడ వ్యాపించినది.

తూర్పుదేశపు తివాచీ యనుమాటకు పారసీకమే యుత్పత్తిస్థానము. ఇప్పటికిని తివాచీ యని వాడినప్పుడెల్ల 'పారసీకము' అనుపదము దానితోఁ జేర్చియే వాడుచుండుట అభ్యాసమయిపోయినది. అరబ్బీ, తురుష్క, మొగలు జాతులవారి యఖండమగు దండయాత్రల కాగి పారసీకదేశ వివారపరిశ్రమను మిక్కిలి యెక్కువగా నేఁటివఱకుఁ గాపాడుచున్నది. అంతకు పూర్వము ప్రచారములోనున్న యూర్ఘటీపద్ధతి నేతలోను, నమూనాలలోను, రంగులయందును మాత్రము కొంచెము భేదము చూపట్టుచుండెను. అప్పుడు కొందఱు ప్రాచ్య నమూనాలను రంగులను నేర్చుకొనుటకై పారసదేశపు పనివాండ్రలోఁ గొందఱను 1483-1520 రాఫేలుగారు ఇటలీదేశమునకుఁ బంపియుండిరఁట. అప్పటినుండియు పారసీకములో ఇటలీయనపద్ధతి ప్రవేశపెట్టఁబడినది.

దక్షిణయూరోపుఖండపువారు పారసీకపు తివాచీలనుగాని పైఖండములలో నేయఁబడిన మఱి యేయితరకములతివాచీలనుగాని వాడుక చేయుటకు నిరాకరించుటచే ఆసియాఖండప్రదేశములలో నీపరిశ్రమకు కొంత యంతరాయము సంభవించినది.

యూరోపుఖండములోని పశ్చిమప్రదేశముల యందును ఉత్తరప్రదేశములయందును మొదటి దినములలో Table Cloth గా నుపయోగింపఁ బడుచుండెడిది. తరువాత కొంతకాలమువఱకు పఱుపుదుప్పట్లక్రిందను, గోడతెరలక్రిందను వాడఁబడుచుండెడిది. ఇంగ్లాండు దేశమునందు పదమూఁడవశతాబ్దమునుండియు, రోమన్ కేతోలిక్ పాదిరీలును, కొంతఘనరానాకుటుంబములవారును తూర్పుదేశపు చేతినేతతివాచీలను తెచ్చుచుగా

వాడుచుండినట్లు నిదర్శనములు గలవు.

ఈపరిశ్రమకు జన్మస్థానము ఇరాకు, ఈజిప్టు దేశములే యయినను క్రమక్రమముగా పారసీకమునకును అక్కడనుండి యిండియాకును తరువాత చీనాదేశమునకును పాకి పోయినట్లు కొందఱు ప్రాచీనచారిత్రికపరిశోధకు లభిప్రాయ పడుచున్నారు.

ఐరోపాఖండవాసులలో తివాచీలను, జాలరీలను మున్ముందు నేయుటకు ప్రారంభించినవారు పారసీకులు. వారు తమమగ్గములను స్పెయిన్ దేశమునందును ఫ్రాన్సుదేశపు దక్షిణభాగమునందును స్థాపించిరి. పలువిధములగు సిల్కు జాలరీలనుగూర్చియు, తివాచీలనుగూర్చియు హీబ్రూ, గ్రీక్, లాటిన్ వాఙ్మయములయందు విశేషముగా వర్ణింపఁబడియున్నది. ఎట్లయినను నిది ఈజిప్టు పారసీక దేశములలో క్రీ.పూ.2400 సం॥ పూర్వమునుండియు వాడుకలోనుండినట్లు గ్రంథస్థములైన పెక్కునిదర్శనములుకలవు. దర్మిలాను పారశీకదేశపురాజైన షా అబ్బాసుగారు సమూనాలయందును రంగులయందును చేయించినవి స్వల్పపుమార్పులు తప్ప పరిశ్రమయందు విశేషమైనమార్పు లేవియుఁ గానరావు.

పారసీకపుతివాచీలు నేఁటికిని ఒక్కరీతిగనే అప్రతిమానమగు పేరుప్రఖ్యాతులు గలవియై యున్నవి. పారసీకదేశపు పరిస్థితులును భూగోళపరిస్థితులును ప్రత్యేకముగా నీపరిశ్రమ కనుకూలముగా నున్నట్లు నిశ్చయింపవచ్చును. పారసీకదేశపు నమూనాలు ప్రశస్తమయిన వగుటచే ప్రస్తుతము ప్రతిదేశమునందును నేయఁబడుచున్నవి.

హిందువుల గ్రంథములయందు తివాచీలకు "రత్నకంబళము" లని వాడుదురు. ఈ రత్నకంబళములనుగూర్చి హిందువుల పురాణములు మొదలగు ప్రాచీనగ్రంథములయందు సైతము పేర్కొనఁబడియుండుటచే హిందూదేశమునందుఁ గూడ రత్నకంబళ పరిశ్రమ అనుశ్రుతముగా వచ్చుచున్నదని నిశ్చయింపవచ్చును.

తీఁగకు కాయ బరువా? — ఆంధ్ర లోకోక్తి.

తీఁగ గరిక— లా. Agrostis Stolonifera- సం. సరిగా తెలియదు. కొందఱు శతపర్వికా, శతవర్యా యనిరి కాని అవి తెల్ల గరికకన్వయించు పేరులు. ఇంకఁ గొందఱు వార్ణీ యనిరి కాని అది నైఘంటికము కాదు.

దీని రస,కషాయములు కాయసిద్ధి గల్గించు నందురు. విషదోషములు హరించు నందురు. అపస్మారము,క్రిమి,పైత్యములపై పనిచేయునఁట.

తీఁగలేని టెలిఫోను (Wireless) — ఇది తీఁగసంబంధము లేకయే టెలిగ్రాఫులు గాని, టెలిఫోనువార్తలు గాని నడుప వీలగు యంత్రోపకరణము. దీనిని వాడుకసౌకర్యమునకు గాను చులకనగా (Wireless) అని యనుచున్నారు. తంత్రులక్కఱలేకయే మహావాయుపథమునందలి (Electro Magnetic Waves) గుండా ధ్వనులనుగాని మాటలంగాని పంపుటకే Wireless అనిపేరు. దీనిచరిత్ర క్రీ.వె. ౧౮౬౩ నుండి కానవచ్చు చున్నది.

Mr. Clark Maxwell అను నాయన క్రీ. వె. ౧౮౬౩ సంవత్సరమునందే Electro magnetic waves అనునవి కలవని గ్రహించియుండెనఁట. పిదప ౧౮౮౮ లో Hertz అనునతఁడు వాటిని బయలుదేఱఁదీసిచూపఁగల్గెనఁట. ౧౮౯౪ వఱకు పిదప పరిశీలించి Lodge అను పరిశీలకుఁడు ఈ Electro magnetic waves గుండా Signalling నడుపుటకు వీలగునని చూపఁగల్గెను. ఈప్రదర్శనమునుండి పరిశీలన లధికముగ నడువనారంభించెను.

మరుచటి ౧౮౯౫ లో మార్కొనీపండితుఁడొకయంత్రపరికరము రచించి Signalling నడుపఁ బ్రయత్నించెను. ఒకసంవత్సరము సర్వ విధముల ప్రయత్నించి ౧౮౯౬లో బ్రిటిషు సామ్రాజ్యాధికారులకు తనయంత్రముగుండా నడుపుట సాధ్యమేయని ప్రదర్శించి చూపి మెప్పునొందెనుగాని ఇంకను నది యసంపూర్తిగనె యుండ, మార్పులు జరుగుచు పరిశీలనలు నడుచుచునే యుండెను.

క్రీ. వె. ౧౮౯౭ లో Naval manoeuvres నందుపయోగించిరఁట. అప్పటికే ౬౦ మైళ్ళదూరము సిగ్నలింగు నడచెనఁట. రానురాను చక్కఁగ నభివృద్ధి పఱుపఁబడుచు ౧౮౯౯లో ఇంగ్లాండు, ఫ్రాన్సు దేశముల నడుమ నమర్పఁబడి, Electro Magnetic Waves గుండా తంతి లేకయే టెలిగ్రాపులు నడుపుచుండిరి. పిదప రెండుసంవత్సరములకు అట్లాంటిక్ మహాసముద్రముమీఁదుగా నమెరికాఇంగ్లాండులకు Wireless టెలిగ్రాములు నడువఁ జొచ్చెను.

క్రీ. వె. ౧౯౧౦ సంవత్సరమున మార్కొనీ పండితుఁడు తన Wireless యంత్రమునకు Lodge's Tuning Principle నుపయోగించె నని చెప్పఁబడినది. దానికి Syntony అని పేరు. పిదప ౧౯౦౪-౧౯౦౬ గొప్పపరిశీలనలు జరిగి చాల ముఖ్యములగుమార్పు లొనర్చిరి. De Forest పరిశీలకుఁడు కడకు దీనిని Sensitive receiver and an efficient ampli fier గాఁ జేసెనని చెప్పఁబడినది.

ఇక్కాలమున నిది మూఁడు విధానములుగ నడుపఁబడు చున్నది. అవి 1. Marcone's spart system 2. Quenched spark system 3. Continuous wave system పిదప ౧౯౧౩ నుండి Meissner అనం బడిన Thermionic Valve ను Generatorగా వాఁడుట ప్రారంభ మాయెను. ఇందువలన Wireless Telephony చక్కఁగ స్వాధీన మాయెను. ఇందు చాలదూరస్థలములకు టెలిఫోనులు Wireless విధానమున నేర్పడియె నఁట. క్రీ. వె. ౧౯౨౭ నుండి లండనునగరము, న్యూయార్కునగరముల మధ్య Public wireless Telephone తెరువఁబడి పనిజేయుచున్నది.

తీటపట్టినవాఁడు గోకికొన నేర్చియే యుంటాఁడు— ఆంధ్రలోకోక్తి.

తీన్ తేరా నౌ అఠారా—హిందీభాషా సాంప్రదాయాభాషణము. ఇది ఆంధ్రదేశమున నెక్కువగా వాడఁబడుచున్నది. శాంభ్రముగఁ జెదిపోవుట యనిభావము.

హిందీభాష మాట్లాడువారు "తీన్ తేరా నౌ అఠారా నై హై" అని యొకఉక్తిగా వాడుచుందురు. అనఁగా మూఁడు, పదమూఁడు తొమ్మిది, పదునెనిమిది సంఖ్యల సంజ్ఞలుగలవి శ్రేయస్కరములు గానివనియు, తగని వనియు భావము.

తీరము (Coast) — సర్వసాధారణముగ సముద్రతీరమునకు Coast అనెదరు. జలము ముగిసి దరిగలభూమి ప్రారంభమగు తావునకు స్థలము. (Sea Portions) చూ.

తీరములు (Banks)— River Banks నదీతీరములు (గట్లులు) అన నది కిరుదెసల నుండు భూప్రదేశము లనిభావము. ఇట్లే సరస్సునకు నలుదెసలను తీరము లుండును. సముద్రమునకును తీరముండెడిని. దానిని Beach సముద్రతీర మనియెదరు.

నదు లెప్పుడును కొద్దిగనో గొప్పగనో మెరకగనుండు ప్రదేశమునుండి పల్లముగనుండు ప్రదేశమువైపు ప్రవహించుచుండును. దానికి

Down the River అని పేరు. ఆ దిగువవైపు మనము నదియందు నిలువఁబడి చూచుచుండు తఱి, మన కుడివైపుతీరమునకు Right bank అనియు, ఎడమవైపుతీరమునకు Left bank అనియును పేరులు.

తీర్థగిరి (తీర్థమలై)—దక్షిణ దేశమున సౌత్ ఇండియను రైల్వే బ్రాంచిలో మోరప్పూరను స్టేషనునుండి తూర్పుగా పదునేడు మైళ్లదూరమున నొక పాటి చిన్నకొండపైనాను నాథేశ్వరు ననునొక దేవస్థానమును, నొక జల పాతమును గలవు. దానికి తీర్థమలై యనిపేరు. అడవమున మలై యనిన పర్వతమని యర్థము. ఇది యాత్రాస్థలమై యున్నది. కొండపాదమున తీర్థమలై యనుపేరుగల పట్టణ మున్నది.

తీర్థకరులు — జైనమత స్వాములలో నగ్రగణ్యులకు తీర్థకరు లనియందురు. వీ రిరువది నల్వురు మతోద్ధారకులు. వీరు భూమిపై జీవించి యుండిన కాలమున మతగురువులుగను, ప్రజ నాయకులు (జైనప్రజ)గను గూడ నుండిరని చెప్పఁబడినది. వీ రొకరు దేహధారులు. అనఁగా నొకగురువు నొక దేశము నొందినవారుకారు. ధర్మాత్ములు, త్రికాలజ్ఞానులు, పంచమంగళము లను బొందినవారు, దివ్యమహిమాన్వితులు నని చెప్పఁబడినవారు. జైను దేవళములందు జిన దేవు నకుం బిదపటివారై అయనవలెనే పూజింపఁబడు చున్నారు.

వీరిం గూర్చి వేర్వేఱు తావులందుఁ గననగును.

౧ ఋషభ నాథులు (ఆదినాథుఁడు), ౨ అభినందననాథుఁడు, ౩ పరశునాథుఁడు, ౪ కుందనాథుఁడు, ౫ మల్లనాథుఁడు, ౬ పద్మప్రభునాథుఁడు, ౭ సుపార్శ్వ నాథుఁడు, ౮ అజితనాథుఁడు, ౯ పుష్పదంత నాథుఁడు, ౧౦ మునిసువ్రతనాథుఁడు, ౧౧ శాంత నాథుఁడు, ౧౨ వంశపూజనాథుఁడు, ౧౩ విమల నాథుఁడు, ౧౪ అనంతనాథుఁడు, ౧౫ ధర్మ నాథుఁడు, ౧౬ శ్రేయాంసినాథుఁడు, ౧౭ సమత నాథుఁడు, ౧౮ అర్హనాథుఁడు, ౧౯ చంద్రప్రభు నాథుఁడు, ౨౦ శీతలనాథుఁడు, ౨౧ నమి నాథుఁడు, ౨౨ నేమినాథుఁడు, ౨౩ శంభు నాథుఁడు, ౨౪ మహావీరనాథుఁడు.

తీర్థపురి—టిబెట్టుదేశపు పశ్చిమభాగమున హిమవత్పర్వత ప్రదేశములందు కైలాసపర్వత పాదమునన్న దర్చెన్ (దర్శన) గ్రామము పడ మటగా ౨౧ మైళ్లదూరమున శతద్రు నదీతీర మున నొక వేఁడినీళ్లయూటయు, భస్మాసురుఁడు లేక వృకాసురుఁడు భస్మమైన బూడిద యున్న తావును తీర్థపురి యనంబడుచున్నది. భస్మాసు రుఁడు హస్త మెవ్వరితలపై నుంచిన, వారుభస్మ మగుటకు వరముం బడసి యెటకేలకు తన తల పైననే యిడికొని భస్మమాయెను.

ఇంకను బీహారములోని షహాబాదుజిల్లాలోని ససరాంపురముకడ నొక కొండగుహాయందు భస్మాసురుఁడు కాలి భస్మమైనతా వనియుం జెప్పుచున్నారు. ఇట గుప్తేశ్వరనాథశివలింగము కలదు. భాగవతము ౧౦-౮౮ యం దీసంబంధ మగు ప్రశంస కలదు.

తీర్థవల్లీ తీర్థము-ఇట తుంగానదియందు పెక్కుతీర్థములుంట నీపేరయ్యె నఁట. తుంగా నదీతీరమున, మైసూరురాజ్యమందు, షిమోగా జిల్లాలోని, యొకపట్టణముగా నున్నది. పరశు రాముఁ డిటఁ గొంతకాలము వసించె నఁట. ఆయన గొడ్డలితో నొకఱాతిని తుంగానది యందు నఱికి యొకక్షేత్ర మేర్పఱచె నఁట. అందు స్నానము లొనర్చెదురు. ఇచట రెండు మఠములు పెద్దవి కలవు.

తుంగగడ్డి— తుంగముస్తలు లేక తుంగ దుంపలనుండి పెకి బయలువెడలు కోలటియా

కులుగల మొక్క. ఈదుంప లొకటితో నొకటి లంకెగ సన్నని కాడవంటి యుండును. ఇది చాల మొండిజాతి. ఒకతటి బుట్టినతావున తిరిగి లేకుం డఁజేయుట దుస్తరము. తుంగముస్తలు సుగంధము కలవి. ఇది రెండుభేదములు కలది. ఇందు పెద్దజాతితుంగ చాప లల్లుట కుపయోగించును. చిన్నజాతిదుంపల సుగంధముకలది. చిన్నతుంగ లా Cyperus rotundus సం. కైవర్తముస్త, కైవర్తముస్తకం, వన్యం, సితిపుష్పం.

దంతరోగములు, జ్వరము, ఉబ్బురోగముల నడంచి మూత్రమును వెడలించుననియు, స్త్రీల ఋతురక్త స్రావమును జక్కపఱచు ననియు, బుద్ధిని బలపఱచుననియు, పాండువు నివారించు ననియు,దీనికివిఱుగుడు శర్కర యనియుం జెప్పఁ బడినది. ఇది ధూపవస్తువునందుఁ గలియునది.

తుంగప్రస్థము— రామగిరికి తూర్పున నుండు నొకపర్వతము. రామగిరి చిత్రకూటము చూడుఁడు.

తుంగభద్రానది—ఇది మైసూరు రాజ్యమున నైరృతిభాగమున గంగామూల మనం బడు పర్వతకుండమున జనించి వేర్వేఱుగ తుంగాది భద్రానది యనుపేరులం బరఁగుచుఁ బ్రవహించు (శృంగేరి ప్రక్కబడి తుంగానది నడచును.) రెండునదులు మైసూరురాజ్యములోని శివమొగ్గ (షిమోగా) సమీపమున నొకటితో నొకటి సంగమించి తుంగభద్ర యనుపేరం బరఁగి కిష్కింధ (ఇప్పటి ఆనెగొంది) హంపీ (జీర్ణవిజయనగరము)ల నడుమంబడి ప్రవహించుచు,నవ్వలివైపు నైజామురాజ్యములోని ఆలంపూర్ (జోగులాంబాపీఠము)నకు సమీపమున కృష్ణానదిలో సంగమించెడిని. తుంగభద్ర, తుంగవేణి యని మహాభారతము భీష్మపర్వము ౯ అధ్యాయమున పేర్కొనఁబడినది.

తుంగాయనిగోత్రము—కథ లేక కథ్యగణము చూడుఁడు.

తుంటిపైఁగొట్టిన నోటిపండ్లు రాలునా? ఆంధ్రలోకోక్తి.

తుంతగోత్రము-ఔతథ్యఉపగణముచూ.

తుంబురు చెట్టు — దీనింగూర్చి యింతిగాఁ దెలియదు. దీని వేఱుమొక్క రసకషాయములు శూలలను, కడుపుబ్బరమును, ఉదరరోగములను, బల్లలను నివారించి ఆఁకలి సహితివృద్ధిపఱచునని చెప్పఁబడినది.

తుంబురుఁడు— దేవర్షి. తుంబురు నారదులు గొప్పగాయకు లనియు, గంధర్వులకు గురువు లనియుం జెప్పఁబడినది.

తుంబురు దేశము— వింధ్య పర్వతసీమలం దుండిన దేశ మనుటకన్న నీదేశముంగూర్చి యెక్కువ యేమియుం దెలియకున్నది. వాయుపురాణము ౪౫ అధ్యాయమునఁ బ్రశంసింపఁబడిన దేశము.

తుకారామ్ మహాభక్తుఁడు— అనేక మతములందు భక్తివలన తిరంచిన మహాపురుషు లంగూర్చి చెప్పంబడినది. భరతదేశపు ఆర్యులం దట్టివారు పెక్కండ్రు కలరు. మహాభక్తుఁడగు తుకారా మట్టివారిలో నొకఁడు.

ఆమహాత్ముఁడు మహారాష్ట్రశూద్రకులజుఁ డనియు, పూనానగర ప్రాంతముల దేహూ గ్రామనివాసి యనియు, వర్తక వృత్తివలన జీవనముచేయుచుండె ననియు, సుప్రసిద్ధుం డగు శివాజీమహారాజపాలనకాలమునాఁటివాఁ డనియు, పాండురంగవిఠలునియందు భక్తి కలవాఁ డనియు, కవిత్వము రచింపంగలవాఁ డనియు, ఈయన రచించినభక్తిగ్రంథమున కభంగ మని పేరనియుఁ జెప్పంబడినది.

ఈయన కిర్వురు భార్య లుండిరఁట. పెద్ద

భార్యపేరు రుక్మ. శాంతస్వభావ. గుణశీల. సదా రోగముచే పీడింపం బడుచు దుర్బల శరీరయై యుండెనంట. రెండవభార్య జీజియా. ముక్కోపి. ఈయమయం దాయనకు మహాదేవుం డనుసుతుండును, గంగ యనుసుతయుం గల్గి రంట.

ఆగ్రామమునందే మతగురుపీఠమున కధిపతి యగు ముంబాజీగోసాయి దేశికుం డీతుకారాము గారికి వైరి యని చెప్పంబడినది. తుకారాము వర్తకుం డనియు, హరిహరిశాస్త్రి యనునాతం డీతనికడ గుమస్తాగా నుండెననియు, గోపీచం దనుపేరుగల మార్వాడీ వీరి కప్పులిచ్చుచుండు వాం డనియు, హీరా యనువేశ్య ఈయనభక్తిం గాంచి విరక్తిజెంది వృత్తినిమాని భక్తురాలాయె ననియుం జెప్పంబడినది. శివాజీమహారాజు ఈయన కమూల్య వస్త్రాభరణములం గానుక నంపె నందురు.

తుకారామురచించిన "అభంగము" లందు వర్ణాశ్రమాచార నిరసనము కల దంట. బండారకొండపై ఈమహానీయునకు పాండురంగ విఠలదేవుండు ప్రసన్నుండై యగపడె నంట. ఒక ప్రభుత్వోద్యోగి అభంగములను ఈయన చేతనే ఇంద్రాణీనదియందు పారవేయించెనంట. తుకారాము కుటుంబము నిరాహారులై ఆనదీ తీరముననే పదమూండు దినము లుండ, అగ్రంధము తేలుచువచ్చి వీరికిం దొరకె నంట. ఆకాశమునుండి ఒకవిమాన మరుదెంచి తుకారాముని శరీరముతో స్వర్గమునకుం జేర్చెనంట. ఇం దెంతనిజ మున్నను లేకున్నను ఆయన భక్తుం డనుట నిశ్చయమని తోంపకపోదు.

తుఘ్లక్ నృపవంశము — వీరు కిల్జి నృపులతరువాత వారిరాజ్య మేలిన ముసల్మాన్ ప్రభువులు. క్రీ. శ. ౧౩౨౧ మొదలు ౧౪౧౪ వరకు వీరిపాలనము.

వీరిలో మహమ్మదు బిన్తోగ్లాక్, ఫిరోజిషా టొగ్లాక్ కనంబడినవారు ముఖ్యులు. (మహమ్మదు ఘోరీ చూడుండు).

తుత్తిరి బెండ చెట్టు — దువ్వెన్న చెట్టు చూడుండు.

తుత్తినాగము (రంగము లేక జింకు)- తుత్తినాగమున కాంగ్లమున Zinc అనిపేరు. రంగ మనియు, జింకు అనియుంగూడ వాడుక పేర్లు కలవు. గట్టిలోహము. తెలుపు నలుపు తోడా కలసినరంగుగా నుండును. తీంగగా సాంగును. మెత్తగ సాగి పనియిచ్చును, గాని పగులదు. రాగితో దీనింగల్పిన నిత్తడియగును. గనులనుండి ఎత్తబడినరూపమున దీనికి Zinc Blende అనిపేరు. దానిని రసాయనశాస్త్రవేత్తలు Calamine అనియు Sulphide of Zinc అనియు నందురు. చెమ్మవలన జింకు తడి గానేరదు గాన జింకును ఇనుపరేకులపై పూసి వాట్లను యింటిపైకప్పులుగ నుపయోగింతురు. వాట్లను జింకురేకులని యనుచున్నారు. జింకుపై Photo రూపమును చిత్రించి ముద్రింతురు. చిత్రించుకలకు Zincography అనిపేరు. తుత్తినాగముతో చేయంబడినదగు "Powdery oxide of zinc & Zinc white అనంబడునవి పైన పూయంబడు నౌషధములై యున్నవి.

జింకులోహముపై Mercuric amylate పోసి దానితోసంబంధమున zinc amyl ను చేతురు. దీనిని వాయుమండలమునకు బహిరంగ పఱచిన పొంగించు శక్తిగల్గియుండెడిని. మరియు జింకులోహముపై Ethyliodide అనుదానిం బోసిదానితోసంబంధముంగూర్చిZinc Ethyl ను చేతురు. ఇదివాయుమండలమునకుబహిరంగ పరిచిన మండించును. ఇంకను జింకులోహముపై methyliodide ను పోసి దానితో సంబంధము

గల్పించి Zinc methyl ను చేతురు. ఇది దుర్వాసనంగల్గి వాయుమండలమునకు బహిరంగపఱుపఁబడినచో మండఁజేయును.

తుత్తినాగముయొక్క Atomic weight 65.37 అనియు, దీనిగురుతు Zn అనియు చెప్పఁబడినది. దీని Atomic సంఖ్య 30 అనియు, 100 డిగ్రీలు మొదలు 200 డిగ్రీలవేడివరకు సాఁగి పనియిచ్చుననియు, పిదప నది పగిలిపోయి పని నియ్యదనియు చెప్పఁబడినది. మఱియునీలోహము విద్యుచ్ఛక్తిని నడుపునది (Conductor) గాన, విద్యుదస్త్రిసాధనమై యున్నది. వర్తకులు దీనిని Spelter అని వ్రాయుచున్నారు.

ఆయుర్వేద వైద్యవిధానమున చక్కఁగ శుద్ధిచేసిన తుత్తినాగము భస్మముచేసి లోని కిచ్చిన మేహశాంతి, పైత్యశాంతి యొసఁగు ననియు, నీరసము బాపి బలము గల్గించుననియు, ఆహికజ్వరములు, కోరింతదగ్గులు, ప్రమేహము, మూర్ఛరోగము, స్త్రీల కుసుమరోగము, నేత్ర రోగముల నివారించుననియు, తుత్తినాగచూర్ణము, లేక సలాస్త్రి, పైనరాచిన చర్మమూడిపోవుట, చర్మము పుండగుట, పసికారుపుండ్లు, వ్రణములు మానఁజేయు ననియు, దీనికాటుక నేత్రరోగముల కుదుర్చుననియు తుత్తినాగచూర్ణమున ఇంచుక పెద్ద మోతాదు లోనికిచ్చిన నీరసము కలిగించకుండ తక్షణమే వాంతి యగు ననియు చెప్పఁబడినది.

సరిగా శుద్ధిగాకుండిన తుత్తినాగ భస్మము, మేహము నుద్రేకింపించి పైత్యవికారము గల్గించుటయె గాక మేహ పైత్య రోగములుం గూడ గల్గించు నని యందురు.


— ఆదికాలమున న్యాయస్థానములవాడుక. ప్రజలు పాటింపని తొల్లింట నొకప్పుడు ఆంధ్రదేశమునందలి తుని (ఇప్పటి తూర్పుగోదావరి జిల్లా) గ్రామమునం దొక తగవరి తనవద్దకు వచ్చినవారి నాదరించుచు, వారితగవులను విని నిష్పాక్షికముగ దీర్చుచుండు వాఁడఁట. ఆయనతీర్మానములం దుభయపక్షుల వారిని తగాదాలస్తులం బంచుకొమ్మని చెప్పుచుంట తఱుచు సంభవించుచుంట, నది పరిపాటిగ చెఱిసగము భాగించుకొనుటకు 'తునితగ' వనిపేరు వాడుకగానయ్యెనఁట. నేఁటికిని అల్లె తునితగవని యార్యము నిలిచియున్నది.

తుపాకికడుపున పిరంగిపుట్టినట్లు—

ఆంధ్రలోకోక్తి.

తుపాకులకడను బిగించుసన్నీలు-

వీటి నాంగ్లమున Bayonets అందురు.



భరతదేశమున నివి ఈటెలనుబోలిన చేతయని పోల్పంబడినది. ఇవి క్రీ. వె. ౧౭ శతాబ్దమున Bayonne అనంబడుతావున దొలుతఁ జేయంబడినకతన నాపేరందిన వందురు. ఫ్రెంచిసైన్యమున క్రీ. వె. ౧౬౪౭ సంవత్సరమునను, ఆంగ్ల

సస్యమున క్రీ. వె. ౧౬౬౬కె సందుసను, వాషుక యందుంపఁబడినవి. ఇవి తొమ్మిది విధములు. ఇందు మొదటిది ఈటెలలుగని యెఱుఁగునది.

తుపాను (గాలివాన)- ఇందు గాలియు, వానయుం గలసియుంట దీనికి గాలివాన యను చున్నారు. కానియిందునాల్గుభేదజాతులుకలవు.

౧ స్టారమ్. ఇందు సుడిగాలి గాని ప్రచండ వాయువుగాని తనతో సమానపరిమితి గల వర్షముతోఁ గలిసి వీచుట.

సైక్లోన్- బలమగుగాలి. తనకన్న నధిక మగు వర్షముతో గలిసి సాగుట. ఇందు జలము ధికమని యెఱుంగునది.

3 టెంపెస్టు- గాలియు ప్రదేశము చాలతక్కువ గానుండి కురిసిన బలమగువర్షము.

౪ హారికేన్- వర్షము చాలతక్కువగ నుండి బలముగ వీచిన ప్రచండవాయువు.

ఈ నాల్గును గాలివానలుగనే చెప్పఁబడినవి

తుప్పాలకుల గోత్రము- ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్య గోత్రములు చూడుఁడు)

తుప్పాలకులగోత్రము- ఏకార్షేయ (౧౧) గోత్రము. శండిల్యగణము. సంస్కృతిగోత్రము. శాండిల్యస. తుంబురు ఋషి. ఆప స్తంబయజుశా ప్రమాణ గ్రంథమాద్య ప్రవరఖండ. సమాన గోత్రము తుంబురుస. విమలేశుఁడు దేవత. రాజమాంబ భార్య. హిమాచలము తప స్థానము. అశ్వత్థక పరిస్న. తిటాకము. జపము లక్ష. దీపములు ౩౦. క్షేత్రసంఖ్య –౧. తులాభారము దానము. పిప్పలి వర్జనీయము.

తుప్పు — ఇనుమునకుం దుప్పు పట్టును. అనఁగా, ఇనుమునొక్క పైభాగము గాలి తగులుటవలన గాలియందలి ఆక్సిజెను దానిం గాల్చిన ట్లౌనప్పును. తోడనే యినుము పొరలుగను చిన్న చిన్న ముక్కలుగను లేచి పట్టువదలి నేలంబడును. దానినే ఇనుము తుప్పుపట్టిన దండము. ఆక్సిజనునకు బరువు కలదు. కాన తుప్పుపట్టుచుండిన యినుముం దూఁచినయెడ తొల్లింటి తూనికకన్న నించుక యధికముగ తూఁగెడిని. తుప్పును ఆంగ్లరసాయనవేత్తలు Oxide of Iron అనెదరు.

తుప్పు రాలిపోయినతర్తి నినుము తొల్లింటి తూనికకన్న నించుక తగ్గిపోవును. ఇనుపదూలములు, నంతెనలు మొదలగువాట్ల కెప్పుడును పెయింటు (paint) వేసియే యుంతురు. దానికిదియే కారణము.

తుమికిచెట్టు — లా. Diospyos Gmbryopteris లేక Embryopteria Glutlnifera. ఆంగ్ల Wild Mangosten. సం. తిందుకః, తిందుకిః, తిందులః, పారావతః.

కొందఱు తుమ్మిచెట్టనియువాడుచుందురు. దీని చెక్క లేక ఆకుల రసకషాయములు పైత్య రోగములు, వ్రణములు, వాతరోగములపై జక్కఁగ పనిచేసి మాన్పునని చెప్పఁబడినది.

తుమికికఱ్ఱ నల్లనిరంగుగల్గి బల్లలు, బీరువాలు మొదలగు కఱ్ఱసామానులకుఁ బ్రశస్తమందురు. తుమికికాయయందు నూతసగాయములను మాన్పుటయు, గ్రహణి, వాంతి కట్టుటయు గుణములనియు, తుమికిపండు చలవచేసి బుద్ధికిం బలమిచ్చి కఫ, పైత్య, మేహ, సంగ్రహణి రోగముల నివారించు ననియుం జెపఁబడినది. దీనికి పరిహారము పొగడపండుగఁ జెప్పిరి.

తుమ్మచెట్టు— తుమ్మచెట్టు ముళ్ళుగల చెట్టు. ఇందు పెద్దతుమ్మ, చిన్నతుమ్మ యని ముఖ్యజాతులు రెండు కలవు. చిన్నతుమ్మ లక్షణములు- ముండ్లనుగల్గి చిన్న చిన్న తుప్పల వలెనే యుండునది. దీనిని చిటితుమ్మ యనియు, తుమ్మడొంక యనియు నందురు.

పెద్దతుమ్మ — నల్లనిరంగు కలది నల్ల తుమ్మ యనియు, తెల్లనిరంగుకలది తెల్లతుమ్మ యనియు, గొడుగువంటి యాకారమున మిక్కిలి పైకి లేచుచెట్టుగ పెరుగునది గొడుగుతుమ్మ యనియు, నించుక కస్తూరిపరిమళముగల పచ్చని పూవులం బూచునది కస్తూరితుమ్మ లేక కస్తూరి జాలి యనియు నాల్గు భేదములం గల్గియున్నది.

నల్లతుమ్మ- ఇది దేశమున పల్లపుభూము లందు తఱచుగఁ గాననగుచుండును. నాగళ్ళు మొదలగు కొన్ని పనులకుం దక్క- దీనికలప యంతగా నేపనులకుం బనికిరాదు. కాన వంట చెఱకుగ వాడుచుందురు. నల్లతుమ్మకఱ్ఱకు దెబ్బనిరంగు కలదు.

లా. Acacia. Arabica. ఆంగ్ల Indian Gum Arabic Tree తుమ్మబంకకువిలువనిఁలదు. మఱియు నిది యౌషధముల కుపయోగించును. (Gum Arabica) నల్లతుమ్మచెక్క-కషాయము తో దుష్టవ్రణములు సెలలువేయుపుండ్లకు కడుగు చుండిన నవి మాన్పట్టును. పుక్కిలించి ఉమియుచుండిన దంతరోగములు, పండ్లచిగుళ్ళ ఉబ్బులు మానును. నోటిపూత శాంతించును. లోని కిచ్చిన రక్తపొడపాము కఱచినవిష బాధనివారించును. బలముచేయును. నల్లతుమ్మ కషాయము తీవ్రముగ పనిచేయును.

తెల్లతుమ్మకు లాటిను ఆంగ్ల భాషలందు Rusty Memosa అనిపేరు. నల్లతుమ్మ గుణములనె గల్గి కొంత శాంతిముగ పని చేయును. ఇది అరుదు.

గొడుగుతుమ్మ సముద్రపు టిసుకనేలలో చక్కఁగపెరుగును. దీనికొమ్మ లంతస్థులంతస్థులు గ పైకి చెట్టు లేచి కడకు గొడుగువలె నగును. గుణములం దిది పెరతినె యుండును.

కస్తూరితుమ్మ తక్కినతుమ్మచెట్లవలె కలపకు గాని వంటచెఱకునకుగాని ఉపయోగించునటుల చెట్టు వలముగను పొడవుగను పెరుగక చిన్నది గానుండును. దీనిపూవులపరిమళమునకు దీనిని పూఁదోఁటలందు పెంచుట కలదు. తుమ్మ చెట్లకాయలు పాడిపశువుల కిడిన మంచియాహార మగును. ఇట్లు దినినయెడల పాలెక్కువపా లిచ్చును.

తుమ్మచెట్టుకు సంస్కృతమున దీర్ఘకంటకః- దీర్ఘకంటకః- బర్బూరః- అనిపేరు.

తుమ్మిచెట్టు—లా. Phlomis zeylanica. సం. ద్రోణపుష్పి-చిత్రాక్షుప. తుమ్మి పూలచెట్లలో పెద్దజాతి యొకటియు, చిన్న జాతి యొకటియుఁ గలదు గాని, యందు పెద్దజాతి మంచిదని పేరొందినది. పెద్దతుమ్మిని ఏనుఁగు తుమ్మి యనెదరు.

తుమ్మికూర కూరగను పులుసుగను చేయుదురు. ఇంచుక చేదుగలిగియు రుచికరమై జఠరము (ఆఁకలి) నుద్రేకపించి, క్రిమిరోగముల నడంచె డిని. మఱియు గుబ్బపుతుమ్మి యని యింకొక జాతి కలదనియు, దానికూర త్రిదోషహరా మనియు కొందఱు చెప్పియున్నారు.

తుమ్మికూరయందు వేడిచేసి కఫము, గుల్మ ము, గ్రహణి, దద్రు, నులిపురుగులు గిలరో గము, మూలశంక, వాతరోగము, విషదోషముల నడంచునని చెప్పఁబడినది. తుమ్మియాకు పసరు లేక కషాయములు దీగుణములు కలవు. ఇవి తుమ్మిసామాన్యగుణములు.

తుమ్మెమ్ ఉరిమ్—ఉరిమ్ తుమ్మెమ్ చూడుఁడు.

తుమురిడ్‌తెగమహమ్మదీయులు—వీరు మధ్యఆసియాయందుండుమహమ్మదీయులు. తొల్లింట ఉలెమాల మతధర్మాచరణములందు కఠినులై యుండువారఁట గాని పండితులతో డను, హేతువాదశాస్త్రజ్ఞులతోడను, కవులతో డను సహవాసమున రానురాను మతకఠినతలు

తగిపోయి తత్తరవేశలె యున్నారు. (రోషనియా తెగమహమ్మదీయులు చూడుఁడు. మెహర్వాలీ తెగ మహమ్మదీయులు చూడుఁడు. దీన్ ఇల్లాహి సంస్థ చూడుఁడు. మహమ్మదీయ మతము చూడుఁడు.)

తుమ్మట— మెదడునుండి నాసికములలోనికిఁ గల నాసికారంధ్రమున నెద్దియైన యన్యపదార్థ ముండినటుల తెలియఁగనే దానిని గాలియొక్క బలాత్కారమున వెలుపలకు (ముక్కుగుండా) వెడలఁజేయుటకు తుమ్ము అని పేరు. అది యప్రయత్నముగనే గల్గునది. ఇందువలన నించుక యస్వస్థతాంతటి కల్గెడిని. పొగాకుపొడుము మొదలగు ఘాటుపదార్థముల నాఘ్రాణించుట వలనను సిగ్గిపడస్థితులె కల్గి తుమ్ములు వచ్చును. ఇంకను కొంప గల్గుతలక తుమ్ములు వచ్చును. ముక్కుగూడులోని రంధ్రములు మూయఁబడు నటుల నాసికమును నొక్కి తుమ్ము రాఁప వచ్చుఁ గాని యది మిగుల బాధాకరమై శ్రేయముకాదని చెప్పఁబడినది.

తుమ్ము తమ్ముఁడై చెప్తుంది.
ఆంధ్రలోకోక్తి.

తుమ్మెద (భ్రమరము)— తుమ్మెద తిన గూడును కట్టి నంటునటుల గాని మట్టి సున్నపు గిలాభాపని, ఇటుక గాయి నంటునటులఁ గాని, కట్టుకొనును. ఇవి లక్కగూడులనియు, మట్టి గూడు లనియు ద్వివిధము. లక్కగూడు లనిన నిజముగు లక్క గాదు. మట్టిపనిపై లక్కఁ గరఁగిపోసిన జ్లేదోపదార్థము పైనపూయును. మట్టిగూడుపై నట్టి ద్రవపదార్థము పూయదు. ఇటుల కొన్నిటిపై పూసి, కొన్నిటిపై పూయ కుండుట దురూహ్యము. పురాతన యోచనలు గల పల్లెగ్రామనివాసులు తుమ్మెద లక్కగూడు పెట్టుట, ఇంట నొక మగపిల్లవాఁడు పుట్టుటకును, మట్టిగూడు పెట్టుట ఇంట నాఁడుపిల్ల పుట్టుటకును సూచన లందురు.

తుమ్మెద గూడుబెట్టి పైదిక్కుగ నొక రంధ్రముంచి దానిగుండా నొక పురుగును (బహుశః తోటకూర ఆకులపైనుండు పురుగును) దెచ్చి లోనికిఁ బడద్రోసి యాకన్నముఁ బూడ్చివేసి, దానిచుట్టు ఝుంకార ధ్వని చేయుచు తిరుగుచుండును. ఇటుల గొంతకాలము నడుచువరకా పురుగు తుమ్మెదగా మారి గూటిఁ బగులఁదీసుకొని బయటికి కెగిరి వచ్చును. దీనిని "భ్రమర కీటన్యాయ" మని పేరిడి, అన్యపదార్థమును, తన(స్వ)పదార్థముగ మారునటుల చేసికొనుటకు వాడుచుందురు. యోగి యగు గురుఁడు అజ్ఞుండగు శిష్యునకు యోగాభ్యాసమొనరించి, చేయించి తనవలె యోగసిద్ధిఁ గల్గించుట భ్రమరకీటన్యాయముగఁ జెప్పఁబడుచున్నది.

తుమ్మెదగూడు నీటఁగల్పి నడకట్టిన నీరిచ్చిన చన్ను (వసనము) కట్టునని చెప్పఁబడినది. గూటిమట్టిని నానించి కల్పి పైన పూసిన కంటికురుపులు, వాతగ్రంథులు, సెగగడ్డలు మాను నందురు. తుమ్మెద పూవులలోని మకరందముఁ ద్రావి జీవించునది. ఝుంకారధ్వని జేయును. ఆనపపూవులు, గుల్లెడుపూవులు మొదలగు కొన్ని నిర్గంధకుసుమములందు తేనె యుండదు గాన నవి తుమ్మెదలకు నిరుపయోగములు. తామరపూవులందు సాయంసమయముల తుమ్మెద మకరందపాన మొనర్చుచునుండుతఱి, నాపూవు సూర్యాస్తమయ మగుట ముడుచుకొనిపోవ, నారాత్రి యంతయు నందాతుమ్మెద నిర్బంధింపఁబడిపోయి, మఱునాఁ డుదయమున పూవు తిరుగ వికసింప, విడుదల యగుట ప్రసిద్ధమె. తుమ్మెదకు చెట్టుసంపెంగపూల వాసన పడదు గాన గంధఫలి భ్రమరమునకు వైరిగఁ జెప్పఁబడినది. ఆఁడుతుమ్మెద గర్భము

ధరించి ప్రసవ మగుటతోఁ జచ్చును. అది దానియంతమునకే సంభవించెడిని.

తురకలుండువీథిలో షకీరుసాయెబు స్వాములవారే—ఆంధ్రలోకోక్తి.

తురకలు దోచుకోడానికి చు ఎదురుండునా?—ఆంధ్రలోకోక్తి.

తురకలులేని ఊళ్లో దూదేకులసాయబే మహమ్మదీయుఁడు — ఆంధ్ర లోకోక్తి.

తురంగగతులు (గుఱ్ఱపు నడకలు లేక నడక తీరులు) — ౧ మల్లగతి, ౨ మయూరగతి, 3 వ్యాఘ్రగతి, ౪ వానరగతి, ౫ వృషభగతి.

ఇంకను ౧ సింహగతి, ౨ గజగతి, ౩ హంస గతి, ౪ మయూరగతి, ౫ శిఖిగతి యనియు, వృషభ, ౭ వానరగతులు (నడకలు) గల గుఱ్ఱములు ప్రశస్తములనియుఁ జెప్పఁబడినది. గుఱ్ఱపునడకలకు "ధార" లనిపేరు. మఱియుఁ గొన్ని చోట్ల ౧ ఆస్కందితము (నాల్గుపాదములతో సమముగా నడచుట,) ధౌరితకము (చిలుక, నెమలి, పంది, ముంగిసల తో సమమైన నడక) ౩ వల్గితము (ఎగురుట గల్గిన గుఱ్ఱపునడక) ౪ రేచితము (వాకిలేని త్వరితగమనము) ౫ ప్లుతము (పక్షులయొక్కయు, మృగములయొక్కయు పరుగుతోఁ బోల్ప దగిన ఎగురుపాటుగల పరుగు) ఈయైదువిధము లగు గుఱ్ఱపు నడకలు నశ్వశాస్త్రమున విధింపఁ బడినవి.

తురంగలీల— తాళములు చూడుఁడు.

తురంజబీన్ (యావనాలశర్కర) మన్నా ధమాసా— దీనికి తురుష్క దేశపు పేరు ధమాసా యనియు, నాంగ్లమున మన్నా ఆఫ్ ది డెసర్టు అనియు, సంస్కృతమున గుడభా, జలవిందుజా, హిమశర్కరా, హిమానీ హిమోత్పన్నా, క్షుద్రశర్కరా, క్షుద్రజా అనియుం బేర్లు కలవు. తురంజబీన్ అనునది హిందీనామ మని తెలిసెడిని.

ఇది రేవటిదూలగొండిచెట్లపైఁ బడినమంచు పేరుకొని గట్టిపడి యెండి తళతళలాడుచు చిన్న ముక్కలుగ నిల్లునది. అరబ్బీ దేశమునందు నను, సిరియా పాలస్తినాప్రాంతపు అకేశా సంయుక్తాగ్రగుడ ప్రాంతములను గల్గుచుండును. భరతదేశమున యమునానదీప్రాంతముల నప్పు డప్పు డేర్పడుచుండు నని తెలిసెడిని. రుచి తియ్యగను, రూపమించుక పసుపుధాతువుగల పటిక పంచదారముక్కలవలెను నుండి వైద్యుల కుపయోగించుపదార్థముగ నున్నది.

తురస్త్వాగోత్రము—భరద్వాజ ఉపగ ణము చూడుఁడు.

తురీయ, షడంశ పరిశోధకసాధనములు—వీటినాంగ్ల. Quadrant అనియు Sextant అనియు నందురు. ఇవి ఆకాశగోళ ములగు నక్షత్రముల దూరమును, పరిమితిని నిర్ణయించుట కనువగు పరిశోధక పరికరములు. భరతదేశస్థుల కివి ఋగ్వేదకాలమునాఁటికే వాడుకయం దుండినట్లు ఋగ్వేదము ౫-౪౦-౬ నందుఁ జెప్పఁబడుట నెఱుంగ నగు చున్నది. అత్రిమహర్షి తురీయపరిశీలననుండి సూర్యగ్ర హణము నెఱుంగఁ గల్గెనఁట.

ఇంక డెన్మార్కు దేశస్థుఁడు, జ్యోతిషవేత్త టైకోబ్రాహిపరిశీలకుఁడు పందొమ్మి దడుగుల వ్యాసార్థము (Radius) గల Quadrant పరి కరముతోఁ బరిశీలన లొనర్చుచుండెనని చెప్పం బడుట నిది క్రీ.వె.పదునాఱవశతాబ్దమున వాడు కయం దుండెనని తేలుచున్నది. తురీయమున వృత్తమునందు నాల్గవభాగ మనియు, షడంశ

మన వృత్తమునం దాఱవభాగ మనియు నక్ష ములు. నాల్గవభాగమున తొంబదిడిగ్రీలు, షడంశమం దఱువది డిగ్రీలు నుండును. డిగ్రీ యన అంశ యని భావము. ఇంకను డిగ్రీప్రదేశమున నఱువది మినిట్లు భాగము లనియు, మినిటునం దఱువది సెకెండ్లు విభాగము లనియుఁ జెప్పంబడినది. ఉకోబ్రాహ్మ చూడుఁడు.

తురీయాశ్రమము—(చతుర్థాశ్రమము) ఆశ్రమచతుష్టయము చూడుఁడు.

తురుష్క (టర్కీ) దేశపు సామెతలు—

అబద్ధికుని యిల్లు గాలుకొన్న దంటే అది అబద్ధమేమో యంటారుగాని నమ్మరు.

ఒకమనస్సు చెప్పినట్లు చేయుచుండుటకు రెండుచేతులు నిర్మింపఁ బడినవి.

గాడిద మక్కా వెళ్ళినా గాడిదేగాని హాజీ కానేరదు.

గడ్డం అంటుకొని కాలిపోతూంటే బీడీ కాల్చుకోడానికి దరిజేరుదురు గాని ఆర్పడానికి దగ్గఱకు రారు.

గొప్పనదులు ధ్వని చేయవు.

తలవెంట్రుకలుపెరిగినకొలదితలచిన్నదియే.

నాగలి మంచిది కాకపోతే ఎడ్లబల మేమి చేస్తుంది?

నిచ్చెన యెక్కడం ఒకమెట్టు తర్వాత పైమెట్టు, తర్వాత ఆపైమెట్టు. ప్రతిఎక్కడుకూ దూరమో దగ్గఱో ఒకదిగు డుండతలసినదే.

పూలశయ్యపై పొర్లేవారికి పూర్వజ్ఞాన మెట్లా కల్గును?

బరువుమోస్తూన్న గాడిదకూయ నేకూయదు.

బ్రతుకుట యెట్లో చనిపోవుటా అట్లే.

బుద్ధిహీనుఁడె తేనే గాని ఒకగోతిలో రెండుసార్లు పడఁడు.

తురుష్కము (శిలారసము) లా. Liquidamber Orientalis ఆం. Storax, Rose Mallocs సం. తురుష్కః, ధూమ్రవర్ణః, సిహ్లః, సిహ్లకః.

దీనికి శిలారస మనియు వాడుక గలదు. పరిమళద్రవ్యము. ఔషధములందు గూడఁ గలియును. ఇది యొక చిన్న జాతిచెట్లజిగురు. తురుష్కదేశమున అనటోలియాసీమ ప్రాంతముల విస్తారముగ దొరకుటంజేసి యీపే రయ్యెనందురు. టర్కీ, సిరియా, చిన్నాసియా, గ్రీసు, ఈజిప్టు మొదలగు దేశములు, మధ్యధరాసముద్రము నంటియుండువాటికి అచటి పురాతన వాసులు లీవెంట్ అని వాడుచుండిరి. అచట నీచెట్లు విస్తార ముండునఁట. ఇది ముద్దగట్టియు, పలుచగను గూడ నుండునందురు. ఇది అందుగ చెట్టుజిగు రనియుం బ్రతీతి కలదు. లోని కిచ్చిన వేఁడిచేసి జలోదరము,నిస్త్రాణ, వాతరోగములు వీని నడంచు నందురు. ధూపదశాంగమున నిది యొకటి. ఇంకను దీనిరసము చిడుము, జ్వరములు, శరీరపునిక్కాక, మంటల నడంచునందురు.

తురుష్కస్థానము — ఆసియాఖండములోని యొక దేశము. ఇది టిబెట్టుదేశము యొక్క వాయవ్యదిశమొదలు కాస్పియన్ సీ దనుక వ్యాపించి యుండెను. కాని యిప్పుడు మూఁడుముక్కలై చీనాతురుష్కస్థానమనియు, (తూర్పుభాగము), రష్యాతురుష్కస్థాన మనియు, మధ్య తురుష్కస్థాన మనియుఁ జెప్పఁబడుచున్నది. ప్రజలు మహమ్మదీయులు. దీనిని సెంట్రల్ ఏషియా(మధ్యఆసియా)యనుచుందురు.

తుర్యాటకుల గోత్రము (తోటకుల)— ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూ.) తుర్యాటకుల(తోటకుల) గోత్రము. ద్వ్యాక్షేయ (౫) గోత్రము.

సంకృతి గణము. పూతిమాషస సంస్కృత గోత్రము. ఆపస్తంబయజుశ్శాఖ ప్రమాణగ్రంధ మాశ్వలాయనసూత్రము. విజయేశుఁడు దేవత. భార్య విజయేశ్వరి. సహ్యాచలము తపస్థానము. బర్బరసరస్సు తటాకము. జపము కోటి. దీపములు ౨౮ క్షేత్రసంఖ్య ౫౨. ఏనుఁగు దానము. ఎఱ్ఱతోటకూర వర్జనీయము.

తుర్వసువు — అత్రిసంతతి. చంద్రవంశము. పితామహుఁడు నహుషమహారాజు. తండ్రి యయాతి. తల్లి దేవయానీదేవి. కుమారుఁడు వహ్ని.

తులజాభవానీక్షేత్రము — షిమార్ జిల్లాలోని గ్రేటిండియన్ పెనిన్సులా రెయిల్వే ఖండ్వాసంధినుండి నాల్గుమైళ్ళ దూరమునఁగల యీ సుప్రసిద్ధక్షేత్రము చాల పేరందినది. దేవీక్షేత్రము.

తులము (తోలము, తోలకము) — తులము, తోలము, తోలక మన నొకతులము తూనికప్రమాణము. ఇది భరతదేశమున నొక రూపాయతోఁదూఁచిన సరియగు బరువుకలది. ఇది బహుశః తుల యన త్రాసని యర్థము గాన తుల మనునది దానినుండి కల్గిన ప్రసిద్ధాపశబ్దముగఁ దోఁచెడిని.

ఇంకను తొంబది యాఱు రతులయెత్తున కీపేరు వర్తించునని కొందఱును, నెనుబదిరతుల యెత్తున కీపేరు వర్తించునని మఱి కొందఱును జెప్పిరి.

తులసికులగోత్రము— ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూడుఁడు.) తులసికుల గోత్రము ఏకాన్నేయ (౫౬)గోత్రము. సంకృతిగణము, పూతిమాషససంస్కృతగోత్రము, పూతికర్ణి, ఆపస్తంబయజుశ్శాఖ ప్రమాణ గ్రంథమాద్య ప్రవర ఖండ. దుర్గేశుఁడు దేవత. దేవమాంబ భార్య. శ్రీశైలము తపస్థానము. దేవసరస్సు తటాకము. జప మర్బుదము. దీపములు ౩౭ క్షేత్రసంఖ్య ౫౩. షోడశమహాదానములు దానము. తులసి వర్జనీయము.

తులసిచెట్టు— తులసి హిందువులలోని విష్ణుమతస్థులకు పవిత్రమైన చిన్న చెట్టు. అందు నను స్త్రీలును, ముఖ్యముగ వితంతువులును తులసిని పూజించుదురు. తొల్లింటి వ్రజమండలమున శ్రీకృష్ణునకు సమకాలికురాలగు బృంద భక్తురా లనియు, శ్రీకృష్ణుని యనుగ్రహమునకుం బాత్రురా లైన దనియు, నామె కీతులసిచెట్టు చిహ్న మనియుఁ జెప్పఁబడినది. ద్వైతమతస్థులం దీతులసిని బూజించుట మతవిధులలో నొకటి గాన వారండ్లలో తులసికోట లేక తులసిబృందావన మనంబడుకట్టడమున నీ తులసి మొక్కను నాటి యనుదినమును బూజించుచు నీ రిడుచుందురు. చిలుకుద్వాదశిదినమున తులసిపూజ లధికముగ నీతులసిబృందావనముల కడ స్త్రీలు జరుపుచుందురు.

తులసజాతి- తులసియనియు, భూతులసియనియు, నడవితులసియనియుం ద్రివిధము. అందు తులసియే పవిత్రముగ నెంచఁబడునది. అది నల్లతులసిగను, తెల్లతులసిగను రెండురంగులుగ నుండును. భక్తివశమున నల్లతులసిని కృష్ణతులసి యనియుఁ, దెల్లతులసిని లక్ష్మీతులసి యనియు గూడ గొందరుభక్తులు వాడెదరు.

కృష్ణ లేక నల్లతులసి-వైద్యులుదీనినిబలముగ పనిచేయు వనౌషధిగ నెంతురు. లా. Ocimum Sanctum-ఆంగ్ల Purple Stalked Basil సం. కృష్ణతులసి, మంజరీ, విష్ణువల్లభా. ఇది నల్లనిఆకులును, కాడలును గల్గియుండును. చేదు కారములం గల్గియుండి వేడిచేయును.

శ్లేష్మము, వాతములు, కఫము, రసదోష ములు, వగరుపు, కుత్తుకయందు ధ్వనిచేయుదగ్గు (Bronchitis), గర్భవాతములు, జ్వరములు, పడిసెము, మూత్రరోగము వీట్ల నడంచును.

జఠరాదీప్తి నిచ్చును. పైత్యమును విరేచనము గుండా వెడలించును. మన్యపుజ్వరముల నడం చును. వేర్వేఱువస్తువులు కల్పుటచే వేర్వేఱు గుణముల నిచ్చును.

తులసి లేక లక్ష్మీతులసి(తెల్లతులసి) లా. Ocimum Vilosum ఆంగ్ల. Sacred Basil సం. శ్వేతతులసి, అర్జక, సితార్జక. ఇది కృష్ణ తులసిగుణములనే గల్గియుండును.

అడవితులసి- దీనియాకురసము కారముగ నుండి కాక చేయును. ఆమము, వాతము, శ్లేష్మము, జ్వరములు, క్రిమిరోగములు వీట్ల నడంచును. జఠరము బలపఱచును.

భూతులసి- దీనియాకురసము గాని, సమూల కషాయముగాని కొద్దిగా పైత్యమును, కాక యును జేసి కఫము, క్రిమిదోషము హరించి యగ్నిదీప్తి నిచ్చును. ఈచెట్టుగలతావున దోష ములుండవందురు.

తులసివనములో గంజాయిమొక్క ఆంధ్ర లోకోక్తి.

తులారాశి (అధిపతి బుధుడు)— ఇది చిత్తానక్షత్రమందలి 3-4 పాదములును, స్వాతినక్షత్రమందలి నాల్గుపాదములును, విశా ఖానక్షత్రమందలి 1-2-3 పాదములును గలసి యైన తొమ్మిదిపాదములరాశి. ప్రమాణము ఘ. 5-15 లేక గంటలు రెండు, పండ్రెండు మినిట్ల కాలము.

తుల కూర్రరాశి. చరస్వభావము. శూద్ర వర్ణరాశి. పురుషస్వభావరాశి. కృష్ణవర్ణము. నిర్జలరాశి. పశ్చిమదిగ్రాశి. శీర్షోదయరాశి. పగలు బల మధికము. నాభి బలము.

తులారాశి శుక్రునకు స్వక్షేత్రమును, మూల కోణమును నగును. ఉచ్చశనికి, నీచరవికి మిత్ర క్షేత్రము. బుధశనులకు శత్రుక్షేత్రము. రవిగురు లకు సమక్షేత్రము. చంద్రకుజులకు తుల లగ్న మగునేని, రవి యేకాదశ స్థానమునకును, చంద్రుడు దశమ స్థానమునకును, కుజుడు ద్వితీయసప్తమస్థానములకును, బుధుడు నవమ ద్వాదశ స్థానములకును, గురుడు తృతీయషష్ఠ స్థానములకును, శుక్రుడు లగ్నాష్టమస్థానము నకును, శని చతుర్థ పంచమస్థానములకును నధి పతులై యుందురు.

తులుంగ (కొంకణము)— సప్తకొంక ణములలో నొకటి. (కొంకణదేశము చూ.)

తులుంగదేశము—తులుదేశము చూ.

తులుదేశము (తులుంగ దేశము)— పశ్చిమసముద్రప్రాంతమున సుబ్రహ్మణ్యము, ఉడిపి యనంబడు క్షేత్రముల ప్రాంతప్రదేశమని పోల్చియున్నారు. పడమటికనుమల అరేబి యన్సీల నడుమ సుబ్రహ్మణ్యపర్వతమునందు జనించిన సుబ్రహ్మణ్యధారా (నదీ) తీరమున సుబ్రహ్మణ్యక్షేత్ర మున్నది. ఈ ప్రాంతసీమ చతుష్మా లేక మధ్వాచార్యమతసంఘస్వామి యగు మధ్యమందిరపూర్ణప్రజ్ఞస్వాముల జన్మ దేశము. ఆతా విప్పడు ఉడిపి (తొల్లింటి రజత పురము) యనంబరగుచున్నది. అనగా ఉత్తర మళయాళమో లేక పరశురామక్షేత్ర మగు సప్తకొంకణముల దక్షిణపు టెల్లయో యని యెఱుంగునది.

తులువంశము—మగధరాజ్య మేలిన ఆంధ్రవంశక్షత్రియపరంపరకు తులువవంశ మని పేరు. ఇది శాలివాహనశకము మున్నూటయేం బదితో నంతమయ్యె నని చెప్పబడినది.

తులోన్నమనన్యాయము—త్రాసు నొకవైపు చేతితో నెత్తిన రెండవవైపు పడే

క్రిందికి (దానియంతట నదే) దిగును.

ఒకపని చేసి రెండు ఫలితముల నందుటను దెల్పున్యాయము.

తుల్యగోత్రము — గణ ఉపగణము చూ.

తుల్యబలప్రేషణ న్యాయము — సమాన బలముగలవారి అన్యోన్యము సమాన కార్యము లొనర్చుకొందు రనిభావము.

తుల్యాయవ్యయ న్యాయము- రాబడి యెంతయో వ్యయ మంతే. ఏమియు నిల్వచేయుట లేదని భావము.

తువరీ (మన్ను) — లా. Cajanus, Indicus సం. తువరీ, సౌరాష్ట్రీ.

ఇది గోపీచందనపుజాతికి జెందిన మెత్తని మన్ను. జిగటగలది. లోని కిచ్చియు పైకి పూసియు నౌషధముగ వాడుదురు. కంటి రోగములు, అపస్మారరోగము, దద్దు, నాసిక వ్రణములు, సర్పి, లూతము, (నేత్రరోగము) ని వారించునని చెప్పుదురు.

తుషకండనన్యాయము— పొట్టుదంపు అను నాంధ్రలోకోక్తి కిలను.

ధాన్యము దంపుట ప్రయోజనకారి గాని, ఉముకదంచిన నిష్ఫలకార్యమనిభావము.

తుషస్తత్త్వ గోత్రము జమదగ్ని వత్స ఉపగణము చూడుడు.

తుషితగణము— తుషితులన సంతోష మందువారని యర్థము. వీరు ముప్పదియార్గు రని చెప్పఁబడినది. కాని వారిపేర్లు తెలియవు. భాగవతమునందు తుషితులు పండ్రెండుగు రనియు, తండ్రి యజ్ఞుఁడనియు, తల్లి పేరు దక్షిణాదేవి యనియుఁ జెప్పఁబడినది.

వారిపేర్లు ౧ తోషుఁడు, ౨ ప్రతోషుఁడు ౩ సంతోషుఁడు, ౪ భద్రుఁడు, ౫ శాంతుఁడు, ౬ నిడస్పతి, ౭ ఇధ్ముఁడు, ౮ కవి, ౯ విభుఁడు, ౧౦ వహ్ని, ౧౧ సుదేవుఁడు ౧౨ రోచనుఁడు అని తెలియుచున్నది.

తుషితులు నవదేవతాగణములలోనివారు.

తుష్టిమంతుఁడు— యదువంశ క్షత్రియుఁడు. తండ్రి ఉగ్రసేనుఁడు. సోదరుఁడు కంసుఁడు.

తుష్యతుదుర్జనన్యాయము- "ఈకార్యమున వాఁడే (నాశత్రువే) సంతోషింపనిమ్ము ఇంతమాత్రమున నే చెడను" అని నిర్లక్ష్యముతో సనుట కిన్యాయము వర్తించును.

తుసెరా క్షత్రియులు — చౌహానులు చూడుడు.

తుళు మళయాళ గ్రంథాక్షరలిపి

ఇది దాక్షిణాత్యలిపులలో నొకటియై యున్నది. (పీఠిక వర్ణన్యసము చూడుడు). తుళులిపియు, మళయాళలిపియు దీనినుండి యేర్పడినవే. తుళు మళయాళలిపికి పురాతనపు తుళుమళయాళ మనియుఁ బేరు కలదు. ఇది పురాతన గ్రంథాక్షర మునుండియు, ఆది చేరలిపి నుండియుఁ గల్గిన మార్పులు. ఇది యేర్పడినకాలము క్రీ. శ. ఎనిమిది,తొమ్మిది శతాబ్దముల మధ్యకాలమనియు, సంస్కృతము మూలాన్ని రెండును నొకే విధమున నుండెననియుఁ దెలియుచున్నది.

మళయాళభూమియం దీతుళుమళయాళము ఆర్యఎళుత్తను పేరఁ బరఁగుచుండెను క్రీ. శ. ౧౭ శతాబ్దమువరకు సంస్కృతగ్రంథము లీలిపి యందే వ్రాయఁబడుచుండెనట. తక్కిన దేశ భాషాగ్రంథములు వట్టెళుత్తను లిపియందు వ్రాయఁబడుచుండెడి వట.

పిదప రానురాను ఆర్యఎళుత్తు అన్నింటికి వాడుకలోనికిఁ దేఁబడిన దఁట. తుంజ ఎళుత్త చ్చాస అనుశూద్రజన్ముఁ డొకఁ వీధిపాఠశాలాధ్యాపకుఁ డఁట. ఆయనయు, ఆయనసుతయు

విద్వాంసు లంట. భాగవతమును మళయాళమున కనువదించినవా రంట. వా రిర్వురును మిక్కిలిశ్రమచేసి ఆర్యఎళుత్తులిపి నాదేశమునం దుద్ధరించి సర్వగ్రంథలేఖనమున కేకభాషాలిపిగఁ జేయఁగలిరంట.

తృకశిష్టకులగోత్రము(తృణశిష్టకుల) ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యులగోత్రములుచూడుఁడు.) తృకశిష్టకుల (తృణశిష్టకుల)గోత్రము. ఏకాన్నేయ(౬౬)గోత్రము. శునకగణము. సంస్కృతిగోత్రముశౌనకస. తుర్యవ్రతర్షి. ఆపస్తంబయజుశ్శాఖ. ప్రమాణగ్రంథ మాద్యప్రవరఖండ సమానగోత్రములు శుకస, శరభంగస, తుర్యవ్రతస. భూకేశుఁడు దేవత-పుష్పాంబ భార్య. మలయాచలము తపస్థానము. పుష్పసరస్సు తటాకము. జపము దశలక్ష.దీపములు ౩౬. క్షేత్రసంఖ్య౧౪. గృహదానము. ఎఱ్ఱతోటకూర వర్జ్యము.

తృటిద్వయము — ఆయుర్వేదవైద్య శాస్త్రమున చిన్న యేలకులకు, పెద్దయేలకులకు పేరు.

తృణజలౌకసన్యాయము- గడ్డిజేలు లేక ఆకుజేలు అనియర్థము. వేరొకగడ్డిపోచను బట్టుకొనిగాని అదివఱకు తానున్న గడ్డిపోచను వదలదు. అంతజాగ్రత్తయైన దనిభావము.

తృణపంచమూలములు — ఆయుర్వేదవైద్యశాస్త్రమున తృణపంచమూలములు ౧ ముంజదర్భ, ౨ కాకిచెఱకు, ౩ దర్భగడ్డి, ౪ రెల్లు, ౫ కిక్కిసగడ్డి యని సుశ్రుతమునఁ జెప్పఁబడినది. ౧ ముంజదర్భ, ౨ కాకిచెఱకు, ౩ దర్భగడ్డి, ౪ రెల్లు, ౫ శాలిగడ్డి యని చరకమునందునను,వైద్యనిఘంటువునందునను జెప్పబడినది. మఱియు ౧ కుశదర్భ, ౨ రెల్లు, ౩ ముంజదర్భ, ౪ కాకిచెఱకు, ౫ దర్భగడ్డి యని చక్రదత్తర్షి చెప్పియున్నాఁడు.

ఇందీ యభిప్రాయముల మేరకుఁ జెప్పఁబడినవి తృణపంచకము లనియు, వీట్లవేళ్ళు తృణపంచకమూలము లనియు నెఱుంగునది.

తృణబిందుగోత్రము-- శండిలగుణము చూడుఁడు.

తృణబిందుగోత్రము-ఆత్రేయగణము చూడుఁడు.

తృణబిందువు మరుచ్చక్రవర్తిసంతతి క్షత్రియుఁడు. తండ్రి బుధుఁడు. కుమారుఁడు విశాలుఁడు.

తృణభక్షణన్యాయము— తాను జేసిన యపరాధము నొప్పుకొనుటయందు "గడ్డి తినిచేసితి" నను నాంధ్రలోకోక్తి కలదు. గడ్డిపఱక నోట నిడికొనుట లొంగిపోతి నని తెల్పుటకు చిహ్నము. అపరాధము నొప్పుకొనుటకుచిహ్నమని భావము.

తృణశిష్టకుల గోత్రము-తృకశిష్ట చూ.

తృణాగ్నిన్యాయము— గడ్డి కగ్ని యతివేగముగ నంటుకొనును. అతిత్వరితముగ మండును. శీఘ్రముగనే యాఱిపోవును.

తృణారణి మణి న్యాయము — తృణము, అరణి, మణి ఈమూడును నగ్నిని బుట్టించుసాధనము లని చెప్పఁబడినవి. అగ్నియంతయు నొకటియే యైనను తృణాగ్ని, అరణ్యాగ్ని, మణ్యాగ్ని (అనఁగా సూర్యకిరణములు) మణులు (లెన్సుఅద్దము) మొదలగువాటిగుండా పడి క్రిందివస్తువులు కాలుటవలనఁ గల్గిన యగ్నియు క్రతువులందు వేర్వేఱుగ నుపయోగించు నని చెప్పఁబడినది.

తృతీయతాళము — తాళములుచూ.

తృప్తిఘ్నవర్గము — ఆయుర్వేదవైద్యశాస్త్రమున ౧ శొంఠి, ౨ చిత్రమూలము, ౩ శేవ్యము, ౪ విడంగములు, ౫ చాగ, ౬ తిప్ప

తీఁగె, ౭ వస, ౮ తుంగముస్తలు, ౯ పిప్పళ్లు, ౧౦ చేదుపొట్ల యీపదింటికి పేరు.

తూటికూర--లా. Pistia Stratiotes. సం. కుంభికా, కుంభీ, వారిపర్ణీ, కొందఱు జలవల్కలకి అని యనిరి. తూటికూర నీటివారను తంపరలకడను కన్పించెడిని.

ఇది కుష్ఠరోగుల కనుకూలము. దురదలపై మంచిపనిచేయును. ఇంచుక వాతముచేసి అగ్నిమాంద్యము, నీరసము గల్గించు నందురు.

తూనిక బరువు అంగడులనుండి తెచ్చిన ప్రతిపదార్థమును తూఁచియమ్ముదురు. పదార్థపు తూనిక యన దానియందలి పదార్థ భారముం దూఁచుట యగును. ఇందలి నిజ తత్త్వము విచారింతుముగాక. భూమి ప్రతివస్తువును తనవైపున కాకర్షించుకొనుచుండు శక్తికి Gravity అనిపేరు. దానిపద్ధతిమేరకుభూమిపై బడకుండ ఆ గ్రావిటీశక్తి నెదిర్చి త్రాసునం దొకపదార్థమును నిలుపుటకు తూఁచుట యని పేరు. త్రాసనంబను నొకయంత్రిమూలమున నట్లుకొంతసేపు మన మాపదార్థములను గ్రావిటీ శక్తి నెదిరింపఁ జేయగల్గినను, త్రాసునుండి తొలఁగఁగనే తిరుగ మామూలుపద్ధతిక లోఁబడుచుండును.

తూచువస్తువుయొక్క శరీరభారమే తూనిక యందు లెక్కకు వచ్చునుగాని దానికి గల్గించిన శీతోష్ణములు గాని, సూదంటురాయి సంబంధముగాని దానితూనికయందు భేదముం గల్గింపనేరవు. దానిశరీరము క్షీణించిన తగ్గుటయు, నెక్కువభారమైన హెచ్చుటయుసంభవించెడిని. సూదిని Magnatise చేసినయెడల దాని బరువునకు పదిరెట్లధికమైన బరువు నది యెత్త గల్గుంగాని భారమునం దెక్కువ కానేరదు.

తూనిచెట్టు- నందివృక్షము చూడుఁడు.

తూరీఁగలు—ఈఁగలు చూడుఁడు.

తూర్ణకర్ణి గోత్రము—భరద్వాజ ఉపగణము చూడుఁడు.

తూర్పుఆఫ్రికా— తూర్పు ఆఫ్రికా సముద్రతీరము లిసుకగాగాని, బురదనేలలుగాఁగాని యుండి పల్లముగా నుండును. లోపలి భాగము పీఠభూమియై పర్వతములచేఁ జుట్టంబడి యుండును. కొన్ని పర్వతశిఖరములందు మంచెప్పుడును కరఁగక నిలిచి యుండునంత యెత్తు కలవి. అందే సరస్సులుగల ప్రదేశ మొకటి యున్నది. ప్రధాననది యగుజాంబీసీనది పూర్వవాహినియై మొజాంబిక్కానలులో సంగమించును. షైరునది న్యాససరస్సునందు జన్మించి జాంబీసీ నదియందు ఉపనదిగాఁ గలసిపోవుచున్నది. ఈ ప్రదేశమున నేనుఁగుదంతము లడవులందేనుఁగులనుండి దొరకుచున్నవి. భోజనపదార్థము లంతగాఁగలవు. సువాసనద్రవ్యములు, బంకదినుసులు, నూనెలు, ఇటనుండి విదేశములకుఁ బంపంబడుచున్నవి. వర్తకులుగ సాహెబ్బులు, భారతదేశపు గుజరాతీలు సధిక సంఖ్యాకులు గలరు. బానిసలవర్తక మిట సధికముగ నుండెనుగాని యిప్పు డాగిపోయి జరుగుటలేదు. దేశమున బాటలు లేమిని వర్తకపుసరకులను మనుష్యులే మోసికొని నడిచిపోవుచుందురు. త్సెత్సీ యనుఈఁగలు జంతువులను గఱచుటంజేసి యవి చచ్చిపోవును. కాన దేశమున గుఱ్ఱములు, పశువులు (నెమ్ము) కానరావు. ప్రజలు బంటూజాతులవా రధికముగ నున్నారు. వారు చాలయజ్ఞానులు,మూర్ఖులు నైయున్నారు. ఈ దేశము ౮ భాగములై యున్నది. పోర్చుగీసు సెటల్మెంట్సు, జర్మను తూర్పుఆఫ్రికా, జాంజిబార్ టెరిటరీ, బ్రిటిషు తూర్పుఆఫ్రికా, ఉగండా, ఇటాలియన్ సోమలీలాండు, బ్రిటిషు సోమలీలాండు, ఇటాలియన్ ప్రొటెక్టరేటు.

తూర్పుకాఁపులు తెలగాలు చూ.

తూర్పుగోదావరిజిల్లా — తొల్లింటి గోదావరిజిల్లాలోని తూర్పుభాగ మొక ప్రత్యేక జిల్లాగాఁ జేయఁ బడినది. ఆంధ్రదేశమున మదరాసు రాజధానియం దున్నది. కాకినాడ గొప్ప రేవుపట్టణము, కలక్టరుండుతావు. విశేషవర్తకస్థానము. రాజమహేంద్రవరము న్యాయస్థానము లుండుతావు. గోదావరీతీర మగుట పడవలపై వర్తకము, కలపవర్తకము విశేషముగఁ గలదు. బట్టలనేతపని కొంత నఱకుఁ గలదు. తుని వర్తకస్థానము. అమలాపురము, రాజోలు, రామచంద్రపురము, పెద్దాపురము ఇతరపట్టణములు. పిఠాపురము పెద్ద జమీందారీస్థానము. అంబాజీపేట వర్తకస్థానము. యానాము ఫ్రెంచివారిది. కోనసీమ యీమండలములోనిది. (కోనసీమ చూడుఁడు).

తూర్పునాఁటిశ్రీవైష్ణవులు— ఆంధ్రబ్రాహ్మణులు చూడుఁడు.

తూర్పుమాళవ— అవంతిదేశముచూ.

తూర్పురూమేలియా స్టేటు— ఇది బాల్కన్‌స్టేట్సులో నొకటి. టర్కీ ఇనే యూరపు నకులోఁబడి యొకక్రిస్తవుండై నేషనల్ ఎసంబ్లీచే నెన్నుకొనఁబడిన భూపతిక్రింద స్వతంత్రపరిపాలన మనుభవించు చుండుటకు బెర్లిన్ ట్రీటీయం దేర్పఱుపంబడి బల్గేరియాస్టేటుతోఁ గల్పంబడి స్వపరిపాలన నెఱపుకొనుచు టర్కీ ప్రభుత్వమునకు లోఁబడియున్నది. (టర్కీదేశముచూ. ఐరోపాఖండము చూ.) ఫిలిప్పోపోలిస్ పురము రాజధాని. ఇది Phip of Macedonia వారిపే రిడఁబడిన పురము.

తూలాపరీక్షాపౌర్ణమి — పుష్య శుద్ధ పౌర్ణమి. దీనిని తూలా (దూది) పౌర్ణమి యనుట గలదు. దూదిపింజల నారుబైట నుంచి, రాత్రి దానియం దాకర్షింపంబడి చేరుకొనిన మంచు బిందువులం బరీక్షించి కాలగతి నెఱుంగుదినము. (పండుగలు చూ.)

తెక్కలిచెట్టు—దీనికి తక్కేటిచెట్టనియు, తక్కెడిచెట్టనియుంగూడ బేర్లు వాడుకయం దున్నవి. సంస్కృతముపేరులు సరిగాఁ దెలియవు. కొందఱు అగ్నిమంథః, కర్ణికః, గనికారికః, తర్కారిః, వైజయంతికః అనిరి. కాని యవి నెల్లిచెట్టు పేరులు. దీనికి వర్తింపవు.

దీని వేఱు, ఆకులరసము, లేక (రెంటి) కషాయము వేఁడి చేసి విరేచనముం గల్గించి అగ్నిమాంద్యము, మలబద్ధము, వాతదోషము, శ్లేష్మము, శోషల నడంచు ననియు, దీని యాకు తలకు వేసికట్టిన శిరోవాతములు, శిరస్సునందు పోటు హరించు ననియుం జెప్పఁబడినది. రక్తపైత్త్యముం గూడ శమింపఁ జేయుగుణ మాకునందుఁ గల దందురు.

తెగించి వెన్కకుబోవుటా తెగింపునకు ఫలితం?—ఆంధ్రలోకోక్తి. తెగించి నచో ముందున కరుగుటగాని, వెనుకకుబోవుట జరుగ దనిభావము.

తెగువ దేవేంద్రపదవివంటిది — ఆంధ్రలోకోక్తి,

తెద్దుండగ చెయ్యి కాల్చుకొన్నట్లు- ఆంధ్రలోకోక్తి.

తెనాలి అన్నయకవి- ఆం లలో మధ్యకవులందుఁ బరిగణింపఁబడినవాఁడు. శైవుఁడగు నియోగి బ్రాహ్మణుఁడు. తండ్రిపేరు రామయ్య.

ఈకవి శ్రీకృష్ణరాయసార్వభౌముని యల్లుండగు రామరాజు పెద్దతండ్రికి ముమ్మనుమఁడును రామరాజుమంత్రియునగుపులిజాలసోమామాత్యున కాశ్రితుఁడుగ నుండి సుదక్షిణా

పరిణయ మను ప్రబంధము రచించి సోమామాత్యునకుం గృతి యిచ్చెను. (ఆర్వీటిబుక్కరాజువంశావళి చూ.) కృతిభర్తకుం బ్రభువగు రామరాజు కందాళ శ్రీరంగాచార్యులశిష్యుఁడై రామానుజీయ వైష్ణవమతదీక్ష నందినవాఁడు. కాన ఆయనకాలము క్రీ.శ. ౧౫౪౦ ప్రాంతము గానోపు. కవియు నాకాలమువాఁడై యుండవలయును.

తెనాలి రామకృష్ణకవి—ఆంధ్రకవులలో మధ్యకవులందు పరిగణింపఁబడినవాఁడు. ఈతని తెన్నేటి రామకృష్ణకవి యనియు, తెనాలిరామలింగ మనియు, ననేకరీతుల వాడుకలు గలవు. ఇంటిపేరు ఈశ్వరిప్రగ్గడవారు. తలిదండ్రులు బాల్యముననే మరణింప మేనమామకడ తెనాలి యందు (గుంటూరు మండలము) బాల్యమునం దుండుటంజేసి తెనాలి యింటిపేరుగనై యీశ్వరప్రగ్గడ పేరు మాసిపోయె నఁట. ఈతనిపేరు తొలుత రామలింగ మనియుండె నఁట, గాని పిదప విష్ణుభక్తుండై రామానుజీయ వైష్ణవమత దీక్షను తిరుమల తాతాచార్య దేశికునివలనఁ బొంది తనపేరు రామకృష్ణుఁ డని మార్చుకొనె ననియుం బలమగు ప్రసిద్ధి కలదు. నియోగి. యాజ్ఞవల్క్యబ్రాహ్మణుఁ డనియు, కౌండిన్యస గోత్రుఁడనియు, తండ్రిపేరు రామయ్యయనియు, తల్లిపేరు లక్ష్మమ్మ యనియు, నీతఁడు తెనాల్యగ్రహార నిర్ణేత యనియు, పాండురంగ మాహాత్మ్యమునఁ జెప్పఁబడియున్నది.

ఈతఁడు వికటకవి యని చెప్పఁచు ననేకకథ లీతనింగూర్చి చెప్పఁబడినవి కలవు గాని యవి మాకప్రస్తుతములు. ఈతఁడు రచించినవి పాండురంగమాహాత్మ్యము, ఘటికాచల మాహాత్మ్యము మొదలగు గ్రంథములు కొన్ని గలవు.

తెనుఁగు లిపి (తెలుఁగు లిపి)— తెలుఁగులిపి చూడుఁడు.

తెర్మొ డైనామిక్సు (Thermo Dynamics)—జర్మనుభాషయందు Thermo అనిన వేఁడి యనియు, Dynamics అనిన శక్తి యనియు నర్థము. శక్తి యన నిట Energy అని యర్థము గ్రహింపవలయును.

ఇది పాశ్చాత్యకల. వేఁడియొక్క Energy చేత పనిచేయించువిధానముం దెల్పుకల. ఇది రెండుభాగములుగ నుండును. చేయించుచున్న పనియొక్క ప్రతియూనిట్ (Unit)నకు నెంత పరిమితిగల వేఁడి వ్యయ మగుచున్నదో దాని నెఱుంగువిధాన మొకభాగమును, అందుకు విపర్యయముగ నెంతెంతపని నడుచుకాలమున నెంతెంత వేఁడి పుట్టుచున్నదో దాని నెఱుంగు విధాన మొకభాగమును నైయున్నవి.

రెండవ భాగమున Higher Temperatures యందు ఒక Body నుండి, వేఱొక బాడీకి వేఁడిని నడుపు టసాధ్య మనియు, Purely self acting machine ఈ పనిని చేయదనియు చెప్పఁబడినది. ఇందువలన వేఁడి యెల్లప్పుడును High temperatures నుండి Low temperatures నకు దిగిపోవునని తేలుచున్నదని భావము.

తెర్మొమీటర్ల భేదము—ఇక్కాలమునకు తెర్మొమీటరులు ౧ ఫారన్హైటు తెర్మొమీటరనియు, సెంటిగ్రేడు తెర్మొమీటరనియు, రిక్యోమరుతెర్మొమీటరని మూఁడుగ నున్నవి. మూఁడును గొప్పప్రచారము నంది యున్నవియె. (శీతోష్ణములం దెల్పుయంత్రము చూడుఁడు).

ఫారన్హీటు తెర్మొ డిగ్రీలు.	సెంటిగ్రేడు తెర్మొ డిగ్రీలు.	రిక్యోమరు తెర్మొమీ. డిగ్రీలు.
212	100	80
200	93.3	74.6

ప్రాన్హీటు.	సెంటిగ్రేడు.	రిక్జోమర్.
190	87.7	70.2
180	82.2	65.7
170	76.6	61.3
160	71.25	57
150	65.5	52.4
140	60	48
130	54.4	43.5
120	48.8	39.1
110	43.3	34.6
100	37.7	30.2
95	35	28
90	32.2	25.7
85	29.4	23.5
80	26.6	21.3
75	23.8	19.1
70	21.1	16.8
65	18.3	14.6
60	15.5	12.4
55	12	10.2
50	10	8
45	7.2	5.7
40	4.4	3.5
35	1.6	1.3
32	0	0
30	-1.1	-0.8
25	-3.8	-3.1
20	-6.6	-5.3
15	-9.4	-7.5
10	-12.2	-9.7
5	-15	-12
0	-17.7	-14.2
-5	-20.5	-16.4
-10	-23.5	-18.6
-15	-26.1	-20.3
-20	-28.8	-23.1
-25	-31.6	-25.3
-30	-34.4	-27.5

పద్ధతులు:—సెంటిగ్రేడునుండి ప్రాన్హీటునకు మార్చుటకు సెంటిగ్రేడు అంకెను × 9 ÷ 5 + 32 = ప్రాన్హీటు.

ప్రాన్హీటునుండి సెంటిగ్రేడుకు మార్చుటకు ప్రాన్హీటుఅంకె — 32 × 5 ÷ 9.

సెంటిగ్రేడునుండి రిక్జోమరుకు మార్చుటకు సెంటి అంకె × 4 ÷ 5 = రిక్జోమరు.

రిక్జోమరునుండి సెంటిగ్రేడుకు మార్చుటకు రిక్జోమరుఅంకె × 5 ÷ 4 = సెంటిగ్రేడు.

రిక్జోమరునుండి ప్రాన్హీటుకు మార్చుటకు క్జోమరుఅంకె × 9 ÷ 4 + 32 = ప్రాన్హీటు.

ప్రాన్హీటునుండి రిక్జోమరుకు మార్చుటకు ప్రాన్హీటుఅంకె — 32 × 4 ÷ 9 = రిక్జోమర్.

ర్మామీటరు—శీతోష్ణములం గొలుచు యంత్రము చూడుఁడు.

తెలకపిండి—నూనె తెలగపిండి చూ.

తెలగ ప్రభువులసీమలు — ఏలూరు (పశ్చిమ గోదావరీమండలము) దీని కాదిపేరు కొలనుపుర మని కొల్లేటినుండియు, పిదప నందు పూచు తామరపూలనుండి కమలాకర మనియు పేరులుండెను. గణపవరమునకు పద్మినీపుర మని మొదటిపేరు. ఆకువీడు అనుపేరు తామరాకు నుండి కల్గెనఁట. ఈదుర్గములు తెలగప్రభువుల పాలనక్రింద నుండెనఁట. గణపవరము(పద్మినీ పురము) గూర్చి సువర్ణేశ్వర దేవాలయశాసనమునుండి తెలియుచున్నది. ఏలూరు అనుపేరు మహమ్మదీయులచే వాడుకలోనికిం దేబడినది గాఁ జెప్పఁబడినది. (తెలగాలు చూడుఁడు.)

తెలగాణ్యులు — తెలంగానా దేశస్థులనిభావము. ఇప్పు డీదేశము H.E.H. నిజాము రాష్ట్రమున నున్నది. ఆంధ్రదేశమునఁ గల తెలగాణ్యపు బ్రాహ్మణులును, తెలగా లని చెప్పఁబడు (నాయక) కులమువారును గూడ నీదేశమునుండి పేరందినవారే.

బ్రాహ్మణులం దీ తెలగాణ్యపు శాఖయందు స్మార్తులును, వైష్ణవులును గలరు. వైష్ణవులను గోల్కొండవ్యాపారు లనెదరు. వీ రటీవల బ్రహ్మపుర (గంజాం జిల్లాలోని బరంపురము) వైష్ణవులని శాఖానామము ధరించిరి. ఇంకను వీరిని తెలగాణ్యపు నియోగులని కొందరు వాడు చున్నారఁట. తెలగాలు నాయకు లనంబడుదురు. (దక్షిణమధురాపురమేలిన తిరుమలనాయకుం డీతెగకుం జెందినవాఁడే. ఇప్పు డాంధ్ర దేశమున నాయళ్ళనంబడుచున్నారు.)

తెలగాలు — తెలింగానా దేశస్థు లగుట "తెలగాలు" అని పేరందినవారు. వీ రార్య సంతతికిఁ జెందిన శూద్రకులజులు. (తెలగాణ్యులుచూడుఁడు). తొల్లింటి తెలగాలు ప్రజాసంఘమున నాయకత్వము వహించి, ప్రజలను దస్యులబారినుండి తప్పించినటుల గ్రంథాధారములు గాన్పించుచున్నవి. ఆదినుండియు తెలగాలు మానాభిమానులై మెలంగుచుండినవారు. 'రామప్రమార' యను మహనీయుఁ డగు శూరుఁడు (క్షత్రియకులము, ప్రమార క్షత్రియులు చూడుఁడు.) తెలఁగా వీరుల సైన్యబలముం గూర్చుకొని, వారి ప్రతాపమున దస్యుల నడంపఁ గల్గెను. వీరు కత్తులు, కఠారులు, బాకులు, ఈటెలు మొదలగు నాయుధములను దాల్చి, దస్యులక్రొవ్వడంచుచుఁ దమ పౌరుష నామము లాచంద్రార్కముగ నీ లోకమున నుండఁదగినట్లుఁ జేసికొనిరి, గాన తెలగాలలో నింటిపేర్లు కేవలము గ్రామనామములే గాక, శూరకత్తులవారు, ఈటెలవారు, బాకులవారు, తుపాకులవారు, కఠారులవారు మొదలగు పౌరుష నామములు పేర్లులు గానవచ్చుచున్నవి. చాళుక్య భూపతిజయసింహునిమనుమఁడు మొదటిపులికేశి అశ్వమేధయాగము జేయఁ బూని, యాగాశ్వమును విడిచినపుడు రక్షకులై వెనువెంటఁ జనిన వారు తెలగాలే. విజయోత్సాహులై వెడలుచుండిన తెలగవీరులు స్వాతంత్ర్యరాజ్యముల నేర్పఱచుకొని జయచిహ్నములుగ నక్కడక్కడ శాసనములు వ్రాయించిరి. అటి శాసనములు మధుర దేవాలయములోను మఱికొన్ని యితర స్థలములందునను నేఁటికిఁ గానవచ్చుచున్నవి. మధురలో రాజ్యముచేసిన తిరుమలనాయక నృపతియు, మంగమ్మదేవి మహారాజ్ఞియు తెలగాలు. ఈనాయకశబ్దము నాయఁడుగ మారినది. తెలగాలు నాలుగుశాఖలువారుగ నున్నారు. ౧ తెలగాలు (లేక నాయుళ్ళు) ౨ ఒంటరులు, (లేక దొరలు) ౩ బలిజెలు, ౪ కాపులు నని. తెలగా లేక నాయఁడు మొదటనుండియు పౌరుషవంతులయి యుండి యుద్ధమే తమకు ప్రధాన జీవనముగఁ బరిగణించుచుండెడివారు. తెలగాలు, బ్రిటిషుప్రభుత్వమునఁ గూడ తెలుగుపటాలములలో సిపాయీలుగఁ జేరి పనిచేయుచు నాయక్, సుబేదార్, జమాదారు, పల్లకీషుబేదారు, హావల్దార్, మేజర్, షుబేదారు, అను నధికారబిరుదముల నందుకొనుచుంట నేఁటికిని గానన గుచున్నది. మఱియుఁ దమగౌరవమును గాపాడుకొంటయం దగ్రేసరులైయున్నారు. బెంగుళూరు, గంజాం జిల్లాలలోని శ్రీకాకుళము, రాజమహేంద్రమునందలి మెఱకవీధి, ఏలూరిలోని పడమటివీధి అనఁబడుస్థలములందు వసించు తెలగాలు పౌరుషమున ఖ్యాతిం గాంచినవారు. పెద్దపెద్ద చదువులు చదివి యున్నతోద్యోగముల నొనర్చువారు తెలగాలు నాయ ళ్లనిపించుకొను

చున్నారు. కాని యిటీవల సద్యోగగౌరవము నందుచున్న ప్రతిశూద్రకులజుఁడును నాయఁడు అని పిలువఁబడుచున్నాఁడు. దీనిని చదువరులు గమనింతురు గాక. రెండవశాఖ ఒంటరి లేక దొర. ఒంటరి యనుశబ్దమునకు అసహాయశూరుఁడైన బంటు అని యర్థము. ఒంటరులు నేటికిని మిక్కిలి పౌరుషవంతులుగనున్నారు. మానమును గాపాడుకొనుటకై ప్రాణము నయినఁ గోల్పోవ నొంటరి సిద్ధపడును. ఎల్లవేళలందును తమ మొలలందు శూరకత్తులను దాల్చియుందురు. వీరిస్త్రీలయందు ఘోషాచారము గలదు. గంజాముజిల్లాలోని పర్లాకిమిడీలోను, బొబ్బిలిలోను 'దొరలు' అని పిలువఁబడువారీయొంటరులే. పూర్వపురాజులు వీరికి శాశ్వతపుహక్కుగలిగియుండునట్లుగ ఇనాముభూముల నొసంగియుండిరి. విశాఖపట్టణముజిల్లాలోని అనకాపల్లి, కశింకోట, వడ్డాది, మింది, కొండ్రము, కుంచాంగి అను గ్రామములందును, తూర్పు గోదావరి జిల్లాలో కాకినాడకు సమీపములో నుండిన పనసపాడు, తిమ్మాపురము, చిత్రాడ, సర్పవరము మున్నగుగ్రామములందును ఒంటరులు కానవచ్చుచున్నారు. వీరికి ప్రధానజీవనాధారమిపుడు వ్యవసాయమే. బలిజెలు సాధారణముగ వర్తకము, వ్యవసాయములపై నాధారపడియుందురు. వీరిలో వివిధశాఖలవారున్నారు. వారివారి వృత్తులనుబట్టి ఆయా శాఖ లేర్పడినవి. తెలగబలిజెలు, గాజులబలిజెలు, ఓడబలిజెలు, దూది బలిజెలు, పెరికి బలిజెలు మొదలయినవి వీరిశాఖల కుదాహరణములు. బలిజెలలో స్త్రీలు తమవంశగౌరవము చెడకుండఁగ నుండునట్టి కట్టుబాట్లతోఁ బ్రవర్తింతురు. వీరియందు ఘోషా లేదు. ఈబలిజెలు తూర్పుగోదావరిజిల్లాలోని అమలాపురము, కాకినాడ మున్నగుప్రాంతములందును, గుంటూరుజిల్లాలోని ఒంగోలుతాలూకాలోను, నెల్లూరిజిల్లాలోని కందుకూరు, కనిగిరి మున్నగుప్రాంతములందును, తిరుపతి, మదరాసు మొదలగు స్థలములలోను, కన్నడదేశములోను గావవచ్చుచున్నారు. ఈంద్ర లేక యీడిగ అని పిలువఁబడు కులజు లిటీవల సెట్టిబలిజెలు అనుపేరు పెట్టుకొని యున్నారు. కాని వీరలలో వీరికెట్టి సంబంధమును లేదు. 'కాపు' అనుశబ్దమునకు కాచి రక్షించువాఁడు అని యర్థము. నాయఁకుఁడే తనయండ జేరినవారిని కాచి రక్షించినవాఁడు కాపు. ఇప్పటికి నీగ్రామనాయకుని 'పెద్దకాపు' అని పిలుచుట వాడుకయై యున్నది. కాపులలో రెండు తెగలవారున్నారు. (1) మానాటికాపులు, (2) తూర్పుకాపులు అని వీరికి ఆచారమర్యాదలందు భేదము గన్పట్టెడిని. మానాటికాపులలో స్త్రీలు ఇల్లు విడిచి సంచరింపరు. తూర్పుకాపులట్టి నియమమును బాటింపకపోవుటయుం గలదు. మఱియు వీరియందు మారుమనువులు కలవు. మానాటికాపుల కట్టివి లేవు. తూర్పుకాపులు మానాటికాపులయిండ్లలో భోజనములు చేయుదురు. మానాటికాపులు తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో నధికముగను, విశాఖపట్టణము, గంజాం, కృష్ణా, గుంటూరు మొదలగు జిల్లాలలో నల్పముగను కానవచ్చుచున్నారు. తెలగజాతిలో శివమతస్థులును, వైష్ణవ సాంప్రదాయమునకుం జెందినవారును గూడ నున్నారు.

తెలగాల కులోత్పత్తింగూర్చిన పూర్వపుగాధ బలిజవంశపురాణమను గ్రంథమున నిటులం జెప్పంబడినది. వీరు చంద్రవంశపువారగు క్షత్రియులందు సుతపుండనువానికి బలులనేకము లర్పించుకతన నొకసుతుండుగల్గెను. వానికి 'బలి' యనినామమిడిరఁట. వానికిదీర్ఘతముఁడను ఋషిప్రసాదమువలన ఆంధ్రుండను సుతుండు

గల్గెనట. ఆతనిసంతతివారగుట వీ రాంధ్రులనఁ బడిరట. ఇంకను ఆంధ్రునిసోదరులగు అంగుఁడు వంగుఁడు, కళింగుఁడు, సింహాలుఁడు, పుండ్రుఁ డును గూడ బలిసంతతివా రగుట బలిజ లనం బడిరఁట. ఆంధ్రుండును బలిజలలోనివాఁడే.

ఆంధ్రదేశమున తెలగా లనంబడువారు 'రావు' అనెడి బిరుదనామము గలవారు. వీరిని తెలుఁగు వెలమలనియు వాడుచుండిరట. వీరు ఆంధ్రకర్నాటక సామ్రాజ్యాధిపతులతో సంబంధబాంధవ్యములు కలవార మని యనుచున్నారు. వీరికింగల రావుశబ్దము రాజశబ్దముయొక్క అపభ్రంశ రూప మని యందురు. నాయఁడు అనునది నాయకశబ్దముయొక్క క్లుప్తపరుపఁబడిన రూపముగ విదితమగుచునే యున్నది. వీరికింకను గౌరవులనెడిబిరుదనామము వాడుకయందుండినదందురు. ఈబలిజవారియందు కోటబలిజవారనియు పేటబలిజవారనియు నిరుతెగలు గలవు. కోట యనిన విజయనగరపుకోటసంబంధులు. పేటవారు ఆసామ్రాజ్యరాజ్యమునందుండిన బలిజకుటుంబములవారు.

బలిజవారికి దేశబలిజవా రనియు వాడుక యుండెనట. వారిలో నాయనివారు, సెట్టివారు, రౌతువారు, రాజువారు, రావువారు, వజీరువారు ననంబడు నింటిపేర్లుగలవారుగ నుండిరి. వారియందు రాజబంధు, మహాబంధు, గోష్ఠిబంధు, మహాబంధువు లని నాల్గుతెగలుగ నైరి. వీరింగూర్చి శ్రీ విజయరంగ చొక్కభూపాలుఁడను మహారాజు శ్రీరంగమున రంగనాధస్వామి సన్నిధిని నాల్గు ప్రకటనముల నేకకాలముననే గావించెనని చెప్పంబడినది.

ఆదిని బలిజలు వేయియిండ్లవా రుండిరని ఇప్పుడు మూడువందలుమాత్ర మున్నా రందురు. దక్షిణదేశములందు పలుతావుల నీ బలిజలు వేర్వేరు ఇంటిపేర్లతో, వేర్వేరు భేదశాఖలుగ నైయున్నారఁట.

తా మాదిబలిజవారై యుండినటుల చెప్పుకొను తెలగాలయందు ఆదిని కాశ్యప, భరద్వాజ, అత్రి, ఆంగీరస, మరీచి యను నైదు గోత్రము లుండెనని తెలిసెడిని. ఇక్కాలమున పరిశీలింప ౧ చలమగోత్రము, ౨ జనకల, ౩ దశరధ, ౪ ఓడపాల, ౫ కాశి, ౬ సెట్ల, ౭ మల్లెల, ౮ అక్షింతల, ౯ పైడిపాల, ౧౦ ముదుగల,(బహుశః ముద్దల)౧౧ పుష్పాల, ౧౨ గంధము, ౧౩ యోరసాల, ౧౪ జడపాల, ౧౫ మత్స్య, ౧౬ కూర్మ, ౧౭ వరాహ, ౧౮ నారసింహ, ౧౯ మహీపతి గోత్రములు గానవచ్చెడిని. ఇంకను కొన్ని యుండవచ్చునని తలంపంబడుచున్నది. రాచపాలగోత్రజులు గానవచ్చున్నారు.

బలిజవా రిరువది శాఖలవా రనియు నందు, ౧ ఒప్పనబలిజలు, ౨ కన్నడబలిజలు, ౩ కమ్మబలిజలు, ౪ కోములడిబలిజలు, ౫ ఉప్పుబలిజలు, ౬ ఖాండిబలిజలు, ౭ ఓడబలిజలు, ౮ గాజులబలిజలు, ౯ గొల్లబలిజలు, ౧౦ చిత్రాల బలిజలు, ౧౧ జనపబలిజలు, ౧౨ పూరాందమల్లి, ౧౩ పెరిక, ౧౪ పేట, ౧౫ మునుకు, ౧౬ లింగబలిజలు, ౧౭ నలసబలిజలు, ౧౮ వెలమబలిజలు, ౧౯ సెట్టిబలిజలు, ౨౦ రెడ్డిబలిజలు అనువారిందరు బలిజలే యనియు నందురు, గాని, వీరియందు దేసంబంధము గానరాదు. [విజయరంగ చొక్కనాధుని కులబంధువులంగూర్చిన ప్రకటనలు చూడుఁడు. తెలుగుప్రభువుల సీమలు చూడుఁడు.]

తెలివితక్కువ ఆఁక లెక్కువ— ఆంధ్రలోకోక్తి.

తెలిసేవఱకూ బ్రహ్మవిద్య, తెలిస్తే కూసువిద్య— ఆంధ్రలోకోక్తి.

తెలుఁగు— దీనికి తెలుఁగు, తెలుంగు,

తెనుఁగు, ఆంధ్రి మనురూపాంతరములు కలవు. త్రిలింగశబ్ద వైకృతరూపము. త్రిలింగములు– శ్రీశైలము (శ్రీశైలము), కాళేశ్వరలింగము, దాక్షారామలింగము (భీమలింగము).

తెలుఁగు కన్నడ లిపులు— ఆదిని నొకటే లిపిగనుండి పిదప వేఱైన సోదరీలిపులగు తెలుఁగు కన్నడము లన్యోన్యసంబంధమే గాక మాటలందు బాంధవ్యముం గూడఁ గల్గియుంట, వీటింగూర్చి సాముదాయికముగ వివరించుటయే సమంజస మగును.

మహా రాజ్యాశోకచక్రవర్తి కాలము క్రీ. ము. ౨౭౨–౨౩౧ అని యెఱుంగుదుము. ఆనాఁటికి ప్రచారమునందున్న లిపి బ్రాహ్మి యనంబడు గిన దేవనాగరియొక్క యప్పటి మౌర్యలిపి రూపము. దానినుండి గుహాలిపి జనించెను. దానినుండి ౧చాళుక్యలిపియు, ౨ వేంగిలిపియుం గల్గెను. ఈచాళుక్య వేంగిలిపు లొకటే గుహా లిపినుండి కల్గిన సోదరీలిపులుగ నెఱుంగునది.

అందు చాళుక్యలిపినుండి ౩ పశ్చిమచాళుక్య లిపియు, వేంగిలిపినుండి ౪పూర్వచాళుక్య లిపియు, ౫ పురాతన జావాలిపియుం గల్గెను. పశ్చిమచాళుక్య పూర్వచాళుక్య లిపులు కలిసి పోయి, సంధికాలపులిపి ౬ యనంబరఁగుచు, హళెకన్నడము, ప్రాంత తెలుఁగు కలసియుండిన మిశ్రలిపిగా పరిణమించెను.

ఇట్టి మిశ్రలిపి యగు సంధికాలపులిపినుండియే ౭ హళెకన్నడ మనియు, ౮ ప్రాంత తెలుఁగనియు రెండు వేర్వేఱు లిపులు భేదతను వహించి వేఱయ్యెను. ఈ హళెకన్నడమునుండి ౯ ఇప్పటి కన్నడలిపియు, ప్రాంత తెలుఁగునుండి ౧౦ యిప్పటి తెలుఁగులిపియు నేర్పడియెను. వెనుకఁ జెప్పిన ౫ పురాతనపు జావాలిపినుండి ౧౧ ఇప్పటి జావాలిపి యేర్పడియెను. ఇది యాంధ్రి కర్ణాటక సోదరీలిపుల పరంపరగాఁ దెలిపెడిని. (దాక్షిణాత్యలిపుల వంశవృక్షము చూడుఁడు.) ఇంక వీటియందు ముఖ్యలిపులం గూర్చిన వివరణము గనుఁగొందము గాక. ఇవి యన్నియు దాక్షిణాత్యలిపు లనంబరఁగు చుండును. అన్నియు దేవనాగరి బ్రాహ్మి సంతతి లిపులే గాని వీటి భాషలు స్వతంత్రములు గను, ఒకభాషనుండి కల్గినవి కావనియు, మఱి వక మనసునం దుంచుకొనవలసియుండు నని వెనుకఁ జెప్పఁబడినదియే.

ఇట్టి తెలుఁగు కన్నడ లిపులంగూర్చి సుప్రసిద్ధపరిశీలకుండగు బర్నెల్ పండితుఁడు సైత మీలిపులకుం గలభేదముంగూర్చి వ్రాయుచు నీభేదము చాలముఖ్యముగ గమనింపఁ దగినదని పేర్కొనియుండెను. అశోకచక్రవర్తిశాసనములం దాంధ్రరాజ్యముఁ బేర్కొనం బడినది. చంద్రగుప్తమహారాజు మగధరాజ్యమును పాలించు కాలమున దానికిం బిదప నాంధ్ర శాతవాహనుల రాజ్యమే ప్రాముఖ్యమునందినదని పరిశీలకు లనుచుందురు

ఇంకను వీటింగూర్చి వేంగిలిపి, పశ్చిమ చాళుక్యలిపి, పూర్వ లేక తూర్పు చాళుక్యలిపి, సంధికాలపులిపి, తెలుఁగులిపి, చూడుఁడు. దాక్షిణాత్యలిపులు చూడుఁడు.

తెలుఁగులిపి (తెనుఁగులిపి యుని వాడుక)—క్రీ. వె. ౧౩౦౦ ప్రాంతమునుండియు మెల్లమెల్లగ (సంధికాలపు లిపినుండి) తూర్పున ప్రాంత తెలుఁగును, పశ్చిమమున హళెకన్నడ మును విడిపోవ నారంభించె ననియు, నట్లు విడి పోయి వేఱుగనైన రెండుభాషలనుండి యిప్పటి తెలుఁగును, ఇప్పటి కన్నడలిపియు నించుక తిరుగ(కాలముగడచినకొలఁది)మార్పుల నంది యేర్పడిన వనియుఁ బరిశీలనలనుండి తెలియు చున్నది. (సంధికాలపులిపి చూడుఁడు. దాక్షిణాత్యలిపులయం దీయంబడిన పరంపర చూ.)

ఇప్పటి తెలుఁగులిపి యగుటకు పూర్వపు లిపులయం దేయేమార్పులు జరిగెనో యోచించుట తెలుఁగులిపింగూర్చి యెఱుంగుట యగును. క్రీ. వె. పదునేడవ-శతాబ్దముదనుక ఏ.ఒ.అను వర్ణములకు (సంస్కృత లేక దేవనాగరిలిపి యాచారము మేరకు) హ్రస్వరూపములు తెలుఁగు లిపియందు లేకుండెను. పిదప నేర్పాటై హ్రస్వములగు ఎ. ఒ.లకు పైనఁగల పొల్లులు లోపింప జేయఁబడినవి.

ప్రాఁత తెలుఁగు, హళకన్నడము, వేఱైన పిదప కన్నడపద్ధతిమేరకు "త" అక్షరమున కెడమవైపున సున్న లేక ఒక్క కుడివైపుననే సున్న వ్రాయంబడుచుండెడిది. అనఁగా నుభయలిపులం దొకేరీతి నుండునది. పిదపమార్పుగ తెలుఁగునందు కుడియెడములందు సున్నలు వ్రాయబడుచు నిక్కాలపు "త" యైనది.

వేఁగిలిపియందు "ప" అక్షరమునకు తెల్లకై గుడి యిచ్చినటుల వ్రాసిన "ఫ" యగుచుండినది. పశ్చిమచాళుక్యలిపియందుఁ గూడ నిట్లే యుండినది. పిదపఁ బదియవ శతాబ్దమునందు తూర్పుచాళుక్యలిపియం దీయొత్తు "ప" అక్షరమునకు కుడితట్టు గీటుగ నుండెఁ గానసగును. పిమ్మట నదియును మార్పునంది నడుమకుఁ దేఁబడి దానికిస్సుగీత హంసపాదమువలె వ్రాయబడుచుండినది. ఇట్లు క్రీ. వె. ౧౦-౧౧ శతాబ్దములందుండినటుల గానసగును. నన్నయభట్టులనే ఫకారమును లిఖించియుండనోపు. పిమ్మట తిక్కనసోమయాజినాఁటి కది మాఱి యిప్పటి వలె "ఫ" (ఒత్తు) ఫకారము వ్రాయంబడి యటులనే నిలిచి యున్నది.

మునుపటి లిపులందు చ కారమునకును ధకారమునకును తలకట్టు గానరాదు. ఇప్పటిలిపియం దేర్పడి యున్నది.

మునుపటిలిపులందు భ అక్షర మిప్పటి దేవనాగరి ల కారము క్రింది కొంతపోలిక యుండినది. ఇప్పటి తెలుఁగులిపియందు బ కారమునకుఁ గ్రింద ఒత్తు, పైని తలకట్టుతో భ అగుచున్నది.

మునుపటి లిపులందు కన్నడపద్ధతిమేరకు ళ అక్షరము కన్నడలిపికి వలె వ్రాయంబడుచుండినది. ఇప్పు డిచ్చుట వ్రాయం దిటులనుంటఁ గానసగును. నెల్లూరుసీమ నెటులనో యది యందముగ నిప్పటి యచ్చుకి వలె నుండిన దఁట. అచ్చుకూటములు నాఁటిని పోతపోయువారు నెల్లూరు సీమవిధానము నవలంబించిరఁట. అది యాదిగ అచ్చుకు ప్రియ ముందనాఁగిన దఁట.

సంధికాలపు లిపియందు తెలుఁగు, కన్నడములు కలిసియుండి వేఱైనపిదప హళకన్నడము లిపియందు శకట రేఫము బిందు (లేక సాదా) రేఫము రెండుంగఁ గానసగుచు వ్రాయఁబడుచుండెను. ఈపద్ధతి ప్రాఁత తెలుఁగు లిపికి గూడ ప్రాఁకి సంస్కృత శాసనములందు పైఁడినుఱ్ఱి కొనకలగు గ్రామముల పేరులు వ్రాయవలసి వచ్చినపుడెల్ల, కడనుండు రేఫము ఱ్ఱియను శకటరేఫ ద్విత్వము వ్రాయుచుండిరి. ఇత్తెఱఁగు రేఫద్వయముఁ బలుక్క ముండెడిదని భావము. ఇటుల శాసన లిపియందు ప్రవేశించిన శకటరేఫరూపము క్రమముగ పండితుల వ్రాతలందు తద్భవములందలి రేఫమును సహా త్రోసి స్వాతంత్ర్యాసమును తానాక్రమించునంతటిబలము గలదిగఁ గూడ నయ్యెను. కాఱియ (కారికాశబ్దము), పెఱ (పరశబ్దము), గోఱజము (గోరోచనశబ్దము), ఱకిక (క్షీరిక శబ్దము)లు నిత్తెఱఁగు నుదాహరణీయములు. ఇప్పటి తెలుఁగు లిపియందు శకటరేఫోపయోగమే తగ్గియుంట గానసగును.

శ-అక్షరము రూపు మాఱిపోయినది. (అనుస్వారము తెలుఁగు కన్నడ లిపులు, దాక్షిణాత్య లిపులు, భరతదేశపు లిపులు- లిపి చూడుఁడు).

తెల్లపోవుట—ఒకఁడొనర్చిన తప్పుపనిని సాదృశ్యముగా వెల్లడియగునట్లు వాని నడుగుట గల్గుతఱి నాత ప్పొనర్చిన యాతని ముఖము తెల్లవాఱును. ఇది విన్నదనము (చిన్నతనము) మనమునఁ బెనఁగొనుటకు లక్షణము. దీనినే తెల్లఁబోయె నందురు. మనస్సునందుఁ గల్గిన భయమునకు, సిగ్గునకు నిది లక్షణమైయుండును.

ముఖముసందలి చర్మము శరీరపుచర్మమున కన్న పలుచనిది గాన దుఃఖమున రక్తధాతువులు సరియైన స్థితియందు స్ఫురించు చుండును. సిగ్గుతోఁగూడిన భయము, విన్నదనము, మనస్సునకుం గల్గుతఱి హృదయముయొక్క, మేధస్సుయొక్క నడుమనాళములగుండా నడచు రక్తప్రసార మించుమించు నిలిచిపోవును గాన ముఖమున రక్తము తగ్గి ధాతువుండక వెలవెలపోవుట సంభవించును. దీనినే "ముఖమున కత్తివేటువేస్తే రక్తపుచుక్కలేఁ" దనియందురు.

తెల్లబంకమట్టి— బంకమట్టి చూడుఁడు.

తెలమొగము— ఆంధ్రభాషాసాంప్రదాయార్థపదము. ఇట తెల్లమొగము వైచుట యన తెలుపున కేసంబంధమును లేదు. తెల్ల శబ్దము తెల్ల (గ్రాహ్యశక్తిలేని) యనియర్థము గానోపు.

తెల్లవుల్లి— ఉల్లి చూడుఁడు.

తెహిరిపుర సంస్థానము — ఓర్ఛా సంస్థానము చూడుఁడు.

తేగడ చెట్టు—తేగడచెట్టు తెల్ల తేగడ యనియు, నెల్లతేగడ యనియు, పిల్లితేగడ యనియు మూఁడు భేదములుగఁ గన్పడెడిని. తేగడకు వైద్యోపయోగ మెక్కువ.

౧ తెల్లతేగడ-లా. Convolvulus Turpethum ఆం. Indian Jalap. సం. త్రిభంగీ, త్రిపుటకీ, త్రివృత్, త్రివృతా, సర్వానుభూతీ, సర్వాయసీ, కంపిః. తేగడ సుఖవిరేచనము గావించుగుణముకలది. వేళ్లయందుగుణమెక్కువగల్గియుండును.అష్టశూలలు, ఉబ్బసము,ఉదర రోగములు, కఫపైత్యము, క్రిమి రోగము, గుల్మలు, వాతపైత్యము, వాతదోషములు, పాండువు, శ్లేష్మముల నడంచి వేఁడి చేయును. నల్లయెల్ల తేగడలందుఁగూడ నివే గుణములు. వీట్లయందు ఆ తేగడ యనంబడు నీ తెల్లతేగడ యందు గుణ మధికమని చెప్పఁబడినది. దీనికి తుమ్మచెక్క కషాయము విఱుగుడు.

ఎఱ్ఱతేగడకు లాటిన్ భాషయందు Convolvulus Pilonus అనియు, సంస్కృతమున కులపర్ణా యనియుం బేర్లు. నల్లతేగడను పిల్లితేగడ యనియు నందురు. దీని లాటిన్ భాషాపదము Ipomaea Turpethum. సంస్కృతపుపేర్లు కృష్ణత్రివృత్, త్రిపుషా, త్రియామాయనునవి.

తేగడల కన్నిటికి సంస్కృతమున త్రిపుటీ, మాలవికా, విదలా యనునవి సామాన్య నామములు. విరేచనము గల్గించునౌషధములందు తేగడ ప్రధానద్రవ్యము.

జదశమి— ఉత్తర హిందూస్థానమున, అందు ముఖ్యముగ రాజపుత్రస్థానమునందు తేజదశమి సుప్రసిద్ధము. ఇది యా దేశములందు భాదన్శుధి దశమి యనంబడుచున్నది. భాద్రపదశుద్ధదశిమి సెప్టెంబరు (ఆంగ్ల) మాసప్రాంతముల సంభవించు చుండును. ఈ దినమున నాకాలమున రాజపుత్రస్థానపు వీరుండును, సత్యసంధుండును పరోపకారియు నగు తేజాజీ ప్రజలచే గౌరవింపం బడుచుండెడిని.

ఈ మహనీయుని యాత్మత్యాగ గౌరవము లాదేశములందు వీధిపాటలం గానము చేయంబడుచుంట సర్వసాధారణమే. ఈయన జాత్ కులస్థుఁడఁట. పాము కఱచినవారి కీమహామహి

మాన్వితునిపేరు మంత్రమై రక్షణ నొసంగు చుంట గాననగును. ఈ సందర్భమున నీతని [illegible] నెవ్వరు పూర్వోత్తరముల నమ్మినను నమ్మకున్నను నిట వివరించుట సమంజసము కాకపోదు.

పూర్వజన్మమునం దీతఁడు యాదవుఁడై యొకఋషికడ నుపదేశమంది తపం బొనరించుచు మృతినొందినవాఁ డఁట. తరువాతి జన్మమున నుత్తరదేశమునందు కిషన్గడ్ సంస్థానరాజ్యమునందు ఖూపనగరమను గ్రామమున నొకజాత్ (Jat) కుటుంబమునజన్మించెనఁట. ఆదేశమందలి యాకులాచారముమేరకు సంవత్సరము లోపుననే పానేరనుగ్రామవాసి యగు నొకజాత్ భాగ్యవంతుని సుతయగు బోడాలను బాలికకుం బరిణయమొనర్చిరి. కాని, యారెండుకుటుంబములకుండిన యంతఃకలహము లాబాంధవ్యము కొనసాగింపఁ దలంపక వదలుకొనిన ట్లయ్యెనఁట. కాన తేజాజితలిదండ్రు లావివాహముం గూర్చి యాతనికిం దెలుపకుండి రఁట. ఆతేజాజీయును పెద్దవాఁడగుచు పూర్వజన్మవాసనగా పరమేశ్వరునియందు భక్తి గలుగ ధ్యానసిద్ధాపరాయణుఁడై లిమపశువులం గాచువృత్తిం గల్గి సదా దైవచింతనచే పారవశ్యంపై యుండువాఁ డఁట. ఈయన కొకతమ్ముఁడును, అత్తవారింటఁ గాఁపుర మొనర్చుచుండిన యొకతోఁబుట్టువును గూడ నుండిరని చెప్పుదురు.

ఒకనాఁ డరణ్యావుమొగ నొకనూతియంచున గూర్చుండి పరమేశ్వరధ్యాననిష్ఠయం దుండ నొకవనిత నీటిం దోడుకొన నేతెంచి, వయస్సు వచ్చినభార్య పుట్టినింట ముక్కిపోవుచుండ నామెను వీడి యిట తపం బొనర్చుచున్నా వాయనిగర్హింప, నాతఁడు విని యచ్చెరువంది తన నాతిం జూడ నేగనెంచి యిలుసేరి తల్లి కెఱుకపఱుప, నామె వగచి చేయునది లేక ,,నీతోఁబుట్టువు నొకసారి యత్తవారింటినుండి పిలుచుకొని వచ్చి మఱి యేగు'' మన నాతఁ డట్లే తోఁబుట్టువుం గొనితెచ్చి తల్లి కప్పగించి తనభార్యం జూడ నేగెనఁట. ఇంట నెందఱు వలదని వారించినను పెడచెవిం బెట్టియు మార్గమం దెన్ని యపశకునము లెదుర్కొనినను సరకుగొనక యూ ధైర్యశాలి యగు తేజాజి యరుగసాఁగె నఁట. ఇంక నొకసంగతి నిట నుడువ వలయును. తోఁబుట్టువుం గొనితెచ్చుతఱి మైనాజాతి దారిదోపిడిగాం డ్రెదురు కాఁగా వారి నెదుర్కొని పోరి వారినాయకునిం బరిహరించి తోఁబుట్టువు నిలుచేర్చిన బలశాలి యగు తేజాజిపై మైనానాయకుఁడు పగబూని యదనుకై వేచియుండుచుండెనఁట. భార్యం జూడ నరుగుతఱి నొక యరణ్యమునఁ గాఱుచిచ్చంటుకొని కాలుచుండ నం దిఱుకుపడిన యొకనాగము విలపించుచుండ, నవసరమని తేజాజి తనదారింబోక చేతియీటె నామంటల మధ్యమునకుం జొప్పించి దాని కొనతో నాసర్పము నివ్వలకుం బడవైచి రక్షింప కృతఘ్నుయగు నాపా మా తేజాజినే కఱవ వచ్చె నఁట. అత్తఱి నలుదెసలు మంటలు గ్రమ్మి తప్పించుకొన తెఱవుగానక తేజాజి సర్పమునకు మ్రొక్కులిడి యిరువదినాలుగేండ్లనుండి చూడకుండిన తనభార్య నొకసారి కనులారఁ గాంచు వాంఛ నెఱిఁగించి, తిరిగివచ్చుతఱి బాముచేఁ గఱవఁబడఁ బ్రమాణ మొనర్ప నెట్టకేల కటకుం గతిపయదూరమున నున్న యొకపుట్టం జూపి యది తననివాసమని తెల్పి యట తన్నుం బిలువుమనియె నఁట. అట్లొప్పుకొని యౌవనవంతుండగు తేజాజి పానేరున కరిగె నఁట. కాని, యత్తవా రాతని నిరసింప ఖిన్నుండై వెఱుగంది యుండ, సాధ్వీమణి యగు భార్య (బోడాల్) తలిదండ్రుల నాతని నిరసింప వలదని యెంత ప్రాధేయపడి ప్రార్థించినను వినకుండుటచే

నాతనితోఁ జనసాఁగె నఁట. వా రామెకుఁ దమ కులాచారము మేరకు పునఃపరిణయ మొనర్తు మనిసను నామె దానిఁ బాటింప దయ్యెను.

పానేరు విడిచి మరలిన వారి కచిరకాలము ననే యరణ్యంబున వెనుకటి మైనా గోఁపిడి గాండ్రగుంపు నూటయేఁబదిమంది యెదుర్కొన నాయసహాయశూరుండు తనభార్యను రక్షించుచు నారితోఁ బోరాడి, వారినిఁ జెల్లాచెదరుగఁ దరిమెం గాని శరీర మంతయు గాయముల నయమై యెట్లో పాము చూపించిన పుట్ట కడకుం జేరి, దానిం బిలిచె నఁట. సర్పమును బయటికి కరుదేఱఁ, బతివ్రతయగు బోడాల్ తనభర్తకు బదులుగ తన్నుం గఱవుమన, నాపా మియ్యకొనక తేజాజీనే గఱతునని యుంకింప, శరీరమంతయు గాయములై యుంటఁ గాంచి యిఁక అవ నోల్లదానెను నఁట. తేజాజీ తననాలుకం జాఁచి యట గాయములు లేవనిచూపి కఱవుమన, నాపా ముట్టు గాటువేయ నావిషభరింబున నా తేజాజీ మరణింప, నాతనిభార్య బోడాల్సతి సహగమన మొనర్పఁ దలంచి చితిం బేర్చి భర్తశరీరముతోఁ దాను నందు దూఁక, నాపాము తానును వారిద్దఱితో దహింపఁబడుట కందు దూఁకి మరణించి తన శాపవిముక్తిం గాంచె నఁట.

ఇట నానాగము తొల్లింటిజన్మమున పృథ్వీరాజుకడ సర్దారుగనుండి చేసిన ద్రోహమునకై శపింపంబడి పాముగ జన్మించె ననియు, తాను మరణించుతఱి తనకు శాపవిముక్తిం గల్గించిన తేజాజీ పవిత్రనామమును మంత్రించుచు మెడకు గుడ్డపీలికం గట్టిరేని పాము కఱచిన దోష విషబాధ నివృత్తి యగునని యచటివారికిం దెల్పి శరీరము వాసి శాపవిముక్తి నందె నఁట. నేటికిని ఝూద్పూరు (యోధపుర) సంస్థానరాజ్యమున పర్బతాసరను గ్రామముకడ సీపుట్టను, పీరిశ్మశానమున నా బోడాల్సాధ్వి సహగమనమైన పవిత్రస్థలినిఁ జూపుదురు. అట తేజాజీ బోడాలుల కొఱక దేవస్థానము కలదు. అచటి మైదానమున నేఁటికిని తేజదశమి తీర్థము గూడుచుండును. ఆప్రాంత మంతటను తేజాజీనామము పాముకాటునుండి రక్షింప మంత్రమై మాహాత్మ్యముం గనఁబఱచుచున్న దందురు.

తేజోలింగములు- ద్వాదశ తేజోలింగములు చూడుఁడు.

తేనె—తేనెటీఁగలు పూవులనుండి మకరందముం జేర్చి తమ పట్టునందు గూడఁబెట్టునది తేనె. ఇది పదమూఁడువిధములుగ భరతదేశపు పూర్వకాలపు విజ్ఞానులు వివరించిరి. ఏల యన వారు తేనెయొక్క వైద్యోపయోగముల నెక్కువగఁ బరిశీలించియుండిరి. పాశ్చాత్యవిజ్ఞానుల దృష్టియందు తేన యొకటియే. మఱియు నిది భోజనపదార్థమే. ఆంగ్లమున తేనెకు Honey యనియు, ఫ్రెంచిభాషను Miel అనియు, సంస్కృతమున పుష్పరసః, పుష్పాసవః, మధు అనియు పేరులు.

తేనెతో నేయౌషధము లోనికిచ్చినను అతి వేగముగ ధాతుపుష్టి గల్గించుచు నాభిగతమైన తోడనే శరీర మంతటను ఔషధగుణమును వ్యాపింపఁజేయుగుణమును పూర్వులు కనిపెట్టి తేనె నౌషధములకు సాధారణముగ అనుపానముగ వాడుచుండిరి. మఱియు తేనెయం దనేక పుష్పముల పరిమళము గూడ కొద్దిగనో గొప్పగనో కల్గియుండుట తేనెను రుచిచూచునపుడు జిహ్వేంద్రియగోచరమగుం గాన నిది భోజన పదార్థములలో మిన్నయని చెప్పఁదగియుండును.

సామాన్యముగ తేనెయందలిగుణములు:- త్రిదోషములను హరించుట, గొప్ప విషదోషములను విఱచుట, ధాతుపుష్టిచేసి బల మొసంగుట, సన్నిపాతము, ఊపిరిగొట్టునొప్పి, నరము లబిగింపు మొదలగు బాధల ఉద్ధృతములను

శాంతింపఁ జేయుటయని చెప్పఁబడినది. పక్షవాత మువచ్చు లక్షణము లగపడుతతి తేనెఁ గొంచె మధికముగ లోని కిచ్చిన శాకుండ నాఁపునని చెప్పఁబడినది. నరములు నిస్త్రాణం జెందుతతి బలమొసంగునట్టి దింతికన్న నెక్కుడువస్తువుగాన రాదు. తేనెయు, నేయియు సమభాగములుగ గలిసిన విషమగునని జెప్పుదురు. దీనికి విరుగుడు బట్టకాల్చినమసి నీటంగల్పి లోని కిచ్చెదరు. తేనె కొద్దిగ బుచ్చుకొనిన విరేచనములు కట్టు ననియు, నధికమైన విరేచనములఁ గల్గించు నని యుఁ జెప్పఁబడినది. తేనె కాచినది త్రిదోష హర మని చెప్పఁబడినది. కాచనిది శ్లేష్మము, పైత్యము చేయు నందురు. తేనెలో పంచదారం గల్పి లోనికిచ్చిన జ్వరములుగాక తిక్కిన సమ స్త రోగముల నివారించు నని చెప్పఁబడినది. ప్రాఁతవడిన తేనెయు, ప్రాఁతనేఁయియు వేఁడి చేయును.

౧ అర్ఘ్య మను తేనె- ఇది పెద్దజాతి తేనెటీఁగలు పెట్టినది. ఇంచుక వెగటు, చేఁదు, తీపి రుచులం గల్గి పసుపుపచ్చ ధాతువుం గల్గి యుండును. త్రిదోషముల నడంచి నేత్రరోగముల నివారించి బలము గల్గించునని చెప్పఁబడినది.

౨ చాద్రిము- ఇది హిమవత్పర్వతారణ్యా ముల దొరకును. కపిలవర్ణము గల్గి యుండును. చిక్కనితేనె. మధురముగ నుండి గురుత్వము జేయును. రక్తపైత్యము, పైత్యము, క్రిమి, మేహముల నడంచునని చెప్పఁబడినది.

౩ జిద్దాళము- పెద్దజాతి తేనెటీఁగలు జిద్దాళి పుష్పములనుండి తెచ్చి చేర్చును. ఇంచుక వెగటు, తీపి రుచులం గల్గియుండును. విషముల నడంచి సర్వపైత్యములు, కుష్ఠరోగముల నడంచునని చెప్పఁబడినది.

౪ జుంటితేనె- నూతనముగపట్టిన తేనెపట్టు పిండినతేనె. వాతము జేయును. విరేచనము గల్గించి, ఊపిరిగొట్టునొప్పి నాఁపి, మెందు మేహము, దగ్గు, వగర్పు, వాంతి, అతిసారముల నివారించునని చెప్పఁబడినది. ఇది చాల మధుర ముగ నుండును.

౫ దండజము- కట్టనుపట్టిన తేనెపట్టు తేనె. తెల్లధాతువు గల్గియుండును. ఉష్ణము జేసి, వీర్య వృద్ధి బలము గల్గించి, నేత్రదృష్టిం బలపఱిచి మిక్కిలి రుచి గల్గించును.

౬ పుట్టతేనె- చీమలపుట్టయందు దిరు తేనె పుట్టతేనె. పసుపుపచ్చ ధాతువుం గల్గి తేలికగ నుండును. పిస్త్రాణము లభించును. నేత్రరోగము లకు చాలబాగుగా పనిచేయును. విషదోష మడంచి కుష్ఠరోగము నివారించి గుండెలలో మంట నివారించు ననియు, వీర్యమునకు వేఁడి చేయుననియుఁ జెప్పఁబడినది.

౭ పౌత్రికము- నల్లని తేనెటీఁగలవలన చెట్ల తొఱ్ఱలలో పెట్టు తేనెపట్టు తేనె. కాక జేసి పిరే చనము గల్గించు ననియు, విషదోష మడంచి, చర్మ, పైత్యదోషము, వాతిదోషముల నడంచు ననియు, వీర్యమునకు వేఁడి కల్గించు ననియుం జెప్పఁబడినది.

౮ పౌష్పికము- పచ్చధాతువుం గల్గియుం డును. సమధాతువుంగల్గించి, సర్పవిషదోషము నివారించునని చెప్పఁబడినది.

౯ భ్రామరము- ఇది చిన్నయీఁగలవలనఁ బెట్టఁబడిన పట్టునందలి తేనె. తెల్లధాతువుం గల్గి జిగటగ నుండునది. స్థూలశరీరుల కనుకూ లించు ననియు, కాకతత్వమువారికి గురుత్వముగ నుండి పైత్యము జేయు ననియుఁ జెప్పఁబడినది.

౧౦ మాక్షికము- మంచిగంధపు చెట్ల పూల నుండి చేర్పఁబడిన తేనె. పలుచగనుండి చేఁదు వెగటు రుచులం గల్గి పరిమళయుతమై యుం డును. విషదోషములు, వ్రణదోషములు, పాండురోగము, నేత్రరోగములు, కుష్ఠము, రాజ

యక్ష్మ, సర్వమేహములు, వాతములు, అగ్ని మాంద్యముల నివారించునని చెప్పఁబడినది. ఇది చాల శ్రేష్ఠమందురు.

౧౧ సౌవీరము- నురుగుకట్టి యుండును. శ్వాసకాసల నడంచునని చెప్పఁబడినది.

౧౨ క్షౌద్రము- పింగళవర్ణపు తేనెటీఁగలు చేర్చు తేనె. కపిలవర్ణ ధాతువుం గల్గియుండును. వీర్యమునకు చలవచేసి, బలకరముగ నుండును. గురుత్వము, అగ్నిమాంద్యము, విరేచనబద్ధము లం గల్గించును. మేహశాంతి యొనర్చి విదాహ మడంచును.

౧౩ చిన్నిపూఁదేనె- ఇది పాలపండుచెట్ల తొట్లలలో ఆపువ్వుల తేనెం జేర్చినది. గట్టిపడి పలుకులై యుండును. దీని నాంగ్లమున Crystal honey అనియెదరు. ఇది చాల విలువగల్గి యుండును. మిగుల రుచ్యమైనది. చాలయరుదు.

తేనెటీఁగలు—ఈఁగలు చూడుఁడు.

తేనె ఉన్నచోటికి ఈఁగలు తావే వస్తవి—ఆంధ్రలోకోక్తి.

తేయాకు కషాయము (Tea) — తేయాకుంగూర్చి తెలియవలసిన యంశములు పెక్కులుగలవు. అందు ముఖ్యముగఁ దెలియఁ దగినవిమూఁడు. తేయాకునందు టానిన్ (Tanin) అనుపదార్థము కలదు. దీనిని బలహీనమగు విష ముగ లెక్కింప నగును. రుచికి చేఁదుగ నుండును. మిక్కిలి పైత్యము గల్గించును. నిద్రపట్టకుండ జేయును. కొంచెము కఠినముగఁ గరఁగును. ఎఱ్ఱనిరంగు గలది. దీనిపైగా కెఫెయిన్ (Caffein) అను పదార్థమును పలుచనిపొరగా నుం డును. తేయాకుకషాయమునకుఁగల రుచినిచ్చు నది యీ కెఫెయినే. కడు తేలిక యగునదిగను నతిసులభముగ గరఁగునదిగను నుండును. ఇది దోషయుక్తము కాదు. కరఁగినచో ప్రీతిగలిన బంగారపువన్నె (Old Gold) గల్గియుండును. ఇంక నీరెంటికిం బైని ఎండి తనపొరచే నిర్బం ధించి రుచిం జెడకుండ నిర్బంధించునది ఎసెన్షి యల్ ఆయిల్ (Essential Oil). ఇది పరి మళ మొసంగునది (Flavour). బాగుగాఁ జేయఁబడినచో టీయందలి పరిమళ మిదియే. తెలియఁబడని జిడ్డు(తక్కువగాఁగల్గియుండును.)

కళపెళ మరుగుచుండునీటిని (Hot water of boiling point heat) తేయాకుపైఁ బోసితిమేని తోడనే ఎస్సెన్షియల్ ఆయి లును ఆవెంటనే కెఫిన్‌ను ఆకునుండి వదలి నీటిలో జాఱును. అట్టితతి కషాయము బంగారు రంగుగల్గి పలుచగను, రుచి, పరిమళము గలదిగ నుండి శరీరమున కారోగ్య మొసగును.

ఇంక నట్లే మఱి కొంచెమునే పాతేయాకు లను తీసివేయక నిలిపి పైన నీరుపోయుచుంటిమేని ఆతరువాయి టానిన్ (Tannin) కూడఁ గరఁగి జాఱి కషాయమున గలిసి భ్రష్టుజేయును. టానిన్ కలిసినట్టు తెలియుంగుట సులభము. కషాయము చిక్కఁబడి రంగు ఎఱ్ఱనగును. రుచి యందు చేఁదుగను, పైత్యకరముగను ఇంకను కొంతబలపడిన నజీర్తియుఁ గల్గించునది యగును.

అట్టితతి టానిన్‌యొక్క రుచియును, ఎసె న్షియల్ ఆయిల్‌యొక్క పరిమళమును బంగారు రంగును మరిగిపోవును. టీ చేయుటయందు నీ రధికపువేడిగా మరుగుచుంటయు అతిత్వరితముగ బోసి టానిన్ కరఁగుటకు సావకాశ మీయక తోడనే తేయాకు నవ్వలికిం దొలఁగించుటయు నత్యావసరములు. ఆలస్య మైనచో టీ (తేనీరు) దోషకరమే యగును.

తేయాకుచెట్టు — లా. Camellia Iheifera ఆంగ్ల. Tea Plant చీనాభాష ఛా. ఎమోయిభాష టి. ఫ్రెంచి తే. జర్మనుభాష తీ. చీనావాడుకభాషయందు టీ ఇనా ఛా.

ఈ చెట్టు ఆకులను వాట్లనుండి చేయఁబడు కషాయపానీయమును టీ యని వాడుచుందురు. తేయాకుచెట్టును Ever green shrub అనియు, Camellia జాతి యనియు వృక్షశాస్త్రవేత్తలు పోల్చిరి. న్యూజీలాండు, ఆస్ట్రేలియా ద్వీపములలో నీజాతి కేసంబంధమును గానరాని వేఱుజాతి చెట్లయాకులను ఈపేరనే పిలుచుచు వాటి కషాయమును తేయాకు కషాయమువలెనే త్రాగుచున్నారు. దానికి మత్తియొక పరు సెతమును లేదు

తేయాకుచెట్టు Thea వర్గమునకుం జెందిన Ternstroemiaceaeఅని యాంగ్లవృక్షశాస్త్రజ్ఞులు పేరిడిరి. ఆకునందు బలముగ గట్టములం బోలినకాడలును, తెల్లనిపూవులును, గోళాకారముగల మూఁడేసిగింజలుగల కాయలును గల్గిన యీవృక్షము చీనాదేశమునుండి యన్యదేశములకు వ్యాపించినదఁట.

తేయాకుచెట్లు పెరిఁగి యభివృద్ధినందుటకు చులకనగ గుల్లగనుండి యతివేగమున మెత్తని బుగ్గి కాఁదగిన భూమియు, వేఁడిగ నున్నను గాలియందు చెమ్మ గల్గియుండు వాతావరణమును, భూమియందు చెట్లవేళ్లలోఁ గాని యించుక దిగువంగూడఁగాని నీరు నిలువక ప్రవహించి యవ్వలికిం జను నీటిపాఱుదల యేర్పాటులును ...్యములు. చెట్లు మూఁడు సంవత్సరముల కందివచ్చును. లేఁతయాకులనే చేతితోఁ గోసి యెండకుఁగాని, వేఁడిగాలికిఁ గాని వాడువఱకుఁ జూపుచునుండి వాట్లను ఒత్తి ఒకచల్లని గది యందు పులియనిచ్చి తోడనే తిరుగ నొత్తి వేఁడిచూపి తడి తీసిపైచి యెంచి వేర్వేఱు రకములయాకులను వేఱుచేసి పెట్టియలందుఁజేర్చి యెగుమతికి సిద్ధపఱతురు. ఇది తేయాకు. ఇది మనదేశమందలి విధానము.

చీనాదేశమున రైతులే తమపొలములలో తేయాకు పెరువెట్టుదురట. యాంగ్ట్సీనదీజలములు ప్రవహించుసీమలం ... చక్కఁగ జరిగెడిని. ఇట Moning లేక Black Leaf Congous జాతి తేయాకును ఆకుపచ్చ తేయాకునుగూడ పైరుచేయఁబడుచున్నది. అటకుదక్షిణదిశయందున్న ఫూకియన్ రాష్ట్రమున Kaisow అనంబడు Red Leaf Congous తేయాకు పైరుచేయఁబడుచున్నది. అందు శ్రేష్ఠజాతి వూయిపర్వతములందు లభించెడిని. ఫార్మోజాద్వీపమున Formosa Oolong జాతి తేయాకును పైరుచేయుదురు. ఇది ఆకుపచ్చయాకున పసుపుపచ్చ ధాతువులంగల్గియుండును. జపాన్ దేశమున రమారమీ అంతయుఆకుపచ్చ ఆకే పైగుచు అందుఁ గొంత అమెరికాసంయుక్తరాష్ట్రముల కెగుమతి చేయఁబడుచున్నది. భరతదేశమున తేయాకుతోఁటలు పెరుఁగునవి ఆసాముదేశము, డార్జిలింగుసీమ, కచార్ పరగణా, తిరువాన్కూరురాజ్యము, డూఆర్సుపరగణా (బంగాళములోనిది), సింహళద్వీపము మొదలగునవి ముఖ్యములు. భరతదేశపు తేయాకు Thea Assamica అనంబడు మిశ్రజాతి యనంబడును. ఇది ఆసాముదేశపు తేయాకని యందురు.

తేయాకుకషాయపు వాడుక అధికమగుట దీనిపేరున నాంగ్లదేశమున టీత్రాగుపాత్రలు, టీకాచుపాత్రలు మొదలగునవన్నియు కొద్దిగనో గొప్పగనో యుండును. గులాబీ జాతులందొకజాతికి Tea sented Roses అనియుం బేరుకలదు. మనదేశపు ఉద్ధరణింబోలిన దానికి హిందీయందు చెంచా (టీ ఉద్ధరణి) యనియు, నాంగ్లమున Tea spoon అనియుం బేర్లు వాడుక నందినవి.

తేయాకుకషాయము చాల మితముగ ద్రాగవలసియుండును. అధికమైన నోరు బెరడుగట్టి,

వైస్యమును రేపి నిద్ర రాకుండఁ జేయును. మొత్తమున శీతలదేశవాసుల కనుకూల మని యు, నుష్ణదేశవాసుల కనుకూలమనియుం బరి శీలనలు వెల్లడించినవి. పెక్కు దేశములందు తేయాకు కషాయమునకు పాలును చక్కెర యుం జేర్చి త్రాగుదురు. రష్యాదేశమునఁ గొందఱు నిమ్మకాయరసము కషాయమునందుఁ గల్పి త్రాగుటయుంగూడఁ గలదు. చీనాదేశ స్థులు పెక్కండ్రు పట్టికషాయమే త్రాగుదురు. జపానీ దేశమున నటునిటు కూడ వాడుదురు.

మితముగ వాడిన శరీరమునకు తాత్కాలి కపుటుత్సాహముం గల్గించునదిగఁ జెప్పఁ బడినది.

ఇంక నీభరతదేశమున నీతేయా కుత్పత్తి యగుటంగూర్చి తెలియఁదగిన ముఖ్యాంశ ములు కొన్ని గలవు. విలియమ్. హెచ్. యూక్ గ్సుపండితుఁ డిట్లు వ్రాసియున్నాఁడు— 1780 లో హానరెబుల్ జానుకంపెనీ (ఈస్టు ఇండియా కంపెనీ) నౌకాధికారోద్యోగులు కొందఱు చీ దేశపు తేయాకుచెట్టు బీజములు దెచ్చి (కాంటన్ పురిమునుండి తిరిగివచ్చుతఱి) కలకత్తా యందలి యప్పటి గవర్నరుజనరల్ వారిన్హే స్టింగ్సుగారి కిచ్చిరి యనియు, నాతఁడు భూటాన్ దేశమునందున్న జార్జిబోయల్ గారికిని, బంగాళ దేశమున సైనికోద్యోగిగ నుండిన ల్ఫ్టినెంటు కలనల్ కిడ్డుగారికిని పంపి రనియు, కిడ్డుగారు కలకత్తా శిబ్పూరు బొటానికల్ గార్డెన్సున నాట, నవి చక్కఁగ పెరఁగ నరిలె ననియు, కిడ్డుగారికి వాటి పెంపకముంగూర్చి యేమియుం దెలియకుండె ననియు, పిదప 1788 లో సర్ జోసెఫ్ బాంక్సుగారు బీహారు, రంగపూరు, కుచిబీహారు సీమలం దీతేయాకుచెట్లు చక్కఁగ వర్ధిల్లునని సూచించె ననియు నీయన గొప్ప ప్రకృతిశాస్త్రవేత్త యనియుఁ జెప్పంబడినది.

తేరగుఱ్ఱము తంగేటిబరికె- బరి కెరువ్వ ఆంధ్రలోకోక్తి.

తేలుకు పెత్తన మిస్తే తెల్లవార్లూ అంటఁబొడిచిన దఁట- ఆంధ్రలోకోక్తి. తా నేవ్వయప్రయాసలకు పాల్పడని వ్యవ హారమునందలి పెత్తన మని భావము.

తేలు కెవ్వ రపకారము చేసిరి?— ఆంధ్రలోకోక్తి. జన్మతః దుష్టుఁ డని భావము.

తేలుమణి రాయి- లా Bezour Oriental ఇది మేక, గొఱ్ఱె, ఎద్దు, ఒంటె మొద లగు జంతువుల గర్భమున చేదుతిత్తిలో పుట్టునని వాడుక కలదు.

విషములు- అంటురోగములు నివృత్తియగు ననియు దీనిని పాముకాటుకు పైననంటించిన విషమును పీల్చుననియు మిరియముల చూర్ణ ముతోఁ లోనికిచ్చిన కలరా (విశూచి) జాడ్యము నివారణ మగుననియు నందురు.

తైకర్ణి గోత్రము—కుండినగణము చూ.

తైకాశాఖక్షత్రియులు ప్రమారశాఖ క్షత్రియులు చూడుఁడు.

తైక్షమాభకి గోత్రము — శాండిలగణ ము చూడుఁడు.

తైత్తీరియ గోత్రము — శౌనక లేక గ్రత్సమదగణము చూడుఁడు.

త్రియ గోత్రము—ఆత్రేయగణము చూడుఁడు.

తైరన్ధ గోత్రము సంకృతిఉపగణము చూడుఁడు.

తైలంగ సామవేదులు — ఆంధ్ర బ్రాహ్మణులు చూడుఁడు.

తైలగోత్రము- సంకృతిఉపగణము చూ.

తైలద్రోణి- నూటయిరువదియెనిమిది సేర్లు పట్టునట్లు కఱ్ఱతోఁ జేయఁబడిన నూనెపాత్ర.

తైలద్రోణి యనిపేరుండెడిది కాని ఇక్కాలమున వాడుకయందు లేదు.

తైలపాత్రధర న్యాయము— తొంటి కాలమున నొక కఠినశిక్ష యుండెడిదట. శిక్షితుని తలపైనూనెకుండ బెట్టి యొలుకకుండనుంచుటకును ఒలికినతిరుగ శిక్షించుటకును పద్ధతియుండెడిదట.

ఇది సన్యాసుల విధులంగూర్చి చెప్పఁబడినది. అనగా నింత నిర్దిష్టజీవనము యతులకు విధింపబడినది. దోషము పైనైన ఆశ్రమభంగ మగునని భావము. కఠినవిధుల కీన్యాయము చెప్పఁబడినది.

తైవరన్ధి గోత్రము— కౌండిన్యగణముచూ.

తైవేయగోత్రము— ఆత్రేయగణముచూ

తైషికి గోత్రము— లౌగాక్షిగణముచూ

తొండెమండలదేశము— ఇది చెన్నపట్టణము దరిని కాంచీపుర ప్రాంతసీమ సామంతదేశమై యుండెననియు చెన్నపట్టణ మీమండలములోనే యుండెననియు నందురు. ఇందలి నాయకులు (పెక్కండ్రు) సామన్తులు పోతుగారులు లేక పాలెయగారులను పేరు బరగుచు నుండువారట. మల్లికార్జునకాలమున నాలికమున తొండీరమండలమని పిలువఁబడినదీ తొండమండలమే యని వ్రాసియున్నారు. తొలుత తొండీర మండలమని సంస్కృతమున నుండినది. ఆ భాషలో తొండయిమండలమని యయ్యెనట.

తొగరుచెట్టు— లా. Marenda Umbellata. దీనిని మొలుగుచెట్టనియునంటు కలదు. దీనికట్ల వడ్రంపుపనులకుం బనికి వచ్చును. తొగరు ఆకులరసము, చెక్కరసము లేక కషాయము, లేక చూర్ణము, అజీర్ణవిరేచనములంగట్టి కఫదోషము, మేహదోషము, వ్రణములు, వాతము, సర్పరోగముల నడంచుననియు, దీనికాయలు కూరచేయనగుననియు, అది మేహదోషము, మూత్రకృచ్ఛ్రము, అగ్నిమాంద్యముల నడంచి కఫ, గుల్మ, వాత విసర్పిలపై చక్కగ బనిచేయుననియు, తొగరు పూవు స్త్రీలబుతుబద్ధమును సడలించి దేహములోని మలమూత్రములను వెడలించుననియు ఆకురసము విసర్పి మొదలగు చర్మరోగముల నివారించు గుణము గలదనియుం జెప్పఁబడినది.

తొల్లింటి విశ్వవిద్యాలయములు— బౌద్ధమతోన్నతకాలమున నాలుగు పెద్ద విశ్వవిద్యాలయము లుండినట్లు తెలియుచున్నది.

౧ నాలంద విశ్వవిద్యాలయము (నాలంద చూడుడు.) బారగాం, పాట్నాజిల్లా.

౨ తక్షశిల విశ్వవిద్యాలయము— టాక్సిలా, పంజాబు. ఇది హిందూమతానుసారధర్మపీఠము.

౩ ధనకటక విశ్వవిద్యాలయము— ఆంధ్రదేశము గుంటూరుజిల్లా.

౪ విక్రమశిలా విశ్వవిద్యాలయము— బంగాళములోని పాటణా.

౫ బనారసు (లేక వారాణసి) విశ్వవిద్యాలయము

౬ కాంచీపుర విశ్వవిద్యాలయము.

ఇంకను బనారసునుండియును విదర్భదేశములో విద్యారణ్యముని విశ్వవిద్యాలయము లుండినట్లు తెలియుచున్నది. బనారసు పీఠము బౌద్ధమత విద్యాపీఠము కాదు.

తోఁకచుక్కలు (Comets)— తోఁకచుక్కలు వినోదకరములో భయంకరములో యైన నగుంగాని ఎస్ట్రోనమీశాస్త్రమున నాటికి శరీరములకుఁ బరిగణనమే లేదు. న్యూటన్ పండితుని పరిశీలనలందు గణితశాస్త్రవిశారదుఁడగు హేలేపండితుఁడు సహాయుఁడై యుండి ధనసహాయముగూడఁ జేయుచుండెడివాఁడని చెప్పఁబడినది. అదిని తోఁకచుక్కలంగూర్చిన విజ్ఞానము చీనాదేశపు పండితులు బాగుగా నెఱింగి

యుండిరి. వారినుండియే యూరోపా దేశము లెత్తింగి యుండిరని తలంపఁబడుచున్నది. తోఁకచుక్కలందు మిాటియఱ్ఱు తునుకలు కూడుకొని యుండు ననియు, అవి యన్నియుఁ గలిసి సూర్యగ్రహముచే నొకటేరీతిగఁ దిరుగుచుండు ననియు, వాటితోఁకలు వాటిశరీరముబరువున కనుకూలింపక పలువిధములుగ నుండుటగాన ననేక వక్రగమనములం గల్గి తిరుగుచుండు ననియుఁ దలంపంబడుచున్నది. ఇంకను తోఁకచుక్కల తోఁకలపై వెలుతురుయొక్క (ఉనికి) అదుముట కొంతయు త్తేజిఁ గల్గించు ననియు, అది దానిశరీరమును పాడుచేయఁ గోర్పడు ననియుఁ బరిశీలకు లనుచున్నారు. తోఁకచుక్కల తోఁక లిప్పుడు సూర్యుఁడుండినవైపు కవ్వలగ నుండవలెని. ఇది యందలి చులకనభాగముగాన వెలుతురుయొక్క ఉనికి దీని నిట్టుంచునందురు.

ఆకసముచేసకు దుర్భిణితో పరిశీలించిన నిత్యము తోఁకచుక్కలనేకములు గన్పట్టు ననియు, కొన్ని కగపడునవి మాత్రమే లెక్కకు వచ్చుననియు నొకసుప్రసిద్ధుఁడగు నెప్ట్యునమిా శాస్త్రవేత్త నుడివియున్నాఁడు.

తోఁకచుక్కలు తిరుగుటయందు 1 Circle 2 Parabola, 3 Hyperbola, 4 Ellipse అనఁబడు నాల్గువిధములుగు Conic sections చేరియుండునని చెప్పంబడినది. (ఎక్కువపొడవు గల Ellipsces parabola యనంబడును.)

హెలెన్ కోమె ట్టనంబడు తోఁకచుక్క 2000 సంవత్సరములనుండి జీవించియున్నదనియు ఇంకను జీవించియుండు నను సూచనలు కల వనియు, నది సూర్యునికడ కేగుతతి పోఁగొట్టుకొనుచుండు శరీరమును తిరుగ వచ్చుతతిఁ జేర్చుకొనుచుంటచే నట్లు జీవించియున్న దని యుఁ జెప్పంబడినది. ఇది తిరుగ నగపడుటకు డెబ్బదినాల్గు సంవత్సరముల యాఱు నెలలుగాని, లేక డెబ్బదితొమ్మిది సంవత్సరముల యాఱు నెలలుకాని పట్టునని తేలుచున్నది.

Encke's Comet జూపిటరుగోళ సంబంధ మనియు, నిది 3¼ మొదలు 9 సంవత్సరములు జీవించు తోఁకచుక్కలలో నొకటి యనియు, నిది యిప్పుడు నశించిపోయినదే యనియుఁ జెప్పంబడినది.

Biela Brorsenఅనంబడిన రెండు తోఁకచుక్కలును ఆదిని నొకటే యైయుండి పిదప రెండుగా విడఁబడిన జోడాయనియు, జోడాగనే సంచరించుచుండి 19వ శతాబ్దాంతకాలమున నశించినవనియుఁ జెప్పంబడినది. పిదపనుగూడ వాటి Meteors కన్పించుచు నప్పప్పట గాన నగుచున్న వందురు. Andromeda కాన్స్టలేషనునుండి నసంబడు మధ్యభాగమునఁగన్పట్టు చుండు నఁట.

Holey's Cometఅనంబడు తోఁకచుక్క నెప్ట్యూనుగోళ సంబంధమని చెప్పంబడినది.

క్రీ. ము.

240 మే నెల.

163 మే నెల.

87 ఆగస్టు నెల.

12 అక్టోబరు నెల.

క్రీ. వె.

66 దీనికి సోగ్రాఫ్పైని యూదులు వేరిడి రఁట. జోసెఫస్ అనుపేరుగల యూదుఁడు(చరిత్రకారుఁడు) జెరూసలెము నందలిజోహోవామహాదేవాలయము నాశనము చేయఁబడక పూర్వ మొక సంవత్సరముగ నీతోఁకచుక్క జరూసలెం నగరముపై నగపడుచుండె నని వ్రాసియున్నాఁడు.

141 మార్చి నెల.

218 ఏప్రిల్ నెల.

క్రీ. శ.

295 ఏప్రిల్ నెల.

374 ఫిబ్రెవరి నెల.

451 జూలై చాలోన్సు వద్ద అట్టిలా సేనాని పరాజయము, ఘోరసంగరము, జన నాశము.

530 నవంబరు నెల.

607 మార్చి నెల.

684 నవంబరు నెల.

700 జూన్ నెల.

837 ఫిబ్రవరి నెల.

912 జూలై నెల.

980 సెప్టెంబరు నెల.

1066 నార్మనుల దండయాత్రకాలము నూరెం బర్గుక్రోనికలునం దిక్కాలపు ఆతుగతి, అశాంతులఁగూర్చిన వ్యాస మొకటి యున్నది

1145 ఏప్రిల్ నెల.

1222 సెప్టెంబరు నెల.

1301 అక్టోబరు నెల.

1378 నవంబరు నెల.

1456 జూన్ నెల. చాల అడావుడిగ నుండిన కాలము. టర్కులు కాన్‌స్టాంటినోపిలు నగరమును పట్టుకొని బెల్‌గ్రేడు పురమును ముట్టడించి యుండిరి. ఈ తోఁకచుక్క ఖడ్గముంబోలి పశ్చిమదిశనుండి చంద్రుని వైపు వచ్చుచున్న ట్లుండెనఁట. అట్టితోక గ్రహణముకల్గి నెలబాలునివలెCresent గ నగుపడుచుండ తురుష్కులది తమకు జయచిహ్నమని తలంచి దానిని ధ్వజ ములపై వ్రాసికొని రఁట.

1531 ఆగస్టు ఈతోఁకచుక్కయే 1607 అక్టో బరు నందునను 1682 సెప్టెంబరులోను కన్పించెనని యనెదరు.

క్రీ. శ.

1607 అక్టోబరు. ఈతోఁకచుక్క 1531 ఆగస్టు 1682 సెప్టెంబరులలోఁ గన్పించినదని యనెదరు.

1682 సెప్టెంబరు ఈతోఁకచుక్క 1531ఆగస్టు 1607 అక్టోబరులలోఁ గన్పించెనందురు.

1739 మార్చి నెల.

1811 ఇది Parabolic గానుండిన తోఁకం గల్గినదనియు, చాల పెద్దతోఁకచుక్క యనియుఁ జెప్పఁబడినది. దీని నుండియే సూర్యుని సమీపమునకుఁ బోతోఁక Parabolic గా నుండునని స్థిరపడినది.

1835 నవంబరు నెల.

1843 ఇది తిరిగి 1882లోఁ గన్పించినదందురు. రెండుకొనల చిన్నచిన్నతోఁక లుండినవి. రెండిటి కని మార్గములు, నిశ్చలకోణములు నొకే పోలిక నుండిన వఁట. ఇవి యొండొంటి సంబంధములుగ నుండినవి.

1858 జూన్ నెల దీనికి Donati's Comet అని పేరిడియున్నారు. చాల గొప్పతోఁక చుక్క. జూన్‌లో యంత్రదృశ్యమై, సెప్టెంబరులో కన్నులకగుపడి, అక్టోబరు లో చాల స్పష్టముగఁ గన్పించెను. ఇది తిరిగి వచ్చుటకు రెండువేలయేండ్లు పట్టు నని. చీనావారు క్రీ. ము. 141 లో వివరించిన తోఁకచుక్క యిదియేయను చున్నారు. దానిని Krit Zinger పండితుఁ డంగీకరించెను.

1861 ఇట్టిదేయగు తోఁకచుక్క కన్పడియెం గాని యిది విసనకఱ్ఱ యాకారమున నుండినది. జూన్ నెల 30 తేదిని దీని తోఁక భూమికిం దాఁకెనని చెప్పఁబడి నది. సూర్యునికి సమీపమఁట.

క్రీ. శ.

1866 ఇది యూరేనస్ గోళ సంబంధము. దీనికి Tempel's Comet అని పేరిడి యున్నారు. దీని Meteors పదపడ కన్పించినవఁట.

1874 దీనికి Coggiea Comet అని పేరిడిరి.

1880 ఇది జోడుతోఁకచుక్క.

188[illegible] ఇది జోడుతోఁకచుక్క 1843 Conjunction.

1887 ఇది జోడుతోఁకచుక్క.

1910 హేలియేస్ కోమెటుతోఁక భూమికిం దగిలినదని చెప్పంబడినది.

1911 సనసక్త్రయూ కాలమునఁ గన్పించెను.

కోమెట్సు చూడుఁడు. ధూమకేతువు చూ. ఎస్ట్రానొమీ చూ. జ్యోతిశ్శాస్త్రము చూ.

తోఁకద్రొక్కిన త్రాచు — ఆంధ్రలోకోక్తి. మహాహంకారి యని భావము.

తోఁకద్రొక్కినా ఊరుకుంటే బురద పాము — ఆంధ్రలోకోక్తి. శౌర్యత్వము లేనివాఁడని భావము.

తోఁకమిరియముల చెట్టు — చలవమిరియములతీఁగె చూడుడు.

తోటకాచార్యుడు (ఆనందగిరిస్వామి) ఈ మహాత్ముఁడు శ్రీశంకరాచార్యుల శిష్యుఁడు అద్వైతి (అగ్నియొక్క యవతారముగ నెన్నంబడినవారు) వీరికి ఆనందగిరి యని పేరుకలదు. వీరు సర్వదా శంకరాచార్యస్వామి కుపచారము లొనర్చుటయం దెక్కువ ప్రీతి, భక్తి, శ్రద్ధలం గల్గి యుండువారఁట. వీరు తోటకవృత్తములు రచించుటయం దధికప్రీతి కలవారగుట నెల్లరచే తోటకాచార్యులని పిలువఁబడుచుండిరఁట. కాని వీరినామ మానందగిరి యెయుండినట్లు తోఁచెడిని. ఏలయన వీరు రచించిన భగవద్గీతాభాష్యమునం దానందగిరికృతమని చెప్పఁబడినది, కాని తోటకాచార్యకృతముగఁ జెప్పఁబడి యుండలేదు. వీరిని శంకరులు తమభాష్యమునకు వార్త్తికము రచింపుమని రఁట కాని యట్టి గ్రంథము కానరాకున్నది.

తోటకులగోత్రము తుర్యాటకుల చూడుఁడు.

తోఁటకూర — ఇది భోజనపదార్థము దీనియందు పలుభేదములు కలవు. తోఁటకూరయందు ఎఱుపురంగు, తెలుపురంగు గల్గి యుండుట ప్రధానభేదములు రెండుగఁ జెప్పవలయును. ఆరెంటియందును పెద్దచెట్లు స్తంభములవలె కొమ్మలతో పైకిలేచి పెరిఁగిన జాతిని స్తంభములతోఁటకూర యనియు, వేనువలె పొట్టిగనే పెరుఁగుజాతిని పెరుఁగుతోఁటకూర లేక మొక్కతోఁటకూర యనియు, కేవలము నేలనే పాకినట్లు నేల నంటియే పెరిఁగి కోసి వేసినకొలఁది చిగుర్చుచుండెడి గుండకూరజాతిని కొయ్యతోఁటకూర యనియు, ఎఱుపు తెలుపు రెండురంగుల జాతులందునను గలవు. ఇంకను ఆకులపై వివిధవర్ణముల మచ్చలుండు భేదములు గల జాతులు పెక్కులుగలవు. కోడిజుత్తుచెట్లని పేరుగల ఎఱ్ఱనిరంగు స్తంభములజాతియు నీ తోఁటకూర తెగలోనిదే యైనను వాటిని భోజనపదార్థముగ నుపయోగింపక యలంకారవృక్షములుగ పూఁదోఁటలందు నాటి పెంచుదురు. అటులనే యెఱ్ఱజాతి కొయ్యగూరజాతులలో నొకజాతిని పూఁదోఁటలందు బాటల కిరువైపుల నలంకారార్థము హద్దుకంచెలుగ నాటుదురు.

తోఁటకూర స్తంభపు(కాడల)జాతియందెక్కువ నార లేక పీచు లోనం గల్గియుండునవి భోజనమున కసౌఖ్యకరమును, అరుచికరమును గాన వాటి ను తమజాతిగ నెంచక లోన నేచలులేని

జాతితోటకూర స్తంభముల నుత్తమజాతిగ నెం
తురు. మఱియు తోటకూరలలో నధమపుజాతి
దగు చిలుకతోఁటకూరయు, నధమాధమపు
జాతి యనంబడు ముండ్లతోఁటకూర జాతియుం
గూడఁ గలవు. ముండ్లతోఁటకూర చెట్టున ముం
డ్లుండును.

స్తంభముల తోఁటకూర మొదలు పేరుగు
తోఁటకూరవఱకు సంస్కృతమున తండులీ,
మార్షి అను నామములును, లాటిన్ భాష
యందు Amaranthus Tristies అనియును,
పేర్లు కానవచ్చుంగాని వేర్వేఱు పేరులు లేన
రావు. కొయ్యతోఁటకూరకు జీవాంతికా, ...
నాళా, ఖిల్లికా యని యనిరి. కాని యవి సర
యగుపదములు కానేరవు. చిలుకతోఁటకూరకు
సంస్కృతమున సంపద్యశాకి అని పేరుగలదు.
కోడిజుత్తుతోఁటకూర స్తంభపు జాతికి Ama-
ranthus Codatus అని లాటిను భాషయం
దునను Turks Cap అని ఆంగ్లమునను పేర్లు
తెలియనగుచున్నవి. తోఁటకూర యందలి స్తంభ
ములు మొక్కతోఁటకూరలందు చలువజేయు
గుణము కలదనియు, కొయ్యతోఁటకూర జాతు
లందు వేఁడిచేయుగుణము కలదనియుం జెప్పఁ
బడినది. చిలుకతోఁటకూరయందు త్రిదోషము
లను హరించి వేడిమినిచ్చి అగ్నిదీప్తిం గలించి
పాముఫిషము నడఁగఁజేసి స్త్రీలకు అస్వస్థ్యమును
కుసుమరోగమును, రక్తదోషమును నివారించు
నని చెప్పఁబడినది. ముండ్లతోఁటకూర భోజనా
నర్హమనియు, వాఁపులకు, ఉబ్బుజాడ్యమునకు,
కళ్ళనొప్పులకు వెచ్చఁజేసి పైనం గట్టిన బాధ
నివృత్తి యగుననియుం జెప్పఁబడినది.

తోటకూరనాఁడే చెప్పవైతివి కొడకా అని ఏడ్చినట్లు—(అనఁగా తొలుత తోఁట కూరదొంగతనముతో ప్రారంభమై పిదప కన్నపు దొంగతనమున పట్టుబడి శిక్షితుఁడైన కుమారుని గట్టికై తల్లి ఏడ్చిన ఏడుపని భావము.) ఆంధ్ర లోకోక్తి.

తోఁటపాలకూర చెట్టు— దీనిగుణాలు యంతగాఁ దెలియకున్నది. త్రిదోషములను హరించి గురుత్వము చేయునని చెప్పుదురు.

తోఁడేలును గొఱ్ఱెలమందకు కావలి పెట్టినట్లు— ఆంధ్రలోకోక్తి. స్వార్థపరాయ ణుండగు దుష్టుని కావలియుంచుట గొప్పతప్పని భావము.

తోమరదేశము — ఆసామునకు నైరృతి దిశగా గారోపర్వతసీమ లోనున్న ఉదేశమని చెప్పుచున్నారు. తోమరులు పర్విజలు. వారి పర్విశంస మత్స్యపురాణము ౧౨౦ యందుఁ గాన నయ్యెడిని.

తోమరరేఖ— పురుషసాముద్రికము చూ. స్త్రీసాముద్రికము చూడుఁడు.

తోమస్ కుక్కు అంట్సన్ సంస్థ

ఈ విదేశప్రయాణపు దినములలో నాటికా ర్యాత్రల నెఱిఁగినవారు తోమసుకుక్కు అండ్సను గారి సంస్థగూర్చి వినని వా రుండరు. ఏలయన నావికాయాత్రాసంబంధము ఈ పేరులతో సంబంధము గాని అతిప్రసిద్ధిగా చెప్పఁగో, ఈ నామ గురుతు గాదనలో మెుఱుఁగుట సమంజసము. పీ ఠాంగ్లేయులు. తోమసుగారు ఇంగ్లాండు నందలి లీసెస్టరుపు నివాసులు. మితపాన బోధ ఖారమర్చు నాసక్తిం గల్గినవారు. వర్తకవ్యాపా రపు మెళకువల జక్కఁగ నెఱిఁగిన బుద్ధిశాలి. లోగ్బరో యనుపట్టణమున నక్కాలమున నొక మితపానబోధిని మహాసభ ౧. వె. ౧౮౪౧ జూలై ఐదాఱు తేదీలయందు జరుప నిశ్చయిం పంబడి యందీతోమసుగారు పాల్గొనవలసినదిగ నుండెను.

ఆయదనున శ్రీతోమసుకుక్కుగారి కొక

చక్కని యోచన పొడకట్టెను. సీరు మితపాన బోధను కాస్త ఆంపి అనుహానసభ కరుగు మహా జనుల కట నెట్టి యసౌఖ్యములు కలుగకుండ తానుజేయు గమన, భోజన, స్నాన సౌకర్యములంగూర్చి యుపన్యసి ౧౮౪౧ మొదట బయలుదేఱ నేర్పడియెను. అరుగువలసినదూరమిరువదినాల్గు మైళ్ళే యైనను లోనటం దగిన వసతులు లేక యిక్కట్టులం బడవలసినట్లుండ థోమసుగారు తానొక ప్రత్యేకపు ఇనుపదారి బండ్లి ఏర్పాటును గుదిర్చుకొని అందు భోజన స్నానవిదాదుల కేర్పాటులను గుదిర్చి సభకు నాటి యుదయముననే అందఱితోడ దానుం గూడ నెక్కి పయనము సాగించెను. ఆపయనముతో నాయనకు గొంత యనుభవము కల్గి క్రొత్తక్రొత్త యేర్పాట్లు స్ఫురించుచుండెనట. వానికి తలకొక షిల్లింగున్నాననను, కుక్కుగారికి మంచిలాభమును కల్గెనట

క్రీ. వె. ౧౮౪౫ ఆగస్టు ౪ వదనమున నిట్టిదే యగు నొకయినుపదారి బండిని లీసెస్టరుపురము నుండి లివర్పూలునగరమునకును అటనుండి ఓడపై ఐలాఫ్‌మాన్ కోడి ఒకచుకాముతో అట నుండి తిరుగ బయలుదేఱి డబ్లినునగరమును తిరుగ విడిసి అటనుండి మరల ఆయేర్పాట్లతోనే ఉత్తరపు వేల్సుమీదుగా లీసెస్టరునకు చేరు ప్రయాణము నాయన నడపి లాభమునంది పేర్వడసెను.

క్రీ. వె. ౧౮౫౧లో లండనునగరమున జరిగిన మహాప్రదర్శనమునకు థోమసుకుక్కుగారి సంస్థ ఒకలక్ష యెఱువదియైదు వేలజనులం దీసి కొనివచ్చి తిరుగ నిలుచేర్చునంతటిదియై యభివృద్ధినందెను. అందు పెక్కండ్రు బుద్ధిశాలురు నమ్మకముగపనినడుపునుద్యోగులుండిరి. ౧౮౫౬లో ఐరోపాదేశము లన్నిటిం జుట్టివచ్చు నిట్టి వ్యాపారములం జేయుచుండిరి. ౧౮౬౪ లో థోమసుగారిసుతుండు జాన్మేసన్‌గారు తాను కల్గించుకొని ఈ సంస్థను నడుపుచు నభివృద్ధి పఱుప నారంభించి యిరువదివేలమైళ్ళ ప్రయాణమును నడిపిరట. ఇక్కాలముననే వారివోచల యేర్పాటును గావించిరట. నేటికీసంస్థ ప్రపంచమంతయు వ్యాపించియున్నది. ప్రపంచమందలి ప్రతి పెద్దపట్టణమునను వీరి ప్రతినిధులు కలరు. ఇంచుమించు నన్ని యోడలసంఘములు, నన్ని హోటేళ్లును వీరితో ననుబంధముం గల్గి యున్నవి. ప్రయాణికులకు వీరు బాంకివ్యాపారమొనర్తురు. వారిసామానుల నెక్కించుట, దింపుట, భద్రపఱచుట మొదలగు కార్యములం జక్కపఱచెదరు. ప్రయాణికు లీదేశస్థు లైనను, ఎక్కడ, ఎట్లు, ఎప్పుడు, ఏమిటి అనుప్రశ్నలకు వీరియుద్యోగులు ప్రత్యుత్తరములీయసంసిద్ధులై యుందురు. వీరియుద్యోగులం దఱకీయతు చేయ వీరపాఠశాల కలదు. ఎల్ల దేశములం గూర్చిన భూగోళము పరు వ్రాసియుంచి వలయువారలకుం దెల్పుచుందురట. వెసూవియసు శిఖరమున కెక్కు నినుపదారి వీరదని యందురు.

థోమసుకుక్కుగారిజననము ౧౮౦౮ నవంబరు ౨౨ అనియు, మృతి ౧౮౯౨ జూలై ౧౯ అనియు, నీయన సుతుండు జాన్మేసన్ కుక్కుగారు ౧౮౩౪-౧౮౯౯ కాలమువాడని యుం దెలిసెడిని.

థోయపిప్పలిచెట్టు — ఇది పిప్పలితో నేసంబంధమును గలది కాదు. ఆంగ్ల. Tallo tree యని పేరు.

దీని సమూలకషాయమునందు రాత్రులందు వచ్చుచుండు జ్వరముంగుదుర్చుగుణము కలదని చెప్పుదురు.

థోరణరేఖ—స్త్రీసాముద్రికము. చూ.

థోయ స్రావరోగము — ఆయుర్వేద

వైద్యశాస్త్రమున గుజ్జుపుకంటినుండి నీరుకారుచుండు రోగమునకు పేరు.

తొరమల్లె (రత్నము) Tourmaline- ఇది పాశ్చాత్య రత్నపరీక్షావిధానమున Precious Stones లో మధ్యజాతిగ చెప్పబడిన రత్నము. ఇం దనేకభాగములు పలువన్నెలచే ననేకధాతువులం గల్గియుండెడిని. అందు Pink green ధాతువులు కలవి కొంత విలువం గల్గియుండును. నల్లధాతువు గలది స్వాభావికముగ దొరకెడిని. ఎఱుపు, ఆకుపచ్చ ధాతువులు కలసిన ట్లుండునవి కొన్ని లభించుచున్నవి. వీని యందు Topaz వంటివలెనే Electrical-properties కొన్ని కలవని చెప్పంబడినది. వేడితగిలినతిటి నొయ్యి కాగితపుముక్క లాకర్షించును. భరత దేశపు రత్నపరీక్షయం దెక్కువగౌరవమునీనికియ్యబడ లేదు. (రత్నము రత్నములు చూ. వజ్రము చూ.)

తొలకము(తులము)--తొలకము చూ.

తొలుపరిశ్రమ (Leather Industry) చర్మపరిశ్రమ అన్నిదేశములవారికిని ఆవశ్యకమగు నొకప్రధానపరిశ్రమ. మనదేశము, చర్మము తీయుట కుపకరించు జంతుజాలము విశేషముగ నుండుటచే చర్మములు బాగుచేసి పలువిధములగు వస్తువులను తయారుచేయుట కనువగు సౌకర్యములను కలిగి యున్నది. ఇంత యవకాశ మున్నను చర్మపరిశ్రమ మనదేశము నందు ప్రథమావస్థలోనే యున్నది. ఈపరిశ్రమ కులవృత్తిగా నాచరించుటకు హిందూదేశము నందు ప్రత్యేకముగా మాదిగజాతివారు కలరు. వారైనను ఇప్పటితరదేశములందు బాగు చేయబడి రవానాచేయబడు చర్మములనే ఉపయోగించు చున్నారు. గాని నూతన పద్ధతిని శాస్త్రీయముగా చర్మములను మెత్తపఱచు (Tanning) విధానములకంతగ తెలియరు. ఇతర దేశములందు శాస్త్రజ్ఞానముగలవారు Tanning పని నవలంబించుటచే చర్మములు పట్టువలె మెత్తగా తయారగుచున్నవి.

చర్మములు Tan చేయుటకు రెండుమార్గములు కలవు. ఒకటి తంగేడుచెక్క మొదలగు నార పదార్థములచే మెత్తపఱచుట. ఇదియే హిందూదేశమునందు పూర్వమునుండియు నవలంబింపబడుచున్నది. రెండవది Chrome Tanning. ఇది యిటీవల హిందూదేశమునందును నవలంబింపబడుచున్నది. లెక్కవేసి చూడగా 1932 సంవత్సరమునకు మనదేశమునందు 32 తోళ్ళుబాగు చేయు Tanneries గలవు. వానిలో 6 మద్రాసులోను, 4 బొంబాయిలోను, 4 బెంగాలులోను, 4 సంయుక్త పరగణాలలోను, 1 పంజాబులోను నెలకొల్పబడి యుండెను. ఇవి గాక చర్మపరిశ్రమ చేయు ఫ్యాక్టరీలు మద్రాసులో 6 ను, బెంగాలులో 2ను, సంయుక్తరాష్ట్రములలో 5ను యంత్రములపై తోళ్ళు మొదలగునవి కుట్టి తయారుచేసి దేశమునందలి నానాభాగముల కెగుమతి చేయుచుండెను. కేవలము పలురకములగు పాదరక్షలు చేయుటకే గాక చర్మము సంచిపటకాలు, నీటితిత్తులు, కొలిమితిత్తులు, సూట్కేసు లనబడుపెట్టెలు తయారుచేయుట కుపకరింపబడును. ఇవి గాక Foot Ball మీంది పైపొర తోలుతోడనే చేయబడును.

ఈచర్మమునందు అడుగుల కుపకరించు చర్మము (Sole Leather), మెత్తనిచర్మము (Belting Leather) అని రెండు విధములు. సోలులెదరునందు చాలభాగము యుద్ధసంబంధములగు దుస్తుల కుపయోగింపబడును. మిగిలినది పాదరక్షలకు పనికివచ్చును. Belting Leather తయారుచేయుటలో ఎనుపోతు

చర్మము చాలవఱకు కుపయుక్తము. ఉపానములు, మోసళ్ళు మొదలగు కొన్ని ఉపకరణముల చర్మములు మృదంగములు, కంజీరలు, డోళ్ళు మొదలగు వాయిద్యవిశేషములు మూఁతలు చేయుట కుపకరించును.

తోళ్లు పదునుచేయుట--చర్మములు పదునుచేయుట చూడుఁడు.

తౌరాపరిగోత్రము—శాండిల గణము చూ.

తౌష్యకాణిగోత్రము—ఔతథ్య ఉపగణము చూడుఁడు.

తౌడుతింటూ వయ్యారమూ?— ఆంధ్రలోకోక్తి.

తౌలకేశి గోత్రము— జమదగ్నివత్స ఉపగణము చూ.

తౌలపిణ్ఠి (ద్వైమత్స్య) గోత్రము— జమదగ్నివత్స ఉపగణము చూ.

తౌలేయ గోత్రము— ఔతథ్య ఉపగణము చూడుఁడు.

త్యజతి భయ మకృతపాపః-పాపము చేయనివానికి భయమును లేదని భావము. ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి.

త్యజేదేకంకులస్యార్థేతిన్యాయము- తన కులమును రక్షించుటకై యొకని నైనను విడువవలయు నని యర్థము. కుల మొక ప్రధానమని చెప్పఁబడినదని భావము. ప్రధానమగు ధర్మముంగూర్చి కొంత యితరకష్ట మనుభవింప నైనను తప్పదని తెల్పుట కీన్యాయము వర్తించును.

త్యాగరాజు—ఈ గాయకశిఖామణి యాంధ్రుఁడు. ఏపూర్వులనాఁటి చిరకాలముననో దక్షిణదేశమున కాపురము గుదిరినకుటుంబము. నివాసము తంజాపూరుమండలమున,తిరువయ్యారనం బరఁగుగ్రామము. దీనికిం దొల్లింటిపేరు పంచనదక్షేత్రము.

త్యాగరాజుతండ్రిపేరు రామబ్రహ్మము. పంచనదక్షేత్రమున నెగల త్యాగరాజేశ్వర దేవస్థానమున మిగులభక్తిగలవాఁడు. ఆ దేవుని పేరే తనకుమారుండగు మన త్యాగరాజున కిడెను. రామబ్రహ్మమున కింకను నల్వురు సోదరులుండిరఁట. రామబ్రహ్మ మన్నదమ్ములలో కడపటివాఁడఁట. రామబ్రహ్మము తండ్రిపేరు గిరిరాజు.

బాలుఁడగు త్యాగరాజుపనీతుఁడైన తోడనే వేదాధ్యయనము చేయ మొదలిడె ననియు, నది యెక్కువగా నాతనికి రుచింపమి గొప్పభక్తుం డనియు, సంగీతవిద్వాంసుఁడనియు పేరొందిన శొంఠి వెంకటరమణయ్య యను నాయకునికడ సంగీతవిద్య నేర్వ నారంభించి, యందు పరిపూర్ణత నందెనని చెప్పఁబడినది. మఱియు నాగురుఁడు త్యాగరాజునకు రామనామమంత్ర ముపదేశించినగురుఁ డఁట. పదప నారామనామ మంత్రమును తొంబదియాఱుకోట్లు జపించి త్యాగయ్యకు శ్రీరాముఁడు ప్రసన్నుఁ డాయె నని చెప్పఁబడినది. ఇంకను నారదుం డొకతఱి నొక సన్యాసి వలె నేతెంచి, త్యాగయ కొక పొత్తము నిచ్చి చనెనఁట. అందు సంగీతసాంప్రదాయము లుండెనఁట. తద్వాదిగ నారదునే తనగురుఁ డని త్యాగరాజు తలంచుచుండె నఁట. ఇట్టికథ లెన్నియో త్యాగరాజుంగూర్చినవి కలవు.

ఈ మహనీయుఁడు నాల్గువేలవఱకు రాగములం బాడి వాటికిం బేరులిడె ననియు శ్రీమద్రామాయణమునందలి శ్లోకసంఖ్యయగు నిరువదినాల్గువేల కృతులను రచించి శ్రీరాముని నుతించె ననియు నందురు. త్యాగరాజుమతంబున సకలవిద్యావిశారదుఁ డగు శారదావిభుండును,సంగీతవిద్యాపారంగతుఁడగునారదుండును వేదవేదాంతార్థనిరూఢిం దెల్పిన వ్యాసుండును

అందఱికన్న నెక్కుడుగ శ్రీమద్రామాయణము రచించిన వాల్మీకియు మాన్యులని చెప్పఁబడినది.

ఇట శ్రీరామభక్తుండగు త్యాగరాజు మత సిద్ధాంత మేదియో స్పష్టము గాకున్నది. కాని పితృపితామహులవలె నీయనయు సద్వైతి యని తలంపఁబడుచున్నది. ఈమహనీయుఁడు కలియుగమున ౧౮౪౭ సంవత్సర పుష్యబహుళ పంచమిదినమున భౌతికశరీరమును విడిచెనఁట. ఎనుబదివత్సరములు జీవించినవాఁడఁట. పుత్రులు లేరు. స్త్రీసంతానమువలన మనుమ లుండిరఁట గాని వారివంశమును గానరా దఁట.

త్యాగరాజ మొదలియారు కవి

ఆంధ్రకవులలో నాథునికులందుఁ బరిగణింపఁబడిన వాఁడు. ద్రావిడ మొదలియారు కులస్థుఁడు. తండ్రిపేరు నారాయణ మొదలియారు. ప్రభుత్వమువారి ఇంజనీరింగుశాఖయందు ఓవర్సియరు నుద్యోగ మొనర్చినవాఁడు.

ఈతఁడు విద్వత్కల్పిత మను నామాంతరముగల సుబ్రహ్మణ్యవిజయము, ఛందోరత్నాకరము అనుగ్రంథములు రచియించెను.

త్యాగానుస్మృతి—దశదానానుస్మృతులు చూడుఁడు.

త్యాజ్యములు (వర్జ్యములు)-త్యజింపవలసినవి గాన త్యాజ్యము లనంబడెను. అనఁగా నివి విషతుల్యమగు కాలములుగాన ఇందే శుభకార్యాచరణము నొనర్పక ఈదుష్టకాలమును విసర్జింపఁ దగినదిగఁ జెప్పంబడినది. సాధారణముగ త్యాజ్యము లన పంచాంగమునందు వివరింపఁ బడుచుండు నక్షత్రత్యాజ్యము లని యెల్ల రనుకొనుచుందురు, కాని త్యాజ్యము లనేకములు గలవు.

౧. ప్రభవాది షష్టిసంవత్సరముల అంతమందు సంభవించుచుండు క్షయసంవత్సరము శుభకార్యముల కనర్హము గాన నాసంవత్సరము త్యాజ్యవత్సర మనంబడుచుండును. కశ్యపమహర్షి మతమున క్షయసంవత్సర మంతయుఁ గాకున్నను, దానియందలి కడపటి యాఱు నెలలు, అనఁగా ఆశ్వయుజ, కార్తిక, మార్గశిర, పుష్య, మాఘ, ఫాల్గుణ మాసములు శుభకార్యానర్హములై త్యాజ్యమాసము లనంబడెడిని.

ఈసందర్భమున మతాంతరములం దాంధ్రదేశమునకు కడపటి మూఁడు నెలలు మాత్రమే వర్జ్యము చెప్పంబడినది.

౨. సంవత్సరాంతవర్జ్యముసర్వసాధారణము. ప్రతిసంవత్సరమునందు కడపటి పదిహేను దినములు (అనఁగా ఫాల్గుణమాసమునందలి కృష్ణపక్షమని భావము) శుభకార్యానర్హములు గాన నది త్యాజ్యపక్ష మనంబడుచుండును. మతాంతరములందు చాంద్రమాన సౌరమాన సంవత్సరముల కడపటి మూఁడుదినములు త్యజింపవలసినదనియు బార్హస్పత్యమానసంవత్సరమునం దీత్యాజ్యము లేదనియుఁ జెప్పఁబడినది.

౩. మాసాంతత్యాజ్యము— ప్రతిమాసమునందలి కడపటి మూఁడుదినములు అనఁగా కృష్ణపక్షమందలి త్రయోదశి, చతుర్దశి,అమావాస్య (దర్శ) లు మాసత్యాజ్యములు.

మీనచైత్రము, మిథునాషాఢమును, కన్యాభాద్రపదము, ధనుఃపుష్యమును శూన్యమాసములని చెప్పంబడినవి. అనఁగా సూర్యుఁడు మీనరాశియం దుండుదనుక చైత్రమాసపుదినములును, మిథునరాశియందుండునంతవఱకు ఆషాఢమాసపు దినములును,కన్యారాశియందుండునంతవఱకు భాద్రపదమాసదినములును, శూన్యమాసతిథు లనంబడును. ఇవి శుభకార్యాచరణమున కనర్హములని చెప్పంబడినవి. ఇవియు త్యాజ్యములే.

౪. పక్షత్యాజ్యము— ప్రతిశుక్ల, కృష్ణపక్షములందలి చతుర్థి, షష్ఠి, అష్టమి, ద్వాదశి, చతుర్దశి తిథులు, పక్షచ్ఛిద్రతిథు లనంబడి

శుభకార్యాచరణమున కనర్హములుగఁ జెప్పంబడిన త్యాజ్యములు. వీటిని తిథిత్యాజ్యము లని యందురు.

౫. వారత్యాజ్యము-(లేక రాహుకాలము) ఆదివారము సూర్యోదయమాది ౨౬ ఘడియల పైనను సోమవారము మూఁడుమ్ముప్పాతిక ఘడియలపైనను మంగళవారము ౨౨ ఘటికల పదునేను విఘడియలపైనను, బుధవారము ౧౫ ఘటికలపైనను, గురువారము పదునెనిమిది ఘటికలసలువదిమైదు విఘటికలపైనను, శుక్రవారము పదునొకండు ఘటికలపైనను, శనివారము ఏడు ఘటికల పదునేను విఘటికలపైనను, రాహుకాలమనంబడువారత్యాజ్యముశుభకార్యానర్హము.

౬. నక్షత్రత్యాజ్యము- ఇది ప్రతినక్షత్రము ప్రవేశించినది మొదలు చెప్పఁబడిన ఘటికలపై త్యాజ్యఘటికలు- అనఁగా విషఘటికలు నాల్గు కల్గుచుండును. వాటియందు సమస్తశుభకార్యములు వదలవలయును. దీనినే సర్వసాధారణముగా వర్జ మనియు, త్యాజ్య మనియు నసుచున్నారు. దీనింగూర్చి ఆయా నక్షత్రములందు వివరింపం బడియున్నది చూడుఁడు.

౭. లగ్నత్యాజ్యము- ఇది సర్వమునిసమ్మతమని చెప్పంబడినది.

మేషలగ్నమునం	దాది అనఘటికయు	భుజంగత్యాజ్యము
వృషభలగ్నమునం	దాది ,,	,,
మిథున	మధ్య ,,	గృధ్రత్యాజ్యము
కర్కాటక	అంతము ,,	రాహుత్యాజ్యము
సింహ	మధ్య ,,	గృధ్ర త్యాజ్యము
కన్యా	ఆది ,,	భుజంగత్యాజ్యము
తులా	మధ్య ,,	గృధ్రత్యాజ్యము
వృశ్చిక	అంతము ,,	రాహుత్యాజ్యము
ధనుస్సు	ఆది ,,	భుజంగత్యాజ్యము
మకర	అంతము ,,	రాహుత్యాజ్యము
కుంభ	మధ్య ,,	గృధ్రత్యాజ్యము
మీన	అంతము ,,	రాహుత్యాజ్యము

ఈ త్యాజ్యకాలమున శుభకార్యాచరణ మనర్హమని చెప్పఁబడినది. మఱియు జన్మమాస, జన్మలగ్న, జన్మనక్షత్ర, జన్మవారములు వివాహానర్హము లందురు.

త్యాజ్యా దుస్తటినీ—ఒడ్డు విఱిగి పడిపోవుచున్న తావుననూ, కత్తెరయొడ్డు ఉన్న తావుననూ, నీళ్ళరేవునకు పోరాదని భావము. ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి.

త్రయత్వము (Trinity) — హిందువులందు సృష్టికైన బ్రహ్మత్వము, స్థితికైన విష్ణుత్వము, లయమునకైన రుద్రత్వము త్రయత్వమనంబడును. క్రైస్తవమతమున పరమేశ్వరుండగు తండ్రి (యెహోవా)యును, కుమారుండగు యేసుక్రీస్తు ప్రభువును, Holy Ghost (పరిశుద్ధాత్మ)యు త్రియత్వముగఁ జెప్పఁబడినది. ఈత్రియత్వ మాంగ్లమున Co-equall

in all things అని వివరింపఁబడినది.

త్రయరాశికము — ఇది గణితశాస్త్రమునందు గణించువిధానములలో నొకటి. దీని నాంగ్లేయమునందు "Rule of Three" అందురు. అనఁగా దత్తాంశములు (Data) మూటినిబట్టి నాలుగవదాని నెఱుంగఁగోరినపు డీవిధానము సులభముగా ఫలితమును గనుఁగొనుట కుపయోగింపఁబడును. ఇది ఒకేజాతి వస్తువులకుండు తారతమ్యప్రమాణము (Ratio) ననుసరించి గుణించుటయందు మాత్రమే యుపయోగింపఁబడును. ఉదాహరణము:— రెండు రూపాయలకు మూఁడు పుస్తకము లిచ్చుచున్న యెడల నిరువదినాలుగు పుస్తకములు కొనుట కెంతసొమ్ము కావలయును? అనుప్రశ్న వేసినపుడు అవి పుస్తకములే యైయుండవలయును. సమానమూల్యము గలవియై యుండవలయును. అప్పుడే వానికి Ratio అనుసంబంధ ముండును. అట్టిసంబంధ ముండునపుడే ఈ త్రయరాశిక విధాన ముపయుక్తము కాఁగలదు. ఇది Direct proportion అనియు, Inverse proportion అనియు రెండు విధములు. Direct Ratio లో నడుమదానికిని తుదిదానికిని రాశిచేసి అనఁగా గుణించి లబ్ధము గనుఁగొని మొదటిదాని పాలు గొనవలయును. అనఁగా మొదటిదానిచే భాగింప వలయును. Inverse Ratioలో మొదటి రెంటికిని రాశిచేసి తుదిదానిపాలుగొనవలయును. ఉదా:-ఒకపనిని దినమునకు నాలుగుగంటలు చేసిన ముగించుట కెనిమిదిదినములు పట్టును. దినమునకు ఎనిమిది గంటలు పనిచేసినయెడల ఎన్ని దినములు పట్టును? అనుప్రశ్నలో మొదటిరెండు గుణించి (4×8) మూఁడవదానిచే (8) భాగించినయెడల సరియైన సమాధానము వచ్చును. ఇది Ratio నుబట్టి రెండువస్తువులకు దామాషాయి కట్టినపుడు అనఁగా Proportion చేసినపుడు "Product of the extremes is equal to the product of the means" అను న్యాయముపై నాధారపడిన గణితము. దీనిని భరతదేశపు గణితశాస్త్రమున

క. ఇడురాశిమూఁటిలోపల
కడ నడుమ గుణించి రాశి గైకొని మొదలన్
విడఁ బాలుగొన్న లబ్ధము
బుడమిని త్రైరాశిఫలము బుధజనవినుతా!

అని నిర్వచింపఁ బడియున్నది.

త్రయారుణ్యుఁడు (త్ర్యారుణ్యుఁడు) ఇక్ష్వాకుసంతతివాఁడు. సూర్యవంశక్షత్రియుఁడు. తండ్రి త్రిధన్వుఁడు. కుమారుఁడు సత్యవ్రతుఁడు లేక త్రిశంకుఁడు.

త్రయిశృంగ గోత్రము- కుండిన గణము చూడుఁడు.

త్రయోదశ మనోదోషములు— దోషములు చూడుఁడు.

త్రయోదశ సన్నిపాతములు— సన్నిపాతదోషము చూడుఁడు.

త్రసదస్యుఁడు (నామాంతరము పసుదుఁడు)— ఇక్ష్వాకుసంతతివాఁడు. పూరువంశ క్షత్రియుఁడు. తండ్రి పురుకుత్సుఁడు. కుమారుఁడు అనరణ్యుఁడు.

త్రాటి వంతెన (Rope Bridge) — వంతెనలు చూడుఁడు.

త్రాష్టాయన గోత్రము- జమదగ్నిభేదా ఉపగణము చూడుఁడు.

త్రికంటము (కంటత్రయము)— ఆయుర్వేదవైద్యశాస్త్రమున వాకుడు, అగ్నిదమని (అనఁగా దవనములో నొక భేదజాతి), రేవటి దూలగోవిల, ఈ మూటి సముదాయమునకు త్రికంటము అనిపేరు.

ఇంకను గొందలు వాకుడు, దేవటిదూల గోవిల, పల్లేరులను త్రికంటకము లనిరి. దీనికి మఱియు క్షుపత్రియ మనియుఁ బేరు కలదఁట.

త్రికటుకములు — ఆయుర్వేద వైద్య శాస్త్రమున శొంఠి, పిప్పలి, మిరియములకుఁ ద్రికటుకము లనియు, త్ర్యూషము లనియుం బేరులు కలవు.

త్రికము (త్రికములు లేక త్రివర్గము)- ఆయుర్వేదవైద్యశాస్త్రమున ౧ త్రిఫలములు అనఁగా తాడి, ఉసిరిక, కరక్కాయలు. ౨ త్రికటుకములు అనఁగా శొంఠి, పిప్పలి, మిరియాలు. ౩ త్రిమదములు అనఁగా వాయువిడంగములు, చిత్రమూలము, తుంగముస్తలు. వీటికి త్రిఫల, త్రికటుకములనిరి. త్రికటుకములకు త్రికములని సాముదాయికనామము చెప్పఁబడినది.

త్రికరణశుద్ధి (నిష్కాపట్యము) — త్రికరణములన మనోవాక్కాయములని చెప్పఁబడినది. అనఁగా మనస్సునందుఁగల్గినయూహ, నోటినుండి వెడలుమాటలు, కాయము (శరీరావయవములు) ఒనర్చుపను లొకేరీతినుండుట యనిభావము. ఇందువలన త్రికరణశుద్ధియన నిష్కాపట్యప్రవృత్తియని తేలుచున్నది.

నీతిశాస్త్ర గ్రంథములందు త్రికరణశుద్ధిం గూర్చి వివరింపం బడుటతో త్రికరణశుద్ధి లేని సాదృశ్యము లా ఉదాహరణములుగఁ జెప్పఁబడినవి. అవి,

౧. ఘోటకబ్రహ్మచర్యము- అనఁగా మగ గుఱ్ఱ మాఁడుగుఱ్ఱము సంభవించుదనుక కామోద్రేకము గానంబడనీక యడంచుకొనఁగల్గియుండెడిని. కాని యిందు త్రికరణశుద్ధి గానరాదు. అనఁగా నిష్కాపట్య ముండనేరదని భావము.

౨. పింగళాజపము-ఆఁడుగుడ్లగూఁబ పగలు వెలుతురుం జూడఁజాలక నేత్రములుమూసికొని జప మొనర్చుచున్నట్లే గాననగుచుండును. పై కట్లగపడుచున్నను నిజముగ జపము కానేరదని భావము.

౩. మార్జాలశీలము- పిల్లి భోజనపదార్థము లభ్యమగుదనుక గొప్ప శీలవ్రతముంబూనినట్లు కదలక కూర్చుండి యుండుట.

౪. అజగరోపవాసము- సర్పము భోజనము లభించుదనుక వాయుభక్షణముసల్పుచు లంఘన (లంకణ) ముండుట.

౫. బకధ్యానము— నీటిదరి నున్న కొంగ చేప దగ్గఱగ లభించుదనుక ధ్యాననిష్ఠయం దున్నట్లు కదలక నిలిచియుండుట.

౬. జంబుకవినయము- నక్క వీలు దొరకుదనుక వినయవిధేయతలం జూపుచు, వీలుకుదురునంత మోసగించి పర్వైమస్వభావము కలిగి యుండును. అట్లుండుట. వీటియందుఁగలబాహ్యాకారనటనలు త్రికరణశుద్ధి కలవి కావనియు, పైయాకారచేష్టలం జూచి భ్రమజెందక నిజమారయవలసియుండు ననియు భావము.

త్రికసంధి-- ఆయుర్వేదవైద్యశాస్త్రమున స్ఫిక్స్కంధపృష్ఠవంశాస్థిసంధిస్థానమునకుత్రికసంధి యని పేరు.

త్రికార్షికము— ఆయుర్వేద వైద్యశాస్త్రమున శొంఠి అతివస తుంగముస్తలకు త్రికార్షికమని పేరు.

త్రికూట(పర్వత)ము— పాంచాలదేశమున కుత్తరమునను కాశ్మీరదేశమునకు దక్షిణమునను త్రికూటపర్వత మున్నట్లు చెప్పఁబడినది. ఇట పవిత్రజలబుద్బుద మొకటి కలదఁట. అధర్వణవేదమున త్రికాకుడముగఁ జెప్పఁబడినది.

తగరదేశ మని తొల్లింటపేరుండినది. త్రికూట శబ్దసంబంధము. ఈదేశమును రఘుమహారాజు జయించెనని రఘువంశ ౪-౫౯నందుఁగలదు.

మఱియు యమునోత్తరపర్వతమునకు త్రికూట మని పేరు. (అందు మూఁడుశిఖరములు కలవు.) ఇంకను సింహళద్వీపమున నాగ్నేయమూల నొకపర్వతము త్రికూట మనుపేరం బరఁగునది యున్నది.

త్రికూటములు—౧ వాగ్భవకూటము, ౨ కామరాజ కూటము, ౩ శక్తి కూటము నని మూఁడు. పంచదశాక్షరీమంత్రసంబంధమునఁ జెప్పఁబడినది. ఇది శాక్తేయమతగ్రంథములందలి యర్థము.

పాంచాలమున కుత్తరముననను, కాశ్మీరమునకు దక్షిణముననను గల మూఁడుశిఖరముల పర్వతములను త్రికూటపర్వత బోల్చిరి. దీనిం గూర్చి అథర్వణవేదముననను, భాగవతమం దష్టమస్కంధముననను ప్రశంసింపఁ బడినది. రఘుమహారా జీప్రాంతభూమిని జయించె నఁట. యమునోత్తరత్రికూటపర్వతపంక్తియందే కల దందురు.

సింహళద్వీపమున నాగ్నేయదిశను తొల్లి లంకాపట్టణ ముండినతావు (ఇప్పటి Great Basis, Little Basis వీట్లను రావణదుర్గ మందురు.) నంటి మూఁడుశిఖరములపర్వత మున్నది. దానికి త్రికూట మనిపేరు. లంకాపట్టణమునకు త్రికూటాచలనగర మని వాడుక యుండెను.

త్రికూటలవణము (త్రికూటాహ్వయము)— ఆయుర్వేద వైద్యశాస్త్రమున ద్రోణీలవణమునకు త్రికూటలవణ మనియు, [illegible] మన కాచలవణ మనియుం బేరులు.

త్రికోటము— సైంధవలవణ సముద్రలవణముల కాయుర్వేద వైద్యశాస్త్రమున త్రికోట మనిపేరు.

త్రికోణములు— జ్యోతిషశాస్త్రమున జాతకమునందలి జన్మ (లగ్న) స్థానమునుండి యైదవ స్థానమును పంచమకోణ మనియు, తొమ్మిదవ స్థానమును నవమకోణ మనియు నందురు. శుభ లేక సౌమ్యగ్రహములకు కోణములం దుండుస్థితి బలకరము. క్రూరగ్రహములకు పనికిరాదు. కోణస్థానములు రెం డనను జ్యోతిషశాస్త్రమునం దీపంచమ నవమ స్థానములను త్రికోణములని వాడిరి. సర్వసాధారణముగ త్రికోణ మనిన మూఁడుకోణములు (మూలలు) గలది యని యర్థ మయ్యెడిని.

త్రికోణరేఖ-పురుషసాముద్రికము చూ. స్త్రీసాముద్రికము చూ.

త్రికోణాసనము- యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలో నొకటి. ఇది ద్వివిధము.

౧ దక్షిణత్రికోణాసనము-గొంతుకూర్చుండి కుడిమోఁకాలిపై కుడిమోఁచేతినుంచి యెడమ మోఁకాలిపై నెడమమోఁచే యినుంచి కుడియఱచేయి కుడికణత క్రింద నానునట్లు చేతిని ముడిచి యెడమచేతిని చాఁచి కూర్చుండుట.

౨ వామత్రికోణాసనము-గొంతుకూర్చుండి యెడమమోకాలిపై నెడమమోచేతినుంచి కుడిమోకాలిపై కుడిమోచేతి నుంచి యెడమయఱచేయి నెడమకణత క్రింద నానునట్లు చేతిని ముడిచి కుడిచేతిం జాఁపి కూర్చుండుట.

దీనియభ్యాసమున నపానవాయు వూర్ధ్వగతి యగునని చెప్పఁబడినది.

త్రిక్షారములు (క్షారత్రయము)— ఆయుర్వేద వైద్యశాస్త్రమున సజ్జక్షారము, యవక్షారము, వెలిగారములకు పేరు.

త్రిగంధములు— ఆయుర్వేద వైద్యశాస్త్రమున ఏలకులు, జాపత్రి, దాల్చినచెక్క (లవంగపట్ట) లకు త్రిగంధములు లేక త్రిసుగంధము లని పేరు. (గంధత్రయము చూ.)

త్రిగర్తదేశము—అదిని కలుత దేశ మనం బరగు దేశమునం గొన్ని సమతలభాగప్రదేశములకు త్రిగర్త దేశ మను నేర్పాటు గల్గెను. గంగాసుతుం డని చెప్పంబడిన జాలంధరభూపతి యీ దేశమునకు ప్రభువయ్యెను. ఈతం డసురుం డని యొక ప్రతీతి కలదు. ఈతని పాలనమున గొప్ప క్షామము గల్గ నాభూపతియుం బ్రజలుం గలిసి పిలగుత్తావుల మూండుపల్లపుప్రదేశములం ద్రవ్వి గొప్పసరస్సులుగ నొనర్చి శతద్రునదీ (ఇప్పటి సట్లెజ్) జలములచే నింపి జలములం గల్గించిరంట. గర్త మన గొయ్యి గాన నాదేశమునకుం ద్రిగర్తదేశమని పేరయ్యె నంట.

పద్మపురాణము, ఉత్తర ఖండ౦ యందు జాలంధరుండు గంగాపుత్రుం డనియు, అసురుండై రాజయ్యె ననియు, జాలంధరపుర మతనిపేరట రాజధానిగ నుండిన దనియుం జెప్పం బడినది. ఇప్పుడు పాంచాలములో నున్నది. మఱియొక పట్టు దీనికి త్రిగర్తపురి మని రాజధానిగాడ నుండియుండనోపు ననియు, లూధియానాపుర పరిసరములం గొన్ని మైళ్ళలో నదితీరమున తిహారా యనంబడు తావుకడనున్న పాడుల యూనవాళ్ళు తొల్లింటి త్రిగర్తపురిమై యుండు ననియుం బరిశోధకులు తలంచుచున్నారు. గాని నిదర్శనములు గాన రాకున్నవి. హేమకోశమను గ్రంథమున త్రిగర్తరాజధాని జాలంధరపుర మనియే చెప్పంబడి యున్నది.

వేఱొకప్పుడు నగరకోట రాజధానియై యుండెనని చెప్పంబడినది. ఇదిజలంధరు దోఆబ్ నందు కోహీస్థాన మనంబడు హద్దులలో మంఝీనది బాణగంగలోం గలియు సంగమము కడ నున్నపురము. ఇట వజ్రేశ్వరీపీఠము, దేవీ క్షేత్రమును గలవు. ఇచటికోట దుస్సాధ్యమై యుండెనంట. కోటలోనే దేవస్థాన మున్నది. కాంగ్రాయం దాశాపురీ దేవస్థానముగలదు. కాంగ్రా కొక మైలు దూరమున ముల్కేరా పర్వతోపరిభాగమున బావల్ అనంబడుపురము గలదు. అద్దానిని తొల్లింటి సుసరామనగర మని పోల్చియున్నారు.

మూండు పల్లములు లేక మూండు గుంటలు గలదేశ మని వ్యుత్పత్త్యర్థ మగును.

భారతములోని వర్ణనలంబట్టి చూడ, నేంటి రాజపుత్రస్థానములోని యొకభాగము త్రిగర్త దేశముగాం దోంచుటం జేసి, రాజపుత్రస్థానమున నున్న సాంబర్, సర్, డిడ్వానా యను మూండు సరస్సులుగల ప్రదేశమై యుండునని పరిశీలకు లనుచున్నారు. నేంటికిని అచ్చటి రాజపుత్రవీరులు మహాశూరులుగనే యుండుట ప్రశంసార్హమై యున్నది.

త్రిగుణములు — గుణములు చూ.

త్రిజాతములు లేక త్రిజాతకములు—ఆయుర్వేద వైద్యశాస్త్రమున దాల్చిని చెక్క, ఆకుపత్రికము, ఏలకులు వీటికి త్రిజాతకములని పేరు. కొందఱు దాల్చినికి బదులు లవంగమొగ్గలని చెప్పుచున్నారు. జాతిత్రయము చూడుడు.

త్రితయములుపదమూండు (త్రయోదశ త్రితయములు)

౧. బ్రహ్మత్వము, విష్ణుత్వము, రుద్రత్వము పరమేశ్వరత్రితయము.

౨. ఇచ్ఛాక్రియాజ్ఞానములు శక్తిత్రితయము.

౩. విశ్వత, తైజసత, ప్రాజ్ఞత ప్రాణత్రితయము.

౪. తమోగుణ, రజోగుణ, సాత్వికగుణములు గుణత్రితయము.

౫. బాల్యము, యౌవనము, కౌమారము వయోత్రితయము.

౬. దుష్కర్మ, సత్కర్మ, తటస్థకర్మ, కర్మత్రితయము.

౭. సంచిత, ప్రారబ్ధ, ఆగామి పూర్వకర్మ త్రితయము.

౮. జాగ్రత, స్వప్నము, సుషుప్తి అవస్థా త్రితయము.

౯. ఘనత్వము, ద్రవత్వము, ఉష్ణత్వము పదార్థత్రితయము.

౧౦. విశేష్య, విశేషణ, క్రియలు భాషాభాగత్రితయము.

౧౧. స్త్రీ, పుం, నపుంసకత్వములు లింగత్రితయము.

౧౨. కర్త, కర్మ, క్రియలు పదత్రితయము.

౧౩. భూత, వర్తమాన, భవిష్యత్తులు కాలత్రితయము.

త్రితయమున కాంగ్లభాషయందు Trinity యనుచున్నారు.

త్రిదీప్యములు—దీప్యత్రయ మనియు నందురు. ఆయుర్వేదవైద్యశాస్త్రమున వామము, ఖురాసానివామము, అజామోదములకు పేరు.

త్రిదోషములు—వాతము, పైత్యము, శ్లేష్మములు శరీరమునందు క్రమము సౌమ్యము సమానములుగ నుండిన నది యారోగ్యస్థితి. లేక ఏది గాని లేక రెండు గాని ప్రకోపించియో క్షీణించియో యుండుట యనారోగ్యస్థితి. మూడును అసౌమ్యమై ప్రకోపింపక యుండుట త్రిదోష మనంబడును. మూడును ప్రకోపించుట సన్నిపాత మనంబడును.

త్రిదోష(ధాతు)సన్నిపాతములు—సన్నిపాతదోషము చూడుడు.

త్రిధన్వుడు— పృథువు చూడుడు.

త్రిధాతుదోషస్థితి— ఆయుర్వేదవైద్య విధానమున శరీరమునందలి ఆరోగ్యపరిస్థితి నధిగమించినవాత పిత్త శ్లేష్మములు త్రిధాతువు లనంబడుచు, నవి సమస్థితుల నుండి నడుచు చుండుట యారోగ్య మనియు, చెడి స్థితి తప్పి బలముం గోల్పోయి ఉద్ధృతము లగుటగాని హీనతంజెందుటగాని యనారోగ్య మనియుఁ జెప్పంబడినది. కావనె యట్టిస్థితికి త్రిధాతు దోషస్థితి యని పేరయ్యెను. ఈ స్వస్థానభ్రంశ మేకకాలమున నే గల్గి, భ్రష్టతం జెంది, దోష వంతి యగుటకు సన్నిపాతమనిపేరు. (సన్నిపాత దోషము చూడుడు). ఇవి త్రయోదశసన్నిపాత ములని యెఱుంగునది.

త్రిధాముఁడు—ఈతనిచరిత్ర మంతగాఁ దెలియకున్నను, నీతఁడు రచించిన గ్రంథ మేదియు నిప్పటికిఁ గానరాకున్నను, ఋక్సాను వేదములలోఁ గొన్ని సూక్తములును, కొన్ని సామములును త్రిత త్రిశోక త్రిశిరనామములతో నున్నవి మాత్రము కానవచ్చు చున్నవి.

త్రివృషుఁడు —మార్కండపురాణములో త్రివృషునిస్థానమున వృషభుఁడు పేర్కొనంబడి యున్నాఁడు. త్రివృషకృతిగ్రంథములు కానరా కున్నను, ఋగ్వేదమున ఋషభుఁ డనుఋషి యొక్క సూక్తములు కొన్ని కాన్పించుచున్నవి

త్రినాబ్— పాంచాలదేశము చూడుడు. అశక్న, వితస్థ నదులు కలిసినప్రదేశము.

త్రినేత్రేశ్వరము- గుజరాతులోని కథియ వాడునందలి ఝాలావాడ్ డివిజనునకుం జేరిన తాన్ అనుగ్రామమునఁ గల శివక్షేత్రము. ఉబెర్ నదీతీరము. దేశస్థు లీదేవస్థానము తర్నే తార్ అని వాడుచున్నారు. ఇదియు త్రినేత్ర శబ్దసంబంధమే. ఇట భద్రకన్య మను స్నానతీర్థ కుండముకలదు. మంచియాత్రాస్థలమైయున్నది. దీని ప్రశంస స్కాంద ప్రభాసఖండము- అర్బుద ౮ అధ్యాయమునఁ గానసగుచున్నది.

త్రిపటులు—పటుత్రయము చూడుడు.

త్రిపతాక హస్తము— హస్తాభినయము చూడుడు. భరతశాస్త్రము చూడుడు.

త్రిపథ లోకములు— స్వర్గ లోకము.

మర్త్యలోకము, పాతాళలోకము (వేఱొకవిధమున) భూలోకము, భువర్లోకము, సువర్లోకము.

త్రిపిటకములు— ఇవి బౌద్ధమతప్రధాన గ్రంథములు. ఆదికాలమున బుద్ధనిర్వాణానంతరము వారిమార్గానుచరులగు భిక్షువులు కాశ్మీరదేశాధీశుండగు కనిష్కమహారాజు కూర్చినసభయందువారిసుప్రసిద్ధోక్తులనుమూఁడుగంపలనిండఁ జేర్చుటంజేసి త్రిపిటకము లనిపేరిడినఁట. ఇది ౧౧౬ సంపుటములగ్రంథము.

ఇవి వినయపిటకము, అభిధమ్మపిటకము, అభిధానపిటకము ననంబడుచున్నవి.

దీనికి అర్థకథ యని గొప్పవ్యాఖ్యానము కలదు. ఇది ౨౫౦ సంపుటములుగల మహాగ్రంథము. ఇది బుద్ధఘోషకృత మనియు క్రీ. వె. ౪౨౦ కాలమున రచింపంబడె ననియు మూలమగు త్రిపిటకముల వ్యాఖ్యానమగు అర్థకథయుగల్పి ౭౦౦౦౦౦౦పంక్తులు కలవ నెదరు.

కనిష్క మహారాజు క్రీ. వె. ౧౫౦ వఱకు కీర్తిరాజ్యపాలన మొనర్చినవాఁడు. నటకత్రయము చూడుఁడు.

త్రిపుట— ఆయుర్వేద వైద్యశాస్త్రమున మల్లె, చిన్నఏలకులు, పెద్దఏలకులకు పేరు.

త్రిపుట తాళము— ౩౦ భేదజాతులు కలవు. జాతి(లయ) ప్రాణము చూడుఁడు.

త్రిపుటములు లేక పుటత్రయము— ఆయుర్వేదవైద్యశాస్త్రమున తాళకము,పల్లేరు, బటానీలకు పేరు.

త్రిపురదహనపౌర్ణమి— కార్తిక శుద్ధ పౌర్ణమి. దీనినింకను జ్వాలాతోరణపౌర్ణమి యనియు, దీపాలపౌర్ణమి యనియుఁగూడ నందురు. (చూ.) తొల్లి పరమేశ్వరుఁడు త్రిపుర (చూ.) దహనమొనర్చినదినము. దాని యానవాలుగ జ్వాలా (మంటల) తోరణము నిర్మించి వెలిఁగించు చున్నారు. భక్తేశ్వర (శివపూజా) వ్రతమాచరించుదినము. దీని నింకను దీపాల పౌర్ణమి (చూ.)అనుటయుఁగలదు. (పండుగలు చూ).

త్రిపురదేశము — అనూప దేశము చూడుఁడు. కిరాత దేశము చూడుఁడు.

త్రిపురాసుర పురములు — తియోరి నంబడు త్రిపురాసురపురము. అనూప దేశము చూ. ఇటవారిచేఁప్రతిష్ఠితమైనశివలింగముకలదు.

త్రిపురాసుర(వధ) స్థానము—మధ్యరాష్ట్రములలోని జబ్బలుప్పూర్ (జాబాలియాశ్రమము) నకు పశ్చిమముగా నేడు మైళ్ళదూరమున తియోరి నను గ్రామమున త్రిపురాసురు లనంబరఁగిన కమలాక్ష, విద్యున్మాలి, తారకాక్షులనాఁటి శివాలయము కలదు. అందలి శివలింగమును వారిప్రతిష్ఠితమే యందురు. వీరు తారకాసురునిసుతులు. తండ్రినాఁటి రాజధానీపురమును మూఁడుగ విభజించుకొని వేర్వేఱుగ మువ్వురు మూఁడునివాసపురములుగ నొనర్చుకొన వాటికి త్రిపురము లనియు, వారికి త్రిపురాసురు లనియు పేరులయ్యె నఁట. మూఁడు ఊళ్లు నిప్పుడు తియోరి గా మాఱినవి.

పరమేశ్వరుండు త్రిపురాసురుల వధించెనని పద్మపురాణము స్వర్గఖండ ౭ అధ్యాయమున చెప్పఁబడినది. బౌద్ధులు తమయధికారమును శివభక్తు లాక్రమించి తమవారిం బారఁద్రోలుటయె యిటుల వర్ణింపఁబడిన దందురు గాని యాస్థలము నేఁటికిఁ గాన నగుచునే యున్నది.

త్రిపురాసురులు— ౧ కమలాక్షుఁడు, ౨ విద్యున్మాలి, 3 తారకాక్షుఁడు అను నసురులు. అనూప దేశము చూడుఁడు.

త్రిభంగితాళము— తాళములు చూ.

త్రిభిండి గోత్రము— కౌశాయన ఉపగణము చూడుఁడు.

త్రిభిన్నతాళము— తాళములు చూ.

త్రిమదములు (మదత్రయము)— ఆయుర్వేద వైద్యశాస్త్రమున ౧ వాయువిడంగములు, ౨ చిత్రమూలము, ౩ తుంగము స్త్రిలకు పేరు.

త్రిమధువులు (మధుత్రయము)— ఆయుర్వేద వైద్యశాస్త్రమున తేనె, శర్కర, నెయ్యి వీటికి పేరు.

త్రిమూలకుల గోత్రము— ఆర్వ్వవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూడుడు.) త్రిమూలకుల గోత్రము ఏకార్షేయ (దత్త) గోత్రము. సంస్కృతగోత్రము, జంభసూదనస జంభసూదన గణము, మాధవర్ణ, ఆపస్తంబ యజుశ్శాఖ, ప్రమాణాగస్త్య మాధ్యప్రవాఖ్యము, సమానగోత్రములు, తరుణాస మాధవస, తరుణమాధవస, మాతృభూతేశ్వరుండు దేవత, జంబు భార్య, అలంపురాభిధము తపస్థానము. జంబూనగస్సు తాటాకము, జపము దశకోటి, దీపములు ౭౮ క్షేత్రసంఖ్య ౭౮ దాసీ దానము, కన్యాదానము వర్జనీయము.

త్రియంబక క్షేత్రము— దీనిని త్ర్యంబక మని వాడుచున్నారు. కాళిదాసు మహాకవియొం దస రఘువంశ కావ్యమునందు బొరపాటున "త్రియంబకం సంయమినం దదర్శ" యని తప్పు వ్రాసియుంట నీవాడుక యేర్పాటయ్యనని యందురు. మూడు ఉదకముల తావని యర్థము. తొల్లి ఈ ప్రాంతమున గౌతమమహర్షి (అహల్యపెనిమిటి) యాశ్రమము ముండెనట. త్రియంబకమునంగల గౌతమేశ్వర శివలింగమాయన ప్రతిష్ఠితమే యందురు. ఇట నామహనీయుడు తపం బొనర్పఁ బరమేశ్వరుం డాయనకు సుభిక్షవరమును, భార్యగ నహల్యను ననుగ్రహించెనట. అతఁ డిట ద్వాదశవర్షక్షామకాలమున సత్రయాగ మొనర్చెనట. అత్తఱిఁ బ్రమాదవశమున నాతనిచేవిసరఁబడిన యొకఆయి గోవునకుఁ దగిలి మరణింప, గోహత్యాను పాపాతకము సంభవింప, మునుల యాజ్ఞమేరకు తపం బొనర్చి పరమేశ్వరు ప్రసన్నతం గాంచి గంగను భూమికి గతనాజేయించి తాను గ్రక్కొన నాజలప్రవాహ మాయనపే గౌతమీనది యనంబడునని స్నానములఁ బూతులుగఁ జేసి స్వర్గమిచ్చునది గాన గోదావరియని వాడుక నందెనట. ఈ గోదావరీ (గౌతమీ) నది జన్మస్థాన మీ త్రియంబకక్షేత్రమే.

నిజాము రాజ్యమున నాసిక ప్రాంతమునుండి నైరృతిదిశ నా పది మైళ్ల దూరమునందున్న పుణ్యక్షేత్రము. ఈ గోదావరీనది ౧౦౦ అడుగుల యెత్తుగ నున్న ప్రదేశమునందు నుండి స్రవించు జలముల జేర్చుకొని ప్రవహించుచు బంగాళాఖాతమునఁ గలియుచునని చెప్పంబడినది. త్రియంబక గ్రామము పర్వతపాదమునందే యున్నది. ఇట పర్వతమునుండి మూఁడుజలధారలుగఁ బడుచు నది జన్మించెడిని. ఇది యే స్నానతీర్థస్థలము. అప్రదేశమే కొండపై కెక్కుటకు నాలుగునందలతో బంగారు సోపానములు కలవు. వాటి నెక్కి కొండపై జేరి యున్నాలొపెన కించుక దిగినతోడనే గోదావరీదేవి (నదీదేవత) దేవస్థానము కలదు. అప్రదేశమే సింహధారజాడలు గానవచ్చెడిని. ఈజాడలు గొప్పతాటిపలకలు తెరచి దేవుంబడెను గౌతమగుహాయందున్నవి. ఇది గోదావరీనది జన్మస్థానము. ఇటగోదావరీజలము లను గంగ యనుచున్నారు.

త్రియ్యారుణి (బ్రాహ్మణుఁడైనవాఁడు)— పూరువంశ క్షత్రియుఁడు. తండ్రి ఋక్షుఁడు. ఇతనిసంతతివా రందఱును బ్రాహ్మణు లైరి.

త్రిలవణములు (లవణత్రయము)- ఆయుర్వేద వైద్యశాస్త్రమున సైంధవ, సౌవర్చ, బిడాలవణములకు లవణత్రయ మనిపేరు.

త్రిలింగ కాకతీయ సామ్రాజ్యము—

ఇది యాంధ్రసామ్రాజ్యము. త్రిలింగము లన శ్రీశైల మల్లికార్జున శివలింగము, ద్రాక్షారామ శివలింగము, మహాకాళేశ్వర శివలింగము నై యున్నవి. వీనిమధ్యనుండు ప్రదేశము త్రిలింగ దేశ మనంబరంగెను. దీని నేలినభూపతులు కాకతీయవంశమువారు. వారి యిలువేలుపగు కాకతీశక్తి (కాకతమ్మ) వసిష్ఠనాదలబ్ధవైభవోపేతు లగుట వారు కాకతీయులు నాఁబరఁగిరి. ఈకాకతమ్మఁగూర్చి ఆమె జైనశక్తియని యేనిన్ని సముఁ గానరాదు. మీఁదుమిక్కిలి విద్యానాథ కృత ప్రతాపరుద్రీయమున "కాకతీయకుల దుర్గాదేవీ సమారాధనేన" అని యుంటయు దానికి త్సాపణవ్యాఖ్యయందు "కాకతీ నామ దుర్గా శక్తిరేకశిలానగరే స్వాయంకుల దేవతా అని యుంటయు, శిలువచేరుశాసనమున కాకతిస్మ "శక్తిస్వరూపిణీ" అనియుంటయు, వల్లభామాత్య ప్రణీతంబైన క్రీడాభిరామమను గ్రంథమున,

సీ. పద్మలోచన భృగుబ్రహ్మ సంయమివంశ
పరిపాటి కభినవభార్గవుండు మయ్యె
ఏమణి త్రేతాద్వాపరముల సంధ్యావేళ
యుగనిశోఁ జెక్కెండ్లు మనువు మనియె
నెలఁత కానకకిన్న నెయ్యంపుఁగొడుకుచే
జంపించె ముయ్యేడుసారు లరులఁ
దగుణి హైహయరాజదంతావళిపటలంబు
గనడపేరుగఁ జేసి కొట్టె నఱుత

గీ. మండపాకను జెనుపాక మాహురమున
నాగవరమున పోలాస ననిచె నిండి
యోరుగంట వసించె నీలోత్పలాక్షి
కాకతమ్మకుఁ గైదోడు నేకవీర.

అని చెప్పంబడియుంటయు, నీదేవి యొకప్పుడు మానవత్వమున జీవించియుండిన పేరంటాలుగఁ దోచెడిని. ఇంకను మొదటిచరణమునుండి ఈమె భరతదేశపు ఆర్షమతఋషిపుత్రికగా తోఁచక పోదు. ఈమె దేవాలయ మొకప్పుడు వరంగల్లునం దుండిన ట్లున్నది.

కాకతీయనృపతులు దుర్జయసంతతివా రని యదర్నిమ దేవికాలమందు పుట్టిన మాల్యాలపుర శాసనమునం దున్నది. ఎపిగ్రాఫికా ఇండికా ౧౨ సంపుటము ౧౮౮ పుట, హైదరాబాదుఆర్కియాలాజికల్ సీరీస్ ౪ నెంబరుగా ప్రకటింపం బడిన మోటుపల్లి, పాఖాల, కాంచీవర శాసనముల నుండి కాకతీయులు సూర్యవంశక్షత్రియులుగను, బసరు సంస్థానమునందున్న శాసనముల మేరకు కాకతీయుండగు చిక్కార దేవుంగూర్చి చంద్రవంశ క్షత్రియుండుగను, (మాధవవర్మ సంతతిగను) జెప్పంబడియుంట నిది యింకను బరిశీలింపం బడదగునని మాతలంపు. కాజీపేటశాసనమున దుర్జయకులాబ్ధిచంద్ర స్సత్యాధీన స్సకలబేత నరేంద్రః॥ తత్పుత్రః ప్రోలనృపః" అని యుంటయు, అచటనే యున్న వేఱొక శాసనమున ప్రోలరస యని యుంటయుంగూడ పరిశీలింపం దగినసంగతులే. క్రీ. వె. ౧౨౮౦లో గణపతిదేవ చక్రవర్తికడ ఆస్థానమంత్రిగ నుండిన దేవరాజు సుతులలో రెండవసుతుండు తిక్కచమూపతి గారవపాడు(ఇప్పటి గార గ్రామము న్నగ హారముగ నేఁబదిమంది బ్రాహ్మణులకు దాన మొనర్చిన దానశాసనమున కాకతీయచక్రవర్తులవంశము (నప్పటిదనుక) వివరింపంబడియున్నది. మొత్తమున వీరు తొమ్మండుగురు. వారి వంశవృక్షము క్రింద వివరింపఁబడినది.

ఒకటవబేతరాజు లేక బొట్టబేతరాజు

|

మహామండలేశ్వర ఒకటవప్రోలరాజు
క్రీ. వె. ౧౦౫౦-౧౦౮౦

త్రిభువనమల్ల పరశు విక్రమచక్రి
రెండవ బేతరాజు ౧౦౮౦-౧౧౧౫

చలమర్తిగండ రెండవ ప్రోలరాజు
క్రీ. శ. ౧౧౧౫-౧౧౫౮

రుద్రదేవమహారాజు (౧వ ప్రతాపరుద్రుం డని వాడుక) ౧౧౫౮-౧౧౯౫

మహాదేవరాజు రాజ్యమేలలేదంట. ౧౧౯౫-౧౧౯౯

గణపతిదేవమహారాజు ౧౧౯౯-౧౨౬౧

కుమారరుద్రదేవి ౧౨౬౧-౧౨౯౬

ప్రతాపరుద్రమహారాజు (రెండవ ప్రతాపరుద్రుం డని వాడుక) ౧౨౯౬-౧౩౨౩

ఇందు మొదటి బేతరాజునకుం బూర్వులు వీరింగూర్చి యేమియుం దెలియదు. ఈయనకు బొట్టుబేతరాజని వాడుక యుండెనంట. పెద్దదియగు కీర్తిఁగలవాఁ డంట. కొంతదేశ మేలుచుండెడివాఁ డంట. ఈయనను [illegible] పదభ్రష్టునిగ నొనర్చి, ఈయనను [illegible] మఱియొక భూపాలునకు సామంతరాజును, బలాఢ్యుండగు సైన్యాధిపతియు నగు విరియాల ఎఱ్ఱన సేనాని యుద్ధసాహాయ్య మొనర్చి, యీయనకుం దిరుగఁ గొరవిరాజ్యమునఁ బ్రతిష్ఠించెననియు, పిదప నిట్టిదియే మఱియొక యవాంతరము సంభవింప నాయెఱ్ఱనసేనానిభార్య కామసాని యుద్ధసాహాయ్య మొనర్చి తిరుగ నిలిపె ననియు గూడూరు శాసనమునుండి తెలియుచున్నది. ఈయన కాలము క్రీ. శ. ౯౭౫-౧౦౫౨

ఏయుండినని దూపాటి వేంకటరమణాచార్యుల వారు వ్రాయుచున్నారంట. కాని తరువాతి ౫౫ సంవత్సరములు కుదురుట లేదు.

ఒకటవ ప్రోలరాజు, మహామండలేశ్వరుం డనంబడినవాఁడు కొరవిరాజ్యము తండ్రినుండియు, సహస్రగ్రామపరిమితిగల సబ్బిసాయిమండలము (ఇప్పటి అనుమకొండసీమ) స్వభుజశక్తివలన విక్రమాదిత్యభూపతినుండియు, గడించినవాఁడు. ఎపిగ్రాఫికా ఇండికా ౧౨ సంపుటము ౧౯౮ పుటయందు దీనిని [illegible] కేసరి సముద్రమును త్రవ్వించెనని ప్రతిష్ఠించె నని చెప్పఁబడినది. ఈయనకీడ [illegible] వంశపు [illegible] (బ్రహ్మ) చెప్పకొను బమ్మిరెడ్డి ప్రధానసేనానిగ నుండెను. అతని (బమ్మిరెడ్డి) కాలము క్రీ. శ. [illegible] ప్రాంతమని చెప్పఁబడినది. ౧వ ప్రోలరాజుకాలము క్రీ. శ. ౧౦౫౨-౧౦[illegible]

రెండవ బేతరాజు— ఈయనకుం త్రిభువనమల్లుఁ డనియు, [illegible] యనియు, విక్రమచక్రి యనియు బిరుదములు వహించినవాఁడు. ఈయన [illegible] [illegible] [illegible] యుండినాఁడని [illegible] శాసనమునుండియు ఎపిగ్రాఫికా ఇండికా [illegible] సంపుటము [illegible] పుట (నెం. [illegible])నుండియు తెలియనగుచున్నది. శివభక్తుం డంట. ఈయనకు గురుండు రామేశ్వర దీక్షితుం డను ఆరాధ్యబ్రాహ్మణుం డనుటను [illegible] తెలుచున్నది. ఈయనకాలము క్రీ. శ. ౧౦౭౦-౧౧౧౫.

పిదప నాయనకుమారుండు రెండవప్రోలరాజు, త్రిలింగరాజ్యనిర్మాత యని చెప్పంబడినవాఁడు. ఈయనకు 'చలమర్తిగండ' యనుబిరుదముండెను. ఈయనయు శివభక్తుండే. తండ్రిగారినాటిగురుండు రామేశ్వరదీక్షితుండే యీయనకును గురుండని చెప్పంబడినది. క్రీ. శ. ౧౧౧౫ ప్రాంతమున

కలచురవంశజుఁడగు బిజ్జలసేనాని(పిదప భూపతి) చే నర్థింపంబడి, యుద్ధసాహాయ్యమొనర్చి కళ్యాణ నగరిరాజ్య మాతనిం జయింపఁజేసినవాఁడు. ఈయనకడ సేనాని కామరెడ్డి యని చెప్పం బడినది. ఈయనతండ్రి నాఁడు ౧ వ సోమేశ్వర చక్రవర్తి (పశ్చిమచాళుక్యభూపతి) కింద్రియుం డుగ నాతనివలన గడించిన సబ్బిసాహిర మండలమున కీయననాఁడు పట్టాయీయంబడిన దందురు. ఆపశ్చిమచాళుక్యుం డొకటవ సోమే శ్వరచక్రవర్తి క్రీ. వె. ౧౦౪౨ నుండి సింహాసన మెక్కెనవాఁ డఁట. మాదిరెడ్డికుంటశాసన మునం దీయనగురుండుగు రామేశ్వరదీక్షితునకు దానమిచ్చినసంగతి వివరింపంబడినది. ఈభూపతి పశ్చిమ చాళుక్యచక్రవర్తి మునిగాసంతతిము ౧౧౫౦ లో స్వతంత్రుఁడాయెననియు క్రీ. వె. ౧౧౫౮ లో గొంకరాజపుత్రుండగు రెండవ చోడునితో సంగర మొనర్చుచు మృతినంది వీరస్వర్గమందెనని చెప్పంబడినది. ఈతనికాలము క్రీ. వె. ౧౧౧౫-౧౧౫౮. ఈయన పాలన చరిత్ర ఎపిగ్రాఫికా ఇండికా తొమ్మిదవ సంపు టము ౨౫౬ పుటయందు కలదు. ఈయనకు రుద్రదేవుం డనియు, మహాదేవుం డనియు నిద్దరు సుతులు కలరు. ఈతనికిం బిదప జ్యేష్ఠుం డగు రుద్రదేవుండు సింహాసనమునకు వచ్చెను.

రుద్రదేవమహారాజు- ఈయనను పెక్కండ్రు పరిశీలకులు పొరబడి ౧-వ ప్రతాపరుద్రుం డనిరి. ఈతఁడు పండితకవి. విద్యావిభూషణ బిరుదము కలవాఁడు. నీతిసార మనుసంస్కృత కావ్యము రచించినవాఁడు. దీనికి వ్యాఖ్యగ నీతిసారముక్తావళిని బద్దెనకవి (భద్రభూపా లుఁడు) రచించి యున్నాఁడు. ఈ చక్రవర్తియె ఏకశిలానగరపు (ఓరుగల్లు) కోటఁ గట్టెనఁట. శివయోగసార మను గ్రంథమున నీతం డనుమ కొండనుండి యోరుగంటికి తన రాజధానిని మార్చెనని చెప్పంబడినది. అదివఱకు ననుమ కొండయు, నంతటినుండి యోరుగల్లును కాకతి పుర మనంబడు చుండెనఁట. ఈమహారాజా స్థానమున పాలకురికి సోమనాథుండు గారవింపం బడెనఁట. ఈమహారాజు క్రీ. వె. ౧౧౯౫లో శౌణదేశాధీశ్వరుఁ డగు చైత్రపాలుఁ డను యాదవరాజుతో (దేవగిరిరాజు) సంగరమునఁ బోరుచు, తన సేనాని బేతిరెడ్డితోసహా మరణించి వీరస్వర్గ మందెను. ఈయన పాలనకాలమున నీయనతమ్ముఁడు మహాదేవరాజీయనపై తిరుగఁ బడి, పితూరీ నెమొనర్చె ననియు, దానిని రుద్రదేవమహారాజు ణంచివైచి యాతని క్షమించె ననియుఁ జెప్పంబడినది. ఆ సంగరముననే మహారాజుతోఁబాటు మహాదేవరాజును మృతినంద, దేవగిరి యాదవరాజగు జైతుగి ఈతనిసుతుఁడగు గణపతిదేవరాజుం బట్టుకొని పోయె ననియు, పిదప వీరి సేనాధిపతులు, మంత్రులు, పెద్దప్రయత్నమున విడిపించి తెచ్చి రనియుఁ జెప్పంబడినది. అట్టి విపదల క్రీ. వె. ౧౧౯౯ జరుగుదనుక రాజ్యపాలనము కట్టు దిట్టముగ నుద్యోగులు నడుపుచుండిరఁట. పెద తండ్రి (రుద్రదేవుఁడు) ౧౧౯౫లో మృతినంద గణపతిదేవుఁడు చెరయందున్న నాల్గువత్సర ములు ౧౧౯౯ వఱకు నిట్టిపాలన రుద్రదేవుఁడు జీవించి యున్నట్లె ప్రకటించుచు నడిపి రని తెలియుచున్నది.

గణపతిదేవచక్రవర్తిపాలనము క్రీ. వె. ౧౧౯౯ నుండి నిజముగ ప్రారంభమాయెను. ఈయన నకులీశ(పాశుపత) మతస్థుఁడై గోళక మఠాధిపతి యగు శివదేవయ్యగారి శిష్యుం డాయె నని చెప్పంబడినది. ఈచక్రవర్తి గొప్ప యోధుఁడు, రణవీరుఁడు, దూరాలోచనలందు గురునిసలహాలను గైకొనుచుండువాఁడఁట. తల్లి పేరుబయ్యాంబ యని యిటీవలి శాసనములందు

 త్రిలింగ కాకతీయ సామ్రాజ్యము

బయల్పడినది. ఈయనకు పుత్రసంతానము లేదు. ఇద్దరు కుమార్తె లుండిరి. అందు జ్యేష్ఠ పుత్రిక రుద్రాంబను రుద్రదేవుం డనుపేర తన వార్ధక్యమున రాజ్యాభిషిక్తను జేసెను. రెండవ కుమార్తె గణపాంబ. ఈమెను కోట చేతరాజున కిచ్చి పరిణయ మొనర్చెను. ఆతఁడు కాకతీయ సామ్రాజ్యముననే ధరణికోట సామంత రాజ్యాధిపతి యగు సేనాని. జ్యేష్ఠపుత్రి యగు రుద్రమదేవిని తనసామ్రాజ్యమునందే కొలను పాకమండలమునకు సామంతరాజగు సేనానికిచ్చి పరిణయ మొనర్చెను. ఆతనిపేరు చాళుక్య వీరభద్రరాజు. ఈ తల్లి యు... తండ్రి పేరు ఇందుశేఖరరాజు అనియు, తాతపేరు మహాదేవరాజు అనియుఁ దెలియుచున్నది. గణపతిదేవ మహారాజు జీవించి యుండఁగనే రుద్రమదేవి సింహాసనమెక్కి ... మేలు చూచెను. తండ్రి వార్ధక్యమునం దని చెప్పం బడినది. గణపతిదేవమహారాజుపాలనము 1199 నుండి 1258అనియు, ఆయనమృతి 1261 అనియు (గాన ౬౨ సంవత్సరములు పాలించె నని) తేలు చున్నది. (ధరణికోట సామంతరాజ్యముచూ.)

పిమ్మట గణపాంబ గొప్ప రాజనీతివిశారద గాన చక్కఁగ రాజ్య మేలి పేరొందెను. ఈమె భర్త తల్లి పేరు సోమాంబయని శాసనమునం గలదు. రుద్రమదేవికి చిరకాలము సంతానము గలుగమి ముమ్మడమ్మ యనుబాల నాదరప తులు పెంచుకొనుచుండిరి. పిదప రుయ్యాంబ యనుకూఁతురు గల్గెను. ముమ్మడమ్మను నిడ వద్యపుర దుర్గాధినాథుఁడగు మహాదేవరాజున కును రుయ్యాంబను ఇందులూరి అన్నమదేవున కును నిచ్చి పరిణయ మొనర్చెను. వారిరువు రును ఆరాధ్యబ్రాహ్మణులును, బంధువులుం గూడ నని తెలియుచున్నది. ముమ్మడమ్మకు ప్రతాపరుద్రుండు సుతుండు. ఆబాలునే రుద్రమదేవి దత్తత చేసికొని యువరాజపద మిచ్చెను ఈమహారాజ్ఞి పాలనము క్రీ. శ. ౧౨౫౯-౧౨౯౬.

పిదప రాణీపుత్రుఁడు దత్తపుత్రుఁడు నగు ప్రతాపరుద్రమహారాజు సింహాసన మెక్కెను. (ఇతఁడు ఢిల్లీ సుల్తానులచే ఖైదీగా గొనిపోఁబడి యున్నాఁడు). ఇతనిని రెండవప్రతాపరుద్రుఁడని పొరబడి యున్నారు). ఇతనికి గొందరు ఈయనను వీరప్రతాప రుద్రుఁడని వ్రాసిరి. ఈయనకడ నాగన్న నాయకుని సుతుఁడగు గన్నయ ప్రధానమంత్రిగ నుండె నఁట. ఆతఁడు తిక్క సోమయాజిశిష్యుఁ డగు మారన కవిచే మార్కండేయ పురాణము తెనిఁగింపంజేసి తాను కృతినందెను. గన్నయ మంత్రి నియోగిబ్రాహ్మణుఁడని కొందఱు భ్రమ సెను. ప్రతాపరుద్రమహారాజునకు భోగిభార్య వేశ్య మాచల్దేవి యని చెప్పంబడినది. మహమ్మ దీయులతో సంగ్రామమున ప్రతాపరుద్రుని బట్టు కొని కొనిపోయిరి. పిదప నాతనిసంగతి యేమి యుం దెలియదు. సామ్రాజ్యము తురుష్కుల యేల స్వాధీనమై నేటికని సాగి యున్నది. ఈయనపాలనకాలము క్రీ. శ. ౧౨౯౬-౧౩౨౩. ఇంతటితో కాకతీయసామ్రాజ్య మస్తమించినది.

కాకతీయులమని చెప్పుకొను క్షత్రియులలో కశ్యపసగోత్రమువారు, ఆత్రేయగోత్రమువారు, విశ్వామిత్రగోత్రమువారు, వశిష్ఠగోత్రము (సాగి వారు) గాననగుచున్నారు. (దుర్జయకూడెముచూ.)

రాజధాని ఓరుగల్లు పురము. ఒరుగల్లన నొకేరాయి యని యర్థము. ఏకశిలానగరము, చోడగంగపురము, అనుమకుందపురము (ఇప్పటి హనుమకొండ), అరుణలింగనగరము, (ఇప్పుడు హనుమకొండయందు పాడగుచు వదలి వేయఁ బడియున్న గొప్ప పనితనముగల పెద్ద దేవాల యమందలి గొప్పకొలతలుగల శివలింగమున కరుణలింగ మనిపేరు గాన దానినుండి అరుణలింగ

పుర మనుపేరు గల్గియుండనోపు) వేనాకటకము మొదలగు పేర్లచే నీరాజధానీనగరము వాడఁబడెడి దఁట. ఇప్పుడిందు వర్తకులు వసించు మఠవాడ అనుభాగము తొల్లింట ముట్టెలవాడ యనఁబడఁగు పేటగ నుండెడి దందురు. ఇప్పుడు వరంగల్లను పేరు సాముదాయికముగ నన్ని పేటలకుం గల్పియుండుటయే గాక ప్రత్యేకముగ ఆనాఁటికోటలోఁగల యూరికి వాడఁబడుచున్నది. ఇది బమ్మెర పోతరాజను కవిపుంగవునకు నివాసమని తెలుచున్నది. ఈతఁడు బొప్పనభాగవతా మాంధ్రీకరించినవాఁడు.

వరంగలుపుర మిప్పుడు నైజాము రాజ్యమున నున్న పట్టణము. ప్టోలమీ పండితుఁడు దీనికి తనభూగోళమున కోరుంకోల యనియు, త్రిలింగనగర మనియు వ్రాసియున్నాఁడు. డాక్టరు బౌధాజీ పండితుఁడు తన లిటరరీ మెయిన్సు ఆఫ్ డాక్టరు బౌధాజీ ౧౦౭ పుటలో వేనాకటక మని పేర్కొనెను

విద్ధసాలభంజిక యను నాటకమున త్రిలింగభూపతియగు విద్యాధరమల్లుని కథానాయకునిగ రాజశేఖరకవి పేర్కొని యున్నాఁడు. ఈ కవి క్రీ. వె. ౧౧-౧-౨ శతాబ్దములనాఁటివాఁ డను చున్నారు. (జైనశాస్త్రులు చూ.)

త్రిలింగములు — ఆకాశమున తారక లింగము, భూలోకమున (ఉజ్జయని అవన్తిదేశము) మహాకాళలింగము, పాతాళమున హాటక లింగము త్రిలింగము లని చెప్పఁబడినది.

త్రిలోచనాష్టమి— జ్యేష్ఠ బహుళ అష్టమి కీపేరుకలదు. ఆదినమున శివార్చన కర్తవ్యమని చెప్పఁబడినది.

త్రిలోహకము(లోహత్రయము)- - ఆయుర్వేద వైద్యశాస్త్రమున బంగారు, వెండి, రాగి వీటికి లోహత్రయ మందురు.

త్రివర్గద్వితయము-త్రిఫలములు, త్రిమదములు త్రివర్గద్వితయ మనంబడును.

తాడి, ఉసిరిక, కరక ఫలములు త్రిఫలములు. వాయువిడంగములు, చిత్రమూలము, తుంగముస్తలు త్రిమదములు.

త్రివర్గము—ఆయుర్వేద వైద్యశాస్త్రమున

౧ త్రిఫలములు (తాడికాయ, ఉసిరికకాయ, కరకకాయ.)

౨ త్రికటుకములు (శొంఠి, పిప్పళ్లు, మిరియములు.

౩ త్రిమదములు (వాయువిడంగములు, చిత్రమూలము, తుంగముస్తలు.) వీటికిఁ త్రివర్గ మని పేరు. (త్రికము చూడుఁడు.)

త్రివర్గములు—ధర్మ, అర్థ, కామములకు నైహిక త్రివర్గమని పేరు.

రాజనీతియందు ౧ క్షయము (శత్రుబలము తనబలమునకన్న తగ్గియుండుట) ౨ స్థానము (ఉభయబలములు సమముగనుండుట) ౩ వృద్ధి (తనబల మధికముగ నుండుట) త్రివర్గ మనఁబడును.

సత్వ, రజ, స్తమోగుణములకు త్రివర్గ మనియు చెప్పఁబడినది. ఇంకను త్రికటుకము లగు శొంఠి, పిప్పలి, మిరియములకును, త్రిఫలములగు తాడి, ఉసిరిక, కరకకాయలు, లేక ౧ ద్రాక్ష ౨ కాశ్మర్య (కుంకుమపూవు) ౩ ఖర్జూరములకు గాని, లేక ౧ జాజి, ౨ లవంగ, ౩ పూగ (పోక) పండ్లకు గాని త్రివర్గములని పేరు కలదు. (త్రికటుకములు, త్రిఫలములు త్రివర్గము చూ.)

త్రివర్ణకము—ఆయుర్వేద వైద్యశాస్త్రమున త్రిఫలములు ౩, త్రికటుకములు౩, త్రిజాతకములు౩, పల్లేరుగ యీపదింటికి త్రివర్ణకమని పేరు.

త్రివిక్రమద్వాదశి—కూర్మద్వాదశి చూ.

త్రివిక్రమవ్యూహము— రామానుజీయ

వైష్ణవ, చైతన్యవైష్ణవ మతధర్మములయందు తదేకాత్మరూప మహావిష్ణువు. అందు ద్వితీయచతుర్వ్యూహములలో నొకటియనియు, ప్రద్యుమ్న వ్యూహములైదింటిలో నొకయుపవ్యూహమనియు, వైభవవిలాసమూర్తి యనియు వరుసగ పద్మ గద చక్ర శంఖము లాయుధములనియు



జెప్పఁబడినది. (విష్ణుదేవాలయవిగ్రహములు చూడుడు.)

త్రివిక్రమ శిష్టస గోత్రము— ఆర్య వైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. వైశ్య గోత్రములు చూడుడు. త్రివిక్రమ శిష్ట (త్రివిక్రమ శిష్టస) సగోత్రము, తొలుణిగణము, సూత్సత్రతి గోత్రములు తిగుణిస, త్రిజటస్న, ఏకాస్నేయ (శివ) గోత్రము, ఆపస్తంబయజుశ్శాఖ, ప్రమాణగ్రంథము ఆద్యప్రవరఖండ్డ, సమానగోత్రములు. జాబాలిస, త్రిజటస, జనార్దనుఁడు దేవత, రామాంబ భార్య, సిద్ధవటతీర్థము స్నానస్థానము, రామసరస్సు తటాకము, జపము లక్ష, దీపములు ౨౦. క్షేత్రసంఖ్య ౨౮, అశ్వదానము, పెండ్లియందు గుమ్మడికాయ వర్జనీయము.

త్రివిధ ఆత్మలు 3—౧ గౌణాత్మ- ధన, ప్రాణ ఆత్మ పుత్రులలో పుత్రుఁ డెక్కువయని భావించునభిమానముగల ప్రాణి.

౨. మిథ్యాత్మ-తనశరీరాభిమానము ప్రధానముగ భావించు ప్రాణి.

౩. ముఖ్యాత్మ-పరమార్థచింతయె అన్నిటికన్న నెక్కువగ భావించుప్రాణి.

ఇచట ప్రాణి నావరించుకొనియున్న యభిమానము ప్రధానముగఁ దీసికొనఁబడినది.

త్రివిధనామకరణములు—నామకరణములు త్రివిధము చూడుఁడు.

త్రివిధాభ్యాసయోగము — యోగములు చూడుఁడు.

త్రివృష్ణుఁడు-యాదవసంతతిక్షత్రియుఁడు యాదవవంశమునకు వృష్ణి యను దేవుఁడు. పితామహుఁడు శూరుఁడు లేక శూరసేనుఁడు, తల్లి ధృతి, సోదరులు బలరామ శ్రీకృష్ణాదులు, (వసుదేవుఁడు చూడుఁడు.)

త్రివేది గోత్రము — ముగ్గిల ఉపగణము చూడుఁడు.

త్రిశంకువు (సత్యవ్రతుఁడు) — మరీచి, ఇక్ష్వాకు, సంతతి క్షత్రియుఁడు. తండ్రి సూర్యారుణ్యుఁడు లేక త్రయ్యారుణ్యుఁడు. పితామహుఁడు త్రిధన్వుఁడనుపృథువు. కుమారుఁడు హరిశ్చంద్రమహారాజు.

ఈతనికి త్రిశంకు వనునది శాపమువలనఁ గలిగినదానికి పేరు. ఈతని జన్మనామధేయము సత్యవ్రతుఁడు. ఈతఁడు శరీరముతో స్వర్గమునకేగవలయునని వసిష్ఠు నడిగి వీలుకాదను నాతని వలన శపింపఁబడి చండాలత్వముపా లయ్యెను. పిదప విశ్వామిత్రు నాశ్రయించి దేవలోకమునకనుపఁబడెను గాని దేవతలచే నిరాకరింపఁబడుట నధోగతికిఁ జాల్పడెను.

అప్పటి దీనుఁడై మొఱలిడ విశ్వామిత్రుఁడే యంతరాళమున నాఁపి యాతనికై వేఱులోకము (స్వర్గము) సృష్టింప మొదలిడెనఁట. దేవతలు వెఱచి సృష్టికిఁ బ్రతిసృష్టి యుండవలదని విశ్వామిత్రమహర్షిం బ్రార్థింప నాతఁడు మానుకొనెనఁట. కాన నేఁటికిని పని పూర్తిగాక నడుమగా నుండిపోయినతటి నద్దానిని త్రిశంకుస్వర్గమని పామెరగా ననుచుందురు.

త్రిశర్కరలు, శర్కరత్రయము (త్రిసితా) ఆయుర్వేద వైద్యశాస్త్రమున ౧ హిమోత్పన్నము (యావనాళశర్కర) ౨. గుడోత్పన్నము (చెఱకురసమునుండి తీసిన శర్కర) 3 మధురా (మధూ (ఇప్పపువ్వు) త్పన్న) శర్కరలకు శర్కరాత్రయ మనిపేరు.

కొందఱు మధురాయన నిప్పపూవు సంబంధము కాదనియు తేనె యనియుఁ జెప్పుదు.

త్రిశూలగంగానది—నేపాలరాజ్యమున నోవాకోట లోవగుండా ప్రవహించుచు త్రిశూలి నదిం గల్సుకొని ముందునకు పోవుచు గండకీనది లేక కాళీగంగయొక్క భాగమునకు త్రిశూలి గంగయని యాప్రాంతమున నామముకలదు. కొందఱు త్రిశూలిగండకయనియు ననుచున్నారు. దీనిప్రశంస వరాహపురాణము ౧౪౫ అధ్యాయమునం గలదు.

త్రిశూలము (Trident)—హిందువులందు త్రిశూలము పరమేశ్వరుని యాయుధముగాఁ జెప్పఁబడినది. దక్షాధ్వరము, దక్షపుత్రికయు, శివునిభార్యయునగు సతీదేవి యాగాగ్నియమునందు మానసకల్పితాగ్నిచే శరీరమును దహింపఁజేసి కొన, పరమేశ్వరుండగు శివుండు వీరభద్రావతారరూపమున త్రిశూల మొకటి చేతఁబట్టి యట సిద్ధమై దక్షుఁడు మొదలగు దేవాపరాధులను శిక్షించి, యానవాలుగనా త్రిశూలము నటనాటి యంతర్హితుఁ డాయెనని చెప్పఁబడినది. ఆత్రిశూలము నట నేఁటికిని దక్షాధ్వరస్థానమునఁగల గుండమునందుఁ జూపుచున్నారు. అది శిలయో లోహమో పోల్ప వీలుగా కున్నది.

గ్రీసుదేశమున నాదికాలమునాఁ డొక త్రిశూలమును సముద్రాధిదేవత యనఁబడిన Poseiden దేవుఁడు తనయధికారచిహ్నముగ ధరించెనని చెప్పఁబడినది. ఈ Poseiden రోమనుల Neptune దేవుఁ డైనట్లు తేలుచున్నది. దీనినుండి తర్వాతికాలమున త్రిశూలము సముద్రస్వాతంత్ర్య చిహ్నముగాఁ దలంపఁబడినది. బ్రిటానియావిగ్రహము చేత త్రిశూలము ధరించి యున్నట్లు చిత్రింపఁబడుట యందు జొచ్చిగినదే.

ఆదికాలమున రోమనులయతిశయపుదినము లందు Gladiators త్రిశూలము ధరించువారని వినుదుము.

త్రిశూలరేఖ— పురుషసాముద్రికము చూ. స్త్రీసాముద్రికము చూడుఁడు.

త్రిశూలహస్తము— హస్తాభినయము చూడుఁడు. భరతశాస్త్రము చూడుఁడు.

త్రిశ్రజాతితాళములు - సంగీతశాస్త్రమున సప్తతాళములందుఁగల యైదుజాతులలో నొకటి. (జాతి (లయ) ప్రాణము చూ.)

త్రిశ్రపర్ణము (తాళము)--తాళములు చూడుఁడు.

త్రిశోటానది- నైమిశారణ్యమున జప్యేశ్వరమున సంగమించు నైదు నదులలో నొకటి.

(పంచనదములు, జప్యేశ్వరము, నైమిశములు చూ.)

త్రిస్రోతానది—దీని నిప్పుడు టీస్టా యనుచున్నారు. బంగాళములోని రంగపూర్ జిల్లాలో నున్న నది. దీని ప్రశంస మహాభారతము సభాపర్వము ౯ అధ్యాయమునను, కాళికా పురాణము ౭౭ అధ్యాయమును గలదు.

త్రిసమము— ఆయుర్వేద వైద్యశాస్త్రమున కరక, శొంఠి, తిప్పతీఁగ వీట్ల సమభాగములకు పేరు.

త్రిసితా— త్రిశర్కరలు చూడుఁడు.

త్రిస్తంభాసనము- యోగశాస్త్రమునఁ

చెప్పఁబడిన యాసనములలో నొకటి. కాలివ్రేళ్లు పైకి వచ్చునట్లును మడమలు పిఱుదులకు తగులునట్లును ధీరాసన స్వస్తికాసన వైఖరిని కూర్చుండి చేతులు హృదయమునం జేర్చుట త్రిస్తంభాసన మనియు, దీనియభ్యాసమున జఠరాగ్ని బలపడుననియుం జెప్పఁబడినది.

త్రిస్థానది— దీనిని టీస్టా అనుచున్నారు. ఇది సిక్కింరాజ్యముగుండా ఆగ్నేయవాహినియై బంగాళమున ప్రవేశించి గడచి బ్రహ్మపుత్రా నదిలో సంగమించుచున్నది. (బంగాళా దేశము చూడుఁడు.)

త్రిస్థానములు— వేదాంత యోగశాస్త్రములందు ౧ నాభిస్థానము, ౨ హృదయస్థానము, ౩ భ్రూమధ్యస్థానము త్రిస్థానము లనంబడును.

త్రిస్థాయులు— గీతమునందు నాదమునకు మందరస్థాయి యనియు, మధ్యమస్థాయి యనియు, తారస్థాయి యనియు భేదములు కలవు. అందు మందరస్థాయి చాలతక్కువ ధ్వనియు, తారస్థాయి చాల ఎక్కువధ్వనియు నిచ్చునవి. వీణ వాయించుటయందు త్రిస్థాయులను స్వాధీనముగ నుండునట్లు సాధకము చేసికొనుటకు త్రిస్థాయీ యభ్యాసమని వాడుదురు.

త్రిహిమములు (హిమత్రయము)— ఆయుర్వేద వైద్యశాస్త్రమున శ్వేతచందన, హరిచందన, రక్తచందన నములకు పేరు.

త్రీహవంతి గోత్రము జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

త్రైకిగోత్రము— నిధ్రువగణము చూ.

త్రైకూటులు— వీరింగూర్చి యంతగా దెలియకున్నది.

త్రైత గోత్రము—విష్ణువృద్ధ ఉపగణము చూడుఁడు.

త్రైతుంది గోత్రము—భరద్వాజ ఉపగణము చూ.

త్రైదేహ గోత్రము—భరద్వాజ ఉపగణము చూ.

త్రైపణయ గోత్రము -నిధ్రువగణము చూడుఁడు.

త్రైయ్యారుణి—"వైతహవ్య ఆరుణి"- ఆరుణి ఋషిప్రోక్తము లగు సూక్తములు ఋక్కృష్ణయజుర్వేదములలోను, సామశుక్లయజుర్వేదోపనిషత్తులలోను, కొన్నికొన్ని కాన్పించుచున్నవి. కాని త్రైయ్యారుణికృతిగ్రంథ మేదియుఁ గాన్పించదు.

వైతహవ్య ఆరుణి యనుటచేత వీతహవ్యుని కుమారుఁడగు ఆరుణి యనునర్థము కలుగుచున్నది. ఆకాలమున నింకొక్క యారుణి యున్నట్లు స్పష్టము. కఠ, ఛాందోగ్య, బృహదారణ్యకోపనిషత్తులలోను భాగవతమునఁ బెక్కుతావులను వేరొక యారుణిచరిత్రము కాన్పించుచున్నది. అతనికి ఉపనిషత్తులలోను, భాగవతములోను, పాంచాలారుణి యను పేరుకలదు. అతఁడు శుక్లయజుర్వేదప్రవర్తకుఁడగు యాజ్ఞవల్క్యుని మహాకార్యములో నాచార్యుఁడని, బృహదారణ్యకోపనిషత్తునందలి గురుపరంపరలో గలదు. ("శ్వేతకేతు" చూ. "యాజ్ఞవల్క్యుఁడు" చూ.) ఈ పాంచాలారుణి వేదగురు వగుటచే నాతని నొకవ్యాసునిగా నిటీవలివారు వాడుచు వ్యాసుండనిరేమో.

త్రైలోక్యనాథక్షేత్రము— హిమవత్పర్వత ప్రదేశమున లాహూరులోని కంగ్రా డివిజన్ కు చేరి చంద్రానది, భాగానది కలిసి చంద్రభాగ యనుపేరం బరఁగ నారంభించు రెండునదుల సంగమమునుండి దిగువను 32 మైళ్లదూరమున (చంద్రభాగానది ఎడమతట్టున) త్రైలోక్యనాథ

దేవస్థానము కలదు. ఇట శివలింగము గాక త్రైలోక్యనాథుండగు నీశ్వరునివిగ్రహము కలదు. దీనిని శివస్థానమని హిందువులును అవలోకితేశ్వరవిగ్రహమని బౌద్ధులును చెప్పుచున్నారు. అచటివారు దీనిని పాండవప్రతిష్ఠ యనెదరు.

త్రైవర్ణ లేక త్రైవర్ణ్యగోత్రము — ఉపమన్యుగణము చూడుడు.

త్రైషకి గోత్రము— జౌపాధ్యఉపగణము చూడుడు.

త్రోయింగ్ ఎ టబ్ టు ఎ వేల్ — Throwing a tub to the whale చిన్న ప్రతిఘాతముతో పెద్ద బాధను తొలంగించుకొనుట కీడ కని వాడుచున్నారు. తిమింగిలము గొప్ప బలాఢ్యమగు పెద్దజంతువైనను తనకు సమీపించు చిన్నవస్తువులకు వెఱచి పాఱిపోవు ప్రకృతిగలజంతువు. కాన తిమింగిలపు వేంటయందు అపాయసూచన కల్గి చిన్ననావలు వెఱచుకొని ఒక Tub (తొట్టె) ను నీటియందు వదలి తిమింగిలమువైపు త్రోయ, నద్దానికి వెఱచి యది దూరము పాఱిపోవునంట.

త్రోయుట-లాగుట—చక్రములపై నడుచుబండ్లు, రోడ్డురోలర్లు (Road Rollers) మొదలగు బరువుగను తిరుగుచు కదలునవిగను నుండువాట్ల త్రోయుటకన్న లాగుట సుకరము. శరీరావయవములు చాంచియుండునప్పటికన్న ముడిచియుంచుతఱి నెక్కువబలము నుపయోగింపం గలవు. కాన చేతులు చాచి త్రోయుటకన్న వంచి లాగుట సుకరము.

భోషాణములు మొదలగువాట్లపై పట్టుదొరకదు గాన లాగుటకన్న త్రోయుటయే సుకరమనిపించును. నీట పడవలను తెడ్లతో నడిపించుతఱి లాగుటయే యగును గాని త్రోయుట కానేరదు.

ఏదోయొక యిబ్బందివలన వీలు గాకుండిన దక్క తక్కినయెడల లాగుటయే సుకరము.

త్ర్యంజనము (అంజనత్రయము)— నీలాంజనము, రసాంజనము, పుష్పాంజనముల కాయుర్వేదవైద్యశాస్త్రమున పేరు.

త్ర్యంబకగోత్రము-భరద్వాజఉపగణము చూడుడు.

త్ర్యంబకక్షేత్రము— బొంబైరాజధాని నాసికజిల్లాయందు, నాసికపట్టణమునుండి యిరువదిమైళ్ళ దూరమునంగల పట్టణము. గోదావరీ (గౌతమీ) నదీజన్మస్థానమగుట ప్రసిద్ధస్థానతీర్థమైయున్నది. ఒకపాటి కొండపై గౌతమమహర్షియాశ్రమ ముండినస్థానమును నం దాయనచేం బ్రతిష్ఠింపం బడిన గౌతమేశ్వరశివలింగమును, నట నొకతొట్టియందు మూండు రంధ్రములగుండా పైకివచ్చుచు కలిసి గోదావరీనదియై ప్రవహించు జలములును గలవు. వీటినే త్ర్యంబకము (మూండుఉదకములు) అని యందురు. మఱియు దీనింబట్టియే గౌతమేశ్వరశివలింగమునకు త్ర్యంబకేశ్వరుం డనియుం బేరు వచ్చుట యయ్యెను.

త్వక్పంచకము— ఆయుర్వేదవైద్యశాస్త్రమున ౧ న్యగ్రోధ (మఱ్ఱి) ౨ ఉదుంబర (మేడి) 3 అశ్వత్థ (రావి) ౪ ప్లక్ష (జువ్వి) ౫ వేతసము (బెత్తపుచెట్టు) వీటిత్వక్కు (పైబెరడు) లకు పంచత్వక్కు లనిపేరు.

త్వక్పత్రిత్రయము— ఆయుర్వేదవైద్యశాస్త్రమున ౧ ముద్దలవంగపట్ట, ౨ హింగుపత్రి, 3 ఆకుపత్రి, వీటికి త్వక్పత్రిత్రయమనిపేరు.

త్వక్పాకము—ఆయుర్వేద వైద్యశాస్త్రమున శుష్కింపంజేయు రోగమునకు త్వక్పాక రోగమని పేరు.

త్వక్సారత్రయము— ఆయుర్వేదవైద్య

శాస్త్రమున 1 నెదురు, 2 జనుము, 3 దాల్చిన చెక్క, వీటికి త్వక్సారిత్రియ మని పేరు.

త్వరితకాధాన్యము-ఇది ధాన్యభేదము. దీనిబియ్యము చాల త్వరితముగా నుడికి యన్న మగును.

త్వష్ట—ఈపేరుగలవారు పెక్కు ప్రసిద్ధులు. బ్రహ్మమానసపుత్రులలో నొకత్వష్ట కలఁడు. ఈతనిసుతునిఁ జంపుటవలన నింద్రునకు బ్రహ్మహత్యా మహాపాతకము కల్గెనని చెప్పఁబడినది. శుక్రాచార్య పుత్రులలో నొకత్వష్ట కలఁడు. ఈతఁడు దైత్యగురువు. ద్వాదశాదిత్యులలో నొకని పేరు త్వష్ట. ప్రియవ్రతుని సంతతియందు యైన ననుని కుమారుని పేరు త్వష్టయే. చండామార్కులని సోదరుల దొకత్వష్ట. (చండామార్కులను చూ.)

త్వష్ట్రీదేవి—(సంజ్ఞాదేవి లేక పద్మినీ దేవి. సూర్యుని భార్య. ఈమెయొక్క ఛాయయె ఛాయాదేవి. సముద్రమున బడబా(రూప (గుఱ్ఱము)మునసున్న దీమెయే. ఈమెసంతతియే అశ్వినీదేవతలు.

త్వాంష్ట్రాయణగోత్రము—భృగుసంతతి. (అష్ట పేరుగ నము చూ.)

త్వాష్ట్రాయణగోత్రము—(జమదగ్ని వంశ ఉపగణము చూ.)

థగ్గులు- ఇది భారతదేశపు బందిపోటుసంస్థ. ఈదుర్మార్గులగు దొంగలు తోలుత మహమ్మదీయులుమాత్రమే యుండిరి. తరువాత హిందువులును గాని దానుగాను మహారాష్ట్రులును మొదలగువారు సీదుర్వృత్తి వ్యాపించి థగ్గులు బలపడి దేశ మల్లకల్లోల మొనర్చుచుండిరి. వీరికి కాళి యొక్క దైవతమని తలంచి యుందురు. క్రీ. శ. 1826-1835 కాలమునఁగల్గిన అరాజకకాలమున వీరు ప్రబలి 1835 లో నడంచివేయఁబడిరి.

థానాజిల్లా—దీనిను త్రికోంకణ మనియు నందురు. థానాపురము ప్రధానస్థానము (బొంబాయి రాజధాని చూ.)

థామకుగురాజీ— ప్రాణనాటక్కులు చూడుఁడు.

థాసోద్వీపము-కేండియాద్వీపము చూ.

థియాక్రసీ – 1 Theocracy గ్రీకు భాషాజన్యము. భగవంతుని ప్రతినిధులుగ నుండి పరిపాలన చేయువారి రాజ్యతంత్రము. అనఁగా మతగురువులచే నడుపఁబడు రాజ్యతంత్రము. 2 Theocrasy— భగవంతుని గురించిన ధ్యానము.

థియాలోజీ కల — ఇది ఆంగ్లకల. దేవునిం గూర్చియు, మనుష్యులం గూర్చియు, వారికి నొకరి యన్యమునగల సంబంధములు, బాధ్యతలను గూర్చియు, వివరించుకల. ఇది ఏమతమునకుం జెందనిది గానట్లు నిర్ణయింపఁబడినను (బహుశః కలలు క్రైస్తవ లగుటవలన) క్రైస్తవ మతానుసారముగ లక్షణము లచ్చటచ్చట స్ఫురించుచుండును.

థియిజమ్ (Theism)— గ్రీకుభాషా జన్యము. ఈశ్వరునియందు గాఢముగు నమ్మకముగల మతము, శాస్త్రము.

థియోరా క్షత్రియులు — చౌహాను శాఖకు చెందిన క్షత్రియులు చూడుఁడు.

థియోటెక్ని (Theotechny)— మానవాతీతమగు శక్తులను గలిగిన మూర్తులనుగురించిన కథలు, పురాణములు మొదలగువానిని గురించిన కల.

థిస్టిల్ ఆర్డరు నైటుహుడ్ — ఇది స్కాట్లాండు దేశపు బిరుదము. ఇచట Thistle అనిన ఈటె యనిభావము ట. ఈ యూర్డరునం దొక ప్రభుండును, పదునార్గురు Knights ను గలరు. క్రీ. శ. ౧౬౮౭ లో స్థాపింపఁబడినది.

థిస్పిస్ (Thespis)— గ్రీకునాటకకళా పితామహుండు నాటకప్రదర్శనమును మొదటఁ బ్రారంభించిననాఁడు.

థీబీసు పురము— ఈజిప్టు దేశమున నైలునదీతీరమున (ఎగువ) నున్న పాడుపడిన తావు. ఇది ఎక్కువగా పురాతనపు పాడులు గల తావని ప్రసిద్ధముగ పొందియున్నది. కార్నాకు, లక్సారు, పాత పట్టణము లిచటనే కలవు. విగ్రహచిత్రములును కలవు. ఈజిప్టు పు ట్రాల్లింటికి లిపు లిట్టు కట్టడములపై విశేషముగాఁ గలవు.

థెర్మో ఎలక్ట్రొమీటర్ (Thermo Electrometer— విద్యుచ్ఛక్తియొక్క బలమును గమనమును గుర్తించుట కుపయోగపడు పరికరము.

థెర్మోకెమిస్ట్రి (ThermoChemistry)— రసాయనిక పరిణామములను దెలుపు పరికరము.

థెర్మోగ్రాఫీ (Thermography)-ఉష్ణమును దెలిసికొనుట కుపయోగపడు పరికరమునకు థెర్మోగ్రాఫ్ అనియు, ఆవిధానవిద్యకు థెర్మోగ్రాఫీ అనియు పేరు.

థెర్మోబేరోమీటర్ (Thermobarometer)— వాయుపూరణమును సంచలనమును, శీతోష్ణములను దెలిసికొనుటకు వీలగు పరికరము.

థెర్మోమీటర్ (Thermometer) — శీతోష్ణపరిమాణమును దెలిసికొనుట కుపయోగపడు పరికరము. పాదరసము, సారాయము (Alcohol) అను సన్నని గాజుగొట్టమునందు నమర్పఁబడి యొకవిధమగు కొలతలను గలి యుండును.

థెర్మోస్కోప్ (Thermoscope) — శీతోష్ణపరిస్థితులను కొలతల కవసరము లేకుండఁ దెలిసికొనఁదగిన పరికరము.

థేరోలజీ (Therology)— గ్రీకుభాషాజన్యము. పాలనిచ్చు స్తనములుగలజాతి జంతువులనుగురించిన శాస్త్రము.

థైమోల్ (Thymol) — దీనిం బూర్తి solid-phenol obtained from essential oils of Thymus Vulgaris (thyme), monarda punctata (horse mint) and carum copticum (ajown) అని చెప్పఁబడినది.

థోమిజమ్ (Thomism) — సెయింటు థామస్ అనువారియొక్క మతసిద్ధాంతములు. రోమను క్యాథలిక్కు సిద్ధాంతములకుఁ బేరుపుగ నుండును.

థోరియానైట్ (Thorianite)— ఇది యొక Mineral అని చెప్పఁబడినది. దీనిలో Thorium-cerium-uranium అనునవియుఁ గొన్ని Rare earths ను నుండును. సింహళమున దొరకుచున్నది.

థోర్నియా (శాఖ) క్షత్రియులు— శిశోదియా (శాఖ) క్షత్రియులు చూడుఁడు.

థ్రెప్సోలోజీ (Threpsology)— గ్రీకు భాషాజన్యము. శరీరశాస్త్రమునం దాహారము, పోషణములను గురించినశాస్త్రము.

థ్రెమ్మెటోలోజీ (Thremmatology) — గ్రీకుభాషాజన్యము. జీవశాస్త్రమునందు జంతువులు, మొక్కలు మొదలగువానిని బెంచుటను గురించిన శాస్త్రవిషయము.

దండక భూపతి (దండకుఁడు) — ఇతఁడు ఇక్ష్వాకుమహారాజుపుత్రుఁడు. (వైవస్వతమనువు చూ.) ఇతఁడు దైత్యసహవాసమున నాతిసత్కృత్యనిరతుఁడై యుండ నాతని తండ్రి చేయునది లేక యితని వింధ్యారణ్యమున నిలిపెను. అట శుక్రునిశిష్యుఁడై మధుమతి యనుపురము గట్టుకొని యాప్రాంతభూపాలుఁడై యుండెను. దానికి దండకపురి మనియు, అరణ్యమునకు దండకారణ్య మనియు నాటనుండియే పేరు గల్గెను. ఒకతఱి శుక్రాచార్యుని యాశ్రమమునకు నాయన జ్యేష్ఠపుత్రిక అరజ యను కన్య చుండ నామెం గాంచి కామించి యామె వలదని వారించుచున్నను బలాత్కరించి యామెను చెఱచెను. దానిం దెలిసి శుక్రుం డలిగి యతనిని శాపహతిం గూల్చెను. (అరజ చూ.)

ఇంకను రావణుని మాతామహుఁడగు మాల్యవంతుని సోదరుఁడును, సుకేశునికుమారుఁడును నగు సుమాలిపుత్రుఁడు దండకుఁ డను పేరుగల దానవుఁడు కలఁడు. ఈతని సోదరుఁ డొకఁడు సుమాలి కలఁడు.

దండకము — ఒకజాతి [illegible]గము.

దండకవిలె (కొండవీడు) — దండకవిలె యన ,, దేశపరిపాలన పద్ధతులు, లేక దేశచరిత్రాంశములంగూర్చి వ్రాయఁబడిన పుస్తకము'' అని మెఱుంగునది. ఇది దేశచరిత్రయం దొకభాగము. ఆంగ్లమున దండకవిలెకు Local Records అనెదరు. దండకవిలె కొండవీటిరాజ్యమున వ్రాయఁబడుట 'కొండవీటిసీమ దండకవిలె' యని సుప్రసిద్ధమై యున్నది. దండకవిలె పదప వినుకొండకు వ్రాయఁబడినట్లు వినుదుము కాని యితర దేశములంగూర్చి వ్రాయఁబడినట్లు మన కేమియుం దెలియదు. కాన నీవ్యాసమునందు వివరింపఁబడునది కొండవీటిసీమ దండకవిలె యని స్పష్టముగ నెఱుంగవగును.

కొండవీటిసీమంగూర్చి వివరింప వలయును. కొండ యనిన పర్వతమని యెల్లరెఱింగినదే. వీడనిన పట్టణము గాన కొండయం దున్న వీడు కొండవీడని పిలువఁబడెను. ఇది రాజధానిగ పరిపాలింపఁబడిన (పరిసర) దేశము కొండవీటిసీమ యనఁబడెను. ఆసీమంగూర్చి వ్రాయఁబడిన దండకవిలె ,,కొండవీటిసీమ దండకవిలె'' లేక ''కొండవీటి దండకవిలె'' యని ప్రసిద్ధమాయె నున్నది. ఇక్కడ వినుకొండ దండకవిలె యుంటే ప్రసిద్ధికి రాలేదు. ఇంతియ గాక వినుకొండను సీమ నేలినవారు కొండవీటిప్రభువులకు సామంతులే గాన దీనియందలి భాగమే యనుటయు పాటింపఁబడలేదు. ఈ దండకవిలెనుబట్టి పూర్వకాలపు (?) దేశపరిస్థితులు తెలియుచుండఁ జరి[illegible] ముస కాధారమై యున్నది.

దండకవిలె పురాతనపు పూర్వగాథలుగల గ్రంథము. ఇదొకరిచే వ్రాయఁబడినది కాదు. ఒకరాని నారాంభట్టుగారనువారిచే శాలివాహనశకము [illegible]లో వ్రాయఁబడిన ప్రతిగా దెలియుచున్నది. సంపుటము కోటప్పగారనువారు దీనిం జక్కగ వ్రాయించినట్లు దండకవిలెయందే కలదు. కాని కోటప్పగారు గ్రంథమునో యందు వివరింపఁబడలేదు. ఏకాలమున వ్రాయఁబడినదియును వివరింపఁబడియుండను లేదు. కొండవీటిసీమయందున నున్న పురపట్టణములను ఆయాస్థ గ్రామకరణములకు నాయకుఁడై యుండినట్లును కరణములందఱిచేతను పూర్వగాథ కైఫియ్యతులు వ్రాయించి తెప్పించి తనవిమర్శక్రింద దండకవిలె వ్రాయించె ననియు బలముగు ప్రతీతి కలదు. ఇందు వివరింపఁబడిన సంగతుల నిక్క మోజింతుము గాక. ముఖ్యములనే యిందు వివరింతుము.

కొండవీటి పర్వతము సముద్రభూమట్టముపై

౧౭-౨౫ అడుగులయెత్తు గలది. దీని చుట్టుకొలత భూమట్టముకడ ముప్పది మైళ్లుండును. గుంటూరు మండలమున నర్సరావుపేట తాలూకాయం దున్నది. ఇది యొకకొండ యైనను మూడు భేదభాగములం గల్గియున్నది. ౧ బ్రహ్మమూర్తికొండ, ౨ రుద్రపాదశిఖరపు కొండ, ౩ గురునాథునికొండ. ఈపర్వతమున మూడు భాగములం గల్గి ౪౧ శాసనములు కలవని లెక్క వేయుచున్నారు. ఈ [illegible] క్రీ. శ. ౧[illegible] సంవత్సరము నెల ౧౨ తేది [illegible] శాసనములచే వ్రాయించినది. [illegible] పర్వతశిఖరములకు [illegible] రులు చెదురుగల [illegible] మాసినవి. ఇంక నివి గాక వేర్వేరుగ నప్పుడప్పుడు ప్రత్యేకముగ ౧ నాగార్జునకొండశిఖరము, ౨ [illegible] పుపాయకొండశిఖరము, (సూరిగాడు [illegible] కొండ [illegible]) ౩ మునిక్కలగట్టుబోడు, ౪ [illegible], ౫ బాలబోడు, ౬ [illegible] గట్టుబోడు, ౭ కాకిగట్టుబోడు, ౮ ఎల్లమ్మ [illegible] ననుశిఖరము లనునవి గలవు. కాన పర్వతమునకు ౮ శిఖరములు గలవని తెలియుచున్నది.

ఇందు బొల్లమూరుశిఖరమున శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి గలదు. అందు నేడును వివాహములు జరుగుచున్నవి. మంచిస్థితియందే యున్నది. రుద్రపాదశిఖరమున శ్రీకంఠేశ్వరాలయముశిథిలమై దానియెదుట(రుద్ర)పాదముం బోలిన చిన్న జలకుండము కలదు. ఇదిజ్ఞాతియందు పాదముంబోలిన పల్లము. దీనియందలి జలములు కృష్ణానదియందలి జలములతో సంబంధము కలవి యందురు. జలము లానదీజలములం బోలి యుంటయు, ఆనది వెల్లువ వచ్చినతఱి రుద్రపాదమందలి జలము లధికమై యుప్పొంగుటయుం గల్గుచుండునంట. కొండవీటిరాజుల యధికారము నస్తమించినతోడనె మహమ్మదీయు లదేయదనుగ నిత్తావు నాక్రమించి దానిపై నిర్మింపఁబడిన మంటపమును దరగాగా నొనర్చి కంజూరీయుత్సవములు, నమాజులు చేసికొనుచున్నారంట. గురునాథుని కొండశిఖర మెక్కుటకు వీలులేనిది. భయంకరమైన చరియలతో మిక్కిలి యేటవాలుగానుండి చూచుటకు మాత్రమే వీలగును. ఈకొండవీటికొండయందు దేశు గుహలు కలవు. అవి నైసర్గికము లనియు, ప్రకృతినిర్మాణము లనియు నచటివా రనెదరు. గుహాల కీప్రాంతమున గయి యని పేరు వాడుచున్నారు. ౧ కొండ నరసయ్య (నృసింహస్వామి) గయి, ౨ చను గొండ దగ్గిరనున్న గయి, ౩ బిళంబినరసింహస్వామిగయి, ౪ బైరాగులగయి, ౫ మేకలగయి, ౬ మేడలబండ దగ్గిఱనున్న గయి, ౭ ఏడెల్లగయి.

పైన వివరింపంబడిన (గయి) శిఖరములలో ఘనభాగము పర్వతముపై తూర్పుభాగమున నున్నవి. వాటికి పడమటిగా పర్వతోపరిభాగమున మూడుమైళ్ళ పరిమితిగల చౌకపు సమతలప్రదేశము కలదు. అందు ౧ వెదుళ్ళచెఱువు, ౨ ముత్యాలమ్మ, లేక కూనలమ్మచెఱువు, ౩ పుట్టాలమ్మచెఱువు ననుమూడు నిర్మలజలపూరితములగు (ఒకపాటి) సరస్సులుకలవు. మఱియు ముఖ్యరాజనివాసభవనము లీమైదానమునందే నిర్మింపఁబడినవి. అందొక జనివాసభవన మిప్పుడు ఫారెస్టుబంగాళాగా నొనర్పంబడినది. వెదుళ్ళచెఱువునకు పశ్చిమమున నొకమండపము గలదు. అది కేవల స్తంభములవైననే నిర్మింపంబడి పదునే డడుగుల వెడలుపున నలువదియడుగుల పొడవుగల స్తంభములమధ్య నున్నది. అద్దానిని రెడ్డిప్రభువులనాఁటి భోజనశాల యనుచున్నారు. ముత్యాలమ్మచెఱువునే కూనలమ్మచెఱు వనుటయుం గలదు. పుట్టాలమ్మచెఱువుగట్టుననే రెండు దిగుడుబావులు

కలవు. అవి నిర్మింపంబడిన వనియే తోఁచెడిని. మఱియు నాచెఱువున కీశాన్యభాగమున నొక శివాలయ మున్నది. దీనికి రెండు మండపములును, నందు పదునేను శిలాశాసనములును గానసగుచున్నవి. ఇంక నీపరిసరముల నే రెండేసి వరుసలుగా నిరువదిరెండేసి స్తంభములపై నిర్మింపంబడిన మండప మొకటియు, నిరువదినాలుగేసి స్తంభములపై నిర్మింపంబడిన మండప మొకటియుఁ గలవు. వీటి పరిసరమున నే యొకకొండ కందరమున శివలింగ మొకటి కలదు.

ఈసమతలప్రదేశముంజుట్టి పర్వతశిఖరములు చుట్టి కల్పుకొనుచు నిర్మింపబడిన కోటగోడయు, నొకతావున నైన వేఱువేఱు కోటలును నిర్మింపబడియున్నవి. వీటియందు గోడలపొడవునను బురుజులు కలవు. ఇవి యిరువదిమూఁడుగ లెక్కింపబడినవి. అందుఁ గొన్ని శిథిలము లగుచున్నను చక్కఁగఁ దెలియ నగుచుండి వేర్వేరు నామములచె బరఁగుచున్నవి.

౧ కోనేటయ్యబురుజు, ౨ పెదతోటుపలెయ్యబురుజు, ౩ చుక్కలకొండ (తారా) బురుజు, ౪ సజ్జామహాల్ బురుజు, ౫ బొల్లుమూరియ్యబురుజు, ౬ కాటేర్తిబురుజు, ౭ మిరియాలచట్టుబురుజు, ౮ పాముకుదురుబురుజు, ౯ గండికాలువబురుజు, ౧౦ పోతరాజుబురుజు, ౧౧ జెట్టిబురుజు, ౧౨ లేళ్ళకురువబురుజు, ౧౩ పడమటిగవనుబురుజు, ౧౪ హనుమంతునిబురుజు, ౧౫ వీరన్నబురుజు, ౧౬ బహ్మదేవుని బురుజు, ౧౭ తిరుపతిబురుజు, ౧౮ బోడెంకొండలబురుజు, ౧౯ తూర్పుకట్టెలబురుజు, ౨౦ ఆళ్ళవారిబురుజు, ౨౧ ముల్లగూరమ్మబురుజు, ౨౨ రాజుబురుజు, ౨౩ మల్కాబురుజు.

జెట్టిబురుజునకు దక్షిణమున కట్టెలదిడ్డిదర్వాజా కలదు. దానిదక్షిణనే దక్షిణముగ నెమల్లిబురుజు వని యొక చిన్నబురుజు గూడఁ గలదు. దీనిని గల్పిన నిరువదినాల్గు బురుజు లయ్యెడిని. మిరియాలచట్టుబురుజున కుత్తరమున నే యున్న చుక్కలకొండ, లేక తారాబురుజు నాశ్రయించియే ప్రత్యేకింపఁబడిన ప్రత్యేకపుకోట యైనను గలదు. కొండపైనున్న నీకోటయావరణపు సమతలప్రదేశమున రెండుమసీదులు నిర్మింపఁబడి నుంచిపఁటియుండే యున్నవి. కొండపైకి నెక్కుటకు సోపానమార్గము కలదు. పూర్వపు కొండవీటిపురము, ముఖ్యముగా కొండ నగునను, పర్వతము యొక్క పశ్చిమ దిశను, వాయువ్యదిశను, ఉత్తరదిశను వ్యాపించియుండెను. ఆప్రదేశము వేర్వేఱు కోటలుగ విభక్తమై యుండెనని చెప్పుటకుఁ దగినంత సాక్ష్యము లున్నట్లు తోఁచెడిని. ఆకోటల పేరును నాట్లు దర్వాజాలు గానసగుచున్నవి. ఆరి పుట్ట కోట, గోపీనాథపురపు కోట, కుంచినపుపుకోట ముదలగునవి. ఆప్రదేశపట్టణము పతితమై యుండుట గానసగుచున్నది. దేవాలయములు పెక్కులుండెను. అందు కొన్ని మసీదు లైనవి.

కొండకు నా భాగమున కింది స్థలమున "గృహరాజు మేడ" యను రాజభవన ముండెనట. అది యిప్పుడు పాడుబడి యున్నది. దీనిం గూర్చి శ్రీనాథుని పోతరాజున కుత్తరము వ్రాసెనని యనుచున్నారు. కొండవీటిపురమున నుండిన శిల్పచిత్రము లితరతావులకుం గొంపోఁబడిన వందురు. ఒకకళ్యాణమంటపము సమూలముగ తీసికొని పోవఁబడి పురుషోత్తమపట్టణపు విష్ణ్వాలయమునం దమర్పంబడిన దనియు, గుంటూరులోని నృసింహస్వామి దేవాలయమునకు పెక్కు శిలాచిత్రము లిటనుండి గొంపోఁబడిన వనియు నిచటివా రనుచున్నారు. ఆదిని కొండవీడు పేటవాడల (పేటల) పురమై యుండెననియు,

తూకిలనాడు పదునెనిమిది పేటలవఱకుఁ బెరిగెననియు నందురు.

ఇంక కొండవీటిరాజ్యమున ౧ కొండవీడు, ౨ వినుకొండ, ౩ బెల్లంకొండ, ౪ నాగార్జున కొండ యను నాల్గు ప్రభుత్వము లుండెనంట. వీట్లకు గిరిదుర్గము లనుపేరు వాడుకయందుండె నంట. రాజ్యమిప్పటి గోదావరిజిల్లాలు కొంతను, కృష్ణాజిల్లా, గుంటూరుజిల్లా, నెల్లూరుజిల్లా, కర్నూలుజిల్లాలందును వ్యాపించి యుండెనంట. ఇందు పదునాల్గు సీమలును, అందు ౨౦౪౮ గ్రామములు నుండెనంట.

సీమలు	గ్రామములు.
౧ అమ్మనబ్రోలు సీమ	౫౫
౨ అద్దంకి సీమ	౫౫
౩ ఉదయగిరి సీమ	౮౦
౪ కోట సీమ	౬౦
౫ కందుకూరు సీమ	౬౫
౬ కొండవీటి సీమ	౫౮౦
౭ చుండి సీమ	౪౪
౮ దర్శి లేక పొదిలె సీమ	౬౬
౯ దూపాటి సీమ	౩౬౧
౧౦ నల్లూరు సీమ	౧౫౦
౧౧ బెల్లంకొండ సీమ	౧౦౦
౧౨ మాచెర్ల సీమ	౫౮
౧౩ వినుకొండ సీమ	౨౨౫
౧౪ నాగార్జున కొండసీమ	౧౫౦

మొత్తం పేటక్రింద ౨౦౪౮ గ్రామములు.

ఇవి యన్నియు ౨౨౫౦౦ చతురపుమైళ్ళుండునంట. నాగార్జున కొండసీమయందుండిన ౧౫౦ గ్రామము లింకను నైదు సముతు క్రింద విభజింపఁబడి యుండె ననియు అవి (౧) మాచెర్లసముతు ౬౪ గ్రామములు, (౨) గురజాలసముతు ౧౬, (౩) కారెంపూడిసముతు ౧౪, (౪) తంగెడసముతు ౪౪, (౫) తుమ్మకోటసముతు ౧౨ గ్రామము లని దండకవిలెయందుఁగలదు. ఇంక నివి యన్నియు ౮౪ తానాకచేరీ లుండుదుర్గములుగ విభజింపఁబడి యుండెనంట. ఈ విధానము రాజరాజనరేంద్రుని సుతుఁడగు కరికాలచోళుఁడు లేక రాజేంద్రచోడుఁడు లేక కులోత్తుంగచోడుని పాలనమునాఁ డేర్పడినదె ననియు, నైజాం ప్రభుత్వమున ఉప్పుపన్ను విధింపఁబడి సముద్రపుటొడ్డున ౩౬ గ్రామములు కల్పి ఉప్పుమహలను పేరఁ బరఁగుచు నిజాంపట్టణము ప్రధానస్థానముగ పరిపాలింపఁబడె ననియుఁ జెప్పఁబడి యున్నది.

ఆకాలమున నాల్గుమూరలు ఒకబార యనియు, నాలుగుబారలు ఒకకట్ట (గడ) యనియు, నాల్గునందలకట్టలు ఒకకుంట యనియు, నూఱుకుంటలు ఒక కుచ్చెల (లేక తూము లేక ఖండీ) యనియుఁ దెలిసెడిని. ఇది భూమికొలతమానమునంట.

ఇకాలమున నాకొండవీటిపర్వతమున సీతాఫలపుచెట్లు, కుంకుడుచెట్లు, చింతచెట్లు, మామిడిచెట్లు మాత్రము ఫలవృక్షములుగ నేఁటికి వేయి రూప్యముల ఆదాయము ప్రభుత్వమునకందించుచున్నవి. వ్యవసాయములు గానరావు. చిఱుతపులులు మొదలగు సత్వమృగములవలనను, సాంతికన్న నధికముగ చోరులవలనను భయమున్నది. పై విషయములు మొదలగువాటి నెఱిఁగించునది యీ కొండవీటి దండకవిలె. (రెడ్డిప్రభువులు, కొండవీటిరాజ్యముచూ.) వేమనయోగి (కవి) కొండవీటియందు పశ్చిమవీథి నిజన్మించియుండినవాడని

ఆ. వె. ఊరు కొండవీడు, నునికి పశ్చిమవీథి
మూగచింతపల్లి మొదటియిల్లు
నెడ్డెరెడ్డికులము నేమి తెల్పుదు నింక
విశ్వదాభిరామ వినుర వేమ.

యనుపద్యము నుండి కొంద ఱనుచుందురు. (వేమనయోగి కవి చూ.)

దండకారణ్యము--ఇందొక భాగమునకు జనస్థాన మని పేరుండె నట. బుందెల్‌ఖండు మొదలు కృష్ణానదివఱకుం గల యటవీప్రదేశము లన్నియు దండకారణ్యములోనివే యని Journal of Asiatic Society of Bengal 1894 సం॥ 242 పుటలో వ్రాయంబడినది.

భవభూతి జనస్థానమునకు పశ్చిమముగ నుండినదిగా తన ఉత్తరరామచరిత్ర ౧ అంకమున వివరించియున్నాఁడు. శ్రీరాముఁ డిచట జాలకాలము తనయరణ్యవాసవిధిని గడపెను. (అరణ్యములు చూ.)

దండపాణి--పాండవవంశీయుఁడగు క్షత్రియుఁడు. తండ్రి మహీనరుఁడు. పితామహుఁడు దుర్దముఁడు. పుత్త్రుఁడు నిమి (పాండవవంశము).

కాశీక్షేత్రమున వేఱొక దేవస్థానము పాణిని కలదు. ఈదండపాణి గంధర్వుఁ డనియు, నట తపం బొనర్చి విశ్వేశ్వరుని మెప్పించి పురరక్షకుఁడుగ కాశీయందు నియమింపఁబడిన వాఁ డనియుఁ గాశీఖండమునందుఁ జెప్పఁబడినది.

దండపాతము--సన్నిపాతములలో నొక భేదజాతిరోగము.

దండమాతంగద్వయము — ఆయుర్వేద వైద్యశాస్త్రమున గ్రంథితగరము, పిండీతగరములకు పేరు.

దండవృక్షద్వయము — ఆయుర్వేద వైద్యశాస్త్రమున చెముడు, బొంతచెముడు లకు పేరు.

దండసహితాతపత్రరేఖ— కఱ్ఱతోఁ గూడనున్న గొడుగని యర్థము. (పురుషసాముద్రికము చూ. స్త్రీసాముద్రికము చూ).

దండాపూపికాన్యాయము- దండమన కఱ్ఱ. అపూప మన అప్పములు. కఱ్ఱకు అప్పములు గ్రుచ్చఁబడినయెడల కఱ్ఱనుగొంపోవుచో అప్పములు గూడ దానితోడనే నడుచును. ఒకి దానితో బంధింపఁబడిన వేఱొకదానిం గూర్చి యీ న్యాయము వర్తించును.

దండాశ్వుఁడు— చంద్రాశ్వుఁడు చూ.

దండిగోత్రము (తండిగోత్రము)— అగస్త్యఉపగణము చూ.

దండిగోత్రము— కపిఉపగణము చూ.

దండిన్యాయము— దండము గలవాఁడు దండి. కఱ్ఱలు పట్టుకొన్నవాని గాన బ్రాగితిగా నాడి నెదురుకొనుటయు నని భావము.

దండి లేక తండిగోత్రము- సాంకృతి ఉపగణము చూ.

దంతకుల (దెంతకుల) గోత్రము— ఆర్వేలనియోగుల ౧౦౧ గోత్రములలో నొకటి. (ఋషిగోత్రములు చూ.) దంతకుల (దొంతకుల) గోత్రము. ద్వ్యార్షేయ (౧౬) గోత్రము. సంకృతిగణము సంకృతగోత్రము సాంకృతిగణ ఉపగణము శాఖ. ప్రవరము ... మహర్షి ప్రవరము. ... దేవత. ... సూత్రము. ... గోత్రము. ... ౧౦-౧, ... సంఖ్య ౧-౭. ... దానము. ... సద్గోత్రము.

దంతపురము —కళింగ దేశమున నొక స్థలము రాజధానిగా యుండెను. (కళింగదేశము చూ.)

దంతము—ఏనుఁగుదంతము చూ.

దంతములు లేక నోటిపండ్లు - మనుష్యులపండ్లు ముప్పదిరెండని సర్వసాధారణముగ వాడుక కలదు. ఐనను కొందఱకు ముప్పదియాఱుపండ్లు నోటియందుండుట నెఱుంగుదుము.



దంతములఁ గూర్చిన కళ కాంగ్లమున "Dentistry" యనుచున్నారు. దంతశబ్దమునకు గ్రీకు

భాషయందలి పదముగుండా నేర్పడినపదముగ దోచెడిని.

డెంటిస్ట్రీ కేవల మాంగ్లకల. ఈవిధానము మేరకు మనుష్యులనోటియందలి పండ్లు ముప్పది రెండుగనే చెప్పంబడినది. కొందఱకు ముప్పది మూఁడు మాటకును నంగీకరింపం బడినదియే.

డెంటిస్ట్రీ మేరకు పాలపండ్లను Desides అనియు, మిల్కు-టీత్ అనియు నందురు. ఇవి నోటియందు పైవరుస పండ్రెండును, క్రిందివరుస పండ్రెండును బాలబాలికల కుండెడిని. ఆఱవనెలయందు ప్రారంభమై పదునాల్గు వత్సరములలో పూర్తిగ నూడిపోయి పడిపోవును. తిరుమగ నాలుగు నెలలనుండి యైదవవత్సరమువఱకు పాలపండ్లు పుట్టుచునే యుండెడిని. ఆరవవత్సరమునుండియవి పడిపోవుచు రెండవజతవి యగు Permanent teeth వచ్చుట ప్రారంభమగుచు, పదునెన్మిద వసంవత్సరమునకు నోటిపండ్లన్నియు దంతములు సహా వచ్చి ముప్పదిరెండు గాని ముప్పది మూఁడుగాని పూర్తి యగును. ఇం కొక సంగతి గలదు. పదునెన్మిదినాఁటికి ముప్పదిరెండును పూర్తియై పిదప నధికముగ నాల్గుదంతములు వచ్చిన వచ్చెడిని. అధికపుదంతములు నాల్గింటికి Wisdom teeth అని డెంటిస్ట్రీశాస్త్రమున పేరిడంబడినది. మఱియు నీశాస్త్రమున పండ్లు వచ్చుటకు "Eruption of teeth" అనియు "Cutting of teeth" అనియుం బేర్లిడి యున్నారు. పండ్లూడిపోవుటను "Decay of teeth" అనదరు.

మనుష్యుల నోటిపండ్లను డెంటిస్ట్రీశాస్త్రమున నైదు రకములుగ విభజించిరి. నోరు తెఱువఁగనే యెదురుగఁ (ముందట) గన్పించు మునిపండ్లెన్మిదింటిని "Incicers" అనియు Front teeth అనియు నందురు. ఇవి పైవరుస నంటి నాల్గును, క్రిందివరుసనుండి నాల్గును నుండునని యెఱుంగునది. వాటి కివ్వల నవ్వలం కుడియెడమవైపులనుండిన నాల్గుపండ్లకును (అనగా కుడివైపున పైదవడయం దొకటి క్రిందిదవడయం దొకటి. అట్లే యెడమవైపున పైవరుసనుండి యొకటియు, క్రిందివరుసనుండి యొకటియు) Cannines అనంబడును. ఇవి కుక్కపండ్లంబోలి, సూదియై యుంట నీపే రిడిరట.

వాటి కివ్వల నవ్వలను, కుడివైపున పైదెసనుండు రెండుపండ్లను, క్రిందిదెసనుండు రెండును, ఎడమవైపు పైదెసనుండుపండ్లు రెండును, క్రిందిదెసనుండు పండ్లురెండును మొత్తమెన్మిదియు కేవలము పండ్లవలెఁ గాక ఇంచుక వెడలుపుగ నుంట 'Bycuspiel teeth' అనియు, లేక 'Premolars' అనియు నీశాస్త్రమున పేరిడంబడియున్నవి. మోలార్సనిన దంతము లని యెఱుంగునది. ఇంక దంతములు పైని మూఁడు క్రింద మూఁడు చొప్పున దెస కాఱుగ నుండి పండ్రెం డిరుదెసల నుండును. ఇక్కడికి ముప్పదిరెండు నోటిపండ్లు దంతములు కలిపి యైనవి. కొందఱకు పదునెనిమిదేండ్లకుం బిదప వచ్చు నధికదంతములు స్థానమం దొకటిగ నిరుదెసలందు నాల్గు పుట్టునందురు. ఇవికల్పిన ముప్పదియాఱు నోటిపండ్లగును. ఆవులు, గేదెలు, గుఱ్ఱములు మొదలగు జంతువులకు నోటిపండ్ల విధానము వేర్వేఱుసంఖ్యలుగ డెంటిస్ట్రీయందు చెప్పంబడినది.

ఇంక నీపండ్లన్నియు పైకగుపడుభాగ మనియు, చర్మముచే కప్పంబడి మీఁది క్రిందిదవడలం దణఁగి యుండుభాగ మనియు, డెంటిస్ట్రీ శాస్త్రమున రెండుగ వివరింపంబడినవి. పైకగపడుభాగముయొక్క పండ్లపైపూత మెఱుఁగునకు 'ఎనేమిల్' అనియు, కనుపడక చర్మమునందు బిగింపంబడి యుండు Root లేక Covered

భాగమునందలిపండ్ల పైపూతకు (Cementum) సిమెంటమ్ అనియుఁ బేర్లిడి యున్నారు. వాటికి లోపలనుండు పదార్థమునకు (Dentine meterial) Pulp అనియు, నెర్వు ఫైబర్స్ (Nerve fibers) అనియు డెంటిస్ట్రీయందు పేరులు కల్పింపఁబడినవి. బుఱ్ఱయందలి నరముల సముదాయములు నోటిపండ్లప్రాంతములగుండ పాకుచునవి యైనను వాటితో నేసంబంధము లేనివిగ నున్నవను సంగతి నీసందర్భమున మఱువరాదు.

మనుష్యుల నోటిపండ్ల పైపొరను పిల్లగునప్పుడు శుభ్రముగను, తెల్లగను నుండునట్లు చూచుకొనుచుండ వలయును. లేనిచో నపరిశుభ్రతయందు చిన్న యణుమాత్రపు పురుగులు జనించి కొఱికివేయుట, పుచ్చిపోవుట, గిల్లి కనుబాధం గల్గించి, కడకొకకాలమున పండ్లూడి పోవఁ జేయును. పండ్లు పరిశుభ్రత భోజనమునాహారములంబట్టి యుండును. కేవలము ఫలాహారమే భుజించువారికిట్టి బాధ్యత యుండదు. ఉడికిన పదార్థములు జీర్ణమగుటయు కాలక్రమ మగునేని పండ్లయందు దపరిశుభ్రత యేర్పడునని యెఱుఁగవలెను. జీర్ణశక్తి బలముగిన యువారికి దంతములు శుభ్రముగ నుండుటయు సహజ నము. దంతధావన మొనర్చునపుడు నోటియందుండు పదార్థమున్నను పరిశుభ్రపఱచి తెల్లపడునట్లు చూడవలెంగాని తొందరపడి లాంఛనమువలె నడుపరాదు.

ఉంగరమాటిసపండ్లు తీరిగి తెల్లబడునట్లు ప్రయత్నించుట శ్రేయము. నారింజపుడక్కతో దంతధావనము, పండ్లను మాలిన్యరహితములుగ నొనర్చుటకు చాల యుపయోగించునని చెప్పఁ బడినది. (Hydrogen Peroxide 10 Volumes) పండ్లుతోము కుంచెపైఁబోసి పండ్లు తోమిన పండ్లను తెల్లగఁ జేయునని పాశ్చాత్య వైద్యులు నుడువుచున్నారు. ఇంకను నత్తతి (Antiseptic Wash) చేయవలె నందురు. ఇది పుండ్లను మాన్పు మాన్పునంట.

నోటిపండ్లు శిథిలమగుచుండుట వైద్యులచే నాలోచింపఁదగినది. నోటిపండ్లు చిరకాలము మనవలె నని వాటిని శుభ్రముగ నుంచుట విధానముగ నుండ వలయును. ఇంక పశుపక్ష్యాదులు మొదలగువాటికి పండ్లసంధానములు వేఱుగనుండును. పాములకు నోట రెండు పండ్లు కోరలుగ నుండును. వాటితో కఱచి, ఆగాయమున విషమునుంచును. భూమ్యుద్భవమైనవాటికి నోటిపండ్లుండవు, నాకాశమున నెగురువాటికి నోటిపండ్లు లేకుండినాయు నాహారమును మ్రింగును. కాని సర్పములకు నోట పండ్లున్నను, నమలుటకు పనికిరావు. ఇది యందున్న సిద్ధాంతము. కుక్కలకు పండ్లు వాడియుండును. మాంసభుక్కుల నోటిపండ్లు కఱచుటకు ననుకూలము. పశువుల నోటిపండ్లు నమలుటకు ననుకూలము. [illegible] పండ్లు మొదలగు వానికి నోటిపండ్లు చాల పెద్దవిగ నుండి బయటకు వచ్చియుండును. ఏనుగుదంతములు నోటినుండి చాల పెరిగి బయటకు వచ్చియుండును. పిల్లల నోటిపండ్లు ఊడును. కోఁతులకు పండ్లు మనుష్యుల పండ్లు పోలినవి చిన్నవిగ యుండును.

దంతరేఖ (పసుఁగుదంతముపోల్కి)

(పుట్టుమచ్చలు చూడుఁడు. స్త్రీసాముద్రికము చూడుఁడు.)

దంతవక్త్రుఁడు — యదువంశపుక్షత్రియుఁడు. తండ్రి వృద్ధశర్మఁడు. తల్లి శ్రుతదేవి. (ఈమె వసుదేవుని చెల్లెలు) ఈతఁడును, శిశుపాలుఁడును సనక సనందనుల శాపమువలన జనించిన విష్ణుదేవుని ద్వారపాలకులగు జయవిజయులని చెప్పఁబడినది. (జయ విజయులు, శిశుపాలుఁడు చూ.) శ్రీకృష్ణునిచే నిహతుఁడైనవాఁడు. శిశుపాల దంతవక్త్రులు పినతల్లి

పెదతల్లికుమాళ్ళు. అందు శిశుపాలుఁడు చేది దేశాధీశుఁడు.

దంతశర్కరారోగము— ఆయుర్వేద వైద్యశాస్త్రమున నోటిపంట్లాడిపోవురోగము నకు పేరు.

దంతశోషము (దంతార్బుదము)— ఆయుర్వేద వైద్యశాస్త్రమున దంతార్బుద రోగమునకుఁ బేరు. అనఁగా దంతములపై నుండు మాంసభాగమున గ్రంథి బయలుదేఱి దానినుండి పన్ను ముక్కలుముక్కలుగాభిన్నమై రాలు రోగము.

దంతక్షతములు— కామశాస్త్రముచూ.

దంష్ట్రి— శుక్రాచార్యపుత్రుఁడు. షండామార్కుని సోదరుఁడు. (షండామార్కుఁడు చూడుఁడు.)

దక్షపాణిగోత్రము— నిధృవగణముచూ.

దక్షప్రజాపతి— నవబ్రహ్మలు లేక నవ ప్రజాపతులలో నొకఁడు. బ్రహ్మమానసపుత్రుఁడనియు, బ్రహ్మయొక్క యంగుష్ఠమునుండి జన్మించినవాఁడనియుంగూడఁ జెప్పఁబడినది. ఇంకను ప్రచేతసులకు, మరీష (సోముఁడు లేక చంద్రుని కుమార్తె) యందుఁ గల్గినసంతానముగ వేఱుతావులం జెప్పఁబడినది. మఱియు నీయన చతుర్మనువు లమున నుండినవాఁడనియుంగూడఁ గలదు.

బ్రహ్మయాజ్ఞవలన లోకమున ప్రజాభివృద్ధి నొసర్పనైనవాఁడు. విష్ణుపురాణమున నీయన భార్య ప్రసూతీదేవి యనియు నామెయం దిరువది నలుగురు పుత్రికలు గల్గిరనియుం జెప్పఁబడినది. ఇందు పదముగ్గురు ధర్మునిభార్యలు.

	విష్ణుపురాణోక్త దక్షపుత్రికలపేర్లు.	భర్తపేరు.	కల్గిన సంతానము కుమాళ్లు.
౧	శ్రద్ధాదేవి	ధర్ముఁడు. బ్రహ్మయొక్క కుడి	కాముఁడు
౨	లక్ష్మీదేవి	చేతియందు పుట్టిన ధర్మదేవత.	దర్పుఁడు
౩	ధృతీదేవి	పుత్త్రులు శముఁడు, కాముఁడు	నియముఁడు
౪	తుష్టిదేవి	హర్షుఁడు ననియుం గలరు.	సంతోషుఁడు
౫	పుష్టిదేవి	యదువంశపురాజగు పృథుశ్రి	లోభుఁడు
౬	మేధాదేవి	వునికొమారునకును ధర్ముఁడని	శ్రుతుఁడు
౭	క్రియాదేవి	వాడుక గలదు. ఈతనిపేరు	దండుఁడు
౮	బుద్ధిదేవి	ఉశస్సని యెఱుంగునది.	బోధుఁడు
౯	లజ్జాదేవి		వినయుఁడు
౧౦	వసుదేవి		వ్యవసాయుఁడు
౧౧	శాంతిదేవి		క్షేముఁడు
౧౨	సిద్ధిదేవి		సుఖుఁడు
౧౩	కీర్తిదేవి		యశుఁడు

తక్కిన పదునొకండుగురింగూర్చి విష్ణుపురాణమున నేమియుఁ దెలియకున్నది.

సర్వసామాన్యముగ నెల్లవార్లు నెఱిగినటు రీతిని దక్షప్రజాపతిభార్యలు స్వాయంభువ మనువుపుత్త్రిక యగు ప్రసూతీదేవియు, వీరణ ప్రజాపతికుమార్తె యగు అసిక్నీదేవియు నని చెలిసెడిని. అశిక్నియందుఁ గొలుత హర్యశ్వు లనువారిని, పిదప శబలాశ్వు లనువారిని ప్రజాభివృద్ధికి సుతులుగఁ బడసెను గాని వీరందఱు నారదమహర్షి యుపదేశమున సృష్టి విముఖులై ఇచ్ఛలేనివారైరి. దక్షుండును నారదునిపై నలిగి పిదప నఱువదిమువ్వురు కుమార్తెలఁ గనెనఁట. ఇందు సతీదేవిని రుద్రునకుఁ బరిణయ మొనర్చె ననియు, నామె దక్షాధ్వరమున (హరివంశములోని కింకారమున) తన శరీరమును సతీకుండ మనుతావున విడిచె ననియుఁ జెప్పఁబడినది. (హరివంశము చూ.)

దక్షపుత్త్రికలు పదముగ్గురు కశ్యపునకును, ధర్మునకు పదునలుగురును, చంద్రునకు కినువదియేడ్గురును, సగరచక్రవర్తికి మోక్షధర్మము లుపదేశించిన యరిష్టనేమి (ప్రజాపతి)కి నల్వురును, అంగిరసునకు కిర్వురును, కృశాశ్వునకు కిర్వురును, బహుపుత్త్రునకు కిర్వురును, శ్రీమద్భాగవతమున తార్క్ష్యుఁ డను నామాంతరము వహించిన కశ్యపుఁ డనువానికి నల్వురును పరిణయ మొనర్పఁబడిరని చెప్పఁబడినది. ఇందు కశ్యపునకీయఁబడిన పదముగ్గురు ౧ దితి, యీమెసంతతివారు దైత్యులు. ౨ అదితి, ఈమెసంతాన మాదిత్యులు. ౩ దనువు, ఈమె సంతతి దానవులు. ౪ అనాయువు లేక అనుగ, ఈమెసంతతివారు సిద్ధులు. ౫ ప్రాధ, యీమె సంతతి గంధర్వులు. ౬ ముని, ఈమెసంతతి మౌనేయు లనంబడు నొకగంధర్వశాఖవారు. ౭ సురస, ఈమెసంతతి యక్షరాక్షసులు. ౮. ఇల, ఈమెసంతానము వృక్షములు, లతలు, తృణజాతులు. ౯. క్రోధవశ, ఈమెసంతతి మాంసాశనములైన సింహవ్యాఘ్రాదిమృగములు, ౧౦. తామ్ర, ఈమెసంతతి శ్యేనములు, గృధ్రములు మొదలగు పక్షిగణములును, గుఱ్ఱములు, గాడిదలు, ఒంటెలు మొదలగు జంతుజాలములును, ౧౧. కపిల లేక సురభి, ఈమె సంతతి గోగణము, ౧౨. వినత. ఈమెసంతతి వారు అనూరుఁడు గరుత్మంతుఁడు ననువారలు, ౧౩. కద్రువ, ఈమెసంతతి నాగ(సర్ప)ములు.

ధర్మున కొసంగఁబడిన దక్షపుత్త్రికలు పదుగురు:-

౧. అరుంధతి ఈమెంగూర్చి అభిప్రాయభేదము కలదు. భాగవతమున కకుద్దేవిని దక్షపుత్త్రికగాఁ జెప్పియున్నారు. ఈమెసంతతి పృథివీసంబంధమని చెప్పఁబడినది. (ఈసందర్భమున వసిష్ఠమహర్షి భార్య అరుంధతి వేఱని యెఱుంగునది.) దక్షపుత్త్రి యగు కకుద్దేవియని చెప్పఁబడిన నామెకు సంకటుఁడు, సంకటునకు కీకటుఁడును, కీకటునకు దుర్గాభిమానదేవతలును సంతానమని చెప్పఁబడినది.

౨. వసువు. ఈమెసంతాన మష్టవసువులు. (చూడుఁడు.)

౩. యామి. ఈమెకు జామి యనియుం బేరు కలదు. ఈమెయందు స్వర్గుఁడు, నంది యని యిర్వురు సుతులు గల్గిరి.

౪. లంఘ. ఈమెకు లంబ యనియుం బేరు కలదు. ఈమెయందు ఘోషుఁ డనునామాంతరముగల విద్యోషుఁడు కల్గెను

౫. భానువు. ఈమెసంతానము భానువు లనంబడిరి.

౬. మరుద్వతి. ఈమె సంతానము మరుద్వంతుఁడు, జయంతుఁడు.

౭. సంకల్ప. ఈమెకుమారుఁడు కాముఁడుగ భాగవతమునఁగలదు).

౮ ముహూర్త. ఈమెసంతతివారు మౌహూర్తికులనంబడిరి.

౯ సాధ్య ఈమెసంతతివారు సాధ్యులు.

౧౦ విశ్వ ఈమెసంతతివారు విశ్వేదేవతలు.

చంద్రునకుఁ బరిణయ మొసర్చిన యిరువది యేడుగురు పుత్రికలు నిరువదియేడు నక్షత్రము లనంబడిరి (నక్షత్రములు చూ. అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి మొదలగునవి).

భాగవతమున వసిష్ఠుని భార్యయగు నరుంధతీదేవిని దక్షపుత్రికగాఁ జెప్పలేదు. కాని కొన్ని యెడల నామెను దక్షపుత్రికగాఁ జెప్పి కొన్ని యెడల సంకీర్తనుఁడను, సంకీర్తనునకు కీర్తనుఁడను, కీర్తనునకు దుర్గాభిమానదేవతలును సంతానముగఁ జెప్పఁబడిరి. మఱియు సందేహయామినికి సంతానము స్వర్గుఁడు, సందేహయనియును, సంకల్పసంతానము కాముఁ డనియును జెప్పఁబడియున్నది. ఇది పురాణభిన్నాయ భేదము.

దక్షసావర్ణికమనువు— దక్షసంతతివాఁడగు రుచి ప్రజాపతిపుత్రుఁడు. కాని నీలకంఠ రోచ్యుఁ డనినాతని యుండెను. పిష్టభిద్రుఁడు. పుత్రుఁడు ధర్మసావర్ణి. (౧౧వ మనువు) ఈతని కాలమున కుమారస్వామియే అద్భుతుఁ డను నామము వహించి యింద్రుఁ డయ్యెను. మేధాతిథి, వసువు, సత్యుఁడు, జ్యోతిష్మంతుఁడు, ద్యుతిమంతుఁడు, సవనుఁడు, హవ్యవాహనుఁ డనువారు మహర్షులు. కార్తికశుద్ధ పౌర్ణమి దక్షసావర్ణిమన్వాది.

దక్షిణ తండ్రి రుచిప్రజాపతి, తల్లి ఆకూతి (స్వాయంభువమనువు కూఁతురు.) భర్త యజ్ఞుఁడు (అన్నగారే).

దక్షిణ అమెరికా — దక్షిణ అమెరికా నొక గొప్ప ద్వీపకల్ప మని చెప్పవలయును. ఉత్తరమున కరీబియాసముద్రము, తూర్పున అట్లాంటిక్కు మహాసముద్రము, పశ్చిమమున పసిఫిక్కు మహాసముద్రము నెల్లలుగాఁ గల్గి దక్షిణమున కొన తేలినది. వాయవ్యదిశను పనామాభూసంధి లేకుండిన నిది ద్వీప మని చెప్పవలసి యుండును.

ఉత్తరమునుండి దక్షిణపుకొనకు ౪౭౦౦లును ఎక్కువవెడలుపుగల తావున 3300 చతురపు మైళ్ళు గల్గి వైశాల్యము డెబ్బది లక్షలుగాఁ జెప్పఁబడినది. ఇందు విస్తారము పర్వతములు, నదులు కలవు. తొల్లింటి కాలమున నిందు ఉత్తరమున కొలంబియా, ఈక్వఆడోర్ వెనిజుయిలా, గుయియానా దేశములును, మధ్యభాగమున బ్రెజిల్ దేశము, పెరూ దేశము, బొలివియా దేశము, పారాగుఅయి దేశములును, (ఇది ఇప్పుడు లాప్లాటాకు చేరియున్నది) దక్షిణమున లాప్లాట, ఉరుగుఆయి, ఛిలీ, పటగోనియా దేశములును ముఖ్యభాగములుగ నుండెను. కాని యిటీవల జరిగిన రాజ్యాంగపుమార్పు కొంతభేదము కల్పించినది.

చుట్టుపట్లనుండు సముద్రములందు దక్షిణ అమెరికాకుఁ జెందిన ద్వీపములు కొన్ని కలవు. అందు ముఖ్యములు Falk land (Islands) ద్వీపములు, Tierra Del Fuego ద్వీపము Chiloe ద్వీపము, Juan Fernandez ద్వీపము, Galapagos ద్వీపము లేక తాంబేలు ద్వీపమును ముఖ్యములు. ఇంకను Cape horn లేక Hermit ద్వీపము, Falk land Islands మొదలగు ద్వీపములును గలవు. వాని నాయాదేశసంబంధమున వివరించుటయే సమంజసము.

మగెల్లాన్ జలసంధి- (మేజిల్లాన్ జలసంధి) ఈ ఖండమునకు దక్షిణమున ఈ ఖండ భూభాగమునుండి Terra Del Fuego ద్వీపసముదాయమును వేఱుచేయు చుండును. (పెటగోనియాదేశము చూడుఁడు.) అది దానిని

గనుఁగొనిన వానిపేరఁ బరఁగుచున్నది. ఆయన తొలుత ప్రపంచముం జుట్టివచ్చిన నావికుఁడఁట.

దక్షిణఅమెరికా పశ్చిమ భాగమున ఆండీస్ పర్వతపంక్తులు కలవు. ఇవి మొదటి కొంచెము దూరమున నొకటి నొకటి ననుసరించుచు వరుసను జోడువిడక దక్షిణోత్తరములకు దక్షిణమునందలి హారన్ అగ్రహామునుండి ఉత్తరమునందలి పనామాసంధివఱకు వ్యాపించి యున్నవి. ఇం పెత్తైన శిఖరములును కొన్ని అగ్నిశిఖరములును గలవు. ఇట్టివి పండ్రెండువఱకుఁ గలవు. అవి ౨౦౦౦౦ వేల యడుగుల యెత్తుండు నని చెప్పఁబడినవి. ఖండముయొక్క మధ్యభాగము సమతలము. సముల కిరుప్రక్కల నొకపాటి పర్వతపుపంక్తులు చిన్నవి గానవచ్చుచుండును. కోటోపాక్సి యను పేరుగల అగ్నిపర్వతశిఖరము సుప్రసిద్ధము. ఇంకను నిట్టిదే యనదగిన Antisana శిఖరమును గలదు.

ఈ మహాఖండమున ఏమజాన్ నది, ప్రపంచమంతట నెక్కువ పొడవైన నదియని పేరొందినది కలదు. దీనిని మేరానాన్ అనియు నందురు. లాప్లాటానది (వెండి నది). మగ్దలేనా నది కరీబియాసముద్రమునఁ జేరెడిని. ఓరినోకోనది అట్లాంటిక్కు మహాసముద్రమునఁ జేరును. ఇంకను Esseqibo నది, Tocautins నది, Rio-de-la-plata నదులుParanauruguay నదులుParaguay నది(1260మై) కొలరే , నీగ్రోనదులును జెప్పఁదగినవి కలవు. ఏమజాన్ మహానది, కియాపురానది, నేగ్రోనది, ఒరినోకోనది, ఊకాయలీనది, మదేరానది, ఉపనదులై యున్నవి.

ఏమజాన్ నది ఉత్తర అమెరికా యందలి మిససెప్పిమిస్సోరికన్న పొడవు తక్కువ యైనను వెడలుపు లోఁతు చాల ఎక్కువగ నుండుట ౨౬౦౦ మైళ్ళవఱకు ఓడలు పోవఁదగియుండుట సముద్రమునకు ఎక్కువనదని సముద్రమునకుఁ జేర్చ చెప్పఁబడినది. నదీముఖమున సముద్రము ౧౦౦ మైళ్ళు వెడలుపు కలదియై, యునియు నొక సముద్రమునవలెనే యగును.

ఆండీస్పర్వతములను సముద్రపునీటిమట్టమును ౧౨౦౦౦ అడుగుల యెత్తున నొకలోయలో టిటికాకా యను పేరుగల సరస్సు కలదు. ఖండము యొక్క ఉత్తరభాగమున మరకైబో సంయుక్తా గుణ సంబంధముగల మరకైబో సరస్సు కలదు. ఇది సముద్రపుశాఖ కలది.

ఈఖండమున నూరంట గండుభాగములు లోతట్టగు నుండుట వేడి గల్గియే యుండును గాని, Tropical దేశములంత వేఁడిమి గల్గి యుండదు. ఈశాన్యదిశగా నుండు పర్వతభాగము నందు సహజాధిక్యము గల్గి యుండుటయు, పశ్చిమమున సముద్రముమైపు వర్షములు లేనిపోవుటయు ప్రధానముగ నుండును. చిలీ దేశపు సముద్రతీరమున మాగ్నన్ పూర్వమున ౨౨౬ అడుగుశిఖముల సన్నమే పడుచుండును. బంగారు, వెండి, రాగి, రత్నములు నొరకు గనులు గలవు. గొప్ప యరణ్యములు కలవు. అందు మంచి కలప లభించుచున్నది. గొప్పగొప్ప గడ్డిమైదానములు విశేషముగానుండి పశువులు, గుఱ్ఱములు, గొఱ్ఱెలు, మేకలు విస్తారముగ నీ ఖండమున నభివృద్ధినందుచుండుట సుప్రసిద్ధము. తాటిచెట్లు చాల రకములు ఈదేశమందుఁ గానవచ్చుచుండుట సుప్రసిద్ధమే. పేరందిన బ్రాజిల్ (బ్రెజిల్వుడ్) లోకమంతటను పేరొందినది. Cow trees, Ivory plam, Cinchona (క్వైనైనుచెట్లు) ఈఖండము మాత్ర దేశముగాఁ గలవియై యున్నవి.

దక్షిణఅమెరికా ఉత్తరభాగమున Manos

లేక Savannahs గను, మధ్యభాగమున అటవీ మైదానములు (Selvas) గను, దక్షిణమున Pampas గను విభజించుచున్నారు. (చూ.)

పశ్చిమమున పువ్వులలో నెక్కువ పెద్దది యగు Victoria Regia పుష్పలచెట్లు ఈ ఖండములోనివి. జనులు ఇండియనులు, ఐరోపా దేశసంతతులు, నీగ్రోలు, వీరి వీరి మిశ్రమజాతులవారును నై యున్నారు. స్పానిషు దేశనుల సంతతివారే యధికము.

ఒక్క Guina దేశముతప్ప తక్కినవన్నియు ప్రజాపరిపాలనా ప్రభుత్వములనే గల్గియున్నవని చెప్పవచ్చును.

దక్షిణఆఫ్రికా — దక్షిణాఫ్రికాయందు సమశీతలములు, పీఠభూములు ముఖ్యముగఁ జెప్ప దగినవి. ఆగ్నేయదిక్కున సముద్రతీరమునుండవు నను Nieuwveld పర్వతములు, Sneuwbergen పర్వతములు, Darkenberg పర్వతములును కలవు. ఆరెంజినది, గారెయొప్ నది పశ్చిమవాహినులై అట్లాంటికు మహాసముద్రమున సంగమించును. డార్కెన బర్గుపర్వతములందు Mount Cathkin శిఖరము రెండుమైళ్ళయెత్తని తెలుపఁబడుచున్నది. ఇందు లోయలనేకములు కలవు. వాటికి Kloofలు అనిపేరు.

ఉత్తరభాగములు వేడిగను దక్షిణభాగములు సమశీతోష్ణమై యారోగ్యవంతముగనునుండును. ఇచట విచిత్రమేమన డిశంబరు, జనవరి నెలలు వేసవికాలముగను, జూన్, జులై నెలలు శీతకాలముగను నుండును. ఆరెంజినది ఉత్తరమున గల హారిమెదాని కలదు. ఇందు వర్షమే కురియదు. ఆరెంజినదిలోవయందు రత్నములు దొరకుచున్నవి. ట్రాన్సువాలునందు బంగారుగనులు కలవు. గోధుమలు, బార్లీధాన్యము, ఓటుధాన్యము ద్రాక్షలు పైరుచేయఁ బడుచున్నవి. గుఱ్ఱములు, ఆస్ట్రిచ్చుపక్షులు, పశువులమందలు, గొఱ్ఱెల మందలు విస్తారము పెంచఁబడుచున్నవి.

జనులయందు దధికసంఖ్యాకులు బంటూ తెగవారు. కాఫరుజాతి, జూలూజాతి మనుష్యులు బలాఢ్యులు, యుద్ధశూరులు, కలహప్రియులు నైయున్నారు. బసుటో జాతివారును, బెచునా జాతివారును తరచుగఁ గనఁబడుచుందురు. పశ్చిమమున హాటెంటాట్సు అనఁబడుజాతివారు వారు యజ్ఞానులనియు, ఎక్కువ బద్ధకస్తులనియు పరిశుభ్రము లేనివారనియు చెప్పుదురు. వారి సంబంధులే యగు బుష్మెనులు చాలబాధాకరులనియెదరు. ఈదేశమునఁ గల ఐరోపాదేశస్థుల లో నధికసంఖ్యాకులు డచ్చివారిసంతతివారును, బ్రిటిషుకోలనీల సంతతివారును నైయున్నారు. వజ్రములు, బంగారము, రాగి, చర్మములు, ఉన్ని, ఆస్ట్రిచుపక్షి వెండ్రుకలు నెగుమతి చేయఁబడుచున్నవి. ఇందు తొమ్మిదిభాగములు కలవు. వాటికి వేర్వేరుతావులు చెప్పఁగఁ దగినవి. (ఆఫ్రికా చూడుడు.)

౧ జర్మను సౌతువెస్టు ఆఫ్రికా

౨ కేపు కోలనీ ఇది బ్రిటిషువారిది. ఇందు కోలనీ ప్రోపర్ అనియు, పశ్చిమగ్రిక్వాలాండనియు, తూర్పుగ్రిక్వాలాండనియు, పాండులాండనియు, ట్రాన్స్కై యనియు, బెచువానాలాండు కోలనీ యనియు, నాలుభాగములు కలవు.

౩ నేటాల్ దేశము.

౪ బసుటోలాండు టెరిటరీ

౫ ఆరెంజిరివర్ కోలనీ

౬ ట్రాన్సువాల్ కోలనీ

౭ బెచుఆనాలాండు టెరిటరీ

౮ రోడేశియా.

౯ బ్రిటిషు సెంట్రలాఫ్రికా టెరిటరీ.

దక్షిణకన్నడముజిల్లా—దీనిని మంగుళూరుజిల్లా యనియు నందురు. కొంకణదేశము

లోనిది. కన్నడదేశపు హద్దున నుండుటచే యట్లు పేరందినది. మంగుళూరు ప్రధానస్థానము. మంగళాదేవి క్షేత్రమగుట నిట్లు పేరొందినది. నీలేశ్వరము వేరొక క్షేత్రము. ఇచట తులుభాష వాడుకయం దున్నది. మంగుళూరు గొప్ప రేవు పట్టణము, వర్తకస్థానము. మంగళాదేవి యనిన సర్వమంగళాదేవి యని భావము.

దక్షిణ కేదారము— మైసూరు రాజ్యము లోని బలిగామి లేక బల్లిపుర మనంబడు చోటునఁ గల కేదారేశ్వరలింగము. (చే. దేశముచూ.)

దక్షిణకొంకణ జిల్లా — రత్నగిరి జిల్లా. (బొంబై రాజధానిచూ.)

దక్షిణకోసల లేక మహాకోసలదేశము ఫెర్గుస్సన్ పండితుఁ డిప్పటి మధ్యరాష్ట్రముల లోని ఛత్తీస్ఘడ్ సీమయు, గొండ్వానా [illegible] యును, తూర్పుభాగమునందలి దేశభాగములును, J. R. A. S. 1875, page 260 యందు ఈదేశమునే పేర్కొనెను. దీని కొకప్పుడు దక్షిణపు టెల్లయు పశ్చిమపు టెల్లయుఁ [illegible] దూరము వ్యాపించి యుండెనఁట. తూర్పున మహానది, కోంకునది, దక్షిణమున మహానది, పశ్చిమమున నెయిన్గంగానది, ఉత్తరమున అమరకంటకము (నర్మదానదీజన్మస్థానము) ఎల్లలుగా నుడువుట సమంజసము. శాసనగ్రంథములందు నైజామురాజ్యములోని బిదర్ సీమను విదర్భగా నెంచి, యది దక్షిణకోసల యని వాడియుండిరి. దీనినే మేజర్ జనరల్ కన్నింగ్హామ్ పండితుఁడు తన **Geography of Ancient India p. 560** యందు వివరించెం గాని యిది సరి కానేరదు. రత్నావళినాటకమున వత్సదేశపు భూపతి యుదయనుఁడు దీనిం జయించె నని చెప్పంబడినది. ఈతఁడే బౌద్ధుఁడైనవాఁడు. అశోకుని శిలాశాసనములందు దీనిని కోసల దేశమని వ్రాసిరి. ఇంకను మధ్యమదేశ మని యనుటయుఁ గలదు. కౌటిల్యుని అర్థశాస్త్రము నకు వ్యాఖ్య వ్రాయుచు, భట్టస్వామి దక్షిణ కోసలమని వ్రాయుట నీసీమ వానికి పురాతన మని తోఁచెను. మహాకవి కాళిదాసు రఘు వంశమున రఘుమహారాజునాఁటికే ఉత్తర కోసలమని వ్రాసియుండుట గమనింపఁ దగినది. రాజశేఖరుని [illegible] గలవారదేశపు [illegible] సమునందున నిప్పటిమధ్యరాష్ట్రములలోని తూర్పు భాగము రాయపూరుజిల్లా కలుపుకొని యుండు లోనిదని [illegible]. ఈశాసనము **Asiatic Researches** అను గ్రంథమున 15—508 యందు [illegible] కలచూరిరాజులచే పాలింపబడిన దేశమని పేర్కొనియున్నారు. బ్రహ్మాండపురాణము [illegible] యందు ఈ దేశమును [illegible] కలదు. కథా సరిత్సాగరమున **Tawney's translation, Vol. I, p. 376** యందు [illegible] చినాయుప్రాంత [illegible] భూపతుల కాలమున [illegible] సామ్రాజ్యము [illegible] దక్షిణకోసల [illegible] నాగపురమును కలుపుకొని కృష్ణానదీ తీరముదాక వ్యాపించియుండెనఁట. అప్పుడు [illegible] కోసలను [illegible] మహాకోసలనామమును [illegible] నా దేశపు [illegible] కోసలనామమున [illegible] నారాయణ [illegible] యున్నారు. చినాయుభూపతులనాఁడు చినాయుపురము రాజధానిగ నుండియు, పిదప రత్నపురమునకు (అనుపజకు నుణిశ్వరి మంట) రాజధానిని మార్చిరని యందురు. రత్నపుర మిప్పుడు ప్రస్తుత పదపల్లెకైత బిలాసపూరునకు ౧౬ మైళ్ళదూరమం దున్నది. ఇది క్రీ. వె. ౧౧-౧౨ శతాబ్దములనాఁడు రాజధానిగ నుండెనని శీలలకు లనెదరు. రాజధానులుగ నుండినట్లు చెప్పంబడిన పురములలో లహంజికి చంపన

స్థానియు, మండలపురమునకు మహిషమతి యనియు బౌద్ధగ్రంథములు పేర్కొనుచుంట నిది మాహిష్మతియే మో యని స్ఫురింపకపోదు. Journal of Asiatic Society of Bengal 1837 p. 621 నందీ పేరు లన్నియు వేర్వేఱు కాలముల హైహయవంశ నృపతుల నాటివి యనియు, గడ లేక గర్హామండల దేశ మని పేర్కొనంబడుటయు, నిందు గమనింపం దగిన ముఖ్యాంశములు. ఇంక శాతకర్ణుల పరిపాలనకాలమున వాడంబడుచుండిన జనిసిక యను పదము బౌద్ధమతపరిభాషయందు ధాన్యకటకమును కీర్తిమసి చదువరు తెలియంగఁ దగును. క్రీ. శ. ఐదారు శతాబ్దములనాఁడు వాకాటక భూపతులు, ఏడవశతాబ్ద ప్రారంభకాలమున కలచూరిభూపతులు కోసలనాటి సీమప్రాంతములం బాలించిరని తెలియుచున్నది. అవాటి నగ్పూర్ కొంతకాలమును, భాండక్ కొంత కాలమును రాజధానులై యుండనోపు నని ఫెరుగ్యుసన్ పరిశీలకుఁ డభిప్రాయపడియున్నాఁడు.

దక్షిణగంగ — రేవా మాహాత్మ్యమున, అధ్యా ౩ గౌతమీ(గోదావరీ)నదిని, నృసింహ పురాణము ౬౬ అధ్యాయమున కావేరీనదిని, (దక్షిణదేశపు నది) స్కాందపురాణ రేవాఖండమున ౮ అధ్యాయమున నర్మదానదిని, దక్షిణగంగగా చెప్పఁబడియున్నది.

తుంగభద్రానదిని పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు తన శృంగారశాకుంతలమున...

దక్షిణగిరిదేశము— దశార్ణదేశము చూ.

దక్షిణఘూర్జరదేశము— అనర్తదేశము చూడుఁడు.

దక్షిణచతుర్థాంశ పాదాసనము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడినయాసనములలో నొకటి. గుదద్వారమున కెడమవైపున కుడికాలి మడమయు, కుడివైపున నెడమకాలి మడమయు వచ్చునటులఁ గూర్చుండుట. ఇందువలననిద్రాలస్యాదులు తగ్గిపోవునని చెప్పఁబడినది.

దక్షిణతిరుపతి — దక్షిణ దేశమున, తిన్నవల్లి స్టేషనునుండి ఐదుమైళ్ళ దూరమున చిన్నతిరుపతి యను నొకవిష్ణుక్షేత్రము కలదు. ఇచటి దేవుఁడును వేంకటేశ్వరుఁడే.

గోదావరీమండలమున నేలూరుప్రాంతముల నొక చిన్నతిరుపతి కలదు. అచటను వేంకటేశ్వరుఁడే దేవుఁడు. వీటికంటెకిక్కైవని చిత్తూరుజిల్లాలోని పెద్దతిరుపతి అందఱెఱింగినదే. ఈ పెద్ద తిరుపతులు రెండు. కొండదిగువను తిరుపతిపట్టణము కొండపై వేంకటేశ్వరాలయ మున్న తిరుపతి చాల డబ్బుగల దేవస్థానము, అనేక క్షేత్రములు, తీర్థములు, మాహాత్మ్యములు, కథలు కలవు.

దక్షిణధ్రువప్రదేశము—దీని నాంగ్లమున South Pole Region అనియు, ఆంగ్లభూగోళశాస్త్రమున Antarctic Region అనియు నాడుచున్నారు. పెక్కుసంగతులు దీనింగూర్చి సంశయగ్రస్తములు. దీనింగూర్చి సరిగాఁ దెలియదు. దీనిహద్దు అంటార్క్టిక్‌సర్కిల్. అదిదక్షిణ ధ్రువమునుండి యిరువదిమూఁడు డిగ్రీలన్నర దూరమున భావింపఁబడిన రేఖా ప్రదేశమున రెండే కాలములు. వేసవియందు (సూర్యుఁడు దక్షిణాయనమునను మూడు నాలుగు నెలలు) పగలుగను, శీతకాలము (ఉత్తరాయణ కాల మూఁడు నెలలు) ఒకే రాత్రిగను, ధ్రువ సమీపమునను, పిదప దూరము మరిగిన కొలఁది దివారాత్రములం దెచ్చుతక్కువలును గలవని యూహింపఁ బడుచున్నది. ఉత్తర ధ్రువ ప్రదేశమున భూమి యధికముగఁ గలదు. దక్షిణధ్రువమున సముద్రభాగమే యధికము. ఇచటియగ్రమునకాంగ్లదేశస్థులు Cape Horn

అనియు, భూమికి Graham's Land అనియు, రెండు సముద్రభాగములకు Weddel Sea అనియు, Ross Sea అనియు పేరు లిడి యున్నారు.

జరిగిన స్వల్పపరిశీలనలనుబట్టియు ధ్రువప్రదేశము చుట్టు కొంతదూరముగ నొక మంచుగోడ కల దనియు, నిది నీటిమట్టమునకు వందలయడుగుల యెత్తువఱకు నుండుననియు, బహుశః ఇది Iceberg లసముదాయముచేత కొట్టుకొని కలసిపోయి యుండుననియు, దీనిలోన ధ్రువప్రదేశమునీను ఘనీభవించి మంచుమయమై యుండెనోపు ననియు నూహించు చున్నారు. ఇందు నీలు (జలచరములు) మాత్రము కలవట. ఉత్తరధ్రువమునందున్న నితరజంతువులు లేవందురు.

దక్షిణ పంచనదములు (పంచకృష్ణానదులు)— ౧ కృష్ణానది, ౨ వేణానది, ౩ తుంగానది, ౪ భద్రానది, ౫ కోన (లేక కోయన) నది. వీటికి పేరు.

దక్షిణ ప్రయాగ—ఇది బంగాళమునకున్న మండలములోని బంగాళాఖాతమునకు సన్న త్రివేణి యనుగ్రామము. ఇది ముక్తవేణి (విడిపోవు త్రివేణి) యనియు, సాయుక్తత్రివేణి ప్రయాగ లోని అలహాబాదుపురమునకు నున్న యుక్తవేణి (గంగాయమునాసరస్వతులసంగమము) అనియు చెప్పఁబడినది. దక్షిణప్రయాగ (త్రివేణి) కడ గంగా యమునా సరస్వతీ నదులు వేర్వేఱు శాఖానదులుగ విడిపోయెడిని.

దీనింగూర్చిన ప్రశంస బ్రహ్మాండపురాణము పూర్వఖండ ౭ అధ్యాయమున వివరింపఁబడినది.

దక్షిణపాంచాలదేశము—ఈ దేశము గూర్చినచరిత్ర యేమియు సరిగాఁ దెలియరా కున్నది. దీని నాదికాలమున ద్రుపదమహారాజు పాలించినటుల మహాభారతమునఁ జెప్పఁబడినది.

అయునకుమార్తె సు[illegible]దేవి. ఈమెకు తెలిపి[illegible]పేరు కృష్ణాదేవి. [illegible] ఆకాలమున [illegible] [illegible] ఇకాలమున [illegible] [illegible] పట్టణమునకు [illegible] [illegible] ముండెను. ఇట [illegible] ముండెడి [illegible] దేశపు [illegible] చూపుదురు. [illegible] కలదు. [illegible] [illegible] చూపుచున్నారు. [illegible] [illegible] భూమిపై పాలించె నట.

దక్షిణపాద పవనముక్తాసనము— యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యోగాసనములలో నొకటి. ఇది పవనముక్తాసనమున [illegible] శాస్త్రమునఁ బ్రత్యేకాసనముగఁ [illegible]బడినది.

కుడికాలినిమడిచి [illegible] నాసికకు [illegible] చెప్పుచుండుట. [illegible] పవనముక్తాసనము వలెనే. (పవనముక్తాసనము చూ. వామపాద పవనముక్తాసనము చూడుఁడు.)

దక్షిణ పినాకినీనది—(పాపఘ్ని చూ.) Southern Pennar అనఁబడుచున్న నది.

దక్షిణ బదరికాశ్రమము — ఇది మైసూరురాజ్యమున శ్రీరంగపట్టణమున కుత్తరముగ పండ్రెండుమైళ్ళదూరమున మేలుకోట యను పేరుగలగ్రామము. ఇట చల్లపిల్లరాయ (విష్ణుదేవు) ని దేవస్థానమును రామానుజ దేశి

షుల నివాసాశ్రమమును గలవు. దీనిని దక్షిణ బదరికాశ్రమ మని యందురు. దీనికిం దొల్లింట తిరునారాయణపుర మని పేరుండె నట.

దక్షిణ మధురాపురము — వైఘనదీ తీరము. పాండ్య దేశము. (శక్తిపీఠములు 8-వ చూడుడు.) ఇటంగల మీనాక్షీ దేవస్థానము చాల పెద్దది; ధనవంతి యైనది. దీనిని విశ్వనాథనాయకుండను (ఇట రాజ్యమేలిన) ఆంధ్రభూపతి క్రీ. శ. 1520 సంవత్సరమున కట్టించెను. పెద్ద కోట్లాది నాగ మిటం గలదు. ఈవిశ్వనాథనాయకుండు నాయకవంశపు రాజులలో ప్రసిద్ధుండు.

దక్షిణ మహాసముద్రము (Southern Ocean) — అంటార్కిటిక్కు మహాసముద్రమున కు త్తరమున పసిఫికు అట్లాంటిక్కు మహాసముద్రములదనుకనీదక్షిణమహాసముద్రము భూమిం జుట్టి వ్యాపించి యున్నది. దీని యుత్తరపు టెల్లలను వివరింప వలయుననిన పసిఫిక్కు మహాసముద్రము, అట్లాంటిక్కు మహాసముద్రము, హిందూ మహాసముద్రము నై యుండును. కాని ఉత్తరపు టెల్ల సంశయాస్పదము. కొందరుభూగోళశాస్త్రజ్ఞులు భూమధ్యరేఖకు దక్షిణమున నలువది డిగ్రీలప్రదేశమున భావింపంబడినగీత గానోపునని తలంచుచున్నారు.

దక్షిణ మాలవదేశము— అనూపదేశము చూ.

దక్షిణవిదేహదేశము— ఉత్తర విదేహదేశము చూ.

దక్షిణసింధునది- రాజపుత్రస్థానములోని చర్మణ్వతీనదిలో సంగమించు కాళీసింధువను పేరుగల చిన్న నది. మహాభారతము, వనపర్వము, 82-వ అధ్యాయమున దీనిప్రశంసకలదు. మహాకవి కాళిదాసు మేఘసందేశమున 1 భాగమున, 30 శ్లోకమున వివరించిన సింధునదీలక్షణములు దీనికి సరిపోవుచున్నవి.

దక్షిణాగ్ని— (అగ్ని త్రయము చూ.) ఇది తల్లినుండి కల్గిన యగ్ని.

దక్షిణాత్యము— (దక్షిణాపథముచూ.) దక్షిణాత్య మిక్కాలమున నఖిలదేశము ప్రారంభముగ దక్షిణసీమల కన్వయించుచున్నారు.

దక్షిణాపథము — దీని నాంగ్లులు Deccan అనెదరు. ఇక్కాలమున వింధ్యకు దక్షిణదేశభూమి యంతయు నర్థమిచ్చుచున్నది. తొల్లింటికాలమున నార్యు లాక్రమించిన వింధ్యలేక నర్మదానది దక్షిణభాగమున కొద్దిప దేశమునకే వర్తించుచుండినది.

దక్షిణాయనము—(అయనములుచూ. భూచలనము చూ.)

దక్షిణార్కాడు జిల్లా- అఖిలదేశములోనిది. చెన్నపురి రాజధానికిం జేరి యున్నది. కడలూరు (తొల్లింటి గూడలూరు) ముఖ్యపట్టణము. వర్తకస్థల మగు రేవు. ఇటనే సెంటు డేవిడుకోటపాడు కలదు. పోర్టోనోవో రేవు పట్టణము. చిదంబరము యాత్రాస్థాన మగు పుణ్యక్షేత్రము. అఖిలవిశ్వవిద్యాలయ మున్న తావు. సుప్రసిద్ధ పండితుండగుఅప్పయ్యదీక్షితులిచట నివసించినవాండు. పుదుచ్చేరి ఫ్రెంచిసెటిల్మెంటు ఈజిల్లాయందున్నది. జింజీ పర్వత దుర్గ మున్న తావు. విల్లుపురము ఇనుపదారుల కూడలి స్థానము. తిరువన్నామల పట్టణము(అరుణాచలక్షేత్రము) సుప్రసిద్ధ శివక్షేత్రము. ఆరణి పెద్దజమీందారీ స్థానము. గూడలూరునందలి తిరుపాపులియూరు సుప్రసిద్ధ వైష్ణవక్షేత్రము. (దివ్యతిరుపతులు చూ.) దీనిని కడలూరుజిల్లా యనియునందురు. ఆరుక్కాడు. (షడారణ్యముచూ.

దక్షిణావర్తక ద్వయము—ఆయుర్వేద

వైద్యశాస్త్రమున తెలుపఁబడెను, మేషశృంగి, (అనఁగా ఒద్దిచెట్టు) పీనికి దక్షిణావర్తకీద్రవ్యయ మని పేరు.

దక్షిణాసనము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలో నొకటి.

కుడిచేయి తలక్రింద నిడుకొని, కుడిప్రక్కగా నొత్తిగిలి పరుండుట (కాళ్ళు చాచుకొని) దక్షిణాసన మనంబడును. దీనియభ్యాసమున శ్వాసగతి మందగించునని చెప్పఁబడినది.

దగ్గఱకు బిలిచి దాసరీ నీకన్నులొత్త యన్నట్లు — (ఆంధ్రలోకోక్తి).

దగ్గుపల్లి దుగ్గయ్య (దుర్గయ్య) — ఇతఁ డాంధ్రకవులలో ప్రాచీనులలో నొకఁడుగ పరిగణింపఁబడినవాఁడు. ఇతఁడు ప్రసిద్ధుఁడు. కవిసార్వభౌమ శ్రీనాథమహాకవికి బావమఱఁది. అతనియొద్దనే విద్యఁ గఱచినవాఁడు.

రచించినది నాచికేతూపాఖ్యానము. దీని నసంతామాత్యపుత్రుఁ డగు సింగనామాత్యునకంకిత మొనర్చెను.

దగ్ధపట న్యాయము — బట్ట కాలియుఁ గొంచెము మారనవాలు కొంతసే పుండును గాని కదిపిన చెడిపోవును. అట్టి సందర్భమున కీన్యాయము వర్తించును.

దగ్ధపటలము — గర్వపోతు యనియు కాలిపోయినకతన నేర్పడిన కల్మషయుత మగు తునుక యనియు నర్థములు.

సర్వసాధారణముగ నేకార్థమైనను చెడి భ్రష్టముగ నైపోయినకతన నందే మిగిలియున్న కల్మషయుతమైన నిరర్థకపదార్థమునకును కాలిన వస్త్రమునకును రోఁతగ వాడుచున్నారు.

దగ్ధబీజ న్యాయము — కాలిపోయిన బీజము లనియర్థము. అనఁగా దగ్ధమైన బీజములు గల విత్తనము లనిభావము. ఇట్టి పనికిరాని వని తెల్పున్యాయము.

దగ్ధేంధనవహ్ని న్యాయము — కట్టెలుగా గాల్చిన (సమాప్తము చేసిన) అగ్ని యనియర్థము. అనఁగా కట్టె లన్నియుం గాలిపోవుటచే నది నాశమైపోవ నున్నదని భావము.

దత్తతిలాంజలిన్యాయము — తిలోదకములు (నువ్వులును నీళ్ళును) వదలుట యనఁగా సంబంధమును త్రెంచుకొనుట యనిభావము.

దత్తమేకథా సహస్రగుణముపలభ్యతేతి న్యాయము — ఒకటి దాన మొసంగిన వేయి రెట్లు తిరిగి లభించు నని చెప్పు న్యాయము.

దత్తాత్రేయ గోత్రము — ఆత్రేయగోత్రము చూ.

దత్తార్ఘపుర్ణవస్వపితిన్యాయము — అర్ఘ్యమిచ్చి వేడుకొనబడిన కాపరి (కాపుకాయు వాఁడు) సర్వము నొసఁగి నిద్రించుట యనిభావము.

దత్తియా రాజమహాలు — ప్రపంచ ప్రాథమికముగ న్యాయమునకు గౌరవించిన మహారాజ్యము నియమించి స్థాపించిన కట్టడ నిలిచియుండిన దానిని హిందూస్థాన దేశమున "దత్తియా రాజమహా"లని నామముగా బిల్చుచున్నారు. ఈ నిర్మిత రాజభవనము ఇంగ్లీషు ఇండియా న్యాయమునకు ఇనుపదార్థమై దత్తియారాష్ట్రము గ్వాలియరు స్టేషనుల నడుమఁ గాన్పించెడిని.

అక్బరు చక్రవర్తిక నమ్మిన రాజకీయవేత్త యగు అబుల్ఫజలుగారు తెలపట్టిన యొక ప్రాంతకార్యమునకు జహాంగీరు రాకొమరుఁ డన్సు కొనలేక బీర్సింగుదేవను రాజపుత్రునిద్వారా అబుల్ఫజలుగారిని చంపించివేసెనఁట. తోడనే అక్బరుకోపమునకై వెఱచి బీర్సింగుగారు పాతిపోయి యరణ్యములందు దాఁగి వనవాస మొనర్చుచుండెనఁట.

అక్బరు మరణానంతరము జహాంగీరు సింహాసన మెక్కె. బీర్సింగుదేవుని రావించి గౌరవముతో బహూకరించి ఓర్చాసంస్థానము నొసంగెనట. ఈబీర్సింగుగారు ఓర్చాభూపతి కరెండవసుతుండు. అగ్రసుతుండు అక్బరుకాలమునందే తండ్రి కిచ్చిన ఓర్చాసింహాసన మెక్కె. అక్బరునకు సామంతరాజుగ నుండెను. జహాంగీరు ఆ ఓర్చారాజ్యమగ్రసుతుండగు రామ్షాకుం దప్పించి రెండవసుతుండును తనమిత్రుండు నగు బీర్సింగునకిచ్చివేసెను. ఈబీర్సింగుమహారాజే మన సామౌని ప్రాసాదమును నిర్మించెను గాని, యందు వసింపనే లేదు. ఇప్పటి ఓర్చాప్రభువులు వసించుచున్నది వేరొక రాజభవనము.

దీని నిర్మాణము క్రీ. శ. ౧౬౧౮ అని చెప్పంబడినది. నాల్గంతస్తులతోను ఇటుకలతోను కట్టంబడిన సుందరభవనము.

దద్రురోగము—ఆయుర్వేద వైద్యశాస్త్రమున గజ్జి, తీట, దురద గల చర్మవ్యాధులకు పేరు. పిటక దద్రురు లను పేరు వాడుచుందురు. తామర మొదలగునవి వీనిలోనివి.

దధిముఖుండు— వానరము. సుగ్రీవుని మేనమామ. మధువనమునకు కావలియుండిన వానరుండు.

దధివాహనుండు— అత్రిసంతతి చంద్రవంశ క్షత్రియుండు. తండ్రి అంగుండు. అంగదేశాధిపతి కుమారుండు దశరథుండు.

దధీచిమహర్షి—దధీచి యను పేరుగలవా రిద్దరు కలరని చెప్పంబడుచున్నదే కాని యొక దధీచింగూర్చి యేమియుం దెలియనే తెలియదు. తెలిసిన దధీచి చ్యవనునికుమారుండు. తల్లిపేరు సుకన్య. ఈమె శర్యాతిపుత్రిక యని చెప్పంబడినది. దధీచిభార్యపేరు సువర్చ. ఈమెకు లోపాముద్ర యను వాడుకనామము కలదు. వీరికి గల్గినసుతుండు పిప్పలాదుండు. దధీచికి సరస్వతి నదీతీరమున అలంబుస యను నప్సరస్త్రీ యందు సారస్వతుండను కుమారుండు గల్గెననియు, ఈతండు గొప్ప తపశ్శాలి యనియుం జెప్పంబడినది.



దధీచి క్షత్రియుండు. భరతదేశమున మహాదాత లని పేరొందిన శిబిచక్రవర్తి, కర్ణభూపాలుండు, దధీచిభూపతి యనువారిలో నొకండు. జన్మతః క్షత్రియుండు. నైమిశారణ్యప్రాంతమున నొకప్పుడు రాజ్యమేలినవాం డందురు. పిదప విరక్తుండై భార్యతోసహా ఒక ఆశ్రమమున కేగి తపం బొనరించుచుండినవాండు. (చ్యవన పాత్రము చూడుండు.)

అట దేవహితార్థము శరీరము వీడి తన యస్థులను దేవతలకొసంగెనట. భార్యయు సహగమన మొనర్చెనట. బాలుండగు కుమారుండు రావిచెట్లలో నేడ్చుచుండె నట. ఋషులు లాలించి జోకొట్టి పెంచి యుపనయనాది సంస్కారములు నొనర్చి రట. పిప్పలి (రావి) వృక్షములలో దొరకుటంజేసి పిప్పలాదుండని పేరిడిరట. అతండే గొప్ప తపం బొనర్చి కృత్య యను శక్తిం బుట్టించెనట.

నేటికిని తీర్థస్నానములందు "పిప్పలాదాత్సముత్పన్నే కృత్యే లోకభయంకరి। సైకతాంతే మయా దత్తం ఆహారార్థం ప్రకల్పయ" యని ఇసుక నాహార మిచ్చెదరు.

దక్షుండు శివద్వేషియై, యాగ మొనర్పందలంచినపుడు దధీచి వలదని వారించెనని చెప్పంబడినది. ఈయన యాశ్రమము సంయుక్తరాష్ట్రములలోని సీతాపూరు మండలమున మిశ్రిక తహశ్శీలులో మిశ్రికపట్టణమునం దున్నది. ఇట దధీచి తపం బొనర్చుచుండెనట. దేవహితా

స్థులై యాదంపతులు స్మృతిసంపుటకుంబూర్వము సమస్తపుణ్యతీర్థముల యుదకములను దేవతలు రావించి యాదంపతుల నభిషేకింప నాజలము లచటి పల్లమునం జేరి నేటి కిదియే మిశ్రితీర్థమనం బరంగుచున్నది. అట్లు సంపు నేర్పడిన గ్రామమునకును మిశ్రికనామమే కలిగెనంట. దధీచి యాశ్రమమున దధీచి లోపాముద ల కొక దేవస్థానము పదప నేర్పడినది.

దనువు — దక్షప్రజాపతికుమార్తెలలో నొకరిత. కశ్యపునిభార్య. ఈమెసంతానమును దానవు లనంబడిరి. (కశ్యపమహర్షి భార్యలు చూడుడు.)

దబ్బచెట్టు—లా. Citrus Aurautium. ఇంగ్లీ. Citron tree. దబ్బ, నిమ్మకుటుంబము లోనిదే కాని పండు పెద్దదిగా నుండును. లోనిరసము రుచి ననుసరించి యది తీయదబ్బ యనియు, పులుపుదబ్బ యనియు, చేదుదబ్బ యనియు, దూదిదబ్బ యనియు నాల్గు భేదములు గలవు. ఇందు తీయదబ్బ నారింజవంటి దని కొందఱును, నారింజయే తీయదబ్బ యని కొందఱును నభిప్రాయపడియున్నారు. మనదేశమున తీయనిరసముగల దబ్బ కానరాకున్నది.

పులుపుదబ్బ—ఇది పెద్దపండ్లు గాచును. దబ్బకాయరసము భోజనపదార్థములందు రుచికై చేర్చుదురు. దబ్బకాయ నూరగాయగం గూడ నొనర్తురు. దబ్బకాయరసమునందు చంచుకి చలువ జేసి పైత్యము శమింపం జేయుగుణము కలదు.

చేదుదబ్బను నారిదబ్బ యనియు నందురు. తొక్కయందు చేదుగుచియు, రసమునందు పులుపు చేదు రుచులు గల్గియుండి పైత్యశాంతి నొనర్చును. జీర్ణశక్తి నభివృద్ధి నందించును. మఱియు నారిదబ్బపండునందు అష్టీలకవాత రోగము, అగ్నిమాంద్యము, గుల్మరోగము, జ్వరముల నడంచు శక్తి గలదందురు. దీని నీరుగాయగ నొనర్తురు. ఇదియు కొంచెము మిగుల జాతిదను.

దూదిదబ్బ యిం దధికముగ జాతిగ నుండుచున్నది. ఇది మిక్కిలి లావైనది. దీనిలో నభి...ప్రయోజనమియు, పైత్యశాంతియు, ... నాయుర్వేదమున గల్గియుండును. దీనికి ...

దమనకర్కటకులు—వీరు ... నియమములు చెప్పబడినవస్తువులు. వీరి పేరులు ... ఒకరిచేయి ప్రయత్నములకు దేవునిగ ... ఇప్పటి ముఖ్యము ... నాని అసూయారసముతో దమనకర్కటకులు ...

దమయంతి —విదర్భదేశపు రాజపుత్త్రిక. ... దేశాధీశుం డగు భీముండు. ... దేశాధీశుం డగు నలమహారాజు. ...

దమష్కస్ (Damaskash)—సిరియా (పాలస్తీనా) దేశపు ప్రధానపట్టణము. ఇది ... పురము. ఇట నేయంబడు ... అనిపేరు. ఇంగ్లీషున దానికి Demask అనియెదరు. ... గల్గి ... వస్త్రములు ... దుమునకు చేరి యున్నది.

దయలేని అత్తగారికి దండము పెట్టినా అపరాధమే.—(ఆంధ్రలోకోక్తి).

దయానందసరస్వతీ స్వామి— ఈమహాత్ముండు పూర్వాశ్రమమున నౌదీచ్యబ్రాహ్మణుండు. పేరు మూలశంకరుండు. క్రీ. శ. ౧౮౨౪ లో జన్మించెను. (విక్రమశకము ౧౮౮౧) వీరి పూర్వులు కఠియవాడకుం జెందిన మోర్వీసంస్థానమున న్యాయవాదు లని ప్రసిద్ధ వహసినవారు. పదునెన్మిదవయేట ఇంటినుండి తప్పించుకొని

వెడలిపోయి నర్మదాతీరమున పూర్ణానందపరమహంసస్వామిశిష్యుఁడై విరాగియై యచటి శంకరమతావలంబి యగు సచ్చిదానంద సరస్వతి (సన్యాసి) స్వామివలన సన్యాసముం గైకొని దయానంద సరస్వతీస్వామి యాయెను.

ఈమహాత్ముఁడు స్థాపించినదే ఆర్యసమాజము. ఈయన చతుర్వేదములకు భాష్యమును, ఆర్యసమాజసిద్ధాంతపరిమును రచించెనని యార్యసమాజ మతస్థులందు ప్రసిద్ధి కలదు గాని యాగ్రంథ మెచ్చటం గానవచ్చుట లేదు. ఈయన రచించిన గోకరుణానిధి యను నొకగ్రంథము కలదు. ఇతఁ డొకనాఁడు కాశీపండితులతో వాదించి మాంసాహారము నిషిద్ధమని చేసిన సిద్ధాంతమును చెప్పుదురు. ఈ మహానీయునకు జోధ్‌పూరులో నొకదుష్టుఁడు విషప్రయోగము చేయ క్రి. వె. ౧౮౮౩ సెప్టెంబరు ౨౯ తేదీన (దీపావళి అమావాస్య) భౌతికశరీరమును విడిచి పరలోకప్రాప్తుఁడాయె.

దయానాదేవస్థానము:

ఇది ప్రపంచమునందలి ఆదికాలపు (ఏడు) వింతలలో నొకటి. ప్రథమమున Cheraiphron అనువానివలన ఎఫెసస్సునందు నిర్మింపఁబడి Herostratus అనువానివలన అలగ్జాండరు ది గ్రేటను మహారాజు క్రీ. పూ. ౩౫౬ సంవత్సరమున జన్మించిన నాటిరాత్రి నాశన మొనర్పఁబడినదఁట. పిదప నతిసుందరముగ ప్రజలే కలసి చందాగ ఆ దేవస్థానమును నిర్మించి పునరుద్ధరించిరఁట.

దీనిపొడవు ౪౨౫ అడుగులు. వెడలుపు ౨౨౦ అడుగులు. ౧౨౭ స్తంభములు. అందు ౩౬ విచిత్రమైన పని చేయఁబడినవి. వాటమెత్తు ౬౦ అడుగులు. ఇప్పుడా దేవస్థానప్రాంతముల పల్లెటూళ్ళు కలవు. సమీప గ్రామమునకు **Avasaluk** అనిపేరు.

దయాలు గోత్రము-

జాతుకర్ణ్యగణము చూడుఁడు.

దరదదేశము—

కాశ్మీరదేశమున సింధునదికి పైతీరమునం దుండిన దేశముగ పోల్పఁబడుచున్న దేశము. రాజధాని దరాత్పురము లేక దరాత్పురి. దీనికి దరదపురి మనియు వాడుక యుండెను. దీనినిప్పుడు గురేజ్‌పూరనుచున్నారు. మార్కండేయ పురాణము ౫౭ నందు దీని ప్రశంస కలదు.

దరాత్పురము—

దరదదేశము చూ.

దరిద్రుని తలంటువేళ వడగండ్ల వాన వచ్చినట్లు—

(ఆంధ్రలోకోక్తి)

దరిభి గోత్రము —

ఔతథ్య ఉపగణము చూ.

దరుఁడు (అంధకుఁడు)--

యదుసంతతి చంద్రవంశక్షత్రియుఁడు. తండ్రి అణువు.

దర్దురపర్వతము —

దక్షిణదేశమున నీలగిరిపర్వతములకీ పేరు గలదని బృహత్సంహిత ౧౪ సర్గమునఁ గలదు. దీనినే జర్నలాఫ్ రాయల్ ఏషియాటిక్ సొసైటీ 1894, పుట 262 యందు చెప్పియున్నారు. రఘువంశమునందు మహాకవి కాళిదాసు దీనిని దర్దురమని వాడియున్నాఁడు.

దర్దురోగము—

ఇది కుష్ఠరోగములలో నొక జాతిరోగము.

దర్పణతాళము—

తాళములు చూ.

దర్పణప్రతిబింబన్యాయము—

అద్దములోని నీడ యని యర్థము. నిజము కాని రూపమని భావము. ఇంకను ఏదైనను వస్తువు అద్దము నెదుట నుంచిన అదేరూప మందు కనిపించుననియు భావము. ఉన్నదియున్నటులఁ జెప్పుటయం దీన్యాయము వాడుచుందురు.

దర్భ గడ్డి-

లా. Poa-cynosuraides

ఆంగ్ల. Sacrificial grass. సం.కుశః-దర్భః-పవిత్రం-బర్హిస్ (న).

దర్భ తెల్లరంగు గలది, నీలివర్ణము గలది, యను రెండుభేదములు కలది. తెల్లదర్భ యజ్ఞయాగములందు పవిత్రమైన దనబడుం గాన యజ్ఞభూషణః, యజ్ఞసంస్తరః, యజ్ఞీయపవిత్రకం అను ప్రసిద్ధసంస్కృతనామములనందియున్నది. దర్భ మహాపవిత్రమైన వస్తువుగ నెంచఁబడుటచే పవిత్రమని పేరందుటయే గాక, గ్రహణకాలములందు మడిగ నుంచుకొనియుండు వస్తువులను, గ్రహణదోష మంటకుండ, హిందూగృహముల వాటిపై దర్భలనవైచెదరు. దర్భాసనము (దర్భలతో చేయఁబడినచాప)లపైఁ గూర్చుండి తపం బొనరింతురు. జపము చేయుదురు. తొలి యుధిష్ఠిర మహారాజునకుం బిదప రాజ్యపట్టమునకు వచ్చిన పరీక్షిన్మహారాజు (అభిమన్యు పుత్రుఁడు) తాను సర్పముచేఁ గఱువంబడి చావనైయుంట నెఱింగి దర్భశయ్యపైఁ బండి ప్రాయోపవిష్టుండై యుండి భారతయుద్ధముంగూర్చి వినెనని చెప్పఁబడినది. నేటికిని మృతికి ముందు దర్భశయ్యపై చనిపోవువారిం బండఁబెట్టుట సాంప్రదాయమైయున్నది. కుశాగ్రము (దర్భయొక్క కొన) మిగుల సూక్ష్మమై గట్టికొనదేలి యుండుంగాన సూక్ష్మబుద్ధి గలవానిని కుశాగ్రబుద్ధి యనుటయుం గలదు. దర్భను శుభాశుభ కార్యములలోఁ గూడ వాడుదురు. శుభకార్యములందు 'బర్హిస్' అనియు, నశుభకార్యములందు 'దర్భ' యనియు వాడుట యాచారముగ నున్నది.

దర్భయందు కొన్ని వైద్యోపయోగలక్షణములును కలవు. దర్భయాకులరసము నఱకులపై, క్రొత్తగ తగిలినగాయములపైఁ బోసిన నవి మానిపట్టుననియు, లోనికిచ్చిన మూత్రముం జక్కఁగ వెలువడఁ జేయుననియు, ఉబ్బురోగము, జలోదరము, పురాణగ్రహణి, రక్తగ్రహణి, రక్తముపడు వమనము, రక్తస్రావము, వమనసహ్యాము మున్నగునవి నివారణమగుననియు, ఒంటికి రాసిన ప్రాసిన గజ్జి, చిడుము మొదలగు చర్మరోగములు మాను ననియు, ముక్కులో బోసిన ముక్కువెంట రక్తముపడుట ఆగుననియు చెప్పఁబడినది. దర్భవేళ్ళరసము లేక కషాయము పైత్య శ్లేష్మములవలన బుట్టిన రోగతీవ్రతలను, వికారములను నడంచుననియు, నవాయిసంబంధరోగబాధల నివారించు ననియుఁ జెప్పఁబడినది. మఱియు రక్తముపడు మూలవ్యాధి, మర్మస్థలములందు మంట, మంట బాధ మొదలగు సుఖసంబంధపీడలను నివారించు నందురు.

ఈజాతికి చెందిన ముంజదర్భ యనంబడు దర్భగడ్డకు సంస్కృతమున ముంజః, స్థూలదర్భః, బ్రహ్మమేఖల యను పేర్లు కలవందురు. దీని రస కషాయములు నేత్రరోగములు, మూత్రవస్తి రోగము, మేహరోగము, రక్తదోషము, విసర్పి పైని నడంచు శక్తి గలదని చెప్పఁబడినది.

దర్భగోత్రము— హారిత ఉపగణముచూ.

దర్భవతీనది— గుజ్జరదేశమునందు ప్రవహించుచు దాభోయి యనంబడుచున్న నది. బరోచిపురము (బ్రోచ్ లేక భరుకచ్ఛపురము)నుండి ఈశాన్యదిశగా ౩౦ మైళ్ళదూరమునను, బరోడా నగరమునకు ఆగ్నేయదిశగా నిరువది మైళ్ళ దూరమునను గలదు.

దర్భవతీ పురము — సింధ్యపర్వతము కడను దర్భవతి (కుశస్థలి లేక కుశావతి యనియు ననుచుండిరి)యనుపురము రామాయణము, ఉత్తరకాండము ౧-౨౧ అధ్యా. ప్రశంసింపఁబడినది. దీనినిప్పుడు దాభోయియనుచున్నారు. బరోడా సంస్థానమునఁ గలదు.

దర్భాంగ జిల్లా దర్భాంగ పురము.

ప్రధానస్థానము. (తొల్లింటి మిథిలదేశము చూ. బీహారుదేశము చూ.)

దర్భిగోత్రము అమూర్త్య ఉపగణము చూ.

దర్వ లేక దర్వాభిసారదేశము-వితస్థ (జీలమ్నది), చంద్రభాగ నదుల మధ్యప్రదేశ భూమిగ పోల్చియున్నారు. ఈ దేశము కొండల క్రిందిభాగమునందు మధ్యభాగమునకు ఎత్తునకు వ్యాపించిన దేశమనియు, నిప్పటి రాజపూర్ సంస్థానరాజ్యము నందలిదే యనియు, నొకప్పుడు దర్వాభిసారము కాశ్మీరమునకు సామంతమై యుండెననియు Dr. Stain పండితుడు తన రాజతరంగిణి ౧-౧౮౦ యందునను ౪-౭౧ యందును వివరించి యున్నాడు.

దర్వాభిసారదేశప్రశంస మహాభారతము, సభాపర్వమున ౨౭ అధ్యాయమున గలదు.

దర్శనపురము దీని నిప్పుడు [illegible] లేక దీనా యనుచున్నారు. బనాస్ (తొల్లింటి పర్ణాశా) నదీతీరమున ఘూర్జర దేశమున నున్నది. దీని ప్రశంస బృహజ్జ్యోతిషార్ణవమున గలదు.

దర్శుడు— తండ్రి ధాత. తల్లి సినీవాలి.

దల్కోశోరు నది—ద్వారికేసీనది చూ.

దలై లామా—లామా యనిన టిబెట్టు, నేపాలము మొదలగు దేశములందు బౌద్ధమత భిక్షువు (సన్యాసి)న కర్థము. ఈ లామాలు ఖర్మాదేశపు పుంగీలవంటివారు. వీరు మతాచార్యులనియు, పవిత్రమానసు లనియు, మంత్రవేత్తలై పిశాచాదులను, రోగాదులను, నితర ఆపదలను పరిహరింపగల శక్తిసామర్థ్యములం గల్గియుందు రనియు, ప్రేతకార్యాది పితృకర్మల నెఱపగల పౌరోహిత్యు లనియు ప్రజలు విశ్వసింతురు.

"దలై" యనిన ఆదేశభాషయందు మహా యని యర్థము. గాన దలైలామా జగద్దేశికుని మహాభిక్షు వనియు, మహాస్వామి యనియు, మన మెఱుంగదగియుండును. ఈ జగద్దేశికుడు టిబెట్టుదేశమున మతాధిపతి మాత్రుడే గాక దేశాధిపతియుం గూడ నైయుండి పాలనము నెఱపుచుండును. శాంపూ బ్రహ్మపుత్రానదీ తీరమున నున్న లహాసా పురమున పోతలమఠ మీ మహాత్ముని నివాసము. సన్యాసి యగుట భార్యాపుత్రు లుండరు. వీరు మృతిజెందినదిన మున టిబెట్టుదేశమున నెందరు బాలురు జన్మింతురో వారిలో నొకబాలుడుగ వీరు తోడనే జన్మింతురని యాదేశస్థులు తలంచి, యాబాలుని కొఱకు చక్కగ వెతకి శరీరలక్షణములు, అవయవస్వార్థి మొదలగుగుర్తులనుండి పోల్చి, యా బాలునకు దలైలామాపట్టాభిషేక మొనర్చుదురు. ఆబాలుని బాల్యమున, వీరికి జేటిక్రిందివాగును చిన్నలామాయు ననందగు తెహసీలామా గారు రాజ్యపాలనము నెఱపుచుందురు. తెహసీలామా గారు లహాసాపట్టణమునకుం గొలదియదూరమున తెహసిలంపూ మఠమున నసించుచుందురు. వీ రిధకారులు గాని జగద్దేశికులు గారు. కాని వారును లామా యైయుండవలసి యుండును. (టిబెట్టుదేశము చూ. చీనారాజ్యము చూ.)

పోతలమఠ మొక కొండప్రక్క నెత్తగు ప్రదేశమున నున్న గొప్ప భవనము. ఇందు లామాలు మాత్రమే వసింప వలయును. మఱియు నిందు గొప్ప బౌద్ధమతగ్రంథములు గల పుస్తకభాండాగార మున్నది. ఇది యుత్తర దేశపు సేశ్వరబౌద్ధమతముగ నుండును.

దవదాహస్యవీతబీజవినాశకత్వం రూపాంతరజనకత్వం చ ఇతి న్యాయము-అడవిం గాల్చి నాశన మొనర్చి బూడిదం జేయు కారుచిచ్చు(దావాగ్ని) మఱి యొకవిధ

మున (నేలకు తిరుగ సత్తువం గల్గించి వృక్ష నాశకరకీటకాదులను,పురుగులను నాశన మొందం జేసి)తిరుగ క్రొత్తబీజముల నట సంకురింపం జేయునదిగ నెఱుంగం దగునదని భావము.

దవనము— ఆంగ్ల Southern wood. సం॥ బ్రహ్మజటా. సాంగముగ సువాసన గల్గి యుండును. దక్షిణ దేశమున స్త్రీలు కొప్పులందు పరిమళమునకై యిడుకొందురు.

దవనము విషదోషము హరించుననియు, త్రిదోషములను శమింపంజేయు ననియుం జెప్పం బడినది. పరిమళమునకు నొకపట్టైన ... చున్నది. ఇం దధికపుజాతిగల్గి దవన ము వేఱొకటి యుండును. దీనిక సంస్కృతమున చోరకో అని యందురు. ... చూర్ణములు చలువ, విషదోషహారియు, బలము గల్గించునని చెప్పంబడినది.

దవనమునందు ... గల్గి, ... పరిపమాణము గలదు. ... దవనమనిపొంద ... లక్షణములం దేభేదమును ... మందునను భేదము లేదు. ... బహుటయుం గానరాదు.

దవిద్యోతుండు (అభిజిత్తు)— ..., చంద్ర, యాదవ క్షత్రియుండు. ... త్తినియు నామాంతరము కలదు. తండ్రిపేరు దుందుభి లేక వృష్ణి. కుమారుండు ...

దశకంఠుండు (దశగ్రీవుండు-రావణ భూపతి) — రావణాసురుండు లంకారాజ్య మేలిన భూపతి. శ్రీరామునిచే నిహతుండైన వాండు. భార్యపేరు మండోదరి. కుమారు డింద్రజిత్తు. సోదరులు విభీషణాదులు. రాజ ధాని లంకాపట్టణము. మానసరోవరముప్రక్క నున్న రక్షస్తల్ (రాక్షసతల) సరస్సుకడ నియున ... సరస్సున ... మనస్థలి కలదు. రక్షస్తల సరస్సునకు రావణహ్రదమని యుం ... కలదు. ... మునందలి మహాబలేశ్వర ... కైలాసమును ... తెచ్చినవాండు.

దశదానములు— దానములు చూ.

దశనాడులు — (నాడీ నాడులు) స్వర నాడులు చూడుండు.

దశనాదములు— నాదములు చూ.

దశప్రజాపతులు — ప్రజాపతులు చూ.

దశపవిత్రప్రవాహములు— శ్లో॥ ఇమం మే గంగే యమునే సరస్వతీ శుతుద్రిస్తోమం ... సచతా పరుష్ణ్యా అసిక్న్యా మరుద్వృధే వితస్త యార్జీకీయే ...

౧ గంగానదీ ప్రవాహము (సప్తసింధు ము)

౨ యమునానదీప్రవాహము(సప్తసింధుము)

౩ సరస్వతీనదీ ప్రవాహము.

౪ శుతుద్రీ. దీనిని శతద్రు అనియు నాటియు ... ఇప్పటిపేరు సట్లెజ్ నది.

౫ పరుష్ణీనదీప్రవాహము.ఇప్పటిపేరు రావి ... యనియుం ...

౬ అసిక్నీనదీప్రవాహము. దీని ... ఇప్పటిపేరు చీనాబ్ నది.

౭ మరుద్వృధానదీప్రవాహము. ఇది జీలమ్, చీనాబ్ నదులు కలిసిన ప్రవాహము.(పాంచాల దేశము చూడుండు).

౮ వితస్తానదీప్రవాహము.ఇప్పటిపేరు జీలమ్ నది. (కాశ్మీర దేశము, పంజాబు దేశము చూ.)

౯ ఆర్జీకీయా నదీప్రవాహము. వశిష్ఠాశ్రమ మీనదీతీరమున నుండెను. ఆయననుండి విపాశ యని పేరయ్యెను. ఇప్పటిపేరు బీయాస్ నది.

౧౦ సుషోమా నదీ ప్రవాహము.

దశపాపహరదశమి — (పర్వదినము)

జ్యేష్ఠమాసమునందలి శుద్ధదశమి. ౧ జ్యేష్ఠ మాసము, ౨ శుక్లపక్షము, ౩ దశమితిథి, ౪ బుధవారము, ౫ హస్తనక్షత్రము, ౬ గరకరణము, ౭ వ్యతీపాతయోగము, ౮ కన్యారాశి, ౯ వృషభరాశియందు రవి యుండుట, ౧౦ సంధ్యాకాలము. ఈ పది యోగములు సంభవించు నేసి ఆదినమును ,,దశపాపహర దశమి'' యని యందురు. గంగాతీర దేశములం దీదినమున గంగానదీస్నానమును, గంగాపూజయును మహాఫలప్రదములుగ చెప్పఁబడి యెంచఁబడుచుండును. తొల్లి యొకప్పు డదన మాసాంత ములనే కాలమునన్ సంవత్సరాది యైయుండెనందురు.

కాని, యిటీవల సర్వసాధారణముగ జ్యేష్ఠ శుద్ధ దశమిని ,,దశపాపహర దశమి'' అని నాముట పరిపాటి యయ్యెను. (పండుగులు చూ.)

దశపురము (దశనగరము)—మాళవ దేశములోని మందసారము ఇప్పుడు దశోర్ అని పిలువంబడుచున్నది.

దశప్రళయములు —ప్రళయములు౧౦

౧. వృత్తిప్రళయము- మనస్సునం దిదివఱకున్నవృత్తి మాఱిపోవుట.

౨. అవస్థా ప్రళయము- అదివఱకు తన నాశ్రయించియున్న అవస్థ మాఱుట.

౩. శరీర ప్రళయము- దీనికి మృతి యని కొంద అనిరి. మఱికొందఱు శరీరతత్వముమాఱి శాస్త్రతత్వగతియగుట యనివైద్యదృష్టిచేసనిరి.

౪. మను ప్రళయము- మన్వంతర మంతమందుట.

౫. బ్రహ్మప్రళయము- బ్రహ్మకాల మంతమందుట.

౬. విష్ణుప్రళయము- స్థితి నిలిచిపోవుట.

౭. రుద్రప్రళయము- లయము అంతమయి నిలిచిపోవుట.

౮. మహేశ్వరప్రళయము- ఇవి ఒకే
౯. సదాశివప్రళయము- సారి జరిగె
౧౦. విరాట్పురుషప్రళయము- డిని.

పరమేశ్వరుఁడు తప్ప మఱి ఏమియు నుండని లక్షణము మహాప్రళయము. నిర్గుణపూర్ణము.

దశప్రాణములు— సంగీత శాస్త్రమున లయకు దశప్రాణములు చెప్పఁబడినవి. అవి ౧ కాలప్రాణము, ౨ మార్గప్రాణము, ౩ క్రియా ప్రాణము, ౪ గ్రహప్రాణము, ౫ జాతిప్రాణము, ౬ లఘువుప్రాణము, ౭ లయప్రాణము, ౮ కళిప్రాణము, ౯ అంగప్రాణము, ౧౦ యతిప్రాణము అనునవి. వీటింగూర్చి వేర్వేఱు తావులందు తెలియనగును. (సంగీతలయచూ.)

దశభూమికలు — బౌద్ధమతధర్మమున దశభూమికలు చెప్పఁబడినవి. నాగార్జునబోధిసత్వుఁడు దశభూమికల నధిష్ఠించిన తథాగతుఁడని చెప్పఁబడెను. తథాగతుఁ డన నదియె యర్థమఁట. ఆయన రచించిన 'ప్రజ్ఞాప్రదీపము' 'దశభూమివిభాగశాస్త్రము' నను గ్రంథములం దీభూమికలు వివరింపఁ బడినవి. అందు మొదటిగ్రంథము మహాయానమార్గ మాధ్యమిక సాంప్రదాయమువారికి ప్రమాణగ్రంథ మనం బరఁగుచున్న గ్రంథము. వీరు సర్వశూన్యవాదులు. దశభూమిక లన పది మనోవస్థ లని భావము. బౌద్ధభిక్షువులు సన్యాసమునందుతఱిఁ గలుగు నానందావస్థ కడపటిదిగ చెప్పంబడిన (మొదటి దశమావస్థ) ప్రమోద భూమిక యనియు, పాపవిముక్తిం జెందుతఱిఁ గల్గు తరువాతి నవమావస్థ విమలభూమిక యనియు, ఇట్లు దశభూమికలు (మనోఽవస్థలు) కడనుండి మొదటివఱకు జెప్పంబడియున్నవి. కడపటిదియగు ప్రథమభూమిక నామహాత్ముఁ డధిష్ఠించినవాఁడు గాన ఏకోభూమీశ్వరుం డని పొగడంబడుచుండెను. (నాగార్జున బోధిసత్వుఁడు చూ.)

బౌద్ధమతము చూడుఁడు).

దశబౌద్ధానుస్మృతులు- అనుస్మృతులు ౧౦ (బౌద్ధమత దశానుస్మృతులు). ౧ బుద్ధానుస్మృతి, ౨ ధర్మానుస్మృతి, ౩ సంఘానుస్మృతి ౪ శీలానుస్మృతి, ౫ త్యాగానుస్మృతి, ౬ దేవతానుస్మృతి, ౭ మరణానుస్మృతి, ౮ కాయగతానుస్మృతి, ౯ ఆనాపాన (ఉచ్ఛ్వాస-నిశ్వాస) స్మృతి, ౧౦ ఉపశమానుస్మృతి. ఇవి కర్మస్థానములలోని వని విశుద్ధమార్గ మను బౌద్ధమత గ్రంథమునఁ జెప్పఁబడినది. ఇందు బుద్ధ-ధర్మ-సంఘానుస్మృతులు మూఁడును ప్రధానమును.

అనుస్మృతియనమఱువరానివిషయతాత్పర్యము.

దశభాస్కర క్షేత్రములు— భాస్కర క్షేత్రములు చూడుఁడు.

దశమన్మథావస్థలు— అవస్థాత్రయము చూడుఁడు.

దశమవివేకన్యాయము — పదిమంది అజ్ఞానులగు మూర్ఖులు కలిసి మోక్షమార్గమేగుచు నొకనదిం దాఁటుతఱి ,,పదిమంది యున్నారో లేక ఎవ్వరేని ఏటం గొట్టుకొనిపోయిరో'' యని లెక్కించుకొనిరఁట. ఎవ్వరు లెక్కపెట్టినను తన్ను దా లెక్కించుకొనకపోవుటచే తన తొమ్మిదిగనే లెక్కకు వచ్చుచుండ, కొట్టుకుపోయినవాఁ డెవ్వడో తెలియఁజాలక, అర్ధగనుండు నొకతపస్వికడ కేగి నివేదింప, నాతండు కనికరించి సరుసఁగ నిలువం జేసి, తాను లెక్కించి, పదిమంది యుండుటం దెలియఁజేసెనఁట ఇది దశమవివేక మని పిన్నట పేరందె నఁట. వేదాంతశాస్త్రమున జ్ఞాని యై తననిజస్థితి తా నెఱుంగుటను ,,దశమవివేక'' మని వాడియున్నారు.

దశమీవిద్ధ—దశమి నాఁటిరాత్రి యొక్క కడను (ఏకాదశినాఁటి యుదయము లేక తెల్లవారుఝామున) ఏకాదశితిథి నాల్గుగడియలకు పూర్వము ప్రవేశించినచో విశిష్టాద్వైతమతస్థులును, ఆఱుగడియలకు పూర్వము ప్రవేశించినచో ద్వైతమతస్థులును, ఆప్రవేశమును దశమీవిద్ధ యనెదరు. వారు మరునాఁ డేకాదశిని పాటింపరు. గాన రామానుజ మధ్వ ఏకాదశులించుక భేదముగల్గి యప్పటప్పటు సంభవించుచుండును.

దశమూత్రకము (దశమూత్రములు)- ఆయుర్వేద వైద్యశాస్త్రమున ౧ ఏనుఁగు, ౨ దున్నపోతు, ౩ ఒంటె, ౪ ఆవు, ౫ మేఁక, ౬ గొఱ్ఱె, ౭ గుఱ్ఱము, ౮ గాడిద, ౯ పురుషుఁడు, ౧౦ స్త్రీ వీనిమూత్రములకు దశ మూత్రములు.

దశమూలములు— ఆయుర్వేద వైద్యశాస్త్రమున ౧ మారేడువేరు, ౨ దుండిలపువేరు, ౩ నెగ్గిమ్మకవేరు, ౪ పాటల (కలిగొట్టు) వేరు, ౫ చిరిసెల్లివేరు, ౬ ముయ్యాకుపొన్నవేరు, ౭ కోలాకుపొన్న వేరు, ౮ నేలములగవేరు ౯ వాకుడువేరు ౧౦ పల్లేరువేరు. వీని దశమూలములందురు.

దశపుహాలి— లా. Daedalacanthus koscus. సం. దశమూలీ). దీనివేరు పాలలో నేసి యిచ్చిన స్త్రీల కుసుమరోగము నివృత్తి యగునని యు, స్త్రీలగర్భము బలపడి నిలుకడము గల్గుననియు, చూలుతోనున్న పశువులకు మేతతో నిడిన గర్భములోనిదూడ చక్కఁగ పెరిఁగి బలపడునని యు చెప్పఁబడినది.

దశరథుఁడు—అత్రిసంతతి. చంద్రవంశక్షత్రియుఁడు. తండ్రి దధివాహనుఁడు. పుత్రుఁడు రోమపాదుఁడు.

ఇఁకయు శ్రీరామునితండ్రి యగు దశరథ మహారాజు రామాయణప్రసిద్ధుఁడు. భార్యలు కౌసల్యాదేవి, సుమిత్రాదేవి, కైకేయీదేవి. శ్రీరామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు సుతులు.

ఇంకను ఇక్ష్వాకుసంతతిలోని (కల్మాషపాదుని

పౌత్రుఁడు) నారీకవచుఁడను నామాంతరము గల మూలకునిపుత్రుఁ డగువానికిని దశరథుఁ డను పేరుకలదు. ఈతనిసుతుఁడు వృద్ధశర్ముఁడు.

యదువంశమున నవరథుని కుమారునకును దశరథుఁడన పేరు కలదు.

దశరూపకములు— రూపకములు చూ.

దశలకారములు —వ్యాకరణ శాస్త్రమున క్రియాపదములకు దశవిధరూపములు చెప్పఁబడినవి. (ఇవి భూత వర్తమాన భవిష్యదాది రూపములు.) ౧ లట్, ౨ లిట్, ౩ లుట్, ౪ లృట్, ౫ లేట్, ౬ లోట్, ౭ లఙ్, ౮ లిఙ్, ౯ లుఙ్, ౧౦ లృఙ్ అను పరిభాషాసంజ్ఞలు గలవి.

దశవాయువులు— స్వాస్థ్యశాస్త్రమునందు జెప్పఁబడినమేరకు ముఖ్యవాయువులు ౧౦ ఐదు. అపానము, వ్యానము, సమానము, ఉదానము ననునవి యనియు, నాగము, కూర్మము, కృకరము, దేవదత్తము, ధనంజయము నను నైదు నుపవాయువులని, రెండుంగలసి దశవాయువు లనియుం దెలుచున్నది.

౧ ప్రాణవాయువు. ఇది ముఖ్యమగునది—నాభియందుండి ముఖము, నాసికము, హృదయము, నాభిస్థానముల సంచరించుచు, ముఖమున (నోటి యందు) ఉచ్చారణము, నాసికమున నూపిరి, హృదయమున దగ్గు, నాభియందు శబ్దమును గల్గింప కారణమై యుండునని చెప్పఁబడినది.

౨ అపానము-పిరుదులు, ప్రక్కలు, (పిసమధ్యభాగమునను) గుదము, మస్తిష్కస్థానము, నాభి, అండములు, మోఁకాళ్ళు, తొడలు పిక్క యందు వ్యాపించియుండు ననియు, మూత్రపురీషములను వెడలించుట కిది కారణ మనియు చెప్పఁబడినది.

౩ వ్యానము-కన్నులు, కర్ణములు, కాలిమడమలు, నాసికములు, పిరుదులందు వ్యాపించి నదియై ప్రాణాపానవాయువులు లోపలినుండి పైకి, పైనుండి లోపలికి వచ్చుచుం బోవుచుండుటకుఁ గారణమై యుండునని చెప్పఁబడినది. ఇంకను శరీర మంతటను వ్యాపించి శుక్లశోణితములం బంచిపెట్టుచుండు నని చెప్పుదురు.

౪ సమానవాయువు-నాభిస్థానముకడ జఠరాగ్నితో కూడుకొని డెబ్బదిరెండువేల నాడీ రంధ్రములందు వ్యాపించి యుండు ననియు, భోజనపదార్థములను పానీయరసములను దేహమున వ్యాపింపఁజేసి, దేహబలము గల్గించుటకు కారణమై యుండు ననియుం జెప్పఁబడినది. జఠరాగ్ని నిలేపును.

౫ ఉదానవాయువు-కంఠమునం దుండి చేతులు, కాళ్ళు, మొదలగు సంగముల సంధులందు వ్యాపించి యుండు ననియు, చాచుట, ముడుచుకొనుట, కదలుట మొదలగు పనులకుఁ గారణమై యుండునది యనియుం జెప్పఁబడినది. శరీరపుష్టి నొసఁగునది.

ఇంక నుపవాయువు లగు నాగము, మాటలాడుటకుం గారణ మనియు, కూర్మము కంటిరెప్పలు వాల్చుట, తెఱచుటకుం గారణ మనియు, కృకరవాయువు తుమ్ముటకుం గారణ మనియు, దేవదత్తము ఆవులించుటకుం గారణ మనియు, ధనంజయవాయువు ఘోషమునకుం గారణమనియుం జెప్పఁబడినది. మృతికిం బిమ్మట కూడ నాల్గుగడియల కాలమునం దిది శరీరమున వ్యాపించి యుండుననియు చెప్పుదురు.

ఉపవాయువులు-(నాగ, కూర్మ, కృకర, దేవదత్త, ధనంజయవాయువులు) సూక్ష్మశరీరసంబంధము లనియు, తక్కినవి స్థూలశరీరసంబంధము లనియుం జెప్పఁబడినది.

దశవిధగుణములు— కావ్యగుణములు చూడుఁడు.

దశవిశ్వే దేవతలు— విశ్వేదేవగణము చూడుఁడు.

దశవైకాలికసూత్రము జైనమత సిద్ధాంతసార మనంబడు దశప్రస్థానోపన్యాసము లనంబడుచున్నవి. (అంగదేశము చూ.) స్వయంభవనాథస్వామి కృతము.

దశాంగధూపము— ధూపదశాంగము చూడుఁడు.

దశాంగములు— సంగీతదశాంగములు, సంగీత అంగములు చూడుఁడు.

దశాచతుష్టయము (బౌద్ధధర్మమున దశలు నాలుగు)— ౧ స్రోతాపన్నదశ, ౨ సకలాగామిదశ, ౩ అనాగామిదశ, ౪ అర్హద్దశ.

దశాదకి గోత్రము—భరద్వాజశుంగులను చూడుఁడు.

దశానుస్మృతులు దశధర్మానుస్మృతులు చూడుఁడు.

దశార్ణ దేశము-దక్షిణగిరిదేశము— దశార్ణ మన పదికోటలని యర్థము. ఈదేశముంగూర్చి మహాభారతము సభాపర్వమున ౩౦ అధ్యాయమున తూర్పున భీముఁడు జయించినదనియు, ౩౨ అధ్యాయమున పశ్చిమమును నకులుఁడు జయించినదనియు దశార్ణము రెండు దేశములుగాఁ జెప్పఁబడినది. తూర్పున నుండెడు దేశభాగమును పశ్చిమమున దశార్ణదేశము సని భాండార్కరు పండితుఁడును నంగీకరించెను. కాళిదాసు మేఘసందేశము పూర్వ. ౨౪-౨౫ చెప్పినదియు దీని కనుసరించెడిని. అప్పటిరాజధాని విదిశానగరము (ఇప్పటి భీల్సా). కొందఱు పరిశీలకులు స్వదేశసంస్థానమగు పాటలీపుత్రము గూడ నిందుండెనని తలంచుచున్నారు.

అశోకచక్రవర్తిపాలనమున ప్రధాన నగరము చైత్యగిరి లేక చేతీయగిరి యైయుండునటుల ఆయన శాసనములం దున్నది. అనఁగా చంద్రగుప్తుని మనుమఁడగు అశోకుఁడు క్రీ.పూ. ౨౭౩-౨౩౨ రాజ్యమేలినవాఁడు గాన నాకాలమునందని యెఱుంగవలయును. చేతీయనగరమునకు బెస్ననగరమని యు బెస్నసగరని యు పేరు కలదని పేరు. ఈపురము విశాలి (ఇప్పటి బీస్నగ) వేత్రవతీ (ఇప్పటి బెత్వా) లేక మాల్యాపేయు నదుల సంగమమునందున సాంచీ స్తూపమునకు (భిల్సా లేక ఇప్పటి భీల్సా) నుండి మూఁడుమైళ్ళ దూరమున నుండెను. ఇది భూపాల్ సంస్థానములో నున్నది.

ఈయుపురమున పశ్చిమోత్తరముగ నున్న ప్రధాననగరమగు దేశమునకు సాంచి స్తూపమని యనంబడును. ఇది యిప్పటి భీల్సాపురమునకు నైఋతిగా నైదుమైళ్ళదూరము. ఇట పిశాలినది (బీస) వేత్రవతి (బెత్వా) నదియు అనుసాధ్వాపుస్ నుండి వచ్చునదులతో సంగమించుచు నొక నేర్పరి యనియు, కాని గాంగానది కాదు. ఇది గంగానదము కానేరదు. ఇచ్చట నుదేశమును దశార్ణ యనునదికి నేకోటితీరమును. కృష్ణతోయ లాంధ్రము మున న జనించి మాల్వాదేశము (లేక వేత్రవతి) నదియందు సంగమించెనని. దీని పిల్లలు దశాన్ అనెదరు. టాలమీ తన భూగోళమునందు పేర్కొనె అని వ్రాసెను.

దశార్ణరాజపుత్రి యగు దేవి యశోక చక్రవర్తిభార్య యంట. ఆమెయందు ఉజ్జయిని, మహేంద్ర (మహింద్రో) యను పుత్రులును, సంఘమిత్ర (సంగమిత్త) యను కూతురు గల్గిరని చెప్పఁబడినది.

దశార్ణ నది— దశార్ణదేశము చూ.

దశార్హుఁడు— యదువంశ క్షత్రియుఁడు. తండ్రి సిన్వృతి.

దశావతారదశమి— భాద్రపద శుద్ధ దశమి, విష్ణుదేవుని పూజ లొనర్తురు. (పండుగలు చూడుఁడు).

దశావతారీఆట (గంజీఫా)— ఇదియుత్తరహిందూస్థానమునుండి వ్యాపించిన యొకవిధమగునాట. ఇందు వర్తులాకారము గలిగి సమపరిమాణముగల చీట్లపేకవంటిముక్కలుండును. పది యవతారములచిహ్నములు గల పదిరంగులుండును.అందుచేతనే యీయాట "దశావతారీ" యను పేరున వ్యవహరింపఁబడుచున్నది. ప్రతి రంగునకు పన్నెండేసిముక్కలుండును. రాజు, మొదటిహుకుము, తరువాతి వజీరు, ఆవెనుక హుకుములు. మొదటి యైదవతారములలోను అనఁగా మత్స్య కూర్మ వరాహ నారసింహ వామనావతారములలో పదిబంతి మొదలొకటి వఱకును, తరువాతి యైదవతారములలోను, అనఁగా పరశురామ, శ్రీరామ, బలరామ, బుద్ధ, కలికి యవతారములలో రాజు వజీరుల తరువాత నొకటవబంతి మొదలు పదియవబంతి వఱకును హుకుములవరుస నేర్పాటు చేయఁబడియుండును. వేఱువేఱు అవతారములముక్కలు వేరువేరు రంగులు కలిగి యుండును. మత్స్యావతారమునకు రాజు వజీరులు మత్స్యమూర్తులు. ఆరంగులోని తక్కిన ముక్కలకు దహలా, నహలా, అట్టా, సత్తా, చక్కా, పంజా, చవ్వా, తివ్వా, దువ్వా, ఎక్కా వీనిమీద వరుసగా 10, 9, 8, 7, 6, 5, 4, 3, 2, 1 మత్స్యములగుర్తులు చిత్రింపఁబడియుండును. కూర్మావతారమునకు తాఁబేటిగురుతును, వరాహావతారమునకు పందిమూతిగురుతును, నరసింహావతారమునకు చక్రపుగురుతును, వామనావతారమునకు జారీచెంబు గురుతును, పరశురామావతారమునకు గొడ్డలియును, శ్రీరామావతారమునకు బాణమును, బలరామావతారమునకు నాగలియును, బుద్ధావతారమునకు బోడితలయును, కలికియవతారమునకు గుఱ్ఱపుమూతియును గురుతులుగా చిత్రింపఁబడి యుండును.

ఇందు రంగు, నిరంగు, తలపు, ఎక్వ్యారు, బొంది అనియనేకవిధములగు క్రీడాభేదములు గలవు. అన్నిటియందును కష్టమయినది బందాట. ఇది ముగ్గురు గాని నలువురు గాని యాడవచ్చును. దీనికిని చీట్లాటకును గల ముఖ్యమయిన భేదము, ఎదుటివాఁడాడినరంగుముక్క తన దగ్గఱ లేకపోయినపుడు తనదగ్గఱనున్న యితర రంగులలోని హుకుములు వేయవలయును గాని రద్దుముక్క వాడువేయుటకు వీలు లేదు. తనవద్ద నేరంగులోను హుకుములు లేకపోయినప్పుడు, ఎదుటివాఁడు కోరినరంగులోని తనయొద్దనున్న పెద్దముక్క వేయవలయును. హుకుములు మరుగుపఱచినయెడల నవి ఫోక్తు అయిపోవును.

మొదటి యైదురంగులలోను హుకుమయిన ఎక్కాకు నాజీరాయనిపేరు. దానితో జోడింపఁబడిన యేవొల్లముక్క యైనను హుకు మగును.

ఈయాట తఱచుగా పనిపెద్దలచే నాడఁబడుచుండును. ఆటలయందును రామాకృష్ణా యనుటవలన పుణ్యము లభించునను విశ్వాసము గల భక్తులును దీనిని తఱచుగా నాడుచుందురు. గంజీఫా లేక గుంఫీఫా యనునది దీనికి మఱియొక పేరు.

దశావధానములు -అవధానములుచూ.

దశేరక గోత్రము-ఉపమన్యుగణముచూ

దశోపనిషత్తులు-అద్వైత,విశిష్టాద్వైత, ద్వైతసిద్ధాంతములవా రంగీకరించిన పది ఉపనిషత్తులు. (ఉపనిషత్తులు చూడుఁడు.)

దసరా పండుగ— దశరాత్రములనుండి దసరాశబ్ద మేర్పడినది. దశరాత్రము లన పది రాత్రములు. అనఁగా పది దినములని భావము. శరన్నవరాత్రములు, దశమి కల్పిన పదిదినము లగును. ఇవి ఆశ్వయుజ శుద్ధపాడ్యమి మొదలు దశమి కడవఱకు నగును. శరదృతువు

నందలి నవరాత్రములిందుంట శరన్నవరాత్రము లనియు, వీటియందు దేవి పూజింపఁ బడుట దేవీనవరాత్రము లనియు పేరు కలిగె నఁట. శివశక్తియొక్క వేఱురూప మగు చాముండీదేవి మహిషాసురునితో పోరి దశమినాఁ డాతని వధించుట నాదేవి యీపదిదినములందు పూజింపఁ బడుచుండునఁట.

మహిషాసురునిం జంపుటబట్టి యీదేవికి "మహిషాసురమర్దిని" యని పేరు వచ్చెనఁట. మైసూరునగరముకడ చాముండీపర్వతమున, దానిపై చాముండి, లేక మహిషాసురమర్దిని దేవస్థానమును కలదు. ఇది మైసూరునకు ... టాంబపుటీలు వేల్పు. ఉచ్చస్థితి యందున్న దేవస్థానము. దీనింబట్టియె మైసూరు (మహిషూరు మహిషాసురిపురము) నకు పేరు వచ్చెనఁట. ఇప్పు డిది స్వదేశసంస్థానపు రాజధానిగ నున్నది. ఇట కీదసరా ఉత్సవముల జూడ లక్షలుగ జను లేతెంతురు. ఆదినము మైసూరు మహారాజు తన ప్రజలకు దర్శన మిచ్చుచుండును.

మైసూరుసింహాసనము పాండవులదియనియు. అది యెట్లో వీరపూర్వీకులగు రాజులకు క్రీ. శ. ౧౬౧౦ లో చేరెననియు నందురు. మైసూరుమహారాజుగారా సింహాసనమున దసరాయందుఁ గూర్చుండి తన ప్రజలకు దర్శన మిచ్చుచుండును. చాముండీదేవికి భక్తుఁడగు మైసూరుభూపతి సింహాసనాసీనుఁడై తన ప్రజల కామహాదేవిదీవనల నందఁజేయునని యనెదరు. ఆయన యాదినములం దుపవసించు చుండు నఁట. దసరాయందు నవమి దినమున ఆయుధ పూజయు, పదియవదినమున జైత్రయాత్రయు జరుగును. జైత్రయాత్రకు జమ్మినటుకుట యనియు నందురు.

ఈదసరాయందు కలకత్తా (కాళీఘట్టము) యందు కాళీదేవాలయమున గొప్పపూజలు, ఉత్సవములు జరుగును. ఇదియు సుప్రసిద్ధమే.

దహనపంచకము—ఆయుర్వేద వైద్య శాస్త్రమున నల్లజీడిప్రయోగము, తేలుకుట్టుట, చిత్రమూలప్రయోగము, మహాసార యం[illegible] క్షారములు, అగ్నిచే వాతవేయుట వీనికి పేరు.

దహామేరి లేక డేహోంబయోరిదేశము
దీని సరిహద్దులు సముద్రము, గురుదాసపూరు మండలములు [illegible] దేశములు [illegible] యున్నాయి. [illegible] జాలములోని దేశము. రాజధాని ప్రతిష్ఠానకోట. ఇప్పు [illegible] యనుబడుచు మున్నది. [illegible]

దాకాయన గోత్రము— ఉపనామ నిర్ణయము చూడుఁడు.

దాక్షాయణి—పార్వతీదేవి. దక్షునికుమార్తె యగుట యీపేరు.

దాక్షిణాత్యలిపులు — దక్షిణదేశపు లిపులు [illegible] దేశపు లిపులు—[illegible]లిపి— దేవనాగరి లిపి చూడుఁడు)

దక్షిణదేశమున నిటీవల మైసూరుకడ దొరకిన యశోకశాసనము బ్రాహ్మీలిపిలో నున్నది గోచరించినది. ఇదియును గుంటూరుమండలములోని అమరావతి, కృష్ణామండలములోని జగ్గయ్యపేట, భట్టిప్రోలు శాసనములును, అశోకునికిం బిదప నొకశతాబ్దకాలమునందే వేయంబడినట్లు తలంపఁబడుచున్నది. వీటిలిపులకనుమౌర్యాశోక

లిపికను భేద మేర్పడియుండుట, వీటికి దక్షిణ బ్రాహ్మీ లిపి యని పేరిడియున్నారు. ద్రావిడు లగు అరవలుదీనిని ద్రావిడ బ్రాహ్మీలిపి యనియెదరు.

ఇంక నీసందర్భమున కొందరు పరిశీలకులు— ఆంధ్ర, శక, కదంబ, చాళుక్య, చేర, చోళ, గాంగ, పల్లవ, రాష్ట్రకూట, వల్లభి లిపు లేర్పడిన వని యన మొదలిడియున్నారు. ఇంకను కొందరు పరిశీలకులు గుహాశాసనములలిపియె నేటీవలి దాక్షిణాత్యలిపులకు మాతృకగా పోల్చుచున్నారు. క్రీ. వె. ౧౨ వ శతాబ్ది ప్రాంతకాలములందు నాసికలోనున్న గుహలిపి. ఆ కాలములందే నాసిక, జున్నర్, కన్హా గుహాశాసనములలిపి (ఇది ఆంధ్రరాజలిపి. వీరే శాతవాహనులు) జగ్గయ్యపేటశాసనమునఁ గాననగును. ఇక్ష్వాకు వంశపు పురుషదత్తుని (క్రీ. వె. 3 వ శతాబ్దము) నాఁటిలిపి. కాంచీపురియందు దొరకిన నాల్గవ శతాబ్దమునాఁటి పల్లవరాజశాసనములందలిలిపి. మందసోర్ నందు సాంచి స్తూపమునందు బయల్పడిన ౪-౫ శతాబ్దములనాఁటి గుప్తలిపి. ఘూర్జర దేశమునందు క్రీ. వె. ౫ మొ. ౮ శతాబ్దముల నడుమ ప్రచారమందున్న వల్లభీరాజుల శాసనములందుఁ గాననగు లిపి. నాసికమండలమందు దొరకిన (బహుశః క్రీ. వె. ౫ శతాబ్దమునాఁటి) కదంబరాజుల శాసనములందలి లిపి —

దాక్షిణాత్యలిపుల పరిణతి.

- అశోక మౌర్య బ్రాహ్మీ దేవనాగరి
  - గుహా
    - చేరలిపి
      - పురాతనగ్రంథాక్షరి
        - పు. తుళు మళయాళ
          - తుళు
          - మళయాళ
        - మధ్యకాల గ్రంథాక్షరి
          - గ్రంథాక్షరి
      - వట్టెళుత్తు
        - అరవము
    - చాళుక్య (1)
      - పశ్చిమ చాళుక్య (3)
    - వేంగి (2)
      - పూర్వచాళుక్య (4)
      - పురాతన జావా (5)
        - ఇప్పటిజావా (కావి)లిపి (11)
    - పశ్చిమ చాళుక్య (3) + పూర్వచాళుక్య (4) → సంధికాలలిపి (6)
      - హళెకన్నడ (7)
        - కన్నడలిపి (9)
      - ప్రాత తెనుఁగు (8)
        - తెలుఁగులిపి (10)
  - గుప్త
    - నాగరి
      - ప్రాతనంది నాగరి
        - ఇప్పటి నందినాగరి

మహారాష్ట్రమునను కర్ణాటకమునను లభించిన పశ్చిమచాళుక్యభూపతుల (బహుశః ౯ శతాబ్ద కాలముదనుక) శాసనములందలి లిపి- క్రీ. శ. ౭వ శతాబ్దకాలమునాటి పూర్వచాళుక్యుల శాసనములందు కృష్ణా గోదావరీ మండలములలో గానంబడిన శాసనములందలి లిపి- ఇంకను దక్షిణగాంగ, చేర, రాష్ట్రకూట, శాసనములందలి లిపులును, కళింగదేశపు గాంగుల శాసనములందలి లిపి మొదలగు నెన్నియో లిపులు, దక్షిణదేశలిపులు బయల్పడినవి. భేదములు గల్గియె యున్నవి. ఈ భేదములు కాలము, దేశముల భేదములను బట్టి మారినవని యు స్పష్టమే.

కళింగగాంగులనాటి లిపినుండి [illegible] ఏర్పాటైనట్లు చెప్పుచున్నారు. ఇట్లు [illegible] లంటెల్పు వంశస్థ మీ [illegible] నైనది. ఇవి [illegible] లున్నను [illegible] బ్రాహ్మీనుండి కల్గిన [illegible] లిపియు, [illegible] లిపియు, దాక్షిణాత్యలిపులు కన్న [illegible] లిపులుగ నేటు [illegible] యున్నవి.

దాక్షి గోత్రము—[illegible] చూ.

కి గోత్రము—[illegible] చూ.

దాడిమ (దానిమ్మ లేక దాలిమ్మ) చెట్టు—

లా. Punica Granatum. ఆంగ. Pomegranate tree. సం. దాడిమః, దాడిమా, దాడిమీ, దాడి [illegible], దాడి [illegible], ఫలషాడవః, శుకవల్లభః.

దాడిమను దానిమ్మ యనియు, దాలిమ్మ యనియు కూడ వాడుచుందురు [illegible] కానేరదు. హిందీపేరు బేదానా. దాడిమ తియ్యనిరసముగల పండ్లుగలజాతియు, పుల్లని రసముగల పండ్లుగలజాతియొకటియు, పూవులను మాత్రము పూచి కాయక యుండుజాతి యొక [illegible] యు ౩ విధములు. [illegible] దాడిమపూవుల [illegible] యని చెప్పబడినది [illegible] దాడిమ చెట్టును [illegible] ఇది చాల యరుదైనజాతి.

తియ్యదానిమ్మ [illegible] రసమునందు [illegible] గల్గించి [illegible] దేకము ననియు, ఉష్ణతీక్ష్ణముగల [illegible] ననియు, [illegible] మును [illegible] చినము మొదలగు [illegible] ననియు, [illegible] ననియు, [illegible] మునియు, [illegible] గమును [illegible] చెప్పబడినది. దీనికి [illegible] ఉష్ణశక్తిగలను పుల్ల [illegible] పులుసు [illegible].

[illegible] నమునందు [illegible] తీక్ష్ణత్వము, [illegible] మేహా [illegible] గల్గించు [illegible] ననియు, [illegible] త్వము గలవా [illegible] త్వము [illegible] గల్గించు ననియు, [illegible] కంఠము [illegible] గల్గించి, [illegible] ములకు [illegible] గల్గించినను [illegible] ననియు చెప్పబడినది. దీనిక [illegible] ననియు [illegible].

[illegible] దాడిమపండు రసము మితముగ పుచ్చుకొనుచుండిన [illegible] శుభ్రపఱచి యాకలి బలము వృద్ధిచి యారోగ్యము గల్గించు ననియు, ఉష్ణముగలవారు శ్లేష్మత్వ ప్రకృతిగలవారు పుచ్చుకొనరా దనియుఁ జెప్పఁబడినది.

దాడిమ వేరురసము, లేక కషాయము క్రిమి యెలికపాములు, నాడపాముల చంపుననియు,

ప్రసవానంతరము స్త్రీల మర్మావయవముపైన వ్రాసిన సంకుచితపఱచు ననియు, పుక్కిలించిన నోటిపూత నివారించుననియు, ముక్కులోపోసిన ముక్కునొంట రక్తముపడుట నాఁపు ననియు, ఆకు, మొగ్గ, పూవు, కాయ, పండు, పైతొక్క పెట్టెసము, లేక కషాయము నీళ్ళవిరేచనములు మొదలు రక్తగ్రహణులు సమస్త విరేచనము లంగట్టుననియు, పచ్చిపూవులు నూరి పండ్ల కిడిన దంతరోగములు, పండ్ల నెంట రక్తము పడుట, నివారణమగు ననియుం జెప్పఁబడినది.

దాణా—గుఱ్ఱములు మొదలగుజంతువులకు సకాలమునఁబెట్టునాహారమునకు దాణాయని పేరు.

దాదులగోత్రము-హారితఉపగణముచూ.

దాదూరు— ఇట చైతన్యదేవుని మూకాగము భద్రపఱుపఁబడియున్నది. కోటకద్వీపము చూడుఁడు.

దాఘ్రేషకిగోత్రము—జమదగ్నివత్సఉపగణము చూడుఁడు.

దానములు—దశదానములు-౧ గోదానము, ౨ భూదానము, ౩ తిలదానము, ౪ హిరణ్య (బంగారము) దానము, ౫ ఆజ్య (నెయ్యి) దానము, ౬ వస్త్రదానము, ౭ ధాన్యదానము, ౮ గుడ (బెల్లము) దానము, ౯ రౌప్య (ధన) దానము, ౧౦ లవణ (ఉప్పు) దానము.

షోడశమహాదానములు- ౧ గోదానము, ౨ భూదానము, ౩ తిలదానము, ౪ హిరణ్య (బంగారము) దానము, ౫ రత్నదానము, ౬ విద్యాదానము, ౭ కన్యాదానము, ౮ దాసీదానము, ౯ శయ్యా (పాన్పు) దానము, ౧౦ గృహదానము, ౧౧ అగ్రహారదానము, ౧౨ రథ (బండి) దానము, ౧౩ గజ (ఏనుఁగు) దానము, ౧౪ అశ్వ (గుఱ్ఱము) దానము, ౧౫ ఛాగ (మేఁక) దానము, ౧౬ మహిషీ (గేదె) దానము.

శ్లో. గావ స్సువర్ణ మహిషీ రత్నానిచ సరస్వతీ
కన్యా పత్నీ హయో నాగో దాసీ తౌల్యం
మహీ గృహమ్.
శయ్యాచ శకట చ్ఛాగో మహాదానాని
షోడశ॥

గోదాన, స్వర్ణదాన, మహిషీ(గేదె)దాన, రత్నదాన, విద్యాదాన, కన్యాదాన, ధర్మవివాహ, అశ్వ, గజ, దాసీ, తులాభార, భూదాన, గృహదాన, శయ్యాదాన, శకట (వాహన)దాన, యజ్ఞపశుదానములు ౧౬.

దానవులు— కశ్యపునకు దక్షపుత్రిక యగు దనువు అనుభార్యయందు కలిగినసంతతి వారికి దానవు లనిపేరు. వీరు రాక్షసులలోని ఒకశాఖ రాక్షసులు. అసురులు, దానవులు, దైత్యులు నని మూఁడు తెగలవారుగ నుందురు. యక్షులును రాక్షసులలోనివారే యని కొందఱు తలంచుచున్నారు.

అడిదానవుఁడు-అంధకాసురునికుమారుఁడు. స్వస్వరూపమున మరణము కలుగకుండునట్లు వరమందినవాఁడు.పరమేశ్వరుని మోసముచేయఁ బ్రయత్నించి నిహతుఁడైనవాఁడు.

అంతరిక్షుఁడు- మురాసురుని కుమారుఁడు. శ్రీకృష్ణునిచే నిహతుఁడైనవాఁడు.

అంధకుఁడు-

అంధుఁడు- విప్రచిత్తికుమారుఁడు.

అనుతాపకుఁడు- కశ్యపునకు దను వనుభార్యయందుఁ గల్గినవారిలో నొకఁడు.

అరిష్టుఁడు- కశ్యపునకు దను వనుభార్యయందుఁ గల్గినసుతులలో నొకఁడు. మఱియు వృషభరూపమున వచ్చి శ్రీకృష్ణునితోఁ గలహించి నిహతుఁడైన యసురుఁ డొకఁడు అరిష్టుఁ డనుపేరు గలవాఁడే.

అయోముఖుఁడు, అరుణి- కశ్యపునకు దను వనుభార్యవలనఁ గల్గినసంతానములో నొకఁడు

అరుణుఁడు- మురాసురుని కుమారుఁడు. శ్రీకృష్ణునిచే నిహతుఁడైనవాఁడు.

ఇల్వలుఁడు- విప్రచిత్తికుమారుఁడు. కుమారుఁడు పిప్పలుఁడు. తల్లి సింహిక. సోదరుఁడు వాతాపి. అగస్త్యునిచే నిహతుఁడైనవాఁడు.

ఏకచక్రుఁడు-కశ్యపుఁడు తండ్రి. తల్లి దనువు.

క్రతువు- భార్య హయశిర.

ఉపదానవి- దనుపుత్త్రుఁడగు వైశ్వానరునికుమార్తె. హిరణ్యాక్షునిభార్య

కపిలుఁడు-

కాలక- దనుపుత్త్రుఁడగు వైశ్వానరుని కుమార్తె. కశ్యపునిభార్య.

కాలనేమి-

కాల- దనుపుత్త్రుఁడగు వైశ్వానరుని కుమార్తె. కశ్యపునిభార్య.

కాలనేమి-తారకయుద్ధమున విష్ణుదేవునిచే జంపఁబడినదానవుఁడు. మఱియు రక్కసుఁడగు రావణాసురుని మేనమామకును కాలనేమి యను పేరే.

కాలయవనుఁడు- నారదునిప్రోత్సాహమున శ్రీకృష్ణుని మధురాపురముపై దండెత్తి వెడలి, ద్వారకాపురమునకు శ్రీకృష్ణుని పాఱఁజేసినవాఁడు. ముచికుందఋషిని (శ్రీకృష్ణుఁడనుకొని) తన్ని, యతనికోపానలమున భస్మమైనవాఁడు.

కుజంభుఁడు- తారకయుద్ధమున వరుణునిచే నిహతుఁడైనవాఁడు. మఱియు వత్సంధ్రునిచేఁ జంపఁబడినయసురుఁ డొకఁడు కుజంభుఁ డను పేరుగలవాఁడే. ఈతనిభార్యపేరు ముదావతి.

కేతువు- తండ్రి విప్రచిత్తి. తల్లి సింహిక. పితామహుఁడు కశ్యపుఁడు. (భార్య దనువు) సోదరులు రాహువు, నముచి, వాతాపి, ఇల్వలుఁడు, నరకుఁడు, స్వర్భానుఁడు, పులోముఁడు, వక్త్రయోధి. (కేతువు) అగ్నికి వికేశియందు పుట్టినట్లు చెప్పఁబడినది).

కేశి- ఈతఁడు దేవసేన నెత్తుకొనిపోయి దేవేంద్రునిచేఁ బట్టుకొనఁబడిన దానవుఁడు. మఱియు హయరూపధరుఁడై వచ్చి శ్రీకృష్ణునిచేఁ జావు ముగిసిన దానవుఁ డొకఁడును కేశినామము గలవాఁడే.

ఖసృముఁడు-తండ్రి విప్రచిత్తి, తల్లి సింహిక. (పితామహులు దనుకశ్యపులు)

గజాసురుఁడు-తారకయుద్ధమున శివునిచే నిహతుఁడైనవాఁడు. ఈతనిచర్మమునే శివుఁడు ధరించుచుండు నని చెప్పఁబడినది.

తారకాసురుఁడు-ఈ పేరుగల దానవు లిర్వురు కలరని తెలియుచున్నది.

తామ్రుఁడు- మురాసురుని పుత్రుఁడు. శ్రీకృష్ణునిచే నిహతుఁడైనవాఁడు.

[illegible]ఁడు-విప్రచిత్తి తండ్రి. సింహిక తల్లి. (పితామహులు దనుకశ్యపులు)

ద్విమూర్ధుఁడు-ఈ పేరుగల దానవు లిర్వురు. అందొకఁడు దనుకశ్యపులకు పుత్త్రుఁడు.

దుర్జయుఁడు-

ధూమ్రాక్షుఁడు-తండ్రి సుమాలి. లంకాపట్టణము ముట్టడింపఁ బడినతఱి పశ్చిమద్వారమున హనుమంతునిచే నిహతుఁడాయెనని చెప్పఁబడినది.

ధూమ్రకేతువు-దనుపుత్త్రుఁడు.

నభస్వంతుఁడు-మురాసురసుతుఁడు. శ్రీకృష్ణునిచే నిహతుఁడైనవాఁడు.

నభుఁడు-విప్రచిత్తికుమారుఁడు.

నముచి-విప్రచిత్తికుమారుఁడు.

నరకుఁడు-ఈపేరుగల దానవు లిర్వురు గాననగుచున్నారు. సింహికావిప్రచిత్తుల సుతుఁడొక నరకాసురుఁడును, వరాహరూపున(విష్ణువున)కు భూమియందు జనించినవాఁ డొకఁడు.

పంచజనుఁడు-ఈతఁడు శ్రీకృష్ణుని [illegible] విద్యా

గురుండగు సాందీపుని కొడుకు పుత్త్రుని ప్రభాస తీర్థములోని కీడ్చుకొనిపోయిన దానవుఁడు. శ్రీకృష్ణుం డాబాలుని విడిపించి వీనిం జంపి వీనిమొముకను శంఖముగఁ జేసికొనె ననియు, దానిపేరు పాంచజన్య మనియుఁ జెప్పఁబడినది.

బల్వలుఁడు- ఇల్వలుని పుత్త్రుఁడు. పితామహుఁడు విప్రచిత్తి. (భార్య సింహిక.) తల్లి పేరు తెలియదు.

పులోముఁడు- తండ్రి విప్రచిత్తి. తల్లి సింహిక. కుమార్తె పౌలోమి. ఈమె ఇంద్రుని భార్యయగు శచీదేవి. పులోముని దేవేంద్రుఁడే చంపి పులోమజిత్తని పేరొందెను.

పౌలోములు- వైశ్వానరుఁ డను దానవుని కుమార్తెయగు పులోమయందు మరీచికిఁ గల్గిన సంతానమునకు పౌలోము లనిపేరు. వీరిందఱును దానవులు. అందఱు నర్జునునిచే నిశ్శేషముగ నిహతులైరి.

మురాసురుఁడు- ఈతనికుమారుఁడు వసువు.

యూపాక్షుఁడు- రావణ భూపతికి సామంత నృపులలో నొకఁడు. ఆంజనేయునిచే నశోకవనమున నిహతుఁ డైనవాఁడు.

రాహువు- సింహికావిప్రచిత్తుల పుత్త్రుఁడు. (సోదరులు కేతువు చూడుఁడు.)

వక్త్రయోధి- దనుసంతతి. విప్రచిత్తి కుమారుఁడు.

వసువు- మురాసురుని సుతుఁడు. శ్రీకృష్ణునిచే నిహతుఁ డైనవాఁడు.

వాతాపి- తండ్రి విప్రచిత్తి. తల్లి సింహిక. (సోదరులు కేతువు చూడుఁడు). అగస్త్యునిచే నిహతుఁడైనవాఁడు. (అగస్త్యుఁడు చూడుఁడు.)

విప్రచిత్తి- తండ్రి కశ్యపుఁడు. తల్లి దనువు. భార్య సింహిక. ఈమె దితికూఁతురు. కుమాళ్లు రాహువు, కేతువు, నముచి, వాతాపి, ఇల్వలుఁడు, నరకుఁడు, స్వర్భానుఁడు, పులోముఁడు, (ఇంద్రునిమామగారు), వక్త్రయోధి.

విభావసువు, లేక విభావసుఁడు- ఈ పేరుగల దానవు లిద్దఱు గలరు. ఒకఁడు దనుకశ్యపులకు పుత్త్రుఁడు. రెండవవాఁడు మురాసురునకు పుత్త్రుఁడు. శ్రీకృష్ణునిచే నిహతుఁ డైనవాఁడు.

విరూపాక్షుఁడు- ఈపేరుగలవా రిద్దరున్నారు. (మాల్యవంతుని సుతుఁడు అసురుఁ డొకఁడు విరూపాక్షుఁడు. సుగ్రీవునిచే జంపఁబడినవాఁడు ఒకఁడు.) రెండవవాఁడు దనువు పుత్త్రుఁడు (దానవుఁడు) వైశ్వానరుఁడు. కుమార్తె పులోమ. ఈమె మరీచిభార్య.

వృషపర్వుఁడు-

శంకుశిరస్సు-

శంబరుఁడు-

శల్యుఁడు-

స్వర్భానుఁడు- ఈపేరుగల దానవు లిద్దఱు గలరు. ఒకఁడు దనువుపుత్త్రుఁడు. రెండవ యాతఁడు సింహికావిప్రచిత్తుల పుత్త్రుఁడు.

హయగ్రీవుఁడు- ఈతనికి సోమకుఁ డని నామాంతరము గలదు.

హయశిర- వైశ్వానరుఁ డను దానవుని కుమార్తె. అక్కచెల్లెండ్రు ఉపదానవి, కాలక, పులోమ యనువారలు. అందు ఉపదానవి హిరణ్యాకశ్యపుని భార్య. హయశిర క్రతువుభార్య. కాలక, పులోమ లిద్దఱు కశ్యపుని భార్యలు.

దాపలి వలపలి—వలపలి దాపలి చూ.

దాబి గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

దాబి (శాఖ) క్షత్రియులు — క్షత్రియ కులము చూ.

దామగ్రంధి—అజ్ఞాతపాండవులు చూ.

దామన్వాది—ఇదియొక యాయుధ జీవిక గణము. (సంశప్తకులు చూడుఁడు.)

దామరాజు లక్ష్మీనారాయణకవి— ఆంధ్రకవులలో నాధునికులందు బరిగణింపఁబడినవాఁడు. ఆఱువేల నియోగిబ్రాహ్మణుఁడు. శ్రీవత్సగోత్రము. తండ్రిపేరు వేంకటనారాయణామాత్యుఁడు. నివాసము ఏలూరుపురము.

ఈతఁడు బృందావనవిహార మనుపద్యకావ్యము రచించి కర్నూలుజిల్లా మార్కాపురములోని సీతారామస్వామికిఁ గృతి సమర్పించెను.

దామ వ్యాళ కటన్యాయము-దాము, వ్యాళి, కటులు ముగ్గురు రక్కసులు.

దామలిప్తపురము—తామ్రలిప్తపురము నకే పేరుండెను. (సుమ్హ దేశము చూడుఁడు.)

దామాషాయి (Average)— పది వేర్వే ఱంకెలకు దామాషాయి కావలె నని వానికి మొత్తమును పదిచే భాగింపఁగా వచ్చినసంఖ్య దామాషాయి యనంబడును. ఉదాహరణము:-

౧౨	
౧౨౦	ఇవి పదియంకెలు. వీనిమొత్త
౬౪	మైదువందలైనది. దానిం
౨౬	బదిచే భాగించిన నేఁబది
౧౩	వచ్చును. అది యీపదియం
౮	కెలకు దామాషాయి అంకె
౧౦	యని యెఱుంగునది.
౧౨౪	(ఆర్బిట్రేజి, ఏవరేజి చూడుఁడు.)
౧౦౬	
౧౭	
౫౦౦	

దామి గోత్రము- గర్గఉపగణము చూ.

దామిలింత (కూర) చెట్టు — దీనింగూర్చి యంతగాఁ దెలియదు. కూర వండుదురఁట. ప్రమేహము, పైత్యవికారము, సంగ్రహణి వీట్ల నడంచి జఠరదీప్తి నిచ్చు నందురు.

దామెర వేంకటరాయణింగారు— ఆంధ్రకవులలో ముఖ్యకవులందుఁ బరిగణింపఁబడినవాఁడు. వెలమవాఁడు. ఒక చిన్న సంస్థానాధిపతివలె గౌరవపడవలసినంతటి ధనికుఁడు. వెంకటగిరి ప్రభుకులవంశమునకు బంధువు.

ఈయన మేనత్త వేంకటరామాంబాగారు వెంకటగిరిసంస్థానాధిపతియగు వెలుగోటి కస్తూరి రంగనాయని కిచ్చి పరిణయ మొనర్పఁబడినదియు, నాయనమ్మ సుప్రసిద్ధుఁడగు యాచమనాయని తోఁబుట్టువనియు, చెప్పఁబడినది. ఈతఁడు రేచెర్ల గోత్రజుఁడు. ఈయన పితామహుఁడు మొదటి యాచమనాయఁడఁట. ఈతఁడు (వేంకటరాయణిఁగారు) రచించినది బహుళాశ్వచరిత్ర మను ప్రబంధము. ఇది నాలు గాశ్వాసముల గ్రంథమైయున్నను. ఇదగాక కృష్ణకథ యను వేఱొక గ్రంథము శ్రీరామాంకితము చేయఁబడినది.

దామోదక గోత్రము— అగస్త్యోప గణము చూడుఁడు.

దామోదరకుండము— ముక్తినాథము చూడుఁడు.

దామోదర ద్వాదశి — శ్రావణ శుద్ధ ద్వాదశి. (పండుగలు చూడుఁడు.)

దామోదరానది (The River Damodar)-మధ్యరాష్ట్రములలోని ఛోటానాగపూరు నకుఁ జేరిన పాలామే జిల్లాలోని కొండలందు జన్మించి ౩౬౮ మైళ్లు ప్రవహించి ఉత్కలమును గూడ దర్శించి హుగ్లీనదిలో సంగమించును. వర్షకాలమున హుగ్లీనదినుండి రెండువందల మైళ్ళవఱకు నోడలు పోఁదగినదిగ నుండునుగాని వేసవియందు చిన్నకసదిగాఁ గన్పడును. క్రీ. శ. ౧౯౧౩ వర్షకాలమున గొప్పవఱద వచ్చి వెయ్యి చతురపుమైళ్ళ ప్రదేశమును ముంచె నని యనెదరు.

దామోదర వ్యూహము— రామానుజీయ వైష్ణవ చైతన్యవైష్ణవ మతభేదములందు తదేకాత్మరూప మహావిష్ణువు. అందుద్వితీయ చతుర్వ్యూహములలో నొకటి యనియు, అనిరుద్ధవ్యూహము వీనిలో నొకటి యనియు, వ్యూహాంతర మనియు, వైభవ విలాసమూర్తి యనియు, [illegible] పద్మ శంఖ గద చక్రము లాయుధము లనియుం జెప్పబడినది.



(విష్ణుదేవాలయములందలి విగ్రహములు చూడుడు.)

దావోష్ణిష గోత్రము- అగస్త్య ఉపగణము చూడుడు.

దాయాపత గోత్రము- [illegible]గణము చూడుడు.

దారదద్వయము— ఆయుర్వేద వైద్య శాస్త్రమున పాదరసము, ఇంగిలీకములకుం బేరు.

దారుకావనము— ఆరణ్యప్రదేశమును చూడుడు. అరణ్యములు చూడుడు.

దారుకుండు— శ్రీకృష్ణుని రథసారథి.

దారువనము—(దారుకావనము చూ). ఇందు నాగేశ్వర దేవస్థానము సుప్రసిద్ధము.

దార్వచ్యుతలేకదార్భ్యచ్యుత గోత్రము అగస్త్య ఉపగణము చూడుడు.

దార్భవాహ లేక దర్భవాహగోత్రము పౌర్ణమాస ఉపగణము చూడుడు.

దార్భాయనగోత్రము— జమదగ్నివత్స ఉపగణము చూడుడు.

దార్భి గోత్రము— జమదగ్నివత్స ఉపగణము చూడుడు.

దార్భ్య గోత్రము— ఆత్రేయగణము చూడుడు.

దాలిమ్మచెట్టు—దాడిమచెట్టుచూడుడు.

దాల్చినిచెట్టు—లా. Cinnamomum Zeylanicum ఇంగ్లీ. Cinnamon tree సం. గుడత్వక్, గుడత్వచ్, వరాంగవృక్షః-

ఈచెట్టు లోపలి పట్ట లేక చర్మమునకు దాల్చినిచెక్క అనిపేరు. ఇది దాల్ చినీ యను పేరు చీనాసానీ పేరై యుండినట్లు స్ఫురించెడిని. ఇది రుచికి పరిమళమునకు తాంబూలమునందు, కొన్ని భోజనద్రవ్యములందు వాడుదురు. కుళ్ళిపోకుండ నిల్వయుంచు గుణము దీనియందు గలదు గాన నిల్వయుంచుభోజనపదార్థములందు (Preserves) దీనిపొడి చేర్చుట కలదు. దీనియందు చముఱు కలదు. దాల్చినిచెక్క యెంత ఘాటుగలది యైన నంత శ్రేష్ఠ మనియు, దళసరిదైనది యధమపుజాతి యనియుం జెప్పబడినది.

దాల్చినిచెక్కలోని చముఱు, లేక దాల్చినిచెక్క, మేహశాంతిచేసి ఇంచుక వేడి గల్గించి లోని వాతదోషమును వెడలించి విషములను వెడలించును రక్తమును మూత్రమును శుభ్రపఱచి శరీరరంధ్రములను మార్గములను చక్కగ తెఱచి బాగుగ పనిచేయుస్థితికం దెచ్చి స్త్రీల రజోరక్తమును శుభ్రపఱచియు చక్కగ వెడలించియు ఋతుదోషమును మాన్పి జీర్ణశక్తిని హెచ్చించు ననియు, ప్రసవస్త్రీల కనాయాసముగ శీఘ్రప్రసవము గలుగునట్లు శరీరస్థితిం గుదుర్చు ననియుం జెప్పబడినది. మఱియు పురుషులకు పుంస్త్వమును హెచ్చించు ననియు, దీని గంధమును కణతలకుం బట్టువేసిన తలనొప్పులు మాను ననియు నందురు. దీనికి పరిహారము

పంచదార, బాదంజిగురు.

ఇంకను దాల్చిని అజీర్తి, ఉబ్బుజాడ్యము, ఎక్కిళ్ళు, గుల్మము, చిగుళ్లవాపు, దగ్గు, పైత్య దోషము, వాతదోషము, విరేచనములు, శిరోవాతము, శూలలన్నిఁటి చక్కఁగఁ బసిచేసి నివారించునని చెప్పఁబడినది.

దాల్భ్యాశ్రమము— అయోధ్యాప్రాంతమున లక్నోనగరమునుండి ౬౦ మైళ్ళదూరము నందు గంగాతీరమున నిప్పాను దాల్భ్య యనఁబడుచున్న తావు. తొల్లింటి దాల్భ్యాశ్రమము.

ఇట కార్తికమాసమున గొప్పస్నానమహోత్సవము జరుగును. మూఁడులక్షలజనము చేరుదురు. దాల్భ్యాశ్రమము తొల్లింటికాలమున కన్యాకుబ్జమునకు సరిహద్దుగఁ జెప్పఁబడిన సిద్ధాశ్రమము.

దీనింగూర్చి Journal of Asiatic Society of Bengal నందు వివరింపఁబడినది. ఇప్పటి రాయబరేలీ జిల్లాలో నున్న తావు. (కన్యాకుబ్జదేశము చూడుఁడు).

దావాలగోత్రము— ఉపమన్యుగణము చూడుఁడు.

దాశార్ణనది— వింధ్యపర్వతమున జనించి ఉత్తరవాహినియై యమునలో సంగమించు నది.

దాశార్హుఁడు— అత్రి, చంద్ర, యాదవ క్షత్రియుఁడు. తండ్రి కునికుమారుఁడు జీమూతుఁడు. సోదరుఁడు ప్రోముఁడు. దాశార్హునకు వ్యోముఁడనియు మఱొకపేరుండెను.

దాశారి— ఇది శ్రీకృష్ణుని సభగా వాడియున్నారు. యాదవులు దాశార్హులు. శ్రీకృష్ణునిసభ కీపేరు వాడిరి.

దాసకగోత్రము— రథీతరఉపగణము చూ.

దాసకాయనగోత్రము — ఉపమన్యుగణము చూడుఁడు.

దాసరిపాటకు ముష్టి ముజరా— ఆంధ్రలోకోక్తి.

దాసరిపాట్లు పెరుమాళ్ల కెఱుక— ఆంధ్రలోకోక్తి.

దాసరివా జంగానివా అంటే ముందటిపూరు కొలఁదీ అన్నాఁడఁట — ఆంధ్రలోకోక్తి.

దాసప్న గోత్రము— వసిష్ఠగణము చూ.

దాసీకొడుకైనా కాసుగలవాఁడు ప్రముఖుఁడే— ఆంధ్రలోకోక్తి.

దాసునితప్పు దండముతో చెల్లు ఆంధ్రలోకోక్తి.

దాసుమయ్యగారికి బహిరంగలేఖ— దాసుమయ్యగారు దేవాంగులందు సుప్రసిద్ధులు. ఇంటిపేరు నాగాభరణంవారని, (గోత్రము [illegible]) ముదునూరు నామలింగంగారు బహిరంగ లేఖయందు చెప్పఁబడియున్నది. (దేవాంగులు చూడుఁడు. ముదునూరు నామలింగంగారి బహిరంగలేఖ చూడుఁడు).

దాహలదేశము— అనూపదేశము చూ.

దాహలమండలము— ఇప్పుడు [illegible] డనుచున్నారు. త్రిపురి, చేది దేశములలోనిది.

దింతెనచెట్టు (దంతెన-గంటెన గెంటెన)— ఇం. Cletorea, Ternatea. సం. గవాక్షి, గిరికర్ణికా అనుపదములు సామాన్యపు దింతెనచెట్టునకును, గిరికర్ణీ యనుపదము తెల్లదింతెనకును, అపరాజితా, మహాసేలా యనుపదములు నల్లదింతెనకును, వర్తించును. మఱియుం గొండఱు కుమారగిరికర్ణికా యని పెద్దదింతెనకును, భూగిరికర్ణికా యని నేలదింతెనకును వాడియున్నారు.

దింతెన తెల్లదింతెన యనియు, నల్లదింతెన యనియు, పెద్దదింతెన యనియు, నేలదింతెన

యనియు నాల్గు భేదములు గలది. అం దన్నిజాతుల దింతెసలకు ద[illegible]స, [illegible]తిన, గం[illegible]న, గం[illegible]న యని వా[illegible]పదములు వేర్వేఱు సేముల[illegible]ము కానసయ్యెడని.

దిం[illegible]సలగుణములు [illegible]చుకభేదములతో సన్నియు నొక[illegible] య[illegible]. [illegible]నేఱు [illegible]సము [illegible] వేఱ[illegible] [illegible]గేచనము గావించును. నేల దిం[illegible]నకు – నేల[illegible]సవేఱునందు నిదేగుణము చెప్పఁబడినది. [illegible]తెస పూవులందు నేత్రవాతము హా[illegible]ముగుణమును, వేఱు[illegible]సము అష్టసూలలను హా[illegible]ము[illegible]యే [illegible], [illegible]సి బాలురకుం గల్గెడి క[illegible] [illegible]ము, [illegible]పు [illegible]ము (Croup) లం[illegible] లోనికిచ్చిన వమనమై శ్లేష్మము పడిపోయి తెరిపనిచ్చి సిమ్మళించునవియుఁ జెప్పఁబడినది.

అన్ని దిం[illegible]సల వేళ్ళు [illegible]క్కు[illegible] [illegible]సకసాయము లఘకముగ లోనికిచ్చిన [illegible]మనముగల్గించుననియు, మితముగ నిచ్చిన విరేచనము గావించి అగ్నిమాంద్యము, ఆమరోగము, ఉబ్బుజాడ్యము, క్రిమిరోగము, గుల్మరోగము, కఫదోషము, కుష్ఠురోగము, జలోదరము, తలనొప్పి, పైత్యరోగము, మూలవ్యాధి, [illegible]త్తవైత్యము, వాతము, విషదోషము, శ్వేతకుష్ఠము, శ్లేష్మదోషముల నడంచుననియు, దీనికి విఱుగుడు పుల్లని చల్ల యనియుఁ జెప్పఁబడినది.

దిక్కులం జూపుయంత్రము ఉత్తరమునేచూపును (Compass)- దిక్కులంజూపుయంత్రి మెప్పుడు నుత్తరదిక్కునే చూపునని తెలంపఁబడుచున్నది. దీని కింకను ఏడుముళ్లు అంటించి తక్కినదిక్కులం గూడఁ జూపునట్లొనర్తురు.

ఒక మామూలుసూదికి నడుమ నొకదారము కట్టి, అడ్డముగా (Horizontal) నిలుచునట్లు వ్రేలాడఁదీసి, గాలి లేని గదియందుంచితిమేని సమీపమునందుగల ఒకలోహమువైపు కొంచెము తిరుగుచు మొగ్గు చూపును. ఏలోహము లేకుండిన భూమిగుండా నేగుచు మనకుఁ గన్పడని మెగ్నెటిక్ ఫోర్సు (Magnetic force) కను కూలముగ నాఁగును. ఆసూదికి మేగ్నెట్ ప్రాతిని ప్రామితిమేని ఒకకొన ఉత్తరమునకు (రెండవది దక్షిణమునకును) చూపుచు నిలుచును. కంపసు నందుండు ముల్లును నిట్లు స్వేచ్ఛగఁ దిరుగఁ గల్గినదియును, మేగ్నెట్ (Magnet) పులిమినదియు నైయున్నది.

భూమిగుండా పెక్కుదిశల కనేకవిధములుగ సూదంటురాయి (Magnet) జాడలు కలవనియు, అవి ఉత్తర దక్షిణ ధ్రువములకడ నొకచోట (North & South Poles) భూమిపైకి తేలి గూడి నుండుననియు, వాళ్ళయాకర్షణశక్తియే సూదంటురాయిసంబంధము గల లోహపుసూదులను (ముల్లులను) కంపాసు నందలి ముల్లులను ఉత్తరదక్షిణములకు లాగుచున్నదని తెలంపఁబడుచున్నది. (కంపస్ చూ.)

ఈదిక్కులుచూపు యంత్రముఖమున తెలియునట్లు దిక్కులు 32 కలవనియు, వీటివిభజనమున నాల్గు కార్డినల్ పోయింట్సు ఒక్కొకటి $11\frac{1}{4}$ డిగ్రీలAngles కల్గినవనియు,ఒక్కొక Cardinal point తిరిగి Quarter points క్రింద విభజించెదరు. ఇది $2\frac{13}{16}$ డిగ్రీ లుండెడిని.

( ) N. (North) (2) N. by E. (3) N. N. E. (4) N. E. by N (5) N. E. (6) N. E. by E. (7) E. N. E. (8) E. by N.

(2) E. (East) (2) E.by S. (3) E.S.E. (4) S. E. by E. (5) S. E. (6) S.E. by S. (7) S. S. E. (8) S. by E.

(3) S. (South) (2) S. by W. (3) S. S. W. (4) S. W. by S. (5) S. W. (6) S. W. by W. (7) W. S. W. (8) W. by S.

(4) W. (West) (2) W. by. N. (3) W. N. W. (4) N. W. by W. (5) N.W. (6) N. W. by N. (7) N. N. W. (8) N. by W. The quarter points are denoted thus:—E. N. E. ¼ E.= one quarter point to the East word of E. N. E. అని యనిము. ఇవి 6¼ points లేక 70°—18'—45" ఉత్తరపు N. Point నుండి తూర్పుగా నని భావము.

ఇంక ఎట్టాని మీరాశాస్త్రము ... దిక్కుల యేర్పాటు కేవలము భూమ్మీదివారి ... మనియు, భూమిని విడి ... నున్నచో నట కక్కమే యుండి ... చున్నది. ఉదయమున తూర్పును ... దిక్కు మధ్యాహ్నమునకే మారిపోయి ... కాల మునకు కేవల మన్నల ... యుదయము నకు నాదిక్కునకు ... నుచున్నను.

ఇది భూమి ... వలన గెల్లినదని ... ణముగ తల ... భాగమునకు ... యనియు, కాళ్ళ ... భూమునిపు ... యనియు ననుకొనుచుందుము. అన్యోన్య భూగోళ మండలివారి కది నవలము ... యుండును. పూర్వగోళ మండలివారికి ... పశ్చిమగోళము దలవాలిక ... పరిశీలించిన దెలియగలము. ఇట్టి భూమిని వీడి నభోంతరాళమున కేగి చూచిన నన్ని దిక్కులు నభోంతరాళమే.

దిక్కులు—భూమి గుండ్రముగ బంతి వలె నుంట మన మెటనుండి పరికించినను మన చుట్టునుండు ప్రదేశమునకన్న మన మున్న ప్రదేశమే యెత్తుగ నున్నట్లు తోచెడిని. ఏల యన గుండ్రముగ బంతివలెనున్న ఏతావునుండి పరగణించినను చుట్టుపట్లుప్రదేశము ముందునకు వంగుచునుండును. గాని సమతలముగ నుండ నేయు గాని నట్టితావునుండి నెత్తిగున్నప్రదేశము నకెల్ల నిభూగోళశాస్త్రమున Zenith అని పేరు. ... దేశమునకు మనకు ... (... మనపాలిభాగమునకు) ... భాగ ము ... మునకు ... ఇట్టి మనకు ... భూగోళము ... భాగమున ... (Nadir) ... ప్రదేశమునకు. ... భూగోళము ... అన్యోన్యప్రదేశమునకు ... భూగోళశాస్త్రమున Antipodes అని పేరు ...

... మీదనున్న ... దిక్కుల ... మన ... మున ... శాస్త్రవేత్తలు ...

... , ... , ... , ... , వాయువ్యదిశ, ఉత్తరదిశ, ఈశాన్యదిశ ... .

... శాస్త్రవేత్తలు దిక్కులు ...

... -౧(ఉత్తరము) North, 2 North North East, 3 North East, 4 East North East, 5 East (తూర్పు), 6 East South-East, 7 South-East(ఆగ్నేయదిశ) 8 South-South-East, 9 South (దక్షిణ దిశ), 10 South-South-West, 11 South West(నైఋతిదిశ) 12 West-South-West, 13 West(పశ్చిమదిశ), 14 West-North-West, 15 North-West (వాయువ్యదిశ), 16 North-North-West అను పేరులు గలిగెడిని. ఈపదునారింటి దిశలు నొక్కొక్కటి యిరువదిరెండున్నరడిగ్రీలదూరమని లెక్కింపబడినది.

దిక్కులుదిక్పాలురు(అష్టదిక్కులు)-

౧ ప్రాగ్దిశ-(తూర్పు)దిక్పాలుడుఇంద్రుడు.

దితి—దక్షప్రజాపతికుమార్తెలలో నొకతె. కశ్యపుని భార్య. ఈమె సంతతివారు దైత్యులనం బడిరి. (కశ్యపమహర్షి భార్యలు చూడుడు.)

దితికాగ్ని—ఆయుర్వేదవైద్యశాస్త్రమున పుటములు వేయు గోమయాగ్నులలో నొక యగ్నికి పేరు.

దినకూటము (దినపొంతనము)—(ద్వాదశకూటములు చూడుడు.) జ్యోతిషశాస్త్రమున వధూవరుల యెన్నికకుగూర్చిన ద్వాదశ కూటములలో నొకటి.

స్త్రీయొక్క నక్షత్రము మొదలు పురుషుని యొక్క నక్షత్రమువరకు లెక్కించి, తొమ్మిదిచే భాగించగా వచ్చిన శేషము (అనగా స్త్రీనక్షత్రమునకు వరుని నక్షత్రము) రెండు, నాలుగు, ఆఱు, ఎనిమిది అయ్యెనేని దినకూటము సిద్ధించిన దనియు, అది యోగదాయకమనియు చెప్పబడినది.

దినదినగండము వేయి యేండ్లు ఆయుర్దాయము—ఆంధ్రలోకోక్తి.

దినముమంచిదని తెల్లవార్లూ దొంగ తనమేనా?—ఆంధ్రలోకోక్తి.

దినము (తేది) మార్పు (Change of Date)—దినము మాఱుట యను నంశమునకు క్రీస్తుశకమునందలి తేది మాఱుటయె యని తెలియరాదు. దినము లనేక విధములు. చాంద్రమాన తిథులు (పాడ్యమి, ద్వితీయ, తృతీయ మొదలగునవి) యన్నియు దినములే. నక్షత్రములు (అశ్విని, భరణి, కృత్తిక, మొదలగునవి) అన్నియు దినములే. ఆదివారము, సోమవారము, మంగళవారము మొదలగున వన్నియు దినములే. ఇంక పాశ్చాత్యమానమున 1వ తేదీ, 2వ తేదీ, 3వ తేదీ మొదలగున వన్నియు దినములే. మొహరము మొదలగు అరబీ నెలలందలి రోజులు దినములే. ఐనను లోకవ్యవహారమున నొక పగలు, నొక రాత్రియుం గలిసి ఒక దిన మగునని తలంపబడు చున్నది.

ఇట్టిదినమునకు వరాహమిహిరుని బృహత్సంహితయం దఱువది గడియలు (ఘటికలు) లేక మూడువేల యాఱు వందల విఘడియ లని నిర్ణయింపబడియున్నది. ఈకాలమునకే పాశ్చాత్య జ్యోతిషగ్రంథములందు మెరిడియనులుగ నిఱువది నాల్గు గంటలకాలముగను లేక పదునాల్గువందల నలుబది నిమిషములుగను లేక ఎనుబదియాఱు వేల నాల్గువందల సెకండ్లుగను పరిగణించియున్నారు.

ఈపరిగణించుటను సూర్యోదయాదిగనుగాని సూర్యాస్తమయాదిగనుగాని లెక్కింపబూచిన సరిగానుండదు. ఏల యనగ నుత్తరాయణ దక్షిణాయనభేదపరిస్థితులచే సూర్యోదయ సూర్యాస్తమయకాలములను మార్పు చెందించు చుంట ఒక్క స్థిరముగా నీలెక్క కుదురక యుండెడిని.

కాని, సూర్యుండు సరిగ తలపై నుండుతఱి మధ్యాహ్నకాలమునుండి ఈలెక్క ప్రారంభించిన నేమార్పును గలుగక లెక్క సరిపోవు చుండును. కాన మధ్యాహ్నమాదిగ లెక్కించుట యే సమంజసము. ఏ యయనమందైన నెట్లు సూర్యోదయ సూర్యాస్తమయములు మాఱు చున్నను, మధ్యాహ్నము మాత్రమొకే కీలనుండి మార్పులకు లోనుగాక యుండునని మనసునం దుంచుకొనవలయును.


ఈ పరిస్థితియందు భావనాపూర్వకముగ నొకసంగతి యోచించిన దినము మాఱుట విచిత్రముగ దోచకపోదు. ఆంధ్రదేశమున నిప్పటి గంజాము మండలములోని దేవిడిగ్రామమునుండి బయలుదేఱి భూమిం జుట్టివచ్చుట కొకప్రయాణము భావించి, యొకపగలు నొక రాత్రిం గలసిన యఱువదిగడియలు లేక యిఱువదినాలుగు గంటలకాలములో భూమిం జుట్టి

వచ్చునంత వేగమున పయనము సాగింప నెంచిన, ఆపయనమునం దెచ్చటఁ గనినను సూర్యుఁడు తలపై తిన్నగ నుండును. ఏల యన సూర్యుఁడు మధ్యాహ్నమును తిరిగి అదేకాలమునకు మఱునాఁడు (-౨౪ గంటలగునపుడు) అచట నగపడ తీరును. కాన, మనము న దేవేగమున జనుచుం నుట భూమిం జుట్టివచ్చి తిరుగ దేవిడ్ గ్రామము నకుం జేరువఱకు మఱునాఁడు మధ్యాహ్నమే యగును. మార్గమధ్యమున నెచట విచారించి నను మధ్యాహ్నముగనే యుండును. కాని తిరుగ దేవిడ్‌గ్రామము చేరు తేదీ చూచిన బయలుదేఱినది తొలినాఁడనియు తిరుగఁ జేరినది మఱునాఁడనియు తెలఁగలదు.


ఇంక నీ తొలినాఁడు మఱునాఁడు ... నెక్కడనో యొక చోట ... సూత్రయిం నలయునుగదా. దానిని యోచించి నిర్ణయిం చుట సమంజసము. భూ... దేశపు జ్యోతిష వేత్తలు తొల్లింటి కాలమున ఈభూమిం జుట్టి వచ్చుటను అనఁగా ఆకాలమున మూఁడు వందల యఱువది ఛాయలుగ విభజించి లెక్కించిరి.

గుండ్రని బంతివలె నున్న భూమిని అక్షాంశ ముండినతావునుండి అక్షాంశ ముండినతావు వఱకు చుట్టుగీత గీచి, ... విభజించిన భూమి రెండు గోళార్ధము లగును. ఇట్టి గోళా ర్ధమునందు నూటయెనుబదేసి ఛాయ లుండును. మఱియు నీగోళార్ధములు రెంటియందు నొక్కొ కటి సూర్యునికాంతిచే వెలుఁగుగల నాల్గవవంతు భాగమును, సూర్యకాంతినుండి మఱుగుపడిన చీఁకటిగల నాల్గవవంతు భాగమును, ఇట్టుల నందు రెండు, నిందు రెండు, నాల్గు భాగములుగఁ గన్ప ట్టెడిని. (చిత్రము చూడుఁడు). ఇట్టిభూమి నాల్గుభాగములం దొక్కొకటియందు తొంబ దేసిఛాయ లుండునట్లు భావింపఁదగినది.

నీవు నివసించుచుంటివని దేవిడ్ గ్రామ మును మధ్యాహ్నముగ భావించి ఏఛాయ ... తావు గడియారములో యచట వచ్చిన దేవిడ్ ... యని మధ్యాహ్న మగునపుడు కొంతెంత కాల ముగునో చూచి చుట ఇత్తెఱఁగిది కర్తవ్యము. దేవిడ్ గ్రామమున మధ్యాహ్న మగున ... గంట లగునని తెలిసికొన సాధ్యమే.



మధ్యాహ్నము



అర్ధరాత్రము

ఇట్లు వేర్వేఱుతావులందలి సమయములు విన రించుటకుముం దొక్కొక్క సంగతి వివరింపఁ దగినది కలదు. భూమి యొకసారి తనచుట్టుదానై తిరుగువఱకు యిరువదినాల్గు గంటలు లేక అఱువది గడియ లగును. (కాలము చూడుఁడు) ఇంత టితో ఈతిరుగుట పూర్తి గాలేదు. సూర్యుని నుండి యించుమించు ౯-౨౯-౨౦౦౦ మైళ్ళ దూరముగా దానిఁజుట్టి యొక సంవత్సరకాల ముగువఱకు తిరిగివచ్చుచుంట భూమి ప్రతిమినిటు

నందు కొన్ని వేల మైళ్ళు పెరుగుచు చున్నదని లెక్క తేలఁగలదు. మఱియు నందు భూమి తనకుతానై తిరుగుచుంట యందలి గమన వేగముకూడ చేరిన మినిటునకు కొలువది వేలవఱకు మైళ్ళ చలనము భూమియందు కలిగియుండవలెను. కావననే పాశ్చాత్యపండితులు భూమికి కాలము నకు నిలుకడ లేదు. యూనివర్సునందు భూమి ఏతావునను నిలుకడలే దనుచున్నారు. అనఁగా మినిటునకు కొలువది వేల మైళ్ళ వేగమున నొక్కచో నెల్లప్పుడు పరుగిడుచుండు భూమికి జగత్తునందు నిమిషమగుతావే లేదనియు, అట్టి కాల మనునది మనుష్యుల సదుపాయమునకుఁగాను కల్పించుకొనిన కాలమునందలి హద్దులనియుఁ, గాన నీరెంటికి విలువలే దనియు ననుచుందురు. ఇట్లయ్యును రేయింబవళులచే మనము కాలము లెక్కించు నగుధర్మమును మూలసూత్రముగఁ గైకొని ప్రపంచమునందు వేర్వేఱుతావులంగల కాలముల నెఱుంగఁ గలుచున్నాము. వేర్వేఱు తావులందుఁ గన్పడు వేర్వేఱు కాల (గంటల భేదములకు) ముల కాంగ్లమున Local time అనిపేరు. ఇవి గంటలలోను మినిట్లలోను వివరింపంబడిన నెల్లరకు సులభముగ బోధపడును గాన నట్లే వివరింపఁబడినవి. ఇవి యన్నియు దేవిడీగ్రామమున పగలు పండ్రెండుగంటలగు నెడ వేర్వేఱు తావులందుండుకాలము లని యెఱుంగునది.

దేవిడీ	గంజాముమండలము (ఆంధ్రదేశము)	పగలు	12- 0
కలకత్తా	(బంగాళదేశము)	,,	12-15
లహాసా	టిబెట్టుదేశము	,,	12-22
మాండలే	బర్మాదేశము	,,	12-45
రంగూన్	,,	,,	12-46
సింగపూర్	ఫెడరేటెడ్ మలయాస్టేట్సు	మధ్యాహ్నము	1-16
హాంకాంగ్	చీనాదేశము	,,	1-57
పెర్తు	పశ్చిమఆస్ట్రేలియాదేశము	,,	2- 5
పీకిన్	చీనాదేశము	,,	2- 7
మెనీలా	ఫిలిప్పైన్ దీవులు	,,	2-24
షాంగాయి	చీనాదేశము	,,	2-27
ఏడిలైడ్	దక్షిణఆస్ట్రేలియాదేశము	,,	3-35
టోకియో	జపాన్ దేశము	,,	3-39
మెల్బర్న్	విక్టోరియా-దక్షిణఆస్ట్రేలియాదేశము	,,	4- 1
సిడ్నీ	న్యూసౌత్ వేల్సు-ఆస్ట్రేలియాదేశము	,,	4-26
బ్రిస్బేన్	క్వీన్సులాండు-ఆస్ట్రేలియాదేశము	మధ్యాహ్నము	4-33
హానోలూలు	ద్వీపము	,,	4-52
డండిన్	న్యూజిలాండు	,,	5-53
వెల్లింగ్టన్	,,	సాయంకాలము	5-59
ఆక్లాండు	,,	,,	6- 0

సాన్‌ఫ్రాన్సిస్కో	కేలిఫోర్నియా యూ. యస్. ఏ.	రాత్రి	10-13
మెక్సికో	దక్షిణ అమెరికా	,,	12-19
షికాగో	సంయుక్త రాష్ట్రములు- ఉత్తర అమెరికా	,,	12-31
న్యూయార్కు	,, ,,	,,	12-43
మంట్రీల్	కెనడా ఉత్తర అమెరికా	,,	12-45
హావనా	వెస్టిండీస్ అమెరికా	,,	12-52
ఛిలీ	దక్షిణ అమెరికా	,,	12-53
బోస్టన్	సంయుక్త రాష్ట్రములు- అమెరికా	,,	12-54
టొరెంటో	ఒంటేరియో దేశము ,,	,,	1- 3
పెనామా	అమెరికా	,,	1- 3
విన్నిపెగ్	కెనడా దేశము	,,	1-11
వాషింగ్టన్	అమెరికాసంయుక్త రాష్ట్రములు	,,	1-13
బెర్ముడా	,,	,,	1-19
ఫిలడెల్ఫియా	,,	,,	1-20
ఒట్టానా	,,	,,	1-21
క్యూబెక్	కెనడా దేశము	,,	1-36
లీమా	పెరూ దేశము	,,	2- 4
బ్యూనోస్ఏర్స్	అర్జంటైను దేశము	,,	2-27
డెమెరారా లేక జార్జిటౌన్	గినియా దేశము	,,	2-29
సెంటుజాన్సు	న్యూఫౌండులాండు దేశము	,,	2-53
రియోడిజనీరో	దక్షిణ అమెరికా	,,	3-29
విక్టోరియా	బ్రిటిష్ కొలంబియా	వేకువ	4-16
లిస్బన్	పోర్చుగలు దేశము	ఉదయము	5-44
పెజ్		,,	5-50
డబ్లిన్	ఐర్లాండు దేశము	,,	5-56
గ్లాస్గో	స్కాట్లాండు దేశము	,,	6- 4
మడ్రిడ్	స్పానియా దేశము	,,	6- 6
ఎడింబర్గు	స్కాట్లాండు దేశము	,,	6- 8
లండన్	ఇంగ్లాండు దేశము	,,	6-21
పారిస్	పరాసు దేశము, ఫ్రాంచి దేశము	,,	6-31
అమ్‌స్టర్‌డామ్	హాలండు దేశము	,,	6-38
బ్రసెల్సు	బెల్జియమ్ దేశము	,,	6-39
రోటర్‌డామ్	హాలండు దేశము	,,	6-41

బెర్ని	స్విట్జర్లాండు దేశము	సుమము	6-46
స్టట్గార్టు	ఉర్టెంబర్గు జర్మను దేశము	,,	6-58
క్రిస్టియానియా	నార్వే దేశము	,,	7- 5
ఫ్లారెన్సు	ఇటలీ దేశము	,,	7- 6
మ్యూనిచ్	బవేరియా దేశము	,,	7- 7
కోపన్హేగన	డెన్మార్కు దేశము	,,	7-11
రోమునగరి	ఇటలీ దేశము	,,	7-11
వెటికాను	,,	,,	7-11
బ్రన్స్	జర్మను దేశము	,,	7-15
ఇస్తాంబూల్	(కాన్స్టాంటినోపిల్) టర్కీ దేశము	,,	7-17
మాల్టా	ద్వీపము	,,	7-19
ప్రేగ్	బొహిమియా దేశము	,,	7-19
వియన్నా	ఆస్ట్రియా దేశము	,,	7-27
స్టాక్హోమ్	స్వీడను (స్వర్గే) దేశము	,,	7-33
కేప్కాలనీ	ఆఫ్రికా	,,	7-33
గుడ్హోప్ అగ్రము	,,	,,	7-35
కేప్టౌను	,,	,,	7-35
ఖార్టూమ్	,,	,,	7-53
అథెన్సు	గ్రీకు దేశము	,,	7-55
పోర్టు	ఎలిజబెత్	,,	8- 3
పెట్రోగ్రేడ్	(సెంటుపీటర్సుబర్గు) రష్యా దేశము	,,	8-22
మొజాంబిక్	(ఆఫ్రికా)	,,	8-22
అల్కాహిరా	(కైరో) ఈజిప్టు దేశము	,,	8-25
డర్బాన్	అఫ్రికా	,,	8-25
సూయజ్	ఆఫ్రికా ఈజిప్టు దేశము	,,	8-31
జెరూసలెమ్	పాలస్తినా దేశము	,,	8-42
మాస్కో	రష్యా దేశము	,,	8-45
మక్కా	అరేబియా దేశము	,,	9- 1
మదీనా	,,	,,	9- 1
ఏడెన	,,	,,	9-29
తాఇరాన్	(టెహిరన్) పారశీక దేశము	,,	9-46
కలాత్	(కీలట్) బెలూచిస్థానము	,,	10-49
కాబూల్	ఆఫ్ఘనిస్థానము	,,	10-58

టొబాలస్కు	సైబీరియా దేశము	ఉదయము	10-59
బొంబై	భరతదేశము	మధ్యాహ్నము	11-12
ఢిల్లీ	పాంచాలదేశము	,,	11-30
చెన్నపురి (మెడ్రాస్)	ఆంధ్రదేశము	,,	11-42

దినాజపూర్‌జిల్లా — ప్రధానస్థానము దినాజపూర్ పురము. (బంగాళాదేశము చూ.)

దియోబంద్ (దేవీకుండము)— కురుక్షేత్రవనములలోనొకటి. (దేవవనము చూ.) ఇది దేవీవనము. (ద్వైతవనము చూడుడు).

దిరిసెనచెట్టు (శిరీషవృక్షము)— లా. Mimosa, Serissa అనియు Albizia lebbek ఆంగ్ల. Serissa or Rain tree సం. శిరీషః, భండిరిః, భండిలః, శుకపుష్పః, మృదుపుష్పః, మృదుపుష్పః, విషఘ్నః, శుకతరుః, విషనాశనః, శ్వేతపుష్పకః, విషహన్తా, ఉద్దానకః, లోమశపుష్పకః, శిఖినీఫలః, కపీతనః, శుకపుష్పకః.

దిరిసెనచెట్లు మంచునకు కొంతవరకు తట్టుకొనునుగాని దీనియూతులను నేలకు పాతినను ఉదయములందు పెరుగును. దీనికి వర్షపుచెట్టనియు పేరుకలదు. ఇవి నీడకై బాటలప్రక్కలందు వేయుదురు. అతిశీఘ్రముగ పెరిగి పెద్దదియగు వృక్షము. దీనిచెక్క ఆకుల రసకషాయములు సమస్తవిష దోషములు, తాళకము మణికెలలు గలిగినట్టి దోషము, స్త్రీనాంగిత్యమువలన గల్గినట్టి రోగములు నివారించు ననియు, చర్మరోగములు, దురదలు, నీర్వివిరేచనములు, మూలవ్యాధి, రక్తశ్లేష్మము, పుండ్లు, శ్వాసకాసలు, నివారించు ననియుం జెప్పంబడినది.

దీని విత్తులతైలము లోనికిచ్చిన బొల్లి (శ్వేతకుష్ఠము) నివారణ మగుననియు, ఆకులు నేత్రరోగముల హరించు ననియు, పూవులు సెగలు, పొక్కులు, నాళపుల నివారించు ననియు చెప్పబడినది.

దిల్దార్నగర్—అధువాకపురముచూడుడు.

దిలీప మహారాజు — ఇక్ష్వాకువంశోద్భవుడు. సూర్యవంశము... రఘుమహారాజు తండ్రి ... (శ్రీరాముని ...) ... దిలీపునకు ... నానా ... కలదు.

... (మహారాజులుచూడుడు).

దిపపీత గోత్రము జమదగ్ని వంశ గోత్రము చూడుడు.

దివ్యజ్ఞానసమాజము—దివ్యజ్ఞానసభ చూ.

దివ్యతిరుపతిక్షేత్రములు ౧౦౮— శ్రీవైష్ణవ దివ్యతిరుపతిక్షేత్రములు౧౦౮. ఇవి నామాన్యముగ వైష్ణవనారాయణులందరికిని ముఖ్యముగ రామానుజీయ వైష్ణవమతస్థులకును ప్రధాన దివ్యతిరుపతిక్షేత్రము లైయున్నవి.

౧. తిరువిడవెంతై (చెంగల్పట్టుజిల్లా. పాప్పనాశిని ... మొదలగునవి)క్షేత్రముపేరు. కళ్యాణవిమానము, కల్యాణతీర్థము, ప్రత్యక్షము, నిలువుసేవ, నిత్యకల్యాణపెరుమాళ్, కోమలవల్లి తాయార్, మార్కండేయునకు ప్రత్యక్ష మైనస్థలము.

౨. తిరువళిక్కేణి-(చెన్నపురియందలి తిరు

వళ్లికేణి). బృందావనక్షేత్రము. ఆనందవిమానము, ప్రాఙ్ముఖము, పార్థసారథిపెరుమాళ్, అర్జునునకు ప్రత్యక్షమైనస్థలము.

౩. తిరునీర్మలై-(తోయగిరి), (దక్షిణఇండియా ఇనుపదారి S.I R పల్లవరం స్టేషనునుండి రెండుమైళ్లదూరము) తోయగిరివిమానము, మణికర్ణికాతీర్థము, దక్షిణాముఖము, తొండైమాన్ భూపాలునకు ప్రత్యక్షమైనస్థలము. నీర్వణ్ణన్, నీలముగిల్ వణ్ణన్, రంగనాథుడు, అణిమామలర్ మంగనాచ్చియారు.

౪. తిరుకడల్మల్లై (మహాబలిపురము. చెన్నపట్టణమునుండి సమీపమున పక్షితీర్థమునుండి ౧౦మైళ్లు), గగనాకృతివిమానము, గరుడ(నదీ)తీర్థము, ప్రాఙ్ముఖము, భుజంగశయనము, పుండరీకమహర్షికి ప్రత్యక్షమైనతావు. స్థలశయనత్తురైవన్, నిలమంగైనాచ్చియార్.

౫. కూడలూరు-వైయంకాత్తపెరుమాళ్లు, పద్మాసనవల్లినాచ్చియారు, పాపనాశనక్షేత్రము, (కూడలూరుS.I.R. స్టేషనునకు ౪మైళ్లదూరము) శుద్ధసత్వవిమానము, చక్రతీర్థము, ప్రాఙ్ముఖము, నిలువుసేవ. నందకమహర్షికి ప్రత్యక్షమైనతావు.

౬. తిరువయింద్రపురము-(కూడలూరులోని తిప్పాపులియూర్ నకు పశ్చిమముగా రెండుమైళ్లదూరము) ఇంద్రవిమానము, గరుడానదియందు శేషతీర్థము, ప్రాఙ్ముఖము, నిలువుసేవ, ఇంద్రునకు, గరుత్మంతునకు ప్రత్యక్షమైనతావు. వేదాంతదేశికులకు స్వస్థలము. దైవనాయకపెరుమాళ్ళు, వైకుంఠనాయకులు.

౭. తిరుచ్చిత్రకూటమ్- (చిదంబరము- S. I. R.) సాత్వికవిమానము, పుండరీకసరస్సు, ప్రాఙ్ముఖము, భోగశయనము, శ్రీగోవిందరాజపెరుమాళ్ ను, పుండరీకవల్లి తాయార్, సన్నిధులు, శివునకుకణ్వమహర్షికి ప్రత్యక్షమైనస్థానము. దేవతలుకొలువుంచబడిన స్థలము.

౮. శ్రీరామ విణ్ణగరమ్. తాడాళపెరుమాళ్, త్రివిక్రమమూర్తి, మట్టవిళుంకుళవినాచ్చియారు. (దక్షిణఇండియా ఇనుపదారి S. I. R. శియాళి స్టేషనునుండి తూర్పుగా ఒకమైలుదూరము). పుష్కలావర్తక విమానము, శంఖపుష్కరిణి, చక్రతీర్థము, ప్రాఙ్ముఖము, నిలువుసేవ, అష్టకోణర్షికి ప్రత్యక్షమైనస్థలము.

౯. తిరుమణిమాడకోయిల్-నందావిళక్కు పెరుమాళ్, నరనారాయణులు. (దక్షిణయిండియా ఇనుపదారి S.I.R. శియాలిస్టేషనునుండి తూర్పుగా నైదుమైళ్ళదూరము) పుండరీకవల్లి తాయారు, ప్రణవవిమానము, ప్రాఙ్ముఖము, ఇంద్రపుష్కరిణి, రుద్రపుష్కరిణి. కూర్చున్నసేవ, ఏకాదశరుద్రులకు, ఇంద్రాదులకు ప్రత్యక్షమైనస్థలము.

౧౦. వైకుంఠవిణ్ణగరమ్- వైకుంఠనాథపెరుమాళ్లు, తామరైక్కణ్ణుడైయపిరాన్, వైకుంఠవల్లినాంచారి, (దక్షిణఇండియా S. I. R. మణిమాండకోయిల్ స్టేషనునకు అరమైలు) శ్రీవైకుంఠ మనిపేరు. స్టేషనునకు తూర్పుగా నైదుమైళ్ళదూరము. అనంత సత్యవర్తకవిమానము, లక్ష్మీపుష్కరిణి, ఉదంకపుష్కరిణి, ప్రాఙ్ముఖము. ఉదంకర్షికి ప్రత్యక్షమైనస్థలము. మాధవపెరుమాళ్లు, కడల్ మగళ్ నాంచారు.

౧౧. తిరుత్తేవనార్తొగై-(S. I. Railway శియాళి స్టేషనునకు ఆగ్నేయముగా నాల్గుమైళ్ళ దూరము) శోభనవిమానము, శోభనపుష్కరిణి, దేవసభాపుష్కరిణి, పశ్చిమముఖము, నిలువుసేవ, వశిష్ఠమహర్షికి ప్రత్యక్షమైనస్థలము.

౧౨. తిరువణ్పురుషోత్తమమ్(S.I.R. శియాళి స్టేషనునుండి కొంత తూర్పుగా నైదు మైళ్ళ దూరము). పురుషోత్తమ పెరుమాళ్ళు, పురుషోత్తమనాయకి, సంజీవిగ్రహవిమానము, తిరుప్పార్కడల్ తీర్థము, ప్రాఙ్ముఖము, నిలువుసేవ,

ఉపమన్యునకు ప్రత్యక్షమైనస్థలము.

౧౩. తిరుశ్శెమ్మొన్శెయ్కోవెల -(S. I. R. శీయాళిస్టేషను సమీపము) పేరరుళాళస్వామిమాళ్. అల్లిమామలర్ నాచ్చారు. కనక విమానము, కనకతీర్థము, నిత్యపుష్కరిణి, ప్రాఙ్ముఖము, నిలువుసేవ. రుద్రునకు ప్రత్యక్షమైనస్థలము.

౧౪. తిరుత్తెట్రియంబలమ్-(S.I.Railway శీయాళిస్టేషనునకు దరిసే యున్న క్షేత్రము.) శెంగణ్మాల్, అంబలపెరుమాళ్ వేదవిమానము, సూర్యపుష్కరిణి, ప్రాఙ్ముఖము, భుజంగశయనము, అనంతునకు ప్రత్యక్షమైనస్థలము. శెంగమలవల్లి నాంచారు.

౧౫. తిరుమణిక్కూడమ్-(S. I.Railway శీయాళిస్టేషనునకు దరిసే యున్నది.) కనకవిమానము, చంద్రపుష్కరిణి, ప్రాఙ్ముఖము, నిలువుసేవ, చందురునకును, గరుత్మంతునకును ప్రత్యక్షమైనస్థలము. మణిక్కూడనాయకులు, తిరుమామగళ్ నాంచారు.

౧౬. తిరుక్కావళంబాడి-(S.I. Railway శీయాళిస్టేషనునకు తూర్పుదిక్కుగా నేడు మైళ్ళ దూరము) స్వయంభూవిమానము, తడమలర్, సోగైతీర్థము, ప్రాఙ్ముఖము, సుబ్రహ్మణ్యరుద్రులకు ప్రత్యక్షమైనస్థలము. గోపాలకృష్ణస్వామిమాళ్, మడవరల్, మంగయనాంచార్, శెంగమలవల్లి నాంచార్.

౧౭. తిరువెళ్ళక్కుళమ్- (S. I. Railway శీయాళిస్టేషను కాగ్నేయదిశగా నాలుగుమైళ్ళ దూరము) తత్త్వబోధక విమానము, వెళ్ళక్కుళ(మ్)తీర్థము, ప్రాఙ్ముఖము, రుద్రునకు శ్వేతునకు ప్రత్యక్షమైన స్థలము. నారాయణన్, కణ్ణన్ పెరుమాళ్, పూవార్ తిరుమగళ్ నాంచారు.

౧౮. తిరుప్పార్తన్పళ్ళి-(S. I. Railway శీయాళిస్టేషను కాగ్నేయదిక్కుగా నేడుమైళ్ళ దూరము) నారాయణవిమానము, శంఖసరస్సు, పశ్చిమముఖము, పార్థునకు వరుణునకు ఏకాదశ రుద్రులకు ప్రత్యక్షమైన స్థలము. తామరయాళ్ కేళ్వ స్వామిమాళ్. తామరై నాయకి.

౧౯. తిరుత్తలైచ్చంగనాణ్మదియమ్- నాణ్మదియ స్వామిమాళ్, వెణ్శుడర్ పెరుమాళ్, తలైచ్చంగనాంచార్, శెంగమలవల్లి తాయారు (S.I.R శీయాళిస్టేషను కాగ్నేయదిశగా ౧౫ మైళ్ళ దూరము.) చంద్రవిమానము, చంద్రపుష్కరిణి, ప్రాఙ్ముఖము, దేవతలకు చంద్రునకు ప్రత్యక్షమైన తావు. నిలువుసేవ.

౨౦. తిరువాలితిరునగరి-వయలాలిమణవాళ స్వామిమాళ్, అమృతఘటవల్లి నాంచారు. (S. I. Railway శీయాళిస్టేషనుకు తూర్పుగా నాలుగుమైళ్ళదూరము) అష్టాక్షర విమానము, ఇలాక్షణి తీర్థము, అలాతసి పుష్కరిణి, పశ్చిమముఖము, కూర్చున్నసేవ, అలానికంఠము, ప్రజాపతికిని తిరుమంగయాళ్వారుకును ప్రత్యక్షమైన తావు.

౨౧. తిరువిందళూరు - (తిరువళందూరు) సుగంధవననాథస్వామిమాళ్, మరువినియమైంద స్వామిమాళ్, పరిమళరంగన్ (S.I.Railway మాయవరం స్టేషను కీశాన్యదిశగా మూడుమైళ్ళు) వేదచక్రవిమానము, ఇందుపుష్కరిణి, ప్రాఙ్ముఖము, వీరశయనము, చంద్రునకు ప్రత్యక్షమైనస్థలము, చంద్రశాపవిమోచననాచ్చియారు, పుండరీకవల్లి నాచ్చియారు

౨౨. తిరుచ్చిరుపులియూర్- అరుమాకడల్, పెరుమాళ్, తిరుమామగళ్ నాంచారు, (S.I. Railway మాయవరముస్టేషనుకు దక్షిణదిశగా తొమ్మిదిమైళ్ళదూరము) నందవర్ధనవిమానము, అనంతసరస్సు, మానసపుష్కరిణి, దక్షిణముఖము, భుజంగశయనము, వ్యాసమహర్షికి

వ్యాఘ్రపాదమహర్షికి ప్రత్యక్షమైన స్థలము.

౨౩. తిరువళున్దూర్ - ఆమరువియప్పన్, సెంగమలవల్లి తాయారు, (S. I. Railway కుత్తాలం స్టేషనుకు ఆగ్నేయదిశగా రెండుమైళ్ళ దూరము) గరుడవిమానము, దర్శనపుష్కరిణి, ప్రాఙ్ముఖము, నిలుచున్న సేవ, ఉపరిచరవసువు నకు ప్రత్యక్షమైనస్థలము. ఇయ్యెద వడగల సన్నిధి. సన్నిధివీధియందు శ్రీరంగనాథులసన్నిధియు, గోవిందరాజుల సన్నిధియును ఉన్నవి. ఈ గ్రామము తెంగలవారి స్వాధీనములోనున్నది.

౨౪. తిరువెళ్ళియంగుడి (S. I. Railway తిరునాగేశ్వరము లేక మధ్యార్జునక్షేత్రము నకును ఉత్తరదిశగా నాలుగుమైళ్లు) జయవల్లీరా ములు, కోలవల్లిరాములు, మరకతవల్లితాయా రు, పుష్కలావర్తకవిమానము, శుక్రపుష్కరిణి, బ్రహ్మతీర్థము, ప్రాఙ్ముఖము, భుజంగశయనము, శుక్రునకు, ఇంద్రునకు, బ్రహ్మకును, పరాశరా దులకును ప్రత్యక్షమైనతావు.

౨౫. తిరుక్కుడన్దై-శార్ఙ్గపాణిపెరుమాళ్, కోమలవల్లితాయారు. (కుంభకోణము, తంజా వూరుజిల్లా) వైదికవిమానము, హేమపుష్క రిణి, ప్రాఙ్ముఖము, ఉద్యోగశయనము, హేమ మహర్షికి ప్రత్యక్షమైనతావు.

౨౬. తిరువిణ్ణగర్ - ఉప్పిలియప్పన్, భూదే వినాంచారు, (కుంభకోణమునకు తూర్పుగా రెండుమైళ్ళదూరము) విష్ణువిమానము, ఆర్తపు ష్కరిణి, ప్రాఙ్ముఖము, నిలుచున్న సేవ, గరు త్మంతు, కావేరి, ధర్మదేవతా మార్కండేయు ములకు ప్రత్యక్షమైనస్థానము.

౨౭. తిరునరైయూర్ -దీనిని నాచ్చియార్ కోయిల్ అనియెదరు. (కుంభకోణమున కాగ్నే యదిశగా నాలుగుమైళ్ళదూరము) శ్రీనివాసవిమా నము, మణిముక్తానది, ప్రాఙ్ముఖము, మేధమునికి ప్రత్యక్షమైనస్థలము, నిలువుసేవ, నంబి పెరుమాళ్లు, నంబిగైనాంచారు.

౨౮. తిరునన్దిపురవిణ్ణగరమ్- నాథన్కోయి ల్, విణ్ణగరప్పెరుమాళ్, (కుంభకోణమునకు మూడుమైళ్లదూరము) మందారవిమానము, నందితీర్థము, పశ్చిమముఖము, నందికి, శిబిచక్ర వర్తికి ప్రత్యక్షమైనతావు. జగన్నాథులు, నాథనాథపెరుమాళ్లు, చంపకవల్లి తాయారు, స్తోత్రముండతిరుకోటలము.

౨౯. తిరుచ్చేఱై-దీనిని సారక్షేత్ర మను టయుం గలదు. (కుంభకోణమున కాగ్నేయ దిశగా నేడుమైళ్లదూరము), సారవిమానము, సారపుష్కరిణి, ప్రాఙ్ముఖము, కావేరికి ప్రత్యక్ష మైనస్థలము. సారనాథపెరుమాళ్, సారనాయకీ తాయారు. (అమ్మవారు) నిలువుసేవ

౩౦. తిరుప్పుళ్ళమ్-దీనిని పుళ్ళంబూదంగుడి యనుటయుం గలదు. (కుంభకోణమునకు వాయవ్యదిశగా నాలుగుమైళ్ళదూరము) శోభన విమానము, గృధ్రతీర్థము, ప్రాఙ్ముఖము, భుజంగశయనము, గృధ్రరాజునకు, లక్ష్మీదేవికి ప్రత్యక్షమైనస్థానము. వల్లిరాములుపెరుమాళ్,

౩౧. ఆదనూర్- (కుంభకోణమున కాగ్నేయదిశగా పదిమైళ్ళదూరము), ప్రణవవిమా నము, సూర్యపుష్కరిణి, ప్రాఙ్ముఖము, ఆండళ క్కుమైయప్పెరుమాళ్, శ్రీరంగనాయకి(అమ్మ వారు), భుజంగశయనము, కామధేనువునకు, తిరుమంగైయాళ్వారులకు ప్రత్యక్షమైనస్థలము.

౩౨. తంజైమామణికోయిల్ -- (తంజా వూరి కుత్తరముగా మూడుమైళ్లు) సౌందర్య విమానము, కన్యకాపుష్కరిణి, అమృతతీర్థము, ప్రాఙ్ముఖము, కూర్చున్నసేవ, పరాశరరుషికి ప్రత్యక్షమైనతావు. నీలమేఘప్పెరుమాళ్, శెంగమలవల్లినాచ్చియార్ (అమ్మవారు.)

33. తిరుకండియూర్ — (తంజావూరున

కీశాన్యదిశగా నైదుమైళ్ళదూరము) విమలాకృతి విమానము, కపాలతీర్థము, ప్రాఙ్ముఖము, [illegible] కపాలవిమోచన మైనతావు. అగస్త్యునకు ప్రత్యక్ష మైనస్థలము. హరునిశాపము తీర్చిన పెరుమాళ్, కమలవల్లి తాయారు, నిలువు సేవ.

౩౪ తిరుక్కపిస్థలమ్– గజేంద్రవరదులు, రమామణినాంచారు, పొత్తామరైయాళ్ నాంచారు (తంజావూరికి వాయువ్యదిశగా౧౦మైళ్ళు) గగనాకృతి విమానము, గజేంద్రపుష్కరిణి, కపిలతీర్థము, ప్రాఙ్ముఖము, భుజంగశయనము, గజేంద్రునకు, ఆంజనేయులకు ప్రత్యక్షమైనతావు.

౩౫ తిరుక్కణ్ణమంగై– శ్యామలమేనిపెరుమాళ్లు, అరవిందవల్లి నాచ్చియార్– (తంజావూరుజిల్లా తిరువాలూరునకు వాయవ్యదిశగా నాలుగుమైళ్ళదూరము) ఉత్పల విమానము, పుష్కరిణి, ప్రాఙ్ముఖము, నిలువు సేవ, వరుణ మహర్షులకు ప్రత్యక్ష మైనస్థలము, భక్తవత్సల పెరుమాళ్, అభిషేకవల్లి తాయార్, (అమ్మవారు)

౩౬ తిరుక్కణ్ణపురమ్–శౌరిరాజపెరుమాళ్ కణ్ణపురినాయకి, నిలువు సేవ, (తంజావూరుజిల్లా లోని S. I. R. నన్నిలం స్టేషనునకు తూర్పుగా నాల్గుమైళ్ళదూరము) ఉత్పలావర్తకవిమానము, నిత్యపుష్కరిణి, ప్రాఙ్ముఖము, కణ్వమహర్షికి ప్రత్యక్ష మైనస్థానము.

౩౭ తిరునాగై– (నాగపట్టణము, తంజావూరుజిల్లా) సుందరవిమానము, సారపుష్కరిణి, ప్రాఙ్ముఖము, సుందరరాజపెరుమాళ్, సుందరవల్లితాయార్ (అమ్మవారు). నిలువు సేవ, నాగరాజునకు, తిరుమంగయాళ్వారునకు ప్రత్యక్షము.

౩౮ తిరువరంగమ్– (శ్రీరంగము, తిరుచినాపల్లిజిల్లా) కావేరీమధ్యద్వీపము. ప్రణవాకృతి విమానము, వేదశృంగము, పొన్నవృక్షము, చంద్రపుష్కరిణి, ఉభయకావేరీమధ్యప్రదేశము భుజంగశయనము, దక్షిణాభిముఖము, విభీషణునకు, [illegible], ధర్మవర్మాదులకు ప్రత్యక్ష మైనస్థానము. రంగనాథపెరుమాళ్, శ్రీరంగ నాచ్చియార్ (అమ్మవారు). దీనిని మధ్యరంగ మందురు.

[illegible] ఉఱైయూర్ – దీనిని నిచులాపురమని యు నందురు. (తిరుచినాపల్లికి రెండు మైళ్ళ దూరము) కల్యాణవిమానము, కల్యాణతీర్థము, [illegible], ఉత్తరముఖము, నిలుచున్న సేవ, [illegible] ప్రత్యక్షమైనతావు. మణవాళపెరుమాళ్, వాసలక్ష్మి ఉఱైయూర్ నాచ్చియార్ (అమ్మవారు), తిరుప్పాణి [illegible] అవతార స్థలము.

౪౦. తిరుక్కరంబనూర్ –ఉత్తమర్ కోయిల్ అనియు నందురు. (తిరుచినాపల్లి కుత్తర [illegible] నాలుగుమైళ్ళ) ఉద్యోగవిమానము, కదంబతీర్థము, ప్రాఙ్ముఖము, భుజంగశయనము, పురుషోత్తమ పెరుమాళ్ [illegible] (పూర్వ) దేవి నాచ్చియార్ ఇచట [illegible] కదళీవృక్షము [illegible]. [illegible] ప్రత్యక్షమైనస్థలము.

౪౧. తిరువెళ్ళఱై– దీనిని శ్వేతగిరియనియు నందురు. (తిరుచినాపల్లికి ఉత్తరదిశగా పదునేను మైళ్ళదూరము) విమలాకృతి. విమలాకృతి విమానము, కుశ, మణికర్ణిక, చక్ర, దివ్యపుష్కల, పద్మగంధ, క్షీరవరాహ, తీర్థములు– ప్రాఙ్ముఖము, గరుత్మంత మార్కండేయాదులకు, శిబి చక్రవర్తికి, భూదేవికి ప్రత్యక్ష మైనస్థానము. పుండరీకాక్ష పెరుమాళ్, పంకజవల్లి నాంచార్ (అమ్మవారు). నిత్యతిరుక్కోలము.

౪౨. తిరుకూడల్ –(మధుర, వైఘా నదీ తీరము). అష్టాంగవిమానము, హేమపుష్కరిణి చక్రతీర్థము, ప్రాఙ్ముఖము, నిలువుసేవ, కౌవకా

దులకు ప్రత్యక్షమైనతావు. వకుళవల్లినాంచారు, మరకతవల్లి నాంచారు, వీరగుణవల్లినాంచారు, మధురైవల్లి నాంచారు.

౮౩. తిరుమాలిరుంశోలై - (మధురనుండి పట్టణమునకు తూర్పుదిశగా పండ్రెండుమైళ్ళ దూరము) సోమసుందరవిమానము, శిలంబారు నది, ప్రాఙ్ముఖము, పాండ్యరాజ్యమేలిన మలయ ధ్వజమహారాజునకు ప్రత్యక్షమైన స్థానము. ఇచట నొకపవిత్రమగు చందనవృక్షముగలదు. దీనిని వృషభగిరి యనియు నందురు. అళగర్ మాలలంకారగర్, సుందరవల్లినాంచారు.

౮౪. తిరుక్కోట్టియూర్ - (S. I. Railway మానమధుర స్టేషనుకు ఈశాన్యదిక్కుగా ౨౭ మైళ్ళదూరము) అష్టాంగవిమానము- దేవపుష్కరిణి, ప్రాఙ్ముఖము, కదంబమహర్షికి ప్రత్యక్షమైన స్థానము. సౌమ్యనారాయణ ప్పెరుమాళ్ళు, తిరుమామగళ్ నాంచారు.

౮౫. తిరుమెయ్యమ్ - (తిరుక్కోట్టి యూర్ క్షేత్రమునకు పదిమైళ్ళదూరము) సత్యగిరివిమానము, సత్యతీర్థము, సత్యగిరి, కదంబ పుష్కరిణి, ప్రాఙ్ముఖము, ఇచట పవిత్రమైన పనసచెట్టు కలదు. నిలువు సేవ, దేవతలకు ప్రత్యక్షమైనస్థానము. సత్యగిరినాథులు, ఉయ్య వందాళ్ తాయారు.

౮౬. తిరుమోగూర్ - మధురపట్టణమున కీశాన్యదిశను పదిమైళ్ళు- కేతికి విమానము- క్షీరాబ్ధి పుష్కరిణి. ప్రాఙ్ముఖము. నిలువు సేవ, బ్రహ్మాదులకు ప్రత్యక్షమైనస్థలము, కాలమేఘ ప్పెరుమాళ్, మోగూరువల్లి నాచ్చియారు, మేఘవల్లినాచ్చియారు.

౮౭. తిరుప్పుల్లాణి-(రామనాథపురం స్టేషను (S. I. R.) కు దక్షిణపుదిక్కుగా నారుమైళ్ళ దూరము) కళ్యాణవిమానము, హేమతీర్థము ప్రాఙ్ముఖము, నిలువు సేవ, పుల్లారణ్యక్షేత్రమనియు ధర్భశయన మనియు నందురు. ఇట పవిత్రమగు అశ్వత్థవృక్షము కలదు. శ్రీరాముం డిట దర్భ శయ్యపై(బరుండె నట. సముద్రునకు ప్రత్యక్ష మయినచోటు. కళ్యాణజగన్నాథుడు, దైవశిలై యార్, కళ్యాణవల్లినాంచారు.

౮౮. శ్రీవిల్లిపుత్తూర్ - (S. I. Railway సాత్తూర్ స్టేషనుకు (తిరువానూర్ లైన్) పడ మరగా ౨౨ మైళ్ళదూరము) సంశనవిమానము, తిరుముక్కుళ తీర్థము, ప్రాఙ్ముఖము, వటపత్ర శయనము, మన్నారుమ్పెరుమాళ్, మండూకర్షికి ప్రత్యక్షమైనస్థానము. పెరియాళ్వారని పేరుగల విష్ణుచిత్తులకు (ఆండాళ్ లేక ఆముక్తమాల్యద తండ్రి) స్థానమిదియె. అనిథ ఇక్కడిదే. వటపత్ర శాయి, రంగమన్నారు, ఆండాళు, గరుత్మంతులు, గోదాదేవినాచ్చియారు.

౮౯. తిరుత్తణ్గాల్ - (S. I. Railway తిరువానూర్ లైను సాత్తూరుస్టేషనునుండి ౧౩ మైళ్ళు) దేవచంద్రవిమానము, పాపనాశన తీర్థము, ప్రాఙ్ముఖము, నిలువు సేవ, శల్యపాండ వను, పులికి, శ్రీవల్లభునకును ప్రత్యక్షమైన స్థానము. అప్పన్, తంగాలప్పన్, అన్ననాయకి, అనంతనాయకినాచ్చియార్లు నలుగురు.

౯౦. తొలైవిల్లిమంగలమ్-(S. I. R తిరున ల్వేలికి తూర్పున ౧౮ మైళ్ళు.) కుముదవిమా నము, తామ్రపర్ణి నదియందు వరుణతీర్థము, ప్రాఙ్ముఖము. ఇంద్రాదులకు ప్రత్యక్షమైనతావు. దేవపిరాన్, అరవిందలోచనుడు, కరుదడంగణ్ణి నాచ్చియారు.

౯౧. తిరుక్కురుగూర్ - (దీనికి ఆళ్వారు తిరునగరి యని తొల్లింటిపేరు.) తిరునల్వేలికి సమీపము. గోవిందవిమానము, తామ్రపర్ణి నది యందు బ్రహ్మతీర్థము, ప్రాఙ్ముఖము, నిలువు సేవ, నమ్మాళ్వారు (మనఅళ్వారులు) లవతారస్థా నము. అవతారస్థలము. ఆదినాథప్పెరుమాళ్ళు,

 దివ్యతిరుపతిక్షేత్రములు ౧౦౦

పొలిందునిండప్పిరాన్, ఆదినాధవల్లి తాయారు.

౫౨. నాంగునేరిశిరీవరమంగై- (వానమామల) తిరునల్వేలికి దక్షిణముగా పదునేడు మైళ్ళదూరము, నందవర్ధనవిమానము, ఇంద్ర పుష్కరిణి, శేత్తుత్తామరై తీర్థము, ప్రాఙ్ముఖము. శ్రీభూనీలాదేవులం గూడి మార్కండేయ మునులకు దర్శనంబిచ్చినతావు.

౫౩. తిరుప్పుళింగుడి- (తిరునల్వేలి కాగ్నేయ దిక్కుగా ౧౫ మైళ్ళదూరము) వేదసార విమానము, వరుణతీర్థము, ప్రాఙ్ముఖము, భుజంగశయనము, వరుణాదులకు ప్రత్యక్షమైనతావు, కాయచ్చినవేందప్పెరుమాళ్, మలర్మగళ్ నాచ్చియార్, పుళింగుడివల్లి నాచ్చియార్.

౫౪. తిరుప్పేరై- (తిరునెల్వేలికి ఆగ్నేయముగా నిరువదినాల్గుమైళ్ళదూరము). భద్రవిమానము, శుక్రపుష్కరిణి, ప్రాఙ్ముఖము, శుక్రాదులకు ప్రత్యక్షమైన తావు. మకరనెడుంగుళైక్కాదప్పన్ మాళ్, నిగరిల్ ముగిల్వణ్ణన్, కుళైక్కాదువల్లి, నాచ్చియార్.

౫౫. శ్రీవైకుంఠము-(తిరునెల్వేలికి ఆగ్నేయ్యముగా ౧౬ మైళ్ళ దూరము) చంద్ర విమానము, తామ్రపర్ణీనదియందు భృగుతీర్థము, ప్రాఙ్ముఖము. నిలువుసేవ, ఇంద్రాదులకు ప్రత్యక్షమైనతావు. కళ్ళపిరాన్, వైకుంఠనాథుడు, వైకుంఠవల్లి నాచ్చియార్.

౫౬. తిరువరగుణమంగై- (తిరునెల్వేలి కీశాన్యముగా ౧౮ మైళ్ళు). విజయకోటి విమానము, దేవపుష్కరిణి,అగ్నితీర్థము, ప్రాఙ్ముఖము. అగ్నికి ప్రత్యక్షమైనతావు. విజయాసనుడు, వరగుణవల్లినాచ్చియార్.

౫౭. తిరుక్కుళన్దై- దీనిని పెరుంగుళమ్ అని యెదరు. (తిరునెల్వేలి కీశాన్య దిక్కుగా ౨౬ మైళ్ళదూరము). ఆనందనిలయ విమానము, పెరుంకుళ తీర్థము, ప్రాఙ్ముఖము, నిలువుసేవ. [illegible] ప్రత్యక్షమైన తావు. [illegible] నాచ్చియార్.

౫౮. [illegible]- (తిరునెల్వేలికి [illegible] మైళ్ళు) [illegible] విమానము, [illegible] ప్రాఙ్ముఖము, నిలువుసేవ, [illegible] గుడి [illegible].

౫౯. [illegible] - (తిరునెల్వేలికి [illegible] మైళ్ళు) [illegible] విమానము, కుశేగ [illegible]ము, తామ్రపర్ణీనది, భుజంగశయనము, [illegible] ప్రత్యక్షమైనతావు, [illegible] నాచ్చియార్.

౬౦. తిరువణ్పరిసారం - [illegible] (తిరువాన్కూరు రాజ్యములోని కొల్లము (Quilon) నకు [illegible] మైళ్ళ దూరము) పుండరీక [illegible] విమానము, [illegible] తీర్థము, ప్రాఙ్ముఖము, నిలువుసేవ, సప్తమహర్షులకు ప్రత్యక్షమైన తావు, [illegible], [illegible] నాచ్చియార్.

౬౧. తిరువట్టారు-తిరు[illegible], (తిరువాన్కూరు రాజ్యములోని కొల్లం (Quilon) జిల్లా) [illegible] విమానము, [illegible] (చిత్రానది). [illegible]తీర్థము, పశ్చిమముఖము, నిలువుసేవ, భస్మాసురుని [illegible] ప్రత్యక్షమైన తావు. ఇమైయవరప్పన్, [illegible]మలవల్లి నాచ్చియార్.

౬౨. తిరువనంతపురం- (తిరువాన్కూరు రాజ్యములోని కొల్లం (Quilon)). వేదాలయ విమానము, పాపనాశతీర్థము, దక్షిణముఖము, నిలువుసేవ, మార్కండేయనాదులకు ప్రత్యక్షమైనతావు, పాంబణైయప్పన్, కమలవల్లి నాచ్చియార్

౬౩. తిరుక్కడిత్తానమ్- (తిరువాన్కూరు రాజ్యములోని కొల్లము). పుణ్యకోటివిమానము, భూమితీర్థము, ప్రాఙ్ముఖము, నిలువు సేవ, రుక్మాంగదునకు ప్రత్యక్షమైనతావు. అద్భుతనారాయణుఁడు, కల్పకవల్లి తాయారు.

౬౪. తిరువారన్విళై- (తిరువాన్కూరురాజ్యములోని కొల్లమునకు తూర్పుగా నాల్గుమైళ్ళ దూరము) వామనవిమానము, వేదవ్యాససరస్సు ఉత్తరముఖము, నిలువు సేవ, బ్రహ్మకు ప్రత్యక్షమైనతావు. తిరుక్కాళప్పన్, పద్మాసన నాచ్చియార్.

౬౫. తిరువనంతశయనము- దీనిని తిరువాన్కూర్ (Travancore or Trevendrum) లేక తిరువనంతపురము ననుచున్నారు. హేమకూటవిమానము. మత్స్యతీర్థము, భుజంగశయనము, రుద్రాదులకు ప్రత్యక్షమైనతావు. అనంతపద్మనాభ పెరుమాళ్ శ్రీహరి, లక్ష్మితాయార్ (అమ్మవారు), స్వామిపరుండియుండును. మిక్కిలి పెద్దవిగ్రహము. గర్భాలయమునకు మూఁడుద్వారములు. ఒకద్వారముకడ పాదములును, వేఱొకద్వారము(మధ్య)కడ నడుమును, మఱియొకద్వారముకడ దేవునిశిరస్సును కనపడునంతటి పెద్దవిగ్రహము. పరిపాలకులగు మళయాళిమహారాజు మధ్వమతస్థుం డౌట నీదేవస్థానము మధ్వులహస్తగతమై యుండును. (ఇది అంత్యరంగమని కొందరనెదరు.)

౬౬. తిరువణ్పరిశారమ్- (తిరువాన్కూరునకు సమీపము) ఇంద్రకల్యాణవిమానము, లక్ష్మితీర్థము, ప్రాఙ్ముఖము, విన్దాదులకు ప్రత్యక్షమైనతావు. తిరుక్కురళప్పన్, తిరువాళ్మార్భన్, కమలవల్లినాంచారు.

౬౭. తిరునావాయ్- (తిరువాన్కూరుసమీపము) వేదవిమానము, శెంగమల సరస్సు, దక్షిణముఖము, మహాలక్ష్మికిని, గజేంద్రునకును ప్రత్యక్షస్థానము. నారాయణులు, మలర్మంగ నాచ్చియారు.

౬౮. తిరువల్లవాయ్-(తిరువాన్కూరుసమీపము) చతురంగకోలవిమానము, ఘంటాకర్ణ తీర్థము, ప్రాఙ్ముఖము, నిలువు సేవ, ఘంటాకర్ణునకు ప్రత్యక్షమైనతావు. కోలపిరాన్, శెల్వ తిరుకొళుందు నాచ్చియార్.

౬౯. తిరువాట్టర్- (తిరువాన్కూరుసమీపము) అష్టాంగవిమానము, కడల్వాయితీర్థము, ప్రాఙ్ముఖము, భుజంగశయనము, పరశురామునకు చంద్రునకును ప్రత్యక్షమైనతావు. ఆదికేశవప్పెరుమాళ్ళు, మరకతవల్లినాచ్చియార్.

౭౦. అన్బిల్- (S. I. R. Broadgauge పోదనూరుసంధికి ఉత్తరముగా నెన్మిదిమైళ్ళు.) తారకవిమానము, మండూకపుష్కరిణి, ప్రాఙ్ముఖము. నిలుచున్న సేవ. వాల్మీకి మహర్షికిని బ్రహ్మకును ప్రత్యక్షమైనతావు.

౭౧. తిరుప్పేర్నగరి- (పోదనూరు సంవాయవ్యదిశగా నారుమైళ్ళదూరము.) ఇంద్రవిమానము, ఇంద్రతీర్థము, పశ్చిమముఖము, భుజంగశయనము. దీనిని ఇంద్రగిరి యనియందురు. అప్పకుడుత్తాన్ పెరుమాళ్లు, కమలవల్లి తాయార్. దేవునికుడిచేతిక్రింద కుంభముకలదు. ఉపమన్యువుపరాశరాదులకుప్రత్యక్షమైనతావు

౭౨. తిరుకోట్టక్కరై-(S. I. Railway బ్రాడ్ గేజిలైన్ పోరనూరుసంధికి సమీపము) పుష్కలవిమానము కపిలతీర్థము, దక్షిణముఖము, కపిలమునికి ప్రత్యక్షమైనతావు.

౭౩. తిరుమూరుక్కళమ్- (పోరనూరుసంధికి సమీపము.) తిరుకోట్టక్కరై క్షేత్రమునకును సమీపమే). సౌందర్యవిమానము పెరుంకుళతీర్థము. ప్రాఙ్ముఖము- నిలువు సేవ. హారీతర్షికి ప్రత్యక్షమైనతావు. తిరుమూళిక్కత్తాన్, మధురవేణినాచ్చియార్.

౨౪. తిరువిత్తువక్కోడు- (S.I.R. మంగుళూరు లైను, పట్టాంబిస్టేషనుకు సమీపము.) రత్నకాంచనవిమానము, చక్రతీర్థము, దక్షిణాముఖము, భుజంగశయనము. అంబరీషునకు ప్రత్యక్షమైనతావు. ఉయ్యవంద పెరుమాళ్ళు, విత్తువక్కోట్టువల్లి నాచ్చియారు.

౨౫. తిరుఘటికై- (చోళసింహపురం)— (M. S. M. Railway బెంగుళూరు బ్రాంచి లైన్ బనావరుస్టేషనుకు తొమ్మిది మైళ్ళదూరము) మఱియు నిటనున్న షోళంగి (చోళసింహపురమునకు ఉత్తరముగా నుండును). సింహకోష్ఠాకృతి విమానము, అమృతతీర్థము, ప్రాఙ్ముఖము, ఆంజనేయునకు ప్రత్యక్షమైనతావు. యోగనరసింహులు, అమృతవల్లి నాచ్చియార్.

౨౬. తిరుక్కణ్ణనగి- (M. S. M. రైలు మెడ్రాసు లైనులోని కవనూర్ స్టేషను కొకమైలుదూరము.) ఉత్పలవిమానము, నామ పుష్కరిణి, ప్రాఙ్ముఖము, గౌతమ, భృగు, శైఖ్యర్షులకు ప్రత్యక్షమైనతావు.

౨౭. తిరుక్కోవలూర్- (S.I.R. కాట్పాడి విల్లుపురం లైనులో నొకస్టేషనుకు రెండుమైళ్ళ దూరము.) శ్రీకరవిమానము, కృష్ణతీర్థము, ప్రాఙ్ముఖము, నిలువుసేవ, మృకండమునికిని బలిచక్రవర్తికిని ప్రత్యక్షమైనతావు. త్రివిక్రముండు. ఆయనార్ పుంగోవల్లినాచ్చియారు.

౨౮. కంచి- (చెంగల్పట్టుజిల్లా) పుణ్యకోటి విమానము, సత్యవ్రతక్షేత్రము, అనంతసరస్సు-శేషాద్రితీర్థము, వరదరాజపెరుమాళ్, మహాలక్ష్మిఆండాళ్ (అమ్మవారు), కరిగిరి, లేక కరిపర్వతము ౨౦ అడుగులయెత్తు, దీనిపై (చిన్నకంచి లేక విష్ణుకంచి) యందు దేవస్థానము కలదు. గజేంద్రునకు ప్రత్యక్షమైనతావు.

౨౯. తిరుఅరిమేయవిణ్ణగరమ్- కంచికి చేరియున్న క్షేత్రము. ఉచ్ఛశృంగవిమానము, కోటితీర్థము, ప్రాఙ్ముఖము, ఉదంకునకు ప్రత్యక్షమైనస్థలము. కుడమాడుకూత్తప్పెరుమాళ్, అమృతఘటవల్లి నాంచారు.

౩౦. అష్టభుజంగి-కంచిలోనేయున్న క్షేత్రము గగనాకృతి విమానము, గజేంద్ర పుష్కరిణి, పశ్చిమముఖము, శంఖభునియుస్థమైనట్టి అష్టభుజంగములుదాల్చిన స్వరూప మందును. కరికి ప్రత్యక్షమైనతావు. ఆదికేశవపెరుమాళ్లు, చక్రధరుండు, అలర్మేల్ మంగినాచ్చియార్.

౩౧. తిరుత్తణ్గా- కంచిలోనే చేరియున్న క్షేత్రము, శ్రీకరవిమానము, సరస్వతీతీర్థము, పశ్చిమముఖము, నిలువుసేవ. సరస్వతికి ప్రత్యక్షమైనతావు. విళక్కొళి దీపప్రకాశులు, [illegible], మరకతవల్లి తాయారు.

౩౨. వేళుక్కై- కంచిలోనే చేరియున్న క్షేత్రము. హేమవిమానము. కనకసరస్సు. ప్రాఙ్ముఖము. నిలువుసేవ. ముకుందునకు ప్రత్యక్షమైనతావు. ముకుందనాయకులు, వేళుక్కైవల్లినాచ్చియార్.

౩౩. తిరుప్పాడగమ్-కంచిలోనే చేరియున్న క్షేత్రము. భద్రవిమానము, మత్స్యతీర్థము, ప్రాఙ్ముఖము, పాండవులకు ప్రత్యక్షమైనతావు. పాండవదూతులు, రుక్మిణీదేవి సత్యభామ.

౩౪. తిరునీరగమ్- కంచిలోనే యున్న క్షేత్రము. జగదీశ్వరవిమానము. అక్రూరతీర్థము. ప్రాఙ్ముఖము, నిలువుసేవ. అక్రూరునకు ప్రత్యక్షమైనతావు. జగదీశ్వరపెరుమాళ్లు, నిలమంగవల్లి నాచ్చియార్.

౩౫. నిలాత్తింగళ్తుండమ్- (కంచిలోనే యున్నది). పురుషసూక్తవిమానము, చంద్రపుష్కరిణి, పశ్చిమముఖము, నిలువుసేవ. కామాక్షి, ఏకాంబరేశులకు ప్రత్యక్షమైనతావు. నిలాత్తింగళ్తుండత్తార్, నేరొరువరిల్లావల్లీనాచ్చియార్.

౫౬. తిరువూరగమ్-(కంచిలోనెయున్నది) సారశ్రీకరవిమానము, శేషతీర్థము, పశ్చిమముఖము, నిలువుసేవ, ఆదిశేషునకు ప్రత్యక్షమైన తావు, ఉలగళందపెరుమాళ్లు, త్రివిక్రముండు, అముదవల్లి నాచ్చియార్.

౫౭. తిరువెక్కా- (యథోక్తకారి), కంచిలోనే యున్నది. వేదసారవిమానము, పొయ్గై పుష్కరిణి, పశ్చిమముఖము, భుజంగి శయనము, బ్రహ్మకు ప్రత్యక్షమైనతావు. సొన్నవణ్ణం సెయ్ద పెరుమాళ్, కోమలవల్లి నాచ్చియార్.

౫౮. తిరుక్కారగమ్- కంచిలోనే ఉన్నది. వామనవిమానము, అగ్రాయతీర్థము, దక్షిణముఖము, గార్గ్యమహర్షికిప్రత్యక్షమైనతావు. కరుణాకరపెరుమాళ్లు, పద్మామణి నాచ్చియార్.

౫౯. తిరుకార్వానమ్- (కంచి లోనే యున్నది.) పుష్కలవిమానము, గౌరీతటాకము, పశ్చిమ ముఖము, నిలుపుసేవ, అశ్వత్థామకు, పార్వతికి ప్రత్యక్షమైనతావు. కళ్వర్ పెరుమాళ్లు. కమలవల్లి నాచ్చియార్.

౬౦. తిరుకళ్వనూర్- (కంచి లోనే కామాక్షి దేవిఆలయమందే యున్నది). వామనవిమానము, నిత్యపుష్కరిణి, పశ్చిమ ముఖము, హిరణ్యాక్షుని వధించిన వరాహావతారము, అశ్వత్థనారాయణమూర్తికి ప్రత్యక్షమైనతావు. ఆదివరాహపెరుమాళ్ళు, అంజనైవల్లినాచ్చియార్.

౬౧. తిరుప్పవళవణ్ణమ్-(కంచిలోనేఉన్నది.) ప్రవాళ విమానము, చక్రతీర్థము, పశ్చిమముఖము, నిలువుసేవ, అశ్వినీదేవతలకుప్రత్యక్షమైన తావు. పవళవణ్ణప్పెరుమాళ్లు, పవళవల్లీ నాచ్చియార్.

౬౨. పరమేశ్వరవిణ్ణగరమ్-(కంచిలోనేయున్నది.)ముకుందవిమానము,ఐయరమ్మదితీర్థము, పశ్చిమముఖము, వైకుంఠప్పెరుమాళ్, జయవిజయులకుప్రత్యక్షమైనతావు.పరమపదనాథుడు, వైకుంఠనాచ్చియార్.

౬౩. తిరుప్పుట్కుళి-(కంచికి నైరుతిదిశగా నైదుమైళ్ళదూరము.) విజయకోటి విమానము, జటాయు తీర్థము, ప్రాఙ్ముఖము. జటాయువుకు ప్రత్యక్షమైనతావు. విజయరాఘవప్పెరుమాళ్లు. మరకతవల్లి నాచ్చియార్.

౬౪. తిరువెవ్వుళ్-(తిరువెళ్లూరు) చెన్నపట్టణము ఆర్కోణాలైను. విజయకోటి విమానము, హృత్తాపనాశనతీర్థము, ప్రాఙ్ముఖము, భుజంగశయనము,వీరరాఘవపెరుమాళ్, కనకవల్లితాయార్. ఇది తొల్లి వీక్షారణ్యమంట. శాలిహోత్రమునునకు ప్రత్యక్షమైనతావు.

౬౫. తిరునిన్రవూర్-(తిన్ననూర్) చెన్నపట్టణము, ఆర్కోణాలైను పైనున్న స్టేషను. శ్రీనివాసవిమానము, వరుణపుష్కరిణి, వృద్ధక్షీరనది, ప్రాఙ్ముఖము. నిలువుసేవ, వరుణునకు ప్రత్యక్షమైనతావు. భక్తవత్సలుండు, పత్తరావిప్పెరుమాళ్లు, ఎన్నైపెత్తతాయారు.

౬౬. తిరువేంగడము- (తిరుపతి, లేక తిరుమలై, శేషాచలము)ఆనందనిలయ విమానము, స్వామిపుష్కరిణి,ఇందు పెక్కుతీర్థములు కలవు. ప్రాఙ్ముఖము, వేంకటేశ్వరపెరుమాళ్, అలమేల్మంగతాయార్, తొండమాన్ భూపతి మొదలగు పెక్కండ్రకు ప్రత్యక్షమైన తావు.

౬౭. సింగవేళ్కున్రమ్- (అహోబిలమ్) M. & S. M, మీటరుగేజి బెజవాడ గుంతకల్లు లైనుపైనున్న నందియాల లేక గాజులపల్లి స్టేషనులనుండి ముప్పదిమైళ్ళదూరము.(కర్నూలు జిల్లా). కురుగై విమానము, ఇంద్ర తీర్థము, ప్రాఙ్ముఖము, నరసింగప్పెరుమాళ్. తొల్లి ప్రహ్లాదునికి ప్రత్యక్షమైనతావని చెప్పి, ఒక ఉక్కుస్తంభమును, హిరణ్యకశ్యపవధాస్థానముగ నొకతావుం జూపుదురు. అరణ్యప్రదేశము. కొండపాదమున నొకటియు, కొండప్రక్క నొక

టియు, కొండపై నొక్కటియు దేవస్థానములు నరసింగప్పెరుమాళ్ళవే కలవు. లక్ష్మీ నాంచారు.

౯౮. గోమతీద్వారక (పశ్చిమ రాజధాని ద్వారక)- హేమకూటవిమానము- గోమతీనదీ సాగరసంగమతీర్థము- పశ్చిమముఖము. ద్రౌపదికి ప్రత్యక్షమైనతావు. కల్యాణ నారాయణులు. కల్యాణనాచ్చియారు.

౯౯. తిరువాయిప్పాడి- (గోకులము-వ్రజ మండలములోనిది. యమునానదీతీరము). దీనికి రేపల్లె యని పేరుగలదు. (మధుర జంక్షన్ E. I .R. & G. I. P. రైల్వేస్టేషనుకు సమీపము) హేమకూట విమానము. ఇచట యమునానది యాదనేక తీర్థములు కలవు. ప్రాఙ్ముఖము. నిలువుసేవ. నందునిగోవులకు ప్రత్యక్షమైనతావు. నవమోహనకృష్ణుండు, రుక్మిణీదేవి.

౧౦౦. గోవర్ధన(గిరి)క్షేత్రము - శ్రీకృష్ణుం డెత్తినపర్వతము. ఉత్తరమధురా (Mutra) సాధిక పదిమైళ్ళదూరము. గోవర్ధనవిమానము, యమునానదియు ఇంద్రతీర్థము, ప్రాఙ్ముఖము, నిలువుసేవ. ఇంద్రాదులకు ప్రత్యక్షమైనతావు. గోవర్ధనేశుండు, సత్యభామ.

౧౦౧. కండెక్కడైకణ్ణమ్- (కీర్తినగరము)- దేవప్రయాగ యందురు. హరిద్వారమునుండి ౬౦మైళ్ళదూరము. భాగీరథీ అలకా నందా సంగమస్థానము. హిమాలయముపై ప్రయాణము, మంగళవిమానము. ప్రాఙ్ముఖము, భరద్వాజ మహర్షికి ప్రత్యక్షమైనతావు. శ్రీరామప్పెరుమాళ్, నీలమేఘప్పెరుమాళ్లు,పురుషోత్తములు- పుండరీకవల్లినాచ్చియార్.

౧౦౨ తిరుప్పిరిది- నన్దప్రయాగ యందురు. హరిద్వారమునుండి మైళ్ళదూరము. హిమాలయముపై ప్రయాణము. గోవర్ధనవిమానము, ఇంద్రతీర్థము, మానససరోవరతీర్థము, ప్రాఙ్ముఖము, భుజంగశయనము, పార్వతికి ప్రత్యక్షమైనతావు. పరమపురుషులు, పరిమళవల్లి నాచ్చియార్.

౧౦౩. బదరీనారాయణ క్షేత్రము- (బదరీ నాథ అనెదరు). హరిద్వారమునుండి ౧౮౦ మైళ్ళు, బదరికాశ్రమము, అలకా నందా నదీ తీరము. తప్తకాంచన విమానము, తప్తకుండ (తీర్థము). ప్రాఙ్ముఖము, బదరీనాథ పెరుమాళ్. అరవిందవల్లి తాయారు. నరునకు ప్రత్యక్షమైన తావు

౧౦౪. తిరుప్పార్కడల్ - (పాలకడలి లేక పాలసముద్రము, (క్షీరసాగరము) ఈ క్షేత్రము పాలసముద్రమున నున్నదని చెప్పబడినది. మానవశరీరములతో పోవలను లేదు. యోగాభ్యాసపరులగు ఋషులకే దర్శనమిచ్చునని చెప్పబడినది. అష్టాంగయోగ విమానము. అమృతతీర్థము, దక్షిణాముఖము. భుజంగశయనము. బ్రహ్మరుద్రాదులకు ప్రత్యక్షమైనతావు. క్షీరాబ్దినాథుండు, శ్రీమహాలక్ష్మి. కడల్ మగళ్ నాచ్చియారు.

౧౦౫. తిరునాడు, లేక పరమపదము- ఇది శ్రీవైకుంఠము. మానుషము కాదు. అనంతాంగవిమానము, అయిరమ్మదపుష్కరిణి. విరజానది. దక్షిణాముఖము, శ్రీనివాసపెరుమాళ్లు. అనంతగరుడాదులగు నిత్యులకు ప్రత్యక్షమైన తావు. పరమపదనాథుండు, పెరియపిరాట్టి

౧౦౬. నైమిశారణ్యము-(E.I. Railway Sitapur lineలోనిమ్సార్ స్టేషను.) శ్రీహరి విమానము, దివ్యవిమానతీర్థము, ప్రాఙ్ముఖము. ఇంద్రాదులకు ప్రత్యక్షమైనతావు. దేవరాజపెరుమాళ్ళు, శ్రీహరి, లక్ష్మీపుండరీక వల్లి తాయారు.

౧౦౭. తిరువయోధ్య- (అయోధ్య) E.I. Railway స్టేషను, ఫైజాబాదు జిల్లా, సంయుక్త రాష్ట్రములు). పుష్కలవిమానము, సరయు

లేక నామగంగా నదీతీరము, పరమపదసత్య పుష్కరణి, ఉత్తరముఖము దేవతాదులకు ప్రత్యక్షమైనతావు. రఘునాయకులు. సీతాపిరాట్టి.

౧౦౮. సాలిగ్రామము- నేపాళదేశము లోనిది. గండకీనది. హిమాలయ ప్రయాణము.

గగనవిమానము. గండకీనదియందు చక్రతీర్థము. ఉత్తరముఖము, గండకీ యనువానాంగనకు ప్రత్యక్షమైనతావు. శ్రీమూర్తిపెరుమాళ్లు. శ్రీదేవి నాచ్చియారు.

దివ్యలఘువు--సంగీతశాస్త్రమున తాళ లయ ప్రాణమునం జెప్పంబడిన దశలఘువులలో నొకటి. ఆ అక్షరముల కాలము. (జాతి (లయ) ప్రాణము చూ.)

దివ్వెలపండుగ—(దీపావళిఅమావాస్య చూడుఁడు.)

దివారాత్రములు (పగలు-రాత్రి) — వెలుతురునుండి చీఁకటిలోనికిం బ్రవేశించుటను రాత్రియగుట యనియు, చీఁకటినుండి వెలుతురు లోనికిం బ్రవేశించుట పగలగుట (తెల్లవారుట) యనియు ఎస్ట్రానమీశాస్త్రమునఁ జెప్పఁబడినది. వీటినే యాంధ్రదేశమున సాయంకాలమగుట, తెల్లవారుట యనివాడుచున్నారు. భూమి తనకు తానై గిరిగిర తిరుగుచుంటవలన దివారాత్రము లేర్పడుమార్పు గల్గుచుండును. సూర్యుని కెదుట నుండి వెలుతురు నందుభాగమున పగ లనియు, దాని కవ్వలనుండి వెలుతురు నందని(భూ)భాగమున రాత్రి యనియుం జెప్పంబడినది. దీని పరిమాణభేదములు వేర్వేఱుతావులందు వేర్వేఱు కాలముల వేర్వేఱువిధములుగ మాఱుచుండును. (సీజన్సు చూడుఁడు.)

ఇంక భూమి సూర్యునింజుట్టితిరుగుతతి వేసవి, శీతకాలములును, ఈక్వినోక్సు సమకాలములును నేర్పడుచుండును. వీట్లనుండియే దివారాత్రములం దుహెచ్చుతక్కువలు కల్గుచుండెడిని. భూమధ్యరేఖ పైసర్వకాలములను ఈక్వినోక్సుల భూమిచేరుతతి నీదివారాత్రములు సమముగనుండి ఉత్తరదక్షిణ ధ్రువములకడ ఆఱు నెలలలోనికే పగలుగను ఆఱునెలలలోనికే రాత్రిగను సంవత్సరము గడచెడిని. (ఎస్ట్రొనొమీ చూడుఁడు.)

దివాలాదీపము పెట్టుట — ఆంధ్రదేశమునందు వైశ్యులు ముఖ్యముగ వర్తకులై యుందురని యెల్ల రెఱింగినదే. వర్తకమున నష్టములు కల్గి, సొమ్ము చెల్లించలేనిస్థితి కల్గుటకు దివాలాతీయుట యని యందురు.

దివాలా సంభవించిన తెల్లవాఱుఝామున తనవీధిద్వారముకడ నొకతవ్వ (రెండు సోలల కొలతిపాత్ర)ను బోర్లించి యందుపై నొక ప్రమిదలో నూనెదీపము వెల్గించి, తనదివాలాను వెల్లడించుట వైశ్యులం దొకపద్ధతిగ వాడుకయై యుండును. ఆ యాచారము వాడుకయం దున్న దని తెలియుచున్నది.

దివ్యాన్నం దేవదర్శనమ్ - సకాలమున నాఁకలివేళకు భోజన మమరక చాల ప్రొద్దు దాఁటి కాలాతీతమైనపిదప భోజనము లభించుచుంటం దెల్పుటకీ ఉక్తిని ప్రయోగించుచుందురు.

ఇది యసహనప్రయోగము. కష్టముం దెల్పును. ఓర్వఁజాలమిని సూచించును.

దివిరథుఁడు-- అనువంశస్థుఁడగు క్షత్రియుఁడు. తండ్రి దధివాహనుఁడు.

దివి రమణకవి-ఆంధ్రకవులలో నాథుని కుడుగ పరిగణింపఁ బడినవాఁడు. అమరావతి రాజధానిగ రాజ్యమేలిన వాసిరెడ్డి రామలింగ ప్రభుని ప్రోత్సాహమున నీకవి"శృంగారధామ" మను రెండాశ్వాసములశృంగారకావ్యమురచించి

మంగళగిరి నృసింహస్వామికంకితముగాఁ గూర్చెను.

దివ్విటీముందర దీపము — గొప్పవారిముందర కొద్దివారు పేరొందరని భావము. ఆంధ్రిలోకో

దివోదాస గోత్రము — వాధ్ర్యశ్వ లేక మిత్రిఉపగణము చూడుఁడు.

దివోదాసుఁడు — అత్రి, చంద్ర, పూరు సంతతిక్షత్రియుఁడు. బహుతపస్సిద్ధి గలవాఁడు. ఈతనింగూర్చి కాశీఖండమునఁ గానఁగును. చెలియ లహల్య. గౌతముని భార్య. కాశీపట్టణవాసుఁడై యుండినవాఁడు. కుమారుఁడు నృషదుఁడు. మఱియుం గాస్యునిసంతతియందు భగీనభుని సుతుండౌ దివోదాసుండు గలఁడు. ఈతనికి దుష్యంతుఁ డనియు నామాంతరము గలదు. కాశీభూపతి యగు దివోదాసుఁడు విశ్వామిత్రునిపై తిరుగుబాటొనర్చె ననియు, ఈతనికి ద్యుమంతుఁ డనుపేరు కల దనియు, అహల్యకీతఁడు సోదరుం డనియుఁ జెప్పఁబడినది.

దివ్యుఁడు — యదువంశక్షత్రియుఁడు. తండ్రి సాత్వతుఁడు.

దిశాగౌరీ వ్రతము — దీని నాషాఢ బహుళఅమావాస్యదినమునం దాచరించెదరు. (పండుగలు చూడుఁడు.)

దిశ్య గోత్రము — శౌనకస ఉపగణము చూడుఁడు.

దిష్యన్తుఁడు — ఇతనిని 'మరుత్తు' అను నామాంతరముగలధుర్యచిత్తమహారాజు దత్తతతీసుకొనెను. జన్మతః దుష్యంతమహారాజు కనిష్ఠ సోదరుఁడు. ఈతని కుమారుని పేరు కురుధాముఁడు.

దిష్టి (దృష్టిదోషము) (Evil Eye) — దిష్టి తగిలెనని సర్వసాధారణముగ వాడుచుందురు. గాని యాశబ్దము తప్పు. దృష్టి యని భావము. ఇది యూరోపుదేశమున సుప్రసిద్ధమే. ఆంగ్లసీమలం దిది లేకపోలేదు. ఆదేశమున దృష్టిదోషమునకు Over-looking అనియెదరు. రోమున నొక ఉచ్ఛకాలమున నిది చిల్లంగులలో నొకటిగ తలంచియుండిరి. అతివాంఛ, (అబ) అత్యాశకలవారిదృష్టులు దీదోషము (దృష్టిచేతబడి) గల్గియుండునని తలంపఁబడుచున్నది.

ఒక సుప్రసిద్ధ ఆంగ్లపండితులు "Faculty of causing harm threw evil eye" అని దృష్టిదోషమును వివరించియున్నారు.

దిస్సగోత్రము — బౌధ్యఉపగణము చూడుఁడు.

దిస్క్రిప్టివ్-ఎస్ట్రొనొమీ — ఎస్ట్రొనొమీ చూడుఁడు.

దీక్షమకుల గోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూడుఁడు.) దీక్షమకుల (దీక్షమశిష్ట లేక దీక్షశిష్ట) గోత్రము. ఏకార్షేయ (32) గోత్రము. మార్కండగణము. సంస్కృతిగోత్రము. మార్కండస, అత్రేయస, ఆపస్తంబ యజుశ్శాఖ. ప్రమాణాఙ్ఞద్వ్యపవర్ఖ్యడ. సమానగోత్రములు. జమదగ్నిస అత్రేయస. భాస్కరేశుఁడు దేవత. భాస్కరాంబ భార్య. భాస్కరక్షేత్రము నివాసస్థానము. భాస్కరసరస్సు తటాకము. జపము ఇరకోటి. దీపములు ౫౫. క్షేత్రిసంఖ్య ౧౬. స్వర్ణదానము. దార్ఢ్య వర్జనీయము.

దీకమశిష్ట గోత్రము — దీక్షమకుల చూ.

దీక్షాత్రయము — ౧ దృగ్దీక్ష, (గురుఁడు శిష్యుని కరుణతోఁ జూచుట) ౨ వాగ్దీక్ష (బోధించుట), ౩ స్పర్శదీక్ష (చేతితోఁ దాకుచుబోధపఱుచుటకుఁ జెప్పుట) దీక్షాత్రయమనంబడును.

ఇంకను వైదికులు మూఁడు-౧ వేదాదికు, ౨ మను (లేక మనుస్మృతికులు,) ౩ క్రియాదికు, (ఏకవింశ స్మృతికులు చూడుఁడు). ఈ మూఁడు దీకులు గల్పి చిన్నయికులు యందురు.

దీన్ ఇలాహి సంస్థ ఇది అక్బరు చక్రవర్తిచే సర్వమతసమాన సాధనముగ స్థాపింపఁబడినది. ఇస్లాం మతాధిపులను బాహాట్యముగా ముతో కలసముగ నాచరించు ఉలేమాలకు మహమ్మదీయ ప్రభుత్వకాలమున నధికారబల మత్యధికముగ నుండు లోకవిదితమే. అట్టివారి యిష్టమునకు వ్యతిరేకమైనవారికి, అనుయాయి అత్యంత గిట్టని యహాంగీరు రాజ్యమున తలయెత్తుచుండెను. అక్బరు చక్రవర్తి తనసన్నిధానవర్తి అగు (విద్వాంసుఁడు) ముబారక్ (అను మెహదావి) గారితోను, ఆయనసుతులు (తనకడ లేఖరులు) ఫైజీ, అబుల్ఫజలు గార్లతోను యోచించె నఁట. వారు మువ్వురు సూఫీ తెగవారుగ నుండిన మెహదావీ తెగ మహమ్మదీయులు విద్వాంసులు, లేఖకులు, చారిత్రికులు నైయుండిరి. (మెహదావీ తెగ మహమ్మదీయులు చూడుఁడు) ఎయినీఅక్బరుచరిత్ర వ్రాయుచుండినది అబుల్ఫజలుగారే.

వారు మువ్వురు యేకగ్రీవముగ పరిపాలన సుఖంబుగ నడచి యెల్లరకు సంతృప్తిగల్గుచుండునటుల చిరస్థాయిగ ప్రభుత్వము నిలచుటకు నిత్తరుణమున మతసమాన మవస్యంబని సలహా నిచ్చిరఁట. చక్రవర్తియు తనరాజధానియగు ఫతేపూర్సిక్రీలోని ఇబాదత్ఖానా (భక్తిభవనమునకు) ప్రతిగురువారమును వేర్వేరుమతముల విద్వాంసుల నాహ్వానించుచు, తనయాస్థాన పండితు లగు ముఖ్దుముల్ముల్కు, షేకుఅబ్దున్నబీ గార్ల సమక్షమున ఉలేమాలను ప్రశ్నించుచు, మతధర్మపద్ధతుల నుడువం జేయుచు, నన్యమత పండితులను హేతువాదముల ప్రత్యుత్తరముల నీయ ననుజ్ఞల నిచ్చుచు, తాను వాదోపవాదములు వినుచుండువాఁడఁట. అట్టి కూటముల కేగుదెంచుచుండిన విద్వద్బృందముం గూర్చి 'ఎయినీ అక్బరీ' యం దిట్లు చెప్పంబడినది.

క్రైస్తవమతపక్షమున- బంగాళాదేశమున స్థానిక నందు పోర్చుగీజువికార్ జనరలుగ నుండిన Julian Pareiva గారు ౧౫౭౮లోను, పోర్చుగీసుఫాదరు Pietho Tavaries గారు ౧౫౭౭లోనుగోవాయందు క్రైస్తవమతాధికారి Antonio Cabral గారు ౧౫౭౯లోను జెసూయిట్మత సాంఘికులు ఫాదరు Acquaviva గారు, ఫాదరు Monserrate గార్లు ౧౫౮౦లోను.

జొరాస్త్రమతపక్షమున దస్తూర్మెహర్జీరానా బోధకుఁడు అగ్నిపూజాస్వాధర్మములం గూర్చి వాదించినవారు.

జైనమతపక్షమున- హీరవిజయసూరి, విజయసేనసూరి, భానుచంద్రసూరి గార్లు జైనధర్మములం గూర్చి వాదించినవారు.

హిందు ఆర్యమతపక్షమున- పురుషోత్తమ పండితుఁడు, దేవీపండితుఁడు వాదించినవారు.

ఇంకను మహమ్మదీయులలోని సుఫీ,సున్నీ, షియా విద్వాంసులును, యూదులు, జాతీయులు చార్వాకులు, సబియనులు, నజరేనియనుమతముల పండితులు గూడ వాదములలో పాల్గొనిరఁట. వీటిఫలితముగ చక్రవర్తి కన్యమతసహనమే ధర్మమార్గ మనియు, ప్రభువుల కుండితీరవలసిన దనియు మనస్సున స్థిరపడె నఁట.

ఈ యిబాదత్ఖానా సభకుఁ బిదప చక్రవర్తి యాజ్ఞమేరకు చక్రవర్తి "ఇమామిఆదిల్" (దేవుని ప్రతినిధి) పదవిని వహించుచున్నాఁడని ప్రకటింపంబడి, ఫతేపూర్సిక్రీజామీమసీదువాకిట సర్వమతముల పండితులను ఆహ్వానించి సమావేశపఱిచి, యందు సింహాసనారూఢుఁడై యా

పదవి నందినట్లు ప్రకటించి సుప్రసిద్ధమగు ఖుత్బాపత్రము నక్బరుచక్రవర్తి చదివెను. అది "అల్లాహూ అక్బర్" దేవుడు మాకు సామ్రాజ్యమును ధీమంతమగు బుద్ధిని (హృదయము), బలవంతమగు హస్తమును నొసంగి సన్మార్గమగు ధర్మమున నడువం జేయుచు మనస్సునుండి యన్యాయములం దొలంగించు చున్నాడు. ఆయనను నుతియించుట మానవ గ్రాహ్యాతీతము. మహానామ్మ స్తుతి యాయనది. అల్లాహూ అక్బర్".

అంతటినుండి యాయన పరిపాలన యందు రాజ్యమంతటను సర్వమతసమత్వము చక్కగ నడచెను. ఈ విధానమునకే "దీన్ ఇలాహీ" యనిపేరు. దీని నంగీకరించినవా రల్లా కొరకు "అల్లాహూ అక్బర్" అనిన ప్రత్యుత్తరముగ "జల్లా జల్లాలుహూ" అనుచు నాదర వందనము లాచరించుకొనుచుండెడివారట. ఇది నిజమున నొక విధానము కాని మతము కాదని చెప్పంబడి యున్నది.

దీనారము లేక దీనారటంకము —

ఇది యాంధ్రదేశమునకు క్రొత్త గాదు. నాణెము. శ్రీనాథమహాకవి "సీ॥ దీనారటంకాల తీర్థమాడించితి దక్షిణాధీశుముత్యాలశాల" యని వ్రాసికొని యున్నాడు.

యుగోస్లావియా దేశమున నీపేరుగల వెండి నాణెము వాడుకలో నుండెనట. దాని క్రొత్త నాణెములందు తొమ్మిదిన్నర పెన్నుల విలువ యనియుం జెప్పబడినది.

దీపకతాళము — తాళములు చూ.

దీపకపంచకము — ఆయుర్వేద వైద్య

శాస్త్రమున ౧ కసివెంద, ౨ చిత్రమూలము, 3 వాముము, ౪ అజామోదము, ౫ జీలకఱ్ఱ లకు పేరు.

దీపంకరుడు (అతీశుడు) — ఈతడు

బౌద్ధభిక్షువు. వంగీయుడు. పశ్చాత్కాలమున నిరసించిన బౌద్ధధర్మ బోధకుడు. టిబెట్ శాఖకు మూలపురుషుడు. (అతీశభిక్షువు చూడుడు.)

దీపనీత్రయము — ఆయుర్వేద వైద్య

శాస్త్రమున సుర్జికాక్షారము, పాకిక్షారము, నాటుము లకు పేరు.

దీపనీయవర్గము (మహాకషాయము)

ఆయుర్వేద వైద్యశాస్త్రమున ౧ పిప్పలి, ౨ పిప్పలిమూలము, ౩ చవ్యము, ౪ చిత్రమూలము, ౫ శొంఠి, ౬ అమ్లవేతసము, ౭ మిరియాలు, ౮ అజామోదము, ౯ భల్లాతకబీజము, ౧౦ ఇంగువ వీటికి పేరు. మఱియు వీటికి కషాయము నకు మహాకషాయ మని యనుటయు గలదు.

దీప ముండగనే యిల్లు చక్క బెట్టుకోవలయును — ఆభాణకము సామెత

భావము. (ఆ ధ్వని ప్రత్యక్షము.)

దీపాలపౌర్ణమి — కార్తీకపూర్ణిమా

దినమున స్త్రీలు భక్తితో దీపములను వెలిగించి దేవతారాధన చేయుదురు. మఱికొందరు నదు లందుగాని చెఱువులయందుగాని దొన్నెలు బుట్టలందు దీపము లుంచి విడుతురు. ఇది దీపము లని పేరు వచ్చినది. దీనిని కొందరు దీపాలపున్నమి యని వాడుచుందురు. ఇది యెంతగా నాచరణయం దిటీవల గానరాకుట లేదు. (పండుగలు, పర్వదినములు, వ్రతదినములు చూడుడు.)

దీపావతి (ద్వీపము) — దీని నిప్పుడు

దవార్ అనుచున్నారు. అరేబియా (పశ్చిమ) సముద్రతీరమున, సముద్రమునం గల గోవా ద్వీపమునందు ఉత్తరముగా పంచగంగానదీయమున శివాలయమున సప్తకోటీశ్వరశివలింగము గలదు. ఇది సప్తమహర్షి ప్రతిష్ఠితము. దీనిం గూర్చిన

ప్రశంస స్కాందపురాణ సహ్యాద్రి ఖండమునఁ గలదు.

దీపావళీ (అమావాస్య) పండుగ (దివ్వెలపండుగ)—ఇది యేటేట ఆశ్వయుజబహుళ అమావాస్యదినమున వచ్చు పండుగ. దానికి పూర్వదినమునకు నరకచతుర్దశి యని పేరు. కామరూపదేశాధిపతియై చక్రవర్తియైన రాక్షసుఁ డగు నరక మహారాజుపేరం బరఁగు ప్రసిద్ధమైయున్నది. ఈ మహారాజు స్వర్గమునాక్రమించి, ఇంద్రుని జయించి, స్వల్పకాలము చింతామణిభద్రసింహాసన మధిష్టించినవాఁ డని చెప్పఁబడినవాఁడు.

ఈ నరకమహారాజు శ్రీకృష్ణునితోఁ గలహించి సంగరమునకు నిలిచియు, శ్రీకృష్ణుని యనుంగుభార్య యగు సత్యాదేవి నరకమహారాజును మడియించినటులఁ జెప్పఁబడినది. అప్పటి నాఁడాదిగ నరకచతుర్దశి యనియు నామముఁ గాంచెను. ఆ మఱునాఁడు అమావాస్యయందు సంతోషముతోఁ బ్రజలెల్లరు దేశమంతటను శ్రీకృష్ణుని సన్మానమునకుఁ గాను దీపములను వెల్గించి పండుగ సంతోషవినోదముల ననుభవించిరి.

నాఁటినుండి నేఁటివఱకు దీపావళి అమావాస్య పండుగను జాతీయగౌరవముతో నాచరించుచున్నారు. ఇదిగాక సమస్త ఆంధ్రదేశమున నగరములలో ప్రసిద్ధముగ పల్లెలు గూడ దీపసమూహముతో గూడ కాల్చుచుండుట మొదలిడిరి. ఇది సాంప్రదాయ మేర్పాటు.

ఇంకను నీయాశ్వయుజ బహుళ అమావాస్యను జైనమతస్థులు మహావీరస్వామి మునియొకరు. నాటి తీర్థంకరులలో ఇరువదినాల్గవవాఁడగు మహావీరస్వామి (జైనతీర్థంకరులు చూడుఁడు). క్రీ.పూ. ౫౨౭ సంవత్సరాంతమున ఇప్పటి బీహారులోని పావాపూర్ లేక కుండలపూర్ అనంబడినతావున నిర్వాణమందె ననియు, వారు ౭౨ సంవత్సరములు జీవించినవారగుటచే క్రీ. పూ. ౫౯౯ వారిజన్మమై యుండవలెననియు, మఱియు కుండలపూరే వారిజన్మస్థలముగూడ నైయున్న దనియు, జైనులం దొక బలమగు ప్రతీతి కలదు.

మహావీరస్వామికి శిష్యుఁడై యాయనకుఁ బిదప మతాధిపతియైన సుధర్మస్వామి కడివఱకు నాల్గుజ్ఞానము లుండె ననియు, ఈ గురునిర్వాణకాలమున నైదవజ్ఞానముం గూడ గల్గుటంజేసి ఈయమావాస్య జైనులకుఁ బవిత్రదినముగఁ గూడ నేర్పడియె నఁట. ఈ సందర్భమున నీ సుధర్మస్వామి గౌతమ గోత్రోద్భవుఁ డగు ఇంద్రభూతి యను పేరుగల విప్రుఁ డనియు, ఈయనను గణధరుం డని కూడ వాడుచుండువారనియుం జెప్పఁబడినది.

ఇట్టి పవిత్రదిన మగు మహావీర పర్వదినమున జైనులు ధనపూజ గావించి, రత్నకాంతులఁ బ్రదర్శించుటకు ప్రత్యామ్నాయముగ దీపావళిని వెలుగంజేసి క్రొత్తపుస్తకములను లెక్కలను వ్రాయ ప్రారంభించు చున్నారు. మఱియు నీపవిత్రదినమున జైనస్వాములు (యతులు) ఉత్తరాధ్యయన మనంబడుసూత్రమును (జైనమతగ్రంథము) తాముపఠించుకొనుటయు నెల్లరకు దానిధర్మములను బోధించుటయు నొనర్తురు. ఈసూత్రమును మహావీరస్వామి తననిర్వాణకాలమునందే శిష్యుం డగు సుధర్మస్వామి కుపదేశించెనని చెప్పఁబడినది.

ఇంకనీయుత్సవము రాజపుత్రస్థానసీమలందు లక్ష్మీపూజగ వైశ్యజాతులవారిచే మాత్రమే గాక జాతీయమగు రాజకీయోత్సవముగఁ గూడ రాజులచే (మహారాజులచే) నాచరింపఁ బడుచున్నది. నాఁడు ప్రభువులు ప్రధానమంత్రితో విందారగించి, పాచికలతో నాటలనాడి, జయా

పజయములనుండి భావిసంవత్సరఫలములను నిర్ణయించుకొనుటయు నాచారమై యున్నది.

దీప్తారోగము(దీప్తము)దీప్తరోగము- ఆయుర్వేద వైద్యశాస్త్రమున నాసికా (ముక్కు) రోగమునకు పేరు.

దీప్తేశ్వరము— ఆగ్రా, అయోధ్య, సంయుక్తరాష్ట్రములలోని అల్మోడా, (లేక కాళీకుమాన్ సీమ) పంగినా (పట్టి అస్సెయి) లోని చంపావతి పరిసరముల గండకనదియందు భద్రా నది సంగమించుతావున నున్న సుప్రసిద్ధ శివక్షేత్రము.

తొల్లింటికూర్మాచలము నిప్పుడు "కుమాం" అనుచున్నారు.

దీప్యత్రయము— త్రిదీప్యములు చూ.

దీప్యషట్కము(దీప్యకషట్కము)- కుంకుమపువ్వు, గంధతగరము, చిత్రమూలము, జీలకర్ర, నిమ్మ, మయూరశిఖ యీయారింటికి నాయుర్వేద వైద్యశాస్త్రమున దీప్యషట్కమని పేరు.

దీర్ఘకూరకములు లేక స్వపాన్నము- ఇవి శాలిధాన్యములలోనొక భేదజాతిధాన్యము.

దీర్ఘచిత్తగోత్రము— పేరుకాన్య లేక యాస్కగణము చూడుడు.

దీర్ఘజంఘ గోత్రము -ముద్గల ఉపగణము చూడుడు.

దీర్ఘతమస గోత్రము -ఔతథ్య ఉపగణము చూడుడు.

దీర్ఘతమసగోత్రము- ఇది అంగిరస సంతతి గౌతమగణములోని దీర్ఘతమస ఉపగణముగ చెప్పబడినది.

ఆంగీరస, గౌతమ, దీర్ఘతమస యనియు, ఆంగీరస ఔతథ్య, దీర్ఘతమస యనియు, ఆంగీరస, ఔతథ్య, కాక్షీవత, గౌతమ, దీర్ఘతమస, యనియు మూడు ప్రవరాపములు.

దీర్ఘతముడు(డు)-అంగీరసుని ఉతథ్యుడను [illegible] మమతయందు జనించినవాడు. తల్లి పేరు మమత. ఇతని పుత్రుడు గౌతముడనువాడు (అహల్యపతి [illegible]) దీర్ఘతముని భార్య పేరు ప్రద్వేషి. [illegible] పుత్రులు [illegible] తెలియుచున్నది [illegible] గౌతమాదులున్నవి.

మహాభారతము [illegible] ధన్వంతరి [illegible] పుత్రుని [illegible] దీర్ఘతముడు.

దీర్ఘపర్ణీద్వయము—ఆయుర్వేదవైద్య శాస్త్రమున కొలకుపొన్న, ముయ్యాకుపొన్న లకు పే

దీర్ఘపాదప ద్వయము— ఆయుర్వేద వైద్యశాస్త్రమున తాటి, పోకచెట్లకు పేరు.

దీర్ఘపురము— ఇప్పుడు డీగ్ అను పేరుగలదు [illegible] భరతపూరు సంస్థానరాజ్యమున నున్న

దీర్ఘశష్కులీభక్షణ న్యాయము— [illegible] భక్ష్యము యుండు [illegible] సేకరిత్రములగు [illegible] [illegible] వాలపొడవుగ [illegible] [illegible] చిన [illegible] వెలియుచు [illegible] ప్రత్యేకముగ [illegible] యున్నవిచూలు [illegible] భావము. [illegible] [illegible] వచ్చుటయును దేశ కాలముల [illegible] నున్నది [illegible] భావము.

దీర్ఘకాద్వయము ఆయుర్వేద వైద్య శాస్త్రమున [illegible] (గోజంగా)

వృక్షములకు పేరు.

దీర్ఘసంస్థానరాజ్యము — పంచగౌడ దేశము చూడుఁడు.

దుర్ధ (లేకదీక్ష) గోత్రము—ముద్గల ఉపగణము చూడుఁడు.

దుంగార్పూరు సంస్థానము— ఇండియా దేశమునందలి రాజపుటానా ఏజన్సీలోని బ్రిటిషువారికి లోబడిన సంస్థానము. శిశోదియాకులములోని రాజపుత్రసంస్థానము (రాజపుటానా ఏజన్సీ చూడుఁడు). దుంగార్పూరు రాజధాని.

దుండిలపు చెట్టు— లా. Bignonia Indica సం. భూతపుష్పః. దీనింగూర్చి యంతగా తెలియదు. దీనికాయలు కూరఁజేతురు. జఠరాగ్ని నభివృద్ధిపఱచి శరీరమున స్వస్థకోష్ఠమును బాగుపఱచుననియు.

అష్ఠీలక వాతము, ఆమదోషము, క్రిమి, గుల్మరోగము, తాపజ్వరము, ప్రమేహము, పాండువు, పీనసరోగము, మూలవ్యాధి, మేహదోషము, మోఁకాళ్లవాపు, వాతరోగము, శ్వాసకాసలు, శ్లేష్మరోగములపై చక్కఁగ పనిఁజేసి నివారించుననియుఁ జెప్పఁబడినది.

చిగుళ్లు అగ్నిదీప్తి తేలికగను గలిగించు నందురు.

దుందుభి—ఈపేరు గలవారు పెక్కండ్రు గలరు. మాయావి రెండవసుతుఁడగు దుందుభి వాలిచేఁ జంపఁబడినవాఁడు. వీనికళేబరము నవ్వాలుం బారవైచుతఱి దానినుండి రక్తబిందువులు ఋష్యమూకపర్వతముపై మతంగమహర్షి తపము నర్చుతావునఁ బడెనఁట. ఆఋషిసత్తము డాగ్రహమున వాలి యాపర్వతముపై కరుదెంచిన తల వ్రక్కలగుఁగాక మని శపించెనని చెప్పఁబడినది.

మఱియు మయుని రెండవసుతుని పేరు దుందుభి. ఈతఁడు మండోదరి సోదరుఁడు, రావణుని బావమఱఁది. యాదవసంతతియందు నహునికుమారుఁ డొకఁడు దుందుభి గలఁడు.

వేఱొకదుందుభి వృష్ణి యనిపేరుగలవాఁడు. యాదవక్షత్రియుఁడు. తండ్రి కుకురుఁడు. పితామహుఁ డంధకుఁడు. కుమారుఁ డవిద్యోతుఁ డనంబడు అభిజిత్తు.

దుందుమారదేశము — అంబరీషపుర రాజ్యము చూడుఁడు.

దుందుమారపురము (దుండ్రా)— అంబరీషపుర రాజ్యము చూడుఁడు.

దుందుమారుఁడు (కువలయాశ్వుఁడు)—ఇక్ష్వాకుసంతతి సూర్యవంశక్షత్రియుఁడు నామాంతరము కువలయాశ్వుఁడు చూడుఁడు.

ఈతఁడు దుందుఁ డనురాక్షసుని జంపి దుందుమారుఁ డనుబిరుదనామ మందినవాఁడు.

దుంపరాష్ట్రము చెట్టు—లా. Vanda Rozburghii లేక Cymbidium Tessa దుంపరాష్ట్రము వేఁడిచేసి విద్రధి యను(నాభి) వ్రణమును మాన్పి, విరేచనముగావించి సమస్త వాతములు, విషదోషములు హరించి, అగ్ని మాంద్యము నడంచి, వీర్యపుష్టిం గల్గించు ననియు, ఉబ్బురోగము, జలోదరము, గుల్మము, మూలవ్యాధి, వాతదోషము, శ్వాసకాసలు, శ్లేష్మముల, వీనిని నివారించునని చెప్పఁబడినది.

పసిబాలుర కిది చక్కఁగ పనిచేయును. (సన్నరాష్ట్రము లేక సన్నదుంపరాష్ట్రము చూ.)

దుఃఖములుః రెండు విధములు— ౧. ఆధి— ఇది మనస్సునకుఁ గల్గెడిదుఃఖము, విచారము, కించ, మనోవ్యాకులము మొదలగు బాధలు.

౨. వ్యాధి— ఇది శరీరమునకుఁ గల్గెడి బాధ, రోగములు, నొప్పులు మొదలగు శరీర పీడనములు, వీట్లవలన సంభవించెడి దుఃఖము. మోహాసంతసదుఃఖములు చూడుఁడు.

దుఃఖ మేవ సర్వం వివేకినః— వివేకము పూర్తిగాఁ గలవానికి జగమంతయు వేదనల(దుఃఖ) మయముగనే తోఁచుననిభావము.

దుక్కిటెద్దు దేశాంతరమేగినట్లు— ఆంధ్రలోకోక్తి.

దుగ్ధగంగానది—దీనిని ధవళీ లేక ధవళీగంగయనుచున్నారు. అరుణోదదేశము(నాగ్వాల్యాంస్థానరాజ్యము). మందాకిని(లేక మందాకిన్న) యొక్క శాఖానది(Tributory.)

దుగ్ధసాగర (దూద్సాగర్) జలపాతము— M. S. M. చిన్నరైల్వే కేసిల్ రాక్, కొల్లెమ్ స్టేషనులనడుమ ఈ సుప్రసిద్ధ జలపాతము కలదు. ఇంతలోసిరు పాలవలె తెల్లగి నుండున ట్లగుపడుట నీపేరియ్యేను. పడమటి కనుమల పాదముకడ (బొంబాయిరాజ్యము, పోర్చుగీజు రాజ్యముల హద్దున నున్నది. అరణ్య మధ్యమున సీమ యంతయు జలపాతములు పెక్కు కలవు. అం దీదుగ్ధసాగరము చాల పెద్దది. మిక్కిలి యెత్తునుండి పడును. ఈ పాతమున నినుపదాటల పర్వతశిఖరముల దూరము బయటఁబడుచు పరుగిడుచుటి నడుమ నొక (దుగ్ధసాగరపు) గండియ దాటుట కొక యెత్తైన వంతెనపైనుండియే పోవును. వర్షాకాలమున దాజలపాత జలకణములు వంతెనపై బడుచు దానిం దడపుచుండు నట.

దున్న నక్కరలేకుండా ఊడ్చితే కొయ్య నక్కరలేకుండా పండుతుంది చేను. ఆంధ్రలోకోక్తి.

దున్నపోతు ఈనినదంటే దూడను కుడిపితిరా! అన్నాడట—ఆంధ్రలోకోక్తి.

దున్నపోతు చేలోపడినట్లు— ఆంధ్రలోకోక్తి.

దున్నపోతుపై వర్షించినట్లు—ఆంధ్రలోకోక్తి.

దున్నుతఱి దూడలలోఁజేరి మేపుతఱి ఆవులలోను జేరునట్లు— ఆంధ్రలోకోక్తి.

దున్నే రోజులలో దేశములవెంటఁ బోయి కోసేరోజులలో కొడవలిపట్టుకు సిద్ధమైనట్లు—ఆంధ్రలోకోక్తి.

దుష్ప్రభోజనము — ఆంధ్రభాషా [illegible] ఎములు. [illegible] జనము [illegible] పస్తుపడియుండు [illegible] ల్పుట కీడు [illegible] వాడు చుండును.

[illegible] జనము [illegible] ముఖ్యభిప్రాయము. [illegible] లఘుసములు చేయు. అల్ప [illegible] జనము మానుటయు దుష్ప్రభోజనము.

దుమ్ముగూడెము (తూర్పు గోదావరీ మండలము) దుమ్ముగా [illegible] అనుపేరుగల కొండదొర పొకఁడు ఇప్పటి నైజాంరాజ్యము లోని భద్రపురమునుండి గోదావరీ నదీతీరమందున్న భద్రాచలముదనుక నున్న ప్రదేశ మేలుచుండు వాఁడు. ఇప్పటిదుమ్ముగూడెము (తొల్లింటిదుమ్ముగూడె) మూరిని నివాసస్థలము యుండి యూరిని పేరనే నిర్మింపంబడినది. ఈతని రాజ్యమును తెనుకాకతీయ(త్రిలింగ) రాజ్యమునకుఁ గెల్చుకొనుట రుద్రదేవమహారాజు నొనర్చెనని చెప్పంబడినది. (త్రిలింగ కాకతీయసామ్రాజ్యముచూ.)

దుయ్యిచెట్టు (దూసరిచెట్టు)—లా. Cocculus Villosus. సం.శీతిచాణి,శితివని, సునిషణ్ణకి. దీని ఆకురసము సీసాలోఁ బోసిన గట్టిపడును. దానిం బంచదారగల్పి లోని కిచ్చుచుండిన శగరోగపుబాధలు నివృత్తిగల్గును. దీని వేరు,రసము,కషాయము, చూర్ణము, చలవజేసి విరేచనముకల్గించి చిత్తభ్రమను వెంటనే నివా

రుచి చెమటపట్టించును. శోషవాతము, పైత్య రోగము, మూత్రకృచ్ఛ్రము, మేహదోషము, రక్తదోషము, శ్లేష్మదోషముల నడంచి దేహపుష్టి నిచ్చునని చెప్పబడినది.

దురిమిడి (తీగదురిమిడి) — దీనిం గూర్చి యాతిగా దెలియదు. కడుపులోని బల్లలు, మేహజ్వరములు, శీతజ్వరముల నడంచు నని చెప్పబడినది.

దురీకణతాళము — తాళములు చూ.

దుర్గములు (కోటలు). నాల్గువిధములు. దుర్గమున వారి నశక్యమగున దని యర్థము. వైరులగు రాజులు ప్రవేశింప శక్యముగాని స్థానము. రాజులు నివసించు రక్షిత స్థానము.

౧ పర్వతములమధ్యప్రదేశము-పర్వతములు శత్రువు లెక్కుట కష్టముగ నుండెడిని.

౨ వనమధ్యప్రదేశము.

౩ జలమధ్యప్రదేశము.

౪ ప్రాకారముగ నుండు బలవత్తరమగు కోటగోడలు బురుజుల మధ్యప్రదేశము.

దుర్గలు ౯ (నవదుర్గలు. దుర్గఅనగా శక్తి) - కాశీఖండమున దుర్గాసురు నోడించి (పార్వతి) యాతిండు దీనుండై మొరలిడంగనిశించి ప్రసన్నయై ప్రార్థనమేరి కాతని పేరు తా వహించె నని చెప్పబడినది. మార్కండేయ పురాణమున నవదుర్గలు పేర్కొనబడినవి.

౧ శైలపుత్రీదుర్గ, ౨ బ్రహ్మచారిణీదుర్గ, ౩ చన్ద్రఘంటాదుర్గ, ౪ కూష్మాండదుర్గ, ౫ స్కందమాతృదుర్గ, ౬ కాత్యాయనీదుర్గ, ౭ కాళరాత్రీదుర్గ, ౮ అతిభైరవీదుర్గ, ౯ సర్వసిద్ధిదుర్గ.

శ్లో॥ ప్రథమా శైలపుత్రీతి ద్వితీయా బ్రహ్మచారిణీ
తృతీయా చన్ద్రఘంటేతి కూశ్మాణ్డేతిచతుర్థికీ
పంచమా స్కన్దమాతేతి షష్ఠా కాత్యాయనేతి చ।
సప్తమా కాలరాత్రీ చ। అష్టమా చాతిభైరవీ నవమా సర్వసిద్ధిశ్చాత్।
నవదుర్గాప్రకీర్తితా॥ (మార్కండేయపురాణే)

దుర్గాత్రయము — ఆయుర్వేద వైద్యశాస్త్రమున నల్లనుగంధి, నీలిచెట్టు, కోయిలదింతెనలకు పేరు.

దుర్గానది — గుజరాతు దేశమున సబర్మతీ నదియందు చేరుకొను నది. దీనింగూర్చిన ప్రశంస పద్మపురాణము. ఉత్తర. ౬౦ యందును, బ్రహ్మాండపురాణము ౪౦ యందునను గలదు.

దుర్గాష్టమి — మహాష్టమి చూడుడు.

దుర్జయపురము — మహాభారతము,వనపర్వము ౯౬ యందు నీలకంఠ వ్యాఖ్యయందు మణిమతీపురమున కీపేరు కలదని వాడంబడినది.

దుర్జయలింగము (డార్జిలింగు) — హిమవన్నగముపైనున్న డార్జిలింగను సమశీతోష్ణప్రదేశమునం గల దేవస్థానమునందలి శివలింగము. ఈ దేవస్థానమువలన నీతావునకును దుర్జయలింగక్షేత్ర మని పేరు కల్గి నానాటి కాంగ్లవికారరూపమై డార్జిలింగాయెను. ఇంకను నిచటి (అబ్జర్వేటరీహిల్) అనంబడుతావునం గల యొకగుహకును నదేపేరు గలదు. దానిని కొందఱు నిర్జ (పసుగు, లేక ఇంద్రుని వజ్రచక్రమును బంధించుకీల)వలనం గల్గిన గుహగా నన్వయించు చున్నారు.

దుర్జయవంశనృపతులు — దుర్జయమహారాజు హైహయవంశ క్షత్రియుండు. కొందఱు సూర్యవంశస్థుం డందురు. త్రిలింగసామ్రాజ్యమేలిన కాకతీయచక్రవర్తులు దుర్జయసంతతి

వారని దుర్దమ దేవికాలమునందు పుట్టిన మాల్గాపుర శాసనమునఁ గలదు. ఖాజీపేట శాసనమున "దుర్జయకులాబ్ధిచంద్ర స్సత్యాధీశ స్సకల జేత నరేంద్రః" అనియు "కాకతీ పోలనృపః" అనియు నున్నది. పరిశీలకులు దుర్జయసంతతి వారిలోఁ గొందఱు శూద్రులైరనెదరు.

దుర్జయుఁడు— దనువు పుత్త్రుఁడు.

దుర్దమనుఁడు— పాండవసంతతిక్షత్త్రియుఁడు. తండ్రి రెండవ శతానీకుఁడు. పితామహుఁడు సుదాసుఁడు. పుత్త్రుఁడు మహానసుఁడు.

దుర్దముఁడు— అత్రిసంతతి చంద్రవంశక్షత్త్రియుఁడు. (గాంధారభూపతి) తండ్రి ధృతుఁడు. పుత్త్రుఁడు ప్రచేతస్సు. మఱియు యదువంశక్షత్త్రియుఁ డగు భద్రసేనుని పుత్త్రునకును ఈ పేరుకలదు.

దుర్దిన గోత్రము – పైంగహావ్య లేక యాస్క–గణము చూడుఁడు.

దుర్నమ దుర్నామకములు (దుర్నామ్నా)- ఆయుర్వేద వైద్యశాస్త్రము మూలశంకవ్యాధికి పేరులు.

దుర్నామ్నా వ్యాధి—ఆయుర్వేద వైద్యశాస్త్రమున మూలశంకవ్యాధికి పేరు.

దుర్భిక్షమల్పంస్మరణంచరాయుః క్షామము కొంచెముకాలమె యుండినను చాలా కాలమువఱకు జనులు దానిని స్మరింతురని భావము. ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి.

దుర్మదుఁడు— వసుదేవుని కుమారుల ఇర్వురి పేరు గలవా రుండిరఁట.

దుర్మార్గవిద్యకు తండ్రి. తల్లి. గురువు అక్కఱలేదు గాని గురువుగా రుంటే చాలును—ఆంధ్రలోకోక్తి.

దుర్మార్గునకుపకారము తలంచుట కూడ అపాయకరమే!—ఆంధ్రలోకోక్తి.

దులాభగోత్రము-ఆత్రేయగణము చూ.

దువ్వెన్నచెట్టు (తుత్తురిబెండ, లేక ముద్రబెండచెట్టు)-లా. Malya Rotandifolia అనియు Sida mauritian ఆంగ్ల Mallow tree. (నేలతుత్తురబెండ Ground Mallow ఇది నేల పాఁకును.) దీనికి తుత్తురబెండ, తుత్తురచెట్టు, ముద్రబెండచెట్టు, దువ్వెనచెట్టు అని పేర్లు కలవు. ఆకులందు మేహశాంతి, పిత్తశాంతి, వీర్యవృద్ధి, దేహపుష్టిం గల్గించు గుణము కలదనియు, మూలములను వడగించి శుద్ధపఱచునదనియు, [illegible] పుష్పమును [illegible] కలదనియు, [illegible] వేడిమి [illegible] బలము కలుగుననియుఁ జెప్పఁబడెను.

మఱియు నేలతుత్తురబెండ [illegible] జేయు ననియు, సమూలముగ [illegible] [illegible] గల్గు, [illegible] సకలధాతువులను [illegible] [illegible] బడెను.

దుశ్చరితకుదుఃఖమేకఠభాగము – ఆంధ్రలోకోక్తి.

దుష్టం కమపి లోకే- [illegible]సనిర్దోషం నసిర్గుణం [illegible] సంస్కృతభాష [illegible] లోకోక్తి. ఈలోకము [illegible] గుణము, దోషము కలిసియే యుండును గాని కేవల దోషపదార్థములు, కేవల గుణములు [illegible] ములు నుండవని భావము.

దుష్టచతుష్టయము- భారతప్రసిద్ధము దుర్యోధనుఁడు, శకుని, కర్ణుఁడు, దుశ్శాసనుఁడు దుష్టచతుష్టయ మనంబడిరి

దుష్టునకు దూరము తొలఁగవలసినదే—ఆంధ్రలోకోక్తి.

దుష్టుపు (చెట్టు) తీఁగె పాదు - లా. Odina wodier సం. యుగ్మపర్ణా కొండదులు కింశుక, కింభ యని వాడియున్నారు. దీనిని ఒడిశె చెట్టని కొండదులున, తెలుమోదుగ చెట్టని కొండదులును వాడుకయుం గలదు. పాలుగల్గి యుండు తీఁగ. దీనియౌషధోపయోగము మెండు. స్వేచ్ఛాకాదిపసరము నివారించుశక్తి దీనికిం గలదని చెప్పఁబడినది. దీనివేరు గంధమునందు నేఁడిచేసి, గాఢవిరేచనముఁ గల్గించి, పక్షవాత సిద్ధవ్యాధుల నివారించు ననియు, దుష్టవ్రణములు, గాయములు, మాన్పు ననియుఁ జెప్పఁబడినది.

సంధికయు ఉబ్బు, ఉబ్బసపుదగ్గు, క్రిమి, చలి జ్వరములు, పాండువు, యోనిరోగాల, పచ్చస జ్వరము మొ॥ నివారణమగును. వంధ్యలకు తెగారీకగా దీనిని లోనికిచ్చి, పథ్యము చేయించిన సంతానవంతులగుదురని చెప్పఁబడినది.

దుష్యంతుఁడు (మహారాజు)- అత్రి, సంభద, పురాణ సంజాత క్షత్రియుఁడు. తండ్రి సుమతి (ఈలినుఁడు). తల్లి రథంతరాదేవి. భార్య శకుంతల. ఈమె విశ్వామిత్రునకు మేనక యందు జనించి, కణ్వమహర్షిచే పెంపఁబడినది. కుమారుఁడు భరతుఁడు.

దుస్స్పర్శాపంచకము - ఆయుర్వేద వైద్యశాస్త్రమున సాదా, దూలగొండి, ఎఱ్ఱ దూలగొండి, దూలగోవిల, పాటల, సీతామ్మవారి తీఁగలు, వాకుడు, వీనియన్నింటికి పేరు.

దుస్స్వప్నములు—

౧ తలపై నెదుగు మొలకలు, తీఁగలు, పొదలు, మొలిచినటుల.

౨ తనపై పక్షులు వాలినటుల.

౩ తల గొరిగించుకొని పరుగిడినటుల.

౪ రాబందులు, గుడ్లగూబలు, కుక్కలు, కాకులు తన్నుఁ జుట్టుకొనునటుల.

౫ రాక్షసులు, పిశాచములు, ప్రేతములు, భయంకరమగు స్త్రీలు, తన్ను చుట్టుకొనుట, తరుముట, అరణ్యము, గోతులు, మున్నగువాటిలో బడఁద్రోయు నటుల.

౬ చవుటినేలలోగాని, బురదలో, స్మశానములో బూడిదలోఁ గాని తాఁ బడినటుల.

౭ ముళ్లకంపు, గొంపి, చీఁకటిలోబడినటుల.

౮ ప్రవాహములోఁబడి కొట్టుకొని పోవు చున్నటుల.

౯ నూనె, ఆముదము, త్రాచికొన్నటుల.

౧౦ వమనము, విరేచనము లైనటుల.

౧౧ తేగిపోవులాడు చున్నటుల.

౧౨ కట్టఁబడినటుల.

౧౩ చెప్పులు పోయినటుల.

౧౪ బంధింపఁబడినటుల.

౧౫ ఓడిపోయినటుల.

౧౬ దుమ్ము, దుమ్ములు, పళ్లు పైఁ బడి నటుల.

౧౭ భయపడినటుల.

౧౮ సూర్యచంద్రనక్షత్రములు, దేవతలు, దీపములు, నేత్రములు ఊడి క్రింద పడినటుల.

౧౯ కొండ బ్రద్దలగునటుల.

౨౦ ఎఱ్ఱనిపూవులు, ఎఱ్ఱభూమి, గుహ, పాడుస్థలము వీటిలో కేగినటుల.

౨౧ దిగంబరుఁ డైనటుల.

౨౨ దక్షిణదిశగాఁ బరుగెత్తినటుల.

౨౩ కోఁతితో సహవాసము.

౨౪ భయంకరులం జూచినటుల.

౨౫ భయంకరులగువారు తనను బంధించుట, వెంటదరుముట, రాళ్ళురువ్వుట, మొదలగునవి చేయుచున్నటుల.

౨౬ ఎఱ్ఱనివస్త్రమాల్యచందనాదులు ధరించినస్త్రీ పాటవిన్నటుల, ఆమెతో సంభాషించుచున్నటుల.

౨౭ తాను మలినవస్త్రమును, ఎఱ్ఱని, నల్లని వస్త్రములు ధరించినటుల.

౨౮ గోతిలోఁబడుట, ద్వారము తాళము వేయఁబడినటుల.

౨౯ వెండ్రుకలు రాలిపోయినటుల, [illegible]ము లూడినటుల.

3౦ ఎఱ్ఱ- ఎనుబోతులు, అడవిమృగములు, కుక్కలు, పాములు, కోఁతులు, నక్కలు తనను తఱుముకొని వచ్చుచున్నటుల.

3౧ మలినస్త్రీ, కృష్ణవస్త్రస్త్రీ, తన [illegible] మొనర్చినటుల.

3౨ జలాగ్నులలో మునుఁగు, పాతాళము లోను, నూతిలోను బడినటుల.

33 [illegible] దిన్నములు, [illegible], వికలాంగులు, మన్నుగల నెక్కినవాఁడు, [illegible] నెక్కినవాఁడు, గాడిద నెక్కినవాఁడు [illegible] నటుల.

3౪ కుక్క- కఱచుట, [illegible], నేత్రముల మూసికొనుట, దీపమారుట, [illegible] నువ్వులు [illegible], [illegible] జూచుట.

ఇవి దుస్స్వప్నములు. [illegible] మార్కండేయపురాణమునను ఇట్లనే చెప్పఁబడినది. వరాహమిహిరాచార్యుని [illegible] మీఁదను, లేడిమీఁదను స్వారిచేయు చున్నటుల కలగనుట మరణము [illegible] టం వెలువుటయె యనియు, ఒంటెపై నెక్కుట రోగసూచకమనియు, ఏనుఁగపై నెక్కుట కుటుంబవృద్ధి యనియుం జెప్పఁబడినది. పారాశరమతమున తనపై సన్న్యాసులకుం గోపమున్నటులను, మృగ, పశు, పక్ష్యాదుల మైథునమును, స్వప్నమున [illegible] కలుగుట, తనకు [illegible] కలుగుట, తాను [illegible], [illegible] గోయుట, స్వప్నమున [illegible] చెప్పను.

[illegible] స్వప్నమున [illegible] దేవతా [illegible], భూమి [illegible], [illegible], మోహిని, [illegible] ఇవి [illegible] నున్నటులను.

దూడ కుడిచినట్లు, దుత్తలోఁ బడి నట్లు—([illegible]). [illegible]

దూడ కుడువనగాని ఆవు చేఁపదు ([illegible]) [illegible].

దూడలేనిపాఁడి దుఃఖపుపాఁడి— [illegible]

దూతలక్షణపరీక్ష— [illegible]

[illegible]

నిరీక్షించుచున్నైనను వర్షముంగూర్చిప్రశ్నించుట వర్షముకురియుసూచకమనియు,

౫. ముసుగు కొంచెము గల్గి కొంచెము తెల్లబియ్యముగాఁ గడపదాటుచు మొదకదలునటుల వర్షముంగూర్చి యడిగిన వర్షించు ననియు,

౬. వర్షముం గూర్చి యొకఁడు ప్రశ్నించుగాలి వేరొకఁడెవ్వండైనను కుండలోని నీటిని జల్లుచుండినను, వడిగుడ్డ పిండుచుండినను వర్షసూచకములనియు,

౭. పోకచెక్క- ఆకులు, పప్పులు, గంధము, తాంబూలపుష్పములు, కాయలు, మాంసఖండము, పూవులు, పండ్లు, హస్తమునం దుండుతటి వర్షముంగూర్చి ప్రశ్నించిన వర్షము కల్గుననియు, గాజుసూదిరి దేవాంతరముల కేగినవారింగూర్చి ప్రశ్నించిన వారు తిప్పక వత్తురనియు,

౮. వర్షప్రశ్న నడుగుటకు దక్షిణదిశనుండి నైరృతిదిక్కు- నుండి ఆగ్నేయదిశనుండి యేతెంచుచు నడుగుట శుభసూచకమనియు, సత్తాటి మనస్సున చూచినతుండై మోము వెలవెలబాఱునాడైనను దోషము పరిహారమై తప్పక వర్షించు ననియు,

౯. చెరువులో నీటియందు, ఏటిలోని నీటి యందు, నిలిచి వర్షప్రశ్న మొనర్చిన గొప్ప వానలును, చిన్నకాల్వ, నూతికడ, నిలిచి వర్షప్రశ్న మొనర్చినస్వల్పవర్షములును, నీటిచెలమ, ముఱికికాల్వ, పద్మచెట్లు, పాలుంపెడిచెట్లు, ఎండిపోయిన ఒలదారులు వీట్లకడ వర్షప్రశ్న మొనర్చిన నతిస్వల్పముగు వర్షము కురియు ననియు,

౧౦. వర్షప్రశ్నకాలమున ఏనుఁగు తుండముతో నీళ్లు పైకిజల్లినను, ఎవ్వరేని దాహము త్రావినను, క్షీరాన్న మగుపడినను, బురద తినవైప్రత్తుల్లినను, కప్పలఱచినను, సూర్యుఁడు పశ్చిమమున ప్రకాశించినను వర్షములుసమృద్ధిగ నుండు ననియు,

౧౧. ౧. చేపలవల్లగాని, ౨. అగ్నిహోత్రముగాని, ౩. పొట్టిగాని, ౪. వాడిపోయినలతగాని, ౫. కోరకంచు గాని, ౬. ఉప్పుగాని, ౭. కప్పెరగాని, ౮. బొగ్గులు గాని, (వీట్లయం దేదియైనను సరే) చేతంబట్టియున్నవారు వర్షప్రశ్న మొనరించుటయు, లేక ఇతరులు వర్షప్రశ్న యొనర్చుతటి వీటిం జేతం బట్టినవారు ముందుకు వచ్చి వినుచుండుచు నెదురగుట ఇవి దోషములు, అనావృష్టిఫలితముగఁ జెప్పఁబడ నలయు ననియు రెట్ట విజ్ఞాని తెలిపెను.

దూదేకులవారు— వీరు తఱచుగ మహమ్మదీయమతస్థులుగఁ గానంబడుచుందురు. వీరి ప్రధానస్థానము పెన్గొండ యని యందురు. అట వీరి కొకమసీదు కలదు. తొలుత ఆంధ్రులుగనుండి పదప నీమతస్వీకరణ మొనర్చినవారందురు. పఱుపులకు దూది నేకికుట్టుటన్నవృత్తిగాఁ గలవారు.

పారశీకదేశమునందు సీస్తానుసీమ నేలుచుండిన ఫఖుర్దీన్ భూపాలుఁడు కాలాంతరములచే రాజ్యభ్రష్టుండై ఫకీరై భక్తుండై తిరుచునాపల్లియందలి టబ్రీజీఆలమ్ అనుభక్తునకు శిష్యుఁడై గురునాజ్ఞమేర కొక దంతకాష్ఠమును పెన్గొండకడ నాటి, యది చిగుర్చ నట మశీదు గట్టె ననియు, నాతనిశిష్యులీ దూదేకులసాయబులనియుఁ జెప్పుదురు.

దూపదామర-దీనిని తెల్లతామరయనియు నందురు. ఇది యెంతమాత్రము తామరజాతుల లోనిది కాదు. లా. Vateria Malabarica or Indica ఆంగ్లో. White dammer దీని నింకను దూపదామర యనియు నందురు. దీని చమురు పైని రుద్దుటవలన మేహవాతనొప్పులు మొదలగు నొప్పులబాధలు నివారణ మగునం దురు. దీనింగూర్చి తెలియదు.

దూపాటిసీమ— బళ్లారిమండల ప్రాంతములోని దూపాడు గ్రామ పరిసర దేశము. ఈసీమలోని ద్రోణాదుల యనంబడు గ్రామ కాపురస్థుఁడు ఉల్లసాని పెద్దనామాత్యుఁడు.

దూబగుంట నారయకవి — ఆంధ్ర కవులలో పూర్వకవులందు పరిగణింపఁ బడిన వాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. మైత్రావరుణ గోత్రుఁడు. తండ్రిపేరు బ్రహ్మయ్య, తల్లి నాగమాంబ. దూబగుంటకరణము. క్రి.వె. ౧౪౭౦-౮౦ ప్రాంతమున నుండినవాఁడు.

రచించినది- ఇతఁడు పంచతంత్రి మాంధ్ర పద్యకావ్యముగ నొనర్చి, తిమ్మభూపతికుమారుఁడు బసవనృపాలున కంకితి మొనర్చెను. ఈ నృపాలురు సుప్రసిద్ధుఁడగు మాధవవర్మసంతతివారు. వీరు సూర్యవంశక్షత్రియులు. శ్రీరామసుతుఁడగు కుశునిసంతతి. ఈ తెగక్షత్రియులను త్తరహిందూస్థానమున కుషావా రాజులు లనియెదరు.

దూరదృష్టిసిద్ది— అంజనాద్యష్టసిద్ధులు చూడుఁడు.

దూరపుకొండలు నునుపు- దూరము నుండి పర్వతము నున్నగానున్న ట్లగపడునని భావము. కాని నిజముగ నట్లుండదు. ఆంధ్రలోకోక్తి.

దూరముఁ గొలుచుట—ధ్వని సెకెండునకు 1120 అడుగుల చొప్పున వ్యాపించుచుండు నని అంద ఱెఱింగినధర్మమె. ఈలెక్కమేర కొకమైలు దూరమును (అనఁగా 1760 గజములను) ఇంచుక యెక్కువగా నాల్గుమ్ము ప్పాతిక సెకెండ్లలో దాఁటఁగల్గును. ఇటులనే మెఱపుంగాంచి ఉఱుముధ్వనిని, తుపాకిపొగం గాంచి దానిధ్వనిని లెక్కింపఁ వీలగుచున్నది. గొప్పగొప్ప నదులయం దోడలలో చీఁకటి రాత్రులందు నడుచువారు, నీటిం గఱ్ఱతోఁ గొట్టి ధ్వనిం గల్గించి తీరమునుండి తిరిగివచ్చు దానిప్రతిధ్వని కగుకాలము గడియారమున నెఱిఁగి, తీర మింతదూరమున్న దని తెలుపఁగల్గుచున్నారు.

దూరశ్రవణసిద్ధి-- అంజనాద్యష్టసిద్ధులు చూడుఁడు.

దూరస్థవనస్పతిన్యాయము— వనస్పతి యను వృక్షమున కర్థము. వనుసగ నాటఁబడినచెట్లను దూరమునుండి చూచిన నన్నియు నొకటి వెనుక- నొకటి యుంట నొకే వృక్షముగఁ గాన్పించును. దగ్గఱకుం జనిన వేర్వేఱుగఁ గాన్పించును. దూరముగనుంట మఱుగుపడుటం జెల్పున్యాయము.

దూరస్థాః పర్వతా రమ్యాః సమీపస్థాస్తు బర్బరాః— పర్వతములు దూరమునకు రమ్యమై (నున్నగా నున్నట్లు) గన్పించుననియు, సమీపమున కెక్కువ తక్కువలు ద్యోతక మగుననియు భావము. ఇది సంస్కృత భాషయందలి లోకోక్తి.

దూర్వాసమహర్షి—తండ్రిఅత్రిమహర్షి. తల్లి అనసూయ. సోదరులు దత్తాత్రేయచంద్రులు. భార్య కన్దళి. (ఈమె ఔర్వునికుమార్తె). అత్రి అనసూయల కితఁడు రుద్రాంశమున జనించినవాఁడు. ఇది బ్రహ్మపురాణప్రసిద్ధము. ఈతఁడును, భార్యయుఁ గూడ ముక్కోపము గలవారే. ఈతనివలన శాపమంది బాధలంబడి యిడుములం గుడిచినవారి కథలకు మేర లేదు. కందళివలన కదళిజాతి యేర్పడె నఁట. (అత్రిమహర్షి చూడుఁడు.)

దూర్వాసమహర్షి ఆశ్రమము— అంగదేశము చూడుఁడు.

దూర్వాక్షి — వసుదేవుని సోదరుఁడగు

వృకునిభార్య. యదువంశ క్షత్రియస్త్రీ.

దూలగొండి చెట్టు— దూలగొండిచెట్టు కాయలపై నూగు గలిగియుండును. అది శరీరమునకుం దగిలిన గుచ్చుకొని జిలజిలం గల్గించి దురదం బాధంబు గూడ దీని కీపేరు గల్గెను. ఇది పెద్దదూలగొండి యనియు, చిన్నదూల గొండి యనియు రెండు భేదములు గలది. పెద్దది తీగెగా బ్రాకును. చిన్నది యట్లు గాక మొక్కవలె నుండు చిన్నచెట్టు. మఱియు నిది రేగటినేలలలో ఎక్కువగం గానవచ్చుచుండుం గాన రేగటిదూలగొండి యనుపేరం బరంగెను. నూగుబాధయు గుణములను నించుమించు రెంటికిని సమానమే. తప్పుగా కొందఱు రేవటిదూలగొండి యని చిన్నదూలగొండిపేరు వాడెదరు.

పెద్దదూలగొండి— లా. Dolichos Pruiana అనియు, Mucuna Pruiana అనియుం జెరులు. ఇం. Lowhage అనియు, Forget-me-not. సం. ఆత్మగుప్తా, కపికచ్ఛు, కపికచ్ఛురా, శూకశింబా, శూకశింబి, శూకశింబీ, శూకశింబికా, శూకా. దీనిని దూలగోవెల యనియు ఎల్లియదుంగులచె ట్టనియుం గూడ వాడుచుండుట గలదు.

పెద్దదూలగొండివేరు రసము, లేక కషాయము తేనెం గల్పి యిచ్చిన విషూచి నివారించు ననియు, దేహబలము నభివృద్ధి పఱచు ననియు, పక్షవాతమున మూతి వంకరగుట మొదలగు బాధలు మానుననియు, నరములం బలపఱచుననియు, సన్నిపాతము నివారణమగు ననియు, పైనపూసిన (వేరుగంధ మైనను సరే) ఉబ్బురోగము నివారణమగుననియు, మూత్రము జారీచేయు ననియు, సుఖవ్యాధులవలన చెడిన శరీరతత్త్వము బాగుచేసి మూత్రబద్ధము మాన్పు ననియు, జ్వరము, గజ్జి, చిడుము నివారణమగు ననియు, బోదకాలురోగము (దీనితైలమువలన సహా) మానుననియుం జెప్పంబడినది.

పెద్దదూలగొండి ఆకు కాడల రసము, లేక కషాయము అతిసారము, అండవృద్ధి, అండవాతము, దుష్టవ్రణములను నివారించు ననియు, పిత్తినపుగింజలు మదముం గల్గించి, వీర్యవృద్ధి జేసి స్త్రీల కుసుమరోగము నివారించుననియు, పైని అంటించిన తేలుకఱచినబాధతగ్గుననియు, దీనినూగుచూర్ణము లోని కిచ్చిన లోనికృములను ఏలికపాములను జంపుననియు, ఆనూగుతో పలాస్త్రుచేసి యంటించినచోట నెత్తుబడి పొక్కు ననియు, దీనిసమూలము నీడ నెండించి, దాని పొగ బుచ్చుకొనుచుండిన ఉబ్బసముదగ్గు, ఒగరుపు నిమ్మళించుననియుం జెప్పంబడినది.

చిన్న లేక రేగటిదూలగొండి-లా. Hedysarum Alhagi అనియు, Tragia Caunabina సం. యాస (ఎఱ్ఱరేగటిదూలగొండి), దురాలంభా (తెల్లరేగటి దూలగొండి.) ఇది ఎఱుపు తెలుపు భేదములం గల్గి రెండును తీరగ ప్రాకక నేలనె ప్రాకునవి. గుణము పెద్దదూలగొండికన్న కొంత తక్కువయుండురు. చెమటం బట్టించి జ్వరముం గట్టును.

దూషకములు (ధాన్యము)— ఇవి శాలిధాన్యభేదములలో నొకజాతి.

దూసరిచెట్టు— దుయ్యచెట్టు చూ.

దృఢనేమి— పూరుసంతతి. చంద్రవంశక్షత్రియుఁడు. సత్యధృతుని కుమారుఁడు.

దృఢపది—ఆయుర్వేద వైద్యశాస్త్రమున బదనికకు పేరు. దీనిని వదనికయనియు నందురు.

దృఢవ్రతుఁడు— అంగదేశాధీశుఁ డగు విజయుని కుమారుఁడు.

దృఢహానువు—బృహదిషునిసంతతి. సేనజితు కుమారుఁడు.

దృఢాశ్వుఁడు (దండాశ్వుఁడు) చంద్రాశ్వుఁడు చూడుఁడు.

దృఢాసనము— యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలో నొకటి. (ఆసనములు చూడుఁడు). ఎడమప్రక్క నొత్తిగిలి పరుండి, యెడమచేతిని మడిచి, యాచేయి తల క్రింద నుండునట్లును, అండముల కొత్తిడి తగులకుండు నట్లుంచి, కాళ్ళుచాఁచుకొని పరుండుట దృఢాసనము.

ఇటుల కొలఁదికాలము నిద్రించినను బడలిక తీరుననియు, స్వప్నములు నిలిచిపోయి గాఢనిద్ర పట్టుననియుఁ జెప్పఁబడినది. ఇటులనే కుడిప్రక్కగ పరుండుట అవాంతరభేదము.

దృశ్యుఁడు— ఋషి. తండ్రి అగస్త్య మహర్షి; తల్లి లోపాముద్ర.

దృష్టస్వప్నములు— స్వప్నశాస్త్రము చూడుఁడు.

దృష్టిదోషము— దిష్టిదోషము చూడుఁడు.

దృహ్యుఁడు— అత్రిసంతతి. చంద్రవంశ క్షత్రియుఁడు. తండ్రి యయాతి మహారాజు. పితామహుఁడు నహుషమహారాజు. కుమారుఁడు బభ్రువు.

దెంతకుల గోత్రము— దంతకుల చూ.

దేవకాంచనవృక్షము—లా. Bauhinia Acuminata అనియు, Bauhinia Variegata సం. కాంచన, కోవిదార, పాకారిః అనియందురు. ఇందు కాంచనః అన ఎఱ్ఱ దేవకాంచనమునకును, కాంచనారః, కాంచనాలః, అనిన తెల్ల దేవకాంచనమునకును, కోవిదారః అని యెఱ్ఱదేవ కాంచనమునకును, పాకారిః అని తెల్లదేవ కాంచనమునకును ప్రసిద్ధములుగ గ్రంథములందు వాడియున్నారు. ఇటుల చెట్టులో కేరీతిగ నుండియు.ఎఱ్ఱపువ్వులు, తెల్లపువ్వుల భేదముచే దేవకాంచనము ద్వివిధమైయున్నది. దీనినికాంచనవృక్ష మనుటయుం గలదు.

దీని పువ్వులు చలువజేసి, మలనిరోధము గల్పించి, కుసుమ, దగ్గు, రక్తపైత్యముల నివారించును. గాయపుపుండ్లను మాన్పును. దీనిచెక్క రసము, లేక చూర్ణము, లేక కషాయము గండమాల, గుదభ్రంశము మొదలగు గుదరోగములు (మూలవ్యాధి సహా) నివారించి, పైత్యరోగములు, వ్రణములు, సంగ్రహణి వీట్లపై చక్కఁగ పనిజేయును.

దేవకి గోత్రము—ఆయాస్య ఉపగణము చూడుఁడు.

దేవకిగోత్రము పౌలిధ్య ఉపగణము చూడుఁడు.

దేవకుఁడు— యదుసంతతి. చంద్రవంశ క్షత్రియుఁడు. ఉగ్రసేనుని సోదరుఁడు. కుమార్తె దేవకి.

దేవక్షేత్రుఁడు—అత్రి, చంద్ర, యాదవ క్షత్రియుఁడు. తండ్రి దేవమతి, లేక దేవరాతుఁడు. కుమారుఁడు కురుమశువు.

దేవగడము — దేవగడమునకు ధారాగడ మనియు, దేవగిరి యనియుం బేర్లుండెను. ఇప్పుడు నైజామురాజ్యములోని దౌలతాబాదనుపేరం బరగుచున్నది. ఇది ఆరావళిపర్వత శాఖలలో నొకటి. దీనిని గ్రీకులు తగరపుర మనిరి. ఈపేరు పురిముసటను, అటనేయున్న పర్వతమునకును, అన్వయించు చున్నది.

దీనింగూర్చినప్రశంసలు శివపురాణము, జ్ఞానసంహిత అధ్యా. ౫౮ నను, మహాభాగవతమునందును గలవు. ధానా, సతారా శాసనముల యందు వివరింపఁబడినతావు.

దేవచంద్రచెట్టు—దీనింగూర్చి యంతగఁ దెలియదు. దీనిచెక్క రసము లేక కషాయము

కఫదోషము, దురదలు, రక్తదోషము, శీతపైత్యముల డంచునందురు.

దేవజాతిగోత్రము — శండిలగణము చూడుఁడు.

దేవజిహ్వాగోత్రము ముద్గల ఉపగణము చూడుఁడు.

దేవతగోత్రము--అగస్త్య ఉపగణము చూడుఁడు.

దేవతలకు పంచాంగము చెప్పుట ఆంధ్రభాషా సాంప్రదాయార్థపదము. గడుసుతనపు ప్రవర్తనం గల్గి యొకరి సలహాలను పాటింపక తిరుగువారిని 'దేవతలకు పంచాంగము చెప్పనచ్చువా' రని మిశ్రమభావముగ వాడుచుందురు.

దేవతాగణములు—ఇవి తొమ్మిదగాను నవదేవతాగణము లనంబడుచున్నవి. ౧ ఆదిత్యగణము, ౨ విశ్వేదేవగణము, ౩ వసుగణము, ౪ తుషితగణము, ౫ భాస్వరగణము, ౬ అనిలగణము, ౭ మహారాజికగణము, ౮ సాధ్యగణము, ౯ రుద్రగణము నని యైయున్నవి. వీరందఱు దేవతలలోనివారే. ఈనవగణములను గూర్చి ఆయాతావులందుఁ గనసగును.

ఇంకను మతాంతరముగ దేవతాగణములు పదునెన్మి దనియు, ౧ అమరులు, ౨ సిద్ధులు, ౩ సాధ్యులు, ౪ గరుడులు, ౫ కిన్నరులు, ౬ కింపురుషులు, ౭ గంధర్వులు, ౮ యక్షులు, ౯ విద్యాధరులు, ౧౦ భూతగణము, ౧౧ పిశాచగణము, ౧౨ రుద్రగణము, ౧౩ నాగలోకవాసులగు ఉరగులు, ౧౪ మునిగణము, (మానేయులు) ౧౫ తుషితులు, ౧౬ దైత్యులు, ౧౭ భాస్వరులు, (దితిసంతతి) ౧౮ గుహ్యకులు వీరి నష్టాదశ దేవగణము లని కొందఱని యున్నారు.

దేవతానుస్మృతి — దశబౌద్ధానుస్మృతులు చూడుఁడు.

దేవతాపన గోత్రము—జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

దేవతారణ్యము—అరణ్యములు చూ.

దేవతావృక్షములు— పంచ దేవతా వృక్షములు- కల్పవృక్షము, పారిజాతము, మందారవృక్షము, హరిచందనము, సంతానము.

దేవతాళ వృక్షము (డావర్‌డంగి)- లా. Audropogon serratus. సం. ఆఖుపిషక, కర్కోటీ, జీమూతః, గరీ. దీనిని డావర్ డంగి యని వాడుదురు. దీనివేరు రస కషాయములు సర్పవిషము, విషప్రయోగజనిత రోగముల నివారించి, అగుచిదోషము, ఉబ్బు జాడ్యము, ఊపిరిగొట్టునొప్పి,జ్వరము,పాండువు, వమనములు, శ్వాసకాసల నివారించు నని చెప్పఁబడినది.

దేవదత్తము—అర్జునుని (పాండవమధ్యముని) శంఖమునకుఁ బేరు. దేవేంద్రునిచే నొసంగఁబడినది. (ధనుర్విద్య చూడుఁడు.)

దేవదత్తహన్తృహతన్యాయము— దేవదత్తుని జంపిన హంతకుని జంపుటకర్థము. ఈన్యాయమువలన హంతకుని జంపినను దేవదత్తుఁడు జీవించుట సంభవింప దనియు, నష్టపడియు పగదీర్చుకొనుటం దెల్పు ననియు భావము.

"ఉపసంజనిష్యమాణ నిమిత్తోఽప్యపవాద ఉపసంజాతనిమిత్త మప్యుత్సర్గం బాధతేతి" న్యాయము చూడుఁడు.

దేవదారుచెట్టు (దేవతరు) — లా. Pinus Deodara అనియు, Cedrus Deodara అనియు, Eryothroxylon Areblatum-ఇంగ్ల. Himalayan cedar

సం. దేవదారుః, మహాదారుః, సురాహ్వాః, సురాహ్వాయః, భద్రికరి. దేవదారునందు సరళదేవదా రని వేఱొక అధమపుజాతియుం గలదు. దానిని మహాదీర్ఘః అని సంస్కృతమున వాడుదురు.

దేవదారుచెట్లు హిమాలయమున నెత్తగు శీతలప్రదేశమున విస్తారముగ నడవులం దుండును. వీట్లను బల్లలుగఁ గోసి పెట్టెలుగఁ జేయుదురు. ఈ దేవదారుబల్లలు Packages చేయుట కుపయోగించుం గాన వీట్లకు పేకేజి బల్ల లని ప్రసిద్ధనామము గల్గెను. మఱియు వీటం బిగించుతీఁగమేకులకు పేకేజిమేకు లనియు ద్వికనామము లేర్పడియెను.

దేవదారుచెట్టునుండి తీసిన తైలమునకు Pinus Longifolia అనియు, సం. శ్రీవస. సరలసావ్రిన అనియు కొందఱందురు. కాని సరళదేవదారునకు సంస్కృతపుపేరులు సరలః, పీతదారు, పీతద్రుమః, పూతికాష్ఠః, ధూపవృక్షః, భద్రసారః అనిపేర్లుండుటయు, ఈ సరళదేవదారుచెట్టునబయలు వెడలు జిగురునకు సరళద్రవః, సరళనిర్యాసః అని పేర్లుండుటయు, నీసరళదేవదారుకఱ్ఱలనుండి తీసినచమురునకు సరలసావ్రిణః అని పేరును కల్గనోపు.

దేవదారుకఱ్ఱనూనె వేఁడిచేసి ప్రబలవాతములను, కుష్ఠరోగమును, వాపులు, పొక్కులు, దురదలను పైని రాసిన నివారింపఁజేయుననియు, చెవిలోఁబోసిన పోటు, కర్ణశూలలు, చెవికుఱుపులు నివారణ మగుననియు జెప్పఁబడినది.

దేవదారుఆకులు లేఁతవి చలవజేసి మేహశాంతి జేయుననియు, చెక్కకషాయము జ్వరము నివారించి నీరసము నడంచుననియు, ఆకురసము చెక్కరసము లేక కషాయములవలన ప్రదరమ నెడికుసుమరోగము, శీతపైత్యజ్వరము శ్లేష్మవాతము, ఆమదోషము, ప్రమేహము, విషదోషము లడంగుననియు, విదాహము కట్టుననియుం జెప్పఁబడినది.

దేవదారుపేరున భద్రదేవదా రనంబడు నొకమొక్క గల దద్దాని నాయుర్వేదవైద్యులు గారవించి శ్లేష్మవాతములను నివారించుటయం దసమానగుణము గలదిగఁ జెప్పుదురు. దీని గొడలికిం బూసిన నల్లబడు నందురు. దీనిని కాష్ఠదేవదా రనియు నందురంట. దీనికి సంస్కృతమున "భద్రకాష్ఠం" అనియెదరు.

దేవన గోత్రము — వశిష్ఠగణము చూడుఁడు.

దేవనాగరి లిపి (బ్రాహ్మీలిపి)—

భరతదేశపులిపులలో పెక్కులిపులుగ పేరొందిన లిపు లీదేవనాగిరినుండియే యేర్పడినవి. దీని కింకను బ్రాహ్మీలిపి యనియుం బేరు కలదు. భరతదేశపులిపులందు దేవనాగరి లేక బ్రాహ్మీలిపుల ప్రధమస్థానమే గాక ప్రధానస్థానము గూడ సీయఁదగియుండును. (లిపి, భరతదేశపు లిపులు చూడుఁడు.)

ఆదిని దేవనాగరి యని పేరొందిన పిదప బ్రాహ్మీలిపి యని పేరుపొందఁ గల్గెననుటకు సావకాశము లున్నను, నిర్ధారణ చేయుటకు స్పష్టముగు నిదర్శనములు లేవు గాని, అవిచ్ఛిన్నముగ నాదినుండియు వాడుకయం దుండి భేదాభిప్రాయములకు తా వొసంగక నిలిచియున్న పేరులు గాన వాటింగూర్చిన కథన మిట వివరించుటయె సమంజసము.

శ్రీచక్రము దేవనగర మని చెప్పంబడినది. (శ్రీచక్రము చూడుఁడు). అధర్వణవేదమం దది యటుల వర్ణింపం బడినది. ౧౦–౨–౩౧–౩౪ యందునను, ౫–౨౮–౧౧ నందునను, ౧౧–౪–౨౨ యందునను, తైత్తిరీయారణ్యకము, ౧–౨౭ యందునను శ్రీచక్ర దేవనగర

ప్రశంసలు కలవు.

ఇందు మూఁడు కోశములుండు నేత్రమును బ్రహ్మ (పరమేశ్వరి) జ్ఞాను లాత్మ యందు రనియు, ఈ యుపరాజుని హిరణ్మయనగరమున పరమేశ్వరునిశక్తి (యగు) శ్రీమత్త్రిపురసుం దరీదేవిగ త్రికోణాకారచక్ర సమె బిందు రూపధారిణియై సకలదేవతాపరివేష్టిత యై వసిం చుచున్న దనియు, పరమేశ్వరుండగు బ్రహ్మ మీదేవనగరమును శక్తికాముకుఁడై ప్రవేశించు ననియు పైఁజెప్పంబడిన గ్రంథములం దున్నది.

ఇట్టి దేవనగరపుభాష లిపి దేవనాగరి యన బరఁగెడి ననియు, దీనిని లోకమున కుపదేశించి యనుగ్రహించిన బ్రహ్మనుండి బ్రాహ్మీలిపి యనం బడెననియు తెలంపఁ బడుచున్నది. దీనినే సుప్ర సిద్ధ పరిశీలకులుగ పేరందిన శ్రీశ్యామశాస్త్రి గా రామోదించి యభిప్రాయ మిచ్చియున్నారు.

ప్రపంచస్వభావముగఁ గాలము గడచిన కొలఁది బ్రాహ్మీలిపి రూపములను మార్చుకొ నుటతో వేర్వేఱు నామములకుం గూడ నాస్పదం బగుచుండ దేవనాగరి యనుపేరిట్లే యుండ దానినుండి భరతదేశపు వేర్వేఱులిపులుదయింప నయ్యెను.

లోకస్వభావ మిదేయేమో యనునట్లు ఈ దేవనాగరి యనుపేరున కింతేయుపాయములు, కల తలు కలుగకపోలేదు. ఘూర్జరులందు నగరబ్రా హ్మణు లనుశాఖవారొకరు కలరు. వారిబ్రాహ్మీ లిపియందు కడవఁ మార్పుల నేమైనఁ జేసిరో లేదో కాని, దేవ శబ్దమును విడిచి నాగరలిపి తమవలన పరివర్తితమై పేరొందిన దని వాదుకను సాగించిరి.

మఱికొందఱు దేవశబ్దమును పాటింపకవిడిచి పల్లెటూళ్ళందు గాక నగరములం దిది ప్రచార ముంది యున్నలిపి గాన నాగరలిపి యైన దని వాదించిరి.

ఇంక కొందఱు దేవనాగర మన స్వర్గ మని యు, అది దేవతల కునికిప ట్టనియు, దానియం దాదినుండి వాడఁబడుచు వ్యాపించినభాషగాన దేవనాగరి యని వాదింప మొదలిడిరి. కాని యిక్కాలపు దేవనాగరి, నాగరి లిపుల కేభేదము గానరాదు.

అశోక చక్రవర్తి క్రీ. పూ. ౨౭౨-౨౩౧ కాలమున మగధరాజ్యమేలిన మౌర్య సంతతి వాఁడు. ఈతని రాజధాని పాటలీపుత్రము. ఈతనికాలపు బ్రాహ్మీలిపికి మౌర్యలిపియని పరి శీలకులు వాడుచున్నారు. ఇటులనే యేభూప తులకాలమున శాసనము వేయఁ బడినదో, వారిదుల లిపి కాభూపతిపేరున వాడుట పరిశీల కుల కభ్యాస మాయెను.

ఇట్టినామములు లెక్కించుటయు దుస్సాధ్యమే. ఇంకను శాసనములు దొరకినకొలఁది క్రొత్తక్రొత్త పేరులతో లిపులం జెప్పవలసి యుండుం గాన ఆ ప్రయత్న మింతటితో వదలి, అట్టిలిపులలో మౌర్యలిపి, గుప్తలిపి, బఙ్గాలలిపి, శకలిపి, సేన లిపి యనంబడునవి కొంతవఱకు ప్రాముఖ్యము గాంచినవని వివరించి ముందునకుం జనెదము గాక.

అశోకచక్రవర్తినాఁటికి "బ్రాహ్మీ,ఖరోష్టి" లిపులుభరతదేశమునందెక్కువప్రచారమునందెది యుండనోపు గానసే ఉత్తరమున హిమాలయ పర్వతపంక్తి మొదలు, దక్షిణమున మైసూరు ప్రాంతముదనుకను, తూర్పున బంగాళము మొ దలు పశ్చిమమున ఘూర్జరదేశముదనుకను, తన బౌద్ధధర్మశాసనములను వేయించిన అశోకమ హారాజు వాయవ్య (పశ్చిమోత్తర) దిశను ఖరోష్టి లిపితోను, తక్కినతావుల బ్రాహ్మీ లిపితోను శాసనములను వేయించెను. (ఖరోష్టి లిపిచూడుఁడు.) రెండులిపులు కలిసిన సంధిస్థా నము పంజాబుదేశమునందలి జలంధరుమం డలము. ఇచ్చటిలిపిఅరాన్పాలి(Ariano pali)

యనంబడును. (ఇరాన్పాలి లిపి చూడుఁడు.)

ఈసందర్భమున బ్రాహ్మిలిపి ఎడమనుండి కుడివైపునకు వ్రాయంబడు సవ్యలిపి యనియు, ఖరోష్ఠి లిపి కుడినుండి యెడమవైపునకు వ్రాయంబడు నపసవ్యలిపి యనియు నిది అరబ్బీ, పారశీ, ఉరుదులవలెనే కుడినుండి యెడమకు వ్రాయఁబడున దనియు నెఱుఁగ వలయును.

బ్రాహ్మిలిపియందు దొరకిన శాసనములలో నింతదనుక పురాతన మని చెప్పఁ దగినది పిప్రావా అనంబడు గ్రామముకడ నేపాళదేశపు సరిహద్దు ప్రాంతములందుఁ గలదు. అది యొక పాడుస్తూపమున బయల్పడినది. పాళీభాషలో బ్రాహ్మిలిపియందు అస్థులనుంచినయొక పాత్రపై నున్నది. "ఇయం సలిలనిధానే బుధసభగవతే సకియానాం సుకితిభతినాం సభగినికే సంసపుత దలనం" ఇది (ఇప్పటి లేక అశోకునినాఁటి పాలీభాష గాక) ప్రాంత పాలీభాష యైయుండును. "భగవంతుఁడైన బుద్ధుని (అనఁగా బుద్ధభగవానుని) ఈశరీర నిధానము (అస్థులు) ఆ భగవంతుని యన్నదమ్ములును, సపుత్రభగినీకులులు నగు శాక్యులచే నిర్మింపఁబడినది" అని దీని కర్థమగును గాన బుద్ధభగవానుని నిర్వాణానంతర మచిరకాలముననే వారి యనుచరు దా శాసనమును వేయించి యుందురనియు, అది క్రీ. ము. ఇంచుమించు ఐదువందల సంవత్సరములనాఁ డనియుం దెలుచున్నది. (భరతదేశపు లిపులు చూడుఁడు)

బ్రాహ్మిలిపినుండి భరతదేశపులిపు లనేకము లేర్పడుటయె గాక, భారతవర్షమున కనుద్వీపమనందగిన బ్రహ్మ (ఇప్పటి బర్మా) దేశపు లిపియు, సహేమ కొంతకాలము పిదప శ్యామ (ఇప్పటి సయాందేశపు) లిపియు, కాంభోజ (ఇప్పటి కాంబోడియ)లిపియు, యవద్వీప (ఇప్పటి జావా) లిపియు, జనించిన వని పరిశీలకులనుచున్నారు. ఇంకను గొందఱు ఫిలిప్పైను దీవుల లేయన్ లిపులు దీనిసంబంధము లేమో యని యనుమానించు చున్నారు. ఇది యింకను పరిశీలింపఁ దగియున్నది.

దేవనాగరి లిపి క్రీ. వె. ౧౧ శతాబ్దముదనుక మార్పులనంది యేరూపమున నిలచెనో ఆరూపముననే నేఁటికి నల్లి యున్నది. అనఁగా పిదప మార్పుల నందఁదగిన ప్రచారమునందు లేదనియు, ఇతర లిపుల భాషల చాటున తగ్గియున్న దనియుఁ దెలియ నగును.

దేవపట్టణము (విరావల్)— ఇప్పటి పేరు విరావల్. ఇట ప్రభాసతీర్థము కలదు. బొంబై రాజధాని.

దేవప్రయాగ— పంచప్రయాగలు చూ.

దేవభాగుఁడు — యదువంశ శూరుని తనయుఁడు. సోదరుఁడు వసుదేవుఁడు. కుమారుఁడు ఉద్ధవుఁడు.

దేవభాండార(పుర)ము (డియూ)— దీని నిప్పుడు గుజరాతు దేశమునందు డియూ అనుచున్నారు. పశ్చిమసముద్ర Arabian Sea తీరమున బొంబాయి రాష్ట్రమునకుఁ జెందిన ప్రాంతములనున్న ప్రదేశము.

క్రీ. వె. ఏడవ శతాబ్దమున జరథుష్ట్ర (మాజ్దా యాస్న) పారశీకులు తమ దేశమందు (పారశీక దేశమున) మహమ్మదీయుల ఒత్తిడి భరింపఁజాలక పెరిషియా దేశమునుండి వెడలి దేవభాండారపురమునకుం జేరి యట కొంత కాలము నసించి అటనుండి ఎన్మిదవ శతాబ్దము ప్రారంభమున సంజన్ ద్వీపమున నివాసముఁ జేయ వెడలి యక్కడ కుదిరిరి. అటనుండి బొంబై ప్రాంతములకు వ్యాపించిరి.

దేవభూతి— మగధదేశ మేలిన శృంగవంశ భూపతులలో కడపటి నృపతి. ఇతఁడు కను

సంగన్యసనుండై యుండ, నితనికడనున్న మంత్రి (శత్రుఘ్నుండను నామాంతరము గల వసు దేవుండు) అతనిం జంపి తాను రాజయ్యెను. కాన శృంగ వంశస్థపతులలో దేవభూతి కడపటివాండు.

దేవమతి—అత్రి పుత్రి యాదవక్షత్రి యుండు. తండ్రి సుఘోషుండు. కుమారుండు దేవక్షేత్రుండు.

దేవమతిగోత్రము— భరద్వాజ ఉప గణము చూడుండు.

దేవమానము కాలమానము — భూమి యొకసారి సూర్యునిం జుట్టివచ్చుట కొక సంవత్సరకాలము పట్టుననియు, అటులం జుట్టి వచ్చునపుడు తనకుతానే గిరగిరం దిరుగుచు నుతి యోగుచుండు ననియు, ఇట్లొకసారి తనకు దాం దిరుగుట కిరువదినాలుగు గంటలు లేక నఱువది గడియలు గల యొకదినము పట్టు ననియు నెఱింగినదే. ఈదినము మనుష్యులకు మనుష్యమానముచే నని యొఱుంగునది.

ఇట్టి మనుష్యమానపుదినములు చాంద్రి మానపునెలయందు రమారమి ముప్పది యుం డును. ఈ నెలలు సూర్యుండు మకరరాశిగతుం డగుటమొదిగ, కర్కాటకగతుం డగువఱకు నాఱు నెలలకాలము పట్టును. దీనిని ఉత్తరాయణ మందురు. ఇంక కర్కాటకగతుం డగుటాదిగా తిరుగ మకరరాశిగతుం డగువఱకు నగు నాఱు నెలలు దక్షిణాయన మందురు.

ఇట్లనుటవలన మకర, కుంభ, మీన, మేష, వృషభ, మిథునరాసులం గాననగు సూర్యుం డుత్తరాయణగతుం డై యుండుటనుగా నెఱుం గునది. ఇట్టితఱి భూమధ్యరేఖ కుత్తరముగా సూర్యుండు గాననగుచుండును. ఇంక కర్కా టక, సింహ, కన్యా, తులా, వృశ్చిక, ధనుస్సు రాసులందుం గాననగు సూర్యుండు దక్షిణాయన గతుం డైయుండుటనుగా నెఱుంగునది. ఇట్టితఱి భూమధ్యరేఖకు దక్షిణముగా సూర్యుండు గాననగుచుండును.

ఉత్తరాయణకాలము దేవతలకు (దేవ మానముచే) పగ లనియు, దక్షిణాయనకాలము రాత్రి యనియుం జెప్పంబడినది. ఇటుల మనుష్యమానముచే నుత్తరాయణ,దక్షిణాయన ములు గలసిన ఒకసంవత్సరకాలము దేవమా నముచే పగలు, రాత్రి కలసిన యొకదిన మని తేలుచున్నది. అనంగా మనుష్యమానపు సంవ త్సరము దేవమానపుదిన మనియు, మన ముప్పదిసంవత్సరముల కాలము దేవతల కొక మాసమనియు, మన మూండువందల యఱువది సంవత్సరములకాలము దేవతల కొక సంవత్సర మనియు, మన మహాయుగమగు ౪౩౨౦౦౦౦ సంవత్సరముల కాలము (కృతత్రేతాద్వాపర కలియుగములకాలముల సంవత్సరములు) దేవ మానముచే నొకయుగ మనియు (అనంగా దేవమానపుసంవత్సరములు ౧౨౦౦౦) తేలు చున్నది.

దేవమిత్రుండు-ఋషి. మాండూకేయుని శిష్యుండు.

దేవమీఢుండు- ఇక్ష్వాకు నిమి సంత సూర్యవంశ క్షత్రియుండు. తండ్రి కృత్తిరథుండు. పితామహుండు ప్రతీరథుండు లేక ప్రతీంధకుండు. కుమారుండు విజథుండు. మఱియు యదుసంతతి (చంద్రవంశము) యందు హృదికునిసుతునకును ఈ పేరు కలదు. ఇతనిపుత్రుండు శూరుండు. ఈ దేవమీఢుండు శ్రీకృష్ణునితండ్రియగు వసు దేవునకుం బితామహుండు.

దేవయాత గోత్రము--నిధ్రువగణము చూడుండు.

దేవయాని — శుక్రాచార్యుని పుత్రిక, చండామార్కుని సోదరి, యయాతిమహారాజు

భార్య. (భండామార్కుండు చూడుండు.)

దేవరక్షిత—వసుదేవునిభార్యలలో నొక రిత. దేవకుని కుమార్తె. దేవకి తోంబుట్టువు.

దేవరాతగోత్రము—జమదగ్నివత్స ఉపగణము చూడుండు.

దేవరాతగోత్రము—కుశికగణము చూ.

దేవరాతుండు—మరీచి, ఇక్ష్వాకుసంతతి సూర్యవంశక్షత్రియుండు. తండ్రి సుకేతుండు. పితామహుండు నందివర్ధన మహారాజు. కుమారుండు బృహద్రథుండు. మిథిల దేశాధీశుండు.

మఱియు యదువంశమున కరంభి లేక కరంభి యను వానికుతుండొకనికి దేవరాతుండనియె పేరు. ఇంకను శునశ్శేపుండనుఋషికిని దేవరాతుండనిపేరు. విశ్వామిత్రమహర్షిసంతతియందొక దేవరాతుండను ఋషి కలండు.

దేవరాష్ట్రము—మహారాష్ట్ర దేశము చూడుండు.

దేవర్షులు—ఋషులు చూ.

దేవలపురము—దీని నిప్పుడు పాట్టపురి మని వాడుచున్నారు. సింధుదేశమునందున్నది.

దేవలుండు- ఈపేరు గలవారు ముగ్గురు గానవచ్చుచున్నారు. అష్టవసువులలో నొకండగు ప్రత్యూషునికుమారుండు దేవలుండు. ఇతనికి క్షమావర్తుండు, మనస్వి యనునిర్వురు సుతులు.

మఱియు యదుసంతతియందు దశార్హుని జ్యేష్ఠపుత్రుండును ఆసంతతియందే దేవకునికుమారుండు (దేవకీదేవిసోదరుండును వసుదేవుని బావమఱంది, శ్రీకృష్ణుని మేనమామ) ను, దేవలుండను పేరుగలవారలే.

దేవ లేక దేవికానది — సరయు లేక రామగంగానది, ఉత్తరభాగమునకు కాళిందీ గంగ నదీసంగమముకడనుండి । కాళిందీనది (కుమాన్(కూర్మాచల)దేశమున) యని పేరు గల్గినటులనే గోమతీ సరయూ నదులనడుమగా ప్రవహించుచు ఇందుచేత దేవ లేక దేవికా నదీసంగమముకడనుండి సరయూనదికి దేవానది యనియుం జెప్పఁ గలదు. గండకీనదికే దేవానది యని పేరని కొందరనెదరు. గండకి,సరయు నది గంగలో సంగమించుతావునకు త్రివేణి యని యందురు. ఇదియే గజేంద్రమోక్షస్థలము. ఇప్పుడీ నదీప్రవాహము మాఱి సరయూనది గంగ సంగమించుట సిపాహ్రపురివద్దసింఘీ యను తావున నున్నది.

పంజాబునందు రావీనదిలో కలియు దేవానది యొకటి గలదు. మహాభారతము, వన పర్వము ౮౨ అధ్యా. ౧౦ దేవానదీప్రశంసయు, మత్స్యపురాణ ౧౧౩ అధ్యాయమున గల ప్రశంసయు,వామనపురాణము ౮౧ అధ్యాయమున గల ప్రశంసయు దీనికి సరిపోవుచున్నటులం దోంచెను.

అగ్నిపురాణము ౨౧౧ న దేవానది సౌవీరదేశముగుండఁ బ్రవహించునదిగఁ జెప్పఁబడినది. అల్బరూనీ పరిశోధకుండు సౌవీరదేశమిప్పటి ముల్తానుచుట్టుప్రక్కలదేశమని వ్రాసి యున్నాఁడు.

సౌవీరదేశమునకు సింధుసౌవీరమని వాడుక గలదు. ఇది సింధు సౌవీరాదిగాను కూడ వలెనొకే దేశము గాని వేఱుకావని కా. భగవాన్లాలు, ఇంద్రజీపరిశోధకుండు అనియున్నాఁడు. సౌవీర సింధునకుపైభాగముగ నుండనోపుననిపెక్కండ్ర యభిప్రాయము.

దేవానది మైనాక (ఇప్పటి శివాలిక్) పర్వతములందు జనించునని కాళికాపురాణ ౨౩-౧౩౭-౧౩౮ యందునను, మద్రదేశముగుండా ప్రవహించునని విష్ణుధర్మోత్తరపురాణ ౧-౧౬౭-౧౫ యందునను, మూలస్థానపురము (ఇప్పటి ముల్తాన్) దేవానదీతీరమని స్కాందపురాణ ప్రభాసఖండ ప్రభాసక్షేత్ర మాహాత్మ్య ౨౭౮

యందునను చెప్పఁబడినది. దీని నిప్పుడు డీగ్ నది యనుచున్నారు. వామనపురాణ ౮౪-౮౫ యందు దీనికి సరిపోవు ప్రశంస కలదు.

దేవవర్ధనుఁడు— యదుసంతతి చంద్ర వంశక్షత్రియుఁడు, దేవకునికుమారుఁడు.

దేవవ్రతుఁడు (భీష్ముఁడు)- భీష్ముఁడు చూడుఁడు.

దేవశవస గోత్రము— కామకాయన గణము చూడుఁడు.

దేవశ్రవసుఁడు— యదుసంతతి చంద్ర వంశక్షత్రియుఁడు. వసుదేవుని సోదరుఁడు.

దేవసావర్ణికమనువు —తెంప్రి ౧౧ ధర్మ సావర్ణికమనువుతుప్రిండగు విష్ణుసావర్ణి. కుమారుఁడు రాజసావర్ణి. ఈతనికి బుతుధాముఁడనువానికి యుండెను. ధృతిమంతి, అవ్యయ, తత్త్వదర్శి, నిరుత్సుక, సుత్రమా, సుతప, నిష్ప్రకంపస్విలు మహర్షిలు. శైత్రశుద్ధపాడ్యమి దేవసావర్ణికి మన్వాది.

దేవస్థాణుఁడు—బుషి. భ్రాతేయుద్ధా సంతతిము, ఇందరుబంధువులు నిహతులైరని యుధిష్ఠిరమహారాజు దుఃఖించుచుండ దేవస్థానుఁడొచ్చి హితోపదేశ మొనర్చునటులఁ జెప్పఁబడినది.

దేవస్థాన గోత్రము— విష్ణువృద్ధ ఉపగణము చూడుఁడు.

దేవస్థాని గోత్రము— భరద్వాజ ఉపగణము చూడుఁడు.

దేవసేన- అరిష్టనేమికుమార్తె. భర్త కుమారస్వామి. (షణ్ముఖుఁడు) ఈమెను కేశి యనుదానవుఁ డెత్తుకొనిపోవుచుండ నింద్రుఁడడ్డుపడి విడిపించెనని చెప్పఁబడినది. దేవసేన జ్యేష్ఠసోదరి దైత్యసేన.

దేవాగారి గోత్రము— భరద్వాజఉపగణము చూడుఁడు.

దేవాంగులు—వీ రాంధ్రులు. దేవాంగ మహర్షి సంతతివారనియు, దేవాంగమహర్షి శివ కుమారుఁడనియు. దేవతలకోర్కె మేరకు శివుఁడు లోకమున వస్త్రనిర్మాణమునకు దేవాంగర్షిని తనశరీరమునుండి సృష్టించె నని దేవాంగపురాణమునందు చెప్పంబడినది. కాననే యాపేరు కల్గెనందురు. ఆదిని వీరందఱు శివభక్తులగులింగ ధారులుగ నుండిరి. వీరి కిక్కాలమున జంగమ మహేశ్వరులు గురువులుగ నున్నారు. గురువుల వలెనె దేవాంగులును బసవాచార శైవమతస్థులుగ యజ్ఞోపవీతములం ధరింపక నుందురు. ఇటీవల వీరియందుఁ గొందరు యజ్ఞోపవీతధారులైరి. మఱియు దక్షిణసీమలందు కాపురము కుదిరినవారిలో కొందఱు వైష్ణవమతావలంబకులు కలరని తెలిసెడిని.

వీరి కులదేవత చౌడేశ్వరీదేవి. ఈ మహాదేవి మూలపీఠ మెచ్చటనో సరిగా తెలియదు, కాని, బళ్లారిమండలమునందలి హోసుపేట తాలూకాలోని, తొల్లింటి జీర్ణవిజయనగరపు పాడునం దొక జంగమమఠము (ఉద్దండవీరభద్రస్వామి దేవాలయమఠము) కడనే దానికిం జెందియున్నది. అందా చౌడేశ్వరీ విగ్రహము భూమియందు మున్గి శిరస్సు మాత్రము కన్పట్టుచుండునట్లున్నది. ఈ దేవికి వాహనము సింహమఁట.

ము న్నొకతఱి దేవాంగర్షికి వజ్రదంతుఁడనురాక్షససేనానితో కలహము గల్గినతఱి దేవాంగమహర్షిచే ప్రార్థితయై చౌడేశ్వరి యాతనికి విష్ణుచక్ర మాయుధముగ నొసంగెననియు, నాతం డద్దానితో వజ్రదంతుఁడు, ధూమ్రనేత్రుఁడు, ధూమ్రముఖుఁడు, చిత్రసేనుఁడు, జయధ్రు లను సేనాపతులను సేనాసహితముగ మడియించి, వారిశరీరధాతువులచే

వస్త్రములకు పసుపు,ఎఱుపు,ఆకుపచ్చ, నలుపు మొదలగు వర్ణము లిడెననియు చెప్పంబడినది. వీరు తమకు దేవబ్రాహ్మణు లని పేరు కల దనుచున్నారు.

వీరియందుఁగల గోత్రములంగూర్చి మాకు సరియగు పరికరములు లభింపలేదు. వీరివారగు శ్రీపాదకులులగు నాగాభరణం దాసుమయ్యగా రను ప్రముఖులు దేశికతుల్యులుగ గౌరవింపఁ బడుచుండువారి కొఱకతటె ముదునూరు రామలిం గంగారను విద్వాంసు లొక రొక బహిరంగ లేఖను వ్రాసియుండిరి. అది వారియందుఁగల భక్తితో వ్రాసిన ట్లగపడుచున్నది. అందు వీరి బిరుదులు వ్రాయఁబడినవి.

ముదునూరి రామలింగంగారిబహిరంగలేఖ–

దీని వ్రాతప్రతి యొక్కటి మాకు లభిం చుటంజేసి అందు వారు వివరంచిన ౧౦౩ గోత్రములు, అందుం గల ఇంటిపేరులును, వివరింప వీలయినది. ఆగోత్రములందు మాం డవ్యమునిగోత్రము నాల్గువిధములుగను శాండిల్య మునిగోత్రము నాల్గు భేదవిధములుగను గౌతమ మునిగోత్రము రెండుభేదములుగను కౌండిల్య ముని, గాలవ, దాల్భ్య, నారద, విశ్వామిత్ర, భరద్వాజ, వసిష్ఠ, ఆత్రేయ, జమదగ్ని, పారా శర్య గోత్రములు రెండేసి భేదములుగను ఇంటి పేరుతో వివరింపంబడి యున్నవి. ఇటుల ఒకే గోత్రమున నేల భేదము లేర్పాటయ్యెనో లేక ఒకేపేరుగల గోత్రర్షులు భేదములమేర కుండిరో పరిశీలింపఁ దగినది. వాట్ల నీక్రింద వివరించి పరి శీలనకు విడచుటయే సమంజసము గాన వివరిం చితిమి. ఇంక నీబహిరంగలేఖయందు కాల వివరణము లేమింజేసి ఈరామలింగంగారిం గూర్చి యేమియు వ్రాయుటకు మాకువీలుకలుగ కున్నది.

౧ మంచుమహామునిగోత్రము–ఇందువార్కిఁం పుట్టివారు, పంచాక్షరివారు, శివజ్ఞానంవారు, తమ్మిరకాపతివారు అనుఇంటిపేర్లుకలవారు కలరు.

౨ మాండవ్యమునిగోత్రము–ఇందు మోసు వారు, సీమవారు, పరిగెవారు, బణ్ణమువారు, మానెకవారు.

౩ మణుమద్మనిగోత్రము— వాయిలవారు, శియంవారు, భిక్షువారు, కారువోలవారు, భూషణంవారు, మంతువారు.

౪ కుంభసంభవముని గోత్రము—పసుపుల వారు, మువ్విలవారు, ముత్యాలవారు, బిల్లాల వారు, దుప్పటివారు, విజామరువారు.

౫ శాండిల్యమహామునిగోత్రము–ఇందు దివి టివారు, రంగులవారు, సున్నావారు, లదా టంవారు, చిలుకువారు.

౬ దూర్వాసమునిగోత్రము–ఇందు నిమ్మన వారు, శివభుజంగంవారు, యడవారు, విపల్లె వారు, ఆలపాటివారు, మోటాయిం వారు.

౭ సోమకముని గోత్రము– ఇందు జోగన వారు, మున్నావారు, చామంతివారు, మంగళ దివివారు.

౮ మందరమునిగోత్రము–ఇందులవిల్లివారు, చింతావారు, గోదావరివారు, ఆదివారు, పేరి నాయనవారు, పేసువారు.

౯ గౌతమముని గోత్రము– ఇందు దేవన వారు, చేకత్తివారు, కత్తివారు, గుత్తావారు, బొమ్మంచువారు.

౧౦ కౌండిల్యమునిగోత్రము– ఇందు చావన పల్లెవారు, తూముపాటివారు, వంతువారు, యరావారు, మీసాలవారు, అణప్పెరవారు, బత్తులవారు.

౧౧ భృగుమునిగోత్రము– యరాసివారు, పత్తివారు, మచ్చావారు, కంచివారు.

౧౨ కణ్వమునిగోత్రము– మురకంవారు, మలకలవారుముత్తాపురంవారు,పసుపులేటివారు

౧౩ మాండవ్యమునిగోత్రము-మోసింవారు, పెచ్చువారు, నింటవారు, మింబులకివారు, రాగావారు, మన్యంవారు.

౧౪ గాలవమునిగోత్రము- అభరణంవారు, అకాశంవారు, పుచ్చగింజ లేక పుచ్చలవారు, సారిసత్తులవారు.

౧౫ సోమశమునిగోత్రము- జనుగువారు, కెడవంటివారు, భోగిలవారు, గుప్పాటివారు, జలస్తంభంవారు.

౧౬ గాలవమునిగోత్రమువారు- నెదుశివారు, చపరింవారు, విడదలవారు, పూనాన్యాకులవారు, మంత్రివారు, వమాస్యంవారు.

౧౭ మందపాలమునిగోత్రము-త్వాంతింవారు, దాసరివారు, గోజంవారు, ఉంగరాలవారు, కొండపురివారు, గోసువారు.

౧౮ కుందమునిగోత్రము- సూనెదవారు, దీపంవారు, గారింవారు, సంజావారు.

౧౯ వామదేవముని గోత్రము- కుంకం వారు, పండిసూరివారు, బృందావనంవారు, సునాయువారు, చిత్రాలవారు.

౨౦ సూర్యకులమునిగోత్రము-శీరాగువారు, గోపాలవారు, కంపాటివారు, ఆగులపల్లివారు.

౨౧ కపిలమహామునిగోత్రము-పృథివివారు, నేరిదాకవారు, పులివారు, సురిటివారు, మిక్కిలి వారు.

౨౨ కాస్యపమునిగోత్రము-కుమ్మెసవారు, ఆదేవారు, శృంగాకలివారు, బాలకివివారు, బొంతులవారు, రుద్రవీణవారు, ముప్పనివారు.

౨౩ పర్వతర్ష్ణి లేక మునిగోత్రము-సజేవారు, సకేరువారు, చనెపాలువారు, శిభకలివారు.

౨౪ దాల్భ్యసమునిగోత్రము- చిట్టావారు, బంగారువారు, సొగసువారు, పిల్లివారు, కనకంవారు.

౨౫ శమీనముని గోత్రము- బండారు వారు, వునుగువారు, సందెలవారు, శింగివారు, దునిలోపాటివారు.

౨౬ అగస్త్యమునిగోత్రము---లాదెవారు, ఘంటసాలవారు, సముద్రంవారు, బీసూరివారు.

౨౭ దాల్భ్యసముని గోత్రము—పోసవారు, బగున్నవారు, మునిగుజ్జవారు, కణ్ణికలవారు.

౨౮ ఈశాన్యమునిగోత్రము-జంభారివారు, పుష్పగిరివారు, భద్రంవారు, రాసలోటవారు, కిన్నగుండ్డివారు.

౨౯ వాలఖిల్యముని గోత్రము—అంతిపురి వారు, బత్తులవారు, పదకివారు, అంబటివారు, జన్నువారు, గుంజవారు, పర్వతిపుత్రంవారు.

౩౦ చంద్రమునిగోత్రము-అందెలవారు, అని పిటవారు, చెన్నూరివారు.

౩౧ అనివంతిమునిగోత్రము-చెన్నవారు, కఫ రివారు, మసూరివారు, ఇలువారు, మన్నావారు.

౩౨ తాచ్యసమునిగోత్రము- నాతినువారు, నాదసవారు, నిడిగుండివారు, దామవారు, కప్పా వారు, మమ్మ్రాగివారు.

౩౩. నాదమునిగోత్రము- కామరు, లేక కామర్సువారు, పంకువారు, దుట్టవారు, పాగలు వారు, రాజగోటివారు.

౩౪. వాలఖిల్యమునిగోత్రము-కల్లూరివారు, కేరుపట్టివారు, తలపోశవారు, పల్లకాటివారు, పంచెంవారు.

౩౫ గోవ్యాసమునిగోత్రము- ధర్మపురం వారు, వెలుగోట్టివారు, షడతురివారు, రుద్రాక్షవారు, దవనువారు, నాదనువారు, నందవను వారు.

౩౬ శాండిల్యముని గోత్రము- జేబువాదు వారు, కణ్ణావారు, దెలుండావారు, మోటవారు, కొమ్మనవారు, అంటికులవారు, పుకోటివారు.

౩౭ గౌతమమునిగోత్రము- ఆదిశెపువారు, దుత్తూరపుష్పంవారు, దేవివారు, రామాయణం

వారు, పశ్యాంకివారు, చావారువారు.

౩౮ శివగోత్రము- అలంకివారు, రాధా వారు, గుడువారు, పంచార్థివారు.

౩౯ విశ్వామిత్రగోత్రము- కుక్కుటవారు, కండెవారు, గుడుమువారు, శరామవారు, చింతావారు, శాచుంవారు, కలువారు, అచ్చుతంవారు, వెలుండెంవారు.

౪౦ కౌతాలమునిగోత్రము-ఇందారువారు, కమపులవారు, చుక్కవారు, వారిగొండవారు జిడ్డువారు, గొరెంవారు.

౪౧ శౌనసగోత్రము- గూటంవారు, పల్లల వారు, బుధావారు.

౪౨ శాండిల్యముని గోత్రము- బెన్నిపత్తి వారు, కుశెంవారు, అత్తిచిత్తునివారు, కానా వారు.

౪౩ మాండవముని గోత్రము- దోలవారు, గత్వాలవారు, పల్లోలవారు, పత్యంవారు, దరుణంవారు, గుడివారు, కుకాలవారు.

౪౪ ముద్గలమునిగోత్రము- శితివారు, బెడిదవారు, శోముకివారు, రెక్కవారు, గోకీవారు, శరకవారు, దేవీవారు.

౪౫ మునిందశముని గోత్రము- రిడివారు, శోకలవారు, చెరకూరివారు, నాగపాటివారు.

౪౬ భారద్వాజమునిగోత్రము-లుపలవారు, శలమంచివారు, పీగుపల్లవారు, యోములవారు.

౪౭ వశిష్ఠమునిగోత్రము- విభూతివారు, కలదంవారు, గోడంకుటవారు, లేక గోసివారు.

౪౮ ఆత్రేయమునిగోత్రము- బుధావారు, దారిమివారు, యకరివారు, జలవారు, అందెలవారు, కలదావారు, కిమనవారు, బొర్రావారు.

౪౯ భారద్వాజమునిగోత్రము-నారాబత్తులవారు, కంగాళ్ళవారు, పైడివారు, మందులవారు, కమలావారు.

౫౦ జమదగ్నిమునిగోత్రము-బ్యాలీలవారు, గోరంట్లవారు, కోటంవారు, దారాపురంవారు.

౫౧ సదానందమునిగోత్రము- లంకెవారు, దేవరాజువారు.

౫౨ సోమముఖముని గోత్రము- గంగావారు, ఇదగువారు, ముక్తావారు, కానుపత్తి వారు, సంగసవారు, భూషణంవారు, జనరాజు వారు, కనిసేటివారు, వెన్నెలవారు.

౫౩ ఆత్రేయమునిగోత్రము- వసుసంవారు, సల్లంవారు, లేక నల్లావారు, చిక్కనవారు, కొముసింజివారు, గోనివారు, పెదలవారు.

౫౪ దేవనిమునిగోత్రము-చల్లావారు, మగ్గెళ్ల వారు, చంద్రవారు, మంచువారు,బూడెదవారు.

౫౫ శృంగిముని గోత్రము- మాదింవారు, పండ్రేవారు, ముదెలి వారు, దాగు వారు, బూదామ్మవారు.

౫౬ భగవన్ముని గోత్రము-కోసాని వారు, పాలంకివారు, జక్కులవారు, మిందావారు, గుత్తావారు, చీలమంకువారు, మదికొట వారు, జంయమవారు, కోలామరువారు, మూసివారు.

౫౭ కాత్యాయనమునిగోత్రము-కట్లెంవారు, తొగరువారు, ముంగివారు,నల్లావారు, ఆకాశం వారు.

౫౮ జాబాలి మునిగోత్రము- బురకివారు, చంచువారు, జలస్తంభంవారు.

౫౯ జాలిపెకముని గోత్రము- భిన్నంవారు, అల్లంవారు, పన్నప్రాలవారు, సుంకువారు.

౬౦ దధీచిమునిగోత్రము- లలకవారు, కతి కొలవారు, యనుములవారు.

౬౧ ముకుందముని గోత్రము- కొట్టెవారు, నరసవారు.

౬౨ ఖల్వాంగముని గోత్రము- నూకల వారు, కుందురువారు, ముద్దంచువారు, లేక ముతకంచువారు.

౬౩ కౌత్సుకమునిగోత్రము- పెందలవారు,

మదిరెవారు, కాబలపెదిరివారు, మంజూరివారు, అద్వైవారు, వైజ్యంవారు.

౬౪ మపముని గోత్రము- పోశ్యంవారు, కుంటేలవారు, అరగళంవారు.

౬౫ చతుర్ముఖముని గోత్రము- మునిపాలివారు, లక్ష్మివారు, బచ్చలివారు, బూచనవారు, ములికేవారు, గలిపతివారు, గొచ్చవారు.

౬౬ సందేహముని గోత్రము- సన్నవలిపెంవారు, దుప్పటవారు, కుంచంవారు.

౬౭ పారాశర్యముని గోత్రము-చింగలవారు, నారికేళంవారు, కుసుంబావారు, చిత్సువారు.

౬౮ ఇంఖన్నిముని గోత్రము- జీకిల్లవారు, గొరికవారు, వార్కావారు, వగావారు, నంటవారు, బుడగవారు, తెనుగులవారు, అంగీవారు, గంధంవారు.

౬౯ నారదముని గోత్రము- మానికేవారు, బృహందవారు, సమాదివారు, గుండ్లవారు.

౭౦ సాంఖ్యాయనముని గోత్రము- జాపనివారు, కల్యవారు, నక్తావారు.

౭౧ వాలఖిల్యముని గోత్రము- కామినివారు, పుగ్గవారు, జవదులవారు, బొమ్మలాటవారు.

౭౨ పారాశర్యముని గోత్రము - పూజారివారు, గాదిద్వాలవారు, సాదనంవారు, బిల్వపత్రివారు.

౭౩ కౌండిల్యముని గోత్రము - నాగలంచువారు, సాలెవారు, పరాడంవారు, సిదాతంవారు, సితాపురింవారు.

౭౪ ఋష్యశృంగముని గోత్రము- ఉప్పగంటివారు, నందివాహనంవారు, చినపట్టెసమువారు.

౭౫ భాసురిముని గోత్రము - కవిటివారు, చిత్తసదిడ్డవారు, రూపంవారు, సురిపొన్నవారు, కాకివారు.

౭౬ చంద్రముని గోత్రము - బొందవారు, గుండ్లపల్లెవారు, రాపూరివారు, మునుకుందవారు.

౭౭ లేదిడ్రియముని గోత్రము-భోగులవారు, దరినివారు, మించువారు, బాసెనవారు.

౭౮ శకానందముని(శతానంద) గోత్రము-సన్నముళ్లవారు, మోపురివారు, మంత్రివారు, కేత్యంవారు, వీటివారు, పామిట్లవారు, గణికివారు.

౭౯ దూర్వాసముని గోత్రము- మేశినవారు, కలతీవారు, మేకపోతువారు, శిఖ్యావారు, సునారివారు, బొమ్మనవారు.

౮౦ పౌలస్త్యముని గోత్రము - లచంవారు, మాదనువారు, గుల్మలవారు, కెలపర్తివారు.

౮౧ కాచ్యముని గోత్రము- నాగసరింవారు, మాగువారు, భరిణీవారు.

౮౨ జమదగ్నిముని గోత్రము-హోమలవారు, బ్రహ్మాండంవారు, మిక్కంవారు, కదెనువారు, ముసగవారు, ఖిల్యోడివారు.

౮౩ విశ్వావసు గోత్రము-సంపెతవారు, కతివారు, కట్లవారు, యముడువారు.

౮౪ గార్గేయముని గోత్రము - కాళ్ళవారు, గంజంవారు, పవనంవారు, బుక్కరానివారు, ఘంటకంవారు, గౌరువారు.

౮౫ మార్కండేయముని గోత్రము-గుంపులవారు, గూటంవారు, చిందంవారు, దుప్పటివారు.

౮౬ వశిష్ఠముని గోత్రము- మంత్రిసిద్ధివారు, నెరిచాకవారు, చీరుకులవారు, గచ్చువారు.

౮౭ ఆంగీరసముని గోత్రము - పృథ్వీవారు, తెంపవారు, అల్లివారు, వెళ్ళవారు, చిన్నతెవారు.

౮౮ విశ్వామిత్ర గోత్రము- కుంచ్వాకవారు, శ్రీవారు, కృష్ణరాయభూషణంవారు, చిన్నాపురంవారు.

౮౯ గౌతమముని గోత్రము- పలిశెట్టివారు, గున్నావారు, రాగురానివారు, సాములవారు, చొప్పవిద్యలవారు.

౯౦ ఆత్రేయ గోత్రము- మాచెలవారు, వరుణపల్లెవార్లు, దోలివారు, పాగాలవారు, కశ్వరవారు.

౯౧ భారద్వాజమునిగోత్రము- సిగాతులవారు, శిఖలవారు, దురార్పాలవారు, చీగార్లివారు, బందవారు, ముగువారు లేక ముగ్గులవారు.

౯౨ కాత్యాయనమునిగోత్రము- గిశికేవారు, పతులవారు, పెండికూశలవారు, వూసలవారు, భూజవారు, గటేవారు.

౯౩ జైమినిమునిగోత్రము- పరాజివారు, నశికవారు, సమాధివారు.

౯౪ భృగుముని గోత్రము- శెలిశెవారు, గుమ్మనవారు, వెలగవారు, కూర్గిలవెల్లివారు, నాబితివారు, భోగివారు.

౯౫ శాండిల్యమునిగోత్రము- సిడుకొండవారు, వెల్లిలవారు.

౯౬ సౌఖ్యమునిగోత్రము- కెలికెవారు, కొనంతివారు, వచనంవారు, జంబాలివారు.

౯౭ శుకమునిగోత్రము- ఇందునవారు, కటకంవారు, కమ్మవారు, పెంట కెనాటివారు.

౯౮ మాండవ్యముని గోత్రము- ఈచాలవారు, పద్మద్వాభరణంవారు, దసరివారు, మరిపాటివారు.

౯౯ వేదలిముని గోత్రము- యశిరవారు, వరుణవారు, ధర్మవరంవారు.

౧౦౦ కౌండిల్యముని గోత్రము- దాళపత్రివారు, బుత్తెలవారు, కులకోటివారు, మరుగువారు.

౧౦౧ దేదీప్యమునిగోత్రము-చింతనవారు, వన్నివారు, మన్నిమరంవారు, రాగులవారు.

౧౦౨ మున్యాలముని గోత్రము- కలచినవారు, మామిళ్ళవారు, మంచువారు.

౧౦౩ ఈగోత్ర మేదో తెలియదు. ఇందు నాగాభరణంవారు, అందు దాసుమయ్యగారు అని చెప్పంబడినది.

౧౦౪ బకమహాముని గోత్రము- కాలెపువారు.

దేవాంతకుఁడు, నరాంతకుఁడు—ఆంధ్రభాషా సాంప్రదాయికార్థపదము. రెండు శబ్దములకు రాక్షసుఁడని యర్థము స్ఫురించుచున్నను. తినకు లొంగని శత్రువుంగూర్చి అసూయాశతో నిట్లు వాడుచుండుట కలదు.

దేవాతిథి—అక్రోధనుని సుతుఁడు.

దేవానది—ఆ నది చూడుఁడు.

దేవాపి—అత్రి, చంద్ర, పూరువు, కురు సంతతి క్షత్రియుఁడు. తండ్రి ప్రదీపుఁడు. పితామహుఁడు జహ్నువు. సోదరులు శంతనుఁడు, బాహ్లికుఁడు.

ఇతఁడు ప్రదీపుని జ్యేష్ఠపుత్రుఁడయ్యు, తన తమ్ముఁడగు శంతనునకు తండ్రిరాజ్యము విడచి, తపస్వి యైనవాఁడు.

దేవావృధుఁడు—అత్రి, చంద్ర, యాదవ క్షత్రియుఁడు, తండ్రి సాత్వతుఁడు, లేక సాత్వతపుత్రుఁడు. కుమారుఁడు బభ్రువు. సోదరులు కుంతిభోజుఁడు, అంధకుఁడు, వృష్ణి, దివ్యుఁడు, భజి, భజమానుఁడు.

దేవాశ్వగోత్రము—భారద్వాజ ఉపగణము చూడుఁడు.

ద్వికోట—కోటిశపు మునకీపేరు కలదు. ఇది బహుకోటిదానిస్వరూపమునుండు దున్న ఉపామంశమునకు సమీపముగ చెప్పఁబడినది. బాణాసుర భార్యకు ఇది పరిపాలించెను. ఈయన కుమార్తెలే ఉషాదేవి, ఉషాదేవి యయియున్నారు. ఉషాదేవి అనిరుద్ధుని భార్య.

దేవి గోత్రము--భారద్వాజ ఉపగణము చూడుఁడు.

దేవి, దేవ, లేక దేవపాతగోత్రము

నిధ్రువగణము చూడుఁడు.

దేవీవనము- (దేవీకుండము- దేవీ క్షేత్రము)—దియోబంద్ సహారాన్పూర్ జిల్లా ముజఫర్నగరునుండి యుత్తరముగా పదునేను మైళ్ళదూరమున దియోబందను గ్రామము కడ, దేవీవన మనునొకవనమును, అందు దేవీకుండ మను సరస్సును, అటనే దేవీభవానీ దేవస్థాన మును సుప్రసిద్ధములు.

ఇట పాండవులరణ్యవాసకాలమున గొంత గడపిరని చెప్పఁబడినది. గొప్ప దేవీక్షేత్రము. దీనిని దేవవన మనుటకు కారణము సరిగాఁ దెలియరాకున్నది గాని యట్లు నాడుచున్నారు.

దేవీకోట రాజ్యము- బాణాసురభూపతి రాజ్యము చూడుఁడు.

దేవీ ధురము(వారాహీదేవీక్షేత్రము)- వారాహీ దేవీధురము సముద్రపు నీటిమట్టముపై ౬౦౨౫ అడుగులయెత్తుననుండు పర్వతము. ఆల్మోడానుండి యిరువదియెన్మిదిన్నర మైళ్ళదూర మున ఆగ్రా అయోధ్యా సంయుక్తరాష్ట్రముల పట్టిచాల్సియందున్నది. దీనిని వాలుకాఖండ మని పురాణములందు చెప్పియున్నారు.

ఇట పాండవద్వితీయుండగు భీమసేనుండు కొంతకాలము వసించి తపం బొనర్చి దేవి నర్చించి కృతార్థుం డాయెనఁట. ఇటం గల యొకపెద్దగండశిలపై వేరొక గండశిలాఫలకము నున్నని చదునుగలది కలదు. దానికి కిరణశిల యనిపేరు. దానిపై యానాటి చతురంగమాడిన యానవాళ్లు గలవందురు. దాని కెగువను రాతి గుహాయందు వరాహీదేవియు, నొక శివలింగ మును కలవు. అట భీమునివిగ్రహ మొకటియుం గూడ గలదు.

శ్రావణపౌర్ణమినాఁ డిట గొప్పయాత్ర జరు గును. అందు బాగ్వాల్ అనంబడు రక్తోత్సవము జరిగెడిని. ఈపర్వతముపైనే మాఘాన్ అయినీ దేవి యను వేరొక దేవీక్షేత్రమును కలదు. ఈ దేవిని సంతానప్రద యనియునందురు. ఈక్షేత్ర మున వంధ్యలు అధికముగా పూజించుచుందురు.

దేవీనవరాత్రములు- వసంతర్తునందు మొదటితొమ్మిది దినములును, శరదృతువునందు మొదటి తొమ్మిదిదినములును సర్వసాధారణ ముగ దేవీనవరాత్రములని వాడంబడుచు దేవీ పూజ లొనర్చుటతోఁ గడపంబడు చున్నవి. వీటి ప్రారంభము దేవీభాగవతము ౩-౧౪-౨౧ ౨౪ - ౨౫ - ౨౬ అధ్యాయములం దిట్లు వ్యాసుండు జనమేజయున కెఱింగించినటుల చెప్పంబడినది. సుప్రసిద్ధ సూర్యవంశ ప్రభువుల సంతతిని ధ్రువసంధి లేక ధ్రువసింధువనుమహా రాజుండెను. అయోధ్య రాజధానిగ కోసల దేశ మేలుచుండువాఁడు. ఆయన పెద్దభార్య యగు మనోరమాదేవివలన సుదర్శనుఁడను సుతుని, రెండవభార్యయగు లీలావతివలన శత్రుజిత్తను సుతునిబడసెను. అందు సుదర్శనుఁడు జ్యేష్ఠుండు. లీలావతీసోదరుఁడగుయుధాజిత్తనువానిమాయ కుట్రలవలన నెట్టకేలకు సింహాసనము శత్రుజిత్తు నకు వశమాయెను. తోడనే మనోరమాదేవి యు, సుదర్శనుండును రాజ్యమును వీడి వెడలి పోయి (బహుశః ప్రయాగ యందలి అలోపీ శాంకరీ, లేక మాధవేశ్వరీ దేవీ దేవస్థానమున) భరద్వాజాశ్రమమున శరణుజొచ్చియుండి, తప మాచరించుచు కాలముం బుచ్చుచుండ, అచిర కాలముననే కాశీరాజుగనుండిన సుబాహుమహా రాజుపుత్రిక శశికలకు స్వయంవర వివాహము చాటింపఁబడెనఁట. అందుల కేతెంచినరాసుతు లలో మనోరమాసుతుఁడగు సుదర్శనుండును, లీలావతీసుతుఁడగు శత్రుజిత్తుంగూడనుండిరఁట. శత్రుజిత్తుతో నాతనిమేనమామ యగు యుధా జిత్తుకూడ నటకేతెంచి యుండెను.

శశికల సుదర్శనుని వరించెను. పరాభూతు లైన తక్కిన రాకొమరులు యుధాజిత్తు దురో్బ

ధనల మేరకు సుదర్శనునితో సంగరమున కాయత్తులైరి. దేవీపాదభక్తియు, తపోబలమును, మామగారగు కాశీరాజు సైన్యసాహాయ్యమును, చేదోడువాదోడుగ నుండ, సుదర్శనుడు శత్రురాజుల నెదుర్కొని పోరి జయముంగాంచి, యుధాజిత్తును, శత్రుజిత్తును దునుమాడి, తన తండ్రిసింహాసన మధిష్ఠించెను. అయోధ్యాకాశీ రాష్ట్రములందు దేవీపూజ వసంతశరన్నవరాత్రముల నాచరింపం బడుచుండ, శాసనము లేర్పడి ప్రారంభ మాయెను. శ్రీరాముండు శరన్నవరాత్రపూజ లొనర్చి, విజయదశమిని లంకపై దాడివెడలి విజయము గాంచెను. (విజయదశమి చూడుడు.) ఇవి యమదంష్ట్రపు రోజులు గాన దేవి నర్చించి రక్షణ నొందవలయునని దేవీభాగవతమునం గలదు. (యమదంష్ట్రపుదినములుచూడుడు.) నేటికిని అవియే దేవీనవరాత్రములు. దేవి యనిన పరమేశ్వరునిశక్తి. వంగదేశమున దీనిని దుర్గాపూజ యనుచున్నారు.

దేవీపట్టణము —అగ్రా, అయోధ్యా, సంయుక్తరాష్ట్రములందు గోండాజిల్లా, గోండాపురమునుండి ఈశాన్యదిశగా ౪౬ మైళ్ళదూరమునందున్న దేవీక్షేత్రము. ఇది ౫౨ శక్తిపీఠములలో (కుడిచెయ్యి) నొకటి.

దేవీమానాష్టాంగము--(పంచాంగముం బోలిన యెన్మిదంగములు) ౧ యుగము, ౨ పరివృత్తి (ప్రభవాదిషష్టిసంవత్సర ౬౦ పరివృత్తి), ౩ సంవత్సరము, ౪ మాసము, ౫ పక్షము, ౬ వారము, ౭ తిథి, ౮ సమయఘటికం దీనికష్టాంగ (ఎనిమిది అంగములు) మనిపేరు. శాక్తేయులు సంకల్పములందు దీనిని వచింతురు. దీనికే దేవీమాన మనిచెప్పుదురు.

దేవీవనము(దియోబండ్)-దేవవనము చూడుడు. ద్వైతవనము చూడుడు.

దేవుఁడిపెండ్లి కందఱు పెద్దలే. ఆంధ్రలోకోక్తి.

దేవుఁ డిచ్చుం గాని నోటం బెట్టి తిన్పించునా?— ఆంధ్రలోకోక్తి.

దేవుఁడు వర మిచ్చినా పూజారి కటాక్షింప వలసి యుండును— ఆంధ్రలోకోక్తి.

దేవేంద్రనాధఠాగోరు— రాజా రామమోహనరాయల యనంతరము బ్రహ్మసమాజమతము నుద్ధరించిన గొప్పభక్తుడు. ఈయనకు మహర్షి యనుబిరుదనామము కలదు. పండితుడు. అనేకగ్రంథముల నీమతమునకు రచించెనట. ఈయనను యోగి యని యాకాలమున వాడుచుండుటయు గలదు. ఈనయుపన్యాసమ్మునుఘుసి సాంఖ్యశాస్త్రజ్ఞి, భక్తిపారవశ్యము, చేదోడువాదోడుగ దనర వినవారి మనంబుల నాకర్షించుశక్తి వీరియం దెక్కుడు గలదందురు. వీరిమతమునకు "ఆదిబ్రహ్మసమాజ" మనిపేరు. పిదప దానిని వ్యాపింపఁ జేసినవాఁడు ఈయన శిష్యుండగు కేశవచంద్రసేనుఁడు. దానిని పెక్కు మార్పుల నందించి సాధారణబ్రహ్మసమాజ మతమని పేరిడె నట. గొప్ప ప్రతిభాశాలియై ప్రజానురాగము నందినవాఁడు. వీరు మరణించినతరి కలకత్తానగరమున మూఁడులక్షల జనులు వీరికళేబరముతో శ్మశానముదనుక నేగిరని చెప్పుదురు. (బ్రహ్మసమాజమతము చూ.)

దేశకాల వయోవస్థాబుద్ధిశక్త్యనురూపతః ధర్మోపదేశో భైషజ్యం వక్తవ్యం ధర్మపారగైః— ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి. ధర్మోపదేశము చేయుటయందుఁ గాని, వైద్యముచేయుటయందుఁ గాని దేశ, కాల, వయో, అవస్థా, బుద్ధి, శక్తుల (శరీరబలము) నాలోచించి మరి నెఱపవలయునని భావము.

దేశకాలవిభాగసిద్ధి— లోకనీతిసిద్ధులు చూడుఁడు.

దేశట్ల (దేశిట్ల) గోత్రము— దేశిష్టకుల చూడుఁడు.

దేశపటములపుస్తకమునకు "అట్లాసని" పేరు — గ్రీసుదేశమునం దాదిని ఈపేరు గలరాక్షసుం డుండెనఁట. అతఁడు దేవత లొకప్పు డుపద్రవము సలుపఁగాను హెర్క్యులీసు అనువాఁడు పోటువడ్డ నిలువంబడుటచే దేవతలు ప్రసన్నులై స్వదేశమునందు భూమిని ఎల్లకాలము మోయుచుండునటుల శపించిరఁట. ఆ నాఁటినుండి పటములు భూమియొక్కయు, ఆయా దేశములయొక్కయు పటములకు గూడ పేరే వాడసాగిరఁట.

దేశము(Country)—దేశము ఒక ప్రభుత్వము కలది. Continent చూడుఁడు. ఇంకను Land Portions చూడుఁడు.

దేశవాళీబాదము —బాదము చూ.

దేశిష్టకులగోత్రము — ఆర్యవైశ్యుల గోత్రముల(౧౦౨)లో నొకటి. (వైశ్యగోత్రములు చూడుఁడు.)

దేశిష్టకుల(దేశిట్ల-దేశట్ల-దైశట్ల)గోత్రము- ద్వ్యాశ్లేయ(౧౧)గోత్రము, పవిత్రపాణిగణము, పవిత్రపాణిసగోత్రము(సాంకృతి), దేవలర్షి, ఆపస్తంభయజుశ్శాఖ(ఆద్యప్రవరఖండ),సమానగోత్రము, దేవలస. ధనదేశుఁడు దేవత, ధర్మాంబ భార్య. గంగాతీరము నివసస్థానము. ధర్మసంస్సు తటాకము, జపము లక్ష. దీపములు ౪౦. క్షేత్రసంఖ్య. ౫౦ గోదానము. దేవదారు, దర్భయు (దారువృక్ష) వృక్షసీయము.

దేశీయవు ఎఱ్ఱప్రత్తి - తెల్లప్రత్తి— భారతదేశమున నీరెండు జాతులును, సుప్రసిద్ధములే. ప్రత్తిరంగుంబట్టి పేరందిన నీరెండు తులును దేశీయములే. (ప్రత్తివ్యవసాయము చూడుఁడు.) దీనిపంట కట్టె శక్తియుండదు.

దేశ్యక్రియలు--ఇవి సంగీతశాస్త్రమున క్రియాప్రాణములలో నొకటి యగు క్రియాప్రాణవిధములలో నొకటి దేశ్యక్రియ లెన్మిది విధములు. ౧ ధ్రువకము, ౨ సర్పిణి, ౩ కృష్య, ౪ పద్మిని, ౫ విసర్జిత, ౬ విక్షిప్త, ౭ పతాక, ౮ పతిత అని. (క్రియాప్రాణము చూడుఁడు.)

దేశ్య(భాష)ము ఆంధ్రభాష నాల్గు విధములు చూడుఁడు.

దేశ్యలఘువు—సంగీతశాస్త్రమున జాతి(లయ)ప్రాణమునఁ జెప్పఁబడిన దశలఘువులలో నొకటి. అయిదక్షరముల కాలము. జాతి(లయ)ప్రాణము చూడుఁడు.

దేహకాలేయ గోత్రము లౌగాక్షిగణము చూడుఁడు.

దేహత్రయము— దేహములుమూఁడు(౧) స్థూలదేహము (దీనిని జాగ్రతశరీరమనియు నందురు.) దీనికిజరామృతులు,ఊర్మిలక్షణములు. కార్మికమలమున కునికిపట్టు.

సూక్ష్మదేహము- ఇది అవస్థాశరీరము. దీనికి క్షుత్పిపాసలు,ఊర్మిలక్షణములు. మాయామలమున కునికిపట్టు.

౩ కారణదేహము- ఇదియుఅవస్థాశరీరమె. దీనికి శోకమోహములు, ఊర్మిలక్షణములు. ఆణవమలమునకు స్థానము.

దేహళిపురము— ఇంద్రప్రస్థమున కీపేరు వాడుకయం దుండెను. ఇది బహుశః పృథ్వీరాజుపరిపాలన కాలమునందైయుండనోపు దేహళి యనుమాటనే ముసల్మానులు ఢెల్లి యని యందురని తలంపఁ బడుచున్నది. కాని నిదర్శనములు దొరకకున్నవి.

దేహళీదీపన్యాయము— ఇంటిలోనికి

వీధిలోనికిం గూడ వెలుతురు రగపడునటుల దీపమును వాకిలియం దుంచుట. ఇట్టిసందర్భములం దీన్యాయమును వాడుదురు.

దేహాత్మవాదిమతము — దీనికి అన్నమయకోశాత్మకమత మనియు, విరోచనమత మనియు వాడుక గలదు. ఇదియు చార్వాకమతముతో సంబంధించినమతమే. దానికి దీనికిం గలభేద మొక యాత్మనిర్వచనమందు కలదు. చార్వాకులు ఇన్ద్రియసంయోగమే ఆత్మ యందురు. వీరట్లుగాక "నేను" అనెడి యహంభావము దేనియందు కల్గుచున్నదో, నేను అనెడుబుద్ధి కేది విషయమగుచున్నదో, అస్థూల శరీరమే ఆత్మ యందురు. స్థూలశరీరముం దీవిషయమై ప్రధానావయవమగు అన్నమయకోశము నాత్మగా కొందరు తలంచిరి. సౌఖ్య సంతోష జీవనార్హమై యుండుటయె పురుషార్థము. చార్వాకమునందువలెనె జీవించియుండుటే 'పురుషు' డనుపే రిన్వయించెడిని.

ఈమతకర్త అసురస్వామి యగు విరోచనుండని చెప్పంబడినది. బృహస్పతికృతము లగు చార్వాకసూత్రములే దీనికిని ప్రమాణగ్రంథము.

చార్వాకమతము ఇన్ద్రియాత్మవాదిమతము. (ప్రాణాత్మవాదిమతము చూడుడు)

దేహాధోముఖత్వ న్యాయము—ఇది జైనమతగ్రంథములందు వాడిన న్యాయము. ప్రాణి దేహము దుండుతితె నధోముఖము యుండుననియు, దేహమును వీడినతరి నూర్ధ్వముఖమై పై కేగుననియు భావము.

దేహాంబయోరి దేశము— దహమేరి దేశము చూడుడు.

దైత్యసేన—అరిష్టనేమికుమార్తె. దేవసేన అక్క.

దైత్యులు—కశ్యపునకు దక్షపుత్రికయగు దితి యనుభార్యయందు కల్గినసంతతి. వీరికి దైత్యులని పేరు. వీరు రాక్షసులలోని యొక శాఖరాక్షసులు. దైత్యు లనియు, దానవు లనియు, అసురు లనియు మూండు తెగలవారు. యక్షులును రాక్షసులలోనివారే యనికొందరు తలంతురు.

అనుహ్లాదుండు— హిరణ్యకశిపుని కుమారుండు. సోదరుండు ప్రహ్లాదుండు. ఈతనికి హ్లాదుండనియు నాంకుక గలదు. తల్లిపేరు లీలావతీదేవి.

అగ్ని— బాణాసురుని పుత్రిక, సోదరీలు చాపావతి (యోగిని - సిద్ధగాలు- ఉషా (అనిరుద్ధునిభార్య) ఉషామరి నిర్మాతి) సోదరుండు బలుండు.

ఆయుష్మంతుండు— తండ్రి ప్రహ్లాదుండు. పితామహుండు హిరణ్యకశిపుండు.

ఉపసుందుండు. సుందోపసుందులు చూ.

ఉషా— బాణాసురుని పుత్రిక. అనిరుద్ధుని భార్య. సోదరుండు బలుండు, సోదరీలు అగ్ని చాపావతి (యోగిని - సిద్ధగాలు.)

కాలకవి—తండ్రి విరోచనుండు. సోదరుండు బలి.

కాలనాభుండు— ఈతనికి తారకుం డనియు వాడుక గలదు. తండ్రి హిరణ్యాక్షుండు. సోదరుండు ఝర్ఝరుండు.

కుంభుండు— సుందోపసుందులు చూడుడు.

చక్రసమీరుండు— ఈతనికి తృణావర్తుండని యుం బేరు కలదు. శ్రీకృష్ణుని బాల్యమున నీతండు సుడిగాలిరూపమున వచ్చి యాబాలు నెగనెత్తుకొనిపోయి యాతనిచే నిహతుండైన వాడు.

ఝర్ఝరుండు— తండ్రి హిరణ్యాక్షుండు. సోదరుండు కాలనాభుండు, లేక తారకుండు. భూతసంతానుండు. మహానాభుండు. మహాబాహువు.

తారకాసురుండు లేక కాలనాభుండు—తండ్రి హిరణ్యాక్షుండు. సోదరుండుఝర్ఝరుండు. భూత

సంతానుఁడు. కాలనాభుఁడను తారకుఁడు, మహానాభుఁడు, మహాబాహువు. వీరిలో తారకాసురుఁడు చాల గొప్పవాఁడు. మిగుల బలశాలి. తండ్రి వజ్రాంగుఁడు. తల్లి వజ్రాంగి. గొప్పతపమాచరించి యేడుదినములవయస్సు మీఱిన వారిచే చావకుండునటుల వరములందినవాఁడు. ఈతారకాసురుని శివకుమారుఁడగు కుమారస్వామి అట్టిస్థితియందే వధించెను. ఇంకను దనువుపుత్రులలో నొకతారకాసురుఁడు కలఁడని తెలిసెడిని.

త్రిపురాసురులు- వీరు ముగ్గురు. తారకాసురి పుత్రులు. పేరులు- ౧ కమలాక్షుఁడు, ౨ విద్యున్మాలి, 3 తారకాక్షుఁడు, శివునిచే నిహతులైనవారు. కాని మరణానంతరము ప్రమథగణములలో లెక్కింపఁ బడిరఁట.

దత్తాదేవి- జంభాసురపుత్రిక. హిరణ్యకశ్యపునిభార్య.

ధేనుకాసురుఁడు-బలరామునిచేనిహతుఁడు. బృందావనమునజనులంబాధించుచుండినవాఁడు.

నివాతకవచులు- వీరిని భారతమున దానవులుగఁ జెప్పఁబడియున్నది. ప్రహ్లాదునిసంతతివారు. మఱియు వీరిందరు నొకేరూపము, నొకేబలము, నొకేప్రతాపము గలవారఁట. సముద్రమధ్యమున వసించుచు దేవతలను బాధించెడివారఁట. వీరు ముప్పదికోట్లుండిరఁట. ఇంద్రప్రేరితుఁడై యర్జునుఁడు వీరిందరి నశేషముగఁ బరిమార్చెనని చెప్పఁబడినది.

నిశుంభుఁడు- హిరణ్యకశ్యపుని సంతతి. ఉపసుందుని కుమారుఁడు. కౌశికీదేవిచే నిహతుఁడైనవాఁడు.

పంచజనుఁడు- తండ్రి సంహ్లాదుఁడు.

పుండ్రుఁడు- బలిచక్రవర్తియొక్క నాల్గవ కుమారుఁడు. ఈతఁ డేలినదేశమునకు పుండ్రదేశ మనిపేరయ్యెను. తల్లిపేరువింధ్యావళీదేవి.

ప్రహ్లాదుఁడు- తండ్రి హిరణ్యాకశ్యపుఁడు. తల్లి లీలావతి- విష్ణుభక్తుఁడు. తండ్రి శివభక్తుఁడగుట ప్రహ్లాదుని విష్ణుభక్తికి సహింప నోపక, అనేకబాధలపాల్చేసెననియు, కడకు నృసింహావతారమున విష్ణుదేవుండు హిరణ్యకశిపుం జంపి యీతని రక్షించి యాదరించె ననియుం జెప్పఁబడినది. మఱియు నీతఁడు దైత్యదానవుల కధిపతి యనియుం జెప్పంబడినది. గురువు చండామార్కుఁడు(శుక్రాచార్యపుత్రుఁడు) కుమారుఁడు విరోచనుఁడు. సోదరుఁడు సంహ్లాదుఁడు.

బలిచక్రవర్తి- తండ్రి విరోచనుఁడు. పితామహుఁడు ప్రహ్లాదుఁడు. భార్య వింధ్యావళీదేవి. మహాశూరునిగను, మహాదాతగను జెప్పఁబడినవాఁడు; చిరంజీవి. పుత్రులు నూర్వురుండిరఁట. అందు బాణాసురుఁడు జ్యేష్ఠుఁడట. విష్ణుదేవుం డీతని వామనావతారమున రాజ్యభ్రష్టునిగ నొనర్చెను. ఈతని నిప్పటి లక్నో ప్రాంతములనుండి పాతాళమున (బాల్ఖ ప్రాంతము) నకును, కొంతకాలము సింహళద్వీపమునకును, కొంతకాలము జావా ప్రాంత ద్వీపము (బలీద్వీపములు) లకును మార్పులు జరిగినవని తెలిసెడిని. ఈతఁడు భృగుకచ్ఛపురము (ఇప్పటి భరోచిపురము (బొంబై రాజధాని) న శుక్రాశ్రమమున నొకక్రతు వొనర్చినట్లు తెలియుచున్నది.

బలుఁడు- తండ్రి బాణాసురుఁడు. ఇంద్రుఁ డీతనిం జంపి బలసూదనుఁడని పేరొందెను.

బాణాసురుఁడు- తండ్రి బలిచక్రవర్తి. తల్లి వింధ్యావళీదేవి. సోదరులు అంగుఁడు, వంగుఁడు, కళింగుఁడు, పుండ్రుఁడు, సుహ్మఁడు మొదలగు (బలిపుత్రులు) నూర్వురు. కుమారుఁడు బలుఁడు. కుమార్తెలు చంపావతి (సిద్ధురాలు, యోగిని) ఉషా (అనిరుద్ధునిభార్య), అర్జుని.

బాష్కలుఁడు- అనుహ్లాదుని కుమారుఁడు.

భూతసంతానుఁడు- హిరణ్యాక్షపుత్త్రుఁడు. సోదరులు ఝర్ఝరుఁడు, తారకుఁడు (కాలనాభుఁడు), మహానాభుఁడు, మహాబాహువు.

మహానాభుఁడు- తండ్రి హిరణ్యాక్షుఁడు. సోదరులు ఝర్ఝరుఁడు, కాలనాభుఁడను తారకుఁడు, భూతసంతానుఁడు, మహాబాహుఁడు.

మహాబాహువు- తండ్రి హిరణ్యాక్షుఁడు. సోదరులు ఝర్ఝరుఁడు, కాలనాభుఁడను తారకుఁడు, భూతసంతానుఁడు, మహానాభుఁడు.

మహిషాసురుఁడు- దితి ప్రత్యేకముగ తప మొనర్చి కనినకుమారుఁడు. తండ్రి కశ్యపుఁడు. (సగము నరాకృతి సగము మహిషాకృతి కల వాఁడఁట.) చాముండీదేవి యీతనిం బరిమార్చి మహిషాసురమర్దిని యని పేరందె నని చెప్పఁబడినది. చంపినది కుమారస్వామి యని వేఱొక తావునఁ గానవయ్యెడిని.

ఇంకను అనుహ్లాదునిసుతుఁ డగు వైష్యుఁ డొకఁ డీదే పేరు గలవాఁడు కలఁడు.

మాయావి - మయుని జ్యేష్ఠపుత్త్రుఁడు. తమ్ముఁడు దుందుభి. తోఁబుట్టువు మందోదరి. ఈమె రావణభూపతి భార్య. లంకారాజ్యపురాణి.

వజ్రాంగుఁడు-తండ్రి కస్యపుఁడు. తల్లి దితి. భార్య వజ్రాంగి. కుమారుఁడు తారకుఁడు. ఈతఁడు హిరణ్యాక్ష హిరణ్యకశిపుల మరణానంతరము జనించినవాఁ డని చెప్పఁబడినది.

వజ్రనాభుఁడు - తండ్రి విప్రచిత్తి. తల్లి సింహిక (హిరణ్యాక్ష హిరణ్యకస్యపుల సోదరి). సోదరుఁడు సునాభుఁడు. కుమార్తె ప్రభావతి.

వజ్రాంగి-వజ్రాంగుని భార్య.

విప్రచిత్తి-తండ్రి కస్యపుఁడు. తల్లి దనువు. భార్య సింహిక. (ఈమె దితికుమార్తెయును, హిరణ్యాక్ష హిరణ్యకశ్యపులకు సోదరి). కుమాళ్లు రాహువు, కేతువు, నముచి, వాతాపి, ఇల్వలుఁడు, నరకుఁడు, స్వర్భానుఁడు, పులోముఁడు, వక్త్రయోధి మొదలగువారు.

విరోచనుఁడు-తండ్రి ప్రహ్లాదుఁడు. పితామహుఁడు హిరణ్యకశ్యపుఁడు. కుమారుఁడు బలిచక్రవర్తి.

వృకాసురుఁడు - తండ్రి శుకాసురుఁడు. ఈతను తనచేతు లెవ్వనితలపై నుంచిన నాతఁడు మృతిఁజెందునట్లు వరము లందినవాఁడు. స్నాన మొనర్చుచో తనచేతులు తనతలపైకివచ్చుటతో నిహతుఁడాయె నని చెప్పఁబడినది.

శుకాసురుఁడు - వృకాసురునితండ్రి. వేఱొక శుకాసురుఁడుఁ గూడ కలఁ డని తెలిసెడిని. ఆతఁడు రావణాసురునిచారులలో నొకఁడు.

శుంభుఁడు- హిరణ్యకశ్యపసంతతి. సుందుని కుమారుఁడు. పుష్కరతీర్థమున తప మాచరించి వరములందినవాఁడు. కౌశికీదేవివలన నిహతుఁడైనవాఁడు.

సంహ్లాదుఁడు-తండ్రి హిరణ్యకశ్యపుఁడు. తల్లి లీలావతి. సోదరుఁడు ప్రహ్లాదుఁడు. ఈతఁడు రెండవసుతుఁడు. ఈతనికి హ్లాదుఁ డనియు అనుహ్లాదుఁ డనియుఁ బేరులు కలవు.

సునాభుఁడు-తండ్రి విప్రచిత్తి. తల్లి సింహిక. (ఈమె దితికుమార్తె. హిరణ్యాక్ష హిరణ్యకశ్యపుల సోదరి). సోదరుఁడు వజ్రనాభుఁడు.

సింహిక-తండ్రి కస్యపుఁడు, తల్లి దితి. సోదరులు హిరణ్యాక్ష హిరణ్యకస్యపులు. భర్త విప్రచిత్తి. కుమాళ్ళు రాహువు, కేతువు, నముచి, వాతాపి, ఇల్వలుఁడు, నరకుఁడు, స్వర్భానుఁడు, పులోముఁడు, వక్త్రయోధి.

ఈ పేరు గల యొకతె దక్షుని కూఁతురనియు కస్యపుని భార్య యనియు భారతమునందు తెలియగలదు. మఱియు హిరణ్యకస్యపుని కుమార్తె యొకతె సింహిక యనఁబడునది కలదు. ఇంకను ఛాయాగ్రాహిణి యను నామాంతరము

గల సింహిక యనంబడు రాక్షసస్త్రీ యొకర్తు రావణుని లంకాపట్టణమందుండినటులను, ఆంజనేయుని పట్టుకొన్నినటులను తెలియుచున్నది.

వజ్రాంగుడు-భార్య వజ్రాంగి. కాశ్యపుని కుమారుడు. తల్లి దితి.

సోమకాసురుడు-ఈతడు బ్రహ్మ నేమరించి వేదములపహరించెననియు, వాటితో సముద్రమునందాగి యుండె విష్ణుదేవుండు మత్స్యావతారమెత్తి యీతనిని ద్రుంచి వేదములను రక్షించెనని చెప్పబడినది.

రక్తబీజుడు-శుంభ నిశుంభుల తోబుట్టువు కుమారుడు. (అనగా మేనల్లుడు) ఇతని రక్తము నేలంబడినచో ప్రతిబిందువు రాక్షసులను బుట్టించు ననియు నుండెనట. గాన కాళికా దేవి వీనిం జంపుతఱి నాలుక చాచి, దానిపై నిడి, రక్తము నేలం బడకుండ జంపెనని చెప్పు చున్నారు.

హిరణ్యకశ్యపుడు- తండ్రి కశ్యపుడు. తల్లి దితి. సోదరుడు హిరణ్యాక్షుడు. భార్యలు లీలావతి దత్తాదేవి. కుమాళ్లు ప్రహ్లాదుడు, సంహ్లాదుడు, (సంహ్లాదుడు- అనుహ్లాదుడు). సోదరి సింహిక (ఈమె విప్రచిత్తి భార్య). వజ్రనాభసునాభుల కితడు మేనమామ. హిరణ్యకశ్యపుడు విష్ణుద్వేషి గాన విష్ణుభక్తుడగు సుతుడు ప్రహ్లాదుని చాల బాధింప, విష్ణుదేవుడు నృసింహావతారమున నతని మార్చి ప్రహ్లాదుని రక్షించి నటుల జెప్పబడినది. ఈతడు ప్రభువు.

హిరణ్యాక్షుడు-తండ్రి కశ్యపప్రజాపతి. తల్లి దితి. సోదరుడు హిరణ్యకశ్యపుడు. పుత్రులు తారకుడు,(కాలనాభుడు), భూతసంతానుడు, ఝర్ఝరుడు, మహానాభుడు, మహాబాహువు. భార్య ఉపదానవి. ఈమె వైశ్వానరుని పుత్రిక. (ఉపదానవి సోదరీలు-హయశిర (భర్త క్రతువు. కాలక-పులోమ (కశ్యపుని భార్యలు). హిరణ్యాక్షుడు విష్ణుదేవుని వరాహావతారముచే నిహతుండైనవాడు.

హ్లాదుడు- (సంహ్లాదుడు చూడుడు) హిరణ్యకశ్యపుని రెండవ కుమారుడు; ప్రహ్లాదుని తమ్ముడు

సుందుడు ఉపసుందుడు (సుందోపసుందులు)- హిరణ్యకశ్యపసంతతియందు జన్మించిన నికుంభుని సుతులు. వీరిరువురు సోదరులు. ఘోరతప మాచరించి విధాతను మెప్పించి కామరూప,కామగమన,సకల మాయావిత్వ వరములే గాక, యన్యులెవ్వరిచేతను నిహతులు కాని వరము నందినవారు. లోకులం బలుబాములపాలొనర్చుచుండువారు. ఒక వయ్యారియగు పడంతుకం గాంచి సంమోహితులై యిర్వురు నామెం బరిణయంబు గాంగోరి ప్రార్థింప "మీ యిర్వురిలో నొక్కనిం బరిణయ మగుదుం గాని యిర్వురి నెట్లు చేపట్ట నగు'' నన వా రన్యోన్య మామెకొరకై కలహించి యిర్వురు మడిసిరని చెప్పబడినది.

ఏకఫలాపేక్షితులై యన్యోన్య కలహములతో నశించువారిని సుందోపసుందులని సామెతగా ననుచుండుట వాడుక యైనది.

డైనిప్పన్ (మహానిప్పన్ లేక మహాజపాను)—నిప్పను చూడుడు.

డైనిహాన్— జపాను దేశము చూడుడు.

డైబుట్సువిగ్రహము— కామకురాపట్టణమందలి డైబుట్సువిగ్రహము జపాను దేశమందలి కామకురాపట్టణమునందు గొప్పబుద్ధవిగ్రహము కలదు. ,,డై'' యనిన జపాను భాషయందు మహా (గొప్పది) యని యర్థము. ఇంక "బుట్సు" పదము బుద్ధసంబంధ మగు భాషీయపదము. ఈ మహాబుద్ధుని విగ్రహము కంచుతో చేయంబడినది. ఏబది యడుగులఎత్తు

కలదు. మకరము వైచుకొని కూర్చున్నటు లున్న విగ్రహపు మోఁకాలినుండి మోఁకాలివఱకు ముప్పదియా అడుగు లుండును. లో నంతయు గుల్లగ నుండి భుజములందు రంధ్రములం బోలిన గవాక్షములు గలవు. అచటికెక్క సోపానములుం గలవు. వాటిగుండా చూచిన చుట్టుపట్ల ప్రదేశము చాలదూరము చక్కఁగఁ గన్పించును. సముద్రతీర మగుట నోడప్పు డుండిన దీనియాలయము చెడిపోయిన దందురు. విగ్రహ మట్లే నిలిచియున్నది. ఇది క్రీ. శ. ౧౨౫౨ సంవత్సరమునాఁటి దఁట. ఇట్టి విగ్రహ మీదేశమున మఱియొకటి నారా పట్టణమునఁ గలదు. [illegible] దేశమందలి ధనికులు గృహములు నిర్మించుకొని అప్పుటప్పుట దర్శించుట కేతెంచుచుందురు. (నారాబుద్ధ విగ్రహము చూడుఁడు.)

దైర్ఘచిత్త గోత్రము— పితహవ్య లేక యాస్కగణము చూడుఁడు.

దైర్ఘచ్యుతగోత్రము అగస్తి ఉప గణము చూడుఁడు.

దైవంతాయనగోత్రము— పితహవ్య లేక యాస్కగణము చూడుఁడు.

దైవతరస గోత్రము— కామకాయన గణము చూడుఁడు.

దైవమత్యగోత్రము జమదగ్ని వత్స ఉపగణము చూడుఁడు.

దేవలగోత్రము— శండిలగణము చూ.

దైశల్లగోత్రము— దేశిష్టకుల చూడుఁడు.

దొంగను తేలుకుట్టినట్లు—(ఏడ్చుటకైన వీలుండదని భావము). ఆంధ్ర లోకోక్తి.

దొంగల కందరిపైని అనుమానమే- ఆంధ్ర లోకోక్తి.

దొంగలతల్లి కేడువ భయము — అనఁగా తనసుతులు పట్టుబడిరని ఏడ్వ వీలుండదని భావము. ఆంధ్ర లోకోక్తి.

దొంగలదొడ్డి— ఆంధ్రభాషా సాంప్రదాయికపదము. ఎవ్వరికి అడ్డు ఆటంకములు లేక చనఁదగిన బహిరంగస్థలము కాని మరుగుస్థలము. గూఢమగు స్థలముగ నుండి దుష్టులు పోవుట కెవ్వరియాటంకము కలుగదని భావము. ఇది యోగ్యులం దన్వయించునది కాదు. ఒకరి రక్షణయం దుండక, ఒకరికి వెఱవక, నీతికి కట్టుపడక స్వేచ్ఛావిహారు లగువారి కీదొంగల దొడ్డి పదము నాడుదురు.

దొంగలుపడ్డ ఆరునెలలకు కుక్కలు మొఱిగినవఁట—ఆంధ్రలోకోక్తి.

దొంగలను బట్టి దొంగయే కాపలయుఁ ఆంధ్రలోకోక్తి.

దొంగవాఁకిటనే మంచము వేయవలసియుండినట్లు—ఆంధ్రలోకోక్తి.

దొంగిలబోతే మంగలం దొరికినట్లు- ఆంధ్రలోకోక్తి.

దొండ(పాదు)తీఁగ—దొండపాదులాంధ్రదేశమునకుం గ్రొత్తవి గావు. సర్వసాధారణముగ పెరళ్లయందు దొండపాదు లుంచుకొనుచు కాపించుకొనుచునే యుందురు. దొండ జాతియందు తీయదొండ యనియు, నేతిదొండ యనియు, కాకిదొండయనియు, ఆదొండయనియు నాల్గు ముఖ్య భేదములు కానవయ్యెడిని. ఇందు తీయదొండ ప్రధానమగు జాతి. ఇది చప్పనిరుచిగల కాయలం గాచునది, పుల్లనిరుచిగల కాయలం గాచునదిగ రెండు స్వల్పభేదములు గానవయ్యెడిని. కాని ఈ రెండుభేదములు పాటింపబడ తగినవి కావు.

లా. Bryonia Umbellata. సం. ౧ క్షఫలా,

బింబీ, బింబికా, బోధవాశినీ, దస్తచ్ఛదా, దస్తచ్ఛదోపమా, ఓష్ఠఫలా. ఇది భోజన పదార్థము. దీనికాయలకూర చలవ జేసి యించుక యగ్నిమాంద్యముం గల్గించును. బుద్ధిమాంద్యముఁగల్గించునందురు. వమనముఁగల్గించును. శరీరస్థితికి బలకరము. అపానవాతము, కఫదోషము, క్రిమిరోగము,కామిలా,జ్వరము, పైత్యదోషము, రక్తస్రావము, వాతదోషము, విషదోషము, శోఫరోగముల హరించును. ఎట్టి విషదోషముల నైనను శాంతింపఁ జేయును.

గొండపండునందు కాస, కామిల, రక్తపైత్యము, వమనము, వాతపైత్యముల నడంచి, ఇంచుక అగ్నిమాంద్యము, శ్లేష్మోద్రేకము గల్గించునని చెప్పఁ బడినది. తీయదొండఆకు నూరి పైన వేసికట్టిన ఏవిషజంతువుయొక్క కాటువలన గల్గినగాయము లైనను మానునని యు, మఱియు తియ్యదొండపసరునందుబ్బురోగము, పాండువు, పైత్య రోగము, మూలవ్యాధి, క్షయరోగము నివారించుశక్తి గలదనియు నందురు.

కాకిదొండ యనునది దొండజాతియందు చేదుదొండ యని చెప్పఁదగును. దీనిరూపలక్షణములన్నియు దొండం బోలి యుండును. కాయలందు చేదురుచి యుండును. దీనియందుముఖ్యముగ ఆకుపసరు ఉబ్బు, కఫపైత్యము, పాండురోగము, పైత్యదోషము, క్షయరోగము, మున్నగువాని నడంచి దేహపుష్టిం గల్గించు నని యు,త్రిదోషములను శమింపఁ జేయుననియుఁ జెప్పఁబడినది.

ఇంకొక పలకలను, గుండ్రటి పెద్దగింజలు గలజాతి యొకటి కలదు. దీనికి నేతిదొండ యనియు, పలకదొండ యనియుం బేర్లు కలవు. ఇది ప్రసిద్ధ భోజనపదార్థము.

దీనిని కూరగ నొనర్తురు. అపురూపమైన జాతి. చలవజేసి పైత్యశాంతి మేహశాంతిం గల్గించు పథ్యమైన కూర.

మఱియు ఆదొండ యనంబరు నడవిజాతి యొకటి దొండయనుపేరం బరగెడిం గాని అది ప్రత్యేకజాతివలెఁ గాన నయ్యెడిని. దీని బద్ధనందు ముండ్లుండును. పూవులందు పరిమళము కలదు. లాటిన్భాషయందు Capparis Zeilanica అని పేరు. సంస్కృతమున అఙ్గటః, అస్తగలః, అస్తదలః అనిపేరు.

ఆదొండకాయలు దొండకాయలవలె కోలగ నుండక గుండ్రముగ నుండెడిని. వీట్లం గూరగఁ జేసి తిందురు. తరిగి ఎండించి వరుగు జేసి కూరగ నొనర్తురు. పచ్చికాయకూర అగ్నిమాంద్యము గల్గించుననియు, వరుగుకూర అగ్నిదీప్తి నిచ్చుననియు, రొంటియందు క్రిమిరోగము, గళరోగము, నేత్రరోగము, వాతశ్లేష్మము, విషదోషముల నడంచి, యించుక పైత్యము, మలబద్ధము గల్గించు ననియు, ఆదొండచెట్టు వేరునందలి చెక్కరసము నాభికడ పట్టువేసిన విరేచనమగు ననియు, పైనిమర్దనచేసిన దారుణవాతములు, వాతినొప్పులు నివారణ మగుననియుఁ జెప్పఁ బడినది. ఆదొండపండ్లను ఒక్కొకతెటే కాకులు తిని చచ్చునందురు.

దొండపాదునకు కొందర టింకను తుండకేరీ, తుండికా, తుండికేరీ, తుండికేశీ యని పేర్లు కొందరు వాడియున్నారు. కాని ఇవి ఏజాతి దొండ కన్వయించునో తెలియరా కున్నది.

దొగ్గలికూర — ఇది తోటకూరజాతికిం జేరిన కొయ్యగూర యని కొందర నెదరు గాని ఇది భేదముగల వేఱుజాతిగఁ దోఁచెడిని.

త్రిదోషహార మనియు, వేడిచేయుననియు, క్రిమిరోగమును విషదోషములను హరించు ననియు నందురు.

దొడ్డెడు పశువులనూ దొంగలుతోలు కుపోఁగా (మిగిలిన) గొడ్డుగేదె శ్రీమహాలక్ష్మి అయినట్లు— ఆంధ్రలోకోక్తి.

దొరసముద్రము (పురము) తలకాడు— ద్వారసముద్రము చూడుఁడు.

దోఆబ్ (Doab)— ఉత్తర హిందూదేశమున రెండునదులకు నడుమ నుండు సీమను "దోఆబ్" అనియెదరు. దో అనిన హిందీభాషయందు రెం డనియు, ఆబ్ అనిన ఉదకము లనియు నర్థము. రెండు జలప్రవాహములమధ్య సీమ యని భావము. ఇట్లనుటయందు సముద్రము లెక్కింపఁబడఁ జనదు. సరస్సులును లెక్కింపఁబడవు. పాంచాలదేశము, ఆగ్రాప్రోవిన్సులయం దిట్టి దోఆబుప్రదేశములు కలవు.

దోడియాశాఖక్షత్రియులు— క్షత్రియ కులము చూడుఁడు.

దోనూరి కోనేరు కవి—ఆంధ్రకవులలో మధ్యకవులందుపరిగణింపఁబడినవాఁడు.నియోగి బ్రాహ్మణుఁడు. ఆశ్వలాయనసూత్రుఁడు. శ్రీవత్సగోత్రుఁడు. తండ్రిపేరు నాగయ్యామంత్రి. అహోబలనృసింహస్వామిభక్తుఁడు. రచించినది బాలభాగవతము. దీనిని తిరుమలరాజున కంకిత మొనర్చెను. ఈ తిరుమలరాజు వసుచరిత్ర కృతినందిన తిరుమలరాజునకు పెదతండ్రి కుమారుఁడగు మరియొక తిరుమలరాజు. క్రీ.వె. పదునాఱవ శతాబ్ద మధ్యకాలమున నుండి యుండు నని తలంపఁ బడుచున్నది.

దోమలు— ఱెక్కలుగల చిన్నకీటకము. ఏనుఁగ ఘీంకరించినటుల చాల సన్నపు ఘీంకార మొనర్చును. ముఖమున చిన్న సన్నపు గట్టికొమ్మొకటి నోటివద్ద నుండును. దానిని అన్యులశరీరమున గ్రుచ్చి బాధించును. ఇటీవలి పరిశీలనలందు ఆఁడుదోమలు ఈ కొమ్ముగుండ శరీరమందలి రక్తముం బీల్చికొనునని చెప్పఁ బడినది. మగదోమలు రక్తముం బీల్పవఁట. దోమలం దిరువదియాఱు భేదజాతులు కలవనియు, అందు మలేరియాదోమలం దారు ఁదావస్థలనందిన దోమ లుండుననియుం జెప్పఁబడినది. మొదటి రెండవస్థలందుండు దోమలు కొంత మలేరియావిషపదార్థముం గల్గియుండినను, అంత యపాయకరములు గావనియు, నిరపాయకరము లని చెప్ప వీలులే దనియు, మూఁడవ అవస్థ దోమలు నాల్గవ యవస్థదోమలు తనువిషముచే తప్పక మన్యుపుజ్వరములను కల్గించు నపాయకరము లనియు, ఐదవ యవస్థదోమ ప్రాణాపాయకరమనియు తెలుచుగఁ గాన్పించు దనియు, ఆరవ యవస్థదోమ తన స్వరూ విషప్రయోగ ఫలితముగ నపాయకరముగు శీతోష్ణత్వ విషజ్వరములం గల్గించి ప్రాణాపాయముం దెచ్చుననియు, ఈమూఁడవజాతి నిర్మూలనీయము లగుఘోరారణ్యములందు దక్క తిరుచు గానరాకుండు ననియు చెప్పుచున్నారు. ఇవి ముఱికినీటినిల్వయందు ఎండ బాగుగ తగులని నీడప్రదేశములందు, గాలి సోఁకని ఇసుకుతావులందు, పుట్టి పెరుగ నిల్వయుండును గాన వాటిపట్ల జాగ్రత్తం గానవలసియుండును. దోమలలో ముఖ్యమగు నవి మూఁడుజాతులు. ౧ అనాఫిలీస్, ౨ క్యూలెక్సు, ౩ స్టెగోమియా. మొదటిదానివలన చలిజ్వరమును, రెండవదానివలన బోదకాలుజ్వరమును, మూఁడవదానివలన కీళ్ళజ్వరము, ఎల్లో జ్వరమును కల్గుచుండును. ఈ మూఁడుజాతుల దోమలు సాధారణముగ గృహములందును, పొలములందును సంచరించు చుండును. మగదోమలు మొక్కలు, ఆకులలోని రసము, పీల్చుచు కాలముం గడుపును. ఆఁడుదోమలకు రక్తమే ముఖ్యాహారము. రక్తపానము లేనిచో

దోమకటువున గుడ్లు వృద్ధికావు. గుడ్లుపెట్టిన స్వల్పకాలముననే రక్తపానము లభ్యము కానిచో దోమ చచ్చును. స్వల్పకాలములో పిటిసంతతి వృద్ధియగును. శీతకాలములో ఆడు దోమ చీకటిమూలలలో దాగియుండి వేసవి పొడసూపినవెంటనే బయటికి వచ్చును. మగ దోమలు పూడు వారిములకంటె నధికము బ్రతుకజాలవు. ఆడుదోమలు సాధారణముగ నాల్గుమాసములు బ్రతుకును. (మలేరియా చూ. అంటువ్యాధులు చూ. అనాఫిలీస్ చూ.)

దోష--పుష్పార్ణుని రెండవభార్య. పుష్పితల్లి.

దోషజ స్వప్నములు-స్వప్నశాస్త్రము చూడుడు.

దోషత్రయము—ఆయుర్వేద వైద్యశాస్త్రమున వాతపైత్యశ్లేష్మములకు పేరు.

దోషములు (దోషము లన అనర్హగుణములని యర్థము. అరిషడ్వర్గ దోషములు—

౧ కామము, ౨ క్రోధము, ౩ లోభము, ౪ మోహము, ౫ మదము, ౬ మత్సరము. ఇట్లు అరిషడ్వర్గదోషములని పేరు.

త్రయోదశవినోధదోషములు:— అరిషడ్వర్గ దోషములు ౬, ౭ రాగము, ౮ ద్వేషము, ౯ ఈర్ష్య, ౧౦ అసూయ, ౧౧ దర్పము, ౧౨ దాంభికము, ౧౩ అహంకారదోషము.

ఏకవింశతి మహాదోషములు:—వీట్లను ముహూర్తదోషము లనియు నందురు.

(కాలామృతిమతము.)

౧ పంచాంగశుద్ధి హీనము— తిథి వార నక్షత్ర యోగ కరణములు అర్హములు గాకుండిన దోషము.

౨ సూర్యసంక్రాంతి - చరరాసులగు మేష కర్కాటక తులా మకర రాసులందు రవి ప్రవేశించుతఱి, పూర్వమున ముప్పది ఘటికలకాలమును, పరమున ముప్పది ఘటికల (లేక పండ్రెండు గంటల) కాలమును అనర్హకాలముగ జెప్పఁబడినది. మిగిలిన వృషభ మిథున సింహ కన్య వృశ్చిక ధను కుంభ మీన రాసుల నివి ప్రవేశించుతఱి పూర్వ పరముల పదునారేసి ఘటికలు (లేక ఆరుగంటల ఇరువదినాలుగు మినిట్లకాలము.) అనర్హకాలమనియుం జెప్పఁబడినది. ఇచ్చట రవి ప్రవేశకాలమునకు ముందును, ప్రవేశమయిన పిదపను కూడ అంతంతకాల మనర్హమని గ్రహించునది.

౩ పాపషడ్వర్గదోషము- పాపగ్రహము లగు రవి, కుజ, శని పాపయుతబుధ క్షీణచంద్ర గ్రహములయొక్క- స్వస్థాన(రాశి) హోరా ద్రేక్కాణ నవాంశ ద్వాదశాంశ త్రింశాంశలు శుభకార్యముల కనర్హములు.

౪ కు నవాంశదోషము- వృషభ కర్కాటక నవాంశలు వృషభ కటకరాసులయందు సంభవించుతఱి (వర్గోత్తమాంశ యగుట) అర్హములనియు, కాకున్న అనర్హములుగను, కన్య, మిథునతుల ధనుర్నవాంశ ఆరాసులందేఅనఁగా కన్య మిథున తుల ధనుస్సు రాసులందే సంభవించుతఱి (వర్గోత్తమాంశ యగుట) అర్హములనియు, కాకున్న అనర్హములుగను చెప్పఁబడినవి.

౫ కుజాష్టమదోషము- ముహూర్తలగ్నము నుండి అష్టమస్థానమున కుజుఁడుండుట దోషము.

౬ భృగుషట్కము— ముహూర్తలగ్నము నుండి ఆరింట శుక్రుఁడుండుట దోషము.

౭ కర్తరి రెండుపాపగ్రహములకు నడుమ ముహూర్తలగ్న ముండుట దోషము.

౮ లగ్నా దష్టమదోషము- సుముహూర్త ప్రధానవ్యక్తులకు జన్మలగ్నమునుండిగాని, జన్మకాలచంద్రలగ్నమునుండి గాని అష్టమస్థానము ముహూర్తలగ్నమగుట దోషము.

౯ అష్టమచంద్రదోషము— సుముహూర్త

ప్రధానవ్యక్తుల జన్మకాలమున చంద్రుఁడుఏరాశియం దుండునో ఆరాశికి అష్టమ స్థానమున చంద్రుఁడుండు ముహూర్తము దోషయుతము.

౧౦ షష్టాష్టరిపుచంద్రదోషము-ముహూర్త లగ్నమున కారు ఎన్మిది పండ్రెండవ స్థానము లందు చంద్రుఁ డుండిన దోషము.

౧౧ చన్ద్రసగ్రహదోషము-ముహూర్తకాల చక్రమున చంద్రుఁడున్న రాశియం దితరగ్రహము లెవ్వియు నుండుట దోషము.

౧౨ వారజనిత దుర్ముహూర్తదోషము— దినమున పగలు ౧౫, రాత్రి ౧౫, వెరసి ముప్పది ముహూర్తములు కలవు. ఇవి దినప్రమాణము. రాత్రిప్రమాణముల ననుసరించుచు నిమారిమి నలుబదియెన్మిది మినిట్లు లేక రెండు ఘటికల కాలముగనో కొంచె ము హెచ్చు తగ్గులుగనో యుండెడిని. ఆదివారమున ౧౪వదియు, సోమవారమున ౯-౧౨ ముహూర్తములు, మంగళవారమున ౪-౭౨ ముహూర్తములును, బుధవారమున ౮వదియు, గురు ౬-౧౨ లును, శుక్ర ౯ దియు, శని ౧-౨ముహూర్తములును వారజనిత దుర్ముహూర్తము లనఁబడును. ఇవి దోషములు.

౧౩ ఖర్జూరికసమాంఘ్రి దోషము-ఖర్జూరిక చక్రమును వ్రాసి అందు ఏకరేఖయందు సూర్యచంద్రులు ఉండఁగా అందొకటి ఒకటవపాదమునను, రెండవగ్రహము నాల్గవపాదమునను ఉండినను, లేక ఒకగ్రహము రెండవపాదమునను, రెండవగ్రహము మూఁడవపాదమునను నుండినను వేధ కల్గును. అనఁగా ఆవేధ నందిన నక్షత్రమునగల లగ్నము దోషము.

౧౪ గ్రహణభదోషము-సూర్యచంద్రగ్రహణములు సంభవించిన నక్షత్రములు తర్వాత యారు నెలలవరకు శుభకార్యానర్హములనియు, గ్రహణమునకుం బిదప నేడురోజులు అన్ని శుభకర్మలకుఁ అనర్హదినము లనియు, వీట్లసంబంధముండిన లగ్నములు గ్రహణభదోష యుతము లని ఎరుంగునది.

౧౫ ఉత్పాదభము-భూకంపము, ధూమకేత్వాదిదర్శనం, నక్షత్రపాతములు, సంభవించిన నక్షత్రములు పిదప ఆరు నెలలవరకు అన్ని శుభకర్మలకు అనర్హములని చెప్పఁబడినది. మరియుం బిదప నేఁడుదివసంబులు అనర్హములుగఁ జెప్పఁబడినది. వీట్లసంబంధము దోషము.

౧౬ క్రూరయుగ్మము, లేక క్రూరసంయుతము-పాపగ్రహము లున్నటువంటి వాట్ల కిరుదెసల నున్నటువంటిన్ని, నక్షత్రములును, రాసులును, ముహూర్తముల కనర్హములు గాన దోషము.

౧౭ అశుభగ్రహవిద్ధము (లేక వేధ) పంచశలాకచక్రమున గాని, సప్తశలాక చక్రమున గాని, పాపగ్రహవేధ కల్గిననక్షత్రములు- శుభకర్మల కనర్హములు గాన నవి దోషయుతములు.

౧౮ విషయుతలగ్నము- అనఁగా వర్జము లేక నక్షత్రత్యాజ్యమునఁగల కాలము అనర్హము. వర్జకాలము దోషము. ఈ త్యాజ్యము లగ్నమునకు ముందు వెన్కలఁ దగిలినను, దోషము.

౧౯ లగ్నాస్త దోషము—(అస్తసప్తమస్థానము) ముహూర్తలగ్నమునుగాని, లగ్నమునకు నవాంశను గాని, ముహూర్తలగ్నమునకు సప్తమస్థానమునకు గాని, దాని నవాంశకు గాని ఆ లగ్న అధిపతులైనను లేక అంశాధిపతులైనను లేక వారి మిత్రులైనను లేక అథవా శుభగ్రహము లెనను చూచుచుండవలెను. అట్టి పరిస్థితి కలుగని లగ్నము అనర్హము. ఇది లగ్నాస్త దోషము.

౨౦ గండాన్తము- (గణ్డములు మూఁడు తెరంగులు).

(౧) తిథిగండము- అమావాస్య, పాడ్యమి, సంధియందునను, పంచమీషష్ఠుల సంధియందునను, దశమి ఏకాదశుల సంధి యందునను, పూర్ణిమా ప్రతిపత్తుల సంధి యందునను రెండు గడియల కాలము లేక ౪౮ నిమిషముల కాలము గండము, లేక గండకాలము.

(౨) లగ్నగండము-కటక సింహములసంధి యందునను వృశ్చిక ధనుస్సులసంధికాలమునను మీనమేషముల సంధియందునను, అరగడియ లేక పండ్రెండు నిమిషముల కాలము లగ్నగండ కాలము.

(౩) నక్షత్రగండము- రేవతి అశ్వినులసంధి కాలమునను ఆశ్లేషా మఖలయొక్క సంధికాలమునను జ్యేష్ఠా మూలల సంధికాలమునను ఎనిమిది ఘటికలు లేక మూడు గంటల పండ్రెండు నిమిషముల కాలము నక్షత్రగండకాలము. ఈగండకాలములును ముహూర్తానర్హములని చెప్పఁబడినవి. గండకాలముల జనించిన శిశువు బ్రతుకుట దుర్లభ మనియు శాంతి జరుగవలె ననియుఁ జెప్పఁబడినది.

౨౧ వ్యతీపాత వైధృతిదోషము-దీనినిగురించి ఎరుగ వలయును. ఇయ్యది కోసలదేశమున ప్రధానము. తక్కదేశముల నంత పాటింపఁబడ దని తెలిసెడిని.

త్రయోదశ మనోదోషములు:

౧ రాగము, ౨ ద్వేషము, ౩ కామము, ౪ క్రోధము, ౫ లోభము, ౬ మోహము, ౭ మదము, ౮ మత్సరము, ౯ ఈర్ష్య, ౧౦ అసూయ, ౧౧ దర్పము, ౧౨ దంభము, ౧౩ అహంకారము.

దోసపాదు— దోసయందు పెక్కుజాతులు కలవు. ఎరుకయందున్న జాతులను లెక్కించిన నివి ప్రధానభేదము లనుకొన వీలుండదు. దోస భోజనపదార్థము. సాదాదోస, లేక పెద్దదోస. ఇది పెద్దకాయలం గాచును.

పెద్దదోసకాయలు - మూత్రకృచ్ఛ్రము, మూత్రాశ్మరి, మూలవ్యాధి, విదాహము, రక్తపైత్యముల నడంచి మూత్రములను చక్కఁగ వెడలఁజేయు ననియు, ముదురుకాయ లించుక శైత్యముం గల్గించి, బలకరమై గురుత్వముగ నుండు ననియు, లేతకాయలు పైత్యశాంతి నొసర్చి విరేచనముంగూడ గల్గించు ననియు చెప్పఁబడినది. దీనికి పరిహారము గోధుమపిండి, ఉప్పు, నేయి, మిరియములు, శొంఠి, సోపు.

పెద్దదోసపండు- చలవజేసి మలమూత్రముల వెడలించి, శ్లేష్మవాతముల హరించునందురు. దోసగింజలు లేక దోసగింజలలోని చమురు, పైత్యము నుద్రేకింపించి బలకరమై వీర్యవృద్ధిం గల్గించు ననియు, బహుమూత్రము నడంచు ననియు, ఆకులందు పైత్యశాంతిం గల్గించి మూత్రము వెడలించుగుణము కలదనియుఁ జెప్పఁబడినది. ఈజాతిదోసకాయలందు చేదుంచి గల దోకజాతిగా నెన్నుదురు. అది వాంతమును ప్రేరేపించియు, వాంతి గల్గించియు, క్రిమిరోగమును, పైత్యోద్రేకమును నివారించు నందురు.

నక్కదోస- దోసజాతియందు నక్కదోస శ్రేష్ఠమగు జాతిగఁ జెప్పఁబడు చున్నది. ఇందు పులుపు ఎక్కువగల చిన్నకాయలం గాచునదియు, పులుపు తక్కువగల పెద్దకాయ లం గాచునదియు నను రెండుభేదములు గలవు. అందు మొదటిది గుంటూరుమండలమున సుప్రసిద్ధభోజనపదార్థము. రెండవది గోదావరీనదీ తీరసీమలందు ప్రసిద్ధము.

మునిదోస- దోసజాతిలో నీటిని కాయ యందు విస్తారముగ ధరించిన జాతికి మునిదోస యందురు. ములుదోస యనియు వాడుట కలదు. బహుశః కాయలపై ముండ్లం బోలి మొలిచియుండువాట్లవలన ఈ పేరు గల్గియుం

డును. ఇందు పొట్లకాయలం బోలిన యొక జాతి సంయుక్తరాష్ట్రములలోని అయోధ్యా ప్రాంతముల విస్తారముగ గానన గుచున్నది. ములుదోసకాయలలోనినీరు రుచికరమై దాహ శాంతి నొనర్చును. పొత్తికడుపును శుభ్రపఱచును. దోసజాతియందు పండ్లుగ నుపయోగించు జాతులు కొన్ని కలవు. అవి సంయుక్తరాష్ట్రములలోనిలక్నోపట్టణపరిసరముల కాన్పించెడిని. ఈ పండ్లతెగయందు అత్యుత్తమ జాతిగ నెంచఁబడుచు లక్నోదోస యనుపేరం బరగుచున్నవి. ఇవి విలువగ నమ్ముడుపోవును. దీని పండ్లు మిగుల రుచికరముగ నుండుటయె గాక పరిమళయుక్తమై యుండెడిని. ఇంక పండ్లకుగాను పెంచఁబడుజాతి కడప మండలమున సిద్ధవటపుర ప్రాంతమున గానన గునది యొకజాతి కలదు. ఇందు గులాబీపూవువాసనం బోలిన పరిమళమును, ఇంచుక రుచియుంగల్గి చలవఁజేసి తక్కిన దోసగుణములనే గల్గి యుండెడిని. ఇవియు మంచిధర కమ్ముడుపోవుచుండును. ఇదియును సుప్రసిద్ధ జాతిగనె ఎంచఁబడుచున్నది గాని లక్నోదోస కిసుమంత తక్కువ జాతిగ నెంచఁ బడెడిని.

దోసజాతియందు చిన్నకాయలం గాచునది బుడమదోస యనియు, సర్వసాధారణముగ బుడమ యనియు వాడఁబడెడిని. ఇదిఅడవిజాతివలె పొలములగట్లు, పరగటబయళ్లు మొదలగు నిరుపయోగప్రదేశములం బుట్టి కాచును.పండ్లు చాల చిన్నవి గాని పులుపు రుచిం గల్గియుండును. పోలిక నక్కదోసంబోలియుండును.దీనిని ఊరుగాయగను, పచ్చడిగను,ఎండఁబెట్టివరుగుగ జేసి కూర వేపుడుగను, భోజనపదార్థముగ నుపయోగింతురు. బుడమవరుగునందు జీర్ణశక్తియుం గూడ గలదందురు.

బుడమజాతియందు కోడిబుడమ, కూఁతురు బుడమ యని మఱి రెండు భేదజాతు లంతరములై గానన య్యెడిని. కోడిబుడమపండు ఇంచుక ఉప్పు రుచిం గల్గి పైత్యముంజేసి, అగ్నిదీప్తిం గల్గించి, కడుపులోనిబల్లలనుహరించును.

ఇంక కూతురుబుడమకు నూగుదోస యనియు కొన్నిసీమలందు ముసిముసిచెట్టనియు గూడ ననుట గలదు. దీనిసమూలగసము లేక కషాయము అగ్నిమాంద్యము, అతిమూత్రము, క్రిమిరోగము, కుష్ఠరోగము, జ్వరము, దురదలు, ప్రమేహము, పైత్యరోగము, భ్రమ, రక్తపైత్యము, రక్తవమనము, రక్తపొడలు, విదాహము, విషవ్రణములు, శ్లేష్మ శ్వాసకాసలు, సర్పవిషదోషబాధలు, క్షయరోగముల నడంచి, చలవజేసి, వీర్యమున కుష్ణతముం గల్గించు ననియు, చేఁదుబుడమకు ఇవేగుణము లించుమించుగ గల్గి పైత్యశాంతిం గల్గించి విరేచనము గావించుననియుం జెప్పఁబడినవి.

దోసజాతియం దధమపుజాతికి పుచ్చ యని పేరు. దీనిని రామదోస యని కొందరు వాడుచుందురు. ఇది రుచి తక్కువగ నుండుచౌకజాతిగాన గౌరవముగ జూడఁబడుట లేదు. కాని భోజనపదార్థమై యున్నది. ఇందు చక్రిపుచ్చ యనియు, చేఁదుపుచ్చ యనియు, ఏటిపుచ్చ యనియు మూఁడు భేదజాతులు రెండు భేదములు గానన య్యెడిని. చక్రిపుచ్చకాయను తరుబూజజాతిలోనిదని కొందఱనెదరు. దీనియందు చలవజేసియు, పైత్యశాంతి గల్గించియు, వాతమును ద్రోకింపంచి వీర్యమును రేపుననియు నందురు.

ఏటిపుచ్చ యనంబడు వెఱ్ఱిపుచ్చఆకు పైన పూసిన వాతనొప్పులు నివారణ మగుననియు, దీని కాయలు పంచలవణములలో నూరవేసి యెండించిన నది కడుపులోనిబల్లలను హరించుననియు, దీనివేరుచూర్ణము నస్యముగ పీల్చిన శిరోవాతములు, శిరోరోగములు నివారించు

ననియు, దీనికాయలలోని గుంజునందు విరేచనములుగల్గించుగుణముగలదనియు, మొత్తముననేటిపుచ్చకాయయందు ఉబ్బుజాడ్యము, క్రిమిరోగము, జలోదరము, మూర్ఛ, విచారవుపిచ్చి పై చక్కఁగ పనిచేసి నివారించు గుణము గలదనియు, దీనింగాల్చి పొగబట్టిన బుతురిక్తి సిరోధమునివారించి వెడలించుననియుఁ జెప్పఁబడినది. ఎక్కువగ పరిశీలించిన తిఁబూజ లేక కరిబూజ పెద్దజాతియు, పెద్దదోసజాతిలోని దనియె తెరోచెడిని గాని కరిబూజ వేరుజాతిగ నెన్నఁబడియున్నది. దోస, పెద్దదోస లా. Cucumis Sativus. ఆంగ్ల. Cucumber. సం. కర్కటీ, త్రపుషా, త్రపుసీ, పీనసా.

ములుదోస- లా. Cucumis utilissunus. ఆంగ్ల. Prickly Cucumber సం. కంటకీలతా, త్రపుకర్కటీ, త్రపుషా, త్రపుసా, త్రపుసినీ.

నక్కదోస- సం. ఏర్వారుః, లా. Cucumis utilissimus.

చేదుదోస- లా. Cucumis melo. ఆంగ్ల. Bitter Cucumber. సం. ఘూమాత్రి, శశాంపులీ.

బుడమ- (సామాన్యము) లా. Bryonia-callosa.

కూతురుబుడమ- లా. Bryonia-scabra సం. ఏలావాలుక, ఐరేయం, ప్రసం. దీనికి నూగుదోస యనియుం బేరు.

వెట్టిపుచ్చ- లా. Citrullus colocynthis ఆంగ్ల. Bitter wild melon సం. ఇంద్రవారుణికా, ఐంద్రవారుణీ, ఐంద్రీ, చిత్రవల్లీ, చిత్రా, చిత్రఫలా. (దీనిని పెద్ద చేదుపుచ్చ యనియు, చిన్న చేదుపుచ్చ వేరుగ కలదనియు కొంద రనెదరు. అట్లగుతతికి అదిబహుశఃచేదుబుడమయగు నేమో) త్రపుసీ.

కరిబూజా- చిత్రఫలః (కరిబూజాపండు) చిత్రవల్లికం, (తీఁగె).

దౌగయగోత్రము- భరద్వాజఉపగణము చూడుఁడు.

దౌరాంగిగెూత్రము ఆత్రేయగణము చూడుఁడు.

దౌవపిగెూత్రము—వశిష్ఠగణము చూ.

ద్యుతిమంతుఁడు— తండ్రి స్వాయంభువమనువు. క్రౌంచద్వీపము పాలించినభూపతి. కుమారుళ్ళు ఏడ్గురు.

ద్యుమంతుఁడు—దివోదాసు చూ.

ద్యుమత్సేనుఁడు- సాళ్వదేశాధీశుఁడు. కుమారుఁడు సత్యవంతుఁడు. కోడలు సావిత్రి.

ద్రవపంచకము(ద్రావకవర్గము)-ఆయుర్వేదవైద్యశాస్త్రమున గురివింద, వెలిగారము, తేనె, నెయ్యి, బెల్లము లకుపేరు.

ద్రవజద్వయము. ఆయుర్వేదవైద్యశాస్త్రమున శర్కర, బెల్లములకు ద్రవజద్వయమని పేరు.

ద్రవిడదేశము—చోళదేశము చూ.

ద్రవ్యములు (నవద్రవ్యములు) -- తర్కశాస్త్రమునఁ జెప్పఁబడినవి- ౧ పృథ్వి, ౨ జలము, ౩ అగ్ని, ౪ వాయువు, ౫ ఆకాశము, ౬ కాలము, ౭ దిక్కులు(దిశలు), ౮ ఆత్మ, ౯ మనస్సు.

ద్రలగెూత్రము—హారితఉపగణము చూ.

ద్రాక్షతీఁగ— ద్రాక్షలలో పలుభేదములు కలవు. కోలటిపండ్లు, గుండ్రనిపండ్లు గలద్రాక్షలు తీయని ఫలరసము గలవి, పుల్లని ఫలరసము గలవి, పండ్లయందు గింజలుండునవి, గింజలు లేనివి, నల్లరంగుగలవి, ఊదారంగుగలవి మొదలగు పలుభేదములు గలవిగ నున్నవి. గ్రీసుదేశమునను, ఆస్ట్రేలియా యందునను కరెంట్సు

అని వేఱొకజాతి చిన్నపండ్లుగల ఒకభేదముగల ఒక నల్లని ద్రాక్ష గలదు. అది యన్ని తావులను పెరుగదని ప్రతీతి కలదు.

అన్నియుం ద్రాక్షజాతిలోని వైనను వైద్యులు ద్రాక్ష యనియు, అడవిద్రాక్షయనియు రెండు ముఖ్యభేదములుగ ద్రాక్షను పాటింతురు. ఇది గుణభేదమునుండి గాని పండ్లరుచులనుండి గాదని తేలెడిని.

ద్రాక్ష—లా. Vitis Vinifera—ఆంగ్ల. Grapes- సం. తాపసప్రియా, చారుఫలా, కాశ్మీరికా, ద్రాక్షా.

ద్రాక్షపండ్లు - రక్తపైత్యము, జ్వరములు, శ్వాసదోషము, విదాహదోషము, దోషజ్వరములు, వాతపైత్యము, శ్లేష్మవాతము, శోష, మలమూత్రబద్ధములు, వాతపైత్యశ్లేష్మముల సంధి, అజీర్తి హరించును.

కొంచెము మదముం గల్గించును. రక్తవృద్ధి, శుక్లవృద్ధి గల్గించి నేత్రములకు మేలుజేయును. బహుమూత్రదోషమును శమింపజేయును. రక్తమును శుద్ధపఱచును. వాతరోగుల కనారోగ్యకరమైయుండును. వాతశరీరుల కగ్నిమాంద్యము గల్గించును. మఱియు నించుక శ్లేష్మము నభివృద్ధి పఱచును.

ద్రాక్షలందు తీయనిపండ్లు శ్రేష్ఠములనియు, పుల్లనిపండ్లనారోగ్యలక్షణములం గల్గియుండు ననియు చెప్పఁబడినది. సోపు, తుంగముస్తలు సాధారణముగ ద్రాక్షకు విరుగుడుపదార్థములు. పచ్చిద్రాక్షకు, అందు పుల్లనిపండ్లకు, కురంజి ఓమము, జీలకఱ్ఱ, సోపు, సికింజబీను విరుగుడులు.

అడవిద్రాక్ష- లా. Vitis Indica. ఆంగ్ల Indian wild Vine ఇది చలవజేసి రక్తమును శుభ్రపఱచును. వేడి, విదాహము, ఉబ్బు అడఁచును. రోగము రాకుండ నాటంకముగల్గించునని చెప్పఁబడినది.

చెక్కగంధము తలనొప్పి నివారించును. పొగ పడిసెభారము మాన్పును. వేరుచూర్ణము నిద్రం గల్గించును. రసము పొంగించి వైచిన చెవిలోని కురుపులు మానును. దీనికి పటికపంచదార విరుగుడని చెప్పఁబడినది.

ద్రాక్షాపాకము—లక్షణ చూడుఁడు.

ద్రావిడద్వయము— ఆయుర్వేద వైద్యశాస్త్రమున కపారము,కస్తూరిపసుపులకుఁ బేరు.

ద్రావిడప్రాణాయామము—ద్రావిడుల ప్రాణాయామమని యర్థము కాని అనవసరముగ చాల తిరుగుడుగ తిరుగుటం జెప్పు ఉక్తిగ వాడుచుందురు.

ద్రావిడభాష— ఇది ద్రావిడదేశమందలి భాష. పరమేశ్వరుండు, సుబ్రహ్మణ్యస్వామి, అగస్త్యమహర్షి సృష్టించి వ్యాపింపఁ జేసిరని చెప్పుదురు.

పాండ్యదేశమున, తామ్రపర్ణీనదీజన్మస్థానమునకు, మలయపర్వతశాఖ యగు అగస్త్యకూటమున నగస్త్యులు వసించుచు "అగస్త్యము" అను పేరుగల ద్రావిడవ్యాకరణమురచించెనట. దీని ననుసరించుచు జమదగ్నిఋషిపుత్రుండును అగస్త్యశిష్యుండును నగు తొల్కాప్యముని యు మఱియొకవ్యాకరణమురచించెనట. తొల్కాప్యమునికి తృణధూమాగ్ని యనియుం బేరుండెనట ఇతనివ్యాకరణమునకు తొల్కాప్య మను పేరు.

రామానుజీయ వైష్ణవ మతగ్రంథములును, పన్నిద్దరాళ్వారులు రచించిన ద్రవిడప్రబంధములు నీ ద్రావిడ భాషాగ్రంథములే.

పాండ్యరాజ్యముండిన కాలమున దక్షిణ మధురాపురమున మూఁడుసంఘము లుండెనట. అవి ద్రావిడభాషావ్యాపకమునకు చాల పాటుబడెనట. అందు మొదటిసంఘమున ౫౪౯ మందియు, రెండవసంఘమున ౫౯ మందియు,

మూఁడవసంఘమున ౪౯ మందియు సభ్యులుండిరఁట. ఇప్పు డరవదేశమున వాడఁబడుచున్న అరవభాష ద్రావిడభాషయొక్క వికారరూపమేనఁట.

ద్రావిడబ్రాహ్మణులు — ద్రావిడ దేశవాసులు ద్రావిడు లనఁబరఁగినను, మహారాష్ట్రులు, ఆంధ్రులు, ద్రావిడులు, కర్ణాటులు, ఘూర్జరులును పంచద్రావిడు లనంబడుచున్నారు. ఇటుల రెండు తెగల వారికి గల్గినను, "ద్రావిడులు" అను వాడుకపద మాంధ్రదేశమునందు కాపురము నుండిన ద్రావిడదేశపు బ్రాహ్మణులకు సుప్రసిద్ధమై యున్నది. ఎట్లన్నను ఆంధ్రదేశమున ద్రావిడు లనిన ఆశాఖ బ్రాహ్మణులకే వర్తించుచున్నది. వీరు అరవ లయినను, ఆంధ్రదేశమున చిరకాలముక్రిందటనే నివాస మేర్పఱచుకొని ఆంధ్రులైపోయిరి. వీరి కిప్పుడు మాతృభాష తెలుఁగే కాని, అరవము కాదు. పరిశీలనలవలన దక్షిణదేశమునందలి వెలంగిమా ననంబడు గ్రామమునుండి తొలుదొల్త బయలువెడలి యాంధ్రదేశమున కరుదెంచిరని తేలుచున్నది.

వీ రందరు నొకసారిగ వచ్చినవారును కారు. క్రీస్తువెనుక పదియవ శతాబ్దమున తంజావూరురాజ్యము నేలుచుండిన రాజరాజచోళుఁడను భూపతి, ఆంధ్రదేశ మేలుచుండిన చాళుక్యరాజుల జయించి, యిట తన ప్రతినిధులను పరిపాలనమొనర్ప నియమించి, తిరుగ తన స్వదేశమునకు మరలెనఁట. పిదప కొంతకాల మాంధ్రదేశమున కొన్ని భాగములు కొద్దిగనో గొప్పగనో అరవల యధికారముక్రిందనే యుండెనఁట. అక్కాలముననే యీద్రావిడు లాంధ్రదేశమునకుం జేరిరని తలంపఁ బడుచున్నది. ఇక్కాలము క్రీస్తువెనుక నేడవ శతాబ్దము మొదలు తొమ్మిదవ శతాబ్దమధ్యకాల మని తలంపఁ బడుచున్నది.

ఈ కాలమున పెక్కుసారులుగ పెక్కుతెగలుగ వచ్చిన యరవలందు కేవలబ్రాహ్మణులే గాక, బ్రాహ్మణేతరులుఁ గూడ నాంధ్రదేశమున నచ్చటచ్చట గానంబడుచుంట, నన్ని జాతులవారుంగూడ వలసవచ్చిరని యూహింపఁ బడుచుండుట సమంజసము. బ్రాహ్మణులందు పండ్రెండో లేక పదమూఁడో గోత్రములవారు మాత్ర ముండిరనియు, అం దొకటి రెండు గోత్రములవారు నశించి, పదునొకండుగోత్రముల వా రిప్పు డాంధ్రభూమిం గలరనియు వారియం దొక ప్రతీతి కలదు. కాని వీరు వడమలు. మఱియు నీవడమలం దక్కాలమున చోళదేశపు వడమ లనియు, వడమదేశపు వడమ లనియు నిరుతెగలుగ నుండిరఁట. తరువాత వేఱొకగోత్రమువారు బృహచ్చరణులు గూడ నాంధ్రదేశమునకుం జేరిరఁట.

తొలుదొల్త వీరు ఇప్పటి గోదావరీమండలములోని ప్రస్తుతము రాజోలు తాలూకాకుం జెందిన ర్యాలి గ్రామమున నిలిచినటుల నిదర్శనములు గానవచ్చెడిని. ఆగ్రామమున నేఁటికిని అరవవీథి యనుపేరుగల వీథి కలదు. అందు అప్పలవా రను ఇంటిపేరుగల ద్రావిడులు వసించుచుంటఁ గాననగును. మఱియు నాయూరం గల విష్ణుదేవాలయమందలి విగ్రహ మాదిని యరవలే అరవదేశమునుండియె తెచ్చుకొనిరని చెప్పుదురు. ఈవిగ్రహము "జగన్మోహినీ" యవతారమును సూచించు నందురు. చాల సౌందర్యయుతముగ చెక్కఁబడిన విగ్రహము.

కాని, వీరు ర్యాలిగ్రామమును వీరి ప్రధానస్థానముగ నేర్పఱచుకొన లేదని తోఁచెడిని. దీనికి కొంతదూరముననే వేరొక గ్రామము నిర్మించుకొని, దానికి పేరూ రని(పేరుశబ్దము పెద్ద యను నర్థమున వాడుక చేయఁబడినది. పేరూరు

అనఁగా పెద్దయూరని) పేరిడికొని రఁట. అరవదేశమున కోయంబత్తూరు పురముకడ నేఁటికి నీపేరూ రనుపేరు గల యొక పెద్దగ్రామము కలదు. బహుశః ఆపేరె ఇట నుంచియుందురని తలంప నగును. అమలాపురముతాలూకాయందలి పేరూరు, వారి కప్పటి యధికారులచే నొసఁగఁబడినయగ్రహార మందురు. అది వారికి ప్రధానస్థానముగ నుండెను. ఆగ్రామమునుండియె ద్రావిడులలో నొక శాఖవారికి పేరూరి ద్రావిడు లని పేరయ్యెను. ఇంకను వారికే పెద్ద ద్రావిడు లనియుం బేరు వాడుక నందియున్నది. ఆయాదికాలములందు పద్మసోమయాజుల సోమనాథ మహావ్రతి సోమయాజి యనువారు ద్రావిడులందు అట ప్రముఖతవహించి యుండిరనియు, వారా గ్రామముం బంచి ద్రావిడు లందఱకు నగ్రహారముగ నిచ్చిరనియుఁ జెప్పుదురు. నేఁటికిని అందు ఆ మహనీయునిపేరున సోమనాథపుర మనియు, ఆయనధర్మపత్ని పేర లక్ష్మీదేవి యగ్రహార మనియు భాగములు కలవు. రాను రాను ఇంకను ద్రావిడు లగ్రహారములం బడసి రఁట.

ఇంకను ఈప్రాంతమున కాంధ్ర దేశమున కోనసీమ (తోఁటలప్రదేశము) యని పేరుంట, నీద్రావిడులకుఁ గోనసీమ ద్రావిడు లనియు నొకప్పుడు వాడుక యుండె నఁట. పిదప వేరే ప్రాంతముల కేఁగి నివసించుచున్నను, వీరి కీపేరు లనే వాడుక గల్గుచుండెను.

రానురాను వీరు స్వభాషనువిడిచి, యాంధ్రభాషనే మాతృభాషగఁ గైకొన నైరి. వీ రిప్పు డాంధ్రులే యైయున్నారు. పిదప నెల్లో విశాఖపట్టణమండలమందలి దిమిలి గ్రామమునకుం జేరి, యదియుం గూడ వేరొక ప్రధానస్థానముగ నేర్పఱుచుకొని దిమిలిద్రావిడు లనం బరగుచున్నారు. కాని పేరూరిద్రావిడులకు,దిమిలి ద్రావిడులకు, భోజన ప్రతిభోజనము లున్నను, వివాహసంబంధములు జరుగక నిలిచిపోయెను. ద్రావిడు లెవ్వరైనను ఆంధ్రులందువలె మేనమామకొమరితం బరిణయ మొనర్చుకొనరు. వీరి కిది నిషిద్ధము. వడమశాఖ ద్రావిడులును, బృహచ్చరణ ద్రావిడులును ఇక్కాలమున సంబంధబాంధవ్యము లొనర్చుకొనుచున్నారు.

ఇటులఁ గూడిన పదమూఁడుగోత్రములవారే కాక,పిదప ఆరామద్రావిడులనంబడువా రాంధ్రదేశమునకుం జేరిరి. ఇటులనే నెల్లూరు మండలమునఁగల పూదూరనుగ్రామము, కొందరు ద్రావిడులకు ప్రధానస్థానమై, వారు పూదూరుద్రావిడు లనంబరగుచున్నారు. వీరియం దొక చిత్రము కలదు. పూదూరుద్రావిడు లాంధ్రదేశమునఁ గాపురముండినవారు. "అయ్యా" లనిపించుకొనుచున్నను అరవదేశమునం దుండినవారు "అయ్యర్" లనిపించుకొనుచు సంద రేకముగ నుందురు.

ఈద్రావిడు లరవసీమలనుండి యాంధ్రదేశమునకు వలసవచ్చుటంగూర్చి సచరిత్ర నంతయు నొకగ్రంథముగ సంస్కృతమున వ్రాయుచుండిరఁట. దానికి "వంశకపిలె" యని పేరఁట. తాటియాకులపై వ్రాయఁబడిన యాగ్రంథము నేఁటికిని పేరూరునందొకరియింటఁ గలదనియు, అది జీర్ణదశయందు నామమాత్రావశిష్టమై యున్నదనియు ప్రతీతి కలదు.

పంచద్రావిడ శాఖలలో నొక శాఖవారు (బ్రాహ్మణులు చూడుఁడు.) ద్రవిడదేశవాసులు. (ద్రవిడదేశము చూడుఁడు) వేర్వేఱు కాలములందు చీలిన ద్రవిడశాఖలు పదునాఱు నేఁటికి గాననగుచున్నవి. వీరు శాకాహారులుగ నున్నారు. స్మార్తులకు అయ్యర్ అనియు, రామానుజీయవైష్ణవమతస్థులకు అయ్యంగార్, ఆచార్యర్ అనియు బిరుదనామము పేరునకుం

బిదపం జేర్చి వాడుదురు.

౧ ఆరామద్రావిడులు. వీరిలో కొందరాంధ్ర దేశమునకుం జేరి యట నారామద్రావిడు లను పేరుననే బరగుచున్నారు గాని అయ్యర్ బిరుద నామము వాడుటలేదు. స్మార్తశాఖకు, గురుక్కల్ శాఖకుం జెందిన సంబు లాంధ్రదేశమున నివాసము కుదిరినవారు తాముసు ఆరామద్రావిడ శాఖయె యందురు.

౨ కోనసీమ ద్రావిడులు- కోయంబతూరు మండలమునందలి పేరూరు ప్రాంతసీమ వీరి పూర్వస్థలము. వీ రాంధ్ర దేశమున కేతెంచి కాపురమును లేర్పఱచుకొని పేరూ రని యొక గ్రామము నిర్మించుకొని దానిని తమ ప్రధాన స్థాన మనిరి. కొందర రాంధ్రభూమియందు పేరూరుద్రావిడులు, లేక పెద్దద్రావిడు లను పేరం బరగుచున్నారు. వీరును అయ్యరు బిరుద నామము మాని వేచిరి.

౩ పూదూరుద్రావిడులు- వీరి పూర్వశాఖల నామము లెవ్వియో తెలియరావు. వీరొకప్పుడు నెల్లూరు మండలములోని పూదూరు ప్రాంతస్థులై పూదూరు ద్రావిడు లనుపేరం బరగినై అరవదేశమునం దుండువా రయ్యరు బిరుదనామమును, ఆంధ్ర దేశమునందుం జేరిన వా రయ్య బిరుద నామమును వహించు చుందురు.

౪ అష్టసహస్రము ౫ చోళి ౬ తన్నాయిరము ౭ తిల్లమువ్వాయిరము ౮ వడమలు	వీరు స్మార్తశాఖ- అయ్యరను బిరుద నామమువహించు వారు-

౯ తుమ్మగుంటద్రావిడులు- వీరి శాఖా నామము గ్రామనామ మని తెలియుచున్నది. స్మార్తశాఖ.

౧౦ బృహచ్చరణులువీరికిదిబిరుదమనికొందరును, వీరిది గ్రామనామము వహించిన శాఖ యని కొందరును వాడుచున్నారు. స్మార్తశాఖ

౧౧ శాక్తేయులు- తన్త్రోపాసకులు- శాక్తేయులు ,,సర్వం శక్తిమయం జగ”త్తని వీరి సిద్ధాంతము. స్మార్తశాఖ.

౧౨ వీరవైష్ణవులు- వీరు తాము అరవ శాఖలలో శుద్ధఅరవల మనియు, మధ్యమతస్థుల మనియు చెప్పుకొందురు. ఇతర అరవవారినుండి పడుచులం గొందురు. కాని యితరులకు తమ పడుచుల నీయమని యందురు. కాని ఇతరులతో పంక్తిభోజన మొనర్తురు.

౧౩ భాగవతులు- వీరు విష్ణుచిహ్నములం ధరించియు, శివభక్తియు, విష్ణుభక్తియుం గూడ గ్గి యుందురు. స్మార్తశాఖ యని తెలియు చున్నది.

౧౪ నంబిశాఖ ద్రావిడులు- ఆంధ్రదేశము నకుం గొంద రేతెంచి, తాము ఆరామద్రావిడులమనియు, నంబుల మనియు వాడుకొను చున్నారు. కన్నడదేశమునందు కూడ నివాస మేర్పఱచుకొనినవారు కలరు. నంబియార్ బిరుదము వీరిది కాదు.

౧౫ శ్రీవైష్ణవులు-వీరు రామానుజీయవైష్ణవులు. విశిష్టాద్వైత సిద్ధాంతమువారు. వీరియందు వడగలై, తెంగలై అను రెండు భేదములుగలవారుగ నుందురు. వడగలలు ఉత్తరసాంప్రదాయమువా రనియుం జెప్పుదురు. వీరు ముఖమున నామము క్రింద ముక్కుపైకి దిగునట్లు పాద మిడరు. తెంగలులు దక్షిణ సాంప్రదాయము వారని చెప్పుదురు. వీరు ముఖమున నామము క్రింద ముక్కుపైకి దిగునట్లు పాద మిడుదురు.

౧౬. గురుక్కల్- వీరు శైవుల మనియు, శివార్చనవృత్తి గలవార మనియుం జెప్పుకొందురు. వీరిలోం గొంద రాంధ్రదేశమునకుం జేరినవా రాదిశైవులమని వాడుకొనుచున్నారు.

వారికిని, అటువ దేశపువారి వలెనె గురుక్కల్ బిరుదనామము కలదందురు. గురుక్కల్ అను పదము గురుకుల మని చెప్పుదురు.

వీరు కంచితెగ యనియు, తిరువాలంగాడు తెగ యనియు, వాలాజాపేట తెగ యనియు మూడుభేదముల తెగలు కలవు. వీరు నాయక, దీక్షిత, భట్టర్ అని బిరుదనామములు ధరించి యుందురు. ఆగమప్రధానముగ జెప్పెడువేదమును వదలనివారు. బోధాయనసూత్రము వీరికి ప్రధానగ్రంథము. ద్రావిడ ఆంధ్ర కర్ణాటక దేశములందు శివాలయముల యర్చకులుగ నుందురు.

ద్రిషద్వతీనది—ఫలకీవనముగుండ ప్రవహించునదిగా వామనపురాణము ౩౪ యందు జెప్పఁబడినది.

అంబాలా. సర్హిండ్ పురములగుండా ప్రవహించి, రాజపుత్రస్థానముననునుక యెడారిం జొచ్చి ఇంకిపోవును. కన్నింగ్హామ్ పండితుఁడు కురుక్షేత్ర స్థానేశ్వరమున కాగ్నేయముగ ప్రవహించు రక్షీనది యనియు, కురుక్షేత్రమునకు దక్షిణపు ఎల్ల యనియు పొరపడి వ్రాసెను.

సరస్వతీనదితో సమమాగు వరుసనే ప్రవహించుచు, నిప్పుడు చిత్రాంగ్, చితాంగ్, చౌతాంగ్ అనుపేర్లచే వాడఁబడుచున్న దని Imperial Gazetter of India P. 26 లో నున్నది. అదియే సరియని పెక్కండ్ర యభిప్రాయము.

దృఢసేనుఁడు—మగధ బార్హద్రథసంతతి క్షత్రియుఁడు. తండ్రి సముఁడు. పితామహుఁడు ధర్మసూత్రుఁడు. పుత్రుఁడు సుమతి.

ద్రుణవము—ద్రోణాచార్యునిధనుస్సు (ధనుర్విద్య చూడుఁడు.)


ద్రుపద మహారాజు—అత్రి, చంద్ర, పూరు వంశక్షత్రియుఁడు. తండ్రి పృషద మహారాజు. కుమారుళ్ళు ధృష్టద్యుమ్నుఁడు, శిఖండి యనువారలు. కుమార్తె కృష్ణ. ఈమె ద్రౌపదీ దేవి; పాండవుల భార్య.


ద్రుపదుఁడు పాంచాలదేశాధిపతి. కాంపిల్య నగరము రాజధాని. ఈతఁడు ద్రోణాచార్యుని సహాధ్యాయుఁడు.

ద్రుపదమహారా జొనర్చిన యజ్ఞఫలితముగ ధృష్టద్యుమ్నుఁడును ద్రౌపదీదేవియు సితనికిం గల్గిరని చెప్పఁబడినది.

ద్రుపదమహారాజు వంశావళి :

అత్రి సంతతి. చంద్రవంశము. పురూరవ చక్రవర్తి, నహుషమహారాజు,
పూరుమహారాజు, హస్తిమహారాజు సంతతి.





ద్రుమత్రయము— ఆయుర్వేద వైద్య శాస్త్రమున పారిజాతపుచెట్టు, కొడిశపాలచెట్టు, రేలచెట్టు వీట్లకు పేరు.

ద్రోణ(లేక)కుంభస్తూపము— బుద్ధభగవానుఁడు నిర్వాణపద మందినపిదప నాయస్థుల నొక బ్రాహ్మణుఁడు ద్రోణకుంభముతోఁ గొలిచి ఎనిమిది భాగములుగ నొనర్చి వాట్లకై కల హించుచున్న యెనమండుగురు భూపతులకు పంచియిచ్చెనని చెప్పఁబడినది. ఆతావున నాకొలద్రోణకుంభముపై నొక స్తూపము నిర్మింపఁబడెను. ఆతా విప్పుడు B. N. W. Railway—Goldin Gunj స్టేషనునకు దక్షిణముగా నొక మైలు దూరమున నున్నది. అట నిప్పుడొక మసీదు కలదు. దానిని బంగాళ నవాబు హుశేన్‌షా నిర్మించెనని శాసనము కలదు. ఈతఁడు క్రీ. శ. ౧౪౯౮-౧౫౨౦ కాలమువాఁడని తెలిసెడిని. హుయ్యానత్సాంగు తన యాత్రాచరిత్రయం దిట్లు దానిని వివరించి యున్నాఁడు.

"బుద్ధభగవానుని అస్థికలకై భూపతులగు నెనమండుగురు మల్లులు కలహింప నుద్యుక్తులు కాఁగా, నావిప్రుఁడు తగవరిగ కుదిరి, ద్రోణ ప్రమాణముగ నున్న కుండకు లోన తేనె పూసి కొలిచి వాట్లం బంచెననియు, లోన నంటుకొనిన వానితో ఆకుండ నతనుంచి పైని స్తూపనిర్మాణ మాయెనని బలమగు వాడుక కలదు.

ద్రోణజిహ్వాగోత్రము— జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

ద్రోణనాభగోత్రము- ఆత్రేయగణము చూడుఁడు.

ద్రోణపరిమాణము— ముప్పదిరెండు సేరుల కొలపరిమాణము.

ద్రోణము(కుంభము-శూర్పము) ఆయుర్వేదమానము చూడుఁడు.

ద్రోణలవణము—ద్రోణిజము చూ.

ద్రోణాచలము(పర్వతము)-- సంయుక్తరాష్ట్రములందు కుమార్‌డివిజనులో నిప్పుడు దూనగిరి యనంబరఁగుచున్న పర్వతము.

ద్రోణాచల శిఖరము— కూర్మాచలమునఁ (కుమాన్ దేశము) గల యొకశిఖరము. దీని నిప్పుడు దూనగిరి (పర్వతము) యనుచున్నారు. దేవీపురాణము ౩౯ యందు దీని ప్రశంస కలదు.

ద్రోణాచార్యుఁడు—తండ్రి భరద్వాజ మహర్షి. కుమారుని పేరు అశ్వత్థామ. అశ్వత్థామ చిరంజీవి యని చెప్పఁబడినది. ద్రోణాచార్యునిభార్య కృపీదేవి. సోదరుఁడు కృపాచార్యుఁడు. ఆమె సత్యధృతి యని నామాంతరముగల శరద్వంతునికుమార్తె.

ద్రోణాచార్యుఁడు పాండవులకు ధనుర్విద్యాగురుఁడు. భారతయుద్ధమున ధృష్టద్యుమ్నునిచేఁ జంపఁబడిన వాఁడు. ఈతఁడు ద్రౌపదీదేవి తండ్రి యగు ద్రుపదమహారాజుయొక్క సహాధ్యాయి యని చెప్పఁబడినది.

ద్రోణాచార్యులనివాసదుర్గము— గోవిశాన దేశమునందు (ఇప్పటి కాశీపూర్ సీమయందు) కాశీపూరునుండి రెండున్నర మైళ్ళ దూరమునఁగల పాడుపడిన దుర్గము. ద్రోణాచార్యులనివాసమునకుఁగాను పాండవులునిర్మించి యిచ్చి రనియు, అటనే ఆఱువందల యడుగుల చతురమగు చెఱువునకు ద్రోణసాగర మనియు, అది ఆయనచేఁ ద్రవ్వింపఁబడిన దనియు ప్రతీతి కలదు. ఇది గంగోత్తరి కఱుగు యాత్రికుల పవిత్రతీర్థముగ స్నాన మాచరింపఁ బడుచున్న తావుగ నున్నది.

ద్రోణాయనగోత్రము— వాధూలస్వ లేక మిత్రఉపగణము చూడుఁడు.

ద్రోణి (గోని లేక బస్తా)—గోని లేక బసాగా నెనది. (ఆయుర్వేదమానము చూ. అంకెమనియుఁ గొంద ఱందురు.

ద్రోణిజము లేక ద్రోణలవణము— ద్రోణీలవణమునకు పేరు. దీని కింకను వారిజలవణము వార్ధిభవలవణము, వార్ధేయలవణము, ద్రౌణేయలవణము అని వాడుకనామములు కలవు. హిందీలో రేహుగవమానూన్ అని పేరనియు, కర్ణాటదేశమున దీనివాడుక గల దనియు వినదుము.

ద్రోణీద్వయము—ఆయుర్వేద వైద్య శాస్త్రమున చేదుపుచ్చ నీలిచెట్టులకు పేరు.

ద్రోణీప్రమాణము—నూటయిరువది యెనిమిది సేరుల కొలపరిమాణమునకు పేరు.

ద్రోణుఁడు(పక్షి)-తండ్రిమందపాలుఁడు. సుతులు ధర్మపక్షులు నల్గురు. ౧ పింగాక్షుఁడు, ౨ విబోధుఁడు, ౩ సుపత్రి, ౪ సుముఖి.

ఒకప్పుడు జైమినికి కొన్ని సంశయములు కల్గి మార్కండేయర్షి నడుగ, నీధర్మపక్షులఁ గూర్చి తెలిపి వాట్లచేఁ జెప్పించెనని చెప్పఁబడినది. అదియే మార్కండేయపురాణము. వీట్ల యుత్పత్తి భారతయుద్ధకాలమున ననియు, వీట్ల నివాసము వింధ్యపర్వతారణ్యమున ననియుం జెప్పఁబడినది.

ఇవి తొల్లింట విపులుఁ డను మునిసుతులగు సుకృశుఁడు, తుంబురుఁడు ననువారల (తండ్రి) శాపహతులై జన్మించిన జన్మాంతరమని చెప్పఁబడెను.

ద్రౌణి గోత్రము—భరద్వాజఉపగణము చూడుఁడు.

ద్రౌపదీదేవి (కృష్ణాదేవి)— పాంచాల దేశాధీశుఁ డగు ద్రుపద మహారాజు పుత్రిక; పాండవులభార్య. ఈమెసంతానము ఉపపాండవులు. ధర్మరాజువలన ప్రతివింధ్యుఁడు, భీముని వలన శ్రుతసోముఁడు, అర్జునునివలన శ్రుతకీర్తి, నకులునివలన శతానీకుఁడు, సహదేవునివలన శ్రుతసేనుఁడు. సోదరులు ధృష్టద్యుమ్నుఁడు, శిఖండి యనువారలు.

ద్వంద్వకిగోత్రము— కౌ ఉపగణము చూడుఁడు.

ద్వంద్వజము (విషమజ్వరము)— ఆయుర్వేద వైద్యశాస్త్రమున రెండుదోషముల తోఁగూడిన జ్వరమున కీపేరు వర్తించెడిని.

ద్వాత్రింశ ద్వ్రతపౌర్ణమి— మార్గశిరశుద్ధ పౌర్ణమి ద్వాత్రింశద్వ్రత మాచరించు వ్రత దినము.

ద్వాదశ కూటములు (పొంతనములు)— భరతదేశపు జ్యోతిషశాస్త్రమున, ముహూర్తభాగమునందు పెండ్లికుమార్తె పెండ్లికుమారుల యెన్నికయందు అన్యోన్యతా నన్యోన్యతల నెఱుంగుటకు పండ్రెండు కూటములు చెప్పఁబడినవి. అవి ౧ దినకూటము, ౨ గణకూటము, ౩ మహేంద్రకూటము, ౪ స్త్రీదీర్ఘకూటము, ౫ యోనికూటము, ౬ రాశికూటము, ౭ రాశ్యాధిపకూటము, ౮ వశ్యకూటము, ౯ రజ్జుకూటము, ౧౦ వేధాకూటము, ౧౧ వర్ణకూటము, ౧౨ నాడీకూటము ననంబడునవి. వీటికి పొంతనము లనియుం పేరు కలదు.

(ద్వాదశ) తేజోలింగములు— ౧ సౌరాష్ట్రదేశమున సోమనాథ లింగము. (గుజరాతు) బరోడాసంస్థానరాజ్యములోనిది.

౨ శ్రీశైలమున మల్లికార్జున లింగము. (కర్నూలుజిల్లా).

౩ ఉజ్జయినియందుమహాకాళేశ్వరలింగము. (మాళవదేశము).

౪ మాంధాతృ క్షేత్రమున ఓంకారేశ్వర లింగము. (ఓంకారక్షేత్రము).

౫ హిమాలయమున కేదారేశ్వరలింగము. (బదరీకేదారము).

౬ డాకినీక్షేత్రమున భీమశంకరలింగము-నిజాంరాజ్యము. (పూనాప్రాంతము).

౭ కాశీక్షేత్రమున విశ్వేశ్వర లింగము. (బనారస్ నగరము).

౮ గోదావరీజన్మస్థానమున త్ర్యంబకేశ్వర లింగము. (నాసికాప్రాంతము)

౯ చితాభూమి (వైద్యనాథము) యందు వైద్యనాథ లింగము. Jajah Railway Station E. I. R.

౧౦ దారుకావనమున నాగేశ్వరలింగము.

౧౧ రామేశ్వరమున రామనాథలింగము. (రామనాథ్ జిల్లా).

౧౨ శివాల్యమున ఔరంగాబాదుకడ ఎల్లోరాపట్ట ఘుష్మేశ్వరలింగము- (నైజాము రాజ్యమున దౌలతాబాదునుండి ఏడుమైళ్ళదూరము నఁగల శివాలయ మనంబడు తావున) ఔరంగాబాదునుండి ౧౫ మైళ్లు. ఇవి శివపురాణము ౧-౩౮-౧౫ యందు ప్రశంసింపఁబడినవి.

శ్లో॥ సౌరాష్ట్రే సోమనాథంచ శ్రీశైలే మల్లికార్జునమ్॥ ఉజ్జయిన్యాం మహాకాల మోంకారే మమరేశ్వరే॥ కేదారం హిమవత్పృష్ఠే డాకిన్యాం భీమశంకరం॥ వారణాస్యాంచ విశ్వేశం త్ర్యంబకం గౌతమీతటే॥ పరల్యాం వైద్యనాథంచ నాగేశం దారుకావనే॥ సేతుబంధేతు రామేశం ఘుష్మేశంచ శివాలయే॥ ద్వాదశైతానినామాని. ...

(శివపురాణే)

ద్వాదశపవిత్రసరస్సులు—

౧ మందరోసవరము.

౨ అచ్ఛోదసరోవరము. (కాశ్మీరదేశము లోనిది).

౩ లోహితసరోవరము. (టిబెట్టునందురఖస్థల్ అనంబడు రావణహ్రదము).

౪ మానస సరోవరము (టిబెట్టులో కైలాస శిఖరముకడ నున్నది).

౫ శైలోదము. (ఉత్తరకురు దేశమున మేరు-మందరముల నడుమ నున్నది.)

౬ బిందుసరోవరము (ఉత్కల దేశమున భువనేశ్వరముకడ నున్నది (గంగోత్తరికడనని కొందఱనుచుందురు).

౭ శాయనసరోవరము.

౮ విష్ణుపదసరోవరము.

౯ చంద్రప్రభాసరస్సు.

౧౦ పయోదము.

౧౧ ఉత్తరమానసము. (కాశ్మీరమున హరిముఖపర్వతముకడ గంగాసర స్సనునది) (గంగాజల్ సరస్సు).

౧౨ రుద్రకాంతము.

ద్వాదశపుష్కరములు- పుష్కరములు చూడుఁడు.

ద్వాదశమస్తావస్థలు-అవస్థాత్రయము చూడుఁడు.

ద్వాదశ రాజమండలము నీతి యందు ప్రభుత్వమునకు వీరు సంబంధులుగాఁ జెప్పఁబడిరి. ౧ అరిమిత్రమిత్రుఁడు, ౨ మిత్రమిత్రుఁడు, ౩ అరిమిత్రుఁడు, ౪ మిత్రుఁడు ౫ అరి, ౬ విజిగీషువు, ౭ మధ్యముఁడు, ౮ ఉదాసీనుఁడు, ౯ పార్ష్ణిగ్రాహుఁడు, ౧౦ ఆక్రందుఁడు, ౧౧ పార్ష్ణిగ్రాహాసారుఁడు, ౧౨ ఆక్రందాసారుఁడు.

ద్వాదశరాసులు—జ్యోతిషశాస్త్రమున మేషము, వృషభము, మిథునము, కర్కాటకము, సింహము, కన్య, తుల, వృశ్చికము, ధనుస్సు, మకరము, కుంభము, మీనము నని రాసులు పండ్రెండు.

రాశిలో సగము భాగమునకు హోరాయనియు, మూఁడవ భాగమునకు ద్రేక్కాణమనియు, తొమ్మిదవ భాగమునకు నవాంశ (దీనినే అంశయనియు నందురు) యనియు, పండ్రెండవభాగమునకు ద్వాదశాంశ యనియు, ముప్పదియవభాగమునకు త్రింశాంశ యనియు నందురు. ఈ రాశి హోరా, ద్రేక్కాణము, నవాంశ, ద్వాదశాంశ, త్రింశాంశలకు షడ్వర్గమనుపేరు కలదు. రాసుల ప్రమాణములు వేర్వేఱు దేశముల వేర్వేఱుగ పరిగణింపఁబడుచున్నను సర్వసాధారణముగ వాడు ప్రమాణపు గడియల నిందు పొందుపఱచితిమి.

ద్వాదశవిధపుత్త్రులు-పుత్త్రులు పండ్రెండువిధములు చూ.

ద్వాదశవేదనలు— వేదనలు చూడుఁడు.

ద్వాదశశివరాత్రులు--శివరాత్రులు చూ.

ద్వాదశాదిత్యులు-ఆదిత్యగణము చూ. ఆదిత్యులు చూ.

ద్వాదశాయతనములు—ఆయతనములు చూ.

ద్వాదశాయనము--[illegible]మతధర్మమున ౫ జ్ఞానేంద్రియములు, ౫ కర్మేంద్రియములు, ౧ మనస్సు, ౧ బుద్ధి. ఈ పండ్రెండు [illegible] ద్వాదశాయనమని పేరిడియున్నారు. ఆరాధించుట భక్తితో బాగ [illegible] పుటనో యని యెఱుంగఁదగినది.

ద్వాయనగోత్రము-[illegible] ఉపగణము చూడుఁడు.

ద్వారకలు ద్వారకలు ౫. పంచద్వారకలు. శ్రీకృష్ణునినగరము. ఇది సౌరాష్ట్రదేశము లోనిది. (ఇప్పటి గుజరాతునం దున్నది).

౧ గోమతీద్వారక-గోమతీ నదీసాగరసంగమున నున్నది.

౨ భేటీద్వారక- (భేటీ యన హాశ్శీలు, సుంకమనియు కలిసికొనుట యనియు నర్థములు.)

౩ కావడీద్వారక.

౪ శ్రీనాథద్వారక.

౫ మోటీద్వారక.

ద్వారకేశి లేక ద్వారకేశ్వరీనది-- ఇది బంగాళమునందు బిష్ణుపూర్ అనంబడు తావునకు సమీపమునం బ్రవహించుచు దల్కి-శోర్ అను పేరం బరంగుచున్నది. రూపనారాయణీనదియొక్క ఒక శాఖానది. (సుమహాదేశము చూడుండు). ద్వారకేశ్వరీనది శిలావతీనదిలో కలిసి రూపనారాయణీనదియై హుగ్లీ నదియందు సంగమించును.

ద్వారసముద్రము (దొరసముద్రము) ఇది పూర్వము హోయిసల (బళ్ళాల) వంశ నృపతుల రాజ్యమునకు రాజధానియై పేరొందిన పురము. ఇప్పుడు పాడై ఇటనొచిన గ్రామము హాలిబే డను పేరం బరంగుచున్నది. బెంగుళూరు పూనాశ్లైను (ఇనుపదారి) పై నున్న బనావర స్టేషనునుండి బేలూరునకు పోవు పదునేనుమైళ్ళ దూరమున దున్నది. హాలిబేడునందు పేరొందిన సుప్రసిద్ధమైనకట్టడములు సనాదినము పెక్కండ్రు దూరదేశములనుండి యరుదెంచి దర్శించుచుందురు. అందుహోయిసలేశ్వర దేవాలయము ముఖ్యమైనది. ఇది క్రీ. వె. పదునొకండవ శతాబ్దమున ప్రారంభింపంబడె నంట. కాని పూర్తికానేలేదు. చక్కని పనితన మని ప్రసిద్ధి గాంచినది. ఫెర్గుస్సన్ పండితుండు "Had it been completed, it is one of the buildings on which the Advocate of Hindu Architecture would decide to take his stand". అని వ్రాసి యుండెను. ఇంకను పెక్కండ్రు పరిశీలకులు ఈ పని తనము Gothic Architecture కన్న నెక్కువ సౌందర్యము గలదని నుడివి యున్నారు. దీనికిం బిదపం జెప్పందగినది కేదారేశ్వర దేవస్థానపుపనితనము. కాని దీనియందొక బలమైన చెట్టు పుట్టి, దీనిం బద్దలుచేసిపడ ద్రోసినది. కొన్ని జైను దేవళము లిట చూడం దగినవి కలవు. అందలి నల్లరాతి స్తంభములనునువు రెండుసార్లు నీడలం బ్రతిఫలించుచు నచ్చెరువు గొల్పెడిని. (బేలూరు చూడుండు). ఒకప్పుడు హాలిబేడునకు తలకాడ్ డని పేరుగూడ నుండెనంట.

ద్వాలిజమ్ (Dualism) — ఒకటి కొకటి వ్యతిరేకమైనవిగ నుండునవి గాని, యొకటికొకటి యనుకూలించునవిగ నుండునవి గాని రెండు ముఖ్యపద్ధతులపై నాధారపడి నిలిచియుండు సిద్ధాంతములు.

ఇవి మంచిచెడ్డలు, బుద్ధిజ్ఞానములు, మనోబుద్ధులు, Matter & Spirit (పదార్థశక్తులు). ఇట్టువైనను రెండింటియం దాధారపడి (ఒకటి నొకటి వీడని రెండింటియం దని భావము) నిలిచిన నను నమ్మకము. మతమైనను, ఏయితరమైనను అని యొప్పుంగునది.

ద్వికారములు-ఆయుర్వేదవైద్యశాస్త్రమున యవక్షారము, సజ్జక్షారములకుం బేరు.

ద్విక్షీరములు—ఆయుర్వేదవైద్యశాస్త్రమున ఆవుపాలు, మేకపాలు వీటికి పేరు.

ద్విజన్ములు (ద్విజులు)—బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు. వీరికి ద్విజన్ములని పేరు. ఉపనయనసంస్కారము రెండవజన్ముముగ నెంచంబడుచున్నది.

మఱియు నోటిపండ్లు (దంతములు), అండజములు (గుడ్లనుండిపుట్టుపక్షులు) మొదలగు వాట్లనుగూడ ద్విజన్ము లనియనుటయుం గలదు.

ద్విజవ్రణము- ఆయుర్వేదవైద్యశాస్త్రమున దంతములయొక్క మాంసపుచిగుళ్ళయందు కురుపు పుట్టి చిగు ళ్ళుబ్బియు చీము కారు రోగమునకు పేరు.

ద్విజిహ్వారోగము— ఇదికంఠరోగము. ఆయుర్వేద వైద్యశాస్త్రమున దీని నధిజిహ్వారోగ మనియు నందురు.

ద్వితీయత్రిఫలములు—ఆయుర్వేద వైద్యశాస్త్రమున ద్రాక్ష, ఖర్జూరము, చల్ల గుమ్మడు (కాయ) లకు పేరు.

ద్వితీయ బౌద్ధమత మహాసభ — రెండవ బౌద్ధమతమహాసభ. మగధరాజ్యము చూడుడు.

ద్వినిశ— ఆయుర్వేద వైద్యశాస్త్రమున పసుపు, మానిపసుపులకు పేరు.

ద్విపాదపార్శ్వాసనము-యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలో నొకటి.

రెండు మోఁకాళ్ళు భూమి నాని నిలుచుండి రెండుపాదములు పిఱుఁదుల క్రింటునట్లు కాళ్లను మడిచి భూమిమధ్యమున దృష్టుల నిల్పి హృదయముకడ చేతులు జోడించి యుంచుట, ద్విపాదపార్శ్వాసనమనంబడును.

ఇందువలన ఊర్ధ్వరేతస్కుఁడగునని చెప్పఁబడినది.

ద్విపాదశిరాసనము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలో నొకటి. ఈ యాసనము పాశినీముద్రిగతమనియు, వజ్రోళిముద్రగితమనియు, వామపాదశిరమనియు, దక్షిణపాదశిరమనియు నాల్గువిధములుగ నున్నది.

౧ పాశినీముద్రిగతము- కూర్చుండి రెండు పాదములు మెడపైకి ఎత్తి ఉంచుకొని హృదయస్థానమందు చేతుల జోడించుట.

౨ వజ్రోళిముద్రగతము-కూర్చుండి రెండు పాదములు మెడపైకి ఎత్తి ఉంచుకొని, రెండు చేతులు భూమి నానించి ఆబలమున శరీరమును పైకి లేవనెత్తుట.

3 వామపాదశిరాసనము- ఒక్క యెడమ పాదమె మెడపైకి ఎత్తి ఉంచుకొని కూర్చుండి చేతులను హృదయస్థానమున జోడించుట.

౪ దక్షిణపాదశిరాసనము - ఒక్క కుడి పాదమె మెడపైకి ఎత్తి ఉంచుకొని కూర్చుండి చేతులను హృదయస్థానమున జోడించుట. కడపటి రెండింటియందు రెండవకాలు ముడుచుకొని కాని, చాచుకొనిగాని యుండవలెను. ఇందువలన కుండలినీప్రబోధము గల్గునని చెప్పఁబడినది.

ద్విభల్లకము—బాణాగ్రములు చూ.

ద్విమాషములు (మాషద్వయము) ఆయుర్వేద వైద్యశాస్త్రమున కాలుపెసర, కాలుమినుములకు పేరు.

ద్విమీఢుఁడు—అత్రి, చంద్ర, పూరు సంతతి తృతీయుఁడు. లింగ్రికీ హ సిమహారాజు.

ద్విలవణములు—ఆయుర్వేద వైద్యశాస్త్రమున సైంధవ, సౌవర్చలవణములకు పేరు.

ద్వివార్తకీ (వార్తకీద్వయము)- ఆయుర్వేదవైద్యశాస్త్రమున వాకుడు, నేలములగలకు పేరు.

ద్వివిదుఁడు- వానరుఁడు. నరకాసురుని చెలికాఁడు. మైందునిసోదరుఁడు. శ్రీకృష్ణుఁడు నరకాసురుని చంపెనని పగబూని చాలతొందరలు కల్గించి బలరామునిచే నిహతుఁడైనవాఁడు.

ద్వివిధ దుఃఖములు-దుఃఖములుచూ.

ద్వైహాయన గోత్రము-- విశ్వవగణము చూడుఁడు.

ద్వీపకల్పము (పెనెన్సులా) - Peninsula— ద్వీపకల్పము.మూఁడు వైపులనీటిచేఁ జుట్టఁబడిన భూభాగము. Land Portions చూడుఁడు.

ద్వీపము (ఐలండ్) Island— ద్వీపము అన్ని వైపుల నీటిచేఁ జుట్టఁబడినభూభాగము. ఇట్టి ద్వీపముల సముదాయమునకు ఆర్కిపిలెగో అని పేరు. Land Portions చూడుఁడు.

ద్వీపసప్తకము(సప్తద్వీపములు)—

౧ పుష్కరద్వీపము- దీనిం దొల్లి సవను

డను మహారాజు పాలించెను. ఈ ద్వీపమున నొక పెద్దమఱ్ఱిచెట్టు కసుబ్రసిద్ధివడసియుండెను. ఇందు బ్రహ్మదేవుని యాలయ ముండెను.

౨. శాకద్వీపము- దీని నొల్లి హవ్యుఁడను మహారాజు పాలించెను. ఇందొక టేకుమ్రాను ప్రసిద్ధివడసి యుండెను. మఱియు నిందు శేష శాయియగు విష్ణుదేవుని యాలయము ప్రసిద్ధి వడసియుండెను. ఇది యుదయాచల Eastern Ghats ప్రాంతము.

౩ క్రౌంచద్వీపము- దీని నొల్లి ద్యుతిమంతుఁడను మహారాజు పాలించెను. ఇందు క్రౌంచ పర్వతము (క్రౌంచపర్వతము, మానససరోవర కైలాసశిఖర ప్రాంత హిమవత్పర్వత శాఖ) క్రౌంచపర్వతము గుండా భరత దేశమునుండి మానససరోవరమునకు మార్గముండెను. (దీనిని నీతి పర్వతమార్గ మని Note Pass అనిపోల్చు చున్నారు). కుమారస్వామి యీ మార్గముం జేసెనని చెప్పఁబడినది. ఈ ద్వీపమున నొక శివాలయము గొప్ప ప్రసిద్ధి గాంచియుండెను.

౪ కుశద్వీపము-దీని నొల్లి జ్యోతిష్మంతుఁడను భూపతి పాలించెను. ఈ ద్వీపమున దర్భ గడ్డి విస్తారముగ నుండుటంగాన నీపేరయ్యెను. మందర పర్వత మీ ద్వీపములోనిది (మందరగిరి భాగల్పూరుమండలములోని బంకా సబ్ డివిజ నులో నున్నది. గాన తొల్లింటి యంగదేశ ప్రాంతమై యుండనోపు.)

౫ శాల్మలద్వీపము- దీని నొల్లి వపుష్మంతుఁడను భూపతి పాలించెను. ఈ ద్వీపమున బూరుగవృక్షములు ప్రసిద్ధి. రామాయణప్రసిద్ధ మగు సంజీవిపర్వతము (ద్రోణగిరి లేక ద్రోణా చలము) ఈద్వీపములోనిది. ద్రోణపర్వతమును ఇప్పటి సంయుక్త రాష్ట్రములలోని కుమాన్ డివిజన్ (నాగాద్రాచలము)తో పోల్చియున్నారు.

౬ ప్లక్షద్వీపము - దీని నొల్లి మేధాతిథి యనుఱేఁడు పాలించెను. ఇందు జువ్విచెట్లు ప్రసిద్ధి. ఈద్వీపముగుండా విపాశ, లేక విపాట్ అను నది పూర్వకాలమున నంతర్వాహిని యై ప్రవహించెనని చెప్పఁబడినది. విపాశ నది ఇప్పుడు బియాస్ (Beas) అని పిలువఁబడుచు సింధునది యందు చేరుటకు పాంచాలముగుండా ప్రవ హించు చున్నది. మఱియు నీదేశపుప్రజలు చంద్రుని పూజించువారనియు,చంద్రుఁడు లేని దినంబుల నుపవసించువారనియుం జెప్పఁబడినది.

౭ జంబూద్వీపము- నేరేడుచెట్లవలన నీద్వీప మున కీపేరు గల్గెను. జంబూనదియు నీద్వీపము గుండా ప్రవహించుచుండెను. తొలుత జంబూ నదియందిసుకతోఁ గలిసి కనుగొనఁబడుట బంగా రమునకు జాంబూనద మని పేరుగల్గె నఁట. ఇది గొప్పభూభాగ మగుట ననేకదేశములుగ పెక్కుమహారాజులు పాలించుచుండెడివారు.

మఱియు కొంతకాలము సింహళమును, దీనినేలు భూపాలుర యధికారముక్రింద నుండెడి దఁట. అనఁగా సామంతరాజ్యముగ నుండ నోపు. జంబూద్వీపముక్రింద ఎన్మిదియుపద్వీపము లుండెనఁట. అవి ౧ స్వర్ణప్రస్థము, ౨ చంద్ర శుక్ల, ౩ ఆవర్తనము, ౪ రమణక ద్వీపము, ౫ మందహారణము, ౬ పాంచజన్యము, ౭ లంకా,౮ సింహళము. (దీనికి రత్నద్వీపమనియుం బేరుండెను.)

అష్టాదశ ద్వీపములు:— ౧ రమ్యకము, ౨ రమణకము, ౩ ద్వారక, ౪ సింహళము, ౫ కైవల్యద్వీపము, ౬ మలయము, ౭ అశ్వ భద్రము, ౮ కేతుద్వీపము, ౯ గోభిద్వీపము, ౧౦ మాల్యవంతద్వీపము,౧౧ పుష్కరద్వీపము, ౧౨ ఋషభద్వీపము, ౧౩ రైవతద్వీపము, ౧౪ నిమ్లోచనము, ౧౫ నిరామయ ద్వీపము, ౧౬ పారావారము, ౧౭ చౌరక్షేత్రము, ౧౮ మాల్యద్వీపము.

ద్వీపసముదాయము — ఆర్చిపెలెగో చూడుడు.

ద్వైత (మధ్వ) మతనిషేధములు— ౧ పరమేశ్వరుండగు శ్రీహరి నిర్గుణుం డనుట, ౨ పరిపూర్ణశూన్యతం బలుకుట, ౩ శ్రీహరి కన్న నధికు లుందు రనుట, ౪ విష్ణుదేవునకు సమాను లుందురేమో యని (సంశయించి) వెతకుట, ౫ విష్ణుదేవుని యవతారములందు గుణభేదము లరయుట, ౬ విష్ణుభక్తులను మీరుటను వినుచుండుట, ౭ పరమేశ్వరుండగు హరికి పుట్టుకయు, చావు ననిపల్కుట, ౮ విష్ణుమత గ్రంథములను నిరసించుట. ఇవి అష్టనిషేధకార్యము లని చెప్పంబడినది.

ద్వైత (వాద) మతము (లేక మధ్వ మతము)—ఇది సద్వేదాంతవాద మతము లలో నొకటి. ఇది తొల్లింటి వైష్ణవమతమునుండి వేరె సమతము. ఈమతప్రవర్తకులు ఆనందతీర్థ జగద్గురులు. ఈ మహనీయుండు వాయుదేవుని యవతారమని ఈమతస్థులు చెప్పుదురు. తండ్రి శివరూప్యమనెడి పాచకగ్రామ నివాసి యగు మధ్య దేహభట్టు. తల్లి వేదవతీదేవి. శాలివాహన శకము ౧౦౪౦ విళంబిసంవత్సర ఫాల్గుణ చతుర్దశియందు జన్మించి రట. జన్మనామము వాసుదేవాచార్యులు. గురునిపేరు అచ్యుతప్రేక్షులు. తమ్మునిపేరు విష్ణుతీర్థులు. సన్యాసాశ్రమముం గైకొనినపిదప నామధేయ మానందతీర్థులు. వీరు రచించినగ్రంథములలో ప్రధాన మైనవి—బ్రహ్మసూత్రభాష్యము, ఋగ్వేదభాష్యము, ఉపాధిఖండనము, ప్రపంచమిథ్యాత్వానుమాన ఖండనము, తత్త్వవివేకము. ఏరు రచించిన గ్రంథములు ముప్పదియేడని చెప్పంబడినది.

వీరికి వ్యాసర్షి ఎన్మిది సాలగ్రామము లిచ్చి రనియు, అం దారు సుబ్రహ్మణ్యమునందునను, ఒకటి ఉడిపియందునను, ఒకటి మధ్యతాలమునందునను ప్రతిష్ఠించి రనియు, ద్వారకనుండి యేతెంచిన యొక ఓడయందు వీరి కొకకృష్ణ విగ్రహము లభింప దానిని ఉడిపియందు ప్రతిష్ఠించిరనియుం జెప్పంబడినది.

ఈమహనీయునకు నల్వురు ప్రధానశిష్యులుండిరట. అందు జయతీర్థులు లేక టీకాచార్యులను అవాంతరశిష్యులనువారిని తమగ్రంథములకు వ్యాఖ్యాన మొనర్ప నియమించి రట. పద్మనాభతీర్థు లనువారిని తమకుం బిదప తమ మతాధిపత్యగురుస్థాన మధిష్ఠించునటులను, నరహరితీర్థులు, మాధవతీర్థులు, అక్షోభ్యతీర్థులను ముప్వురను ద్వైతసంప్రదాయప్రవర్తకులుగను నియమించిరట. వీరు మతియును డెబ్బదియేడు సంవత్సరముల ఆరునెలల ఇరువదిదినములు మత బోధ లొనర్చి, పదప బదరికాశ్రమమున కేగి యట వసించుచున్నా రట.

ఈమతమున విష్ణుప్రాముఖ్యము చెప్పంబడినది. శ్రీహరి సర్వోత్తముండై సర్వేశ్వరుండు. జగత్తు, ఆత్మలు, ఈశ్వరుండు అనునవి తత్పదార్థములు. జగత్తు ఈశ్వరునిచే నిమిత్తకారణముగ సృష్టింపబడినది. అనంతా జగద్వస్తువులు బ్రహ్మపదార్థములు కావని భావము. అయినను జగత్తు మిథ్యకాదనియు సత్యమనియుం జెప్పంబడినది.

జగత్తు—లోకము లనేకములు కలవు. అందు శ్రీహరి యుండులోక మొకటి కలదు. లోకములలో నొకటికొకటి భేదము చెప్పంబడినది. జీవ ఆత్మలు అనేకములు కలవు. అవి స్థిరములు నశించునవి కావు. ఆత్మ లస్వతంత్రతత్త్వములని చెప్పంబడినవి. ఆత్మలు సుస్వభావాత్మ లనియు, దుష్టస్వభావాత్మ లనియు, మిశ్రస్వభావాత్మ లనియుం ద్రివిధము. సుస్వభావాత్మలు శ్రీహరి కరుణకుపాత్రములై సుశ్లోకములుగం దనరునవి. దుష్టస్వభావాత్మలు నరకవాసక్లేశ మనుభవించెదరు. మిశ్రస్వభావాత్మలు మితిలేని జన్మము

లపాశ్లేయం బడుచుండెడిని. ఆత్మలస్వభావము, మార్పు, స్వతంత్రత శ్రీహరియందే కలదు. వేర్వేరు కార్యములకును వేర్వేరు లోకములకును అప్పటప్పట శ్రీహరిచే నియమింపబడి ఆత్మలు జన్మింప పంపంబడుచుందురు.

శ్రీహరిసామీప్యమున మోక్షసుఖమనుభవించుటయందునను, నరకవాసక్లేశమందునను, ఆత్మకధికారముల మేరకంతరాయములు కలవు. ప్రాణసమూహమంతయు తారతమ్యానుసారముగ శ్రీహరికి గింకరులే. ఆత్మలకు నిర్మల భక్తియె మోక్షమార్గోపాయమనియు, కింకరత్వమున స్వాత్మ సుఖానుభవము ముక్తియనియుం జెప్పంబడినది.

ద్వైతసిద్ధాంతమున ప్రత్యక్షాన మానశాబ్ద ప్రమాణములు మూండు నంగీకరింపం బడినవి.

ఈశ్వరుండు- సమస్త వేద శాస్త్రసముధిగమ్యుండగు శ్రీహరియె పరాత్పరుండనియు, స్వాతంత్ర్య మనియుం జెప్పంబడినది. హరిసర్వోత్తముండనియు, వాయువు జీవోత్తముండనియుం జెప్పంబడినది. మరియు నీమతస్థులు వాయువు త్రుండగు నాంజనేయుని ముఖ్యప్రాణ దేవుండని వాడుదురు.

ఈమతసిద్ధాంతమున పంచభేదములు ప్రధానములు. అవి ఆత్మేశ్వరులకు భేదము. ఈశ్వరునకు లోకములకు భేదము. ఆత్మలకు లోకములకు భేదము. ఆత్మకు జీవమునకు భేదము. లోకమునకు లోకమునకు భేదము. ఇవి యెన్నటికిం గలియునవి కానేరవు.

ఆనందతీర్థ సిద్ధాంత మేరకు ఆత్మల చర్యలు నసుసరింపంజేయుటకు మహాప్రళయములును, వాట్లమధ్యమధ్య అప్పటప్పట కొన్ని లఘుప్రళయములును సంభవించుచుండునని చెప్పంబడినది. మరియు అష్టనిషేధములు చెప్పంబడినవి. అవి ౧ శ్రీహరి నిర్గుణుండనరాదు. ౨ శ్రీహరి పూర్ణకామ్యుండనరాదు. ౩ శ్రీహరికన్న ఎరు లనరాదు. ౪ శ్రీహరికి సము లనరాదు. ౫ శ్రీహరి యవతార గుణభేదమరయరాదు. ౬ శ్రీహరిభక్తుల దూషించుట వినరాదు. ౭ శ్రీహరి జన్మించుట మృతినందుట యనరాదు. మతగ్రంథముల నిరసింపరాదు. ఈదోషములకు నరకనాసక్లేశభరమె శిక్షగాన, ద్వైతమతస్థుండు అన, విన, కన, జన రాదని చెప్పంబడినది.

ద్వైతమార్గమున ముక్తిసాధనవిధానమగు శ్రీహరి యర్చన త్రివిధము- ౧ అంకనము, ౨ నామకరణము, ౩ భజనము నని.

అంకన మన శ్రీహరి యాయుధము లగు సుదర్శన (చక్ర), శంఖముల భుజములందంకన మొనర్చుకొనుట.

శ్లో. దక్షిణేతు కరే విప్రో
బిభృయాద్వై సుదర్శనమ్
సవ్యేన శంఖం బిభృయా
దితి వేదవిదో విదుః ॥

అని చెప్పంబడి యున్నది. ఇది గురురాయలచే సశాస్త్రీయముగను, నిత్యము గోపీచందనమునను ధరింప వలయును. శ్రీహరి పవిత్రనామములను పుత్రాదుల కిడి స్మరణానుకాలముగ వారు కొనునటుల పిలుచుచుండుటకు "నామకరణ" మని పేరు. ఇంక మూండవది భజనము. జిహ్వా, శరీర మానసముల మూంటిచే నొనర్పందగినది. సత్యవాక్ప్రియము, దయావచనములు జిహ్వచే నొనర్పందగినవి. పవిత్రవిద్యాభ్యాసము, భక్తి చింతన, మానసముచే నొనర్పందగినది. శ్రీహరిం బూజించుట శరీరముచే నొనర్పందగినది. ఇందు దయ, ప్రేమ, సత్కార్యాచరణాసక్తి, భక్తి ప్రధానము. భగవద్జ్ఞానము ముఖ్యము.

శ్రీహరిం బూజించునపు డితరుల నర్చించుటలో నంతరాయములు కలవు. తొలుత సర్వోత్తముండగు శ్రీహరిని, లక్ష్మీదేవిని, బ్రహ్మ,

వాయుమూర్తి, సరస్వతి, అంజనాదేవి, గరుడుఁడు, శేషుఁడు, రుద్రుఁడు, వారిభార్యలు అందరికన్న ముఖ్యముగ ముఖ్యప్రాణదేవుండగు నాంజనేయులం బూజింప వలయును.

ద్వైతవనము (దేవవనము, దేవీవనము, దియోబంద్, దేవీకుండము)— పాండవు లజ్ఞాతవాసమునకుఁ బ్రవేశింపకపూర్వము ద్వైతవనమున నాఁగి, వార్తలం దెలియ హస్తినాపురమునకు చారు నంపరి. ఇప్పటిపేరు దియోబంద్ (పురము).

ఇప్పటి మీరట్పురమునకుత్తరమున ౪౦మైళ్ల దూరమునం గల దియోబం దని పలువఁబడు తావు. ముజఫర్ నగర్ ప్రాంతము. ఇట దేవీకుండ మనుచిన్నసరస్సును, దానింజుట్టి దేవాలయములును కలవు. ఇది యాత్రాస్థలము. దియోబంద్ అన దేవీవన మని యర్థ మఁట. దీనింగూర్చిన ప్రశంస మహాభారతమువనపర్వము -౨౪ యందు గానవచ్చును.

మఱియు నిది కర్మ(పూర్వ) మీమాంసకర్త యగు జైమిని జన్మస్థానము. ఈతఁడు వ్యాస మహర్షి శిష్యుఁడు.

ద్వైపాయనసరస్సు (లేక హ్రదము)- ఇది కురుక్షేత్రమందున్న ఒకసరస్సు. దుర్యోధనుఁడు తనసైన్య మంతయు మడిసిన కతన నిందు జలస్తంభన మొనర్చి కొంచెముకాలము డాఁగి యుండెనఁట.

ఘటకము-పదునాల్గు వడ్ల పరిమాణము, లేక పదునాలుగు సేర్ల పరిమాణము.

ఘట్టకుటీప్రభాతన్యాయము— ఒక బండివాఁడు రాత్రి భోజనమునకుం బిదప బండి పూంచి తెల్లవారువఱకు పట్టణపుఆశీలు సుంకము కట్టు కడ కేతెంచుచుండువాఁ డఁట. అట సుంకము చెల్లించుట తప్పించుకొనఁ దలఁచి వేగముగా బండింబూంచి (మొకతరి)వేఱుమార్గమునం జని చుట్టు తిరిగి యెక్కడకుం జేరువఱకు తెల్లవారెనఁట. ఇట తెల్లవారకుండుటకి ఆసుంకరి నిద్రించుచుండు ననియు, అత్తరిని సుంక మీయక యె దాఁటనగు నని భావముగా తోఁచుచున్నది. మోసగింపఁబోయినతలంపుతో తప్పించుకొన ప్రయత్నించియు దొరకిపోవుట కీ న్యాయము వర్తించెడిని.

ధనకటకము —ధరణీకోట కీపేరు వాడుకయం దుండెను. (అమరావతి) ధరణీకోట రాజ్యము చూడుఁడు.)

ధనగు గోత్రము —ధనగుండకుల చూ.

ధనగుంతకుల గోత్రము- ఆర్య వైశ్యుల ౧౦౨-గోత్రములలో నొకటి. (వైశ్య గోత్రములు చూడుఁడు).

ధనగుండకుల(ధనగు, లేక ధనదకుల)గోత్రము. ఏకాగ్నేయ (౬౧) గోత్రము. వ్యాసగణము. వ్యాసనగోత్ర(సంస్కృత)ము - సంవర్తికిని- ఆపస్తంబయజుశ్శాఖ - ప్రమాణగ్రంథమాద్య ప్రవరిఖుడు- సమానగోత్రము సంవర్తకస-ధర్మేశుఁడు దేవత-ధర్మాంబ భార్య. కృష్ణాతీరము తపస్థానము. ధర్మసరస్సు తటాకము. జపము దశలక్ష-దీపములు ౨౦. క్షేత్రసంఖ్య ౨౦. ధాన్యదానము. దానిమ్మ వర్జనీయము.

ధనంజయగణము—ఇది విశ్వామిత్ర సంతతియందలి మొకగణము.

(౯) ధనంజయగణమున గోత్రములు (౧౪)—

౧ అశ్వవత, ౨ ఉద్రాన్తక, ౩ కర్మథి, ౪ కార్దిషి, ౫ తారకృ, ౬ ధనంజయ, ౭ పరహృ, ౮ పాణిని, ౯ పార్థివ, ౧౦ బభ్రుల,

౧౧ మదశ, ౧౨ మహోదాక్ష, ౧౩ సైస్వాయన, ౧౪ శైనేయ.

ఈధనంజయగణ గోత్రములు (౧౪) నకు ప్రవరరూపములు (౨)

౧ విశ్వామిత్ర-మాధుచ్ఛన్దస- అఘమర్షణ.

౨ విశ్వామిత్ర-మాధుచ్ఛన్దస-ధానంజయ.

ధనంజయగోత్రము—ఇది అత్రిసంతతియందు ధనంజయ గణముగ చెప్పబడిన గోత్రము. దీనికి ఆత్రేయ ఆర్చనానస ధానంజయ యను ప్రవరరూపము.

ధనంజయగోత్రము-ధనంజయగణము చూడుడు.

ధనంజయన్యాయము—ధనంజయుడను నర్జునుడు. శ్రీకృష్ణుండు చేసినదానిని తాను చేసినట్లుగ నర్జునుడు చెప్పుకొనుట సిద్ధమై యుండెను.

ఒకరు చేసినపనిని తాను చేసినట్లు చెప్పుకొనుచో దానిందెల్పు నీన్యాయము వాడుదురు.

మఱియు కొందఱు నిజ మాలోచించిన, రిపులను నాశన మొనర్చినది శ్రీకృష్ణుండే యనియు, అర్జునునకు పేరు మాత్రము దక్కెనదనియు వ్యాఖ్య వ్రాసిరి.

ధనంజయుడు— ఈ పేరుగల సుప్రసిద్ధు లనేకులు గానవచ్చుచున్నారు. ఒక ధనంజయుడు బ్రాహ్మణుడు. సుప్రసిద్ధుండగు మాళవదేశాధీశుడగు భోజమహారాజు పినతండ్రియగు ముంజునికడ నాస్థానపండితుండుగ నుండినవాడు. ఈతని తండ్రిపేరు విష్ణుడు. ఈతనికి ధనికుడనియు వాచకనామము నుండెనని తెలియుచున్నది. రచించినది దశరూపమును, దానివ్యాఖ్యయగు నవలోకము నని తెలియుచున్నది. కొందఱు గ్రంథము రచించిన ధనంజయుడు, వ్యాఖ్య రచించిన ధనికుడు, వేఱని తెలియను చూపుదురు. కొంద రిర్వురు నొక్కండేయందురు.

ఈతనికాలము పరిశీలకులవలన భోజమహారాజుకాలమునుండి లెక్కింపబడి, యించుమించు క్రీస్తుశకము ౯౯౬ సంవత్సరప్రాంతమున నిలుపంబడుచున్నది. దశరూపము నాట్యశాస్త్రగ్రంథము.

వేఱొక ధనంజయుడు జైనుడు. తండ్రిపేరు వసుదేవుడు. తల్లి శ్రీదేవి. రచించినది ద్విసంధాన కావ్యము. ఈతడు రాజశేఖరునికి పూర్వుండందురు.

గోత్రప్రవరఖండములో విశ్వామిత్రపరంపరనిల ధనంజయుడను నొక ఋషి కలడు. ఇతడు గోత్రప్రవర్తకుడని యనుటయే కాని, ఈతని కృతి గ్రంథ మేదియు కానరాకున్నది. ధనంజయ శబ్దమునకు 'అగ్ని' యనునర్థము కలదు. అగ్నిఋషికృష్ణయజుర్వేదమునం దేవకాండల కధిపతిగా నున్నాడు.

ధనదకులగోత్రము ధనదకులగోత్రము చూ.

ధనపాలిశాఖ క్షత్రియులు—చూ. క్షత్రియకులము చూడుడు.

ధనపురము— దీని నిప్పుడు జోహ్రాబాదు యనుచున్నారు. ఘాజీపూర్ నుండి యిరువది నాల్గు మైళ్ళదూరము.

ధనము ద్రవ్యచలనసాధకము — ఈ వ్యాసము ప్రారంభించుటకు పూర్వము ధన మనిన దేశమున వాడుకయందున్న బంగారు, వెండి, రాగి మొదలగు ప్రభుత్వము ద్వారాయంత్రముద్రిత నాణెములు (Minted Coins), కరెన్సీనోట్లు, బాంకినోట్లు, గవర్నమెంటుపేపరు మొదలగున వనియు, ద్రవ్యములన దేశమున వ్యవసాయమూలమున పండిన పంటదినుసులు, గనులయందు దొరకిన లోహములు, రత్నములు, ఖనిజములు మొదలగున

వనియు, అమ్మకమున కాయత్తపఱుపం బడిన చేతిపనుల ద్రవ్యములు, జంతువులు, ప్రజల రాకపోకలకు, సరకుల యెగుమతి దిగుమతులకు, ఓడలు, పడవలు, బండ్లు, రైల్వేలు, మోటారులు మొదలగు సాధనములు ననియు, చలన మనిన, కొనుటఅమ్ముటవలన నొకరియొద్దనుండిన సరకు లింకొకరికి వశమగుట యనియు నెఱుంగ వలసియుండును. దీని కాంగ్లమున Money the Medium of Exchange అని అనువదింపం జెల్లును.

ఇట్టిధనము దేశమున కెట్లవసర మగునో విచారింతము. దేశమందలి ప్రతిమనుష్యుండును తన కుటుంబజీవనమునకు వలయు పంటలం బండించుకొనుటయు, పండినపంటల ద్రవ్యములను భోజనోపయోగములుగ నాయత్తపఱచు కొనుచుంటయు జరుగునేని భోజనసామగ్రులు కొన నక్కఱ యుండదు. గాన ధన మనవసరమే. ఇంక ప్రత్తినిదా మెపండించుకొని తానె ఏకుకొని దారముగ రాట్నమునందు వడికి బట్టలను సొంతమగ్గమున నేనేసికొనుచు అంగీలను తామే సూదిదారములతోం గుట్టుకొనుచు, ఇట్టులనే యెల్లకార్యములు తెముకుం దామె కుదుర్చుకొనుటయు, తనకెడ లేనిసరకులను తనకెడ నధికముగ నున్నవాటిని మార్చుకొనుచు సమకూర్చుకొనుచుండినచొ ధన మవసరమే యుండదు. తనకున్న దానితో తృప్తింజెంది దేనియందు వాంఛయేలేకుండినతరి ధన మవసరమే యుండదు. సరకుల నిచ్చి సరకులం గొనుటయు, కూలినాలులకు వలయు చేతిపనులకుం బ్రతిఫలముగ సరకులనే యొసంగుపద్ధతి కాంగ్లమున Barter అని పేరు.

ఇట్టి సాధుజనులను ఇక్కాలపు నవనాగరిక బృంద మనాగరికు లని చులకనం జేయుట పుళువే కాని నిజతత్వ మెరింగి అవసర మగు మార్పులం గల్గించి దేశోపకారి మొనర్చుట చాల కష్టమగును.

వేర్వేరు దేశములందు వెండిముక్కలు, బంగారుముక్కలు, ఒకేయెత్తున నతికి సిద్ధపఱచుకొని వాటిని విలువగ కొనుగోలునం దుపయోగింప మొదలిడి రని తెలియుచున్నది. పాలస్తినాదేశమునం దబ్రహాము ప్రసక్తి రంగు వెండి షెకేల్సు (బహువచన ముక్కలు)విలువ ఇచ్చి యొకభూమిం గొనెనట. అరబ్బీదేశమునం దిట్టి వెండిముక్కలు ఇటుల కొనుగోలునం దుపయోగించినటుల అరబ్బీనైట్సు కథలందు కలదు. ఇంగ్లాండు దేశమున Gold Smiths Silver Smiths అనుచేయు వర్తకపు ముక్కలను మార్చుచు చేసినటుల చెప్పబడినది. ఎచట నెట్లనను ఇట్టివియే నాణెముల మూలరూపమునకు [illegible] తేసినవని [illegible] అబ్బినవి కానేరదు. కొన్ని పల్లెప్రదేశములందు, పట్టణములకుం [illegible] దూరముగ నున్న ప్రాంతములందు, గవ్వలు కూడ రాగిపైసలతోం బాటుగ వ్యవహారమున విలువగ మారుచుంటం గాననగును.

మొదట సర్వసాధారణముగ లోకమంతటను ఎల్ల దేశములం దిట్టిపనులకు జనసామాన్యమున కనుకూలించు నని తెలియంబడుచున్నది. దీనికి పిదప రాగియు, నిత్తడియు, కంచును, నికెలు లోహము చౌకగ నుండు వెండిలోహమున కంతర్భాగముగం జేయ సుకరముగాన వీటితో నాణెములు ప్రభుత్వమువారి ముద్రతో టంకశాలయందు ముద్రించి దేశమునందు వదలుటతో సరకులకు, సరకులమార్పు కూలినాలులకు, చేతిపనిపాటలు, సరకులమార్పు చికాకులు తగ్గిపోయి తాత్కాలికముగ నైనను ఒకధర ఏర్పాటగుచుండెను. వర్తకపు యెగుమతిదిగుమతుల కీవిధానము సౌఖ్యకరముగ నుండనోపు.

ఇంక నీనాణెములు బరువుగం దోంపనోపు.

కాన వర్తకులకడ ధనముం జెల్లించి చీటి గైకొని ఇతరపురముల కంప, నట నాసొమ్ము చెల్లింపం బడుచుండుటనుండి ప్రభుత్వపు కరెన్సీనోటులు బ్యాంకునోటులు ఏర్పాటు గాంచెను. దేశము సస్తికము నుండియు, చేటపనుల నుండియు, ఇంచుమించు ఘనవంతి మగుకొలంది స్పష్టముగను, గౌరవచిహ్నములను గుదిరిన బంగారునాణె ములు ముద్రింపం బడుట కేర్పాటు కలిగెను. ఈస్వర్ణస్వాప్యములనీతి భరతదేశమునం దున్తొ కోసలప్రభుస్వారాజ్యమునందు శ్రీరాములవారి నాండే కల్గినవని శ్రీరామునుకూడ లనునాణెముల నుండి చెప్పంగలుగు చున్నారము.

ఇటి సీకాలముస విదేశములతో వాణి జ్యము ప్రబలియున్న స్థితియందు బంగారు నాణెములే ద్రవ్యముల మార్పునకు సాధకము లుగ వేర్వేఱు దేశముల బంగారునాణెములు వేర్వేఱుపేరులను పొందినవి. (బంగారముచూ.)

ధనమూల మిదం జగత్— ఇది సంస్కృత భాషయందలి లోకోక్తి. ఈ జగత్తునకు ధనమే ఆస్తిత్వమునకు ప్రధానపదార్థ మని భావము.

ధనరేఖ— పురుష సాముద్రికము చూ. స్త్రీసాముద్రికము చూడుడు.

ధనికుండు—యదుసంతతి. చంద్రవంశ క్షత్రియుండు. కార్తవీర్యార్జునుని పితామహుండు.

ధనికులగోత్రము—ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్య గోత్రములు చూడుడు). ధనికుల గోత్రము (ధనకుల-ధేనుకుల) ఏకార్షేయ (కి3) గోత్రము. కృష్ణగణము, కార్ష్ణసగోత్రము, ఆపస్తంబయజుశ్శాఖ, ప్రమాణగ్రంథ మాద్యపర్వనఖండ. సమానగోత్రము, కృష్ణస-కృష్ణేశుండు దేవత. కృష్ణాంబ భార్య-జాహ్నవీతీరము తపస్థానము. కృష్ణసరస్సు తటాకము. జపము అర్బుదము. దీపములు ౨౦. క్షేత్ర సంఖ్య ౨౦. ధనము దానము. ఉత్తరేణి వర్జనీయము.

ధనియాలజాతి—ధనియాలం జెప్పుతో నేలరాచి వీ తనములుగ జల్లిన గాని మొలవవని యొక ప్రసిద్ధి కలదు. ఆంధ్రలోకోక్తి.

ధనిష్ఠానక్షత్రము—ఇది శిరస్సుంబోలిన మూండు నక్షత్రములకూడిక. దీనికింకను వసుః, వాసవః, శ్రవిష్ఠా యను పర్యాయ నామములు కలవు. దీనికి వసువులు అధిదేవతలు. రాక్షస గణము, ఊర్ధ్వముఖము, స్త్రీస్వభావనక్షత్రము, మృదంగాకార నక్షత్రము, ఆడు సింహము, తుమ్మెద, జమ్మిచెట్టు ఈనక్షత్ర సంబంధము లనియు, ప్రవేశించిన పదిగడియలపై త్యాజ్యము (విషఘటిక) లనియు, ముప్పదినాల్గు ఘటిక లపై అమృతఘటిక లనియు, చరస్వభావ నక్షత్రమనియుం జెప్పంబడినది.

ధనిష్ఠాపంచకము-ఆంధ్రదేశమునజ్యోతిశ్శాస్త్రమువేరు కొనెడు నక్షత్రముయొక్క నాల్గుపాదములందు సూర్యగ్రహము (రవి)ఇంచుమించు పదునాల్గు దినములచొప్పున సంచరించుచు, ముందునకుం జనుచుంట చెప్పంబడినది. దీనిని వాడుకయందు కార్తె యనెదరు.

సేద్య మొనర్చువారు విత్తులు చల్లుట, ఊడ్చుట (నాటుట), కలుపు తీయుట, కోయుట, నూర్చుట మొదలగు కార్యములం దేటేట కాలము నీకార్తెలుగనే లెక్కించుట యాచారముగనే యున్నది.

మృగశిర కార్తెయందు రవి ప్రవేశించినది మొదలు, విశాఖకార్తెని వదలిపోవువరకుం గల మధ్యకాలమును వర్షాకాల మనియెదరు. ఈవర్షాకాలపు లెక్క North East Moonson గాలులు వీచుప్రదేశములందేయని యెఱుంగునది. ఈదిన

ములందు నిత్య (దిన) నక్షత్రములుగ సంభవించిన ధనిష్ట, శతభిషము, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములకు ధనిష్ఠాపంచకమని పేరు వాడెదరు. వీటియందు తప్పక వర్షించునని నమ్మెదరు.


తక్కిన కార్తులయందీనక్షత్రములు వచ్చుదినములుగ ధనిష్ఠాపంచకమనివాడుట లేదు. (మూన్సూన్ను చూ. నార్త్ఈస్టు మూన్సూన్ను చూడుడు.)


ధనుర్గుణన్యాయము—ధనుస్సు వంకిగానుండుట బలమునకే యనియు, దానిని బిగించిన నారి శరమును వదలుటకే యనియు, ధనుస్సుయొక్క గుణములు చెప్పఁబడినవి.


ధనుర్బాణములు—తొల్లింటికాలమున ధనుస్సు (విల్లు–అంబులు) గొప్పయుద్ధసాధనమై అంబులు అస్త్రములుగ నుపయోగించుచుండిరి. యుద్ధమందు, వేటయందు ఉపయోగించుటయే గాక శ్రీరాముఁడు సదా ధనుర్ధారియై యుండువాఁడట. అర్జునుఁడును గొప్పవిలుకాఁడని పేరందియుండినవాఁడు. ఆయనవిల్లునకు గాండీవ మనిపేరుండెను.

ధనుర్విద్యయందు శస్త్రప్రయోగమే గాక శత్రువులు వదలినశరమునకు కెదురుగ తానొకశరమును వదలి, దానిని గొట్టించి యుపసంహరించుట మొదలగు చాతురిత లనేకములు చెప్పఁబడి యున్నవి. పూర్వమువలెఁ గాకున్నను ఇక్కాలమున ధనుర్విద్యయందు కొంతవఱకైనను నిపుణతగలవారు కలరు. కాని ధనుర్విద్యాగ్రంథములంతగాఁ గానఁబడుట లేదు. బాణమునకువలయునంబు లుంచుకొనుదానిని అంబులపొది యని వాడుచుండిరి.


ధనుస్సులు త్రివిధము– టంకారధనువు, ఝుంకారధనువు, మహాధనువు అని. టంకారధనుస్సు వంకరలు తిరిగి యుండునది. ఝుంకార








ధనుస్సు వంకరలులేక తిన్నగనుండి శరసంధానము సప్పుడుతక్క నించుకవంగియు లేనిచో తిన్నగనుండును. మహాధనుస్సు పిల్లనగ్రోవి వలె వంగియుండెడిని.



ధనుస్సులనుండి శరములను ముందునకు నెట్టు బట్టుగల త్రాటికి నారి యని పేరు. నారి ఏకునారతోడను నెదురుబద్దతోడను సన్నని పేంబెత్తముతోడను పట్టుదారములు జల్లితారుదారములు చుట్టి యలంకరించి రచించుచుదురు. ఇవి చాల బలము గలవిగను, బెట్టుగల్గినవిగను నుండవలయును.

ఇంక నీధనుస్సులందు ఉపయోగించుచు, వదలఁబడు అంబులు అనేక రూపములుగ, నానావిధములఁ జేయఁబడును. వానికి ఱెక్కపెట్టెను రెం వు. అంబు కొన సూటిగ పోవు చూపంపించును. అంబు వెనుకటి భాగపు



కడను పక్షి ఱెక్కలయందలి యీకలఁ గట్టుదురు. (Feathers) ఇది అంబుకడభాగమును గాలియందు నిల్పునట్లు తిన్నగ ముందునకు పోవునట్లును (ఓడచుక్కాని వలె) తిన్నగ నడుపును. కాన ధనుర్విద్యయందు అమ్ము తిన్నగ నేగుటకు గాను ఒకచోట కేగినలం యుండుటకై రెండవచోటను సూటిగ నీ పక్షియీకెఁ గట్టుదురట. ఇట్లు బాణమునుండి వదలిన గురియును అనేకదిశలకు వంకలుగఁ బోవునట్లు సంధాన విద్యానిపుణు లెవనారు వ్రాయుచుందురు.

ఇంక సిధనుస్సులం దనుర మనియొక ధనుస్సు కలదు. అది ఈమూఁడుఁగుండికముల ధనుస్సులకొలతలకు రెట్టింపుపొడవును, ఎనిమిదిరెట్లు లావును గల్గి చాల బలముగ నుపయోగించినది. దీని నారి మూఁడుపాయలుగ దగ్గఱజట యల్లిన సన్నని పేపబత్తమట. కొంద ఱానారిపై తోలు మూయుదురట. ఇది మనుష్యుఁడు వెల్లకిలపరుండి రెండుకాళ్లతో ధనుస్సును దన్ని పట్టి బిగించి రెండుచేతులతో బలముగ నారిని లాగిపట్టి శరసంధాన మొనర్చును. ఈశర మొకమైలు దూరముకడ నేగి వేటలో మృగములం బరిమార్చునట.

నగటున ధనుస్సులు, గట్టి వెదురుకొయ్యలతోను, అమ్ములు వెదురు రువ్వలతోను చేయబడును. పాశ్చాత్యదేశములందు కొన్నికఱ్ఱలిందుకు పనికివచ్చునవి కలవందురు. తుపాకులకు పూర్వము ప్రపంచమందలి యన్ని దేశములందును ధనుస్సులవాడుక యుండె నని తెలియుచున్నది. దసరాపండుగలందు బాలు రుపయోగించు ధనస్సులందలి పుష్పబాణములు ధనుస్సులసంతతివే. ఇనుమును అమ్ముల (ముల్లులు) గఁ జేయనేరని పూర్వకాలములందు జాతిముల్కులు వాడుచుండి రట. ప్రాఁతకాలపు నాఁటి నచ్చటచ్చట త్రవ్వ నెపలదొరకుచున్నవి.

ధనుర్విద్య— ధనుర్విద్యకు ధనుర్వేదమనియు పేరు. ధనుః అన విల్లు. ఇది బెట్టుగ నుండి బలము కలది. దీని బలము నాధారశక్తిగ నుపయోగించి అంబులను శత్రువుల వదలి శిక్షించువారు, లేక తొల్లింటికాలమున సంగరములం దుపయోగించువారు.

ఈ విద్యయందు ప్రమేయములు నలుబదారుగ వివరింపఁ బడినవి. అవి విద్యయందలి నేర్పునకై తెలియఁదగినవి. ద్రోణాచార్యుఁడు ధనుశ్శాస్త్రమును రచించినవాఁడు.

ప్రమేయ (భాగ) ములు ౪౬ :

౧ గురుసంకీర్తనము, ౨ శిష్యవివరణము, 3 విద్యాప్రభావసూచనము, ౪ ధనుర్వ్యయనామోద్దేశము, ౫ ధనుర్నిర్మాణాది విశేషము, ౬ బాణభేదపరిగణనము, ౭ బాణనిర్మాణాదికము, ౮ పుంఖోపసంఖ్యానము, ౯ పత్రపరిమాణ ప్రశంస, ౧౦ నిషంగరచనాప్రవచనము, ౧౧ మార్గ్వవిధానకథనము, ౧౨ అంగుళీత్రాణకీర్తనము, ౧౩ జ్యారోపణప్రకరణము, ౧౪ ధనుమూర్ధ్వాధోభాగ నిర్ణయము, ౧౫ ముష్టిప్రకరణము, ౧౬ స్థానోపసంఖ్యానము, ౧౭ శరగ్రహణహస్తప్రతిపాదనము, ౧౮ సంధాన క్రమవివరణము, ౧౯ ఆకర్షణహస్తప్రస్తావము,

౨౦ బాణహస్తక్షేత్ర నిరూపణము, ౨౧ దృష్టి లక్షణాన్వేషణము, ౨౨ ధనుశ్శాస్త్రణకౌశలో పన్యాసము, ౨౩ పుంఖోద్వేజిత విభజనము, ౨౪ చాపముష్టిప్రేరణవివరణము, ౨౫ శరమోచనప్రకారము ౨౬ చాపోచ్చరణ లక్షణము, ౨౭ శరాభ్యాసోచితమాసోపన్యాసము, ౨౮ శరవ్యాసారయోగ్యతిథివారాదివివరణము, ౨౯ ఖురళికారంగప్రసంగము, ౩౦ రంగప్రవేశలక్షణ నిర్దేశము, ౩౧ ధనుశ్శరపూజాయోజనము, ౩౨ గురుప్రణామస్థానము, ౩౩ శరశరాసన గ్రహణపౌర్వాపర్యసూచనము, ౩౪ లక్ష్యస్థాన లాభము, ౩౫ లక్ష్యవేదికాసూచనావివేచనము, ౩౬ నారాచమోచనప్రకార సూచనము, ౩౭ చిత్రలక్ష్యభేదనోపాయ ప్రతిపాదనము, ౩౮ శబ్దలక్ష్యశరాభ్యాసవిలాసము, ౩౯ దూరనికట స్థలక్ష్యభేదనలక్షణము, ౪౦ రథారోహణశరా భ్యాసవిశేషభాషణము, ౪౧ గజారోహణశర ప్రయోగవిభాగము, ౪౨ హయారోహణశర మోక్షణలక్షణము, ౪౩ సూరిపాలితశరాభ్యాస విస్తారకీర్తనము, ౪౪ శరప్రయోగసమయసూచన యనిరూపణము, ౪౫ శరగమనగుణదోషవిభాగము, ౪౬ దివ్యాస్త్రమంత్రప్రయోగ విస్తర ప్రస్తావము.

ఈ నలువదియారు ప్రమేయములకును ఉద్దేశ్యలక్షణములు కలవు. అస్త్రములు ఏబది మూడు ముఖ్యములు. మంత్రప్రయోగయుక్తము లస్త్రము లని వివరింపఁబడినది.

అస్త్రములు — దండచక్రాస్త్రము దీనికే కాలచక్రాస్త్రమనియు, విష్ణుచక్రాస్త్రమనియుం గూడ పేరులుకలవు. ౨ ఐన్ద్రాస్త్రము, ౩ శైవశూలాస్త్రము, ౪ బ్రహ్మశిరోనామకాస్త్రము, ౫ ఐషీకాస్త్రము (ఇషీకము), ౬ బ్రహ్మాస్త్రము, ౭ శిఖరగద (మోదకీగద), ౮ ధర్మ(వరుణ లేక కాల)పాశాస్త్రము ౯ వారుణాస్త్రము, ౧౦ శుష్కాశని లేక ఆర్ద్రాశనిఅస్త్రము, ౧౧ పైనాకా(పినాక)స్త్రము, ౧౨ నారాయణాస్త్రము, ౧౩ ఆగ్నేయాస్త్రము, ౧౪ శిఖరాస్త్రము, ౧౫ వాయవ్యాస్త్రము, ౧౬ ప్రమథాస్త్రము, ౧౭ హయశిరనామకాస్త్రము, ౧౮ క్రౌంచాస్త్రము, ౧౯ శక్త్యస్త్రము, ౨౦ కంకాళాస్త్రము, ౨౧ ముసలాస్త్రము, ౨౨ కపాలాస్త్రము(కాపాలము), ౨౩ కంకణాస్త్రము, ౨౪ విద్యాధరాస్త్రము, ౨౫ నందనాస్త్రము, ౨౬ అసిరత్నము, ౨౭ గాంధర్వాస్త్రము, ౨౮ మానవాస్త్రము, ౨౯ ప్రస్వాపనము, ౩౦ ప్రశమనాస్త్రము, ౩౧ సౌరము, ౩౨ దర్పము, ౩౩ శోషణాస్త్రము, ౩౪ సంతాపనాస్త్రము, ౩౫ విలాపనాస్త్రము, ౩౬ దమనాస్త్రము, ౩౭ కందర్పాస్త్రము(కాందర్పము), ౩౮ పైశాచాస్త్రము, ౩౯ మోహనాస్త్రము, ౪౦ తామసాస్త్రము, ౪౧ సౌమనస్యాస్త్రము, ౪౨ సంవర్తనాస్త్రము, ౪౩ సత్యాస్త్రము, ౪౪ మాయాధరాస్త్రము, ౪౫ సత్యమాయాదమనాస్త్రము, ౪౬ తేజఃప్రభాస్త్రము, ౪౭ శిశిరాస్త్రము, ౪౮ సోమాస్త్రము, ౪౯ త్వాష్ట్రాస్త్రము, ౫౦ సుదామనాస్త్రము, ౫౧ గంధర్వాస్త్రము, ౫౨ శివేషుమానవాస్త్రము, ౫౩ ముసలము.

మంత్రము మననము లేక ప్రయోగించునవి శస్త్రము లనంబడును. శస్త్రములకు శస్త్రము లనియుం పేరు కలదు. ఇవి ఆయుధమాత్రము లని చెప్పఁబడినవి. ఇవి నలుబదియేను భేదములు కలవి. లక్షణములు వేర్వేరుగ వివరింపఁబడినవి.

౧సత్వవంతము, ౨ సత్యకీర్తి, ౩ ధృష్టి, ౪ రభసము, ౫ ప్రతిహారతరము, ౬ పరాఙ్ముఖము, ౭ అవాఙ్ముఖము, ౮ లక్ష్యాక్షవిషమము, ౯ దృఢనాభము, ౧౦ సునాభము, ౧౧ దశా

కము, ౧౨ శతవక్త్రము, ౧౩ దశశీర్షము, ౧౪ శతోదరము, ౧౫ పద్మనాభము, ౧౬ మహానాభము, ౧౭ సునాభకము, ౧౮ దుందునాభము, ౧౯ జ్యోతిషము, ౨౦ కృశనము, ౨౧ నిరాశ్యము, ౨౨ విమలము, ౨౩ యోగంధరము, ౨౪ హరిద్రము, ౨౫ దైత్యము, ౨౬ ప్రశమనము, ౨౭ శుచిర్బాహువు, ౨౮ మహాబాహువు, ౨౯ నిష్కలి, ౩౦ విరుచి, ౩౧ సార్చిర్మాలి, ౩౨ ధృతిమాలి, ౩౩ సత్యవంతము, ౩౪ పిత్ర్యసౌమనసము, ౩౫ విధూతము. ౩౬ మకరము, ౩౭ కరవీరకము, ౩౮ ధనధాన్యము, ౩౯ కామరూపము, ౪౦ కామరుచి, ౪౧ మోహనము, ౪౨ మానవము, ౪౩ జృంభకము, ౪౪ సర్వనాభము, ౪౫ సంతానము, ౪౬ వరణము, ౪౭ సుచిరము.

ధనుర్విద్యయందు ఆయుధములు ముప్పది రెండు చెప్పఁబడినవి. అందు బాణము ప్రధానాయుధ మనియు, అది పురుషజాతి, స్త్రీజాతి, నపుంసకజాతి బాణములుగ త్రివిధ మనియుం జెప్పఁబడినది. ఆయోధించుట యనఁ బోరుట యని యర్థము, గాన వీట్ల కాయుధము లనియు, వీటం జూసి పోరువీరులకు యోధు లనియు పేరు వెలిగె నంట. ఇంకను విసఁ వేయునట్టి చక్రము మొదలగు నాయుధములు కొన్ని గలవు, కాని యవి యంత ప్రాముఖ్యముగ నెంచఁబడలేదు.

ఆయుధములు ౩౨. — ౧ బాణము, ౨ ఖడ్గము, ౩ తోమరము, ౪ స్తోమము, ౫ ఛురి, ౬ సృగము, ౭ శక్తి, ౮ యష్టి, ౯ భిండివాలము, ౧౦ పరిఘము, ౧౧ పరశ్వధము, ౧౨ గద, ౧౩ ప్రాసము, ౧౪ ముద్గరము, ౧౫ ముసలము, ౧౬ శూలము, ౧౭ పాశము, ౧౮ చక్రము, ౧౯ ముసుండి, ౨౦ దండము, ౨౧ వజ్రము, ౨౨ అశని, ౨౩ హలము, ౨౪ అరిష్టము, ౨౫ కవచము, ౨౬ కుంతము, ౨౭ పరశువు, ౨౮ శంకువు, ౨౯ వేణువు, ౩౦ తోత్త్రము, ౩౧ కుసూలము, ౩౨ త్రిశూలము.

ఇందు ప్రథమము ప్రధానాయుధము నగు బాణమునందు సంధాన, విసర్జనాది క్రియల కాస్పదమైన బాణాయుధము కార్ముక మనంబడును. కార్ముకములు (కార్ముకబాణములు), బాణములు, కోదండములు, ధనుస్సులు అని మూఁడు తెఱంగులై యుండెడివి. మఱియు బాణాగ్రములు పది తెఱంగులుగ వివరింపఁబడినవి. బాణాగ్రమన బాణముయొక్క కొన యని యెఱుంగునది. ౧ ఆరాముఖము, ౨ స్వర్భల్లకము, ౩ వత్సదంతము ౪ కర్ణికము, ౫ కాకతుండము, ౬ కరిపత్త్రము, ౭ గోపుచ్ఛము, ౮ అర్ధచంద్రము, ౯ సూచీముఖము, ౧౦ భల్లము.

ఈశ్వరుని ధనుస్సునకు పినాక మనియు, అజగవమనియు, విష్ణుదేవుని ధనుస్సునకు శార్ఙ్గమనియు, శ్రీరాముని ధనుస్సునకు వజ్రక మనియు, ద్రోణాచార్యుని ధనుస్సునకు ద్రుణమనియు, అర్జునుని ధనుస్సునకు గాండీవ మనియు, కర్ణుని ధనుస్సునకు కాలపృష్ఠ మనియు పేర్లు చెప్పఁబడినవి.

మఱియు ధనుర్విద్యాసందర్భమున శంఖమును, శత్రువులను వెఱపింప యుద్ధరంగమున నూదువారనియు, యుధిష్ఠిరునిశంఖమున కనంత విజయమని పేరనియు, భీముని శంఖమునకు పౌండ్ర మనియు, అర్జునునిశంఖమునకు దేవదత్త మనియు (దేవేంద్రునిచే నొసంగఁబడినది), నకులునిశంఖమునకు సుఘోష మనియు, సహదేవుని శంఖమునకు మణిపుష్ప మనియు, శ్రీకృష్ణునిశంఖమునకు పాంచజన్య (పంచజనుఁడను రాక్షసుని యెముకనుండి చేయఁ బడినది).

మనియు పేర్లని చెప్పఁబడినది.

ధనుర్విద్యను ద్రోణాచార్యుఁడు పరశురాముని కడ నభ్యసించెను. మఱియు ధనుర్విద్యకు ౧ సేనాలక్షణము, ౨ వ్యూహలక్షణము, ౩ గజలక్షణము, ౪ అశ్వలక్షణము, ౫ రథశిక్ష, ౬ మల్లశాస్త్రము అంగము లని చెప్పఁబడినది.

ఇటీవల పాకలపాటి రాజగోపాలరాజుగారనునొక క్షత్రియకవి ధనుశ్శాస్త్ర మనునాంధ్ర పద్యకావ్యమును రచించియున్నారు.

ధనుపాసనము— యోగశాస్త్రమునఁ జెప్పఁబడినయాసనములలో నొకటి. రెండుకాళ్లు చాఁచుకొనికూర్చుండి, కుడిచేతితో నెడమకాలి బొటనవ్రేలిని, నెడమచేతితో కుడిబొటనవ్రేలిని పట్టుకొని ఎడమకాలిపాదమును కుడిచెవి కంటున ట్లొక తెఱేని, కుడికాలి నెడమచెవి కంటునట్లొక తెఱేని వంచి పట్టుకొనుట. వంచి యున్న కాలు గాక రెండవకాలు చాఁచియే యుంచవలయు నని చెప్పఁబడినది. దీనియభ్యాసమున ఆలస్యము నశించును. కుండలినీ ప్రబోధము కల్గును. ఎత్తినకాలువైపు నాడి శీఘ్రగతి యగుననియుఁ జెప్పఁబడినది.

ధనుష్కోటితీర్థము— ఇది రామేశ్వర ద్వీపముయొక్క తూర్పుకడను శ్రీరామసేతువు దరి నున్నతీర్థము. ఇచటి సముద్రములను ఒక దెసను మహోదధి యనియు, రెండవదెసను రత్నాకర మనియు పేరం బిలుతురు. రెండు సముద్రములును కలియుతావున స్నానముల రేవు కలదు. ఇట హిందువులు ఒక బాణము నర్చించి శ్రీరాముని దలంచికొని తమదోషముల నివారణమునకై స్నానము లాచరింతురు. తొల్లింట శ్రీరాముఁడు రావణుని వధించి తద్దోషపరిహారార్థ మీతావున స్నాన మొనర్చిన దాదిగ నిది యొకప్రసిద్ధతీర్థ మాయె నఁట. ఈసమీపముననే యొక బైరాగులమఠము కలదు. ఇట గ్రామము లేదు. S.I.R. ధనుష్కోటి స్టేషను, ఇటకు రెండుమైళ్లుండును. రామేశ్వరము పదునాల్గుమైళ్ళ దూరము. ధనుష్కోటిస్టేషను కడ బసలకు వసతులును, ఒక అన్నసత్రమును గలవు. ఇది రామేశ్వరమునకుం జెందిన యాత్రాస్థలము.

స్కాందపురాణ సేతుఖండమున దీనిప్రశంస కలదు. ఇది మహోదధి రత్నాకరము లనం బడు రెండుసముద్రములుకలిసెడితావున నున్నది. దక్షిణ దేశమున రామనాథపురము జిల్లా.

ధనుస్సు (అధిపతి గురుఁడు)— ఇది మూలానక్షత్రమందలి నాల్గుపాదములును, పూర్వాషాఢానక్షత్రమందలి నాల్గుపాదములును, ఉత్తరాషాఢానక్షత్రమునందలి ౧వ పాదమును కలిసి యైన తొమ్మిది పాదముల రాశి. ప్రమాణము ఘటి ౫-౩౦ లేక రెండుగంటల పన్నెండు నిమిషములు. ధనుస్సు క్రూరరాశి. ద్విస్వభావము. క్షత్రియవర్ణరాశి. పురుషస్వభావరాశి. పింగళవర్ణము. పాదజలరాశి. ప్రాగ్దిగ్రాశి. పృష్ఠోదయరాశి. రాత్రిబల మెక్కువ. తొడలందు బలము. స్వక్షేత్ర మూలత్రికోణములు గురునకు. ఉచ్చనీచ లెవ్వరికింగాదు. మిత్రక్షేత్రము రవికుజులకు. శత్రుక్షేత్ర మెవ్వరికింగాదు. సమక్షేత్రము చంద్ర, బుధ, శుక్ర, శనులకు

ధనుస్సు లగ్న మయ్యేనేని రవి నవమమునకును, చంద్రుఁడు అష్టమమునకును, కుజుఁడు పంచమ ద్వాదశ స్థానములకును, బుధుఁడు సప్తమ దశమ స్థానములకును, గురుఁడు లగ్న చతుర్థ స్థానములకును, శుక్రుఁడు షష్ఠైకాదశ స్థానములకును, శని ద్వితీయ తృతీయస్థానములకును అధిపతులుగ నుండువారు.

ధన్వంతరిగోత్రము— శాండిల గణము చూడుఁడు.

ధన్వంతరిచరిత్ర—ఈ మహనీయుఁడు సముద్రమథనకాలమున నమృతకలశహస్తుఁడుగను, దివ్యాభరణభూషితుఁడుగను, దివ్యసుందరవిగ్రహుఁడుగను, ఆయుర్వేదోద్ధారకుఁడుగను, సకలలోకసంసేవ్యుఁడై ధన్వంతరి యను నామము కలవాఁడై యవతరించెను. "ధన్వ శ్శల్యతంత్రస్యాంత ముపలక్షణస్య కృత్స్నస్యాయుర్వేదస్య అంతం సమాప్తిం ఋచ్ఛతి గచ్ఛతీతి ధన్వంతరిః" అని దీనివ్యుత్పత్తి. ఆయుర్వేదము నుద్ధరించినవాఁడని దీనియర్థము.

దీనికి ప్రమాణము:—

శ్రీమహాభాగవతము స్క॥ ౮ అ. ౮.

శ్లో॥ అథోదధే ర్మథ్యమానా త్కాశ్యపై రమృతార్థిభిః।
ఉదతిష్ఠ న్మహారాజపురుషః పరమాద్భుతః॥
దీర్ఘపీవరదోర్దండః కంబుగ్రీవో ఽరుణేక్షణః।
శ్యామల స్తరుణ స్స్రగ్వీ సర్వాభరణభూషితః॥
పీతవాసా మహోరస్కః సుమృష్టమణికుండలః।
స్నిగ్ధకుంచితకేశాంత స్సుభగ స్సింహవిక్రమః॥
అమృతాపూర్ణకలశం బిభ్ర ద్వలయభూషితః।
స వై భగవత స్సాక్షా ద్విష్ణో రంశాంశసంభవః॥
ధన్వంతరిరితిఖ్యాత ఆయుర్వేదదృగిజ్యభాక్.

ఇత్యాది శ్రీమహాలక్ష్మ్యవతారము ఆశ్వయుజ బ 30 నాఁడు, లక్ష్మీపూజ చేయుట శాస్త్రప్రసిద్ధము; శిష్టాచారసిద్ధము. దాని కతిసన్నిహిత మగు నాశ్వయుజ బ ౧౩ ప్రథమధన్వంతరియవతారదిన మనుటలో నసంభావిత మేమియు లేదు. క్షీరాబ్ధిద్వాదశియు సన్నిహితము. ప్రత్యక్షవచనములు కనిపింపక పోయినను శిష్టాచారప్రసిద్ధి వలన నీజయంతి నిర్ణయింప నగును. ఇది ప్రథమావతారము.

ధన్వంతరి రెండవ ద్వాపరమందు విష్ణువరప్రభావమున కాశీమహారాజుగారికి పుత్త్రుఁడై యవతరించి భరద్వాజ మహర్షికి శిష్యుఁడై యాయుర్వేదమును గ్రహించి, దాని నభివృద్ధికిఁ దెచ్చె ననియు, సశరీరుఁడై దేవత్వము నందె ననియు హరివంశమున వర్ణింపఁబడినది. ధన్వంతరికి అబ్జుఁ డను నామాంతరము గలదు. సముద్రమం దావిర్భవించుటవలన నీసంజ్ఞ కలిగినది. సౌనహోత్రి యను కాశీరాజ సంతానార్థమై, ధన్వంతరి దేవుఁడు ప్రసన్నుఁడై యాయనకు కుమారుఁడై యవతరించి యాయుర్వేదము నుద్ధరించెను. ఈయవతారము రెండవద్వాపరయుగమున జరిగినది. ఇది యిరువది యెనిమిదవ కలియుగము. ఇన్నిమహాయుగములక్రింద నీయవతారము వచ్చినట్లు హరివంశము ౨౯న అధ్యాయము చెప్పుచున్నది.

శ్లో॥ ద్వితీయే ద్వాపరే ప్రాప్తే సౌనహోత్రి స్సకాశిరాట్। అబ్జం దేవం సుపుత్రార్థీ తదారాధితవా న్నృపః॥ తత స్తుష్ట స్సభగవా నబ్జః ప్రోవాచ తం నృపం। యదిచ్ఛసి వరం బ్రూహి తత్తే దాస్యామి సువ్రత॥

నృప ఉవాచ.

శ్లో॥ భగవన్ యది తుష్ట స్త్వం పుత్రో మే ఖ్యాతిమాన్ భవ। తథేతి సమనుజ్ఞాయ తత్రై వాంతరధీయత॥ తస్య గేహే సముత్పన్నో దేవో ధన్వంతరి స్తదా। కాశిరాజో మహారాజ స్సర్వరోగప్రణాశనః॥ ఆయుర్వేదం భరద్వాజా త్ప్రాప్తేహ సభిషక్క్రియాం। తమష్టధా పునర్వ్యస్య శిష్యేభ్యః ప్రత్యపాదయత్। ధన్వంతరేస్తు తనయః కేతుమా నితి విశ్రుతః॥

ఇత్యాది. విక్రమార్కమహారాజ సభయందు ఆస్థానపండితుఁడగు ధన్వంతరి మూఁడవ యవతారము.

శ్లో. ధన్వంతరి క్షపణ కామరసింహ శంకు
బేతాళభట్టఘటకర్పరకాళిదాసాః।
ఖ్యాతో వరాహమిహిరో నృపతేస్సభాయాం
రత్నాని వై వరరుచి ర్నవవిక్రమస్య॥

అను సభియుక్తోక్తి యిందులకు ప్రమాణము.

వీరికాలము విక్రమార్కశకారంభకాలము. ఈయనవతారత్రియమందునను ఈమహానీయుండాయుర్వేదము నుద్ధరించి సకలపురుషార్థభంజకములగు రోగములకు నివారణోపాయముల బోధించియు, ఆయుస్తేజోబలవృద్ధికరము లగు వాజీకరణాది యోగముల నుపదేశించియు, లోకమునకు మహోపకార మొనర్చెను. దేశాంతరీయ వైద్యశాస్త్రమునకెగాక వీరిచేత నుపదేశింపబడిన యాయుర్వేదశాస్త్రము శ్రుతిస్మృతి పురాణప్రామాణ్యమును బలపఱచుచు ప్రసిద్ధ్యనాదము సంగీకరించును. కృతయుగమున వామనావతారము, త్రేతాయుగమున శ్రీ రామావతారము, ద్వాపరయుగమున శ్రీకృష్ణావతారము వచ్చినట్లు ఆయా సమయములయందు భక్తజన ప్రార్థనాద్యవసరములనుబట్టి ధన్వంతరి యవతరించుటలో నసంభవ మేమియు లేదు. కల్పతరువువలె సకలకామప్రద మగు నిట్టి యాయుర్వేదము నుపదేశించి నట్టియు, స్మరణమాత్రము ననే సకలామయముల నున్మూలించు శ్రీమహావిష్ణ్వవతార మగు నీధన్వంతరి నారాధించుట సకలశ్రేయోనిదానమనుట నిర్వివాదాంశము.

ధన్వంతరివనము— తిరునెల్వేలి జిల్లా చూ. కుత్తాలం జలపాతము చూ.

ధబలానది— అగ్గునీ నది చూడుడు.

ధమాసా (మన్నా)—తురంజబీను చూ.

ధరణము— ఇరువదినాల్గురతుల ప్రమాణమునకు ధరణ మందురు. ఇంకను ధరణ మనంబడు నొకజాతిధాన్యమును గలదు. ఆయుర్వేద వైద్యశాస్త్రమున నాల్గుమాషముల యెత్తునకుం బేరుగలదు. (ఆయుర్వేదమానములు చూ).

ధరణికోట—అమరావతి స్తూపము చూ.

ధరణి దేవుని రామమంత్రి కవి-ఆంధ్ర కవులలో నాధునికులందు బరిగణింపబడినవాడు. నియోగిబ్రాహ్మణుడు. తండ్రిపేరు నాగయ్య, తాతపేరు తిమ్మరాజు. రచియించినది దశావతారచరిత్ర మను పదియాశ్వాసముల పద్యకావ్యము. దీనిని ప్రకాశయాకావేరియం చోళాంధ్రా వారి ద్విభాషిగ నుండిన కృష్ణమంత్రికిం గృతి యొసంగెను.

ధరణికోట రాజ్యము—దీనిపేరునంగి తెలియరాకున్నది. ఇది ఆంధ్రదేశమున కృష్ణాతీరమున గుంటూరుమండలమునందుండు జేర ధరణికోట రాజధానిగ నుండిన రాజ్యము. దీనికి ధనకటక మనియో, ధాన్యకటక మనియో పేరుండె నట. అటనే గల అమరావతినుండి యమరావతీరాజ్య మనియు నామము యుండెనట. క్రీ. ము. ౨౦౦ సంవత్సరములుగ పేరుగాంచిన దేశమని పెక్కండ్రు తలంచుచున్నారు.

శాసనములందు ఆంధ్ర భృత్యులనెడు శాతకర్ణి వారలని చెప్పబడిన శాతవాహనులుగ చెప్పబడినది. హేమచంద్రుని ప్రాకృత వ్యాకరణమునం గూడ వీరులనే ప్రశంస కలదు. ధరణికోటను మఱియు ధాన్యావళపుర మనియు పిలిచిరి నట.

శాతవాహనుల మూలపురుషుండు శ్రీముఖుండు. ఈతని కింకను సింధుకుండు, శిశుకుండు, శ్రీప్రకుండు అని వాడుకపే ర్లుండెనట. ఈతడు పురాణప్రసిద్ధమగు కణ్వవంశపురాజులనోడించి సింహాసన మెక్కె ననియు, అది క్రీ. ము. 23 సంవత్సర మనియు తెలుచున్నది. గుహశాసనములందు భూనాథులు ధనకటకమునను, యువరాజులు గోదావరీనదీతీరమునందుండిన తన పురమునను వసించువా రని చెప్పబడినది.

క్రీ.వె. ౧౩౩ మొదలు ౧౫౪ వఱకు రాజ్య మేలిన గౌతమీపుత్రశాతకర్ణి, ఈవంశపు ప్రభువులలో మిగుల బలాఢ్యుఁడని పేరందినవాఁడు. ఈతనిపుత్రుఁడు పులమేయి, క్రీ. వె. ౧౩౦ మొదలు ౧౫౪ వఱకు పైఠన్పురమున యువరాజుగ పరిపాలకుఁడై యుండి, తండ్రి యనంతరము ౧౫౪ సంవత్సరమున రాజై నాల్గు సంవత్సరము లేలెనని చెప్పఁబడినది.

డాక్టరు భాండార్కరు పండితుఁడు తన History of Deccan ను యందు పైఠాన్ పాలకుఁడగు పులమేయి ఇప్పటి పూనా మండలములోని జూనెరు అనఁబడుచున్న తొల్లింటి జీర్ణనగరమును ఆరాజ్యమును పాలించు చుండిన క్షహరాట వంశస్థుఁడగు నహపాణ సంతతి భూపతిని ఓడని జయించి యాతని రాజ్య మాక్రమించెనని వ్రాసియున్నాఁడు.

ధరణికోటసామంతరాజ్యము. షట్సహస్రావనీమండలము. (ఆఱువేలనాటి సీమ)—కాకతిగణపతిదేవమహారాజు కాకతీయ సామ్రాజ్యస్థాపన మొనర్చునప్పటి వెలనాటిసీమం గూడ లోఁగుకొని తన సామ్రాజ్యమునకుఁ గల్పుకొనియెను. గాని యాదినముకు ముందిన ఆఱువేలనాటి సామంతరాజ్యము సర్ద్లి కోటవంశనృపతుల పాలనమునందే తనకు లోఁబడియుండున ట్లొప్పు అచియుంచెను. ఆమహారాజే అంచుండిన మోటుపల్లి రేవును పునస్సృష్టించి అభయశాసన మొసంగెను. అది క్రీ. వె. ౧౨౪౫-౪౬ అని ఆశాసనమం దున్నది. (మోటుపల్లి రేవు చూ.) క్రీ. వె. ౧౨౭౩-౧౩౩౧ మధ్యకాలమున మోటుపల్లి రేవున వర్తక మొనర్చుచుండిన అబుల్ఫిదా యనునాతఁడు ఆసీమయం దక్కాలమున నేయంబడుచుండిన రవసెల్లాలం గూర్చి (సన్నపు నూలుబట్టలు) వ్రాసి యున్నాఁడు. మఱియు నీసంగతు లన్నియు Elliot and Dawson అనువారు రచించిన History of India Vol II నందుఁ గాన నయ్యెడిని. మార్కోపోలో గారు భరతదేశమునం దుండిన తఱి నదివఱకే మోటుపల్లిరేవుంగూర్చి విని యుంట దానిని దర్శింప నేతెంచెను. అది క్రీ.వె. ౧౨౯౧. ఆయనచరిత్రయం దీసందర్భమున దీనిని ముటఫలి యనియు, ఈదేశము ఒకరాణి పరిపాలనమునందు చక్కఁగ పాలింపం బడుచున్న దనియు వ్రాసెను. దానింగూర్చి వివరింతుము గాక.

కాకతిచక్రవర్తి గణపతిదేవ మహారాజున కిరువురు పుత్రికలుండి పురుషసంతానము లేదు. ఇరువురకును చక్కఁగ విద్యల నేర్పి, రాజనీతివిశారదలుగ నొనర్చెను. పెద్దకుమార్తె యగు రుద్రమదేవిని తనకుఁ బిదప ప్రభుత్వ మొనర్ప యువరాజ్ఞిగ నొనర్చెను.

రెండవకుమార్తె గణపాంబను తనసామ్రాజ్యమునవే సామంత మండలేశ్వరుఁడుగ నున్న షట్సహస్రావనీ మండలేశ్వరుఁడు కోట బేతరాజున కిచ్చి పరిణయ మొనర్చెను. అక్కాలమున నాఁటి యీఆఱువేలనాటిసీమ (సామంతరాజ్యము) ఇప్పటి గుంటూరు, నర్సారావుపేట, సత్తెనపల్లి తాలూకాలును, బాపట్ల తాలూకాలోని బొడ్డలిపఱిదనుకం గల ప్రదేశమును చేరి యుండెనఁట. ఇంకను కొందఱు పరిశీలకులు కొల్లూరు, పల్నాటి ప్రాంతము లీయాఱువేలనాటిలోనివే యని పోల్చుచున్నారు. (మోటుపల్లిరే వీసీమలో చేరినదే). ఇంక మార్కోపోలో దర్శించుతఱి నీరాజ్యము గణపాంబ పాలనమునం దుండెను. ఇత్తరుణమున కోటవంశజులంగూర్చి యుఁ గొంతవివరించుటసమంజసము.

వీరిది ధనంజయగోత్రము. వీరి రాజధాని ధరణికోటయని చెప్పంబడినది. వీరిధ్వజములపై నెగురుచుండు గండభేరుండము వీరికి చిహ్నము.

(లాంఛనము). శాసనములందు దొరకినంత వఱకు కృష్ణవేణీనదీ దక్షిణ షట్సహస్రావనీ (బహుశః ఆర్వేలనాటి సీమ)మండలేశ్వరుడను బిరుదము గాన నయ్యెడిని. వీరియందు తొలుత దెలియంబడినవాడు ముమ్మడి భీమ రాజు. అతడు వెలనాటి (ఒకటవ) రాజేంద్ర చోళుని పాలనమున సైన్యాధిపతులలో నొక డుగ నుండి రానురా నాయనకు మిత్రుడై బంధు వాయెనట. ఈతని సుతుండు ఒకటవ కేతరాజు వెలనాటి భూపతి గోంకరాజునకు వియ్యంకు డాయెను. అనగా గోంకరాజు కుమార్తె సబ్బాంబ ఒకటవ కేతరాజుసుతుండగు రెండవ భీమరాజున కిచ్చి పరిణయ మొనర్చుచు షట్సహస్రావనీమండలమును ఆ దంపతులకు సామంతరాజ్యముగ నిచ్చిరట.

ఆదంపతులకు రెండవ కేతరాజు పుత్రుడుగ గల్గెను. ఆతనినే దొడ్డకేతరా జనికూడ వాడు చుండిరి. భార్యపేరు గుండాంబ. ఈయన కింకను వేరొక భార్య కలదట. కేతుబలాఖ్యుడు. శూరుడు దాత. పెబ్బదియగ్రహారములొసగెను. పెక్కు సత్రములు, పెక్కు దేవాలయములు కట్టించినవాడట. ౧౧౮౨—౧౨౨౮ (నలువదియాఱు వత్సరములు పాలించినవాడు. యువరాజుగ నుండుతఱి పలనాటివీరులయుద్ధ మున నలగామరాజుపక్షమున, బ్రహ్మనాయుని కడకు రాయబారిగ వెళ్ళి, సంధిప్రయత్నముల నడిపినవాడు. ఈతనికి గుండాంబవలన రుద్ర రాజును, రెండవభార్యవలన (మూడవ) భీమ రాజును ఇర్వురు సుతులు గల్గిరి. ఈతనిమరణా నంతరము సుతు లిర్వురు కలహించుచు, తూర్పు భాగము రుద్రరాజును, పడమటిభాగము భీమ రాజును (వీరితండ్రిగారి రాజ్యమును) బంచుకొ నిరి. కాని, భీమరాజునకు బిదప నాతనిభాగము తూర్పురాజ్యమునకుం జేరిపోయె నట. రుద్ర రాజునకు పండాంబ భార్య. వారికి బేతరాజు కుమారుడు.

బేతరాజు శూరుడు; యుద్ధవీరుడు. కాకతి చక్రవర్తి తనకు సామంతభూపతియైనను ఈతనికి తన ద్వితీయపుత్రిక గణపాంబ నిచ్చి పరిణయ మొనర్చెను. బేతరాజు తండ్రియనంతరము క్రీ. శ. ౧౨౪౦లో రాజ్యమునకు వచ్చినను గొప్ప రాజనీతివిశారద గాన గణపాంబయే రాజ్య మేలుచుండ, బేతరాజు చక్రవర్తి సైన్య కార్యములనిర్వహించుచుండువాడట. ఒకతఱి కాకతి రాజ్యమునకు కాంచీపురి రాజ్యముతో కలహము సంభవింప, నాసంగరమున బేతరాజు క్రీ. శ. ౧౨౫౦ లో మృతినందె, వీరస్వర్గమందెను. పుత్రసంతతియును లేకుండెను ఇట్టి యల్లునిం గోల్పోయిన గణపతిరాజు [illegible] విచారమున [illegible] జ్యేష్ఠసుతయగు రుద్రమదేవికి సామ్రాజ్య మప్ప గించి, పట్టాభిషిక్తను జేసి, తాను విశ్రాంతిగొను చుండి మరణించెను. ఇట్టి సప్పగారిసామ్రాజ్య మున సామంతరాజ్ఞిగ (చెల్లెలు) గణపాంబయు సామంతరాజ్ఞియై రాజ్యమును బాలించుచు, తన నివాసమును ధరణికోటనుండి పెనమదలకు మార్చి, వైధవ్యభారముకుఱితియయ్యు రాజ్యపాల నము చక్కగ ప్రజారంజకముగుఱని నెఱపుచుండ రంపవత్సరములుగడచినపదప మార్కోపోలోగారు ఈ మోటుపల్లి రేవున దిగి, ఆర్వేలనాటిసీమను దర్శించి, ఆమెపాలనమును బ్రశంసించిరి. గణ పాంబ తనభర్తపేర బేతేశ్వర శివలింగమును, తండ్రిపేరిట గణపేశ్వర శివలింగమును గొప్ప దేవస్థానములు తననివాసమగు పెనమదలయం దు ప్రతిష్ఠించి అస్తుల నిచ్చెను. ఈ సంగతు లన్నియు ఎపిగ్రాఫికాఇండికా మూడవసంపుట మున, ౯౪–౯౬పుటలందు వివరింపంబడెను. మార్కోపోలోగా రేతెంచిన క్రీ. శ. ౧౨౯౧

సంవత్సరమే చక్రవర్తిని యగు రుద్రమదేవి మృతి గాన, నప్పటికి జీవించి యుండెనో లేదో సంశయము కల్గక పోదు. ఆయువేలనాటి సీమను భద్రభూపాలుఁడు కొంతకాల మేలియున్నట్లు గన్పించెడిని. ఇతఁడాంధ్రకవి. నీతిశాస్త్రముక్తావళి, సుమతీశతకము అను పద్యకావ్యములు గలవు. ప్రథమపద్యమున—

క॥ శ్రీవిభుఁడ, గర్వితారా
తీవనదళనోపలబ్ధజయలక్ష్మీసం
భావితుఁడ, సుమతిశతకము
గావించినప్రోడఁ, సరస్వకమలాసనుఁడన్.

అని తన నీతిశాస్త్రముక్తావళిని ప్రారంభించిన వాఁడు. ఈభూపతి సూర్యవంశపురాజు. పశ్చిమ చాళుక్యభూనాథుఁ డగు భువనైకమల్లునకు సామంతుఁడు.

ఈభద్రభూపాలునకే బద్దెనకవి యని యిటీవలి పరిశోధకులు నాఁడి రనియు, సుమతియు నీతని జీవితకాలమున నీతనికి నన్నెచోడుఁ డనినామముక యుండె ననియు నొకనామముక గలదు. ఇది యెంతవఱకు నిజమో కుమారసంభవము రచించిన నన్నెచోడుఁ డీతఁడేమో పరిశీలింపఁ దగియున్నది. ఇతని నీయాంధ్రభూమియందు ప్రతిపాలపురము కొంతకాలము రాజధాని యయ్యెను. దాని నిప్పుడు భట్టిప్రోలను చున్నారు. ఇక్ష్వాకువంశపు యశోధరుఁడు దీనిని పాలించెనఁట. చందవోలు, ధనదుపుర మని కేయూరబాహుచరిత్రమునఁ జెప్పంబడుచున్నది గాక క్రీ. వె. ౧౧-౧౨-౧౩శతాబ్దములనాఁడు వెలనాటి చోడులు ధనదుపురము రాజధానిగ షట్సహస్రావనీమండలము పాలించినట్లు వారిశాసనములనుండి తెలియుచున్నది. క్రీ. వె. ౪౯౦ ప్రాంతముల వెలనాటి-చోడుల వంశకర్తయగు మల్లవర్మ త్రినయనపల్లవుని సాహాయ్యముచే ఆర్వేలనాటి నాక్రమించె నఁట.

ఆర్వేలనాటికి దక్షిణభాగమునందు కమ్మనాటిసీమ కలదు.(కమ్మనాటిసీమ చూ. త్రిలింగ కాకతీయసామ్రాజ్యము చూ.)

ధర్మకంచుకప్రవేశనన్యాయము— లోపల కక్షి, పైకి భక్తి, యనులోకోక్తి కలదు. కపటయోగి యని తెల్పుట కీన్యాయము వర్తించును.

ధర్మత్రయము(బౌద్ధధర్మత్రయము)- ధర్మత్రయము-శీలము, సమాధి, ప్రజ్ఞ, బౌద్ధమతమున ప్రధానధర్మములు.

ధర్మనాథుఁడు-జైనతీర్థకరులలో నొకఁడు. (తీర్థకరులు చూ.)

వీరి చిహ్నము గద (వజ్రము). ఇక్ష్వాకు వంశక్షత్రియుఁడు. తండ్రి భానునృపతి. తల్లి సువ్రతాదేవి. జన్మస్థానము రత్నపురి. పొడవు ౪౫ ధనున్సులు(ధనస్సు మూఁడున్నరమూరలు). వర్ణము సువర్ణచ్ఛాయ. ఆయువు ౧౦ లక్షలు. గణధరసంఖ్య ౪౩. నిర్వాణస్థలము సుమేరుశిఖరము. అంతరాళము ౩ సాగరో ౩ పల్లులోపలట.

ధర్మనేత్రుఁడు (ధర్ముఁడు)— యదుసంతతి. చంద్రవంశక్షత్రియుఁడు. హేహయుని సుతుఁడు.

ధర్మపట్టణము—శ్రావస్తిపురమున కీపేరుండెను. శ్రావస్తి ఉత్తరకోసలమునకు రాజధానిగ నుండినది. ఇప్పుడు సంయుక్తరాష్ట్రము లందు సాహేత్మాహేత్తనం బరఁగుచున్నది.

ధర్మపాల నృపతి—మగధరాజ్య మేలిన భూపతి. పాలవంశము. గోపాలనృపతి కుమారుఁడు. విక్రమశైలవిహారనిర్మాత.(మగధరాజ్యము,అంగదేశము చూ.)

ధర్మపురికి దొంగతనమున కేగి ధార్వాడలో దాఁగున్నాఁడఁట— లోకోక్తి.

ధర్మరథుఁడు—చిత్రరథుని పుత్త్రుఁడు.

ధర్మరాజదశమి—చైత్రశుద్ధదశమి. యుధిష్ఠిరమహారాజ పరిపాలన జ్ఞాపకచిహ్నదినము. (పండుగలు చూ.)

ధర్మవ్రతుఁడు—ఋషి. దండకారణ్యనివాసి. శ్రీరామున కీతఁడు పంచాప్సరస్తీర్థము లంగూర్చి తెలిపినవాఁడు (కథ)

ధర్మవ్యాధుఁడు— మిథిలానగరివాసయగు నెఱుకలవాఁడు. (తొల్లింటనొకవిప్రుఁడు శాపహతుఁడై యిట్లు జన్మించె నఁట) సకలధర్మకోవిదుఁడు. కౌశికుఁడను నొకవిప్రుఁ డితనివలన సమస్త ధర్మమర్మము లెఱింగెనని చెప్పఁబడినది.

ధర్షణుఁడు— సృంజయుని రెండవ కుమారుఁడు.

ధర్మశాస్త్రము —పురుషార్థము లగు ధర్మార్థకామమోక్షములలో మొదటిది ధర్మము. దానింగూర్చి తెల్పునది ధర్మశాస్త్రము. ధర్మము, మనస్సు ఆత్మ వీని నాశ్రయించియుండెడి సంస్కారమని చెప్పఁబడినది. ధర్మాచరణము క్రియాకలాప మనంబడును. మఱియుఁ గొందఱు దీనిని సత్కర్మాచరణ మని యందురు. వేదమునందు సత్కర్మలు ౧ నిత్యకర్మ లనియు, ౨ నైమిత్తికకర్మ లనియు, ౩ కామ్యకర్మ లనియు త్రివిధముగఁ జెప్పఁబడినవి. అనర్థకృత్యములకు నిషిద్ధకర్మ లని పేరు. సత్కర్మ సత్ఫలప్రదమనియు, కామ్య నిషిద్ధకర్మలు బంధనప్రదము లనియు జైమినిమహర్షి కర్మమీమాంసయందు నుడివియున్నాఁడు.

ధర్మములం దెల్పు శాస్త్రములందు అర్హకృత్యములును, వాట్ల నాచరించువిధానములును దెల్పుటకుందోడు అనర్థకృత్యములంగూడ వివరించుచు దోషపరిహారప్రాయశ్చిత్తాదు లెఱింగింపఁబడినవి. ధర్మశాస్త్రగ్రంథములకు స్మృతు లనిపేరు. పరమేశ్వరుఁడు ఈ పదునెనమండ్రు మహాత్ముల మనంబున తన తేజము ప్రసరింపఁజేసి స్మరింపఁజేయఁగల్గిన గ్రంథములకుస్మృతులని పేరయ్యెనని చెప్పఁబడినది.

ప్రతిస్మృతియందు ౧ ఆచారకాండము (చేయఁదగిన విధులు), ౨ ప్రాయశ్చిత్తకాండము (దోషపరిహార మొనర్చుకొనఁ దగిన విధులు), ౩ వ్యవహారకాండము (రాజ్యపరిపాలన ధర్మతంత్రముతో సంబంధించి ప్రజలలో నొకరివలన వేఱొకరికి అన్యాయపు [illegible] కలుగకుండ రక్షించు విధిగను, లేక కల్గినచో వాట్లను నివారించి న్యాయ మొసఁగూర్చునవిగను ఏర్పఱుపఁబడిన ధర్మసముదాయముగలది) అని మూఁడుభాగములు చెప్పఁబడినవి.

౧ స్వాయంభువమనుస్మృతి—కర్త స్వాయంభువమనువు. వ్యాఖ్య కుల్లూకభట్టీయము, ౨ బృహస్పతిస్మృతి. కర్త బృహస్పతి, ౩ వశిష్ఠస్మృతి, కర్త వశిష్ఠమహర్షి, ౪ కశ్యపస్మృతి. కర్త కశ్యపమహర్షి, ౫ భారద్వాజస్మృతి. కర్త భారద్వాజమహర్షి, ౬ గౌతమస్మృతి, ౭ యాజ్ఞవల్క్యస్మృతి. కర్త యాజ్ఞవల్క్యర్షి, వ్యాఖ్యానము విజ్ఞానేశ్వరీయము, సరస్వతీవిలాసము, ౮ భృగుస్మృతి, ౯ నారదస్మృతి, ౧౦ పులస్త్యస్మృతి, ౧౧ పరాశరస్మృతి. కర్త పరాశరుఁడు. వ్యాఖ్యానము పరాశరమాధవీయము. (మాధవాచార్యుఁడు లేక విద్యారణ్యస్వామి). ఇది కలియుగమునకు వర్తించునని చెప్పఁబడినది. ౧౨ వ్యాసస్మృతి, ౧౩ కాత్యాయనస్మృతి, ౧౪ ఆపస్తంబస్మృతి. కర్త ఆపస్తంబ మహర్షి. వ్యాఖ్య ఉజ్వలవృత్తీయము, ౧౫ ఆశ్వలాయనస్మృతి, ౧౬ కణ్వస్మృతి, ౧౭ అత్రిస్మృతి, ౧౮ హారీతస్మృతి.

ఈ స్మృతు లన్నియు ఆచారకాండము, ప్రాయశ్చిత్తకాండము, వ్యవహారకాండము నను మూఁడేసి భాగములం గలిగియుండు నని చెప్ప

వివరింపఁ బడినది. అందు వ్యవహారకాండము పదునెనిమిది భాగములుగ నుండును.

అవి ౧ ఋణాదానము, ౨ నిక్షేపవిషయము, ౩ సీమా (స్థల) వివాదము, ౪ స్వామిపాలసవివాదము, ౫ అస్వామికీయము, ౬ దత్తాప్రదానికము, ౭ క్రీతానుశయము, ౮ సమయానపకర్మము, ౯ వేతనాదానము, ౧౦ ద్యూతసమాహ్వయము, ౧౧ వాక్పారుష్యము, ౧౨ దండపారుష్యము, ౧౩ సాహసము, ౧౪ విక్రయాసంప్రదానము, ౧౫ సంభూయసముత్థానము, ౧౬ స్తేయము, ౧౭ స్త్రీసంగ్రహణము, ౧౮ స్త్రీపుంసయోగము ననునవి.

ఇవి గాక ఉపస్మృతులు కొన్ని కలవు. ౧ జాబాలిస్మృతి, ౨ నాచికేతుస్మృతి, ౩ స్కందస్మృతి, ౪ లౌగాక్షిస్మృతి, ౫ కాశ్యపస్మృతి, ౬ వ్యాసస్మృతి, ౭ సనత్కుమారస్మృతి, ౮ శంతనుస్మృతి, ౯ జనకస్మృతి, ౧౦ క్రతుస్మృతి, ౧౧ కాత్యాయనస్మృతి, ౧౨ జాతుకర్ణిస్మృతి, ౧౩ కపింజలస్మృతి, ౧౪ బోధాయనస్మృతి, ౧౫ కాణాదస్మృతి, ౧౬ విశ్వామిత్రస్మృతి, ౧౭ పైఠీనసిస్మృతి. ౧౮ గోభిలస్మృతి, ౧౯ యాజ్ఞవల్క్యస్మృతి, ౨౦ ఆశ్వలాయనాదిస్మృతి.

ఇంకను గొంద ఱొక్కొక్క సంగతిపై నొక్కొకటిగను, కొన్ని సంగతుల కొకటిగను వేర్వేఱు ధర్మశాస్త్రగ్రంథములను వ్రాసియున్నారు. అవి జగన్నాథతర్కపంచాననీయము, జీమూతవాహనీయము, దత్తకచంద్రిక, దత్తపుత్రమీమాంస మొదలగునవి.

ధర్మసావర్ణికమనువు—తండ్రి (౯) దక్షసావర్ణిక మనువు. కుమారుఁడు విష్ణుసావర్ణి యనియు, ఆతండు ౧౩ దేవసావర్ణికిం దండ్రి యనియు, బ్రహ్మవైవర్త పురాణమునందుఁ గలదు. బ్రాహ్మణుఁడు. విష్ణుభక్తి. ఈతని కాలమున హవిష్మంత వరిష్ఠ రుష్ణి అరుణి నిశ్చర అనఘ విష్టి యనంబడు ఋషులు మహర్షులైరి. ఆషాఢబహుళ అష్టమి ధర్మసావర్ణికమన్వాది.

ధర్మసూత్రుఁడు— మగధ బార్హద్రథ సంతతిక్షత్రియుఁడు. తండ్రి సువ్రతుఁడు. పితామహుఁడు క్షేముఁడు. పుత్రుఁడు సముఁడు.

ధర్మాధర్మాత్మక న్యాయము— ప్రపంచ నటనలయందు ధర్మము అధర్మము ప్రక్కప్రక్కలనే నడుచుచుండునది యని భావము.

ధర్మానుస్మృతి-దశబౌద్ధానుస్మృతులుచూ.

ధర్మారణ్య (పుర) ము— శ్రీరాముని సుతుండగు కుశుని మూఁడవసుతుండగు అమూర్తరజస్సు దీని నిర్మించినవాఁడు.

ధర్మారణ్యము—బిహారములోని గయ జిల్లా బుద్ధగయకు నాలుమైళ్ళ దూరమున నున్నది. యాత్రాస్థలము. ఇందు ధర్మేశ్వరాలయమును, బ్రహ్మసరమును స్నానతీర్థమును గలదు. మహాభారత, వనపర్వ ౮౪ అధ్యా. దీని ప్రశంస కలదు. బాలియా, ఘాజిపూర్ జిల్లాలలోని భాగములు కలిసి ధర్మారణ్యమని వాడుక గలదు.

సంయుక్త రాష్ట్రములలోని మీర్జాపూర్ కడ నున్న విద్యాచలమను పట్టణమున కుత్తరముగా పదునాలుగు మైళ్ళ దూరమునం గల తొల్లింటి మోహెరకపుర (ఇప్పటి మోహెరపుర) ముండిన తావునకు ధర్మారణ్య మని పేరు గలదు. ఇందు మోహెరకపురమున కుత్తరమున మూఁడుమైళ్ళలో అహల్యకుగా నింద్రుఁడు గౌతమునిచే శపింపంబడి తపం బొనర్చినతావు గలదు. ఇది స్కాందపురాణ, బ్రహ్మ (లేక ధర్మారణ్య ఖండ) ౩౫-౩౭ యందు వివరింపఁబడినది.

హిమవన్నగరముపై మందాకినీనది దక్షిణ తీరమున ధర్మారణ్యముగలదనికూర్మపురాణము ౧౪ అధ్యా. కలదు.

రాజపుత్రస్థానములోని కోటాపుర ప్రాంతమునఁగల కణ్వాశ్రమము ధర్మారణ్యములో నిదే యని తెలియుచున్నది. మహాభారతము, వనపర్వము ౮౨ అనఁ గల ప్రశంస దీనికిసరిపోవును.

ధర్మిపృష్ఠము— గయ చూడుఁడు.

ధర్ముఁడు— అంతరిక్షుఁడు చూడుఁడు.

ధర్మోదయానది— బంగాళమున నిప్పుడు దామోదా యను పేరంబరగుచున్నది.

ధర్వాయణ గోత్రము—నిధృవగణము చూడుఁడు.

ధవళగంగానది-అలకానందానది చూ.

ధవళేశ్వరము. (ఆనకట్టు. విజేశ్వరము) ఆంధ్రదేశమున రాజమహేంద్రవరముకడను కతిపయదూరమునసున్న తావు. తొల్లింటిపేరు ధవళగిరియనియు, ఒకశివలింగమునుండి ఈపేరుగల్గెననియు బలమగు వాడుక గలదు గాని నిదర్శనములు లేవు. సుప్రసిద్ధమగు గోదావరి ఆనకట్టునుండి దీనికి ప్రసిద్ధి గల్గినది. కాన ఆనకట్టు చరిత్రమే దీనిచరిత్రమనం దగును. బీదప్రజలను ధనవంతులుగను, వ్యవసాయమునకు నిష్ఫలప్రదములగు మెరకభూములను,సారవంతములగు పంటభూములుగను మార్చిన నీ యానకట్టును గుఱించి వ్రాయుట సముంజసము.

క్రీ. వె. ౧౭౮౯ లో Mr. Topping అనువారికి గోదావరి కడ్డముగ నానకట్టఁ గట్టి కాల్వలుత్రవ్వి నీటిం బారించిన మెరకపొలములు పల్లములగునని యూహ స్ఫురించెం గానిఅప్పటి పరిస్థితులలో నేపనికి వీలు గాక వదలివేయంబడె నట. పిదప క్రీ. వె. ౧౮౪౪ లో Sir Henry Mont Gomery గారి శిఫారసుల మేరకు Sir Arthur Cotton గారను ఇంజనీయరు (అక్కాలమున కెప్టెన్ కాటన్)గారిని ౧౮౪౫ లో దీనిం బరిశీలించి రిపోర్టు చేయుమని యుత్తరవు లొసంగఁబడెను. ఆయన పరిశీలించి ఆనకట్ట కట్టుటకు పండ్రెండు లక్షల రూప్యము లగుననియు, పదిలక్షల యకరముల ప్రదేశమును పల్లపుపొలములుగాఁ జేసివరిపంటకే గాక చెఱకు వ్యవసాయమునకును తగురీతి వీలు గల్గింప నోపు ననియుఁ దెల్పెను.

ఎట్టకేలకు ప్రభుత్వమువారి యంగీకారముం బడసి ౧౮౪౭ లో ప్రారంభమై ౧౮౫౨ లో పూర్తి యయ్యెను. పనికిగ్రింద పదిహేనులక్షల ఏఁబదివేల రూప్యములు వ్యయమయ్యె నందురు. ఇది ఆనకట్టుపని. గోదావరీనదికి ఎడమవైపున ధవళేశ్వరముకడ ప్రారంభమై నదియందలి పిచికలంకం గలుప నొకభాగమును, పిచికలంకకడనుండి మద్దూరులంక దనుక రెండవ భాగమును, దానికడనుండి విజ్జేశ్వరము (తొల్లింట విజయేశ్వరము)దనుక రెండుభాగములుగను,ఇటుల నదిని నాల్గు ప్రవాహములుగ నొనర్చుచు, రాతిని నాల్గువేల గజముల పొడవు గలదియైయున్నది. దీనియందలి ఱాయి ఎన్నది లక్షల టన్నులనియు, ఇటుకలకు సరాయగు లెక్క లేలదనియు నందురు. ఇంక కాలువలవ్యయము ఘన కష్టసుతము గాని మొత్తము ౧౯౦౩-౪ వఱకు ౧౩౫ లక్ష లాభమె ననియు, దీనినుండి నూటికి ౧౮ వ వంతున లాభము కిట్టుచున్నదనియుఁ జెప్పఁబడినది. కాలువలలో పడవలు నడుచును. సరకుపడవలుం గలవు.

ధాగవి గోత్రము-భరద్వాజ ఉపగణము చూడుఁడు.

ధాత—ధాత, విధాత, జ్యేష్ఠాదేవి, లక్ష్మీదేవి నల్వురు బ్రహ్మమానసపుత్రు లనియు, స్వాయంభువమనువునకు సహాయ్యము సృజింపఁబడిరనియు చెప్పఁబడినది. మఱియు జ్యేష్ఠ వరుణునిభార్య యనియు, లక్ష్మికి మోక్షలక్ష్మియని పేరు గలదనియు, నీమె విష్ణుదేవుని భార్య

యనియు, నల్గురోకేతరఁ పుట్టింపఁబడె ననియుం జెప్పఁబడినది. భాగవతమున నీనలువురు భృగువునకు ఖ్యాతి యనుభార్యయందు గల్గినసంతానమని చెప్పఁబడి యున్నది.

ధాత నక్షత్ర గోళము— నక్షత్రములు భారతీయులు గుర్తించినవి చూ.

ధాత్రిక— ద్రౌపదీ (కృష్ణా) దేవియొక్క-పరిచారిక. అరణ్యావాసమునందు సహా ఆమెకు పరిచర్య చేయుచునే యుండినది.

సైంధవ కీచకుల దురూహాప్రయత్నములు పాండవులకు తెలియఁగఁజేసిన దీమెయె.

ధాతుపాక మలపాక దోషములు— జ్వరమునందు ధాతువులు చెడి సన్నిపాతము సంప్రాప్తమై గడువుదినములలో రోగికి, ధాతుపాకదోషమనియు, మలపాకదోషమనియు రెండు దోషములు (రోగవిపరీతస్థితులు) ఒక్కొక్కటి సంభవించుచుండును. ధాతుపాకదోషమునందు నిద్ర లేకుండుటయు, ఱొమ్ము అడఁచుకొని యుండుటయు, మలమూత్రనిరోధము కల్గి యుండుటయు, జిహ్వాయందరుచి, శరీరమున జడత్వము గల్గి యుండుటయు, ప్రతిపనియందనిష్టము, నీరసము (బలహీనత) లక్షణములని చెప్పఁబడినది.

ఇంక మలపాకదోషమునందు పైలక్షణములకు వ్యతిరేకలక్షణములు గలిగియుండును. రోగియొక్క-శరీరస్థితి యనుకూలముగ నున్నట్లగపడుచున్నను, జ్వరము, విదాహము లఘువుగ శరీరమున తోఁచుచుండుటయు, ఇంద్రియములు ప్రసన్నములై యుండుటయు లక్షణములుగఁ గలిగి యుండును.

ఈధాతుపాక మలపాక దోషములంగూర్చి వైద్యుఁడు మిగుజాగ్రత్తం గొనియుండ వలసి యుండు ననియు, వాటికి వరుసగ ౭-౧౪, ౯-౧౮, ౧౧-౨౨ దినములు గడువనియు, ఈ సన్నిపాతస్థితులందు వాత ప్రకోపమున ఉభయపాకదోషములందును పది దినములును, పిత్తప్రకోపమున ఉభయపాక దోషములందు పండ్రెండు దినములును, కఫప్రకోపమున ఉభయపాకదోషములందు ఏడు దినములును, ఇదర, స్వస్థ మగుటకుఁగాని మరణము కల్గుటకుఁగాని ప్రమాణదినములుగఁ జెప్పఁబడినవి. ఇవి యపాయకరపరిస్థితులని చెప్పంబడినది.

ధాతురూపాజ్ఞానములు ౧౮— వైభాషిక బౌద్ధమతము చూడుఁడు.

ధాతువు, ధాతువులు— శరీరమున కొట్టుకొనుచుండు నాడులకు, అందు ముఖ్యముగ చేతులందుఁగల నాడులకు, ధాతువు లని పేరు. మఱియు పర్వతములందు దొరకు మణిశిల మొదలగు ఖనిజములకు ధాతువులందురు. శరీర సప్తధాతువు లన వాత, పిత్త, శ్లేష్మ, రక్త, మాంస, మేదస్సు, శుక్లము లని చెప్పఁబడినది. ఇంకను ౧ బంగారు, ౨ వెండి, ౩ రాగి, ౪ ఇనుము, ౫ తగరము, ౬ సత్తు, ౭ సీసము లకు సప్తధాతువు లని పేరు కలదు. వీటికి ౮ కంచు చేర్చి అష్టధాతువు లనియు, ౯ ఇత్తడిఁ గూడఁజేర్చి నవధాతువు లని కూడ వాడుచుందురు. (ధాతుకాసీస మన అన్నభేది). ధాతువిషములు తాళకము మొదలగునవి. ధాతుశేఖరము కాసీసము.

ధాతుశాఖక్షత్రియులు— ప్రమాణశాఖక్షత్రియులు చూడుఁడు.

ధాతుసప్తకము (ధాతువాదమున) — ధాతువులు చూడుఁడు.

ధాతుహి గోత్రము— ఉపమన్యుగణము చూడుఁడు.

ధానకము — మాష పరిమాణపుఎత్తు. అనఁగా తులములో పండ్రెండవవంతు.

ధాన్యకటకము- అమరావతీస్తూపము చూడుఁడు.

ధాన్యపలాలన్యాయము-బియ్యముపై నుండి, దానిని రక్షించు చున్న ఉముక (ఊఁక) బియ్యమునుండి వేరుచేయఁ బడఁగానే పనికి మాలిన దగునని భావము.ఇట్లె సేవకాప్యత్రియు ఆశ్రయము వదలిన నగునని భావము.

ధాన్యప్రమాణము—నాల్గు నువు గింజల యెత్తునకు ధాన్యపరిమాణ మనిపేరు గలదు. మరియు వడ్లగింజ యెత్తునకు ధాన్యప్రమాణ మనుటయుం గలదు.

ఈసందర్భమున ధాన్యరాజ మన యవ ధాన్యమనియు, ధాన్యోత్తము మన శాలిధాన్య మనియు, ధాన్యవీర మన మినుము లనియు, ధ్యానాక మన దనియా లనియు,ధాన్యారి యన ఎలుక యనియు చెప్పఁబడినది. ఇంక ధాన్య ముల జాతిభేదములకు లెక్కయే లేదు. “వడ్ల లోనిజాతులకూ, రెడ్లలోనిజాతులకూ లెక్కలే” దని సామెత కలదు.

ధాన్యములు —అనేక దేశములవారికి ధాన్యపుపంట భోజనాధార మై యున్నది. ధాన్యపుజాతు లనేకములు కలవు. బియ్యము లేని ధాన్యమును పొల్లనియు, ధాన్యములోని గింజలను బియ్య మనియు, ధాన్యములోనిగింజం జుట్టి యున్న మెత్తనిగుండకు తవు డనియు, పై పొట్టునకు ఉముక (ఊఁక) యనియు పేరులు. ధాన్యములందుండు జాతులకు లెక్కలే దనిపించును. ,,రెడ్లలో తెగలకూ వడ్లలో తెగలకూ లెక్క లే”దని రెడ్లయందొక సామెత కలదు. అందు సుప్రసిద్ధములగు కొన్ని వివరింపఁబడును.

అక్షుల్లుధాన్యము,అవ్వారిధాన్యము, ఆటగ డసన్నాలు, ఆశుధాన్యము, కుసుమధాన్యము, గరికసన్నాలు, గుణుపురపు సన్నాలు, చిలుక ముక్కుధాన్యము, దాళువాధాన్యము, నీవార ధాన్యము, (పీటి నింకను నివ్వరి ధాన్యము, తృణధాన్యము, సిద్ధార్థ ధాన్యము, అరణ్య శాలిధాన్యము ననియు నందురు.) నృపాహ్వ ధాన్యము, పతంగి ధాన్యము (వీటి నింకను పడగ లనియు నందురు.) పసుపువేములు (కాశ్మీర ధాన్యము), పవనాలు, (దీని కింకను పునేరా, పన్నేరా, బీజపుష్పములు, పుష్పగంధములు, దేవధాన్యము నని వేర్వేరు తావులందు వానికి పేరులు గలవు.) పవమానములు, పార్వతీయ ములు, సాగాపతిములు, ప్రచోదధాన్యములు. (ఇందు ఐదు ధనజాతులు వేర్వేరు దేశములం దొకే పేరున బరగుచున్నవి.)పుష్పాండకములు, పుష్పాంతకములు, బంగారుతీగలు, బంగాళా ధాన్యములు, బహుప్రసూత్పత్తిధాన్యము, మహా రాజభోగములు, మాన్యభోగములు, యుగంధ రిములు, రాజనాలధాన్యము, రాజభోగములు, శాలిధాన్యము, సుకుమారధాన్యము.

ధాన్యాయన గోత్రము— భరద్వాజ ఉపగణము చూడుఁడు.

ధాన్యాయన గోత్రము — కప ఉప గణము చూడుఁడు.

ధామక్మతము —మతిక గ్రంథప్రాణనాథస్వా లనువారు. వీరికి బుందేల్ ఖండమును పాలించిన ప్రభువులు శిష్యు లగుట,మతవ్యాపకము చక్కఁగ నయ్యె నందురు. ఇది యన్ని మతములలోని సారముంగూర్చి చేసినమతముగఁ గాననయ్యెడిని.

వీరి ధర్మములు ఖురానునుండియు, బైబిలు నుండియు, వేదపురాణముల నుండియు ధర్మ శాస్త్రగ్రంథముల నుండియు, మత ధర్మ నియతి శీలములను బోలి యుండును. వీరి యందు విగ్రహారాధన లేదు. వీరిదేవాలయము లందు మతగ్రంథముల నిడి పూజింతురు. వీరి మతగ్రంథములు కలశము, కీర్తనము, ఖేల పదము, ప్రకాశము, రసము. వారిశృంగారము

సనందనము, సాగరశృంగారము సిద్ధభాషయను నవి కల వందురు.

వీరికి ప్రత్యేక సిద్ధాంతము లున్నట్లు గాన రాదు. భక్తియు, కొన్నివిధులును, మతస్థులం దభిమానము ప్రధానములుగఁ గన్పించెడిని. వీరియం దష్టసఖు లనియు, వాద్యాకు లనియు, పరిశుద్ధ వైష్ణవు లనియు, లోకాయతు లనియు, సమరసవేదు లనియు శాఖ లున్నను, వీరిని సాముదాయికముగ ప్రాణనాథసంప్రదాయ వైష్ణవు లని యనుచుందురు. మితత్వాల్పసంఖ్యాకులగుటను, వీరి గ్రంథములు గుప్తములుగనుండుటయు, వీరియందు మతాభిమానము క్షీణించి యుండుటయు వీరినిగూర్చి యేమియుం దెలియ రాకున్నది.

ధాయామతము— ఇది చీనాదేశమున వ్యాపించియున్న మతములలో నొకటి. ధాయా మను గ్రంథమును లావోత్సే యను నాయన విరచించెను. దీని కెట్టిపూజావిధానము లేదు. జగత్ప్రథానము లన్నియు పురుష స్త్రీ లక్షణములు కల్గియున్నవే యనియు, జగమున్నది స్త్రీపురుషాత్మకమే యిది యనియు, ఆకాశమునకు, భూమికి విన్నని సంబంధము కల దనియు, జడాజడములు లోకవ్యాప్తము కలిసియే యుండి విడవ వేరైన వనియు, ఈమతమునఁ జెప్పఁబడినది.

ధారణ — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన అష్టాంగయోగములలో నొకటి. (యోగశాస్త్రము చూడుఁడు). ధారణ యన ధరించుట యని యర్థము. ఇట్టిదని ధ్యానమునకుం బూర్వము తన కవసరమైనతావున ప్రాణమును, చిత్తమును నిల్పఁబూనుట యని భావము. ప్రాణాయామ విధానమున రెండు గంటల ముప్పది మూఁడు నిమిషముల ముప్పదియారు సెకెండ్ల కాలము కుంభకమున నిలుపఁగల్గిన నది ధారణ స్థితి యని చెప్పఁబడినది. ధారణను యోగులు స్థూలధారణ యనియు, సూక్ష్మధారణ యనియు ద్వివిధముగఁ దెల్పుచున్నారు.

౧ స్థూలధారణ - ఇది పృథివ్యప్తేజోవాయు రాకాశగతములై యైదు తెరంగులుగ నున్నది.

(౧)పృథివీధారణ పృథివీతత్త్వమునుమనస్సు నందుంచుకొని ధ్యానించుచు రెండున్నరగంటల కాలము కేవలకుంభకమున ప్రాణము నిరోధించి యుంచుట. (పృథివీతత్త్వము చూడుఁడు. కుంభకము చూడుఁడు. ప్రాణాయామము చూడుఁడు.)

(౨)అంభసిధారణ - జలతత్త్వమును మనస్సునం దుంచుకొని ధ్యానించుచు రెండున్నర గంటలకాలము కుంభకమున నిరోధించుట. (జలతత్త్వము చూ.)

(౩) తేజస్తత్త్వధారణ - వాయుతత్త్వధారణ, ఆకాశతత్త్వ ధారణలు పైవలెనే రెండున్నర గంటలకాలము నిరోధించుట. (తేజస్తత్త్వము, వాయుతత్త్వము, ఆకాశతత్త్వము చూడుఁడు.)

దీనికి ప్రకారాంతరముగఁగొందఱుయోగాభ్యాసకులు పాదాది జానుపర్యంతము పృథివీతత్త్వస్థాన మనియు, జాన్వాది గుదస్థానపర్యంతము జలతత్త్వస్థాన మనియు, గుదస్థానాదిహృదయపర్యంతము అగ్నితత్త్వస్థాన మనియు, హృదయాది భ్రూమధ్యపర్యంతము వాయుతత్త్వస్థాన మనియు, భ్రూమధ్యాది బ్రహ్మరంధ్రపర్యంత మాకాశతత్త్వస్థాన మనియును ఆయాస్థానముల వాటివాటికిం జెప్పఁబడిన బీజవర్ణాధిదేవతాదుల మనసునం దుంచుకొని ధ్యానించుచు, రెండున్నరగంటలకాలము కుంభకమున నిరోధింపవలె నందురు.

౨ సూక్ష్మధారణ- పంచభూతములు, వాట్ల గుణములగు తన్మాత్రలు, వాట్లసంబంధములగు జ్ఞానేంద్రియములు, అచట వర్తించెడి ప్రాణాపాన వ్యానోదానసమానము లనంబడు పంచ

వాయువులను గుర్తించి, మనస్సున నిల్పి యుంచుట సూక్ష్మధారణ యని చెప్పఁబడినది.

ధారణ (యోగము)—ఇది స్థూలధారణ యనియు, సూక్ష్మధారణయనియు ద్వివిధము స్థూలధారణ- ౧ పృథ్వీధారణ యనియు, ౨ అంభసిధారణ యనియు, ౩ ఆగ్నేయీధారణ యనియు, ౪ వాయవీధారణ యనియు, ౫ ఆకాశ ధారణ యనియు పంచవిధములు.

సూక్ష్మధారణయం దంతర్భేదములు లేవు. ఒకే విధము. అష్టాంగయోగములు చూ.

ధారానగరము—తొల్లింట మాళవదేశ మేలిన భోజమహారాజు రాజధాని. దిలావర్ ఘన్ శాసనమున క్రీ. శ. తొమ్మిదవ శతాబ్దమున నీమహారాజు పాలించె నని తెలియుచున్నది. (మాళవదేశము చూ.)

ధారావాహికబుద్ధిన్యాయము—బుద్ధి ప్రవాహమువంటి దనియు, తలఁపునకు వచ్చు ప్రతిసంగతియు క్షణక్షణమునకు అదే నిల్చుచు నశించుచు, తిరుగఁగల్గుచు (విరామము లేక) ఆతలంపు అంతె మగుటతో నవివిధముగ పరిణమించు చుండుననియు, ఇందువలన బుద్ధి ప్రవాహముం బోలిన దనియు భావము.

ధార్వాడ జిల్లా- ధార్వాడపురము (ధార్వార్) ప్రధానస్థానము. (బొంబై ధాని చూడుఁడు.)

ధార్సంస్థానము— సెంట్రలిండియా ఏజన్సీసంస్థానములలో నొకచిన్న సంస్థానము. ధార్పురము రాజధాని.

ధార్ష్టవంశము-వైవస్వతమనువుకుమారుఁడగు ధృష్టునిసంతతికి ధార్ష్టవంశమని పేరుండెను

ధీమంతుఁడు— అత్రిసంతతి క్షత్రియుఁడు. చంద్రవంశము. తండ్రిపేరు పురూరవ చక్రవర్తి. తల్లి ఊర్వశి. సోదరులు ఆయువు, అమవసువు, చిరాయువు (లేక శతాయువు) శ్రుతాయువు ననువారలు.

ఇంకను ప్రియవ్రతుని వంశమునందగు విహారునిసుతుం డొకధీమంతుఁడు గలఁడు.

ధీరాయనగోత్రము గృత్స ఉపగోత్రము చూడుఁడు.

ధీరాసనము-యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యోగాసనములలో నొకటి.

రెండుకాళ్ళ మడమలు గుదద్వారమునకిరు ప్రక్కల నుండునట్లుంచి, రెండు మోఁకాళ్ళ యగ్రభాగములు నేల కంటునట్లుగాఁ గూర్చుండి కుడిచేతిని ఎడమకాలిపైనను, ఎడమచేతిని కుడికాలిపైనను జేర్చి [illegible] నుండుట ధీరాసన మనంబడును. దీని యభ్యాసమువలన నిద్రయు నాలస్యమును నశించునని చెప్పఁబడినది.

ధీరుఁడైనా కావలయును, దీనుఁడైనా కావలయును. మధ్యవాఁడు కారాదు—లోకోక్తి.

ధుర్యచిత్తుఁడు- [illegible] ద్ర వంశము క్షత్రియుఁడు. ఇతనికి మనియని [illegible] కలుగుటం [illegible] కుమారుఁడు. [illegible] సంతతి కలుగకపోఁగా మహా[illegible] మహారాజు తమ్ముఁడగు దుష్యంతుని దత్తస్వీకారము చేసి కొనె నని చెప్పఁబడినది.

ధూరాంత క్షత్రియులు— ప్రమారశాఖ క్షత్రియులు చూడుఁడు.

ధూంతాశాఖాక్షత్రియులు— ప్రమారశాఖ క్షత్రియులు చూడుఁడు.

ధూతపాప (తీర్థ) ము— అయోధ్యా ష్ట్రములోని సుల్తానూపూర్ నకు ఆగ్నేయ దిశను ౧౦ మైళ్ళదూరమున గోమతి (ఇప్పటి గుమ్తీ) నదియందలి స్నానతీర్థము. దీని నిప్పుడు ధోపాప్ అనుచున్నారు. బ్రహ్మాండపురాణము,

౪౯ యందు దీనిప్రశంస కలదు.

మఱియు బనారసునందు గంగానదియం దొక స్నానతీర్థము ధూతపాపతీర్థ మనుపేరం బరగుచున్నది. దీనింగూర్చిన ప్రశంస స్కాంద పురాణ కాశీఖండ ఉత్తర. ౫౯ యందుఁగలదు.

ధూపగుగ్గులము—సర్జరసము చూ.

ధూపదశాంగము— అగ్నిపైని వైచి ధూపము వేయు దశాంగములకు (ధూపవస్తువు) పదిద్రవ్యములు చేరుటచేత నీపేరయ్యెను. సర్వసాధారణముగ ధూపవస్తువు నిట్లు చేయుదురు.

శ్లో. ఉశీరం చందనం
గుగ్గుల మహిషాక్షకమ్
కర్పూరాగరు కచ్చూర
తుంగముస్తాశిలారసమ్॥
ఏతాని సమభాగాని
ఆజ్యేన యుతాని వై
మర్దయిత్వాతు చూర్ణం వై
దశాంగ మితి కథ్యతే.

౧ వట్టివేళ్లు, ౨ మంచిగంధము, ౩ గుగ్గులము, ౪ మహిషాక్షి, ౫ కర్పూరము, ౬ అగరు, ౭ కచ్చూరము, ౮ తుంగముస్తెలు, ౯ సాంబ్రాణి, ౧౦ ఆవునెయ్యి ఇవి సమభాగములు చూర్ణము (పొడుము) చేయునది.

ఇందింకను పెక్కువిధములు కలవు. ౧ యక్షకర్దధూపము, ౨ ప్రాజాపత్యధూపము, ౩ విజయము, ౪ శీతాంగధూపము. ౫ కర్పూరకల్యాణము, ౬ అమృతధూపము, ౭ సుగంధధూపము

ధూపపంచపల్లవములు—పంచపల్లవములు చూడుఁడు.

ధూపవస్తువు—ధూపదశాంగము చూ.

ధూమకేతువు (తోఁకచుక్క) Comet) తోఁకచుక్క- ఒకనక్షత్రము. దానిని వెంబడించి పెక్కు చిన్నచిన్న నక్షత్రములసంఖ్యాకములుగ వెలుగిచ్చుచు కడుదూరము జనుచుండ, సూర్యునివైపున కేగుచు బహుశః సూర్యునిం జుట్టి, తిరుగ వెనుకకుం బోవును. వెలుఁగుగల నక్షత్రములు కడుదూరము వెంటనంటుటంజేసి పొడుగుగల కుచ్చు వలె నుంట తోఁకగ పోల్చి తోఁకచుక్క యనెదరు. గ్రీకు భాషయందు Kometes అన వెండ్రుకలకర్థము.

తోఁకచుక్క భూమితో సంబంధము ప్రిజాదిష్టమని తెలంపఁబడుచున్నది. కాని, పశ్చిమదేశపువిద్వాంసులు నిరపాయకర మని కనిపెట్టి నఁట. దానితోఁకయం దుండునవి కడు చిన్న ఉల్కలే యనియు, ఏపాటి చిన్న మేఘమైనను వాట్లను మఱుగుపఱుపఁ జాలుననియు, క్రీ. వె. ౧౮౬౧ సంవత్సరమున నొక ధూమకేతువు తోఁకగుండఁ భూమి జనియుండె ననియు, అపుడే నాసంగతి ఎవ్వరికిం దెలియకుండునంత సర్వసాధారణముగ నడిచె ననియు నందురు.

తోఁకచుక్క-తోఁక కొన్ని వేల మైళ్ళ పొడవుండుం గాని దానిలోని కొన్ని యుల్కలు కొన్ని పౌనులబరువు మాత్రమే యుండు నఁట. (తోఁకచుక్కలు చూడుఁడు.)

అవిపొడసూపినపిదప వానియాకృతి, పరిమాణము, అందున్నవన్న వాని చరిత్రం గూర్చియు నెంతోపరిశ్రమచేసి పాశ్చాత్త్యులు బహువిధముల పలికియుండిరి గాని, ధూమకేతువులు పొడసూపుకాలమును సూక్ష్మమార్గముల మనవా రెఱింగినంత దూరము వా రెఱుంగ రనుటకు ఒక్క యుదాహరణము చాలునని తోఁచెడిని.

జ్యోతిశ్శాస్త్రము ననుసరించి గణితరీతిని ధూమకేతువుల యుదయాస్తమయ సమయములు శాస్త్రజ్ఞులు సరిగా గ్రహించుచుందురు. సూక్ష్మమార్గమున ధూమకేతువుల రాకను జోల్చుకొనుటయు మనవా రెఱుంగుదురు.

చ. "సరసిజమిత్రపుత్రుఁడు వి

శాఖఁజరింపఁగ నంత్యకార్తులన్
గురియును వాన; ధారణలు
గ్రుంకును, దక్షిణభూమిఁ దోఁచుభీ
కరముగ ధూమకేతువులు...''

అనియును,

సీ. రవితనూభవుఁ డనూరాధ నుండిన
జైత్రమున............
ధూమకేతువు దోఁచు...''

అనియును.

చ. "ఒనరి ధనిష్ఠతారఁ శని యుండిన
... ...
బెడిదంబుగఁ బుట్టును ధూమకేతువు''

అనియును,

గీ. "కుంభమున శని యుండిన......
బెడిదంబుగా ధూమ మెసఁగు కేతువు''

అనియును, గ్రహచారలక్షణములం దెలుపుచు అయ్యలరాజు అయ్యలకవి, భాస్కరకవులు చెప్పియున్నారు. (అయ్యలరాజు అయ్యలకవి భాస్కరకవులు చూడుఁడు).

ధూమగంధి గోత్రము- భరద్వాజఉపగణము చూడుఁడు.

ధూమదర్శి రోగము — ఆయుర్వేద వైద్యశాస్త్రమున దృష్టికి పొగవలెఁ గన్పించుచుండు నొకనేత్రరోగము.

ధూమర్శరోగము— ఆయుర్వేదవైద్యశాస్త్రమున నిది యొకనేత్రరోగమునకుఁ బేరు. దీనిని దృష్టిమండలగత రోగమనియు నందురు.

ధూమలక్షణ గోత్రము- నిధృవగణము చూడుఁడు.

ధూమశకటము నడువనారంభించుతఱి నొనర్చుధ్వని—ఇనుపదాటపై ధూమశకటము బండ్లనీడ్చుకొని పర్విడుట నందరెరిగినదే. ఇది ఆవిరిబలమున నడుచుయంత్రము. తొలుదొలుతయంత్రమునందే (In Boiler) తయారగు నీటియావిరి గొట్టములగుండా సిలెండరు (Cylinder) లలోనికి బ్రవేశపెట్టఁబడి, అందుఁగల పిస్టనును (Piston) ముందునకుఁ ద్రోయును.

ఈపిస్టనునకును నొక్కన యంత్రములోని ఇతరభాగములకును సంబంధము కలదు. దాన మఱికొన్ని చక్రము లీపిస్టను కదలికవలనఁ దిరుగ నారంభించును. అవియును మఱికొన్నిటిని ద్రిప్పును. ఇట్లు కడకు ఇనుపపట్టాలపైనుండు బండిచక్రములం ద్రిప్ప బర్విడఁజేయును.

ఇందు తొలుదొలుత సిలెండరులలోని కేగిన ఆవిరి, పిస్టనును ముందునకుం ద్రోసి తానొక వెనుకమార్గమున గొట్టములగుండా పొగగొట్టము (Funnel) లోనికి వదలఁబడును. అట్లు నది బయటఁ బడునపుడు 'పఫ్' అని ధ్వనిజేసి బయటఁబడును. సిలెండరులనుండి వెనుకబట్టు మార్గమునకు "ఎగ్జాస్టు వాల్వు" (Exhaust Valve) అనిపేరు. ఈ గూపిరి ధ్వనిజేయుచు వెనుకకు బోవుటతో పిస్టను మరల వెనుకకు వచ్చును. తోడనే క్రొత్త యూపిరి సిలిండరులోనం బ్రవేశించి తిరుగ పిస్టనును ముందుకుం ద్రోయును. ఇట్లు నడచు చుండును. ఈధ్వని పిస్టను ముందునకుఁ జనుటయం దొకతరి యు వెనుకకుఁ బోవుచో నొకతరియుఁ గలుగుం గాన, బండి కదలనారంభించుచో చేయుధ్వనులు రెంటికి ఒకసారి పిస్టను ముందువెనుకలకు నడచిన దని యెఱుంగ వలయును. ఎంజనునందు రెండు సిలెండర్లుండుంగాన నాల్గుధ్వనులుగ మన మెఱుంగఁ దగినది. ప్రారంభమున వేర్వేఱు ధ్వనులు వినఁబడినను త్వరితము గల్గినపిదప వేర్వేరు ధ్వనులు స్పష్టముగ వినఁబడక కలిసి ఒకేవిధమున బట్టు మను హోరారు వలె వినఁబడుచుండును.

ధూమాదిమార్గము—కర్మ మొనర్చిన వారు పితృలోకమునకు బోవు మార్గము. వీరు తాము నొనర్చిన యగ్నిహోత్రాది ధూమముతో గూడా చనెదరు గాన ధూమాదిమార్గమను పేరు వచ్చెను. వీరికి పుణ్యానుభవానంతరము పునరావృత్తి కలదట. మార్గములు చూడుడు.

ధూమాయము—అష్టవసుధాయములు చూడుడు.

ధూమ్ర—భర్త ప్రజాపతి, సుతుడు ధరుడు. ఈతడు అష్టవసువులలో నొకడు.

ధూమ్ర లేక ధూమ్రాయణగోత్రము—నిధ్రువగణము చూడుడు.

ధూర్జటి కవి—ఆంధ్రకవులలో మధ్యకవులందు పరిగణింపబడినవాడు. పాకనాటి నియోగిబ్రాహ్మణుడు. ఆపస్తంబసూత్రుడు. భారద్వాజసగోత్రుడు. శివభక్తుడు. శ్రీకాళహస్తిపురవాసిగ నుండినవాడు. శ్రీకృష్ణరాయ సార్వభౌముని యాస్థానకవులలో నొకడుగా నుండెను. రచించినవి శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యమును, శ్రీకాళహస్తీశ్వరశతకమును. శ్రీకాళహస్తీశ్వరునకె కృతి సమర్పించెను. మృదువైన కవిత్వము, చక్కని ధోరణి.

ధూర్జటి లింగరాజు కవి—ఆంధ్రకవులలో నాధునికుడుగ పరిగణింపబడినవాడు. ధూర్జటి వేంకటరాయకవికి తండ్రి. (ధూర్జటి వేంకటరాయకవి చూడుడు.) పాకనాటి నియోగి బ్రాహ్మణుడు. భారద్వాజసగోత్రుడు. ఈతడు కాళహస్తిప్రభువగు దామెర అక్కప్పనాయుని కుమారుడగు వేంకటపతినాయునివారికి కృతి నొసగుటకు శ్రీకాళహస్తీశ్వరమాహాత్మ్యమును రచించె ననియు, అది పండ్రెండాశ్వాసముల గ్రంథమనియు తెలిసెడిని.

ధూర్జటి వేంకటపతి కవి—ఆంధ్రకవులలో నాధునిక కవిగ పరిగణింపబడినవాడు. ధూర్జటికవి (శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యము రచించినవాడు) కీతడు మనుమడు (పౌత్రుడు) రచించినది కృష్ణరాయవిజయమను ప్రబంధము.

ధూర్జటి వేంకటరాయ కవి—ఆంధ్రకవులలో నాధునికుడుగ పరిగణింపబడినవాడు. శ్రీకృష్ణరాయ సార్వభౌముని కాలమందుండి శ్రీకాళహస్తీశ్వరమాహాత్మ్యము రచించిన ధూర్జటికవి సంతతివాడని చెప్పబడినది. (ధూర్జటికవి చూడుడు). పాకనాటి నియోగిబ్రాహ్మణుడు. భారద్వాజస గోత్రుడు. తండ్రిపేరు లింగరాజు.

ఈ వేంకటరాయకవి రచించినది రత్నావళీ పరిణయమను పేరుగల ప్రబంధము. ఇంకను అమరమనంబడు నామలింగానుశాసనమును పద్యకావ్యముగ రచించె నందురు గాని యది కానవచ్చుట లేదు.

ధూర్వాగణపతిచతుర్థి—శ్రావణ శుద్ధ చతుర్థి. గరిక (ధూర్వముల) తో వినాయకుని బూజింతురు. ఇంకను దీనినే నాగచతుర్థి యనెదరు. కొందరు నాగపూజ యొనర్తురు. (పండుగలు పర్వతిథులు వ్రతదినములు చూడుడు.)

ధూర్వాష్టమి—భాద్రపద శుద్ధ అష్టమి. శివుని ధూర్వములచే (గరికచిగుళ్లు) పూజించు పర్వదినము. మరియు నీదినమున కొందరు కేదారవ్రత మాచరించెదరు.

స్త్రీలు కొందరీదినము మొదలు పదునారు దినములు మహాలక్ష్మీవ్రత మాచరించుటయుం గలదు. (పండుగలు చూడుడు.) జ్యేష్ఠాష్టమి చూడుడు. ఉభయదినవ్యాప్తమగు నేని పూర్వదినముననె యాచరింతురు. భవిష్యోత్తర పురాణోక్తవ్రతము గౌడదేశమున నాచరణయందున్న వ్రతము.

ధూర్వోఁడు— పాండవసంతతి క్షత్రియుఁడు. తండ్రి నృపంజయుఁడు. పితామహుఁడు మేధావి. పుత్రుఁడు తిమి.

ధూలకవిషము— ఆయుర్వేద వైద్య శాస్త్రమున నిది విషములలో నొకజాతివిషము.

ధూలియమ్(Thulium)—ఇది Rare earth element అని చెప్పఁబడినది. ఇది Yttrium group నకుం జెందినది.

దీని Chemical Symbol Tm. అనియు, Atomic weight 169.4 అనియు, Atomic number 69 అనియు, క్రీ. శ. ౧౮౭౯ లో కనిపెట్టఁబడినదనియుఁ జెప్పఁ బడినది.

ధూళిపాటి కృష్ణకవి—ఆంధ్రకవులలో పరిగణింపఁబడినవాఁడు. విశాఖపట్టణము కాపురస్థుఁడు. బ్రాహ్మణుఁడు. ౧౭౫౦ వాసిశీలు రచించినవాఁడు.

ధూళిపుష్పికా- మొగిలిచెట్టునకు పేరు.

ధృకసంధిగోత్రము-శాండిలగణము చూ.

ధృతరాష్ట్రుఁడు – అత్రి, చంద్ర, పూరు, కురు సంతతి క్షత్రియుఁడు. తండ్రి విచిత్రవీర్యుఁడు.తల్లి అంబిక. భార్యలు,గాంధారీదేవియు, వేఱొక వైశ్యస్త్రీయును. కుమాళ్లు గాంధారీదేవివలన నూర్గురు(దుర్యోధనాదులు). వీరందఱు భారతయుద్ధమునహతులైరి. వేఱొక వైశ్యస్త్రీ (భార్య) వలన కుమారుఁడు యుయుత్సవుఁడు. ధృతరాష్ట్రుఁడు వ్యాసునివలన అంబిక యందు విచిత్రవీర్యుని సంతానముగా జనించిన వాఁడని చెప్పఁబడినది. ఇతఁడు జాత్యంధుఁడనియు, అరిష్టునికుమారుఁ డగు హంసుఁడను గంధర్వుని యవతారమనియుం జెప్పఁబడినది.

ధృత లయ(ప్రాణము)—(లయప్రాణము చూడుఁడు.) ధృతము- పాడఁదగినంత తక్కువకాలము. ఇది హ్రస్వోచ్చారణ ప్రమాణకాలపరిమితిగా చెప్పఁబడినది. సంగీత దశప్రాణములలోని లయప్రాణము నందలి త్రివిధ భేదములలో నొకటి.

ధృతిమంతుఁడు-ఇక్ష్వాకు నిమి సంతతి. సూర్యవంశక్షత్రియుఁడు. తండ్రి మహావీరుఁడు. పుత్రుఁడు సుధృతి.

ధృతుఁడు—అత్రిసంతతి చంద్రవంశక్షత్రియుఁడు. (గాంధార నృపతి) తండ్రి పేరు ఘర్మ్యుఁడు. కుమారుఁడు దుర్మనుఁడు.

ధృష్టకేతుఁడు—ఇక్ష్వాకుసంతతి.సూర్యవంశక్షత్రియుఁడు. తండ్రి సుధృతి. పితామహుఁడు ధృతిమంతుఁడు. కుమారుఁడు హర్యశ్వుఁడు.

మఱియు పాంచాలభూపతి యగు ధృష్టద్యుమ్నునికుమారునిపేరు ధృష్టకేతుఁడే. కాశ్యుఁడగుసుకుమారునికుమారుఁడొకఁడు ధృష్టకేతుఁడను పే రుగలవాఁడే. ఈతనికి సుకుమారుఁడను సుతుఁడు గలఁడు.

ధృష్టద్యుమ్నుఁడు— అత్రి, చంద్ర, పూరు సంతతిక్షత్రియుఁడు. తండ్రి ద్రుపదమహారాజు. తోఁబుట్టువు కృష్ణాదేవి. (ద్రౌపదీదేవి). సోదరుఁడు శిఖండి. భారతయుద్ధమున సేనాని పాండవసైన్యములకు దళవాయి.

ఈతఁడు తండ్రియగు ద్రుపదమహారాజొనరించిన యజ్ఞఫలమున జనించినవాఁడఁట. అగ్నియంశ మని చెప్పఁబడినది.

ధృష్టవర్మఁడు — యదుసంతతి. చంద్రవంశక్షత్రియుఁడు. అక్రూరుని తమ్ముఁడు.

ధృష్టి యదుసంతతి చంద్రవంశక్షత్రియుఁడు. (రెండవ) కుంతికుమారుఁడు

ధృష్టుఁడు — ఇతనినుండి యితనిసంతతికి ధార్ష్టవంశ మని పేరయ్యెను. (వివస్వత మనువు చూడుఁడు.) ఇతఁడు బ్రహ్మపదవి

నందినవాఁడని చెప్పఁబడినది. కుమారుఁడు నాభాగుఁడు. ఇతఁడు ఇక్ష్వాకుసోదరుఁడని చెప్పఁబడినది.

ధేనుకులగోత్రము- ధనికుల చూడుఁడు.

ధైర్యము లేని రాజు, యోచన లేని మంత్రి—లోకోక్తి.

ధైర్యం సర్వత్ర సాధనమ్ — ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి. ధైర్యము వీడరాదనియు, అన్ని పరిస్థితులందును నది కార్యసాధక మగుననియు భావము.

థైసిస్ రోగము (Phthisis) — ఇది పాశ్చాత్య వైద్య విధానమున చెప్పఁబడిన Tuber culosis రోగమునకుఁ జెందిన యొక శాఖ. Lungs కుఁ జెందినది.

ధౌతామ్బకి గోత్రము ధనిబ్యాజ ఉప గిరము చూడుఁడు.

ధౌతి (క్రియ) -యోగాభ్యాసమున కు వాతపైత్యశ్లేష్మదోషసంజనిత రోగముల నివిధములు గలుగకుండ నిర్బాధకముగ ప్రాణాయామాభ్యాసము నడుచుచుండుటకు షట్క్రియలు చెప్పఁబడినవి. (యోగాభ్యాస క్రియాషట్కము చూడుఁడు.)

అందు ధౌతి యొకటి, ధౌతిక్రియ అంతర్ధౌతి యనియు, దంతధౌతియనియు, హృద్ధౌతి యనియు, మూలశోధనధౌతి యనియు నాల్గు విధములు.

౧. అంతర్ధౌతి- ఇది తిరిగి వాతసార అంతర్ధౌతి యనియు, వారిసార అంతర్ధౌతి యనియు, వహ్నిసార అంతర్ధౌతి యనియు, బహిష్కృత అంతర్ధౌతియనియు నాల్గుభేదములుగ నుండును.

(౧) వాతసారము-నోరు రించుక తెఱచివాయువును నెమ్మదిగ లోనికిఁ బీల్చుచు పిదప నోరు మూసి పీల్చినవాయువును మ్రింగి లోన నిటు నటు వ్యాపింపఁజేసి (లోన వాయువుతో కడిగి) గుదద్వారమున నావాయువును పైకి వెడలఁజేయుట వాతసారాంతర్ధౌతి యనంబడు నని చెప్పఁబడినది. మరియు నిది సర్వరోగములను హరించు ననియు, జఠరాగ్నికి బల మొసంగి రక్తమును శుభ్రపఱుచు ననియుం జెప్పఁబడినది.

(౨) వారిసారాంతర్ధౌతి-ఉష్ణోదకము గాని చన్నీళ్లు గాని, కంఠముపర్యంతము త్రాగి మ్రింగి లోన గాలించి కడిగి గుదద్వారమున పైకివదలి వేయుట. ఇందువలన నాడులందలి మలినము వదలునని చెప్పఁబడినది.

(౩) వహ్నిసారాంతర్ధౌతి- దీనిని అగ్నిసారాంతర్ధౌతి యనియు వాడుచుందురు. నాభిని వెన్నునంటు నటుల నొత్తుచు తిరుగ నుబ్బించుచు నతి జాగ్రతగా నభ్యాసమొనర్చుట. ఇటుల దినమునకు నూరు పర్యాయములు చేయుట నభ్యసించినవారు కలరట. ఇందువలన సమస్తోదరరోగములు నశించి యోగాభ్యాసమునకు శరీరము నాయత్తపఱచునని చెప్పఁబడినది.

(౪) బహిష్కృతఅంతర్ధౌతి-ఇదిఅపాయకర మగు క్రియ. అతిజాగ్రతగా నభ్యసింపఁదగినది. తొందర పడిన నపాయకర మగును. ఒకటిన్నర గంటలవఱకు వాయువును లోన కుంభించి, మలద్వారమున పైకి వదలివేయు చుండిన, శరీరము నందలి సమస్తమలములు వదలు నని చెప్పఁబడినది. దీనింగూర్చి అంతగా తెలియరాకున్నది. ఎక్కువగా వాడుకయందు లేదందురు.

౨. దంతధౌతి- ఇది తిరిగి ౧ దంతమూలధౌతి యనియు, ౨ జిహ్వామూలధౌతి యనియు, ౩ కర్ణధౌతి యనియు, ౪ కపాలరంధ్రధౌతి యనియు నాల్గువిధములగు ఉపభేదములుకలది.

(౧) దన్తమూలధౌతి- చంద్రచెక్కరసము. లేక కషాయముతోఁ గాని, చండ్రిపుల్లతోఁ గాని, దన్తములు చక్కఁగా తోమి కడుగుట.

ఇందువలన దంతపటుత్వము కలుగు నని చెప్పఁబడినది. కొందరు శుభ్రముగ వెలిబూడిద, మన్ను మొదలగువాట్లతో తోముచున్నారు. ఇది దంతధావనము.

(౨) జిహ్వాధౌతి-దంతధావనమున నాలుక నీడ్చి శుభ్రపఱచుట. కొందరు వ్రేళ్ళతో నాలుకను రుద్ది కడిగియు నాలుక నించుక పైకి లాగుచు సాఁగఁ దీతురు.

ఈ క్రియవలన శరీరమునకు ముసలితనము రాక యుండి పటుత్వమును నిలుపు ననియు, ఖేచరీ ముద్రకు వీలు కల్పించు ననియుఁ జెప్పఁబడినది.

(౩) కర్ణధౌతి- చెవుల రంధ్రములలోన అనామికవ్రేలు దూర్చి శుద్ధి చేయుట. ఇది చెవులకు మేలు కలిగించు ననియు యోగాభ్యాసమున లోపలినాదమును చక్కఁగా వినఁబడఁ జేయునదిగాఁ జెప్పఁబడినది.

(౪) కపాలరంధ్రధౌతి- కుడిచేతి బొటనవ్రేలితో ముంగటి యందలి కపాలరంధ్రమును రుద్దుట. ఇది నాడులను శుద్ధి పఱచి, దివ్యదృష్టి కలుగుటకు వీలు కల్గించునని చెప్పఁబడినది.

౩. హృద్ధౌతి-ఇది తిరిగి దండధౌతియనియు, వమనధౌతి యనియు, వస్త్రధౌతి యనియు మూఁడు భేదములు కలది. ఈ క్రియ చాల అపాయకరమైనది గాన జాగ్రతగఁ జేయవలెను.

(౧) దండధౌతి-పసుపుచెట్టుకాడ, పేపబెత్తము మొదలగు కాడలను నోటిగుండా నెమ్మదిగా మ్రింగి హృదయమువఱకు పంపి తిరుగ వెలుపలకుం దీయుట.

(౨) వమనధౌతి- భోజనానంతరము నీళ్ళ నధికముగా పుక్కిలించి యుమియుట.

(౩) వస్త్రధౌతి-మూఁడు లేక నాలుగంగుళముల వెడలుపు బట్టను తెల్లగను, పరిశుభ్రముగను నుండునటులఁ జేసి, చన్నీటం దడిపి, నోటిగుండా రోజున కొంకమూర చొప్పున నభ్యాసము చేసి మ్రింగుచు, తిరిగి బైటకిం దీయుచుండుట. ఇటుల పదునేనుమూరలవఱకు మ్రింగి తిరిగ బయటకుం దీయుచుండవలె ననియు నియమాభ్యాసము పెక్కునాళ్ళు చేయుచుండవలె ననియుఁ జెప్పఁబడినది.

౪. మూలశోధనధౌతి-గుదద్వారములోపల కడిగి శుభ్రము చేయుటను మూలశోధనధౌతి యందురు. ఇది ఆరోగ్యప్రద మనియు, శరీరరోగములను పోఁగొట్టు ననియు నందురు.

ధౌమ్యుఁడు— పాండవుల పురోహితుఁడు.

ధ్యానము (ధ్యానయోగము)- యోగశాస్త్రమునఁ జెప్పఁబడు అష్టాంగ యోగములలో నొకటి. (యోగశాస్త్రము చూ.) ధ్యాన మనఁగా నేదేని యొక వస్తువునందు మనస్సును లగ్నము చేయుట యని యర్థము. ప్రాణాయామము ధారణము మున్నగు నభ్యసించి ... కాలము కుంభకము నిలుపఁగల్గిన ధ్యాన మబ్బు నని చెప్పఁబడినది. ధ్యానయోగమును యోగులు యోగశాస్త్రముగను, సాంఖ్యశాస్త్రముగను ద్వివిధముగఁ జెప్పుచున్నారు. యోగులు గాఢధ్యానము స్థూలధ్యాన మనియు, జ్యోతిర్ధ్యాన మనియు సూక్ష్మధ్యాన మనియు త్రివిధములై యున్నది.

స్థూలధ్యానము- ఇది బహిస్స్థూలమనియు, అంతస్స్థూలమనియు ద్వివిధము.

(౧) బహిస్స్థూలము- తన యిష్టదైవమును శాస్త్రోక్తలక్షణములతో రూపములుగ నొనర్చి నట్టుల మనస్సున భావించి ధ్యానించుట. ఇది ఒకవిధము.

(౨) అంతస్స్థూలము-శరీరస్థములగు ఆధార, స్వాధిష్ఠాన, మణిపూరక, అనాహత, విశుద్ధ, సహస్రార చక్రములను, వాని యితరలక్షణములను, బీజములను, అధిదేవతలను, సలక్షణముగ

ధ్యానించుట. (ఆధారచక్రము, స్వాధిష్ఠాన చక్రము, మణిపూరక చక్రము, అనాహత చక్రము, విశుద్ధచక్రము, సహస్రారచక్రములు చూడుడు). ఈధ్యానము చక్కగ నిలచిన పిదప, యోగాభ్యాసవిధానమున సహస్రారము నందు ప్రాణవాయువు జేర్చి ధ్యానించుట సమాధిసిద్ధికిం గారణ మగునని చెప్పఁబడినది.

౨. జ్యోతిర్ధ్యానము- ఆధారచక్రమందలి సర్పాకారాకృతినుండు కుండలినికడ నున్న జ్యోతి స్స్వరూపమును గాని, భ్రూమధ్యమున నుండు ఆజ్ఞాచక్రమందలి ప్రణవస్వరూపాకృతి నుండు జ్యోతిస్స్వరూపమును గాని ధ్యానించుట జ్యోతి ర్ధ్యానమని చెప్పఁబడినది. ఇం దంతర్భేదములు లేవు.

౩. సూక్ష్మధ్యానము- యోగాభ్యాసమున కుండలినీప్రబోధ మ్మగుతరి, అది వీణాదండద్వార మున భ్రూమధ్యస్థానమునకుం జేరినపిదప శాంభ వీముద్రచేత అరగంటిచూపు చూచుచుండిన కతన సూక్ష్మశరీరగోచరమగునని యు,ఆపిదప నే నిర్గుణధ్యానప్రాప్తి గల్గునని యుఁ జెప్పఁబడినది. అంతర్భేధములు లేవు.

వేదాంత సంబంధార్థమున ధ్యానయోగము నాల్గుభేదములు కలదిగఁ జెప్పఁబడినది.

౧. పదస్థధ్యానము. ఇది కేవలకల్పితము. ఆధ్యానమునకై ఇటుల కల్పింపఁ బడినది. హృదయమున తన కధ్యాత్మవిద్యనుపదేశించిన గురుని ధ్యానించుట. కేవలభావనాపూర్వకము.

పృథివీతత్త్వ ప్రతినిధిగ నొక పర్వతమయ ప్రదేశము, అందు చెట్లు శిఖరములుమొదలగు నవియు, జలతత్త్వప్రతినిధిగ, అందు నదులు జలములు సరస్సులును, అగ్నితత్త్వప్రతినిధులుగ అచట దేదీప్యమానదివ్యప్రకాశము,అగ్నిశిఖర ములుమొదలగునవియును, వాయుతత్త్వప్రతినిధి గపరిమళసుగంధయుతమగు పిల్లవాయువులును, ఆకాశము, సూర్యచంద్రాదులు, మేఘములును భావించి, అట గురుని భావించి, అజపామంత్ర మగు ,,సోహం'' అను శబ్దపూర్వకముగ తనగురు నిధ్యానించుట. ఇది విరాడ్రూపానుభవకారణ ముగఁ జెప్పఁబడినది.

౨. పిండస్థ ధ్యానము-సంకల్ప వికల్పముల ఉత్పత్తిలయములకు కారణ మగునది మన స్సనియు, అది సూక్ష్మశరీరసంబంధ మనియు, సుఖ దుఃఖ క్షుత్పిపాసల లక్షణములు గల దనియు, ప్రాణాపానోత్పత్తిలయముల చిహ్న మనియు, పంచజ్ఞానేంద్రియ లక్షణసంబంధము కలది యనియు, మనసునం దుంచుకొని ధ్యాన మొనర్చుట. ఇది సూక్ష్మశరీరదర్శన మని చెప్పఁబడినది.

౩. రూపస్థధ్యానము-అన్నిటిం గుర్తెఱుంగఁ జేయునది జ్ఞానశక్తి గాన జ్ఞానచైతన్యమందు మనస్సు నిల్పి ధ్యానించుట. ఇది కారణశరీర ద్యోతకసాధన మని చెప్పఁబడినది.

౪. రూపాతీతధ్యానము-జ్ఞానశక్తి విశిష్టుఁ డును, సర్వసాక్షియు, చైతన్యస్వరూపుఁడు నగు పరమాత్మను ధ్యానించుట. ఇందువలన కర్తృ కర్మ క్రియలు, భోక్తృ భోగ భోజ్యములు మొదలగు నిట్టి త్రిపుటీభావన నశించి ,,అహం బ్రహ్మాస్మి'' అను అపరోక్షానుభవసిద్ధికల్గునని యు, ఇదియె ముక్తి యనియుం జెప్పఁబడినది.

ఇంక నీసందర్భమున వేఱొక్క సంగతి నుడువుట సమంజసము. అంతస్స్థూలధ్యాన సందర్భమున, పైని ఆధారము మొదలగు నేడు చక్రములు వివరింపం బడినవి. అం దాధారము (మూలాధార చక్రము) నాల్గు దళములును, స్వాధిష్ఠాన మాఱుదళములు, మణిపూరకము పదిదళములు, అనాహతము పండ్రెండు దళ ములు, విశుద్ధము పదునాఱుదళములును, ఆజ్ఞా చక్రము రెండు దళములును, సహస్రారచక్రము

వేయిదళములు నని కొందరును, ఎన్మిదిదళము లని కొందరును అభిప్రాయపడి యున్నారు. ఈచక్రముల సంయుతముగ ధ్యానించుట అంతస్థ్సానలధ్యాన మనినారు.

ధ్రువకము (క్రియ)- శబ్దముతోఁగూడిన కుడిహస్తపుఘాతకు పేరు. ఇది సంగీతశాస్త్రమున క్రియాప్రాణములోని దేశ్యక్రియ లెనిమిది విధములలో నొకటి. (క్రియాప్రాణము చూ).

ధ్రువకాంతి వాహినులు — (Polar Aurorae) ఉత్తరదక్షిణధ్రువప్రదేశములలో సాధారణముగ సాయంకాలములందుఁ బ్రకాశించెడికాంతు లనేకాకృతులను కలిగియుండును. కొన్ని సమయముల ఆర్చులవలెను, మఱికొన్ని యెడల ప్రవాహములవలెఁ గూడ నీకాంతులు గాన్పించుచుండును. ఇవి సామాన్యముగ తెలుపువర్ణముగల ఆకుపచ్చగాఁ గాని, యెఱుపు రంగుగాఁ గాని, అప్పుడప్పుడు ఎఱ్ఱగాఁ గాని వెలుగుచుండును. ఈ కాంతిప్రవాహమును జూచి ధ్రువప్రదేశనివాసులగు ఎస్కిమోలు ఆశ్చర్యపడుచుందురు. ఈ కాంతులు వెంట వెంటనే వచ్చుచుఁ బోవుచుండినను కొన్ని సమయముల ఉత్తరధ్రువమునుండి కన్యాకటక రేఖవఱకుఁ బొడకట్టుచుండును.

ఉత్తర ధ్రువప్రాంతముల కేగిన రష్యా దేశపు శాస్త్రజ్ఞులు వీనినిగూర్చి పరిశోధనచేసి నిజ విషయములను కనిపెట్టఁ గలిగిరి. ఈపరిశోధన లొనర్చినవారిలో డాక్టరు కార్ల్ స్టార్మర్ (Carl Stormer) పండితుఁడు ప్రసిద్ధుఁడు. ఈ కాంతులు భూతలముపై నాకసమున ౬౦ మైళ్ళ యెత్తునుండి ౬౩౦ మైళ్ళయెత్తు వఱకు వ్యాపించియుండునని కనిపెట్టిన దీమహాత్ముఁడే. ఈ కాంతివాహినులు ప్రదర్శించెడి వివిధవర్ణము లాధారముగాఁ గొని, ఊర్ధ్వవాతావరణ మంతయు నత్రజని (Nitrogen), ప్రాణవాయువు (Oxygen) లతో నిండి యున్నదని శాస్త్రజ్ఞులు కనుగొనిరి. ఈ ధ్రువకాంతులు కలుగుసమయములు కాంతుల నీరంధ్రత్వము గల సూర్యునియందుఁ గలుగుచుఁ బోవుచుండు మచ్చల (Sun Spots) పై నాధారపడియుండును. సూర్యునియందుఁగల మచ్చలు నిరంతరము ఉదజని (Hydrogen), కేల్సియమ్ (Calcium), హీలియమ్ (Helium) వాయువులను వెలిగ్రక్కు చుండును. ఈ వాయువులు (Gases) విశేషముగ విద్యుత్పరమాణువులను (Electrified Particles) కలిగి యుండును. ఈ అణువులు భూమిచుట్టు- అయస్కాంత పరిధానప్రదేశమునకు వచ్చుటచే విద్యుదయస్కాంతములకుఁగల పరస్పరసంఘర్షణమునవలన నీ విద్యుత్పరమాణువులు భూమధ్యప్రాంతముల నుండి సిడిసిడి ధ్రువప్రదేశములకుఁ బోవును. ఆసమయమున నావిద్యుచ్ఛక్తితో సంపర్కముఁ గలిగిన వాయుకణములు కల్లోలితములై యాప్రదేశము నంతను ప్రకాశవంతముగఁ జేయును. వీనినే ధ్రువకాంతివాహినులు (Polar Aurorae) అని యందురు. (అరోరా బోరియాలిస్, అరోరా ఆస్ట్రాలిస్ చూ.)

ధ్రువతాళము—ఇం దెడు జాతులు కలవు. జాతి (లయ) ప్రాణము చూ.

ధ్రువనక్షత్రగోళము— (నక్షత్రములు, భారతీయులు గుర్తించినవి. చూ.)

ధ్రువప్రదేశములు-(ఫ్రిజిడ్ జోన్సు చూ.)

ధ్రువము (కల)—శబ్దపూర్వకమైనచిటిక వేయుటకు పేరు. ఇది సంగీతశాస్త్రమందలి క్రియాప్రాణములోని మార్గక్రియయందలి సశబ్ద క్రియలలో నొకటి. (క్రియాప్రాణము చూ.) దశప్రాణ కల యనంబడుచున్నది.

ధ్రువసంధి—ఇక్ష్వాకుసంతతి. సూర్యవంశక్షత్రియుఁడు. తండ్రి మాంధాత. సోదరులు

సుసంధి, ప్రసేనచిత్తుఁడు, అంబరీషుఁడు. కుమాళ్లు భరతుఁడు, అసితుఁడు.

ధ్రువుఁడు—అత్రి వంశ్య ప్రాచీన సంతతి క్షత్రియుఁడు. తండ్రి అంతి (ముని) నారుఁడు. సోదరులు సుమతి, అప్రతిరథుఁడు.

బలరాముని మిత్రుఁడగువానికి ధ్రువుఁ డను నామమో, లేక సగరుని కని నామాంతరమో ఉండెనని తెలియుచున్నది.

ఉత్తానపాదుఁ డను భూపతికి సునీతి యను భార్యయందు జనించిన ధ్రువుఁ డనుకుమారుఁ డొకఁడు కలఁడు. ఈతఁడు తపస్సుచే విష్ణునిసంతోష బఱచి గొప్పతన మొందినవాఁడు. ఇతనిచరిత్ర శ్రీ భాగవత విష్ణుపురాణాదులు. [illegible]

అష్టవసువులలో ధ్రువుఁ డనువసు వొకఁడు కలఁడు.

ధ్వజభంగరోగము—ఇయ్యది వైద్యశాస్త్రమున లింగ హాని క్లైబ్య జనకరోగము. అనఁగా నపుంసకత్వములలో నొకజాతి.

ధ్వజరేఖ—(పురుష సాముద్రికము చూ. స్త్రీసాముద్రికము చూ.)

ధ్వజాయము—(అష్ట విధాయములు చూడుఁడు.)

ధ్వని—కర్ణేంద్రియములకు వినిపించుదానికి ధ్వని యనిపేరు. ఇది వాయువుగుండా Vibration అలల మూలమునను నీటిపైనుండియును ఏదేని యొకతీగె దారములపై నాధారము చేసికొనియు దూది, లాపవుపొట్టు మొదలగు వాటిగుండాను నడుచును.

గాలిగుండా నడుచునపుడు ఏదేని యాటంకములు కలుగునేని ధ్వని తగ్గిపోయి (అనఁగా బలహీనమై) మెల్లగ నడుచుచుండును. నీటిపై నడుచునపుడు తెఱపిగ నే యాటంకము లుండవు గాన, తగ్గిపోకుండ నడిచి యవ్వలికడకుం జేరును. విద్యుచ్ఛక్తి సాహాయ్యమున పంపఁబడునపుడు చక్కఁగ నడిచి చేరును.

ధ్వనితరంగముల నిజతత్త్వము

(Sound waves).—నేత్రములు లేకుండిన జగత్తంతయు నంధకారమయముగను, కర్ణేంద్రియము లేకుండిన జగత్తంతయు నిశ్శబ్దమయముగను ఉండెడినని యొక ఉక్తి కలదు. వెలుతురు బింబములం గాంచ నేత్రేంద్రియమును, ధ్వని తరంగములనుండి శబ్దములను వినుటకుం గర్ణేంద్రియమును శరీరములందు సాధనములుగ నున్నవని యెల్లరెఱింగినదే కాని వీటితో నింతట నివి సాగలేదు. శరీరములోని యీ యింద్రియములకు శక్తియు వెలుపల నుండు వెలుతురు నేత్రేంద్రియమునకును వాయువు కర్ణేంద్రియమునకును సాహాయ్య మొనర్పనిచో అగపడు వెలుపలి (వస్తు) బింబము లగపడకుండుటయు ధ్వనితరంగకల్పితశబ్దములు వినఁబడకుండుటయు సంభవించెడిని. కాన వెలుతురుబింబము లగపడుటకు ఈథరును (ఈథరు చూడుఁడు.) ధ్వనితరంగములగు శబ్దజాలము వినఁబడుటకు వాతావరణమును, మధ్యసాధనములుగ (Medium) పనిచేయు చుండెడిని. ఇట్టిమధ్యసాధనము గాసు (Gas) గానైనను, గాసుల (Gases) సముదాయమగు వాయువుగానైనను, లేక ఉదకముగానైనను, ఇనుము మొదలగు లోహములుగ నుండు ఘనపదార్థములుగనైనను ఉండవలసియుండును. కాని ఈథరీమధ్యవర్తిత్వము (Medium) గానుండఁ బనికిరాదు. ఇందునుండియే "Whare there is no matter there can be no sound అను రసాయనశాస్త్రధర్మ మేర్పడినది.

భూమిం జుట్టుకొని యున్న వాతావరణమున కవ్వలం గలది ఈథరే గాన ఆ ఈథరు వెలుతు

రును తనగుండా నడువఁగల్గునట్లు ధ్వనితరంగములను నడువఁ జాలదు గాన ఆకాశగోళములగు సూర్యచంద్రనక్షత్రాదుల వెలుతురుబింబాకారములను ఈతెరుగుండా మనకుచేరుటం జూడఁగలుగుచున్నాము. గాని వాటియందలి ధ్వనితరంగముల కార్యములగు శబ్దములను వినఁజాలకున్నాము. భూమిపైకి ఆకాశమునుండి వినిపించుశబ్దము లన్నియు ఉఱుములు మొదలగునవియే. అవి భూమిం జుట్టికొనియున్న వాతావరణములోనివే గాన వాతావరణము దాటి యవ్వలినుండి వచ్చినవి కానేరవు. అనఁగా భూమిపైవారలకు ధ్వని వినుటకు వాతావరణమే హేతువై యున్నదని భావము.

ధ్వని తరంగములుగఁ గదలుట (Sound wave motion) వచ్చుచున్న దనుటయే ఇచటి ప్రధానాంశము. దాని ప్రశస్తమానస కాంగ్లరసాయనశాస్త్రగ్రంథములందు Vibration అని సాంకేతికనామము నిడి యుండు న్నారు. ఆవైబ్రేషనులు ధ్వనిం గల్గించునవిగాఁ జెప్పఁబడినది. ఆధ్వని శబ్దములుగ తరంగరూపమున (Waves) నడుచుచు, కర్ణేంద్రియమునకుఁ జేరుచు, అందలి Timpenum అనంబడిన పలుచనిపొలుపొరకుం దాఁకి లోనికి వినంబడునగును. ధ్వనితరంగము ఒక్కటిగనై నడచుం గాని, అన్నియుం గలిసి యేకముగ నడువదు. ఇట్టి (వాయువుగుండా జరగు) ధ్వనిగమనము సర్వసాధారణముగ సెకెండు కాలమున ౧౧౦౦ అడుగులని చెప్పంబడుచున్నను అప్పటి వాతావరణపు పరిస్థితులు మొదలగువాటిమేర కీత్వరితపులెక్క మారుచునే యుండెడిని. కాని ఈతెరుగుండా నడుచు వెలుతురుబింబముల కెట్టి పరిస్థితులు మారుటక, ఒకేరీతి నెల్లప్పుడును ధ్వనిగమనముకన్న వేగముగ నతి త్వరితగతిని గల్గియుండును. కానదే తొలుత మెఱపు కన్పడుటయు, పిదప కొంతసేపటికి ఉఱుము ధ్వని వినఁబడుటయు సంభవించుచున్నది.

వాయువుగుండా ధ్వని నడుచుటం గూర్చి ఒకటిరెండు సంగతులు తెలుపఁగ దగినవి కలవు. టెంపరేచరు సమశీతోష్ణస్థితియం దుండునప్పటికన్న, టెంపరేచరు అధికమై వేడియం దున్నప్పటి ధ్వని వానిగుండా ప్రయాణము చేయుట సులభము. గాలి స్వాభావికముగ Elasticity గలది. అనఁగా దేనివలననైన నొక్కఁబడి నందంపఁబడినప్పటికి గాని వెల్లగొట్టి అటునిటు చెదరినప్పటికి గాని తిరిగి నేకలిసిపోవుచు యథాస్థితిగ నైపోవు లక్షణము గలదని భావము. ఇట్టి Elasticity దానియందలి పరమాణువుల పునర్నిర్మాణము (Re-building of its molecules or atoms) పై నాధారపడినది. కాన టెంపరేచరు వేడి యధికమగుకొలది వాయువునందలి Elasticity అధికమై బలపడి యుండును. అప్పటికి దానిగుండా ధ్వని ప్రయాణమొనర్చుట కెంతో వేగముగను, చాల సులభముగను జరుగుచుండును. కాపని వాయువునందలి ఒత్తిడి (Density) బాగుగ నుండునప్పటికే జరుగుచుండు ననుట నమ్మవలసి యుండును. (టెంపరేచరు చూడుఁడు. వాతావరణపు ఒత్తిడి చూడుఁడు.) వాతావరణమునందు ఒత్తిడి తగ్గి (అనఁగా ... చాలక) యుండు స్థితిని Rarety of air అనదగు. అది ఎత్తగు పర్వతాగ్రప్రదేశములం జూడనగుచుండును. అప్పటికి నూపిరిదీయుట కష్టమైయుండును. ధ్వని వినిపింపక పోవుటతో మాటలాడి దాని నడుపుటకు చప్పట్లులం గొట్టవలసి యుండును. గనుక మాటలాడనక్కఱలే దనక నునిపించును. అట్టి పరిస్థితియందు ధ్వనితరంగములు నడిచి వినిపించుట అసాధ్య మనిపించును.

ధ్వనితరంగము వాయుపథమున నడుచుట

యున వాయువునకు చిన్న దెబ్బ తగులుటవంటిదే యగును. అత్తితి వాయువునం దొత్తిడి లేక, వాయువు పలుచగనుండునేని వాయుపరిమాణువుల పునర్నిర్మాణము చక్కఁగా జరుగుచు బలమై యుండదు. కాన ధ్వని చక్కఁగా నట్టి వాయువునందు నడువఁ జాలక భిన్నముగనో బలహీనముగనో అగుట సంభవించి, సరిగా వినిపింపకుండును. నీటియందు ఒత్తిడి బాగుండును గాన దానిసంబంధమున ధ్వని చక్కఁగ నడిచి బాగుగ విన్పించెడిని. ఇంక ఇనుము, ఉక్కు, రాగి మొదలగు లోహములందుండు పరిమాణువులు గొప్పఒత్తిడి (Density గల్గి) బిగిసియే యుండును. కాన వానిగుండా ధ్వని తరంగగమనము చక్కఁగా నడువనోపు. టెలిగ్రాఫులు, టెలిఫోనులు ఇట్టివియే. గాలియందు నడుచువేగముకన్న ధ్వని పదునేడురెట్లధిక బలముగ నధికవేగముతో లోహములసంబంధమున నడచుచుండు నని కనిపెట్టంబడినది. అనఁగా లోహములందు Elasticity యధికముగా నుండునట్టిస్థితి యమరియుండునని ఎఱుంగవలయును. ఇంక దీనియందు వేఱొకచిత్రము కలదు. ధ్వనితరంగప్రయాణము లోహముల సంబంధమున నైనను గాలియందైనను సెకండు కాలమున బయలువెడలు వైక్షేపనుల (Vibrations) ననుసరించి యుండును కాన అన్నిటియందు జరుగుప్రయాణముల త్వరగనే యుండెడిని.

ధ్వని బిగ్గరగా వినిపించుటంగూర్చి ఆంగ్లమున శాస్త్రగ్రంథములందు శాస్త్రపరిభాషా పదయుక్తముగా "The loudness of Sound Varies inversely as the square of the distance" అను ధర్మము చెప్పంబడినది. ధ్వని కల్గినతావునుండి వినంబడవలసినతావునకు మున్నూఱు నడిచిన కల్గిన ధ్వనిలో తొమ్మిదవవంతు ధ్వని మాత్రము వినంబడెడిని. ఇచట ఏసంఖ్యనైన దానిచేతనే గుణించిన వచ్చెడిలబ్ధము దానిస్క్వేర్ (Square) అగును. కాన మూఁడింటిస్క్వేర్ తొమ్మిదియగును. కావుననే తొమ్మిదవభాగముగ బిగ్గరగా నాధ్వని వినిపించునని యెఱుంగునది. ఇటులనే తక్కిన దూరములకుం గూడ లెక్కింప నగును.

Frosty clear night చలిదేశములందు సంభవించుచుండును. అత్తితి వాతావరణపు టొత్తిడి బలముగ నుండును గాన బలముగను చక్కగను వినిపించుచుండు నని చలిదేశములందు ఉక్తి వాడుచుందురు.

ధ్వనితరంగములు వాయువుగుండా నడుచుటయందు దారి కడ్డముగ నేదేని యాటంక ముండిన దాని కాధ్వనితరంగములు తాఁకుచు తప్పుకొనినట్లు వెనుకకే మరలెడిని. ఆమరలినధ్వనికి ప్రతిధ్వని (Echo) యనెదరు. ఇట్టి ప్రతిధ్వనులు Angle of Incidence మేరకుండును. రసాయనశాస్త్రమున Angle of Reflection ఎల్లప్పుడు Angle of Incidence తో సమానమని చెప్పంబడినది. (రిఫ్లెక్షన్ ధర్మము చూడుఁడు.) లండనునగరమందలి సెంటుపాల్సు దేవళపు విస్పరింగుగాలరీయందునను, భరతదేశపు బిజాపూరు బోల్గుంబుజకట్టడపు విస్పరింగుగాలరీయందునను పలికిన చిన్న ధ్వనియైతే మైదాఱు సార్లు ప్రతిధ్వని నిచ్చుచు దోమములోపల చుట్టును దిరుగుచు తిరిగితిరిగి వినంబడుచుండుచిత్రమిది ప్రతిధ్వనిప్రభావమే. ఆకాశమునందొక ఎలక్ట్రిసిటీప్రవాహ మొకమేఘమునుండి వేరొక మేఘమున కరుగుటగాని మేఘములనుండి జాఱి భూమిపైఁబడుటగాని సంభవించుతఱి నావిద్యుత్ప్రకాశదృశ్యమును మెఱుపనియు, ఆప్రవాహధ్వనిని ఉఱుమనియు నందుము. అట్టి మెఱు

పోకసారి మాత్రమే కల్పించిన ఉరుముధ్వనిని భూమిపైవారు ఐదాఱుసారులు వినుటయు, తొలుతబలముగ వినఁబడి తరువాత తగ్గిపోవుచుఁ గడకు బొత్తిగ తగ్గి కడుబలహీనముగఁగూడ విన్పడుచు నాఁగిపోవుట ధ్వని ప్రతిధ్వనుల పనియే గాని వేఱు కానేరదని తోఁపకపోదు.

దీని నిట్లు వదలి వేఱొకచిత్రమును వివరింతుము గాక. ఉత్తర ధ్రువప్రదేశ సీమలందు (Northern polarregions) ఎచ్చుతగ్గులు లేని సమతల ప్రదేశములుగ మంచుచేఁ గప్పంబడిన తావుల నొకమైలు దూరమున నుండినవారు సైతము మొకరితో నొకరు (మనము కడుసమీపమునం దుండి ప్రసంగించుకొనినట్లు లనే) మాటలాడుకొందురు. దీనికిం గారణము క్రిందివైపు మంచు మెరకపల్లముల యాటంకమును ప్రక్కలందు ధ్వని కడ్డమైన ఏయాటంకమును లేక ఒత్తిడి చక్కఁగనున్న శీతలవాతావరణమున ఏయాటంకమును లేక ధ్వనితరంగములు నడిచిపోయి చక్కఁగ నవ్వలనున్నవారికి వినిపించుచుండును. భూమిపై చెట్లు చేమలు, ఇండ్లు, మేడలు, మొదలగున వన్నియు ధ్వనితరంగగమనమున కాటంకములే గాన వినిపింపఁ జాలకుండెడిని. పొడుగైన మొకగొట్టముగుండ మాటాడిన నివ్వలవ్వలివారికిం జక్కఁగ వినిపించును కాని ఈగొట్టము వంకరలు లేనిదిగా నుండుట యవసరము. ఇవ్వల నవ్వల రెండుగొట్టముల నమర్చి తిన్నగ దారముం గట్టి ధ్వని నాగొట్టమునుండి యవ్వలిగొట్టమునకు దారముగుండా (మాటలను) పంపుట కిదియే కారణమని తోఁపకపోదు. పశువుల చెవులంత పొడవుగ గొట్టములం బోలియుండుం గాన వాటికి జ్ఞానేంద్రియములకు ధ్వని చేరుటయుం దిట్టిగొట్టములపనినే వాటి చెవులుం జేయుచుండు నని కనిపెట్టంబడినది.

ధ్వనితరంగచలనములంగూర్చి పెక్కు పరిలన లొనర్చి చిరస్మరణీయ ప్రసిద్ధి వడసిన Lord Rayleigh పరిశీలకుఁడు కన్గొనిన యొక వింత నిట వివరించి ముగింతుము గాక. ధ్వనితరంగ గమనములకు రిఫ్రెక్షను ధర్మము గూడ నరించునని ఆమహనీయుఁడు కన్గొనెను. ఒక రబ్బరువంటి గాలి తప్పించుకొనఁజాలని (Air-tight) సంచిని పలుచగను, పెద్దదిగను చేసి దానినిండ కార్బనుడై ఆక్సైడ్ గాస్ (Carbon-de-oxide gas)ను నింపి పైనుండి క్రిందికి వ్రేలాడదీసి దానికిఁ దిన్నగ నవ్వల నొకచిన్న గడియారమునుంచి తానును ఆరెంటితోఁ దిన్నఁగ (As a strait line) నుండునట్లు ఆచిన్న గడియారపుధ్వని వినఁబడకుండునంత దూరమున నుండి పరిశీలించిన నాగడియారపు టిక్కుటిక్కుటిక్కుధ్వని ఆసంచిగుండా నడుచుచునుండి రిఫ్రెక్షను అవస్థనంది భిన్నమై యివ్వలనున్న నాతనికి వినిపించెను. ఆసంచి లేకుండిన వినిపింపదను సందాతడుంట మున్నె వివరించితిమి.

దీనివలన వెలుతురు లెన్సు (Lense) అద్దము నందు రిఫ్రెక్షనుసందినట్లు కార్బనుడై ఆక్సైడు నందు శబ్దమును రిఫ్రెక్షను ధర్మము నందునని గ్రహింప నగుచున్నది.

ధ్వని, ప్రయాణము, కాలపరిమితి-

సర్వసాధారణముగ వర్షములందు మెఱుపు కనిపించినవాడిగ నినువది సెకండ్లలో ఉఱుము వినిపించునని లెక్కింపం బడియున్నది. ఇది ధ్వని ప్రయాణ మొనర్చుకాల మని వేఱుగఁ జెప్ప నక్కఱ యుండదు. ఈ ధ్వనియే హైడ్రోజెను గుండా ఈ ప్రయాణమే యొనర్చెనేని నాలు సెకండ్ల కాలమునకే ఉఱుముధ్వని వినిపించునని లెక్కింపఁ బడినది. ఈ ధ్వని నాల్గుమైళ్ల దూరమునుండి యని లెక్కకొఱకు నిరుపించుగ దూరము గైకొని యున్నారు.

ఇందువలన శీతోష్ణస్థితికి సంబంధించిన ఉంప కేచరు ఒకటి వాతావరణపుటొత్తిడి (Air pressur) ఏగాలి (Gas)గుండ ధ్వనిప్రయాణ మొనర్చునో ఆగాలి ఈ మూలంబట్టి ధ్వని ప్రయాణము చేయుకాలము నిర్ణయింపబడవల యునని తెలుపుచున్నది. అట్లేమును శాస్త్రవిషయ క్రిందటివాని దీసి నిర్ణయ మునర్చుయుంటు గూడ నీసందర్భమున గమనింపదగినది. "ఉంప కేచరు సెంటి గ్రేడు తెర్మామీటరునందు సున్న (డిగ్రి) యగు చుండి ఎయిర్ ప్రెషరును అట్లే యుండునెడల హైడ్రో జననందు ... గులున్న, ... లందు ధ్వని ప్రయాణ మొనర్చును. గాలియందు ౧౦౯౦ అడుగులు సెకెండుకాలమును ప్రయాణ మొనర్చును. ఇది సర్వసాధారణపువాయు సని యొప్పగునది."

ధ్వనింబట్టిదూరముసెఱుంగుట—

ధ్వని, గాలియందు సెకెండుకు ౧౧౨౦ అడు గులదూరము నడుగునని ఎల్లరెఱింగినదే. ఇట్టి మినిటుకాలమును నించుమించు ౧౩ మైళ్ళ దూరము పానోవు. దీనింబట్టి తానున్న తావున కాధ్వని గల్గించినతావు వెంత దూరమో గడి యారమున కాలముంబట్టి గుణింప నగును. అనగా ధ్వని నడచుట కెంతతెడవు పట్టునో దానింబట్టి దూరము నెఱుంగగలమని భావము. అట్లే నీటియందు తెడ్లు మొదలగునాటి చప్పుడు దరులనుండి ప్రతిధ్వనించుటవలన చీకటిరాత్రులందు నావికులు దూరము నెఱుం గుట సర్వసాధారణమే యైనది.

ధ్వని వినిపించుట (ప్రతిధ్వని)-

ఆంగ్ల శాస్త్రగ్రంథములందు Sound is composed of waves of defferent lengths transmitted through the air in Vibration. అని ధ్వనింగూర్చి చెప్పంబడినది. ఈశబ్దతరంగ ములు పలుకంబడిన ధ్వనులసముదాయముల నుండి పొడవులుంగల్గియుండును. ఇది నడుచుచుం డొప్పనెటి నడుమనడుమ నడ్డముగ నుండు చెట్లు, ... ఇండ్లు మొదలగున వన్నియు నాటంక ముగ దానిని గదలించుచు ధ్వనిప్రయాణ శాఖాకలములుగనే చెప్పంబడినది. గాన కొంత వఱకు సరిగా వినఁబడకపోవుటయు, ధ్వని తగ్గి పోవుచుంటయు సంభవించెడిని. గొప్పచెఱువుల కడ సర్వత్ర నిర్జనమాటంకము లుండవుగాన నివ్వ లన్నిటికు ధ్వనిశబ్దములుచక్కగా వినిపించును. ఇంక గొప్పగొప్పగండశిలల కెదురుగ జేయం బడుధ్వనులు, అడినమాటలు తిరుగ బ్రత్యు త్తరముగ గోలి, అటునుండి ఇటు వచ్చునట్లు విని పించుటను ప్రతిధ్వని యనెదరు. ఇట్టిప్రతిధ్వను లొక్కొప్పుడు కొండలు, ద్వారములు చాలనియిండ్లు యను నుంగూడ గలుగుట కలదు. అది యొకరి వలన జేయంబడిన ధ్వనిశాఖలములు ఎదుట దగ్గఱగా నున్న గండశిలలు మొదలగునాటికిం దాకి యవ్వలి కేగంజాలక ఎదురు తిరిగి ఎట నుండి యాధ్వని వచ్చెనో అచెనకు దిరిగిపోయిన దానిని ప్రతిధ్వని (Echo) యనెదరు.

ధ్వను లందఱకు నొకరీతిని వినిపిం చునా?—

నేత్రావయవము లొక్కొక్కరి కొక్కొక్కరీతిని (అత్యల్పభేదములతో), నుం డుటఁ జేసి వేర్వేఱుమనుష్యులకు వేర్వేఱు బల ములుగల యద్దములతో సులోచనములు చేయం బడుచుండును. అందు కుడికంటి యద్దమునకును ఎడమకంటి యద్దమునకును పెక్కండ్రకొన్ను లందు భేదముండుటఁ జూచుచునే యున్నాము

ఇట్లే కంఠస్వరములు నొక్కొక్కరి వాక్కొ క్కరీతి నుండును. కాని ఒకేరీతి నుండవు. జిహ్వాయు నిట్లే. ఒకరు వలచెడి రుచికిని, వేఱొ క్కరు వాంఛించు రుచికిని కొంత యైనను భేద

ముండెడిని. ఇట్లే కర్ణావయవములందునను భేదముగలదు. ఒకరికి వినిపించునంతటి బలముతో అందఱకువినిపింప నేరదు. ఏలయన నొకరి కర్ణావయవముల బలమునకన్న వేఱొకరి కర్ణావయవములబలము తగ్గియో, హెచ్చియో యుండును. ఇంతేకాక ఒకనియొక్క కుడిచెవియందు వినిపించుటకును నెడమచెవియందు వినిపించుటకును భేదముండుట పరిశీలించిన మనకే తెలియంగలదు. వినిపించుట కేవలమును తగ్గిపోయిన నదియే చెవుడనంబడును. (Def).

కొద్దిగనో గొప్పగనో సరిగనో యెట్లో యెల్లరకును వినుపించుచునే యుండును కాన నీ సంశయము లెఱుచుగం గలుగక పని నడచి పోవుచుండును.

నంకోరా (శాఖ) క్షత్రియులు —

చౌహానులు చూడుడు.

నంగిగోత్రము—ఆత్రేయగణము చూ.

నంజరాజకవి (నంజరాజు)—ఆంధ్ర రాజకవులలో నాథునికుడుగ పరిగణింపంబడిన వాడు. మైసూరుప్రభు డగు దొడ్డరాజ ఉడయరీ మహీపాలుని (క్రీ. వె. ౧౬౭౦ ప్రాంతము) పౌత్రులలో నొకడు. తండ్రిపేరు వీరరాజు. ఈతండు మైసూరుసంస్థానమున సేనానిగను నుండి రచించినది హాలాస్యమాహాత్మ్య మను నొక వచనకావ్యము. ఇందు నెన్నదిరెం డధ్యాయములు కలవు. కవి దేవరాజునకుం దమ్ముడు.

నంద—నాలవోతికుండను నాగరాజు పుత్రిక తండ్రిశాపమువలన మూకత్వము (మూగ) సంభవించెను. సుశ్యామ సారస్వతమును ఇష్టిం చినన్న నామూకత్వము నివారణ మయ్యెనని చెప్పంబడినది.

నందతిథులు—శుక్లపక్షమున పాడ్యమి, ద్వితీయ, తృతీయ, చతుర్థి, పంచమీ తిథులు.

నందనతాళము—తాళములు చూ.

నందనవనము—ఇది దేవేంద్రుని పూందోట. హిమాలయవనముగం జెప్పంబడినది. (చైత్రనాథవనము, నందనవనమును హిమాలయముపై నున్న వనము లని చెప్పంబడినది). ఉన్నతావు సరిగా తెలియదు.

మత్స్యపురాణము ౧౮౦ అధ్యాయమున దీనిప్రశంస కలదు.

నందనసరస్సు — కాశ్మీరదేశమందు పుష్పందాల్పర్వతమునకు దక్షిణ పుచటియందున్న సౌందర్యవంతమైన సరము. ఇది స్నానతీర్థము.

నందప్రయాగ—పంచప్రయాగలు చూ.

నందపరీకులు (లేక నందవరబ్రాహ్మణులు)—నందవర మనుతావున నుండి వచ్చిన బ్రాహ్మణ శాఖవారికి నందవరీకు లని పేరు. తొల్లి యొకప్పుడు నందుడను పేరుగల చంద్రవంశక్షత్రియుండు కర్ణాటాంధ్రదేశ భాగములను సామ్రాజ్యముగ నేలుచుండువాడు డంట. అతండు తపస్వి యని చెప్పంబడినది. తన తపోమహిమచే నాభూపాలుడు యోగ నాగముల నెక్కి, కాశీపురమునకేగి, గంగాస్నాన మొనర్చియు, విశ్వేశ్వరు సేవించియు, ప్రయాగకరిడి త్రివేణీస్నాన మొనర్చియు, తిరిగి తనరాజధానీనివాసమున కేతెంచుచుండువాడు డంట.

ఇట్లు కొంతకాలము జరుగుచుండ నాభూపాలుని యనుంగుభార్యయైన యొకరాజ్ఞి యారహస్యముం గనిపట్టి తన్నుంగూడ వెంటంగొంపొమ్మని నిర్బంధింప నామె వేడుకోలు నతిక్రమింపం జాలక బద్ధానురాగుండైన యానృపతి యామెంగూడ యోగనాగములపై తనతో నెక్కించుకొని కాశీపురమున కేగువఱ కామె ఋతుమతి

యైన, నాయోగము చెడి తపోమహిమం గోల్పోయి నేలం గూలి యోగనాగములు పలుకవయ్యె నంట.

అంత నాన్నృపతి వగచుచు నటం గొంతకాలము గడపి, ఆశ్వలాయనసూత్రులగు నచ్చటి విప్రుల నాశ్రయించి, వారికిం దనదుస్థితిం జెప్పి వారి యాపత్సమయమున దాను నిలిచి వారి కుపకార మొనర్తునని చౌడేశ్వరీదేవిసన్నిధియందు ప్రమాణము చేసి, వారిం బ్రసన్నులుగం జేసికొనె నంట. వారును తపం బొనర్చి యోగమహిమాతిశయంబున నాతనిస్త్రీల వాపి ప్రాణులుగం జేసి యోగనాగములం దిరుగ స్వాధీన మగున ట్లొనర్చి యారాజదంపతులను నిజరాజ్యమున కనిపి రంట.

మఱికొంతకాలమున కాకాశీప్రాంతసీమలం దనేకొన్ని విప్లవములు గల్గి దివోదాసుపరిపాలన సమయమున, నాయాశ్వలాయనసూత్రు లాదేశమును నుండి నిర్గమించి, నిరాశ్రయులను వీరి నెవరైన తమ కుపకార మొనర్చెద నని నాగ్రత్తి మొనర్చి యుండిన నందభూపాలుని దేశమున కేగి, యాతని దర్శించి తమ యాపదను విన్నవింప, నాతఁ డావిప్రులను వందలమంది విప్రుల నాదరించి వారికి దగిన భూస్వాస్థ్యమును గూర్చె నంట. అతఁ డిట్లు విప్రులనిచ్చి యగ్రహారగ్రామమునకు నందవర మని పేరిచ్చి యాగ్రామమున వందల విప్రులకు సౌఖ్యముగ జీవనోపాధి నానందవరగ్రామభూములనుండి గల్పించె నంట. ఈనందవరము కర్నూలు మండలమున నున్నది. నందవరము నుండి యాయాశ్వలాయనసూత్రబ్రాహ్మణులు నందవరీకు లనిపేరుంగిరి. వివపవిరియందు వృత్తి ననుసరించి నందవరీకనియోగు లనియు, వైదికులనియు భేదములు గలుగనోపు. నందవరీకనియోగులతో నన్యులగు నాంధ్రనియోగిబ్రాహ్మణులకు సంబంధబాంధవ్యములు కలవుకాని, వెలనాటివారమని చెప్పుకొను నాంధ్రవైదికులు నందవరీకవైదికులం గల్పుకొన నిష్టపడరు. నందవరీకులు నెల్లూరు, కడప, కర్నూలు, బళ్లారి, అనంతపుర మండలములందు వ్యాపించియున్నారు. సుప్రసిద్ధుం డగు అల్లసాని పెద్దనామాత్యుఁడునందవరీకులలోని నియోగియే.

నందానది- సరస్వతియొక్క ఒకభాగమునకు నందానది యనిపేరు కలదని పద్మపురాణము ౧౮ అధ్యాయమున బ్రశంసింపఁబడినది. మహాభారతము,వనపర్వము ౨౭౨ అధ్యా ౧౬౦ యందు కౌశికీ (కుశి) నది తూర్పుగా నొక మహానందానది చెప్పఁబడినది. గడవాల్ సంస్థానమున నందప్రయాగ కడ అలకానందానదిలో నందాకినీనదిసంగమ మగుచున్నది. దీనిప్రశంస బ్రహ్మాండ పురాణము ౪౩ అధ్యా. గలదు.

నందానవమి-భాద్రపద శుద్ధనవమి. హిమవన్నగసీమయందలి నందాదేవీక్షేత్రమున గొప్ప పూజలు నుత్సవములు జరుగును. మఱియు దీనినే కేదారనవమి యనియెదరు. హిమవన్నగసీమయందలి బదరీకేదారక్షేత్రమున కేదారనాథున కభిషేకాదు లపరిమితముగ నొనర్తురు. (పండుగలు చూడుడు.)

నందారోగము—ఆయుర్వేద వైద్యశాస్త్రమున స్త్రీల మర్మావయవసంబంధరోగములలో నొకటి.

నందాసప్తమి—మిత్రసప్తమి చూ.

నంది అంటే నంది, పంది అంటే పంది— ఆంధ్రలోకోక్తి. ఏమాటంటే ఆమాట అనువాఁడని భావము.

నందికేశ్వరుఁడు- శివభక్తుఁడు. ప్రమథముఖ్యులలో నొకఁడు. తండ్రి శిలాదుఁడు. శివునివాహన మనిచెప్పుదురు. ఈ మహాత్ముఁడు తపంబొనర్చిన చోటునకు జప్యేశ్వర మనిపేరు. అది నైమిశారణ్యమునఁగల జపేశ్వరముతోఁ

గొందఱును మైసూరురాజ్యము చిక్కబల్లాపురముకడ నందిదుర్గముతో దక్షిణదేశస్థులును పోల్చియున్నారు. నందిదుర్గము పర్వతముపై యోగనందీశ్వరశివలింగమును, పర్వతముక్రింద నంది యనుగ్రామమున భోగనందీశ్వరశివలింగమును గలవు. ఇవి ఆరాజ్యమేలిన కెంపగౌడ మహారాజప్రతిష్ఠ గాని పూర్వపు దేవస్థానములు కావు.

నందిగోత్రము—పాణిని ఉపగణముచూ.

నందిగ్రామము— ఇప్పటిపేరు నన్దగాఁవ. సంయుక్తరాష్ట్రములలోని యయోధ్యకు దక్షిణముగ నెన్మిది మైళ్లు. శ్రీరాముఁడు వనవాసమేగుటచే భరతుం డిట వసించుచు శ్రీరాముని పేర రాజ్యపాలనము నడిపించెనఁట. ఇట భరతకుండమను నొక పవిత్రసరోవరము కలదు.

మఱియు శ్రీరాముఁడు తిరుగ నయోధ్యం జేరువెళ్లు సోదరుండగు భరతు నిటఁ గలిసికొనెనఁట. గాన దీనికి భ్రాతృమిలనమని పేరుండెను. అది నానాఁటికి భదర్స యయ్యె నందురు. దీని ప్రశంస రామాయణము అయోధ్యాకాండము ౧౧౫ అధ్యా. కలదు.

నందితాళము-తాళములు చూడుఁడు.

నంది తిమ్మనకవి (ముక్కుతిమ్మనకవి) వంశవృక్షము—కౌశికస గోత్రము

నంది సింగన్న (ఇర్వురుభార్యలు.)

భార్య తిమ్మాంబవలన
ముక్కుతిమ్మనకవి.
(పారిజాతాపహరణ కర్త.)

భార్య సోదమ్మవలన

కొడుకు
నంది మల్లయ్య

కూఁతురు అమలాంబ
భర్త పేరు
ఘంటనాగయ్య.

కుమారుఁడు
సింగన్న లేక
మలయమారుతుఁడు.

నంది తిమ్మన్న (తిమ్మరాజు) కవి — ఆంధ్రకవులలో నాధునికులందుఁ బరిగణింపఁబడినవాఁడు. ఇతనిని ముక్కుతిమ్మన కవి యని వాడుచుండి రఁట. ఈతనిముక్కు పెద్దదిగనుండెనఁట. శ్రీకృష్ణరాయసార్వభౌముని యాస్థానకవులలో నొకఁడు. ఆర్వేల నియోగిబ్రాహ్మణుఁడు. ఆపస్తంబ సూత్రుఁడు. కౌశికసగోత్రుఁడు. గణపవరము కాఁపురమని యందురు. తండ్రిపేరు సింగరాజు. తల్లిపేరు తిమ్మాంబయమ్మ. మేనమామ పేరు మలయమారుతకవి యనిచెప్పఁబడిన ఘంట సింగరాజు. (రచించినది వరాహపురాణము మొ॥) అఘోరశివగురుని శిష్యుఁడఁట. శ్రీకృష్ణరాయల యాస్థానమున అల్లసాని పెద్దన్నకుఁ బిదప గౌరవింపఁబడిన యాస్థానవిద్వత్కవి. రచించినది పారిజాతాపహరణము. దీనిని శ్రీకృష్ణరాయసార్వభౌమునకుం గృతి యిచ్చెను.

నంది దుర్గము—మైసూరు రాజ్యమున బెంగుళూరునుండి నలువదిమైళ్లదూరమున నొక పర్వతముపైనున్న సముశీతోష్ణప్రదేశము. సముద్రపు నీటిమట్టముపై ౪౮౫౧ అడుగుల యెత్తు గలది. కాన మిగుల చల్లగ నుండి మండు వేసవియందు ఉదయమున ౬౮ డిగ్రీల వేడియు, పెండవేళ ౭౭ డిగ్రీలకు మించకయు ఫ్రాన్హీటు తెర్మామీటరు చూపుచుండును. ఇట నివాసమునకు గృహము లద్దెకు దొరకును.

నందిదుర్గప్రదేశ మంతయు నొక కోటమధ్యమునం దున్నది. కోటమధ్యమున నొక తోటలు గల బొడ్డనబావి కలదు. ఇదియే యిట జలాధారము. దానికి అమృతసరోవర మని పేరు. ఇంకను సర్వ ఋతులరెండునదుల కీకొండపైననే జన్మస్థానములు కలవు. ఇవియు నీటివసతులే కాని దూర మగుటచే నుపయోగించుట లేదు. పర్వతమునకు నామడదూరమున నంది యను గ్రామము కలదు. ఇట నొక రెయిల్వే స్టేషను నేరోగేజ్రైలుపై బెంగుళూరునకుపోవుమార్గము నందుండె గలదు. నందిగ్రామమున భోగనందీశ్వర శివాలయమును, కొండపైదుర్గమున యోగనందీశ్వరశివాలయమును గలవు. ఇవి ఎల్లాయకలో రాజధానిగ నీప్రాంతరాజ్యమేలిన కెంపెగౌడ నృపాలప్రతిష్ఠితము లనిచెప్పఁబడినది.

కొండపై నెక్కుటకు మార్గము(రోడ్డు) లేదు. బండ్లు పోఁజాలవు. కాని సోపానములు కలవు. పైకెక్కుటకు డోలీల యేర్పాటు కలదు. నంది గ్రామమునుండి కొండపాదముననున్న సుల్తానుపూరువరకు బండ్లనడుచు రస్తా కలదు. అట కొండపైకి టెలిఫోను, మోటారు లుంచుకొన గేరేజి మొదలగు వసతులు మైసూరుప్రభుత్వమునా రేర్పాటుచేసియున్నారు. కొండపైని బ్రాహ్మణుల హోటేలు ప్రభుత్వమువా రేర్పఱచి యున్నారు.

కొండపై దుర్గము తొలుత జైనులగు గంగ వంశపునృపతులకు క్రీ. శ. రెండవ శతాబ్ద కాలముమొదలు పదునొకండవ శతాబ్దము వఱకు బలమగు నునికిపట్టుగ నుండెనట. వారికి నందగిరిప్రభువు లని యీదుర్గమునుండియే పేరుండెనట. పదునొకండవ శతాబ్దప్రారంభమున చోళరాజులు వారిని జయించి యీదుర్గ మాక్రమించుచో నీదుర్గమునకు నందిదుర్గ మని హిందూనామ మిడిరట. అదిని చిక్కబల్లాపురాధినాథుఁ డొకఁ డీదుర్గము నిర్మించె నని బలమగు వాడుక గలదు. కాని నిదర్శనములు గానరా కున్నవి. దానిని హైదరాలీటిప్పుసుల్తానులకాలమున బలముగఁ గట్టించిరి. ఆకోటయే యిప్పుడు కొండపై వేసవినివాసస్థలముం జుట్టియున్న దుర్గము. మహారాష్ట్రుల యాక్రమణ నుండి లాగుకొనిన పిదప హైదరాలీ క్రీ. శ. ౧౭౭౦ లో బలపఱచుట కారంభించెనని నిదర్శనములు కలవు. ఆతండ్రికుమారులే యీ దుర్గము నిట్లు బలపఱచుటకు చాలసొమ్ము వ్యయపఱచినారని తెలుపుచున్నది. క్రీ. శ. ౧౭౯౧వ సంవత్సరమున కారన్వాలీసుప్రభువుక్రింద బ్రిటీషు సైన్యములు దీనిని బట్టుకొనుట ధైర్యసాహసములపనిగాఁ జెప్పఁబడినది.

ఇప్పుడు వేసవికాలమున పెక్కండ్రు నంది దుర్గమున కేగుచుందురు. ఇట దాహోపాదకమునకుఁ అమృతకుండ మనునొక నీటియూట చెలువు కలదు. వేఱొక కడను దుర్గపుబైట నొక నీటియూటనుండి పినాకినీ (దక్షిణ) నది, పాపఘ్ని, చిత్రావతీనది, క్షీరానది, అర్కానదులు జన్మించెడిని.

నందినాగరి లిపి—ఇది దాక్షిణాత్యలిపులలో నొకటి. (వీటి వంశవృక్షముఁ జూడుఁడు) ఇప్పటినందినాగరిపురాతననందినాగరినుండియు, అది నాగరనుండియు, అది గుప్తలిపి నుండియు

కల్గిన మార్పులిపులు గుప్తలిపి మౌర్యాశోక బ్రాహ్మి, దేవనాగరిలిపులనుండి కల్గినవే. (అరవ దేశపులిపులు దాక్షిణాత్యలిపులు చూడుఁడు).

ఇది కాశ్మీర దేశపు సిద్ధమాతృక నాగరినుండి కల్గినదని కొందఱనెదరు. క్రీ. వె. పదియవ శతాబ్దకాలమునుండి ఈ లిపిలో వేయఁబడిన శాసనములు దక్షిణదేశమున గానఁబడుచుండుం గాని, అంతకు పూర్వశాసన మొక్కటి మాత్ర మఱవ (దక్షిణ) దేశమునందు సాలుకుప్ప మను గ్రామమున అతిరణచండేశ్వర దేవాలయపు సప్త గోపురము లనుబంధువుతావునఁ గలదు. తొల్లింటి యవద్వీపమగు జావాద్వీపమున నీలిపిశాసనము లుకొన్ని కలవు. పశ్చిమచాళుక్య నృపతులు ఆంధ్ర కర్ణాటక సామ్రాజ్యాధిపతు లగు విజయ నగరభూపతు లీలిపియందు వేయించిన శాసన ములు కొన్ని గానవచ్చెడిని.

ద్వైతులగు (మధ్వ) వైష్ణవుల మతగ్రంథము లీలిపితో వ్రాయఁబడుచుంట గానవగును. తంజాపూరుమండలప్రాంతసీమలందు నధికముగను, పశ్చిమ సముద్రతీరపు రజితపురి (ఇప్పటి ఉడిపి) ప్రాంతములందు కొంతవఱకును ఈ నందినాగరి లిపి ప్రచారముకల నందియుంట గానవగును.

నంది మల్లయ్యకవి— ఈతఁడు ఘంట సింగయ్యకవికి మేనల్లుఁడు. వీ రిరువురును కలసియే కవిత్వము చెప్పుచుండెడివారు. అందు సింగయ్యకు మలయమారుతకవి యనిబిరుదము కలదు. "ఇది శ్రీమదుమామహేశ్వర వర ప్రసాదలబ్ధ సారస్వతాభినంది నంది సింగయామాత్యపుత్ర మల్లయమనీషితల్లజ మలయ మారుతాభిధాన ఘంట నాగయప్రధానితనూ భవ సింగయకవిపుంగవ ప్రణీతంబైన" అని ఆశ్వాసాంతము వీరు చెప్పుకొనుచుండినవారు. ఆర్వేల నియోగి బ్రాహ్మణులు. ఆపస్తంబ సూత్రులు. మల్లయ్యది కౌశికసగోత్రము. సింగయ్యది భారద్వాజసగోత్రము. వీరు కొన్ని గ్రంథముల రచించిరి. అందు పేరెన్నికగనినవి వరాహపురాణము, శ్రీకృష్ణరాయ సార్వభౌముని తండ్రియగు నరసింహరాయలకును, ప్రబోధ చంద్రోదయము అనంతామాత్యుని పుత్రుఁడగు గంగయామాత్యునకును కృతి సేయఁబడినవి. వీరు ఆంధ్రకవులలో పూర్వకవులుగ నెన్నఁబడినారు.

నందిలోవ— నందిక్షేత్రము చూడుఁడు.

నందివర్ధనపు (లేక గరుడవర్ధనపు) చెట్టు— లా. Nerium Coronarium, Tabernaemontana, Covonaria సం. కింకిరాతి, ప్రపలంబి, శీతభద్రక, కర్దమి (నందివర్ధనము).

ఇందు ఒంటిరెక్కపూవులం బూచునదిగను, ముద్దపూవులం బూచునదిగను ముఖ్యభేదములు రెండు గలవు. మఱియు ఒంటిరెక్కపూవులం బూచుజాతియందు పెద్దజాతి, చిన్నజాతి యని తిరిగి ద్వివిధము. పెద్దజాతిచెట్టు ఎన్మిది లేక పది యడుగుల ఎత్తువఱకుఁ బెరుగును. చిన్నజాతి మూఁడుగజములకన్న నెక్కువ ఎదుగదు. ముద్దపూవులం బూచుజాతికి గరుడవర్ధన మనియు, ఒంటిరెక్కపూవుల బూచుజాతికి నందివర్ధన మనియు పేళ్లు ప్రసిద్ధమై యున్నవి. ఒంటిరెక్కపూవులు శివపూజకు ప్రీతికరము లనియు, ముద్దపూవులు విష్ణుపూజకు ప్రీతికరము లనియు, చెప్పఁబడుచున్నవి.

ఇవి మిగుల శీతలము గల్గించును. పాలుగల జాతి. కండ్లపై వేసి కట్టిన కండ్ల వేఁడి, ఉసుకు మొదలగు నేత్రరోగములు మానును. ఇటులనే శిరోరోగములు మాను ననియు, రక్తదోషము శమించు ననియు, నించుక కఫవాతములు చేయుననియు, పండుటాకుల రసము కండ్లలో వేసిన కండ్లకలక మానుననియు, పువ్వులు కండ్ల

క్షుద్రుఁడనుట కండ్లకు చలనచేసి సృష్టిని స్తంభింప అచు ననియుం జెప్పఁబడినది.

నందివర్ధనమహారాజు — సూర్య. ఇక్ష్వాకు, నిమిసంతతి. సూర్యవంశక్షత్రియుఁడు. తండ్రి ఉదావసువు. పితామహుఁడు సిద్ధ్వాజుఁడు. ఒకకిచ్చికవచ్చి. కుమారుఁడు సుకేతు ముని.

నందివృక్షము (తూనిచెట్టు) — లా. Cedrela toona. సం. తూణశి, తూణి, తూణకశి, కాంతాలకశి.

ఇది పెద్దచెట్టుగాఁ బెరిగెడి ఒక చెట్టు. [illegible] కొండలయందుండును. దీని చెక్క [illegible] వేఁడిచేసి విషదోషమును [illegible] ములు ఉత్పత్తి నడచును. [illegible] వృద్ధి నొసంగును. [illegible] మందమును. రావిచెక్కగుణము [illegible] కొంచెద అనెదరు.

నందిసరస్సు (నందిసార్) — నంది క్షేత్రము చూడుఁడు.

నందిక్షేత్రము — కాశ్మీరసంస్థానరాజ్యమున శ్రీనగరమునకు దక్షిణముగ నిరువది మూఁడుమైళ్ళ దూరమున హరిముఖ పర్వతము కడనున్న క్షేత్రము. ఇది శివనివాస మనియు నందీశ్వరుఁ డిట వసించు ననియుం జెప్పఁబడినది. ఇట గంగాబాల్ (గంగావళిము) అను పవిత్రసరోవరమును, నందిసరస్సనంబడు (ఇప్పటి వాడుకపేర్లు నందిసార్, నంద్కోల్, కాలోదకము) పవిత్రసరోవరమును కలవు. అవి గొప్ప స్నానతీర్థములు. దీనింగూర్చి కథాసరిత్సాగరమున వివరింపఁబడినది.

ఇంకను హరిముఖ పర్వతశిఖరముయొక్క తూర్పు హిమనిలయ సంస్థాన (గ్లేసియర్) ముందులోవకను నందిలోవ యని వాడుదురు. ఈలోవయందే జ్యేష్ఠరుద్రుఁ డనంబడు శ్రీకంఠేశ్వరశివలింగక్షేత్రము కలదు. అది గొప్ప దేవస్థానము.

నందీశ్వరక్షేత్రము (జ్యేష్ఠరుద్ర క్షేత్రము) — కాశ్మీరదేశపు హరిముఖపర్వత పరిసరములనున్న హిమనిలయముల (గ్లేసియరుల) క్రిందిలోవయం దున్న గంగాబల్ సరస్సుదరి నున్నది. ఇట నందికేశ్వరుఁడును, జ్యేష్ఠరుద్రుం డనువారు నివసించిరని చెప్పంబడినది. ఇట సరస్సు నకు నందిసరస్సనియు, నంద్కోల్ అనియు నందురు.

నందుఁడు — ఈపేరుగలవారు పెక్కండ్రు కలరు. శ్రీకృష్ణుని పెంచిన తండ్రి యాదవుఁడు నందుఁడు. ఈతనిభార్య యశోదాదేవి. మఱియు శ్రీకృష్ణుని భిన్నోదరసోదరుఁడు (వసుదేవునకు మదిరయందుఁ గల్గినసుతుఁడు) నందుఁ డొకఁడు కలఁడు.

మగధదేశ మేలిన భూపాలురలో నవనందు లని తొమ్మండుగురు భూపతులు కలరు. వీరిలో కడపటిరాజును "నందాంతం క్షత్రియ కులం" అని వాడుక ప్రబలియెను. ఆకడపటి నందుఁడు మహానందుఁ డనఁబడును. పిదప మురా యను శూద్రస్త్రీయందు మహానందికిఁ గల్గిన మహాపద్ముఁ డనువాఁడు భూపతి యయ్యెను. ఈతఁడు చక్రవర్తి యనంబడిన మహారాజు. ఇతనిది, ఈతని సంతతివారిది మౌర్యవంశ మనియెదరు. ఇంకను విష్ణుదేవునిపరిచరులలో నొక నందుఁడు కలఁడు.

నందనృపతులు (నవనందులు) — నందులు తొమ్మండుగురు నృపులు. మగధరాజ్య మేలినవారు. వీరు శిశునాగులతరువాత రాజ్యమునకు వచ్చిరి. అనఁగా క్రీ. పూ. ౨౨౧ మొదలు నూఱుసంవత్సరములు రాజ్య మేలిన వారు. వీరికిం బిదప క్షత్రియులు రాజ్య మేలలేదు.

దనియు, శూద్రస్త్రీయగు ముసంతతి (మౌర్యులు) రాజ్యపాలనకు వచ్చిరిగాన "నందాంతం క్షత్రియకుల" మ్మని వాడుకయైనది.

నంబులు— ఆంధ్రబ్రాహ్మణులు చూ.

నకంపా క్షత్రియులు-చౌహానులు చూ.

నకులీశక్షేత్రము (కాయావరోహణ క్షేత్రము బరోడాసంస్థానమున బరోడా నగరమునుండి దక్షిణముగ ౧౫ మైళ్ళ దూరమున (మియగాం రైల్వేస్టేషనునుండి ౧౦మైళ్లు) కర్వాన్ అను గ్రామమున గలదు. పాశుపత శైవుల మతధర్మస్థాపకుండగు నకులీశ దేశికుండిట నకులీశ్వర శివలింగమును స్థాపించి నుతి బోధ గావించెను. అట నేటికిని పాశుపతశైవ ధర్మవిధానము నె నడుపు చున్నారు.

దేవీపురాణము ౮౩ యందు ప్రశంసింపబడినతావు. నర్మదబాణముల ఉత్పత్తి కిదే ప్రధానస్థలమని భగవన్లాలు ఇంద్రజీ నుడివియుండెను. దీనిని కాయావరోహణ క్షేత్ర మందురు.

నకులీశశైవమతము— పాశుపతశైవ మతము చూ.

నకులుఁడు-పాండవులలో నాల్గవవాఁడు. అత్రి,చంద్ర, పురూరవ, కురుసంతతి క్షత్రియుఁడు. తండ్రి పాండురాజు. తల్లి మద్ర దేశాధిపతియగు శల్యుని చెలియలగు మాద్రి. పాండురాజానుమతిని అశ్వనీ దేవతల వలన గల్గిన సుతుఁడు. సోదరుఁడు సహదేవుఁడు. భిన్నోదర సోదరులు యుధిష్ఠిరభీమసేనార్జునులు. ద్రౌపది యందు శతానీకుఁడును, చేదిదేశపు రాజపుత్రియగు రేణుమతియందు నిరమిత్రుఁడును సుతులు.

నకులునిశంఖమునకు ఘోషమణియను పేరు. అరణ్యాజ్ఞాతవాసమున అశ్వపాలకుఁడుగ దామగ్రంథి యనునామము ధరించినవాఁడు.

నక్కకూఁత దానిపిల్లలకే చేటు దెచ్చును— ఆంధ్రలోకోక్తి.

నక్కను దరిమినవా రందఱును వేఁటకాండ్రేనా?— ఆంధ్రలోకోక్తి.

నక్కపుట్టచెట్టు — లా. Justicia Procumbens. ఇది యుష్ణగుణము గలదిగా నుండును. దీని పూవులు గులాబీరంగున నుండునఁట. దీని ఆకులరసమునందు కండ్లకలకను పోగొట్టుగుణము కలదని యందురు. దీనిం గూర్చి యేమియుం దెలియరాకున్నది.

నక్కపెంటిక చెట్టు — దీనింగూర్చి యేమియుం దెలియదు. ఇది భూమిపైనంటియే పెరుగును చెట్టనియు దీని యందట చిన్నచిన్న యుండలవలె నుండు ననియు, దీనిసమూలము కాచినకషాయముతో నిచ్చిన చిన్నపిల్లల "కిటపాణి" (కాళ్ళయందు చేతులయందుపోక్లు) కురుపులు, గజ్జిమొదలగునవి మానునని యందురు.

నక్క లెఱుఁగని బొక్కలు నాగు లెఱుఁగని పుట్టలు నుండునా?—ఆంధ్రలోకోక్తి.

నక్కవినయము—ఇది జంబుకవినయ మని యుండఁదగును. కుటిలత యనియర్థము. (ఉపకరణసగ్గ చూ.)

నక్కవిరిగిచెట్టు- దీనింగూర్చి సరిగా తెలియరాకున్నది. ఇది అడవిచెట్టనియు, దీని పండ్లు పెసటుగ సుచిగల్గియుండుననియు, వేడిచేసి పైత్యమును, మేహమును రేపి సంగ్రహణి రోగమును గల్గించుననియుఁ జెప్పుదురు. ఆదోషమునకు పరిహారము సజ్జాహార మఁట.

నక్కెక్కడ నాకలోక మెక్కడ? - ఆంధ్రలోకోక్తి.

నక్కెరచెట్టు— లా. Cardia myxa Cardia latifolia ఆంగ్ల. Sebesten fruit

tree సం. ఉద్దాలః, ఉద్దాలకః, బహువారః

హిందీ. లిసోడా; యూనానీ. సపస్తాన్ (నక్కెర పండు). దీనిని విరిగిచెట్టు అనియు నందురు. ఇది శ్రీగంధపు చెక్కవంటి అన్ని లక్షణములంగల్గి ఒక్క పరిమళము మాత్రము లేక యుండెడిని. దీనిని విశ్వబ్రాహ్మణులలో వడ్రంగులు గంధము తీసి ముఖమున ధరించుటకలదు. ఈకఱ్ఱ బొమ్మల చిత్రములం జిత్రించి అచ్చుగుద్దుదురు. ఇది చిత్రించుటకు మెత్తగఁ బగులకుండును. చెక్కఁగ నునుపై పనిచ్చునది.

నక్కెర, పెద్దనక్కెర యనియు, బంక నక్కెర యనియు రెండు భేదములు కలది. బంకనక్కెర నుండి బంక వచ్చును. వైద్యగుణములందు పెద్దనక్కెర శ్రేష్ఠము.

నక్కెర పండ్లగుంజు నందము విరేచనము జేయు గుణము కలదు. విత్తులచూర్ణము తామర మొదలగు చర్మవ్యాధుల నివారించునని చెప్పఁబడినది.

నక్కెరచెక్క కషాయము లేక రసము జ్వరముల నివారించి బలము నొసఁగు ననియు, నక్కెరపండ్లు నెండించి చూర్ణము జేసిగాని, పండ్ల రసము తీసిగాని లోని కిచ్చుటవలన ఉష్ణప్రకోపములు నివృత్తిఁజెందుట వలన, మేహాఘాతము, పుష్టి గల్గుననియు, శ్వాసము నణఁచు మూత్రాశయమునందుండెడిమూత్రము కట్టి విదాహరోగముల నణఁచు గుణమనియు, గుండెలకు బలమునిచ్చుననియు, నక్కెర ఆకులందు పైత్యము, వాతము, అగ్నిమాంద్యముల నడఁచి ఇంద్రియమునకు బలమును గల్గించు గుణము కలదనియుఁ జెప్పఁబడినది.

నక్తాంధ్యరోగము — దీనిని రేచీకటి యనెదరు. రాత్రులందు దృష్టి కనిపింపనిజబ్బు.

నక్షత్రకుఁడు— హరిశ్చంద్రునకు విపత్తు కల్గినకాలమున విశ్వామిత్రునితో నుండెడి శిష్యుఁడు.

నక్షత్రగోళములు, ఉపగోళములు-(Stars and Planets)— నక్షత్రగోళములను ఆంగ్లఖగోళశాస్త్రవేత్తలు Stars అందురు. ఇవి సూర్యగోళము వలె అగ్ని మండుచుండు జ్వాలలంగల్గి చీకటి రాత్రులందు పరిశీలించి చూచిన స్థిరప్రకాశముం గల్గి ఒకేరీతిని వెలుగిచ్చుచుండును. అవి చిన్నవగు నన్యగోళములచే పరివేష్టింపఁ బడుచు వాటియందు తన వెలుఁగు వెచ్చదనములఁ బ్రసరింపంజేసి, వాటియందలి తన కెదురుగనుండు భాగములను వెలుగునందుంచుట ప్రకాశింపంజేయుచుండును. దీనికి సాదృశ్యము సూర్యగోళము, చంద్రగోళము, భూమి మొదలగునవి.

ఉపగోళములు ప్రధానగోళము నాశ్రయించి దానిఁ జుట్టి తిరుగుచు పరివేష్టించుచుండెడివి. ఇవి చిన్నవి. స్వప్రకాశములేనివై ప్రధానగోళమునకు కెదురుగనుండు తమ భాగములు ప్రకాశమునందుచుండును. చీకటిరాత్రులందు పరిశీలించిన నవియందు స్థిరప్రకాశముండక ఒకేరీతిని ప్రకాశించుచుండునవి గాక, మినుకు మినుకులాడునట్లు (Twinkle) ఉండునని తెలిసెడిని.

నక్షత్రగోళములు (భారతీయులు గుర్తించినవి)— ఇవి పెక్కులు కలవు. వేదేతిహాసపురాణములం బరిశీలించినకొలఁది బయల్పడుచున్నవి. సుప్రసిద్ధపరిశోధకులగు శ్రీయుత గోబ్బూరి వేంకటానందరాఘవరావు పండితులవారు కవితాసమితివారి వైశాఖసంచికలోని తమ వ్యాసమున చాలవఱకు వివరించియున్నారు.

జ్యోతిషశాస్త్రప్రసిద్ధములగు నశ్విన్యాది రేవత్యంతము నిరువదియేడు నక్షత్రములు భారతీయజ్యోతిషవేత్త లాదికాలమున గుర్తించినవియే. ఇవి సూర్యచంద్రగమనమార్గము నంటి ఇరుదెసల నుంట వాటితో సంబంధము గలవిగ

భరతదేశపు జ్యోతిషశాస్త్రమున వివరింపంబడినది.

భూమి కుత్తరముగ నెల్లప్పుడగపడుచుండునది ధ్రువనక్షత్రగోళము. తక్కినగోళములు చలించుచున్నట్లు ఈగోళము చలించుట తెలియరాకుండును. చంద్రుఁడు భూమిం జుట్టి తిరుగుచుంటయు, ఆచంద్రునితోసహా భూమి తనకుఁదానై గిరగిర తిరుగుచు సూర్యునిం జుట్టి తిరుగుచుంటయందు భూగోళముయొక్క అక్షము (ఇరుసు) ఆకాశమందలి ధ్రువగోళమువైపు తిన్నగానుండి ఇరువదియాఱువేల సంవత్సరముల కాలము గడపుచుండుననియు, ఆకాలమున తిరుగుటయందొకవలయము పూర్తియగుననియు పరిశీలనలు బయల్పడఁజేసినవి. భూమియొక్క అక్షమునకు ఆంగ్లమున Pole అని పేరగుట ఉత్తరపుకొనకు North Pole అనంబడెడిని. దానికిం దిన్నగ నుండునదియే ధ్రువనక్షత్రము. ఇందువలన నానక్షత్ర మిరువది యాఱువేల సంవత్సరములు ధ్రువత్వ మందియుండునని తేలుచున్నది.

ధ్రువనక్షత్రపరిసరములందు లఘుఋక్షము (ursa minor) అనియు, బృహదృక్షము (ursa major) అనియు, రెండు నక్షత్రసముదాయములు కాననయ్యెడిని. ఇవి ఎలుఁగుబంటి యాకారమున నుంట ఈపేరులు వాడుకయయ్యెనఁట. ధ్రువగోళము లఘుఋక్షసముదాయము నందే కలదు. దాని కిరుదెసలయందుండు నక్షత్రములకు విధాతగోళము, ధాతగోళము నని పేరు. వీటి నాంగ్లేయులు ధ్రువ, రక్షక నక్షత్రము లనుచుందురు. లఘుఋక్షమునందలి తక్కిన నక్షత్రములకు అగ్నినక్షత్రము (జీటాపోలారిస్), మిత్రనక్షత్రము (ఈటాపోలారిస్), మహేంద్ర నక్షత్రము (ఎప్సిలానీపోలారి), ప్రజాపతినక్షత్రము (డెల్టాపోలారిస్) అనిపేర్లు.

రెండవది యగు బృహదృక్షమున నెనిమిది నక్షత్రములు ప్రధానములు. ఇవి సప్తమహర్షులు, అరుంధతి యనంబడుచుండును. వరాహమిహిరుని బృహత్సంహితలోని సప్తర్షిచారాధ్యాయమున ౧ మరీచి (ఈటాఉర్సామేజర్), ౨ వశిష్ఠ (జీటాఉర్సామేజర్), ౩ అంగీరస (ఎప్సిలానీఉర్సామేజర్), ౪ అత్రి (డెల్టాఉర్సామేజర్), ౫ పులస్త్య, (గామాఉర్సామేజర్) ౬ పులహ, (బీటాఉర్సామేజర్) ౭ క్రతు, (ఆల్ఫాఉర్సామేజర్) ౮ అరుంధతి, (౮౦ ఉర్సామేజర్) సప్తమహర్షులుగ జెప్పంబడియున్నారు. ఈగోళములు ధ్రువనక్షత్రముం జుట్టి తిరుగుచుండునని పోల్పంబడినది.

పునర్వసునక్షత్ర ప్రాంతమున శునకాకారములం గల్గిన నక్షత్రసముదాయములు రెండు గాననగును. ఇందు చిన్నసమూహములను (Caunis minor) లఘుశ్వాన మనియు, పెద్దసమూహము (Caunis major) బృహశ్వానగోళసమూహముగను ఎఱుంగునది. వీటిప్రశంస ఋగ్వేదమునఁ గలదు.

బృహత్ శ్వాన గోళ సముదాయమున ప్రధానగోళము మృగవ్యాధరుద్ర (Serius) అనంబడుచున్నది. ఇది పరిమాణ తేజముల సూర్యునికన్న నిరువదియొక్క రెట్లధిక మనియు, దానికాంతులు భూమికిం జేర నేడున్నరవత్సరములు పట్టుననియు నందురు.

దానికిం దిగువ (దక్షిణమున) అగస్త్య నక్షత్రగోళ ముండును (Canopus). ఇది సూర్యునికన్న నలుబదియేడువేల రెట్లధికపరిమాణము గల్గినదఁట.

శ్రవణనక్షత్రమున కుత్తరముగా బ్రహ్మనక్షత్రము లేక అభిజిత్ నక్షత్ర గోళము (Alphalira లేక వేగా) కలదు.

కృత్తికకు సమీపముననే బ్రహ్మనక్షత్ర

మున కెదురుగ బ్రహ్మహృదయ మను నక్షత్రగోళము కలదు. దీని కాంగ్లజ్యోతిషమున Capella యనిపేరు. తెల్లనిరంగుతో బ్రహ్మనక్షత్రముంబోలి కన్పించును. (ఎస్ట్రానోమీ చూడుడు. నక్షత్రములు చూడుడు. కాన్‌స్టలేషన్సు చూడుడు. నక్షత్రముల చరిత్ర చూ. నక్షత్రముల పరిణామము చూడుడు.)

నక్షత్రగ్రహణము (Occultations)-- (అక్కల్టేషను చూ. గ్రహణములు చూ.)

నక్షత్ర నామకరణము (లేక నక్షత్ర నామములు) — (నామకరణములు ప్రసిద్ధములు చూ.)

నక్షత్రమార్గములు-వీథులు —విష్ణు, వాయు పురాణములందు ఇరువదియేడు నక్షత్రములకు మూడుమార్గములును, ఒక్కొక్కమార్గమున మూడేసివీథులు, ఒక్కొక్క వీథికి జెంది మూడేసి నక్షత్రములును జెప్పంబడినవి.

ఉత్తరమార్గము- నాగవీథి- అశ్వని, భరణి, కృత్తికలు. గజవీథి- రోహిణి, మృగశిర, ఆర్ద్రలు. ఐరావతవీథి- పునర్వసు, పుష్యమి, ఆశ్లేషలు.

మధ్యమార్గము- వృషభవీథి- మఖ, పుబ్బ, ఉత్తరలు. గోవీథి- హస్త, చిత్త, స్వాతులు. జారద్గవవీథి- విశాఖ, అనూరాధ, జ్యేష్ఠలు.

దక్షిణమార్గము- అజవీథి- మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢలు. మృగవీథి- శ్రవణ, ధనిష్ఠ, శతభిషములు. వైశ్వానరవీథి- పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతులు.

(ఎస్ట్రానోమీ చూ. నక్షత్రములు చూ. కాన్‌స్టలేషన్సు చూ. నక్షత్రముల చరిత్ర చూ. నక్షత్రముల పరిణామము చూ. నక్షత్రగోళములు, భారతీయులు గుర్తించినవి చూ.)

నక్షత్రముల (ఇరువదియేడు) వివరణము— ఇవి ఇరువదియేడు నక్షత్రసముదాయము లనియెఱుంగునది. భూమిపైనుండి చూచిన మానవనేత్రముల కగపడురీతి దృశ్యమునఁ గన్పించుచు కడుంగడు దూరస్థములుగ నుంట నిజావస్థనుండి కొంత మఱుగుపడి కన్పట్టెడిని. ఇటీవల దుర్భిణులు మొదలగు దూరదర్శనసాధనములు కొంతవఱకు వాటిస్థితులను గన్పఱుపఁ గల్గినను దూర మధిక మగుట వాట్లంగూర్చిన సంపూర్ణజ్ఞానము నందుటకు వీలు గాకున్నది. ఈ యిరువదియేడు నక్షత్ర సముదాయములు వేదాదిగ్రంథములందు కృత్తికాది భరణ్యంతముగ వివరింపంబడి, ఇప్పటి నాడుకయందు అశ్వన్యాది రేవత్యంతముగ నుంటయు, వేదాదిగ్రంథములందు వివరింపంబడిన నక్షత్రనామములలోఁ గొన్ని యిక్కాలపు నాడుకయం దించుక మాఱి యుంటయు వీటింగూర్చి గమనింపఁదగిన ముఖ్యాంశములు.

ఇంక నీయిరువదియేడు నక్షత్రసముదాయములును సూర్యచంద్ర గమనమార్గము నంటియుంట, భరతదేశపు జ్యోతిషశాస్త్రవేత్తలు తమ శాస్త్రగ్రంథములందు వీటినే ముఖ్యనక్షత్రములుగ పరిగణించిరి. సూర్యుఁ డొక్కొక నక్షత్ర సంబంధస్థితి నగుచుండు కాలమునకు కార్తె యనిపేరు. (కృత్తికకార్తె, రోహిణికార్తె, మృగశిరకార్తె మొదలగునవి). ఇట్టి కార్తె యగు నక్షత్రమునందు సూర్యుఁ డించుమించు పదమూఁడు దినముల పదునేను లేక పదునాలుగు గంటల కాలము గడపుచుండును. అనఁగా నొకనక్షత్రపాదమున కించుమించు మూఁడుదినముల తొమ్మిదిగంటలు నలుబదియైదు మినిట్లకాల మగునని భావము.

ఇంక చంద్రగమన మిట్టిది కానేరదు. చంద్రుఁ డేనక్షత్ర సమీపమున నుండునో ఆనక్షత్రమే నిత్యనక్షత్రము లేక నిత్యతార యనంబడుచుండును. దీనిని పంచాంగముల నుండి తెలియ నగును. ఈనక్షత్రగోళ సము

దాయములందలి వేర్వేఱు గోళముల కాంగ్ల జ్యోతిషవేత్తలు వేర్వేఱుపేరుల గుఱుతుల నిడియున్నారు. కృత్తిక వరరుచిపండితుఁడు మంగలి కత్తింబోలిన యాఱునక్షత్రములని వివరించెను. వాటిపేరులు ౧ అంబా, ౨ దులా, ౩ నితత్నీ, ౪ అభ్రయంతి, ౫ మేఘయంతి, ౬ చుపుణికా నక్షత్ర గోళములుగఁ జెప్పంబడినవి. ఆంగ్ల జ్యోతిషవేత్తలు దీనికి Taurus అనియు, Pleiades అనియు వాడుచున్నారు. దుర్బిణితోఁ జూచిన నీగుంపున వేలకొలఁది గోళములుగానవచ్చుచున్నవి. ఈనక్షత్రాధిదైవతము సూర్యుఁడు. దీని నాంధ్రదేశమున పిల్లలకోడి నక్షత్ర మనియు నందురు.

రోహిణి- వరరుచిపండితుఁడు దీనిని శకటము వలె నైదు నక్షత్రము లని వివరించెను. వాటిని పాశ్చాత్యజ్యోతిషశాస్త్రమున టారస్ కాన్‌స్టలేషనునందలి ౧ ఆల్ఫా, ౨ ఎప్సిలాన్, ౩ గామా, ౪ డెల్టా, ౫ తీటా అను గుఱుతుల నక్షత్రగోళము లనియందురు.

౧. ఆల్ఫా టారస్- ఎఱ్ఱని రంగు. దీనిని Bulls eye అనియనుటయుఁగలదు. సూర్యుని కంటె నిది ౭౪ రెట్లెక్కువకాంతి గలిగినదఁట.

౨. ఎప్సిలాన్ టారస్ — దీనినే భారతీయులు గ్గనక్షత్రగోళ మందురని కేతక్రుపండితుఁడు వివరించియున్నాఁడు.

౩. మృగశిరానక్షత్రగోళము— తైత్తిరీయ బ్రాహ్మణము, అథర్వవేదము, కాఠకసంహిత లందు ఇన్వకా యనుపేరు వాడిరి. శాంతికల్పమున అంధకనక్షత్రసముదాయ మనిరి. వరరుచి లేడిబుఱ్ఱవలె మూఁడునక్షత్రములని వివరించెను. వీటికి పాశ్చాత్య జ్యోతిషవేత్తలు టారస్ కన్‌స్టలేషన్ నందలి లాంబ్డా, ఒకటవ తీటా, రెండవతీటా యని పేరు లిడిరి. నక్షత్రాధిదైవము సోముఁడని చెప్పంబడినది.

౪. ఆర్ద్ర. వేదవాఙ్మయమున బాహూ నక్షత్ర మని పేరు. (ఆల్ఫా ఒరయన్ అనియు, Betul Geaux) పగడమువలె నెఱ్ఱని యొక గోళ మని వరరుచి వివరించెను. ఒరయన్ గ్రూప్ నందలి మూఁడునక్షత్రముల మధ్యదేశమున గొల్లలకావడియందురు. ఇది రుద్రదైవత్య నక్షత్రగోళము.

౫. పునర్వసు— వింటివలె నైదుగోళములని వరరుచి వివరించెను. ఇవి తేజోవంతములు. తక్కువ నవేకము లిందుఁ గలవు. పాశ్చాత్య జ్యోతిషనామము Custor and Pollux. ఇది అదితిదైవత్య నక్షత్రగోళము.

౬. పుష్యమి- వేదవాఙ్మయమున తిష్యమి యనంబడిన నక్షత్రగోళము. సిధ్య యనియు వేఱొకనామము దీనికిఁగలదు (కాన్సర్-కాన్‌స్టలేషనులోని గామా, డెల్టా, తీటా గుఱుతుల గోళములు) బృహస్పతి అధిదేవత, "ప్రథమం బృహస్పతి జాయమానా తిష్యమి" అని చెప్పంబడియుండె. కేతక్రుపండితుఁడు తైత్తిరీయ బ్రాహ్మణము క్రీ. పూ. నాల్గువేల సంవత్సరములనాఁటిదై యుండు ననియెను.

౭. ఆశ్లేష- సర్పాకారముగ నాఱునక్షత్రములని వరరుచి వివరించియున్నాఁడు. (హైడ్రా కాన్‌స్టలేషనులోని డెల్టా, ఎప్సిలాన్, ఈటా, రో, సిగ్మా, జీటా గుర్తులనక్షత్రములు). నాగము అధిదైవతము.

౮. మఘ- ఋగ్వేదమునందు అఘా యని పిలువఁబడినది. పల్లకిం బోలి యైదుగోళము లని వరరుచి వివరించెను. (లియోకాన్‌స్టలేషనులోని ఆల్ఫా, ఈటా, గామా, జీటా, మ్యూ గుర్తుల గోళములు) ఇం దాల్ఫాగోళము సూర్యునికన్న ౩౨౮ రెట్లధిక తేజోవంత మని యందురు. పితృదైవత్యము. పాశ్చాత్యు లీ నక్షత్రసముదాయము కొడవలింబోలిన దనిరి.

౯, పూర్వాభాద్ర,౧౦ ఉత్తరాభాద్ర-ఇది ఫల్గుణీనక్షత్రము. రెట్టింపుపరిమాణ మగుట పూర్వభాగమును పుబ్బ యనియు, ఉత్తరభాగ మును ఉత్తర యనియు వాడుచున్నారు. ఇట్లు రెండునక్షత్రములుగ పరిగణింపం బడినవి. దీనికి ఋగ్వేదమున అర్జుని యనియు, కృష్ణయజు ర్వేదమున ఫల్గుణి యనియు పేరులు వాడం బడినవి. మంచపుకోళ్ళవలె రెండు రెండు గోళము లని వరరుచి వివరించెను. (లియో కాన్‌స్టలేషన్‌లోని ఈటా, తీటా, పీటీ నెం. 93 గుర్తుల గోళములు). పుబ్బకు అర్యముఁడును, ఉత్తరకు భగుఁడును అధిదేవతలని చెప్పంబడి నది. దీనికి,అందుముఖ్యముగ ఉత్తరకు,పాండవ మధ్యముఁడగు నర్జునునకుఁ గల [illegible] యు నక్షత్రనిఘంటువునందుఁ జెప్పంబడి యుంటఁ గానవగును.

౧౧. హస్త— వరరుచి చేతివ్రేళ్ళ వలె నైదు గోళము లని వివరించెను. Macdonell పండితుఁడు కార్విస్ కాన్‌స్టలేషనునందలి గామా, డెల్టా, ఎప్సిలాన్, ఆల్ఫాబీటా, గుర్తుల గోళము లనెను గాని కొందఱు సరికా దను చున్నారు.

౧౨. చిత్ర-(చిత్త) వరరుచి ముత్యముం బోలు నొకటేగోళ మని వివరించెను. (ఆల్ఫా వర్గో అనియు, స్పైకా యనియు వాడుదురు.) ఇది సూర్యునికన్న నాల్గువేల రెట్లధిక కాంతి గల్గిన దందురు.

౧౩. స్వాతి- కృష్ణ యజుర్వేదమున తప్ప తక్కిన వేదవాఙ్మయమున నిష్య యనిపేరు. (ఆల్ఫాబూటిస్ అనియు, ఆర్క్చ్యూర్ అనియు పేర్లు). పవడమువంటి గోళమని వరరుచి అనెను. సూర్యునికన్న పంచ్రెండువందలరెట్లధిక కాంతి యు, వేడియుఁ గల్గి క్షణమున 32౫ మైళ్లు గమనించుచు నొక్కొకతటి భూమిపై తెర్మో మీటర్లను చలింపంజేయుచుండు నందురు. దీనికి వాయు వధిదేవత. ఈ కార్తియందు తుపాను లధికము.

౧౪. విశాఖ- అథర్వవేదమునం దిది రాథా నక్షత్ర మనంబడినది. కుమ్మరిసారెంబోలు నైదు గోళము లని వరరుచి వివరించెను. (Litra constallation లోని ఆల్ఫా, బీటా, జీటా, గామా, అప్సిలాన్ గుర్తుల గోళములు). ఇది ఇంద్రాగ్ని దైవత్య నక్షత్రము.

౧౫. అనూరాధ- అథర్వవేదమున విశా ఖను రాధ యనుదానితరువాతిదగు నీనక్షత్రము ననూరాధ యనియుం బేర్లు వాడియున్నారు. గొడుగువలె మూఁడునక్షత్రము లని వరరుచి వివరించెను. (స్కార్పియో కాన్‌స్టలేషనునందలి బీటా, డెల్టా, పై గుర్తుల గోళములు) మిత్రుఁ డధిదేవత.

౧౬. జ్యేష్ఠ- కృష్ణయజుర్వేదమున దీనిని రోహిణి యనివాడిరి. ఛత్రాకారమున మూఁడు గోళము లని వరరుచి వివరించెను. (స్కార్పి యోకాన్‌స్టలేషను నందలి ఆల్ఫా, సిగ్మా, టా గుర్తుల గోళములు) అందు ఆల్ఫా ఎఱుపు రంగు. సూర్యునికన్న నిరువదిరెండువేల రెట్లు అధికమైన గోళము. ఎక్కువ తేజోవంతముకాన దీనిని జ్యేష్ఠగోళ మనియు, సూర్యుని కనిష్ఠగోళ మనియు వాడిరఁట. పాశ్చాత్య పరిశీలకులు దీనిని Antares అనియు నందురు. అమెరికా సంయుక్తరాష్ట్రములలోని Mount Wilson Observatory పండితులు సూర్యుని వ్యాసము ౮౦౦౦౦౦ మైళ్ళుగను, జ్యేష్ఠగోళపువ్యాసము ౩౬ కోట్ల మైళ్ళకుఁ దక్కువయుండదని కనిపెట్టి రనియు నిటీవలివార్తలు తెల్పుచున్నవి. ఇంద్రుఁ డధిదేవత యని చెప్పంబడిన నక్షత్రము.

౧౭. మూల- కృష్ణ యజుర్వేదమున వివృతౌ అనియు, కృష్ణ యజుర్వేద బ్రాహ్మణము

మూలబర్హిణి యనియు వాడంబడినది. లంఘించి గంతుసింగముం బోలిన మైదుగోళము లని వరరుచి వివరించెను. ఇటీవలి పరిశోధకు లిందు ౧౧గోళము లున్నవనుచున్నారు. కొన్ని తావుల వరుణుఁడు, మఱికొన్ని తావుల పితృదేవతలు అధిదైవతములుగఁ జెప్పంబడి అభిప్రాయభేదము కన్పడుచున్నది.

౧౮. పూర్వాషాఢ, ౧౯ ఉత్తరాషాఢ- (ఇవి రెండును కలిసి ఆషాఢానక్షత్ర మగును). చౌకముగ మంచపుకోడులంబోలిన రెండు రెండు (మొత్తము నాల్గు) నక్షత్రము లని వరరుచి వివరించెను. Sagittari Constallation లోని డెల్టా, ఎప్సిలాన్, (పూర్వాషాఢగను) జీటా, ఒమిత్రాన్ (ఉత్తరాషాఢగను) పోల్పంబడినది. పూర్వాషాఢకు ఆపోదేవతయు, ఉత్తరాషాఢకు విశ్వేదేవతలు అధిదైవతములుగఁ జెప్పంబడినది. ఈ నక్షత్రముం గూర్చి Macdonell పండితుఁ డెక్కువ పరిశీలన లొనర్చి చిరస్మరణీయుఁ డైనాఁడు.

౨౦. శ్రవణము- కాఠక సంహిత యందు అశ్వత్థ యనియు, తక్కిన వేద వాఙ్మయమున శ్రోణా యనియు పేర్లు వాడంబడి శ్రోణ మాటి శ్రవణ మెనట్లు తోఁచెడిని. వరరుచి మూఁడు గోళములని వివరించెను. (Aquila or Altire) ఇది ఆమూఁటియందు ప్రధానగోళముగానోపు. గరుడపక్షి యని యర్థమఁట.

౨౧. ధనిష్ఠ - వేదవాఙ్మయమున శ్రవిష్ఠ యనంబడినది. ఎనిమిదిగోళముల సముదాయము. వసువు లధిదేవత లగుట నెనిమిదిగోళముల కష్టవసుదైవతములు.

౨౨. శతభిషము - నూఱుగోళముల సముదాయము. వరుణుఁ డధిదేవత యనిచెప్పంబడినది. గోళములు శతరుద్రుల నామములం బరఁగునందురు. (శతరుద్రులు చూడుఁడు.)

౨౩. పూర్వాభాద్ర, ౨౪ ఉత్తరాభాద్ర- ఇవి రెండును గలిసి భద్రానక్షత్ర మగును. తైత్తిరీయసంహిత బ్రాహ్మణములందు ప్రోష్ఠపదా యనుపేరున వాడంబడినది. చతుశ్రాకారమున నున్న నాల్గు నక్షత్రము లని వరరుచి వివరించెను. వీటిమధ్య నేర్పడిన చౌకమునకు పాశ్చాత్యులు Square of Pegasus అనియు, ఇందలిఆల్ఫాపేగసస్, బీటాపేగసస్ గోళములను పూర్వభాద్రానక్షత్రముగను, ఆల్ఫాఅండ్రమిడా, గామాపేగసస్ నక్షత్రములను ఉత్తరాభాద్రానక్షత్రముగను పేరిడియున్నారు.

ఇటీవల వీటికి మార్కబ్ అనియు, స్కీట్ అనియు, ఆల్ఫెరాట్జ్ అనియు, ఆల్జెనిబ్ అనియు వాడుకనామములు వ్యాపించినవి. కాని యివి అరబ్బీపదములుగ నుండుట స్ఫురించెడిని. పూర్వాభాద్రకు అజైకపాదరుద్రుఁడును, ఉత్తరాభాద్రకు అహిర్బుధ్న్యరుద్రుఁడును అధిదేవతలుగఁ జెప్పంబడినది.

౨౫. రేవతి-మత్స్యాకారద్వయరూపమున నున్న ముప్పదిరెండు గోళములు. పూషుఁడు నక్షత్రాధిదేవత.

౨౬. అశ్విని- వరరుచి గుఱ్ఱపుముఖముం బోలిన మూఁడుగోళము లని వివరించెను. (ఏరిటిస కాన్స్టలేషనులోని ఆల్ఫా, బీటా, గామా గుఱుతుల నక్షత్రగోళములు) దేవవైద్యు లగు నశ్వినీదేవత లధిదేవతలు.

౨౭. భరణి- వేదవాఙ్మయమున అపభరణి యని వాడంబడినది. ఋగ్వేదమునం దిది యంత్యనక్షత్రముగఁ జెప్పంబడినది. మూఁడు నక్షత్రగోళము లని వరరుచి వివరించెను. అధిదేవత యముఁ డని చెప్పంబడినది.

ఇందు కృత్తికమొదలు స్వాతి కడవఱకు ఉత్తరగోళార్ధమునఁ గన్పించు నక్షత్రములనియు, విశాఖమొదలు భరణికడవఱకు దక్షిణ

గోళార్ధమునఁ గన్పించు నక్షత్రము లనియుఁ దెలియనగును. ఉత్తరగోళార్ధమునుండి మాఱి దక్షిణగోళార్ధమునకుం జేర, మాఱినకాలమననే విశాఖకు నాపేరు గల్గెనని యనుచున్నారు.

నక్షత్రములు, చరిత్ర, రాసులు

భారతదేశపు జ్యోతిషశాస్త్రమున నక్షత్రము లిరువదియేడుగఁ జెప్పఁబడినవి. ఇవి సూర్య చంద్రుల గమన మార్గము కిరుదెసలందు సమీపమునందుండు నక్షత్రసముదాయములుగఁ నెఱుఁగునది. జ్యోతిష శాస్త్రవేత్తలు రాత్రి కాలమున,నక్షత్రములనుండి కాలమును, దిక్కులను గుర్తింపఁ గల్గుచున్నారు. ఇక్కాలమున ప్రతిదేశ ప్రభుత్వమును తమ నౌకాశాఖోద్యోగులకు నక్షత్రగోళపటములను, తత్సంబంధ విషయములను అందించు చుందురు. (నక్షత్రముల వివరణము చూడుఁడు.)

ఈనక్షత్రము లొక్కొక్కటి నాల్గేసిగ ౧౦౮ పాదము లయ్యెడిని. అవి తొమ్మిదేసి యొక రాశిగ నేర్పడి ద్వాదశరాసు లగును. అనఁగా రెండునక్షత్రములపాతిక యొకరాశి యయ్యెడిని. (రాసులు చూడుఁడు). ఈ విభజనమువలన మృగశిర, చిత్త, ధనిష్ఠలు ద్విపాదనక్షత్రము లనియు, కృత్తిక, పునర్వసు, ఉత్తరఫల్గుని, విశాఖ, ఉత్తరాషాఢ, పూర్వాభాద్రలు త్రిపాదనక్షత్రము లనియు నేర్పడినవి.(నక్షత్రముల వివరణముచూ. జ్యోతిషశాస్త్రముచూ).

భూమినుండి (చుట్టును) ఆకాశమువంక చూచిన తోఁచునట్లు ఆకాశమును పండ్రెండు భాగములుగ విభజించి, ఒక్కొక్క భాగము నొక్కొక్కరాశిగ భావించిన అందు నక్షత్రములు, నక్షత్రపాదములు నిమిడియేయుండెడిని.

ఇట్లు ఏనక్షత్రము లేక ఏఆకాశగోళము ఏరాశిగుండా నగిపడునో ఆరాశియం దున్నదని తెల్లమగును. మఱియు నేనక్షత్రము యొక ఏపాదమునం దున్నదో ఇటులనే యెఱుంగ నగును.

సూర్యుఁడేనక్షత్రముకడ నుండునో దానిని ఆకార్తె యందురు. (కృత్తికకార్తె, రోహిణి కార్తె, మృగశిరకార్తె మొదలగునవి.) ఇంక చంద్రుఁడేనక్షత్రముకడ నుండునో నాదిన మానిత్యతార లేక అనిత్యనక్షత్ర మయ్యెడిని.

నక్షత్రశాల (అబ్జర్వేటరీ) (Observatory)- ఆకాశగోళపరిశీలనలు జ్యోతిషశాస్త్ర పరిశోధనలు సల్పుట కేర్పఱుపఁబడిన కార్యాలయము. భారతదేశమున సుప్రసిద్ధ జ్యోతిష వేత్తయగు వరాహమిహిరుని (బృహత్సంహిత కర్త)జ్యోతిషశాస్త్రపరిశీలనాలయము ఉజ్జయినీ నగరమున అప్పటి ప్రభుత్వముచే నిర్మింపఁబడి యుండెను. చీనాదేశమున గొప్ప నక్షత్రశాల యుండెనని తెలియు చున్నది. ఢిల్లీ మహమ్మదీయప్రభుత్వము, జయసింగుమహారాజు(సుప్రసిద్ధ జ్యోతిషవేత్త) ఢిల్లీయందు, జయపురము నందు, బనారస్ నగరమునఁ బ్రసిద్ధము లగు మూఁడు నక్షత్రశాలలు భారతదేశపు జ్యోతిష శాస్త్ర పరిశీలనలకు నక్షత్ర పరిశోధనలకు నిర్మించియుంట అందఱెఱింగినదే.

క్రీ. ము. ౨౦౦ సంవత్సరములనాఁడు అలెగ్జాండ్రియాయందు సుప్రసిద్ధ నక్షత్రశాల యొకటి యుండినటుల నిదర్శనములు కలవు. ఇక్కాలమున గ్రీనిచ్,ఫ్రెంచిదేశము మొదలగుతావుల, నైరోపాయందు గొప్ప గొప్ప నక్షత్ర శాలలు కలవు. ప్రపంచమున గొప్పవియగు నక్షత్ర శాలలిప్పు డమెరికా సంయుక్త రాష్ట్రములందు నిర్మింపఁబడి పనిచేయుచున్నవి.

నక్షత్రసముదాయము (Constellations)—ఆకాశమున నక్షత్రములకు లెక్కలేదు. ఐనను అవి పరిశీలనలవలన ఇరువదియెన్మిది

గుంపులు లేక సముదాయములుగ విభజింపఁబడినవి. అం దొక్కొక్కటి ప్రధాననక్షత్రము లం జుట్టి వాటి యితరనక్షత్రములం జుట్టి యితరములు తిరుగుచుండునవిగనో భూమింజుట్టి తిరుగునవిగనో ఉండి అన్నియు సూర్యునిం జుట్టి తిరుగునవిగనో ఉండును. ఇటీవల ఆంగపరిశోధకులు ఆకసమున మొత్తము ౮౯ నక్షత్ర సముదాయములు కలవని యనుచున్నారు.

Andromeda	Lyra
Aquila	Ophiuchus
Arles	Orion
Auriga	Pegasus
Cassiopeta	Perseus
Corona borealis	Sagitta
Corvus	Sagittarius
Cygnus	Scorplo
Delphinus	Serpens
Draco	Taurus
Gemini	Triangulum
Hercules	Ursa major
Leo	Ursa minor
Libra	Virgo

నఖలు శాలగామే కిరాతశతసంకీర ప్రతివస న్నపి బ్రాహ్మణః కిరాతో భవతీతి న్యాయము—శాలగ్రామ మనుపర్వతమున కిరాతులునసించుచుండుమని చెప్పఁబడినది. అట్లు శాలగ్రామనివాసియైనను నూర్గురు కిరాతులచేఁ బరివేష్టితుఁడైనను బ్రాహ్మణుఁడు, బ్రాహ్మణుఁడే గాని కిరాతుఁడు గానేరఁడని భావము. అనఁగా సాంగత్యాదిదోషములవలన బ్రాహ్మణుఁడు చెడఁడనియు, బ్రాహ్మణత్వము నకుబాధలే దనియుఁ దెలియునది.

నఖక్షతములు—కామశాస్త్రము చూ.

నగరహారపురము — ఇప్పుడు నగరక్కనంబడు పల్లెగ్రామమై యున్నది. (గాంధార దేశము చూ.)

నగరికోట (నాగర్కోటు) — (త్రిగర్త దేశము చూ.)

నగరి కుశస్థలీనది- చెన్నపురినుండి బొంబైకరుగు M.S.M. పెద్దలైనుపై ఆర్కోణము, రేణిగుంట సంధుల నడుమనున్న నగరి స్టేషనునుండి మూడుమైళ్ళదూరమున కుశస్థలీనదీ తీరమునఁ గల శివక్షేత్రము గౌతమ మహర్షిచే ప్రతిష్ఠింపఁబడిన స్థలముగ నేర్పఱుపఁ బడినది. దేవళమున సిద్ధేశ్వరశివలింగము, ప్రయాగ మాధవేశ్వరవిష్ణువిగ్రహము, కాలభైరవవిగ్రహమును గలవు. పాండవు లీట నొంతతడ వుండిననియు, అప్పటి శ్రీకృష్ణుండు వారిం జూడ నేతెంచి దేవాలయపు దక్షిణపుగోడకడ నొకపవిత్రజలప్రవాహమును బయలుదేఱఁ జేసెననియుఁ జెప్పుదురు. ఆధార, నదియందు సంగమించును. దాని సిసాంతములవారు నీటబుగ యనిరానుట సీదేవస్థానమునకు బుగ్గదేవళమని పేరు వాడుక యయ్యెను. దీనిజలములు కడు నిర్మలములు. కుశస్థలియందు పత్ర్పచనలు, తీర్థ శా నములు ప్రక్క లనుదినము జరుగుచుండును. వంధ్యలగు స్త్రీల నిజలధారయొక్క గుణము, దేవస్థానపు మహిమ సంతానవతులుగఁ జేయునని వాడుక గలదు. క్రీ. వె. ౧౮౩౨ లో దేవళము మరమ్మతుచేయింపఁబడి యాత్రికులకు వసతి గృహములు మొదలగునవి నిర్మింపఁ బడినవి. కుంభకోణపు శంకరాచార్యస్వామివారు దీనికి కుంభాభిషేకాదివిధుల నెఱవేర్చిరఁట. రెలునుండి మంచిబాట కలదు. బండు దొరకెడిని.

నగహరిగోత్రము—సంస్కృతి ఉపగణము చూడుఁడు.

నగోద్భేదము (తీర్థము) — సరస్వతీ నది హిమాలయ, శివాలిక్పర్వతము) లందు ప్లక్షవృక్షము మొదట జన్మించి అదృ దక్షిణైశాసము వచ్చి (అంబలాపురముకడ)

ప్రతిష్ఠావతరణ లేక ప్లతుప్రస్నవన యనునామాంతరముగలదియై ఛలౌర్ అసంబద్ధగ్రామముకడ భూమిలోనికిం దిగిపోయి అంతర్వాహినియై కొంతిదవ్వునంగల చమసోద్భేదము, నగోద్భేదము, శిరోద్భేదము ననుమూండుతావులందు తిరుగ జనించి ముందునకు నడుచును. ఈ మూండును తీర్థములై యున్నవి.

నచ సర్వత్ర తుల్యత్వం స్యాత్ప్రయోజక కర్తణా మితి న్యాయము— అన్యులను కార్య మొనర్ప ప్రేరేపించుకార్యము లందు అన్నిటికిని సమానధర్మ ముండినను నుండ వచ్చును. లేకున్న లేకపో వచ్చునని భావము.

నడకవలన కాలిజోడరుగుట, నేల నడిచిన పాదము లట్లరుగకుండుట— కాలిజోడు చర్మము, రబ్బరు, అట్టలు, కట్ట, లోహము మొదలగు నిర్జీవపదార్థములతో చేయంబడినది గాన దానియందు వృద్ధి నందుచుండు జీవశక్తి యుండంజాలదు. అవి Friction రాపిడివలన అరుగక తప్పదు. పాదము లట్టివిగావుగాన ఒకవేళ నడకయం దించుకయరిగినను, విశ్రాంతియం దది పెరిగి భర్తీయగుంగాని కాలిజోడు అరిగిన దట్లే యుండిపోవునటుల ఉండదు. నడుచుతటి కాలి కంటవలసిన దుష్పదార్థములు, కాలిజోడున కంటుంగాని కాలి కంటవు గాన, నది పాదములను రక్షించు పాదరక్షగా జెప్పంబడుచున్నది.

నడకుదిటి రామన్నకవి— ఆంధ్రకవులలో నాథునికులందు పరిగణింపంబడినవాడు. ఆర్వేల నియోగిబ్రాహ్మణుడు. ఆపస్తంబ సూత్రము కౌశికసగోత్రము. తండ్రిపేరు లక్ష్మీనరసింహామను నామాంతరముగల బుచ్చనామాత్యుడు. ద్వారకాతిరుపతి గ్రామకరణము. శివభక్తుడు.

ఈతడు పాల్కురికి సోమనాథుని ద్విపద ప్రభులింగలీలను పద్యకావ్యముగ రచించెను. హరిమీడేస్తవము నాంధ్రపద్యములుగ నొనర్చెను. శంకరమతానుసారముగ నాత్మానాత్మవివేకచూడామణిని "వివేకచూడామణి" యనుపేరున పద్యకావ్యముగ నొనర్చెను.

నడి—నడి యనిన తాటిమట్ట (కాడ) లోనున్న తాటినారకుం బైనున్న పొర (పెంకు) కు తాటినడి యని యందురు. దీని బహువచనము నడులు, నళ్ళు అని తఱచు వాడుచుందురు. గంపకు నళ్లుతీయించుట యన నిట్టిపొరతో మూసియు, బిగించియు భద్రపఱచుట యని భావము. నడి యనిన మధ్యభాగమునకును అర్థము కలదని చెప్పంబడినది.

నడుచుట, ఎక్కుట, దిగుట- నడక యొక్క వ్యవహారముం జక్కంగం బరిశీలించితిమేని త్రివిధములుగం జెప్పవలసియుండును. సమతలమున నడుచుటయందు, ఒక్కొక్క కాలి నెత్తి ముందుగ నిడుటయందు, వాతావరణమందలి గాలి నెదుర్కొనుట, అ ట్లెదుర్కొనుట యందు తనశరీరపు కాలిబరువును (దాని నెత్తుటతో) భరించుట, యను రెండు ప్రధానకార్యములు జరుగుం గాన ఇది కొంత కష్టముగ నున్నను పైకెక్కునడకతో పోల్చినచో సులకరమే యనిపించెడిని. పైకెక్కునడకయందు వాతావరణపుగాలి నెదుర్కొనుట యటుండ దానికిం దోడు మనశరీరభాగమందలి బరువులో ఒక కాలు భరించునంతటి భారమును పైకెత్తుట అనంగా నిజమగు అవయవబలమును వ్యయపఱచుచు భరించుచు (Muscular effort) పని చేయును. గాన నిది సమతలమున నడుచుటతో పోల్చిచూచిన శ్రమకరమై యుండెడిని. ఇందు భూమియొక్క గ్రావిటేషన్ఫుల్ ఆకర్షణ నెదురించుచు, ఈపనిం జేయుచుండు మని మనసునం

దుంచుకొనవలసియుండును. పరిశీలనలనుండిసమతలగమనమునకన్న నెక్కుట ఇరువదిరెట్లధిక శ్రమకర మని లెక్కింపంబడి యున్నది. ఎక్కుటకు గ్రావిటేషన్ పుల్ కన్న నధికబలముగల శక్తినుపయోగింపఁ బడవలసియుండెననియెఱుంగునది. దిగుటయందు గ్రావిటేషనుశక్తి సహాయపడుచుండుం గాన శరీరబలము (Sheer muscular force) కొంతతక్కువగా వ్యయమగుచుండెడిని. అనఁగా క్రిందకు పడిపోకుండుటకు వలయు శరీరబలము నుపయోగపఱుచుచుండ వలసియుండునని భావము. పైకెక్కుటకు క్రిందికి దిగుటకుఁ గల భేదము ఒక బరువును పైకెత్తుట క్రిందికి దింపుటలతో కొంతవఱకు పోల్పందగియుండుం గాని లెక్కించుటకు పనికిరాదు. ఏలయన ఎత్తుటయందు గ్రావిటేషనుపుల్‌న కెదురు పనిచేయుటయు, తనశరీరబలమును కాలు మోయుదగినంతగా భరించుటయు, దించుటయందు గ్రావిటేషనుతో ననుకూలించుపని చేయుటయు, తన శరీరబలమును కాలు మోయదగినంతగా భరించుటయు, సంభవించుచుండును. ఇందా బరువును క్రిందికి ద్రోసివేయు పనితో పోల్చుట కేవల మసమంజసము. దానిని త్రోసివేయుటయే పనిగాని క్రిందపడుటయందు కేవలము దానిపనియే గాని మన ప్రయాస మేమియు నుండదు.

నడుచుచుచేతులూపులక్షణము— విద్వాంసు లీవిషయమును చాల పరిశీలించి చతుష్పాదజంతువులు నడుచుతఱి వెనుకకాళ్లతోపాటు ముందుకాళ్లను గూడ నుపయోగించుచుఁ గదలుచుఱీతిని (తొల్లింటికాలపు) మనుష్యుల పూర్వులును బహుశః రెండుకాళ్లతోపాటు రెండుచేతులు కూడ నేల నాని నడుచుచుండిరను నడుచుచుండి రేమో యనియు, లేకుండిన నైసర్గికముగ కాళ్లతో నడుచుచుండుతఱి చేతు లూపుట లక్షణముగ గల్గియుండి రేమో యనియు తలంచుచున్నారు.

నేఁటికిని ప్రయత్నపూర్వకముగ చేతులూపుకొనుచు నడుచుట అనాగరికముగ నెంచి మానుకొన జాగ్రత్తంగొనినవారికి దప్ప సర్వసాధారణముగ ఏమఱుపాటున నడుచుతఱి చేతులు కొంచెముగనో ఎక్కువగనో ఊఁగకపోవు. ఇది స్వభావశిల్పిలక్షణ మని తేలుచున్నది. ఇంకనువిమర్శకదృష్టితోఁబరిశీలించినచో పైనుండి క్రిందికి వేలాడుచుండు చేతులు (శరీరమంతేయుంగదలుచు ముందునకు నడుచుకతన) ఊఁగుట. అందునను నడకతో పాటే ముందునుండి వెనుకకు, వెనుకనుండి ముందునకు (ఇది కొంతప్రయత్నపూర్వకము) ఊఁగించుచు నడచుట నాగరికపూర్వాచారసంబంధ ముండ నక్కఱలేదని స్ఫురింపకపోదు.

నడుచుతఱిచేతులనూపు నలవాటు. ఇది అనాదిగ నభ్యాసపూర్వముగ నున్నది. నడుచునప్పుడు అడుగులు ముందునకు నడుచుతఱి ఇరుదెసలం జేతులు ముందునకు వెనుకకు ఆడుచుంట అడుగులవిన్యాసముతో అనుబంధముగనే యుండును. ఇది నడుచుటకు సౌఖ్యప్రదముగ నుండునని తలఁపఁబడుచున్నది. ఇట్లుగానిచో ప్రక్కలందు నిలుపంబడిన శరీరమునందు వ్రేలాడుచేతులు కదలక నిలువున బిగిసియుండు నేని నడక కష్టముగ నుండును. పరిశీలించిన నీయభ్యాసము పశువులు మొదలగు జంతువులందుఁగూడ నాల్గుకాళ్ల నడకయం దున్నదనియు, బహుశః ఆనాల్గుకాళ్లనడకనుండియే ప్రారంభింపంబడి మనుష్యులం దీరూపముననున్నదేమోయని స్ఫురించెడిని. ఈయభ్యాస మింకను చింపెంజీ యనంబడు కోఁతులయందుఁ గూడ నిట్లే యుండుట గాననయ్యెడిని. దీనిని నైసర్గికముగ నేర్పడిన అలవాటుగ పెక్కండ్రు

పరిశీలకులు తలంచుచున్నారు.

నడుమంత్రపుసిరి నరముపై పుండు వంటిది— ఆంధ్రలోకోక్తి.

నడ్వాల—చక్షుర్మనువు భార్య. కుమారుడు ఉల్ముకుడు.

నతవాటి సీమ—దీని సరిహద్దులు తెలియమి నిప్పటి నిజాము రాజ్యమున మధిరె తహశ్శీలు ప్రాంతము తొల్లింట ఆపేరం బరగె నని పోల్చుచున్నారు. ఈనతవాటి దెచ్చటనున్నదియు తెలియరాదు గాని వేర్వేఱుకాలముల వేర్వేఱు ప్రధానస్థానములున్నట్లు తెలిసెడిని. దోరపరాజు చిమ్మాంబల సుతుండు పోతరాజు దీనిం బాలించు తఱి గుడిమెట్టలోని సిద్ధేశ్వరాలయమున వేయించిన శిలాశాసనమున,

శ్లో॥ "శ్రీకృష్ణవేణ్యాస్తటభూమిభాగే
శ్రీపోతభూపో గుడిమెట్టనామ్ని
సిద్ధేశ్వరాఖ్యం శివ మాదిదేవమ్
సంస్థాపయామాస పురీ స్వకీయే."

అనియుంట చాగిపోతరాజు కాలమున గుడిమెట్టయు (ఇది ఇప్పటి కృష్ణా జిల్లా నందిగామ తాలూకాలో నున్నది). ఆతనితండ్రి దోరపరాజునాడును (ఈతండు, పాలేటినుండి నీటి కాల్వం ద్రవ్వించినవాడు), ఆతని తండ్రి రెండవ పోతరాజునాడును, ఆయన తండ్రి దోరభూపతి పాలనమునను (రెండవవాడు) (ఈయనకు చాగినా జని వాడుక గలదు), ఆయనతండ్రి (పలనాటి యుద్ధమున వీరస్వర్గము నందిన సాగి పోతిరాజును, ఆయనతండ్రి ముప్పరాజు పాలనమునను గుడిమెట్టయే రాజధానిగ నుండెడిది.

చాళుక్యుల పాలనమున నేతవాటి విషయమను పేరం బరగుచు తూర్పున (ఏలూరునకడనున్న) దెందులూరు వరకు వ్యాపించియుండెనని చెప్పంబడినది. త్రిలింగ కాకతీయ సామ్రాజ్యమున చేరినతఱి మదపల్లె దుర్గము ప్రధానస్థానమై యుండెను.

నత్తగుల్లలన్నీ ఒకరేవునకు, ముత్తెపుచిప్పలన్నీ ఒకరేవునకు జేరును— ఆంధ్రలోకోక్తి.

నత్తగుల్లలు— ఇవి సముద్రపు వగు నేని పెద్దవిగా నుండును. ధ్వనులను పోగుచేసి (చేర్చి) గట్టిగ వినబడంజేయుశక్తి వీటియందుం గలదని ఇటీవల కనుగొనంబడినది. ఫిడేలుకడుపున నిరుదెసల నుండు రంధ్రములుచేయు పనివంటి పనినే నత్తగుల్లలు చేయునంట. గాన నిది Resonator గా చెప్పుచున్నారు. (రిసోనేటరు చూడుండు). చెవులకుం జుట్టుపట్ల నడుచుబీద ధ్వనుల నిది యాకర్షించి గట్టిగ వినంబడంజేయు నంట. దాని సాహాయ్యమే లేకుండిన నాధ్వనులు మన చెవులకు వినిపింపనే వినిపింప వంట.

ఇటీవల అమెరికా సంయుక్తరాష్ట్రములందు Sound proof room లు నిర్మింపం బడినవని విందుము. అందుండువారికి బాహ్యప్రపంచమందలి ధ్వను లెవ్వియు వినిపింపక తమగుండెలు కొట్టుకొనుట మొదలగు స్వశరీరసంబంధపు నాదులు మాత్రము వినిపించుచుండునంట. అట్టి తఱి నీనత్తగుల్లలు వాడి చూచిరంటకాని ఎట్టి ధ్వనులును వినిపింపనేలేదంట. దీనినుండి ఇది ధ్వనులనాకర్షించుం గాని, కల్పింప లేక కల్గించునది కాదని తేలుచున్నది. చెవులకు వినిపింపని తక్కువధ్వనులను వినిపించునట్లు దర్పితముగాం జేయునని తేలినది.

నదములు (ఐదు)—సింధునదియందు కలియు నైదు నదములు ప్రవహించు దేశమునకు పాంచాల మనిపేరు.

౧ శతద్రు—శెట్లజి అనుచున్నారు.

౨ విపాశ—బియాస్ అనుచున్నారు.

3 ఐరావతి-రావి (రవి) అనఁబడుచున్నది.

౪. అశక్ని, లేక చంద్రభాగ-దీని నిప్పుడు చీనాబ్ అనెదరు.

౫ వితస్థ-దీని నిప్పుడు జీలమ్ అనుచున్నారు.

ఇవి యన్నియు సింధునదియందు జేరెడిని. దీనింగూర్చి అగ్నిపురాణమున ౧౧౯ ప్రకరణమున వివరింపఁబడినది.

నదీజన్మస్థానము (సోర్సు)-Source of River - నదీజన్మస్థానము. (River చూ. Water Shed చూడుఁడు.)

నదీజలము లేటఁ గొని వచ్చు ఒండుమట్టి

—కొందఱు గొప్పపరిశీలనల నల్పి మిసిసిప్పి-మిసోర్నైనది యేటేట ౪౦౦ మిలియను టన్నుల ఒండును సముద్రమునకుం జేర్చుచుండు ననియు,చీనా దేశమునందలి యెల్లో రివర్ (నది) యేటేట ౮౦౦ మిలియనుటన్నుల ఒండును సముద్రములోనికిం జేర్చుచున్న దనియు అంచనా వేసిరి.

పెక్కండ్రు పండితులు ఏటేట ఒకగొప్ప పర్వతముం జేయఁదగిన ఒండుమట్టి ఏటేట సముద్రమునకు నదులగుండా చేరుచున్నదని వచించియున్నారు. ఆంగ్లభూగోళశాస్త్రవిదులు ఇంచుమించు ఈజిప్టుదేశపు లంకభూములన్నియు (Delta lands under cultivation) నైలు నదియొక్క ఒండుమట్టినుండియే ఆదిని ఏర్పడె ననియు, నెదర్లాండుదేశ మంతయు రైనునది గడఁగించి తనజలములగుండ తెచ్చి పెంచిన లంకయే యనియు వచించిరి.

నదీనాం సాగరో గతి రితి న్యాయము

వర్షాకాలమునవిపరీతముగను,తక్కినకాలములం దొకరీతి నెడ తెరిపి లేకుండను ప్రవహించుచుండు నదీజలములను సముద్రమే భరింపవలె ననియు, అదే గతి యనియు భావము.

నదీపుష్కరము

— పుష్కరములుగల నదులు పండ్రెండు. అవి ౧ గంగానది, ౨ నర్మదానది, 3 సరస్వతీనది, ౪యమునానది,౫ గౌతమీనది, ౬ కృష్ణానది, ౭ కావేరీనది, ౮ భీమానది, ౯ రథ్యానది, ౧౦ భద్రానది, ౧౧ సింధునది, ౧౨ ప్రాణహితానది. బృహస్పతి మేషాదిరాసులందు సంచరించుతఱి ఈనదులకు పుష్కరము కల్గును. అనఁగా మేషరాశియందు ప్రవేశించినదాదిగ పండ్రెండుదినములు గంగా పుష్కరము, వృషభరాసియందు ప్రవేశించిన దాదిగా పండ్రెండుదినములు నర్మదాపుష్కరము మొదలగునవి. అ పురాణమున తీర్థరాజును శ్రీనాధినాథుం డగు పుష్కరుండును త్రింశత్కోటిదేవతలు, ఋషులు, మూఁడుకోట్ల యేఁబదిలక్షల తీర్థములును సము నదీనదసాగరపుణ్యస్థలు లన్నియు నందుండు ననియు మహాఫలప్రదకాల మనియుఁ జెప్పఁబడినది. (పుష్కర సాన్ను (ఇప్పటి పుఖార్) చూడుఁడు.)

నదీప్రవాహజలముయొక్క గమన వేగము

—(Velocity) నదులయందలి జలములు ప్రవహించుచుండునవి గాని నిలిచియుండునవి కావని యెల్ల రెఱింగినదే. ప్రవాహము నందు కొద్దిగనో గొప్పగనో వేగ ముండును. నదీప్రవాహమునందలి జలముల కదలిక నది యందు దొకేరీతి నుండు నని పెక్కండ్రు తలంచుచుందురు. ఇది సరికాదు.

ఈవేగము భూమియొక్క యేటవాలుస్థితిపై నాధారపడి యుండుట సర్వసాధారణపద్ధతి గాన అట్లు తోఁచెడిని. గాని ప్రవాహజలము లందలి లోఁతును ప్రవాహము తిరుగు వంకలును ప్రవాహమునం దడ్డముగ నుండి అటంకము గలించు గండశిలలు మొదలగునవియును ఇంక ప్రవాహములో నడుచుచుండు సర్వపదార్థములే గాక ప్రవాహజలములందలి సరఁ

పుద్గల పదార్థములును, ప్రవాహ వేగమున కాటంకములై యుండుచుండును.

ఈసందర్భమున మనస్సునందుంచుకొనఁ దగినసంగతి మఱియొకటి కలదు. జలము కలిసియుండిన ఒకేపదార్థము కాదు. నీటియావిరిం బోలిన అణుమాత్ర పుద్గలపదార్థము లనేకములు ఒకటినొకటి హత్తుకొని అన్నియుం గలిసి ఏకమైనట్లే యగపడుచుండును. పూర్వమునందు ఎదుర్కొనిన ప్రతిబంధకమును అని యెదుర్కొని యాటంకము గల్గింప గల్గినంతవఱకు కొన్ని పుద్గముల కాటంకము గల్పించి ప్రవాహవేగము నాప్రాంతములందు తగ్గింప నోపెడిని. కాని, యాపి ప్రవాహమును ఆపఁజాలవు. ఇంకను ప్రవాహముయొక్క దిగువ (అడుగు) భాగమునందలి వేగమునుచాల యాటంకములపరిస్థితి ననుసరించి యుండును. ఒకవేళ అడుగున కల్గిన భాగపుజలములవేగము నెదుర్కొనఁ జాలదు.

ప్రవాహమునందలి జలము లవణమగునంతటి కదలుటయుండు నొక్కొచుంగూడఁ జెప్పుచుండుట కలదని పండితులు అనుచున్నారు. ఈ సంగతి ప్రవాహము ప్రక్కయంచులకు రాసికొనిపోవు తటీస్థమగిన తావులందు స్పష్టముగఁ గాన నయ్యెడిని.

ఈ సందర్భముల నెఱింగిన నదియందలి ప్రవాహజలము ఒకే కేంద్రమున నొకే వేగముతో నడుచునది కాదనియు, వేర్వేరు పరిస్థితులం బట్టి వేర్వేరు తావులందు వేర్వేరు వేగములతో ప్రవహించుచుండు ననియు తేలఁగలదు. అందు ముఖ్యముగ నీటియడుగున మందమగు చలనమును, ఉపరిభాగమున కొంతత్వరితగమనమును, ఇంకను ప్రక్కలందు కొంత మందగమనమును ప్రవాహమునడుమ (మధ్యగా) ఉపరిభాగమున త్వరితగమనమును ఉండునని చెప్పవలసియుండును. విపరీత పరిస్థితిగల తావులందు ఈపద్ధతి తాత్కాలికపు మార్పు నందుచుండుటయుం గలదు.

నదీముఖస్థానము— (Mouth of the River) నదియొక్కముఖస్థానము. (River చూడుఁడు.)

నదీసముద్ర న్యాయము — నదీజలములు సముద్రజలములు ఎట్లు వేఱో అట్లే జీవేశ్వరులకు భేదముకలదని ద్వైతసిద్ధాంతమునను, నదీజలములు సముద్రజలములలో నెట్లు కలసిపోవునో అట్లే జీవేశ్వరులు కలిసిపోవుదు రని (ఐక్యమైపోవుదు రని) అద్వైతసిద్ధాంతమునను ఈ న్యాయము వాడఁబడినది. ఇట్లే పుంవిషయ న్యాయము. (పురుషుండును, ఆతఁడనుభవించు విషయానుభవములును వేఱని భావము.)

నదులు (Rivers)—పర్వతప్రాంతముల గురిసిన వర్షజలంబులను, పర్వతములపైగప్పఁబడి నిరంతరముండుమంచు ఎండలకుగరఁగుచు పెరుఁగుచుండు జలంబులను క్రిందిభాగమున ప్రవహింపఁజేసి కడకు సముద్రమునకుం జేర్చు జలమార్గములు నదు లనంబడును.

నది పర్వతములపైఁ గాని వేఱొకసరస్సునందుఁగాని జనించు, లేక ప్రారంభమగు తావునకు Source (ఉత్పత్తి లేక జన్మస్థాన మని) పేరు. ఒకనది వేఱొకనదితోఁగలియుతావునకు Junction (సంగమము) అనిపేరు. నది సముద్రమునం గలియుతావునకు Mouth (సాగరసంగమము) అనిపేరు. నదీజలములు ప్రవహించు నదియందలి పల్లపుమార్గమునకు Bed of the river అనిపేరు. ఆప్రవాహము నందు దిగువ (లేక సముద్రము) వైపు ముఖమిడి నిలిచినచో, కుడివైపుతీరమునకు Right bank of the river అనియు, ఎడమవైపు తీరమునకు Left bank of the river

అనియు పేర్లు. నది ప్రవహించుతఱి విశేషమగు నెత్తునుండి పల్లమునకుపడు జలములకు Water-fall (జలపాతము) అని పేరు. విస్తారపు ఎత్తునుండి దిగువకు పడుటయం దానదీప్రదేశమునకు Cataract అని పేరు. నది ప్రవహించుచో మెరక నుండి పల్లమునకు దొరలుట సంభవించును. అత్వరితగమన ప్రదేశమునకు Rapids అనిపేరు. నదీప్రవాహము వలన విస్తారముగా భూమి కోసివేయంబడి, కడు పల్లమై లోతుగ నరిగిపోయినతావునకు Gorge అనిపేరు. ఇట్టి ప్రదేశమున కమెరికాదేశమునందు Canon (Kanyun) అనెదరు.

ఒక పెద్దనదియందు కలియు చిన్నదని Tributary అని గాని, Affluent అని గాని వాడెదరు. ఏప్రదేశమందలి జలములను నది ప్రవహించుచు గొనిపోవునో ఆప్రదేశమునకు Basin of the river అనిపేరు. ఇట్టి Basins సమీపముగ నుండుతఱి వాట్ల నడుమగనుండు హద్దుప్రదేశములకు Water Shed లేక Water Parting అనిపేరు. సముద్రము భూమిలోనికొకకాల్వవలె కడుదూరముచనినచో దానికి Frith అనిపేరు. అంకొకనది చేరునేని దానికి Estuary అనిపేరు. నగటున రెండుపదములునుగూడ నొకేయర్థమున వాడుదురు. నదీముఖద్వారమున (సముద్రమునం గలియు తావు) నడ్డముగ నేర్పడి సముద్రమునుండి నదిలోని కొడలరాకపోకల కడ్డముగ నుండు నిసుక, బురద కలిసినప్రదేశమునకు Bar లేక Bar of Sand Bank అనిపేరు.

నది సముద్రమునం గలియుతావుల పెక్కుపాయలై చీలిపోయి కలియును. ఆపాయలనడుమనుండు ప్రదేశము సర్వసాధారణముగ కడుసారవంతమైనదిగ నుండెడిని. దానికి Delta of the River అనిపేరు. (గ్రీకుభాషయందు ముక్కోణముగ నుండు Δ త్రికోణాక్షరమొకటి కలదు. దానికి డెల్టా యని పేరు) ఒకనదినుండి చీలిపోయి వేఱొకనదిగ ప్రవహించుదానికి శాఖానది యనిపేరు. సముద్రమునందువలెనే గొప్పనదులందు ప్రవాహమునడుమ ద్వీపములుండును. వాట్లం జుట్టి నది ప్రవహించుచు తిరుగ నిరువెనలశాఖలు కలిసి ప్రవహించుచుండును. నదీప్రవాహము లోకవైపునుండి వేఱొకవైపునకు కొంతదూరమునకు మార్చి చని వెనుకవైపు భూభాగమును పెంచి యతిశయించ జేయునట్లు లేర్పడిన భూప్రదేశము కడుసారవంతము దనరెడిని. దానికి లంక యనిపేరు.

నదులు ప్రవహించు మార్గము

నదులు సర్వసాధారణముగ పర్వతములందుం జనించును. ఆప్రదేశములు సముద్రపు నీటిమట్టముకన్న చాల ఎత్తుగా నుండును. కాన నెత్తునుండి పల్లమునకు ప్రవహించునీ గతిత్వరితగతిని సాగలుచు బలముగల్గి క్రిందికి బర్వెడును. భూమి సర్వసాధారణముగ చదునుగ నుండదు. ఇంకను సర్వత్రపాంతములు నసలే యుండదు. మఱియు కొండ్లు, పల్లములు, మెరకలు, మెత్తని యెట్టిమట్టి ప్రదేశములు, గట్టిప్రదేశములు మొదలగు పలుతెరంగుల భూములగుండా ఆనది ప్రవహింపవలసియుండును. నీరు ప్రవహించుతఱి తనకు సులభమగు మార్గముగనుండు మెత్తని ప్రదేశముల గుండా చనును గాని, వంకరలు తిరుగుటకు వెనుదీయదు. దారియందు గట్టిప్రదేశములు పెద్ద పెద్దగండశిలాతలము లడ్డముగు నేని వాట్లం జుట్టి గాని ప్రక్కకు మరలిగాని పోవును. నీటికి ప్రధానముగునది పల్లపుప్రదేశములకు బర్వెడుటయే. ఎత్తునుండి క్రిందికి ప్రవహించుతఱి వడిగల్గియు (Rapids) ఎత్తునుండి క్రిందికి దుముకుతఱి జలపాతము (Water falls) గను, సమతలమున ప్రవహించుతఱి నెమ్మదిగను (Gentle flow)

ప్రవహించుచు నేగి సముద్రమునన్, వేఱొక పెద్దనదియందో, కలసిపోవును. ఈకారణముల వలన నదులు వీలగునన్ని వంకరలతో (Windings) ప్రవహించెడిని.

నద్దియాజిల్లా— నదియా తొల్లింటి నవద్వీపము. (నవద్వీపము చూడుఁడు. బంగాళా దేశము చూడుఁడు).

నన్నయ భట్టారకుఁడు— భారతకవులలో మొదటివాఁడు. వాగనుశాసనుఁ డను బిరుదము కలవాఁడు కులబ్రాహ్మణుఁడ నని చెప్పుకొనినవాఁడు.అనఁగా చాళుక్యప్రభువులకు కులబ్రాహ్మణుఁడు. మహారాష్ట్రసీమలం ... కుటుంబమునకు కులబ్రాహ్మణుఁడనిన నింటిపురోహితుఁ డనియర్థము కాన ... రాజమహేంద్రవరము రాజధానిగ వేఁగిరాజ్య మేలిన పశ్చిమ చాళుక్యులలోని ప్రభుకుటుంబమునకు పౌరోహిత్యమునకై మహారాష్ట్రదేశమునుండి వారితో వచ్చినవాఁడని తేలుచున్నది. వేదాధ్యయన సంపన్నుఁడు. రాజాస్థానమున విద్వత్కవిముఖ్యు యుండినవాఁడు. సంస్కృ తాంధ్రభాషలయం దక్కాలమున నసమానపాండిత్యముకలవాఁడు. ఆపస్తంబసూత్రుఁడు. ముద్గల గోత్రుఁడు.

భారతము తెనిఁగించుటయం దీతనికి యుణభట్టనువిద్వాంసుఁడు సాహాయ్య మొసఁగెన్ నని చెప్పఁబడినది. ఈతఁడును ఈయనవంటి కులబ్రాహ్మణుఁ డేమో. క్రీ. వె. ౧౦౨౨ ప్రాంతమువాఁడని రా. బ. కందుకూరి వీరేశలింగము పంతులుగారభిప్రాయపడియున్నారు. భారతమునం దీతఁడు తెనిఁగించినవి మూఁడు పర్వములు. అంతలో నీతనికి మతిభ్రంశము కల్గి పిచ్చివాఁడైపోయెను. ఈతఁడు రచించినట్లు చెప్పఁబడు నాంధ్రశబ్దచింతామణి యనంబడు నన్నయభట్టీయ మీతఁడు రచించినది కాదని తేలినది.

నన్నెచోళదేవుఁడు– ఆంధ్రరాజకవులలో నొకఁడు. కావేరీనదీతీరమున "ఒరయూరు" అను పురము రాజధానిగ చోళదేశ మేలిన నృపతి. ఇతఁడు కుమారసంభవమును పద్యకావ్యముగ రచించినవాఁడు. కవిత్వకౌశలాధిక్యమున కవిరాజశిఖామణి యనుబిరుదమును, దిగ్విజయాధిక్యమువలన టెంకణాదిత్యుఁ డనుబిరుదమును కల్గెనని చెప్పఁబడినది. క్రీ. వె. ౯౪౦ సంవత్సరమున పాశ్చాత్యచాళుక్యులతో సంగరమునఁ బోరుచు, రణరంగమున నిహతుఁడై వీరస్వర్గ మలంకరించెను. తండ్రిపేరు చోళపల్లి యనియు, తల్లిపేరు శ్రీపతి యనియుం దెలియుచున్నది. ఈతఁడు రచించిన కుమారసంభవము కాళిదాసుని సంస్కృతకావ్యమును తెనిఁగించుట గాక స్వతంత్రగ్రంథమై యున్నది. నూతన కావ్యసృష్టి కితఁడే ప్రారంభకుఁ డందురు. గణపతిజననము, సతీదహనము, మదనసంహారము, పార్వతీపరిణయము, కుమారోదయము, తారకయుద్ధము, తారకాసురపరాజయము ననునవి దీనియందుఁ గలవు. కావ్యలక్షణములకుం బుట్టినిల్లు. రసవంతము. ఈతఁడు సూర్యవంశ క్షత్రియుఁడు.

నభగుఁడు—మరీచి సూర్యవంశ క్షత్రియుఁడు. తండ్రి వైవస్వతమనువు. పితామహుఁడు వివస్వంతుఁడు (సూర్యుఁడు). సోదరులిక్ష్వాకు మొదలగుపదిమంది. కుమారుఁడు నాభాగుఁడు. పౌత్రుఁడు అంబరీషుఁడు.

నభస్వతి—అంతర్ధానుని రెండవభార్య. కుమారుఁడు హవిర్ధానుఁడు.

నభోంతరాళగోళములు — ఆకాశమున నక్షత్రములవలెఁ గన్పించుగోళము లసంఖ్యాకములని తోఁచినను, ఎస్ట్రోనోమీశాస్త్రవిదులు అన్నిగోళములను లెక్కపెట్టఁదగినవాటిని 7647 కంటె కగపడుచుండునని తెల్పుచున్నారు.

అందు ఎక్కువప్రకాశముతోఁ గన్పింపఁగల First magnitude గోళములు 21 అనియు, Second magnitude గోళములు 52 అనియు, Third magnitude గోళములు 157 అనియు, Fourth magnitude గోళములు 506 అనియు, Fifth magnitude గోళములు 1740 అనియు, Sixth magnitude గోళములు 5171 అనియు, సగటున నిందు నాల్గువేలగోళములు సులభముగ కంటికి కగపడును వనియు, నిందుఁ గొన్ని స్వప్రకాశవంతములగు సూర్యు లనియు, తక్కినవి వాట్లనుండి వెలుతురు నందుచుండు నుపగోళము లనియు లెక్కించియున్నారు.

ఇంక Milkey way యనంబడు Galaxy యందలివియు, Nebulae యందలివియు నగు చిన్న చిన్న గోళములు Astroids మొదలగు వాటిని లెక్కింప శక్యము కాదు.

(ఎస్ట్రానామీ చూ. పానెట్సు చూ. మిల్కీవే చూ. నెబ్యూలై చూ.)

నభోముద్ర—యోగాభ్యాస విధానమున జెప్పఁబడిన వింశతిముద్రిలలో నొకటి.

నాలుకను నోటియందే పైకెత్తి కొండనాల్కవఱకుం జాఁచి, కొండనాల్క నదిమిపట్టి శ్వాసమును నిరోధించుట నభోముద్ర యనంబడును.

ఈయభ్యాసమువలన శరీరమునందలి నీరసము పోయి బలముగల్గు ననిచెప్పఁబడినది.

నమధత్రి గోత్రము—ఆత్రేయ గణము చూడుఁడు.

నమలరాని నారికేళము మ్రింగరాని మిడిగ్రుడ్డు — ఆంధ్రలోకోక్తి. అస్వాధీన మనిభావము.

నమస్కార విషము— ఆయుర్వేద వైద్యశాస్త్రమున హాలాహలవిషమునకు పేరు.

నమినాథుఁడు-జైనతీర్థకరులలో నొకఁడు (తీర్థకరులుచూ.) వీరి చిహ్నము నీలకమలము. ఇక్ష్వాకువంశ క్షత్రియుఁడు. తండ్రిపేరు విజయరథరాజు. తల్లి విపులాదేవి. జన్మస్థానము మిథిలాపురము. పొడవు ౧౫ ధనుస్సులు. సువర్ణచ్ఛాయ. ఆయువు ౧౦వేలు. గణధరసంఖ్య ౧౭ నిర్వాణస్థలము సుమేరు శిఖరము. అంతరాళ కాలము ఐదులక్షల సంవత్సరములు. వీరికాలంబున శ్రీకృష్ణుండు జన్మించెనని జైనగ్రంథము లందుఁ జెప్పఁబడినది.

నమ్మకము— నమ్మకము మనస్సు నావరించియుండునది. అది గాఢమగు తలంపును, బలమగు శక్తియు నైయున్నది. మనస్సునందే యుండి శరీరకార్యములను ప్రోత్సాహపఱచెడిని. శరీరము నన్నులు నిర్బంధించినను మనస్సునందలి నమ్మకమునకు బాధగల్గి చెడకయుండును. శరీరకార్యములు మాత్రము జరుగక పోయెడిని.

లోకమందలి మతములు దైవభక్తిపైనను, నమ్మకముపైనను, నాధారపడినవియే. భార్యాపుత్రాదులపైనుండు అపేక్షకు ప్రతిఫలము నమ్మకమే. స్నేహమునకు మూలకారణము నమ్మకమే. నమ్మకమే లేకుండిన ప్రపంగము లన్నియు నిష్ఫలములే యయ్యెడిని. నమ్మకము నకు విశ్వాసముతో సంబంధము కలదు. నమ్మకము లేనితావులనుండి సౌఖ్యానందములు కలుగఁజాలవు. ఆత్మవిశ్వాసము లేనివారు తమ్ముఁదామే మోసగించుకొనువారని సామెత గలదు. అనఁగా తనయందలి దోషములు తనను దానే నమ్ముకొనరాని హీనతం గల్గించి తనను దానే మోసగించుకొనఁ జేయునని భావము.

నమ్మచెట్టు (గొట్టిగడ్డ)—ఇది యొక గడ్డి జాతి చెట్టు. దీనివేళ్ళు, లేక దుంపను నమ్మదుంప యందురు. దీనిసంస్కృతపు పేరు కశేరూ, స్వల్ప

కందం అనియుం గొందఱనిరి.

ఇది గురుత్వముగనుండి తాపము, పిత్తరక్త దోషముల హరించునని చెప్పఁబడినది. దీనిని గొట్టిగడ్డ యని కొన్నిచోట్ల వాడుదురు.

నయగారా జలపాతము (Niagara falls)—ఇది అమెరికాఖండపు వింతలలో నొకటిగఁ జెప్పఁబడినది. సంయుక్తరాష్ట్రములకును కన్నడా దేశమునకును నడుమనుండు సరస్సులవరుసలోని Erie సరస్సునుండి Ontario సరస్సులోనికి జలములు ప్రవహించుచుండు జలమార్గమునకు నయగారానది యని వాడుచున్నారు. దీనినికొందఱుThunder of waters అనియుం గూడ ననెదరు. ఈ జలప్రవాహము పొడవు ముప్పదియాఱుమైళ్ళున్నది. ఈమాత్రపుదూరములో జలములు మొత్తమున 3౨౬ అడుగులు క్రిందికిం దిగును. ఇందు౧౦౦ అడుగులు ఏడుమైళ్ళదూరము దొరలుటయందు దిగిపోవును.

ప్రసిద్ధజలపాతమగు నయగారాఫాల్సునకుఁ పైఁగా సమీపముననే దొరలుటయందు ఏఁబదియడుగులు దిగును. ఈదొరలుటకు క్రిందుగనే జలపాత ముండుట చాల అపాయకరమగు వేగముంగల్గియుండెడిని. ఇచట కొన్ని ద్వీపములు కలవు. అందు పెద్దది Grand island అనంబడుచున్నది. అది పదిమైళ్ళ పొడవుగల్గియున్నది. దానికందిగువుగ నాల్గుమైళ్ళలో నీసుప్రసిద్ధజలపాతము కలదు.

జలప్రవాహమధ్యమున జలపాతమునందేయొ యొకద్వీపము కలదు. దానిని Goat Island అనెదరు. దానిని కనడా దేశమువైపునHorseshoe falls అనియు, సంయుక్తరాష్ట్రదేశము వైపున American fallsఅనియు,నయగారా జలపాతము రెండుగ నున్నది. అమెరికన్ ఫాల్సు రెండుఫర్లాంగుల వెడల్పనియు,నిందలిజలపాతము ౧౬౪-అడుగుల పతనముకలది యనియు నచటియుద్యోగు లనెదరు. మఱియు దీనిగుండా నడుచుజలము మినిటునకు పదు నేనుకోట్ల Cubic feet of water అని లెక్కించియున్నారు. దాని కవ్వల కనడా దేశతీరము.

దీనికి కుడితట్టున గోటిలాండు ద్వీపమున కవ్వల నమెరికాజలపాతము కలదు. అది వెఱ్ఱి జలపాత మని తోఁచెడిని. అందు జలప్రవాహము జలపాతమున కెగువను శిలాతలములించుక తలలుపైకెత్తిచూచుచున్నట్లుగాన్పించుచుండును జలపాతముపైగానుండు నేటవాలునకే తొందరం గల్గించుచుండ, జలపాతమునను్న గండశిలలు నంకరటంకరములుగ నంచులం దీర్చియుండ, వాన్పై నొరలుచు క్రిందికిం బడి అటఁగల యగాధమునుండి నీటియావిరి వలె పైకెగురు జలములను కోఁతకోయని వజ్రములు జొత్తాఖలనుండి జలములు పైకెగురుచందమున నలు దెసలందును జలములును గల్గి గొప్పయురుములం బోలినట్టిని గలిపినధ్వని గను సర్పుచు నొకవిరుసలేక వఱ్ఱిగ క్రిందికి జాఱిపడుచుండు జలపాతము నకు అమెరికన్ ఫాల్సు అనిపేరు. వీటియందప్పుడప్పుడు రెం డింద్రధనుస్సు లగపడుచు నిజ విచిత్రవర్ణములచే విభ్రాంతిఁ గొల్పుచుండెడిని.

అమెరికా ఫాల్సుకంటె హార్సుషూ ఫాల్సు రెండింతలు పెద్దదిగఁ గన్పించుచుండును. అమెరికన్ ఫాల్సు ౧౬౪ అడుగులు క్రిందికి పడునని చెప్పుదురు. దీనిగుండా రెండవదానికంటె పది రెట్లుజల మధికము ప్రవహించుచుండునని అచటి వా రనెదరు. ఎడమతట్టున మూఁడు ద్వీపము లొకపాటివి దగ్గఱగనే యున్నవి. వాటికి Sister Islands అని పేరు. వాట్ల నొకటి కొకటి గల్పుచు కఱ్ఱవంతెనలు కట్టఁబడినవి. వాటిపైనుండి చూచిన జలపాతము దివ్యదర్శన మోయనునట్లు బాగుగఁ గన్పించెడిని. ఇదియే

గాక ఎగువదొరలు నేటవాలును చక్కఁగ గన్పించును. కాని రెండుజలపాతములం జక్కఁగఁ జూచుటకు వేర్వేఱుతావు లేర్పఱుపఁబడి యున్నవి.

జలపాతములకుం దిగువ నదీప్రవాహము అమెరికాఫాల్సు వైపునకుం జేరుకొని అనతిదూరముననే సన్నగిలి ఎక్కువ అపాయకరమగు నొడుదుడుకుగఁ జనియెడిని. ఇచట నొక్కొక్కతఱి నీరు ఇరువదిముప్పది యడుగులపై కెగురుటయుం గలదు. పదిమైళ్ల దూరమున శాంతింజెంది నెమ్మదిగ ఒంటారియోసరస్సునఁ గలిసిపోవును.

చలికాలమున జలపాతము ఘనీభవించి మంచుగ మారి అద్దపుగాజుకాడలవలె తళతళ మెఱయుచుఁ జూడ నతిమనోహరమై యుండును. సూర్యకిరణములు గాని పండువెన్నెలరాత్రులందు చంద్రకిరణములు గాని ప్రసరించినగాని తళతళ మెఱయుచు వింతవింతరంగులమయమై గట్టిపడిపోయిన జలపాతముఁ జూచిన మఱపురాని వింతయాకారములం బ్రదర్శించును.

నయుద్గిరిశృంగమారుహ్య గృహ్యాతే తద ప్రత్యక్ష మితి న్యాయము— పర్వత శిఖరమున కెక్కిన కారణమున ఒకనికి గోచరము కాఁగలవస్తువు గోచరింపకపోదని భావము.

నయనిదేవీక్షేత్రము (నైనైటాల్)— తొల్లింటిపేరు త్రిఋషిక్షేత్రము. ఇట తొల్లింటికాలమున ముగ్గురు మహర్షులయాశ్రమము లుంటచే నాపేరుండె నఁట. ఇట నయనాదేవిశక్తిపీఠ ముండుటయు, అట గొప్ప సరస్సుండుటయు నయనీతాలమని వాడుక బలమై అసలుపేరడుగంటెనఁట. ఇప్పుడు నైనైటాల్ అనుచున్నారు. నయనాదేవీ దేవస్థానము సరస్సు తీరముననే కలదు. స్కాందపురాణమున త్రిఋషిక్షేత్రమను పేరే వాడఁబడినది.

నైనైటాల్ సమశీతోష్ణప్రదేశముగ నిప్పటి సంయుక్తరాష్ట్రములందుఁ జేరియున్న పురము. హిమాలయముపై నున్నది.

నయాపగోత్రము— వశిష్ఠగణము చూ.

నరకకుండములు—ఇవి షడశీతి (ఎనుబది యాఱు) కలవని శ్రుతిస్మృతులందుఁ గానవచ్చెడిని. ఇవి భయంకరములు, ఘోరములు, కుత్సితములుగనై, పాపాత్ములకు నరకానుభవశిక్షకు నేర్పఱుపఁబడినటులఁ జెప్పఁబడినది. బ్రహ్మవైవర్తపురాణము, ప్రకృతిఖండమున ౨౭-౨౯ అధ్యాయములందు దీనివివరణము గానవచ్చెడిని. వీనిని నరకకూపము లనియుఁ జెప్పుట కలదు.

౧ వహ్నికుండము- పశుపక్ష్యములు పల్లు నారిని, బంధుపీడ మొనర్చువారు దీనిపాలగుదురు.

౨ తప్తకుండము—అతిథి, అభ్యాగతుల నాదరింపనివారికి.

౩ క్షారకుండము- నిషిద్ధదినముల వస్త్రస్నానము మొనర్చువారికి.

౪ పూయకుండము—బ్రహ్మస్వత్తి నపహరించు

౫ మూత్రకుండము- మూత్రాపరాధులకు.

౬ శ్లేష్మకుండము- ఏకాకిగ భుజించువానికి.

౭ గరకుండము- పితృ, మాతృ, భార్యా దేశికులం బోషింపనివారికి.

౮ దూషికాకుండము—అతిథిని క్రూరదృష్టిచేఁ జూచువారికి.

౯ వసాకుండము- అనృతసాక్ష్య దాన మొనర్చువారికి.

౧౦ శుక్రకుండము—పరస్త్రీలపై ననురాగము గలవారికి. పరపురుషులపై ననురక్తిగలవారికి.

౧౧ అసృక్కుండము- గర్వముచే బ్రహరించువారికి.

౧౨ అశ్రుకుండము- భక్తుల నపహసించు వారికి.

౧౩ గాత్రమలకుండము- చిత్తశుద్ధి లేని ఖలులకు.

౧౪ కర్ణవిట్కుండము- బధిరుల నపహసించువారికి.

౧౫ మజ్జకుండము-స్వభోజనమునకై ప్రాణిహింస చేయువారికి.

౧౬ మాంసకుండము- కన్యావిక్రేతలకు.

౧౭ నఖకుండము- } శ్రాద్ధాదులందు నియమము లేనివారికి.
౧౮ లోమకుండము-

౧౯ కేశకుండము- వర్ణసంకరులతో కలిసిన మన్నుతో చేయబడిన శివలింగార్చన మొనర్చువారికి.

౨౦ అసికుండము- విష్ణుపాదమున పిండదాన మొసగనివారికి.

౨౧ తామ్రకుండము- గురుపత్నీగమన మొనర్చిన పాతకులకు.

౨౨ లోహకుండము- ఋతుస్నాత చేసిన అన్నము తినువారికి.

౨౩ తీక్ష్ణకంటకకుండము-భర్తలనుపహాస వాక్యములాడు స్త్రీలకు.

౨౪ విషకుండము- విషముచే ప్రాణహాని యొనర్చువారికి.

౨౫ ధర్మకుండము- దేవద్రవ్యాపహారులకు.

౨౬ తప్తసురాకుండము- శూద్రాన్న భుక్కులకు.

౨౭ ప్రతప్తతైలకుండము- కఱ్ఱతో పశువులం బాదువారికి.

౨౮ కుంతకుండము- వడిసెలతో పిట్టలం వారికి.

౨౯ కృమికుండము- మత్స్యమాంసములను పరమేశ్వరునకు నివేదించువారికి.

౩౦ పూయకుండము- శూద్రయాజులకు, శవదాహకులకు.

౩౧ సర్పకుండము- కృష్ణపాదలాంఛనము పడగపైగలఉత్తమశేషువును జంపినపాపులకు.

౩౨ మశకకుండము- విధిని పాటింపక క్షుద్ర జంతువులను బరిమార్చువారికి.

౩౩ దంశకుండము- విధిని పాటింపని జీవహంతకులకు.

౩౪ గరళకుండము- తేనెటీగలంజంపి తేనె గైకొనువారికి.

౩౫ వజ్రదంష్ట్రకుండము- నిరపరాధులను దండించువారికి.

౩౬ వృశ్చికకుండము- ధనమునకై ప్రజలను బీడించుభూపతికి.

౩౭ శరకుండము- } పర్వీడువారిని శస్త్రముతో వెఱపించు భక్తిహీనునకు
౩౮ శూలకుండము-
౩౯ ఖడ్గకుండము-

౪౦ గోలకుండము- అల్పదోషి కధికశిక్ష విధించు ప్రభువునకు.

౪౧ నక్రకుండము- జలజంతువుల నెగురం జేసి చంపువారికి.

౪౨ కాకకుండము-కామాతురుడై స్త్రీలం బరశీలించువారికి.

౪౩ సంచాలకుండము-స్వర్ణస్తేయ పాతకులకు.

౪౪ వాజకుండము- తామ్రలోహతస్కరులకు.

౪౫ వజ్రకుండము- దేవబ్రాహ్మణద్రవ్యముల నపహరించువారలకు.

౪౬ తప్తపాషాణకుండము- దేవబ్రాహ్మణ గోవత్సధనాపహారులకు.

౪౭ తీక్ష్ణపాషాణకుండము-దేవునియొక్కయు ద్విజులయొక్కయు నిత్తడి కంచు పాత్రల నపహరించువారి!

౪౮ లాలాకుండము- వేశ్యాన్నభోజికి, వేశ్యావృత్తిజీవికి.

౪౯ మషీకుండము - మ్లేచ్ఛాన్నభోజి సేవకులకు.

౫౦ చూర్ణకుండము-వృక్షఫలాదుల నపహరించువారికి.

౫౧ చక్రకుండము-ద్రవ్యాపహారులకు.

౫౨ వక్రకుండము-వక్రాచరణము గల్గినవారికి.

౫౩ కూర్మకుండము-తాఁబేలును దినువారికి.

౫౪ జ్వాలాకుండము } నెయ్యినూనె లపహరించువారలకు.
౫౫ భస్మకుండము }

౫౬ దండకుండము-భూమి, సుగంధద్రవ్యములు, తైలములు హరించువారలకు.

౫౭ తప్తసూర్మికుండము-పరభూముల హరించువారలకు.

౫౮ అసిపత్రకుండము - వాఁడిగోఁ[illegible] గాండ్రకు.

౫౯ క్షురధారాకుండము-ఇండ్లుగాల్చువారికి

౬౦ సూచీముఖకుండము - వేదనిందకులకు, పరనిందకులకు.

౬౧ గోధాముఖకుండము-శిస్నవుదొంగలకు

౬౨ నక్రముఖకుండము-ద్రవ్యచోరులకు.

౬౩ గజదంశకుండము-గజ, తురగ, [illegible] చోరులకు.

౬౪ గోముఖకుండము- పశువుల జలములఁ ద్రాగనీయక నిరోధించువారికి.

౬౫ కుంభీపాకకుండము- గోవులు, స్త్రీలు, భిక్షుకులు, పసిపిల్లలు వీరిపట్ల అగమ్యాగాములకును, దుర్దానపరిగ్రాహులకును, గ్రామపురోహితులకు, పూజారులకు (దేవలకులు) క్రూరకర్ములకు (చండాలురు).

౬౬ కాలసూత్రకుండము-వేశ్యాలంపటుఁడై దానియన్నముం దినువానికి.

౬౭ అవటోదకకుండము- కులటాదుల లంపటులకు.

౬౮ అరుంతుదకుండము- గ్రహణకాలముల భుజించువారికి.

౬౯ పాంశుభోజకుండము- ఒకరికిం బ్రధాన మొసర్చిన, శిష్య నన్యులకు దాన మొసర్చు హీనునకు.

౭౦ పాశవేష్టకుండము- దత్తాపహారులకు.

౭౧ శూలప్రోతకుండము- భక్తిలేని పూజ సల్పువారికి.

౭౨ ప్రకంపనకుండము- అన్యుల నెఱపించువారికి.

౭౩ ఉల్కాముఖకుండము- తనయజమానిని కూర్చి తత్తోఁ పరుసవాక్యము లాడువారికి.

౭౪ అంధకూపకుండము- హీనకులజునింగూడిన ఉగ్రకులజలకు.

౭౫ వేధనకుండము- పంచపురుషసంభోగమానలగు వేశ్యలకు.

౭౬ దండతాడనకుండము- సప్తాష్ట (౭ ౮) పుంగమన యగు పతింతువులకు(వ్యభిచారిణిండ్లకు).

౭౭ జాలబద్ధకుండము-అష్టాధిక పుంగమనలగు మహావేశ్యలకు.

౭౮ దేహచూర్ణకుండము-పుంద్వయగమనలగు కులటలకు.

౭౯ దలమనకుండము-చతుఃపుంగమనయగు స్వైరిణికిని జారిణికిని.

౮౦ శోషణకుండము-త్రిపుంగమనజారిణికి.

౮౧ కషకుండము- సవర్ణపరదారగాములకు

౮౨ సూర్పకుండము - ఉత్తమజాతిస్త్రీతో వ్యభిచరించు నధమజాతివారికి.

౮౩ జ్వాలాముఖకుండము - ప్రమాణము లొనర్చి తప్పినవారికి, అబద్ధపు శపథము లొనర్చినవారికి, మిత్రద్రోహులకు, విశ్వాసఘాతుకులకు, అబద్ధపుసాక్ష్యము పల్కినవారికి.

౮౪ జిహ్మకుండము - అనాస్తికులై నిత్య

కర్మల నిరసించు మందోపహాసులకు.

౧౫ ధూమాంధకుండము-ధనహరులకు.

౧౬ నాగవేష్టనకుండము- వైద్య, దైవజ్ఞుల వృత్తులను పాడుచేయువారికి,నిషిద్ధక్రయ (నెయ్యి నూనె మొదలగునవి) విక్రయించువారికి.

నరకచతుర్దశి— ఆశ్వయుజ బహుళ చతుర్దశి. నరకాసురుఁడిందు వధింపబడుటకు జ్ఞాపకార్థము మొనర్చుచుందురు. నాఁడు స్వాతీనక్షత్రమున అభ్యంగనస్నాన మొనర్తురు. ఇది తఱచుగ దీపావళ్యమావాస్యకు పూర్వదినముగ నుండును. (పండుగలు చూ.)

నరకములు— నరకములు ముప్పదిరెండని చెప్పఁబడినవి. అవి యుగ్రసన్నాతిసంజ్ఞకనరకము లైదును, తిక్తవాలుకానరకము లైదును, వసామిశ్రసంజ్ఞకనరకము లైదును, ఘోరనరకములు పదునేడును మొత్తము ముప్పదిరెండునరకములుగఁ జెప్పఁబడినవి.

౧. యుగ్రసన్నాతిసంజ్ఞకనరకములు- ౧ అవీచిక్రోష్ణనరకము, ౨ క్రిమిభోజననరకము, ౩ మహావైతరణీనరకము, ౪ లోహనరకము, ౫ శాల్మలనరకము.

౨. తిక్తవాలుకానరకములు- ౧ ఉచ్ఛ్వాసనరకము, ౨ నిరుచ్ఛ్వాసనరకము, ౩ పూతిమాంసనరకము, ౪ త్రపుసనరకము, ౫ తుషకూపనరకము.

౩. వసామిశ్రనరకములు- ౧ రాజరాజనరకము, ౨ పిచ్ఛిలేఖానరకము, ౩ అస్థిభంగనరకము, ౪ క్రకచనరకము ౫ కర్కటనరకము లేక కర్కటకనరకము.

౪. మహారౌరవనరకములు- ౧ అయస్తుండనరకము, ౨ తామ్రపులేపనరకము, ౩ తీక్ష్ణాసినరకము, ౪ తప్తలోహకనరకము, ౫ క్షురధారాపథనరకము, ౬ అగ్నినరకము, ౭ తప్తకనరకము, ౮ కుంభీపాకనరకము, ౯ చతుష్పాశనరకము, ౧౦ అయఃపట్టనరకము, ౧౧ దండనరకము, ౧౨ యంత్రమధ్యనరకము, ౧౩ కాలసూత్రనరకము, ౧౪ మహాంబుజనరకము, ౧౫ కుంభస్సంజీవననరకము, ౧౬ పున్నామనరకము, ౧౭ మహారౌరవనరకము.

నరపతులు (బిరుదము)— (హయపతులు చూడుఁడు).

నరమామిడి చెట్టు— లా. Teranthera Monopetala. దీనిని నల్లమామిడి యనియు నందురు. దీని చెక్కకషాయముతో పుండ్లు కడిగి శుభ్రపఱచుదురు. దీని చెక్క గంధము లేక కషాయము లోని కిచ్చిన అజీర్తి విరేచనములు, శ్లేష్మవిరేచనములు కట్టును. చెక్కను పాలతో నూఱి గాని, గంధము తీసి గాని, పట్టువేసిన వాతపునొప్పులు, మేహవాతపునొప్పులు, కండలలోను, పక్కలలోను వచ్చు శూలలనొప్పులు నివారణ మగునందురు.

నరమామిడి యనఁబడెడు వేఱొకజాతిచెట్టు కలదు. అది నల్లఁదనమును చుట్టుం గల్గించెడిని. కాని, వైద్యగుణము లుండవు. కావున జాగ్రత్తగ పరిశీలించి యెఱుంగవలయును.

నరములేని నాల్క నాల్గువిధముల పల్కులుపల్కఁగలదు-ఆంధ్రలోకోక్తి.


నరసింహదేవర వేంకటశాస్త్రి కవి — ఆంధ్రకవులలో నాధునికులందుఁ బరిగణింపఁబడినవాఁడు. వెలనాటిశాఖాబ్రాహ్మణుఁడు. ఆపస్తంబసూత్రము. శ్రీవత్సగోత్రము. తండ్రిపేరు ఉమామహేశ్వరశాస్త్రి. నివాసము గోదావరీమండలములోని వెలగతుఱ్ఱుగ్రామము.

ఈతఁడు గోపీనాథకవి రచించిన వచనరామాయణకథ ననుసరించి యొకపద్యకావ్యమును రచించెను.

నరసింహన్యాయము—నరులకు సింహమునకు సాంగత్యసంబంధము లసంభవములు.

ఇది రెండుశబ్దముల కలయిక యనియు, నిందర్థములసంబంధ మెంతమాత్రమును లే దనియు ననఁగా నరుఁడు లేఁడు, సింహమును గా దని భావము.

నరసింహవ్యూహము-- రామానుజీయ వైష్ణవ చైతన్యవైష్ణవ మతధర్మము లందు తదేకాత్మరూప మహావిష్ణువు. అందు ద్వితీయ చతుర్వ్యూహము లలో నొకటియనియు, ప్రద్యుమ్నవ్యూహము లైదింటిలో నొక ఉపవ్యూహమనియు, విలాసమూర్తి యనియు, వరుసగ చక్ర, పద్మ, గద, శంఖము లాయుధములనియుఁ జెప్పఁబడినది. (విష్ణుదేవాలయ విగ్రహములు చూ.)



నరసింహరాజవంశనృపులు— పేరు సాళువవంశక్షత్రియప్రభువులకుం బిదప ఆంధ్ర కర్ణాటక సామ్రాజ్యమును విజయనగరమును రాజధానిగ నేలిరి. వీ రైదుగురు నృపులు.

౧ నరసరాజు-క్రీ. వె. ౧౪౯౬ మొదలు ౧౫౦౩ వఱకు.

౨ వీరనృసింహరాయలు — (భుజబలరాయలు) క్రీ. వె. ౧౫౦౩ మొదలు ౧౫౧౦ వఱకు.

౩ శ్రీకృష్ణరాయసార్వభౌముఁడు- క్రీ. వె. ౧౫౦౯-౧౫౩౦ వఱకు.

౪ అచ్యుతదేవరాయలు-క్రీ. వె. ౧౫౩౦ మొదలు.

౫ ...పుత్రుఁడు...అతిబాల్యమున మృతి నొందెను.

౬ సదాశివరాయలు. బాలుఁడు. (విజయనగరసామ్రాజ్యము చూడుఁడు)

ఈనృసింహరాజ వంశమునకు పూర్వపు పేరు తుళువ అనియుండె నని తెలియుచున్నది.

నరిష్యంతుఁడు — వైవస్వతమనువు పుత్రుఁడు. (వైవస్వతమనువు చూడుఁడు). ఇంకను మరుత్తు (చక్రవర్తి) పుత్రుఁడును నరిష్యంతుఁడను పేరుగలవాఁడే. ఇతఁడు ఇక్ష్వాకునితమ్మునికుమారుఁడగు నాభాగునిసంతతిలోని వాఁడు. తాతపేరు అవీక్షిత్తు. తండ్రి మరుత్తు. మరుచ్చక్రవర్తి వలె మొనర్చినయజ్ఞముల నన్యు లెవ్వరు నొనర్పలేదని వాడుక.

ఇంకను దమ గర్భస్థుఁడై (మరుత్తుగర్భమున) యుండఁగానే, సంగ్రామవిజయాయుధముచే నేయఁబడు సకలురు నొనర్పఁబడి, పిదప నేస్వరు జనించి సప్తమరుత్తు (వాయువు) లైరని చెప్పఁబడి యున్నది.

నరుఁడు—అత్రి, చంద్ర, పురూరవ సంతతి క్షత్రియుఁడు. తండ్రి భుమన్యువు, లేక మహత మన్యుఁడు. సోదరులు మహావీర్యుఁడు, గర్గుఁడు, బృహత్ క్షత్రుఁడు. పుత్రుఁడు రంతిదేవుఁడు. మఱియు నరునికుమారుఁడు సంకృతి యనియు, వాని కుమారుఁడు రంతిదేవుఁ డనియుం గూడ నేఱొకచోటఁ జెప్పఁబడియున్నది.

ఇంకను ప్రియవ్రతునివంశస్థుఁ డగు గయుని కుమారునకు నరుఁడను పేరు కలదు. నరనారాయణులను దేవర్షులలోని నరుఁ డొక దేవర్షి. మఱియు నర్జునునకుఁ గూడ నరుఁ డని పేరుండె నందురు.

ధర్మునకు దాక్షాయణియైన మూర్తివలన జనించినవారు నరనారాయణులు. విష్ణుదేవుని యంశమున జనించి రనియుం జెప్పఁబడినవారు. భాగవతమున విష్ణుదేవునియంశమని జెప్పఁబడి యున్నది. బదరికాశ్రమము (బదరీనారాయ

ణము)న తప మాచరించినవారు. దేవాసుర యుద్ధముల దేవతలపక్షమున పెక్కుయుద్ధము లొనర్చినవారు. కృష్ణార్జునులు నరనారాయణులని నరునియొక్క నరునియొక్క యవతారములని చెప్పుదురు.

నరోహిత్యగోత్రము- ఔతథ్య ఉపగణము చూడుడు.

నర్తకన్యాయము—ఒక నాట్య మొనర్చు నర్తకుఁడు చూచువారి నెల్లను సంతసింపఁ జేయఁ గల్గునని భావము.

నర్మద లేక నర్మదాదేవి -నాగవంశపు స్త్రీ. (నాగులకు సహోదరి) భర్త పురుకుత్సుఁడు. ఈమెయు నాగములకు (కర్కోట ప్రముఖులగు) మౌనేయులవలని బాధ నివర్తింపఁజేయ, వారు తమ సోదరి నాతనికి భార్యగా నిచ్చినట్లు చెప్పఁబడినది. పురుకుత్సుఁడు మాంధాతృని జ్యేష్ఠపుత్రుఁడు. కుమారుఁడు త్రసదస్యుఁడు, లేక వసుదుఁడు.

వింధ్యపర్వతమున నమరకంటకముకడ జనించు నర్మదానది ఈమ పేరం బరఁగునని. (నర్మ = కేళి, లేక సుఖము, ద = ఇచ్చునది) మేఖలసుత యనియు నర్మదానదికి పేరు (నర్మదానది చూ.)

నర్మదాతీరపు మార్బెల్ కొండలు (Marble Rocks Normada Jabalpore)

సంయుక్తరాష్ట్రములలోని పెద్దపట్టణమును నర్మదా స్థానమును నగు జబ్బల్పూర్ (జాబాలి ఆశ్రమము) నుండి, పండ్రెండుమైళ్లదూరమున నర్మదానది మార్బెలుతాళ్ల కొండలనడుమ నిలుకునుండి ప్రవహింప మొదలిడును.

ఇట ఇంద్రగయ యను తీర్థము కలదఁట. ఇంద్రుఁ డెక్కివచ్చిన ఐరావతముయొక్క పాద చిహ్నము కలదు. ఈప్రాంతమున నదియందు నావపై పండువెన్నెలరాత్రియం దరిగి చూచుటయున దేవలోకసంచారమో యనిపించెడిని. తెల్లని మార్బెలుతాళ్లపైఁ బడి ప్రతిఫలించు పండువెన్నెలకాంతులు ధావళ్యము నినుమడించు వెలుంగున క్షీరనీడచీఁకటుల నవలకుఁ బాఱఁ ద్రోలినట్లు ఒకే విధమగు వింత ధావళ్యము గల్గింప తాళ్ల నడుమగ నిలుకులనుండి దొరలుచు పాఱు లోఁతగు నర్మదానదీజలములు కొంచెపాటి ధ్వని నొనర్పఁగల్గు ప్రతిధ్వనులు లయ నెచునట్లును, నిరుదెసల తాళ్ల మడఁతలందు నసించు తెంటెపతండము లగు తేనెటీఁగలు ముమ్మరని చేయుధ్వని పాటను బోలి హృదయాహ్లాదకరమై నడుచుచుండ, వేయేల ఆగమనము ఆశ్చర్యము, ఆవినోదము మఱపురానిదిగ నుండును. ఇట సింగిలటోలికిం బోయిన మిగుల ఉపాయకరమని యెఱుంగునది.

నర్మదానది—దీనికి రేవానది యనియుం బేరుకలదు. అమరకంటకముకడ కపిలధారనుండి (మేఖలపర్వతమున) జనించి, వింధ్యపర్వతదేశములగుండా పశ్చిమవాహినిగను ప్రవహించుచు, జబ్బల్పూర్ పట్టణముప్రక్కగను ఇంద్రగిరాక్షేత్రము ప్రక్కగను పాలశిలల నుండా నడిచి, ఓంకారమాంధాతృక్షేత్రద్వీపము దాటి, ముందునకు నడిచి, పశ్చిమసముద్రమునఁ కాంబే సముద్రశాఖయందు (నర్మదాసాగరసంగమ పవిత్రతీర్థమున) సంగమించును. దీనిమాహాత్మ్యము ప్రశంస స్కాందపురాణ రేవాఖండమునను, మత్స్యపురాణము 193 అధ్యాయమునను గానవచ్చెడిని. అమరేశ్వరక్షేత్రము నర్మదానదీతీరమే.

నర్మదాసాగరసంగమము కడ జమదగ్ని తీర్థము కలదఁట. తొల్లింట జమదగ్నియాశ్రమముండెడిదందురు. జమదగ్ని పరశురామునితండ్రి యని యెఱుంగునది. విశ్వామిత్రమహర్షి మేనమామ.

నల్లిచెట్టు— లా. Laurus Involucrata. దీనింగూర్చి యేమియుం దెలియదు. ఇది కొండలపైనుండు చిన్నచెట్టనియు, దీనిపచ్చి చెక్క నూఱి గాయములపై వేసిన వెంటనే మాన్పట్టుననియుం జెలిసెడిని.

నర్సు (Nurse)- రోగులకు సదుపాయమొనర్చువృత్తికి నర్సింగ్ అనియు, అట్లొనర్చువారికి నర్సు అనియు పేరు.

ఆదికాలమున యూదులును, భారతదేశస్థులును, ఈజిప్టుదేశస్థులును తమతమ వైద్యవిధానములమూలమున నీవిద్యయందు విశారదులై యుంట వీరికి వేఱె నర్సు వృత్తి అవసరమే కాలేదు. ఈసందర్భమున క్రీ.పూ. ౪౬౦ మొదలు ౩౭౭ వఱకుండిన హిప్పొక్రెటీస్ నుదహరింపదగినవాడు.

పిదప రోమనురాజ్యసీనులందు గాయములు తగిలిన సైనికులకు సదుపాయము లొనర్చుటకు సన్యాసినులు, విధవస్త్రీలు నియోగింపబడు చుండిరి. ఈపద్ధతియే ఐరోపాయందలి ఇతర దేశములకు వ్యాపించెను. ఇంగ్లాండునందు ఎనిమిదవహెన్రీభూపతికాలమున మోనాస్టరీలు విధ్వంసమొనర్పబడి, ఆస్పత్రులనుండి సిస్టర్సు వెడలఁగొట్టబడుటతో నాదేశమున నొక్కగనుండిన స్త్రీలు నర్సులైరి. పిదప వారిని శిక్షితులను చేయుటతో పెక్కుమార్పులై ఇప్పటినర్సులు ఏర్పడియున్నారు. మఱియు భారతదేశమున నాంగ్లవైద్యముతో వీరును ప్రారంభమైరి.

నలకూబరుఁడు—తండ్రి కుబేరుఁడు. అప్సరసయగు రంభయం దెక్కువ యనురాగము కలవాఁడు. సోదరుఁడు మణిగ్రీవుఁడు.

నలపురము — తొల్లింటి నిషధదేశములోని నలమహారాజుపేరం బరఁగుచుండి రాజధానిగ నుండినపురము. కాళీసింధునదీతీరము. గ్వాలియరునగరమునకు నైరృతిదిశగా ౪౦మైళ్లదూరమునందున్నది.

నలికిరిపాముశాస్త్రము—(రక్తపుచ్ఛశాస్త్రము చూ.)

నలిని— అజమీఢుని రెండవభార్య. (అజమీఢుఁడు హస్తికునికుమారుఁడు).

నలుఁడు—ఈపేరుగలవారు పెక్కండ్రు గలరు. నిషధదేశాధీశుఁడు (దమయంతి భర్త) నలమహారాజు. తండ్రి వీరసేనుఁడు. కుమారుఁడు ఇంద్రసేనుఁడు. కుమార్తె ఇంద్రసేన.

యదు మహారాజు మూఁడవ సుతుఁడు నలుఁడు. యయాతిమహారాజు పౌత్రుఁడగు యదువు రెండవకుమారుఁడు నలుఁడు. మఱియు విశ్వకర్మవలనఁ బుట్టిన ఒకవానరుఁడు నలుఁడనుపేరు కలవాఁడే. ఈవానరనలుఁడు శ్రీరాముని సింహళదండయాత్రకు వానరసైన్యములు లంకలోని కేగ సేతునిర్మాణ మొనర్చిన ప్రధానోద్యోగి.

నలువదిసంఖ్య— నలువదిసంఖ్య సౌఖ్యకరముగు పెద్దమొత్తమని తలంపఁబడును. ఇది హెచ్చుమొత్తమును తక్కువసంఖ్యయుంగూడఁ గాదని యెంచఁబడినది. ఆంగ్లదేశస్థులు నిద్రలేకుండుటను నలువది ఱెప్పపాట్లనను (Forty winks) లేవనెదరు. బైబిలునందొకటితక్కువగ నలువదిదెబ్బలు అనియును, ఇట్లే నలువదిసంఖ్య పలుమారులు లుచ్చరింపఁబడినది. ఇస్లాముమత గ్రంథములందు నలువది సంఖ్య నెక్కువగాఁ జెప్పయున్నారు. భారత దేశమున నలువదిసంఖ్యను మండలమని జపము చేయుటకు, ఔషధమును పుచ్చుకొనుటకు, ఇతరదీక్షలకు నర్హానియమితకాలముగ నుపయోగింతురు.

నలువదిమంది గుంపు తగుబలముగలదియైనను వారింప నసాధ్యము గానిదిగను, నలువదిదినముల దీక్ష పూర్ణపరిమితి గల్గినదయ్యు నాచరింప నసాధ్యము కానిదిగను, నలువది కునికిపాట్లు నిద్రికా

కున్నను మైమఱవఁజేయఁజాలునదిగను నిక్కాలమున నాంగ్లవిద్యావేత్తలు నలువది సంఖ్యను గౌరవించుచుందురు.

నల్లతాడి—(నీలతాళము చూ.)

నల్లమందు—లా. Papaver Somniferum ఆంగ్ల. Opium సం. అఫేనం-అహిఫేన అహిఫేనమ్. హిందీ. అఫీం.

గసగసాలచెట్లు మొగ్గల రసమునుండి నల్లమందు చేయఁబడును. గసగసాలచెట్లు, గసగసాలకై పెంచునవి, నల్లమందునకుపయోగించునవి యని ద్వివిధభేదములు కలవు. అనఁగా నల్లమందునకైనజాతి తెల్లనిరంగుపై నల్ల ఊదా ధాతువుం గల్గియు, పూవులం గల్గియు, గసగసాలకైనజాతి తెల్లని రంగుపువ్వులపై నల్ల ఊదా ధాతువుం గల్గియు, భేదజాతులై యున్నవి. ఇందు గసగసాలజాతిని వదలి నల్లమందుజాతింగూర్చి వివరింతుము.

ఈచెట్లమొగ్గలు పచ్చనివిగ నుండి ఆకుపచ్చరంగు వీడనప్పుడే మొగ్గపై కన్నములం బొడిచి రసము గారనిత్తురు. అట్లు కారిన దింపుకి దళసరియై చిక్కఁబడి గట్టిపడినదానిం గోకి యొకపాత్రకుం జేర్చుదురు. దాని కవసరమగు పదును లిచ్చిన నల్లమం దగును. ఇది యెఱ్ఱని ధాతువుం గల్గిన నల్లని ముద్దయై నేరేడుపండు రంగులం గల్గినదిగ నుండును. ఇది ఔషధముల కుపయోగించును. ఇందలి కొంతబలము తగ్గించి నది అనేకవిధములగు నల్లమందులు తయారుచేయుదురు. నల్లమందుశరీరమున బాధనందు నుండు ప్రదేశమును ముద్దుబారింప నుపయోగింతురు. నిద్రఁ దెచ్చును. శరీరమునుండి వెడలు నానా రోగప్రవాహముల నరికట్ట నల్లమందు వాడుదురు. అధికముగ లోనికిచ్చిన నల్లమందు ప్రాణమున కపాయకరమగు విషమని యెఱుంగి వలయును. నల్లమం దభ్యాసముగ వేయుచుండువారు తాత్కాలికపు బలవినోదములం గల్గించుటయే గాక, ముఖ్యముగ నేదో యొక రోగము నరికట్టు నని యభ్యాసముచేసికొందురు. సదరు నల్లమందు మానుట దుస్తరమౌ తప్పని విదగని యగును. మఱియు నల్లమం దలవాటైన శరీరమునం దితరౌషధములు సరిగా పనిచేయకుండును. నల్లమందువేయుట గొప్పదురభ్యాసముగ నెలంపఁబడి కొన్నిదేశములం దౌషధప్రాయముగఁ దప్ప, నల్లమం దభ్యాసము నిషేధింపఁబడి శాసనము లొనర్పఁబడినవి. చీనాదేశస్థుల కీనల్లమందు వేయుట, కాల్చి పొగబీల్చుట,యభ్యాసమెందు. ఏదేశములం దైనను చీనాదేశస్థులు కొందఱు చేరి, నివాసము లేర్పఱచుకొనిన తావులందు, మనదేశమందలి కాశీహారొట్లవలెను, అటవదేశపు హారొట్లవలెను ఈ నల్లమందు గృహములు (Opium dens) ఒకటి గాని, రెండు గాని ఉండును. అందు అర్హ్యముగు సేవకులుండి నల్లమందు లోనికి మ్రింగుటకును, కాల్చి పొగ పీల్చుటకును వ్వాముగుదేరి నల్లమందుం గలిపి సిద్ధపఱచి అమర్చుచుందురు. ఇది వారియం దొకవ్యసనముగ నున్నది.

నల్లమందు, గసగసచెట్లు భరతదేశమునను, ఈజిప్టు, పరషియా మొదలగు పెక్కు దేశములందును పెరుగ చేయఁబడుచున్నవి.

నల్లమందు స్త్రీల కుసుమరోగ మడంచుననియు మూలవ్యాధి, గాయపుసంధి, మేహవాతపునొప్పులు, అతిమూత్రము మొదలగు వ్యాధుల నివారించుననియుఁ జెప్పఁబడినది.

దాల్చినిచెక్క, మిరియములు, ఆవునెయ్యి, బాదము, అక్రోటు నల్లమందునకు విరుగుడులని చెప్పఁబడినది.

నల్లమెఱపులు (Black lightnings)-సర్వసామాన్యముగ మన మందఱము నెఱింగినది తెల్లమెఱపులు. నల్లమెఱపు లనుపలుకే మనకు వింత గొల్పకపోదు.

1876 సం॥న జార్జ స్టూవర్టు అను జ్యోతిశ్శాస్త్రపండితుఁడు తన యంత్రసాధనములతో నంతరిక్షమును బరీక్షించుచుండ, చటాలున నల్లని మెఱుపులు కొన్ని కనుపించిన వనియు, కావున మెఱపులలో నల్లనికాంతిగల మెఱపులు గూడ గలవనియు సిద్ధాంతముచేసి, తనయంత్రసాధనములవలన ఋజువుచేయుచు, లోకోపకారార్థమీసిద్ధాంతమును బ్రకటించిరి.

కాని, రంగురంగుల మెఱపు లున్నవనియు, వర్ణభేదములవలన ఫలభేదము గూడఁ గలదనియు, మన పూర్వులెఱింగియుండిరనుట కొకయుదాహరణము కానవచ్చుచున్నది.

తే.గీ. కపిలవర్ణంపు మెఱపున గాలి విసరు,
నెఱ్ఱ-డగు నెఱ్ఱమెఱపున నెండ గాయు,
దెలిమెఱపునందు నోలి వాను; గలదు వాన
విను పసుపుచాయ మెఱుపున వేళ చంద్ర!

అని రెట్టమతకావ్యము ద్వితీయాశ్వాసమున, విద్యుల్లక్షణ మను శీర్షికక్రింద, అయ్యలరాజు అయ్యలకవి, భాస్కరకవులు విస్పష్టముగా వ్రాసియున్నారు. (అయ్యలరాజు అయ్యలకవి భాస్కరకవులు చూడుఁడు.)

నల్ల రేగటిమట్టి నేలలు (Black Earth)--వీటియందు నీరు అందనితావులందు ప్రత్తిపంటలు చక్కఁగ పండును. ఆంగ్లమున Black Cotton Soil అనియెదరు. భూశాస్త్రవేత్తలు Friable loam అనియు,Loess అనియు పర్యాయపదములతో భూశాస్త్రగ్రంథములవాడిరి. ఇందునూటపదివంతులు Humus పదార్థములును, కుళ్ళిన Vegetable matter ను గలిసియుంట నల్లరంగేర్పడినదని పరిశీలకు లనుచున్నారు. చక్కఁగ నెండినతఱి నిసుక వంటి చిన్న చిన్న ముక్కలుగ పగిలిపోవుభూమియై యున్నది. తడిసినచో చాల బాడిగ నగును. దీనియందు వ్యవసాయము సేయ నీటిపాఱుదల గల్గె నేని, ఎరువు లక్కఱ లేకయే గొప్పపంటలు పండును.

రష్యాదేశమునం దిట్టినేల ఉరల్పర్వతముల నుండి యించుమించు కాకేశియను కొండలదనుకను, ఉత్తరమున ఓఖా మొదలు దక్షిణమున బ్లాక్సీ వఱకును వ్యాపించి యున్నదఁట. నూటయేఁబది మిలియనుల ఎకరముల విస్తీర్ణ మఁట. గొప్ప పంటల కాధార మిదఁట.

నల్లి (Bug)—నల్లులందు ముఖ్యభేదజాతు లైదుకల వని తెలియవచ్చుచున్నను, పరిశీలకుల నుండి ఎక్కువజాతులు తెలిసిన గలవని తేలుచున్నది. కాని వానిగూర్చి యేమియు దెలియరాకుండుట విచిత్రము. మనయింటిమంచములకు సాల గదులకుం బట్టి కఱచుచు రక్తపాన మొనర్చుచు బ్రతుకునల్లులు సర్వసామాన్యముగా మనద ఱెఱింగినవే యుండును. వీనికి తామరాకులు విరోధము. ఆ సువాసనముతో చచ్చును. ఇవి గోడలందుఁగూడ నివసించుచుండును. వీనిని స్వేదజము లందురు. అనఁగా చెమటవలన జనించున వనిభావము. ఇవి పగలు వెలుఁగునందుఁ గన్పింప నొల్లక, చీఁకటియందు దాఁగియుండ నిచ్చగించెడిని. ఇవి ప్లేగు, జ్వరములు మొదలగు వాటి బాసిలై జెర్మ్సును వ్యాపింపఁజేయునని తెలియఁబడుచున్నది. చుంచులు, చిన్నపిట్టలు, బొద్దింకలు, సాలెపురుగులు మొదలగునవి నల్లులను దినివేయును.

మొక్కలందును నల్లిజాతి రెండవది. దీనికి పెక్కుపేర్లు కలవు. Moesa blite అనఁబడు నల్లి భరతదేశపు తేయాకుతోఁటలంబట్టి నాశన

మొనర్చుచుండెడిని. అమెరికా సంయుక్తరాష్ట్రములందు పొలముపంటలనంటి పాడొనర్చు Chinch bug ఆ దేశములయందు దండెత్తెంగినదే. Dysdercus Suturellus అనంబడు నల్లి నారింజచెట్లపండ్లను ధ్వంసము మొనర్చును. మఱియు ప్రత్తిచేలయందు కాయలను చెఱుపును.

మఱికొన్నిజాతి నల్లి నీటియందు వసించెడిని. అవి మంచినీటిజాతి యనియు, ఉప్పునీటి జాతి యనియు ద్వివిధము. అందు మంచినీటిజాతియందు Boatman bug అనునదియు, Water Scorpian అను నదియు, Skater bug అను నదియు సుప్రసిద్ధములు. ఇవి కప్పలను గఱచుచుండు నందురు. ఉప్పునీటి నల్లులందు Sea skater bug లేక Halo baters జాతి అట్లాంటిక్కు, పసిఫిక్ మహాసముద్రముల నీటిమట్టమున తేలుచుండునట.

ఈజాతినల్లులకు రెక్కలుండవు. ఇవిజలచరములను, ముక్కులను గ్రుచ్చి నానముచు జీవించును. వీనిగూర్చి సరియగు సంగతులు తెలియవు.

నల్లికళ్లపాము శాస్త్రము

— (వృశ్చిక పుచ్ఛిక శాస్త్రము చూ.)

నల్లులు పట్టితే మంచమునకు దెబ్బలు

—ఆంధ్రలోకోక్తి.

నల్లేరు తీఁగ చెట్టు

— లా. Vitis Quandrangularis సం. వజ్రవల్లరీ, వజ్రవల్లీ, వజ్రాంగకీ, వజ్రాంగీ. నల్లేరు ఏడాంకలపైనను ప్రాఁకు నలుపలకల కాడలం గల్గియుండు తీఁగ. నాంగముగఁ దాఁకినచో మరద గలిగించునది. వడియములుగఁ జేసియు, పచ్చడిగఁ జేసియు లేఁత కాడలను భోజనపదార్థముగఁ జేయుదురు. నల్లేరు లోని కిచ్చిన వేఁడి చేసి విరేచనము గల్గించును. నల్లేరు వడియములు మూలవ్యాధి, వాతరోగము, గుల్మరోగముల నివారించును. నల్లేరుకాడ లుడికించి తీసిన రసమునందు ఎక్కిళ్ళు నివారించి సన్నిపాతము నాఁపుశక్తి కలదనియు, కణుపులం దీసివైచిన నల్లేరుకాడ్లచూర్ణ మన్నిరోగముల నడంచి, ఆఁకలి బలపఱచి శరీరతత్వమును బలపఱచి, మొలకలుండు మూలవ్యాధిని నివారించి, గుల్మరోగము, జ్వరము, దగ్గులు, వాతము, శ్లేష్మరోగముల హరించు ననియు, మేహపైత్యరోగులకు నల్లేరనుకూలింప దనియుఁ జెప్పఁబడినది.

నల్వాణము

-ద్రోణపరిమాణము. అనఁగా ముప్పదిరెండుసేరుల కొలత.

నవకుండములు

— నవాగ్నికుండములని భావము. (హోమకుండములు చూ.)

నవకోటమరుస్థలి

(ప్రమార శాఖ క్షత్రియులు చూ.)

నవగ్రహములు (గ్రహములు)

జ్యోతిష శాస్త్రమున సూర్యుఁడు (రవి), చంద్రుఁడు, అంగారకుఁడు (కుజుఁడు), బుధుఁడు, బృహస్పతి (గురుఁడు), శుక్రుఁడు, శనైశ్చరుఁడు (శని), రాహువు, కేతువు అనువారలు నవగ్రహము లనంబడుదురు.

నవగ్రహపరిమాణ మగు ౧౨౦ సంవత్సరములు మానవజీవితకాలమని చెప్పఁబడినది.

౧ రవి — (మహాదశ కాలము ఆఱు సంవత్సరములు).

రవి సూర్యగ్రహము. క్షత్రియజాతి. పురుషస్వభావగ్రహము. దృష్టి సంపూర్ణదృష్టి. అనఁగా తానున్న స్థానమునుండి ఏడవస్థానము నీక్షించుచుండువాఁడు. ప్రియధాన్యము గోధుమలు. ఈతనికి ఆత్మ, ప్రభావము, పితృ, వేదాంత జ్ఞానము, రత్నములు మొదలగు కారకత్వములు కలవు.

రవికి స్వక్షేత్ర మూల త్రికోణములు సింహ రాశి. సింహరాశిని 30 భాగములు లోనర్చిన, నందు మొదటనుండి ౨౦ భాగములు మూలత్రి కోణ మనియు, ౨౧ మొదలు కడకు స్వక్షే త్రభాగము లనియుం జెప్పఁబడినది. ఉచ్చ రాశి మేషము. అందు ముప్పదిభాగములలో పదియవభాగము పరమోచ్చ యని చెప్పంబడి నది. నీచరాశి తుల. అందు నైవలెనే పదియవ భాగము పరమనీచ యని చెప్పఁబడినది.

రవికి మిత్రులు చంద్ర కుజ గురులు. కాన కర్కా టక, మేష, వృశ్చిక, ధనుర్మీనములు మిత్రక్షేత్ర ములగును. శత్రువులు శనిశుక్రులు. కాన మకర, కుంభ, వృషభ, తులలు శత్రుక్షేత్రము లగును. సముఁడు బుధుఁడు కాన కన్యామిథునములు సమక్షేత్రము లగును.

సూర్యునికి పండ్రెండు మూర్తులు కలవు. వీరిని ద్వాదశాదిత్యు లందురు. సవితృశక్తి ప్రధానమూర్తియగు వైవస్వతాదిత్యుని తండ్రి కశ్యపుఁడు. తల్లి అదితి. విశ్వకర్మపుత్రిక లగు సంజ్ఞ, ఛాయ యనువారలు భార్యలు. ఇంకను పద్మినీదేవి యనంబడు వేరొక భార్యయు సూర్యునికిఁ గలదు. వైవస్వతమనువు, యముఁ డు, శనైశ్చరుఁడు కొమాళ్ళనియు, యమున, తపతి కొమార్తె లనియుం జెప్పఁబడినది.

౨. చంద్రుఁడు- (మహాదశ సంIIలు ౧౦).

పూర్ణచంద్రుఁడు శుభగ్రహము; క్షీణ చంద్రుఁడు క్రూరగ్రహము. వైశ్యజాతిగ్రహము. స్త్రీస్వభావగ్రహము. దృష్టి సంపూర్ణదృష్టి. అనఁగా తానున్న స్థానమునుండి ఏడవస్థానము నీక్షించుచుండును. ప్రియధాన్యములు బియ్యము. మనస్సు, బుద్ధి, మాతృ, ప్రసాద కారకత్వ ములు గల గ్రహము.

చంద్రునకు స్వక్షేత్రము కర్కాటకరాశి. మూలత్రికోణము వృషభరాశి. ఉచ్చ వృషభ రాశి. అనఁగా వృషభరాశిని ముప్పది భాగ ములు చేసినచో నందు మొదటి మూఁడుభాగ ములు ఉచ్చ యనియు, తక్కినవి మూలత్రికోణ భాగము లనియుం జెప్పఁబడినది. నీచ వృశ్చిక రాశి. అందు మూఁడవభాగము పరమనీచ.

చంద్రునకు రవి బుధులు మిత్రులు కావున సింహ, మిథున, కన్యలు మిత్రక్షేత్రము లగును. శత్రులును, శత్రుక్షేత్రములును లేవు. సములు కుజుఁడు, గురుఁడు, శుక్రుఁడు, శని గాన సమక్షేత్రములు. మేష వృశ్చికములు, వృషభతులలు, ధనుర్మీనములు, మకరకుంభ ములు సమక్షేత్రము లగును.

చంద్రగ్రహాంశముగఁ గల్గిన చంద్రుఁడు ప్రతిష్ఠానపుర (ప్రయాగకు సమీపము) నేలిన ప్రభువు. ఆత్రేయసగోత్రి అత్రిమహర్షి తండ్రి అన సూయ. ఈ చంద్రుఁడు బ్రహ్మాంశసంభూతుఁ డని చెప్పఁబడినది. భార్యలు దక్షప్రజాపతి కుమార్తెలగు అశ్వన్యాది ౨౭ నక్షత్రములు. ఈతనికి తారవలన గూఢజుఁడు బుధుఁడు. ఈతనినుండియే చంద్రవంశము పేరు గాంచెను.

౩. కుజుఁడు. (మహాదశవర్షములు ౭).

కుజుఁడు క్రూరగ్రహము. క్షత్రియజాతి. పురుషస్వభావగ్రహము. దృష్టి సంపూర్ణదృష్టి వలన ౭ వ స్థానమును, త్రిపాద(విశేష)దృష్టి వలన ౪వ స్థానమును తానున్న స్థానమునుండియే (ప చలయును) చూచుచుండువాఁడు ప్రియధాన్యము కందులు. ఈతనికి భ్రాతృభూమి, భృత్యాగణము, యుద్ధము, విక్రమము మొద లగు కారకత్వములు గలవు.

కుజునకు మేషవృశ్చికములు స్వక్షేత్రము లనియు, అందులో మేషరాశిని ముప్పదిభాగము లొనర్పఁగా నందలి మొదటి పండ్రెండుభాగ ములు మూలత్రికోణభాగము లనియు, తక్కిన భాగములు స్వక్షేత్రభాగము లనియుఁ జెప్పం

బడినది. ఉచ్చ మకరము. ఇందు ౨౮ వ భాగము పరమోచ్చయనియు, కర్కాటకము నీచరాశి యనియు, అందలి ౨౮ వ భాగము పరమనీచ యనియుం జెప్పఁబడినది.

కుజునకు రవిచంద్రగురులు మిత్రులు కాన సింహ కర్కాటక ధనుర్మీనములు మిత్రక్షేత్రములు. శత్రువు బుధుఁడు గాన మిథునకన్యలు, శత్రుక్షేత్రములు. సములు శుక్రశనులు గాన వృషభ, తులా, మకర, కుంభములు సమక్షేత్రములగును. కుజుఁడు భూపుత్రుఁ డని చెప్పం బడినది.

౪ బుధుఁడు (మహాదశ సంవత్సరములు ౧౭) బుధుఁడు పాపగ్రహములు గలిసినేని పాపగ్రహము, లేకున్న సౌమ్యగ్రహము. వైశ్యజాతి. నపుంసకస్వభావము. దృష్టి తానున్న స్థానమునుండి సప్తమస్థానమును చూచు సంపూర్ణదృష్టి. ప్రియధాన్యములు పెసలు. ప్రజ్ఞ, వ్యసనము, బుద్ధి, మీమాంస మొదలగు కారకత్వములు బుధునకుం గలవు.

బుధునకు స్వక్షేత్రములు కన్యా, మిథున రాసులు. కన్యారాశియందును ముప్పది భాగములలో మొదటి ౧౫ భాగములు ఉచ్చభాగములుగను, తర్వాతి ఐదు భాగములు మూలత్రికోణభాగములుగను, తక్కిన పది భాగములు స్వక్షేత్ర భాగములుగను జెప్పఁబడినది. ఇంకను కన్యారాశియందలి ౧౫ వ భాగము పరమోచ్చ యని చెప్పఁబడినది. నీచరాశి మీనము. ఇందు ౧౫ వ భాగము పరమనీచ.

బుధునకు శుక్ర రవులు మిత్రులు గాన సింహ, వృషభ, తులలు మిత్రక్షేత్రములు. చంద్రుఁడు శత్రువు గాన కర్కాటకము శత్రుక్షేత్ర మగును. సములు గురు, కుజ, శనులు గాన ధనుర్మీనములు, మకరకుంభములు, మేష వృశ్చికములు సమక్షేత్రములు.

బుధగ్రహాంశమున చంద్రతారలకు జనించిన బుధుఁడు వైవస్వతమనుపుత్రిక యగు ఇలాదేవిని పరిణయమై పురూరవచక్రవర్తిం గనియె ననియు, నాయనగూడ ప్రతిష్ఠానపురమున రాజ్యము చేసినవాఁ డనియు, నీబుధుఁ డారంభముగ చంద్రవంశజులు వృద్ధి నొందిరనియుఁ జెప్పఁబడినది.

౫ గురుఁడు—(మహాదశ ౧౬ సంవత్సరములు). గురుఁడు సౌమ్యగ్రహము, బ్రాహ్మణజాతి, పురుషస్వభావగ్రహము. తానున్న తావునుండి సంపూర్ణదృష్టివలన ౭ వ స్థానమును, అర్ధ (విశేష) దృష్టిని తానున్న తావునుండి ౫-౯ స్థానములను చూచుచుండును. ప్రియధాన్యము సెనగలు. బుద్ధి, పుత్ర, ధన, సంపద, దేహపుష్టి మొదలగు కారకత్వములు గురునకుం గలవు.

గురునకు స్వక్షేత్రములు ధనుర్మీనరాసులు. అందు ధనుస్సును ముప్పదిభాగములు చేయఁగ నందు మొదటి ౧౦ భాగములు మూలత్రికోణభాగము లనియు, తక్కినవి స్వక్షేత్రభాగము లనియుం జెప్పఁబడినది. ఉచ్చ కర్కాటకరాశి. ఇందులోని అయిదవభాగము పరమోచ్చగను, మకరరాశి నీచగను, అందలి ఐదవభాగము పరమనీచగను జెప్పఁబడినది.

గురునకు రవి చంద్ర కుజులు మిత్రులు గాన మేష వృశ్చిక కర్కాటక సింహములు మిత్రక్షేత్రము లగును. శత్రువులు బుధశుక్రులు గాన కన్యామిథునములు, వృషభతులలు, శత్రుక్షేత్రము లగును. సముఁడు శని గాన గురునకు మకరకుంభములు సమక్షేత్రములని యెఱుంగునది.

గురుగ్రహాంశసంభూతుం డగు బృహస్పతికిఁ దండ్రి అంగిరసుఁడు. బృహస్పతి దేవతల కాచార్యుఁడు. గొప్పవిద్వాంసుఁడు. భార్య తార.

౬. శుక్రుఁడు (మహాదశ ౨౦సం॥రములు)

శుక్రుఁడు సౌమ్యగ్రహము. బ్రాహ్మణజాతి గ్రహము. స్త్రీస్వభావగ్రహము. సంపూర్ణదృష్టి అనఁగా తానున్నతావునుండి ఏడవస్థానమును జూచుచుండును. ప్రియధాన్యములు బొబ్బర్లు. శుక్రునకు వివాహ, భార్య, కాముకత్వ, సుఖ సంతోష, భోగ, వాహన, సౌఖ్య శయ్యాది కారకత్వములు కలవు.

శుక్రునకు స్వక్షేత్రములు వృషభతులలు. అందులో తులారాశియందు మొదటి ౧౫ భాగములు మూలత్రికోణము లనియు, తక్కిన ౧౫ భాగములు స్వక్షేత్రభాగము లనియుం జెప్పఁబడినది. ఉచ్చ మీనరాశి. అం దిరువది యేడవభాగము పరమోచ్చ. నీచ కన్యారాశి. అం దిరువదియేడవ భాగము పరమనీచ.

శుక్రునకు మిత్రులు బుధశనులు, గాన కన్యా మిథునములు, మకరకుంభములును మిత్రక్షేత్రము లగును. రవిచంద్రులు శత్రువులు గాన కర్కాటకసింహములు శత్రుక్షేత్రము లగును. కుజగురులు సములు గాన మేషవృశ్చికరాసులు, ధనుర్మీనరాసులు సమక్షేత్రములు.

శుక్రగ్రహాంశసంభూతుం డగు శుక్రుఁడు భృగుమహర్షి పౌత్రుఁ డనియు, ఊర్జనిసమార్గ దేవయాని యనియు, అల్లుఁడు యయాతిమహారాజనియుఁ జెప్పఁబడినది.

ఈతఁడు బహుతేజోవంతుఁ డనియు, దేహకాంతులంబట్టియే శుక్రుం డను పేరుగల్గె ననియు, కవి మొదలగు నామములు గలవాఁ డనియు, దైత్యులకు (రాక్షసులకు) ఆచార్యుఁ డనియుఁ జెప్పఁబడినది.

౭. శని (శనైశ్చరుఁడు) (మహాదశ సంవత్సరములు ౧౯.) శని క్రూరగ్రహము. శూద్రజాతి. నపుంసకస్వభావగ్రహము. దృష్టిసంపూర్ణదృష్టి తానున్నస్థానమునుండి ఏడవస్థానమును, విశేష(పాద) దృష్టితో తానున్నస్థానమునుండి ౩-౧౦ స్థానములను జూచుచుండును. ప్రియధాన్యము నువ్వులు. శనికి ఆయుష్యము, జీవనోపాయము, మరణము, దాస్యము, ప్రేష్యము మొదలగు కారకత్వములు కలవు.

శనిగ్రహమునకు మకరకుంభములు స్వక్షేత్రములు. అందు కుంభరాశిని ముప్పదిభాగములుగ నొనర్చి, మొదటి యిరువది భాగములు మూలత్రికోణ భాగము లనియు, తక్కినవి స్వక్షేత్రభాగము లనియుఁ జెప్పఁబడినది. ఉచ్చ తులారాశి. ఇందు ౨౦వ భాగము పరమోచ్చ యనియు, నీచ మేషరాశి యనియు, అందలి ౨౦వ భాగము పరమనీచ యనియుఁ జెప్పఁబడినది.

శనికి మిత్రులు బుధశుక్రులు గాన కన్యామిథునరాసులు, వృషభతులారాసులు మిత్రక్షేత్రము లగును. రవిచంద్రకుజులు శత్రువులు గాన కర్కాటక సింహ మేష వృశ్చికములు శత్రుక్షేత్రములు. గురుఁడు సముఁడు గాన ధనుర్మీనరాసులు సమక్షేత్రము లని యెఱుంగునది.

శనిగ్రహాంశసంభూతుం డగు శని సూర్యుని కుమారుఁ డనియు గాన శనైశ్చరుం డని పేరనియు, ఈతఁడు సూర్యునకు సంజ్ఞాదేవి యందుఁ గల్గినపుత్త్రుం డనియుఁ జ్యేష్ఠసోదరుఁడు యముఁ డనియుఁ జెప్పఁబడినది. మఱియును శని చాల బలవంతుఁ డగు గ్రహమని చెప్పఁబడినది.

౮. రాహువు-(మహాదశ ౧౮ సంIIములు)

౯. కేతువు- (మహాదశ ౭ సంIIరములు).

రాహుకేతువులిరువురును క్రూరగ్రహములు. అందు రాహువు నపుంసకస్వభావగ్రహ మని చెప్పంబడినది. ఇంక పక్షాంతరమున మఱికొందఱు స్త్రీస్వభావగ్రహ మనియుం జెప్పిరి. కేతువు స్త్రీస్వభావగ్రహము.

రాహుకేతువులకు తండ్రి విప్రచిత్తి యను

వారు. తల్లిపేరు సింహిక. మాతామహుండు కశ్యపుండనియుం జెప్పం బడినది. ఇందు రాహువు జ్యేష్ఠుం డనియు, కేతువు కనిష్ఠుం డనియుం జెప్పంబడినది.

రాహువునకు మనుష్య శరీరమును సర్ప శిరమును గల దనియు, కేతువునకు సర్ప దేహము, మనుష్యశిరము గలదనియు జెప్పం బడినది.

రాహు కేతువులు ఛాయాగ్రహములు (నీడ వంటివారు). వీరికి స్వక్షేత్ర, మూలత్రికోణ, ఉచ్చ, నీచ, మిత్ర, శత్రు సము లనునవి లేవు. ఏయేభావములందు ఏయేభావాధిపతు లగు గ్రహములతోం గూడియుందురో వారివారి యిచ్చు ఫలముల నే ఇచ్చెదువారని చెప్పంబడినది.

నవగ్రామ రాజ్యము— (నవగ్రామము చూడుండు).

నవతారలు— (తారలు చూడుండు).

నవదేవకులము (అలవిపురము)- అయోధ్యాప్రాంతములోని ఉనావ్ పురమున కీశాన్యదిశగా ౩౨ మైళ్ళ దూరమున (శిన్నూరు పురమునుండి ౧౮ మైళ్ళ దూరమున) నున్న పురము. భంగర్మా అను పురముకిది నున్నది. ఇప్పటిపేరు నివాల్ అయి యున్నది. దీనిని హూనత్సాంగు దర్శించినట్లు వ్రాసియున్నాండు. దీని పూర్వనామము అలవి.

నవదేవతాగణములు— (దేవతాగణములు చూ.)

నవదేశము—(అలంభి చూ.)

నవద్రవ్యములు-(ద్రవ్యములు చూ.)

నవద్వీపము—వంగదేశములోని యొక చైతన్యక్షేత్రము. తొల్లింట సంస్కృతవిద్య కునికిపట్టై యుండినతావు. చైతన్యవైష్ణవమత కర్తయగు చైతన్యదేవుని జన్మస్థానము గంగా తీరము. అసలు తొల్లింటి నవద్వీపముండినతా విప్పటి నవద్వీపపుతావున కెదురుగ గంగ కవ్వలిగట్టున నుండెడిదనియు, నిప్పటి నవద్వీప మున్నజాగా తొల్లింటి కులియాగ్రామ ముండిన జాగా యనియు పరిశోధకులు పోల్చుచున్నారు.

చైతన్యదేవుని చైతన్యవైష్ణవులు విష్ణుదేవుని కడపటియవతారి మనెదరు. ఈమహాత్ముండు నవద్వీపమున జన్మించి, చైతన్యవైష్ణవ సిద్ధాంత మును బోధించి, ఉత్కలదేశమందలి జగన్నా థమున మాయ మయ్యె నని చెప్పంబడినది. (వంగదేశము చూ.)

చైతన్యదేవునిజననము శక ౧౪౦౭ (క్రీ.శె. ౧౪౮౫). జగన్నాథమున మాయ మగుట శక ౧౪౫౫ (క్రీ. శె. ౧౫౩౩).

నవనందులు- (నందనృపతులు చూ).

నవనాగదేశము- (నిషధదేశము చూ).

నవనాడుల బిగించుట (పాండ్య దేశపునాడులు)— ఇది యొక ఆంధ్ర లోకోక్తిగ వాడంబడుచున్నది. తప్పించుకోను టకు వీలులేని నుస్సుకి కీడుక్తి వాడుచున్నారు. ఆంధ్రరాజు లాంధ్రదేశము నేలునాటియనుబం ధము, ఆంధ్రరాజు లాంధ్రసీమల నేలుననుబం ధము, అవి లాంధ్రదేశమున నివాసము లేని అచటికొని కాపురము గుదిరిన యనుబంధము, కొన్ని యరవదేశపు ఉక్తుల నాంధ్రభాషకును, కొన్ని యాంధ్రోక్తులనరవభాషకుం జెప్పంగల్గినవి.

తొల్లింట పాండ్యదేశముండిననాండు, అందు నాడులునాం బరంగు తొమ్మిదిసీమ లుండినవంట. అవి ౧ మధురైనాడు- (పాండ్యదేశమునకు ఆదిరాజధానిగ నుండిన మధుర ప్రాంతసీమ. ఈ మధుర సముద్రాక్రాంత మైనకతన రాజ ధానిని పాండ్యకవాడపురము (ఇప్పటి కోర్కైయ్ రేవు) నకు మార్చిరనియు, సముద్ర మద్దానిం గూడ కొంతకాలమున కాక్రమించునటుల వెఱ

పింప, దక్షిణదేశమందలి ఇప్పటి మధుర రాజధానిగ నిర్మింపంబడిన దనియు, పరిశీలకు లనుచున్నారు. (తమ్మిళసంగములు, పాండ్యదేశము చూడుడు.)

౨ తేంగ నాడు - (తెన్ అనిన ఉత్తరమని యర్థము.)

3 మున్పాలైవనమ్ నాడు (Front desert.)

౪ పిన్పాలైవనమ్ నాడు (Back desert.)

౫ మలెయ్ నాడు (Hill Country.)

౬ కిఝక్కు-కరై నాడు.

౭ మేర్కు-కరై నాడు.

౮ కుట్టెయ్ పనై నాడు (Land of short Palms)

౯ పనై నాడు కొల్లమ్ (ఇప్పటి క్విలన్) మొదలు కుమారీనది సీమ కన్యాకుమారి దేవస్థానమున కుత్తరమున గల పెద్ద పర్వతప్రాంతములు పహ్రాలీనదీప్రాంతపు చిన్న పర్వతప్రాంతము కలసినసీమ. దీని కీపేరు తొల్కాప్పియమ్ వ్యాకరణము (అరవ భాషావ్యాకరణములు చూడుడు.)నకు వ్యాఖ్య రచించిన పేరాశిరియార్ అనునాయన ఈసీమకు పనైనాడు (Land of Palms) అని పేరు సవరించెను.

తొల్లింటి కాలమున నట్టి పాండ్యరాజ్యము నెడుంజెలియన్ భూపాలుడు పాలించుకాలమున మత్సరులై చేర-చోళ భూపతు లిర్వురు కలసి ముట్టడించి, ఏడుగురు యుద్ధవీరులం గూర్చుకొనిరా పాండ్యభూపతియెదుర్కొని సంగరమున నోడించె నని అరవదేశపుగానములందు కలదు. ఆముట్టడిని నవనాడులకు బహిః ప్రపంచముతో రాకపోకలు లేకుండునటుల సైన్యనావికాబలములతో బిగించుట వర్ణింపబడి, తర్వాతకాలమున నవనాడులబిగింపు అట ఉక్తిగా నేర్పడెనట. ఆంధ్రదేశమున కేతెంచిన యీఅరవలచే నది తేబడి యుండనోపు.

ఇట నొక అర్థచిత్రము కలదు. నాడు(సీమ) బహువచనము నాడులు. ఎట్లో అట్లు నాడి (నరము) బహువచనము నాడులు అగుం గాన, అర్థముం బాటింపనివారిచే నాంధ్రదేశమున నవనాడులు బిగించుట యన తిప్పించుకొన వీలులేని దుస్థితికి నానుడి ప్రారంభమై యుండనోపు. కాని, నరములు తొమ్మిదియను సాంప్రదాయము కానరాకున్నందున శరీరమునం దున్న నవరంధ్రములనుండి నవనాడులని వాడిరేమో.

నవనాయకత్వములు

—ఇచట నాయకత్వ మనిన అధిపతిత్వ మని యెఱుంగునది. జ్యోతిషశాస్త్రమున, సిద్ధాంతి భాగమునందు, ఏటేట ఆసంవత్సరమునకు ౧ రాచఱికము, ౨ మంత్రిత్వము, ౩ సేనాపతిత్వము, ౪ సస్యాధిపతిత్వము, ౫ ధాన్యాధిపతిత్వము, ౬ అర్ఘాధిపతిత్వము, ౭ మేఘాధిపతిత్వము, ౮ రసాధిపతిత్వము ౯ నీరసాధిపతిత్వము ననంబడు నవనాయకత్వములు చెప్పంబడినవి.

ఈ యాధిపత్యములు రవి,చంద్ర,కుజ,బుధ,గురు,శుక్ర,శను లనంబడు సప్తగ్రహములకు నక్షత్రము పక్కసూర్పులుగ గల్గుచుండెడిని. వీటింబట్టి యేటేట ఫలితములను భావించుచుందురు. అనగా నొక్కొక సంవత్సరమునందు ఏడుగ్రహములకు నవాధిపత్యము లమరి యుండు నని యెఱుంగునది.

నవనిధులు

—నిధులు చూడుడు.

నవప్రచండవాయువులు

- ఆంగ్లవాతావరణశాస్త్రవేతలు ప్రపంచమునం దుద్ధృతమై వీచెడిప్రచండవాయువులను తొమ్మిదిగ చెప్పుచున్నారు.

౧ Chinook ఛినూక్వాయువు- ఇది వేడియైన పొడిగాలి. Rocky పర్వతములనుండి క్రిందికివీచుచు,ప్రైరీభూములందలి మంచుం గరంగింపనుపయోగించుచున్నది,గానిబాధాకరముగు

ఉద్భూతముం గల్గినది.

౨ ఫోహాన్ గాలి వేఁడిమైన పొడిగాలి. ఆల్ప్సుపర్వతములనుండి స్విజర్లాండు దేశములోని కొండలోనికి వీచి, అచ్చటచ్చట నిల్వయైన మంచుం గరిగింప నుపయోగించుచున్నది. భయంకరమైన వేఁడిగాలి (ఫోహాన్గాడ్సు చూడుఁడు).

౩ Grigale గ్రిగేల్వాయువు- మాల్టాద్వీపమున కీశాన్యదిశనుండి వీచు పొడిమైన శీతవాయువు. కొంతవఱకు బాధాకరమైనది.

౪ Harmattan wind హార్మెటాన్వాయువు- గినియా సంయుక్తరాష్ట్రగుడ ప్రాంతదేశములందు నవంబరు మాసమున సహారా ఎడారినుండి వీచు వేఁడిమైన పొడిగాలి. బాధకరమైనది.

౫ ఖామ్సిన్ వాయువు- ఈజిప్టు దేశమునందు వేసవి ప్రారంభమున సహారాఎడారినుండి వీచు బాధాకరమైన వేడిగల పొడిగాలి.

౬ Mistral wind మిస్ట్రాల్వాయువు- రైవేరా (Rivira) సీమలందు Winter కాలమునఁగాని, Spring కాలపు ప్రారంభమునందుగాని, ఒకొక్కతరి ఫ్రాన్సు దేశపు మధ్యభాగమునుండి వీచునది. కొంచెము బలీయమగు శీతల వాయువు. ప్రజాబాధాకరమైన వాయువు.

౭ Northers wind నార్తర్సువాయువు- మెక్సికో సంయుక్తరాష్ట్రగుడ (సముద్ర) ఉత్తర సీమలందు వీచు పొడిమైన శీతల వాయువు. ఇది అకాస్మాత్తుగా వేసవియందు వీచెడిని. బాధాకరమైనది.

౮ Pampero wind- అర్జెంటినా దేశపు పంపాస్ ప్రదేశముల Spring & Autumn కాలములందు నైరుతిదిశనుండి అకాస్మాత్తుగా వర్షసహితమై వీచు శీతలప్రచండవాయువు.

౯ Sirocco wind సిరొక్కోవాయువు- వేసవియందు సహారాయెడారినుండి ప్రారంభమై ఐరోపాఖండప్రదేశములం దప్పుడప్పుడు వీచు ఉష్ణప్రచండ వాయువు. కడు బాధాకరమైనది. వెస్టర్లీ విండ్సు చూడుఁడు.

నవమరుస్థలి— పురీహం క్షత్రియులు, క్షత్రియకులము. (ప్రమారక్షత్రియులు చూ.)

నవమాలితాళము—తాళములు చూ.

నవమేఘములు— ఆవర్త మేఘము, కాల మేఘము, తమో మేఘము, ద్రోణ మేఘము, నీల మేఘము, పుష్కర మేఘము, వరుణ మేఘము, వాయు మేఘము, సంవర్త మేఘము.

ఇవి మేఘసమూహము లనియు, పైవేళ్ళ ప్రధాన మేఘముల ననియుఁ దలంపఁబడు చున్నది.

నవరథుఁడు—యదువంశక్షత్రియుఁడు. భీమరథుని కుమారుఁడు.

నవరాష్ట్రపురము (నౌసరాయి)— దీనికి నవగ్రామము అనియు ననుచుండిరఁట. బొంబాయి రాజధాని, బ్రోచి జిల్లాలో నున్నది. దీనిప్రశంస మహాభారతసభాపర్వమున ౩౧ కలదు

నవరాష్ట్రము (నౌసరి)— దీనియందు తొమ్మిదిగ్రామము లుండుట చేతను ఈపేరు కల్గెనఁట. ఇప్పుడీపేరు నౌసరి. బొంబాయి రాజధాని బరోచి జిల్లాలో నున్నది.

టాలమీ భూగోళశాస్త్రకారుఁడు "నౌసగ్రామ్మ" అని వ్రాసికొనియున్నాఁడు. అందువలన నవగ్రామరాజ్యమని పేరుండె నేమో యని తోఁచెడిని. మహాభారతము, సభాపర్వము ౩౧ యందు దీని ప్రశంస కలదు.

నవలలు-ఇవి ఆంగ్లమునఁగల "నోవెల్సు" అనంబడు వచనకావ్యములం బోలి తెలుఁగున వ్రాయఁబడిన వచనగ్రంథముల కిడినపేరు. ఇవి కవి తాను జెప్పుచున్నటుల రచింపఁబడిన ధోరణి కలవి యైననుఁ గొన్నిటి ఒకొక్కతావున ప్రశ్నోత్తర రూపముగ నుండుట గూడ కలదు. నవలలందు

కవియె పాత్రములను వర్ణించుచు కథం జెప్పించుటయుం గూడ తాను జెప్పు ధోరణియె యగును. నాటకములందువలె పాత్రముచేయు పనులవల్లను, ఆడినమాటలవలనను, గ్రహింపవలసిన దేదియు నవలలం దుండనేరదు. నవలలందు నాటకము లందువలె పాత్రపోషణ మక్కర యుండదు. కాన, చెప్పవలసిన ప్రతివిషయమును నవలలందు స్పష్టముగా కవి వివరింప వలసి యుండును. నవలలం జదువుతెలిసి మనోనేత్రములకు కథలోని సంగతులు స్పష్టముగఁ గన్పించుచున్నటుల వివరింప వలసి యుండును. నవలలు చాల సులభశైలి నుండవలె నందురు.

టెన్నిసన్ మహాకవి యీ నవల శబ్దమును గూర్చి యొకచోట 'అది గుఱ్ఱమును గాదు. గాడిదయును గాదు. కాని గుఱ్ఱమునకును, గాడిదకును పుట్టిన వేసరి' మని పేర్కొనాడు. అనఁగా కావ్యమును గాదు. కథయును గాదు. కాని కావ్యము, కథ, నాటకము, ప్రబంధము, శాస్త్రమును కలిసిన "కదంబ" మని ఆమహాకవి యూహించెను.

నవవర్షములు— ౧ భారతవర్షము, ౨ కింపురుషవర్షము, ౩ హరివర్షము, ౪ ఇలావృత వర్షము, ౫ రమ్యకవర్షము, ౬ హిరణ్యక వర్షము, ౭ కురువర్షము, ౮ భద్రాశ్వవర్షము, ౯ కేతుమాలవర్షము.

నవవిధభక్తులు— భక్తి తొమ్మిది విధములు చూడుడు.

నవవ్యాకరణములు— వ్యాకరణములు చూడుడు.

నవసిద్ధులు— సిద్ధి నందినవారు. (సిద్ధ, సిద్ధులు చూడుడు.)

నవారణ్యములు—ఇవి సుప్రసిద్ధ దేవీ క్షేత్రములుగల పవిత్రారణ్యములు. దేవీపురాణ సుప్రసిద్ధములు.

౧ సైంధవారణ్యము.

౨ దండకారణ్యము (అరణ్యములు చూ.).

౩ నైమిశారణ్యము (అరణ్యములు చూ.).

౪ కురుజాంగలారణ్యము – ఒకప్పుడు కురు దేశ మనియు, ఒకప్పుడు శ్రీకాంత దేశ మనియుం బేర్కొనెను. పాండవులకాలమున బిలాసపురం గను పురము రాజధానిగ నుండెనట. ఇప్పటి కురు క్షేత్రపు సరిహద్దులలోనిది. తొల్లింటి హస్తినాపురమునకు వాయవ్యదిశగా నుండిన అరణ్య దేశము. ఆ అరణ్య భాగమున స్థానేశ్వరము రాజధానిగ నుండె ననియు, హర్షదేవుఁ డనం బడిన ప్రసిద్ధ శిలాదిత్యుఁ డను భూపతి రాజధాని నిటనుండి కనూజకు మార్చెననియుఁ దెలుచున్నది. ఒకప్పుడు కురుక్షేత్ర మాత్రమే గాక హస్తినాపురమును కురుజాంగలములోనిదే యని చెప్పఁబడియున్నది.

౫ ఉత్పలావర్తారణ్యము–దీనికి ఉత్పలారణ్య మనియు పేరుండెను. ఇదే వాల్మీక్యాశ్రమము నుండెను. సీతాదేవి యిచటనే యుండి లవకుశులం గనెను. బ్రహ్మావర్త క్షేత్రము. ఇప్పటి కానూపురు నకు పదునాల్గుమైళ్ళ దూరమునం దున్నది. బ్రహ్మావర్తము ధ్రువునితండ్రి యగు ఉత్తాన పాదుని రాజధానిగ నుండిన బిఠూరుపుర ముండినతావుగ చెప్పఁబడినది. బ్రహ్మావర్త దేశము సరస్వతి, దృషద్వతి నదుల మధ్యప్రదేశ మని చెప్పఁబడినది. భారతప్రసిద్ధమగు తావు.

౬ జంబూమార్గారణ్యము– అగ్నిపురాణము ౧౦౯ యందు ప్రశంసింపఁ బడినది. అర్బుద పర్వతము (Mount Abu) నకు జంబూ అని పేరు. జంబూమార్గారణ్యము పుష్కరక్షేత్రము మొదలుకొని మహాంటు అబూవరకు కుండె నని చెప్పఁబడినది.

౭ పుష్కరారణ్యము– పుష్కరసరోవరప్రాం

కారణ్యముగ తలంపం బడుచున్నది.

౮ హిమాలయారణ్యము.

౯ (తెలియదు.)

నవాసారము లేక నవాసాగరము— ఆంగ్ల. Salammoniac. దీనిని రసాయనశాస్త్రజ్ఞులు Ammonium Chloride అనెదరు. వాషింగుసోడాయగు Sal Soda యును నవాసార సంబంధమైనదే. ఇది ఉప్పులలో నొకటి. నవాసారమునకు సున్నముతో సంబంధము కల్గినే మిగుల ఘాటు పుట్టును. అనఁగా తడి సున్నముతో కల్పి వాసన చూచిన (ఘాటు) అపస్మారము, అతినిద్ర, మూర్ఛ, శోషలు నివారణమగు ననియు, తేలుకుట్టినచోట రాచిన బాధతగ్గుననియు, నవాసారము నీళ్ళలోఁ గల్పి పైపూతగా పూసిన వాపు పుండ్లు, సెగ్గడ్డలు, దుష్టవ్రణములు, రాచపుండ్లు, మాంసము తినివేయు మొండిపుండ్లు, శమించి మాన్పుట ననియు, లోపల కిచ్చిన మూత్రము వెడలించు ననియు, స్త్రీల ఋతుబద్ధము మాన్పి వెడలించు ననియుఁ జెప్పఁబడినది.

విద్యుచ్ఛక్తి బేటరీలలో ఎలక్ట్రోలైట్ గా నవాసారమును వాడుచున్నారు. బంగారు వెండిపనులందు టంకమునకు నవాసారమించుకయంటించి అవసరమగు తావులనే కరగఁ జేయును. రంగులందు నవాసారము చేర్చుదురు. కెలికోఅచ్చునందిది పనికివచ్చుచున్నది.

నవీనపంచకము— అపూర్వపంచకము చూడుఁడు.

నవుఁడు— ప్రతిసంతతి. చంద్రవంశక్షత్రియుఁడు. తండ్రి ఉశీనరుఁడు. సోదరులు శిబి, నృగుఁడు, క్రిమి, సువ్రతుఁడు అనువారలు.

నవ్వు— నవ్వు వచ్చుతఱి ముఖము వికసించును. ఏల యన ముఖమునందలి మాంసభాగమంతయు ప్రతితావును కదలును. ఊపిరితిత్తుల భాగపు Muscles ను, పలుకుశక్తి ధ్వనియొనర్చునట్టి లోనిభాగపు Muscles ను కదలును. వీటి యన్నిటి కదలికయు ముఖ వికాసమును కలసినదే నవ్వనంబడును. నవ్వు హాస్యరసముతోను, ఇంచుక శృంగారరసముతోను, ఆనందముతోడను సంబంధము గలది. ఇతరులను హేళన చేయుటయందునను నవ్వు వచ్చుటయుఁ గలదు. నవ్వును మనదేశపు పూర్వవిద్వాంసులు ౧ స్మితము, ౨ హసితము, ౩ విహసితము, ౪ ఉపహసితము, ౫ అపహసితము, ౬ అతిహసితము నని ఆరుభాగములుగ విభజించిరి. ముఖము వికసించుట స్మితము. లేఁతనవ్వు హసితము. అట్లే యధికమాను పకపక నగుట అతిహసితమై దనరెడిని.

అకస్మాత్తుగ జరిగిన ప్రతిపనియు నాశ్చర్యముం గొలుపును. ఆశ్చర్యము లోన కల్గెడికదలిక. ఈ కదలిక తన కపాయముగ నున్న కార్యమున విచార (దుఃఖ)ముతోఁ గూడిన కదలికగను, తనకు లాభకరముగ నున్న కార్యమున సంతసముతోఁ గూడిన కదలికగను నుండెడిని. ఇంకను నితరుల యజాగ్రతయు, నసమర్థతయు, వారి డాబుదర్పదంభములకు అభాసగా పరిణమించునెడ హేళనభావముతోఁ గూడిన కదలికగను నుండెడిని. ఈమూఁడును ఆశ్చర్యలక్షణములే. ఇందు సంతోషాశ్చర్యము హేళన భావాశ్చర్యము బలకరములై అకస్మాత్ప్రసన్నము లయ్యెనేని నవ్వు వచ్చును.

తాను పెద్ద సనుభయము లేక జాగ్రతగ నున్నట్లు నిర్లక్ష్యముగ (ఇదియె అజాగ్రత, డాబు, దర్పము) నడుచుచు నెవ్వరేని పడిరేని అందు వారి యసమర్థత వెల్లడియై నవ్వు వచ్చును.

నవ్వు సంతోషసంబంధము. నవ్వువచ్చుతఱిని నవ్వువారి మనోదృఢత తగినదని ఎఱుంగనగును. వెఱ్ఱినవ్వులు తఱుచుగ నవ్వుచుండు

వానిని మనోదృఢత లేనివానిగ నెఱుంగుదురు. నవ్వువచ్చుపట్ల నవ్వక ఆపుకొనుటయు, తాను నవ్వక ఇతరులను నవ్వునట్లు చేయుటయు, మనస్సు గట్టిగ బిగబట్టుటవలననే చేయఁగల పనులు. కితకితలు పెట్టిన నవ్వువచ్చుట యన అకస్మాత్తుగ మనోబలము తగ్గుటయు, స్నేహ సంబంధసంతోషము గల్గినవిగఁ దెలియనగును.

నవ్వు నాలుగువిధముల నష్టము గల్గించును— ఆంధ్రలోకోక్తి.

నవ్వు సంతసము—మనోవికాస మున్న మానవత్వమునందు నవ్వు గానవచ్చుంగాని, పశు పక్షి మృగాది ఇతర జంతువులందు సంతసము, హర్షము, ప్రమోదము, గాన్పించుం గాని, నవ్వుట గానరాదు. సంతసము గల్గినతఱి ముఖ వికాసమాత్రమగు స్మితమును, అన్యుల అభాసముం గాంచుట, వినుటలచే నవ్వు తెలుపుటగఁ గల్గుచుండును. ఇంకను అన్యులు తన్ను కితకితలం బెట్టినతఱిని, అరికాళ్ళలందు గోకినతఱిని నవ్వు వచ్చుటయుం గలదు. ఇట్టి మానసికకారణము, కాయికకారణము నగు నవ్వులకుఁ గారణము ప్రమోదము, హర్షము, సంతసముగ నుండ వలయును. దుఃఖమునకు నవ్వుతోను, నవ్వునకు దుఃఖముతోను వైరము. ఇంక కుటిలురు నగు విషపునవ్వుల కర్థమే లేదు. అవి ప్రదర్శన మాత్రపు వినోదములె.

లేత నవ్వునందు ముఖనాళములు పెక్కు కదలికం జెందును. అతిహసితము మొదలగు ముదురునవ్వులందు కడుపులోని నాళములు పెక్కులు కదలెడిని. దీర్ఘముగ బలమగునవ్వును నవ్వినచో కడుపులోని నాళముల కించుక ఒత్తిడియుం గూడ కల్గి నొప్పి యగును. ఇది ఊపిరితిత్తులకడఁ గల్గుచుండును. (దుఃఖము చూడుఁడు).

నవ్వేఆఁడుదాన్ని, ఏడిచేమగవాణ్ణి నమ్మరాదు— ఆంధ్రలోకోక్తి.

నవ్సారీ పారసీక్షేత్రము— ఇట పారసీకుల (జరథుస్త్రమత) ఆచార్యుఁడు నివసించుచుండును. ఈజరథుస్త్రమతస్థులలో సన్యాస స్వీకరణ మొనర్చువారిట కేతెంచి దీక్ష నందెదరంట. మతదీక్ష (నవజాత్) ఇట నందుట మిగుల యోగ్యమనెదరు.

నశిప్రోతోష్ట్రన్యాయము—ముగుదాడు వేయఁబడిన ఒంటెవలె నని యర్థము. ఈ న్యాయమును బంధమునకు లోఁబడినప్రాణి (ముక్కుతాడు) ముగుదాడు వేయఁబడిన ఉష్ట్రమువంటిదిగ పోల్పఁబడినది. అట్టి ముగుదాడు ప్రత్యేకమొక ఒంటెనే స్వాధీనపఱచి యుంచఁ గలదు. కాని యితర ఒంటెల నేమియు చేయఁ జాలదు. ఒకవేళ ఇతరమగు నొంటెలకుఁ గూడ ముగుదాళ్ళుండిన నవి వాటికి ప్రత్యేకములని యెఱుంగునది. పరమేశ్వరత్వమును దీటులఁ గాక అందఱు ప్రాణులు నొక్క పరమేశ్వరునకే స్వాధీనమై యుండవలెను.

నష్టగ్రహణము (కంకణగ్రహణము)- దీనికి ఎష్ట్రానొమీ శాస్త్రమున Annular Eclips అనిపేరు. (గ్రహణములు చూ).

నష్టమాసము— దీనిని లుప్తమాసమనియు, క్షయమాసమనియుం గూడ వాడి యున్నారు. (అధికమాసము చూడుఁడు). ఏ చాంద్రమాన వత్సరమాసమునందైనను రెండు సూర్యసంక్రాంతులు(సౌరమానమాసము చూ.) సంభవించునేని అమాసమును క్షయమాస మందురు. అనఁగా చాంద్రమాసము పెరిగి పెద్దదిగ నుంటయు, సౌరమానమాసము తగ్గి యుండునట్లును న్యూనపడకపోదు. ఒకచాంద్రమానపు నెలయందు రెండు సంక్రమణము లుంట, ఆనెలకు

రెండుపేర్లిడవలసి యుండఁగా, ఒక నెలపేరు త్యజించి (మాని) రెండవ నెలపేరును (అనఁగా నొక్క నెలపేరునే) దానికిడి వాడుట ఒక మాసము క్షయ మొనర్పం బడినది గాన నట్టి నెలను క్షయమాస మనిరి.

క్షయమాసము లెప్పుడైనను మార్గశిర, పుష్య, మాఘ మాసములే క్షయము లగును. ఈ క్షయమాస సందర్భమున చిత్రి మొకటి కలదు. క్షయమాసము కల్గిన దస, నా సంవత్సర మందు పదునొకండు మాసములే యుండవలసి యుండును. కాని, యా సంవత్సరమే యధిక మాసము గూడ సంప్రాప్త మగుచుండును గాన పండ్రెండు పౌర్ణములు, పండ్రెండమావాస్యలు సాధారణముగా దప్పవు. ఇట్లయ్యు నొక మాస మనునది యెప్పుడును గలుగుటయు, దానికి బదులు మఱియొకమాస మధికమాసముగా జేరి లోపము దీర్చుటయు, గలుగుచుండును. (మాసములు చూ. చాంద్రమానమాసము చూడుడు. సౌర మానమాసము చూడుడు).

నష్టాశ్వదగ్ధరథన్యాయము — రెండు బళ్ళు, రెండు గుఱ్ఱములు(పూంచికొని)మార్గాన ఇద్దరు కొకరాత్రి ఒకగ్రామమున విడిసిరట. ప్రమాదవశమున నాగ్రామము మారాత్రి కాలి పోవుచో ఒకబండి కాలిపోయి, రెండవబండి యొక్క గుఱ్ఱ మగ్ని దెబ్బతిని చచ్చె నట. ఆ రెండుబళ్ళలోనివా రేకీస్థులై మిగిలిన బండికి రెండవబండియొక్క గుఱ్ఱమును బూంచుకొని ఇద్దరందరు గూర్చుండి బయలుదేఱి యిల్లు చేరిరట. ఐకమత్యమువలన నాపదల్లు తప్పించు కొనఁగల్గుట సందర్భమున నీన్యాయమును వాడుదురు.

నహపానవంశనృపతులు— నహపాన వంశప్రభువులు మహారాష్ట్రదేశ మేలిరనియు, వారికి రాజధాని జీర్ణనగర మనియు, (ఇప్పటి పూనామండలములోని జూనేర్) కడపటి నహపానవంశప్రభువు ఆంధ్రభృత్యుం డగు శాతకర్ణి పులమేయిచేనోడింపంబడి రాజ్యముంగోల్పోయె ననియుఁ జెప్పఁబడినది.

నహికఠోరకంఠీరవస్య కురంగశాబ ప్రతిభటో భవతీతి న్యాయము— కఠోర మన బలాఢ్య మనియర్థము. కంఠీరవ మన సింహము. కురంగశాబ మన లేడిపిల్ల.

బలాఢ్యులగువారిం బలహీను లెదుర్కొనఁ జాలరనుట కీన్యాయము వర్తించెడిని.

నహి కరకంకణదర్శనా యాదర్శాపేక్షా ఇతి న్యాయము— ముంజేతికంకణ ముం జూడ నద్ద మేల యని తెలుఁగుసామెత కలదు. స్త్రీలు తమకు వెనుకనుండు సిగకొప్పు తలలోనిపూవులు మొదలగువాటిం జూచుకొను తతి ముందొకయద్దము వెనుక నొకయద్దముం బట్టుకొని ఒకటిలోనుండి వేఱొకయద్దములోనికి ప్రతిఫలింపఁ జూచుకొందురు. ఇది వెన్క భాగపుసంగతి. చేతికంకణముం జూడ అద్ద మక్కఱయుండదు. ఇది ప్రత్యక్షమె యగును.

నహిక్వచి దశ్రవణ మన్యత్రశ్రుతం నివారయితు ముత్సహతేతి న్యాయము— ఒకచోట బహిరంగమై వినఁబడని రహస్యము (లేక సంగతి) ఇతరతావులందుఁ గూడ వినఁబడదని యనుకొనరాదని భావము

నహికాకిన్యాం నష్టాయాం తదన్వేషణం కార్షాపణేన క్రియతేతి న్యాయము— పోయినగవ్వను వెదకించుటకు వెండి నాణెము వ్యయపఱచుట బుద్ధిహీనత, అవి వేకము నని భావము.

నహి ఖదిర గోచరే పరశౌ పలాశే ద్వైధీభావో భవతీతి న్యాయము—ఖదిర వృక్షము పలాశవృక్షము ఉండఁగా గొడ్డలి

ఖదిరవృక్షముపైఁ బడినదనుటయందు పలాశ వృక్షము వేఱనియు, బాధింపఁ బడని దనియు భావము.

ఇట్టిసందర్భముల ద్వైధీభావమున నీన్యాయము వరించెడిని.

నహి గోధా సర్పన్తీ సర్పణా దహిర్భవతీతి న్యాయము— గోధా యనిన ఉడుమున కర్థము. ఇది పాము వలె ప్రాఁకును. ఈకారణముగ నిది పాము కానేరదని భావము. అనఁగా వేషనటనలు నిజత్వము గల్గింప నేరవనుట కీన్యాయము వాడుచుందురు.

నహి గ్రామస్థః కదా గ్రామం ప్రాప్నుయా మిత్యరణ్యస్థ ఇవాశాస్తీతి న్యాయము— అరణ్యములోనికిఁ జనిన వాఁడు తిరుగ తమగ్రామమునకుం జేరఁ గోరుచుండును గాని గ్రామముననే యుండినవాఁడు తనగ్రామమునకుం జేరఁగోరుచుండ పనిలేదని భావము.

వాంఛయుండ నవసరమే లేనిసంగతిం దెల్పుతఱి నీన్యాయ ముపయోగింతురు.

నహి నారికేళద్వీపవాసినః ప్రసిద్ధగోశ్రవణా త్తకుదాదిమ ద్వస్తుప్రతిపత్తి ర్భవతీతి న్యాయము— నారికేళద్వీపవాసులకు గోవులంగూర్చి యేమియుఁ దెలియదని యొక ప్రతీతి కలదు. అట్టివారికి గోవు అనుశబ్దము వినఁబడుటవలన దానియర్థము స్ఫురింప దని యర్థము. అనఁగా దాని నెఱుఁగనివారికి ఆ శబ్దము వినఁబడియు ప్రయోజన ముండదు. ఏల యనిన దానింగూర్చి లేశ మైనను జ్ఞాన ముండదు. ఆశబ్దముయొక్క అర్థము స్ఫురింపదు గాన ప్రయోజన ముండదని భావము.

న హి నిందా నిన్ద్యం నిందితుం ప్రయుజ్యతే కిం తర్హి నిందితా దితర ప్రశంసితుమ్ ఇతి న్యాయము-నిందింప తగినదానిని నిందించుటకు నింద వాడుక చేయఁబడక దానిని వదలి మఱియొకదానిని పొగడుట, దీనిని నిందించుటవంటిదే యగునని భావము. ఇది గడుసుందనముగా నిందించుట యని యెఱుంగునది.

నహి పద్భ్యాం పలాయితుం పారయమాణో జానుభ్యాం రంహితు మర్హతీతి న్యాయము - నడువఁగలవాఁడు ప్రాఁకుట (బాగుకుట) సంభవింపని దని యర్థము. నేర్పరియగువాఁడు చేతగానివాని వలె సూక్ష్మదర్శిని కార్యము నడుపఁడని భావము. ఇట్టిది సంభవించుట అసంభవమని భావము.

నహి పూతంస్యా ద్దోక్షీరం శ్వదృతౌ ధృత మితి న్యాయము — ఆవుపాలైన కుక్కతోలుతోఁ జేయఁబడిన పాత్రయం దుంచఁ బడిన అపవిత్రమే యగునని భావము.

ఇంకను "శ్వలీఢ మివ పాయసన్యాయము" ను అనఁగా కుక్కనాకిన క్షీరాన్నము (పాయసము) అపవిత్ర మనిభావము. ఇదియు నీయర్థమునే యిచ్చున్యాయము.

నహి ప్రమాణం జంతూనా ముత్తరక్షణజీవనే— ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి.

ప్రాణులు ఉత్తరక్షణమున జీవించు నని చెప్పుటకుఁ గాని, జీవింప వని చెప్పుటకుఁ గాని వీలులేదని, చెప్పలేమని భావము.

కాని జ్యోతిషశాస్త్రము దీనికి బాధకము. ఐనను దీనిని లోకులు వాడుచునే యున్నారు.

నహి భవతి తరక్షుః ప్రతిపక్షో హరిణశావకస్య ఇతి న్యాయము— పెద్దపులి గొఱ్ఱి(సివంగి)కి లేడిపిల్ల సరియగు వైరి కానేరదని యర్థము. అసమానవైర మని భావము.

నహి భిక్షుకాః సన్తీతి స్థాల్యోనాధి శ్రీయన్తే నచేతి న్యాయము— యాచకుల బాధకు వెఱచి వంట మానుకొందురా ! మానుకొనరని భావము.

నహి భిక్షుకో భిక్షుకాంతరంయాచితు మర్హతి— ఒక బిచ్చగాఁడు మఱియొక బిచ్చగానికొఱకు యాచించుట తగదని భావము.

నహి య(ద్దేవదత్తస్య) యుద్ధ్యహానస్య స్థాన మవగతం తదేవ భుంజానస్యాపి భవతీతి న్యాయము — ఒకఁడు భుజించుకాలమునను, యుద్ధ మొనర్చుకాలము నను ఒకేచోటనుండ వీలుకాదని భావము.

నహి వరవిఘాతాయ కన్యోద్వాహేతి న్యాయము— వరునిం జంపుటకు వధువును వివాహముచేయరు. అట్లు చేసినను వివాహము కానేర దను సందర్భమున దీ న్యాయము వర్తించును.

నహి విదిశతేనాపి తథా పురుషః ప్రవర్తతే యథాలాభేన ఇతిన్యాయము· నూఱుపిషులొసఁగినను ఒకరికి నొకరు సరికే ప్రేరేపింపఁ జాలనిచోటి, లాభముగల్గు ననునాశ గల్గినచో తనంతటనే ఆకార్యమునకుఁ బ్రయత్నింప నారంభించునని భావము.

నహి శ్యామాకబీజం పరికర్మసహస్రేణాపి కలమాఙ్కురాయ కల్పతేతి న్యాయము— వెయ్యివిధముల పనిచేసియు, సంస్కరించియు, శుభ్రపఱచియు ఏమిచేసినను వరిధాన్యముగ మొలకెత్తింప వీలు కాదు. అనఁగా చామలు నాటిన చామలేపుట్టును గాని వరిమొక్క పుట్టదని భావము.

నహిసర్వః సర్వం జానాతీతిన్యాయము—అందఱును సర్వజ్ఞులై యుండరని భావము.

నహి సహస్రేణాపి శ్వద్భిః పాటచ్చరేభ్యో గృహం రక్షతే ఇతి న్యాయము- గుడ్డివాండ్రను వేయిమంది గృహరక్షకులై యున్నను దొంగలనుండి రక్షింపఁజాలరని భావము.

నహిసుఖం దుఃఖైర్వినా లభ్యతే— ఇది సంస్కృతిభాషయందలి లోకోక్తి. దుఃఖములు వినాగా సుఖ ముండదని భావము.

నహిసుతీక్ష్ణా ప్యసిధారా స్వం ఛేత్తుమాహితవ్యాపారా ఇతి న్యాయము— కత్తిదా రెంత వాడిగా నున్నను దానినది కోసికొనఁజాలదు. (దానితో దానినే కోయఁజాలదని భావము.)

నహి సుశిక్షితోఽపి నటవటుః స్వస్కంధ మధిరోఢుంపటు రితి న్యాయము— ఎంత నేర్పరితనముగల నటుఁడైనను తనభుజము లెక్కి తానెక్కఁ జాలఁడని యర్థము. అసాధ్యకార్యమని భావము.

అంగుళ్యాగ్రన తేనైవ అంగుళ్యగ్రేణ స్పృశ్యతేతి న్యాయమునకు దీనికి భేదము కలదు.

నహి స్వతోఽసతీ శక్తిః కర్తు మన్యేన శక్యతేతి న్యాయము—ఒకనియందు శక్తి లేకుండిన నది లేకపోవుటయెగాని అన్యులవలన నొసంగఁబడనేరదు అని భావము.

నహుషుఁడు—నహుషమహారాజు ప్రతిష్ఠానపురరాజ్య మేలిన చంద్రవంశక్షత్రియుఁడు. తండ్రి ఆయువు.తల్లి స్వర్భానవి.పితామహుఁడు పురూరవ చక్రవర్తి.భార్య పేరు ప్రియంవదా దేవి. పుత్రులు భాగవతమున ౧ యతి, ౨యయాతి, 3 సంయాతి, ౪ అయాతి, ౫ ఉద్ధవుఁడు నని యైదుగురుగను, విష్ణుపురాణమున ౧ యతి, ౨ యయాతి, 3 సంయాతి, ౪ఆయాతి, ౫వియతి, ౬ కృతి అను నార్వురు సుతులుగఁ జెప్పఁబడిరి.

ఒకతఱి దేవేంద్రునకు బ్రహ్మహత్యాదోషము గలుగ నసమర్థుఁ డగుటచేత దేవతల ప్రార్థన మేరకు నహుషమహారాజింద్రత్వమువహించెను.

ఒకకారణమున నహుషమహారాజు నగస్త్య మహర్షి యజగరమగునట్లు శపించెను. ఆశాపము పాండవు లరణ్యవాస మొనర్చు కాలమున, తా నడిగిన కొన్ని (యక్ష)ప్రశ్నలకు యుధిష్ఠిర మహారాజు సముత్తరములీయ,వినుటతోవిముక్తి గలిగెనని చెప్పఁబడినది. మఱియు విష్ణుపురాణ మందుఁ జెప్పఁబడిన ఆరవ కుమారునింగూర్చి యేమియుం దెలియరాదు.

నహుషమహారాజింద్రత్వము నెఱపుచున్న తఱి, సప్తమహర్షులచే తనస్వారి మోయించి వేధించె ననియు, సర్ప సర్ప (వేగము వేగము) అనుట కలిగి యగస్త్యుఁడు సర్ప మగునట్లు శపించె ననియు నొక చరిత కలదు.

నహ్యంధస్య వితథభావేన్యస్త వైతథ్యం భవితు మర్హతి ఇతిన్యాయము—ఒకనియందుఁ గల అనృతి (వాద) దోషము మఱియొకఁ డనృతవాది యని యనుటకు నవకాశ మీయదు.

న హ్యంధ స్యాజ్యావేక్షణోపేతేకర్మ ణ్యధికారో౽స్తీతి న్యాయము—అంధుఁడు ఆజ్యవీక్షణకర్మ కనర్హుఁడని భావము.

న హ్యప్రాప్త్యప్రదీపః ప్రకాశ్య యుం ప్రకాశయతీతి న్యాయము—దేనిని ప్రకాశింపఁజేయవలెనో దానికి తన వెలుతురు చేరు వఱకు దీపము ప్రకాశించినది గాదని భావము.

న హ్యేకమేవ సవిశేషం నిర్విశేషం చ భవతి— ఇది సంస్కృతభాష యందలి లోకోక్తి. ఒకేవస్తువునకుసవిశేషము, నిర్విశేషము (అనఁగా విశేష ముండుట, విశేషము లేక పోవుట కూడ) సంభవింపనేర దని భావము. అనఁగా సవిశేషమైనను, లేక నిర్విశేషమైనను కావలసియుండుఁగాని, రెండునొకేసారి కానేర దని భావము.

న హ్యేష స్థాణో రపరాధో యదేన మన్ధో నపశ్యతీతి న్యాయము—చూడ లేనిదోషము గ్రుడ్డివానిది గాని అగపడని దోషము వాని కగపడని వస్తువుది కాదని భావము. అనఁగా గ్రుడ్డివాఁ డొకవస్తువు జూడలేకపోవుటయం దది వానిలోపము గాని, ఆవస్తువులోపము గాదని భావము.

న హ్యేవదశభిః పుత్త్రైర్భారం వహతి గార్దభీతి న్యాయము—పదిమంది సంతానముకలిగియుండినను తల్లిగాడిద బరువు మోయుట తప్పకుండునటుల నని యర్థము. అనఁగా జన్మతః గల్గినపద్ధతి ఏసందర్భము తొలఁగింప నేరదని భావము.

నళద్వయము (కిక్కిసగడ్డి రెండు భేదజాతులు)—కిక్కిసగడ్డిలోని రెండు భేద జాతులగడ్డికి నళద్వయ మని పేరు. లా Phragmites Karka అనియు, Arundokarka అనియు ఆంగ్ల. Bur grassఅనియు, సం.నడక, నలక, సింధుపత్రిక, రంధ్రి యనియు, కిక్కిసగడ్డి లోనిరెండు భేదజాతులకుం బేర్లు. ఆరెండింటివిన కషాయములు లోనికిచ్చిన విదాహ మడంచి, కఫము నివారించి, పైత్యమునకు వేఁడినిచ్చు నని చెప్పఁబడినది.

నళినీ నది—దీనికి వాళోదకానది యనియుం బేరుండినటుల పద్మపురాణము, స్వర్గ ఆది. ౨౨ అధ్యాయమునఁ గలదు. రామాయణము బాలకాండ ౪౩ అధ్యాయమున నళినీపద్మా నదులు రెండును నొకటే యని తోఁచెడిని.

కాని పద్మపురాణము ఉత్తర. అధ్యా. ౬౨ వలన నళినీనదియు, పద్మా లేక పద్మావతీనదియు,

రెండు నదులని తోఁచెడిని. ఇందు కలిసినది గొప్ప ప్రవాహ మని నడుపుటచే పశ్చిమ కిది బ్రహ్మపుత్రానదమా యను సంశయము కలుగుచున్నది. మఱియు సింధే గంగానదీ ముఖద్వారమునుండి తూర్పుగా ప్రవహించు నని యుండుటచే నిది వేఱు శాఖగా సంశయింపను నవకాశము కలదు. (రామాయణము, ఆదికాండము, ౪౩ అధ్యాయము చూడుఁడు. గంగానది చూడుఁడు.)

నాంతరీయకన్యాయము- ఒకకార్యములో నెంతవఱకవసరమో అంతవఱకే గ్రహింప వలసియుండునని భావము. అన్నము పుట్టినా సైగానవలెనను అగత్యము లేదని భావము.

నాందీముఖము—ఇది ఉపనయనము లందలి స్వస్తివాచనక్రియ. (విశ్వేదేవతలు చూ.)

నాకబలి—దీనిం దఱచుగ నాగవల్లి యని అజ్ఞులు వాడుచుందురు. వివాహములందు కడపటియుత్సవము. నాక మనిన స్వర్గము. ఇది వసంతోత్సవము జరుపుటతో ముగియును.

నాకవ్య గోత్రము— నక్షత్రగణము చూ.

నాకోడీ నాకుంపటి రాత్రి తెల్లవారఁ జేస్తున్నవి గాని లేకపోతే ఏమగునో అని ఒక ముసలమ్మ అన్నదఁట— ఆంధ్రలోకోక్తి.

నాక్ససుద్వీపము—గ్రీసు దేశములోని ఐలండు. గ్రీసునందలి [illegible]ద్వీపము చూ.

నాగకులము—దక్షప్రజాపతి కుమార్తెలలో నొకర్తె. కశ్యపునిభార్య. నాగ కులము. ఈమెసంతానము చెప్పఁబడుచున్నది.

అందు జ్యేష్ఠుఁడాదిశేషుఁడు, ౨ వాసుకి, ౩ కర్కోటకుఁడు, ౪ ఐరావతుఁడు, ౫ తక్షకుఁడు, ౬ ధనంజయుఁడు, ౭ కాళీయుఁడు, ౮ మణినాగుఁడు, ౯ అపూరణుఁడు, ౧౦ పింజరకుఁడు, ౧౧ ఏలాపుత్రుఁడు, ౧౨ వామనుఁడు, ౧౩ నీలుఁడు, ౧౪ అనీలుఁడు, ౧౫ కల్మాషుఁడు, ౧౬ శబలుఁడు, ౧౭ ఆర్యకుఁడు, ౧౮ ఆర్ద్రకుఁడు, ౧౯ కలశపోతకుఁడు, ౨౦ సురాముఖుఁడు, ౨౧ దధిముఖుఁడు, ౨౨ విమలపిండకుఁడు, ౨౩ ఆపూరితుఁడు, ౨౪ శంఖుఁడు, ౨౫ వాలశిఖ, ౨౬ నిష్ఠానకుఁడు, ౨౭ హేమగుహుఁడు, ౨౮ నహుషుఁడు, ౨౯ పింగళుఁడు, ౩౦ బాహ్యకర్ణుఁడు, ౩౧ హస్తికర్ణుఁడు, ౩౨ ముద్గరపిండకుఁడు, ౩౩ కంబలుఁడు, ౩౪ అశ్వతరుఁడు, ౩౫ కాళీయకవృత్తుఁడు, ౩౬ సంవర్తకుఁడు, ౩౭ శంఖముఖ, ౩౮ కూష్మాండకుఁడు, ౩౯ క్షేమకుఁడు, ౪౦ పిండారకి, ౪౧ కరవీరుఁడు, ౪౨ పుష్పదంష్ట్రుఁడు, ౪౩ బిల్వకుఁడు, ౪౪ బిల్వపాండరుఁడు, ౪౫ మూషికాదుఁడు, ౪౬ శంఖశిరుఁడు, ౪౭ పూర్ణదంష్ట్రుఁడు, ౪౮ హారిద్రకుఁడు, ౪౯ అపరాజితుఁడు, ౫౦ జ్యోతికుఁడు, ౫౧ శ్రీవహుఁడు, ౫౨ కౌరవ్యుఁడు, ౫౩ ధృతరాష్ట్రుఁడు, ౫౪ శంఖపిండుఁడు, ౫౫ పుష్కరుఁడు, ౫౬ శల్యకుఁడు, ౫౭ విరజుఁడు, ౫౮ సుబాహు, ౫౯ శాలిపిండుఁడు, ౬౦ హస్తిపిండుఁడు, ౬౧ పిఠరకుఁడు, ౬౨ ముఖరుఁడు, ౬౩ కోణవాశికుఁడు, ౬౪ కుటరుఁడు, ౬౫ కుంజరుఁడు, ౬౬ ప్రభాకరుఁడు, ౬౭ కుముదుఁడు, ౬౮ కుముదాక్షుఁడు, ౬౯ తిత్తిరి, ౭౦ హాలికుఁడు, ౭౧ కర్దముఁడు, ౭౨ బహుమూలకుఁడు, ౭౩ కర్కరుఁడు, ౭౪ అకర్కరుఁడు, ౭౫ కుండోదరుఁడు, ౭౬ మహోదరుఁడు.

ఈ నాగములసంతతివారిలో ననేకులు జనమేజయుని సర్పయాగకాలమున మడిసిరి. మిగిలిన నాగములసంతతియే యిప్పుడు ప్రపంచమందున్న పాములు. వేర్వేరుజాతులుగాఁ జెప్పఁబడిన ౭౬ మూల నాగములపేర్లు, గోత్రములై రాను రాను సర్పజాతులై బరఁగుచున్నవి.

నాగకేసరాలచెట్టు— లా. Mesusa Ferrea- సం. చాంపేయకం, చాంపేయః, నాగకేసరః. కొంద ఱింకను జాంబూనదం అని వాడిరి కాని అది బంగారమునకు, ఉమ్మెత్తకు నన్వయించుపదములు.

నాగకేసరపుచెట్టు కాయలు నాగకేసరము లని వాడఁబడు చున్నవి. వీటి రసకషాయములు త్రిదోషహర మనియు, రసదోషము నివారించి, స్త్రీలవంధ్యత్వము వాపి,బలము గల్గించుననియు, స్త్రీలకుసుమజాడ్య మడంచుననియు, దురదలు, రక్తగుల్మరోగము, శీతపైత్యము నివారించు నని యు, ధాతువునకు బల మొసంగుననియుం జెప్పఁ బడినది.

నాగఖండము- ఇది రాజకీయమైన యొక దేశము యొక్క పేరు కాదు. నాగులు లేక నాగ జాతివారు వసించు దేశమున కీపేరు వాడుకగ నొకప్పు డుండెనఁట. కృష్ణానది కుపనది యగు భీమరథీనదినుండి దక్షిణముగా నిప్పటి మైసూరు రాజ్యముకడదనుక నీపేరు వాడుక యందుండె నఁట. కుంతలదేశ మిందే చేరియుండ నగుదుగు.

నాగుల దేవతలు విరూపాక్షేశ్వరుఁడు, మహా సేనుఁడు, కుమారస్వామి యని తెలియుచున్నది. కుమారస్వామి శివపుత్రుఁ డనియు, ఈయన కింకను కార్తికేయ, మహాసేన, గుహస్వామి, సుబ్రహ్మణ్య నామములు కలవని తెలిసెడిని. షట్కృత్తికాతనయుం డగుట కార్తికేయుం డనియు, దేవతల (మహా) సైన్యాధిపతి యగుట మహాసేనుం డనియు, కైలాసమున ప్రణవమున కథ్యము చెప్పి పరమేశ్వరుని మెప్పు వడసి జగద్గురుం డనుపేరందుట గుహస్వామి యనియు, బ్రహ్మవిద్వర్యులలో నగ్రత వహించు శ్రేష్ఠుం డగుట (బ్రహ్మతత్త్వవేత్త యగుట) సుబ్రహ్మణ్యుం డనియు పేర్లు కల్గెనఁట. వీరిచిహ్నము పాము గాన నాగపూజ వీరిది గానోపు.

మైసూరున కుత్తరభాగమున నున్న స్థాన కుందూరు (Talgunda) లోఁగల గదంబ కకుత్స్థవర్మనాటి శాసనమున అచటి శివలింగ మును నాగవంశపు నృపాలుం డగు కకుత్స్థవర్మ పూజించినట్లు కలదు. దక్షిణ దేశమునందు వాడుకగా నున్న కందస్వామి శబ్దము స్కంద స్వామి శబ్దవికారమే.

శ్రీశైలమార్గమునం దున్న త్రిపురాంతక క్షేత్రముకప్పుడు కుమారగిరి యని వాడఁ బడుచుండె నఁట. స్త్రీలకు దక్షిణ దేశమున నాగశిరి (నాగశ్రీ) అమ్మాళనుపేర వాడుక యందే యుండఁ గానవచ్చెడిని. శబ్దరత్నాకర మున బహుజనపల్లి సీతారామాచార్యులవారు సుబ్రహ్మణ్యశబ్దమునకుఁ గుమారస్వామి యని యర్థము వ్రాసిరి. నాగ శబ్దమునకుఁ బూజ్య మనియు, పెద్ద లేక శ్రేష్ఠుండనియు నర్థములు. (అష్టనాగములు చూడుఁడు.)

నాగచతుర్థి (నాగులచవితి)—కార్తిక శుద్ధ చతుర్థిని పాముపుట్టలలోఁ బాలుపోసినాగ పూజ యొనర్తురు. కొందఱు గణపతిం బూజింతురు. ఇంకను శ్రావణశుద్ధ చతుర్థిని కొందఱు నాగచతుర్థి యని నాగపూజ సల్పెదరు. (ధూర్వాగణపతిచతుర్థి చూడుఁడు. పండుగలు, పర్వతిథులు, వ్రతాదినములు చూ).

నాగతెగవారి పటాలములు— వీరు రాజపుత్రస్థానమందలి జయపూరు మహారాజు గారిముఖ్యసైనికులు. ఈ తెగవారి ప్రధానస్థాన మీరాజ్యమున జయపూరునగరమునుండి నలువది మైళ్ళదూరమున ,,నారాయణ'' యనంబడు గ్రామము. వీరియందు సోదరత్వబాధ్యత మెండు. వీరిమూలపురుషుఁడు దాదూ యనంబడిన మహాత్ముఁడు. అక్బరు చక్రవర్తికాలమునాటివాఁడు. ఆయనజనులయందు సమానత్వమునుబోధించు వాఁడు. వీరిక బ్రహ్మచర్యము వ్రతము. పెండ్లి

చూడరు. సంతతినిమిత్త మితరుల పిల్లలను దత్తత తీసికొనుచుందురు. శాకాహారులు. మత్తు పదార్థములు వీరికి నిషేధములు. వీరి మతగ్రంథమున వీరిధర్మములు ఐదువేలు కలవు. పద్యరూపమున నున్నవి. నారాయణ గ్రామమున దాదునాథ దేవళమున నీపవిత్రగ్రంథ ముంచఁబడినది. దానికి „బాణి" యనిపేరు. దాదు మహాత్ముఁడు క్రీ. శ. ౧౬౦౩ లో మరణించెను. వీరందఱు యుద్ధవీరులు, రణశూరులు.

హిందూరాజకులం దధమజాతినుండి గొనిన పిల్లలనుండి తయారగుచున్నవారు సంస్థానాధీశ్వరులయం దధికభక్తి గలవారు నాగసేనావారని దాదూపంథ్తయతు లనియు నందురు. వీరి కాంగ్రాపురమున వేంకటస్థానము కలదు.

నాగధన్వము

వాసుకిని నాగేంద్రత్వమున కభిషేకించినక్షేత్రము.

నాగనాథయోగి

— ఈ మహాత్ముఁడు నవనాథసిద్ధులలో నొకఁడు. అనేకమతగ్రంథములు రచించిన పండితుఁడు. శివభక్తుఁడు. ఈయనగురించి సిద్ధనాథయోగి యని తెలిపెను.

నాగ్రా యయోధ్య సంయుక్త రాష్ట్రముల లోని అల్మోరా (లేక నాగేశుమారి సీమ) నాగనాథక్షేత్రము, అస్సాము లోని చంపావతీపరిసరముల నీమహాసిద్ధునిసమాధి బాలేశ్వరశివదేవస్థానపు ఆవరణమునందుఁ గలదు.

నాగపంచమి

— శ్రావణశుద్ధ పంచమి, కార్తికశుద్ధ పంచమి, నాగపంచము లనం బడును. నాగపూజ చేయుదురు. కొందఱు శ్రావణశుద్ధపంచమిని గరుడపంచమి యని గరుడ పూజగూడ నొనర్తురు.

ఒకేదినమున చతుర్థి, పంచమి, షష్ఠి తిథులు కొద్దిగనో, గొప్పగనో, (ఉదయాదుదయము లోపల) సంభవించి, కలసినచో నాదినమున నధికపవిత్రవంత మగు పర్వదినమని యెంతురు. (పర్వములు, పండుగలు, వ్రతదినములు చూ.)

నాగబంధహస్తము

—హస్తాభినయము చూ. భరతశాస్త్రము చూ.

నాగము లెన్మిది (అష్టనాగములు)

— ౧ వాసుకి, ౨ అనంతనాగము, ౩ తక్షనాగము, ౪ శంఖపాలుఁడు, ౫ కుళికనాగము, ౬ పద్మనాగము, ౭ మహాపద్మనాగము, ౮ కర్కోటకనాగము.

దీనికి పాఠాంతరముగ — ౧ శేషుఁడు, ౨ వాసుకి, ౩ తక్షకుఁడు, ౪ కర్కోటకుఁడు, ౫ అబ్జుఁడు, ౬ మహాంబుజుఁడు, ౭ శంఖధరుఁడు, ౮ కుళికుఁడు అనియుం గలదు.

నాగముస్తలు, భద్రముస్తలు, పిన్న కటుకరోహిణి

— లా. Cyperus Rotundus లేక Pertenuis సం. అంభోదః, భద్రముస్తః, ముస్తా. ఇంకను కచ్ఛోద్భా, వరాహీ, కుందాశ్రీ, గాంగేయః, భద్రశాలీ, కసేరుః, కురువిందా, గ్రంథిలం, హిమబల్యా యనుపేర్లు నిఘంటువులలోను గానవచ్చుచున్నవిగాని ప్రయోగింపఁ బడలేదు. మఱియు ముస్తద్వయం అను తెలుగు నాగముస్తలు, భద్రముస్తలు నని చెప్పఁ బడియుంట నివి రెండు జాతిభేదములా యని స్ఫురించుచున్నది. ఇది యింకను పరిశీలింపఁబడవలసిన దే.

పిన్న కటుకరోహిణి యని వాడుచున్నారు. వివాహ మడంచు ననియు, అతిసారము, కఫకార్శ్యములు, పైత్య,రక్తపైత్యములు నడంచు నందురు.

నాగరకోట (నగరకోటకాంగ్రా)

—త్రిగర్త దేశము చూడుఁడు. దీనిని కాంగ్రా యనియు, కోటకాంగ్రా యనియు నందురు. పంజాబు దేశమున మంఘినది బాణగంగానదియందుగలియు

సంగమముదగ్గఱనున్న శక్తిక్షేత్రము. ఈప్రాంతదేశమును జలంధరు దోఆబనియు, కోహిస్థానమనియు నందురు. ఇట వజ్రేశ్వరి యనంబడు మాతాదేవి దేవాలయ మున్నది. మహమదు గజినీ దీనిధనమునే కొల్లంగొనెనని చెప్పంబడినది. ఇది ౫౧ శక్తిపీఠములలో నొకటి. (సతీదేహసంబంధము) ఒకప్పుడు కులూతదేశపు రాజధానిగ నుండినపురము. కులూతదేశమునకు త్రిగర్తదేశ మనియుం బేరుండెను. సుశర్మానగరి కొకమైలు దూరమున ఆశాపురీక్షేత్రమును కలదు.

నాఁగలి (లాంగలి)— దీనికి సంస్కృతమున హాలి యనియు, లాంగలి యనియు పేర్లు. ఆంగ్లమున Plow అనిపేరు. ఎఱిఁగియున్నంతవఱకు కృష్యాదిగ నిది మానవునిగుఱుపముతో భరతదేశమున కృష్ణనాఁగలి అట్లు యుండినదని పాశ్చాత్యపరిశీలకు లనుచున్నారు. పాశ్చాత్యుల కది క్రీ. పూ. ౧౦౦౦ సంవత్సరములుగ తెలియునంట. ఈజిప్టు దేశస్థులిరువురుపునాగలినే క్రీ. పూ. ౪౦౦౦ సంవత్సరములుగ వాడిరంట.

ఇటీవల సినుపనాగళ్ళు (దుక్కియంత్రములు) చేయంబడి వాడుకలోనికి వచ్చినవి.

నాఁగలి చేతినుండి వదలితే నాయఁడుగారికి నాగరీకం పుదురుతుంది గాని భోజనసౌఖ్య ముండదు— ఆంధ్రలోకోక్తి.

నాగవంశనృపతులు— మధుసింగను నృపతి మొగలులకోడి రాజ్యము గోల్పోయెనని చెప్పఁబడినది. చూటియా గ్రామమో లేక ఆగ్రామముకడనో నాగరాజపురి మనంబడిన తావు రాజధానిగ నాప్రాంతసీమ నేలుచుండిరి. దీనికిం దొల్లింటిపేరు ఝూరఖండదేశము. రాను రాను (చూటియా) నాగరాజపురము నాగపురమై, మధ్యరాష్ట్రములలోని నాగపురము నుండి భేదముగఁ దెలియంబడుటకు చూటియా నాగపుర మనంబడుచు, కాలానుగతముగ ఛోటానాగపూ రనంబడి, యిప్పుడు నట్లే యున్నది. మధుసింగుభూపతి క్రీ. వె. ౧౫౮౫ లో నిహతుం డాయెనంట.

నాగవీధి— ధర్మునికుమార్తె. తల్లి యామి, లేక జామి. ఈమెను నక్షత్రవీధియొక్క ఉత్తరభాగమున కభిమానదేవతగ నెన్నుదురు.

నాగవీరగోత్రము— నిధృవగణము చూ.

నాగానది— అచిరావతీనది. అయోధ్యారాష్ట్రములోని దక్షిణనది కీపే రుండెనని Itsing's Record of the Buddhist Religion Page. 185 వలన తెలియుచున్నది.

నాగార్జునసీమ— ఇది నాగార్జునకొండ సీమయని వాడంబడుచుండెడిది. చాలకాలమైనను వాడంబడుట మానిపోయి సరియైనతావు తెలియరాదు గాని వినుకొండ, బెల్లముకొండ, అద్దంకి, అమ్మనబ్రోలు, తంగేడు, కేతవరము ప్రాంతముల నుండియున్నట్లు తెలియుచున్నది. దీనిని శ్రీకృష్ణదేవరాయ సార్వభౌముండు జయించి, స్వాధీనపఱచుకొనెనంట. ఆంధ్రదేశములోనిదే.

నాగార్జునుండు— ఇంతవఱకు నవీనపరిశీలనవలనను నాగార్జునుండను పేరుగలవారు ముగ్గురుగనున్నట్లు మిన్నారు. వీరింగూర్చి నేటికిని పరిశీలకులు సరియగు నిర్ధారణమును బయటఁ బెట్టలేదు. ఇందు నాగార్జునబోధిసత్వునింగూర్చి కొంతవఱకు స్పష్టముగనే తెలియుచుండుట ఆయనంగూర్చి వేఱుగ వ్రాయంబడినది. (నాగార్జునబోధిసత్వుండు చూ.) తక్కిన ఇద్దఱింగూర్చి సంశయములే కల్గెడిని.

నాగపూర్ ప్రాంతముల రామగిరి (ఇప్పటి రామ్టెక్కు) కడనున్న నాగార్జున దేవస్థానమును చాందాజిల్లాలోని నాగార్జుననివాసస్థానముగఁ జెప్పంబడుచున్న పర్వతమును సరియగు నిదర్శన

ములం దెల్పకపోవుటంజేసి మధ్యరాష్ట్రము లందు నాగపూరుప్రాంతమున నొకనాగార్జునుఁ డుండినట్లు తలంపఁబడుచున్న సంగతి సంశయ గ్రస్తమై యున్నది. టిబెట్టుదేశపు బౌద్ధగ్రంథ ములందున్న నాగార్జునవిషయములును, ఆదేశ మున ప్రచారము నందియున్న కథనములును, నాగార్జునబోధిసత్త్వునికిం జెందినవిగఁ గాన్పిం చెడిని. మఱియు దక్షిణదేశమున శ్రీపర్వత సంఘారామమున వసించినవాఁడును ఆతఁడే యైయుంట స్పష్టమే.

నాగార్జునాచార్యుఁడనియు, నాగార్జునసిద్ధుఁ డనియు, తాంత్రికనాగార్జునుఁ డనియు కవులు వ్రాయంబడియున్నవి. ఇందే నాగార్జునుఁ డెవ్వఁడో పరిశీలింపంబడుట కష్టసాధ్యముగ నున్నది. ఆచార్య నాగార్జునుఁడు క్రీ. శ. రెండవశతాబ్దమువాఁ డని కొందఱు పరిశోధకు లనెదరు. సిద్ధనాగార్జునుఁడు ఏడవశతాబ్దమువాఁడని మఱికొందఱు తలంచు చున్నారు. ఇంకను కొందఱు సిద్ధనాగా ర్జునుఁడు అనిమతిసుఁ డనియు, కర్నూలు మండలములోని శ్రీశైల (మల్లికార్జున) పర్వత మున నివసించి యోగసిద్ధియు రససిద్ధియుఁ బడసెనని హిందువులు తలంచుచున్నారు. మఱియు సిమహానీయునకు శరిహరుం డను (బహుశః శరిభుం డేమో) నాయన గురుం డనియు బలమగు ప్రతీతి కలదు. ఆచార్య నాగార్జునుఁడు బ్రాహ్మణుఁడనియు, అశ్వఘోషుని శిష్యుఁడనియు, ఆర్యసంఘుఁడు లేక అసంగుఁ డనువాతఁడీఆచార్యనాగార్జునుని శిష్యుండనియు, వైద్యవిద్యాలంకారుఁడైన భిషఙ్మణి యనియు నొకబలమగుప్రతీతియుం గూడఁ గలదు. ఇం దెవ్వరో తెలియరాదు గాని యొకనాగార్జునుఁడు బౌద్ధమతబోధకుఁడై ఉత్కలదేశ సంచార మొనర్చి ముంజుఁ డనుభూపతిని బౌద్ధునిగ నొనర్చెనని చెప్పఁబడినది. కృష్ణానదీతీరమందలి యమరావతీస్తూపమున ప్రాగ్గానెనని చెప్పఁ బడిన నాగార్జునుఁ డెవ్వరో తెలియకున్నది. (అమరావతీస్తూపము చూడుఁడు). నాగార్జున విరచిత వాజీకరణతంత్రము సుప్రసిద్ధము. దీనికిఁ గర్త యెవ్వరో తెలియదు. ఆరోగ్య మంజరీ రతిశాస్త్రము లనువానిని రచించినది నాగార్జునుఁ డందురు. కాని యేనాగార్జునుఁడో తెలియకున్నది.

రసవాగ్భటకృత నవరత్నసముచ్చయము నందునను, చక్రదత్తయందునను, రసేంద్ర చింతామణియందునను, దల్హణాచార్యవిరచిత నిబంధసంగ్రహమునందునను, నాగార్జునుని ప్రశంసించియున్నారు. ఈనాగార్జునుఁ డెవ్వఁడో బయలుపడకున్నది. కాంచీపురప్రాంత కహారారా గ్రామమున నొక నాగార్జునుఁడు జన్మించినట్లు కలదు. ఆతఁ డెవ్వఁడో తెలియదు. ఒకనాగార్జు నుఁడు నాలందలో సకలశాస్త్రము లభ్యసించి తారాదేవి నుపాసించె నఁట. ఆతఁ డెవ్వఁడో? తాంత్రికనాగార్జునుఁ డమృత మాహాత్మ్యము లం జూపె నని వ్రాయుచున్నారు. ఆతఁడే కొంత కాలము ఘంటసాలలో వసించి, పిదప శ్రీపర్వత మున కేగెనని కొంతప్రవాద మున్నది. ఇతఁ డెవ్వఁడో తెలియకున్నది.

చంద్రప్రభాచార్యప్రతిష్ఠిత బుద్ధప్రతిమం గూర్చిన ప్రాస కిగల సంస్కృతగ్రంథ మొకటి జగ్గయ్యపేటకడ దొరికెననియు, అందు సిద్ధుం డగు నొకనాగార్జుననిఁగూర్చి కలదనియుం దెలియుచున్నది. ఈతఁ డేనాగార్జునుఁడో తెలి యదు. శ్రీశైలపర్వతమున (కర్నూలుజిల్లా) తపం బొనర్చిన సిద్ధనాగార్జునుఁడు రసవాద విద్యయందుఁ బేరందె ననియు, రసరత్నాకర మీతఁడు రచించినదే యనియు, నొకవాదము నడుచుచున్నది. ఈసందర్భమున నిత్యనాథకృత రసరత్నాకరము వేఱొకటి కలదనియు, ఈ

గ్రంథ మదికాదనియు మనసునం దుంచుకొనఁ దగును.

ఖేచరత్వము, అదృశ్యకరణము మున్నగు విషయములు వివరింపంబడిన నాగార్జునకృత కక్షపుటతంత్రగ్రంథ మిటీవల దొరికినదని వినుచున్నాము. దానినిరచించినదీ సిద్ధనాగార్జునుఁడేమో తెలియదు. నాగార్జునవిరచితము లను పేరంబరఁగెడిలోహశాస్త్రము, యోగసారము, రసేంద్రమంగళము, సిద్ధనాగార్జునీయము, రసకచ్ఛపుట మనుగ్రంథములు లభింపకుండుట వాటిసంగతి యేమో తెలియకున్నది. కొందఱు సిద్ధనాగార్జునుఁ డాంధ్రుఁ డనెదరు. ఆచార్య నాగార్జునుఁడును ఆంధ్రుఁడే యని కొందఱు వాదించుచున్నారు. (నాగార్జునుని కొండ చూ).

ఇటీవల నాగార్జున సూత్రములనుతాళపత్ర గ్రంథ మొకటి ప్రాప్తించెది రాజమహేంద్రవరము లోని గౌతమీగ్రంథాలయమునకుం జేరినది. ఇంకను పరిశీలనసల సవఁదగి యున్నది. అది యేనాగార్జునునిదో తెలియకున్నది.

నాగార్జునుఁడు (బోధిసత్వుఁడు)— నాగార్జును లింతదనుక నడిచిన పరిశీలనలనుండి మిండిన్నట్లు తెలియుచున్నది. ఇందు బోధిసత్వుఁ డనఁబడిన నాగార్జునునిపూర్వ కొంతవఱకు స్పష్టముగఁ దెలియుచున్నందున నాయనసంగూర్చి వేఱుగ వివరించుటయే సమంజసము.

నాగార్జునబోధిసత్వుఁడు తథాగతుఁ డని చెప్పంబడెను. తథాగతుఁ డన దశభూమికల నందినవాఁ డని బౌద్ధగ్రంథములందుఁ జెప్పం బడినది. (దశభూమికలు చూడుఁడు.) ఈమహాత్ముని సిద్ధుఁ డందురు. ఈయనకాల మిదమిత్థ మని తెల్పుటకు కొన్ని యభిప్రాయభేదము లుంట నింకను పరిశీలనలు జరుగఁదగునని మా యభిప్రాయము. పెక్కం డీయన కనిష్క-నకుం బూర్వుఁ డనుచున్నారు. ఈయనగురువు రాహులభద్రమిత్రుం డని తెలినది. ఆయనయు ఈయనయు నాంధ్రులే యనియు, ఇరువురు బ్రాహ్మణులుగ జన్మించినవారే యనియు, పిదప బౌద్ధమతమును స్వీకరించినవారే యనియుం దెలియుచున్నది. నాగార్జునబోధిసత్వుఁడు అదివఱకు బౌద్ధమతమున (భిక్షువులకు) ఆచరణయందున్న హీనయానమార్గము సక్లే యుంచి, అనఁగా తాను బౌద్ధభిక్షువగు పరివ్రాజకుఁడేగాన దానిని బౌద్ధపరివ్రాజకుల కిచ్చియు, తక్కిన ఎల్లగృహస్థులకు బుద్ధునియందు భక్తియుక్తోపాసనా ప్రధానమగు మహాయానమార్గమును బుద్ధభగవానునిబోధలనుండి పిడిఁదీసి ప్రవర్తింపఁజేసి బోధించెను. (హీనయాన మహాయాన బౌద్ధ మార్గములు చూడుఁడు.) ఈయనకు సమకాలికుఁడు, శిష్యుఁడు మిత్రుఁడుగఁ జూడంబడుచుం డిన ఉదయనుఁ డను గౌతమీపుత్ర శాతవాహన భూపతి, శ్రీపర్వతసంఘారామమును ఈయనకై నిర్మాణముఁజేసి యీయనకు దానము చేయఁగ, నాగార్జునుని సుహృల్లేఖ యనుబడు పద్యకావ్యమును రచించెనని తెలినది.(నాగార్జునునిసుహృల్లేఖచూడుఁడు.) ఆశ్రీపర్వత సంఘారామము ఇప్పుడు నాగార్జునునికొండ యనఁబడుచు, గుంటూరుమండలమున, పలనాడుతాలూకాలో నున్నది. (నాగార్జునునికొండ చూడుఁడు.) బౌద్ధధర్మములమేలు అర్హతుఁ డన నాచార్యుఁ డని యర్థము. ఈతఁడు జన్మరాహిత్య మందిన వాఁడు. బోధిసత్వుఁ డంతకన్న నధికుఁడు. ఇతఁడు జీవన్ముక్తుఁడై దివ్యసజ్ఞానవిశుద్ధిం గల్గి దశభూమికల నందినవాఁడు. నాగార్జునబోధి సత్వుఁడు దశభూమికలలో కడపటిది యగు ప్రథమభూమిక నందినవాఁడు గాననే యేకో భూమీశ్వరుఁ డనఁబడెను.

ఇంక నీమహాత్ముని శక్తిసామర్థ్యములం

గూర్చియు, మహిమలంగూర్చియు, భారత దేశపు బౌద్ధులు చెప్పుకథలంబోలి టిబెట్టుదేశపు బౌద్ధులందు ప్రచారము నందియున్న కథలును ఒకే రీతి నుంటఁ గానగును. శ్రీ పర్వతి సంఘారామ నిర్మాణసందర్భమున మూలికాదుల రసకపాయ సాధనమున బంగారముం జేయుటయు (నాగార్జునుని సుహృల్లేఖ చూడుఁడు.) తన్ను వాదమున నోడింప నరుదెంచిన సింహళ దేశస్థుఁడగు దేవ బోధిసత్త్వుని (గొప్పతార్కికుఁడు) శిష్యునిగాఁ జేసికొనుట (వాదమున నోడించి), తాను మృతిసందిన విధానము మొదలగు కథలన్నియు నొకేరీతిని నుభయ దేశములందు వ్యాపించి యున్నవి. ఇందీయనంగుళికయు, సాద్వహాభూపతి యుక్తియు మృతింగూర్చిన కథనము కథాసరిత్సాగరమున నుఁగూడ నుదహరింపంబడియున్నది. హ్యూయనచ్వాంగను చీనా యాత్రికుఁడు, దేవబోధిసత్త్వుఁడు వాదమున నాగార్జునుని కోడి శిష్యుఁడాయెనని సి.యూ.కీ. (యాత్రాచరిత్ర) గ్రంథమున వివరించెను. (హ్యూయనచ్వాంగు చూడుఁడు). శాద్వహాభూపతిసుతుండగు సక్తికి నాయుష్కాలంబు నే నాగార్జునబోధిసత్త్వుని మృతి సంస్థ నాయుస్సు మృతితో శాద్వహాభూపతియు మృతినొందెనట. చీనాదేశస్థుండగు ఇతింగ్ అను యాత్రికుఁడు తన తకాకసు గ్రంథమున వివరించి యున్నాఁడు. పెక్కుమంది పరిశీలకులు నాగార్జునబోధిసత్త్వుఁడు క్రీ.పూ. మొదటిశతాబ్దమున నుండియుండెనని చెప్పుచున్నారు. కనిష్కుని మూఁడవ ధర్మసభకును నాగార్జునునకును కొంత సంబంధము కల్హణ పండితుని రాజతరంగిణియందు వివరింపంబడినది. ఈనాగార్జునుఁడితఁడో వేఱొకఁడో యూహింపవీలుగా కున్నది. కనిష్కమహారాజు క్రీ. వె. మొదటి శతాబ్దమునాఁటివాఁడని బయల్పడుచున్నది. నాగార్జునబోధిసత్త్వుని జన్మస్థానమును సంశయగ్రస్తమే. కొందఱు పరిశీలకులు (ఇప్పటి నైజాంరాజ్యమందలి) బిదర్ అనియు, మఱి కొందఱు కౌసలనాఁడనియు ననుచున్నారు. ఈయన మహాయానమార్గమును సమర్థించుచు ననేకబౌద్ధగ్రంథముల రచించెనఁట. అందిరువది యిక్కాలమునఁ గన్పించుచున్నవందురు. అవి చీనాదేశమునందున్నవి. ఈమహాత్ముఁడు రచించినవి సుహృల్లేఖగాక ప్రజ్ఞాపారమితశాస్త్రము (చీనాభాషయందలి చంగ్లూన్), ప్రజ్ఞాప్రదీపశాస్త్రము, దశభూమివిభాగ శాస్త్రము భరతదేశమునఁ గానఁబడుచున్నవి. నాగార్జునుని పేరంబరఁగు కొన్ని వైద్యగ్రంథములు, వాజీకరణ గ్రంథములు, రసవాదగ్రంథములు, జ్యోతిష గ్రంథములు మొదలగునవి రచించిన దీనాగార్జునుఁడో వేఱొకనాగార్జునుఁడో (సిద్ధుఁడో) చెప్ప వీలులేనంతటి సంశయగ్రస్తస్థితియందున్నది.

హ్యూయనత్స్యాంగుదక్షిణకోసలసందర్శనమున నాగార్జునబోధిసత్త్వుఁడు సింహళదేశమునుండి యరుదెంచి తన్నోడింప వాదించిన దేవబోధిసత్త్వునే యోడించి శిష్యునిగాఁ గైకొనెనని వ్రాసియున్నాఁడు. చీనావారి గ్రంథములందు నాలుకారిగ్రంథములగుంగా సిద్ధుఁడాతఁడనియు మహాయోగి యనియుఁ జెప్పంబడి యున్నది. తారానాథచారిత్రికుఁడు తన History of Buddhism p. 7 యందు ౬౦౦ సంవత్సరములు జీవించినవాఁడని వ్రాసెను గాని యిది యెంతనిజమో తెలియరాకున్నది. (దశభూమికలు చూడుఁడు. హ్యూయనత్స్యాంగు సి.యూ.కీ. యాత్రాచరిత్ర చూడుఁడు)

నాగార్జునునికొండ — నాగార్జునుఁడు సుప్రసిద్ధుఁడు, మూలికాగుణసిద్ధి గల్గినవాఁడు, బౌద్ధుఁడు. (నాగార్జునుఁడు చూడుఁడు.) ఇచటి వారు దీనిని నాగార్జునునికొండ యనివాడుచున్నారు. ఆంధ్రదేశమున గుంటూరుమండలము

నందు పలనాటిసీమలో పుల్లారెడ్డిగూడెమను గ్రామ పరిసరముల నున్న బౌద్ధాశ్రమస్థలి, మాచెర్ల (రెయిల్వే) స్టేషనునకుం బదునేను మైళ్ళ దూర ముండును. అందు పదిమైళ్ళ దూరమున నున్న నాగులవరముదనుక బండ్లు పోవును. తరువాత నైదుమైళ్ళు కాలినడక నేగవలసి యుండును.

ఇది యెఱ్ఱమట్టి కొండప్రదేశము. కృష్ణానదీ దక్షిణతీరము. ఉత్తరతీరము నిజాము రాజ్యము గాన నది యిట సరిహద్దుగ నున్నది. ఇచటి గుట్టలు ఎన్మిదినందల అడుగులకన్న నెక్కువ కావు. అడవిచెట్లీప్రాంతమందు దట్టమై యున్నవి.

ఈప్రదేశమున గల ప్రాచీన శాసనములు, రెండు బౌద్ధాలయములు, పెక్కు శిల్పచిత్రములు గన్పించు కతన ప్రభుత్వమువారు ఆర్కియాలాజికల్ శాఖవారికి సర్వాధికారము గల్గించిరి. వారు త్రవ్వి పరిశీలింప మూఁడు సంఘారామములు (బౌద్ధభిక్షునివాసమఠములు), ఆఱు బౌద్ధాలయములు, ననేకస్తూపములు ననేకచిత్రశిలాఫలకములు బయల్పడినవి. వీట్ల నుంచుట కిప్పు డిట నొకమ్యూజియము నిర్మాణదశయం దున్నది. రెండుసంఘారామములు నాగార్జునునికొండపైననే యున్నవి. మఱియొకటి వేణుగుట్టపైనుండినది. శాసనములంబట్టి ఈప్రాంతదేశము క్రీ. వె. మూఁడు నాల్గు శతాబ్దముల నాఁడు ఇక్ష్వాకువంశజు లగు ప్రభువులచే పాలింపఁబడుచుండిన కాలమునాటిదని పోల్చుచున్నారు. పిదప బౌద్ధమతక్షీణకాలమున నిచట శేషించిన బౌద్ధులను శంకరాచార్యశిష్యులగు నద్వైతులు తఱిమివైచి భూముల నాక్రమించిరని కింవదంతి యొకటి యీప్రాంతముల వ్యాపించి యున్నది. ఇప్పటి యిచటి మాగాణిపొలములు శంకర మఠమునకే చెందియున్న వందురు.

అన్యస్థలనివాసులచే నీప్రదేశ మంతయు సాధారణముగ నాగార్జునునికొండయని వాడఁబడుచున్నను, ఇందు నాగార్జునునికొండ, తక్కినకొండలు నదీతీరమందే యున్నకొండలమధ్యలోవప్రదేశము, ఆప్రక్కనే యుండు మీఁదభూమియు కలిసి యీప్రదేశముగా నెఱుంగఁ దగును. అందు వాయవ్యదిశగా ఇప్పటివారిచే నల్లఱాళ్ళబోడని పిలువఁబడుచున్న నాగార్జునునికొండ కలదు. అది చుట్టుకొలతం బట్టి రెండువందలయకరముల తావని లెక్కింపఁబడినది. దీనిపైని ఇటుకఱాతి కట్టడముల పాడుదిబ్బలు పెక్కు కలవు. ప్రహరీగోడల యానవాళ్ళనుండి దుర్గముం బోలియుండెనని తోఁచెడిని.

ఈకొండకు శ్రీపర్వతము, శ్రీశైలము, శ్రీగిరి యను వాడుకనామము లుండెనందురు. నాగార్జునుని సుహృల్లేఖలో మిత్రుఁడగు దానపతి నాగార్జునునకు దాన మిచ్చినట్లు వివరింపఁబడిన శ్రీశైల మిదియేమో. కర్నూలు జిల్లా శ్రీశైలమున బౌద్ధాశ్రమ చిహ్నములు కన్నుగానవచ్చుటలేదు. ఇందు రెండుస్తూపములు, ఒక బౌద్ధదేవాలయము, రెండుసంఘారామముల యానవాళ్లు గన్పించెడిని. అందొక సంఘారామము ఆమహాశయుని నివాసమఠముగ పోల్చిరి. ఈచుట్టుదేశమున నామహాత్ముఁడు శ్రీపర్వత సంఘారామముననే కడదినములు గడపెనని బలమగు వాడుక వ్యాపించియున్నది. ఇట నొకస్తూపమున బుద్ధధాతువు (ఎముక ముక్క) ఉంచిన దఁట. కట్టడ మిపుడు లేదు. గుండ్రని వేదికమాత్రము నిలిచియున్నది. దానిని బౌద్ధమతధర్మచక్రాకారమున నిర్మించియుండిరని పోల్చుచున్నారు. దానికి మహాచైత్యమని పేరుండెనఁట. ఇటీవల నీ (దగోబా లేక ధాతుగర్భ) స్తూపవేదిక కుత్తరమున త్రవ్వి బుద్ధధాతు వను బంగారుబరిణె యందుండ

బయలు దేఱఁడీసి రంట. దానిని మృగదావ (సారనాథము) ముల గంధకుటీక విహారముగ నం దుంచుట కిచ్చిరఁట. సారనాథము బనారస్ పరిసరములనున్న బౌద్ధక్షేత్రము.

వేఱొకగుట్టపై కొన్ని పాడుగోడలు కాన నగును. మఱికొంతగుట్టపై సంహారి బౌద్ధభిక్షు వుల విహారమును, ఒకస్తూపము నుండె నని పోల్చిరి. ఇట్టి చిన్నగుట్టలపైనను, క్రింద లోవ యందునను పాడుదిబ్బ లనేకములు (అనేక బౌద్ధకాల నిర్మాణముల శేషములు) కానవచ్చును. లోవయందున్న పట్టణ ముండెననుదురు. ఈ దిబ్బ లొల్ల గ్రవ్వి వేసినది ప్రవహించుచున్న దా నియం దనేకముల సిద్ధముండె నని పోల్చుచున్నారు. ఇచట దొరకిన ఇటుకలు ౨౦ అంగుళముల పొడవు, ౧౦ అంగుళముల వెడలుపు, మూఁడంగుళముల దళసరి గల్గి తొల్లిటి పాటలీపుత్రము (ఇప్పటి పాట్న) నందలి అశోక వర్ధనమహారాజునాటి (బులాందుబాగ్) కట్టడ ముల ఇటుకలంబోలి యున్నవని పరిశీలకు లను చున్నారు.

ఇట దొరకిన పనితనముగల శిలాస్తంభ ములు, చిత్రపు పని శిలాఫలకములు, అమరావతీ స్తూప శిలలనైపుణ్యవంతమైన పెక్కు బయలువెడలినవి. ఇట నుండినపురిమునకు విజయపురియని పేరుండె నని పోల్చుచున్నారు. ఇదివఱకు పర్వతపురియని ఒకరు వ్రాసియుండిరి. ఈకొండపేటి పేరుగనొచ్చె పరిశీలన లింకను జరుగఁగఁ దగునని మాయాశ యము. శాసనములం దొకటి బ్రాహ్మీలిపియం దుండుట నిది పురాతనస్థల మనితోఁచెడిని.

దీనికిం బక్కను వ్యాపించియుండు పీఠ భూమియందు పాడుపడిన శివాలయ మొకటి కలదు. ఇది నిర్జలమగు తాలిప్రదేశము. త్రవ్వి పరిశీలించిరిగాని జననివాసము లుండినయాన వాళ్లేవియుఁ గానరాలేదు.

నాగార్జునుని సుహృల్లేఖ— ఇంత దనుక నడిచిన పరిశీలనలనుండి నాగార్జునులు ముగ్గురని తేలుచున్నది. అం దీసుహృల్లేఖను వ్రాసిన నాగార్జునుం డెవ్వఁడో ఇందు వివరింప బడును. (నాగార్జునుఁడు చూడుఁడు). సుహృల్లేఖ తెలుఁగుపద్యములు గాన, దీనిని రచించిన వాఁ డాంధ్రుఁడనియు, ఈమహాత్ముఁ డుండుటకు శ్రీపర్వతసంఘారామచైత్యాదులు విశేషధన వ్యయ మొనర్చి నిర్మించి దాన మొసంగుటఁ జేసి దానపతి యని పేర్కొనం బడినయాతఁడు సుహృన్ముఁ డనియుఁ జెప్పెకథే చెప్పుచున్నది.

బౌద్ధులగ్రంథములందు సుహృల్లేఖ పద్య కావ్య మనియుఁ, బంధ మనియుఁ జెప్పం బడెను. చీనాదేశస్థుఁడగు ఇత్సింగ్ తాను దర్శించుచునపుడు అత్యాదరముగ జనులచే పఠింపబడుచుండినట్లు తన తకాకసు పుట ౧౬౨ గ్రంథమున వ్రాసియుండుట మనోహరశైలి యని తెలియుచున్నది. టిబెట్టుదేశ చరిత్ర కారుఁడగు తారానాథుఁడు తన History of Buddhism అనుగ్రంథమున చక్కఁగ విమర్శించి ఈసంగతిని వ్రాసెను. సుహృల్లేఖ సుప్రసిద్ధ మయ్యు నసలుగ్రంథ మెచ్చటను గాన రాకున్నది. ఆంధ్రదేశమునం దెచ్చటనైన నొకగ్రంథ మీపేరున లభించినను, అది అసలు గ్రంథము కాదనియు, కృతక మనియు స్పష్టం పడెను. ఏది యెట్లున్నను నిది ఇక్ష్వాకువంశపు భూపతియగు శాద్వాహనులలో రెండవనృప తియు, ఉదయనుఁ డనుపేరు కలవాఁడును, గోతమీ (బహుశః గౌతమీపుత్రి) యను వాతుకనామము గల్గినవాఁడును అనిపెక్కండ్ర యభిప్రాయమై యున్నది.

ఈశాద్వాహనభూపతుల నందఱను చరిత్ర కారులు శాతవాహనుఁ డనియు, శాతకర్ణి యనియు, సాద్వహుఁ డనియు నిట్టిపేర్లు పెక్కు

వాడియున్నారు. కాన నీవంశపువారగు భూపతు లందఱకు వర్తించునని మనస్సునం దుంచు కొనందగును. మన దానపతిపేరు ఉదయనుఁడు గను, ఆతని నామకపేరు గోతమీపుత్రుఁ డనియు నెఱుంగవలసియున్నది.

ఈశ్రీపర్వతసంఘారామము దాన మిచ్చుట బోధిసత్త్వుండైన నాగార్జునునకుం గాన, లేఖకుం గర్త నాగార్జునబోధిసత్త్వుం డని తేలుచున్నది. చదువరులు నమ్మినను నమ్మకున్నను జ్ఞాపక పరంపరగను గ్రంథస్థముగనుగూడ బౌద్ధులందు నేఁటికిని ప్రచారము గాంచి వాడుకయందున్న ఒకకథ దీనిం బలపఱచుచుండుట నిట వివరించి ముందుసాగం జనెదము గాక. ఒకతఱి భూపతి దీనిని నిర్మించుచున్నకాలమున భూపతిబొక్కస మున ధనమైపోయి, అప్పటి దేశకాలపరిస్థితుల వలన ధనము చేకూరకుండె నఁట. భూపతి ఖిన్నుఁడై చేయునది లేక బోధిసత్త్వునితో తన నిస్సహాయతం జెప్పెనఁట. వనమూలికా ప్రభా వము పూర్తిగ నెఱింగిన సిద్ధుండగు నాగార్జున బోధిసత్త్వుఁడు కొన్ని యోషధుల రసకషాయ ములం జెచ్చి ఎచ్చటచ్చటనో పోయింప నవి యన్నియు బంగారు మయ్యెనఁట. భూపతిని బిలిచి వాటిని గైకొమ్మన నా యేలిక వాటి మూలమున శ్రీపర్వతసంఘారామము పూర్తి చేయించె నఁట.

అక్కాలమున నారాజ్య మేలుచుండి,నాగార్జునబోధిసత్త్వునకు శ్రీపర్వతసంఘారామమును దాన మొసంగి, యాయనకు శిష్యుం డయ్యు మిత్రునివలెఁ జూడం బడుచున్న భూపతియు, నాగార్జునుని వలెనే చిరకాలజీవియై యుండె నఁట. దీనికిం గారణ మిరువురకుం గూడ వనమూలికామాహాత్మ్యమే యఁట. భూనాథుని సుతుఁడును వార్ధక్యదశ నందనైనను భూనాథుం డట్లే దార్ఢ్యముం గల్గియే యుంట నెన్నటికిని ఎంతకాలము వేచినను తనకు రాజ్యాధిపత్యము లభింపకుండుటకుం గినిసి, తండ్రిజీవితమునకై నసూయనొందెనఁట, దానిని బైటికిఁ గన్పఱచియుండె తన తల్లి (రాజ్ఞి) వలననే ఇది యాతఁడు బోధిసత్త్వుని వనమూలికాసిద్ధివలనఁ గల్గినదనియు, ఆమహాత్ముని జీవితముతో నీభూపతిజీవనమునకు సంబంధ మేర్పడి యుంట నామహాత్ముఁడు జీవించి యున్నంతవఱకును నీతండును జీవించియే యుండు ననురహస్యము నెఱింగి, ఘాతుకుఁడై బోధిసత్త్వుని కడ కరిగి దీనుఁడైనట్లు నటించు చుండె, నాబోధిసత్త్వుండు కనికరమున "ఏల యిట్లున్నావు. ఏమి కావలయు" నని ప్రశ్నింప నాతఁడు మరుండు కపటిద్దు విన్నఁబోయినట్లు మిన్నకుండె, "ఇచ్చిన నోసంగెదను, కోరుకో" మ్మని మహాత్ముఁ డనియెనఁట. అదే యదనుగ రాకొమరుఁ "డో స్వామీ! తమమృతి నడంచు చున్నా" ననె నఁట. "నామృతితో నీతండ్రి మృతియుంగూడ సంభవించు" నని మహాత్ముఁడు వారించియు నా యోజనము గల్గమి, తా నాడి తప్పవాఁడుగాఁడు గాన బోధిసత్త్వుఁడు మృతి నందె నాయనతోడ భూపతియు మృతినందెనఁట. ఈకథలే నిజముగ జరిగినవైనను యుండెనేని నాగార్జునబోధిసత్త్వుఁడు సిద్ధుఁడు గానోపు.

ఇంక నాగార్జున (తథాగతుఁడు) బోధిసత్త్వుఁడు తనలేఖయందు భూపతిపేరు దెల్ప లేదు. అందులకు బదులు దాన మొసంగెను గాన దానపతి యని పేర్కొనె ననియు,ఆతనిని మిత్రునిగ భావించుకతన సుహృల్లేఖ యని పేరిడె ననియుఁ దలంపం బడుచున్నది. ఈతఁడు రెండవశాతవాహనుఁ డనియు, ఈతనికే గౌతమీపుత్రశాతవాహనుఁడని వాడుకగలదనియు, నీసంగతి కార్లేగుహాలలోని ప్రాకృత భాషాశాసనములును,అమరావతీప్రాకృతశాసనములును, స్థిరపఱచుచున్న వని సుప్రసిద్ధాంధ్ర పరిశీలకు

లని పేరందిన భావరాజు కృష్ణారావు ఎం. ఏ., బి. ఎల్. గారు తెలిపియున్నారు. ఇంకను జెస్వాల్ పరిశీలకుఁడు క్రీ. పూ. ౧౦౦-౭౮ ఆభూపతి రాజ్యమేలిన కాలముగ నభిప్రాయ పడి యున్నాఁడు.

ఇక్ష్వాకువంశనృపతుల ముప్పదిరెండు శాసనములలో శ్రీపర్వతమును సిరిపర్వత మని వాడి యున్నారు. శ్రీపర్వతసంఘారామము కర్నూలు మండలములోని శ్రీశైలపర్వతసంబంధముకాదనియు, గుంటూరు మండలములోని పల్నాడు తాలూకాకుఁ జెందు ఇప్పుడు నాగార్జునునికొండ యని వాడఁబడుచున్నదనియు, నిదివఱకె స్థిరపడియున్నది. దీనింగూర్చి Annual Report of the Director General of Archaeology 1928 సంచిక సమున్వయము కూడఁ గలదు. (నాగార్జునుని సుహృల్లేఖ చూడుఁడు. నాగార్జునుఁడు చూడుఁడు.)

నాగార్జునునిసుహృల్లేఖ — (దక్షిణకోసలదేశము చూ. నాగార్జునుఁడు చూ.)

నాగావళీ (నది) లేక లాంగల్యానది- ఇది బలరాముని నాగేటిచాలున తొలుత ప్రవహించి నదియైనది యని వాడుక గలదు. మిగుల వడిగ పొరలుచు ప్రవహించు నది.

ఆంధ్రదేశమున గంజాంమండలము (కళింగదేశము)లోని శ్రీకాకుళముప్రక్కనుబడి ప్రవహించుచు మోఫస్ బందరు యనంబడు గ్రామముకడ సముద్రగామి యగు నది.

మార్కండేయ పురాణమున ౫౭. -౩౦౫ యందు దీనిప్రశంస కలదు.

నాగ్షిరుస్తుంపర్వతశిలాచిత్రము — పారశీకదేశమున తొలింట నొకతటి ప్రధాన నగరముగనుండిన పార్సిపోలిసునకుసమీపమున నాగ్ష్-ఇ-రుస్తుమ్ పరిసరముల ప్రభువులగోరీల సమీపముననే ఒకకొండప్రక్క శిలాతలమున విగ్రహరూపములం జెక్కియుంటఁ గాననగును. దీని నాదేశస్థులు Artaxerxes అనువారి పుత్రుఁ డగు సాపూర్ ప్రభుం డాసీనుఁడై యున్నట్లును, ఆతనిముంగల వలేరియన్ చక్రవర్తి మోఁకాళ్ళపై నిలిచి శరణ్య మర్థించుచున్నట్లును దీనిం బోల్చుచున్నారు. శాసనము లెవ్వియు లేకుంట దీనిసంగతి తెలియరాదు.

మఱియు సీపురము (పార్సిపోలిస్) నందలి యొకపొడుగైన ఆతిథిభవనము సున్నము లేకయే ఱాతిపొందికచే నమర్పంబడి నిర్మింపంబడినది. ఇటీవలనే బయల్పడినది.

నాగులపాటి శేషనాథుఁడు (కవి)— నాగులపాటి శేషనాథుఁ డనుకవి 16 వ శతాబ్దమునకుఁ బూర్వపువాఁడు. ఆధునిక కవులచరిత్రమున తృతీయుఁడు. ఈకవి శ్రీశైలఖండమను నాల్గాశ్వాసముల పద్యకావ్యము రచించిన ప్రౌఢకవి. ఈకావ్యము మొదట క్రీ. శ. 1888 సంవత్సరమున తత్ప్రపౌత్రుండు నాగులపాటి సోమయ్యగారి అనుమతిని బొగ్గారపు రంగన్నగారిద్రవ్యసాహాయ్యమునచెన్నపట్టణపు తెలుఁగు జంగముకుల యజమానియగు పాదర్తి అక్కయ్య దేవరచే శైవసిద్ధాంత ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడెను. ఈకవి నియోగి. శైవుఁడు. ఆరాధ్యుఁడు.

ఈకవి భాషావిషయమున తెలుఁగునం దభిమానముగలవాఁడయ్యును కవితావిషయమున సంస్కృతాభిమాని. ఈ విషయము వీరి కవిత్వమును జూచినఁ దెలియఁ గలదు.

ఈకవికిఁ జిన్నతనమందే శివభక్తి యలవడినది. శివభక్తియే తన కవితాభ్యుదయమునకు హేతు వనియు, దాను రచించిన కావ్యమునకు శివభక్తియే మూల మనియుఁ, దాను రచించిన కావ్యమందుఁ దెలియఁ జేసెను.

నాగూర్ మీరా సాహెబు కందూరీ- దక్షిణదేశమున నాగపట్టణ మను రేవు కలదు. అచటి కుత్తరముగా నెదుమైళ్ళ దూరమున నాగూ రనుగ్రామమును,అందు గొప్పమసీదును కలవు. దాని స్తంభము లెత్తగుట చాలదూరమునకుం గాన్పించెడిని. అట హాజరత్ మీరాన్ సుల్తాన్ సయ్యద్ షాబూల్ హమీ దనుపేరం బరగిన మహమ్మదీయభక్తుని గోరీ కలదు. అత్తావున జమాదియాల్ అఖీ ర్మాసమున గొప్ప కందూరీ ఉత్సవము జరిగెడిని. ఇది మహమ్మదీయ యాత్రాస్థానముగ నున్నది.

నాగృహీతే విశేషణే విశిష్టబుద్ధి రుదేతీతి న్యాయము—ఒక ప్రత్యేకమగు విజ్ఞానము (విద్య), దాని నభ్యసించి గ్రహించి మననముచేసికొని అందుం బరిపూర్ణత నందుట వలనం గల్గంగలదియేకాని అన్యథా అలవడునది కాదని భావము.

నాచనసోమనాథుండు—ఈ మహాకవి రచించినది ఉత్తరహరివంశము. ఈప్రబంధము ఉత్తమకావ్యములలో నెల్ల నగ్రగణ్య మని పేరొందినది. నాచనసోమునకు సర్వజ్ఞకవి యను బిరుద ముండెను. ఈతని తండ్రిపేరు నాచన యని తలంపం బడెను. ఎఱ్ఱాప్రగ్గడయు నొక యుత్తరహరివంశమును రచించియుండ, నాతని ఈతని కాలములు కొంచెమెచ్చుతక్కువగ సమకాలము లని తలంచుచుండిరి. నాచనసోమునిం గూర్చి యేమియు సరిగాం దెలియరాకుండెను. రావు బహద్దూర్ కందుకూరి వీరేశలింగము పంతులవారు పరిశీలించి వారి కవులచరిత్ర యందు ఎఱ్ఱాప్రగ్గడ కిరువది ముప్పది సంవత్సరముల తరువాతివాండనియుం దలంచి వ్రాసిరి. మఱికొంతకాలమునకుం బిదప మ॥రా॥రా॥శ్రీ చిలుకూరి వీరభద్రరావు పంతులుగారు ఆంధ్రుల చరిత్ర వ్రాయుచో పరిశీలన లొనర్చుతఱి ఈ నాచనసోమునకు బుక్కరాజు అగ్రహార మిచ్చిన నాంటి శాసనముం గాంచి, దానిని బ్రకటించి, ఈతనిచరిత్ర మఱికొంత లోకమునకు వెల్లడించిరి. ఆశాసన మిప్పుడు ఎపిగ్రాఫికా కర్ణాటికా యొక్క పదియవ సంపుటమున కోలారుశాసనములలో నొకటిగం గానవయ్యెడిని.

దీనినుండి నాచనసోముం డాపస్తంబసూత్రుం డనియు, భారద్వాజసగోత్రుం డనియు, యజుశ్శాఖాధ్యాయి యనియు, నాచనవారి యను నింటిపేరుకలవాం డనియు, ఆగమవేత్త యనియు, అష్టాదశపురాణార్థజ్ఞాతార్థవేది యనియు, అష్టభాషాకవిత్వమహాకవి యనియు, విద్యానగరి భూపతియును, సంగమరాజపుత్రుండును నగు బుక్కరాజునకు సమకాలికుండై క్రీ. శ. ౧౩౪౪ సంవత్సరమున తారణనామసంవత్సర [illegible] మిసి పినాకినీ (తుంగభద్ర) నదీతీరంబున నున్న బుక్కరాయపురము (తొల్లిటి పెంచాకలదిన్నె) గ్రామము నగ్రహారముగా బుక్కభూపాలునివలనం బడసిన వాండనియుం దెలియుచున్నది. కాన నాచనసోముండు విద్యారణ్యస్వామికి సమకాలికుండని తోంచుచున్నది. నాచనసోముని తండ్రిపేరు, తల్లిపేరు, స్వస్థలము మొదలగునవి తెలియరాకున్నను ఆగమవేత్త యగుటచే శైవుండనియు,విద్యారణ్య [illegible] నుండి బుక్కమహారాజాస్థానమున నున్న [illegible] పండితుండు యనియుం జెప్పనగుచున్నది.

నాచనసోముని కవిత్వమున మూలగ్రంథమును తెలియని [illegible] నన్నెవెట్టు నూతన భావములం గల్పనశక్తియు, అత్యద్భుతకల్పనాశక్తియు, సర్వతోముఖవాక్యరచనాచమత్కృతియు, కాళిదాసునకుం బోలిన సంగ్రహనైపుణియుం గలదు. ఈతని కావ్యమును విమర్శించినవిద్వాంసులు కొంద ఱీతనిని కవిత్రయముధోరణులకన్న నధికమగుధోరణులని నుడివియున్నారు.

నాజరిటీస్ లేక నాజరైట్సు— వేఱు పఱుపఁబడినవారని యర్థము. ఇది యూదు లందలి యొకశాఖ. వీరు [illegible] సారా యమును [illegible] ము చేయుటయు, [illegible] మాడరు. [illegible] వస్త్ర [illegible] [illegible] నెల [illegible] [illegible] అట్టి [illegible] ము చే [illegible] యుండిరట.

నాజ్ఞాతవిశేషణా విశిష్టబుద్ధి ర్విశేషణ ముపసంక్రామతి— ఇది సంస్కృత భాషయందలి న్యాయశాస్త్రోక్తి. విశేషణము [illegible] జ్ఞానములేనిదే విశిష్టమునందు జ్ఞానము కలుగదని భావము.

[illegible] దండి. దండము కలవాఁ డను జ్ఞానము కలుగకున్న దండి యను జ్ఞానము కలుగదు.

నాటక కల ఆంగ్లవిధానము—నటించి [illegible] దెలుపుట నాటకమని యెల్ల [illegible] అట్టివి ప్రత్యేకముగ వ్రాయఁబడుచు నాటకము లని పేరొందియున్నవి. నాటకమున కాంగ్లభాషయందు Drama అనెదరు. నాటకములందు నటించువారలకు భరతదేశమున పాత్రలనియు, ఆంగ్లమున Actors అనియు, పేర్లిడియున్నారు. ఆంగ్ల నాటకములందు తఱచుగ స్త్రీలుఁగూడ Actress (స్త్రీ పాత్రలుగ) నుండుట యాచారమై యున్నది. ఆంగ్లనాటకములు నిజనాటకము లనియు Real Drama), కృత్రిమనుతాఁటకము లనియు (Fictitious Drama) ద్వివిధము. రెంటి యందు సహాపాభినయ వచనములు, స్థలముల పోలికలు మొదలగునవి యుండుట, అవసరక గల్గియుండుట ధర్మములే. ఆంగ్లనాటకములందు సహా మరియూరి దేశపు మూలనాటకముంబోలిన వాగ్రీతిని సిశ్శబ్ద నాటకప్రదర్శనములు కూడఁ గలవని తెలియుచున్నది. ఈనాటకకల గ్రీసుదేశమున అటికాప్రాంతీయులో క్రీ.పూ. ఆఱవ శతాబ్ద కాలమందే యుండెనట. అత్తటి బాండ్లలో ప్రసిద్ధము గానున్నమన గ్రామములందు నాటకములాడి బ్రోవుచుండునారట. ఇక్కాలమున నవి సృష్టికి నిర్మింపఁబడిన నాటకశాలలందు ప్రదర్శింపఁబడునవిగ మారినవి. ఇట్టి Classical Dramas స్థితము దేశ కాల పాత్ర ధర్మములను (Space, Time, Action) విడక ప్రదర్శించుచున్నవి. నాటకశిక్షకు విరుద్ధములు కాని సహాయ కథనములును ఒక్కొక్కతటి జాతీయమైనకథనములు, చారిత్రకాంశములు, సుప్రసిద్ధవిశేషములు మొదలగు వాటినిఁ జేర్చుట యుఁ గూడఁ గలదు. అక్కాలపు ధర్మములఁ దాఁటరాదు.

ఇట్టి నాటకము లిక్కాలమున Tragedy, Comedy, Melo drama, Farce అనిచతు ర్విధములుగ దనరారుచున్నవి. వచననాటకములును (Prose), పద్య నాటకములును, (Poetry) గలవు. సంగీతము నాటకమునకు తోడు గానోపు. మౌననాటకములును గలవు.

నాటకదేశము— లాటదేశమున కీపేరు మహాభారత సభాపర్వము ౩౦ యందుఁ జెప్పఁ బడినది.

నాటికల్ అల్మానక్ (Nautical Almanac)-ఇది నావికులకొఱకైనపంచాంగము. జ్యోతిషవేత్తల కుపయోగించునదిగఁ గూడ నుండెడిని. ఇందు సూర్యకుటుంబగోళములు మొదలగువాటి దినస్థితప్రదేశములం గుర్తించు పధకములు, ఫిక్సెడ్ స్టార్సు అనంబడు ఆకాశ గోళనక్షత్రములస్థానములు, రానున్న జ్యోతిష

విషయములు మొదలగు సంగతులు వివరింపఁబడి యుండును. ఇక్కాలమున బ్రిటీషుప్రభుత్వమునా అమెరికాసంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు ఇంకను కొన్ని సముద్రసంబంధముగల యితరప్రభుత్వములు నూతనము గురించి ప్రకటించుచున్నవి. ఇక్కడ ప్రభుత్వములు, ఇంగ్లీషు ప్రభుత్వమువారు ప్రకటించినవే ప్రకటించెదరు.

బ్రిటీషువారి మొదటిపంచాంగము ౧౭౬౭ లో ప్రకటించిరి. దానిని రాజజ్యోతిశ్శాస్త్రజ్ఞుడు Maskelyne ప్రకటించెను. ఈయన రాజజ్యోతిశ్శాస్త్రజ్ఞుని స్థానము ౧౭౬౫ నవ లో వహించినా ప్రకటించుట నారంభించెను. ప్రభుత్వాధికారమున వెలువడుచుండెను. నవికుల యుద్ధసమయమునకై ప్రకటింపఁబడుచున్నది.

నాటికోటసెట్లు — వీరు దక్షిణదేశము నందు ఒకజాతివారు. శివభక్తులు. కంఠమునను రుద్రాక్షమాలలను, ముఖమున విభూతియును ధరింతురు. విభూతినుంచి మొలయందు దోపి వ్రేలాడవేసెదరు. స్వభాష అరవము. పురుషులకు శిఖ యుండదు. స్త్రీలు కొప్పు ముడిచినవిధముగ తలవెండ్రుకలను ముడిచి గొప్ప యుంచుకొందురు. స్త్రీలు కర్ణరంధ్రములు చాల పెద్దవిగఁ జేసికొందురు. ఈజాతివారు చాల ధనికులనుపేరు గనవారు. వడ్డీవ్యాపారము వీరికిఁ బ్రధానవృత్తికము. వీరిది శివగోత్రమందురు.

దక్షిణదేశమున పుదుకోటసంస్థానరాజ్యమునను, రామనాథపురపు జమీందారీలోను, శివగంగసంస్థానమునను వీరికి తొంబదియారు గ్రామములు, మూలస్థానములు గలవు. మఱియు నొకప్పుడు రామనాథపురము జమీందారీకి జెందియుండిన దేవకోటజమీందారి ఇరువదిరెండున్నరగ్రామములు. వీరియందు ప్రధానగౌరవమందినది. అది తొల్లి నొకప్పుడు పెరివారిచే క్రియపఱుపఁబడిన దఁట. నాటికోటిసెట్లు వసించుసీమ లన్నియుఁ గలిసి చెట్టినాఁడు అనంబడుచున్నది. అందు చెట్టినాఁడు అను పురము గలదు.

వీరి గ్రామములలో కోవిలూరు అను పేరుగల యొక గ్రామము గలదు. అందు వీరి జగద్గురువు అగు మఠాధిపతి వసించుచుండెను. ఆయన వీరి కులగురువై యుండును. ఉత్తరగ్రామము గ్రామించిన పావనమూర్తి. వీరికి స్వాభిమాన మెక్కువ యని చెప్పఁబడినది. వీరందరు వైశ్యవర్ణమునకు చెందినవారైనను ఇక్కడనున్న వీరందఱు వైశ్యకులీనులని ఆయా మొదలగు నిలువఁ బడుదురు, నాటి కాలమునుండి వ్యాపారములు వీరు. మఱియు ఇతర వ్యాపారములు కలిగి వీరికి దక్షిణదేశపునాణ్యమున యెక్కువ ప్రసిద్ధి. వీరు నేఁడు ఈకాలమున సింహళదేశమునను, బర్మా, పినాంగ్, సింగపూర్, మలాకా మొదలగు దేశములందును, అటులనే కలకత్తా, బొంబాయి, కాశీ, అలహాబాదు, ఢిల్లీ పురములందునను వ్యాపారమున గాననగుచుందురు. కాని దక్షిణదేశమునందు అధికముగ వర్తకులుగను వడ్డీవ్యాపారము చేయువారుగను నున్నారు.

వీరు తమ ధర్మముగ లాభము గడించిన లాభద్రవ్యములో కొంతపైకము సాముదాయికముగ నిల్వయుంచి, దానితో దేవాలయపుకట్టడములం బాగుచేయించుచుందురు. ఆసిధికి తిరుప్పణియని పేరిడి యున్నారు. దానితో దేవస్థానములందు గొప్పగొప్ప కట్టడములుకట్టించుట సుప్రసిద్ధమే. దక్షిణదేశపు దేవస్థానములను జెందిన మహాభక్తులు అఱువదిమువ్వురికలరు. వారింగూర్చిన గ్రంథమున కఱువత్తిమూవరుభక్తా అనిపేరు.

అరువత్తిమూవరనుగ్రంథమునవివరింపఁబడిన భక్తులగు ౧ అప్పర్, ౨ సుందరర్, ౩ సంబంధర్, ౪ మాణిక్యవాచకర్ అనునల్వురును చాల పేరొందిన గొప్ప భక్తులు. వారు నల్వు

కేయే దేవస్థానముల దర్శించి, స్తుతించి, కవనము రచించి, పాడి యుండిరో ఆ దేవస్థానములనే, ఆ పూర్వదేవస్థానముల దేవాలయములనే తిరుప్పణి ధర్మనిధిని వినియోగించి జీర్ణోద్ధారమొనర్చుచు విరివిగఁ గట్టించుచున్నారు. కాని, అన్య దేవస్థానములందు వినియోగింపరు. మఱియు నూతనదేవాలయములను నిర్మింప నొల్లరు. పెక్కు తెఱఁగుల శివాలయములనే ఉద్ధరించుచుందురు.

వీరి సంఘనామము నాటుకోట్టై యనఁబడు. దేవకోట లేక చెట్టినాటి సంబంధపదము. శ్రేష్ఠి యనుపదమే చెట్టి. ఆసీమువారుండిగువానికి శ్రేష్ఠి యనియర్థము. వీరు వైశ్యజాతికి జెందినవారు కారు. వైశ్యసంబంధము వీరి కేమియును లేదు.

నాట్ కొలత పరిమాణము (Knot measurement)—సర్వసాధారణముగ నాటు కొలత ఒకమైలని తెలంపఁబడుచున్నది. కాని ఇది సరికాదు. అమెరికాదేశపు మైలైనను, ఇంగ్లీషు మైలైనను ఒకేవిధమున 5280 అడుగులు, లేక 1760 గజములు, లేక 8 ఫర్లాంగుల పరిమాణము. కాని, నాటు (Knot) కొలత పరిమాణము ఆఱువేల యెనుబది యడుగులు కాన, ఇంగ్లీషు మైలుకన్న నాటు ఎనిమిదివందల అడుగు లధికమైన పొడవని యెఱుంగునది.

సముద్రమునం దోడలు ప్రవహించుట లెక్కించు కొలత పరిమాణము Nautical Mile నందు ౬౦౩౦ అడుగు లుండు ననియు, ౬౦౮౦౦ అడుగులు (ఓడ గంటకాలములో పర్విడిన) పదినాటులు పోవుననియు లెక్కింతురు.

నాట్యకల—తాండవం నటనం నాట్యం లాస్యం నృత్యం చ నర్తనే' తాండవమహ్యద్ చేతఁ జెప్పఁబడినది తాండవము. ఉద్ధతకరణాంగవిక్షేపమును ఆరభటీవృత్తియు దీని ప్రధానలక్షణములు. ఈపద్ధతిలో భూమి పాదముచేఁ గొట్టఁబడును. ప్రళయకాలమున శివుఁడు దీనిని ప్రదర్శించును. నటన మనఁగా నటించుట. ఇది నటుని వ్యాపారము. జగన్మోహిన్యవతారమున విష్ణుదేవుఁడు దీనిని ప్రదర్శించి యున్నాఁడు. నాట్యము నృత్తగీతవాద్యములతోఁ గూడినది. వివాహాభ్యుదయప్రారంభమున సర్వాంగప్రధానముగా నిది చేయఁబడును. ఇంద్రసభలో నప్సరసలు దీనిని ప్రదర్శించిరి. లాస్య మనఁగా స్త్రీకైశికీయుతక్రీడ. ఇందు నృత్తగీత వాద్యములు సమముగా సమ్మిళితమై యుండును. నృత్తము కేవలము గాత్రవిక్షేపమాత్రమైనది. అభినయమూలకముగా భావవిస్ఫురణము చేయఁబడును. శరీర హస్త నేత్రాభినయముల చేత భావమును దెలుపుచు నాడెడు నాటయే నృత్య మగుచున్నది. ఈవిధముగా భరతముని ప్రోక్తమగు భరతశాస్త్రమున నానావిధములుగాఁ బెక్కుభేదములు నాట్యకళయందుఁ గన్పట్టుచున్నవి.

నాట్యశాస్త్రము—హస్తాభినయము చూ. భరతశాస్త్రము చూడుఁడు.

నాడాయన గోత్రము— కణ్వఋషిగణము చూడుఁడు.

నాడి (నాడులు)— శరీరమున డెబ్బదిరెండువేల నాడు లుండునని యోగశాస్త్రమునందుఁ జెప్పఁబడినది. అందు పది నాడులు ముఖ్యనాడు లనియు, మఱియు నందు ఇడానాడి, పింగళనాడి, సుషుమ్నానాడి ప్రధాననాడు లనియు కలదు.

వైద్యశాస్త్రమున వాతనాడి, పైత్యనాడి, శ్లేష్మనాడి యని త్రివిధము.

దశనాడులు— ౧ కుహూ, ౨ శినీవాలి, ౩ రక్తనాడి, ౪ ఇడా, ౫ పింగళానాడి, ౬ సుషుమ్న (లేక సరస్వతీ), ౭ పూష, ౮ అలంపూష, ౯ గాంధారి, ౧౦ హస్తిజిహ్వా.

అలంపుూషానాడికిను తాంతరమునభూషితా యనియు,కుహూ నాడికి కుహూకా యనియు వాడుదురు.

శినీవాలీ, రక్త నాడులకు శంఖినీ, శాంరదా యని వాడుదురు.

నాడీవ్రణము— దీనికి హిందూస్థానీ పేరు నాసూర్. ఆయుర్వేద వైద్యశాస్త్రమున సెలలు వేసెడి వ్రణమునకు పేరు. దీని నింకను పుట్టవ్రణ మందురు.

నాణెములచుట్టునుండునరకులు- వెండి బంగారు నాణెముల చుట్టును దగ్గరదగ్గరగా నరకు లుండుట యెల్లరెఱింగిన దే.తొల్లింటి భరతదేశపు నాణెములపై నివి గానరావు. ఈ నరకులను వైచిన నాణెము నాంగ్లమున Milled Coin అనియెదరు.

తొల్లి యాంగ్లదేశములందు బంగారునాణెముల అంచులను దురాశాపరు లాకురాళ్ళతో గాచి యరిగించియు, కత్తులతో గీచియు, బంగారము నపహరించుచుండ నీయేర్పాటొనర్చ ప్రభుత్వ మాతిక్కరిణము నాటెనంట. అదిమొదలుగ నాయాచారము విధి యయ్యెను. బ్రిటీషు ప్రభుత్వమువారచే నాపద్ధతి భరతదేశపునాణెములకును విధిగ నొసగ్పంబడియెను.

నాణెములపై ముద్రింపఁబడు నరపాలుని రూపబింబములు — ఆంగ్లదేశములందు ఒకటవ ఛార్లెస్ రాజుపాలనము దనుక నాణెములపై ముద్రించు నరపాలుని రూపబింబము ముఖము పూర్తిగనో, లేక ప్రక్కగ సగముగనో, ఒకనిబంధన లేక ప్రభు చిత్తవృత్తి ననుసరించి ముద్రింపఁబడుచుండెను.

అప్పటినుండియు ప్రక్కవాటుగ సగము మొగమే ముద్రించుటయు, ఒకరితర్వాత పాలనకువచ్చినవారి ముద్రయందలి ముఖము మొదటివారి ముద్రయందలి ముఖబింబమున కెదురుగ నుండునట్లు ముద్రించుటయు పద్ధతి యయ్యెను. ఒకటవ ఛార్లెసు ప్రభువు తన పూర్వపుభూపతి చూచుచున్నట్టు ముద్రింపఁబడినదిక్కునే తానును చూచుచున్నట్టు ముద్రింప వలదని యాజ్ఞ యిచ్చెనంట.

రెండవ చార్లెసుప్రభువుకాలమున బ్రిటానియారూపము కొంతకాలము ముద్రింపఁబడియె నంట. ఆరూపము కడు సౌందర్యవంతురాలగు నక్కాలమున పేర్కొనంబడిన రిచ్మండు డచ్చెస్ (Duchess of Richmond) అగు ఫ్రాన్సిస్ స్టూవర్టు అనునామె ఛాయాపటము (Frances Stuarts Portrait) నుండి గైకొనఁబడిన దంట గాని పిదప నరపాలుని రూపమే ప్రక్కవాటుగ ముద్రింపఁబడుట పద్ధతియై నేఁటికిని నిలిచియున్నది.

నాణెములు— నూమిస్ మేటిక్సు చూ.

నాత్నగర్— అంగదేశము చూ.

నాదమునులు — రామానుజీయ వైష్ణవగురు సాంప్రదాయ పరంపర చూడుఁడు.

నాదములు ౧౦ (దశనాదములు)

౧ చిణీ (ఇది ప్రథమనాదము)

౨ చుమ్ (బనేరి ద్వితీయ నాదము. ఇది కొంత నిలుకడ గలది)

౩ ఘంటానాదము

౪ శంఖనాదము

౫ తంత్రీనాదము (తీఁగెధ్వని) వీణ మొదలగునాదముం బోలినధ్వని)

౬ తాళనాదము (తాళములు వాయించిన ధ్వని. కంచువి)

౭ వేణునాదము (పిల్లనఁగ్రోవి ధ్వని)

౮ భేరీనాదము

౯ మృదంగ (మద్దెల వాయించిన నాదము)
౧౦ మేఘనాదము (ఉఱుముల వలె గంభీర ధ్వని)

నాదాయన గోత్రము — జమదగ్న్య వత్సోపగణము చూడుఁడు.

నాది గోత్రము—శిష్యోపగణము చూ.

నాదిర్ జెనిత్తులు (Nadir and Zenith)—భూమిమీఁద మనము ఉన్న తావునకు సరిగా నాకసమునఁగల తిన్నని ప్రదేశము. భూమిమీఁద మన ముండిన తావునకు Zenith అనఁగును. అట్లు భూమిమీఁద మన ముండిన తావునకు క్రిందుగా (భూమిం దాటి) యవ్వలి ఆకసమున క్రిందుగా తిన్ననిప్రదేశము. భూమిమీఁద మన ముండిన తావునకు Nadir అనం బరఁగును. ఈ Zenith Nadir ప్రదేశములు రెండును ఆకసమునందలి తావులే.

ఇంక భూమిమీఁద మన ముండిన తావునకు (దిగువగా భూమియొక్క) అవ్వలిభాగమున భూమి(నంటి) మీఁదఁగల తావునకు Antipodes అని పేరు. (లాటిన్ భాషయందు Anti అవ్వలి, Podes పాదములు) Antipodes ప్రదేశము భూమియొక్క తావే గాని ఆకసమందలి తావు కాదు. భూమినంటి భూమిపైఁగల తావని యెఱుంగునది. (Antipodies చూడుఁడు.)

నానకదేశికుని జన్మస్థానము (డెరా నానక్)— పంజాబు దేశమున గురుదాస్ పూరు జిల్లా, బతాలా తహస్సీలులోని పట్టణము. బతాలాపురమునకు వాయవ్యదిశగా ౧౨ మైళ్ల దూరమున, రావీనదీతీరమున పాకోక్ అను గ్రామమును జన్మించి, అటనే మృతినందెనఁట. రావీనదిచే నాక్రమింపఁబడుట నానకదేశికుని సంతతివారగు బేడీలు తమయూరు విడచి, నది కవ్వలితీరమున డేరానానక్ పురము నిర్మించుకొని యున్నారఁట. అట బాబానానక్ దేశికుని దేవాలయము ప్రతిష్ఠించిరఁట.

నానావృక్షరస న్యాయము— ఇది వైద్యశాస్త్ర గ్రంథములందు వాడఁబడిన న్యాయము. అనేక వృక్షములందలి రసములు అన్నిటిని ములం దుండియు అవ్వృక్షములనుండి వేఱుగ నుండవని చెప్పుట.

ఇంక నాయుర్వేద వైద్యశాస్త్రమున నీన్యాయమున ననేకవృక్షములరసముల కనేకగుణము లం జెప్పుచు గుణభేదముని వాడిరి.

నానిలియుస్—(న్యాయవాదికల్పు చూ.)

నాస్మృతా త్పాతకం పరమ్—అస్మృతము (అసత్యము) కన్న నెక్కుడగు యగు పాతకము లేదనిభావము. అనఁగా పాపములలో గొప్పది యగుపాపము అనృతమాడుటయె యనిభావము. ఇది సంస్కృతభాషయందలిలోకోక్తి.

నాస్యదృష్టం స్మర త్యన్యః ఇతి న్యాయము—ఎవ్వఁడైనను (తాను చూచి నది జ్ఞాపక ముంచుకొనిన నుంచుకొనఁగలఁడు గాని) ఇతరులు చూచినది జ్ఞాపకముంచుకొనఁ జాలఁడని భావము.

. నాఽపృష్టః కస్యచి ద్బ్రూయా న్న చాన్యాయేన పృచ్ఛతః—ఇది సంస్కృత భాషయందలి లోకోక్తి. అడుగనిది ఎవ్వరికి (ఏమి) చెప్పరాదనియు, అడిగినవారికి తప్పు చెప్పరాదనియు భావము.

నాభాగుఁడు— ఇక్ష్వాకు మహారాజు తమ్ముఁడగు ధృష్టుని కుమారుఁడు. ఇతఁడు సూర్య వంశక్షత్రియుఁడు. ఈతని సుతుఁడగు బలంధనుఁడు క్షత్రియుఁడని విష్ణుపురాణ వ్యాఖ్యానకర్త వ్రాసియున్నాఁడు. బలంధనుఁడు జన్మించినతరువాత నాభాగుఁ డొక వైశ్యకన్యను కామించి పరిణయమై వైశ్యుఁ డాయె ననియు, పిదప నీతఁడు తపంబొనర్చి రాజర్షియయ్యె నని యుం గూడఁ జెప్పఁబడినది.

ఇంకను వైవస్వతమనుపుత్రులలో నభగుఁడనువాని(ఇక్ష్వాకు కనిష్ఠ సోదరుఁడు) సుతుం డొకఁడు నాభాగుఁ డను పేరుగలవాఁడు కలఁడు. ఇతనిపుత్రుఁ డంబరీష మహారాజు. మహాసత్య వ్రతుఁడు. పరమేశ్వరుని మెప్పించి యంగాస్పృశ్యత్వమును, బ్రహ్మజ్ఞానంబును బడసినవాఁడు.

ఈఇక్ష్వాకు సంతతివాఁడే యగు సుహోత్రునిసుతుఁ డొకఁడు నాభాగుఁ డను పేరు కల వాఁడు గానఁబడుచున్నాఁడు.

నాభాస్టేటు— పంజాబునందలి ఫూల్కీ రియాసత్ సంస్థానములు మూటిలో నొకటి. సిక్కు సంస్థానము. నాభాపురము రాజధాని.

నాభి (వత్సనాభి లేక వసనాభి)— ఇంగ్లీ. Aconite or Indian Aconite. ఈ పదము ఫ్రెంచిభాషాపదమగు Aconit అను పదమునుండి కల్గిన యింగ్లీషుపదము. ఇది కొన్ని జాతులవిషములకు సాముదాయికముగ Aconite అనబడు. నాభికి Indian Aconite అనునది విదేశభాషలలో పర్యాయపదము గాని సరియగు అనువాదపదము కానేరదు. లాటిన్‌భాషయందు Aconitum అనునది పర్యాయపదము.

నాభికి సంస్కృతమున ప్రాణహారకమ్, మహౌషధం, వత్సనాగః, వత్సనాభః అనిపేర్లు. ఇది ఒకదుంప. ఇది విషములలో నొకటి. పొట్టిచెట్టు జాతికిం జేరినది. ఇం దధమపుజాతికి అడవినాభి యందురు. దీనిని శాస్త్రోక్తముమేరకు చక్కఁగా శుద్ధిజేసి చాల కొంచెము మోతాదు లోనికిచ్చు చుండిన కుష్ఠరోగమును నిర్మూలించు ననియు, వేఁపచెక్క, చండ్రచెక్క, కానుగచెక్క రసములో నానగింజకన్న నెక్కువగాని నాభిమోతాదారునెలలు రోగికిచ్చిన కుష్ఠరోగము నిర్మూలించుట కిది మంచి యౌషధమనియు, ఇంకను సర్వవాతములు, జ్వరములు, సన్నిపాతముల నడంచు ననియు, ఎంతతక్కువ మోతాదైనను నాలుక ఈడ్చుకొనిపోయి వెనుకకు లాగుగుణమును, శోషము చేసి విదాహము, తాపము గల్గించుగుణమును, నాభియందు కలవు గాన లోని కిచ్చునప్పుడు చాల జాగ్రత్త గొనవలసి యుండును. ఇది "ప్రాణహాని గల్గించువిషము" అని మఱచిపోరాదు. నల్లజీలకఱ్ఱ రసము, చిట్టి వేళ్ళరసము, పంచదారయు, వెన్నయు దుంప కల్పి అప్పుడప్పుడు నూరుట చేసిన రసము, ఆవు పాలు, పచ్చిపుట్టగొడుగులు ఫలాలు కాయలు గల్పి నూరుట చేసిన రసము నాభికి విరుగుడులని చెప్పఁబడినది. (పోస్తుమ చూడుఁడు.)

నాభికంటకము (ఆవర్తము)— ఆయుర్వేదవైద్యశాస్త్రమున నాభిరోగమునకు పేరు.

నాభిగయ— ఉత్కల దేశమున వైతరణీ నదీతీరమున (కటకము జిల్లా) జాజపురమునందు బ్రహ్మదేవుని యజ్ఞక్షేత్రమున గయాసురుని విష్ణుదేవుని కాలిక్రింద నణఁచి పెట్టిరఁట. ఇచట దేవాలయములు చాల గలవు. ఇచట గయాయాత్రచేయువారు శ్రాద్ధములు చేయుదురు. (ఉత్కల దేశము చూ. [illegible] చూడుఁడు.)

నాభిమహారాజు— ఆగ్నీధ్రుని కుమారుఁడు. ఇతని ప్రపితామహుఁడు స్వాయంభువ మనువు. స్వాయంభువ మనువు మనుమఁడగు అగ్నీధ్రునికి వారసత్వముగ వచ్చిన జంబూద్వీపమును, ఆతఁడు తన తొమ్మండ్రు కొడుకులకు పంచి ఇచ్చెనఁట. అందు నాభిమహారాజునకు ఇప్పుడు భరతవర్షమని పేరుపడిన భాగము వచ్చెనఁట. నాభిమహారాజుభార్యపేరు మేరుదేవి. కుమారుఁడు ఋషభమహారాజు. నాభిమహారాజును జైనులు విధాత యందురు.

నామకరణములు త్రివిధము— నిర్దిష్టకర్మలందు జాతకర్మమం బిదప నామకరణము చెప్పఁబడినది. ఇది మాసనామ మనియు, నక్షత్రనామమనియు,వ్యావహారికనామమనియు

త్రివిధముగ బాలున కిడుట యాచారమై యున్నది.

మాసనామములు:- ౧ చైత్రమాసజన్మునకు కృష్ణుఁడనియు, ౨ వైశాఖమాసజన్మునకు అనంతుఁ డనియు, ౩ జ్యేష్ఠమాస॥ అచ్యుతుఁడనియు, ౪ ఆషాడమాస॥ చక్రియనియు, ౫ శ్రావణము॥ వైకుంఠుఁ డనియు, ౬ భాద్రపద మాస॥ జనార్దనుఁ డనియు, ౭ ఆశ్వయుజమాస॥ ఉపేంద్రుఁడనియు, ౮ కార్తికమాస జన్మునకుఁ యజ్ఞపురుషుఁడనియు, ౯ మార్గశిరమాస॥వాసుదేవుఁ డనియు, ౧౦ పుష్యమాస॥ హరియనియు, ౧౧ మాఘమాస॥ గోపిందుఁ డనియు, ౧౨ ఫాల్గుణమాస జన్మునకుఁ బుండరీకాక్షుఁ డనియు, మాసనామములుగనిడవలయునని చెప్పఁబడినది. ఈ మాసనామము వైష్ణవమత సంబంధముగఁ దోఁచెడిని. ఇటీవల రామానుజీయ వైష్ణవసంప్రదాయమున సమాశ్రయణమున శిష్యునకు గురువు ద్వార మతసంబంధముగు వైష్ణవనామ మిడుటయుం గలదు.

నక్షత్రనామములు :- ఇవి ఇరువదియేడు నక్షత్రముల జన్మించిన బాలునకు ఆయానక్షత్రనామములే ఇడుచుండుట యాచారముసం దున్నవి గాని, వాట్లసంబంధములుగ వేరునామముల నిడుటలేదు.

వ్యావహారికనామములు :- చూచేచోలా, లీలూలేలో మొ॥లగు నామనక్షత్రాక్షరములతో కలసివచ్చునటుల వ్యావహారికనామము నెన్ను కొని, శిశువుయొక్క జన్మనక్షత్రపాదానుకూల నామమును వ్యావహారికనామముగనిడుచుండుట పద్ధతియని చెప్పఁబడినది. వ్యావహారికనామము చేతనే ఒకఁడు లోకులందరిచే పిలువఁబడుచు ఆపేరునే దస్కతుగ వ్రాయుచుండెడిని.

భక్తికొలఁది పూర్వులనామములను పిల్లలకిడుసందర్భమునను ఇక్కాలపు నవనాగరికపు నామములను బాలురకిడు సందర్భమునను ఇది యనుకూలింపకపోవచ్చును. అంతగా నిక్కాలమున పాటింపంబడుటయుం గానరాకున్నది.

నామదేవుఁడు

— నర్సీ బ్రాహ్మణీ స్థానమున ౧౩-౭౭ సం॥ కార్తిక శు॥ ౧౧ సోమవారము సూర్యోదయకాలమున దామాసేటు గుణాయి దేయి దేవీ గర్భమున జనించిన వాఁడు. విఠల్ భక్తుఁడు. దర్జీవృత్తి.

నామద్వాదశి వ్రతము

— మార్గశిర తృతీయ మొదలు ద్వాదశ దేవీశక్తులను (గౌరీ, కాళీ, ఉమా, భద్రా, దుర్గా, కాంతిమతీ, సరస్వతీ, మంగళా, వైష్ణవీ, లక్ష్మీ, శివా, నారాయణీ యనంబడు శక్తులను) నెల కొకటిగ బూజించువ్రతము.

మార్గశిరమున గౌరీదేవిపూజ
పుష్యమున కాళీదేవిపూజ
మాఘమున ఉమాదేవీపూజ
ఫాల్గుణమున భద్రాదేవిపూజ
చైత్రమున దుర్గాదేవి పూజ
వైశాఖమున కాంతిమతీదేవి పూజ
జ్యేష్ఠమున సరస్వతీదేవి పూజ
ఆషాఢమున మంగళాదేవి పూజ
శ్రావణమున వైష్ణవీదేవి పూజ
భాద్రపదమున లక్ష్మీదేవి పూజ
ఆశ్వయుజమున శివాదేవి పూజ
కార్తికమున నారాయణీదేవి పూజ

ఇది శాక్తేయవిధానధర్మమని తోఁచెడిని.

నామనక్షత్రాక్షరములు—

అశ్విని ౧ చూ ౨ చే ౩ చో ౪ లా.
భరణి ౧ లీ ౨ లూ ౩ లే ౪ లో.
కృత్తిక ౧ అ॥ ౨ ఈ ౩ ఊ ౪ ఏ.
రోహిణి ౧ ఒ ౨ వా ౩ వీ ౪ వూ.
మృగశిర ౧ వే ౨ వో॥ ౩ కా ౪ కీ.

ఆర్ద్ర ౧ కూ ౨ ఖం ౩ జ ౪ ఛ.
పునర్వసు ౧ కే ౨ కో ౩ హా॥ ౪ హీ.
పుష్యమి ౧ హు ౨ హే ౩ హో ౪ డా.
ఆశ్లేష ౧ డి ౨ డూ ౩ డే ౪ డో.॥
మఖ ౧ మ ౨ మీ ౩ మూ ౪ మే.
పూర్వఫల్గుణి ౧ మో ౨ టా ౩ టీ ౪ టూ
ఉత్తరఫల్గుణి ౧ టె॥ ౨ టో ౩ పా ౪ పీ.
హస్త ౧ పూ ౨ ష ౩ ణా ౪ ఢా.
చిత్త ౧ పే ౨ పో॥ ౩ రా ౪ రీ.
స్వాతి ౧ రూ ౨ రె ౩ రో ౪ తా.
విశాఖ ౧ తీ ౨ తూ ౩ తే॥ ౪ తో.
అనూరాధ ౧ నా ౨ నీ ౩ నూ ౪ నే.
జ్యేష్ఠ ౧ నో ౨ యా ౩ యీ ౪ యూ.॥
మూల ౧ యే ౨ యో ౩ బా ౪ బి.
పూర్వాషాఢ ౧ బూ ౨ ధా ౩ బా ౪ ఢా.
ఉ. ఆషాఢ ౧ బే॥ ౨ బో ౩ జా ౪ జి.
శ్రవణం ౧ జూ ౨ జే ౩ జో ౪ ఘా.
ధనిష్ఠ ౧ గా ౨ గీ॥ ౩ గూ ౪ గే.
శతభిషము ౧ గో ౨ సా ౩ సీ ౪ సూ.
పూర్వాభాద్ర ౧ సె ౨ సో ౩ దా॥ ౪ దీ.
ఉత్తరాభాద్ర ౧ దూ ౨ సం ౩ ఝా ౪ థా.
రేవతి ౧ దే ౨ దో ౩ చా ౪ చి.

నామములు (త్రివిధనామములు)

నామము అన (రామానుజ) వైష్ణవమతస్థులు ముఖమున ధరించుబొట్టునకు నామమని వాడుక కలదు.

నామ మన పేరునకు అర్థము. బాలబాలిక లకు నామకర్మయందు పేరిడుటకు నామకరణ మందురు. అవి ౧ నక్షత్రనామము- (జన్మించిన నక్షత్రమున కర్థ్వసూచక మగుపేరు), ౨ మాస నామము- (జన్మించిన మాసమున కర్థ్వసూచక మగుపేరు), ౩ వ్యావహారికనామము-లోకవ్యవ హారమున వాడుకకు తల్లిదండ్రు లిడినపేరు. ఇదియే సర్వత్ర తెలియనగుచుండును.

ఇంకను గృహనామ మని యొకటి (ఇంటి పేరు). ఇవి తొల్లింటి కుటుంబ మూలపురుషుల నామముగనో, తొల్లింటి కుటుంబ బిరుదములు గనో, తొల్లింటి కాపురపుగ్రామముగనో యుం డెడిని. ఇది ఆంగ్లేయులయందు ప్రధానముగా గలదు.

నామార్థయో రభేదాన్వయ ఇతి న్యాయము

— శబ్దమునకు అర్థమునకు అవినాభావసంబంధము కలదు. అనగా శబ్దము లేనిది (పేరులేనిది) దానిఅర్థమే యుండదు. అర్థమే లేనిదానికి పేరే (శబ్దమే) యుండదు. శబ్దము, అర్థము, పార్వతీపరమేశ్వరుల వలె అవినాభావ సంబంధమున కలసియుండునని మహాకవి కాళిదాసు చెప్పియున్నాడు.

నామినాలిజమ్ (Nominalism)

— క్రీ. శ. 11వ శతాబ్దమునం దుండెడి ఊహా మాత్రసిద్ధమగు వేదాంతము. Realism అనం బడు ప్రత్యక్షప్రమాణ వాదము వచ్చినతరువాత దీనిని నామినాలిజమ్ అని పిలుచుట వాడుక యైనది.

నాయకవంశనృపతులు

--తంజావూరు ఇక్కడి దక్షిణమధురాపురము రాజధానులుగ పాండ్యరాజ్యమేలినవారు. మొదటి ప్రభువగు విశ్వనాథనాయకుడు విజయనగరరాజులక్రింద రాజప్రతినిధిగా నుండి విజయనగరసామ్రాజ్య మస్తమింపగనే స్వతంత్రుడాయెను. వీరు లనే కులు కలరు. అందు మధుర నేలిన తిరుమలనా యకుడను నృపతి చాలా బలాఢ్యుడని చెప్పం బడినవాడు. ఆర్యనాయకుండను భూపతి మధుర మీనాక్షీ దేవస్థానమున సహస్రస్తంభమంట పము నిర్మించినటుల ఇటీవల నొకశాసనము బయల్పడినది.

నాయకులు (త్రివిధ నాయకులు పండ్రెండు తెరంగులు)—

౧. కథానాయకులు– ౧ ధీరోదాత్తుఁడు, ౨ ధీరోద్ధతుఁడు, ౩ ధీరశాంతుఁడు, ౪ ధీరలలితుఁడు.

౨. శృంగార నాయకులు– ౧ దక్షిణుఁడు, ౨ అనుకూలుఁడు, ౩ ధృష్టుఁడు, ౪ శఠుఁడు.

౩. సాహాయ్యనాయకులు– ౧ విటుఁడు, ౨ చేటకుఁడు, ౩ పీఠమర్దకుఁడు, ౪ విదూషకుఁడు.

నాయికలు — అలంకార శాస్త్రము నందలి నాయికలు ౩౮౪ భేదములు.

౧ స్వీయ– ఇది తొలుదొలుత ముగుద, మధ్య, ప్రౌఢ అని మూఁడు తెఱఁగులు. అందు ౧. ముగుద– ౧ స్వాధీనపతిక, ౨ వాసకసజ్జిక, ౩ విరహోత్కంఠిత, ౪ విప్రలబ్ధ, ౫ ఖండిత, ౬ కలహాంతరిత, ౭ ప్రోషితపతిక, ౮ అభిసారిక యను శృంగారనాయికలు ఎన్మిది విధములు. అందొక్కొక్కటియు ఉత్తమ, మధ్యమ, అధమ యను మూఁడు భేదములచే నిరువదినాల్గు భేదములు కలది.

౨. స్వీయమధ్య– ధీర, అధీర, ధీరాధీర యని మూఁడు తెఱఁగులు. అందొక్కొక్కటి జ్యేష్ఠ కనిష్ఠ యనెడి రెండేసి భేదములచే దనరుచు ఆఱు తెఱఁగులుగ నున్నది. ఈ యాఱును పైన వివరింపఁబడిన స్వాధీనపతికాది ఎన్మిదెన్మిది భేదములచే నలుబదియెన్మిది తెఱఁగులలై ఇంకను అందొక్కొక్కటి ఉత్తమ, మధ్యమ, అధమ లనంబడు మూఁడేసివిధంబులై నూటనలుబదినాల్గు భేదములు కలవి.

౩. స్వీయప్రౌఢ– ఇదియును (స్వీయ మధ్య వలెనే) ధీర, అధీర, ధీరాధీర అని మూఁడు తెఱఁగులు. అందొక్కొక్కటి జ్యేష్ఠ కనిష్ఠ అనెడి రెండేసి భేదములచే దనరుచు, ఆఱు తెఱఁగులుగ నున్నది. ఆయాఱును పైన వివరింపఁబడిన స్వాధీనపతికాది ఎన్మిదెన్మిది భేదములచే దనరుచు, నలుబదిఎన్మిది తెఱంగులై ఇంకను అందొక్కొక్కటి ఉత్తమ, మధ్యమ, అధమ లనంబడు మూఁడేసి విధంబులై నూటనలుబదినాల్గు భేదములు కలది.

౨. పరకీయ నాయిక– జ్యేష్ఠ కనిష్ఠ యనంబడు రెండు భేదములు గలది. అందొక్కొక్కటి పైని వివరింపఁబడిన స్వాధీనపతికాది ఎన్మిదెన్మిది భేదములచే దనరుచు పదునాఱు విధములై యొప్పెడిని. ఇంకను అందొక్కొక్కటియును ఉత్తమ, మధ్యమ, అధమ లనంబడు మూఁడేసి భేదములు గలవై నలుబదిఎన్మిది భేదముల నొప్పెడిని.

౩. సామాన్యనాయిక– పై తెఱఁగున స్వాధీనపతికాద్యష్ట విధములై, యందొక్కొక్కటి ఉత్తమ, మధ్యమ, అధమ లనంబడు మూఁడేసి తెఱంగులై ఇరువదినాల్గు భేదములచే దనరెడిని.

ఇట్టుల స్వీయ ముగుద ౨౪ భేదములును, స్వీయమధ్య ౧౪౪ భేదములును, స్వీయ ప్రౌఢ ౧౪౪ భేదములును గల్గి స్వీయనాయిక మొత్తమున మూఁడునందవలపండ్రెండు భేదములు గను, పరకీయనాయిక నలుబదిఎన్మిది భేదములు గను, సామాన్యనాయిక ఇరువదినాల్గు భేదములు గను, దనరుచు అన్నియుంగలిసి నాయికా భేదములు మూఁడు వందల ఎనుబది నాల్గుగ నొప్పెడిని.

నాయింటికి నేనే పెద్దను పిల్లికి ట్టిరా పంగనామములు అని అ ... **డట**— ఆంధ్రలోకో.

నారదమహర్షి — బ్రహ్మమానస పుత్రుఁడు. ఈతఁడు భార్య లేనివాఁడని పెక్కు పురాణములందు కనిపించు చున్నను

భారతమున సృంజయుఁడనువానికిపుత్రి సుకుమారి యనుకన్యకను పరిణయమైనట్లు చెప్పఁబడినది. ఈతఁడు కలహప్రియుఁడు. అవసరములందనేకుల కుపకారము లొనర్చినవాఁడు. విష్ణుభక్తుఁడు. త్రిలోకసంచారి. ఈతఁడు గానవిద్యాపారంగతుఁడు. ఈతని వీణకు మహతి యనిపేరు. నారదుఁ డొకప్పు డొకకారణమున స్త్రీయై కాశీరాజుకూఁతురు వసుమతిగ జన్మించి, శిబిని వివాహమాడి ౧ నగ్నజిత్తు, ౨ విప్రజిత్తు, ౩ విచిత్తి, ౪ చారుమత్స్యుఁడు, ౫ చిత్తుఁడు అనుపుత్రులం గాంచెనని చెప్పఁబడినది.

నారదీయము- ఇది విష్ణు, మార్కండేయ, వరాహ, పద్మ, భాగవత, నారదీయ, బ్రహ్మవైవర్త, మత్స్య పురాణములం దాఱవదిగను, దేవీభాగవతమున పదమూఁడవదిగను, లింగ కూర్మపురాణములం దేడవదిగను చెప్పఁబడిన పురాణము. నారదప్రోక్తము. వ్రతాకల్పధర్మాదు లిందుఁ గలవు. గ్రంథసంఖ్య భాగవతమున ౧౫౦౦౦ గను, తక్కిన కొన్ని పురాణములందు ౨౫౦౦౦ గను చెప్పఁబడినది.

నారన సూరనకవి— ఆంధ్రకవి శ్రీనాథునికులందు పరిగణింపఁబడినవాఁడు. నియోగి బ్రాహ్మణుఁడు.

రచించినది "వనమాలివిలాస" మను గ్రంథము. దీనిని కొండమారి అక్కమంత్రికి కృతి యిచ్చెను. ఈ అక్కమంత్రి దండనాథుఁడుగా నుద్యోగ మొనర్చినవాఁడు. యజ్ఞముఁ జేసినవాఁడు.

నారాబుద్ధ విగ్రహము— జపానుదేశమందు కామకూరా పురపరిసరముల నున్న దైబుట్సు (గొప్ప బుద్ధుఁడు) విగ్రహము వలెనె నారా పరిసరముల నున్న బుద్ధవిగ్రహమును చాలగొప్పదిగా చెప్పంబడుచున్నది. ఈనారా పురమున కితరప్రాముఖ్యము లెవ్వియుం గానరావు. ఈ ప్రదేశము పండ్రెండు చతురపుమైళ్లుండును. ఈపవిత్రప్రదేశమున అసంఖ్యాకము లగు దేవళము లున్నవి. పెద్దబుద్ధవిగ్రహము తామరపూవుపై గూర్చున్నట్లున్నది. జపాను దేశమేలిన నలువది మూఁడవ సార్వభౌముఁ డగు షామో చక్రవర్తికాలమునందు (క్రీ. వె. ౭౪౯ సంవత్సరమున) నీవిగ్రహము నిర్మింపఁబడినదఁట. పదప పలుసారులు మరమ్మతులఁ గూడ సగినది. జగమునందలి గొప్పబుద్ధవిగ్రహములందొకటి. (కామకూరా పట్టణమునందలి దైబుట్సు విగ్రహము చూడుఁడు).

విగ్రహముఎత్తు ౫౩ అడుగులు. విగ్రహము శక్యసన్నిధియు సోపానములు ప్రాంగణప్రాకారములు తమరై గన్పట్టుచున్నవి. నందలకొలఁదిగ నున్న జేసులసముదయము వైసర్గికస్వాభావికచిత్రముల నిసువు సౌందర్యనిలయమై గన్పట్టుచు నీపవిత్రస్థలియందలి భక్తి నినుమడింపఁ జేయుచు నచ్చటను గాన్పించెని. ఈపవిత్రస్థలమునకు నిప్పటికి క్రీస్తుపూర్వము అనేక వేలసంవత్సరములనాఁటి దని యూహించినారు తెక్కించుచున్నారు. ఇప్పటికి గొప్ప విమర్శకులు లేరని తానుగాడా నచ్చి యర్థింప మొదలిడిరఁట. రెయిల్వే స్టేషనునుండి ఈతావు ఎలక్ట్రిక్కు-ట్రయినుగుండా ముప్పది నిమిషములకాలపు ప్రయాణమును గల్గినదఁట. (జపాను దేశము చూడుఁడు.)

నారాయణాఖ్యానము (శ్రుతిగీత) — నారాయణఋషిచే నారదునకుఁ జెప్పఁబడిన శ్రుతిగీత. నారదుఁ డొకనాఁ డతనికడకుం జని "గుణశూన్యమగు బ్రహ్మమునందు సత్త్వాదిగుణగోచరములగు వేదము లెట్లు ప్రవర్తింప నగు" నని యడుగఁగా ప్రత్యుత్తరము ఈనారాయణాఖ్యానముగ నొసంగెనని చెప్పఁబడినది.

నారాయణ గోత్రము— కథ లేక కథ్యగణము' చూడుడు.

నారాయణగోపాలురు— శ్రీకృష్ణునితో సమానమైన బలపరాక్రమములుగల పదునేను గురు యాదవులు, భారతయుద్ధమున దుర్యోధన పక్షము వహించి అర్జునునిచే నిహతులైరని చెప్పబడినది.

నారాయణపర్వతము— బదరీనారాయణక్షేత్రముకడ నున్న పర్వతము.

నారాయణ వ్యూహము— రామానుజీయ వైష్ణవ, చైతన్య వైష్ణవ మతధర్మములందు తదేకాత్మరూపమహావిష్ణువు. అందు ద్వితీయచతుర్వ్యూహము లలో నొకటిగను చెప్పబడినది. దీనిని వాసుదేవవ్యూహములలో నొక ఉపవ్యూహమనియు, వైభవవిలాసమూర్తి యనియు పరుసగ శంఖ, పద్మ, గద, చక్రములాయుధము లనియుఁ జెప్పఁబడినది.



(విష్ణు దేవాలయములందలి విగ్రహములు చూడుడు.)

నారాయణసరోవరము—పశ్చిమసముద్రతీరమున రాన్ ఆఫ్ కచ్ఛి యనంబడిన పల్లమునకు పశ్చిమపుకడను సింధునది సముద్రగామి యగుతావు సమీపమున లక్పత్పుంము నుండి నైరృతిదిశగా పదునెన్మిది మైళ్ళలోఁ గలదు. దీని ప్రశంస భాగవతము ౬, ౫ యందుఁ గలదు. పంచపవిత్రసరోవరములు చూడుడు.

నారాయణీ (సాలగ్రామ)క్షేత్రము— సాలగ్రామములు దొరకు తావులు ఐదుగ జెప్పంబడినవి. అందు మూఁడు ముఖ్యములు. అవి నారాయణీ క్షేత్రము, రిడి గ్రామముకడ నున్న రిఖీశ్వరము (హృషీకేశ నారాయణీ క్షేత్రము), ముక్తినాథము (లేక ముక్తినాథ నారాయణీక్షేత్రము) ననంబడునవి. తక్కినవి రెండును చంద్రనాథము, దామోదరకుండము ననంబడునవి. అన్నియు గండకీనదీ తీరములే. అన్నియు నారాయణీ క్షేత్రములే. అన్నియు నేపాలమునందే యున్నవి.

మొదటి నారాయణీక్షేత్రము త్రిశూలిగంగకీనదియందు నారాయణీ (రప్తీ) నదీసంగమము సందు తావునగల నారాయణీ క్షేత్రము. ... (విష్ణు) దేవస్థానము సుప్రసిద్ధము. ఇచటికి సమీపమున బుట్వాల్ అను గ్రామము కలదు. అది ఔటుపోస్టు గ్రామము. నేపాల రాజ్యమున నేపాలథెరియిదరినే యున్న తావు. ఇచటి మాఝికులమువారు నదియందు పడవలలో నడుచుచు సాలగ్రామములం బట్టుదురు. అవి తేలుచుఁగాని, మున్గిగాని ప్రవాహముతో నడుచు చుండెడిని. ఇట నిది యొక వృత్తిగా నున్నది. (౧ గండకీనది, ౨ రిఖీశ్వరక్షేత్రము, ౩ ముక్తినాథక్షేత్రము, ౪ సాలగ్రామక్షేత్రము. ౫ సాలగ్రామములు చూడుడు).

(నా)రాయణీనది గండకీనది చూ.

నారికేళపాకము—లక్షణ చూడుడు.

నారికేళఫలాంబున్యాయము — కొబ్బరికాయలోనికి నీరు వచ్చుమార్గము లేకున్నను ఎవ్వరికి తెలియకుండునట్లు కొబ్బరికాయలో నీరు చేరి నిండును. ఇట్టిస్థితిం దెలుపనీన్యాయ ముపయోగించెడిని.

నారి (కురుపు) వ్రణము (Guinea Worm)—ఇవిసూక్ష్మజీవుల (Worms) జాతికిఁ జెందిన పురుగులనుండి కల్గు నంటువ్యాధి. ఈజాతిసూక్ష్మజీవులు కొన్ని కొన్ని తావులనుండు

జలములందు మాత్రమే వసి[illegible] నారి
కురుపు లాంధ్రదేశమున [illegible]
ములం దచ్చటచ్చట నుండు[illegible] దేశ
ఈపురుగు అంగుళములో[illegible] దే.
మందము గలిగి చూచుట[illegible] ము
నుండును. పిల్లలు 1/1000 [illegible] వలె
ముండునట. తడిగల ప్రదేశ[illegible] ణ
శరీరములోనికి జొచ్చుకొని[illegible] నవ
అఱుమాసములలో పెరిగి [illegible] లు
దొలఁచి కురుపుగఁ జేసి బయ[illegible]
చును. తరచుగ పాదములందు[illegible]
నీకురుపులు గల్గుచుండును. [illegible] దు
పుపై పోయుచుండిన నీపురుగ[illegible]
ప్రయత్నించును. చల్లనినీటియం[illegible]
పెంచిన చాలకాలముఁ [illegible]
నొకదినముకన్న నధికకాలము [illegible]
పురుగంతయు నివతలకురా[illegible] ము.
గర్భమందున్న పిల్లలు శరీరము[illegible] ని
యెక్కువ కురుపులకుం గారణ[illegible] చి
జ్వరము దీనికి తోడైయుండు[illegible]
వ్యాధి కలవారి కిది మిగు[illegible]
మందురు. స్నానపానములయె[illegible]
విషయమై జాగ్రతం గొనవల[illegible]
(అంటువ్యాధులు చూ. సూక్ష్మ[illegible])

నారింజచెట్టు— లా. Ci[illegible]
tium ఆంగ్ల. Orange Tree [illegible]
ఐరావతీ,త్వక్సుగంధః,నారంగః,[illegible]

నారింజ దబ్బజాతిలోనిదని [illegible]
నిమ్మజాతిలోనిదని కొందరును, [illegible]
జాతి యని కొందరును నభిప్రా[illegible]
గల్గియున్నారు.

నారింజ సుప్రసిద్ధజాతి. నారింజ
లెక్కలేనిజాతులు కలవు. ఎన్ని
దైనను పులుపురుచిగలవి తీపిరుచి[illegible]

ముఖ్యభేదములు రెండు ఎన్నదగినవి. దేశవాళీ నారింజయుం దిటీవల తీయనిజాతి గుంటూరు సీమయందు, వడ్లపూడిగ్రామప్రాంతముల విస్తారము వృద్ధిచేయఁ బడుచున్నవి. నాగపూర్ (మధ్యరాష్ట్రముల) పరిసరముల నొకతీయని నారింజయు, వంగదేశమున రంగపూర్, సిల్హెట్, ప్రాంతములందునను నారింజజాతులు గానవగుచున్నవి. ఆంధ్రదేశమున తిరుపతి ప్రాంతముల పెద్దచీనీ, చిన్నచీనీ యనంబడు నారింజజాతులు కలవు. బెంగుళూరున కొన్ని నారింజలు గానవగును. మన్యప్రదేశముల కమలాఫలమను నారింజజాతియు, ఈడె యను చిన్న పండ్లుగలజాతియుఁ గలవు.

తొలుత జావాద్వీపమునకుం దేబడి, యట రాజధానియగు బటేవియానగరముపేరిట బటేవియన్‌నారింజ యని పేరందె, అటనుండి భరతదేశమునకుం దేబడియు నాపేరనె బరగుచు, కడకు రానురాను మారి బత్తాయినారింజ యను పేరున నిక్కాలమునం బరగుచున్న నొకజాతి తీయనారింజ పశ్చిమ గోదావరీ మండలమున పాలకొల్లు ప్రాంతమున, రాజమహేంద్రవరపుర ప్రాంతములను, విశాఖపట్టణపుర ప్రాంతములను, విశాఖపట్టణ మండల పార్వతీపురపట్టణ పరిసరములను సుప్రసిద్ధమై కలవు. ఇంక ఈడె పండ్లజాతియును తీయనిపండ్లజాతియు, పులుపు పండ్లజాతియుం గూడ విశాఖపట్టణమండలమున గలవు. ఇంక నెన్నియో జాతులు ఎచ్చటెచ్చటనో గానవగును. తీయనిపండ్లరసముగల వన్నియు ఉత్తమజాతులుగను, తక్కినవి అధమపు జాతులుగను తలంపఁబడుచున్నవి. అందు దేశవాళీనారింజ బహుపథ్యమనియు, పురిటాండకు, ఉష్ణరోగులకుం గూడ రసమిచ్చిన అపథ్యముకాదనియు డా॥ కోటా అహోబలరావుఅను పేరుగల భిషగ్మణి కనిపెట్టి లోకమునకు వెల్లడించెను. ఈయన సుప్రసిద్ధాంధ్రవైద్యుఁడు.